దత్తనాడి

నిరయణ పద్ధతి

సర్వ జనుల భవిష్యత్ గ్రంథం

- ఆళ్ళ సుబ్బారావు

శ్రీ

దత్తవాణి

[illegible]

THIS BOOK IS
MOST RESPECTFULLY DEDICATED
TO

HIS ALMIGHTY
LORD SRI DATHATREYA

[illegible]

ఇట్లు,
గ్రంథకర్త ! [illegible]
[illegible] ! [illegible]

శ్రీ గురుదత్త - జై గురుదత్త

శ్రీ గురుదత్తాత్రేయ స్తోత్ర మహామంత్రము

అస్యశ్రీ దత్తాత్రేయ స్తోత్ర మహామంత్రస్య భగవాన్ నారద ఋషిః అనుష్టుప్ ఛందః శ్రీ గురుదత్తాత్రేయో దేవతా. శ్రీ గురు దత్తాత్రేయ ప్రసాద సిధ్యర్థే స్తోత్ర పారాయణే వినియోగః

జగదుత్పత్తిక కర్త్రే చ స్థితి సంహార హేతవే
భవపాశ విముక్తాయ దత్తాత్రేయ నమోస్తుతే 1

జరాజన్మ వినాశాయ దేహశుద్ధి కరాయ చ
దిగంబరాయ దయామూర్తే దత్తాత్రేయ నమోస్తుతే 2

కర్పూర కాంతిదేహాయ బ్రహ్మమూర్తి ధరాయచ
వేదశాస్త్ర పరిజ్ఞాయ దత్తాత్రేయ నమోస్తుతే 3

హ్రస్వ. దీర్ఘ. కృశ. స్థూల. నామ గోత్రవివర్జిత
పంచభూతైక దీప్తాయ దత్తాత్రేయ నమోస్తుతే 4

యజ్ఞ భోక్తే చ. యజ్ఞాయ. యజ్ఞ రూపధరాయచ
యజ్ఞ ప్రియాయ. సిద్ధాయ దత్తాత్రేయ నమోస్తుతే 5

ఆదౌబ్రహ్మ. హరిర్మధ్యే హ్యంతే దేవసదాశివః
మూర్తిత్రయ స్వరూపాయ. దత్తాత్రేయ నమోస్తుతే 6

భోగాల యాయ. భోగాయ. యోగ. యోగ్యాయధారిణే
జితేంద్రియ. జితజ్ఞాయ. దత్తాత్రేయ నమోస్తుతే 7

దిగంబరాయ. దివ్యాయ. దివ్యరూప ధరాయచ
సదోదిత. పరబ్రహ్మ దత్తాత్రేయ నమోస్తుతే 8

జంబూద్వీపే. మహాక్షేత్రే. మాతాపుర నివాసినే
జయమాన సతాందేవ. దత్తాత్రేయ నమోస్తుతే 9

భిక్షాటనం గృహే గ్రమేపాత్రం హేమ మయంకరే
నా నా స్వాద్యమయీ భిక్షా దత్తాత్రేయ నమోస్తుతే 10

బ్రహ్మజ్ఞానమయీ ముద్రా వస్త్రమాకాశ భూతలే
ప్రజ్ఞాన, ఘనబోధాయ, దత్తాత్రేయ నమోస్తుతే 11

అవధూత సదానంద పరబ్రహ్మ స్వరూపిణే
విదేహ, దేహరూపాయ దత్తాత్రేయ నమోస్తుతే 12

సత్యరూప, సదాచార, సత్యధర్మ పరాయణే
సత్యాశ్రయ పరోక్షాయ దత్తాత్రేయ నమోస్తుతే 13

శూలహస్త గదాపాణే, వనమాలా సుకంధర
యజ్ఞ సూత్రధర బ్రహ్మన్, దత్తాత్రేయ నమోస్తుతే 14

క్షరాక్షర స్వరూపాయ, పరాత్పరతరాయచ
దత్తముక్తి పరస్తోత్ర, దత్తాత్రేయ నమోస్తుతే 15

దత్తవిద్యాయ లక్ష్మీశ దత్తాస్యాత్మ స్వరూపిణే
గుణ నిర్గుణ రూపాయ దత్తాత్రేయ నమోస్తుతే 16

శత్రునాశకరం, స్తోత్రం, జ్ఞాన, విజ్ఞానదాయకం
సర్వపాప ప్రశమనం దత్తాత్రేయ నమోస్తుతే 17

ఇదంస్తోత్రం, మహద్దివ్యం దత్త ప్రత్యక్షకారకం
దత్తాత్రేయ ప్రసాదేన దత్తాత్రేయ ప్రకీర్తితం 18

6

నవగ్రహములు



నవగ్రహ ధ్యాన శ్లోకములు

జప సంఖ్య

రవి 1 జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం
తమోఽరిం సర్వపాపఘ్నం ప్రణతోఽస్మి దివాకరం 6 వేలు

చంద్ర 2 దధిశంఖ తుషారాభం క్షీరోదార్ణవ సంభవం
నమామి శశినం సోమం శంభోర్మకుట భూషణం 10 వేలు

కుజ 3 ధరణీగర్భ సంభూతం విద్యుత్కాంతి సమప్రభం
కుమారం శక్తిహస్తం తం మంగళం ప్రణమామ్యహం 7 వేలు

బుధ 4 ప్రియంగుకలికాశ్యామం రూపేణాప్రతిమం బుధం
సౌమ్యం సౌమ్యగుణోపేతం తం బుధం ప్రణమామ్యహం 17 వేలు

గురు 5 దేవానాంచ ఋషీణాంచ గురుం కాంచనసన్నిభం
బుద్ధిభూతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిం 16 వేలు

శుక్ర 6 హిమకుంద మృణాలాభం దైత్యానాం పరమం గురుం
సర్వశాస్త్ర ప్రవక్తారం భార్గవం ప్రణమామ్యహం 20 వేలు

శని 7 నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం
ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం 19 వేలు

రాహు 8 అర్ధకాయం మహావీరం చంద్రాదిత్య విమర్దనం
సింహికాగర్భ సంభూతం తం రాహుం ప్రణమామ్యహం 18 వేలు

కేతు 9 ఫలాశ పుష్ప సంకాశం తారకాగ్రహ మస్తకం
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం కేతుం ప్రణమామ్యహం 7 వేలు

దానములు :-

రవికి గోధుమలు దానము; చంద్రునకు బియ్యము; కుజునకు కందులు; బుధునకు పెసలు; గురునకు శనగలు; శుక్రునకు అలసందలు; శనికి నువ్వులు; రాహువునకు మినుములు; కేతువునకు ఉలవలు దానము చేయవలెను.

గమనిక :- ఈ శ్లోకములు పఠించుచుండిన గ్రహదోషములు తొలగిపోయి ఆయురారోగ్య భాగ్యములు కలుగును.

7

అవతారిక

విజ్ఞానశాస్త్రములలో జ్యోతిషశాస్త్రము ప్రాచీనమైనది. దీనియొక్క పుట్టుక యెప్పుడు మొదలు ప్రారంభమైనది ప్రాచీన చరిత్రలు పరిశోధించిన యెడల వేదకాలము నుండి శాస్త్రజ్ఞులకు ఈ రోజువరకు అంతుపట్టక యున్నది. భూమిపైగల చరాచర సృష్టి తన్మూలి గ్రహకిరణ ప్రభావములకు లోనై సంబంధములున్నట్లు గ్రహించిన మన మహర్షులైన భృగు, బ్రహ్మ, వ్యాసశ్చి, పరాశర, గర్గ, నారద, అత్రి, వసిష్ఠ, అంగిరస, శౌనక, లోమశ, చ్యవన, వరాహమిహిరాచార్య మొదలగు మహా మహాత్ములందరు నాటి సూక్ష్మశోధనములతో జ్యోతిషశాస్త్రములను రచించియుండిరి. ప్రత్యేకించిన సత్యాన్వేషణ నాటి సిద్ధాంతము యిప్పటికి అమలులోయున్నది.

ఇట్టి విజ్ఞానశాస్త్రములలో ప్రాచీన ఋషి సాంప్రదాయిక గ్రంథములైన భృగు సంహిత, పరాశర సంహిత, నంద్రనాడి, గురునాడి, సూర్యచంద్రనాడి, చంద్రనాడి, శుకనాడి, సప్తఋషినాడి మొదలగునవి భారతదేశమునందేగాక ప్రపంచమునందంతట వ్యాపించి, గ్రీకు, రోమనులేగాక యితర దేశవాసులు అనేకులు యిప్పటికి వీటిని అవలంబించుచుండిరి. ఇట్టి ప్రాచీనశాస్త్రములు రాజపోషణలేని కారణముచే రానురాను అనుభవములేని అజ్ఞానులు, విద్యావిహీనుల చేతులలోపడి శాస్త్ర విజ్ఞానము సరియైన ఆదరణలేక సంఘములో మన్నన లేకపోవుచు చెందవలసి యున్నది.

ప్రాచీన ఋషి సాంప్రదాయిక గ్రంథములలో కొన్ని లభ్యములుగాక కొన్నియు మిగిలినవి ఆంధ్రవాఙ్మయమున లేని కారణముచే అరుణ గోచరమునకు నిరుపయోగములుగా గోచరించుచున్నవి. జ్యోతిషశాస్త్రము వేదపురుషునకు నేత్రముతో సమానమైనది. ఈ శాస్త్రము సకల ప్రపంచమును సంబంధించిన సమస్త విషయములు గుర్తించవచ్చును. ఈ శాస్త్రము అవలంబించుటకు కొంత భూగోళశాస్త్రజ్ఞానము గూడ అవసరమైయున్నది. కాలజ్ఞానకాలములకు తన్మూలి సకల గ్రహములు ఆకాశగోళమునందు ఏయే రాశి భాగ లిప్తా విలిప్తలయందున్నది గ్రహించి జనన లగ్న చక్రము నందు వ్రాయవలసియున్నది. దీనినే ఇట్టి జాతకుని యొక్క జీవిత విషయములు నిర్ణయించబడుచున్నవి.

క్రీ.శ. 3000 సంవత్సరములకు పూర్వమే మన ప్రాచీనులు ఆకాశ గోళమున గ్రహములు, నక్షత్రముల యొక్క స్థితిని పరిశీలించి పరిశోధనలు ప్రారంభించిరి. క్రీ.శ. 476 సంవత్సరము నుండి ఆర్యభట్టుతో భూగోళశాస్త్రజ్ఞానము ప్రారంభమై 505 సంవత్సరములో లలాదేవ, 550 సం||లో వరాహ మిహిరాచార్య, 628 సం||లో బ్రహ్మగుప్త, 748 సం||లో లల్ల, 932 సం||లో మంజాల, 1039 సం||లో శ్రీపతి, 1150 సం||లో ద్వితీయ భాస్కరాచార్య మొదలగు మహాత్ముల అనుభవములు నాటి నుండి ఇంతకాలము నేటికిని సిద్ధాంతములై నిలచియున్నవి. 16వ శతాబ్దము వరకు వీనికి కొన్ని సవరణలు కలిపెట్టబడి భారతదేశమున నేటికిని అవియే పాటించబడుచున్నవి. తరువాత 300 సంవత్సరముల వరకు మనదేశములో ఈ విజ్ఞానము నందు యెట్టి అభివృద్ధి కనిపించక యుండెను.

8

భారతదేశము యూరపుదేశవాసుల అస్తగతమైన కొంతకాలమునకు ఆధునిక పద్ధతులలో ఈ విజ్ఞానము పెంపొంది బాపు దేవుశాస్త్రి, వి. బి కేట్కర్, బి. జి. తిలక్, సుధాకర్ ద్వివేధి మొదలగు వారియొక్క ఖగోళ విజ్ఞానవ్యాసములు పొగడ్తలను పొందియున్నవి. కలకత్తా పట్టణ నివాసియగు గణితాచార్య, గణిత కళానిధి నిర్మల లాహిరీ యం. ఏ., హిందూజ్యోతిష ఖగోళశాస్త్రజ్ఞులకు సరిపడునట్లు నిరయన పద్ధతిలో 100 సంవత్సరములకు పైగా వ్రాసిన పంచాంగ గ్రహచార దినవారీ పట్టికలు యెంతగానో శ్లాఘించదగియున్నవి. వీరలేగాక చెన్నపట్టణ నివాసియగు జ్యోతిష మార్తాండ శ్రీ కె. యస్. కృష్ణమూర్తి, బెంగుళూరు నివాసియగు ప్రొఫెసర్ బి.వి.రామన్ మొదలగువారు ఆంగ్లములో సాయన పద్ధతిలో 100 సంవత్సరములకు సరిపడునట్లు వ్రాయబడిన యఫెమెరీస్సులు గూడ గలవు.

ఈ పంచాంగముల యందుగల పట్టికల సహాయముతో జ్యోతిష్కుడైన వానికి శ్రమతగ్గి కాలము వ్యర్థము గాకుండునట్లు హిందూదేశమునందేగాక యితర దేశములందు గూడ జన్మించిన జాతకులకు జనన కాలమునకు రాశి, భాగ, లిప్తా విలిప్తలలో గ్రహస్ఫుటము జేసి లగ్న చక్రము, అంశచక్రము మొదలగునవి వేయుటకు సులభమైయున్నది.

భారతదేశములో అనాది నుండి వ్యాపించియున్న ఈ జ్యోతిషశాస్త్రము యొక్క ప్రాముఖ్యత యిప్పటికైనా గ్రహించి దానియందు అభిరుచిగలిగి దేశభాషలో లేకున్నను యితర భాషలలోనైనా చేపట్టి ఉన్నత విద్యాస్థాయిలో విద్యార్థులకు యిదియొక బోధనవిద్యగా యుండుటకు అనుమతించి ప్రోత్సహించు చున్నందులకు తిరుపతి వేంకటేశ్వర విశ్వవిద్యాలయ కార్యకర్తలను, కాశీ విశ్వ విద్యాలయ కార్యకర్తలను, హైదరాబాదులో నూతనముగా నెలగొల్పిన బహిరంగ విశ్వవిద్యాలయ కార్యకర్తను మనమెంతగానో శ్లాఘించవలసి యున్నది. జీవితములో జరుగు విశేషములు, జనన మరణ విషయములు, స్త్రీపురుష సంతానములు తెలుపు మన హిందూ నాడీగ్రంథములు యొక్క ప్రభావము ప్రపంచ మంతటికిని తెలిసిన విషయమే. ప్రఖ్యాతినొందిన సత్యాచార్యుని నాడీ సిద్ధాంతము మరుగుపడి యిప్పుడు లభించకుండుటచే ఈ శాస్త్రమునకు తీరనిలోటు వాటిల్లినది. పై విశ్వ విద్యాలయ కార్యకర్తలేగాక, ఈ శాస్త్రమునందు అనుభవముగల విద్యావేత్తలు వారి పరిశోధనల వలన ఈ లోటును పూరించి ప్రపంచ ప్రఖ్యాతి నొందుదురని నా నమ్మకము.

మన ప్రాచీనుల లెక్కల ప్రకారము ప్రపంచసృష్టి ప్రారంభమై 1994-95 శ్రీ భావనామ సంవత్సరమునకు 195, 588, 5095 సంవత్సరములు గతించుచున్నవి. ప్రారంభమున రవ్యాధి సకల గ్రహములు ఆరంభస్థానమునందున్నవి. ఆ దినము విజయ సంవత్సర చైత్రశుద్ధ పాడ్యమి అర్థరాత్రిగా గ్రహించబడినది. దీనినే మధ్యమ సూర్యమేష సంక్రమణకాల మందురు.

సౌరకుటుంబములో సూర్యుడుగాక అష్టగ్రహములు, వీనిలో కొన్నిటికి ఉపగ్రహములు, అల్పగ్రహములు, ఉల్కలు, తోకచుక్కలు, గ్రహాంతరధూళి మొదలగునవి గలవు. మన భూమి వలనే సూర్యుని చుట్టూ కొన్ని గ్రహములు

పరిభ్రమించుచున్నవి. అవి గురుడు, బుధుడు, శుక్రుడు, కుజుడు, శని, యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో. వీటి అన్నిటిలో బుధగ్రహము సూర్యునికి అతి సమీపములో అనగా 3 కోట్ల 54 లక్షల మైళ్ళ దూరములో యున్నది. భూమి తన కక్ష్యలో సూర్యుని చుట్టూ యొకసారి తిరిగివచ్చుటకు 365 దినముల 6 గంటల 9 నిమిషముల 9.7 సెకండ్ల కాలము పట్టుచున్నది. దీనినే సౌర సంవత్సర కాలమందురు. బుధ గ్రహముపై వాతావరణము, నీరు వంటివి యేమిలేవు. ఈ గ్రహము సూర్యునికి అతిసమీపము నందుండుటచే గరిష్ఠ ఉష్ణోగ్రత 770 డిగ్రీల ఫారన్ హీటు యుంటున్నది. సీసముగూడ కరిగిపోవు ఈ వేడిలో యెట్టి జీవము బ్రతుకలేదు. భూమికి 39 కోట్ల 4 లక్షల 32 వేల మైళ్ళ దూరములో గురుగ్రహము గలదు. గురు గ్రహమునకు మొత్తము 13 చంద్రుళ్ళు యున్నట్లు రుజువైనది. ఈ సంఖ్య 14 నకు చేరుకునే అవకాశము యున్నట్లు శాస్త్రజ్ఞులు పేర్కొనుచున్నారు. గురు గ్రహముయొక్క లోపలి పొరలలో విద్యుదీకృతమైన కణములు వ్యాపించి యున్నవని, వాటి ఉష్ణోగ్రత 35 కోట్ల సెంటీగ్రేడు డిగ్రీలు మొదలు 40 కోట్ల సెంటీగ్రేడు డిగ్రీల వరకు వున్నదని శాస్త్రజ్ఞులు అంచనా వేసియుండిరి.

శుక్రునికి దట్టమైన వాతావరణ మున్నప్పటికి యిందులో ప్రాణవాయువు అతి స్వల్పము. నీరుగూడ లేదు. ఇచ్చట 900 డిగ్రీల ఉష్ణోగ్రత గలదు. ఇందువలన యిచ్చటగూడ యెట్టి జీవమునకు ఆస్కారములేదు. కొద్ది దశాబ్దముల క్రితము అంగారక గ్రహముపై భూవాసులున్నట్లు అనేకమంది భావించెడివారు. కాని అంగారక గ్రహముపై దిగిన అంతరిక్షనౌకలు, అచ్చట యెట్టిరకమైన జీవములేదని తెలిపినవి. అల్పగ్రహములు, ఉల్కలు అతి చిన్నవియై యుండుటచే వాటిమీద యెట్టి జీవముయుండు అవకాశములేదు. శని గ్రహమునకు మొత్తము 11 ఉపగ్రహము లున్నట్లు తెలినది. ఈ ఉపగ్రహములుగాక శనిగ్రహము చుట్టు కొన్ని వలయములు గలవు. భూమికి నక్షత్రములు యెంతో దూరమునుండి వాని కాంతిని ప్రసరింపజేయుచున్నవి. కాంతికిరణములు సెకండుకు 1,86,000 మైళ్ళు ప్రయాణము జేయుచున్నవి. నక్షత్రకాంతి భూమిపై పడుటకు యెన్నో కాంతి సంవత్సరములు పట్టుచున్నవి.

భారత శాస్త్రవేత్తలు ముఖ్యమైన గ్రహములు, సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, శని, రాహుకేతువులు తొమ్మిదింటిని మాత్రమే పరిగణలోనికి తీసుకొనియుండిరి. యూరేనస్, నెప్ట్యూన్, ప్లూటో అను గ్రహములు బలహీనులై మనకు చాలాదూరము నందుండుటచే వానిని గ్రహించి యుండలేదు. వాస్తవముగా సూర్యచంద్రులు తేజోమూర్తులు. కుజ, బుధ, గురు, శుక్ర, శనులు మాత్రమే గ్రహములు. రాహుకేతువులు ఛాయాగ్రహములుగా భావించబడుచున్నవి. ఇవి భూమి యొక్క కక్ష్యపై యొకదాని కొకటి 180 డిగ్రీల యెడములో యుండును. చంద్రుడు వలయాకారమున భూమి చుట్టు తిరుగుచూ భూకక్ష్యను ఛేదించి దానికి ఉత్తరముగా పోవుటయు, అదే విధముగా మరల ఛేదించి దానికి

పశ్చిమ దిశగా పోవుటయు సంభవించుచున్నది. అతి సున్నితమగు కృత్రిమతంత్రి తెలియజేసిన ఈ రెండు రకాల తిరుగుళ్లతో శుక్ర తిరుగుళ్లను రాబోవునట్లు; పశ్చిమ తిరుగుళ్లను రేడియో తెల్పుచున్నది. ఇవి రెండును శుక్రునిగానుండక నెలనెలకు సుమారుగా 19 సంవత్సరముల కాలములో రాత్రి పర్యాయము భూమికి సమీపముగ తిరిగి వచ్చుచున్నది. ఈ రెండు తిరుగుళ్లు శుక్రునిపై అతి శక్తివంతమైన ప్రభావము కలిగించుచుండుటచే కొంత శాస్త్రజ్ఞులు దీనిని భిన్నమైనదిగా వాయుగ్రహముగా భావించుచుండిరి.

ఈ చంద్రులు లేకున్నను సూర్యునికి ప్రదక్షిణము చేయుచుండును. కాని శుక్రుడు అన్నిటికి భిన్నముగా తూర్పునకు పోవుచుండును. మిగిలిన భూమి; బుధ; గురు; శని గ్రహములు సూర్యునకు ప్రదక్షిణము చేయుచు యెదురెదురుగా పశ్చిమ దిశకు పోవుచున్నట్లు కనిపించుచున్నను మనకు గోచరించుచున్నది. మనము తిరుగుచున్న కాలమే ప్రదక్షిణము చేయుచున్నట్లు దిశకు తిరిగి చూచుచున్నాడు ఉదయాదులు ఆదేశానుసారముగా మనమిద్దరు పైకిలేచి ప్రదక్షిణము చేయుచుండును; మనము తిరుగుచు ప్రదక్షిణము చేయుచుండుటవలన పైకిలేచి ప్రదక్షిణము చేయువారికి మనము పోవుచున్న దూరము ఎక్కువైతే పైకిలేచి ప్రదక్షిణము చేయుచున్నవారు దిశకు పోవుచున్నట్లు మనకు భ్రమ కలుగుచున్నది. అటువంటి భ్రమయే మనము భూమిపై నుండి రాత్రివేళ చూచుచున్న గ్రహములను వీక్షించునపుడు కొన్ని సమయములలో కలుగుచున్నది.

4-12-1978 తేది నుండి శుక్ర గ్రహ కక్ష్యలో తిరుగుచున్న అమెరికన్ అంతరిక్షనౌక పయనీర్ వీనస్ 1 శుక్రగ్రహ ఉపరితలము గురించిన వివరములు భూమికి ప్రసారము చేసినది. శుక్రగ్రహ ఉపరితలములో 60 శాతము చదును సమతలమైన మైదానము గలదు. ఈ మైదానమునకు ఉత్తరదిశలో 34,500 అడుగుల యెత్తుగల యొక పర్వతశ్రేణులను కన్గొనుచున్నది. దీనికి 'మెక్స్‌వెల్ మోంటెస్' అని నామకరణము చేయబడినది. ఇది శుక్రగ్రహ ఉత్తరార్ధగోళములో గల ఇష్టర్‌టెర్రా అను పీఠభూమికి తూర్పుదిక్కున కలదు. శుక్రగ్రహమునకు తూర్పుభాగమున 3 మైళ్ళలోతు, 175 మైళ్ళ పొడవుగల లోయ కనబడుచున్నది. ఇది భూమికి అత్యంత సమీపములోగల పొరుగుగ్రహము. ఈగ్రహము యొక్క ఉపరితల ఉష్ణోగ్రత 900 డిగ్రీల ఫారన్‌హీట్. దీని వాతావరణములో భూమిమీద కంటె 90 రెట్లు వాయు పీడనము ఉన్నది. శుక్రగ్రహ ఉపరితలముపై ఒక్క నీటిచుక్కయైన కనిపించుటలేదు. ఈ గ్రహము ఉపరితలముపై 16 శాతము పర్వత ప్రాంతములు గలవు. శుక్రుని ఉత్తరార్ధగోళములో కనుగొనబడిన పీఠభూమికి ఇష్టర్‌టెర్రా అని పిలువబడుచున్నది. దీని వైశాల్యము అమెరికాదేశ వైశాల్యమంతగలదు. శుక్రగ్రహముపైగల పెంకు, భూమిపై గల పెంకుకంటె దట్టముగా యున్నది. అది చాలనేల అడుగయున్నది.

నక్షత్రములు తేజస్సుగల వస్తువులని క్రమముగా శాస్త్రజ్ఞులకు తెలిసెను. సూర్యునికంటె తేజస్సుగల నక్షత్రములుకూడ గలవు. కాని యివి సూర్యునికంటె

సనేకకోట్ల దూరమున నుండుటవలన కాంతిహీనముగా కనుపించుచున్నవి. కొన్ని నక్షత్రములు ధృవములుగానున్నవి. కొన్ని నక్షత్రములు ఇతర నక్షత్రములచుట్టు తిరుగుచున్నవి. కొన్ని నక్షత్రములు ఎరుపుగాను, కొన్ని నీలముగాను, మరికొన్ని తెల్లగాను నున్నవి. ఈ రెండు నక్షత్రముల యొక్కతీరు తెలుపుచున్నవి.

ధృవనక్షత్రము ఉత్తర దిక్కునందుండును. సప్తర్షిమండలమునకు క్రింది భాగమున కనుపించుచుండును. ఈ నక్షత్రమునుబట్టియే రాత్రులయందు ఉత్తర దిక్కును గాంతురు. కృత్తికానక్షత్ర సముదాయముతో 700 పైగా ప్రకాశించు తారలు యుండవచ్చునని శాస్త్రజ్ఞులైన గణాంక పద్ధతి ననుసరించి ఆస్ట్రోఫిజిస్టులు అంచనా వేయగల్గి యుండిరి. కృత్తికా నక్షత్ర ప్రపంచానికి సమూహము మొత్తము 500 కాంతిసంవత్సరముల ప్రపంచానికి విస్తరించియుండవచ్చును. దీనిని బట్టి కృత్తికా నక్షత్ర సమూహముతో 1000 నక్షత్రములకు మించి యుండవచ్చును. దానితో చాలా భాగము ప్రకాశించు నక్షత్రము లేనని తెలుపుచున్నది. నక్షత్రమునితో గూడ ప్రపంచములు గలుగుచున్నవి. కాని ఇంత ప్రమాణము ప్రపంచానికి గల ఇతర నక్షత్రములతో సమస్తమైయున్న ప్రపంచములతో పోల్చుకొనిన యుండి చాలా తక్కువ. ఈ ప్రపంచముల కాంతికిరణాల కూడ కనుగొనబడుచుండును.

విశ్వాంతరాళములోని తారానక్షత్ర గుచ్ఛములందలి కొంత ప్రపంచముతోడని ముఖ్యముగా నక్షత్రోత్పత్తులనునవి, దానిని మధ్యనున్న అంతరాళములోని వస్తువులకు అవకాశము గల్గుచున్నది. ఒక్కొక్కప్పుడు ఈ మధ్య అత్యంత ధూళిపూర్ణ స్థితినుండి నక్షత్ర స్థితికి వచ్చు అవకాశము గల్గుచున్నది. పెద్ద ప్రమాణము వలన ఉత్పన్నమైన శక్తి ఉద్భవము వలన ఈ మార్పు జరుగుచున్నది. క్రమముగా నక్షత్ర గుచ్ఛములో నక్షత్ర పూర్వదశాప్రపంచము కాంతిని ప్రసరించుటను ప్రత్యక్షపరచుచున్నవి. 1936 సంవత్సరములో మృగశిర నక్షత్రసమూహములో ఒక నక్షత్రము కొన్నిట్లంత అత్యంత ప్రకాశవంతమైనది ఆకస్మికముగా యుండినట్టి నక్షత్ర కూటమితో ఒక వెన్నుకాల కొన్ని సంవత్సరముల క్రితము కొద్ది మాసములలో యుండగామొదలు మారుచుండు ప్రకాశవంతమై ఆ ప్రకాశమునకు ఉత్పత్తి వలన అత్యధికముగా విలువలుగల యున్నట్లు శాస్త్రజ్ఞులు కనుగొనియున్నారు. 1975 ఆగస్టు నెలలో ప్రపంచములోని శాస్త్రజ్ఞుల సహాయముతో బ్రిటిష్ ఖగోళశాస్త్రజ్ఞులు కొంత కుటుంబమునకు సుదూరముగా విశ్వాంతరాళములో ఎక్స్‌రే కిరణములు ప్రసారము చేయుచున్న అత్యంత శక్తి సంపదకము ప్రకాశవంతము అయిన ఒక అపూర్వ నక్షత్రమును కనుగొని యున్నారు. ఈ నక్షత్రము తోటంత కనుగొని యున్నప్పుడు యొక్క సూర్యుని నుండి వెలువడు శక్తికి 1000 రెట్లు శక్తిని వెలువరించుచున్నట్లు కనుగొని యున్నారు. సూర్యుని ఉపరితలము కన్నా 70,000 అత్యధికశక్తిగల శక్తి వేదనిరంతర ప్రసారము జరుగుచున్నది. ఈ నక్షత్రముయొక్క శక్తి తీవ్రత్ను ఆకర్షణములవలన యుండగా వృద్ధిపొందుచున్నది శాస్త్రజ్ఞుల అంచనా విశ్వ ప్రమేయం.

12

ఆకాశమంతయూ అనేక నక్షత్రగోళములు, గ్రహగోళములచే నావరింపబడి నక్షత్రములకు చలనములేనట్లును, గ్రహములకు చలనమున్నట్లు మన దృష్టికి గోచరించుచున్నది. ఆకాశగోళమున నక్షత్ర కక్ష్యనంతయు 27 భాగములుగా విభజించి ఒక్కొక్క భాగమునకు యొక్కొక్క నక్షత్రనామ మిచ్చియుండిరి. అవియే అశ్విని, భరణి మొదలుగాగల 27 నక్షత్రములు. ఈ 27 నక్షత్రములు ఆవరించిన ప్రదేశమునకే భచక్రమనబడును. ఒక నక్షత్రము ఆవరించిన ప్రదేశమును మరల 4 భాగములుగా విభజించి యొక్కొక్క భాగము నొక పాదముగా యెంచబడినది. $27\times4=108$ నక్షత్రపాదములుగల భచక్రమంతయు మరల 9 పాదముల వంతున 12 రాశులుగా విభజింపబడినది. ఇదియే మేషము వృషభము మొదలగు సంజ్ఞలు గల ద్వాదశ రాశ్యాత్మక చక్రమగుచున్నది. ఇందు గ్రహములు వివిధ రూపమున సంచారము జరుపుచున్నవి. అశ్వినికి తూర్పున భరణియు, భరణికి తూర్పున కృత్తికయు, ఈ ప్రకారము 27 నక్షత్రములు వరుసగా మండలాకారము గలిగి తూర్పుముఖముగా యున్నవి. ఈ భచక్రము తూర్పునుండి పడమరకు తిరుగుచు ఒక దినమునకు ఒక పర్యాయము భూమిని చుట్టివచ్చుచున్నట్లు గోచరించుచున్నది. దినమున కొకపర్యాయము భూమి తనచుట్టూతాను తిరిగివచ్చుచున్నట్లు మనకు గోచరించుచున్నది. ఈ నక్షత్ర చక్రముతో గూడ రవ్యాధి గ్రహములు తూర్పునుండి పడమరకు బోవుచున్నట్లు తోచుచున్నదేగాని అట్లుగాక ఆ రవ్యాధి గ్రహములు పడమర నుండి నక్షత్ర క్రమమున తూర్పునకు బోవుచున్నవి.

12 రాశులు లేక 27 నక్షత్రములుగల భచక్రక్షేత్రము ననుసరించి వాని క్రింద శనికక్ష్యయు, దాని క్రింద రాహ్వాకక్ష్యయు, దాని క్రింద గురుకక్ష్యయు, దాని క్రింద కుజకక్ష్యయు, దానక్రింద చంద్రకక్ష్యయు, దానిక్రింద భూగోళమున్నవి. భూమి తనచుట్టుతాను తిరుగుచు సూర్యుని సంవత్సరకాలములో చుట్టి వచ్చును. ప్రతి గ్రహము తన ఆకర్షణ ప్రభావముచే భూమిపైనున్న జీవులకు శుభాశుభములు గలుగుజేయుచున్నవి. అయస్కాంతము యినుమును ఆకర్షించినట్లు చంద్రోదయము వలన సముద్రజలము పొంగుటయు చంద్రాస్తమయము వలన క్షీణించుటయు మనము గమనించుచునే యున్నాము. గ్రహబలమువలననే అమావాస్య సమీపించు కొలది ఉన్మాద పీడుతునకు పిచ్చి పెరుగుచున్నది. చంద్రుని యొక్క వెన్నెలలో పరుండిన హృద్రోగ పీడితునకు హృదయరోగము పెరుగు చున్నది.

ఈ మధ్య యిరువురు శాస్త్రవేత్తలు అమెరికాలోని ఫ్లోరిడా, వోహియాలలో షుమారు నాలుగువేల హత్యలను క్షుణ్ణంగా పరిశీలించి పౌర్ణమి, అమావాస్య సమయములలో మానవునిలో హింసాప్రవృత్తి ప్రజ్వరిల్లుచున్నట్లు, మానసిక పరిస్థితిలో గూడ కొంతమార్పు వస్తున్నట్లు కనిగొనియున్నారు. శుక్లపక్షములో మనిషియొక్క ఉన్మాదస్థితికి భూమినుండి కనిపించు చంద్రగ్రహకళలకు యేదో సంబంధమున్నదని వీరు గ్రహించ గలిగియుండిరి. ఈ శాస్త్రవేత్తలు యిప్పుడు 'మియామి' ప్రాంతములో గత 15 సంవత్సరముల కాలములో అనగా 1956 నుండి 1970 వరకు జరిగిన హత్యలపై పరిశోధించి పౌర్ణమి, అమావాస్యలు

వచ్చినప్పుడు హత్యల సంఖ్య పెరుగుచున్నట్లు గ్రహించగలిగి యుండిరి. అయితే కేవలము 'మియామి' ప్రాంతములలోగాక అన్ని ప్రాంతములలోగూడ పరిస్థితి యిదేవిధముగా యున్నట్లు పరిశోధనలవలన ధృఢమైనది. 1970 ఆగష్టు నెలలో సూర్యుడు, చంద్రుడు, భూమి ఒకే రేఖపైకి వచ్చినపుడు మామూలుకంటే హత్యలు ఆనెలలో రెట్టింపు జరిగినట్లు చెప్పుచున్నారు. డాక్టర్ లీబర్ తెలుపుచున్న శాస్త్రీయమైన కారణములు భూమిమీద యుంటూవున్న పదార్థ రాశిలో 80 శాతము నీరు, 20 శాతము ఖనిజ, లోహ, వృక్ష, జంతుసంబంధమైన పదార్థములు, మానవుని శరీరములో నీళ్ళు యుండుటవలన చంద్రుని కాంతికిరణములు సముద్ర జలమును ప్రభావితము చేసి ఆటుపోటు సృష్టించుచున్నట్లుగనే మానవుని శరీరములో యుండు జల సమూహము సైతము ప్రభావితముచేసి, తద్వారా మానవుని మానసిక ప్రవృత్తిలో ఆశ్చర్యకరమైన మార్పులు గలుగజేయుచున్నట్లు గ్రహించగలిగి యుండిరి.

సూర్యమండలములో సంక్షోభము చెలరేగినపుడు భూమియొక్క అయస్కాంత క్షేత్రములో కల్లోలములు ప్రబలుచున్నవి. ఈ కల్లోలము వలన మానవ ప్రవృత్తిలో గుండెపోట్లు సంభవించుచున్నట్లు, యింతేగాక అయస్కాంత క్షేత్రము సంక్షుభితమైనపుడు రోడ్లుయొక్క ప్రమాదముల సంఖ్య పెరుగుచున్నట్లు హైదరా బాదులోని జాతీయ భూభవుతిక పరిశోధనాసంస్థ శాస్త్రజ్ఞులు కనుగొనియున్నారు. సూర్యమండలములో ఉధృత సంక్షోభములు భూమిపై అయస్కాంత తుఫానులకు దారితీసి, యివి మనిషికి యింతవరకు గోచరముకాని ప్రక్రియలద్వారా తీవ్రమైన జీవపరిణామములకు దారితీస్తూ వున్నట్లు వారు చెప్పియున్నారు.

మానవ శరీరముపై చర్మమునకు శరీరములోని వివిధ అవయవములకు సరాసరి సంబంధము యున్నట్లు, చర్మములోని కొన్ని చైతన్యవంతమైన ప్రాంతములలో మార్పులకు సూర్యమండలములో వచ్చే మార్పులకు అనుగుణముగా యున్నట్లు రష్యన్ సైంటిస్టు డాక్టర్ పొద పిబ్ యాంకిన్ కనుగొనియున్నాడు.

1972 ఆగష్టు నెలలో భూమియొక్క అయస్కాంత క్షేత్రములో చెలరేగిన అసాధారణము, అనూహ్యమునైన సంక్షోభమువలన సంభవించిన పరిణామములపై హైదరాబాదులోని శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపియుండిరి. ఆ సమయములో సూర్యమండలములో ప్రేలుళ్ళు సంభవించినవని, వాటి మూలమున భూమి అయస్కాంత క్షేత్రములో మూడుసార్లు తుఫానులు వచ్చినవని వారు కనుగొని యున్నారు. రెండవ పర్యాయము వచ్చిన తుఫాను 1959 జులై 17వ తేదిన సంభవించిన అయస్కాంత ప్రళయము యంతటి తీవ్రమైనది. ఈ సమయములో గుండెజబ్బులు రోడ్ల ప్రమాదములు అధికమైనట్లు, ఆసుపత్రులలో జేరినవారి సంఖ్య 100 శాతము పెరిగినట్లు వారు తెలిపియుండిరి. రోడ్ల ప్రమాదములు యెక్కువైనట్లు అంతకుముందు జాతీయ భూభవుతిక సంస్థ సైంటిస్టులు జరిపిన పరిశోధనలు ధృవీకరించినవి. వారు 1956 జనవరి 1969 మార్చివరకు పూర్తి

వివరములు సేకరించియుండిరి. అయస్కాంత క్షేత్రములో సంక్షోభములకు, ప్రమాదములకు సంబంధమున్నట్లు వారు కనుగొనియుండిరి.

అయస్కాంత తుఫానులకు మానసిక రోగములకు, ఆత్మహత్యలకు సంబంధము వున్నట్లు పెక్కుమంది విదేశ శాస్త్రజ్ఞులు కనుగొనియుండిరి. 1963 సంవత్సరములో జరిగిన పరిశోధనలలో న్యూయార్కు ఆసుపత్రులలో చేరిన అనేక మంది మానసిక రోగగ్రస్తుల సంఖ్యకు, ఈ సంక్షోభములకు సంబంధము యున్నట్లు కనుగొనియున్నారు. అయస్కాంత క్షేత్రములో కల్లోలితమైనప్పుడు కొద్ది సంఖ్యలో విమాన ప్రమాదములు జరిగినట్లుగాను హైదరాబాదులోని శాస్త్రజ్ఞులు చెప్పియున్నారు.

1989 సెప్టెంబర్ నెలలో హైదరాబాదు నగరములోని లియోనా ఆస్ట్రో అకాడమీ ఆధ్వర్యములో జరిగిన జ్యోతిష శాస్త్రజ్ఞుల సమావేశములో డాక్టర్ సేల్కర్ ప్రసంగించుచూ డాక్టర్ మరో ఇంజనీర్లతో భారతదేశము భూకంపాల తాకిడికి గురయ్యే అవకాశము యున్నదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతము గ్రహాల గమనాన్ని బట్టి 1989, 1990, 1991 సంవత్సరములలో భూకంపము సంభవించే అవకాశాలున్నాయని తెలిపిరి. హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీకిమధ్య ఈ ప్రమాదములు జరుగవచ్చునని తెలిపియున్నారు.

1990 మే నెలలో బొంబాయి పట్టణమునందు రెండు రోజులపాటు జరిగిన 11వ నేషనల్ మీటింగులో భారతదేశ జ్యోతిష శాస్త్రవేత్తల ఫెడరేషన్ ప్రెసిడెంటు అయిన ముకేష్‌భాయ్ పటేల్ (వరుసగా) మాట్లాడుతూ నక్షత్రపురోగమనములో శని రాహువులకలయిక ధనిష్ఠ సంబంధ మొందుటవలన రాబోవు 9 మాసముల కాలము రాజ్యతంత్రజ్ఞులకు చాలా చెడ్డరోజులని, ఈ కాలములో కేంద్ర మంత్రులు తమ పదవులను కోల్పోయి మంత్రివర్గములో మార్పులు జరుగునని చెప్పియున్నారు. అదియేగాక శని రాహువులు కలయికవలన ఢిల్లీ పరిసరప్రాంతములలో భూకంపములు గూడ రావచ్చునని, ఇది ఉపేక్షించదగిన విషయము కాదని చెప్పియున్నారు.

పై విషయములన్నియూ నిజమగునట్లు ధరించి ఢిల్లీ పరిసర ప్రాంతముల యందు భూమికంపించుటయు, ఇది జరిగిన కొద్దిదినములకే అనగా 7-11-1990 తేదీ నాటికి ప్రధానమంత్రి వి. పి. సింగ్ మంత్రివర్గము పతనము కావటము, ప్రధానమంత్రిగా చంద్రశేఖరును యెన్నుకొనటము జరిగినది.

ఇవన్నియూ గ్రహబలము, వాని మార్పుల వల్ల జరుగుచున్నట్లు సర్వజన సమ్మతమైనది. పరిశోధనల వలన గ్రహముల యొక్క శక్తి ప్రకృతికి సంబంధమున్నట్లు విశదమగుచున్నది. తపోధనులు వారల సహజ జ్ఞానమువలన గ్రహ ప్రభావములను గ్రహించి ఆయా కాలములందు జనసమూహముల మానసిక, శారీరక శక్తుల [illegible] క్రమము [illegible] గ్రంథముల నిర్మించిరి. ఈ క్రమమే జ్యోతిశ్శాస్త్ర మైనది

ఈ కాలములో పాశ్చాత్యుల విజ్ఞాన శాస్త్రవేత్తలు జ్యోతిషమునందలి ప్రత్యక్ష ప్రమాణములనుగూర్చి తెలియక కాదని, మూఢవిశ్వాసమని, తొందరపాటు తీర్మానములను వారు సిద్ధాంతప్రమాణములను తెలుసుకొన్నట్లు లేక నిరాకరించుచున్నారు. కాని గొప్ప శాస్త్రవేత్తల మని నిరూపించుకొనుటకు జ్యోతిషము వంటి విజ్ఞాన శాస్త్రములను విమర్శించుట పాశ్చాత్యులకు విజ్ఞాన శాస్త్రవేత్తలకు అలవాటైపోయినది. ఈ క్రింద వివరించిన 'సర్ ఐజాక్ న్యూటన్' మొదలగు మహామేధావుల సిద్ధాంతములను నిష్పక్షపాత దృష్టితో పరిశీలించిన జ్యోతిషశాస్త్రము విజ్ఞాన శాస్త్రములతో తులతూగ గలదు.

ఆధునిక భౌతికశాస్త్రవేత్తలకు మూలపురుషుడైన 'సర్ ఐజాక్ న్యూటన్' జ్యోతిషశాస్త్రముపై అనేక పరిశోధనలు జరిపి జ్యోతిషశాస్త్రమునకు విజ్ఞాన శాస్త్రములతో తులతూగగలిగిన సూత్రములతో జోడించియున్నాడు. ఆయన పరిశోధనలో ముఖ్యమైన విషయములు : ఆకాశములో యున్న గ్రహచలనములకు భూమిపై జరుగు విషయములకు సన్నిహితమైన కార్యకారణ సంబంధము యున్నదని సిద్ధాంతరూపముగా ఋజువుచేయుచున్నాడు. ఇంతేగాక జ్యోతిషశాస్త్రము యొక్క ప్రాచీన చరిత్రను న్యూటన్ మహాశయుడు శ్రద్ధగా పరిశీలించెను. జ్యోతిషము, మరి యితర యితర ఆధ్యాత్మిక శాస్త్రములవలెనే, ప్రాచీన గ్రీకులు, ఈజిప్టుదేశ వాసులు కనుగొన్న అనేక మహోన్నతమైన గణిత తన గ్రంథములో వ్రాసియున్నాడు.

ప్రాచీన జ్యోతిష శాస్త్రజ్ఞుడైన 'టాలెమీ' 157 క్రీ. శ. నాటికే తన గ్రహగణితశాస్త్రముతో ప్రాచీన జ్యోతిషాన్ని గూర్చి న్యూటన్ అధ్యయనము చేసి పరిశోధనలు జరిపియున్నాడు. న్యూటన్ కనుగొన్న సత్యములతో గ్రహములు తోక చుక్కలను ముఖ్యమైన కాలములో భూమిపైన మానవచరిత్రలో వచ్చు మార్పులకు చక్రీకరణముగా పునరావృత్తమగు సంఘటనలకు సంబంధమున్నదని జ్యోతిష సిద్ధాంతముల ఆధారముగా ఋజువుచేసినాడు. పర్యావరణ సంబంధమైన జ్యోతిషసిద్ధాంతముల ఆధారముగా న్యూటన్ 248 సంవత్సరములకొక పర్యాయము ప్లూటో (యమ గ్రహము) సూర్యునికి - భూమికి దగ్గరకు వచ్చిన సమయములో భూమిపై జరుగు మార్పులకు కనుగొనియున్నాడు. అనాడు న్యూటన్ చేసిన మూల సిద్ధాంతము ఆధారమునకే తరువాత ప్లూటో గ్రహము - దాని ప్రభావము భూమిపైని యేవిధముగా యుండునది కనుగొనబడినది. తరువాత యుద్ధ ఇంగ్లండ్ మహాశయుని చరిత్రలో సంఘటనలు పునరావృత్తము కావటము - అనగా జరిగినదే తిరిగి జరుగుట - ప్రఖ్యాత చారిత్రకుడు 'ఆర్నాల్డ్ టాయన్‌బీ' ధృవపరిచినాడు. తన ప్రఖ్యాత చారిత్రక పరిశోధనలవల్ల జ్యోతిష్యులు చెప్పినటువంటి కొన్ని కలయిక కాలమానములనుబట్టే ఈ సంఘటనలు జరుగునని రూఢి చేసినాడు. ఇదే విషయము బైబిలోని డాక్టరు జి. యస్. వి ధృవపరచియున్నారు.

ప్రొఫెసర్ 'రస్ యూటాంగ్' చైనా చరిత్రలో 1930 సం|| వరకు జరిగిన గ్రహముల ఆధారముగా పరిశోధించి 794 సంవత్సరములకు పర్యాయాల చరిత్రలో

కొన్ని ఘట్టాలు పునరావృత్తము కాగలవని ముఖ్యముగా యుద్ధములు విప్లవములు గ్రహముల చక్రభ్రమణము ఫలితముగనే ఈ రక్తపాతములు జరుగునని నిర్ధారించి యున్నారు.

ఆకాశములోని గ్రహగమన ఆధారముగా అమెరికా చరిత్రను పరిశోధించి ఒక విచిత్రమైన విషయము కనుగొనియున్నారు. రమారమి ప్రతి 20 సంవత్సరముల కొక పరియాయము శని గురుల కలయిక జరిగినప్పుడు అమెరికా చరిత్రలో ప్రెసిడెంట్ల అకస్మిక మరణములు లేక హత్యలు జరుగుచున్నట్లు ఋజువైనది. ఈ సిద్ధాంతము ననుసరించి ఆకాశములోని గ్రహస్థితులకు భూమిమీద గల రాజకీయ పరిస్థితులకు సంబంధము యున్నదని సైన్సు ప్రకారము ఋజువుచేసి యున్నారు.

ప్రపంచములో సంభవించిన భయంకరమైన భూకంపములను పరిశోధించి సామాన్యముగా సూర్యచంద్ర గ్రహణములు వచ్చు సమయములో 'యురేనస్' (ఇంద్ర) కుజ గ్రహములుయున్న స్థితినిబట్టి, యెచ్చట, యే సమయములో భూకంపములు వచ్చునది 'సర్ ఐజాక్ న్యూటన్' తన సిద్ధాంతములద్వారా ఋజువు జేసియున్నాడు. ఈ సిద్ధాంతముల ఆధారముగా జార్జి మెకార్నిక్, సెంట్‌హిలేయర్ భవిష్యత్తులో పెద్ద భూకంపములు యెచ్చట, యెప్పుడు వచ్చునది చెప్పియున్నారు. 31-8-1932 తేదిన కాలిఫోర్నియాలోని లాన్‌బీచ్ నగరమునందు భయంకరమైన భూకంపమువచ్చి 5 కోట్ల డాలర్లకు పైగా ఆస్తికి నష్టము సంభవించినది. ఈ భూకంపము రాకపూర్వమే జార్జి మెకార్నిక్ దీని విషయమై జ్యోతిషము చెప్పి యున్నాడు. 22-2-1987 న 'రివెరా' నగరమును ధ్వంసము చేసిన భూకంపము విషయముగూడ ముందుగనే 'సెంట్ హిలేయర్' చెప్పి యున్నారు.

సర్ ఐజక్ న్యూటన్ ఉత్తరధృవమువద్ద వెలుగుచున్న కాంతుల ఆధారముగా పరిశోధనలు జరిపి వాని ఫలితముగా 1750 సంవత్సర ప్రాంతములో భయంకరమైన గాలి తుఫానులు, భూకంపములు చెలరేగి ప్రత్యేకముగా లండన్ నగరమునకు చాలా నష్టము సంభవించి జన నశింపు జరుగునని వ్రాసియున్నాడు. దీనికి ఆధారముగా గురుగ్రహము భూమికి దగ్గరగావచ్చి ఆ సమయమునకు చంద్రగ్రహణముతో కలసియుండుటయేగాక అది లండన్ నగర అక్షాంశ రేఖాంశలతో సరిపోవుటముతో ఈ భూకంపము, తుఫాన్ లండన్ నగరములో సంభవించునని వ్రాసియున్నాడు. ఈ సంకటన ఆశ్చర్యకరముగా నిజమైనది. న్యూటన్ మరణించిన 23 సంవత్సరముల తరువాత అనగా సరిగా ఫిబ్రవరి 1750 సంవత్సరములో లండన్ పట్టణము మొట్టమొదట భూకంపములాంటి ఆకాశ కంపము ప్రారంభమై ఉత్తరధృవ కాంతులు తేజస్సు వెలిగి, వెనువెంటనే ప్రచండమైన గాల్పులు చెలరేగి, దానితోపాటుగనే భయంకరమైన తుఫాను, భూకంపము ఆరంభమై ఉదయము నిద్రలేవక మునుపే వేలాది యిండ్లు నేలమట్టమై, కూలిన మేడలక్రింద వేలాది పౌరులు భూసమాధియై పోయినారు.

ఇదేగాక న్యూటన్ తన అనేక జ్యోతిషముల ఆధారముగా భూకంపములు యెప్పుడు సంభవించునది గ్రహస్థితుల ఆధారముగా యెట్లు తెలుసుకొనునది జ్యోతిష సిద్ధాంతములతో సిద్ధాంతీకరించి యున్నాడు.

1953 సంవత్సరము జర్మనీలో 'డా।।రుడాల్ఫ్ తోమాచెక్' అనే విజ్ఞాన శాస్త్రవేత్త 134 భయంకరమైన భూకంపములను పరిశోధించి కొత్తగా కనుగొన్న యురేనస్ గ్రహానికి భూకంపములకూ యున్న సంబంధము సైన్సు పరముగా రుజువుజేసి యున్నాడు. ప్రతి భూకంపము జరిగిన ప్రదేశమునకు సరిగా ఆకాశములో నడినెత్తిపై యురేనస్ గ్రహము వుంటూవున్నది. 1950 సంవత్సరములో అస్సాంలో భూకంపము వచ్చినప్పుడు యురేనస్ ఆకాశములో నడినెత్తిన 29 నిమిషముల దూరములో యున్నది. 1923 సంవత్సరములో హోమా టోక్యోలో భూకంపము వచ్చినప్పుడు యురేనస్ కేవలము నడినెత్తిన 16 నిమిషముల దూరములో యున్నది. ఈ భూకంపములో ఒక లక్షకు పైగా జన నష్టము జరిగినది.

ఇలాగుననే ఆకాశమునందున్న గ్రహములకు, భూమిపై జరిగే సంఘటనలకు జ్యోతిష సిద్ధాంతరీత్యా కార్యకాకరణ సంబంధము యున్నదని రుజువగు చున్నది. మన ప్రాచీనులు చెప్పిన యిట్టి సిద్ధాంతములను అనాలోచితముగా స్థూలదృష్టితో మూఢవిశ్వాసమనుట యొక మూఢవిశ్వాసమైనది. నిష్పక్షపాత దృష్టితో పరిశీలించిన నిది స్పష్టము కాగలదు.

సౌరసంవత్సర వార్షిక ఫలములు నిర్ధారించునపుడు ఏ సంవత్రమునకు జాతకుని యొక్క వార్షికఫలములు కావలయునో ఆ సంవత్సరము సూర్యుడు జన్మచక్రములోయున్న యధాస్థానమునకు వచ్చిన కాలమున రాశి, అంశచక్రములను వేసి అట్టి కాలమునందు యితర గ్రహములుండు స్థానములను నిర్ణయించి ఫల నిరూపణ జేయు తాజక సిద్ధాంతములో కేశవాచార్య, నీలకంతడు అవలంభించిన పద్ధతులు గమనార్హము. వీని ఫలములు అనేక జాతకములలో నిజరూపము ధరించు చుండుటచే ఈ విధానములపై యింకా అనేక పరిశోధనలు చేయవలసి యున్నవి.

జీవితములో జరుగు విశేషములు, ద్వాదశభావఫలములతో సహా జాతకుని సర్వవిషయములు తెలుపు మన హిందూ నాడిగ్రంథముల యొక్క ప్రభావము ప్రపంచమునందంటికిని తెలిసిన విషయమే. సూర్యసంహిత 5 సెంటీమీటర్ల వెడల్పు, 45 సెంటీమీటర్ల పొడవుగలిగి 51, 840 పేజీలుగలి తాళపత్ర గ్రంథమని పలు గ్రంథాలలో ప్రస్తావించబడియున్నది. యూరప్‌లో యిటువంటి గ్రంథమే 'సెంచరీస్' అనుపేర యుండుట గమనార్హము. దీని ఆధారముతో యూరప్ దేశ వాసులుగూడ భూమిపైనున్న ప్రతి జీవికి సంబంధించిన భూత, భవిష్యద్వర్తమానములు సంతృప్తికరముగా చెప్పవచ్చునని చెప్పుచున్నారు.

పంజాబ్ నందుగల హోసర్‌పూర్‌లో యున్న 'భృగుసంహిత' గూడ యిటు వంటి. గ్రంథమే. అయితే భృగుసంహిత యొక్క అసలు కాపీ వెండి పలకలపై వ్రాయబడిన టిబెట్‌లో భద్రముగా యున్నదని బాబుభాయ్ అభిప్రాయము. టిబెట్టు

దేశవాసులకు గూడ జ్యోతిష్యమునందు ఆసక్తి యున్నది. క్రీస్తుపూర్వము 1027 సంవత్సరములో టిబెట్టుయందున్న జ్యోతిష శాస్త్రవేత్తలు కొన్ని సంఘటనలను సూచించి యుండిరి. 1904 సంవత్సరములో టిబెట్టుపై బ్రిటన్ దండయాత్ర చేయుటను గురించి 1850 సంవత్సరమునందే జ్యోతిష్యము చెప్పబడియున్నది. అందుకు సంబంధించిన ఆధారములున్న ప్రాతప్రతి టిబెట్‌లో భద్రపరచబడి యున్నది.

1910 సంవత్సరములో టిబెట్‌పై చైనా దండయాత్ర. 1911 సంవత్సరములో చైనాలో విప్లవము. అదే సంవత్సరములో టిబెట్‌నుండి చైనా వైదొలగుటయు, 1914 సంవత్సరములో ఇంగ్లండు జర్మనీలమధ్య యుద్ధము, 1933 సంవత్సరములో దలైలామా జన్మ చాలించుటయు, 1950 సంవత్సరములో బుద్ధ శక్తులు టిబెట్ దేశమును ఆక్రమించుట మొదలగు విషయములు ముందుగనే టిబెట్‌లో సూచించ బడినవి. టిబెట్ దేశములో జరుగబోవు పరిణామములకు సంబంధించిన జ్యోతిష వివరములుగల ప్రాత ప్రతిని 1902 సంవత్సరములో తాము చూచినట్లు బ్రిటిష్ పరిశోధకుడైన బెల్ దొరగారు టిబెట్ సంబంధించినవృత్తు ప్రకటించియుండిరి. అట్టి హాడి గ్రంథము అన్నియును సరియైన పోషణ లేని కారణముచే మరుగుపడి కానరాను నశించిపోయినవి.

జ్యోతిషమనగా మానవునిపై గ్రహముల ప్రభావము తెలుపు శాస్త్రము. జీవియే కాలమునందు జనన మొందునో ఆ కాలగ్రహ గతి ప్రభావము జీవిపై నుండక తప్పదు. పరిశోధనలవలన మానవ బుద్ధివికాసము ప్రకృతికి సంబంధ మున్నట్లు విశదమగుచున్నది. జీవి, తా తలంచిన కార్యమును చేయగలవాడుగాని తా చేసిన తలంపవలెనో నిర్ణయించజాలడు. బుద్ధి ప్రభావమగు నిర్ణయములు పూర్వ కర్మానుసారములు. అవియే గ్రహప్రభావములవలన గలుగుచున్నవి. స్త్రీ పురుష సంయోగమున శుక్లశోణితములవలన పిండోత్పత్తి యగుచున్నది. కాని జీవోత్పత్తి యగుటలేదు. జీవోత్పత్తి ఒకానొకప్పుడు గ్రహముల శక్తికిరణ ప్రసార ప్రభావమున గలుగుచున్నది. గ్రహప్రభావము జీవి మాతృ గర్భప్రవేశ కాలమునందు ప్రారంభమగు చున్నది. తపోధనులు వారల సహజజ్ఞానము వలన ప్రత్యక్ష అనుభవముల వలన గ్రహప్రభావములను గ్రహించియుండిరి. అట్టి విద్య నెరిగిన యోగ పుంగవులు సమాధిస్థితియందు రవ్యాదిగ్రహముల సంచారక్రమము పరిశీలించి ఆ వివరములు లోకసంగ్రహార్థమై ప్రకటించిరి. ఆ నిర్ణయములే నేటికిని శిరోధార్యములుగా నున్నవి. గ్రహప్రభావము మానసిక శారీరక శక్తులందు బలముగుచున్నది. ఈ శక్తి వలన జీవులు వివిధ భాగోళ రాశులందు అనేకముగ గ్రహసంపూర్ణ కిరణము నొంది జనన మొందుచున్నారు. లగ్నాది ద్వాదశ భావముల రవ్యాది నవగ్రహస్థితులు ఆయా కాలములందు జననమొందు జీవుల మానసిక శారీరక శక్తుల భిన్నమార్గముల నొందు క్రమము సూచించుచున్నవని దైవజ్ఞులు గ్రహించి నిర్ధారించిరి. ఈ క్రమమే జ్యోతిషశాస్త్రమైనది.

సర్వగ్రహములు సర్వకాలములందు చలనస్థితి యందుండుట గ్రహకిరణ ప్రసారమందలి అనంతమగు మార్పులకు హేతువు. ఈ కిరణప్రసార ప్రభావము

నాశుభలక్షణా మన దేహాగతములగు జీవకణములను చేయుచున్నవి. ఈ ప్రభావము జీవోత్పత్తియందు ప్రారంభమై జననకాలమందు ప్రత్యక్షమగుచున్నది. దీని ననుసరించి జ్యోతిష్యశాస్త్రవేత్తలు జననలగ్న ప్రాధాన్యతను పరిగణించి యుండిరి. [illegible] సంచితమును ననుసరించి మానవులకు గలుగు శుభాశుభములను గ్రహస్థితులు తెలియజేయును. సౌరకుటుంబములోని దగు భూమి దాని మార్పుల ననుసరించి వాతావరణపు మార్పులకు గురియైనట్లే యీ భూమిపైనుండు జీవకోటి గూడ గ్రహగతులననుసరించి కొన్ని మార్పులను చెందుచుండును. ఒక్కొక్క గ్రహము జీవులను ఒక్కొక్క రీతిని ఆకర్షించి సుఖదుఃఖములను గల్గజేయుచున్నవి. సూర్యుడు దేహముపైనను, చంద్రుడు రక్తముపైనను, బుధుడు చర్మముపైనను, కుజుడు పరాక్రమముపైనను, గురుడు మెదడుపైనను, శుక్రుడు ఇంద్రియములపైనను, శని నరములపైనను మంచి చెడులను గలుగజేయుచున్నట్లు శాస్త్రవేత్తలు గ్రహించిరి.

గ్రహప్రభావ కిరణములు జీవులకు అనుకూలించునప్పుడు సూర్యప్రభావము వలన ధైర్యము, రాజ్యము, జ్ఞానోదయము, మనశ్శుద్ధి, శౌర్యమును; చంద్రునివలన మాతృసౌఖ్యము, మనస్సు, బుద్ధి, వస్త్రము, జలము, భోజనము, శక్తి, యశస్సు, సంతోషమును; కుజునివలన భాతృసౌఖ్యము, భూమి, వ్యవసాయము, సేనాధిపత్యము, పరాక్రమమును; బుధునివలన జ్యోతిషము, వేదాంతము, వాణిజ్యము, శిల్పము, జ్ఞానమును; గురునివలన ధనము, పుత్రులు, బుద్ధి, గృహసౌఖ్యము, ధర్మపథ, బంధువులు, భక్తి, శ్రద్ధ, కీర్తి, గౌరవము, విద్యయు; శుక్రునివలన కళత్ర, వివాహ, కీర్తి, వాహనము, రతి, కామసుఖమును; శనివలన ఆయుష్షు, ప్రాణవిద్య, పౌరుషము, ఔదార్యము, జీవనోపాయమును; రాహువువలన ప్రాణవిద్య, ఉద్యాన వనము, ఛత్రము, చామరము, రాజ్యము, ధైర్యమును; కేతువు వలన మోక్షము, గంగా స్నానము, వైరాగ్యము, వేదాంతము, జ్ఞానము, కీర్తి స్నేహము మొదలగునవి గలుగును.

గ్రహప్రభావ కిరణములు జీవులకు వ్యతిరేకించునప్పుడు సూర్యప్రభావము వలన జ్వరము, అతిసారము, మనోవ్యసనము, అగ్నిరోగమును; చంద్రునివలన జలరోగము, స్థూలరోగము, కామిల, పీనస, పాండురోగమును; కుజునివలన మశూచి, స్ఫోటకము, శస్త్రబాధ, కురుపులు, దారిద్ర్యమును; బుధునివలన శూల, కుష్ఠ, గ్రహణి, ఉదరరోగమును; గురునివలన గుల్మరోగము, వాతదోషమును; శుక్రునివలన మూత్రరోగము, కామవికారము, మేహరోగమును; శనివలన దొంగలబాధ, పిశాచ బాధ, సంధిరోగము, దారిద్ర్యమును; రాహువువలన పిచ్చి, మశూచి, అరుచి, కుష్ఠ, క్రిమిరోగము, భూతబాధయు; కేతువువలన శత్రు వ్యసనము, కలహ, దురద, వీపుల వ్యసనము మొదలగునవి సంభవించును.

జలరోగము, స్థూలరోగము, కామిల, పీనస, పాండు రోగమును; కుజునివలన మశూచి, స్ఫోటకము, శస్త్రబాధ, కురుపులు, దారిద్ర్యమును; బుధునివలన శూల, కుష్ఠ, గ్రహణి, ఉదరరోగమును; గురునివలన గుల్మరోగము, వాతదోషమును; శుక్రునివలన మూత్రరోగము, కామవికారము, మేహరోగము, [illegible] దొంగలబాధ, పిశాచబాధ, సంధిరోగము, దారిద్ర్యమును

రాహువువలన పిచ్చి, మశూచి, అరుచి, కుష్ఠ, క్రిమిరోగము, భూతబాధయు; కేతువు వలన శత్రు వ్యసనము, కలరా, దురద, నీచుల వ్యసనము మొదలగునవి సంభవించును.

గ్రహ చలన స్థితియందు గ్రహములు దశావస్థలను పొంది జీవకోటికి సుఖ దుఃఖములు గలుగ జేయుచుండును. స్వస్థ, దీప్త, ముదిత, శాంత, శక్త, పీడ్య, దీన, వికల, ఖల, భీత అనునవియే గ్రహముల దశావస్థలు, స్వక్షేత్రమునందున్న గ్రహము స్వస్థావస్థను, ఉచ్చక్షేత్రమునందున్న గ్రహము దీప్తావస్థను, మిత్ర క్షేత్రమునందున్న గ్రహము ముదితావస్థను, సమక్షేత్రమునందున్న గ్రహము శాంతవస్థను పొందును. ఈ గ్రహ ప్రభావ కిరణములన్నియు మంచి ఫలములనే యిచ్చును. వక్రించిన గ్రహము శక్త్యావస్థను, రాశ్యాంతమున 9వ పాదమునందున్న గ్రహము పీడావస్థను, శత్రుక్షేత్రమునందున్న గ్రహము దీనావస్థను, అస్తంగతమైన గ్రహము వికలావస్థను, నీచయందున్న గ్రహము ఖలావస్థను, అతిచారమందున్న గ్రహము భీతావస్థను పొందును. ఈ గ్రహ ప్రభావ కిరణము లన్నియు చెడుఫలముల నిచ్చును. ఈ విధమున గ్రహములు వాని ప్రభావముచే జీవరాశులకు సుఖ దుఃఖములు గలుగ జేయుచున్నవి.

జ్యోతిష శాస్త్రము వేదపురుషునకు నేత్రముతో సమానమైనది. ఈ శాస్త్రము వలన ప్రపంచమునందలి సమస్త విషయములను గుర్తించవచ్చును. సంపూర్ణ శాస్త్రానుభవము పొందినవారు చెప్పు ఫలములు సఫలముగాక మానవు. అదే అనుభవము లేనివారు చెప్పునవి వ్యర్థములగును. వీనివలన లోకమున కంతయు జ్యోతిష్యమునందుండ వలసిన నమ్మకము చెడిపోవుచున్నది. జాతక ఫలములు చెప్పుటకు పూర్వము గ్రహముల దిక్చేష్టాది బలాబలములను, లగ్నము యొక్క బలాబలములను చక్కగా విచారించి సర్వ అంశములను సమగ్రముగా పరిశీలించి ఫలనిర్ణయము చేయవలయును.

నేను ఆంధ్రప్రదేశ్ స్టేటు గవర్నమెంటులో డెప్యూటి కమర్షియల్ టాక్సు ఆఫీసరుగా చేయుచూ రిటైరై, 1-7-1966 నుండి ఉద్యోగ విరమణచేసి యుంటిని. నాయొక్క ఉద్యోగవృత్తి వేరైనప్పటికి నా విద్యార్థిదశనుండి వాస్తు, జ్యోతిష శాస్త్రము లందు అభిరుచి యెక్కువగా యుండెడిది. మాతృభాషయందున్న జ్యోతిష గ్రంథములే గాక యితర భాషలయందున్న గ్రంథములుగూడ సేకరించి చదువుచుండెడి వాడిని. నాయొక్క జననము గుంటూరు కొత్తపేటలో 25-12-1910 తేది ఆదివారము రాత్రి షుమారు 7-00 (P.M) ప్రాంతములో యైనప్పటికి నాయొక్క ఉద్యోగదశ మొదలు యిప్పటివరకు నెహ్రూనగర్, 5వ లైను, గుంటూరు-1లో నాస్వగృహమునందుండుట తటస్థించినది.

నాయొక్క తొలిప్రయత్నములో వ్రాసి విడుదల చేయబడిన గృహసృష్టి (ముహూర్త, వాస్తు, నిర్మాణ భాగములు) గ్రహసంహిత - 4 భాగములు ప్రజాదరణ పొందినను అనేక విధముల ప్రోత్సహించిన నా మిత్రులు, శ్రేయోభిలాషులు సర్వజనుల భవిష్యత్‌గల 'నాడీగ్రంథము' యెందుకు వ్రాసి ప్రచురించగూడదు ?

అనే ప్రశ్న ఉత్పన్న మఱచియుండిరి. కాని యిది సుళువైన పనికాదని, దీనికి నా జీవితము చాలదని మనస్సులో అప్పుడప్పుడు వేధించుచూనే యున్నది. ఇది దైవాను గ్రహమునకు సంబంధించిన విషయమగుటచే నా మిత్రుల ప్రశ్న. కొంత కాలమువరకు ప్రశ్నగానే నిలచిపోయినది. కాని మనస్సులో వేధింపు యేమాత్రము తగ్గియుండలేదు. ఎచ్చటయున్ననూ నాకు అదే ఆలోచన స్ఫురించుచుండెడిది.

ఇది వ్యక్తిగత శక్తిసామర్థ్యము, మనోబలమునకు సంబంధించినదై యున్నది. ఈ గ్రంధ రచనకు జ్యోతిషశాస్త్రానుభవము, దానికి కావలసిన విషయ పరిజ్ఞానము యుండవలెను. ఒకదినము దైవవశాత్తు నావద్దనున్న ప్రాచీన గ్రంథములు తిరుగు వేయుచుండగా సర్వజనుల భవిష్యత్తుకు సంబంధించిన కొన్ని నాడీ వ్యాసములు నాకు లభ్యమైనవి. వీని ఆధారముతో నాడీ భవిష్యత్ గ్రంథ రచన ప్రారంభించ వచ్చునను ధైర్యము నా మనస్సులో ఉత్పన్నమైనది. అదే రాత్రి వేకువజామున నా దినచర్యయైన ప్రాణాయామ ధ్యానయోగములో సర్వజన గురుదేవుడైన దత్తాత్రేయ అనుభూతి ఆవరించి సర్వజనుల భవిష్యత్ నాడీ గ్రంథము ప్రారంభించమని ప్రోత్సహించి యుండుటచే దీనికి 'దత్తనాడి' అని నామమిడి గ్రంధ రచన ప్రారంభించితిని. అన్నివేళలలో గురుదేవుడు నా మనస్సు నందు నిలచియుండుటచే యెట్టి ఆటంకములు లేకనే గ్రంథరచన సకాలములో ముగించగల్గితిని.

ఈ గ్రంధ రచనకు మాతృభాషలోలేని కొన్ని ప్రాచీన జ్యోతిష వ్యాసములు మాతృభాషలోనికి అనువాదము చేయవలసి వచ్చినవి. ఈ పనికి సాయపడిన నా తమ్ముడు ఆళ్ళ సాంబశివరావు (రిటైర్డు రైల్వే మెకానిక్ యింజనీరు) మఱియు నా మేనల్లుడైన వనిమిరెడ్డి సాంబశివరావుకు నేనెంతగానో కృతజ్ఞతలు తెలుపుకొను చున్నాను.

ఈ 'దత్తనాడి' జ్యోతిషాభిమానులకు అనుకూలముగా యుండుటకు ప్రథమ స్కంధము నిరయన పద్ధతియందును, ద్వితీయ స్కంధము సాయన పద్ధతిలో విడివిడిగా ప్రచురణ చేయబడినవి. వీని వివరములు వాని వాని విషయసూచిక లందు వ్రాయబడియున్నవి.

ఈ గ్రంథము ప్రజాదరణ పొందియుండుటచే దైవానుగ్రహము వలన నేనీ కూర్పునకు క్రొత్త అంశములు చేర్చి మఱల మఱల ముద్రింపించక తప్పినది కాదు!

ఈ మహాగ్రంథము 'దత్తనాడి' సర్వజనుల భవిష్యత్తుకు సంబంధించిన దగుటచే ప్రపంచ ప్రఖ్యాతినొంది శాశ్వత కీర్తి గాంచుగాక ! అని నే భగవంతుని పదే పదే ప్రార్థించుచున్నాడను. జైగురు దత్తాత్రేయ!

ఇట్లు
ఆళ్ళ సుబ్బారావు
గ్రంథకర్త

గుంటూరు.
1-1-1997.

శ్రీ

నాడీ రహస్యాలు

గ్రంథకర్త

ఆళ్ళ సుబ్బారావు

గ్రహసంహిత
&
దత్తనాడి

అనుబంధం

జాతకుడు కోరిన జాతకుల పేర్లు, స్త్రీ, పురుష సంతాన సంఖ్య, జన్మతేది, వారం, తిథి, నక్షత్ర, యోగ, కరణములను సులభముగా తెలుసుకొను నాడీ రహస్య విధానములు, లగ్న, హోర, అంశ, అష్టక చక్రములు వేయు పద్ధతులు, ముఖ్య పట్టణముల యొక్క అక్షాంశ, రేఖాంశరేఖలు, ప్రతి పట్టణమునకు లగ్నములు వేయు పట్టికలు అనేకము ఉంచడం గలవు.

Publishers :
A.S. RAO & CO.,
RAMAKRISHNA SANTHI SAMITHI
5th Line, Nehru Nagar,
GUNTUR - 522 001.
Phones : 221861, 221639

Rs.60-00 పోస్టేజి అదనము

23

విషయ సూచిక

1:	గ్రహములు తెల్పబడు నాటి ప్రభావము	1
2:	నక్షత్రములు : 27 నక్షత్ర స్వభావ చక్రము	8
3:	నామనక్షత్ర నిర్ణయ చక్రము	9
4:	అంతర్గత: జన్మ నక్షత్ర: రాశులు	10
5:	రాశులు : 12	11
6:	రాశులకును: నక్షత్రములకు గల సంబంధము	11
7:	నవ గ్రహములకు రాశులకు గల సంబంధము	13
8:	ఉచ్చ నీచ స్థానములు	13
9:	ఉచ్చ రాశిత్వములు	13
10:	ఉచ్చ నీచ స్థానములకు అంశత్వములు	15
11:	స్థాన సంబంధములు	16
12:	గ్రహముల యొక్క స్వ: ఉచ్చ: నీచ: మిత్ర: శత్రు క్షేత్రములను తెలుపు పట్టిక	17
13:	గ్రహముల యొక్క మూలత్రికోణ: మిత్రత్వ: శత్రుత్వ: సమత్వములను తెలుపు పట్టిక	18
14:	గ్రహములకు గల నైసర్గిక మిత్రత్వ: శత్రుత్వ: సమత్వములు	18
15:	గ్రహ దృష్టులు	18
16:	గ్రహ కారకత్వములు	19
17:	గ్రహదశలు	20
18:	గ్రహముల అవస్థలు	21
19:	గ్రహగతులు	22
20.	శుభ: అశుభ గ్రహములు	22
21:	పుం: స్త్రీ గ్రహములు	22
22.	గ్రహ స్వభావ చక్రము	23
23:	గ్రహముల యొక్క కారకాంశములు	24
24:	గ్రహ సంచారము	24
25:	గ్రహములు యొక్క ఒక రాశి యందు సంచార కాలము	24
26:	ఉపగ్రహములు	24

27.	నవగ్రహముల ఉచ్ఛనీచలను తెలుపు పట్టిక	25
28.	గ్రహముల యొక్క పరమోచ్ఛ పరమ నీచ స్థానములను తెలుపు పట్టిక	25
29.	రాశులు - వాని చిహ్నములను సూచించు పట్టిక	26
30.	గ్రహములు - వాని చిహ్నములను సూచించు పట్టిక	26
31.	నష్టజాతక సాధన	27
32.	జన్మకాల స్ఫుటము	29
33.	జన్మలగ్నము తెలియని యెడల నెరుంగు విధము	30
34.	జాతకుడు కోరిన పేరు యొక్క ప్రథమాక్షరము తెలుగు లేక ఆంగ్లభాషలో తెలపు విధానము	31
35.	(M.C.-1) పట్టిక - (1 నుండి 31 వరకు)	31
36.	జాతకుని మనస్సునందున్న పేరు ప్రథమాక్షరము తెలుపు విధానము	32
37.	జాతకుని సంతాన సంఖ్య తెలుపు విధానము	32
38.	(M.C.-2) పట్టిక - (32 నుండి 52 వరకు)	33
39.	(M.C.-3) పట్టిక - (53 నుండి 78 వరకు)	34
40.	(M.C.-4) పట్టిక - (79 నుండి 108 వరకు)	35
41.	జాతకుని జన్మతేది, మాసము, సంవత్సరమును తెలుపు విధానము	36
42.	ఏ తేదీకైనను వారమును కనుగొను అతి సులభమైన విధానము	37
43.	జాతకుని జనన కాలమునకు తిథిని సాధించు విధానము	39
44.	జాతకుని జనన కాలమునకు నక్షత్రమును తెలుసుకొను విధానము	41
45.	నక్షత్ర నాడీ ఫల వాశేషములు (నిరయన పద్ధతి)	43
46.	1. అశ్వనీ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	43
47.	2. భరణి నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	45

48.	3. కృత్తికా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	47
49.	4. రోహిణీ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	49
50.	5. మృగశిరా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	51
51.	6. ఆరుద్ర నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	53
52.	7. పునర్వసు నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	55
53.	8. పుష్యమి నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	56
54.	9. ఆశ్లేషా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	58
55.	10. మఖా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	60
56.	11. పుబ్బా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	61
57.	12. ఉత్తరా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	63
58.	13. హస్త నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	65
59.	14. చిత్త నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	67
60.	15. స్వాతి నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	69
61.	16. విశాఖ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	70
62.	17. అనూరాధ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	72
63.	18. జ్యేష్ఠా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	74

64.	19. మూలా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	76
65.	20. పూర్వాషాఢ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	78
66.	21. ఉత్తరాషాఢ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	79
67.	22. శ్రవణా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	81
68.	23. ధనిష్ఠ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	82
69.	24. శతభిషా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	84
70.	25. పూర్వాభాద్ర నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	86
71.	26. ఉత్తరాభాద్ర నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	87
72.	27. రేవతి నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు	89
73.	ఇతర జనన నక్షత్ర గణితములు	91
74.	1. సూర్యుడు	93
75.	మేషరాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	93
76.	వృషభ రాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	93
77.	మిథున రాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	93
78.	కర్కాటక రాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	93
79.	సింహ రాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	94

౮౦.	కన్యారాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాటి ఫలితము	౯౪
౮౧.	తులా రాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాటి ఫలితము	౯౪
౮౨.	వృశ్చిక రాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాటి ఫలితము	౯౫
౮౩.	ధనుస్సు రాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాటి ఫలితము	౯౫
౮౪.	మకర రాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాటి ఫలితము	౯౫
౮౫.	కుంభ రాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాటి ఫలితము	౯౬
౮౬.	మీన రాశిలో రవి యున్నప్పుడు జాతకుని జన్మనాటి ఫలితము	౯౬
౮౭.	[illegible] సూత్రములు	౯౬
౮౮.	లగ్న స్థానమున రవియున్న జాతకుని జన్మనాటి ఫలితము	౯౬
౮౯.	లగ్నమునకు ద్వితీయ స్థానమున రవియున్న జాతకుని జన్మనాటి ఫలితము	౯౬
౯౦.	లగ్నమునకు తృతీయ స్థానమున రవియున్న జాతకుని జన్మనాటి ఫలితము	౯౭
౯౧.	లగ్నమునకు చతుర్థ స్థానమున రవియున్న జాతకుని జన్మనాటి ఫలితము	౯౭
౯౨.	లగ్నమునకు పంచమ స్థానమున రవియున్న జాతకుని జన్మనాటి ఫలితము	౯౭
౯౩.	లగ్నమునకు షష్ఠ స్థానమున రవియున్న జాతకుని జన్మనాటి ఫలితము	౯౭
౯౪.	లగ్నమునకు సప్తమ స్థానమున రవియున్న జాతకుని జన్మనాటి ఫలితము	౯౮
౯౫.	లగ్నమునకు అష్టమ స్థానమున రవియున్న జాతకుని జన్మనాటి ఫలితము	౯౮
౯౬.	లగ్నమునకు నవమ స్థానమున రవియున్న జాతకుని జన్మనాటి ఫలితము	౯౮

97.	లగ్నమునకు దశమ స్థానమున రవియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	98
98.	లగ్నమునకు ఏకాదశ స్థానమున రవియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	99
99.	లగ్నమునకు ద్వాదశ స్థానమున రవియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	99
100.	2. చంద్రుడు	99
101.	మేష రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	99
102.	వృషభ రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	99
103.	మిధున రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	100
104.	కర్కాటక రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	100
105.	సింహ రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	100
106.	కన్యా రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	100
107.	తులా రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	101
108.	వృశ్చిక రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	101
109.	ధనుస్సు రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	101
110.	మకర రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	101
111.	కుంభ రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	101
112.	మీన రాశిలో చంద్రుడున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	102

113.	భృగు సూత్రములు	102
114.	లగ్న స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	102
115.	లగ్నమునకు ద్వితీయ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	102
116.	లగ్నమునకు తృతీయ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	102
117.	లగ్నమునకు చతుర్థ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	103
118.	లగ్నమునకు పంచమ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	103
119.	లగ్నమునకు షష్ఠ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	103
120.	లగ్నమునకు సప్తమ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	103
121.	లగ్నమునకు అష్టమ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	104
122.	లగ్నమునకు నవమ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	104
123.	లగ్నమునకు దశమ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	104
124.	లగ్నమునకు ఏకాదశ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	104
125.	లగ్నమునకు ద్వాదశ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	105
126.	**3. కుజుడు**	105
127.	కుజుడు - కుజుడు వివిధ రాశులయందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	105
128.	భృగు సూత్రములు	106
129.	లగ్న స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	106
130.	లగ్నమునకు ద్వితీయ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	106

131.	లగ్నమునకు తృతీయ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	106
132.	లగ్నమునకు చతుర్థ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	107
133.	లగ్నమునకు పంచమ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	107
134.	లగ్నమునకు షష్ఠ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	107
135.	లగ్నమునకు సప్తమ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	108
136.	లగ్నమునకు అష్టమ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	108
137.	లగ్నమునకు నవమ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	108
138.	లగ్నమునకు దశమ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	108
139.	లగ్నమునకు ఏకాదశ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	109
140.	లగ్నమునకు ద్వాదశ స్థానమున కుజుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	109
141.	4. బుధుడు	109
142.	బుధుడు = బుధుడు వివిధ రాశులయందున్నప్పుడు జాతకుని జన్మనాటి లక్షణము	109
143.	బుధ నక్షత్రములు	110
144.	లగ్న స్థానమున బుధుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	110
145.	లగ్నమునకు ద్వితీయ స్థానమున బుధుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	111
146.	లగ్నమునకు తృతీయ స్థానమున బుధుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	111
147.	లగ్నమునకు చతుర్థ స్థానమున బుధుడున్న జాతకుని జన్మనాటి లక్షణము	111

148.	లగ్నమునకు పంచమము స్థానమున బుధుడున్న జాతకుని జన్మకాల ఫలితము	111
149.	లగ్నమునకు షష్ఠ స్థానమున బుధుడున్న జాతకుని జన్మకాల ఫలితము	111
150.	లగ్నమునకు సప్తమ స్థానమున బుధుడున్న జాతకుని జన్మకాల ఫలితము	112
151.	లగ్నమునకు అష్టమ స్థానమున బుధుడున్న జాతకుని జన్మకాల ఫలితము	112
152.	లగ్నమునకు నవమ స్థానమున బుధుడున్న జాతకుని జన్మకాల ఫలితము	112
153.	లగ్నమునకు దశమ స్థానమున బుధుడున్న జాతకుని జన్మకాల ఫలితము	112
154.	లగ్నమునకు ఏకాదశ స్థానమున బుధుడున్న జాతకుని జన్మకాల ఫలితము	113
155.	లగ్నమునకు ద్వాదశ స్థానమున బుధుడున్న జాతకుని జన్మకాల ఫలితము	113
156.	5. గురుడు	113
157.	గురుడు - గురుడు వివిధ భావములయందున్నప్పుడు జాతకుని జన్మకాల ఫలితము	113
158.	శ్రీ గురు స్తోత్రము	114
159.	లగ్న స్థానమున గురుడున్న జాతకుని జన్మకాల ఫలితము	114
160.	లగ్నమునకు ద్వితీయ స్థానమున గురుడున్న జాతకుని జన్మకాల ఫలితము	114
161.	లగ్నమునకు తృతీయ స్థానమున గురుడున్న జాతకుని జన్మకాల ఫలితము	114
162.	లగ్నమునకు చతుర్థ స్థానమున గురుడున్న జాతకుని జన్మకాల ఫలితము	115
163.	లగ్నమునకు పంచమము స్థానమున గురుడున్న జాతకుని జన్మకాల ఫలితము	115
164.	లగ్నమునకు షష్ఠ స్థానమున గురుడున్న జాతకుని జన్మకాల ఫలితము	115
165.	లగ్నమునకు సప్తమ స్థానమున గురుడున్న జాతకుని జన్మకాల ఫలితము	115

166.	లగ్నమునకు అష్టమ స్థానమున గురుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	116
167.	లగ్నమునకు నవమ స్థానమున గురుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	116
168.	లగ్నమునకు దశమ స్థానమున గురుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	116
169.	లగ్నమునకు ఏకాదశ స్థానమున గురుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	116
170.	లగ్నమునకు ద్వాదశ స్థానమున గురుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	117
171.	6. శుక్రుడు	117
172.	శుక్రుడు - శుక్రుడు వివిధ రాశులయందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	117
173.	భృగు సూత్రములు	118
174.	లగ్న స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	118
175.	లగ్నమునకు ద్వితీయ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	118
176.	లగ్నమునకు తృతీయ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	118
177.	లగ్నమునకు చతుర్ధ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	119
178.	లగ్నమునకు పంచమ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	119
179.	లగ్నమునకు షష్ఠ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	119
180.	లగ్నమునకు సప్తమ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	119
181.	లగ్నమునకు అష్టమ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	120
182.	లగ్నమునకు నవమ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	120

183.	లగ్నమునకు దశమ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	120
184.	లగ్నమునకు ఏకాదశ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	120
185.	లగ్నమునకు ద్వాదశ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడీ లక్షణము	121
186.	7. శని	121
187.	శని - శని వివిధ రాశులయందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	121
188.	భృగు సూత్రములు	122
189.	లగ్న స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	122
190.	లగ్నమునకు ద్వితీయ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	122
191.	లగ్నమునకు తృతీయ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	122
192.	లగ్నమునకు చతుర్థ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	122
193.	లగ్నమునకు పంచమ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	122
194.	లగ్నమునకు షష్ఠ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	123
195.	లగ్నమునకు సప్తమ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	123
196.	లగ్నమునకు అష్టమ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	123
197.	లగ్నమునకు నవమ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	123
198.	లగ్నమునకు దశమ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	123

199.	లగ్నమునకు ఏకాదశ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	124
200.	లగ్నమునకు ద్వాదశ స్థానమున శనియున్న జాతకుని జన్మనాడీ లక్షణము	124
201.	8. రాహుకేతువులు	124
202.	రాహుకేతువులు - రాహుకేతువులు వివిధ రాశులయందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	124
203.	భృగు సూత్రములు	124
204.	లగ్న స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	124
205.	లగ్నమునకు ద్వితీయ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	125
206.	లగ్నమునకు తృతీయ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	125
207.	లగ్నమునకు చతుర్థ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	125
208.	లగ్నమునకు పంచమ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	125
209.	లగ్నమునకు షష్ఠ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	125
210.	లగ్నమునకు సప్తమ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	125
211.	లగ్నమునకు అష్టమ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	126
212.	లగ్నమునకు నవమ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	126
213.	లగ్నమునకు దశమ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	126
214.	లగ్నమునకు ఏకాదశ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	126
215.	లగ్నమునకు ద్వాదశ స్థానమున రాహుకేతువులున్న జాతకుని జన్మనాడీ లక్షణము	126

216.	స్థానాధిపతులు ద్వాదశ భావముల యందున్నప్పుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.	126
217.	1. లగ్నస్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	127
218.	2. ద్వితీయ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	129
219.	3. తృతీయ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	130
220.	4. చతుర్థ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	131
221.	5. పంచమ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	131
222.	6. షష్ఠ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	132
223.	7. సప్తమ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	133
224.	8. అష్టమ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	135
225.	9. నవమ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	136
226.	10. దశమ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	137
227.	11. ఏకాదశ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	138
228.	12. ద్వాదశ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	139
229.	ద్వాదశ స్థానాధిపతులు వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	140
230.	1. లగ్న స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	140
231.	2. ద్వితీయాధిపతి లేక ధనాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	141

232.	3. తృతీయ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	142
233.	4. చతుర్థ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	143
234.	5. పంచమాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	144
235.	6. షష్ఠ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	145
236.	7. సప్తమ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	146
237.	8. అష్టమ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	147
238.	9. నవమ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	148
239.	10. దశమ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	149
240.	11. ఏకాదశ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	150
241.	12. ద్వాదశ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకుని జన్మనాడీ లక్షణము	151
242.	వివిధ నవాంశల యందు జాతకుని జన్మనాడీ లక్షణము	152
243.	వివిధ యోగముల యందు జాతకుని జన్మనాడీ లక్షణము	152
244.	మంత్రేశ్వరుని జాతక ఫలదీపిక ప్రకారము చంద్రుడు వివిధ రాశుల యందుండి యితర గ్రహములచే వీక్షించబడుచున్నప్పుడు జాతకుని జన్మ నాడీ లక్షణము	153
245.	మంత్రేశ్వరుని జాతక ఫలదీపిక ప్రకారము చంద్రుడు వివిధ నవాంశలయందుండి యితర గ్రహములచే వీక్షించబడు చున్నప్పుడు జాతకుని జన్మ నాడీ లక్షణము	155
246.	ద్విగ్రహ నాడీ ఫలములు	156
247.	చంద్రలగ్నము నుండి దశమ స్థానమున గల ద్విగ్రహ యోగ నాడీ ఫలములు.	160

248.	త్రి గ్రహ యోగ నాడీ ఫలములు.	161
249.	చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున నుండు త్రి గ్రహ యోగ నాడీ ఫలములు.	163
250.	చాతుర్గ్రహ యోగ నాడీ ఫలములు.	165
251.	చంద్రుడున్న రాశి స్థానమునుండి దశమ స్థానమున నుండు చాతుర్గ్రహ యోగ నాడీ ఫలములు.	167
252.	పంచగ్రహ యోగ నాడీ ఫలములు	168
253.	షడ్గ్రహ యోగ నాడీ ఫలములు.	169
254.	చాదక, వేదక, బంధక, ప్రతిబంధక యోగములు	170
255.	పాచకాది యోగములను తెలుపు పట్టిక	170
256.	వివాహ నాడీ ఫల తంత్రము - వైధవ్య యోగములు	171
257.	ధృవనాడీ, బృహత్ సంహితను బట్టి జాతకుని వృత్తి, ఉద్యోగ నాడీ ఫల లక్షణములు	172
258.	ధృవనాడీ, బృహత్ సంహితను బట్టి జాతకుని రాజరిక నాడీ ఫల లక్షణములు	174
259.	నవాంశ చక్రమున దశమ స్థానము వివిధ రాశుల యందున్నప్పుడు జాతకుని వృత్తి, ఉద్యోగ నాడీ ఫల లక్షణములు	178
260.	లగ్నము నుండి దశమ స్థానమున వివిధ గ్రహములు న్నప్పుడు జాతకుని జన్మ నాడీ ఫల లక్షణములు	179
261.	చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున వివిధ గ్రహములున్నప్పుడు వృత్తి, ఉద్యోగ నాడీఫల లక్షణములు	180
262.	జాతకుని పూర్వజన్మ వృత్తాంతము	183
263.	జాతకుని మరణానంతరము పరలోక ప్రాప్తి నాడీ ఫల విశేషములు	183
264.	ద్వాదశ భావ ఫలములు	185
265.	1. తను భావము	187
266.	2. ధన భావము	194
267.	3. భ్రాతృ భావము	206
268.	4. మాతృ భావము	210

269.	5. పుత్ర భావము	216
270.	6. శత్రు భావము	220
271.	7. కళత్ర భావము	224
272.	8. ఆయుర్భావము	234
273.	బాలారిష్టము	234
274.	బాలారిష్ట భంగ కారణములు	240
275.	బాలారిష్ట మందు మాతృ మరణ దోషములు	241
276.	అల్పాయుర్దాయము	242
277.	అల్పాయుర్భంగ కారణములు	246
278.	మధ్యమాయుర్దాయము	246
279.	దీర్ఘాయుర్దాయము	251
280.	మారక నిర్ణయము	255
281.	మారక దశాభుక్తి అంతరములు	257
282.	జన్మ నక్షత్రమును బట్టి మారక నిర్ణయము	257
283.	అరిష్ట దోషములు	261
284.	నిర్యాణ హేతువులు	263
285.	9. పితృభావము	266
286.	10. రాజ్య భావము	275
287.	11. లాభ భావము	280
288.	12. వ్యయ భావము	286
289.	జాతకుని కారాగార వాస లక్షణము	294
290.	సర్ప - మాతృ - పితృ - కళత్ర, సోదర శాపముల వలను, మేనమామ - బ్రాహ్మణ - మంత్ర - తంత్ర - ప్రేత శాపము వలన జాతకుని సంతాన నాశము.	295
291.	సర్ప శాపము వలన జాతకుని సంతాన నాశము.	295
292.	పితృ శాపము వలన జాతకుని సంతాన నాశము.	295
293.	మాతృ శాపము వలన జాతకుని సంతాన నాశము.	295
294.	సోదర శాపము వలన జాతకుని సంతాన నాశము.	296

295.	మేనమామ శాపము వలన జాతకుని సంతాన నాశము.	297
296.	బ్రాహ్మణ శాపము వలన జాతకుని సంతాన నాశము.	297
297.	కళత్ర శాపము వలన జాతకుని సంతాన నాశము.	298
298.	మంత్ర, తంత్ర, ప్రేత శాపము వలన జాతకుని సంతాన నాశము.	298
299.	జాతకుని సంతాన నాశ లక్షణములు	299
300.	జాతకుని వంశ నాశ లక్షణములు	300
301.	విదేశములో వివాహము	301
302.	బాల్య వివాహములు	301
303.	అక్రమమైన శిశుజననము	301
304.	దాంపత్యమునకు సంబంధించిన అవకతవకలు	301
305.	జాతకుని కళత్ర లక్షణములు	301
306.	వివాహానంతరం జాతకుని శ్రేయస్సు	304
307.	జాతకుని కళత్ర మరణ కాల నిర్ణయము	305
308.	జాతకుని కళత్ర మరణ విశేషములు	305
309.	జాతకుని దుర్మార్గ వ్యభిచార లక్షణములు	306
310.	పరస్త్రీతో జాతకుని వ్యభిచార లక్షణములు	308
311.	జాతకుని యొక్క వివాహముల వివరణ	308
312.	దేహము	310
313.	సంపద	311
314.	దారిద్ర్యము	311
315.	వాక్కు	312
316.	స్థిరాస్తులు	312
317.	స్త్రీ పురుష భ్రాతలు	312
318.	తల్లి	313
319.	తండ్రి	313
320.	వృత్తి	314
321.	వివాహము	315

322.	కళత్రము	318
323.	ఆయుర్దాయము	318
324.	పిత్రార్జితము	319
325.	విదేశయానము	319
326.	వాహనములు	320
327.	స్నేహితులు	320
328.	శత్రువులు	320
329.	వ్యాధులు	320
330.	సంతానము	321
331.	ఆకస్మిక లాభములు	323
332.	సుఖసంతోషములు	323
333.	విద్య	323
334.	ఆకస్మిక ప్రమాదములు	323
335.	స్త్రీ జాతకము	327
336.	వివిధ నక్షత్రముల యందు స్త్రీ జన్మ లక్షణము	327
337.	లగ్నము వివిధ రాశులయందున్నప్పుడు స్త్రీ జన్మ లక్షణములు	330
338.	స్త్రీ రాజయోగ లక్షణము	337
339.	స్త్రీ గ్రహబలమును బట్టి తన భర్త యొక్క స్వభావము	338
340.	జైమిని జాతక లక్షణము	343
341.	జాతక జన్మ. అరూఢ. కారక. అంశలగ్న చక్రములు	344
342.	కారకాంశ లగ్నము	345
343.	అరూఢ లగ్న ఫలము	350
344.	కారక గ్రహములు	353
345.	గ్రహాష్టక వర్గులు	355
346.	సూర్యాష్టక వర్గు	355
347.	చంద్రాష్టక వర్గు	356
348.	కుజాష్టక వర్గు	356

349.	బుధాష్టక వర్గు		356
350.	గుర్వష్టక వర్గు		357
351.	శుక్రాష్టక వర్గు		357
352.	శన్యష్టక వర్గు		357
353.	అష్టక వర్గు చేయు విధానము		358
354.	గ్రహబలము		358
355.	సాముదాయష్టక వర్గు (సర్వాష్టక వర్గు)		361
356.	సర్వాష్టక వర్గు ఫలము		362
357.	సూర్యాష్టక వర్గు ఫలము		364
358.	చంద్రాష్టక వర్గు ఫలము		365
359.	కుజాష్టక వర్గు ఫలము		366
360.	బుధాష్టక వర్గు ఫలము		368
361.	గుర్వాష్టక వర్గు ఫలము		370
362.	గురు ప్రస్తార అష్టక వర్గు		372
363.	గుర్వాష్టక వర్గు వలన జాతకుని సంతాన నిరూపణ		374
364.	శుక్రాష్టక వర్గు ఫలము		375
365.	శని అష్టక వర్గు ఫలము		377
366.	సర్వష్టక వర్గు ముఖ్య విశేషాంశములు		380
367.	సర్వష్టక వర్గును బట్టి జాతకుని దేహ కుశలత కాల నిర్దేశము.		382
368.	**యోగప్రశంస**		385
369.	గ్రహ యోగములు		388
370.	1.	సామ్రాజ్య యోగము	388
371.	2.	సన్యాస యోగము	388
372.	3.	భూపతి యోగము	388
373.	4.	మండలాదిపతి యోగము	388
374.	5.	రాహుతుంగ యోగము	388
375.	6.	ఆసముద్ర క్షితీశ యోగము	388

376.	7.	భాస్కర యోగము	388
377.	8–9.	చంద్ర యోగములు	389
378.	10.	మరుద్యోగము	389
379.	11.	సామాన్య రాజ యోగము	389
380.	12.	ద్వాదశ యోగము	389
381.	13.	చంద్ర మంగళ యోగము	390
382.	14–15.	గజయోగములు	390
383.	16.	పుష్టియోగము	390
384.	17–18.	చక్రయోగములు	390
385.	19.	నాగయోగము	390
386.	20.	భేరి యోగము	390
387.	21.	శ్రీభద్ర యోగము	390
388.	22.	పర్వత యోగము	391
389.	23.	చతుర్ముఖ యోగము	391
390.	24–25.	విష్ణుయోగములు	391
391.	26.	చామర యోగము	391
392.	27.	శారదా యోగము	391
393.	28.	మృదంగ యోగము	391
394.	29.	గౌరీ యోగము	391
395.	30.	లక్ష్మి యోగము	392
396.	31.	భారతీ యోగము	392
397.	32.	కలానిధి యోగము	392
398.	33.	ఇంద్ర యోగము	392
399.	34.	మదన యోగము	392
400.	35.	మేఘ యోగము	392
401.	36.	విభావసు యోగము, ఖండత్రయ వివరణ	392 – 393
402.	37.	డమరక యోగము	393
403.	38.	కాహళ యోగము	393

404.	39.	వీణా యోగము	393
405.	40.	సర్వాంగ యోగము	393
406.	41.	గురు చంద్ర యోగము	393
407.	42–43.	జీవ యోగములు	393
408.	44.	డోలా యోగము	394
409.	45.	కుబేర యోగము	394
410.	46.	బుధాదిత్య యోగము	394
411.	47–48.	వజ్ర యోగములు	394
412.	49.	శుక్ర యోగము	394
413.	50–51.	నల యోగములు	394
414.	52.	మహానన్ద యోగము	395
415.	53-57.	మాల వ్యాధి పంచ యోగములు	395
416.	58.	అధియోగము	395
417.	59.	మహాదధి యోగము	395
418.	60.	సింహాసన యోగము	395
419.	61.	లగ్నాది యోగము	395
420.	62.	విపరీత యోగము	396
421.	63.	శంఖ యోగము	396
422.	64.	శ్రీ నాథ యోగము	396
423.	65.	గజకేసరీ యోగము	396
424.	66–67.	అమలా యోగము	396
425.	68.	నంద యోగము	396
426.	69.	శ్రీనంద యోగము	396
427.	70.	యుగ యోగము	397
428.	71.	శూల యోగము	397
429.	72.	కేదార యోగము	397
430.	73.	పాశ యోగము	397
431.	74.	దామినీ యోగము	397

432.	75.	షట్ప్యాన్య యోగము	397
433.	76.	ధ్వజ యోగము	397
434.	77.	పృధ్వీధర యోగము	397
435.	78.	రాజ హంస యోగము	398
436.	79.	నిశాశంకా యోగము	398
437.	80.	మోదిత యోగము	398
438.	81.	సాధారణ యోగము	398
439.	82.	శ్రీవత్స యోగము	398
440.	83.	నహుష యోగము	398
441.	84.	కేంద్ర యోగము	398
442.	85.	మాతుజ్గ యోగము	399
443.	86.	పంకజ యోగము	399
444.	87.	సునఫా యోగము	399
445.	88.	ధుమధురా యోగము	399
446.	89.	కేమద్రుమ యోగము	399
447.	90.	నీచ భంగరాజ యోగము	400
448.	91–92.	మాలా యోగములు	400
449.	93.	సర్ప (వ్యాళ) యోగము	400
450.	94.	శివ యోగము	400
451.	95–96.	హంస యోగములు	400
452.	97.	ధ్వజ యోగము	400
453.	98.	మణి యోగము	401
454.	99.	గన్ధర్వ యోగము	401
455.	100.	భృంగరీటి యోగము	401
456.	101.	పద్మ యోగము	401
457.	102.	సమరేశ్వర యోగము	401
458.	103.	వాపి యోగము	401
459.	104.	శర యోగము	402

460.	105.	యూప యోగము	402
461.	106.	శక్తి యోగము	402
462.	107.	దండ యోగము	402
463.	108.	బుధ యోగము	402
464.	109.	భీష్మక యోగము	402
465.	110.	జీమూత యోగము	403
466.	111.	వాగ్భవ యోగము	403
467.	112-123	మాలికా యోగములు	403
468.	124.	సోదర నాశయోగము	404
469.	125.	ఏక భాగినీ యోగము	404
470.	126.	ద్వాదశ సహోదర యోగము	404
471.	127.	సప్తశంఖాయ సహోదర యోగము	404
472.	128.	పరాక్రమ యోగము	404
473.	129.	యుద్ధ ప్రవీణ యోగము	404
474.	130.	సత్కథాది శ్రవణ యోగము	404
475.	131.	ఉత్తమ గృహ యోగము	405
476.	132.	విచిత్ర సౌధ ప్రాకార యోగము	405
477.	133-134.	అయత్న గృహప్రాప్తి యోగములు	405
478.	135-136.	దుర్ముఖ యోగములు	405
479.	137.	భోజన సౌఖ్య యోగము	405
480.	138.	అన్నదాన యోగము	405
481.	139.	పరాన్న భోజన యోగము	405
482.	140.	శార్దాన్న భుక్త యోగము	406
483.	141.	సర్పగంధ యోగము	406
484.	142.	వాక్చాలన యోగము	406
485.	143.	విష ప్రయోగ యోగము	406
486.	144.	భ్రాతృ వృద్ధి యోగము	406
487.	145.	పుత్ర సుఖ యోగము	[illegible]

488.	146.	జార యోగము	406
489.	147.	జారజ పుత్ర యోగము	406
490:	148.	బహు స్త్రీ యోగము	406
491.	149.	సత్కళత్ర యోగము	407
492.	150.	భగ చుంభన యోగము	407
493.	151.	భాగ్య యోగము	407
494.	152.	జననపూర్వము పితృమారణ యోగము	407
495.	153.	దాతృత్వ యోగము	407
496.	154.	అపకీర్తి యోగము	407
497.	155.	కళత్ర సంధ యోగము	407
498.	156.	బంధన యోగము	407
499.	157.	దుర్మారణ యోగము	407
500.	158.	సంఘాతక మారణ యోగము	408
501.	159.	భార్యా సహ వ్యభిచార యోగము	408
502.	160.	వంశ ఛేద యోగము	408
503.	161.	నిష్ఠుర భాషి యోగము	408
504.	162.	రాజ భ్రష్ట యోగము	408
505.	163.	వేశి యోగము	408
506.	164.	వాసి యోగము	408
507.	165.	హలనామ యోగము	408
508.	166.	రజ్జు యోగము	408
509.	167.	ముసల యోగము	409
510.	168.	యువ యోగము	409
511.	169.	కమలా యోగము	409
512.	170.	సముద్ర యోగము	409
513.	171.	గోళ యోగము	409
514.	172–173.	త్రి సంఘ యోగములు	409
515.	174.	విహగ యోగము	409

516.	175.	శ్రింగాతక యోగము	410
517.	176.	హల యోగము	410
518.	177.	పల్లకి యోగము	410
519.	178.	దుర్యోగము	410
520.	179.	హర్ష యోగము	410
521.	180.	సరళ యోగము	410
522.	181.	విమల యోగము	410
523.	182.	శరీర సౌఖ్య యోగము	410
524.	183.	దేహ పుష్టియోగము	410
525.	184.	దేహ కష్ట యోగము	411
526.	185.	జయ యోగము	411
527.	186.	విద్యుత్ యోగము	411
528.	187.	బ్రహ్మ యోగము	411
529.	188.	రవి యోగము	411
530.	189.	గరుడ యోగము	411
531.	190.	గో యోగము	412
532.	191.	పారిజాత యోగము	412
533.	192.	హంసావతార యోగము	412
534.	193.	హరహర బ్రహ్మ యోగము	412
535.	194.	ముకుట యోగము	412
536.	195.	చండికా యోగము	413
537.	196.	అపుత్ర యోగము	413
538.	197.	ఏకపుత్ర యోగము	413
539.	198.	సత్పుత్ర యోగము	413
540.	199-200.	కాల నిర్దేశ పుత్ర యోగములు	413
541.	201-202.	కాలనిర్దేశ పుత్ర నాశన యోగములు	413
542.	203.	బుద్ధి మాతుర్య యోగము	413
543.	204.	తీవ్ర బుద్ధి యోగము	414

544.	205.	బుద్ధి జడ యోగము	414
545.	206.	త్రికాల జ్ఞాన యోగము	414
546.	207.	కూర్మ యోగము	414
547.	208.	ఖడ్గ యోగము	414
548.	209.	మత్స్య యోగము	414
549.	210.	కాహళ యోగము	414
550.	211-212.	కుసుమ యోగములు	415
551.	213.	చక్రదామినీ యోగము	415
552.	214.	చతుశ్చక్ర యోగము	415
553.	215.	మనోజ్ఞ యోగము	415
554.	216.	శ్రీముఖ యోగము	415
555.	217.	అమృత సాగర యోగము	416
556.	218.	ఊర్ధ్వోద్భుత యోగము	416
557.	219.	విలాస యోగము	416
558.	220-221.	దేవేంద్ర యోగము	416
559.	222.	చతుస్సాగర యోగము	416
560.	223.	చంద్ర రాజ యోగము	416
561.	224.	వంచనా చోర భీతి యోగము	416
562.	225-226.	శకట యోగములు	417
563.	227.	ఉభయ చరీ యోగము	417
564.	228.	మహా భాగ్య యోగము	417
565.	229.	పుష్కళ యోగము	417
566.	230.	వసుమతి యోగము	417
567.	231.	రాజ లక్షణ యోగము	417
568.	232.	అర్ధ చంద్ర యోగము	418
569.	233.	గోలా యోగము	418
570.	234.	త్రిలోచన యోగము	418
571.	235.	కుల వర్ధన యోగము	418

572.	236.	నౌయోగము	418
573.	237.	కుట యోగము	418
574.	238.	ఏకావళీ యోగము	418
575.	239.	అనఫా యోగము	418
576.	240-241.	చాప యోగములు	419
577.	225-245.	గద యోగము	419
578.	246-247.	చక్రయోగములు	419
579.	248-249.	శుభ యోగములు	419
580.	250.	నష్ట యోగము	419
581.	251.	శ్రీ పుష్ఠ యోగము	420
582.	252.	కార్ముక యోగము	420
583.	253.	ఉన్నత యోగము	420
584.	254.	ఊర్ధ్వయోగము	420
585.	255-265.	ధన యోగములు	420
586.	266.	బహు ద్రవ్యార్జన యోగము	421
587.	267-269.	స్వవీర్య ధన యోగములు	421
588.	270.	బాల్య ధన యోగము	421
589.	271.	మధ్య వయస్సు ధనయోగము	421
590.	272.	అంత్య వయస్సు ధన యోగము	422
591.	273-274.	భ్రాత మూల ధన ప్రాప్తి యోగములు	422
592.	275.	మాతృ మూల ధన యోగము	422
593.	276.	పుత్ర మూల ధన యోగము	422
594.	277.	శత్రు మూల ధన యోగము	422
595.	278.	కళత్ర మూల ధన యోగము	422
596.	279.	అమరానంత ధన యోగము	422
597.	280.	అయత్న ధన లాభయోగము	422
598.	281-305.	దరిద్ర యోగములు	423
599.	306-311.	ప్రేష్య యోగములు	425

600.	312-314.	సర్ప చాప యోగములు	425
601.	315.	పితృచాప సుతక్షయ యోగము	426
602.	316.	మాతృ చాప సుతక్షయ యోగము	426
603.	317.	భ్రాతృ చాప సుతక్షయ యోగము	426
604.	318.	ప్రేత చాప యోగము	426
605.	319- 320.	బహు పుత్ర యోగములు	426
606.	320- 322.	దత్త పుత్ర యోగములు	426
607.	323- 324.	గృహ నాశ యోగములు	426
608.	325- 326.	బంధుపూజ్య యోగములు	427
609.	327.	బంధు భిక్షక యోగము	427
610.	328-329.	మాతృ దీర్ఘాయు యోగములు	427
611.	330-331.	మాతృ నాశ యోగములు	427
612.	332.	మాతృ గామి యోగము	427
613.	333.	సహోదరీ సంగమ యోగము	427
614.	334-336.	కపట యోగములు	428
615.	337-338.	నిష్కపట యోగములు	428
616..	339.	మాతృ, శతృత్వ యోగము	428
617.	340.	మాతృ స్నేహ యోగము	428
618.	341-342.	వాహన యోగములు	428
619.	343.	అనపత్య యోగము	428
620.	344-346.	దేహ స్థూల్య యోగములు	429
621.	347.	సదా చంచర యోగము	429
622.	348-349.	యుక్తి సమన్విత వాగ్మి యోగములు	429
623.	350-356.	మతి భ్రమణ యోగములు	429
624.	357.	పరిహాసిక యోగము	430
625.	358.	అసత్య వాది యోగము	430
626.	359.	జడ యోగము	430
627.	360.	మూక యోగము	430

628.	361.	సరస్వతీ యోగము	430
629.	362-368.	క్షయరోగ యోగములు	430
630.	369-377.	రేకా యోగములు	431
631.	378-379.	సుముఖ యోగములు	431
632.	380.	రాజభ్రష్ఠ యోగము	432
633.	381.	నిష్ఠుర భాషి యోగము	432
634.	382-508.	రాజ యోగములు	432
635.	509-552.	రోగ యోగములు	442
636.	553.	నేత్ర నాశ యోగము	445
637.	554-568.	అంధ యోగములు	446
638.	569-576.	అంగహీన యోగములు	447
639.	577-600.	అనిష్ట యోగములు	448
640.	601.	కాల సర్ప యోగము	450
641.		**గ్రహముల మహాదశాభుక్తి అంతర్దశాఫలములు**	451
642.		భావాధిపతుల దశాఫలములు	455
643.		గ్రహభుక్తి ఫలము	459
644.		రాహుకేతువుల దశావిశేషములు	460
645.		గురుశుక్రుల దశాభుక్తులు	461
646.		శనిశుక్రుల దశాభుక్తులు	461
647.		రవిశనుల దశాభుక్తులు	461
648.		కుజగురుల దశాభుక్తులు	462
649.		అవశిష్ట గ్రహదశా భుక్తి ఫలము	462
650.		దశానాధుడు ద్వాదశ స్థానముల యందున్న గ్రహదశా భుక్తి ఫలము	462
651.		గ్రహముల మహాదశలు, భుక్తులు, అంతర్దశలు, సూక్ష్మదశలు, ప్రాణదశల యొక్క కాల ప్రమాణము	463
652.		జననకాల దశాశేషము	467
653.		జాతకుని యొక్క మహాదశల వివరణా పట్టిక	471

654.	జాతకుని యొక్క రాహు మహాదశా భుక్తులు	472
655.	సూర్యదశ సం. 6 భుక్తులు - అంతరములు	473
656.	చంద్ర దశ సం. 10 భుక్తులు - అంతరములు	474
657.	కుజ దశ సం. 7 భుక్తులు - అంతరములు	475
658.	రాహు దశ సం. 18 భుక్తులు - అంతరములు	476
659.	గురుదశ సం. 16 భుక్తులు - అంతరములు	477
660.	శనిదశ సం. 19 భుక్తులు - అంతరములు	478
661.	బుధ దశ సం. 17 భుక్తులు - అంతరములు	479
662.	కేతు దశ సం. 7 భుక్తులు - అంతరములు	480
663.	శుక్ర దశ సం. 20 భుక్తులు - అంతరములు	481
	ద్వాదశా రాశ్యాది గ్రహదశాఫలములు	
664.	మేషాది గ్రహదశా ఫలములు	482
665.	వృషభాది గ్రహదశా ఫలములు	486
666.	మిథునాది గ్రహదశా ఫలములు	489
667.	కర్కాటకాది గ్రహదశా ఫలములు	493
668.	సింహాది గ్రహదశా ఫలములు	497
669.	కన్యాది గ్రహదశా ఫలములు	500
670.	తులాది గ్రహదశా ఫలములు	504
671.	వృశ్చికాది గ్రహదశా ఫలములు	507
672.	ధనురాది గ్రహదశా ఫలములు	510
673.	మకరాది గ్రహదశా ఫలములు	514
674.	కుంభాది గ్రహదశా ఫలములు	519
675.	మీనాది గ్రహదశా ఫలములు	523
676.	దశానాథునకు భుక్తినాథుడు వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకునికి సంభవించు సాధారణ ఫలములు	527

జాతక పారిజాతము, సారావళి, ఫలదీపిక, జాతక అలంకారము మొదలగు గ్రంథముల యందు గల గ్రహముల మహాదశ, భుక్తి ఫలములు		
677.	1. రవిమహాదశ	531 - 579
678.	రవిమహాదశలో గ్రహముల యొక్క భుక్తి ఫలములు	531
679.	రవిదశా భుక్తి ఫలములు	533
680.	రవి దశలో రవిభుక్తి ఫలము	533 - 580
681.	రవి దశలో చంద్ర భుక్తి ఫలము	534 - 580
682.	రవి దశలో కుజ భుక్తి ఫలము	534 - 580
683.	రవి దశలో రాహు భుక్తి ఫలము	534 - 580
684.	రవి దశలో గురు భుక్తి ఫలము	534 - 580
685.	రవి మహా దశలో శని భుక్తి ఫలము	535 - 581
686.	రవి దశలో బుధ భుక్తి ఫలము	535 - 581
687.	రవి దశలో కేతు భుక్తి ఫలము	535 - 581
688.	రవి దశలో శుక్ర భుక్తి ఫలము	536 - 581
689.	2. చంద్ర మహాదశ	536 - 581
690.	చంద్రుడు వివిధ స్థానముల యందున్నప్పుడు వాని దశా భుక్తి ఫలములు	536
691.	చంద్ర మహాదశలో గ్రహ భుక్తి ఫలములు	538
692.	చంద్ర దశలో చంద్ర భుక్తి ఫలము	538 - 582
693.	చంద్ర దశలో కుజ భుక్తి ఫలము	538 - 582
694.	చంద్ర దశలో రాహు భుక్తి ఫలము	538 - 582
695.	చంద్ర దశలో గురు భుక్తి ఫలము	539 - 582
696.	చంద్ర దశలో శని భుక్తి ఫలము	539 - 583
697.	చంద్ర దశలో బుధ భుక్తి ఫలము	539 - 583
698.	చంద్ర దశలో కేతు భుక్తి ఫలము	540 - 583
699.	చంద్ర దశలో శుక్ర భుక్తి ఫలము	540 - 583
700.	చంద్ర దశలో రవి భుక్తి ఫలము	540 - 583

701.	3. కుజ మహాదశ	540 - 583
702.	కుజ మహాదశలో గ్రహముల భుక్తి ఫలములు	541
703.	కుజ దశలో కుజ భుక్తి ఫలము	541 - 584
704.	కుజ దశలో రాహు భుక్తి ఫలము	541 - 584
705.	కుజ దశలో గురు భుక్తి ఫలము	541 - 584
706.	కుజ దశలో శని భుక్తి ఫలము	542 - 584
707.	కుజ దశలో బుధ భుక్తి ఫలము	542 - 585
708.	కుజ దశలో కేతు భుక్తి ఫలము	542 - 585
709.	కుజ దశలో శుక్ర భుక్తి ఫలము	543 - 585
710.	కుజ దశలో రవి భుక్తి ఫలము	543 - 585
711.	కుజ దశలో చంద్ర భుక్తి ఫలము	543 - 586
712.	4. రాహు మహాదశ	544 - 586
713.	రాహు మహాదశలో గ్రహముల భుక్తి ఫలములు	544
714.	రాహు దశలో రాహు భుక్తి ఫలము	544 - 586
715.	రాహు దశలో గురు భుక్తి ఫలము	545 - 587
716.	రాహు దశలో శని భుక్తి ఫలము	545 - 587
717.	రాహు దశలో బుధ భుక్తి ఫలము	545 - 587
718.	రాహు దశలో కేతు భుక్తి ఫలము	546 - 587
719.	రాహు దశలో శుక్ర భుక్తి ఫలము	546 - 588
720.	రాహు దశలో రవి భుక్తి ఫలము	546 - 588
721.	రాహు దశలో చంద్ర భుక్తి ఫలము	546 - 588
722.	రాహు దశలో కుజ భుక్తి ఫలము	547 - 588
723.	5. గురు మహాదశ	547 - 589
724.	గురు మహాదశలో గ్రహముల భుక్తి ఫలములు	547
725.	గురు దశలో గురు భుక్తి ఫలము	547 - 589
726.	గురుదశలో శని భుక్తి ఫలము	548 - 589
727.	గురుదశలో బుధ భుక్తి ఫలము	548 - 590
728.	గురుదశలో కేతు భుక్తి ఫలము	548 - 590

729.	గురుదశలో శుక్ర భుక్తి ఫలము	549 - 590
730.	గురుదశలో రవి భుక్తి ఫలము	549 - 590
731.	గురుదశలో చంద్ర భుక్తి ఫలము	549 - 591
732.	గురుదశలో కుజ భుక్తి ఫలము	550 - 591
733.	గురు దశలో రాహు భుక్తి ఫలము	550 - 591
734.	6. శని మహాదశ	550 - 591
735.	శని మహాదశలో గ్రహముల భుక్తి ఫలములు	551
736.	శని దశలో శని భుక్తి ఫలము	551 - 592
737.	శని దశలో బుధ భుక్తి ఫలము	551 - 592
738.	శని దశలో కేతు భుక్తి ఫలము	551 - 592
739.	శని దశలో శుక్ర భుక్తి ఫలము	552 - 592
740.	శని దశలో రవి భుక్తి ఫలము	552 - 593
741.	శని దశలో చంద్ర భుక్తి ఫలము	552 - 593
742.	శని దశలో కుజ భుక్తి ఫలము	553 - 593
743.	శని దశలో రాహు భుక్తి ఫలము	553 - 593
744.	శని దశలో గురు భుక్తి ఫలము	553 - 594
745.	7. బుధమహాదశ	553 - 594
746.	బుధ మహాదశలో గ్రహముల భుక్తి ఫలములు	554
747.	బుధ దశలో బుధ భుక్తి ఫలము	554 - 594
748.	బుధ దశలో కేతు భుక్తి ఫలము	554 - 594
749.	బుధ దశలో శుక్ర భుక్తి ఫలము	554 - 595
750.	బుధ దశలో రవి భుక్తి ఫలము	555 - 595
751.	బుధ దశలో చంద్ర భుక్తి ఫలము	555 - 595
752.	శని దశలో కుజ భుక్తి ఫలము	555 - 595
753.	శని దశలో రాహు భుక్తి ఫలము	556 - 595
754.	శని దశలో గురు భుక్తి ఫలము	556 - 596
755.	బుధ దశలో శని భుక్తి ఫలము	556 - 596
756.	8. కేతు మహాదశ	556 - 596

757.	కేతు మహాదశలో గ్రహముల భుక్తి ఫలములు	557
758.	కేతు దశలో కేతు భుక్తి ఫలము	557 - 596
759.	కేతు దశలో శుక్ర భుక్తి ఫలము	557 - 596
760.	కేతు దశలో రవి భుక్తి ఫలము	557 - 597
761.	కేతు దశలో చంద్ర భుక్తి ఫలము	558 - 597
762.	కేతు దశలో కుజ భుక్తి ఫలము	558 - 597
763.	కేతు దశలో రాహు భుక్తి ఫలము	558 - 597
764.	కేతు దశలో గురు భుక్తి ఫలము	559 - 598
765.	కేతు దశలో శని భుక్తి ఫలము	559 - 598
766.	కేతు దశలో బుధ భుక్తి ఫలము	559 - 598
767.	9. శుక్ర మహాదశ	559 - 598
768.	శుక్ర మహాదశలో గ్రహముల భుక్తి ఫలములు	560
769.	శుక్ర దశలో శుక్ర భుక్తి ఫలము	560 - 598
770.	శుక్ర దశలో రవి భుక్తి ఫలము	559 - 599
771.	శుక్ర దశలో చంద్ర భుక్తి ఫలము	560 - 599
772.	శుక్ర దశలో కుజ భుక్తి ఫలము	561 - 599
773.	శుక్ర దశలో రాహు భుక్తి ఫలము	561 - 599
774.	శుక్ర దశలో గురు భుక్తి ఫలము	561 - 600
775.	శుక్ర దశలో శని భుక్తి ఫలము	562 - 600
776.	శుక్ర దశలో బుధ భుక్తి ఫలము	562 - 600
777.	శుక్ర దశలో కేతు భుక్తి ఫలము	562 - 600
778.	అంతర, సూక్ష్మ, ప్రాణదశల యొక్క సామాన్య నిబంధనలు	563
779.	రవి భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు	563
780.	చంద్రభుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశాఫలములు	564
781.	కుజ భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశాఫలములు	564
782.	రాహుభుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశాఫలములు	565
783.	గురుభుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు	565

784.	శని భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు	566
785.	బుధభుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు	567
786.	కేతు భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు	567
787.	శుక్ర భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు	568
788.	రవి అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మ దశాఫలములు	568
789.	చంద్ర అంతర్దశలో వివిధ గ్రహములసూక్ష్మదశాఫలములు	569
790.	కుజ అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మదశా ఫలములు	569
791.	రాహు అంతర్దశలో వివిధ గ్రహములసూక్ష్మదశాఫలములు	570
792.	గురు అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మదశాఫలములు	570
793.	శని అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మదశా ఫలములు	571
794.	బుధ అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మదశాఫలములు	572
795.	కేతు అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మదశా ఫలములు	572
796.	శుక్ర అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మదశా ఫలములు.	573
797.	ప్రాణ దశలు	
798.	రవి సూక్ష్మదశలో వివిధ గ్రహముల ప్రాణ దశాఫలములు	573
799.	చంద్ర సూక్ష్మదశలో వివిధ గ్రహములప్రాణదశాఫలములు	574
800.	కుజ సూక్ష్మదశలో వివిధ గ్రహముల ప్రాణదశాఫలములు	574
801.	రాహు సూక్ష్మదశలో వివిధ గ్రహములప్రాణదశాఫలములు	575
802.	గురు సూక్ష్మదశలో వివిధ గ్రహముల ప్రాణదశాఫలములు	575
803.	శని సూక్ష్మదశలో వివిధ గ్రహముల ప్రాణదశాఫలములు	57[illegible]
804.	బుధ సూక్ష్మదశలో వివిధ గ్రహముల ప్రాణదశాఫలములు	577
805.	కేతు సూక్ష్మదశలో వివిధ గ్రహముల ప్రాణదశాఫలములు	577
806.	శుక్ర సూక్ష్మదశలో వివిధ గ్రహముల ప్రాణదశాఫలములు	578
807.	సౌర సంవత్సర దశాఫలములు	601
808.	వార్షికములో మొదటి దశానాథుని కమగొను విధానము.	604
809.	వార్షిక ఫలములు	605
810.	రవిదశ	608
811.	చంద్ర దశ	608

812.	కుజ దశ	609
813.	బుధ దశ	609
814.	గురు దశ	609
815.	శుక్ర దశ	609
816.	శని దశ	609
817.	రాహు దశ	610
818.	లగ్న దశ	610
819.	జాతకుని జన్మనాడీ పత్రిక ప్రకటించు విధానము	610

సూర్యుని వద్ద నుండి గ్రహముల యొక్క దూరము

గ్రహములన్నిటిలో మందగమనముగల గ్రహము శనియును, అధిక గమనముగల గ్రహము చంద్రుడై యున్నాడు. వరుసక్రమము ననుసరించి యొకటికంటె నొకటి వేగముగా నడుచు గ్రహములు శని, గురుడు, కుజుడు, రవి, శుక్రుడు, బుధుడు, చంద్రుడు.

వరుస సంఖ్య	గ్రహములు	సూర్యుని వద్దనుండి గల దూరము మైళ్ళలో	అర్ధుకొలత లేక వ్యాసము మైళ్ళలో	సంవత్సర ప్రమాణము రోజులలో	దిన ప్రమాణము గం. ని. లు	కక్ష్యలో వాని వేగము గంటకు మైళ్ళలో
1	బుధుడు	35,392,000	3,058	88	24-05	105,000
2	శుక్రుడు	66,134,000	7,510	225	23-21	77,050
3	భూమి	91,430,000	7,926	365 1/4	24-00	65-533
4	కుజుడు	139,311,000	4,363	687	24-37	53,090
5	గురుజు	475,692,000	84,846	4,333	9-55	28,744
6	శని	872,137,000	70,136	10,759	10-29	21-221

నక్షత్రముల దీర్ఘాంశలు, వానియొక్క మహాదశానాథుని వివరములు తెలుపు పట్టిక

వరుస నెం.	నక్షత్రనామము	ఆరంభ ధ్రువకము దీర్ఘాంశలు రా. భా. లి.	సమాప్తి ధ్రువకము దీర్ఘాంశలు రా. భా. లి.	మహాదశా నాధుడు	మహా దశాకాలము సం॥లు
1.	2	3	4	5	6
1	అశ్వని	0- 0- 0	0-13-20	కేతు	7
2	భరణి	0-13-20	0-26-40	శుక్ర	20
3	కృత్తిక	0-26-40	1-10- 0	రవి	6
4	రోహిణి	1-10- 0	1-23-20	చంద్ర	10
5	మృగశిర	1-23-20	2- 6 40	కుజ	7
6	ఆరుద్ర	2- 6-40	2-20- 0	రాహూ	18
7	పునర్వసు	2-20- 0	3- 3-20	గురు	16
8	పుష్యమి	3- 3-20	3-16-40	శని	19
9	ఆశ్లేష	3-16-40	4- 0. 0	బుధ	17
10	మఖ	4 - 0- 0	4-13-20	కేతు	7
11	పుబ్బ	4-13-20	4.26.40	శుక్ర	20
12	ఉత్తర	4-26-40	5-10- 0	రవి	6
13	హస్త	5-10- 0	5-23-20	చంద్ర	10
14	చిత్త	5-23-20	6- 6-40	కుజ	7
15	స్వాతి	6- 6-40	6-20- 0	రాహు	18
16	విశాఖ	6-20- 0	7- 3-20	గురు	16
17	అనూరాధ	7- 3-20	7-16-40	శని	19
18	జ్యేష్ఠ	7-16-40	8- 0- 0	బుధ	17
19	మూల	8- 0- 0	8-13-20	కేతు	7
20	పూర్వాషాఢ	8-13-20	8-26-40	శుక్ర	20
21	ఉత్తరాషాఢ	8-26-40	9-10- 0	రవి	6
22	శ్రవణము	9-10- 0	9-23- 20	చంద్ర	10
23	ధనిష్ఠ	9-23-20	10- 6-40	కుజ	7
24	శతభిషము	10- 6-40	10-20- 0	రాహు	18
25	పూర్వాభాద్ర	10-20- 0	11- 3-20	గురు	16
26	ఉత్తరాభాద్ర	11-3- 20	11-16-40	శని	19
27	రేవతి	11-16-40	12- 0- 0	బుధ	17

1

దత్తనాడి

(సర్వజనుల భవిష్యత్ గ్రంథము)

ASTROLOGY FOR ALL

ప్రథమ స్కంధము

(నిరయనపద్ధతి)

గ్రహములు - జీవులపై వాని ప్రభావము

ప్రపంచ సృష్టి ప్రారంభమై శ్రీ ధాత నామ సంవత్సరమునకు 1996-97 195, 588, 5097, సంవత్సరములు గతించు చున్నవి. ప్రారంభమున రవ్యాది సకల గ్రహములు ఆరంభ స్థానమందున్నవి. ఆ దినము విజయ సంవత్సర చైత్రశుద్ధపాడ్యమి అర్ధరాత్రిగా గ్రహించబడినది. దీనినే మధ్యమ సూర్యమేష సంక్రమణ కాలమందురు.

ఆకాశమంతయూ అనేక నక్షత్రగోళములు, గ్రహగోళములచే నావరింపబడి నక్షత్రములకు చలనములేనట్లునూ గ్రహములకు చలనమున్నట్లు మన దృష్టికి గోచరించుచున్నది. జ్యోతిష శాస్త్రవేత్తలు భవిష్యత్ నిర్ణయించుటకు భూమిపై భాగమున ఫర్లాంగులు, మైళ్ళు, లేక కిలోమీటర్లు రాళ్ళచే హద్దుల నేవిధముగా యేర్పరచి యుండిరో ఆకాశ గోళమున నక్షత్రకక్ష్య నంతయూ 27 భాగములుగా విభజించి నొకొక్క భాగమునకు నొకొక్క నక్షత్ర నామమిచ్చి యుండిరి. అవియే అశ్విని, భరణి మొదలుగా గల 27 నక్షత్రములు. ఈ 27 నక్షత్రములు నావరించిన ప్రదేశమునకే భచక్రమనబడును. 27 భాగములుగా విభజింపబడిన భూచక్రములో మొదటి భాగములో గల నక్షత్రములన్నియూ అశ్వాకారము నందుండుటచే ఆ భాగమునకు అశ్వినీ అను నామమీయబడినది. అటులనే మిగిలిన 26 భాగములకు వానివాని ఆకారములను బట్టి నక్షత్ర నామము లీయబడినవి. శతభిష మనగా 100 నక్షత్రముల గుంపని అర్థము.

ఒక నక్షత్ర మావరించిన ప్రదేశమును మరల 4 భాగములుగా విభజించి యొక్కొక్క భాగము నొక పాదముగా విభజింపబడినది. భచక్రమంతయూ 27x4=108 పాదములుగా విభజింపబడినది. 8 ఫర్లాంగులు కలసిన యొక మైలు యెట్లగుచున్నదో 9 నక్షత్ర పాదములు నొకే వరుసలో కలసిన ఒక రాశి యగుచున్నది. 108 నక్షత్ర పాదములు గల భచక్రమంతయూ

మరల 9 పాదముల వంతున 12 రాశులుగా విభజింపబడినది. ఇదియే మేషము. వృషభము మొదలగు సంజ్ఞలు గల ద్వాదశ రశ్యాత్మక చక్ర మగుచున్నది. ఇందు గ్రహములు వివిధ రూపమున సంచారము జరుపుచున్నవి.

ఈ ద్వాదశ రాశ్యాత్మక చక్రము, భగణ, రాశి భాగ, లిప్తా, విలిప్త రూపమున గణింప బడుచున్నది. భగణ మనగా 12 రాశులు. రాశికి 30 భాగలు లేక డిగ్రీలందురు. భాగకు 60 లిప్తలు. లిప్తకు 60 విలిప్తలు. భ చక్ర మంతయూ 360 భాగలు లేక 21600 లిప్తలగును. నక్షత్రపాదము ఒకటికి 200 లిప్తల చొప్పున నక్షత్రము 1 కి 800 లిప్తలగును.

మీ	మే	వృ	మి
శు బు శ రా	రకు		
	గ్రహచక్రము		ల
			గు
		చ	కే

అశ్వనికి తూర్పున భరణియు, భరణికి తూర్పున కృత్తికయు. కృత్తికకు తూర్పున రోహిణియు. ఈ ప్రకారము 27 నక్షత్రములు వరుసగా మండలాకారము గలిగి తూర్పు ముఖముగా నున్నవి. ఈ భచక్రము తూర్పు నుండి పడమరకు తిరుగుచూ ఒక దినమునకు ఒక పర్యాయము భూమిని చుట్టి వచ్చుచున్నట్లు గోచరించుచున్నది. దినమున కొక పర్యాయము భూమిని తన చుట్టు తాను తిరుగుచుండుటచే భచక్రక్షేత్రమున గల నక్షత్రము లన్నియు భూమిచుట్టు తిరిగి వచ్చుచున్నట్లు మనకు గోచరించుచున్నది. ఈ నక్షత్ర చక్రములో గూడ రవ్యాధి గ్రహములు తూర్పు నుండి పడమరకు బోవుచున్నట్లు తోచుచున్నదే గాని అట్లుగాక నా రవ్యాది గ్రహములు పడమర నుండి నక్షత్ర క్రమమున తూర్పునకు బోవుచున్నవి. ఈ గ్రహముల స్వరూప స్వభావములు ప్రత్యేక పుటలలో వివరముగా వివరించబడి యున్నవి

12 రాశులు లేక 27 నక్షత్రములు గల భచక్ర క్షేత్రము ననుసరించి వాని క్రింద శని కక్ష్యయు. దాని క్రింద రాహుకక్ష్యయు. దాని క్రింద కుజ కక్ష్యయు. దాని క్రింద సూర్య కక్ష్యయు, దాని క్రింద శుక్ర కక్ష్యయు. దాని క్రింద బుధ కక్ష్యయు. దాని క్రింద చంద్ర కక్ష్యయు. దాని క్రింద భూగోళము నున్నవి. భూమి తన చుట్టు తాను తిరుగుచు సూర్యుని సంవత్సర కాలములో చుట్టి వచ్చును. భూమి యొక్క ధ్రువ వ్యాసము 7900 మైళ్ళును, భూమధ్య రేఖా

వ్యాసము 7926 మైళ్ళుండును. దీని యొక్క వర్తులము 25000 మైళ్ళును, వైశాల్యము 197,000,000 చదరపు మైళ్ళుండును.

గ్రహ కక్ష్యల యొక్క పరిధులు భేదించి యుండుటచే గ్రహములకు గతి భేదములు గలుగుచున్నవి. అధిక గతి గల గ్రహము భచక్రమును అల్ప కాలమునకు చుట్టి వచ్చుచున్నది. సూర్యుడు రమారమి ఒక దినమునకు ఒక భాగ మంతున నెల ఒకటికి ఒకరాశి లేక 1800 లిప్తల క్షేత్రమును నడచును. భచక్రము లేక 12 రాశుల మొత్తమును ఒక సంవత్సరములో తిరిగి వచ్చును. ఒక రాశి క్షేత్రమును అతిక్రమించుటకు అన్ని గ్రహములకంటె భూమికి దగ్గరనున్న చంద్రునకు 2½ దినములును, అన్నిటికంటె దూరమునందున్న శనికి 2½ సంవత్సరములు పట్టును. అటులనే కుజునకు 45 దినములు, బుధునకు ఒక మాసమును, గురునకు ఒక సంవత్సరమును, శుక్రునకు ఒక మాసమును, రాహు కేతువులకు 1½ సంవత్సరములు పట్టును.

రాహు కేతువులు మినహా తక్కిన గ్రహములన్నియు సవ్యముగా మేషము నుండి వృషభమునకు, వృషభము నుండి మిథునమునకు, యీ రీతిగా సంచరించును కాని రాహు కేతువులు అట్లుగాక రాశి చక్రములో అపసవ్యముగ మేషము నుండి మీనమునకు, మీనము నుండి కుంభమునకు యీ రీతిగా యితర గ్రహములకు యెదురుగా సంచారము చేయును.

ప్రతి రాశి క్షేత్రము యేదోయొక గ్రహమునకు స్వస్థానమైయుండును. మన స్వగృహమున మనము యెంత బలము గల్గియుండుమో గ్రహములు గూడ వాని స్వస్థానముల యందున్నప్పుడు యెక్కువ బలము గల్గియుండును. మేష వృశ్చికములకు కుజుడును, వృషభ తులలకు శుక్రుడును, మిథున కన్యలకు బుధుడును, ధనుస్సు మీనములకు గురుడును, మకర కుంభములకు శనియు, కర్కాటకమునకు చంద్రుడును, సింహమునకు రవియు స్వస్థానాధిపతులు.

గ్రహములు రాశుల యందు సంచరించునపుడు వానికి ఉచ్ఛ,నీచలు సంభవించును. రవికి మేషమును, చంద్రునకు వృషభమును, రాహువునకు మిథునమును, గురునకు కర్కాటకమును, బుధునకు కన్యయు, శనికి తులయు, కేతువునకు ధనుస్సును, కుజునకు మకరమును, శుక్రునకు మీనమును ఉచ్ఛక్షేత్రములై యున్నవి. యే గ్రహమునకు యేరాశి ఉచ్ఛయగునో ఆ రాశికి 7వ రాశి అదే గ్రహమునకు నీచయగును. గ్రహములు ఉచ్ఛయందున్నప్పుడు మంచి ఫలములను, నీచయందున్నప్పుడు చెడు ఫలములనిచ్చును.

మనకు మిత్రులు శత్రువులున్నట్లే గ్రహములకు గూడ మిత్రులు, శత్రువులు, సములు గలరు. రవి కేతువులకు శని శుక్రుడును; కుజునకు బుధుడును; బుధునకు చంద్రుడును; గురునకు బుధ శుక్రులును; శుక్రునకు రవి చంద్రులును; శని రాహువులకు రవి చంద్ర కుజులును శత్రువులగుచున్నారు.

చంద్రునకు శత్రుగ్రహములు లేవు. మిగిలిన గ్రహములు మిత్రులు సములగుచున్నారు. రాజులు పరాధీనమైనప్పుడు యెంత బలహీనులగుదురో గ్రహములు గూడ శత్రుక్షేత్రములందున్నపుడు అంత బలహీనులై చెడుఫలము లొసగుచున్నారు.

ప్రతి గ్రహము తానున్న స్థానము నుండి యేడవ రాశి క్షేత్రమును అందున్న గ్రహములను చూచును. ప్రతి జీవ రాశిక ప్రక్క దృష్టికంటె యెదురు దృష్టి యెంత బలముగా యుండునో గ్రహములకు గూడ తానున్న స్థానము నుండి 7వ స్థానముపై దృష్టి యెదురు దృష్టియై అంత బలవంతముగా యుండును. గ్రహములు శుభస్థితియందుండి చూచిన శుభఫలములను పాపసంబంధమై చూచిన పాపఫలముల నిచ్చును.

సూర్యునితో ఒకే రాశి యందున్న ప్రతిగ్రహము కాంతి విహీనమై అస్తంగత దోషము చెందియుండును. అస్తంగత దోషము సంభవించిన గ్రహము శుభఫలముల నీయజాలదు. సూర్యుడు గురునితో కలిసియున్నంత కాలము గురు మౌఢ్యమి అనియు శుక్రునితో కలిసి యున్నంతకాలము శుక్రమౌఢ్యమి యనియు చెప్పబడును. ఈ మౌఢ్య కాలములందు గురు శుక్రుల ప్రభావము జీవ రాసులపై భిన్నముగా యుండునుగాన యీకాలములందు యేశుభకార్యములు చేయరు.

రవి, కుజ, శని, రాహుకేతువులు పాపులతో కలిసిన బుధుడు, క్షీణ చంద్రుడు పాపగ్రహములుగా పరిగణించబడుచున్న... పూర్ణచంద్రుడు, బుధుడు, గురుడు, శుక్రుడు వీనిని శుభగ్రహములందురు.

లగ్న మనునది రాశి క్షేత్రము. శిశు జనన కాలమునకు యే రాశి, భాగ, లిప్తావిలిప్తలు భూమిపై ఉదయించుచుండునో శిశు జనన కాలము ఆ లగ్నముగా పరిగణించి లగ్నమునకు సంకేత నామమైన 'ల' అను గుర్తును రాశి చక్రములో ఆ రాశి లేక లగ్న భాగమునందు నిర్ణయించుచున్నారు. అదే కాలమునకు నవగ్రహములు ఆకాశగోళమునందు యేయే రాశుల యందున్నది పంచాంగమును బట్టి గ్రహించి రాశి చక్రములో అక్షర రూపంబున తెలుపుతున్నారు. శుభముహూర్తములకు లగ్నకాలము నిర్ణయించునపుడు ఆ దిన గ్రహములను భచక్రమున నిర్ణయించి వాని శుభదృష్టి యేరాశి లేక లగ్నమందుండునో ఆ కాలమునే లగ్నముగా నిర్ణయింతురు.

ఇట్టి రాశి చక్రమును నిర్ణయించి ఒక్కొక్క గ్రహ ప్రభావము వాని మంచి చెడులను వానివాని మిత్ర, శత్రు, ఉచ్ఛ, నీచ, స్వస్థానములను బట్టిన్ని, వాని వీక్షణములను బట్టిన్ని, వాని స్థానబలమును బట్టిన్ని, వాని స్వభావమును బట్టిన్ని నిర్ణయించుచున్నారు.

ఒక్కొక్క గ్రహము తన ఆకర్షణ ప్రభావముచే భూమిపై నున్న జీవరాశులకు మంచిచెడ్డలు గలుగజేయును. అయస్కాంతము ఇనుమును ఆకర్షించినట్లు చంద్రోదయము వలన సముద్రజలము పొంగుటయు, చంద్రాస్తమయము వలన క్షీణించుటయు చూచుచూనే యున్నాము. గ్రహబలము

వల్లనే, అమావాస్య సమీపించుకొలది ఉన్మాద పీడితునకు పిచ్చి పెరుగుచున్నది. చంద్రుని యొక్క వెన్నెలలో పడుండిన హృద్రోగ పీడితునకు హృదయరోగము పెరుగుచున్నది.

ఈ మధ్య యిరువురు శాస్త్రవేత్తలు అమెరికాలోని ఫ్లొరిడా, వోహియోలలో సుమారు నాలుగువేల హత్యలను క్షుణ్ణముగా పరిశీలించి పౌర్ణమి, అమావాస్య సమయములలో మానవునిలో హింసాప్రవృత్తి ప్రజ్వరిల్లుతున్నట్లు, మానసిక పరిస్థితిలో గూడ కొంత మార్పు వస్తున్నట్లు కనుగొనియున్నారు. శుక్లపక్షములో మనిషియొక్క ఉన్మాద స్థితికి భూమినుండి కనిపించు చంద్రగ్రహ కళలకు యేదో సంబంధము యున్నదని వీరు గ్రహించగల్గియుండిరి. ఈ శాస్త్రవేత్తలు యిప్పుడు 'మియామి' ప్రాంతములో గత 15సంవత్సరముల కాలములో అనగా 1956 నుండి 1970 వరకు జర్గిగిన హత్యలపై పరిశోధించి పౌర్ణమి, అమావాస్యలు వచ్చినప్పుడు హత్యల సంఖ్య పెరుగుచున్నట్లు గ్రహించగలిగి యుండిరి. అయితే కేవలము 'మియామి' ప్రాంతములోనే గాక అన్ని ప్రాంతములలో గూడ పరిస్థితి యిదే విధముగాయున్నట్లు పరిశోధనల వలన ధృఢమైనది. 1970 ఆగష్టు నెలలో సూర్యుడు, చంద్రుడు, భూమి ఒకే రేఖపైకి వచ్చినప్పుడు మామూలు కంటె హత్యలు ఆ నెలలో రెట్టింపు జరిగినట్లు చెప్పుచున్నారు.

డాక్టర్ లీబరు తెలుపుచున్న శాస్త్రీయమైన కారణాలు మానవుని శరీరములో నీరు యుండుటవలన చంద్రుని కాంతి కిరణములు సముద్ర జలమును ప్రభావితము చేసి పోటుపాటు సృష్టించుచున్నట్లుగనే మానవుని శరీరములో యుండు జల సమూహము సైతము ప్రభావితము చేసి తద్వారా మానవుని మానసిక ప్రవృత్తిలో ఆశ్చర్యకరమైన మార్పులు గలుగ జేయుచున్నట్లు గ్రహించగల్గియుండిరి.

సూర్యమండలములో సంక్షోభము చెలరేగినప్పుడు భూమియొక్క అయస్కాంత క్షేత్రములో కల్లోలములు ప్రబలుచున్నవి. ఈ కల్లోలముల వలన మానవ ప్రవృత్తిలో గుండెపోట్లు సంభవించుచున్నట్లు, రోడ్లయొక్క ప్రమాదముల సంఖ్య పెరుగుచున్నట్లు హైదరాబాదులోని జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ శాస్త్రజ్ఞులు కనుగొనియున్నారు. మానవ శరీరముపై గల చర్మములో కొన్ని చైతన్యవంతమైన ప్రాంతములలో మార్పులకు సూర్యమండలములో వచ్చే మార్పులకు అనుగుణముగా యున్నట్లు రష్యన్ సైంటిస్టు డాక్టర్ పోదషివ్ యాంక్లిన్ కనుగొని యున్నారు.

1972 ఆగష్టు నెలలో భూమియొక్క అయస్కాంత క్షేత్రములో చెలరేగిన సంక్షోభము వలన సంభవించిన పరిణామములపై హైదరాబాదులోని శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపియుండిరి. ఆ సమయములో సూర్యమండలములో ప్రేలుళ్ళు సంభవించినవి. వాటి మూలమున భూమియొక్క అయస్కాంత క్షేత్రములో మూడుసార్లు తుఫానులు వచ్చినవని వారు కనుగొనియున్నారు. ఈ సమయములో

గుండెజబ్బులు, రోడ్డు ప్రమాదములు అధికమైనట్లు, ఆసుపత్రులలో జేరిన వారి సంఖ్య 100 శాతము పెరిగినట్లు వారు తెలిపియుండిరి. అయస్కాంత తుఫానులకు మానసిక రోగములకు, ఆత్మహత్యలకు సంబంధము యున్నట్లు పెక్కుమంది విదేశీ శాస్త్రజ్ఞులు కనుగొనియుండిరి. 1963 సంవత్సరములో జరిగిన పరిశోధనలలో న్యూయార్కు ఆసుపత్రులలో జేరిన అనేకమంది మానసిక రోగస్థుల సంఖ్యకు, ఈ సంక్షోభములకు సంబంధము యున్నట్లు కనుగొని యున్నారు.

ఇవి అన్నియు గ్రహబలము, వాని మార్పుల వల్ల జరుగుచున్నట్లు సర్వజన సమ్మతమైనది. కొన్ని విషయములు మనకు ప్రత్యక్షముగా కనుపించుట యు, మరికొన్ని సర్వసామాన్యమునకు అగోచరమై యుండుటచే నిర్ధారణగా ప్రతివ్యక్తి యొక్క జీవితము గ్రహబలముపై నాధారపడియున్న దనుట నిరూపించలేకున్నాము.

జ్యోతిషమనగా మానవునిపై గ్రహముల ప్రభావము తెలుపు శాస్త్రము. జీవి ఏకాలమునందు జనన మొందునో ఆకాల గ్రహగతి ప్రభావము జీవిపై నుండక తప్పదు. పరిశోధన వలన మానవుని బుద్ధి వికాసము ప్రకృతిక సంబంధమున్నట్లు విశదమగుచున్నది. జీవి తా తలచిన కార్యము చేయగలదు గానీ తా దేనిని తలంపవలెనో నిర్ణయింపజాలదు. బుద్ధి ప్రభావమగు నిర్ణయములు పూర్వకర్మాను సారములు. అవిదు గ్రహ ప్రభావము వలన కలుగుచున్నవి. స్త్రీ పురుష సంయోగము వలన శుక్ల శోణితముల వలన పిండోత్పత్తి యగుచున్నది. కానీ జీవోత్పత్తి యగుటలేదు. జీవోత్పత్తి ఏకానొకప్పుడు గ్రహముల శక్తికిరణ ప్రసార ప్రభావమున కలుగచున్నది. గ్రహ ప్రభావము జీవి మాతృ గర్భ ప్రవేశ కాలమందే ప్రారంభమగుచున్నది. తపోధనులు వారల సహజ జ్ఞానము వలన ప్రత్యక్ష అనుభవముల వలన గ్రహప్రభావముల గ్రహించి యుండిరి. అట్టి విశ్వసరించిగిన యోగపుంగులు సమాధి స్థితియందు రవ్యాది గ్రహముల సంచార క్రమము పరిశీలించి ఆ వివరములు లోక సంగ్రహణార్థమై ప్రకటించిరి. ఆ నిర్ణయములే నేటికినీ శిరోధార్యములుగానున్నవి. గ్రహప్రభావము మానసిక శారీరక శక్తులందు లయమగుచున్నది. ఈ శక్తి వలన జీవులు వివిధ ఖగోళరాశులందు అనేకములగు గ్రహసంపుటీకరణము నొంది జనన మొందుచున్నారు. లగ్నాది ద్వాదశ భావములు రవ్యాది నవగ్రహస్థితులు ఆయా కాలములందు జనన మొందు జీవుల మానసిక, శారీరకాది శక్తుల భిన్నమార్గములనొందు క్రమము సూచించుచున్నవని దైవజ్ఞులు గ్రహించి నిర్ధారించిరి. ఈ క్రమమే జ్యోతిష శాస్త్రమైనది.

సర్వగ్రహములు సర్వకాలములందు చలన స్థితి యందుండుట గ్రహకిరణ ప్రసారమందలి అనంతమగు మార్పులకు హేతువు. ఈ కిరణ ప్రసార ప్రభావము నాడులద్వారా మన దేహగతమగు జీవకణముల జేరు చున్నవి. ఈ ప్రభావము జీవోత్పత్తి యందు ప్రారంభమై జనన కాలమందు

ప్రత్యక్షమగుచున్నది. దీని ననుసరించి జ్యోతిష శాస్త్రవేత్తలు జనన లగ్న ప్రాధాన్యతను వక్కాణించియుండిరి. స్వీయ సంచితము ననుసరించి మానవులకు గలుగు శుభాశుభములను గ్రహస్థితులు తెలియజేయును. సౌర కుటుంబములోనిదగు నీ భూమి దాని మార్పుల ననుసరించి వాతావరణపు మార్పులకు గురియైనట్లే యీ భూమి పైనుండు జీవకోటి గూడ గ్రహగతులను బట్టి కొన్ని మార్పులను జెందుచుండును. ఒకొక్క గ్రహము జీవులను ఒక్కొక్క రీతిని ఆకర్షించి సుఖదుఃఖములను గల్గజేయుచున్నవి. సూర్యుడు దేహము పైనను, చంద్రుడు రక్తముపైనను, బుధుడు చర్మముపైనను, కుజుడు పరాక్రమము పైనను గురువు మెదడు పైనను, శుక్రుడు యింద్రియము పైనను, శని నరములపైనను, మంచి చెడులను గల్గజేయుచున్నట్లు శాస్త్రవేత్తలు గ్రహించిరి.

గ్రహప్రభావ కిరణములు జీవులకనుకూలించునప్పుడు సూర్య ప్రభావము వలన ధైర్యము, రాజ్యము, జ్ఞానోదయము, మనశ్శుద్ధి, శౌర్యమును; చంద్రుని వలన మాతృసౌఖ్యము, మనస్సు, బుద్ధి, వస్త్రము, బలము, భోజనము, శక్తి, యశస్సు, సంతోషమును; కుజుని వలన భ్రాతృసౌఖ్యము, భూమి, వ్యవసాయము, సేనాధిపత్యము, పరాక్రమమును; బుధుని వలన జ్యోతిషము, వేదాంతము, వాణిజ్యము, శిల్పము, జ్ఞానమును; గురుని వలన ధనము, పుత్రులు, బుద్ధి, గృహసౌఖ్యము, పశుసంపద, బంధువులు, భక్తి, శ్రద్ధ, కీర్తి, గౌరవము, విద్యయు; శుక్రుని వలన కళత్ర, వివాహ, కీర్తి, వాహనము, రతి, కామ సుఖమును; శని వలన ఆయుస్సు, పురాణవిద్య, పౌరుషము, ఔదార్యము, జీవనోపాయమును; రాహువు వలన పురాణవిద్య, ఉద్యానవనము, ఛత్రము, చామరము, రాజ్యము, ధైర్యమును; కేతువు వలన మోక్షము, గంగా స్నానము, వైరాగ్యము, వేదాంతము, జ్ఞానము, కీర్తి, స్నేహము మొదలగునవి గల్గును.

గ్రహప్రభావ కిరణములు జీవులకు వ్యతిరేకించునప్పుడు సూర్యప్రభావము వలన జ్వరము, అతిసారము, మనోవ్యసనము, అగ్నిరోగమును ; చంద్రుని వలన జలరోగము, సుఖరోగము, కామిల, పీనస, పాండురోగమును ; కుజుని వలన మశూచి, స్ఫోటకము, శస్త్రబాధ, కురుపులు, దారిద్ర్యమును; బుధుని వలన శూల, కుష్ఠ, గ్రహణి, ఉదర రోగమును; గురుని వలన గుల్మరోగము, శాపదోషమును; శుక్రుని వలన మూత్రరోగము, కామవికారము, మేహరోగమును; శని వలన దొంగల బాధ, పిశాచబాధ, సంధిరోగము, దారిద్ర్యమును, రాహువు వలన పిచ్చి, మశూచి, అరుచి, కుష్ఠి, క్రిమిరోగము, భూతబాధయు; కేతువు వలన శత్రువ్యసనము, కలరా, దురద, నీచుల వ్యసనము మొదలగునవి సంభవించును.

గ్రహచలన స్థితి యందు గ్రహములు దశావస్థలను పొంది జీవ కోటికి సుఖదుఃఖములు గలుగజేయుచుండును. స్వస్థ, దీప్త, ముదిత, శాంత, శక్త, పీడ్య, దీన, వికల, కల, భీత అనునవియే గ్రహముల దశావస్థలు. స్వక్షేత్రము నందున్న గ్రహము స్వస్థావస్థను, ఉచ్చక్షేత్రము నందున్న గ్రహము దీప్తావస్థను, మిత్రక్షేత్రమునందున్న గ్రహము ముదిదావస్థను, సమక్షేత్రము నందున్న గ్రహము శాంతావస్థను పొందును. ఈ గ్రహ ప్రభావ కిరణము లన్నియు మంచి ఫలములనే యిచ్చును. వక్రించిన గ్రహము శక్త్యావస్థను, రాశ్యంతమున 9వ పాదము నందున్న గ్రహము పీడావస్థను, శత్రుక్షేత్రము నందున్న గ్రహము దీనావస్థను, అస్తంగతమైన గ్రహము వికలావస్థను, నీచయందున్న గ్రహము ఖలావస్థను. అతిచారమందున్న గ్రహము బీతావస్థను పొందును. ఈ గ్రహ ప్రభావ కిరణము లన్నియు చెడుఫలములనిచ్చును. ఈ విధమున గ్రహములు వాని ప్రభావముచే జీవరాశులకు సుఖదుఃఖములు గలుగజేయుచున్నవి.

నక్షత్రములు 27

1. అశ్విని	10. మఖ	19. మూల
2. భరణి	11. పుబ్బ (పూర్వఫల్గుని)	20. పూర్వాషాఢ
3. కృత్తిక	12. ఉత్తర (ఉత్తర ఫల్గుని)	21. ఉత్తరాషాఢ
4. రోహిణి	13. హస్త	22. శ్రవణ
5. మృగశిర	14. చిత్త	23. ధనిష్ఠ
6. ఆర్ద్ర	15. స్వాతి	24. శతభిషం
7. పునర్వసు	16. విశాఖ	25. పూర్వాభాద్ర
8. పుష్యమి	17. అనూరాధ	26. ఉత్తరాభాద్ర
9. ఆశ్లేష	18. జ్యేష్ఠ	27. రేవతి

నక్షత్ర స్వభావ చక్రము

వరుస నెంబరు	నక్షత్ర నామములు	స్త్రీ పురుష భేదము	ముఖము	స్వభావము	గణము
1.	అశ్విని	పురుష	తిర్యా	క్షిప్ర	దేవ
2.	భరణి	స్త్రీ	అధో	ఉగ్ర	మానుష
3.	కృత్తిక	స్త్రీ	అధో	మిశ్ర	రాక్షస
4.	రోహిణి	స్త్రీ	ఊర్ధ్వ	స్థిర	మానుష
5.	మృగశిర	నపుంసక	తిర్యా	మృదు	దేవ
6.	ఆర్ద్ర	స్త్రీ	ఊర్ధ్వ	దారుణ	మానుష

7.	పునర్వసు	పురుష	తిర్య	చర	దేవ
8.	పుష్యమి	పురుష	ఊర్ధ్వ	క్షిప్ర	దేవ
9.	ఆశ్లేష	స్త్రీ	అధో	దారుణ	రాక్షస
10.	మఖ	స్త్రీ	అధో	ఉగ్ర	రాక్షస
11.	పుబ్బ (పూ.ఫ)	స్త్రీ	అధో	ఉగ్ర	మానుష
12.	ఉత్తర(ఉ.ఫ)	స్త్రీ	ఊర్ధ్వ	స్థిర	మానుష
13.	హస్త	పురుష	తిర్య	క్షిప్ర	దేవ
14.	చిత్త	స్త్రీ	తిర్య	మృదు	రాక్షస
15.	స్వాతి	స్త్రీ	తిర్య	చర	దేవ
16.	విశాఖ	స్త్రీ	అధో	మిశ్ర	రాక్షస
17.	అనూరాధ	పురుష	తిర్య	మృదు	దేవ
18.	జ్యేష్ఠ	స్త్రీ	తిర్య	దారుణ	రాక్షస
19.	మూల	నపుంసక	అధో	దారుణ	రాక్షస
20.	పూర్వాషాఢ	స్త్రీ	అధో	ఉగ్ర	మానుష
21.	ఉత్తరాషాఢ	స్త్రీ	ఊర్ధ్వ	స్థిర	మానుష
22.	శ్రవణము	పురుష	ఊర్ధ్వ	చర	దేవ
23.	ధనిష్ఠ	స్త్రీ	ఊర్ధ్వ	చర	రాక్షస
24.	శతభిషము	నపుంసక	ఊర్ధ్వ	చర	రాక్షస
25.	పూర్వాభాద్ర	పురుష	అధో	ఉగ్ర	మానుష
26.	ఉత్తరాభాద్ర	పురుష	ఊర్ధ్వ	స్థిర	మానుష
27.	రేవతి	స్త్రీ	తిర్య	మృదు	దేవ

నామ నక్షత్ర నిరూపణ చక్రము

వరుస నెంబరు	నక్షత్ర నామములు	నామ నక్షత్ర సంజ్ఞలు			
		1	2	3	4
1.	అశ్వని	చూ	చే	చో	లా
2.	భరణి	లీ	లూ	లే	లో
3.	కృత్తిక	అ	ఇ	ఉ	ఏ
4.	రోహిణి	ఓ	వా	నీ	వు
5.	మృగశిర	వే	వో	కా, కృ	కి
6.	ఆర్ద్ర	కూ	ఖం	ఙ, జ్ఞా	ఛా
7.	పునర్వసు	క్షేమ, కే	కో	హా	హి

8.	పుష్యమి	హు	హే	హో	డా
9.	ఆశ్లేష	డీ	డూ	డే	డో
10.	మఖ	మా	మీ	మూ	మే
11. .	పుబ్బ (పూ.ఫ)	మో	టా	టీ	టూ
12.	ఉత్తర(ఉ.ఫ)	టే	టో	పా. ఫ	పి
13.	హస్త	పూ	క్షే. షం	ణా	ఠా
14.	చిత్త	పే	పో	రా	స్రీ. రి
15.	స్వాతి	రూ	రే	రో.క్రో.క్రా	త
16.	విశాఖ	తీ	తూ	తే	తో
17.	అనూరాధ	నా	నీ	నూ	నే
18.	జ్యేష్ఠ	నో	య. యా	యీ	యూ
19.	మూల	యె. భో	యో	బా. భీ	బి
20.	పూర్వాషాఢ	బూ	ధా	భా. ఢై	ఢా
21.	ఉత్తరాషాఢ	బే	బో	జా	జి
22.	శ్రవణము	జూ	జే	జో	ఖా
23.	ధనిష్ఠ	గా	గి	గూ	గే
24.	శతభిషము	గో	సా	సీ	సు
25.	పూర్వాభాద్ర	సే	సో	దా	ది
26.	ఉత్తరాభాద్ర	దు	శ్యం	ఝా	థా
27.	రేవతి	దే	దో	చా	చి

అంధక, జీవ, నిర్జీవ తారలు

సూర్యుడున్న నక్షత్రము మొదలు 4 నక్షత్రములు అంధకములు. తరువాత 6 నక్షత్రములు విడిచి చివరి 3 నక్షత్రములు అంధకములు. సూర్యుడున్న నక్షత్రమును దాని కిరుప్రక్కల గల 2 నక్షత్రములు మృత స్వభావము. తరువాత 7 నక్షత్రములు సగము జీవము గలవి. తరువాత 1 నక్షత్రము నిర్జీవము గలది. తరువాత 8 నక్షత్రములు పూర్ణజీవము గలవి. తరువాత 1 నక్షత్రము నిర్జీవము గలది. తరువాత 7 నక్షత్రములు పాదజీవము గలవిగా యుండును. పూర్ణజీవ నక్షత్రములు శుభము. నిర్జీవ, అంధక నక్షత్రమలు నశుభము.

నక్షత్ర సంజ్ఞలు నాలుగు పాదములుగా విభజింపబడినవి. నామము యొక్క మొదటి యక్షరము యే నక్షత్రమున నెన్నవ పాదనైన ఆ నక్షత్రమన్నవ

పాదము నామ నక్షత్రపాదముగా గ్రహించవలెను. ఐత్వ, ఏత్వ, ఔత్వములతో నామాద్యక్షరము గూడియున్న స్వరమును విడిచి ప్రథమాక్షరమునే గ్రహించవలెను.

రాశులు 12

1. మేషము	5. సింహము	9. ధనుస్సు
2. వృషభము	6. కన్య	10. మకరము
3. మిథునము	7. తుల	11. కుంభము
4. కర్కాటకము	8. వృశ్చికము	12. మీనము

ఈ పండ్రెండు రాశులతో గూడిన చక్రమును 'భచక్ర' మందురు. ఒక పగలును నొక రాత్రియు కలిసిన దినము లేక రోజగును. అట్టి దినమునకు రాశులు పండ్రెండు. సూర్యోదయము మొదలు మరునటి దినమందలి సూర్యోదయము వరకు గల రాశులు పండ్రెండింటిని లగ్నములని గూడ వాడుదురు. రాశులన్నియు సమకాలమున నుండవు. కాల నిర్ణయమున భేదము గలదు. కాని పండ్రెండు రాశుల పరిమాణమును కలిసిన 60 ఘడియలగును.

రాశిచక్రము

మీనము	మేషము	వృషభము	మిథునము
కుంభము			కర్కాటకము
మకరము			సింహము
ధనుస్సు	వృశ్చికము	తుల	కన్య

రాశులకును నక్షత్రములకు గల సంబంధము

నక్షత్రములు 27. ఈ నక్షత్రముల వలననే భ చక్రము లేక రాశి చక్రము యేర్పడుచున్నది. ఒక్కొక్క నక్షత్రమునకు 4 పాదములు. 27 నక్షత్రములకు 27 × 4 = 108 పాదములు. ఈ 108 పాదములు కలిసి ఒక రాశిచక్రము యేర్పడుచున్నది. రాశులు 12. ఒక్కొక్క రాశికి $\frac{108}{12} = 9$ పాదములుండును.

1. మేషరాశి : అశ్వనీ నక్షత్రము యొక్క నాలుగు పాదములు, భరణీ నక్షత్రము యొక్క నాలుగు పాదములు, కృత్తిక మొదటి పాదమును మొత్తము 9 పాదములు కలిసి మేషరాశియగును.

2. వృషభరాశి : కృత్తిక నక్షత్రము యొక్క శేషించిన మూడు పాదములు, రోహిణీ నక్షత్రము యొక్క నాలుగు పాదములు, మృగశిర నక్షత్రము యొక్క మొదటి రెండు పాదములు మొత్తము 9 పాదములు కలిసి వృషభరాశియగును.

3. మిథునరాశి : మృగశిర నక్షత్రముయొక్క శేషించిన రెండు పాదములు, ఆర్ద్రనక్షత్రము యొక్క నాలుగు పాదములు, పునర్వసు నక్షత్రముయొక్క మొదటి మూడుపాదములు మొత్తము 9పాదములు కలిసి మిథున రాశి యగును.

4. కర్కాటకరాశి : పునర్వసు నక్షత్రము యొక్క శేషించిన నాల్గవ పాదము, పుష్యమి నక్షత్రము యొక్క నాలుగు పాదములు, ఆశ్లేష నక్షత్రము యొక్క నాలుగుపాదములు మొత్తము 9 పాదములు కలిసి కర్కాటకరాశి యగును.

5. సింహరాశి : మఖా నక్షత్రము యొక్క నాలుగు పాదములు, పుబ్బ నక్షత్రము యొక్క నాలుగు పాదములు, ఉత్తర నక్షత్రము యొక్క మొదటి పాదము మొత్తము 9 పాదములు కలిసి సింహరాశియగుచున్నది.

6. కన్యారాశి : ఉత్తర నక్షత్రము యొక్క శేషించిన మూడు పాదములు, హస్త నక్షత్రముయొక్క నాలుగుపాదములు, చిత్తానక్షత్రము యొక్క మొదటి రెండు పాదములు మొత్తము 9 పాదములు కలిసి కన్యారాశి యగును.

7. తులారాశి : చిత్తా నక్షత్రము యొక్క శేషించిన రెండు పాదములు, స్వాతినక్షత్రము యొక్క నాలుగుపాదములు, విశాఖ నక్షత్రము యొక్క మొదటి మూడుపాదములు మొత్తము 9పాదములు కలిసి తులారాశి యగును.

8. వృశ్చికరాశి : విశాఖ నక్షత్రము యొక్క శేషించిన నాలుగవ పాదము, అనూరాధ నక్షత్రము యొక్క నాలుగు పాదములు, జ్యేష్ఠ నక్షత్రము యొక్క నాలుగు పాదములు మొత్తము 9పాదములు కలిసి వృశ్చికరాశి యగును.

9. ధనుస్సురాశి : మూల నక్షత్రము యొక్క నాలుగు పాదములు, పూర్వాషాఢ నక్షత్రము యొక్క నాలుగు పాదములు, ఉత్తారాషాఢ నక్షత్రముయొక్క మొదటి పాదము మొత్తము 9 పాదములు కలిసి ధనుస్సు రాశి యగుచున్నది.

10. మకరరాశి : ఉత్తరాషాఢ నక్షత్రము యొక్క శేషించిన మూడు పాదములు, శ్రవణ నక్షత్రము యొక్క నాలుగుపాదములు, ధనిష్ఠ నక్షత్రము యొక్క మొదటి రెండుపాదములు మొత్తము 9పాదములు కలిసి మకరరాశి యగుచున్నది.

11. కుంభ రాశి : ధనిష్ఠ నక్షత్రము యొక్క శేషించిన రెండు పాదములు, శతభిష నక్షత్రము యొక్క నాలుగు పాదములు, పూర్వాభాద్ర నక్షత్రము యొక్క మొదటి మూడు పాదములు మొత్తము 9 పాదములు కలిసి కుంభ రాశి యగుచున్నది.

12. మీన రాశి : పూర్వాభాద్ర నక్షత్రము యొక్క శేషించిన నాల్గవ పాదము, ఉత్తారాభాద్ర నక్షత్రము యొక్క నాలుగు పాదములు, రేవతి నక్షత్రము యొక్క నాలుగు పాదములు మొత్తము 9 పాదములు కలిసి ధనుస్సు రాశి యగుచున్నది.

13

నవగ్రహములకు రాశులకు గల సంబంధము

రాశులకు గ్రహములకు సంబంధము గలదు. ప్రతి రాశికిని యేదో యొక గ్రహము యధిపతిగా యుండును. రవిచంద్రు లొక్కొక్క రాశికిని, మిగిలిన గ్రహములు రెండేసి రాశులకును నధిపతులు. మేషమునకు కుజుడు, వృషభమునకు శుక్రుడు, మిథునమునకు బుధుడు, కర్కాటకమునకు చంద్రుడు, సింహమునకు రవి, కన్యకు బుధుడు, తులకు శుక్రుడు, వృశ్చికమునకు కుజుడు, ధనుస్సునకు గురుడు, మకరమునకు శని, మీనమునకు గురుడు నధిపతులు. కాన నాయాగ్రహముల కాయా రాశులు స్వక్షేత్రములగును. రాహు కేతువులకు స్వక్షేత్రములు లేకపోయినను రాహువునకు కన్య, కేతువునకు మీనము స్వక్షేత్రములుగా పరిగణింపబడును.

లగ్న ద్వాదశ స్థానములు

3. భ్రాతృ బు శ	4. మాతృ రా ర	5. పుత్ర శు	6. శత్రు
2. ధన	మకర లగ్నము		7. కళత్ర గు
1. తను ల			8. ఆయు చ
12. వ్యయ	11. లాభ	10. రాజ్య కే	9. భాగ్య కు

లగ్న కారకత్వములు

1. లగ్నస్థానము (తనుస్థానము) : - తనుః, జ్ఞానము, కీర్తి, గుణము, నీతి, బలము, స్వభావము, ఆధారము, సౌందర్యము, మూర్తి, జన్మభూమి, ఆత్మ, రాజనీతి, ఆయువు మొదలగునవి లగ్నస్థానమును బట్టి విచారింప వలయును.

2. ద్వితీయ స్థానము (ధనస్థానము) : - ధనము, నేత్రము, వాక్కు, సత్యము, కుటుంబము, కర్ణము, ముఖము, భోజనము, దక్షిణనేత్రము లోహము, ముత్యములు, బంగారము, రత్నములు, కంబళములు, ధాతువు, ప్రయాణము మొదలగునవి ద్వితీయ స్థానమునుబట్టి విచారింప వలయును.

3. తృతీయ స్థానము (భ్రాతృస్థానము) : - సోదర, సోదరి, మిత్రులు, భటులు, శాంతము, వుపాయము, ధైర్యము, పరాక్రమము, కంఠస్వరము, మైత్రి, సాహసము, వీర్యము, కోపము, బలము, ఆభరణము, ఆయుస్సు, విషభక్షణము, దాసదాసీజనము మొదలగునవి తృతీయ స్థానమునుబట్టి విచారింప వలయును.

4. **చతుర్థ స్థానము (మాతృస్థానము) :-** మాత, గృహము, భూమి, వాహనము, వంశము, విద్య, కృషి, మిత్రులు, బంధువులు, స్థానభ్రంశ, జనము, పాతాళము, వాపి, కూప, తటాక, తోటలు, పశుసస్య, ధాన్యక, ఔషధ, సింహాసన, మంత్రము, శారాణి, వివాద, కుటుంబాభివృద్ధి, ద్వార, పుస్తక, సాక్షి, శయ్య, బాహువులు, రాజ్యము, గుఱ్ఱములు, ఏనుగులు మొదలగునవి చతుర్థ స్థానమును బట్టి విచారింప వలయును.

5. **పంచమ స్థానము (పుత్రస్థానము) :-** పుత్రులు, సంతతి, శక్తి, మనస్సు, దానము, బుద్ధి, యాత్ర, మంత్రము, ఘనత, వినయము, రహస్యము, విద్య, ప్రజ్ఞ, క్షేమము, పాండిత్యము మొదలగునవి పంచమ స్థానమునుబట్టి విచారింప వలయును.

6. **షష్ట స్థానము (శత్రుస్థానము) :-** శత్రువులు, రోగము, లోభము, ఋణము, కారాగృహము, జ్ఞాతులు, ఆయుధము, శౌర్యము, ఔదార్యము, విఘ్న, భీతి, స్ఫోటక, అపవాద, క్షయ, ఉష్ణ, అకాలభోజన, చోరత్వ, పాపము, అతిసారము, మూత్రరోగము మొదలగునవి షష్టస్థానమును బట్టి విచారింప వలయును.

7. **సప్తమ స్థానము (కళత్రస్థానము) :-** భార్య, వివాహము, భోగము, వ్యభిచారము, జూదము, నాభి, తాంబూలము, పాలు, వీర్యము, శృంగారము, దంతము, సంసార, వాణిజ్య, క్రయ, విక్రయ, కేళి విహారము మొదలగునవి సప్తమ స్థానమును బట్టి విచారింప వలయును.

8. **అష్టమ స్థానము (ఆయుస్థానము) :-** ఆయువు, మృతి, నాశనము, పరాభవము, దుఃఖము, కలహము, ఋణము, దండన, క్రూరము, జాడ్యము, అంగహీన, మేహజాడ్య, మోక్షము, జీవనోపాయము, గుహ్యము, శిరచ్ఛేదము మొదలగునవి అష్టమ స్థానమునుబట్టి విచారింపవలయును.

9. **నవమ స్థానము (భాగ్యస్థానము) :-** భాగ్యము, పితృ, గురు, దేవతా భక్తి, పుణ్యము, దానము, ధర్మము, యాత్ర, తపస్సు, పట్టాభిషెకము, దయ, ఆనందము, విద్య, వాహనము, పుత్రులు, ఏనుగులు, గుఱ్ఱములు మొదలగునవి నవమ స్థానమును బట్టి విచారింపవలయును.

10. **దశమ స్థానము (రాజ్యస్థానము) :-** రాజ్య, కీర్తి, కర్మ, ఆజ్ఞ, యజ్ఞము, ఉద్యోగ, గౌరవ, కృషి, వ్యాపారము, మానసము, జీవన, నిధి, ఊరువు, జానువు, దత్తపుత్రుడు, రాజసన్మానము మొదలగునవి దశమ స్థానమును బట్టి విచారింపవలయును.

11. **ఏకాదశ స్థానము (లాభస్థానము) :-** లాభము, నామకర్ణము, జయము, జ్యేష్ఠ సోదరుడు, పినతండ్రి, పెదతండ్రులు, పుష్టము, విద్య, ధనము, దేవపూజ,

ఆయువు, నష్టద్రవ్యము, దుర్లాభము, జంఘ, శివదీక్ష మొదలగునవి ఏకాదశ స్థానమును బట్టి విచారింపవలయును.

12. ద్వాదశ స్థానము (వ్యయస్థానము) : - వ్యయము, పాపము, మోక్షము, నరకము, వామనేత్రము, అన్యదేశ గమనము, మనోవ్యధ, జారత్వము, వివాహహాని, నాశము, శయనము, శృంఖలము, చిత్తవికలము, శత్రువు మొదలగునవి ద్వాదశ స్థానమును బట్టి విచారింపవలయును.

లగ్నాది, ద్వాదశ భావములకు ఆదిపత్యములు

జన్మలగ్నము లగాయితు క్రమముగా ద్వాదశభావములకు తను, ధన, భ్రాతృ, మాతృ, పుత్ర, కళత్ర, ఆయు, భాగ్య, రాజ్య, లాభ, వ్యయములనెడి సంజ్ఞలగును.

మేష లగ్నమునకు – లగ్నాష్టమాధిపతి కుజుడు, తృతీయషష్ఠాధిపతి బుధుడు, ధన సప్తమాధిపతి శుక్రుడు, వాహనాధిపతి చంద్రుడు, పంచమాధిపతి సూర్యుడు, భాగ్యవ్యాయాధిపతి బృహస్పతి, రాజ్యలాభాధిపతి శని.

వృషభ లగ్నమునకు – లగ్న షష్టాధిపతి శుక్రుడు, ధన పంచమాధిపతి బుధుడు, తృతీయాధిపతి చంద్రుడు, వాహనాధిపతి సూర్యుడు, సప్తమ వ్యాయాధిపతి కుజుడు, అష్టమ లాభాధిపతి బృహస్పతి, భాగ్య రాజ్యాధిపతి శని.

మిథున లగ్నమునకు – లగ్నవాహనాధిపతి బుధుడు, ధనాధిపతి చంద్రుడు, తృతీయాధిపతి సూర్యుడు, పంచమాధిపతి శుక్రుడు, షష్ఠ లాభాధిపతి కుజుడు, సప్తమ రాజ్యాధిపతి బృహస్పతి, అష్టమ భాగ్యాధిపతి శని.

కర్కాటక లగ్నమునకు – లగ్నాధిపతి చంద్రుడు, ధనాధిపతి సూర్యుడు, తృతీయా వ్యయాధిపతి బుధుడు, వాహన లాభాధిపతి శుక్రుడు, పంచమ రాజ్యాధిపతి కుజుడు, షష్ఠ భాగ్యాధిపతి గురుడు, సప్తమాష్టమాధిపతి శని.

సింహ లగ్నమునకు – లగ్నాధిపతి సూర్యుడు, ధన లాభాధిపతి బుధుడు, తృతీయ రాజ్యాధిపతి శుక్రుడు, వాహన భాగ్యాధిపతి కుజుడు, పంచమ అష్టమాధిపతి గురుడు, షష్ఠసప్తమాధిపతి శని, వ్యయాధిపతి చంద్రుడు.

కన్యా లగ్నమునకు – లగ్న రాజ్యాధిపతి బుధుడు, ధన భాగ్యాధిపతి శుక్రుడు, తృతీయాష్టమాధిపతి కుజుడు, వాహన సప్తమాధిపతి గురుడు, పంచమ షష్టాధిపతి శని, లాభాధిపతి చంద్రుడు, వ్యయాధిపతి సూర్యుడు.

తులా లగ్నమునకు – లగ్నాష్టమాధిపతి శుక్రుడు, ధన సప్తమాధిపతి కుజుడు, తృతీయ షష్ఠాధిపతి గురుడు, వాహన పంచమాధిపతి శని, భాగ్య వ్యయాధిపతి బుధుడు, రాజ్యాధిపతి చంద్రుడు, లాభాధిపతి సూర్యుడు.

వృశ్చిక లగ్నమునకు లగ్న షష్ఠాధిపతి కుజుడు, ధన పంచమాధిపతి గురుడు, తృతీయ వాహనాధిపతి శని, సప్తమ వ్యయాధిపతి శుక్రుడు, అష్టమ లాభాధిపతి బుధుడు, భాగ్యాధిపతి చంద్రుడు, రాజ్యాధిపతి సూర్యుడు.

ధనుర్లగ్నమునకు – లగ్న వాహనాధిపతి గురుడు, ద్వితీయ తృతీయాధిపతి శని, పంచమ వ్యయాధిపతి కుజుడు, షష్ఠ లాభాధిపతి శుక్రుడు, సప్తమ రాజ్యాధిపతి బుధుడు, అష్టమాధిపతి చంద్రుడు, భాగ్యాధిపతి సూర్యుడు.

మకర లగ్నమునకు – లగ్న ద్వితీయాధిపతి శని, తృతీయ వ్యయాధిపతి గురుడు, వాహన లాభాధిపతి కుజుడు, పంచమ రాజ్యాధిపతి శుక్రుడు, షష్ఠ భాగ్యాధిపతి బుధుడు, సప్తమాధిపతి చంద్రుడు, అష్టమాధిపతి సూర్యుడు.

కుంభ లగ్నమునకు – లగ్న వ్యయాధిపతి శని, ధన లాభాధిపతి గురుడు, తృతీయ రాజ్యాధిపతి కుజుడు, వాహన భాగ్యాధిపతి శుక్రుడు, పంచమాష్టమాధిపతి బుధుడు, షష్ఠాధిపతి చంద్రుడు, సప్తమాధిపతి సూర్యుడు.

మీన లగ్నమునకు – లగ్న రాజ్యాధిపతి గురుడు, ధన భాగ్యాధిపతి కుజుడు, తృతీయాష్టమాధిపతి శుక్రుడు, వాహన సప్తమాధిపతి బుధుడు, పంచమాధిపతి చంద్రుడు, షష్టాధిపతి సూర్యుడు, లాభ వ్యయాధిపతి శని.

స్థాన సంజ్ఞలు

చక్రమునందు గల 12 స్థానములకు లగ్నము నుండి లెక్కించుటలో వివిధ సంజ్ఞ లేర్పడినవి. అవి కేంద్రములు, కోణ త్రికోణములు, అపచయములు, ఉపచయములు, ఆపోక్లిబములు, పణపరములు, తిక్రములు, త్రిషడాయములు. ఒకటవ స్థాన మనగా లగ్నస్థానము.

కేంద్రములు (కంటకములు)	1, 4, 7, 10	రాశులు
కోణము, త్రికోణములు	1, 5, 9	రాశులు
అపచయములు	1, 2, 4, 5,7, 8, 9, 12	రాశులు
ఉపచయములు	3, 6, 10, 11	రాశులు
ఆపోక్లిబములు	3, 6, 9, 12	రాశులు
పణపరములు	2, 5, 8, 11,	రాశులు
త్రిషడాయములు	3, 6, 11	రాశులు
తిక్రములు	6, 8, 12	రాశులు

గ్రహములయొక్క స్వ-ఉచ్ఛ-నీచ-మిత్ర-శత్రు క్షేత్రములను తెలుపు పట్టిక 17

గ్రహములు	స్వ-ఉచ్ఛ-మిత్ర క్షేత్రములు	నీచ-శత్రు క్షేత్రములు
1. రవి	సి(స్వ) మే(ఉ) ధ-మీ	తు(నీ) వృష-మిథు కర్క-కన్య-వృశ్చి-మ-కు
2. చంద్ర	కర్క-(స్వ) వృష(ఉ) మిథు-కన్య-ధ-మీ	వృశ్చి(నీ) మే-సి-తు-మ-కు
3. కుజ	మే-వృశ్చి(స్వ)మ(ఉ)వృష-మిథు-కన్య-తు	కర్క-(నీ)సి-ధ-కు-మీ
4. బుధ	మిథు-కన్య(స్వ)(ఉ)మే-వృష-కర్క-తు-వృశ్చి-ధ-మ-కు	మీ(నీ)సి.
5. గురు	ధ-మీ(స్వ)కర్క-(ఉ)వృష-మిథు-సి-కన్య-తు-కు	మ(నీ)-మే-వృశ్చి
6. శుక్ర	వృష-తు(స్వ)మీ(ఉ)మే-మిథు వృశ్చి-ధ-మ-కు.	కన్య(నీ)కర్క-సి.
7. శని	మ-కు(స్వ)తు(ఉ)వృష-మిథు-కన్య-ధ-మీ	మే(నీ)కర్క-సి-వృశ్చి
8. రాహు	కు(స్వ)వృష(ఉ)మిథు-సి-కన్య-తు-ధ-మ	వృశ్చి(నీ)మే-కర్క-మీ
9. కేతు	సి(స్వ)వృశ్చి(ఉ)కు-[illegible]-తు-ధ-మ-మీ	వృష(నీ)మే-కర్క-కన్య

గ్రహములయొక్క నైసర్గిక, మిత్రత్వ, శత్రుత్వ, సమత్వములను తెలుపు పట్టి

వరుస నెంబరు	గ్రహ నామములు	మిత్రులు	శత్రువులు	సములు
1.	రవి	చంద్ర, కుజ, గురు	శుక్ర, శని	బుధ
2.	చంద్ర	రవి, బుధ		కుజ, గురు, శుక్ర, శని
3.	కుజ	రవి, చంద్ర, గురు	బుధ	శుక్ర, శని
4.	బుధ	రవి, శుక్ర	చంద్ర	కుజ, గురు, శని
5.	గురు	చంద్ర, కుజ	బుధ, శుక్ర	రవి, శని
6.	శుక్ర	బుధ, శని	రవి, చంద్ర	కుజ, గురు
7.	శని	బుధ, శుక్ర	రవి,చంద్ర,కుజ	గురు
8.	రాహు	శుక్ర, శని	రవి,చంద్ర,కుజ	గురు, బుధ.
9.	కేతు	రవి, చంద్ర, కుజ	శుక్ర, శని	బుధ, గురు

గ్రహములకు తాత్కాలిక మిత్రత్వ, శత్రుత్వ, సమత్వములు

ఏ గ్రహమునకైన 2, 3, 4, 10, 11, 12 యిండ్ల యందున్న గ్రహములు తాత్కాలిక మిత్రులగుదురు. 1, 5, 6, 7, 8, 9 యిండ్ల యందున్న గ్రహములు తాత్కాలిక శత్రువులగుదురు. గ్రహస్థితిని బట్టి నప్పటికప్పుడు స్నేహము, విరోధము సంభవించుచుండును. ఏ గ్రహముయొక్క యుచ్చరాశిని మరి యే గ్రహ ముండునో యా గ్రహములు రెంటును పరస్పర మిత్రు లగుదురు. నైసర్గిక మిత్రగ్రహము తాత్కాలిక మిత్రుడైన యది మిత్రుడగు చున్నాడు. నైసర్గిక శత్రుడు తాత్కాలిక శత్రుడైన యది శత్రుడగు చున్నాడు. ఒక విధమున శత్రుడు. మరియొక విధమున మిత్రుడైన సముడగు చున్నాడు. నైసర్గిక సమగ్రహము తాత్కాలిక మిత్ర గ్రహమైన యది మిత్రగహ మగును. నైసర్గిక సమగ్రహము తాత్కాలిక శత్రు గ్రహమైన యది శత్రుగ్రహమగును.

గ్రహ వీక్షణములు

ప్రతి గ్రహము తానున్న స్థానము నుండి యేడవ యింటిని, యందున్న గ్రహములను చూచును. ఇదియే గాక కుజుడు తానున్న యింటికి నాల్గవ యింటిని, యెనిమిదవ యింటిని, నందుండు గ్రహములను గూడ చూచును. గురుడు తానున్న యింటికి ఐదవ యింటిని, తొమ్మిదవ యింటిని, నందుండు గ్రహములను గూడ చూచును. శనితానున్న యింటికి మూడవ యింటిని

పదియవ యింటిని, నందుండు గ్రహములను గూడ చూచును. గురునకు ఆచ్ఛాదన యను యింకొక దృష్టి గూడ గలదు. ఈ గ్రహము తానున్న యింటికి మూడవ యింటిని పదునొకండవ యింటిని, నందుండు గ్రహములను గూడ చూచును. ఈ దృష్టినే ఆచ్ఛాదన దృష్టి యందురు. గ్రహములు శుభస్థితి యందుండి చూచిన శుభఫలములను, పాప సంబంధము గలిగి చూచిన పాపఫలముల నిచ్చును.

గ్రహకారకత్వములు

1. రవి :- తనువు, పితృ, ప్రభావము, శివోపాసన, ధైర్యము, రుచి, జ్ఞానోదయము, మనశ్శుద్ధి, ప్రవాళము, రాజ్యము, భూషణము, రుధిరము, పిత్తము, కఫము, శిరోవ్యాధి, సాత్త్వికము, అక్షి, కుక్షి, దుర్వ్యయము, ఆత్మ, నేత్రచికిత్స, యజ్ఞము, సువర్ణము, అశ్వము, సింహాసనము, శౌర్యము, దుర్గము, దిన బలము.

2. చంద్రుడు :- మాతృ, సౌఖ్య, మనస్సు, బుద్ధి, వస్త్రము, జలము, భోజనము, నిద్ర, స్త్రీ, ముఖము, ఉదరము, బాహువులు, రజతము, క్షయము, అపస్మారము, గుల్మము, శక్తి, యశస్సు, సౌందర్యము, ఛత్రము, చామరము, యాత్ర, స్ఫటికము, పట్టు వస్త్రము, బావి, శుక్ర పుష్టి సంతోషము, రాత్రిబలము.

3. కుజుడు :- భ్రాతృ, భూమి, వ్యవసాయము, యుద్ధము, పరాక్రమము, చోరత్వము, శత్రుత్వము, కోపము, మూర్ఖత్వము, ఆయుధ ధారణము, యంత్రము, తంత్రము; సేనాధిపత్యము, వాగ్వాదము, ఉష్ణము, పిత్తము, వ్రణములు, క్షయము, మూత్ర కృచ్ఛ్రము, పరదేశ గమనము, కామము, ఉద్యానవనము, పరదూషణము, గణితము, బంగారు, ఋణము.

4. బుధుడు :- జ్యోతిషము, వేదంతము, వాణిజ్యము, శిల్పము, యంత్రము, తంత్రము, నపుంసకత్వము, శ్లేష్మము, సేవకులు, యుక్తి, విష్ణూపాసన, వ్యాకరణము, పురాణము, మృదు వచనము, అశ్వము, కంఠము, నాభి, గుహ్యము, వామ కర్ణము, రత్నపరీక్ష, దాయాదులు, సాధుత్వము, మాతుల చింత, మైధునము.

5. గురుడు :- ధనము, పుత్రులు, దేహపుష్టి, బుద్ధి, సంపద, మృదు భాషణము, జ్యోతిషము, మేధ, పల్లకి, సింహాసనము, స్వర్గలోక సంచారము, పౌత్రులు, గృహసౌఖ్యము, ఆచారము, దాతృత్వము, వాచాలత్వము, పశుసంపద, హృదయము, తపస్సు, జేష్ఠసోదరుడు, బంధువులు, బంగారు, నిక్షేపము, వైఢూర్యము, కావ్యజ్ఞానము, సద్వ్యయము, జానువులు, ఊరువులు, వాతము, శ్లేష్మము, అగ్ని మాంద్యము, దంతములు, మంత్ర, వేద, వేదాంత, బ్రాహ్మణ, భక్తి, శ్రద్ధ, కీర్తి, గౌరవము, విద్య.

6. శుక్రుడు :- కళత్ర, వివాహ, కీర్తి, నేత్ర, వాహనము, సౌందర్యము, సరససల్లాపము, నృత్యము, గీతము, కవిత్వము, రతి, రాజముద్రాధికారము,

కామ సుఖము, క్రయ విక్రయములు, యేనుగులు, గుఱ్ఱములు, వెండి, ముత్తెములు, జారత్వము, వంశము, పుష్పము, గంధము, భోగము, యజుర్వేదము, జలక్రీడ, భరత శాస్త్రము, గాంభీర్యము, జల సంచారము, మేహము, పరిమళము, అతిమూత్రము, శ్వేతచ్ఛత్రము, వింజామరలు, కళానిపుణత్వములు, అష్టై శ్వర్యములు, సింహాసనము, ప్రభుత్వము, భార్యాసౌఖ్యము.

7. శని :- ఆయుస్సు, హీనవిద్య, దాస్యము, అనాచారము, నపుంసకత్వము, అబద్ధము, ఔదార్యము, బంధనము, దుఃఖము, జూదము అగవుల సంచారము, అన్యకులవిద్య, కుచ్ఛితము, పౌరుషము, పాపము, నరకము, మరణము, వాతము, వాద్యధ్వని, జీవనోపాయము, దుస్సహవాసము, కార్యభంగము, కిరాతత్వము, వ్యసనము, మూర్ఖము, నల్లధాన్యము, మహిషము, పితృకారకత్వము.

8. రాహువు :- మాతామహు, హీనవిద్య, ఉద్యానవనము, ఛత్రము, చామరము, రాజ్యము, జూదము, పరదేశ గమనము, నీచాశ్రయ, శ్వాస, కాస, అన్యభాష, ప్రేతత్వము, కర్మ, ధైర్యము, ప్రతాపము, ధూమము, స్మశానము, తస్కరము, భేదము, వైధవ్యము, వ్యవహారము, వృక్ష పతనము, శిలలు, వైరాగ్యము, బలాత్కారము, భ్రష్టత్వము, మహారణ్యము, ఘోర యుద్ధము, ధనార్జన, కష్ట సుఖములు, మహోత్పాతము, జ్వరాపస్మారము, విషూచి, సంకోచము.

9. కేతువు :- మోక్షము, గంగాస్నానము, వైరాగ్యము, మంత్ర శాస్త్రము, ఐశ్వర్యము, భోగము, భాగ్యము, వేదాంతము, జ్ఞానము, మూఢభక్తి, చిత్రము, లోభము, అన్యభాష, మిత్ర భేదము, శూల, స్ఫోటకము, విషూచి, వ్రణము, శైవదీక్ష, పితామహుడు, చపలత్వము, బ్రహ్మవేత్తృత్వము, మతము, దంభము, నటనము, భిక్షాటనము, కలహము, వికారము, కీర్తి, ప్రతాపము, కపాలము, పాషాణము, స్నేహము.

గ్రహ కీడులు

1. రవి : జ్వరము, అతిసారము, మనోవ్యసనము, అగ్నిరోగము, దీపనము.
2. చంద్రుడు : జలరోగము, సుఖరోగము, కామిలి, పీనస, పాండు రోగము.
3. కుజుడు : మసూచి, స్ఫోటకము, శస్త్రబాధ, కఫము, కురుపులు, బృహద్బీజము, దారిద్ర్యము.
4. బుధుడు : శూల, కుష్ఠు, గ్రహణి, అగ్నిరోగము, గుహ్య, ఉదర రోగము.
5. గురుడు : గుల్మరోగము, శాపదోషము.
6. శుక్రుడు : మూత్రరోగము, కామవికారము, మేహరోగము.
7. శని : దొంగలబాధ, పిశాచబాధ, దారిద్ర్యము, సంధిరోగము.

8. రాహువు : పిచ్చి, మహాచి, అరుచి, కుష్ఠు, క్రిమిరోగము, భూతబాధ.

9. కేతువు : శత్రువ్యసనము, కలరా, దురద, నీచులవ్యసనము.

గ్రహముల దశావస్థలు

1. స్వస్థ, 2. దీప్త, 3. ముదిత, 4. శాంత, 5. శక్త, 6. పీడ, 7. దీన, 8. వికల, 9. ఖల, 10. భీత.

1. స్వక్షేత్ర మందున్న గ్రహము స్వస్థావస్తను పొందును. దీనివలన సుఖము, ఖ్యాతి, విద్య, ధనము, భూములు, భార్య, అధికారము, పుణ్యము, సంతానము గల్గును.
2. ఉచ్చ క్షేత్రము నందున్న గ్రహము దీప్తావస్థ యందుండును. దీనివలన జయము, ఐశ్వర్యము, ఆయుష్యము, వాహనము, రాజ గౌరవము, కీర్తి, సౌఖ్యము, ప్రభుత్వము గల్గును.
3. మిత్ర క్షేత్రము నందున్న గ్రహము ముదితావస్థను పొందును. భోగము, సుఖము, సాహిత్యము, వున్నత పదవి, మృష్టాన్నము, పుత్ర సంతోషము గల్గును.
4. సమ క్షేత్రము నందున్న గ్రహము శాంతావస్థను పొందును. శాంతము, ధైర్యము, సుఖ జీవనము, బంధు సహాయము, వినయము, సంపద, అదృష్టము, ద్రవ్య లాభము, భూమి, సన్మానము గల్గును.
5. వక్రించి యున్న గ్రహము శక్త్యావస్థను పొందును. శుభ గ్రహములు వక్రించిన ధైర్యము, శుభము, కీర్తి, ధనము, మంచి బంధువులు గల్గును. పాపగ్రహములు వక్రించిన వ్యసనము, దేశాటనము గల్గును.
6. రాశ్యంతమున 9 నక్షత్ర పాదములలో కడపటి పాదము నందున్న గ్రహము పీడావస్థను పొందును. దీనివలన బంధుమిత్ర విరోధము కుటుంబ కలహములు, రాజదండన కలుగును.
7. శత్రుక్షేత్ర మందున్న గ్రహము దీనావస్థను పొందును. రోగము, అనాచారము, విరోధము, బుద్ధి భ్రంశము గల్గును.
8. అస్తంగతమైన గ్రహము వికలావస్థను పొందును. శత్రువృద్ధి, మతి భ్రంశము, సంతాన నష్టము, రోగము, అపవాదుక గల్గును.
9. నీచ యందున్న గ్రహము ఖలావస్థను పొందును. అశుభము, నష్టము, స్త్రీ కలహము, శరీరజాడ్యము గల్గును.
10. అతిచార మందున్న గ్రహము భీత్యావస్థను పొందును. అగ్ని వలన నష్టము, చోరులవల్ల నష్టము, అశుభము, ధననాశము, పరులచే హింసను పొందుట గల్గును.

గ్రహ గతులు

1. వక్రము, 2. అతిచారము, 3. స్తంభన, 4. అస్తంగతత్వము, 5. సమాగమము, 6. రాశ్యాంతగ్రహము.

1. **వక్రము :** గ్రహములు తా ముందు రాశి నుండి వెనుక రాశికి లేక తామున్న పాదము నుండి వెనుక పాదమునకు పోవుట వక్రము.

2. **అతిచారము :** గ్రహములు తామున్న రాశి యందు నియమిత కాలము వరకు యుండక ముందు రాశికి పోవుట అతిచారము.

3. **స్తంభన :** గ్రహములు తా ముందు నియమిత కాలము కంటె యెక్కువ కాలము రాశుల యందుండుట స్తంభన యనబడును.

4. **అస్తంగతత్వము :** సూర్యునితో కలసి యొక రాశి యందు గాని నొక పాదమునందు గాని యున్న గ్రహములు అస్తంగతత్వమును పొందును.

5. **సమాగమము :** చంద్రునితో కలిసి యొక రాశి యందుగాని యొక పాదము నందుగాని యున్న గ్రహములు సమాగమమును పొందును.

6. **రాశ్యంత గ్రహము :** ఆ దినము లేక దినము ముందు రాశిని ప్రవేశించు గ్రహము, సంశలన్నియు భుక్తమైన గ్రహము, తొమ్మిదవ నవాంశయందున్న గ్రహము రాశ్యంత గ్రహ మనబడును.

ఆరోహణ, అవరోహణ గ్రహములు

1. ఆరోహణ గ్రహము :- నీచ రాశిని విడిచి ఉచ్ఛ రాశికి లోపున నుండు గ్రహము.

2. అవరోహణ గ్రహము :- ఉచ్ఛరాశిని విడచి నీచరాశికి లోపున నుండు గ్రహము.

బాల, వృద్ధ గ్రహములు

చంద్రునకు మాసాదిన 3 దినములు బాల్యము. గురువున కుదయించినది మొదలు 15 దినములు బాల్యమును, నస్తమయమునకు ముందు 15 దినములు వృద్ధత్వముండును. శుక్రునకు తూర్పున నుదయించినది మొదలు 3 దినములు బాల్యమును, పశ్చిమమున నుదయించినది మొదలు 10 దినములు వృద్ధత్వమును, పశ్చిమమున నస్తమించుటకు ముందు 15 దినములు వృద్ధత్వ ముండును.

గ్రహ స్వభావ చక్రము

నంబరు	గ్రహ నామములు	స్వక్షేత్రములు	చర, స్థిర, ద్వి. స్వభావము	ముఖము	గుణము	వర్ణము	లింగము	కారకత్వము
1	2	3	4	5	6	7	8	9
1.	రవి	సింహము	స్థిర	ఊర్ధ్వ	సత్వ	యెరుపు	పురుష	ఆత్మ
2.	చంద్రుడు	కర్కాటకము	చర	సమ	సత్వ	తెలుపు	స్త్రీ	మాతృ
3.	కుజుడు	మేషవృశ్చికములు	చర	ఊర్ధ్వ	తమో	యెరుపు	పురుష	భ్రాతృ
4.	బుధుడు	మిధున కన్యలు	ద్విస్వభావ	తిర్య	సత్వ	ఆకుపచ్చ	నపుంసక	విజ్ఞాన
5.	గురుడు	ధనుర్మీనములు	ద్విస్వభావ	సమ	సత్వ	పసుపు	పురుష	పుత్ర
6.	శుక్రుడు	వృషభ తులలు	స్థిర	తిర్య	రజో	తెలుపు	స్త్రీ	కళత్ర
7.	శని	మకర కుంభములు	ద్విస్వభావ	అధో	తమో	నీలము	నపుంసక	ఆయుః
8.	రాహువు	కన్య	చర	అధో	తమో	నలుపు	స్త్రీ	నీచవిద్య
9.	కేతువు	మీనము	చర	అధో	తమో	చిత్రవర్ణము	నపుంసక	మోక్ష

గ్రహముల యొక్క కాంతి బింబములు

గ్రహముల కాంతిబింబములు వివిధరీతుల ప్రకాశవంతముగా యుండును. రవి 15 భాగలు, చంద్రుడు 8 భాగలు, కుజుడు 12 భాగలు, బుధుడు 7 భాగలు, గురుడు 9 భాగలు, శుక్రుడు 7 భాగలు, శని 9 భాగల వరకు బింబములు గల్గి ప్రకాశించుచుండును. గ్రహములయొక్క వీక్షణ వాని బింబములు కలిసి యున్నంతే వరకు పనిజేసి ఫలముల నొసగును.

ఉ|| మేషములో సూర్యుడు 2 భాగల యందును, సింహములో గురుడు 10 భాగల యందున్నట్లు గ్రహింతము.

సూర్యుని యొక్క బింబము మేషములో $2° + 15° = 17$ భాగల వరకు ప్రసరించును. సింహములో అనగా రవికి పంచమస్థానములో గురుని యొక్క బింబము $10° - 9° = 1$ భాగ వెనుక వరకు ప్రసరించుచున్నది. ఈ రెండు గ్రహముల కు కోణదృష్టి పూర్తిగా లేని కారణముచే వీని ఫలములు మధ్యమముగా యుండును.

గ్రహసంచారము

ప్రతి గ్రహము నొకే రాశిలో నిలకడగా యుండక నొకొక్క రాశిలో నియమిత కాల ముండి యింకొక రాశికి సంచరించును. ఈ సంచారము రాహు కేతువులు తప్ప మిగిలిన గ్రహము లన్నియు సవ్యముగా సంచరించును. మేషము నుండి వృషభమునకు, వృషభము నుండి మిథునమునకు, మిథునము నుండి కర్కాటకమునకు, కర్కాటకము నుండి సింహమునకు యీ రీతిగా సంచరించును. రాహు కేతువు లట్లుగాక రాశి చక్రములో నపసవ్యముగా మేషము నుండి మీనమునకు, మీనము నుండి కుంభమునకు, కుంభము నుండి మకరమునకు, మకరము నుండి ధనుస్సుకు ఈ రీతిగా సంచారము జేయును.

నవగ్రహములు యొక్కొక్క రాశియందు నిలుచుకాలము

సూర్యుడు ప్రతి రాశి యందు రమారమి ఒక మాసమును, చంద్రుడు 2 1/2 దినములును, కుజుడు 45 దినములును, బుధుడు ఒక మాసమును, గురుడు ఒక సంవత్సరమును, శుక్రుడు ఒక మాసమును, శని 2½ సంవత్సరము లును, రాహువు 1½ సంవత్సరములును, కేతువు 1½ సంవత్సరము లుండును.

ఉచ్చనీచలు

గ్రహములు రాశుల యందు సంచరించునపుడు వానికి ఉచ్చనీచలు సంభవించును. గ్రహములు ఉచ్చ యందున్నపుడు మంచి ఫలములను, నీచ యందున్నపుడు చెడు ఫలమును యిచ్చును. యేగ్రహమున కేరాశి ఉచ్చ యగునో నా రాశికి 7వ రాశి అదే గ్రహమునకు నీచ యగును. రవికి మేషము ఉచ్చస్థానము. మేషమునకు 7వ రాశి యైన తుల రవికి నీచస్థాన మగును.

నవగ్రహముల ఉచ్చనీచలను తెలుపు పట్టి

వరుస నెంబరు	గ్రహ నామములు	గ్రహముల ఉచ్చ రాశులు	గ్రహముల నీచ రాశులు
1.	రవి	మేషము	తుల
2.	చంద్రుడు	వృషభము	వృశ్చికము
3.	కుజుడు	మకరము	కర్కాటకము
4.	బుధుడు	కన్య	మీనము
5.	గురుడు	కర్కాటకము	మకరము
6.	శుక్రుడు	మీనము	కన్య
7.	శని	తుల	మేషము
8.	రాహువు	మిథునము	ధనుస్సు
9.	కేతువు	ధనుస్సు	మిథునము

గ్రహముల యొక్క పరమోచ్చ పరమనీచ స్థానములను తెలుపు పట్టిక

వరుస నెంబరు	గ్రహ నామములు	పరమోచ్చ స్థానములు	పరమనీచ స్థానములు
1.	రవి	మేషములో 10వ భాగము	తులలో 10వ భాగము
2.	చంద్రుడు	వృషభములో 3వ భాగము	వృశ్చికములో 3వభాగము
3.	కుజుడు	మకరములో 28వ భాగము	కర్కాటకలో 28వభాగము
4.	బుధుడు	కన్యలో 15వ భాగము	మీనములో 15వభాగము
5.	గురుడు	కర్కాటకలో 5వ భాగము	మకరములో 5వ భాగము
6.	శుక్రుడు	మీనములో 27వ భాగము	కన్యలో 27వ భాగము
7.	శని	తులలో 20వ భాగము	మేషములో 20వభాగము
8.	రాహువు	వృషము పూర్వలగ్నషట్కము	వృశ్చికము అపరలగ్న షట్కము
9.	కేతువు	వృశ్చికము అపరలగ్నషట్కము	వృషభము పూర్వలగ్న షట్కము

రాశులు - వాని చిహ్నములను సూచించు పట్టిక

వరుస నంబరు	రాశినామము	చిహ్నము
1.	మేషము (Aries)	♈
2.	వృషభము (Taurus)	♉
3.	మిథునము (Gimini)	♊
4.	కర్కాటకము (Cancer)	♋
5.	సింహము (Leo)	♌
6.	కన్య (Virgo)	♍
7.	తుల (Libra)	♎
8.	వృశ్చికము (Scorpio)	♏
9.	ధనుస్సు (Sigattarius)	♐
10.	మకరము (Capricorn)	♑
11.	కుంభము (Aquarius)	♒
12.	మీనము (Pisces)	♓
	గ్రహములు - వాని చిహ్నములను సూచించు పట్టిక	
1.	సూర్యుడు (Sun)	☉
2.	చంద్రుడు (Moon)	☽
3.	కుజుడు (Mars)	♂
4.	బుధుడు (Mercury)	☿
5.	గురుడు (Jupiter)	♃
6.	శుక్రుడు (Venus)	♀
7.	శని (Saturn)	♄
8.	రాహువు (Rahu-Ascending Node)	☊
9.	కేతువు (Ketu-Decending Node)	☋
10.	ఇంద్ర (ప్రజాపతి) (Uranus or Herschel)	♅
11.	వరుణ (Neptune)	♆
12.	రుద్ర (యమ) (Pluto)	♇
13.	భూమి (Earth)	⊕

27

దత్త నాడి

(సర్వజనుల భవిష్యత్ గ్రంథము)

HUMAN ASTROLOGY FOR ALL

ప్రథమ స్కంధము

(నిరయన పద్ధతి)

నష్టజాతక సాధన

ప్రశ్న నడుగదలచిన పృచ్ఛకునికి జన్మజాతకము లేకుండిన దత్కాల ప్రశ్న లగ్న, అంశ చక్రములను వేసి వాని వల్ల జాతకము వలెనే సమస్తము జెప్పవలెను. జన్మజాతకమునకు తత్కాల ప్రశ్న లగ్నజాతకమునకు ఫలము నాలోచింప నించుకంతయైనను భేదము లేదు.

ప్రశ్న నడుగదలచిన పృచ్ఛకుడు ఫలదక్షిణాదులను చేబూని. దైవజ్ఞుని కడకేగి యాయనకు సమర్పించి 108 సంఖ్యకు అధికము కాకుండునట్లు నొక సంఖ్యను ఆ దైవజ్ఞునికి చెప్పవలెను. ఆ సంఖ్యకే ధ్రువాంకమని సంజ్ఞ చేయబడినది. ఈ ధ్రువాంకమే ఈ ప్రశ్న ఖండమున ముఖ్యముగా గ్రహించదగిన విషయమై యున్నది. దీని వలననే భూతభవిష్యత్తు వర్తమాన కాలములు మూడింటి యందలి ఫలములు చెప్పదగును.

పృచ్ఛకునిచే 108 లోపుగా చెప్పబడిన సంఖ్య లేక ధ్రువాంకమును 9 చే భాగించగా వచ్చు లబ్ధము మేషాదిగత రాశులగును. అట్లు భాగించగా వచ్చిన శేష సంఖ్య ఆ వర్తమాన లగ్నములోని నవాంశములగును. ఇట్లు తత్కాల ప్రశ్న లగ్నమును ఆ లగ్నమందలి తత్కాల నవాంశము యేర్పడును. వీని వలన రాశ్యంశ చక్రములు వేసి తర్వాత పంచాంగ రీత్యా తత్కాలమునకు రవ్యాది గ్రహముల రాశ్యంశలను డెలపి ఆ చక్రములో వ్రాసి యా చక్రము వల్ల భావకారకాదులను విచారించి ఆ చక్రమందు బలాధికుని వల్ల నా పృచ్ఛకునికి శుభాశుభములను జెప్పవలయును.

2 వ పద్ధతి :

నష్టజాతక మడుగ వచ్చిన పృచ్ఛకుని చేత దైవజ్ఞునకు సమర్పింప బడిన దక్షిణ, పుష్పములు, ఫలములు మొదలగు వాని మొత్తము సంఖ్యను పృచ్ఛకునిచే చెప్పబడిన ధ్రువాంకము చేత గుణించి 12చే భాగించగా మిగిలిన సంఖ్య యెంతయుండునో మేషాదిగా అన్నైవ రాశి యందు జన్మకాలమునకు గురుడున్నాడని గ్రహించి, పిమ్మట నా పృచ్ఛకుని యొక్క దేహమును జూచి యతని వయస్సు చూడగా గురుడు యెన్ని భగణములు తిరిగియుండ వచ్చునో

ఆలోచించి అన్ని పన్నెండులుంచుకొని ఆ జన్మకాల గురుస్థితి రాశి మొదలుకొని వర్తమాన ప్రశ్న కాల గురురాశి వరకు అయిన సంఖ్య నందుతో కూడగా నెంతయగునో అంత సంఖ్యను తత్కాల సంవత్సరమునుండి విలోమముగా లెక్కించగా పృచ్ఛకుని యొక్క జన్మసంవత్సరమగును. పిమ్మట ప్రశ్నకాల స్ఫుట గురుని యొక్క రాశి స్థానమును తుడిచి వేసి ఆ క్రింది భాగాధికము వలన త్రైరాశి రీత్యా మాసాధికము దెచ్చి ఆ మాసాదికమును ప్రశ్నకాల స్ఫుట రవి రాశ్యాది యే మాసము నేదిన మందెంత కాలమునకగునో అదియే జన్మకాల మని తెలియవలెను.

ఉ. పృచ్ఛకుని నష్టజాతక ప్రశ్నకాలము 14 – 6 – 1970 ఆదివారము ఉదయము గ. 5–30 ని.లకు. అట్టి కాలమందు స్ఫుటగ్రహములు ఈ క్రింది విధముగా యున్నవి.

	రా. భా. వి.
రవి	1 – 29 – 05
గురు	6 – 02 – 45

పృచ్ఛకుని ఆకృతి చూడగా 36 సంవత్సరములకు అతిక్రమించినట్లు తోచినది. ఈ జాతకుడు దైవజ్ఞునికి సమర్పించినవి 4 రూపాయలు 9 ఆకులు 5 చెక్కలు 1 నారింజపండు. వానియొక్క సంఖ్య మొత్తము 19 అయినది. పృచ్ఛకుడు శాస్త్రప్రకారము తలచుకొన్న పిండ సంఖ్య అను ధ్రువాంకము 75. సంఖ్య 19 ని ధ్రువాంకము 75 చే గుణింపగా అయినది 1425. దీనిని 12చే భాగించగా మిగిలిన శేషము 9 గనుక మేషాదిగా 9వ రాశి ధనుస్సు గనుక ఈ నష్టజాతక ప్రశ్న అడిగిన వాని జన్మకాలమున ధనుస్సు రాశియందు గురుదుండెనని తెలిసినది. ఇప్పుడు ప్రశ్నకాలమునకు గురుడు పైన చూపిన ప్రకారము రా. 6–2°–45' అనగా తులరాశి యందున్నట్లు తెలినది. గనుక ధనుస్సు మొదలు తులారాశి వరకు నెంచగా 11 అయినది. అయితే ఈ పృచ్ఛకుని వయోమానము చేత గురుడు 3 భగణములు (36/12=3) తిరిగినట్లు నిశ్చయింప బడినది. గనుక 3 భగణములకు సంవత్సరములు 36 ను నీ వర్తమాన భగణములో పైన వ్రాసిన 11 సంవత్సరములు కూడగా 36 +11 = 47 అయినది. కాబట్టి ఈ జాతకునికి ఇప్పుడు 47 సంవత్సరముల వయస్సు జరుగుచున్నది. ప్రశ్నకాలమైన 14 – 06 = 1970 నుండి వెనుకకు దలక్రిందుగా గుణింపగా 47 వ సంవత్సరము 1970 – 47 = 1923 సంవత్సరమైనది. ఇక ఈ 1923 సంవత్స రములో ఏ మాసము, ఏ దినము, ఏ కాలమున జననమైనది తెలియవలెను. గనుక ప్రశ్నకాల గురుని యొక్క రాశి స్థానమును కొట్టివేయగా ఆ క్రింది భాగ లిప్తలు (రా. 0 – 2°– 45') భా 2 – 45 లిప్తలు మిగిలినవి. వీనిని బట్టి త్రైరాశికము చేయవలెను. గురుడు ఒక రాశి తిరుగుటకు ఒక సంవత్సర కాలమగును. అనగా

30 భాగలకు 12 మాసములు సమానమైన పైభాగాది 2 – 45కి యెంత? ఈ ప్రకారము గురుభాగాది 2 – 45ని 12చే గుణించి 30చే భాగించవలెను. ఇట్లు గుణించగా 33 – 0 అయినది. దీనిని 30 చే భాగించగా లబ్ధము 1 నెల. శేషము 3 – 0. దీనిని 30 చే గుణించి 30 చే భాగించగా లబ్ధము 3 దినములు. శేషము '0' వచ్చినది. (ఈ శేషమును 60 చే గుణించి 30 చే భాగించగా లబ్ధము ఘడియలగును) అనగా 1 నెల 3 దినములు వచ్చినది. ఈ మాసాదికమును పైన వ్రాసిన ప్రశ్నకాల స్ఫుట రవి రాశ్యాధికము 1 – 29 – 05 లో కూడగా (1 – 29 – 05 + 1 – 3 – 0) = 3 – 2 – 5 అయినది. 1923 సంవత్సరములో స్ఫుటరవి రాశ్యాది రా. 3–2°–5' ఏ మాసములో, ఏ దినము, ఏ వేళకు వచ్చునో అదియే ఆ పృచ్ఛకుని యొక్క జన్మకాలమని తెలిసి. దాని వలన చాంద్రమాన తిథ్యాధికమును తెలియ వచ్చును. (ఒక వేళ స్ఫుటరవిరాశ్యధికము కూడగా 3 – 2 – 5 బదులు 13 – 2 – 5 వచ్చినదను కొందము. ఇది రాశ్యాది గనుక రాశి స్థానములో 12 ను తీసివేయగా శేషరాశ్యాది 1 – 2 – 5 . ఈ రాశి స్థానములో చక్రము దాటిపోయినది. గనుక 1 సంవత్సరమును పెంచగా వెనుక వచ్చిన 1923 దాటిపోయి 1924 జన్మ సంవత్సరమగును) పంచాంగరీత్యా పైన వివరించిన 1923 సంవత్సరములో స్ఫుటరవి రాశ్యాది 3–2°–5' తేది 18 – 7 – 1923 బుధవారము సాయంత్రము గ. 6 – 18 ని. ల (p.m.) కాలముగా గ్రహింపబడినది. ఇదియే జాతకుని యొక్క జన్మకాలముగా గ్రహించవలెను. ఈ కాలమునకు జాతకమును సులభముగా నుద్ధరింపవచ్చును. ఈ ప్రశ్న జాతకమును బట్టి చెప్పెడి ఫలమునకు జన్మజాతకము వల్ల చెప్పెడి ఫలమునకు యించుకంతయు భేదముండదు. కాన పై కాలమునకు జాతకుని యొక్క రాశి అంశచక్రములను వేసి గ్రహముల యొక్క దశాంతర్దశలను వ్రాసి ఫలనిరూపణ జేయవలయును.

జన్మకాల స్ఫుటము

జననకాల ఘటికలు సరిగాయున్నవా లేవా యని సందేహము గలిగినప్పుడు ఘటికా స్ఫుటము జేయు పద్ధతి –

1. సూర్యోదయాది జననకాల ఘటికా విఘటికలను అన్నియు విఘటికలు చేసి 225 చే భాగించగా వచ్చిన లబ్ధమును విడిచిపెట్టి శేషించిన విఘటికలలో 15 – 30 – 45 – 60 – 75 – 90 – 105 – 120 – 135 – 150 – 165 – 180 – 195 – 210 – 225 అనుసి సంఖ్యల్లో నే సంఖ్య పోవునో ఆ సంఖ్యను తీసివేయగా మిగిలి నటులైన తరువాత ఖండములో జననమని యేర్పరచి యా ఖండము వలన స్త్రీ పురుష జననమని తెలియవలెను. అది యెట్లనగా మొదటి 15 పురుష, 30 స్త్రీ, 45 పురుష, 60 స్త్రీ, 75 పురుష ఈ విధముగా సరిఖండము స్త్రీయగును, బేసి

ఖండము పురుషుడగును. వెనుకటి శేషములో పురుష ఖండము పోగా మిగిలినటులైన స్త్రీజాతక మనియు, స్త్రీఖండము పోగా మిగిలినటులైన పురుష జాతకమనియు చెప్పవలెను. ఒక వేళ స్త్రీపురుష జన్మ సరిపడకపోయిన దాని వెనుక ఖండములోనికి గాని, ముందు ఖండములోనికి గాని, జరుపుకొని జన్మకాలము సరిపుచ్చుకొని కాలము స్థిర పరచవలెను.

2. సామాన్యముగా బేసి రాశులలో రవి హోరయందు పురుషుడును, సరి రాశులలో చంద్రహోరయందు స్త్రీయును జన్మించును. బేసి సరి రాశులను బట్టియు రవి చంద్ర హోరలను బట్టియు, స్త్రీపురుష జన్మలు గలుగుచుండును.

3. సరివారములగు సోమ, బుధ, శుక్రవారములలో పగలు బేసి హోరలయందు స్త్రీజననమును, సమహోరలయందు పురుష జననము గలుగును. రాత్రి సమహోరలయందు స్త్రీయును, బేసి హోరలయందు పురుషుడును జన్మించును. బేసి వారములగు ఆది, మంగళ, గురు, శని వారములలో పగలు బేసి హోరల యందు పురుషుడును సమహోరలయందు స్త్రీయును జన్మించును. రాత్రి బేసి హోరలయందు స్త్రీయును, సమహోరల యందు పురషుడును జన్మించును.

జన్మలగ్నము తెలియని యెడల నెఱుంగు విధము

ఆరూఢము అడిగిన లగ్నమే జన్మలగ్నము. అదికాదేని ఆ లగ్నాధిపతికి నీచక్షేత్రము జన్మలగ్నము. అదికాదేని ఆ నీచక్షేత్రాధిపతి యుండురాశి జన్మలగ్నము. అదికాదేని ఆ నీచ క్షేత్రాధిపతి యుండు రాశికి అధిపతి యుండురాశి జన్మలగ్నము అని యెరుంగవలయును.

గమనిక : జాతకునికి తన జననకాలము మమారుగా తెలిసియున్నప్పుడు పై పద్ధతి నుపయోగించి జనన లగ్నము నిర్ణయించవలెను.

M.C - 1

జాతకుడు కోరిన పేరుయొక్క ప్రథమాక్షరము తెలుగు లేక ఆంగ్లభాషలో తెలుపు విధానము

వ.నె.	ప్రథమాక్షరములు		రవి	చంద్ర	కుజ	బుధ	గురు
1	2		3	4	5	6	7
1	అ	A	ర				
2	ఇ	B		చ			
3	ఉ	C	ర	చ			
4	ఎ	D			కు		
5	ఐ	E	ర		కు		
6	ఒ	F		చ	కు		
7	క	G	ర	చ	కు		
8	క్ష	H				బు	
9	ఖ	I	ర			బు	
10	గ	J		చ		బు	
11	ఘ	K	ర	చ		బు	
12	చ	L			కు	బు	
13	జ	M	ర		కు	బు	
14	ఞ	N		చ	కు	బు	
15	ట	O	ర	చ	కు	బు	
16	ఠ	P					గు
17	డ	Q	ర				గు
18	త	R		చ			గు
19	ద	S	ర	చ			గు
20	న	T			కు		గు
21	ప	U	ర		కు		గు
22	బ	V		చ	కు		గు
23	మ	W	ర	చ	కు		గు
24	య	X				బు	గు
25	ర	Y	ర			బు	గు
26	ల	Z		చ		బు	గు
27	వ		ర	చ		బు	గు
28	శ				కు	బు	గు
29	ష		ర		కు	బు	గు
30	స			చ	కు	బు	గు
31	హ		ర	చ	కు	బు	గు

పై పట్టికలో ఐత్వ, ఏత్వ, ఔత్వ, గుడి, దీర్ఘ మొదలగు వానితో నామాక్షరము గూడియున్న సర్వమును విడచి ప్రథమాక్షరమునే గ్రహించవలెనని జాతకునికి చెప్పవలెను. పైపత్రమునందు దీర్ఘములు లేని ముఖ్యమైన అచ్చులు, హల్లులు మాత్రమే వ్రాయబడియున్నవి.

ఉ. ఇందు రాముడు అను నామాక్షరమునకు 'ర' ను, భీముడు అని యున్నప్పుడు 'బ' ను, కృష్ణుడు అని యున్నప్పుడు 'క' ను ప్రథమాక్షరముగా తీసుకొనవలెను.

ఇందు రవి – 1గను, చంద్ర – 2గను, కుజ – 4గను, బుధ – 8గను, గురు – 16గను, శుక్ర – 32గను, శని – 64గను గ్రహించవలెను.

జాతకుని మనస్సునందున్న పేరు ప్రథమాక్షరము తెలుపు విధానము

జాతకుని మనస్సునందున తన తాత నామము చెప్పమని దైవజ్ఞుని అడిగినప్పుడు పై పట్టిక జాతకుని చేతికిచ్చి తన తాతనామ ప్రథమాక్షరమునకు యెదురుగా ఏ ఏ గ్రహములున్నది చెప్పమని జాతకుని అడుగవలెను. తన తాత పేరు గోపయ్య అనుకొందము. జాతకుడు పట్టికను పరికించి 'గ' కు యెదురుగా యున్న గ్రహములు చ – బు యున్నవని చెప్పును. చ 2ను, బు 8ను కూడగా 10 వచ్చినది. ఈ పది ప్రథమాక్షరము 'గ' గా నిర్ణయించి జాతకునికి నీ తాత పేరు యొక్క ప్రథమాక్షరము 'గ' పై వచ్చునని చెప్పవలెను. అదే ఆంగ్రభాషలో అడిగినప్పుడు ప్రథమాక్షరము 'G' అగుచున్నది. 'G' కి యెదురుగా యున్న అక్షరములు ర – చ – కు అని చెప్పును. ర – 1 + చ – 2 + కు – 4 = 7 సంఖ్య వచ్చినది. ఈ 7 యొక్క ఆంగ్లభాష ప్రథమాక్షరము 'G' అగుచున్నది. ఇదియే గోపయ్య యొక్క ఆంగ్లభాషలో ప్రథమాక్షరము.

జాతకుని సంతాన సంఖ్య తెలుపు విధానము

ఏ జాతకునికైనను సంతాన సంఖ్య 15 కు మిగిలి యుండదు. కాబట్టి M.C - 1 పత్రము మాత్రమే ఉపయోగించిన చాలును. జాతకునికి 1వ పత్రము చేతికిచ్చి తన సంతాన సంఖ్యకు యెదురుగా యున్న గ్రహములను చెప్పమని అడుగవలెను. తన సంతాన సంఖ్య 9 అయి ఉన్న దానికి యెదురుగా ఉన్న గ్రహములు ర – బు అని చెప్పును. వీనికి నిర్ణయించిన సంఖ్యలు ర – 1 + బు – 8 = 9 సంఖ్య వచ్చినది. నీ సంతాన సంఖ్య 9 అని చెప్పవలెను. అందులో పురుషులు 5 అనుకొందము. జాతకుని పురుష సంతాన సంఖ్య 5 కి యెదురుగా యున్న గ్రహములు ర – కు అని చెప్పును. ర – 1 + కు – 4 = 5 యైనది. నీ పురుష సంతానము 5 గురు అనియు, మొత్తము 9 లో 5 తీసివేయగా 4 స్త్రీలని చెప్పవచ్చును.

M.C - 2

గమనిక :- ఇందు వివరించిన గ్రహములు రవి – 1 గను, చంద్ర – 2గను, కుజ – 4 గను, బుధ – 8 గను, గురు – 16 గను, శుక్ర – 32గను, శని – 64 గను, M.C - 3లో కలిసియున్న గురు శుక్రులు – 48గను గ్రహించవలెను.

వ.నెం 1	రవి 2	చంద్ర 3	కుజ 4	బుధ 5	గురు 6	శుక్ర 7
32						శు
33	ర					శు
34		చ				శు
35	ర	చ				శు
36			కు			శు
37	ర		కు			శు
38		చ	కు			శు
39	ర	చ	కు			శు
40				బు		శు
41	ర			బు		శు
42		చ		బు		శు
43	ర	చ		బు		శు
44			కు	బు		శు
45	ర		కు	బు		శు
46		చ	కు	బు		శు
47	ర	చ	కు	బు		శు
48					గు	శు
49	ర				గు	శు
50		చ			గు	శు
51	ర	చ			గు	శు
52			కు		గు	శు

M.C - 3

వ.నెం	రవి	చంద్ర	కుజ	బుధ	గు.శు	శని
1	2	3	4	5	6	7
53	ర		కు		గు.శు	
54		చ	కు		గు.శు	
55	ర	చ	కు		గు.శు	
56				బు	గు.శు	
57	ర			బు	గు.శు	
58		చ		బు	గు.శు	
59	ర	చ		బు	గు.శు	
60			కు	బు	గు.శు	
61	ర		కు	బు	గు.శు	
62		చ	కు	బు	గు.శు	
63	ర	చ	కు	బు	గు.శు	
64						శ
65	ర					శ
66		చ				శ
67	ర	చ				శ
68			కు			శ
69	ర		కు			శ
70		చ	కు			శ
71	ర	చ	కు			శ
72				బు		శ
73	ర			బు		శ
74		చ		బు		శ
75	ర	చ		బు		శ
76			కు	బు		శ
77	ర		కు	బు		శ
78		చ	కు	బు		శ

M.C - 4

వ.నెం	రవి	చంద్ర	కుజ	బుధ	గు	శు	శని
1	2	3	4	5	6	7	8
79	ర	చ	కు	బు			శ
80					గు		శ
81	ర				గు		శ
82		చ			గు		శ
83	ర	చ			గు		శ
84			కు		గు		శ
85	ర		కు		గు		శ
86		చ	కు		గు		శ
87	ర	చ	కు		గు		శ
88				బు	గు		శ
89	ర			బు	గు		శ
90		చ		బు	గు		శ
91	ర	చ		బు	గు		శ
92			కు	బు	గు		శ
93	ర		కు	బు	గు		శ
94		చ	కు	బు	గు		శ
95	ర	చ	కు	బు	గు		శ
96						శు	శ
97	ర					శు	శ
98		చ				శు	శ
99	ర	చ				శు	శ
100			కు			శు	శ
101	ర		కు			శు	శ
102		చ	కూ			శు	శ
103	ర	చ	కు			శు	శ
104				బు		శు	శ
105	ర			బు		శు	శ
106		చ		బు		శు	శ
107	ర	చ		బు		శు	శ
108			కు	బు		శు	శ

జాతకుని జన్మతేది, మాసము, సంవత్సరమును తెలుపు విధానము

ఇందు ప్రధాన పత్రములు (M.C-1 నుండి M.C-4) 4 గలవు. ఇందు 1 నుండి 108 వరకు వరుస నంబర్లు గల్గి వానికి యెదురుగా M.C-1 పత్రములో ఆంధ్రభాషలో సామాన్యముగా వచ్చు ప్రథమాక్షరములు వ్రాయబడియున్నవి. అట్లులనే మొదటి పత్రములోనే 1 నుండి 26 వరకు ఇంగ్లీషు అక్షరములు వరుస క్రమమున వ్రాయబడి యున్నవి. జ్యోతిష్కుడైనవాడు జాతకుని మనస్సు నందున్న తన జన్మతేది మొదలగు విషయములు ఈ పత్రముల ద్వారా తెలుసుకొని బహిరంగ పరచవచ్చును.

1. జాతకుని జన్మతేది, మాస సంఖ్య తెలుసుకొనుటకు M.C-1 మొదటి పత్రము చాలును.

2. జాతకుడు జన్మించిన సంవత్సరము తెలుసుకొనుటకు M.C-1 నుండి M.C-4 మొదటి 4 పత్రములను ఉపయోగించవలెను. ఇందు 1964 సంవత్సరము అయినప్పుడు 19 సంఖ్యను వదిలి 64 ను మాత్రమే లెక్కకు గ్రహించవలెను. ఇదే విధమున యితర సంవత్సరముల యందు గూడ గ్రహించవలెను.

ఉ. జాతకుని మనస్సునందున్న తన జన్మతేది 26 - 10 - 1974. ఇది కనుగొనుటకు జాతకునికి మొదటి 4 పత్రములు (M.C-1 నుండి M.C-4) చేతికిచ్చి పత్రముల యందు గల వరుస నంబర్లలో తన జన్మతేది, మాసము, సంవత్సరము గల పత్రములను తీయమని అడుగవలెను. జాతకుడు తన జన్మతేది సంఖ్య, మాస సంఖ్య గల M.C-1 పత్రమును, 74 సంవత్సరము గల M.C-3వ పత్రమును తీసి యిచ్చును.

1వ పత్రమును తన చేతికిచ్చి తన జన్మతేది సంఖ్యకు యెదురుగా యున్న గ్రహముల పేర్లు చెప్పమని అడుగవలెను. జన్మతేది 26 కాబట్టి దానికి యెదురుగా యున్న గ్రహములు చ - బు - గు అని చెప్పును. వానికి నిర్ణయించిన సంఖ్యలు చ - 2 + బు - 8 + గు - 16 = 26 సంఖ్య వచ్చినది. నీ జన్మతేది 26 అని చెప్పవలెను.

అదే విధముగా మాస సంఖ్య 10 యెదురుగా యున్న గ్రహములు చ - బు అని చెప్పును. వానికి నిర్ణయించిన సంఖ్యలు చ - 2 + బు - 8 = 10 సంఖ్య వచ్చినది. కాబట్టి జాతకుడు 10 వ నెలలో జన్మించినట్లు చెప్పవలెను. జాతకుడు జన్మించిన సం. 74 కాబట్టి M.C-3 పరికించి ఈ సంఖ్యకు యెదురుగా యున్న గ్రహములు చ - బు - శ అని చెప్పును. వానికి నిర్ణయించిన సంఖ్యలు చ - 2 + బు - 8 + శ - 64. ఇవి మొత్తము చేయగా 74 వచ్చినది. కాబట్టి జాతకునికి నీవు జన్మించిన సంవత్సరము 1974 అని చెప్పవలెను.

ఏ తేదీకైనను వారమును కనుగొను అతి సులభమైన విధానము.

జనవరి నుండి కావలసిన మాసము వరకు దిన సంఖ్యలను కూడి వారసంఖ్య 7 చే భాగించగా మిగిలిన శేషము

1.	జనవరి	3	5.	మే	4	9.	సెప్టెంబరు	0
2.	ఫిబ్రవరి	0	6.	జూన్	6	10.	అక్టోబరు	3
3.	మార్చి	6	7.	జూలై	2	11.	నవంబరు	5
4.	ఏప్రియల్	1	8.	ఆగష్టు	5	12.	డిశంబరు	1

సంవత్సరమునకు 365 దినములు. వారము యొక్క సంఖ్య 7చే భాగించి 365/7=52 వారముల 1 దినము పెరుగుచున్నది. లీపు సంవత్సరమునకు ఫిబ్రవరి 29 దినములు అగుట వలన 366 దినములు అగుచున్నవి. దీనిని వారము 7 చే భాగించుట వలన లీపు సంవత్సరమునకు 2 దినములు పెరుగుచున్నవి.

ఫిబ్రవరి నెలలో 28-29 తేదీలు రెండు యుండుటచే వీనిని వార సంఖ్యయైన 7చే భాగించగా వచ్చిన శేషమును లెక్కయందు గ్రహించరాదు. ఈ తేదీలకు పై పట్టికలో చూపిన జనవరి నెల శేషము 3 ను మాత్రమే గ్రహించవలెను.

1 వ పద్ధతి : ఉ. 1. 28-2-1980 తేదీ యొక్క వారమును కనుగొనుము ?

1980 పూర్తిగా లేనందున 1979 సంవత్సరము వరకే గ్రహించవలెను.

సంవత్సరములు	1979
పై సంవత్సరములో లీపు సంవత్సరములు 1979/4	494
ఫిబ్రవరి నెల 28 రోజులు	28
పై పట్టిక ప్రకారము జనవరి శేషము	3
వచ్చిన మొత్తమును 7 చే భాగించుము.	7)2504(357
	2499
ఆదివారము నుండి 5 గురువారము (28-2-1980) శేషము	5 అయినది.

2 వ పద్ధతి : ఉ. 2. 28-2-1980 తేదీ యొక్క వారమును కనుగొనుము ?

1979 సంవత్సరమును 7 చే భాగించగా శేషము	5
1980 ఫిబ్రవరి పూర్తిగా లేనందున యిది లీపు సంవత్సరం కాదు.	
1979 లీపు సం॥లు : 1979/4 = 494. దీనిని వారసంఖ్యచే	
భాగించిన 494/7 = శేషము	4
పై పట్టిక ప్రకారము జనవరి నెల శేషము	3
28 రోజులను 7 చే భాగించగా వచ్చిన శేషము	0
	7)12(1
	7
ఆదివారము నుండి 5 గురువారము (28-2-1980) శేషము	5 అయినది.

ఉ.3. 22-2-1978 తేదీ యొక్క వారమును కనుగొనుము ?

22వ తేదీన 7 చే భాగించగా శేషము.	1
ఫిబ్రవరి నెల పూర్తిగా లేనందున జనవరినెల శేషము పై పట్టిక ప్రకారము.	3
ఫిబ్రవరి నెల పూర్తిగా లేనందున 1978 సం. లీపు సంవత్సరముగా గ్రహించరాదు.	
1977 సం.ను 7చే భాగించిన శేషము	3
1977 లో లీపు సం॥లు 494 ను వార సంఖ్య 7చే భాగించగా 494 / 7 శేషము	4
11 మొత్తమును 7చే భాగించుము	7)11(1
	7
ఆదివారము నుండి 4 బుధవారము (22-2-1978) యైనది. శేషము	4

ఉ. 4. 20-9-1972 తేదీ యొక్క వారమును కనుగొనుము ?

20 వ తేదీని వార సంఖ్య యైన 7చే భాగించగా మిగిలిన శేషము	6
9 వ నెల పూర్తిగా లేనందున దానికి ముందున్న నెల ఆగష్టుకు పై పట్టికలో యున్న శేషము	5
1972 పూర్తిగా లేనందున దాని ముందున్న సం. 1971 సం.ను 7చే భాగించిన శేషము	4
ఫిబ్రవరి మాసముతో కలిసియున్న లీపు సం॥లు (1972/4=493) 493 ని 7చే భాగించిన శేషము	3
18 మొత్తమును వారసంఖ్య 7 చే భాగించుము.	7)18(2
	14
ఆదివారము నుండి 4 బుధవారము (20-9-1972) యైనది. శేషము	4

ఉ. 5. 25-1-1983 తేదీ యొక్క వారమును కనుగొనుము ?

25 వ తేదిని 7 చే భాగించగా శేషము	4
1983 ముందున్న సంవత్సరము 1982 ను 7చే భాగించగా శేషము	1
1983 సం॥లో లీపు సంవత్సరములు 495 ను 7చే భాగించగా 495 / 7 శేషము.	5
10 మొత్తమును వారసంఖ్య 7 చే భాగించుము.	7)10 (1
	7
ఆదివారము నుండి 3 మంగళవారము (25-1-1983) యైనది. శేషము	3

ఉ. 6. 1-1-1994 తేదీ యొక్క వారమును కనుగొనుము ?
1 వ తేదీని 7చే భాగించగా శేషము 1 గానే గ్రహించవలెను. 1
1993 సం॥ను 7చే భాగించగా శేషము 5
1993 సం॥లో లీపు సం.లు 498 ని 7చే భాగించగా 498/7 శేషము 1
-----
7 మొత్తమును వారసంఖ్య 7 చే భాగించుము. 7) 7(1
'0' శేషమును 7గా భావించవలెను. ఆదివారము నుండి 7 వరకు 7
లెక్కించగా శనివారము (1-1-1994) యైనది. శేషము 0

ఉ. 7. 21-1-1980 తేదీ యొక్క వారమును కనుగొనుము ?
21వ తేదీని 7 చే భాగించిన శేషము 0
1979 సం॥ను 7 చే భాగించగా శేషము. 5
1980 సం॥నకు ఫిబ్రవరి నెల లేనందున లీపు సం.గా గ్రహించరాదు.
1979 సం.ను 4 చే భాగించిన 494 లీపు సం.లను 7 చే భాగించగా శేషము 4
----
9 మొత్తమును 7 చే భాగించిన 2 శేషము. 7) 9 (1
7
ఆదివారము నుండి 2 సోమవారము (21-1-1980) యైనది. శేషము 2

ఉ. 8. 31-10-1950 తేదీ యొక్క వారమును కనుగొనుము ?
అక్టోబరు నెల పూర్తిగా యున్నందున పై పట్టిక ప్రకారము శేషము 3
1949 సం॥ను 7చే భాగించగా శేషము 3
1949 సం.లో లీపు సంవత్సరములు 1949/4 = 487. వీనిని 4
7చే భాగించగా శేషము
----
10 మొత్తమును 7 చే భాగించగా శేషము. 7)10 (1
7
ఆదివారము నుండి 3 మంగళవారము (31-10-1950) యైనది. శేషము 3

జాతకుని జనన కాలమునకు తిథిని సాధించు విధానము

అభీష్టకాలమునకు చంద్రుని యొక్క దీర్ఘాంశలలో (Longitudes) సూర్యుని యొక్క దీర్ఘాంశలు తీసివేయుము. అట్లు తీసివేయగా వచ్చిన రాశులు, భాగలు, లిప్తలు 12 భాగలకు లోపుగాయున్న శుక్లపక్షములో మొదటి తిథియైన పాడ్యమి ప్రారంభమైనట్లు తెలుసుకొనవలెను. ఈ తిథి చంద్రునిలోనుండి సూర్యుని దీర్ఘాంశలు తీసివేయగా వచ్చిన భేదము 12 భాగల వరకుండును. ప్రతి 12 భాగల భేదమునకు ఒక్కొక్క తిథి మారుచుండును. చంద్రుని దీర్ఘాంశల నుండి సూర్యుని

దీర్ఘాంశరేఖలు తీసివేయగా 6 రాశులకు యెక్కువగాయున్న అది కృష్ణపక్షముగా భావించి అందు 6 రాశులు తగ్గించగా మిగిలిన శేషమును బట్టి తిథిని గ్రహించవచ్చును.

ఉదా. 18 - 07 - 1923 తేదీ బుధవారము సాయంత్రము గం. 6-18 ని. లకు జాతకుని జనన కాలము. స్ఫుట రవి రా 3–2°–5′ స్ఫుట చంద్రుడు రా. 4–28°–54′ తిథిని గ్రహించుము

	రా. భా. లి.
స్ఫుట చంద్రుడు	04 - 28 - 54
స్ఫుట సూర్యుడు	03 - 02 - 05
	01 - 26 - 49

శేక తి. భా. లి.

12) 56-49 (4 - 8 - 49 శుక్లపంచమి 8 భా 49 లిప్తలు
48

08-49

ఉదా. 30 - 4 - 1981 ఉదయము గం.5-30ని.లకు తిథిని గ్రహించుము.

	రా. భా. లి.	
స్ఫుట చంద్ర	10 - 18 - 01	
స్ఫుట సూర్య	00 - 16 - 04	
	10 - 01 - 57	
	- 06 - 00 - 00	శుక్లపక్షమునకు 6 రాశులు తీసివేయటమైనది.
	4 - 1 - 57	

శేక తి. భా. లి.

12) 121 - 57 (10 - 01- 57 కృష్ణ పక్ష ఏకాదశి భా 1- 57 లిప్తలు
120
----
1 - 57

ఉదా. 10 - 4 - 1981 ఉదయము గం.5-30ని.లకు తిథిని గ్రహించుము.

	రా. భా. లి.	
స్ఫుట రవి	11 - 26 - 32	
స్ఫుట చంద్ర	02 - 07 - 55	రవిభాగల కంటె చంద్రభాగలు తగ్గినందున
	12 - 00 - 00	చంద్రునికి 12 రాశుల కలిపి ఆ మొత్తము
	---------------	నుండి రవి భాగలు తీసివేయుము.

14 - 07 - 55
- 11 - 26 - 32
----
2 - 11 - 23
శేక

తి. భా. లి.

12) 71 - 23 (05 - 11 - 23 శుక్ల పక్ష షష్ఠి భా 11 - 23 లిప్తలు
60 గతించినది.
----
11 - 23

జాతకుని జనన కాలమునకు నక్షత్రమును తెలుసుకొను విధానము -

జాతకుని జనన కాలమునకు స్ఫుట చంద్రుని కనుగొనుము. ఈ స్ఫుట చంద్ర రాశి, భాగ, లిప్తలను, లిప్తలుగా మార్చుము. ఒక్కొక్క నక్షత్ర ప్రమాణము 13 భాగల 20 లిప్తలుండును. అనగా ఒక్కొక్క నక్షత్ర ప్రమాణము 800 లిప్తలు. చంద్ర లిప్త ప్రమాణమును నక్షత్ర లిప్త ప్రమాణమైన 800 చే భాగించగా వచ్చిన శేషమును 1టిగా భావించి లబ్ధమునకు కలిపిన నక్షత్ర సంఖ్య వచ్చును. శేషసంఖ్య 200 లోపు లిప్తలైన పై నక్షత్రము 1వ పాదము నందున్నట్లును, 200- 400 మధ్యయున్న 2వ పాదముగను, 400- 600 మధ్యయున్న 3వ పాదముగను, 600 లిప్తలపై శేషమున్న 4వ పాదము నందున్నట్లు గ్రహించవలెను.

ఉ. పై జాతకములో స్ఫుట చంద్రుడు రా. 4- 28' - 54'. లేక 8934 లిప్తలు. నక్షత్ర ప్రమాణముచే భాగించగా

```
       800) 8934 ( 11
            800
         ---------
            934
            800
         ---------
శేషము       134
         ---------
```

శేషము 1టిగా భావించి లబ్ధము 11 నకు కలుపగా 1+11=12వ నక్షత్రము ఉత్తరయైనది. శేషము 134 పాద ప్రమాణము 200 లిప్తల లోపు యున్నందున జాతకుని జననము ఉత్తరానక్షత్ర 1 వ పాదమైనది.

దత్త నాడి

(సర్వజనుల భవిష్యత్ గ్రంథము)

HUMAN ASTROLOGY FOR ALL

ద్వితీయ స్కంధము

(నిరయన పద్ధతి)

నక్షత్రనాడీ ఫల విశేషములు

1. అశ్వనీ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు

అశ్వని - ఇది మేషరాశి యందున్నది. మేషరాశ్యాధిపతి కుజుడు. ఈ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాథుడు కేతువు. కేతుమహాదశ 7 సంవత్సరములు. జనన కాలమునకు అశ్వనీ నక్షత్రము యెంత ప్రమాణము గతించెనో 7 సంవత్సరములలో కేతుమహాదశ అంత ప్రమాణము గతించి యుండును. మిగిలిన శేషము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును. ఆ తరువాత శుక్రమహాదశ 20 సంవత్సరములు. రవి - 6, చంద్ర - 10, కుజ - 7, రాహు 18, గురు - 16, శని - 19 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. పూర్ణ ఆయుప్రమాణము 96 సంవత్సరములు. అయితే జాతకుడు పుట్టిన 2 ఘడియల వరకూ గండకాలము.

జాతకుని మొదటి సంవత్సరములో అగ్నిభయము. 3వ సంవత్సరములో ఉదరవ్యాధి. 5 వ సంవత్సరములో నేత్రరోగము. 10 లేక 20 వ సంవత్సరములో మేహరోగము. 21 సంవత్సరములో అపమృత్యుభీతి. 24 వ సంవత్సరములో చోర. మృగ భయము. 84 సంవత్సరములో అపమృత్యు గండము సంభవించును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు అధికమైన బుద్ధి, ధనము. వినయము. ప్రజ్ఞ. కీర్తి. సుఖము గలవాడగును. అందరికి ఆకర్షణీయముగా యుండును. ప్రేమ. స్నేహ భావము గలవాడగును. నేర్పుతో పనులు నిర్వహించును. మంచి తెలివి తేటలు గలవాడగును. గౌరవ మన్ననలు పొందువాడగును. నగలు, ఆభరణముల మీద మక్కువ గలవాడగును. ధైరసాహసము లెక్కువ. దుర్జన సాంగత్యమువలన కొన్ని చిక్కు లేర్పడును. చపలత్వము. లోభ గుణము కొంతభాగముండును. స్థూల శరీరము. దీర్ఘ హస్తములు. సూక్ష్మ నాసిక. మంచి రూపము. విశాల నయనములు గలవాడగును. అయితే జాతకుని అవయముల తీరు, గుణ గణాలు నక్షత్రపాదములు, లగ్నము, తదితర గ్రహస్థితిని బట్టిమార్పు చెందవచ్చును.

అశ్వనీ మొదటి పాదములో జన్మించిన జాతకుడు పొదుపరి తనము. స్వల్ప లోభము. ఆడంబరములపై మోజు. భోగము. స్త్రీ వ్యసనము. ధైర్యము.

సాహసము, నిక్కచ్చితనము గలవాడగును. స్వశక్తితో ఉన్నతస్థితిని పొందగలడు. కష్టములను యెదుర్కొని తన లక్ష్యమును సాధించును. ధర్మము కొరకు పోరాటము సాగించును. భోగ భాగ్యములు గలవాడగును. చౌర్య గుణముగాని, చాటు వ్యాపారముగాని యుండవచ్చు. జాతకునిపై కుజ కేతువుల ప్రభావము యెక్కువగా యుండును. ఈ పాదములో శిశువు జననమైన పితృగుండము. ఇది మూడుమాసముల వరకుండును. ఇది సువర్ణ దానము వలన నివారణమగును.

అశ్వనీ రెండవ పాదములో జన్మించిన జాతకునికి శుక్రప్రభావము అధికము. ఆకర్షణీయమైన ముఖవర్చస్సు, ధర్మగుణము, దుస్తులు, నగల యందు మక్కువ, పొదపరి తనము, స్నేహభావము, శుచి, శుభ్రత యుండును. ధన ధాన్యాలు అభివృద్ధి గలవాడగును.

అశ్వనీ మూడవ పాదములో జన్మించిన జాతకునికి బుధ ప్రభావము అధికము. మంచి చెడులను తెలుసుకొను విచక్షణ, విమర్శనాదృష్టి, వాక్చాతుర్యము, యుక్తి, సాహసము, తర్కము, వాదన, పోరాటము మొదలగువానిలో విజయము సాధించును. విప్లవ రచనలు, బోధకుడు, వక్తయు కాగలడు. తన శక్తి సమర్థతతో అభివృద్ధికి రాగలడు.

అశ్వనీ నాల్గవ పాదములో జన్మించిన జాతకునికి కుజ, చంద్ర, ప్రభావము యెక్కువ. ధర్మ ప్రవర్తన, పెద్దలయందు గౌరవము, మంచి ఆలోచన, చపలత్వము, మంచినడవడి, ప్రేమాభిమానము, దేశభక్తి, సమర్థత గలవాడగును.

మేషములో అశ్విని, సింహములో మఖ, ధనుస్సులో మూల నక్షత్రములపై కేతువునకు ఆధిపత్యము గలదు. వృశ్చికము ఈ గ్రహమునకు ఉచ్చస్థానము, మకరము మిత్రక్షేత్రము, ధనుస్సు మీనములు సమరాశులు. కర్కాటకము శత్రు క్షేత్రము. వృషభము బలహీన స్థానము.

అశ్వని నక్షత్రములో జన్మించిన స్త్రీ మనస్సునకు ఆనందము నిచ్చెడిదిగను, అధిక ధనము గలదిగను, సుందర నేత్రములు ఆకర్షణ గలవాక్కులు, అన్ని విధముల సౌఖ్యము, దైవభక్తి, పెద్దలు, గురువులతో స్నేహభావముగా యుండును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకునికి సింహ కన్యారాశుల యందు శనియున్న ఉద్యోగము వల్ల ధనప్రాప్తి, క్రయ విక్రయ మూలమున ఆదాయము, యెల్లకార్యముల యందు జయము గల్గును. ధనుస్సులో శని సంచరించునపుడు జీవహాని, బుద్ధి వినాశము, వ్యాపారములవల్ల ధననష్టము, మానభంగము, దేశత్యాగము, బ్రాహ్మణ ద్వేషము, దారిద్ర్యము, లభించును. మిధునకర్కాటకరాశుల యందు శని సంచరించుచున్న గృహమందు తిల సంబంధమైన కర్మలు, ఋణబాధ, సొత్తును కుదువ పెట్టుట మొదలగునవి గల్గును. మిగిలిన రాశులునమఫలములు. పైన చెప్పబడిన రాశులలో శనియున్నపుడు జన్మ కలిగినను లేక నా యాస్థానముల యందున్నపుడు శనిదశ సంప్రాప్తించినను శనికి నాయా రాశులయందు సంచారము వలన గలిగిన ఫలములే తప్పక సంభవించును.

కేతువు జ్ఞానకారకుడు, మోక్షకారకుడు, మంత్ర, వేదాంత, తంత్ర, జ్యోతిషయోగశాస్త్రము పట్ల, దైవ ఉపాసనయందు ఆసక్తి గలిగించును.

ఇంద్రజాలము, భూతవైద్యము, హిప్నాటిజము, కవిత్వము కేతువువల్ల అలవడును. గంగాస్నానము, వైరాగ్యము, ఆధ్యాత్మిక జ్ఞానము గూడా యితనివల్లనే సంభవించును. మశూచి, స్ఫోటకము, కడుపు నొప్పి, నేత్రవ్యాధి, వ్రణములు మొదలగు రుగ్మతలు గలుగును. సంప్రదాయ భిన్నమైన ప్రవర్తన, శత్రుపీడ, చపలబుద్ధి, కోపము, పక్షులు, మృగములు, రాళ్ళు, ముళ్ళు, అన్యమతమునకు చెందినవారితో చెలిమి, అల్పభోజనము మొదలగునవి కేతువు వలననే గలుగు చుండును. అనుకూల కేతు దశాంతర్దశలలో చెడు ఫలములు సంభవించుచుండును.

అశ్వనీ నక్షత్రమున జన్మించిన వానికి జాతకమున మధ్యమాయువు నిర్ణయమైన యెడల రాహుదశ రాహుభుక్తి రాహు అంతరములోగాని, రాహుదశ శని భుక్తి శని అంతరములోగాని మారకము జరుగును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల రాహుదశ బుధ భుక్తి రాహు అంతరములోగాని, రాహుదశరవిభుక్తి బుధాంతరములోగాని, రాహుదశ కుజ భుక్తిరవి అంతరములోగాని మారకము సంభవించును. పూర్ణాయు యోగము గాని ప్రబలమైన దీర్ఘాయుయోగము గాని నిర్ణయమైన యెడల శనిదశ బుధ భుక్తిశని అంతరములోగాని, శనిదశ శుక్రభుక్తి బుధాంతరములోగాని మారకము సంభవించును. ప్రబల అల్పాయు యోగము నిర్ణయమైన యెడల శుక్రదశలో మారకము గలుగును. మఖ, మూల నక్షత్రముల యందు జన్మించిన జాతకులకు గూడ పై నిబంధనలే మారకమునకు సరిపోవును.

2. భరణీ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

భరణి - ఇది నక్షత్ర వరుసలో రెండవది. మేషరాశిలోనిది. మేష రాశ్యాధిపతి కుజుడు. ఈ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాధుడు శుక్రుడు. అధిదేవత యముడు. భరణీ జాతకులకు శుక్రదశలో జీవితము ప్రారంభమగును. శుక్ర మహాదశ 20 సంవత్సరములు. జనన కాలమునకు భరణీ నక్షత్రము యెంత ప్రమాణము గతించెనో 20 సంవత్సరములలోశుక్రమహాదశ అంత ప్రమాణము గతించియుండును. మిగిలిన శేషము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును. ఆ తరువాత రవి మహాదశ 6 సంవత్సరములు, చంద్ర - 10, కుజ - 7, రాహు - 18, గురు - 16, శని - 19 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. పూర్ణ ఆయు ప్రమాణము 85 సంవత్సరములు. అయితే జాతకుడు జన్మించిన 3 వరోజు మధ్యాహ్నము అగ్నిభయము, 5వ సంవత్సరము వాతజ్వర భీతి, 24 వ సంవత్స రములో అపమృత్యు గండము సంభవించును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు వికలుడు, పరులభార్యలయందు ఆసక్తి గలవాడు, క్రూరుడు, కృతఘ్నుడు, ధనముగలవాడు, తేజోవంతుడగును. ధారళముగా పొగత్రాగువాడును, సంతోషముగా నుండువాడును, ఆధిద్యము, వేడుక, వినోదము గలవాడును, పెద్దవాట్లకై ఆపేక్షించువాడును, కామము లేక మోహము గలవాడును, అత్యాశ గలవాడును, యితరులను పిల్చి పిప్పిజేసి కడ వరకు రక్తమాంసములతో సహా పిండుకొని తినువాడును అగును.

భరణీ నక్షత్రము యేపాదములో జన్మించినను జాతకుడు సత్యవాదియు, ధర్మవర్తనుడు, అలంకార ప్రియుడు, కళాభిరుచి, వస్త్రాభరణాలపై ప్రీతి గల

వాడును, భోగభాగ్యములకు, సౌకర్యమునకు లోప ముండదు. దీర్ఘాయువు గల వాడగును. పొడవైన నుదురు, వంపు తిరిగిన జట్టు, ఎరుపురేఖలు గల నేత్రములు యుండును. మంచి ఆహారము, గాఢమైన నిద్ర అనుభవించును.

భరణీ నక్షత్ర మొదటి పాదములో జన్మించినవాడు సర్వలక్షణ సంపన్నుడై కీర్తి గౌరవములను గడించగలడు. ఉన్నత స్థితిని పొందగలడు. కళా రంగములో రాణించగలడు.

భరణీ నక్షత్ర రెండవ పాదములో జన్మించినవాడు పొదుపు, లౌకికజ్ఞానము, విమర్శనా దృష్టి, విచక్షణ, దూరాలోచన అధికముగా యుండును.

భరణీ నక్షత్ర మూడవ పాదములో జన్మించిన జాతకుడు కళానిపుణుడు, స్నేహపాత్రుడు, అలంకారప్రియుడు, యుక్తిపరుడు, శూరుడు, ఉత్సాహవంతుడు స్నేహితులు గలవాడగును.

భరణీ నక్షత్రము నాల్గవ పాదమున జన్మించిన జాతకునికి సంతతి అధికము,కోపము, ఉద్రేకము, ద్వేషము, కాఠిన్యము అధికము, కొన్ని కష్టనష్టాలు అనుభవించక తప్పదు. ఈ జాతకునికి శత్రువులు అధికము.

మొదటి పాదములో జన్మించిన వారికి రవి కుజులు కీలక గ్రహములు, రెండవ పాదము వారికి కుజ బుధులు, మూడవ పాదము వారికి కుజ శుక్రులు, నాల్గవ పాదము వారికి కుజుడు కీలక గ్రహములు.

భరణి, పుబ్బ, పూర్వాషాఢ నక్షత్రములు శుక్రుని ఆధిపత్యములో యుండును. శుక్రదశ 20 సంవత్సరములు. జననకాలములో శుక్రుడు మీన తులా వృషభ రాశులలో, లగ్న, కేంద్ర, కోణముల యందును, లాభ స్థానమునందును యుండి శుభగ్రహ సంబంధముగాని, శుభగ్రహ వీక్షణముగాని పొంది, కోణాధిపత్యము గలిగియున్న శుక్రమహాదశ యందును, ఇతర గ్రహదశలలో శుక్రుని అంతర్దశ, విదశలలో అనుకూల ఫలములు సంభవించును. శుక్రునికి కేంద్రాధిపత్యము వచ్చిననూ, 6 - 8 - 3 స్థానములలో యున్ననూ ఈ దశాంతర్దశలు కష్టఫలములు గల్గుజేయుచుండును.

శుక్రుని అనుకూల దశా అంతర్దశలలో వివాహము, కుటుంబ సౌఖ్యము, బంధు గౌరవము, కళాప్రావీణ్యత, వాహన లాభము, వస్త్రాభరణ సౌకర్యము, తల్లి వలన, భార్యవలన ప్రయోజనము, విలాసవస్తువులు, ఇంటిలో శుభకార్యములు, వేడుకలు, వ్యాపారములో లాభము, ఉత్సాహము, అభివృద్ధి కనిపించును.

శుక్రుని ప్రతికూల దశాంతర్దశలలో కుటుంబములో అసౌఖ్యము, తల్లికి, భార్యకు అనారోగ్యము, సుఖరోగము, కళారంగములలో చిక్కులు, వ్యాపారములో నష్టము, సౌకర్యములకు కొరత, స్నేహితుల విముఖత, బంధు విరోధము, దంపతుల మధ్య అభిప్రాయ భేదములు, ఆర్థిక యిబ్బందులు, ఆభరణముల విక్రయము గౌరవహాని, అనారోగ్యము, మూత్రరోగము, నేత్రవ్యాధి, వాహన నష్టము, నిరుత్సాహము మొదలగు కష్టఫలములు సంభవించును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు క్రీడలు, సంగీతము లేక సంగీత గాన సంబంధమైన పరికరముల వలనను, ఎరువులు, మోటారు పరికరముల వలనను, సినిమాథియేటర్లు మొదలగువాని వలన ధనమును సంపాదించును.

పశువుల డాక్టరు, క్రిమినల్ లాయరు, జడ్జి, యింజనీరు, బిల్డింగు కంట్రాక్టరు, సుఖరోగ వైద్యుడు, వ్యవసాయము మొదలగు వృత్తులయందుండును.

ఈ భరణీ నక్షత్రములో జన్మించిన వానికి మిధునములో శని సంచరించునపుడు వర్తకము లేక వ్యవహార మూలమున ధనలాభము, యితర కుటుంబ సంరక్షణము, పరిపూర్ణజయము గల్గును. మేష, వృషభ రాశులలో శని యున్నపుడు కర్మసంబంధమైన దుఃఖము గల్గును. తులకు వచ్చెనేని జీవనహాని. స్త్రీ మూలమున ద్రవ్యనష్టము, ఋణ బాధ, దేహజాడ్యము, స్థానభ్రంశము, మనో వ్యాకులత, దారిద్ర్యము గలుగును. కర్కాటకములో శని సంచరించునపుడు సహోదర నష్టము గలుగును. తక్కిన రాశులలో శని యుండి దశాభుక్తులు వచ్చిన పై ఫలములే గలుగును.

శుక్రుడు కళత్ర, వివాహకారకుడు. కీర్తి, నేత్ర, వాహనము, సౌందర్యము సరస సల్లాపము, నృత్యము, గీతము, కవిత్వము, రతి, రాజముద్రాధికారము, కామ సుఖము, క్రయ విక్రయములు, యేనుగులు, గుఱ్ఱములు, వెండి, ముత్యములు, బారత్వము, వంశము, పుష్పము, గంధము, భోగము, యజుర్వేదము, జలక్రీడ, భరత శాస్త్రము, గాంభీర్యము, జలసంచారము, మేహము, పరిమళము, అతి మూత్రము, శ్వేతచ్ఛత్రము, వింజామరలు, కళానిపుణత్వము, అష్టైశ్వర్యములు, సింహాసనము, ప్రభుత్వము, భార్యా సౌఖ్యము మొదలగువని వీనివలననే గలుగు చున్నవి. పగటి పూట జన్మించిన వారికి శుక్రుడు మాతృకారకుడగుచున్నాడు.

ఈ భరణీ నక్షత్రమున జన్మించిన స్త్రీ తన సహచరులలో మిన్నగా యుండును. దుష్టగుణము గలదియు, యితరులతో కలహించునదియు, చెడ్డ అభిప్రాయము గలదియు, గౌరవము లేనిదియు, మలిన వస్త్రములు, ఆభరణములు ధరించునదిగా యుండును.

ఈ నక్షత్రమున జన్మించిన వారికి జాతకమున అల్పాయుయోగము నిర్ణయమైనయెడల (ర-చ-శు) రవి దశ చంద్రభుక్తి శుక్ర అంతరములో గాని, (ర-రా-శు) రవి దశ రాహుభుక్తి శుక్రాంతరములోగాని (ర-శు-బు) రవి దశ శుక్ర భుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును. మధ్యమాయుయోగము నిర్ణయమైన యెడల భరణి 2 - 3 - 4 పాదములలో జన్మించిన వారికి రాహు దశలో మారకము గల్గును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల శనిదశ బుధ భుక్తిలో గాని శుక్ర భుక్తిలోగాని మారకము గలుగును.

3. కృత్తికా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

కృత్తిక - ఇది నక్షత్ర వరుసలో మూడవది. దీని 4 పాదములలో మొదటి పాదము మేషము నందును, మిగిలిన మూడు పాదములు వృషభరాశిలో యుండును. మేషమునకు కుజుడును, వృషభమునకు శుక్రుడు అధిపతులు. దీనికి దశానాధుడు రవి. జాతకుని జనన కాలము రవిదశతో ప్రారంభమగును. రవి దశ 6 సంవత్సరములు. జననకాలమునకు కృత్తికా నక్షత్రము యెంత ప్రమాణము గతించి యుండునో 6 సంవత్సరములలో రవి దశ అంతప్రమాణము గతించి

యుండును. మిగిలిన శేషము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును. ఆ తరువాత చంద్రమహాదశ 10 సంవత్సరములు, కుజ-7, రాహు-18, గురు-16, శని-19, బుధ-17 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. పూర్ణ ఆయుప్రమాణము 80 సంవత్సరములు.

జాతకుడు జన్మించిన 3 వ నెల మొదటి సంవత్సరము నందు శీత జ్వరము, 2 వ సంవత్సరము సర్పభీతి, 5 - 7 - 12 సంవత్సరములలో జ్వరము, శస్త్రచికిత్స, 21 సంవత్సరమున అపమృత్యు గండము సంభవించును.

కృత్తికా నక్షత్ర సముదాయములో 700 పైగా జ్వలంతర తారలుయుండవచ్చునని విశ్వసనీయమైన గణాంక పద్ధతి నుపయోగించి అర్కినియను ఆస్ట్రోఫిజిస్టులు అంచనా వేయగల్గియుండిరి. కృత్తికా నక్షత్ర ద్రవ్యరాశి సమూహము 500 సూర్యగోళముల ద్రవ్యరాశిని మించియుండదనిరి. దీనిని బట్టి కృత్తికాసమూహము 1000 నక్షత్రములకు మించియుండదని, వానిలో చాలాభాగముజ్వలంత నక్షత్రములేనని తెలుచున్నది.

ఈ కృత్తికా నక్షత్రములో జన్మించిన జాతకుడు ప్రభువుతో సమానుడును, మూర్ఖుడును, విద్యగలవాడును అగును. మంచి ఆరోగ్యము, బలము, సంతోషము ముందుకు సాగిపోవు స్వభావము గలవాడును, అధికారము చలాయించువాడును, నాయకత్వము వహించు స్వభావము గలవాడును, పోటీతో గూడిన మనస్సును, తర్కించు స్వభావము గలవాడై యుండును. మంచి శరీరకాంతి, తెలివితేటలు, కీర్తి, వాక్చాతుర్యము, బంధుప్రీతి, సుఖ సంపదలు గలవాడగును.

కృత్తికా నక్షత్ర మొదటిపాదములో జన్మించిన జాతకునికి గురునవాంశ గనుక శాస్త్రవిజ్ఞానము, నైపుణ్యము, న్యాయచింత, ధర్మశీలము, రోషపౌరుషము లుండును.

రెండవ పాదములో జన్మించిన వానికి మకర శనినవాంశగనుక లౌక్యము, స్వార్థము, నెమ్మది, కార్యసాధన దృష్టి, దుష్టసహవాసము, స్త్రీ లోలత్వము ఆకర్షణ యుండును.

మూడవ పాదములో జన్మించిన వానికి కుంభ శని నవాంశ గనుక తీవ్ర కోపము, దుస్సహవాసము, లోభము, మంద బుద్ధి, జనాకర్షణ, ప్రయోజన దృష్టి గలుగును.

నాల్గవ పాదము మీన గురు నవాంశలో జన్మించిన వారికి మంచి విద్య, వినయ విధేయతలు, ధర్మగుణము, దైవ భక్తి, న్యాయ ప్రవర్తన, దానశీలము, పరోపకారము, తెలివి తేటలు, శాస్త్ర విజ్ఞానము గలవాడగును.

కృత్తికా నక్షత్రమున జన్మించిన స్త్రీ కోపము గలదియు, యితరులతో కలహించునదియు, చిఱచిఱ లాడు స్వభావము గలదియు, ప్రతిదానిని దూషణ చేయునదియు, బంధువులు లేనిదియు, శ్లేష్మ పూరితమైన రోగము గలదియు, పల్చటి శరీరము గలదిగా యుండును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుని వృత్తులు మంత్రములు, సూత్రములు తెలిసిన పండితుడుగను, యజ్ఞములు జేయు పురోహితుడుగను, శాస్త్రములు తర్కించు పండితుడుగను, బంగారుగనుల అధిపతిగను, మంగలి,

కుమ్మరి, పురోహితుడు, జ్యోతిష్య శాస్త్రవేత్తగానైనా యుండవచ్చును. భూములు సంపాదించుట, పిత్రార్జితము పొందుట, తెగింపు వ్యాపారము, కెమికల్సు, బాంబులు, దీపావళి సామానులు, అగ్గిపెట్టెలు మొదలగు వ్యాపారములు చేయువాడుగానైనా యుండవచ్చును.

ఈ కృత్తికా నక్షత్రమున జన్మించిన వానికి మేషములో శని సంచరించునపుడు ప్రభువు, రాళ్ళు, ఉద్యోగ మూలమున విశేష ధనలాభము గల్గును. కుంభములో శని సంచరించునపుడు కర్మసంబంధము, ఋణము, వ్యాకులము, కారాగృహ వీక్షణము గలుగును. శని సింహములో యున్న జీవనహాని, రాజకీయ వ్యవహారముల వలన మానభంగము, పలాయనము, వ్యాకులము, దారిద్ర్యము, మహా కష్టములు గలుగును. తక్కిన రాశుల యందున్న సమఫలములు గలుగును. పైన చెప్పబడిన స్థానములలో శని యుండి దశా భుక్తి వచ్చిన పై ఫలములే తప్పక వచ్చును.

ఈ నక్షత్రమున జన్మించిన వానికి అల్పాయువు, మధ్యమాయువు లేదు. ఇది దీర్ఘాయు నక్షత్రము, ఇందు బాలారిష్టము లేని యెడల శనిదశ, బుధ భుక్తి శని దశ శుక్ర భుక్తి బుధాంతరములోగాని మారకము సంభవించును.

4. రోహిణీ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫలములు

రోహిణి - ఈ రోహిణీ నక్షత్రము వృషభరాశిలోనిది. దీని అధిపతి శుక్రుడు. ఈ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాథుడు చంద్రుడు. ఈ మండలము ఈ క్రింద వివరించిన విషయములను సూచించుచున్నది.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు పరులదోషములను తెలిసినవాడును, కృశించిన శరీరము గలవాడును, జ్ఞానము గలవాడును, పరస్త్రీలయందు ఆసక్తి గలవాడును, మంచి అలవాట్లు గలవాడును, మంచి స్వభావము గలవాడును, ఉదార స్వభావము గలవాడును, స్త్రీలతో కలసి మెలసి యుండువాడును, సంగీతము, కళ, నాటకములయందు అభిరుచి గలవాడును, మంచి వాక్కులు పలుకువాడును, మనో నిగ్రహము గలవాడును అగుచున్నాడు. ఈ నక్షత్రమున జన్మించిన జాతకునికి ఆకర్షనీయమైన రూపము, కార్యనైపుణ్యము, మాటలలో నేర్పు, కలుపుగోలుతనము ప్రియ సంభాషణ, స్థిరమైన బుద్ధి, తెలివి తేటలు, సంపాదన, సమర్థత, జనాకర్షణ యుండును. నుదురుచిన్నదిగా యుండును. నేత్రరోగము గలవాడగును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుని జన్మ చంద్ర దశతో ప్రారంభమగును. చంద్ర దశ 10 సంవత్సరములు. జనన కాలమునకు రోహిణీ నక్షత్రము యొక్క ప్రమాణము యెంత గతించియుండునో 10 సంవత్సరములలో చంద్రదశ అంత ప్రమాణము గతించియుండును. మిగిలిన శేషము జాతకుని జన్మకాలముతో ప్రారంభమగును. ఆ తరువాత కుజ దశ 7 సంవత్సరములు, రాహు దశ - 18, గురుదశ - 16, శనిదశ - 19, బుధదశ - 17, కేతుదశ - 7 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. జాతకుడు జన్మించిన 4 గంటలకు.

3 వ దినము, 10 వ దినము గండము. 9 వ సంవత్సరమున జ్వరము, 17వ సంవత్సరమున నేత్రవ్యాధి, 27 వ ఏట మేహరుగ్మత, 50 వ సంవత్సరము జ్వర భయము, 70 వ యేట అపమృత్యు గండము., పూర్ణాయువు 80 సంవత్సరములు. జాతకుడు రోహిణీ నక్షత్రము రోజు రజస్వలైనకన్యను వివాహ మాడిన దాంపత్య జీవితము సుఖముగా గడుచును. పురుష సంతతి గల్గును. ధనధాన్య సుఖ సంపదలతో తుల తూగును. సౌభాగ్యవతి కాగలదు.

మేషము మొదటి పాదము జననాంశ మేషాంశలో జన్మించిన వారికి రోషము, పౌరుషము, స్వాభిమానము, దేశాభిమానము, చపలత్వము, తీవ్ర విమర్శనా దృష్టి, కఠిన చిత్తము, ఎరుపుఛాయ, ఎరుపు మెంట్రుకలు యుండును. నిర్దూరముగా మాట్లాడుట, ధైర్యసాహసములు అధికముగా యుండును.

రోహిణి నక్షత్ర రెండవ పాదములో అనగా వృషభ నవాంశ వృత్యాంశలో జననమైన విశాలమైన శరీరము, మంచి ప్రవర్తన, ఇంద్రియ నిగ్రహము, బంధువుల వల్ల ప్రేమ, మృష్టాన్న భోజన యోగము సంభవించును. ఉద్యోగములో అభివృద్ధి గల్గును. కోపమును అణచుకోగలును.

రోహిణి మూడవ పాదములో జన్మించిన జాతకునికి అనగా మిధున బుధ నవాంశలో జననమైన కవి, పండితుడు, గణిత శాస్త్ర నిపుణుడు, విద్వాంసుడు, కళాకోవిదుడు కాగలడు, ధర్మప్రవర్తన, మంచి గుణములు, ప్రపంచజ్ఞానము, వివక్షణ, చతురత, యుక్తి గలవాడును, నటుడు, గాయకుడు, చిత్రకారుడు కాగల్గును.

రోహిణి నాల్గవ పాదము కర్కాటకనవాంశ అంత్యాంశలో జననమైన జాతకునికి వ్యాపార నైపుణ్యము, చక్కని రూపము, జనాకర్షణ, స్నేహశీలము, మాటనేర్పు, తెలివి తేటలు, జనరంజకత్వము, పరద్రవ్యాకర్షణ గలుగును. సంపన్నుడు కాగలడు.

ఈ నక్షత్రమున జన్మించిన స్త్రీ చిన్న శరీరము గలదియు, శుభ్రమైన మంచి దుస్తులు గలదియు, క్రమమైనదియు, దూషణలకు తావివ్వనిదియు, భర్తకు విధేయత గలదియు, తల్లిదండ్రుల యందు భక్తి గలదియు, మంచి సంతానము గలదియు, మంచి భాగ్యము, ధనము గలదిగా యుండును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు వ్యాపారస్తుడు, ప్రభువు, గొప్ప ధనవంతుడు, ప్రేమించిన స్త్రీల కోరికలు నెరవేర్చువాడుగా యుండును. గోవులు, యెద్దులు గల్గి వ్యవసాయదారుడుగా యుండవచ్చును. ప్రజలకు భోజన పదార్థములు సరఫరా చేయువాడుగానైనా యుండవచ్చును. వసతిగృహములు, హోటల్సు, బేకరీలు, భూములు, ద్రావణములు, గంధపునూనె, రంగులు మొదలగు వ్యాపారములు చేయువాడుగానైనా యుండవచ్చును.

రోహిణి నక్షత్రములో జన్మించిన జాతకునికి శని కుంభములో సంచరించునపుడు, నీచులు, చోరులు, సేవకావృత్తి మూలమున విశేష ధనము, సంతోషము, భాగ్యము గల్గును. మిధున వృషభములలో సంచరించునపుడు జీవనహాని క్రూరకృత్యములు గలుగును. ఇతర రాశులలో సమఫలములు, ఇవిగాక

పైన జెప్పిన స్థానములలో శనియుండి దశాభుక్తులు వచ్చిన ఈ ఫలములే తప్పక జరుగును.

రోహిణి నక్షత్రమున జన్మించిన వారికి జాతకమున దీర్ఘాయుయోగము నిర్ణయమైన యెడల బుధదశలో మారకము గల్గును. అల్పాయు యోగము నిర్ణయమైన యెడల రాహుదశలో మారకము గల్గును. మధ్యమాయుయోగము నిర్ణయమైన యెడల శనిదశ బుధభుక్తి శని అంతరములోగాని శనిదశ శుక్ర భుక్తి బుధాంతరములోగాని మారకము సంభవించును.

5. మృగశిరా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

మృగశిర - ఈ నక్షత్రము నాల్గుపాదములలో మొదటి 2 పాదములు వృషభ రాశిలోనివి. ఈ రాశికి అధిపతి శుక్రుడు. పిని 3 - 4 పాదములు మిధున రాశిలోనివి. ఈ రాశికి అదిపతి బుధుడు. ఈ మృగశిరా నక్షత్రమునకు అధిపతి దేక దశానాధుడు కుజుడు. ఈ కుజమహాదశతో జీవితము ప్రారంభమగుచున్నది. ఈ కుజమహాదశ 7 సంవత్సరములు. జనన కాలమునకు ఈ నక్షత్రము యొక్క ప్రమాణము యెంత గతించియుండునో 7 సంవత్సరములలో కుజదశ అంత ప్రమాణము గతించియుండును. మిగిలిన శేషము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును. ఆ తరువాత రాహుదశ 18 సంవత్సరములు, గురుదశ - 16, శనిదశ - 19, బుధ దశ - 17, కేతుదశ - 7, శుక్రదశ - 20 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. గండములు గడచిన యెడల జాతకుని పూర్ణాయువు 84 సంవత్సరములు. జాతకుడు జన్మించిన 18వ దినము, 3వ సంవత్సరము జ్వర భయము. 25 వ సంవత్సరము స్థానభ్రంశము, అపవాదు, 50 వ సంవత్సరము భార్య, పుత్ర వియోగము సంభవించును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు సౌమ్యమైన మనస్సుగలవాడును, దేశాటనము చేయువాడును, కుటిలమైన చూపుగలవాడును, కామాతురుడును, రోగము గల వాడును అగును. మనోశక్తి గలవాడును, సంతోషముతో నుండువాడును, చతురత గలవాడును, హాస్య స్వభావము గలవాడును, చురుకు తనము, తొందరగల వాడును, ధారాళముగా మాట్లాడువాడును, మెలుకువ గలవాడును అగును. ఉత్సాహము, ధైర్య సాహసములు, పాపభీతి, మాతృభక్తి, శాస్త్ర విజ్ఞానము, స్వాభిమానము, తీవ్ర విమర్శ, అవివేకము, ఉన్నత వక్షస్థలము, విపులమైన భుజములు గలవాడుగా యుండును. చపలత్వము అధికము. పెత్తనము వహించి ఉత్సాహముగా పనులు నిర్వహించును.

మృగశిర మొదటి పాదము సింహసవాంశ. రాజాంశలో జన్మించిన జాతకుడు భారీ కార్యక్రమాలు తలపెట్టగలడు. శత్రువులపై విజయము సాధించగల్గును. కోపము, దర్పము అధికము. సంపన్నుడు కాగలడు. కుటిలనీతి అవలంభించువాడగును.

రెండవ పాదములో జన్మించిన జాతకుడు అనగా కన్యాసవాంశలో జన్మించినవాడు వ్యవహార దక్షుడు, కార్యసాధకుడు, యుక్తిపరుడు, సత్యపరుడు,

దైవచింతన గలవాడగును. శాంతముగా, నిదానముగా వ్యవహరించువాడగును. అందరిని ఆకర్షించువాడగును. ప్రియముగా మాట్లాడుట, కష్టపడి పనిచేయగల్గును.

మృగశిర మూడవపాదము తులనవాంశలో జన్మించిన జాతకుడు మంచి రూపము ప్రసన్నమైన ముఖము, దానగుణము, ఔదార్యము, కళాభిరుచి. స్నేహశీలము, జనాకర్షణ, త్యాగబుద్ధి, పరోపకారము మొదలగు గుణములు గలవాడగును. చేసిన మేలు మరువడు. మాటలలో మంచితనము కనుపించును.

నాల్గవపాదములో జన్మించిన జాతకుడు పనులలో మంచినేర్పు, కార్యనిర్వహణ, సమర్థత, వ్యసనలోలత, వివాదశీలము, కోపముగలవాడగును. శత్రు ద్వేషము, రోష పౌరుషములు, చపలత్వము అధికము.

ఈ నక్షత్రమున జన్మించిన స్త్రీ అందరిచే గౌరవించబడునదియు, మంచి అందమైనదియు, స్పష్టమైన వివరణ గలదియు, వలపుగల ఆభరణములు, వస్త్రములు, వస్తువులు ధరించునదియు, మంచి ఆహారము, మంచి సంతానము గలదియు, ధర్మమునకు కట్టుబడి యుండునదియు, మంచి మనస్సుగలవారితో సంబంధము గల్గజేసుకొనును. మృగశిర నక్షత్రదినమున రజస్వల అయిన మహిళకు పుత్రసంతతి గల్గి భోగభాగ్యములు అనుభవించగల్గును.

ఈ మృగశిర నక్షత్రములో జన్మించిన వారికి ధనుస్సులో శని సంచరించునపుడు బ్రాహ్మణ మూలకముగను, దేవతానిర్మాణ మూలకముగను, ధనలాభము, ఉద్యోగము గలుగును. కన్యా తులలో సంచరించునపుడు కర్మసంబంధ ఋణమూలకముగను, వ్యాపార మూలకముగను నష్టము సంభవించును. మీనములో శని సంచరించునపుడు జీవనహాని, జలగండము, విరోధము, మహాక్రౌర్యము గలుగును. తక్కిన రాశులు సమఫలము లిచ్చును.

ఇవిగాక పైన చెప్పిన స్థానములలో శనియుండి శనిదశాభుక్తులు వచ్చినపుడు పై ఫలములే తప్పక జరుగును.

ఈ నక్షత్రమున జన్మించిన వాని .. వృత్తులు మంచివాసన పదార్థములతోను, వస్త్రములతోను, జలప్రదేశములయందుండు పదార్థములతోను, పుష్పములు, మామిడి పండ్లు మొదలగువానితో అమూల్యమైన రాళ్ళతోను వ్యాపారము చేయగల్గును. అడవి పక్షులు, జంతువులతో వేట, మద్యపానమునకు సంబంధించిన పానీయముల వ్యాపారము, తపాల బంట్రోతు, గాయకుడు, ఎలక్ట్రికల్ సామానులు, శస్త్ర చికిత్స సామానులు, టెలిఫోను సామానులతో వ్యాపారము, డాక్టరు, ఇంజనీరు, సిపాయి, గణిత శాస్త్రవేత్త, రాయబారి, బిల్డింగు కంట్రాక్టరు, గ్రామఫోను, రేడియో, వ్యాపారము, ఏజంటు, బ్రోకరు మొదలగు వృత్తులలో యెందైన ప్రవీణత గల వాడగుచున్నాడు.

ఈ మృగశిరా నక్షత్ర మొదటి పాదములో జన్మించిన జాతకునికి గురుబలముగాని, బాలారిష్ట భంగముగాని లేనియెడల బాలారిష్టము నిశ్చయము. ఈ నక్షత్ర 3వ పాదమున జన్మించిన వారికి బాలారిష్టము లేదు. ఈ జాతకమునందు మధ్యమాయుయోగము నిర్ణయమైన యెడల శనిదశ బుధభుక్తి శని అంతరములో గాని, శనిదశ శుక్రభుక్తి బుధాంతరములోగాని మారకముసంభవించును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశ బుధభుక్తిలోగాని గురుభుక్తిలోగాని

మారకము గల్గును. మృగశిర 3 - 4 పాదములలో జన్మించిన వారికి బాలారిష్టము లేదు. జాతకమునందు మధ్యమాయు యోగము నిర్ణయమైన యెడల గురుదశ గురుభుక్తిలోగాని, గురుదశ బుధభుక్తిలోగాని మారకము గల్గును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశ బుధభుక్తిలోగాని, బుధదశ గురుభుక్తిలోగాని మారకము గలుగును.

6. ఆరుద్రా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

ఆరుద్ర - ఈ నక్షత్రము యొక్క నాల్గు పాదములు మిధనరాశిలోనివి. మిధున రాశ్యాధిపతి బుధుడు. ఈ నక్షత్రాధిపతి లేక దశానాధుడు రాహువు. వీని పూర్తి దశ 18 సంవత్సరములు. ఈ కాలములో జన్మించిన జాతకుని జీవితము రాహుమహాదశతో ప్రారంభమగు చున్నది. జాతకుని జనన కాలమునకు ఈ నక్షత్ర ప్రమాణము యెంత గతించి యుండునో 18 సంవత్సరములలో అంతే ప్రమాణము రాహుదశ గతించియుండును. మిగిలిన శేషము జాతకుని జననకాలముతో ప్రారంభ మగును. దీని తరువాత వచ్చు గురుదశ - 16 సంవత్సరములు, శని - 19, బుధ - 17, కేతు - 7, శుక్ర - 20, రవిదశ -6, చంద్రదశ - 10 సంవత్సరములు. అయితే 5 వ సంవత్సరమున, 7 వ సంవత్సరమున అపమృత్యు దోషము, 16 వ యేట వాత జ్వరము, అగ్నిభయము, 24 వ యేట క్రిమి కీటక ప్రమాదము, 40 వ యేట జంతు, వాహన గండములు, 50 వ సంవత్సర ప్రాయమున అపమృత్యుభీతి గల్గును. సూర్యుడు కుంభరాశి యందుండగా శుక్ల పంచమి ఆదివారము ఆరుద్రనక్షత్రము వచ్చిన దినమున జాతకునికి అపమృత్యువు సంభవించును.

ఆరుద్ర నక్షత్ర నాల్గవ పాదములో ఎనిమిది గడియలకు జననమైన తల్లికి దోషము. ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు దేశాటనము చేయువాడును, చపలుడును అధికమైన బలము గలవాడును, నీచ కార్యములు చేయువాడును, మాధాత్ముడును అగును. చురుకైన మనస్సు గలవాడును, సహజ జ్ఞానము గలవారును, సూక్ష్మబుద్ధి గలవాడును, పుస్తక పరిజ్ఞానము లేనివారును, గుణదోష వివేచనతో గూడినవాడును, రాహువు ప్రభావము బలమై యున్న కొన్ని జాతకములలో చదువర్లు, మంచి స్వభావము గలవారగుదురు. ఈ జాతకుడు అబద్ధపు మాటలాడుట, చంపుట, పరస్త్రీ కొరకు వెదకుట, చోరత్వము, జంతువులను బంధించుట, వెనుక నుండి మోసము చేయుట, స్నేహితుల మధ్య విరోధము కల్పించుట, చెడుమంత్రములు వల్లించి దయ్యములు, భూతములను బహిష్కరించుట సంభవించును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు క్రయ విక్రయ వ్యాపారములలో రాణించును. చిత్ర సీమలో, కళలలో రాణించును. ఫోటోగ్రఫీ, ప్రింటింగు, పబ్లిషింగు, రంగుల అద్దకము, ఎక్సరే, భూతవైద్యము, మంత్ర శాస్త్ర, సాహిత్యములు అనుకూలించును. నమూనాలు, ప్లానులు, డిజైనులు, కాపీలు, రికార్డింగు మొదలైన అవసరపడే వృత్తులు గూడ అనుకూలముగనే యుండును. పుస్తకముల వ్యాపారిగను, పోస్టు లేక టెలిగ్రాము, ట్రాన్సుపోర్టు మొదలగు వానిలో సేవకా

వృత్తి, మందులు, మందుగుండు సామగ్రి, పానీయములతో వ్యాపారము చేయు వాడును, వ్రాత, వేలు ముద్రల నిపుణుడుగను రాణించును. అక్రమ వ్యాపారములకు సంకోచించడు.

ఆరుద్ర నక్షత్ర మొదటి పాదములో జన్మించిన జాతకుడు ప్రసన్నమైన ముఖము గలవాడును, మంచి గుణములు, సత్యశీలము, ఇంద్రియ నిగ్రహము, గొప్ప మేథాశక్తి ధర్మవర్తన, పనులలో నైపుణ్యము గలవాడగును.

రెండవ పాదములోజన్మించిన జాతకుడు ఏదో ఒక అనారోగ్యముచే పీడించబడువాడును,. అక్రమ మార్గములలో సంపాదించువాడును, నిష్ఠూరముగా మాట్లాడువాడును, దంభము, అహంకారము, లోభము, కలహశీలము, పట్టుదల, కఠిన వర్తన, శ్రమపడువాడుగా యుండును.

మూడవ పాదములో జన్మించిన జాతకుడు మాలిన్యము, క్రూరవ్యాధి, నిష్ఠూరముగా విమర్శించే స్వభావము, కళాభిరుచి, దుష్కార్యముల ద్వారా సంపాదించే ఆసక్తి, చెడు ఆలోచనలు గలవాడుగా యుండును. స్వల్ప ధనము గలవాడును, సజ్జనులను, ఆస్తికులను పరిహసించువాడుగా యుండును.

నాల్గవ పాదములో జన్మించిన జాతకుడు మంచి ప్రవర్తన, సద్గుణములు దైవభక్తి, నీతినియమములు, ధర్మచింత, మేథాశక్తి, శాస్త్ర విజ్ఞానము, కళానైపుణ్యము గలవాడుగా యుండును.

ఆరుద్ర నక్షత్రమున జన్మించిన స్త్రీ కోపము, కలహము, పైత్య, శ్లేష్మ రోగములు గలదియు, దైవభక్తి గలదియు, యితరులను నిందించునదియు, అతివ్యయము చేయునదియు, యితరుల నూతన విషయములను సొంత భావములుగా ప్రకటించును.

ఆరుద్ర నక్షత్రమున జన్మించిన జాతకునికి శని కన్యాతులలో సంచరించునపుడు వ్యాపారము వల్ల ధనప్రాప్తి, సంతోషమును, కర్కాటకములో నున్నపుడు జ్ఞాతినాశము, ఋణమూలక వ్యాకులము, సింహములో సంచరించు నపుడు కర్మసంబంధము, మకరములో సంచరించునపుడు జీవనహాని, ఆస్తినాశము, మానభంగము, మహిషము వల్ల గండము, జలగండము గలుగును. మిగిలిన రాశుల యందు శనియున్నపుడు సమఫలములు. ఇదిగాక పైన జెప్పిన స్థానములలో శని యుండి దశవిదశాభుక్తులు వచ్చిన ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ ఆరుద్ర నక్షత్రమున జన్మించిన వారికి బాలారిష్టము లేదు. ఈ నక్షత్ర 1వ పాదములో జన్మించిన వారికి గురుదశ బుధభుక్తిలోగాని, గురుదశ కేతు భుక్తిలోగాని, గురుదశ రాహుభుక్తిలో గాని మారకము సంభవించును. ఈ నక్షత్రపు 2 - 3 - 4 పాదములలో జన్మించిన వారికి మధ్యమాయుయోగము నిర్ణయమైన బుధదశలో మారకము సంభవించును. ప్రబలమైన దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల శుక్రదశలో మారకము సంభవించును. శుక్రదశలో మారకము సామాన్యముగా జరుగదు. అల్పాయు యోగము నిర్ణయమైన యెడల గురుదశలో మారకము గల్గును.

5. పునర్వసు నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

పునర్వసు - ఈ నక్షత్రము యొక్క మొదటి 3 పాదములు మిధునరాశికి సంబంధించిన వైయున్నవి. దీని నాల్గవ పాదము కర్కాటక రాశిలోనిదై యున్నది. మిధునరాశ్యాధిపతి బుధుడు. నక్షత్రాధిపతి లేక దశానాధుడు గురుడు. వీని పూర్తి దశ 16 సంవత్సరములు. జాతకుని జీవితము గురు మహాదశతో ప్రారంభమగును. జాతకుని జనన కాలమునకు ఈ నక్షత్ర ప్రమాణము యెంత గతించునో 16 సంవత్సరములలో అంత ప్రమాణము గురుదశ గతించి యుండును. మిగిలిన శేషము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును. దీని తరువాత వచ్చు శనిదశ - 19 సంవత్సరములు, బుధదశ - 17, కేతు - 7, శుక్ర -20, రవిదశ - 6, చంద్రదశ - 10, కుజదశ - 7, రాహుదశ - 18 సంవత్సరములు. గండములు లేకున్న జాతకుడు పూర్ణాయుర్దాయ యోగము యున్న 96 సంవత్సరముల వరకు జీవించగలడు. గ్రహ సమయములో విషఘడియల యందు జన్మించిన శాంతి అవసరము. జాతకుడు జన్మించిన 10 రోజుల వరకు బాలారిష్టము. 3 వ సంవత్సరమున నేత్ర రోగము, 5 వ యేట శత్రు భీతి. 7 వ యేట తల్లికి అనారోగ్యము, 16 వ యేట అపమృత్యు గండము, 25 వ యేట , 43 వ యేట క్రిమి కీటక పశు వాహన ప్రమాదములు, 52 వ యేట పుత్రగండము. పంచమి ఆదివారము పగలు 11-30 నుండి 12-00 గంటల వరకు గండకాలము.

పునర్వసు నక్షత్ర ఏ పాదములో జన్మించిన వారైన మంచి తెలివితేటలు, ధర్మబుద్ధి, ఔదార్యము, దైవభక్తి, శాస్త్రవిజ్ఞానము, న్యాయదృష్టి, సత్యశీలము, సుగుణ సంపద, పరోపకార గుణము గలిగి అభివృద్ధికి రాగలరు. భోజన ప్రియులు, హాస్య సంభాషణ, చతురతలు గలవాడగును. యుక్తిగా వర్తించును. వీని మంచి తనముతో ప్రజలను ఆకర్షించును. ఈ జాతకుడు ధనబలముచేత ప్రసిద్ధుడును, కవియును, కాముకుడును అగును. దూరాలోచన గలవాడును, చురుకుదనము, తెలివి, మంచి జ్ఞాపకశక్తి గలవాడగును. ప్రపంచ జ్ఞానము గలవాడును. ప్రేరణ గలవాడును, మంచి దృష్టిగలవాడును, న్యాయమైన తీర్పునిచ్చువాడును, మనోనిగ్రహము గలవాడును, యెక్కువగా నేర్చుకొనవలెనని కోర్కెగలవాడును, సర్దుకొను స్వభావము గలవాడును, నిజము పల్కువాడును అగును.

పునర్వసు మొదటి పాదములో జన్మించిన జాతకునికి దేవ బ్రాహ్మణ భక్తి అధికము, దంతవ్యాధి, చెవిపోటు మొదలగు రుగ్మతలు గలవాడేగును. విషయ - వాంఛ అధికము. కనులలో యెరుపు రేఖలు యుండును. రోషము, అభిమానము, దర్పము, వితండవాదము, ధైర్యము గలవాడగును.

ఈ నక్షత్ర రెండవ పాదములో జన్మించిన వారికి వస్త్రాలంకారముపై ఆకాంక్ష, కళాభిరుచి, క్షీరభోజనము, పనులలో నైపుణ్యము, డాంభికము, మంచి ఊహాశక్తి, ధనముగలవాడగును.

ఈ నక్షత్ర మూడవ పాదమున జననమైన జాతకునికి విద్యావివేకము, వాస్తు విజ్ఞానము, పాండిత్యము, కవిత్వము, కళానైపుణ్యము, వాక్కు చాతుర్యము

అలవడును. దీర్ఘకాలము జీవించును. సత్యవాక్కులు, సాధుప్రవర్తన, విషయలోలత కార్యనిర్వహణ, సమర్థత గల వాడగును.

ఈ నక్షత్ర నాల్గవపాదములో జననమైన జాతకుడు యితరుల పనులు సమర్థతతో చేయించగల్గును. మంచి రూపము, వర్చస్సు, శాంత స్వభావము, కరుణ, అభిమానము, ఉపకారగుణము, జనాకర్షణయుండును. స్త్రీలకు వీనిపై అభిమానము యెక్కువ. రాజకీయాలలోను, వ్యాపారములోను, జనసంబంధముతో రాణించగలడు. పేరు, ధనము గడించగలడు.

ఈ నక్షత్రములో జన్మించిన జాతకుడు పెట్టుబడి పెట్టువాడుగను, లెక్కలు వ్రాయు వాడుగను, న్యాయమూర్తిగను, సివిల్ యింజనీరుగను, మేయరు గను, ఉపాధ్యాయుడుగను, వ్యాపారిగను, కుమ్మరివృత్తి చేయువాడుగా రాణించును.

ఈ నక్షత్రమున జన్మించిన స్త్రీ యోగ్యత గలదియైననూ పటాటోపము లేనిదై విధేయతగా యుండును. ప్రశ్నించి తెలుసుకొను గుణము గలదియు, పవిత్రమైన వాని యందు భక్తి, మంచి మత సంబంధమైన మనస్సు, సుందర మైనదియు, అందరితో గౌరవించబడునదిగా యుండును. ఈ నక్షత్ర దినములందు ప్రథమ రజస్వలైన స్త్రీ అనవసరముగా ధనము వెచ్చించును. ప్రవర్తన సరీగా యుండదు. ఈ విషయములో జాతక పరిశీలన అవసరము.

పునర్వసు నక్షత్రములో జన్మించిన వానికి శని కర్కాటకములో సంచరించునపుడు జలసంబంధ కార్యముల వలన విశేష ధనలాభము, వృషభములో సంచరించునపుడు జలసంబంధమైన కర్మలు, దాయాది నాశము, ఋణబాధ, వ్యాకులము, వృశ్చికములో శని సంచరించునపుడు జీవనహాని, రాజకీయ వ్యవహారముల వల్ల మానభంగము, దేహజాడ్యము గలుగును. తక్కిన రాశులు సమఫలములు. ఇవిగాక పై చెప్పబడిన స్థానములలో శనియుండి, శని దశాభుక్తులు వచ్చిన ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ పునర్వసు నక్షత్రములో జన్మించిన వారికి బాలారిష్టము లేదు. అల్పాయువు లేదు. దీర్ఘాయువు సామాన్యముగా యుండదు. ఇది మధ్యమాయు నక్షత్రము. ఈ నక్షత్రము 1, 2, 3 పాదములలో జన్మించి జాతకునికి మధ్య మాయువు నిర్ణయమైన యెడల బుధదశ శుక్ర భుక్తిలోగాని, బుధదశ గురు భుక్తిలోగాని, బుధదశ శని భుక్తిలో గాని, మారకము సంభవించును. ఈ నక్షత్రము 4వ పాదములో జన్మించిన వానికి శుక్రదశ, శుక్ర భుక్తిలోగాని, శుక్రదశ చంద్ర భుక్తిలో గాని, శుక్రదశ రాహుభుక్తిలోగాని, శుక్రదశ బుధ భుక్తిలోగాని, మారకము శుక్రదశలోనే సంభవించును.

8. పుష్యమి నక్షత్రములో జన్మించిన జాతకునియొక్క నాడీఫలములు

పుష్యమి - ఈ నక్షత్రము కర్కాటక రాశిలోనిది. కర్కాటకము రాశ్యాధిపతి చంద్రుడు. ఈ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాధుడు శని. వీని పూర్తి దశ 19 సంవత్సరములు. జాతకుని యొక్క జీవితము శని మహాదశతో ప్రారంభమగును. జాతకుని యొక్క జనన కాలమునకు ఈ నక్షత్ర ప్రమాణము యెంత గతించునో 19 సంవత్సరములలో అంత ప్రమాణము శని దశ గతించును.

మిగిలిన శేషము జాతకుని యొక్క జనన కాలముతో ప్రారంభ మగును. దీని తరువాత వచ్చు బుధ దశ - 17 సంవత్సరములు, కేతు దశ - 7, శుక్రదశ - 20, రవిదశ - 6, చంద్ర దశ - 10, కుజదశ - 7, రాహుదశ - 18, గురుదశ -16, సంవత్సరములు వరుసగా అనుభవానికి వచ్చుచుండును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు దేవబ్రాహ్మణులకు ప్రియుడును, ధనము, కీర్తి గలవాడును, రాజప్రియుడును, బంధువులు గలవాడును అగును. పొదుపు చేయు వాడును, దూరదృష్టి గలవాడును, మితవ్యయము జేసెడివాడును, సంప్రదాయములపై పట్టుదల గలవాడును, శాంతి జీవనము గలవాడును, ధ్యాన పరుడును, జాగ్రత గలవాడును, శ్రద్ధగలవాడును, నమ్మదగినవాడును, సమయ స్ఫూర్తిగా చరించువాడును, దీక్షతో పనిచేయువాడై యున్నాడు. అందరిచే మెప్పు పొందు వాడును, సంపద గలవాడును, చిన్న పెద్ద యజ్ఞముల యందు పాల్గొను వాడును అయి యున్నాడు.

ఈ నక్షత్రము మొదటి పాదములో జన్మించిన జాతకుడు ఒంటరితనము, తొందరగా పనులు నిర్వహించు సమర్థత, శూలవ్యాధి, మొరటు తనము, అందము దీర్ఘ బాహువులు గలవాడుగా యుండును.

రెండవ పాదములో జన్మించిన జాతకుడు స్నేహశీలి, స్త్రీ వ్యసనము, ధనాపేక్ష యుండును. ఇతరులకు మార్గదర్శకుడుగను, ప్రమాణికుడుగా గౌరవ మన్ననలు పొందువాడగును.

మూడవపాదములో జన్మించిన జాతకుడు ప్రసన్న హృదయముగల వాడును, దయ, సూక్ష్మ బుద్ధి, జ్ఞానము, ఇంద్రియ నిగ్రహము, శాంతము, ఉత్తమ గుణములు, మంత్రశాస్త్ర జ్ఞానము గలవాడుగా యుండును.

నాల్గవ పాదములో జన్మించిన జాతకుడు క్షణికోద్రేకము, కలహ శీలము, దురాలోచన, అన్యసంపర్కము, పరద్రవ్యాపహరణము, మొదలగునవి యుండును.

జాతకుడు మొదటి పాదములో జన్మించిన మేనమామలకు, రెండవ పాదములో జన్మించిన తల్లిదండ్రులకు దోషము. పగలు కర్కాటక లగ్నములోజననమైన తల్లికి దోషము. జాతకుడు జన్మించిన మొదటి నెలలో అపమృత్యుభయము, 13 - 16 సంవత్సరములలో అగ్నిభయము, 19 వ యేట వాతజ్వర భీతి, 27 వ యేట శస్త్రవాహన భీతి, 64 వ యేట అపమృత్యు గండము గడచిన పూర్ణాయు ప్రమాణము 70 సంవత్సరములు.

పుష్యమి నక్షత్రమున జన్మించిన జాతకుడు మంత్రి, ప్రభువు, నీళ్ళు తెచ్చువాడు, పల్లెకారి, యోగి, అయియుండును. గనుల సంబంధమైన కిరసనాయిలు, పెట్రోలు, బొగ్గు మొదలగు వానితో వ్యాపారము చేయువాడును, వ్యవసాయము, ధర్మసంస్థలకు ఆధిపత్యము వహించువాడును, యింజనీరు, కారాగారములపై ఆధిపత్యము గలవాడును, ప్లంబరు, స్మశానములలో గోతులు త్రవ్వువాడుగానైనా కావచ్చును.

ఈ పుష్యమి నక్షత్రమున జన్మించిన స్త్రీ చూచుటకు అందముగా నుండు నదియు, పెద్దపనులు జయప్రదముగా నిర్వహించునదియు, ఊహాకల్పన గలదియు, మంచి సంతానము గలదియు, బ్రాహ్మణులు, దేవతల యొక్క భక్తి సంబంధమైన

పనుల యందు ఆకర్షించుట. విలాస భోగములతో నివసించుట. బంధుజనముతో సౌఖ్యము. స్నేహభావముతో నుండును.

ఈ నక్షత్రములో జన్మించిన వానికి శని వృషభములో సంచరించునపుడు స్త్రీల వల్లను, భార్యా అదృష్టము వల్ల ధనప్రాప్తి. శుభకార్యములవల్ల ఉల్లాసము. సింహ కన్యలలో శని సంచరించునపుడు జీనవహాని. పొత్తు నాశము. మీనములో సంచరించునపుడు తిలసంబంధ కర్మ. బంధునాశనము. ఋణము. క్రూరకార్యములు గలుగును. తక్కిన రాశులు సమఫలములు. ఇవిగాక పైన జెప్పిన రాశులలో శని యుండి వాని దశాభుక్తులు వచ్చిన ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ నక్షత్రమున జన్మించిన వానికి దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల చంద్ర దశ గురు భుక్తి శుక్రాంతరములో గాని. చంద్ర దశ బుధ భుక్తి రాహు అంతరములోగాని మారకము సంభవించును. మధ్యమాయు యోగము నిర్ణయమైన యెడల శుక్రదశలో మారకము సంభవించును. అల్పాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశలో గాని. శుక్రదశ ఆరంభము నందుగాని మారకము సంభవించును.

9. ఆశ్లేషా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫల విశేషములు

ఆశ్లేష - ఈ నక్షత్రము కర్కాటక రాశిలోనిది. కర్కాటకరాశ్యాధిపతి చంద్రుడు. ఈ నక్ష త్రాధిపతి లేక దశానాధుడు బుధుడు. ఈ బుధమహాదశ 17 సంవత్సరములు. జాతకుని యొక్క జనన కాలమునకు ఈ నక్షత్ర ప్రమాణము యెంత గతించునో 17 సంవత్సరములలో అంత ప్రమాణము బుధ దశలో జరిగిపోవును. మిగిలిన శేషము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును. దీని తరువాత వచ్చు కేతు దశ - 7 సంవత్సరములు. శుక్రదశ - 20. రవి దశ - 6, చంద్రదశ - 10. కుజదశ - 7. రాహుదశ - 18. గురుదశ - 16. శనిదశ - 19 సంవత్సరములు వరసగా అనుభవమునకు వచ్చును. ఈ నక్షత్రములో జన్మించిన జాతకునికి మొదటి సంవత్సరములో జ్వర భయము. 4 వయేట జంతుభీతి. 8 వ యేట అగ్ని. విష భయము. 11 వ యేట ప్రమాదము. శస్త్ర. జ్వర. అగ్నిభీతి. 27వ యేట క్రిమి కీటక భీతి. 30వ యేటఅండవాత భయము. 63వ యేట అపమృత్యు భయము. ఇవి దాటిన తరువాత పూర్ణాయువు 86 సంవత్సరములు. ఆశ్లేష చివరి 2 ఘడియలలో జననమైన దోషము. మొదటి పాదము శుభప్రదము. 2 వ పాదము శిశువుకు. 3 వ పాదము తల్లికి. 4 వ పాదము తండ్రికి దోషము.

ఈ నక్షత్రములో జన్మించిన జాతకుడు మాటలలో మంచి నేర్పరి. రహస్యముగా అధికారము చేయగల్గును. స్వామి కార్యము నిర్వహించుటలో ఆసక్తి. చాతుర్యము చూపించును. పెద్ద మన్ననలు. ఆదరణ పొందును. పరసంపర్కము. కామ గుణము అధికము. ఈ జాతకుడు గూఢమైన బుద్ధి గలవాడును. కృతఘ్నవచనములు పలుకువాడును. కోపము గలవాడును. దురాచారము గలవాడును అగును. నిష్కపటమైన వాడును. తొందర. చమత్కారము. హాస్యము. సూక్ష్మబుద్ధి గలవాడును. న్యాయము గలవాడును. అనేక విషయములలో ప్రవేశము

గల వాడును, మిక్కుటము, ధారాళముగా మాట్లాడువాడును, మంచి వ్రాతగాడును, యితర భాషలను తొందరగా నేర్చుకొనువాడును, ప్రతికల్పన చేయువాడును, పరిహాసము చేయువాడును, సంగీతము, కళలు, విద్య నేర్చుకొనవలెనను కుతూహలము గలవాడును, ప్రయాణముల యందు మక్కువ గలవాడును అగును.

ఈ నక్షత్ర మొదటి పాదములో జన్మించిన జాతకుడు మంచి పనులతో పేరుప్రతిష్టలు గడించి భాగ్యవంతుడు కాగలడు. మంచి దేహము, నిర్మల హృదయము, అభిమానము, వివేకము, ధర్మగుణము, సత్యశీలము, ధైర్యము గలవాడు కాగలుగును.

ఈ నక్షత్ర 2వ పాదములో జన్మించిన జాతకుడు కపటము, దురాలోచన, కఠినబుద్ధి, చపలత్వము, రోగముగలవాడై అల్ప కార్యములతో సంతోషపడు వాడగును.

3వ పాదములో జన్మించిన జాతకుడు అల్పబుద్ధి, కపటము, కోపము, సోమరితనము, అసత్యము, మొండితనము గలవాడై అన్యాయ మార్గముల ద్వారా అర్జించుచుండును.

4వ పాదములో జన్మించిన జాతకుడు తల్లి దండ్రులకు గూడ ద్రోహము తలపెట్టుచుండును. ఆశ, లోభగుణము యెక్కువ. ధనాపహరణ చేయుచుండును. ఇతరుల పోషణలో యున్న వారిని సేవించి జీవించుచుండును. ఇతనిని ఏదో ఒక వ్యాధి పీడించుచుండును.

ఆశ్లేషా నక్షత్రమునందు జన్మించిన స్త్రీ కపటము లేనిదియు, ప్రేమ లేనిదియు, దుఃఖముతో మనస్సు చలింప జేయునదియు, పని లేక సోమరితనము గలదియు, కఠినముగా మాట్లాడునదియు, తక్కువ పనులనైనా చేయునదియు, వృద్ధిపొందునదియు, మోసగుణము గలదియు, కృతజ్ఞత లేనిదియు నగును.

ఈ నక్షత్రమున జన్మించిన వానికి శని మీనములో సంచరించునపుడు జీవనదుల వద్ద సుఖజీవనము, వాని మూలముగా ధనలాభము, దేవి సంబంధమైన కార్యములు చేయగల్గును. మిధున కర్కాటక రాశులలో శని. సంచరించునపుడు జీవనహాని, పరదేశములలో విశేష సంచారము, దేహ సౌఖ్యము, ధనుర్మీనములలో శని సంచరించునపుడు విశేషకర్మలు చేయించుట, ఋణ విశేషము, వ్యాకులత్వము, జలభీతి, దారిద్ర్యము గల్గును. తక్కిన రాశుల సమఫలములు, ఇదిగాక పై స్థానము లలో శని యుండి వాని దశాభుక్తులు వచ్చిన ఈ ఫలములే తప్పక జరుగును.

వీని వృత్తులు ఆయుర్వేదము, మంత్ర విద్య, శిల్పము, యితరుల ఆస్తి ఆక్రమించు కొనుటకు ఆసక్తి, వేరులు, పండ్లు, విష జంతువులు, విషము మొదలగు వానితో వ్యాపారము, ఏజంటు, అమ్మకము దారుడు. సిరా, రంగులు తయారు జేయు వాడును, లేఖలు వ్రాయువాడును, లేఖలు తనిఖీ జేయువాడును, ఉపాధ్యాయుడును, రాయబారి, నూలు మిల్లుల యింజనీరు సహా యింజనీరు, నూలు వ్యాపారము చేయువాడును, కలములు, సిరా, పేపరు యేజంటును, జ్యోతిష శాస్త్రవేత్తయును, నర్సు, గణిత శాస్త్రజ్ఞుడునుయై యిందులో యేదేయొక వృత్తి యందు రాణించుచున్నాడు.

ఇది దీర్ఘాయు నక్షత్రము. ఇందు జన్మించినవారు విశేషముగా రాహు దశలో మారకము సంభవించును. జాతకమునందు ప్రబలమైన బాలారిష్ట అల్పాయు

యోగము ఉన్నయెడల జన్మించిన బుధదశలో అంత్యమందు శని భుక్తిలో మారకము సంభవించును.

10. మఖా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

మఖ - ఈ మఖా నక్షత్రము సింహరాశిలోనిదై యున్నది. సింహ రాశ్యాధిపతి రవి. ఈ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాధుడు కేతువు. కేతు మహాదశ 7 సంవత్సరములు. జాతకుని జననకాలమునకు మఖా నక్షత్రము యెంత ప్రమాణము గతించునో 7 సంవత్సరములలో అంత ప్రమాణము గతించి యుండును. మిగిలిన శేషము జాతకుని జననకాలముతో ప్రారంభ మగును. ఆ తరువాత శుక్రమహాదశ 20 సంవత్సరములు, రవి దశ - 6, చంద్రదశ - 10, కుజ దశ - 7 రాహుదశ - 18, గురుదశ - 16, శనిదశ - 19 సంవత్సరములు వరుసగా అనుభవమునకు వచ్చును. జాతకుడు జన్మించిన 6 నెలల లోపు వ్రణ భయము, 18 నెలలకు అగ్ని, శస్త్రభయము, 5వ యేట, 7వ యేట శీతజ్వరము, 10 వ యేట, 13 వ యేట, వాత పైత్య జ్వరము, 30 వ యేట వాత, గుల్మ, క్రిమి భయము, 68వ యేట, 84వ యేట జ్వర శస్త్రాదుల వలన గండము, ఇవి గడచిన పూర్ణాయువు 97 సంవత్సరములు.

మఖ మొదటి పాదములో జన్మించిన తండ్రికి, శిశువునకు దోషము, 3వ పాదము స్వల్పదోషము. 2 - 4 పాదములలో దోషము లేదు.

మఖ యే పాదములో జన్మించిన వాడైనా తేజోవంతుడై తండ్రిని అతిక్రమించి యుండును. గురుభక్తి, దైవభక్తి గలిగియుండును. కోపము యెక్కువ. వాదించ గలడు. బలమైన దవడలు గల్గి యుండును. బంధు వర్గమునకు ఉపకారిగా యుండును. కార్య నిపుణత్వము, కళాభిరుచి, ఆకర్షణ, ఉపాసన గల్గియుండును. ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు కామియును, పుష్పమునందు ఆసక్తి గలవాడును, భార్యకు లోబడి యుండు వాడును, మానము గలవాడును, ధనము గల వాడును అగును. నిష్కపటమైన బుద్ధి గలవాడును, నిశ్చయముగా చెప్పువాడును. జగడమందిచ్చు గలవాడును. చెణుపుగలగ కుందా చేసుకొనువాడును, శక్తివంతమైన వాడును, సాహసము గలవాడును, ఇంద్రియ వాంఛ గలవాడును, ఉద్రేకపూరితమైన వాడును, గర్వము గలవాడును, ఉత్సాహముతో నుండువాడును, ప్రజా ప్రయివేటు సంస్థలకు అధిపతిగా నుండదగిన వాడును, ఆటలలో న్యాయబుద్ధి గలవాడును, పెద్దవారితో స్నేహ భావముగా నుండువాడును, గొప్ప సంస్థను చేపట్టువాడును, సేవకులు, ధనము గల వాడును, జీవితము సుఖముగా గడుపుకొనువాడును, దైవభక్తి గలవాడును అగును.

మఖ మొదటి పాదములో జన్మించిన జాతకుడు పితృభక్తిగలవాడును కనులలో ఎరుపురేఖలు గలవాడును, కీర్తిగలవాడును, ధృడమైన శరీరము గల వాడును, ఉత్సాహవంతుడును అగును.

2వ పాదములో జన్మించిన జాతకుడు న్యాయమైన ఆర్జనగల వాడును. త్యాగశీలము విలాసజీవితము, అధికవ్యయము, ఏకాంత కర్మ, నేత్ర రుగ్మతలుగల వాడగును.

3వ పాదములో జన్మించిన జాతకుడు యుక్తాయుక్త విచక్షణ గలవాడును, నేర్పు, నైపుణ్యము, తెలివి తేటలు, యుక్తి, స్వాభిమానము, స్నేహశీలము గల వాడగును. తరచు ఆరోగ్యము మందగించును.

4వ పాదములో జన్మించిన జాతకుడు దంతరోగిగను, మాటకారిగను యుండును, నిపుణుడును, స్త్రీలకు యిష్టమైన వాడును, విషయలోలుడును, విద్యా వంతుడును అగును.

ఈ జాతకుడు మంత్ర, తంత్ర విద్యలయందు రాణించువాడును, పెద్ద ఫ్యాక్టరీల యొక్క కంట్రాక్టులు చేయుట, రసాయన మందులు తయారు జేయు వాడును, క్రిమినల్ న్యాయవాది, వైద్యుడుగను, గవర్నమెంటు సేవకుడుగను, నకిలీ వస్తువులు, చౌకరకము ఆభరణములు మొదలగునవి తయారు చేయువాడుగా యుండును.

మఖా నక్షత్రములో జన్మించిన స్త్రీ గౌరవము, సుఖము, సంపద, దైవ భక్తి, పెద్దలయందు గౌరవము గలదిగా యుండును. శీఘ్ర గ్రాహిణియు, ఎక్కువ సంపద గలదియూ, శత్రువులయందు దయ గలదియు, పుణ్యాత్మురాలును, గురువు బ్రాహ్మణులయందు భక్తిగలదియు, రాజ సౌఖ్యము అనుభవించునదిగా యుండును.

మఖా నక్షత్రములో జన్మించిన వానికి శని ధనుర్మకరములలో సంచరించునపుడు, బ్రాహ్మణ, నీచ ఉద్యోగ మూలమున ధనలాభము, సంతోషము, తులా వృశ్చికములలో సంచరించునప్పుడు ఋణవ్యాకులము, తిల సంబంధ కర్మలు, శత్రుత్వము, మహా క్రూరత్వము, మానహాని, మహాదారిద్ర్యము గలుగును. తక్కిన రాశులు సమఫలములు. ఇవిగాక పైన జెప్పిన స్థానములలో శనియుండి శని దశాభుక్తులు వచ్చిన ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ నక్షత్రములో జన్మించిన వానికి జాతకమున మధ్యమాయువు నిర్ణయమైన యెడల రాహుదశ, రాహుభుక్తి, రాహు అంతరములో గాని, రాహు దశ శని భుక్తి శని అంతరములోగాని మారకము జరుగును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల రాహుదశ, బుధ భుక్తి, రాహు అంతరములో గాని, రాహు దశ రవి భుక్తి బుధాంతరములోగాని, రాహుదశ కుజ భుక్తి రవి అంతరములో గాని మారకము సంభవించును. పూర్ణాయుయోగము గాని ప్రబలమైన దీర్ఘాయు యోగము గాని నిర్ణయమైన యెడల శనిదశ బుధ భుక్తి శని అంతరములో గాని, శనిదశ శుక్రభుక్తి బుధాంతరములోగాని మారకము సంభవించును. ప్రబల అల్పాయు యోగము నిర్ణయమైన యెడల శుక్రదశలో మారకము గలుగును.

11. పుబ్బా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

పుబ్బ (పూర్వ ఫల్గుని) - ఈ పుబ్బా నక్షత్రము సింహరాశి లోనిదై యున్నది. సింహరాశ్యాధిపతి రవి. పుబ్బ యొక్క అధిపతి లేక దశానాథుడు శుక్రుడు. వీని యొక్క మహాదశ 20 సంవత్సరములు. పుబ్బా నక్షత్ర జాతకులకు

శుక్రమహాదశతో జీవితము ప్రారంభమగును. జాతకుని జనన కాలము నకు పుబ్బా నక్షత్రము యెంత గతించెనో 20 సంవత్సరములలో అంతప్రమాణము గతించి యుండును. మిగిలిన శేషము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును. ఆ తరువాత రవి దశ - 6 సంవత్సరములు, చంద్రదశ - 10. కుజదశ - 7. రాహుదశ - 18. గురుదశ - 16. శనిదశ - 19 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. పూర్ణ ఆయు ప్రమాణము 90 సంవత్సరములు. మొదటి నెలలోను. 2-5-12-16-40 సంవత్సరములలో జాతకునికి జ్వరము, అగ్నిభయము, జలగండము సంభవించును. 50 వ యేట చెట్ల వలన. రాళ్ళ వలన గండము. 68 వ యేట అపమృత్యు భయము సంభవించును.

పుబ్బా నక్షత్రమున జన్మించిన జాతకుడు చపలుడును. కుచ్ఛితములైన కర్మలయందు ఆసక్తి గలవాడును. త్యాగ గుణము గలవాడును. ధడమైనవాడును కాముకుడును. భోగియును అగును. సంగీతకళలో నిపుణుడును. కవియును. ఉదార స్వభావము గలవాడును. మంచి హృదయము గలవాడును. విధేయుడును. సుఖముకోరువాడును. విలాసము. సౌకర్యము. సత్యము. తన కోర్కెలు సాధించువాడును అగును. నాట్యము. డ్రామాలు చూచుటకు కుతూహల పరుడై యుండును. చిత్రలేఖనములో రుచిగల వాడుగా యుండును. విలువైన ఆభరణములతో యున్న దుస్తులను ధరించుచుండును. మధురమైన మాటలు గలవాడును, కాంతిగల ఆకారము; తిరుగటు యందు ఆపేక్ష గలవాడగును. కళాభిరుచి, అలంకార ప్రీతి. యుక్తాయుక్త విచక్షణ జ్ఞానము. దానగుణము. స్నేహశీలము గల వాడగును. మాతృ సుఖము స్వల్పము.

ఈ నక్షత్ర మొదటి పాదమున జన్మించిన జాతకుడు వ్యాపారనిపుణత్వము కార్యసాధన. ధైర్య సాహసములు. దాతృత్వము గలవాడుగా యుండును.

2వ పాదమున జననమైన ఉత్సాహము, కీర్తి, సంపద, శుచి గలిగియుండును. పుంసత్వము తక్కువ. ఇతరులకు వీనివలన భయము. విచారము గల్గును.

3వ పాదములో జన్మించిన వారికి భార్యాబిడ్డలమీద అధిక ప్రేమ, శిల్ప నైపుణ్యము, శాస్త్ర విజ్ఞానము. గణిత ప్రజ్ఞ. సాధుప్రవర్తన. మంచి సంతతి. పదవి యుండును.

4వ పాదములో జన్మించిన వారికి సంతతి అధికము. ఆర్థిక సమస్యలు. కష్ట జీవితము. స్వల్ప సుఖము గలవాడగును.

ట్రాన్సుపోర్టు. రేడియో. సంగీతము. ప్రభువుల వద్ద సేవకావృత్తి. ప్రాచీన కళా ఖండములను రక్షించుట. సినిమాథియేటరు. స్టూడియో ఫోటోగ్రఫీ. పశు వైద్యుడు. రెవిన్యూశాఖ ఉద్యోగి. హోటలు. క్యాంటీను. గృహ నిర్మాణము. సుఖ రోగ వైద్యము. కారాగారము లేక స్త్రీల కళాశాలలో ఉద్యోగము. గ్లాసు వర్తకము. సిగరెట్లు తయారు చేయించు వాడుగా యుండును.

పుబ్బా నక్షత్రములో జన్మించిన స్త్రీకి సంతానము. సంపద. శత్రు విజయము. కళానైపుణ్యము గల్గి యుండును. అందముగా యుండునదియు. యోగ్యులైన బిడ్డలు గలదియు. బైటకు చట్టబద్ధముగా కనుపించునదియు. వస్తువుల

లావాదేవీలలో తెలివి గలదియు, శాస్త్రముల యందు మక్కువ గలదియు, వాక్కులలో ఆకర్షణ గలదియు, పవిత్రమైన పనుల యందు విశ్వాసము, కృతజ్ఞత గలదిగా యుండును.

పుబ్బా నక్షత్రమునందు జన్మించిన వారికి శని తులా వృశ్చికములలో తిరుగునపుడు ప్రభు, స్త్రీ, ఉద్యోగమువల్ల ధనలాభము, సింహ కన్యలలో తిరుగునపుడు ఋణము వల్లను, తిల సంబంధమగు కర్మవల్ల వ్యాకులము, మిధునములో శని యున్న బంధునాశనము, కుంభములో శనియున్న జీవనహీనము, భాగ్యహీనము, దారిద్ర్యము గలుగును. తక్కిన రాశులలో సమఫలములు, అవిగాకపైన చెప్పబడిన స్థానములలో శని యుండి శని దశాభుక్తులు వచ్చిన ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ నక్షత్రమున జన్మించిన వారికి బాలారిష్టములేదు. ఈ నక్షత్రము యొక్క 1-2-3 పాదములు దీర్ఘాయువునిచ్చును. ఈ నక్షత్రము 1-2 పాదములలో జన్మించిన శనిదశ బుధ భుక్తి శని అంతరములోగాని, శనిదశ శుక్ర భుక్తి శని అంతరములోగాని, శనిదశ శుక్ర భుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును. ఈ నక్షత్రము యొక్క 4వ పాదమున జన్మించిన వారికి బుధ దశలో మారకము సంభవించును. ఈ నక్షత్ర నాల్గవ పాదమున జన్మించిన వారికి జాతకమున అల్పాయు యోగము నిర్ణయమైన చంద్రదశలోగాని, రాహుదశలో గాని, మారకము గల్గును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన శని దశలోగాని, బుధదశలో గాని మారకము గల్గును.

12. ఉత్తరా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

ఉత్తర (ఉత్తర ఫల్గుని) - ఈ ఉత్తర మొదటి పాదము సింహరాశి యందును, మిగిలిన మూడు పాదములు కన్యారాశి యందుండును. కన్యా రాశ్యాధిపతి బుధుడు, ఉత్తర అధిపతి లేక దశానాధుడు రవి. వీని యొక్క మహాదశ 6 సంవత్సరములు. జన్మనక్షత్రము ఉత్తరయైన వారికి రవి దశతో వారి జీవితము ప్రారంభమగును. జాతకుని జనన కాలమునకు ఉత్తర నక్షత్రము యెంత గతించి యుండునో అంత ప్రమాణము రవి దశ 6 సంవత్సరములలో అంతకాలము గతించును. మిగిలిన శేషము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును. ఆ తరువాత చంద్రదశ 10 సంవత్సరములు, కుజదశ - 7, రాహుదశ - 18, గురుదశ - 16, శనిదశ - 19, బుధ దశ - 17, కేతుదశ - 7, శుక్రదశ - 20 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. అయితే మంచి ఆయుర్దాయము వుంటెనే తప్ప బుధ, కేతు, శుక్రదశలు అనుభవమునకు రావు. పూర్ణ ఆయు ప్రమాణము 80 సంవత్సరములు. జాతకుడు జన్మించిన 4 వ రోజు జ్వరభయము, 3 వ నెలలో వాత భయము, 5 వ యేట జంతు భీతి, 30వ యేట అగ్ని ప్రమాదము, 60వ యేట అపమృత్యుగండము సంభవించును.

ఉత్తరా నక్షత్రమునందు జన్మించిన వాడు మానియును, కృతజ్ఞుడును, విద్వాంసుడును అగును. తెలివి గలవాడును, ఉపాయము, నేర్పు గలవాడును

వ్యాపార మనస్సు గలవాడును, చదువునందు ఆసక్తిగల వాడును, బుద్ధిబలము గల వాడును. గణిత శాస్త్రము లేక యింజనీరింగు. జ్యోతిష శాస్త్రము. ఖగోళశాస్త్రము బాగా తెలిసిన వాడును. తెలివి. సందిగ్ధము. నిపుణత. రాజనీతి. వాగ్ధాటి. చదువరియై యుండును. కీర్తి గౌరవము లందు ఆపేక్ష. అధికార పూర్వకము. డంబము. పెత్తనము. చురుకుదనము. సంతోషము. ఉదారము గల వాడుగా యుండును. ఉత్తర ఫల్గుణీ నక్షత్ర జాతకునికి స్వాభిమానము. రోషము అధికము. అన్ని పనులు సమర్థతతో నిర్వహించెదరు. శాస్త్ర విజ్ఞానము గాని. పాండిత్యముగాని. కళా నైపుణ్యముగాని యుండును. ధర్మ చింత. యుక్తి. నేర్పు. వినయము యుండును. యదార్థవాది యగును. శత్రువులను జయించ గల్గును. మహిళలకు యిష్టుడు కాగలడు. ఉష్ణశరీరము గలవాడును. ఏదో యొక రుగ్మత. స్త్రీ వ్యసనము యుండవచ్చు. స్వల్ప సౌఖ్యము గలవాడగు చున్నాడు.

ఉత్తర మొదటి పాదములో జన్మించిన వానికి కావ్యముల మీద కవిత్వ. సాహిత్యము. ప్రబంధముల మీద అభిరుచి యుండును. సాధువర్తన. వినయ. విధేయతలు. శాస్త్ర విజ్ఞానము. సత్యవాదము. పరాక్రమము. పరిశుద్ధ హృదయము గలవాడగును. బంధుప్రీతి. రచయిత. శాస్త్రవేత్త. మంచి పేరుప్రతిష్టలు గడించ గల్గును. వాత రోగములకు గురియగును.

ఉత్తర రెండవ పాదమున జన్మించిన జాతకుడు చపలత్వము. లోభము. అస్థిత్వము, అనారోగ్యము, నెమ్మది, సోమరితనము. ఏకాగ్రత. వినయము లౌకిక జ్ఞానము. దూరదృష్టి. ప్రయోజన దృక్పథము గలవాడగును. ఆర్థిక సమస్యల వలన ఉన్నత స్థితికి వచ్చుట కష్టము.

ఉత్తర మూడవ పాదములో అనగా కుంభ శని నవాంశలో జన్మించిన జాతకుడు హాస్య నిపుణుడు. విమర్శకుడు. డాంబికుడు. వితండవాది. గర్వము. అహంకారము అధికము. అప్పుడప్పుడు పశుప్రాయముగా ప్రవర్తించును. చేసిన పనులు మరువడు. ఎల్లప్పుడు శుచిగా యుండును. స్నేహప్రియుడు.

ఉత్తర నాల్గవ పాదములో అనగా మీన గురు నవాంశలో జన్మించిన జాతకుడు పుత్రవంతుడు. విద్యానిలయ సంపన్నుడు. చేసిన మేలు మరువని వాడు. హాస్య నిపుణుడు. విమర్శకుడు. దైవభీతి ఆధ్యాత్మిక చింతన. ఎల్లప్పుడు యితరులకు ఉపకారము చేయుచుండువాడగుచున్నాడు.

ఉత్తరా నక్షత్రమున జన్మించిన వానికి ప్రభుత్వములో యేదో యొక ఉద్యోగము. పారిశ్రామికము. మెడికల్. డిఫెన్సు. న్యాయ. పెద్ద వ్యాపారము. గుండె జబ్బులలో ప్రావీణ్యత. విద్యాశాఖ. గవర్నరు. ఉపాధ్యాయుడు. కెమికల్. యింజనీరు. కంట్రాక్టరు. రాయబారి. రిజిష్టారు మొదలగు వానిలో రాణించును.

ఉత్తరా నక్షత్రమున జన్మించిన స్త్రీ యింటి పనుల యందు నేర్పరితనము గలదియు. నిలకడ మనస్సు గలదియు. చట్టబద్ధమైన నీతి సూత్రములను పాటించు నదియు. మంచి పనులకు కట్టుబడి యుండునదియు. వివాదము లేనిదియు. రోగము లేనిదియు నగును.

ఉత్తరా నక్షత్రమున జన్మించిన జాతకునికి శని వృషభములో తిరుగు నపుడు చతుష్పాద జీవములవలన ధన లాభము గలుగును. మిథున

కర్కాటకములలో శని సంచరించునపుడు బంధు సంకటనలు, కర్మము, ఋణము, ధనుస్సులో తిరుగునపుడు జీవనాశము, హీన జీవనము గలుగును. తక్కిన రాశుల యందు సమఫలములు, పైన చెప్పిన స్థానములలో శని యుండి శని దశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ ఉత్తరా నక్షత్ర 1వ పాదమునందు జన్మించిన జాతకునికి బాలా రిష్టములేని యెడల దీర్ఘాయువు గలుగును. వీనికి అల్పాయువు మధ్యమాయువులు లేవు. శనిదశ బుధ భుక్తి శని అంతరములోగాని, శనిదశ శుక్ర భుక్తి బుధాంతరము లో గాని మారకము సంభవించును. ఈ నక్షత్రము 2-3-4 పాదములలో జన్మించిన వారికి దీర్ఘాయు, యోగము నిర్ణయించ బడిన బుధ దశలో మారకము సంభవించును. మధ్యమాయుయోగము నిర్ణయమైన గురుదశ బుధ భుక్తిలో గాని, గురుదశ శుక్రభుక్తిలో గాని, గురుదశ రాహుభుక్తిలో గాని, గురుదశలోనే మారకము సంభవించును. ఈ నక్షత్రము 2-3-4 పాదములలో జన్మించిన తులారాశిలో కుజుడుగాని, రాహువుగాని యుండి చంద్రుడు గూడబలహీనుడైయున్న ప్రబలమైన అల్పాయు యోగము నిర్ణయమైన అట్టివానికి రాహుదశలో మారకము సంభవించును.

13. హస్తా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

హస్త - ఈ హస్త నక్షత్రము కన్యరాశిలోనిది, కన్య రాశ్యాధిపతి బుధుడు. ఈ నక్షత్రమున కధిపతి లేక దశానాధుడు చంద్రుడు. ఈ హస్తనక్షత్రములో పుట్టిన వారికి చంద్రదశలో జీవితము ప్రారంభ మగుచున్నది. వీని యొక్క మహాదశ 10 సంవత్సరములు. జాతకుని జనన కాలమునకు ఈ హస్త నక్షత్ర ప్రమాణము యెంత గతించి యుండునో చంద్ర మహాదశ 10 సంవత్సరములలో అంత ప్రమాణము గతించియుండును. మిగిలిన శేషకాలము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును. తరువాత కుజదశ - 7 సంవత్స రములు, రాహుదశ - 18, గురుదశ - 16, శనిదశ - 19, బుధ దశ - 17, కేతుదశ - 7, శుక్రదశ - 20 . సంవత్సరములు అనుభవమునకు వచ్చుచుండును. ఈ హస్తా నక్షత్రము 1-2-4 పాదములలో జాతకుడు జన్మించిన శుభము. 3వ పాదములో మగ శిశువు జనన మైన తండ్రికి, ఆడ శిశువు జననమైన తల్లికి దోషము కనుక సామాన్య శాంతి అవసరము. గ్రహణ సమయములలో జననమైన ఈ నక్షత్రమునకు శాంతి అవసరము. ఈ నక్షత్రములో జన్మించిన జాతకునికి మొదటి సంవత్సరములో జ్వర గండము, 3 వ యేట శత్రుభయము, ధనవ్యయము, 6వ యేట అపమృత్యు గండము, 10వ యేట శత్రు భీతి, 22వ యేట రక్తపైత్య భయము, 40వ యేట శత్రుభయము లేక స్త్రీ మూలక ప్రమాదము, పైత్య ప్రకోపము, 60 యేట గండము, ఇవి దాటితే పూర్ణ ఆయు ప్రమాణము 88 సంవత్సరములు.

ఈ రాశ్యాధిపతి బుధునికి రవి శుక్రులు మిత్రులు, కుజ గురు శనులు సములు, చంద్రుడు శత్రువు. ఈ నక్షత్రమునకు అధిదేవత సూర్యుడు. ఈ హస్తా నక్షత్రములో జన్మించిన జాతకునికి మంచి కీర్తి, గౌరవము, గాంభీర్యము, విద్య,

సంపద, నైపుణ్యము, పెద్దల పట్ల గౌరవము, దైవభక్తి, ఉపకార గుణము, ధైర్యము మహిళలను ఆనందము గలిగించే స్వభావము, శత్రు జయము, భార్య విషయమై కొంత విచారము సంభవించుచున్నది. ఈ జాతకుడు కామ ధర్మము నందాసక్తి గలవాడును, ప్రాజ్ఞుడును, ధనము గలవాడును, వేదములు తెలిసినవాడును, వ్యాపారస్తుడు, శక్తివంతమైన మనిషి, శ్రద్ధతో ఒళ్ళు వంచి పనిజేయువాడు, సిగ్గు బిడియములు లేనివాడు, త్రాగుడుపై అభిరుచి గలవాడు, కనికరము లేనివాడును అగుచున్నాడు. ఉత్సాహము, ధృఢ సంకల్పము గల్గియుండును.

హస్తా నక్షత్రము మొదటి పాదములో జన్మించిన వానికి కొంత అహంకారము, వ్యసనములు, స్త్రీ లోలత, శరీర బలము, శత్రు విజయము గల వాడగును. నవాంశ రాశికి అధిపతి మేషకుజుడు.

హస్త రెండవ పాదమున జన్మించిన జాతకుడు అనగా వృషభ శుక్ర నవాంశలో జన్మించిన వానికి మాటలలో మృదుత్వము, నెమ్మది, సంగీతము, లలిత కళల మీద అభిరుచి గలుగును. శత్రువులుండరు. మాతృ సుఖము లోపించును. వీని గుణములు మంచివి. పలుకుబడి గలవాడగును.

హస్త మూడవ పాదము అనగా మిథున బుధ నవాంశలో జన్మించిన జాతకుడు వ్యాపారములో నిపుణత్వము, పితృసౌఖ్యము లోపించుట, విలాసములు, లౌకిక జ్ఞానము, భోగవిలాసము అధికముగా యుండును.

హస్త నాల్గవ పాదము అనగా చంద్ర నవాంశలో జననమైన వానికి మంచి నడవడి, మృదు స్వభావము, గౌరవము, స్వాభిమానము, మాతృవర్గమునకు ఉపకారము చేయు గుణము, మంచి శరీర కాంతి, సౌఖ్యము, సంపద, కించిత్ కోపము, కార్య నిర్వహణ సమర్థత యుండును.

ఈ నక్షత్రములో జన్మించిన వాని వృత్తి రథ సారథిగను, ఏనుగుల సారథిగను, అమ్మకము చేయువాడు, వర్తకము, సముద్ర యానము, సమాచారము తొందరలో చేరవేయువ్యాపారము, ఓడలలో సరుకు రవాణా చేయు వ్యాపారము, సరుకు దిగుమతి, యేజంటు, గుడ్డలు, నూలు, యింజనీరు, వంతెనలు, డ్యాములు, కాల్వలు, సిరా తయారీ, న్యాయవాది, శానిటరీ యింజనీరు, ఎగుమతి దిగుమతి, కళాకారుడు, రంగుపనివాడు, రాయబారి, సమాచారము చేరవేయువాడు, రాజ్యతంత్రజ్ఞుడుగా రాణించును.

హస్తలో జన్మించిన స్త్రీ యే పని యందైనను నిపుణత గలదియు, అందమైన నేత్రములు, కర్ణములు గలదియు, మంచి స్వభావము గలదియు, అన్ని విధముల నేర్పరి తనము గలదియు, యోగ్యత, చురుకు తనము గలదియు, ఆరోగ్యము, సౌఖ్యము గలదియు, బాధలు సహించునదిగా యుండును. హస్తా నక్షత్రములో రజస్వల అయిన స్త్రీకి పుత్ర సంతతి కలుగును.

హస్తా నక్షత్రములో జన్మించిన వానికి శని మిథునములో సంచరించుచున్నపుడు వర్తక మూలకముగా వైశ్య శూద్రుల ద్వారా మంచి ఉద్యోగలాభము, సర్వకార్య జయము, కన్యాతులలో తిరుగునపుడు జీవనహాని, సొత్తుల కుదువ, స్త్రీ మూలకముగా ప్రాణసంకటము, బుద్ధి నాశము, స్థానభ్రంశము, మేషములో తిరుగునపుడు ఋణబాధ, బంధునాశనము, తిలసంబంధ కర్మ,

మనోవ్యాకులత గలుగును. తక్కిన రాశులు సమఫలములు. ఇవిగాక పైన చెప్పిన స్థానములలో శని యుండి దశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ హస్తా నక్షత్రములో జన్మించిన వానికి దీర్ఘాయు యోగము నిర్ణయమైన బుధదశలో మారకము సంభవించును. మధ్య మాయువు నిర్ణయమైన గురుదశ బుధ భుక్తి శుక్రాంతరములోగాని, గురుదశ శుక్ర భుక్తి బుధ రాహు అంతరములలో గాని, గురుదశ రాహు భుక్తి శుక్రాంతరములో గాని గురు దశలోనే మారకము సంభవించును.

14. చిత్తా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు.

చిత్త - ఈ నక్షత్రము యొక్క మొదటి రెండు పాదములు కన్యారాశిలోనివి. మిగిలిన 3-4 రెండు పాదములు తులారాశికి సంబంధించినవై యున్నవి. కన్యారాశ్యాధిపతి బుధుడు. తులా రాశ్యాధిపతి శుక్రుడు. చిత్తా నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాథుడు కుజుడు. జాతకుని జనన కాలమునకు చిత్తా నక్షత్రము యెంత ప్రమాణము గతించి యుండునో కుజదశ యైన 7 సంవత్సరములలో అంత ప్రమాణము గతించి యుండును. మిగిలిన కుజదశా శేషము జాతకుని జననకాలముతో ప్రారంభమగును. ఆ తరువాత రాహుదశ 18 సంవత్సరములు, గురుదశ - 16, శనిదశ - 19 , బుధదశ - 17, కేతుదశ - 7, శుక్రదశ - 20. సంవత్సరములు అనుభవమునకు వచ్చును. గండములు గడచిన వెనుక జాతకుని పూర్ణాయువు 80 సంవత్సరములు. దీర్ఘాయువు వుంటేనే తప్ప బుధ, కేతు, శుక్ర దశలు అనుభవమునకు రావు. జాతకుడు జన్మించిన తరువాత 5 వ సంవత్సరములో అగ్నిభయము, 8 వ యేట చతుష్పాత్ జంతు భీతి, 20వ యేట శస్త్ర భీతి, 25వ యేట అనేక కంటకములు, తులారాశిలో సూర్యుడుండగా శుక్లపక్ష దశమి ఆదివారము చిత్తా నక్షత్రము యున్న దినమున సూర్యోదయాది 14 ఘడియలకు అనగా షుమారు 12 గంటలకు అపమృత్యు గండము సంభవించును.

చిత్తా నక్షత్రము జన్మించిన జాతకుడు అధికముగా దాచబడిన సత్య భావము నందాసక్తి గలవాడును, మానము గలవాడును, పరస్త్రీల యందాసక్తి గల వాడును అగును. హాస్యముతో గూడిన వాడును. నిపుణత గలవాడును, అనుభవము గలవాడును, వ్యాపారసరళి గలవాడును, సంతోషముతో నుండు వాడును, ధైర్యవంతుడును, శక్తివంతుడును, చురుకు లేక తొందరపాటు గలవాడును, ఎత్తి పొడుపు మాటలు గలవాడును, తర్కించు స్వభావము గలవాడును, సహనములేని వాడును, ఆగ్రహించు వాడును, అధికముగా పనిచేయువాడును, కోపము తెప్పించు స్వభావము గలవాడై యున్నాడు రసాయన శాస్త్రమునందు ప్రేమ గలవాడును, మంచిదృష్టి గలవాడును, సహజ జ్ఞానము గలవాడును, అధికరుచులు కోరువాడును వాంచ గలవాడును అగును. సర్వజన ప్రియుడును, సుగంధ ద్రవ్యములు, పుష్పములు, అలంకార భూషణములపై ఆసక్తి గలవాడును, స్త్రీలకు యిష్టుడును, విలాస ప్రియుడును, మృదు సంభాషణ

గలవాడును, కాముకుడును, విశాల వక్షము, పొడవైన పాదములు, శాస్త్ర విజ్ఞానము, భోగభాగ్యములు అనుభవించగలడు. ఏదో ఒక అనారోగ్యము వుండగలదు.

ఈ నక్షత్రము మొదటి పాదములో జన్మించిన వానికి సింహరవి నవాంశ. ఉగ్రస్వభావము, చలనత్వము, లోక జ్ఞానము, శాస్త్రవిజ్ఞానము, ధైర్యము, అధికారుల సేవలో ఉద్యోగములలో ఆసక్తి, ఏకాగ్రత, సాధుశీలము, మంచి నడవడి మంచి పదవి, విమర్శలు, వ్యాఖ్యానములు చేయుటలో నేర్పు యుండును.

రెండవ పాదములో జన్మించిన వారు కన్యా బుధ నవాంశ అగును. క్రయ విక్రయ వ్యాపారములలో నైపుణ్యము, స్వాభిమానము, మాటలలో మృదుత్వము, స్త్రీలకు వశ్యుడగుట, సంతానము కలగటము-కష్టముగా నుండును.

మూడవ పాదములో జన్మించిన తులా శుక్ర నవాంశ అగును. మంచి తెలివి తేటలు, పాండిత్యము, విద్య, శాస్త్ర విజ్ఞానము, పరాక్రమము, రోషము, పౌరుషము, కళాభిలాషి, కళలలో నైపుణ్యము, గొప్ప ఉత్సవాలు, విద్వాంసుల యందు గౌరవము, ఆసక్తి, శత్రుజయము, కీర్తి సాధన గల వాడగును.

నాల్గవ పాదములో జన్మించిన వృశ్చిక కుజనవాంశ అగును. ఈ జాతకునికి సంతతి అధికము. పనులు ప్రారంభించి ఫలితము లభించే సమయానికి ఆ పనులు మధ్యలో విడిచి పెట్టబడును. అసూయ, ద్వేషాలవల్ల మనశ్శాంతి లోపించును. చేసిన మేలు మరచే స్వభావము గలదు. గొప్ప ధైర్యము, పరాక్రమము, చౌర్య గుణము, దుఃఖశీలము, శుభ్రత, సౌందర్యారాధన, కళాభిరుచి, జనాకర్షణ గలిగి యుండును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు మెకానికల్ యింజనీరు, బ్రోకరు, బిల్డింగు కంట్రాక్టరు, క్రిమినల్ లాయరు, పన్నులు విధించు డిపార్టుమెంటు సేవకుడు, ఫ్యాక్టరీ, ఇండస్ట్రీ, సర్జన్, వ్యాపారము, రసాయనశాస్త్రవేత్త, మిలిటరీ, డిఫెన్సు, వివాహముల రిజిష్ట్రారు, పెండ్లిండ్ల బ్రోకరు, క్రీడల సామగ్రి, రేడియో, టెలివిజన్, మిషన్‌కుట్టు పనివాడు, సిగరెట్టు తయారుచేయువాడు, డాక్టరు మొదలగు వృత్తులలో రాణించును.

చిత్తా నక్షత్రమున జన్మించిన స్త్రీ అందమైనదియు, క్షీణ చంద్రుని 14 వ దినముకాని చిత్తా నక్షత్రమునందు పుట్టిన స్త్రీ వింత ఆభరణములు ధరించువదిగా యుండును. క్షీణ చంద్రునివైపు నున్న చిత్తా నక్షత్రమునందు బుట్టిన విషకన్య యగును. వృద్ధి చంద్రునివైపు నున్న చిత్తా నక్షత్రము నందు బుట్టిన స్త్రీ పేదరాలును, కురచ, దుష్టవర్తనగలదిగా యుండును.

చిత్తా నక్షత్ర దినమున ప్రథమ రజస్వల అయిన స్త్రీకి పుత్ర సంతానము యుండును. మంచి రూపము, సుఖము, సౌకర్యము, నగలు, తల్లి దండ్రుల అభిమానము, ఆదరణ, దాంపత్య జీవనము అనుకూలముగా యుండును.

చిత్తా నక్షత్రములో జన్మించిన వానికి శని మేషములో తిరుగునపుడు ప్రభువుల వాక్సహాయము బొంది భూములు, అరణ్యములు, కొండల సమీపములో ధనలాభము, ఉద్యోగము, సంతోషము గల్గును. కర్కాటకములో శనియున్నపుడు జీవనహాని, క్రూరజీవనము, మకర కుంభములలో శని సంచరించునపుడు దాయాది నాశము, ఋణబాధ, పితృ కర్మ గలుగును. తక్కిన రాశులు సమఫలములు.

ఇవిగాక పైన చెప్పిన స్థానములలో శని యుండి శని దశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

చిత్తా నక్షత్రము యొక్క 1-2 పాదములలో జన్మించిన వారికి జాతకము నందు దీర్ఘాయు యోగము నిర్ణయమైన బుధదశ, బుధభుక్తిలోగాని, బుధదశ గురుభుక్తిలోగాని మారకము సంభవించును. దీర్ఘాయుయోగము లేని యెడల గురుదశ గురుభుక్తిలో గాని, గురుదశ బుధభుక్తిలో గాని, గురుదశ శుక్రభుక్తిలో గాని గురుదశ రాహుభుక్తిలోగాని మారకము సంభవించును. ఈ నక్షత్రము 3-4 పాదములలో జన్మించిన వారికి బాలారిష్టములేదు. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల బుధ దశలో మారకము గల్గును. మధ్యమాయు యోగము నిర్ణయమైన శనిదశ బుధ భుక్తి శని అంతరములోగాని, శనిదశ శుక్రభుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును. అల్పాయు యోగము నిర్ణయమైన యెడల రాహుదశ కుజభుక్తి రవి అంతరములో మారకము సంభవించును.

15. స్వాతీ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడి ఫలములు

స్వాతి - ఈ స్వాతీ నక్షత్రము తులరాశిలోనిది. ఈ తులారాశికి అధిపతి శుక్రుడు. ఈ నక్షత్రమునకు అధిపతి లేక దశానాథుడు రాహువు. ఈ నక్షత్రములో జన్మించిన వానికి జీవితము రాహుదశతో ప్రారంభమగును. జాతకుని జన్మకాలమునకు ఈ నక్షత్ర ప్రమాణము యెంత గతించి యుండునో రాహుదశ 18 సంవత్సరములలో అంత ప్రమాణము గడచి యుండును. మిగిలిన శేషము జాతకుని జనన కాలమునుండి ప్రారంభ మగును. రాహుదశ శేషకాలము ముగిసిన వెంటనే వరుసగా గురుదశ - 16, శనిదశ - 19, బుధదశ - 17, కేతు దశ - 7, శుక్రదశ 20 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. ఈ జాతకునికి జన్మించిన 8 వ దినము జ్వరము, 4 వ యేట వాత జ్వరము, 8 వ యేట రోగభీతి, 12 వ యేట అపమృత్యుభయము, 30 వ యేట వాత జ్వరభీతి, 45 వ యేట అపమృత్యు భయము, 90 సంవత్సరములు పరమాయుర్దాయము.

ఈ నక్షత్రములో పుట్టిన జాతకుడు స్వతంత్రుడు, బుద్ధిమంతుడు, ధైర్యవంతుడు, పెద్దలపట్ల గౌరవము, నమ్రత, అనేక భోగభాగ్యములు అనుభవించ గలడు. బంధు ప్రేమ, కీర్తి, విశాల హృదయము గలిగియుండును. దేవ బ్రాహ్మణులకు ప్రియమును జేయువాడును, భోగము గలవాడును, ధనము గలవాడును, మంద బుద్ధి గలవాడును, జాలి స్వభావము గలవాడును, నిజాయితీయైన వాడును, నిష్కపట బుద్ధిగలవాడును, మర్యాద గలవాడును, వివేకవంతుడును, సహజ జ్ఞానము గలవాడును, గ్రహింపు శక్తి గలవాడును, పోల్పుగుణములు గలవాడును, ఔదార్యము గలవాడును, మెత్తని స్వభావము గలవాడగును.

స్వాతీ నక్షత్ర మొదటి పాదములో అనగా ధనుస్సు గురు నవాంశలో జన్మించిన ధీరత్వము, మాటనేర్పు, వక్తృత్వము, సర్వజ్ఞత గలవాడగును.

రెండవ పాదములో అనగా మకర శని నవాంశలో జన్మించిన ధర్మవర్తన, మూర్ఖత్వము, ఎల్లప్పుడు రహస్యమైన పనులు నిర్వహించుటలో నైపుణ్యము, పరుల కార్యములు నిర్వహించే ఆసక్తి గలిగి యుండును.

మూడవ పాదము కుంభ శని నవాంశలో జన్మించిచన వారికి శత్రు ద్వేషము, మొండితనము, కోపము, కుటిల వర్తన, శూరత్వము, దుబారాతనము యుండును.

స్వాతి 4వ పాదము మీన గురు నవాంశలో జన్మించిన వారికి పెద్దలవల్ల గౌరవము, విధేయత, అభిమానము, మంచి నడవడి, రోషము, గర్వము, చాపల్యము, సాధువర్తన సంపన్నుడు కాగల్గును.

నకిలీ వస్తువులతో చులకనగా కదిలెడు వాహనము, ఆటోవాహనము, ట్రాన్సుపోర్టు, టూరిస్టు, సంగీతము, డ్రామా, శిల్పము, రంగుపని, అలంకారము, వైద్యశాలలో ఉద్యోగము, న్యాయస్థానాధిపతి, కవి, బాయిలెట్లు తయారుచేయువాడు, రసాయన శాస్త్రవేత్త, ఫ్యాన్సీ వస్తువులు, బేకరి, తయారైన దుస్తులు, సేవకా వృత్తి, ప్లాస్టిక్, మైకా, తోలు వస్తువులు, వంటచేయువాడు, సిల్కు వస్తువులు మొదలగు నవి, పక్షి, జింక, అశ్వము, కాయధాన్యములు, చిక్కుడుకాయలు, మొదలగు వ్యాపార వృత్తులలో రాణించును.

స్వాతి నక్షత్రమున జన్మించిన స్త్రీ నెమ్మది, మనోహరమైనదియును, ఎల్లప్పుడు బిడ్డల మధ్యనుండునదియు, మంచి సంపద గలదియు, నీతి నిజాయితీ గలదియు, పేరు ప్రతిష్టగలదియు, స్త్రీ స్నేహితులు గలదియు, వాహనము గలదియు, శత్రువులను జయించునదిగా యుండును. ఈ నక్షత్ర దినమున రజస్వల అయిన కన్య మంచి నడవడి కలిగి సౌభాగ్యవతి అగును.

స్వాతీ నక్షత్రములో జన్మించిన వానికి శని మకర కుంభములలో నుండెనేని జీవనది సమీపమున నీచులు, శూద్రులు, ఉద్యోగము ద్వారా మంచి ధనలాభము, వృశ్చికములో సంచరించునపుడు ఋణబాధ, వ్యాకులము, బంధునాశనము, వృషభములో శని సంచరించునపుడు బుద్ధి వినాశము, చతుష్పాత్ జీవముల నాశము, జీవనహాని గల్గును. ధనుస్సులో శని సంచరించునపుడు పైతృక కర్మ గలుగును. తక్కిన రాశులు సమఫలములు. ఇవిగాక పైన జెప్పిన స్థానము లలో శని యుండి శని దశాభుక్తులు వచ్చిన ఈ ఫలములే తప్పక జరుగును.

స్వాతీ నక్షత్రమునకు బాలారిష్టము లేదు. ఈ నక్షత్రమున జన్మించిన వారికి అల్పాయు యోగము యున్న *రాహుదశ కుజభుక్తి రవి అంతరములో మారకము సంభవించును. మధ్యమాయు యోగము నిర్ణయమైన బుధదశ రాహుభుక్తిలోగాని, బుధదశ గురుభుక్తిలో గాని, బుధ దశ శని భుక్తిలోగాని మారకము సంభవించును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల శుక్ర దశలో మారకము సంభవించును.

16. విశాఖ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

విశాఖ - విశాఖ నక్షత్ర మొదటి మూడు పాదములు తులా రాశికి సంబంధించినవియై యున్నవి. తులా రాశ్యాధిపతి శుక్రుడు. విశాఖ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాధుడు గురుడై యున్నాడు. ఈ గురుమహాదశ -16

సంవత్సరములు. ఈ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క జీవితము గురుమహా దశతో ప్రారంభమగుచున్నది. జాతకుని యొక్క జనన కాలమునకు విశాఖ నక్షత్రము ప్రమాణము యెంత గతించుచున్నదో గురుమహాదశ 16 సంవత్సరములు కాలములో అంత ప్రమాణము గతించుచున్నది. మిగిలిన శేషము జాతకుని జనన కాలమునుండి ప్రారంభ మగుచున్నది. ఈ కాలము గతించిన తరువాత శనిదశ - 19 సంవత్సరములు, బుధదశ - 17, కేతు దశ - 7, శుక్రదశ - 20, రవిదశ - 6, చంద్రదశ - 10, కుజదశ - 7 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. పూర్ణాయువు 97 సంవత్సరములు. ఈ జాతకుడు జన్మించిన 5వ యేట నేత్ర రోగము 13 వ యేట వాతపైత్య జ్వరము, 33 వ యేట శస్త్రభయము గలుగును. ఏ సంవత్సరము నందైననూ ధనుర్మాసములో శుక్లపక్షచతుర్థి ఆదివారము విశాఖ నక్షత్రమై యున్న సూర్యోదయము నుండి 14 ఘడియల సమయములో ఉదరరోగము. కడుపు నొప్పి ,వలన అపమృత్యు గండము యుండును.

ఈ విశాఖ నక్షత్రమున జన్మించిన జాతకుడు గర్వము గలవాడును, భార్యకు లోబడినవాడును, శత్రువులను జయించువాడును, ఆకర్షణ గల దేహము దేవులయందు భక్తి గలవాడును, మంచి ప్రవర్తన, మర్యాద, సౌశీల్యము గలవాడును, సోదరులు గలవాడును, సర్వవ్యాప్తమైన ప్రేమగలవాడును, సాధారణ ధర్మము గలవాడును, మంచి తెలివి తేటలు గలవాడును, నిజాయితీ గలవాడును, గొప్ప మనస్సు గలవాడును, శక్తి సామర్థ్యములు గలవాడును, మంచి పరిజ్ఞానము గలవాడై యున్నాడు. సూక్ష్మబుద్ధి, వివేకము, యుక్తి, దయ, ఇంద్రియనిగ్రహము, అసూయ, లోభగుణము, కరుణ, స్పష్టముగా మాటలాడే స్వభావము, అన్ని సమయ ములలోను నేర్పరితనము, బంధువర్గానికి ఉపకారము చేసే నైజము యుండును. పండితులకు, మహిళలకు యిష్టుడుగా యుండును. మంచి సంపాదన గలదు.

ఈ నక్షత్ర ప్రథమ పాదములో జన్మించిన వాడు ఎత్తైన రొమ్ము, కనులలో ఎరుపు చారలు,, అర్జన శక్తి, ధైర్యసాహసములు, ప్రేమ, జ్యోతిషములో ఆసక్తి క్రయ విక్రయ వ్యాపారములలో నేర్పు. శత్రువులను జయించు సమర్థత, దుష్ట కార్యాచరణ గలవాడుగా యుండును.

విశాఖ రెండవ పాదములో జన్మించిన జాతకుడు న్యాయ మార్గములలో సంపాదించును. చెవిపోటుగాని కర్ణరోగముగాని వేధించవచ్చు. రూపవతితో వివాహము జరుగును. ఇంగిత జ్ఞానము, న్యాయనీతి శాస్త్ర పరిజ్ఞానము, మంచి ఊహాశక్తి, యుక్తి, ఆలోచన నేర్పు యుండును.

మూడవ పాదము అనగా మిధున బుధ నవాంశలో జననమైన శరీర పుష్టి, లలిత కళలలో అభిరుచి, సంగీత జ్ఞానము, నటనా నైపుణ్యము, అందము, మాట కారితనము, వాచాలత, యుక్తాయుక్త విచక్షణ, నేత్రవ్యాధి, ప్రజ్ఞ, నిర్మలమైన మనస్సు గలవాడగును.

నాల్గవ పాదములో జన్మించిన వానికి చిత్రలేఖనము, కళానైపుణ్యము, సౌందర్యము, నిర్మలమైన మనస్సు, విద్య, విజ్ఞానము, మాటకారితనము, ధర్మగుణము, అందరోగము, మహిళలను ఆకర్షించే స్వభావము గ్గలిగి యుండును.

వీని వృత్తులు భాగస్తులతో వ్యాపారము, ప్రయాణము జేయు ఏజంటుగను, అధికార హోదాగలవాడును, విలాసార్థము దేశ సంచారము చేయు వాడును, విమానములలో ప్రయాణము చేయువాడును, పడవలు విదేశీయులతో వ్యవహారములు, పాన్‌బ్రోకరు, వాయిదా వ్యాపారము, గృహనిర్మాణములలో ఉద్యోగము, పండ్లతోటలు, విదేశ వ్యాపారము, ఆడిటరు, ప్రొఫెసరు ఖరీదైన దుస్తులు, ఆభరణములు, ప్రిన్సుపాలు, తయారుచేయు రంగు కాగితములు, త్రాగుడు గలవాడు, తనంతటతానే సరిజేసుకొనువాడు, యితరులకు సర్దిచెప్పువాడుగా యుండును.

విశాఖ నక్షత్రమున జన్మించిన స్త్రీ కోమలమైన శరీరము, కలుపుగోలు తనము, మిత్రప్రేమ, బంధుప్రేమ గలదియై యుండును. సంపన్నురాలు, విశేష తీర్థయాత్రలు చేయుచుండును. మృదువైనదియు, నెమ్మదిగా మాట్లాడునదియు, అందమైన అవయవములు గలదియు, సంపద, శక్తి, బలము గలదియు, యాత్రల యందు మక్కువ గలదియు, ధర్మకార్యముల యందు దీక్ష గలిగి యుండును.

విశాఖ నక్షత్రములో జన్మించిన వానికి శని వృశ్చికములో సంచరించునపుడు ప్రభుల వాక్సహాయము వలన ఎత్తైన భూములుగల స్థానముల వద్ద ఉద్యోగము వలన లాభము, కన్యా తులారాశులలో శని సంచరించునపుడు ద్రవ్య నష్టము, పైతృకర్మ, మీనమున శని యున్నపుడు ద్రవ్యనష్టము, జలగండము, సత్కర్మల ద్వారా విశేష ద్రవ్యహాని గలుగును. తక్కిన రాశులు సమఫలములు. ఇవిగాక పైన చెప్పిన స్థానములలో శని యుండిన శని దశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ విశాఖ నక్షత్రము 1-2-3 పాదములలో జన్మించిన వారికి బాలారిష్టములేదు. ఈ నక్షత్రమున జన్మించన వారికి అల్పాయు యోగము నిర్ణయమైన శనిదశ బుధభుక్తి శని అంతరములోగాని, శనిదశ శుక్రభుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును. మధ్యమాయు యోగము నిర్ణయ మైన కేతుదశ రాహుభుక్తి గురు అంతరములో మారకము సంభవించును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన శుక్రదశాంతరములో గాని రవిదశలోగాని మారకము సంభవించును.

17. అనూరాధ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడి ఫలములు

అనూరాధ - ఈ నక్షత్రము వృశ్చికరాశిలోనిదై యున్నది. వృశ్చిక రాశ్యాధిపతి కుజుడు. ఈ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాథుడు శని. ఈ శని మహాదశ 19 సంవత్సరములు. ఈ కాలములో జన్మించిన జాతకునియొక్క జీవితము శని మహాదశతో ప్రారంభమగుచున్నది. జాతకుని జనన కాలమునకు ఈ నక్షత్ర ప్రమాణము యెంత గతించి యుండునో శని మహాదశ 19 సంవత్సరము లలో అంతప్రమాణము జాతకుడు జన్మించు కాలమునకు గతించి పోవును. మిగిలిన శేషము జాతకుని జనన కాలమునుండి ప్రారంభమగును. వీని తరువాత బుధదశ 17 సంవత్సరములు, కేతుదశ - 7, శుక్రదశ - 20, రవిదశ - 6, చంద్రదశ - 10, కుజదశ - 7, రాహుదశ - 18 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. పూర్ణాయువు 80 సంవత్సరములు. జాతకుడు జన్మించిన 6 వ నెలలో గండము.

7-16-37-64 సంవత్సరములలో జ్వరభయము, జంతు వాహన ప్రమాదము, పైత్య గుల్మ రోగ గండములకు అవకాశము గలదు.

అనూరాధ నక్షత్రములో జన్మించిన జాతకునికి రాజకీయాలలో ప్రభుత్వ కార్యాలలో ఆసక్తి, మంచి రూపము, శౌర్యము, పాపభీతి, మహిళల అభిమానము, పరస్థల నివాసము యుండును. ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు ప్రియముగా మాట్లాడువాడును, సుఖము నందాసక్తుడును, ధనవంతుడును, పూజ్యుడును, కీర్తి గలవాడును; సుఖము నందాసక్తుడును, ధనవంతుడును, పూజ్యుడును, కీర్తి గలవాడును, విభుడును అగును. మంచి శక్తి మంతుడును, నిరాదరణ చేయువాడును అధికారము చలాయించువాడును, స్వార్థపరుడును, కఠినమైన స్వభావము గల వాడును, క్రూరుడును, కసి తీర్చుకొను స్వభావము గలవాడును, అబద్ధము లాడువాడును, నిజాయితీ లేనివాడును, అధర్మ బుద్ధిగలవాడును, సంతోషము లేని వాడును, అనుభవము లేనివాడును అయియున్నాడు.

అనూరాధ మొదటి పాదము అనగా సింహ నవాంశలో జన్మించిన వానికి మాటలలో వినయము, మంచి నడవడి, ఇంగిత జ్ఞానము, సత్యశీలము, నీతి నియమములు, దానగుణము, సలహాలివ్వ గల విజ్ఞానము, మంత్రశీలము, ధర్మచింత యుండును.

రెండవ పాదము కన్య నవాంశలో జన్మించిన వాడు మేధావి, సంగీత సాహిత్య శిల్ప లలిత కళలలో ఆసక్తి గలవాడు, ప్రామాణికుడు, విద్యావిశారదుడు, సంతోషవంతుడు కాగల్గును.

మూడవ పాదము తుల నవాంశలో జన్మించిన వానికి అనుకూలమైన భార్య మంచి తేజస్సు, చక్కని కంఠస్వరము, వివేకము, గణిత శాస్త్రములో, జ్యోతిష్య సాముద్రికలలో మంచి నేర్పు, కళాభిరుచి వుండును. స్థిరత్వము లోపించును.

నాల్గవ పాదము అనగా వృశ్చిక నవాంశలో జన్మించిన జాతకుడు ఆర్థిక సమస్యలను, కష్టనష్టాలను ఎదుర్కొనుచుండును. రోష పౌరుష కోపము అధికము దురలవాట్లకు లోనగును. దుష్టసాంగత్యము, వంచన, ద్రోహమునకు సంకోచించడు. పట్టుదల యెక్కువ.

ఈ నక్షత్రమందు జన్మించిన జాతకుని వృత్తి గనుల యింజనీరుగను, క్రిమినల్ లాయరు, వైద్యుడు, శస్త్రచికిత్స చేయువాడు, పనిముట్లు, సంగీతము, పారిశ్రామికములు, మెకానికల్ యింజనీరు, తైవుల కర్మాగారము, నాట్యకళాకారుడు తోళ్ళ వ్యాపారము, ఉన్ని వస్త్రములు, నీళ్ళలో పనిచేయువాడు, కిరసనాయిల్ వ్యాపారము, ఆయిల్ యింజను, పండ్ల వైద్యుడు, కారాగారములో ఉద్యోగము, కాపలాకాయువాడు, న్యాయస్థానాధిపతి, ప్లంబరు, అధికమించిన పని, వేరుశనగనూనె, ఆవిసినూనె వ్యాపారము, ప్రత్తి, గింజలు, మంచినూనె వ్యాపారము చేయువాడుగా యుండును. గట్టి శరీరము, ప్రజానాయకుడు, సాధుభక్తి, ఆటలు, విదేశయానము, వాహనముల యందు ఆసక్తి గలవాడుగా యుండును.

అనురాధ నక్షత్రమున జన్మించిన స్త్రీకి అనేక మంది మంచి స్నేహితులు గలిగి యుండుట, గర్వము లేనిదియు, శుభ్రమైన శరీరము గలదియు, ఔదార్యము గల గుణము గలదియు, శుభ్రమైన దుస్తులు ధరించునదియు, డంబము లేనిదై

ఆభరణములు ధరించుటయు. సుందరమైన నడుము గలదియు. మతగురువులతో సహా భర్తకు గూడ వ్యతిరేకముగా యుండును. ఈ నక్షత్ర దినమున రజస్వల అయిన కన్యకు వివాహానంతరము ధనధాన్యవృద్ధి, సుపుత్రులు కలిగి సుఖముగా జీవించును. ఈ నక్షత్రములో జన్మించిన మహిళలకు స్నేహశీలము, కలుపుగోరు తనము, ప్రసన్న రూపము, భర్తపట్ల అనురాగము, భక్తి, పాతివ్రత్యము, సంపదలు, ఆభరణములు, గర్వములేని సౌమ్య స్వభావము యుండును.

అనూరాధ నక్షత్రములో జన్మించిన వానికి శని మకరములో సంచరించునపుడు జలసమీపమున మంచి జీవనము, ధనలాభము, ధనుస్సులో శని యున్నపుడు జీవనహాని మహాకష్టము, కర్కాటకములో యున్నపుడు జలగండము, వ్యవహారస్థానములో మానభంగము, ఋణబాధ, బంధునాశము, కర్మ, శత్రుత్వము గలుగును. తక్కిన రాశులు సమఫలములు. ఇవిగాక పైన చెప్పబడిన స్థానములలో శనియుండి శనిదశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ అనూరాధ నక్షత్రములో జన్మించిన వారికి బాలారిష్టము లేని యెడల దీర్ఘాయువు గలుగును. వీనికి అల్పాయువు, మధ్యమాయువులు విశేషముగా లేవు. ప్రబలమైన అల్పాయు యోగము నిర్ణయమైన యెడల బుధ దశలో మారకము సంభవించును.

18. జ్యేష్ఠా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు.

జ్యేష్ఠా - ఈ జ్యేష్ఠా నక్షత్రము వృశ్చికరాశిలోనిది. వృశ్చికరాశ్యాధిపతి కుజుడు. జ్యేష్ఠా నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాధుడు బుధుడు. ఈ బుధుని యొక్క మహాదశ 17 సంవత్సరములు. ఈ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క జీవితము బుధమహాదశతో ప్రారంభమగును. జాతకుని యొక్క జననకాలమునకు జ్యేష్ఠా నక్షత్రము యెంత ప్రమాణము గతించి యుండునో బుధ మహాదశ 17 సంవత్సరములలో అంత ప్రమాణము గతించి యుండును. మిగిలిన శేషము జాతకుని జననకాలమునుండి ప్రారంభమగును. ఈ కాలము గతించిన తరువాత కేతుదశ - 7సంవత్సరములు. శుక్రదశ - 20, రవిదశ - 6, చంద్రదశ - 10, కుజదశ - 7, రాహుదశ - 18, గురుదశ - 16, శనిదశ - 19 సంవత్సరములు వరుసగా అనుభవమునకు వచ్చును. పూర్ణాయువు 80 సంవత్సరములు. అయితే 3వ యేట జ్వర భయము, 9వ యేట పశుభయము, 16వ యేట అగ్ని ప్రమాదము, 20వ యేట రోగభీతి, 45వ సంవత్సరప్రాయమున అపమృత్యు గండము సంభవించును.

ఈ జ్యేష్ఠా నక్షత్రమున జన్మించిన జాతకుడు అధికమైన కోపము గల వాడును. పరస్త్రీల యందు ఆసక్తి గలవాడును, విభుడును, ధార్మికుడును అగును. చదువునందు ఆసక్తి గలవాడును, పనులు చేయుటయందు తొందరపాటు గల వాడును, తెలివిగలవాడును, హాస్య స్వభావము గలవాడును, ధైర్యవంతుడును, మొండైన పనులు చేయువాడును, మాటలతోనైనా పోట్లాడుటకు వెనుదీయనివా వాడును, యుక్తి యుక్తముగా నటించు నేర్పు గలవాడును, విద్యావంతుడును,

విసుకు లేకుండా పనులుచేయువాడును, అనుభవము గలవాడును, తొందర పాటుగల వాడును, పదునుస్వభావము గలవాడును, ఉన్నది లేనిది కలిపి చెప్పు స్వభావము గలవాడును, విషనాలుక గలవాడగును. ఈ నక్షత్రములో జన్మించిన వానికి పుత్ర సంతతి, స్నేహగుణము, స్త్రీ లోలత, శత్రువులు అధికము. ముక్కు పొడవుగా యుండును. సత్యశీలుడును, సంతుష్టి చెందువాడగును.

జ్యేష్ఠా నక్షత్రము మొదటి పాదములో జన్మించిన అంశాధిపతి ధనూగురువు. గాన శాస్త్రవేత్త, రచయిత, విద్యావంతుడు కాగలడు. మాటలలో హాస్యము, చమత్కారము యుండును. కొద్ది గర్వము గూడ యుండును.

2వ పాదములో జన్మించిన వాడు మకర శని నవాంశలయందు పుట్టిన వాడగును. ఈ జాతకుడు తరుచు అనారోగ్యముతో బాధపడుచుండును. ఇతరులను ఆకర్షించగలడు. కోపము యెక్కువగా యుండును.

మూడవ పాదములో అనగా కుంభ శని నవాంశలో జన్మించిన వానికి మాంధ్యము, ఇతరుల కార్యాలలో ఆసక్తి, తగు మాత్రము భోగానుభవము, అంగ వైకల్యము కనుపించును.

నాల్గవ పాదము అనగా మీన గురు నవాంశలో జన్మించిన వాడు దైవభక్తి ధర్మశాస్త్ర విజ్ఞానము, విశాల భావములు, చెవికి సంబంధించిన రుగ్మత గలిగి యుండును.

వీని వృత్తులు కెమికల్ యింజనీరు, ప్రెస్, టైపురైటరు, దుస్తులు తయారు జేయు కర్మాగారము,. కర్మాగారములు, కాలువలు, ఆనకట్ట ప్రదేశము, థర్మల్ స్టేషన్, ఏజంటు, శస్త్ర చికిత్స వైద్యుడు, శస్త్రచికిత్స సామానులు, మిలటరీ, సముద్ర యానము, బాయిలర్లు, పంపుసెట్లు, న్యాయస్థానాధిపతి, కారాగారము, వైర్లు, టేబుల్సు తయారుచేయువాడు, నావికుడు, ప్రతినిధిగా నుండువాడు, యుద్ధవీరుడు, పరుల ఆస్తి, ఆక్రమణ, సంపద, గౌరవము గలిగి యుండును.

జ్యేష్ఠా నక్షత్రమున జన్మించిన స్త్రీ అందమైనదియు, తెలివిగలదియు, మంచి పలుకులు గలదియు, స్త్రీ స్నేహితుల మధ్య నుండునదియు, గొప్ప సంపద గలదియు, మంచి సంతానము గలదియు, బంధువర్గమునకు స్నేహముగా యుండు నదియు, నీతి నిజాయితి గలదియు, నిష్కపటముగా నుండునదియు అగును. జ్యేష్ఠా నక్షత్ర దినమున ప్రథమ రజస్వల అయిన స్త్రీకి పుత్రసంతతి, సౌభాగ్యము లభించును.

జ్యేష్ఠా నక్షత్రములో జన్మించిన జాతకునికి శని కర్కాటకములో సంచరించునపుడు పరిపూర్ణ జీవనది తీరమునందు వ్యవహారము ద్వారా మంచి ధనలాభము, మేష వృషభములలో సంచరించునపుడు కర్మ, బంధు నాశము, ధనవ్యయము, వ్యాకులము, ఋణము, స్థానభ్రంశము, చతుష్పాద జీవముల నాశనము, తులా వృశ్చికములలో శని సంచరించునపుడు జీవనము దొరక కుండుట, స్త్రీల వలన మానభంగము, సొమ్ము కుదువలు పెట్టుట సంభవించును. తక్కిన రాశులు సమఫలములు. ఇదిగాక పైన జెప్పిన స్థానములలో శనియుండి శని ధశాభుక్తులు వచ్చి నపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ నక్షత్రములో జన్మించిన వానికి దీర్ఘయు యోగము నిర్ణయమైన యెడల రాహుదశలో మారకము గలుగును. మధ్యమాయు యోగము నిర్ణయమైన యెడల రవిదశలోగాని, చంద్రదశలోగాని మారకము గల్గును. అల్పాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశ శని భుక్తి బుధాంతరములోగాని, శుక్రదశలో గని మారకము గలుగును.

19. మూలానక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

మూల - ఈ మూలా నక్షత్రము ధనుస్సు రాశిలోనిదై యున్నది. ధనుస్సు రాశ్యాధిపతి గురుడు. ఈ మూలానక్షత్రము యొక్క అధిపతి లేక దశా నాథుడు కేతువు. ఈ కేతువు యొక్క దశాకాలము 7 సంవత్సరములు. ఈ నక్షత్రములో జన్మించిన జాతకునికి కేతు మహాదశతో జీవితము ప్రారంభమగుచున్నది. జాతకుని జనన కాలమునకు మూలా నక్షత్రము యొక్క ప్రమాణము యెంత గతించి యుండునో కేతు దశ 7 సంవత్సరములలో అంతప్రమాణము గతించి యుండును. మిగిలిన శేషము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును. ఆ తరువాత శుక్రమహాదశ 20 సంవత్సరములు. రవిదశ - 6, చంద్రదశ - 10, కుజదశ - 7, రాహుదశ - 18, గురుదశ - 16, శనిదశ - 19 సంవత్సరములు అనుభవమునకు వచ్చును. ఈ నక్షత్రమున జన్మించిన జాతకునికి పూర్ణ ఆయు ప్రమాణము 90 సంవత్సరములు. ఈ జాతకునికి 2 వ యేట, 3వ యేట, 20వ యేట, 30వ యేట పైత్య శీత జ్వరము, 50 వ యేట శస్త్ర ప్రమాదము, 60వ సంవత్సరమున అపమృత్యుగండము సంభవించును. అయితే జాతకుని చక్రములో మారక గ్రహదశలలో మరణము సంభవించును.

ఈ మూలా నక్షత్రమున జన్మించిన జాతకుడు, సమర్థమైన వాక్కులు గలవాడును, కుశలుడును, ధూర్తుడును, కృతఘ్నుడును, ధనముగలవాడును అగును. ఔదార్యము గలవాడును, నిజాయితీ గలవాడును, గౌరవము గలవాడును, ఇతరుల యొక్క గౌరవమును కాపాడువాడును, స్నేహపూర్వకమైన వాడును, ఉల్లాస స్వభావము గలవాడును, ఉత్సాహమైన వాడును, చట్టమునకు కట్టుబడి యుండు వాడును, మూఢనమ్మకము గలవాడును, మన్నించువాడును, ఆచారవంతుడును, కనికరముగలవాడును, ధర్మగుణము గలవాడును, దైవభయము గలవాడును, మత తత్వము గలవాడును, ఆసక్తి గలవాడును, విలాసములతో జీవించువాడుగా యుండును. ఈ నక్షత్రములో జన్మించిన జాతకుడు యజమానికి మేలు చేస్తూ యుండును. రహస్యములు పసికట్ట గలడు. వివక్షతలేకుండా అన్ని పదార్థములు భుజించు చుండును. వ్యర్థముగా వితండ వాదము చేయుచుండును. ఎన్ని దుఃఖముల నైనా భరించగలడు. ఈ జాతకుడు బంధుపోషకుడును, స్వాభిమానము గలవాడును, సుఖభోగములను అనుభవించువాడును, ధర్మము, చౌర్యము, నేర్పు, చపలత్వము, దయ, విషయలోలత, స్త్రీలకు యిష్టము గలవాడుగా యుండును.

ఈ నక్షత్రములో మగ శిశువు జన్మించిన మొదటి పాదము తండ్రికి, రెండవ పాదము తల్లికి హాని, మూడవ పాదము ధనహాని, నాలుగవ పాదము సామాన్య దోషము. ఆడ శిశువు జన్మించిన ఒకటవ పాదము పశువులకు హాని, రెండవ పాదము సాధారణ సుఖము, మూడవ పాదము తండ్రి తరపు వారికి హాని, నాలుగవ పాదము తల్లి తరపు వారికి హాని, మూల నాల్గవ పాదములో జన్మించిన మహిళ మామకు మారకురాలు అగును. ఈ దోషము 3నెలలకు పరిమితమై యుండును.

ఈ నక్షత్రములో జన్మించిన వారి వృత్తి మత సంబంధమైన సంస్థ, న్యాయవాది, న్యాయస్థానాధిపతి, ఉపాధ్యాయుడు, పౌరోహితుడు, పురాణములు పల్లించువాడు, రాయబారి, రాజకీయ కార్యకర్త, విద్యగలవాడు, క్యాబినేటు ఉద్యోగి, వైద్యుడు, ఆయుర్వేదము, కౌన్సిలరు, చిల్లర దుకాణము, గుఱ్ఱపు పందెము, పెద్దపెద్ద పనులలో లాభము, విదేశ వ్యాపారము, అసెంబ్లీ స్పీకరు, విదేశ దిగుమతులు, ఎగుమతులు, ఔషధము, వైద్యులు, యొక గుంపునకు నాయకుడు, పండ్ల వ్యాపారస్తుడు, భాగ్య సంపదలు గలవాడుగా యుండును.

మూలా నక్షత్రమున జన్మించిన స్త్రీ కొద్ది సౌఖ్యము గలదియు, వైధవ్యము పొందునదియు, బీదరికము, రోగము గలదియు, బంధు జనమునకు దూరముగా యుండునదియు, యెక్కువ జనులచే అగౌరవము పొందునదియు, పొట్టిగా నుండు నదియు, లోభియునగును. ఈ నక్షత్రములో జన్మించిన మహిళలు స్వల్పమాత్రము సౌఖ్యము అనుభవించగలరు. ఉన్నత విద్యపై ఆసక్తి తక్కువగా యుండును.

మూలా నక్షత్రములో జన్మించిన వారికి శని మేష వృషభ రాశులలో సంచరించునపుడు ప్రభువుల వల్ల, చతుష్పాదజీవములవల్ల, భూముల వలన మంచి అధిక లాభము, అధికారము వలన పరిపూర్ణ సంతోషము. సింహములో శని సంచరించునపుడు జీవనము లేక పోవుటయు, సొత్తునాశనము, శత్రుత్వము, కష్టమైన జరుగుబాటు, కుంభ మీనముల యందు శనియున్న దాయాది నాశము, ఋణ బాధ, వ్యాకులము గలుగును. తక్కిన రాశులు సమఫలములు. ఇదిగాక పైన చెప్పిన స్థానములలో శని దశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ మూలా నక్షత్రము నందు జన్మించిన వారికి జాతకమున మధ్య మాయువు నిర్ణయమైన యెడల రాహు దశ రాహుభుక్తి రాహు అంతరములో గాని, రాహుదశ శని భుక్తి శని అంతరములోగాని మారకము జరుగను. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల రాహు దశ బుధ భుక్తి రాహు అంతరములోగాని, రాహుదశ కుజ భుక్తి రవి అంతరములో గాని మారకము సంభవించును. పూర్ణాయు యోగము గాని ప్రబలమైన దీర్ఘాయు యోగము గాని నిర్ణయమైన యెడల శని దశ బుధ భుక్తి శని అంతరములోగాని, శని దశ శుక్ర భుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును. ప్రబల అల్పాయు యోగము నిర్ణయమైన యెడల శుక్రదశలో మారకము గలుగును.

20. పూర్వాషాఢ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీఫల విశేషములు

పూర్వాషాఢ - ఈ నక్షత్రము ధనుస్సు రాశిలోనిదై యున్నది. ధనుస్సు రాశ్యాధిపతి గురుడు. ఈ పూర్వాషాఢ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాథుడు శుక్రుడు. ఈ శుక్రుని యొక్క మహాదశ 20 సంవత్సరములు. ఈ జాతకుడు జన్మించిన సమయమున కొంత శుక్రమహాదశ గడచిపోయియుండును. జాతకుని జనన సమయమునకు పూర్వాషాఢ నక్షత్రము యెంత ప్రమాణము గతించెనో శుక్రమహాదశ 20 సంవత్సరములలో అంత ప్రమాణము గతించును. మిగిలిన శేషము జాతకుని జనన కాలముతో ప్రారంభమై అది పూర్తి అయిన వెనుక రవిదశ - 6 సంవత్సరములు, చంద్రదశ - 10, కుజదశ - 7, రాహుదశ - 18, గురుదశ - 16, శనిదశ - 19, బుధమహాదశ - 17 సంవత్సరములు అనుభవములోనికి వచ్చును. పరమాయువు 80 సంవత్సరములు. జాతకుని జనన కాలమునుండి 6వ మాసము లో అగ్నిభయము, 12వ యేట జ్వరభయము, 16వ యేట వ్రణభీతి, 30వ యేట జలగండము, 60వ సంవత్సరములో అపమృత్యు గండము యుండును.

ఈ పూర్వాషాఢ నక్షత్రమున జన్మించిన జాతకుడు వికారముగా కార్యములను జేయువాడును, మానముగలవాడును, సుఖముగలవాడును, శాంతబుద్ధి గల వాడును అగును. గొప్ప బద్ధి గలవాడును, గొప్ప దాతృత్వము గలవాడును. నిజాయితీ గలవాడును, యితరులను ప్రేమించువాడును, జాలిగుణము గలవాడును, మితభాషణము గలవాడును, అన్నియూ మంచి కేనని వాదించువాడును, యితరులను తన యిష్టానుసారముగా నడచుకొన నిచ్చెడివాడును, అమితమైన ఖరీదైన వసతి వస్తువులను ప్రేమించువాడుగా యుండును. నిర్మలమైన మనస్సుగల వాడును. కళలు, నాటకములపై ఎక్కువ మక్కువ గలవాడగుచున్నాడు. పూర్వాషాఢ యే పాదములో జన్మించినా జాతకుడు విషయ ప్రసన్న ముఖము, దానగుణము, అభిమానము, దర్పము, దూరదృష్టి, సత్యశీలము, సంపన్నులతో స్నేహము, తల్లిపట్ల అభిమానము, ప్రయాణకాంక్ష, కార్యనిర్వహణా సమర్థత, సూక్ష్మబుద్ధి, మంచిపేరు, స్వల్పసంపద గల్గియుండును.

పూర్వాషాఢ మొదటి పాదములో జన్మించిన వారికి పైలక్షణములేగాక కనులలో ఎరుపురేఖలు, శౌర్యము, ధైర్యము, స్వల్ప సుఖము గలుగును.

రెండవ పాదములో జన్మించిన వానికి వినయము, వాక్చాతుర్యము, గ్రహణ శక్తి, లౌకిక జ్ఞానము, చాకచక్యము గలవాడగును.

మూడవ పాదములో జన్మించిన వానికి దయ, శుచి, శుభ్రత, చపలత్వము, సంపద, విలాసము గలిగి యుండును.

నాల్గవ పాదములో జన్మించిన వానికి వితండవాదము, ఉగ్రస్వభావము, ద్వేషము, పాపకార్యాచరణ, దుడుకు తనము గలిగియుండును.

ఈ నక్షత్రములో మగ శిశువు జననమైన తండ్రికి నష్టము, ఉదయాస్తమయ అర్ధరాత్రి సమయములలో మగ శిశువు జన్మించిన శిశువుకు గండము. 3వ పాదములో పురుష జననము తండ్రికి, స్త్రీ జననము తల్లికి దోషము 1-2-3-4 పాదములు వరుసగా తండ్రి, తల్లి, శిశువు, మేనమామలకు గండము.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుని వృత్తి న్యాయమూర్తి, న్యాయవాది, వడ్డీవ్యాపారస్థుడు, కోశాధికారి, గణకుడు, నిర్వాహకుడు, రాబడి ఆర్థిక శాఖ, ఆహారము, పంచదార, పట్టు, ప్రత్తి, రబ్బరు, రైళ్ళు, రోడ్డు, గృహములు, విమాన ప్రయాణము, అమ్మవారి దేవాలయము, సాంఘిక శాస్త్రము, ఆరోగ్యము అధికారి, పశు సేద్యము, వనము, శిశువిహారశాల, ట్రాన్సుపోర్టు, సంగీతము, సినిమా, విదేశ వ్యాపారము, విదేశ మారకము, సరుకుమారకము, హోటలు, వసతి గృహము, వ్యాపారములో భాగస్థుడు, ఆయుర్వేద మందులు, వైద్యుడు, స్త్రీలు, పిల్లల వైద్యశాల, ఆరోగ్య కేంద్రము.

పూర్వాషాఢ నక్షత్రము నందు జన్మించిన స్త్రీ వుపకారము చేయునదియు, బంధువులలో మిన్నగా యుండునదియు, మంచి కార్యములు చేయునదియు, నిజము, ధైర్యమునందు సాటిలేనిదిగా యుండును. విశాల నేత్రములు గలదియు, చూచుటకు యెంతో అందముగా యుండును. యెప్పుడును యెంతో గౌరవము పొందుచుండునదిగా యుండును.

పూర్వాషాఢ నక్షత్రములో జన్మించిన జాతకునికి కుంభ మీనములలో శని సంచరించునపుడు, దాన వర్గమువలన మంచి ధనలాభము, వ్యవహారము వలన లాభము, మిధునములో శని సంచరించునపుడు చిక్కు లెక్కల వలన వ్యాకులము, జీవనహాని, ధనుస్సులో శని యున్నపుడు కర్మ, ఋణము, వ్యసనము, బంధు నాశము గల్గును. తక్కిన రాశులు సమఫలములు. ఇదిగాక పైన జెప్పిన స్థానములో శనియుండి శని దశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

పూర్వాషాఢ నక్షత్రము 1వ పాదములో జన్మించిన వారికి గురుబలములేని యెడల రవిదశలోగాని చంద్రదశలోగాని మారకము సంభవించును. జన్మలగ్నము వృశ్చికరాశియై పూర్వాషాఢ 1వ పాదములో జన్మించిన రవిదశలో మారకము సంభవించును. 2-3-4 పాదములలో జన్మించిన వారికి దీర్ఘాయువు గలుగును. పూర్వాషాఢ 1వ పాదములో జన్మించి జన్మలగ్నము ధనుస్సు యైన యెడల చంద్ర దశ గురుభుక్తిలో మారకము గలుగును.

21. ఉత్తరాషాఢ నక్షత్రములో జన్మించిన జాతకునియొక్క నాడీఫలములు

ఉత్తరాషాఢ - ఈ నక్షత్రము యొక్క మొదటి పాదము ధనుస్సు యందుండును. మిగిలిన 3 పాదములు మకరరాశికి చెంది యున్నవి. ధనుస్సు రాశ్యాధిపతి గురుడు. మకర రాశ్యాధిపతి శనియై యున్నాడు. ఉత్తరాషాఢ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాధుడు రవియై యున్నాడు. ఈ రవి దశ - 6 సంవత్సరములు. ఈ నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క జీవితము రవి

దశతో ప్రారంభమగును జాతకుని జనన కాలమునకు ఉత్తరాషాఢ నక్షత్రము యొక్క ప్రమాణము యెంత గతించి యుండునో రవిదశ 6 సంవత్సరములలో అంత ప్రమాణము గతించి యుండును. మిగిలిన శేష ప్రమాణము జాతకుని జనన కాలముతో ప్రారంభమగును - జాతకుని జనన కాలమునకు రవి దశాశేషము గతించిన వెనుక చంద్రదశ - 10 సంవత్సరములు, కుజదశ - 7, రాహుదశ - 18, గురుదశ - 16, శనిదశ - 19, బుధదశ - 17సంవత్సరములు వరుస క్రమమున అనుభవము లోనికి వచ్చును. ఈ జాతకునికి 5-28 - 40-80 సంవత్సరములలో గండము లుండును. పరమాయువు 89 సంవత్సరములు.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు మాన్యుడును, శాంత గుణములు గలవాడును, సుఖముగలవాడును, ధనము గలవాడును అగును. గొప్ప కల్పితమైన ఊహలు గలవాడును, కోరిక యందు గల గొప్ప ఏర్పాటు, దయాళుడు, దైవభక్తి గలవాడు, మతములో జయమును పొందువాడు, చటబద్ధమైన వాడు, ఖర్చుపెట్టు మనస్సు గలవాడు, హాస్యము, ఉల్లాసము, ఉత్సాహము, నమ్మకము, అపకీర్తితో ధనము సంపాదించ వలెనను మనస్సులేనివాడు, మంచి స్నేహితులతో కలసి సహవాసము, సర్వము మంచికొరకు ఉన్నదనెడి ఆశయము, సంతోషము, ఒకశాఖ నేర్పులో సామర్థ్యము గలవాడై యుండును, ఒక పద్ధతి ననుసరించెడి వాడు, దూరదృష్టితో వ్యవహారములు సలుపువాడు, రాజదూత, ఏపనినైనను నీతితో తల పెట్టువాడుగా యుండును, విధేయత, నమ్మకము, మితవ్యయము, వివేకము, జయింపశక్యముకాని కోర్కెగలవాడు, ప్రతిదానిని గణన చేయువాడు, ఖర్చులు తగ్గించుటలో నేర్పరియై యుండును. వినయ ప్రవర్తన, ధార్మికుడు, అనేకమంది స్నేహితులు, ఇతరులు చేసిన మేలు మరువడు. ప్రత్యుపకారము చేయువాడుగా యుండును. అందరికి ప్రేమ పాత్రుడు కాగలడు.

ఈ నక్షత్రములో జన్మించిన వారి వృత్తులు రాయబారి, న్యాయమూర్తి, రాజనీతి పరుడు, ఆర్థిక శాఖ, బ్యాంకు, ఓడల సముదాయము, విద్య, మతము, విదేశవ్యాపారము, వైద్యుడు, ఆయుర్వేద ఔషధములు, ఓడరేవు సంస్థ, సుంకము విధించు సంస్థ, కారాగార సంస్థ యితర దేశవాసుల నివాసము, వైద్యశాలలు, ధర్మసంస్థలు, గనులు, బొగ్గు, ఆస్తి, యితరుల ఆస్తి తన స్వాధీనము నందున్న సంస్థలయందు ఉద్యోగము, రాబడిపన్ను, అధికారి, విజ్ఞాన శాస్త్రములో పరిశోధన, ఆర్థిక శాఖ ఖర్చులు తగ్గించి అదుపులో పెట్టుశాఖ, పురాతనవస్తు పరిశోధన, జ్ఞాపకార్థమైన స్థూపములు, ఉన్ని, వైద్యము, కారాగారము, యింజనీరు, పురాతన భాషలు,తోళ్ళు, చర్మములు.

ఈ ఉత్తరాషాఢ నక్షత్రములో జన్మించిన స్త్రీ సంపన్నురాలై భర్త అనురాగమును పొంది సౌఖ్యము అనుభవించును. ఊహాకల్పన గలదియు, గొప్ప పేరు ప్రతిష్టలు గలదియు, ప్రపంచ వ్యవహార కార్యములందు మంచి అనుభవము

గలదియు, ప్రతిపనియందు నిపుణత గల్గియుండుటయు, సంతోషమైన మనస్సు గలదియు, తనభర్తచే ప్రేమించబడునదిగా యుండును.

ఉత్తరాషాఢ నక్షత్రమున జన్మించిన వానికి శని ధనుస్సులో సంచరించునపుడు బ్రాహ్మణులద్వారా మంచి ధనలాభము, వ్యవహారము, మేషములో శని సంచరించునపుడు దేహజాడ్యము, కష్టజీవనము, సొత్తునాశము, సింహములో శని సంచరించునపుడు ఋణము, వ్యాకులము, కర్మగలుగును. తక్కిన రాశులు సమఫలములు, ఇవిగాక పై చెప్పిన స్థానములలో శని యుండి దశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఉత్తరాషాఢ నక్షత్ర 1 వ పాదములో దీర్ఘాయు యోగము నిర్ణయమైన శనిదశలోగాని, బుధ దశలోగాని మారకము సంభవించును. ఈ నక్షత్ర 2-3-4 పాదములలో జన్మించి దీర్ఘాయు యోగము నిర్ణయమైన బుధదశలో మారకము సంభవించును. దీర్ఘాయు యోగము లేనియెడల గురుదశ బుధభుక్తిలో గాని, గురుదశ శుక్రభుక్తిలో గాని, గురుదశ రాహుభుక్తిలో గాని గురుదశలోనే మారకము సంభవించును.

22. శ్రవణా నక్షత్రములో జన్మించిన జాతకునియొక్క నాడీ ఫలములు

శ్రవణము - ఈ శ్రవణా నక్షత్రము మకర రాశిలోనిదై యున్నది. మకరరాశ్యాధిపతి శని, ఈ శ్రవణా నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాథుడు చంద్రుడు, ఈ చంద్రుని యొక్క దశాకాలము 10 సంవత్సరములు. జాతకుని జనన కాలమునకు శ్రవణా నక్షత్ర ప్రమాణము యెంత గతించునో చంద్రుని యొక్క దశాకాలము 10 సంవత్సరములలో అంత ప్రమాణము గతించును. మిగిలిన శేషము జాతకుని జనన కాలమునుండి ప్రారంభమగును. ఈ దశాశేషము అంత్యమైన వెంటనే కుజమహాదశ - 7 సంవత్సరములు, రాహుదశ - 18, గురుదశ - 16, శనిదశ - 19, బుధదశ - 17, కేతుదశ - 7, సంవత్సరములు అనుభవములోనికి వచ్చును. పూర్ణ ఆయుర్దాయము, 90 సంవత్సరములు. ఈ నక్షత్ర జాతకులకు 2-3-5-7-13-15-30 సంవత్సర ప్రాయములలో రోగ, శస్త్ర, అగ్ని, అపమృత్యు భయము గలుగును. మిథున మాసములో కృష్ణ పక్ష ఏకాదశి ఆదివారము, శ్రవణా నక్షత్ర దినాన సూర్యోదయమైన 7 ఘడియలకు గండము.

ఈ శ్రవణా నక్షత్రమున జన్మించిన, జాతకునికి అనుకూలపతియైన భార్య లభించును. శాస్త్ర, విజ్ఞానము, విద్య, వివేకము, ఔదార్యము, మాటనేర్పు, స్త్రీ వ్యామోహము, ఉపకారబుద్ధి, కీర్తి ప్రతిష్టలు, పుష్ప సుగంధాలపై మోజు, ఆర్జన, బంధువులకు ఉపకారము, పరదేశ సంచారము యుండును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు పండితుడును, దేవబ్రాహ్మణుల యందు భక్తిగలవాడును, రాజును, ధనవంతుడును, ధార్మికుడును అగును. మత్తు పదార్థములు సేవించని వాడును, మద్యపానము చేయనివాడును, సాంప్రదాయములను వదలకుండ పలెనను పట్టుదల గలవాడును, సర్వమును చెడుగునోకే

యున్నదనెడు భావము గలవాడును, జాగ్రత్త గలవాడును, పొదుపు గలవాడును, ఆలోచన పూర్వకమైన వాడును, ధ్యానపరుడును, ధైర్యము లేనివాడును, నిజ స్వభావము, విధేయత, వినమ్రత, ఏనుకు చెందని పనివాడును, పట్టుదల గలవాడును, శ్రద్ధగల వాడును అగుచున్నాడు.

ఈ జాతకుని వృత్తులు గనులు, గనులయందు లభ్యమగు వస్తు సముదాయము,పానీయములు, కిరసనాయిలు, పెట్రోలు, బొగ్గు, మాగాణి భూములు, బావులు, గోతులు, త్రవ్వబడిన సొరంగములు, పల్లెవారు, మంత్రి, ప్రభువు, వ్యవసాయదారుడు, సీసపు పనిచేయువాడు, గనులయింజనీరు, ఐస్‌క్రీము, గాలిని చల్లపరుచు యంత్రము, గనులలో రాత్రియందు పనిచేయువాడు, ద్రయివరు, ముత్యములు, జలములో సంచరించు వాహకము.

శ్రవణా నక్షత్రమున జన్మించిన స్త్రీ మంచి అందము గలదియు, గొప్ప పేరు ప్రతిష్టలు గలదియు, తెలివిగలదియు, పవిత్ర గ్రంథముల యందు ఆసక్తి గలదిగా యుండుటయు, వేదాంత సంబంధమైన కార్యములలో గౌరవము గల్గి యుండుటయు, నిజవాక్కులచే మాట్లాడుటయు, ధర్మగుణము గలదిగా యుండును.

ఈ శ్రవణా నక్షత్రములో జన్మించిన జాతకునికి శని తులారాశిలో సంచరించునపుడు పెట్టుబడిచే హెచ్చధనలాభము, సింహము నందు శని సంచరించునపుడు కర్మ, ఋణము, వ్యాకులత్వము, మకర కుంభములలో శని సంచరించునపుడు పూర్ణజలప్రవాహము వద్ద నుండెడి యూబిలో దిగబడి తప్పించుకొనుట, జీవనహాని, దారిద్ర్యయము గలుగును. తక్కినవి సమఫలములు. ఇవిగాక పైన జెప్పిన స్థానములలో శనియుండి శని దశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ శ్రవణా నక్షత్రమునకు బాలారిష్టము లేదు. ఇందు జన్మించినవారికి అల్పాయు యోగము నిర్ణయమైన యెడల రాహు దశలో గూడ మారకము జరుగును. గురుదశ గురుభుక్తిలో గాని, గురుదశ శుక్రభుక్తిలో గాని, గురుదశ రాహుభుక్తిలో గాని, మారకము సంభవించును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన బుధ దశలో మారకము సంభవించును.

23.ధనిష్ఠా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడి ఫలములు

ధనిష్ట - ఈ ధనిష్ఠా నక్షత్రము యొక్క మొదటి రెండు పాదములు మకరమునకును, చివరి రెండు పాదములు కుంభరాశికిని చెంది యున్నవి. మకర కుంభములయొక్క రాశ్యాధిపతి శని. ఈ ధనిష్ఠయొక్క అధిపతి లేక దశానాధుడు కుజుడు. ఈ కుజుని యొక్క మహాదశ 7 సంవత్సరములు. ఈ ధనిష్ఠా నక్షత్రములో జన్మించినవాని జీవితము కుజమహాదశతో ప్రారంభమగును. జాతకుని జననకాలమునకు ధనిష్ఠా నక్షత్రము యొక్క ప్రమాణము యెంత గతించునో కుజదశ 7 సంవత్సరములలో అంత ప్రమాణము గతించును. మిగిలిన శేషము జాతకుని జనన కాలము నుండి ప్రారంభమగును. ఈ శేషము భుక్తియైన వెనుక

రాహుదశ - 18 సంవత్సరములు, గురుదశ - 16, శనిదశ - 19, బుధదశ - 17, కేతుదశ - 7, శుక్రదశ - 20 సంవత్సరములు వరుసగా అనుభవమునకు వచ్చును. ఈ జాతకుని 18 వ యేట, 25వ యేట, 40వ యేట, 50వ యేట, 55వ యేట, 60వ యేట అస్వస్థత, గండములు వస్తూ యుండును. పరమాయువు 80 సంవత్సరములు.

ధనిష్ఠా నక్షత్రములో జన్మించిన జాతకునికి దాతృత్వము, ఉపకార గుణము, రోష పౌరుషములు, అధిక సంపాదనాభిలాష, సంగీతముపట్ల అభిరుచి, క్రీడలలో ఆసక్తి, కార్యనిర్వహణ సమర్థత, శ్రమపడే స్వభావము, ఖండితముగా వ్యవహరించుట మొదలగు లక్షణములు యుండును. శ్వాస రుగ్మతలు రావచ్చును. ఈ జాతకుడు ఆశగలవాడును, వసుమంతుడును, పెద్దవగు తొడలు కంఠము గల వాడును, సుఖముగలవాడును అగును. గట్టి సంకల్పము గలవాడును, నిష్కర్షమైన స్వభావము గలవాడును, చురుకు తనము, జాగ్రత్త, దృఢమైన ముందు జాగ్రత్త, ధైర్యము, స్వార్థము, న్యాయముగా నిరూపించెడి స్వభావము, ఉద్రేకము, కొన్ని సమయములలో అధికవ్యయము, ఆశగలవాడు, అధికమైన ఆకలిగలవాడు, బహుమతులిచ్చుటలో ఉదారము, సంగీతము నందుప్రేమ, గర్వముగాని, ఉద్రేకముగాని లేని వ్యక్తి, నపుంసకుడును, గొప్పవాడు, కొట్లాటలు లేకుండా సజావుగాజగడములను పరిష్కరించువాడు, విజ్ఞానశాస్త్రమునందు మనస్సుగలవాడు, క్రొత్త పథకములను కనిపట్టువాడు, మతతత్వము గలవాడు, ప్రేమ యందు విధేయత గలవాడు, సంఘములపై ప్రేమగలవాడు, అనేక క్లబ్బులు పెట్టుటకు ప్రయత్నించువాడు, ధర్మ గుణము గలవాడుగా యుండును.

ధనిష్ఠా నక్షత్రములో జన్మించిన వాని వృత్తులు గనులు, భూగర్భయింజనీరు, మరణ సుంకము, ఆస్తిపన్ను, తత్త్వశాస్త్రవేత్త ఆయుర్వేద మందులు, కారాగారశాఖ, కబేళా, యెముకల సంబంధమైన వైద్యుడు, లేబర్‌శాఖ, ఆరోగ్యశాక, వలస వచ్చిన వారి యొక్క ప్రదేశము సంస్కరణ, పారిశ్రామిక సంస్థ, విడిభాగములు, సామానులు, సీసము, సిమెంటు, క్వారీ, నార, బార్లీ, బంగాళదుంపలు, వ్యవసాయము, టి, బొగ్గు, ఉక్కు, కర్మాగారములు, రేషన్ అధికారి, పనికిరాని భూములను బాగుచేయుట, ఉన్నవారిని తగ్గించు అధికారి, పోలీసు, మిలటరీ, కాంట్రాక్టరు, ప్రెస్, సౌండరీ, పరిశోధనాలయములు, టెలిగ్రాము, టెలిఫోను, విద్యుత్ శక్తి మొదలగునవి.

ధనిష్ఠా నక్షత్రములో జన్మించిన స్త్రీ యెల్లప్పుడు కూర్చుని పరిశీలించుటయు, కథలు, నవలలు యందు ఆసక్తి గలదియు, ఆకర్షణీయమైన దుస్తులు ధరించుటయు, వాహనములు గలదియు, దానము చేయుటయందు ఔదార్యము గలదియు, మంచి స్వభావము, నడవడిక గలదిగా యుండును. కరుణ, దయ, ఉపకార గుణము గలదిగా యుండును.

ధనిష్ఠా నక్షత్రములో జన్మించిన వానికి శని సింహములో సంచరించునపుడు రాజద్వారమున మంచి ధనలాభము, వృషభ మిధనములలో శని

సంచరించునపుడు చెడు గుణములు, మనోవ్యాకులము, దాయాది నష్టము, కర్కాటకములో శని సంచరించునపుడు కర్మ, వృశ్చికములో సంచరించునపుడు జీవనహాని, రాజకీయదండన, వ్యవహార కార్యములందు మానసష్టము గలుగును. తక్కిన రాశులు సమఫలములు. ఇవిగాక పైన చెప్పిన స్థానములలో శనియుండి శని దశాభుక్తులు వచ్చు నపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ ధనిష్టా నక్షత్రము యొక్క 1 - 2 పాదములలో జన్మించిన దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశలో మారకము సంభవించును. దీర్ఘాయు యోగము లేని యడల గురుదశలోనే మారకము సంభవించును. గురు దశ గురు భుక్తిలో గాని, గురుదశ బుధ, శుక్ర రాహు భుక్తులలో గాని మారకము సంభవించును. ఈ నక్షత్రము 3-4 పాదములలో జన్మించిన వారికి దీర్ఘాయు యోగము నిర్ణయమైన బుధదశలో మారకము గల్గును. ఇందు దీర్ఘాయు యోగము లేనియడల శనిదశ బుధభుక్తి శని అంతరములో గాని, శనిదశ శుక్ర భుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును. ఇందు అల్పాయువు లేదు.

24. శతభిషా నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

శతభిషము - ఈ శతభిషా నక్షత్రము కుంభరాశికి సంబంధించినదై యున్నది. కుంభరాశ్యాధిపతి శని. ఈ నక్షత్రము యొక్క అధిపతి లేక దశా నాథుడు రాహువు. ఈ రాహు మహాదశ - 18 సంవత్సరములు. ఈ కాలములో జన్మించిన జాతకుని జీవితము రహుమహాదశతో ప్రారంభమగును. జాతకుని జనన కాలమునకు ఈ నక్షత్ర ప్రమాణము యెంత గతించియుండునో 18 సంవత్సరములలో అంత ప్రమాణము రాహుమహాదశ గతించును. మిగిలిన శేషము జాతకుని జనన కాలమునుండి ప్రారంభమగను. వీని తరువాత గురుదశ - 16 సంవత్సరములు, శనిదశ - 19, బుధ దశ - 17, కేతు దశ - 7, శుక్రదశ - 20, రవిదశ - 6, చంద్రదశ - 10 సంవత్సరములు అనుభవములోనికి వచ్చును. పరమాయుర్ధాయము 80 సంవత్సరములు. అయితే 3 వ యేట జ్వరము, 24 వ యేట అనారోగ్యము, శత్రుభీతి, 40వ యేట అగ్ని భయము, మాంద్య జ్వరము, 53వ యేట, 63వ యేట అపమృత్యుభయము యుండును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు బంధు వర్గమునకు ఉపకారము చేయువాడును, గౌరవ మన్ననలు పొందువాడును, శత్రువుల యెడ శాంతస్వభావము చూపువాడును, వ్యవహార జ్ఞానము యెక్కువ గలవాడును, నిజాయితీ, సత్యశీలము, ధర్మచింత, ధైర్య సాహసములు గలవాడును, దానగుణము, లౌకిక పరిజ్ఞానము, రసజ్ఞత, వాక్చాతుర్యము గలవాడును, పుత్ర సంతానము గలవాడును, భార్యపట్ల యెక్కువ అభిమానము, ఆసక్తి గలిగియుండును. ముక్కు, చేతులుపొడవు గల్గియుండును. దీర్ఘాయువు గలవాడగును. వాదనలోసులభముగా వొప్పించలేరు. ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు కాలజ్ఞానము గలవాడును, శాంతుడును, అల్పముగా భుజించువాడును,

సాహసము గలవాడును, విధేయత, బలము, కఠినము, స్వతంత్రము, నకిలీలేని సాత్వికము, పట్టుదల, నిదురమత్తు, సోమరి, సెలవులు, విరామమముకోరువాడు, ప్రత్యేకముగా పనిచేయవలెనని అభిలాష గలవాడగును.

ఈ నక్షత్రము మొదటి పాదములో జన్మించినవాడు స్నేహమునకు ప్రాణము యిచ్చువాడును, అభిమానము, స్థిరమైన బుద్ధి, నిజాయితీ, పెద్దలపట్ల గౌరవము, భక్తి, వినయము, గో బ్రాహ్మణ పూజాసక్తి, సత్యవర్తన, ఉపకార గుణము గలిగి యుండును.

రెండవ పాదములో జన్మించిన వాడుపిరికి తనము, అధైర్యము, స్వార్థము, ముందు జాగ్రత్త, ప్రయోజన దృష్టి యుండును.

మూడవ పాదములో జన్మించిన వానికి మందబుద్ధి, నెమ్మది, నిలకడ, స్నేహశీలము, సాహస కార్యములను నిర్వహించు సమర్థత, స్వార్థము, లౌకిక చింత అధికము.

నాల్గవ పాదములో జన్మించిన వారికి శాస్త్ర విజ్ఞానము, పరిశోధనలపట్ల సాహిత్యము, కళలు, సాంకేతిక విద్యలపట్ల ఆసక్తి, స్నేహసామరస్యాలు, అభిమానము, మంచితనము, నెమ్మది, దూరదృష్టి, త్యాగశీలము, దాత, సాత్విక దృక్పథము యుండును.

ఈ నక్షత్రములో జన్మించిన వృత్తులు విజ్ఞానశాస్త్ర వేత్త, రహస్యమైన విషయములు, గాంభీరత్వము, విద్యుచ్ఛక్తి, విమానయానము, అణుసంబంధమైన సిద్ధాంతము, ఖగోళశాస్త్రవేత్త, జ్యోతిషశాస్త్రవేత్త, పురాతన విజ్ఞానశాస్త్రమును పునస్సృష్టి చేయుట, రేషన్ అధికారి, జనాభా లెక్కల అధికారి, వస్తుమారకము, వృత్తులు, కారాగారశాఖ, తర్జుమాచేయు అధికారి, ఫ్యాక్టరీలు, తోళ్ళు, శుద్ధిచేయు కర్మాగారము, చెల్లని నాణెములు, ఔషదాధి వస్తు పరిశోధనము చేయుచోటు.

శతభిషా నక్షత్రమునందు జన్మించిన స్త్రీ మధ్యరకముగా యుండుటయు, స్త్రీలకు యిష్టమైనదియు, బంధువులచే గౌరవింపబడునదియు, పెద్దలకు సేవచేయు నదియు, దైవపూజ గలదియు, సంతోష కార్యములకు మెప్పు పొందునదియగును.

శతభిషా నక్షత్రములో జన్మించిన జాతకునికి శని వృషభములో సంచరించునపుడు చతుష్పాద జీవుల వల్ల మంచి ధనలాభము, మేషములో శని సంచరించునపుడు జీవనహాని, దేశ త్యాగము, మీనములో శని యున్నపుడు బంధు నాశనము, ఋణమువలన వ్యాకులము గలుగును. తక్కిన రాశులు సమఫలములు, ఇదిగాక పైన జెప్పిన స్థానములలో శనియుండి శనిదశా భుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

శతభిషము దీర్ఘాయు నక్షతము. ఈ నక్షత్రములో జన్మించినవారికి బాలారిష్టము లేనియడల దీర్ఘాయువు గలుగును. వీనికి అల్పాయువు, మధ్యమాయువులు లేవు. వీనికి సామాన్యముగా బుధదశలోనే మారకము సంభవించెను.

25. పూర్వాభాద్ర నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

పూర్వాభాద్ర - ఈ నక్షత్రము యొక్క మొదటి మూడు పాదములు కుంభరాశికి, నాల్గవ పాదము మీనరాశికి సంబంధించినదై యున్నది. కుంభ రాశ్యాధిపతి శనియును, మీనరాశ్యధిపతి గురుడు అయి యున్నాడు. ఈ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాధుడు గురుడు. ఈ గురుమహాదశ 16 సంవత్సరములు. ఈ నక్షత్రమున జన్మించిన జాతకుని జీవితము గురుమహాదశతో ప్రారంభమగు చున్నది. జాతకుని జననకాలమునకు ఈ నక్షత్రము యొక్క ప్రమాణము యెంత గతించి యుండునో గురుదశ 16 సంవత్సరముల కాలములో అంతప్రమాణము గతించి యుండును. మిగిలిన శేషము జాతకుని జన్మకాలము నుండి ప్రారంభ మగును. తరువాత శనిదశ - 19 సంవత్సరములు, బుధదశ - 17, కేతుదశ - 7, శుక్రదశ - 20, రవిదశ - 6, చంద్రదశ - 10 సంవత్సరములు అనుభవములోనికి రాగలవు. పూర్ణాయువు 90 సంవత్సరములు. అయితే జాతకుడు జన్మించిన 12వ రోజు జ్వరగండము, 3వ యేట జలగండము, 11-18వ యేట మరియు 80 వ యేట అపమృత్యు భయము యుండును.

ఈ నక్షత్రమున జన్మించిన జాతకుడు ప్రౌఢముగా మాటలాడువాడును, ధూర్తుడును, భయార్తుడును, మృదువైన వాడును అగును. కనికరము, ఆశ గలిగి యుండువాడును, వేదాంతి, సర్వమును మంచి కొరకు ఉన్నదనెడి ఆశతో గూడు కొన్న స్నేహితులపై ప్రేమ, నిజము, విధేయత, నమ్మదగినవాడు, విజ్ఞాన శాస్త్రముపై యిష్టము, తత్వశాస్త్రము, ఖగోళశాస్త్రము, విద్య, విమర్శ, క్రమబద్ధము, యితరుల వద్దనుండి పని రాబట్టు శక్తి, పట్టు విడుపు, సహాయకారి, స్వార్థితములేనివాడు అగును. ఈ నక్షత్ర స్థానము నుండి పాపగ్రహము పైకి పోవుచున్న జాతకుడు దొంగ, కూనీ చేయువాడు, మంచికి దూరము, మతతత్వము లేనివాడు, యెల్లప్పుడు జగడములు తెచ్చువాడు, కోర్టు పక్షి, రంధ్రాన్వేషణ మొనర్చువాడు, పిసినిగొట్టు, తెలివిగలవాడగును. ఈ జాతకునికి ఔదార్యము, వినయము, విచక్షణా జ్ఞానము, స్నేహశీలము, దానగుణము, ఉపకారబుద్ధి, ఉన్నతాశయము, గొప్ప పనులు చేయగల్గుట, శాస్త్రవిజ్ఞానము అలవడు చున్నది. పుత్రులెక్కువ. పొడవైన శరీరము, పొడవైన నాలుక యుండును. చెవికి సంబంధమైన రుగ్మతలు రావచ్చును.

మొదటి పాదములో మేష కుజ నవాంశలో జన్మించిన వారికి ధైర్యసాహసములు, తొందరపాటు, కార్యారంభ సమర్థత, రక్షణ, భద్రత, తదితర విభాగములలో ఉద్యోగులు కాగలరు, భోగభాగ్యములు అనుభవించగలరు.

రెండవ పాదములో అనగా వృషభ శుక్ర నవాంశలో జన్మించిన స్నేహ శీలము, కళాభిరుచి, అనుకూల దాంపత్యము, వైద్య నైపుణ్యము, సుఖసంపదలు యుండును.

మూడవ పాదములో అనగా మిధున బుధ నవాంశలో జన్మించినతంత్రికి యిష్టులు, ప్రతిభావంతులు, శాస్త్రవేత్తలు, విద్యావంతులు, సుఖ సంపదలు, అనుభవించెదరు.

నాల్గవ పాదము కటక చంద్ర నవాంశలో జన్మించిన సంపన్నులు కాగలరు. మాతృభక్తి, భార్యాభర్తలపట్ల అనురాగము, సంఘములో గౌరవ మన్ననలు యుండును.

పూర్వాభాద్ర నక్షత్రమున జన్మించిన వాని వృత్తులు గట్టి ఉపాధ్యాయుడు, ఖగోళ శాస్త్రము, జ్యోతిష శాస్త్రము, మందులు, విమానము, పురపాలక సంఘము ప్రజా సంస్థలు, వస్తువుల మార్పిడి, షేర్ల బ్రోకరు, విమానయానము, విమాన ప్రయాణము, క్రొత్తవి కనిపెట్టువాడు, విదేశమారకము, దేవాలయ సంరక్షకుడు, కార్య నిర్వహణాధికారి, నాణెములు, ముద్రణాలయము, గనులు, నేరపరిశోధనాశాఖ, ఆచార్యులు, మంత్రి, కౌన్సిలరు, ప్రెసిడెంటు, ఆర్థికశాఖ, దేవాలయశాఖ, క్రిమినల్ న్యాయవాది, విదేశ మారకము మొదలైనవి.

పూర్వాభాద్ర నక్షత్రమునందు జన్మించిన స్త్రీ గౌరవనీయమైన గొప్ప వంశములో జన్మించినదియు, బిడ్డల శ్రేయస్సు కొరకు తన కాలము వినియోగించుటయు, దానము చేయుటయందు ఔదార్యము గలదియు, సాధువులు, పెద్దలను ఆహ్వానించుటలో ఆసక్తి గలదియు, నేర్పరియు, సంపదగలదియు, ప్రతి కార్యమునందు ముందడుగు వేయుచుండును.

పూర్వాభాద్ర నాలుగవ పాదములో రజస్వల అయిన మహిళ సౌభాగ్యవతి కాగలదు. 1-2-3 పాదములలో రజస్వలయైన స్త్రీ కుటుంబ ఆర్థిక బాధలకు సమస్యలకు వేధింపులు గలుగుచుండును.

పూర్వాభాద్ర నక్షత్రములో జన్మించిన వారికి శని మీనములో సంచరించునపుడు దివ్యస్థలములందు, జీవనదీ, ప్రదేశములందు మంచి ధనప్రాప్తి, వ్యవహారము, కర్కాటకములో శని సంచరించునపుడు జలభీతి, సొత్తునష్టము, దేశత్యాగము, జీవనహాని, మకరములో శని సంచరించునప్పుడు కర్మ, ఋణ వ్యాకులము గలుగును. తక్కిన రాశులు సమఫలములు. పైన చెప్పబడిన స్థానములలో శని యుండి వాని దశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ పూర్వాభాద్ర నక్షత్రములో జన్మించిన వారికి బాలారిష్టముగాని అల్పాయువు గాని లేదు. ఇందు దీర్ఘాయు యోగము లేని యెడల బుధదశ, శని భుక్తి బుధాంతరములో మారకము సంభవించును. ఇందు దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల రవిదశ శుక్రభుక్తి బుధాంతరములో మారకము సంభవించును.

26. ఉత్తరభాద్ర నక్షత్రములో జన్మించిన జాతకుని యొక్క నాడీ ఫలములు

ఉత్తరాభాద్ర - ఈ నక్షత్రము మీనరాశి లోనిది. మీన రాశ్యాధిపతి గురుడు. ఈ నక్షత్రాధిపతి లేక దశానాధుడు శనియై యున్నాడు. ఈ శనిమహాదశ 19 సంవత్సరములు. జాతకుని జనన కాలమునకు ఈ శనిమహాదశ కొంత గతించి యుండును. జాతకుని జనన కాలమునకు ఉత్తరాభాద్ర నక్షత్రము యెంత

ప్రమాణము గతించి యుండునో శని మహాదశ 19 సంవత్సరములలో అంత ప్రమాణము గతించి యుండును. మిగిలిన శేషము జాతకుని జనన కాలము నుండి ప్రారంభమగును. ఈ శేషము గతించిన వెనుక బుధదశ - 17 సంవత్సరములు, కేతుదశ - 7, శుక్రదశ - 20. రవిదశ - 6. చంద్రదశ - 10. కుజదశ - 7. రాహుదశ - 18 సంవత్సరములు వరుసగా అనుభవములోనికి వచ్చును. పరమాయు ప్రమాణము 90యేండ్లు. జాతకుడు జన్మించిన 5వ నెలలో అపమృత్యుభయము. 11వ యేట జ్వరభీతి. 18 వ యేట గండము. వృషభ మాసములో కృష్ణపక్ష చతుర్దశినాడు ఉత్తరాభాద్ర నక్షత్రము ఆదివారము అయినప్పుడు నాటి సూర్యోదయము నుండి 4వ ఘడియలో అపమృత్యుభయము సంభవించును.

ఉత్తరభాద్ర నక్షత్రములో జన్మించిన వాడు ధైర్యము, నీతి నిజాయితీ చాపల్యము, నెమ్మది, అలస్యభావము, అభివృద్ధి, ఏదో ఒక అనారోగ్యము యుండును. ఈ నక్షత్రము నందు జన్మించినవాడు మృదుగుణములు గలవాడును, త్యాగ బుద్ధియు ధనము గలవాడును, పండితుడును అగును. గొప్ప స్వభావము గల వాడును, దయాలత్వము గల గుణములును, తత్వ జ్ఞానము గల మనస్సును, ఏకాంతముగా నుండవలెనను కోరిక, అల్లరి శబ్దములను ద్వేషించువాడును, సంఘము కొరకు ఆసక్తి, పేదసాదలకు సహాయము చేయవలెనను అభిలాష, కారాగారములను సందర్శించు వాడును, స్వతంత్రుడును అయి యుండును.

ఉత్తరాభాద్ర నక్షత్రము మొదటి పాదములో అనగా సింహ రవి నవాంశలో జన్మించిన వాని మనస్సు చంచల మైనది. కనులు ఎరుపుగా యుండును. అతి త్వరితముగా కోపము వచ్చును. పైత్యము అధికము. శరీరము సన్నగా యుండును.

రెండవ పాదము అనగా కన్య బుధ నవాంశలో జన్మించినవాడు, విద్యగలవాడును, లౌకిక జ్ఞానము, యుక్తి, చతురత, సులభ గ్రహణశక్తి, వినయము, పెద్దలపట్ల గౌరవము, మంచి నడవడిక, వృత్తి యుండును.

మూడవ పాదము అనగా తులా శుక్ర నవాంశలో జన్మించిన మంచి తెలివితేటలు, కళానైపుణ్యము, శాస్త్రజ్ఞానము, సుఖజీవనము, సౌకర్యములు యుండును.

నాల్గవ పాదములో అనగా వృశ్చిక కుజ నవాంశలో జన్మించిన వానికి గొప్ప ఔదార్యము, కోపము, రక్తరోగము యుండును.

ఉత్తరాభాద్ర నక్షత్రములో జన్మించిన వారి వృత్తులు రక్షణశాఖ, జైళ్లు, రక్షక స్థానము, ఆరోగ్యాశ్రమము, వేరొక దానిని తాకకుండా యుండు వైద్యశాలలు, సివిల్ జైలు, రాజ తంత్రజ్ఞుల కారాగారము, గనులు త్రవ్వువాడు, యింజనీరు, ఎగుమతులు, దిగుమతులు, ఓడరేవు, వారసత్వము, వస్తువుల నిలువ జేయువాడు, సాంప్రదాయకమైన వ్యాపారము, సంఘములద్వారా లాభము, ఆసుపత్రులు, మతపరమైన ధర్మ సంస్థలు, నావలు, కొలుములు, లీగల్, ఇన్సూరెన్స్ సి.ఐ.డి..విద్యాశాఖలు, గొడుగులు, వర్షపు కోట్లు, తయారుజేయు వాడు, నావలు,

నదులు, కాల్వల కంట్రాక్టరు, సొరంగములను తయారుజేయుట, గోతులు మొదలగు వానిని త్రవ్వుట.

ఉత్తరాభాద్ర నక్షత్రమున జన్మించిన స్త్రీ పెద్దలకు అనుకూలముగా ప్రవర్తించునదియు, పేదవారిపై ఎక్కువ ప్రేమ గలదియు, నెమ్మది గలదియు, గురువును గౌరవించునదియు, గర్వము లేనిదియు, తారతమ్యము తెలుసు కొనునదియు, చేతిలో యున్న పనిపై ఏకాగ్రత గలిగి యుండునదియు, వృద్ధి, సౌఖ్యముగా యుండును. ఉత్తరాభాద్ర నక్షత్రమున గల దినమున రజస్వల అయిన పుత్రవతి యగును.

ఉత్తరాభాద్ర నక్షత్రములో జన్మించిన వానికి శని మకరములో సంచరించునపుడు నీచుల సహాయము వలన జలప్రదేశముల యందు జలము మీద సంచరించెడి వస్తువుల వలన మంచి ధనలాభము, మేషవృషభములలో సంచరించునపుడు జీవనము కొరకు దేశము విడిచి మరియొక దేశము ప్రవేశించుట, అచ్చటను కష్టజీవనము, మీనములో శని సంచరించునపుడు బంధు దాయాది నాశము. వృశ్చికములో సంచరించునపుడు కర్మ జేయుట, ఋణ వ్యాకులము గలుగును. తక్కిన రాశుల యందు సమఫలములు. ఇవి గాక పైన జెప్పిన స్థానములలో శని యుండి శనిదశా భుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ ఉత్తరా భాద్ర నక్షత్రములో జన్మించిన వారికి అల్పాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశ గురుభుక్తిలో గాని, బుధదశ శని భుక్తిలో గాని మారకము సంభవించును. మధ్యమాయువు నిర్ణయమైన యెడల శుక్రదశలో శని రాహుభుక్తులలో మారకము గలుగును. దీర్ఘాయువు నిర్ణయమైన యెడల శుక్ర దశాంత్యములోగాని, రవి దశాంత్యములోగాని, చంద్ర దశారంభములో గాని మారకము జరుగును.

27. రేవతి నక్షత్రములో జన్మించిన జాతకునియొక్క నాడీఫలములు

రేవతీ - ఈ రేవతి నక్షత్రము మీన రాశిలోనిదై యున్నది. మీన రాశ్యాధిపతి గురుడు. ఈ నక్షత్రము యొక్క అధిపతి లేక దశానాథుడు బుధుడు. వీని మహాదశాకాలము 17 సంవత్సరములు. జాతకుడు జన్మించిన కాలమునకు ఈ బుధ మహాదశ కొంత గతించి యుండును. జాతకుని యొక్క జనన కాలమునకు ఈ నక్షత్ర ప్రమాణము యెంత గతించి యుండునో బుధ మహాదశ 17 సంవత్సరముల కాలములో అంత ప్రమాణము గతించి యుండును. మిగిలిన శేషము జనన కాలమునుండి ప్రారంభ మగును. దీని తరువాత కేతు మహాదశ - 7 సంవత్సరములు, శుక్రదశ - 20, రవిదశ - 6, చంద్రదశ - 10, కుజదశ - 7, రాహుదశ - 18, గురుదశ - 16, శనిదశ - 19 సంవత్సరములు వరుసగా అనుభవమునకు వచ్చును. వీని పరమాయుప్రమాణము 84 సంవత్సరములు. జాతకుడు జన్మించిన 5వ దినము జ్వరభయము, మరల 5వ సంవత్సర ప్రాయమున జ్వరభీతి, 12వ యేట జంతుభయము, 40వ యేట అపమృత్యు గండము, 60వ యేట మహాకంటక భీతి సంభవించును. ఏ సంవత్సరములో కృప

పక్ష ద్వాదశి ఆదివారము రేవతీ నక్షత్రమైయున్న ఆదినముసూర్యోదయము నుండి 8 వ ఘడియ గండకాలమగును. జాతకుని జననము రేవతీ నక్షత్ర 4వ పాదము చివరి రెండు ఘడియలలో జన్మించిన గండాంత కాలదోషమగును. రేవతీ నాల్గవ పాదములో జన్మించినా తండ్రికి గండము.

ఈ రేవతీ నక్షత్రమున జన్మించిన జాతకుడు గొప్పదగు లాంఛనము గలవాడును. కామాతురుడును, సుందరుడును, మంత్రియును, కళత్ర మిత్రులతో గూడు కొనిన వాడును, స్థిరమైన సంపదయందాసక్తి గలవాడును అగును. సంశయము, అనిశ్చయము, మెత్తని స్వభావము, మెత్తని మనస్సు, సహజ జ్ఞానము, దయ, సూక్ష్మ బుద్ధి, తెలివి, మతము, మరియు మత తత్వము, సరియైన తీర్పు, పండిన మనస్సు, నీతిమంతుడు, గౌరవనీయుడు, విద్యాసక్తి, మనో నిగ్రహము, స్థిర బుద్ధి, పాండిత్యము, సామర్థ్యము, న్యాయము కొరకు యెక్కువ శ్రద్ధ చూపు వాడగును. ఈ జాతకుడు మంచి భాగ్యవంతుడై సుఖసౌఖ్యములను అనుభవించును. మంచి రూపము, తేజస్సు, స్థూల శరీరము గలవాడుగా యుండును. దూరాలోచన, పండితుడు, కళానిపుణుడు, అన్నదాత, పరోపకారి కాగలడు. విదేశగమన అవకాశము లుండును.

రేవతీ నక్షత్ర మొదటి పాదములో జన్మించినవాడు నీతిమంతుడు, శాస్త్రవేత్త, తత్వవేత్త కాగలడు.

రేవతీ నక్షత్ర రెండవ పాదములో జననమైన జాతకుడు అనగా మకర శని నవాంశలో పుట్టినపుడు జూదము, పందెములు, తదితర వ్యసనములు, కుటిల గుణములు యుండును.

మూడవ పాదములో అనగా కుంభ శని నవాంశలో జన్మించిన జాతకునికి బుద్ధి మాంద్యము, సోమరితనము, కోపము, మంచి రూపము గల్గి యుండును.

నాల్గవ పాదములో అనగా మీన గురు నవాంశలో జననమైన జాతకుడు, పండితుడు, వేదవేదాంత కోవిదుడు, దైవకార్య నిపుణుడు, నీతిమంతుడు, నిజాయితీ పరుడు, ధైర్యవంతుడు, యజ్ఞ యాగాదులు చేయువాడగుచున్నాడు.

రేవతీ నక్షత్రములో జన్మించిన వారి వృత్తులు ప్రచురణ, వార్తాపత్రికాధిపతి, దేవాదాయ, న్యాయచట్ట, సివిల్ యింజనీరింగు శాఖలు, షేరు బ్రోకరు, వ్యాపింపజేయువార్త, న్యాయవాది, న్యాయమూర్తి, ఆచార్యుడు, రాజ నీతిజ్ఞుడు, రాయబారి, టెలిఫోను, రేడియో, విదేశ వ్యాపారము, గణికుడు, ఆడిటరు, ట్రస్టీ, గవర్నరు, యూనివర్సిటీ, నావలు, దిగుమతులు, ఎగుమతులు, ఓడరేవు, సుంకము, బోధకుడు, పారిశ్రామికుడు, జ్యోతిష శాస్త్రవేత్త, గణిత శాస్త్రవేత్త, ఏజంటు మొదలగునవి.

రేవతీ నక్షత్రమున జన్మించిన స్త్రీ గౌరవింపదగినదియు, స్నేహ భావము గలదియు, సామాన్యముగా పవిత్రత, మంచి గుణములు గలదియు, కోర్కెలు తీర్చునదియు, ఆచార పద్ధతుల ప్రకారము చేయునదియు, దైవభక్తి గలదియు, ఆకర్షణీయమైన మంచి నేత్రములు గలదిగా యుండును.

రేవతీ నక్షత్రములో జన్మించిన జాతకునికి శని వృశ్చికములో సంచరించునపుడు అధికారులవలన, రాళ్ళ వలన మంచి ధనలాభము, కుంభ మీనములలో శని సంచరించునపుడు జీవనహాని కష్టము, కన్య యందు శని సంచరించునపుడు కర్మ చేయుట, సింహమునందు శని సంచరించునపుడు ఋణము, దాయాది నాశము గల్గును. తక్కిన రాశులయందు సమఫలములు. ఇవి గాక పైన చెప్పబడిన స్థానములలో శనియుండి, శని దశాభుక్తులు వచ్చినపుడు ఈ ఫలములే తప్పక జరుగును.

ఈ రేవతీ నక్షత్రములో జన్మించిన వారికి బాలారిష్టము లేదు. దీర్ఘాయు యోగము నిర్ణయమై యున్న యెడల రాహుదశ యందు మారకము గలుగును. రాహుదశలో శుక్రభుక్తి బుధాంతరములో గాని, శని భుక్తి శని అంతరములో గాని, బుధ భుక్తి శని అంతరములో గాని, శుక్ర భుక్తి శని అంతరములో గాని, రవి భుక్తి బుధాంతరములో గాని, కుజ భుక్తి శని అంతరములో గాని మారకము జరుగును. ఈ నక్షత్రమున జన్మించిన వారికి సామాన్యముగా మధ్యమాయువు సంభవించును. దీర్ఘాయువు అల్పాయువులు మాత్రమే విశేషముగా సంభవించును. అల్పాయు యోగము నిర్ణయమై యున్న యెడల శుక్రదశ శుక్ర భుక్తిలోగాని, శుక్రదశ రాహుభుక్తిలోగాని, శుక్రదశ బుధభుక్తిలోగాని మారకము సంభవించును.

శిశు జనన నక్షత్ర గండములు

అశ్వని మొదటి పాదమునందు శిశువు జననమైన పితృగండము. ఈ దోషము మూడుమాసముల వరకుండును. సువర్ణ దానము వలన నిది నివారణమగును భరణి మూడవపాదమునందు జననమైన శిశువునకు 27 దినముల వరకు దోషము. రోహిణి నక్షత్ర ప్రథమపాదమునందు పుత్రుడు జన్మించిన మేనమామకును, రెండవ పాదమునందు జనించిన తండ్రికిని, మూడవ పాదమునందు జనించిన తల్లికిని దోషము గల్గును. పుష్యమి నక్షత్రము కర్కాటక లగ్నమందు పగలు పుత్ర జననమగునేని పితృగండము. పుష్యమి నక్షత్రము కర్కాటక లగ్నమునందు రాత్రి పుత్రికా జననమగునేని మాతృ దోషము. పుష్యమి మొదటి పాదములో జననమైన మేనమామకు దోషము, రెండవ పాదము మధ్యములో జననమైన మాతాపితృలకుగండము. ఇది మూడు నెలల వరకుండును. గంధపు చెక్క దానము చేసిన ఇది శమించును.

ఆశ్లేష మొదటి పాదములో జననమైన శుభము. రెండవ పాదములో జననమైన శిశువుకు గండము. మూడవ పాదములో జననమైన మాతృగండము. నాల్గవ పాదమునందైన పితృగండము. ఈ దోషము 3నెలల వరకుండును. ఇది అన్నదానము వలన నివర్తించును. ఆశ్లేషాంతము రెండు ఘడియలు, మఘా ప్రథమమున రెండు ఘడియలు, జ్యేష్ఠాంతముల రెండు ఘడియలు, మూల మొదట రెండు ఘడియలు, రేవతి అంతమున రెండు ఘడియలు, అశ్వని మొదట రెండు ఘడియులు ఇవి దోష ఘడియలనియు, వీనియందు పుట్టిన వారికి గ్రహశాంతి చేయవలయునని జ్యోతిష శాస్త్రవేత్తలు రచించియున్నారు.

మఘ మొదటి పాదములో జననమైన అయిదు మాసముల వరకు పితకు దోషము. ఇది అశ్వదానము వలన నివర్తించును. తక్కిన మూడు పాదములు

శుభము. ఉత్తర మొదటి పాదములోను, నాలవపాదములోను జననమైన మాతృపితృ సహోదరులకు మూడు మాసముల వరకు దోషము. తిలపాత్ర దానము వలన నిధి నివర్తించును. చిత్త మొదటి పాదములోను, రెండవపాదములోను, మూడవ పాదములోను జననమైన మాతాపితృ సహోదరులకు ఆరునెలల వరకు దోషము. ఇది వస్త్రదానము వలన నివర్తించును.

జ్యేష్ఠ నక్షత్రము యొక్క అద్యంత ఘడియలను పదిభాగములుచేసి, వానిలో మొదటిభాగమున జననమైన జాతకుని యొక్క మాతామహికి దోషము. రెండవ భాగము నందైన పితామహికి దోషము. 3వ భాగమునందైన తల్లి దండ్రులకును, తల్లి తోడ బుట్టినవానికి దోషము. నాల్గవ భాగము నందైన సహోదరులకు దోషము. ఐదవ భాగము నందైన జాతకునికి దోషము. ఆరవ భాగము నందైన యెవ్వరికి దోషము లేదు. ఏడవభాగము నందైన కళత్ర వర్గమునకు దోషము. ఎనిమిదవ భాగమునందైన జాతకుని నాశము. తొమ్మిదవ భాగమునందైన తండ్రికి దోషము. పదవ భాగము నందైన తల్లికి దోషము అని జ్యేష్ఠా నక్షత్రమునకు ఫలము చెప్పబడినది. మరియు జ్యేష్ఠానక్షత్ర నాల్గవ పాదమునందు జననమైన తొమ్మిది మాసముల వరకు తండ్రికి దోషము. ఇది గోదానము వలన నిశ్చయముగా శాంతి పొందును. జ్యేష్ఠానక్షత్రమున పాతిక ఘడియ, మూలానక్షత్రము మొదటిపాతిక ఘడియ వెరశి అరఘడియకు అంతరాళమని పేరు. దీని యందు మగ శిశువు పుట్టిన శిశువుకు దోషము కలుగును. ఆడశిశువు పుట్టిన దోషము లేదు.

మూలా నక్షత్రము యొక్క అద్యంత ఘడియలను పండ్రెండు భాగములు జేసి, 1-వ భాగమునందు జననమైన పితృ దోషము, 2-వ భాగమునందు జననమైన తల్లికి దోషము. 3-వ భాగమున జననమైన భ్రాతకు దోషము. 4-వ భాగమునందు జననమైన భగినికి దోషము, 5-వ భాగమునందు జననమైన పిల్లనిచ్చిన మామగారికి దోషము. 6-వ భాగమున జననమైన తండ్రితో బుట్టినవారికి దోషము, 7-వ భాగమున జననమైన తల్లి తోడబుట్టిన వారికి దోషము. 8-వ భాగమున ధన నాశనము, 9-వ భాగమున జీవన నాశము, 10-వ భాగమున దారిద్ర్యము. 11-వ భాగమున భృత్యులకు దోషము. 12-వ భాగమున జాతకునికి దోషము. ఇవి మూడు నెలల వరకు తన్నివృత్తి మహిషదానము, మఱియు మూలానక్షత్రము మొదటి పాదములో జననమైన తండ్రికి గండము, 2-వ పాదమునందైన తల్లికి గండము. 3-వ పాదమునందైన ద్రవ్యనాశము, నాల్గవ పాదమునందైన శుభము.

పూర్వాషాఢ ధనుర్లగ్నమందు పగలు పుత్రజననమగునేని పితృనాశము, పూర్వాషాఢ ధనుర్లగ్నమందును, పుష్యమి కర్కాటక లగ్నమునందును, సూర్యోదయ కాల సూర్యాస్తమయకాలముల యందును, అర్ధరాత్రి యందును పుత్రజననమైన ఆ శిశువుకు దోషము. పూర్వాషాఢ ధనుర్లగ్నమందుగాని, పుష్యమి కటకలగ్నమందుగాని శిశువు జనించిన తండ్రికి అరిష్టము. రేవతీ నాల్గపాదమునందు జననమైన మూడు మాసముల వరకు పితృగండము, సువర్ణదానము వలన నది నివర్తించును.

దత్తనాడి

HUMAN ASTROLOGY FOR ALL

ప్రథమ స్కంధము

(నిరయన పద్ధతి)

1. సూర్యుడు

1. మేషరాశిలో రవి యున్నపుడు జాతకుని జన్మనాడి లక్షణము

రవి మేషమునందుండగా జన్మించిన జాతకుడు తెలివి, ప్రఖ్యాతి, సంతానమందాసక్తి, ధనములేనివాడుగా యుండును. ఆయుధములు, శస్త్రములు, మందు గుండు సామగ్రి మొదలగువాని వ్యాపారమున లాభము పొందువాడుగను వుండును. రవి మేషరాశియందుండినచో కీర్తి, విద్యగలవాడును, బలవద్గ్రహములు చూచినచో యోగమార్గము, విద్య లాభమును, నీచులచే చూడబడినను లేక కూడియున్నను ప్రతాపము, జ్ఞానవిరోధము, దరిద్రము, గ్రుడ్డియును గల్గును. శుభగ్రహ దృష్టిగల్గి యున్న తద్దోషము గలుగదు.

2. వృషభరాశిలో రవి యున్నపుడు జాతకుని జన్మనాడి లక్షణము

రవి వృషభరాశి యందుండగా జన్మించిన జాతకుడు గుడ్డలు లేక పరిమళసుగంధ వాసనగల వస్తువుల వ్యాపారమునందు ఆర్జించువాడగును. స్త్రీల కలాపములు లేనివాడును, సంగీతము, గానమునందు ప్రవీణుడై. యుండును. ఈ వృషభరాశి చంద్రునకు ఉచ్చరాశియై యుండుటచే జాతకుని నిశ్చలమైనవానిగా చేయును. ఓర్పు, సహించగలశక్తి, దృఢచిత్తము గలవానిగా చేయును. ప్రతి పనియందు అమితనిదానము, మెలకువ, మిక్కిలి జాగ్రత గలిగియుండును.

3. మిథునరాశిలో రవి యున్నపుడు జాతకుని జన్మనాడి లక్షణము

రవి మిథునరాశి యందుండగా జన్మించిన జాతకుడు విద్యావంతుడు గను, ధనవంతుడుగను, జ్యోతిషశాస్త్రము నందు గౌరవమర్యాదలు గలవాడుగా యుండును. దైత్యసంబంధము, విశ్రాంతి లేకపోవుట, విసుగు, చిరాకు, ఆగ్రహము గల స్వభావము గలవాడుగా యుండును. ఈ జాతకుడు వివేకవంతమైన దారులలో నడువవలెనను కోర్కెగలవాడుగా యుండును. ఇతని యొక్క స్వభావము రెండు గుణములతో యున్ననూ తనయొక్క మనోభావము శక్తివంతముగా యుండును. వీని యొక్క వంశచరిత్ర గర్వింపదగినదియు లేక ప్రేమించదగినదై యుండును.

4. కర్కాటకరాశిలో రవియున్నపుడు జాతకుని జన్మ నాడిలక్షణము

రవి కర్కాటక రాశి యందుండగా జన్మించిన జాతకుడు ఓర్పు, శాంతము గలవాడును, ప్రతిపనియందు తొందరపాటు గలవాడును, యెక్కువ

సంపద లేనివాడును, యితరుల పనులు ఆసక్తితో చేయువాడును, మనశ్శాంతి లేనివాడును, ఎక్కువ కష్టము చేయువాడుగా యుండును. ఈ జాతకుని వ్యక్తిత్వము నకు ఈ స్థితి అంత బలమైనది కాదు. అందువలన ఈతని స్వాభావికమైన లక్షణములు ఉండవలసిన మంచి లక్షణములకంటె తక్కువ స్థాయిలో యుండును. హఠము, పట్టుదల, కొన్ని విషయములలో గట్టిగా అంటి పెట్టుకొని విడువకుండు కోర్కెలు గలవాడుగా యుండును. ఈ యొక్క స్థితి జాతకుని ఉద్రేకవంతునిగను, శీఘ్ర గ్రాహిణిగను, మానసిక వర్తనము గలవానిగా చేయును. ఈ జాతకుడు అనుభవము కొరకు వాంఛగలవాడును, ఆత్మవిశ్వాసము లేనివాడును అగును. ఈ జాతకుడు ఆత్మవిచార శక్తిగలవాడై యితరుల యొక్క సామాన్య పరిస్థితులను అర్థము జేసుకొనువాడుగా యుండును.

5. సింహరాశిలో రవి యున్నపుడు జాతకుని జన్మనాడీ లక్షణము.

రవి సింహరాశి యందుండగా జన్మించిన జాతకుడు అడవులు, కొండలు, పశువులు మందలుగాయున్న స్థలములందు ప్రీతిగలవాడును, తెలివి తేటలు, శక్తి, శౌర్యము, పరాక్రమము గలవాడగును. ఈ యొక్క స్థితి నీతిదాయకమైన స్వభావము నిచ్చును. ఈ జాతకుడు విశ్వాసపాత్రుడుగను, ప్రేమగల అన్ని విషయములలో పట్టుదలగలవాడును, నమ్మదగినవాడును, ఔదార్యము గలవాడును, కొన్ని సమయములలోసుఖమెరుగనివాడును, మరియు దృఢచిత్తము గలవాడునై యుండును. ఈ యొక్క స్థితి ప్రేమ కలాపములకు, హృదయ సంబంధమైన విషయములకు, లోలోపల భావములకు సంబంధించినదై యున్నది.

6. కన్యారాశిలో రవియున్నపుడు జాతకుని జన్మనాడీ లక్షణము

రవి కన్యారాశి యందుండగా జన్మించిన జాతకుడు విద్యావంతుడును, గణితశాస్త్రమునందు ప్రావీణ్యము గలవాడును, కళలు, కవిత్వము, చిత్రలేఖనము, పాండిత్యము మొదలగువానియందు మంచి ప్రమేయము గలవాడును, స్త్రీలను పోలిన సుందర శరీరము గలవాడుగా యుండును. ఈ జాతకునికి కళత్రదోషమును, కృతఘ్న గుణము గల్గును. అందు శుభ గ్రహములున్న ఆరోగ్యము, కృతజ్ఞతయును గల్గును. పాపయుతమ్మును, శత్రునీచస్థానములందు రవి గూడియున్న మూడవ సంవత్సరమునగాని యేడవ సంవత్సరమునగాని జ్వరాతిసారపీడలు గలుగును. శుభగ్రహములు చూచినేని తద్దోష పరిహారమును గల్గును. ఈ స్థితి జాతకునియొక్క వ్యక్తిత్వమును మేనమామతోను, గృహమునకు సంబంధించిన కుటుంబ విషయములతో సంబంధము గల్గియుండును.

7. తులారాశిలో రవి యున్నపుడు జాతకుని జన్మనాడీ లక్షణము

రవి తులారాశియందుండగా జన్మించిన జాతకుడు సారాయి, మద్యము, బ్రాంది మొదలగువాని వ్యాపారవృత్తులలో ఆర్జించువాడుగను, సంపదకొరకు నీచవృత్తిలో నైనా దిగువాడుగా యుండును. ఈ యొక్క స్థితి మనోహరమైన వ్యక్తిత్వమును ప్రసాధించి, చింతనకంటె యొక్కువ సహజ జ్ఞానముతో పని చేయును. ఈ రాశియొక్క కలయిక మత సంబంధము, ఆధ్యాత్మిక సంబంధమైన

విషయములలో నన్నిటిని బయటకు లాగి, చంద్రుని యొక్క కలయికలన్నియూ సమాన పరుచుటకు జాతకుని యొక్క గొప్పమనస్తత్వము వెతుకుచుండును. న్యాయమునందు అధికప్రేమ, పోల్చిచూచుటయందు అధికశక్తి గలవాడుగా యుండును. అయితే ఈ రాశియందు కొంత వివేకమైన జ్ఞానముగూడ గలదు. వీనికి కొన్ని వివేకవంతమైన విషయములలో మనోవాంఛ గల్గియుండును.

8. వృశ్చిక రాశిలో రవి యున్నపుడు జాతకుని జన్మనాడీ లక్షణము

రవి వృశ్చికరాశియందుండగా జన్మించిన జాతకుడు, క్రూరుడు, ధైర్య సాహసములు గలవాడును, విద్యగలవాడును, విషపూరితమైన వస్తువుల వ్యాపారములో సంపాదించువాడును అగును. ఈ జాతకుని వ్యక్తిత్వము గట్టిదనము గలదిగను, పరిష్కరించునదిగను, నిర్ధారణ చేయునదిగను, గంభీరమైనదిగను యైయుండి హుందా, గౌరవము, గూఢముగా యుండవలెనను కోరిక గలవాడుగా యుండును. ఈ స్థితి వ్యక్తిత్వమునకు గర్వమును, గొప్ప అధికారమును ప్రసాదించును. ఈ జాతకుని వ్యక్తిత్వము స్వార్థపరత్వము గలదై తన యిష్టము వచ్చినట్లు చేయుచుండును. వృశ్చికరాశి స్వాభావికముగా బలము, స్వతంత్రము మరియు కష్టపడి పనిచేసెడిదిగా యుండును.

9. ధనుస్సురాశిలో రవి యున్నపుడు జాతకుని జన్మనాడీ లక్షణము

రవి ధనుస్సురాశి యందుండగా జన్మించిన జాతకుడు మంచి అధికారములో గౌరవ ప్రతిష్టలు సంపాదించువాడును, ప్రతిపనియందు చురుకు దనము గలవాడును అగును. ఇందు జన్మించిన జాతకుడు విజ్ఞాన శాస్త్రము, తత్వ శాస్త్రము, మతమునందు అభిమానము గలవాడుగా యుండును. ఈ జాతకుడు విశ్రాంతి లేనివాడుగను, కార్యకలాపములలో అధిక చురుకుదనము గలవాడుగను, కల్లాకపటము లేని వాడుగను, నిజాయితీగలవాడుగను, ప్రేమ కనికరము గల వాడుగను యుండును. ఒక ప్రత్యేక రాశిలో చంద్రుడున్నప్పుడు ఈ జాతకునికి భవిష్యత్తును చెప్పు వివేకము గలుచున్నది. వృద్ధి పొందని అహంకారభావముగల వారితో ఈ జాతకుడు ప్రబలమైన శక్తి, తిరుగుబాటుతనముతో వ్యవహరించును.

10. మకరరాశిలో రవి యున్నపుడు జాతకుని జన్మనాడీ లక్షణము

రవి మకరరాశి యందుండగా జన్మించిన జాతకుడు వ్యాపారము నందు అనుభవము లేనివాడుగను, పనికిమాలిన వస్తువులతో వ్యాపారము చేయువాడుగను, అత్యాశగలవాడును, విద్యలేనివాడును, యితని పరిశ్రమ యితరులకు లాభము చేయునదిగా యుండును. ఈ స్థితి కీర్తి గౌరవములుగల వ్యక్తిత్వమును ప్రసాదించును. ఈ జాతకుడు మంచి స్వాతంత్రియమును, బలమైన గుణమును, ప్రేమతో గూడిన న్యాయమును, సాధ్యమైన గొప్ప హోదా కావలెనను కోరిక గలవాడుగా యుండును. ఈ స్థితి వ్యక్తిగత విశ్వాసమును, పరిష్కరించు శక్తిని గలుగ జేయును. ఇది తనకు సంబంధించిన వ్యక్తిత్వములను బలవరచును.

11. కుంభరాశిలో రవి యున్నపుడు జాతకుని జన్మనాడీ లక్షణము

రవి కుంభరాశి యందుండగా జన్మించిన జాతకుడు హీనబుద్ధిగలవాడును, పుత్రుల వల్ల సౌఖ్యము లేనివాడును, సంపద, అదృష్టము లేనివాడుగను వుండును. ఈ స్థితి జాతకునికి సున్నితమైన వ్యక్తిత్వము, మానవ స్వభావమునకు సంబంధించిన విషయములపై ప్రేమ, మంచి విశ్వాసము, వినియ విధేయత, కనికర స్వభావము, సానుభూతి, మానవజాతి నంతనూ కౌగలించు కొనవలెనను కోర్కె గలవాడుగా యుండును. పనికిరానివారివద్ద తన వ్యక్తిత్వము శక్తివంతమైయుండును. అయితే చిన్నవారి వద్ద ఈ జాతకుని వ్యక్తిత్వము అంత మూర్తీభవించదు.

12. మీనరాశిలో రవి యున్నపుడు జాతకుని జన్మనాడీ లక్షణము

రవి మీనరాశి యందుండగా జన్మించిన జాతకుడు జలసంబంధమైన వస్తువులు అనగా వడ్లు మొదలగు ధాన్యములు, పడవులు, దిగుమతి యెగుమతుల వలన వ్యాపారము చేయువాడును. స్త్రీలచే గౌరవ మర్యాదలు పొందు వాడుగను వుండును. ఇతనికి స్త్రీ జనసేవయు, స్త్రీ ప్రియమును గల్గును. ఈ జాతకుని యొక్క వ్యక్తి గత స్వభావము ఉద్రేక పూరిత మైనదియును, త్వరలో గ్రహించునట్టిదియును, దీర్ఘముగా చింతించునదియును, ప్రతికల్పన చేయునదిగా యున్నది. పన్నెండు, రాశులలో ఈ రాశి అంత జలపత్త్రమైనది కాదు. ఇతడు అభ్యంతర మైన స్వభావము గలవాడై గూఢ విద్యను లేక మంత్ర సంబంధమైన విద్యను వృద్ధిపరచవలెనను ఆలోచనలు గలవాడుగా యుండును.

భృగు సూత్రములలో రవి యొక్క ఫలములు ఈ క్రింది విధముగా వ్రాయబడియున్నవి.

1. లగ్నస్థానమున రవియున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునందు రవియున్న జాతకుడు పిత్త స్వభావము, నేత్ర రోగము, బుద్ధి కౌశల్యము, సదాచారము, ఉష్ణోదరము, మూర్ఖత్వము, పుత్రహీనత, సాహస శక్తి, మితమగు మాటలు, సంచారప్రీతి, సుఖము గలవాడగును.

2. లగ్నమునకు ద్వితీయ స్థానమున రవియున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు ద్వితీయ స్థానమున రవియున్న ముఖదంత రోగములును, యిరువదైదవ సంవత్సర ప్రాయమున రాజదండన వలన ధన క్షయము గల్గును. ఆ ద్వితీయస్థానము ఉచ్చస్వక్షేత్రమైయున్న రాజ దండనాదులు తప్పును. ఈ ద్వితీయస్థానమున రవి పాపగ్రహములతో చేరియున్నను లేక వీక్షించబడుచున్న నేత్రరోగము లేక కర్ణరోగము గల్గును. మరియు నల్పవిద్యయు, అల్పబుద్ధియు గల్గును. ఆ సూర్యుడు స్వోచ్చయందు స్వక్షేత్రమున నుండెనేని బహుధన భాగ్యవంతుడగును. బుధయుతుండగునేని గాలివంటి మాటలు గల్గును. ధనాధిపతి స్వోచ్చ స్వక్షేత్రము లందు వాక్పటుత్వమును, శాస్త్రజ్ఞానము, దేహసౌఖ్యము, రాజ యోగము గల్గును.

3. లగ్నమునకు తృతీయస్థానమున రవి యున్న జాతకుని జన్మ నాడి లక్షణము

తృతీయస్థానమున రవియున్న జాతకుడు బుద్ధిమంతుడును. భ్రాతలు లేనివాడును, జ్యేష్ఠ భ్రాతకు నాశము గలుగ జేయువాడును. 4, 5, 7, 8, 12 సంవత్సరముల ప్రాయమున దేహపీడలు గలుగువాడును, ఆ సూర్యుడు పాప గ్రహములతో కూడియున్నను లేక వీక్షించబడుచున్న కఠినబుద్ధియు, దుష్కార్యాధి పత్యము గలవాడగును. మరియు నిద్దఱు తల్లులకు బిడ్డడు నగును. పరాక్రమ వంతుడు, యుద్ధ శూరుడు, కీర్తివంతుడు, స్వకీయ ధనభోగము గలవాడగును. ఆ సూర్యునకు శుభయుతదృష్టి గల్గినచో సహోదరాభివృద్ధి యగును. భ్రాతృస్థానాధిపతి బలవంతుడై యున్న భ్రాతలకు దీర్ఘాయువు గలుగును. భ్రాతృస్థానాధిపతి పాపగ్రహములతో గూడియున్న ద్రవ్యనాశమగును. శుభగ్రహములతో గూడినను జూచినను, ధనధాన్య భోగసౌఖ్యములు గలుగును.

4. లగ్నమునకు చతుర్థస్థానమున రవి యున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు చతుర్థస్థానమున రవియున్న అంగహీనత, గర్వము, జన విరోధము, ఉష్ణదేహము, మనశ్చింత, ముప్పది రెండు సంవత్సరములకు పైనిసకల కార్యములు, సకల సత్కర్మలు, అనుకూలము నొందు వాడును, సుజ్ఞాని, శూరత్వము గలవాడును అగును. చతుర్థాధిపతి స్వక్షేత్రము, 5-9-1-7-10-4 స్థానముల యందున్న జాతకుడు మహదైశ్వర్యమును పొందును. ఆ సూర్యునకు పాపగ్రహ సంయోగము పాపగ్రహ వీక్షణము గలిగియున్నను, దుష్టస్థానము నందున్నను జాతకునికి దుర్వాహనము సంప్రాప్తించును. చతుర్థాధిపతి బలహీనుడై యున్న పరగృహ నివాసమును గలుగును.

5. లగ్నమునకు పంచమస్థానమున రవి యున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు పంచమస్థానమున రవియున్న స్థూలదేహము, ధనహీనము, సూక్ష్మ బుద్ధి, అల్పపుత్రులును, ఏడవ సంవత్సర వయస్సునందు పితృజనారిష్టము గలుగును. పంచమాధిపతి బలవంతుడై యున్న పుత్రవృద్ధియు, వానికి పాపగ్రహ వీక్షణము గలిగినచో స్త్రీ ప్రజావృద్ధియును. రాహుకేతువులతో గూడినదైన సర్పశాపము చేత పుత్రనాశము, అంగారకునితో గూడియున్న శత్రువుచేత సుత నాశమును గలుగును. శుభదృష్టి వలన ఆ దోషము నివృత్తి యగును.

6. లగ్నమునకు షష్ఠస్థానమున రవి యున్న జాతకుని జన్మ నాడి లక్షణము

షష్ఠ స్థానమున రవియున్న శత్రువృద్ధి, అల్పజ్ఞాతిత్వము, ధనధాన్యాభి వృద్ధి, ఇరువదవ సంవత్సర ప్రాయమున నేత్రపీడయును, శుభవీక్షణముచేత ఆ దోష పరిహారమును, మంత్రసేవయు, దుఃఖరోగమును, మహాపుశరీరము గలుగును. షష్ఠస్థానాధి పతికి శుభగ్రహ యుత దృష్టి గలిగెనేని దేహారోగ్యము, జ్ఞాతి శత్రు జనాభివృద్ధియు గలుగును. భావాధిపతి అనగా షష్ఠస్థానాధిపతి దుర్బలుడగునేని శత్రు నాశమును, పితృ దుర్బలత్వమును గలుగును.

7. లగ్నమునకు సప్తమస్థానమున రవి యున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు సప్తమ స్థానమున రవియున్న వివాహము ప్రాయమునగాక పోవుటయు, స్త్రీ ద్వేషము, పరదారప్రీతి, వివాహద్వయమును, ఇరువదైదవ సంవత్సర ప్రాయమున దేశాంతర ప్రవేశమును, భుజించుటకు దగనిది భుజించుటయును వినోదశీలమును గలుగును. సూర్యుడుగాని, సూర్యుడుండు రాశ్యాధిపతిగాని స్వక్షేత్రోచ్ఛములయందు బలము గలిగి యుండినచో భార్య యొక్కతె యుండును. శత్రునీచగ్రహముచేత వీక్షించబడిన అనేక వివాహములను నొనర్చు కొనును.

8. లగ్నమునకు అష్టమస్థానమున రవి యున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

అష్టమస్థానమున రవియున్న అల్పపుత్రయోగము, నేత్రరోగము, పదియవ సంవత్సరమున తలయందు కురుపులు లేక శిరోబాధయును గలుగును. శుభగ్రహ వీక్షణము గలిగియున్న తద్దోష పరిహారమగును. మరియు అల్పధనమును గోమహిష్యాది నాశమును, దేహమునకు రోగము, భావాధిపతి బలవంతుడై యున్న భూవనతియు, దీర్ఘాయువు గలుగును.

9. లగ్నమునకు నవమస్థానమున రవి యున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు నవమస్థానమున రవియున్న ధార్మికుడును, దేవతాభక్తిగల వాడును, అల్పభాగ్యము గలవాడును, పితృద్వేషియును, భార్యాపుత్ర సమేతుడును నగును. రవి స్వక్షేత్రోచ్ఛ స్థానములయందున్న పితృ దీర్ఘాయువుగలవాడగును. తపస్సు ధ్యానమునందు శీలము గలవాడగును. నీచ శత్రు పాపక్షేత్రములయందు రవియున్న పాపులచేత జూడబడినను పితృనాశనమగును. శుభగ్రహములతో జేరియున్న పిత దీర్ఘాయువుతో యుండును. భావాధిపతి బలవంతుడై యున్న భాగ్యముతో గూడిన వాడగును.

10. లగ్నమునకు దశమస్థానమున రవి యున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

దశమ స్థానమున రవియున్న పదునెనిమిదవ సంవత్సరమున విద్యాధి కారము గలుగును. ప్రసిద్ధుడగును. ద్రవ్యార్జనయందు సమర్థుడగును. రాజప్రియుడు, సత్కర్మరతుడు, రాజశ్రేష్ఠుడు, కీర్తిమంతుడగును. ఆ సూర్యుడు స్వక్షేత్రోచ్ఛ స్థానముల యందున్న గోపురములు, చెరువులు, తోటలు, గృహములు, దేవాలయ ప్రతిష్ఠలు చేయువాడగును. పాపక్షేత్రములయందు పాపగ్రహములతో కూడినను, కార్య విఘ్నము గలుగును. దుర్జనవశమున ధనవ్యయ మగును. కులాచార హీనుడగును.

11. లగ్నమునకు ఏకాదశస్థానమున రవి యున్న జాతకుని జన్మ నాడి లక్షణము

ఏకాదశ స్థానమున సూర్యుడున్న బహుధాన్యము గలవాడును. ఇరువదైదవ సంవత్సరమున వాహనాభివృద్ధి గలవాడును. మాటలచేత ధనార్జన చేయువాడును. భృత్యులతో స్నేహము జేయువాడును అగును. ఆ సూర్యుడు పాపగ్రహములతో గూడి యున్న ధనధాన్య వ్యయము చేయువాడును. వాహనహీనుడును అగును. ఆ సూర్యుడు స్వక్షేత్ర ఉచ్చస్థానముల యందున్న ధనధాన్య వాహనాది యోగ ప్రాబల్యమగును. వాహనస్థానమగు నాలుగవయింటి వానితో అనగా ఆస్థానాధిపతితో సూర్యుడు గూడినచో ధనాధిపతి యగును. వాహన యోగము, భాగ్యము గలవాడగును.

12. లగ్నమునకు ద్వాదశస్థానమున రవి యున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు సూర్యుడు ద్వాదశస్థానమునందున్న జాతకునికి ముప్పది యారవ సంవత్సర ప్రాయమున గుల్మరోగము గలుగును. మరియు నపాత్ర ధనవ్యయము చేయువాడును. పాపిష్టుడును. ధనహాని గలవాడును. గోహత్యాది పాపములు చేయువాడును. పరదేశ సంచారము చేయువాడును అగును. ద్వాదశ స్థానాధిపతి బలవంతుడై యున్న దేవతాసిద్ధి గలవాడును. మంచమునగల పడక యందు సుఖము అనుభవించు వాడగును. పాపగ్రహయుతుడగునేని శయ్యారోగహీనుడగును. ఆరవ యింటివానితో సూర్యుడు చేరియున్న రోగముతో దుఃఖమునొందువాడగును. శత్రువృద్ధిగలవాడుగనుండును.

2. చంద్రుడు

హిందూ జ్యోతిష్కులు లగ్నమునకు యిచ్చిన ప్రత్యేకత చంద్రుడున్న స్థానమునకు గూడ యిచ్చియుండిరి. ఈ చంద్రుడున్న స్థానమునకు చంద్ర లగ్నమని గూడ పేర్కొమచున్నారు. లగ్నము గాని చంద్రుడుగాని ఈ క్రింది రాశులలో యున్నపుడు ఈ క్రింది ఫలములను పొందుచున్నాడు.

1. మేషరాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడి లక్షణము.

గుండ్రని లేతగులాబిరంగు నేత్రములు గలవాడును. వేడి అన్నముకూరలు తొందరపాటుగా భుజించువాడును. దేశాటనము చేయుటయందు ప్రీతిగలవాడును. సులువుగా తృప్తిచెందు వాడును. కామోద్రేకము గలవాడును. స్త్రీలను ప్రేమించు వాడును. ధనము ఖర్చుచేయువాడును. అనేక రుచులను కోరువాడును. గర్వము. చురుకుదనము గలవాడును. పోట్లాటలలో తెలివి తేటలు గలవాడును. చెడుగోళ్లు గలవాడును. నీటి భయము గలవాడును. సాధారణముగా తోబుట్టువులలో పెద్దవాడునుయై యుండును.

2. వృషభ రాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడి లక్షణము.

పెద్దముఖము తొడలు గలవాడును. ఆటలయందు అభినివేశము గలవాడును. ముఖములేక వీపుపై పుట్టుమచ్చ లేక గుర్తుగలవాడును. దాన

పరుడును. పుత్రుల కంటె పుత్రికలు యెక్కువమంది గలవాడును. శరీరములో యెక్కువ శ్లేష్మము గలవాడును. దగ్గర బంధువులను వదలి కొత్తవారితో నివసించు వాడును. ఆకలి యెక్కువ గలవాడును. ఉదారస్వభావము గలవాడును. స్థిరమైన స్నేహితులు గలవాడును. మొదటి భాగము కంటె మధ్యభాగమును. చివరి భాగము యొక్క జీవితము సౌఖ్యముగా గడుపువాడుగా నుండును.

3. మిథునరాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

నలుపు నేత్రములు. ప్రధానముగా గోచరించు ముక్కును. ఉంగరమువలె తిరిగియున్న వెండ్రుకలుగలవాడును. సుందరమైన దేహము గలవాడును. స్త్రీలయందు మోహము గల వాడును. విద్యగలవాడును. మధ్యవర్తిగా నుండువాడును. తెలివి తేటలు గలవాడును. మధుర వాక్కులు పలుకు వాడును. హాస్యాస్పదముగా మాట్లాడు వాడును. జూదమునందు ఆరితేరినవాడును. యితరుల లోతు తెలుసుకొను వాడును. సంగీతము. సాహిత్యమునందు ప్రీతిగలవాడును. నాట్యకళలయందు అభిరుచి గల వాడును. భోజన ప్రియుడును. నపుంసకులతో స్నేహము జేయువాడుగా యుండును.

4. కర్కాటకరాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

అంతపొడవు లేనివాడును. మందమైన మెడ గలవాడును. కొంచెము వంకరగా తొందర నడకగలవాడును. ఒక్కొక్కపుడు ధనము గలిగి యుండు వాడును. యితరులకు ధనములేనివానిగా కనిపించువాడును. సంపద విషయములో ఒడుదుడుకులు గలవాడును. స్నేహితులకు మంచి జేయుటయందు ప్రీతిగల వాడును. జ్యోతిషశాస్త్రము. నీటికొలనులు. ఉద్యానవనములయందు ప్రీతిగలవాడును. స్త్రీల పలుకుబడిమీద ఆధారపడి యుండువాడును. మంచి స్నేహితులుగలవాడును. గృహములు గలవాడును. న్యాయమునకు కట్టుబడి యుండువాడును. నుంచిసలహా దారుడుగా యుండును.

5. సింహరాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

పెద్దముఖము. ప్రధానముగా గోచరించెడి గడ్డము గలవాడును. లేతపసుపు రంగు గల నేత్రములు గలవాడును. జీర్ణకోశ సంబంధమైన వ్యాధులు గలవాడును. ఉన్మాదము. దంత రోగములు గలవాడును. ఉదారముగా యిచ్చువాడును. గట్టి మనస్సు. గర్వము. శౌర్యము.గలవాడును. కొద్దిమంది పుత్రులుగలవాడును. స్త్రీలతో విలాసము లేనివాడును. తల్లి కనుకూలముగా పోవువాడును అగును.

6. కన్యారాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

సుందరమైన నేత్రములు గలవాడును. సిగ్గు. నీరసించిన ఓరచూపులు గలవాడును. జారిన భుజములు. చేతులుగలవాడును. తెలివి. విద్య. ఆచారము గలవాడును. మృదువైన భాషాజ్ఞానము గలవాడును. శిల్పకళలయందు తెలివిగల వాడును. సరసతగల అలవాట్లు గలవాడును. నిజమునకు కట్టుబడియుండువాడును కామోద్రేకము గలవాడును. సౌఖ్యము. యితరుల ఆస్తిపాస్తులతో లాభము పొందు వాడును. పరదేశ వాసియును. కొద్ది సంతానముగలవాడును. యెక్కువగా పుత్రికలు గలవాడగును.

7. తులారాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

పొడవు, సన్నని, మరియు పల్చని శరీరము గలవాడును, గంభీర మైన ముక్కుగలవాడును, వెంట వెంటనే అలసట జెందువాడును, అంగవైకల్యము గలవాడును, తెలివి పరిశుభ్రము గలవాడును, క్రయ విక్రయములలో తెలివిగలవాడును, సంపద, బంధువులకు మంచిచేయువాడును, కాని బంధువులచే త్యజించ బడువాడును, దేవునియందు భక్తిగలవాడును, బైరాగులు, బ్రాహ్మణుల యందు భక్తిగలవాడును, భార్యపలుకుబడి యందుండు వాడును, రెండు నామములతో వ్యవహరించువాడును, అందొకటి దైవసంబంధమైనదిగా యుండును.

8. వృశ్చికరాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

పెద్ద నేత్రములు, విశాలమైన రొమ్ము, గుండ్రని తొడలు, మోకాళ్లు, పిక్కలు గలవాడును, లేతపసుపు వర్ణము గలవాడును, చిన్నతనమున అనారోగ్యము గలవాడును, యుక్తకాలమునకు ముందుగనే తండ్రిలేక గురువువద్దనుండి ఎడబాటు గలవాడును, క్రూరమైన ఆలోచనలు, పనులు చేయువాడును, పాపసంబంధమైన పనులయందు రహస్య ఆలోచనలు గలవాడును, ప్రభుత్వము, అధికారులచే ఆదరించబడువాడుగను యుండును.

9. ధనుస్సురాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

పెద్దమెడ ముఖము గలవాడును, చిక్కటి దంతములు గలవాడును, క్రింది పెదవి పెద్దదిగా నుండువాడును, పెద్ద ముక్కు, చెవులు గలవాడును, కండరములుగల చేతులు గలవాడును, వాలిన భుజములు గలవాడును, చెడుగోళ్ళు గల వాడును, వాగ్ధాటి గలవాడును, తెలివి తేటలు గలవాడును, శిల్ప కళలయందు నైపుణ్యము గలవాడును, శక్తి, తెలివి గలవాడును, కార్యకలాపముల యందు క్రూరముగా యుండువాడును, బంధు విరోధము గలవాడును, మిత్రార్జితము గల వాడును, దానపరుడును, బలశక్తితో గాక మంచిమాటలతో స్వాధీనమగు వాడుగా యుండును.

10. మకరరాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

సుందర నేత్రములు గలవాడును, శరీరము పై భాగము సగము వృద్ధిపొందినట్లు క్రింది సగభాగము వృద్ధియందు లేనివాడును, పల్చటి నడుము, బద్ధకస్థుడైనను మంచి అదృష్టము గలవాడును, ఎక్కువ చలికి ఓర్వలేనివాడును, సంచారమునందు ప్రీతిగలవాడును, మంచిదారుఢ్యము గలవాడును, యితరుల సలహాలు వినువాడును, అంత ఆచారవ్యవహారము లేనప్పటికి మంచి ఆచార వంతుడై యున్నట్లు నటించువాడును, భార్యాబిడ్డల ప్రేమానుబంధములో యుండు వాడును, అవమానమునకు దూరముగా యుండువాడును, క్రూరత్వము, పేరాస గలవాడును, బంధుసంబంధమైన యితర స్త్రీలతో సంబంధము గలవాడును అగును.

11. కుంభరాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

అంతటా బిరుసు వెంట్రుకలు గల పెద్ద శరీరము, ఒంటెమెడ, పెద్దముఖము, చేతులు, కాళ్ళు, నడుము, తొడలు గలవాడుగను, యితర స్త్రీలతో పాపపు పనులు చేయువాడును, అంత తెలివితేటలు లేనివాడును, మనోనిబ్బరముతో

కష్టము చేయువాడును. సుగంధ ద్రవ్యములు. పుష్పములయందు ప్రీతిగలవాడును. స్నేహితులతో స్థిరముగా నుండువాడగును.

12. మీనరాశిలో చంద్రుడున్నపుడు జాతకుని జన్మ నాడి లక్షణము.

మంచి సమతలమైన శరీరము, పెద్దతల, గంభీరమైన ముక్కు, సుందరమైన నేత్రములు గలవాడును. భార్య లేక స్త్రీ పలుకుబడి యందుండు వాడును. మంచి దుస్తులు ధరించువాడును. జలసంబంధమైన వస్తువుల యందును. ఎగుమతి, దిగుమతుల యందును లాభము సంపాదించువాడును. మంచి తెలివి తేటలు, విద్య గలవాడగును.

గమనిక. స్త్రీలకు సంబంధించిన జాతకములు విచారించునపుడు స్త్రీ పురుష భేదమునకు గల వివరములను మార్పుజేసి జ్యోతిష్కుడైనవాడు వాని బుద్ధి బలము నుపయోగించి ఫలములను చెప్పవలయును.

భృగు సూత్రములలో చంద్రుని యొక్క ఫలములు ఈ క్రింది విధముగా వ్రాయబడి యున్నవి.

1. లగ్నస్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నస్థానమున చంద్రుడున్న జాతకుడు రూపలావణ్యము గలవాడును. స్థిరమైన మనస్సు లేనివాడును. పదునైదు సంవత్సరముల ప్రాయమున అనేక దేశయాత్రలు చేయువాడగును. ఆ చంద్రుడు మేష, వృషభ, కర్కాటకములు లగ్నమై యందుండినచో శాస్త్రముల యందు ఆసక్తగలవాడును. ధనవంతుడును. సుఖ జీవనము, మృదు వాక్కులు గలిగిన వాడగును. మృదు శరీరము గలవాడును. బలవంతుడునగును. ఆ చంద్రుని శుభగ్రహములు చూచెనేని బుద్ధిమంతుడగును. ఆరోగ్యవంతుడగుటయేగాక వాక్చమత్కారము గలవాడును అగును. లగ్నాధిపతి బలహీనుడైయున్న వ్యాధి గలుగును. శుభదృష్టి వలన ఆరోగ్యము గలుగును.

2. లగ్నమునకు ద్వితీయ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు ద్వితీయస్థానమున చంద్రుడున్న శుభము. సుందరము. అధిక పరాక్రమము. ధనము. అల్పసంతోషము. పదునెనిమిది సంవత్సరముల ప్రాయమున రాజద్వారమున సేనాధిపతి యోగము గలుగును. ఆ చంద్రుడు పాప గ్రహములతో చేరియున్న విద్యావిహీనుడగును. శుభగ్రహములతో గూడియున్న విద్యా ధనసంపన్నుడగును. చంద్రుడొక్కడే యే గ్రహముల తోడను గూడక చూడబడక యుండనేని జాతకుడు సంపూర్ణధన విద్యావినయ సంపన్నుడగును. కళత్రముతో సౌఖ్యముగా నుండుటయేగాక కీర్తివంతుడగును.

3. లగ్నమునకు తృతీయ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు మూడవ స్థానమున చంద్రుడున్న సహోదరీవృద్ధి సామాన్యముగా యుండును. వాత శరీరము. అన్నహీనత, అల్పభాగ్యము గలవాడగును. ఇరువది నాల్గవ సంవత్సర ప్రాయమున రాజదండనచేత ధనము

పోగొట్టుకొను వాడును. గోమహిషాది హీనుడును. లోభియు. సహోదరవృద్ధి గల వాడగును.

4. లగ్నమునకు చతుర్థ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు నాల్గవస్థానమున చంద్రుడున్న క్షీరాభివృద్ధియు, ధనధాన్యసమృద్ధియు, మాతృరోగము, పరస్త్రీ స్తన్యపానము, ఇష్టాన్నము, పరస్త్రీలోలత్వము, సౌఖ్యముగలవాడగును. ఆ చంద్రుడు స్వక్షేత్రమున సంపూర్ణబలము గల్గియున్న మాత దీర్ఘాయువు గలది యగును. పాపగ్రహములతో క్షీణచంద్రుడై యుండెనేని మాతృనాశము, వాహనహీనత గలుగును. ఆ చంద్రుడు శుభగ్రహయుతుడై స్వక్షేత్రమున సంపూర్ణబలము గల్గియున్న వాహనాభివృద్ధియును. నలకూప నిర్మాణాధికారమును, గౌరవముగలవాడగును.

5. లగ్నమునకు పంచమ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు పంచమ స్థానమున చంద్రుడున్న భార్య రూపవతియు, కొంచెము కోపము గలదియు స్తనమునందు గుఱుతు గలదియును అగును. స్త్రీ దేవతారాధనమును, చతుష్పాద జీవలాభమును, స్త్రీద్వయ సుఖమును, క్షీరాభి వృద్ధియు బలముతో గూడినవాడును, చింతాకలితుడును, స్త్రీ ప్రజ గలవాడును, స్త్రీ దేవతారాధనము చేయు వాడును, యొక పుత్రునితో గూడిన వాడగును. ఆ చంద్రునకు శుభగ్రహ వీక్షణము, గూడిక గల్గియున్న అనుగ్రహము నొందుటయందు సమర్థుడగును. పాపగ్రహములతో గూడినను చూడబడినను అనుగ్రహము లేనివాడగును. చంద్రుడు సంపూర్ణుడైయున్న బుద్ధికౌశల్యము గలవాడును, అన్నదానప్రియుడును, సత్కార్యములు చేయువాడును, భాగ్యసంపన్నుడును, జ్ఞానసంపన్నుడును, రాజయోగము గలవాడై యుండును.

6. లగ్నమునకు షష్ఠస్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు షష్ఠస్థానమున చంద్రుడున్న అధిక దారిద్ర్యపీడగలవాడును ముప్పదారవ సంవత్సర ప్రాయమున విధవా స్త్రీ సంగమము చేయువాడును అగును. ఆ చంద్రునితో పాపగ్రహము చేరి యున్న నీచమగు పాపకార్యములు చేయువాడగును. రాహుకేతువులతో గూడియున్న ధనహీనుడు, క్రూరుడు, శత్రు కలహము గలవాడు, భ్రాతృహీనత, అగ్ని మాంద్యాది రోగములు గలవాడును, చెరువులు, బావులు, మడుగులయందు నీటిగండము గలవాడగును. పాప యుతుడయినచో రోగము గల్గును. క్షీణచంద్రుడైయున్న సంపూర్ణ పాపఫలము నొందు వాడగును. శుభగ్రహయుతుడైనచో రోగము లేనివాడగును.

7. లగ్నమునకు సప్తమ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు సప్తమస్థానమున చంద్రుడున్న జాతకుడు మృదువచనములు గలవాడును, ఒక కంటితో చూచువాడును, ముప్పదిరెండు సంవత్సరముల ప్రాయమున స్త్రీ సంగమము చేయువాడును, స్త్రీలోలుడును, రాజానుగ్రహము

నొందువాడుగా నగును. సప్తమాధిపతి బలవంతుడయి యున్న స్త్రీ ద్వయము గలవాడును, ఆ చంద్రుడు క్షీణత్వముతో నుండెనేని కళత్ర నాశమును, చంద్రుడుచ్చ స్వక్షేత్రముల యందు పాపగ్రహ రహితుడై యుండెనేని యొక భార్యతో నుండువాడును, స్త్రీమూలముగా విద్యాభంగము గలవాడును, లోభియు నగును.

8. లగ్నమునకు అష్టమ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు అష్టమస్థానమున చంద్రుడున్న అల్పవాహనమును, చెరువులు, బావులయందు నీటిగండమును, స్త్రీమూలముగా బంధుజనులను విడుచువాడును అగును. ఆ చంద్రుడు స్వక్షేత్రోచ్ఛ స్థానములయందు బలము గలిగి యుండెనేని దీర్ఘాయువు గలవాడగును. క్షీణచంద్రుడై యుండినచో మధ్యమాయువు గలవాడగును.

9. లగ్నమునకు నవమ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

చంద్రుడు నవమస్థానమునందున్న అనేక శాస్త్రముల పరిజ్ఞానము గలవాడును, పుణ్యవంతుడును, చెరువులు, బావులు, వనములు మొదలగునవి నిర్మించు పుణ్యకర్తయు, పుత్రసంపద గలవాడును అగును. పూర్ణచంద్రుడు బలవంతుడై యుండెనేని బహుభాగ్య సంపన్నుడగును. తండ్రి దీర్ఘాయువు గలవాడగును. ఆ చంద్రుడు పాపగ్రహములతో గూడియున్నను, పాపక్షేత్రముల యందున్నను, భాగ్యహీనుడును, మాతాపితృనష్టము గలవాడగును.

10. లగ్నమునకు దశమ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

చంద్రుడు దశమస్థానము నందున్న విద్యా విశారదుడగును. చంద్రుడు పాపగ్రహములతో గూడియున్నను లేక నీచరాశియందున్న యిరువది లేక యిరువదేడవ ప్రాయమున విధవా స్త్రీ సంగమమును, తన్మూలకముగా జనవిరోధము గలవాడగును. మేధాశక్తి, సత్కర్మలు, కీర్తి, దయ, దేవతారాధనగలవాడగును.

11. లగ్నమునకు ఏకాదశస్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

ఏకాదశస్థానమున చంద్రుడున్న శాస్త్రపరిజ్ఞానము, పుత్రులు, ఉపకారము, ప్రబల యోగము, గుణాఢ్యుడును అగును. ఏకాదశ స్థానాధిపతి బలహీనుడై యున్న దనవ్యయము, బలయుతుడగునేని ధనలాభము గల్గును. చంద్రుడు లగ్నమునకు ఏకాదశ స్థానమునందు బలయుతుడై యున్న ముత్యములు మొదలగు శ్వేత ధాన్యముల లాభము గలవాడగును. అప్పటి చంద్రుడు శుక్రునితో గూడి యున్నచో నరవాహన యోగమును, బహువిద్యాభిజ్ఞతయును, అనేక జనసంరక్షకత్వము గల వాడగును.

12. లగ్నమునకు ద్వాదశ స్థానమున చంద్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

చంద్రుడు లగ్నమునకు ద్వాదశ స్థానమునందున్న జాతకుడు తినరాని పదార్థములు తినువాడును, దుష్కార్యములకు ధనవ్యయము చేయువాడును, కోపము చేత నుపద్రవము గల్గించువాడును, దుఃఖము సంపూర్ణముగా గలవాడును, స్త్రీ రోగముతో గూడినవాడును, అన్నమునకు కష్టపడు వాడును అగును. ఆ చంద్రుడు శుభగ్రహముతో గూడియుండినచో, విద్యాంసుడును, దయగలవాడును అగును. పాపగ్రహ శత్రుగ్రహములతో గూడియున్న నరలోకప్రాప్తి గలవాడగును. శుభ గ్రహములతో గూడియున్నను, మిత్రగ్రహములతో గూడియున్నను, పుణ్యలోకము పొందువాడగుచున్నాడు. ఇట్లు భృగుమహాఋషి చంద్రుడు ద్వాదశ స్థానముల యందున్నపుడు ఫలభేదమును నిర్దేశించి యున్నాడు.

3. కుజుడు

కుజుడు మేషము లేక వృశ్చికమునందున్నపుడు జాతకుడు ప్రభువు లేక ప్రభుత్వముచే గౌరవింపబడువాడును, సంపద, మంచి వ్యాపారియును, ప్రయాణము నందు ప్రీతిగలవాడును అగును. శరీరముపై గాయములు గలవాడును, సేనలో యొక భాగమునకు అధికారిగా నుండుట గాని లేక యొక సమాజమునకు అధిపతిగా నుండుటగాని గల్గును. దేహసుఖము చూచుకొనువాడును, యింద్రియ సుఖముల నానందించెడివాడుగా నుండును.

కుజుడు వృషభ లేక తులారాశులయందున్న జాతకుడు వయస్సు నందున్న స్త్రీలయొక్క పలుకుబడిలోనైనా యుండు వాడును, యితరుల భార్యలతో సంబంధము గలవాడును అగును. స్నేహితులతో శత్రుత్వము పొందువాడును, కుచ్ఛిత స్వభావము గలవాడును, అధిక ప్రసంగియునగును. క్రూర స్వభావము గలవాడును, నిజమైన వాంఛలను మభ్యపెట్టువాడును, మంచి దుస్తులు ధరించుట యందు ప్రీతి గలవాడును అగును.

కుజుడు మిధున కన్యారాశుల యందున్న జాతకుడు భయములేని వాడును, ధైర్యసాహసములు గలవాడును, పుత్రులు, సంపద గలవాడగును. స్నేహితులు లేనివాడును, తనకు మంచి జేసిన పెద్దలయందు గౌరవము గల వాడును, సంగీత సాహిత్యములయందు నేర్పరి తనము గలవాడును, యుద్ధ నైపుణ్యము గలవాడును, లోభితనము గలవాడైనను యితరుల వద్దనుండి ఆదరణలు పొందువాడుగా యుండును.

కుజుడు కర్కాటక రాశియందున్న జాతకుడు సుఖ సంపదలు గల్గి నీటిపై ఎగుమతి దిగుమతులవల్ల ఆర్జించువాడుగా నుండును. విద్యగలవాడును, చెడ్డదృష్టిగలవాడును, అంగవైకల్యము గలవాడుగా యుండును.

కుజుడు సింహరాశియందున్న జాతకుడు భయములేనివాడును, అడవుల సంచారము నందు ప్రీతిగలవాడును, శరీరకష్టము చేయుటయందు ఓర్పుగల వాడును, భార్యాబిడ్డల సౌఖ్యము లేనివాడును అగును.

కుజుడు ధనుస్సు మీనరాశుల యందున్న మంచి అధికారము పొందువాడగును. ధైర్య సాహసములు. పేరు ప్రతిష్టలు గలవాడును, కొద్దిమంది పుత్రులు శత్రువులు గలవాడుగా యుండును.

కుజుడు మకరరాశియందున్న జాతకుడు భాగ్యము లేనివాడును, సంచార ప్రియుడును, క్రూరుడును, అబద్ధములు పలుకువాడును, మనోవ్యధ గలవాడును అగును.

కుజుడు కుంభరాశియందున్న జాతకుడు అనేక మంది పుత్రులు గలవాడును, మంచి సంపదగలవాడును, రాజ సమానమైన అధికృత పొందు వాడగును.

భృగు సూత్రములలో కుజుని యొక్క ఫలములు ఈ క్రింది విధముగా వ్రాయబడి యున్నవి.

1. లగ్నస్థానమున కుజుడున్న జాతకుని. జన్మ నాడీ లక్షణము

అంగారకుడు లగ్నమునందున్న శరీరమునందు వ్రణము అనగా శరీరము నందు కురుపులు, అధికముగా దొంగిలించుటయందు ఆశ, పెద్దదగుబొడ్డు, ఎఱ్ఱని చేతులు, మూర్ఖత్వము, కోపము, శౌర్యము, ధనము, వింతరోగము, దుర్జనులు గల వాడగును. ఆ కుజుడు స్వక్షేత్రోచ్చస్థానములయందున్న ఆరోగ్యము, దృఢ శరీరము, రాజ సన్మానకీర్తి, దీర్ఘాయువు గల్గును. ఆ కుజుడు పాపశత్రుస్థానములయందున్న అల్పాయువు, అల్పపుత్రులు, వాత శూలాది రోగములు, వికారముఖము గల వాడగును. ఆ కుజుడు స్వోచ్చయందును, లగ్నమునందును, బలవంతుడైయున్న ధనము, విద్య, నేత్రసౌఖ్యము గలవాడగును. ఆ కుజుడున్న చోట పాపగ్రహము లుండినను, ఆ చోటు పాపక్షేత్రముగా యున్నను, పాపగ్రహములచే బాధబడినను నేత్రరోగము గలవాడును, కఠినచిత్తుడు నగును.

2. లగ్నమునకు ద్వితీయ స్థానమున కుజుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు ద్వితీయస్థానమున కుజుడున్న విద్య తక్కువ యగును. ఏకాదశాధిపతి 6-8-12 స్థానములయందున్న నేత్రవైకల్యము గల్గును. ఆ స్థానములనుండి శుభగ్రహములు అంగారకుని చూచెనేని నేత్రవైకల్యము పరిహారమగును. ఆ కుజుడు స్వక్షేత్రోచ్చస్థానముల యందున్న విద్యాధికుడగును. ఆ కుజుడు పాపక్షేత్రముల నుండినను, పాపగ్రహములచే చూడబడినను నేత్రసౌఖ్యము లేకయుండును.

3. లగ్నమునకు తృతీయ స్థానమున కుజుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు తృతీయ స్థానమున అంగారకుడున్న భార్య వ్యభిచారిణి యగును. ఆ కుజుని శుభగ్రహములు వీక్షించుచున్న తద్దోషము లేకుండును. భ్రాతృ హీనుడగును. ధనలాభము గలవాడగును. ఆ కుజుడు రాహువుతోగాని లేక కేతువుతో గాని కూడియున్నచో వేశ్యాస్త్రీ సంభోగము చేయువాడగును. భ్రాతృ ద్వేషము గలవాడును, దుఃఖముతో కూడినవాడును, అల్పసహోదరులు గలవాడును అగును. ఆ కుజుడు పాపక్షేత్రముల యందున్నను, పాపులతో గూడినను, పాపుల

చేత చూడబడినను భ్రాతృనాశము గలవాడగును. ఆ కుజుడు స్వక్షేత్రోచ్ఛస్థానముల యందుండినను, శుభగ్రహయుతుడై యున్నను, భ్రాత దీర్ఘాయువు గలవాడును, ధైర్య పరాక్రమయుతుడు నగును. పాపస్థానములయందు నా అంగారకుడుండినను నీచ స్థానమునుండి పాపులచే చూడబడినను, బలహీనము గలవాడగును. మిత్ర క్షేత్రముల అంగారకు డుండెనేని ధైర్యము గలవాడగును.

4. లగ్నమునకు చతుర్థ స్థానమున కుజుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు నాల్గవ స్థానమున కుజుడున్న గృహమున అనేక కష్టములును, అష్టమ వర్షమునందు పితృనాశమును, మాత రోగముతో కూడుకొని యుండుట సంభవించును. ఆ కుజుడు సౌమ్యగ్రహములతో గూడియున్న పర గృహనివాసము, భూమియుండియు లేనట్లగుట, ధన ధాన్య హీనత్వము, జీర్ణగృహ నివాసము గలిగియుండును. ఆ అంగారకుడు స్వక్షేత్రో స్థానముల యందు శుభ గ్రహములతో చేరియున్నను, మిత్రక్షేత్రమున నున్నను, వాహనము గలిగి యుండును. భూమి గలిగి యుండును. మాత దీర్ఘాయువుగలదై యుండును. ఆ అంగారకుడు నీచ శత్రు పాపక్షేత్రముల నుండెనేని మాతృనాశము, బంధుద్వేషము, స్వదేశ పరిత్యాగము, వస్త్రాన్న విహీనత గలిగి యుండును.

5. లగ్నమునకు పంచమ స్థానమున కుజుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు పంచమస్థానమున కుజుడున్న ధనహీనము, పుత్రహీనము, దుర్మార్గము, రాజకోపము, ఆఱవ సంవత్సరమున నాయుధము చేత నించుక పీడయును, వంచన మాటలాడుట, తీవ్ర బుద్ధియు గలుగును. ఆ కుజుడు స్వక్షేత్రోచ్ఛ స్థానముల యందున్న పుత్ర సమృద్ధియును, అన్నదాన ప్రీతియు, రాజాధికార తుల్యయోగమును, శత్రుభయము గలుగును. ఆ కుజుడు పాప గ్రహములతో కూడినను, చూడబడినను, పుత్రనాశనమును, చిత్తవైకల్యాది రోగ పీడయును గలుగును. లగ్నమునకు అష్టమస్థానాధిపతి పాపగ్రహ యుతుడయినచో పాప ఫలములను, శూరత్వము, దత్తపుత్రయోగము గలుగును.

6. లగ్నమునకు షష్ఠ స్థానమున కుజుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు షష్ఠమస్థానమున కుజుడున్న ప్రసిద్ధత్వము, కార్య సమర్థత్వమును, శత్రువులను జంపుటయును, పుత్రవృద్ధియును గలుగును. మరియు నిరువది యేడవ సంవత్సరప్రాయమున అశ్వవాహనాదులతో కళత్రప్రాప్తియు గలుగును. అంగారకుడు పాపక్షేత్రమున నుండినను, పాపగ్రహములతో చూచినను, చూడ బడినను, సంపూర్ణముగా భావఫలము గలుగును. వాతశూలాధిరోగము గలుగును. అంగారకుడు బుధక్షేత్రముల యందును, కన్యామిథునములయందు నుండినచో కుష్ఠురోగము గలుగును. ఆ కుజుడు శుభదృష్టి గల్గియున్న తద్దోష పరిహారమగును.

7. లగ్నమునకు సప్తమ స్థానమున కుజుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు సప్తమస్థానమున కుజుడుండి ఆ రాశిపాపక్షేత్రమై పాపగ్రహయుతమైనను, అంగారకునకు స్వక్షేత్రమైనను, స్వకళత్రహాని గలుగును, ఆ రాశిని శుభులు చూచినను, కూడినను, తద్దోషపరిహారమగును. పరదేశసంచారము నందు ఆసక్తి గల్గియుండును. మరియు నుచ్చమిత్ర స్వక్షేత్రములయందు శుభులతో గూడినను, పాపగ్రహ వీక్షణము గల్గిన కళత్ర నాశమగును. అట్లుకాని పక్షమున చోర వ్యభిచార మూలముగ వేరొక దుష్టస్త్రీ సంభోగము గలుగును. మరియు భగచుంబనమును, మూత్రము త్రాగుటయందు ఆసక్తియును, చతుష్పాజంతు మైధునము, ఎంగిలి అన్నము దినుటయందు ప్రీతి గల్గును. ఆ కుజుని తో సప్తమ స్థానమున శని సంబంధమును, శనివీక్షణము గల్గెనేని శిశ్న చుంబనము ప్రాప్తించును. కేతువు గూడినచో బహిష్టయైన స్త్రీ సంభోగము గలుగును. అచ్చట శత్రుగ్రహ యుతమగునేని బహుకళత్ర నాశమగును. శుభగ్రహయుత వీక్షణముండినచో, అన్నభార్యను గూడును. అచ్చట శత్రుగ్రహము లుండినను, చూచినను, కళత్ర నాశమగును, లేక తాను సంభోగించిన స్త్రీలు నాశమగుదురు. రాహువుతో గూడినను, చూడబడినను దాసీసంభోగమును లేదా విధవా స్త్రీ సంభోగమును జేయును.

8. లగ్నమునకు అష్టమ స్థానమున కుజుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు అష్టమసానమున కుజుడున్న నేత్రరోగము, అల్పాయువు, పితృదోషము, మూత్రకృచ్ఛ రోగము, అల్పపుత్రులు, వాతశూలాది రోగములు గల్గును. ఆ కుజునకు శుభసంబంధము గల్గినచో దేహారోగ్యము, దీర్ఘాయువు గలుగును. పాపక్షేత్రమున అంగారకుడున్నను, పాపులతో గూడినను, వారిచే జూడబడినను వాతక్షయాది రోగములు తప్పక గలుగును. భావాధిపతి బలవంతుడై యున్నచో పూర్ణాయువు గలుగును.

9. లగ్నమునకు నవమ స్థానమున కుజుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు నవమస్థానమున కుజుడున్న పితృదోషము, భాగ్యహీనతయు గలుగును. కుజుడు బలవంతుడై యున్న భాగ్యాభివృద్ధియును, గురుభార్యా గమనమును గలుగును.

10. లగ్నమునకు దశమ స్థానమున కుజుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు దశమస్థానమున కుజుడుండి ఆ దశమాధిపతి బలయుతుడై యుండినచో భ్రాతృదీర్ఘాయువును, విశేష భాగ్యమును, స్తోత్రప్రీతియును, గురుభక్తి యును గలుగును. పాపగ్రహములతో అంగారకుడుకూడినను, లేక చూడబడినను, స్వకర్మ విఘ్నములు గలవాడును, కీర్తి ప్రతిష్టలు గలవాడును, పదునెనిమిదవ సంవత్సర ప్రాయమున ధనార్జన చేయుటయందు సమర్థత గలవాడును, దృఢ

శరీరము గలవాడును, చోరబుద్ధి గలవాడును అగును. భాగ్యదశమస్థానాధిపతులతో అంగారకుడు చేరి యుండెనేని మహారాజయోగము గల్గును. గురునితో గూడి యున్నచో భూసమృద్ధి గల్గును.

11. లగ్నమునకు ఏకాదశ స్థానమున కుజాడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు ఏకాదశస్థానమున కుజాడున్న అనేక కార్యములు చేయువాడును ధనము గలవాడగును. భావాధిపతితో గూడినచో గ్రామాధిపత్యము గలవాడగును. శుభగ్రహములతో గూడియున్న మహారాజాధిపత్యయోగము గలుగును. సహోదరధనయుతుడై యుండువాడగును.

12. లగ్నమునకు ద్వాదశ స్థానమున కుజాడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు ద్వాదశస్థానమున కుజాడున్న ధనములేనివాడును, వాతపిత్త శరీరము గలవాడును, పాపకార్యములయందు ప్రియము గలవాడును, ధర్మము చేయనివాడుగా నగును. ఇట్లు భృగుమహాఋషి అంగారకుడు ద్వాదశస్థానముల యందున్నపుడు ఫలభేదములను నిర్దేశించి యున్నాడు.

4. బుధుడు

బుధుడు మేషము లేక వృశ్చికము నందున్న జాతకుడు దేవునియందు ఎక్కువ నమ్మకము లేనివాడును, అన్యాయార్జనము గలవాడును, చోరత్వము గలవాడును, సంపదలేనివాడును, తిండిపోతు, త్రాగుడు, జూదము, పనికిమాలిన స్త్రీ సాంగత్యము, బుద్ధిహీనత మొదలగు లక్షణములు గలవాడుగా నుండును.

బుధుడు వృషభము లేక తులారాశుల యందున్న జాతకుడు పెదవారి యందును, గురువు లేక బంధువులయందు భక్తి గలవాడును, దానపరుడును, సంపాదనలో ఎక్కువ పట్టుదల గలవాడును, కళత్రసౌఖ్యము గలవాడును, యెక్కువమంది పుత్రులు గలవాడును, మంచి ఉపన్యాసము లిచ్చువాడును, ఉపాధ్యాయుడును, మంచి బోధకుడును అగును.

బుధుడు మిథున రాశియందున్న జాతకుడు అధికప్రసంగియును, తన గొప్పదనము చెప్పుకొనువాడును, విద్యగలవాడును, కళలయందు నేర్పరియును, సౌఖ్యజీవనము చేయువాడును, ప్రీతి గొలిపెడి మాటలు చెప్పువాడును అగును.

బుధుడు కర్కాటక రాశియందున్న జాతకుడు జల సంబంధమైన ఉత్పత్తులతోను, దిగుమతి ఎగుమతులతోను ధనముసంపాదించువాగును. స్వంత బంధువులకు విరోధిగా యుండును.

బుధుడు సింహరాశి యందున్న జాతకుడు సంచార ప్రియుడును, స్త్రీలచే ద్వేషించబడువాడును, పుత్రులవలనను, సంపద సౌఖ్యము లేనివాడును, విద్యలేని వాడగును, స్త్రీలయందు కుచ్చిత స్వభావము గలవాడును, బంధువులచే తలవంపులు గలిగించుకొనువాడును అగును.

బుధుడు కన్యారాశియందున్న జాతకుడు మంచి స్వభావము గలవాడును, భయములేనివాడును, ఔదార్యము గలవాడును, సుఖజీవనము జేయువాడును, యుక్తియుక్తమైన మనస్సు గలవాడును, తర్కించువాడును అగును.

బుధుడు ధనుస్సురాశియందున్న జాతకుడు అధికారులచే ప్రేమించ బడువాడును, విద్యగలవాడును, తన ప్రకటనలే అధికారపూర్వకముగా తీసుకొన బడినవిగా యుండును.

బుధుడు మకర లేక కుంభరాశుల యందున్న జాతకుడు యితరుల పని తనపనిగా చూచుకొను చుండువాడును, శరీరకష్టము చేయు వాడుగను, ధనము లేని వాడై ఋణములతో నుండువాడును, యంత్రవిజ్ఞానము, శిల్పకళలయందు నైపుణ్యము గలవాడగును.

బుధుడు మీనరాశి యందున్న తన యజమానికి యోగ్యమైన కొలువు చేయుటలో తనతో కలసి యున్న సేవకులలో మిన్నయగుచున్నాడు. ఇతరులను జయించువేళ యీ జాతకుని వద్ద ప్రత్యక్షమగుచున్నది. ఏ పనినైననూ సులువుగా జేయు ప్రతిభ ఈతని యందు మూర్తీభవించుచున్నది.

భృగు సూత్రములలో బుధుని యొక్క ఫలములు ఈ క్రింది విధముగా వ్రాయబడి యున్నవి

1. లగ్న స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునందు బుధుడున్న జాతకుడు విద్యావంతుడు, మంత్రవాది, పిశాచోచ్చాటన సమర్థుండు, మృదువచనములు, దయగలవాడునగును. ఇరువదేడవ సంవత్సరమునందు దీర్ఘ యాత్రాయోగము గలవాడగును. ఆ బుధుడు పాపక్షేత్రము నందు పాపగ్రహములతో గూడియున్న పిత్త, పాండువులు మున్నగు రోగములు గలవాడును, శుభగ్రహములతో గూడినను శుభక్షేత్రములయందున్నను దేహారోగ్యము గల్గినవాడగును. కాంతిగల దేహము గలవాడును, జ్యోతిషశాస్త్రము చదువువాడును, కించిదంగహైన్యము గలవాడును, సజ్జన ద్వేషము గలవాడును. పదేడవ సంవత్సర ప్రాయమునందు భ్రాతలతో నధిక కలహము గలవాడును, మోసము గలవాడును అగును. ఆ బుధుడు స్వక్షేత్రోచ్చస్థానముల యందుండినచో భ్రాతృసౌఖ్యము గల వాడును, పాపగ్రహములతో కూడినను, పాపక్షేత్రముల బావులచే చూడబడినను, నీచస్థానమున నుండినను పాపలోకము నొందువాడగును. శయ్యాసుఖము లేనివాడును, దుష్టదేవతో పాసనము చేయువాడును అగును. ఆ బుధుడు శనితో గూడినను జూడబడినను నెడమకంటికి హాని గలుగును. షష్ఠ స్థానాధిపతితో నీచగ్రహముతో గూడినచో తద్దోష పరిహార మగును. అపాత్ర వ్యయము చేయు వాడగును. ఆ బుధుడు నిర్దోషుడై శుభగ్రహముతో గూడియుండినచో ధనధాన్య యుతుడై ధార్మికబుద్ధి గలవాడగును. మరియు గణిత శాస్త్రమును, తర్కశాస్త్రమును దెలిసినవాడై దృఢశరీరము గలవాడగును.

2. లగ్నమునకు ద్వితీయ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు ద్వితీయ స్థానమున బుధుడున్న అధికముగా మాటలాడు వాడను, పుత్రసమృద్ధి గలవాడును, వేదశాస్త్ర విచక్షణుండును, మనోభీష్ట సిద్ధి గలవాడును, ధనికుడును, గుణాఢ్యుడును, పదిహేనవ సంవత్సర ప్రాయమున బహువిద్యాధికుండును అగును. ఆ బుధుడు పాపగ్రహములతో గూడినను, జూడబడినను, శత్రునీచస్థానముల యందుండినను విద్యావిహీనుడగును. వాతశ్లేష్మరోగము గలవాడగును. ఆ బుధుడు గురువుతో గూడినను, చూడబడినను గణిత శాస్త్ర విశారదుడును, అహంకారము గలవాడును అగును.

3. లగ్నమునకు తృతీయ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు తృతీయ స్థానమున బుధుడున్న జాతకునికి పదిహేనవ సంవత్సర ప్రాయమున సువర్ణలాభము గలవాడును, సద్గుణముగలవాడును, ధనము గలవాడును, భావాదిపతి బలవంతుడైనచో భ్రాత దీర్ఘాయువు గలవాడగును. ధైర్యవంతుడగును. భావాధిపతి దుర్బలుడగునేని భ్రాత పీడయును, భయము గలవాడు నగును.

4. లగ్నమునకు చతుర్థ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు చతుర్థ స్థానమున బుధుడున్న జాతకుడు ధైర్యవంతుడును, విశాలాక్షుండును, పితృ మాతృసౌఖ్యముగలవాడును, పదారవ సంవత్సర ప్రాయమున ద్రవ్యము నపహరించువాడు నగును. ఆ బుధుడు శుక్రగురువులతో గూడి యుండినచో ననేక వాహనలాభములు గలవాడును, భావాధిపతి బలవంతుడగునేని పల్లకి నెక్కువాడునగును. ఆ బుధుడు రాహు కేతు శని యుతుడగునేని వాహనములు లేనివాడగును. మరియు సుఖము లేనివాడును, బంధుద్వేషము గలవాడును, కపటము గలవాడును నగును.

5. లగ్నమునకు పంచమ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు పంచమస్థానమున బుధుడున్న మేనమామకు గండము గలుగును. మాతృసౌఖ్యము, పుత్రవిఘ్నము గలుగును. బుద్ధి కౌశల్యము, తియ్యని మాటలాడువాడును అగును. భావాధిపతి బలవంతుడై యున్న పుత్రసౌఖ్యము గలుగును. బలహీనుడై యున్న పుత్రనాశము గలుగును. ఆ బుధుడు నీచశత్రుస్థానముల యందున్న దత్తపుత్ర లాభమగును. మంత్రవాదియును, పాపకర్మలు చేయువాడును. సమయోచిత జ్ఞానము గలవాడును అగును.

6. లగ్నమునకు షష్ఠ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు షష్ఠస్థానమున బుధుడున్న రాజసన్మానము, విద్యావిఘ్నమును, డాంబికత్వము. ముప్పదవ సంవత్సర ప్రాయమున రాజస్నేహము, పత్రములు, పుస్తకములు వ్రాయుటయును గలుగును. అంగారక క్షేత్రమున

బుధుడుండినచో నీలకుష్ఠరోగము సంప్రాప్తించును. శని రాహువులతో గూడెనేని వాతశూలాది రోగములు గలుగును. జ్ఞాతి కలహము గలుగును. భావాధిపతి బలవంతుడగునేని జ్ఞాతులుగాని శత్రువులుగాని యెక్కువగా నుండును. కేతువుతో బుధుడు చేరినచో విధవ స్త్రీతో స్నేహమును, లాభమును గలుగును.

7. లగ్నమునకు సప్తమ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు సప్తమ స్థానమున బుధుడుండినచో మాతృసౌఖ్యము గలవాడును, ధర్మమెరింగినవాడును, ఉదారబుద్ధి గలవాడును, ప్రసిద్ధ కీర్తి గల వాడును, రాజసన్మానము గలవాడును నగును. ఆ బుధునితో శుభగ్రహములు చేరి యుండినచో నిరవది నాల్గవ సంవత్సరప్రాయమున ఆశ్వాందోళికాప్రాప్తి గలవాడును, విద్యా వినయ గుణసంపన్నయగు కళత్ర ప్రాప్తి గలవాడగును.. భావాధిపతి దుర్బలుండై పాపక్షేత్రముల నుండినను, పాపులగు కుజాది గ్రహములతో కూడినను, చూడ బడినను, కళత్రనాశము గలుగును. శనిభుక్తిచేత వివాహము గాకపోవును. స్త్రీ జాతకమైనచో భర్తృనాశమగును. కాదేని కుష్ఠరోగముకళత్రమునకు ప్రాప్తించును.

8. లగ్నమునకు అష్టమ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు అష్టమస్థానమున బుధుడున్న నేడుగురు పుత్రులు గల వాడగును. ఇరువదైదవ సంవత్సరమున తోటలు, బావులు నిర్మించువాడై కీర్తినొందువాడగును. భావధిపతి బలవంతుడగునేని సంపూర్ణాయువు గలవాడగును. ఆ బుధుడు శత్రునీచ పాపగ్రహములతో చేరియుండినచో అల్పాయువు గలవాడగును.

9. లగ్నమునకు నవమ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు నవమస్థానమున బుధుడున్న అనేక పుత్రులు గలవాడును, వేదశాస్త్ర విశారదుడును, సంగీత పాఠకుడును, దాక్షిణ్య ప్రకృతి గలవాడును, ధార్మికుడును, పితృ దీర్ఘాయువు గలవాడును, వ్యాపారమూలక ధనలాభము గలవాడును, గురుద్వేషము గలవాడును నగును. భావాధిపతి బలవంతుడగునేని పితృదీర్ఘాయువు గలవాడును, తపస్సునందు సదమలత్వము గలవాడు నగును.

10. లగ్నమునకు దశమ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు దశమస్థానమున బుధుడున్న సత్కర్మసిద్ధి గలవాడును, ధైర్యవంతుడును, కీర్తిమంతుడును, అధిక ధనవంతుడును, ఇరువది యెనిమిదవ సంవత్సర ప్రాయమున నేత్రరోగము గలవాడును అగును. ఆ బుధుడు స్వోచ్ఛ స్వక్షేత్రముల యందు గురువుతో గూడియుండినచో యజ్ఞాది సత్కర్మలు చేయువాడును. మూఢాది వక్ర పాపగ్రహ యుతుడగునేని కర్మ విఘ్నము గలవాడగును.

11. లగ్నమునకు ఏకాదశ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు ఏకాదశ స్థానమున బుధుడున్న దయగలవాడును, ఇరువదేడవ సంవత్సర ప్రాయమున పుత్రధనము గలవాడును అగును. ఆ బుధుడు పాపగ్రహములతో గూడినను, నీచగ్రహములతో గూడినను నీచజన మూలకముగ ధనము చెడిపోవును. స్వక్షేత్రోచ్ఛ స్థానమునయందు శుభగ్రహములతో గూడియుండెనేని ధనవంతుడగును.

12. లగ్నమునకు ద్వాదశ స్థానమున బుధుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు ద్వాదశస్థానమున బుధుడున్న జ్ఞానవంతుడును, వితరణ గలవాడును, ఆ బుధుడు పాపగ్రహములతో గూడియుండినచో స్థిరచిత్తము లేని వాడును, రాజవిరోధము గలవాడును, శుభగ్రహములతో కూడినచో ధర్మకార్యముల చేత ధనవ్యయము చేయువాడును, విద్యావిహీనుడును, వాతశ్లేష్మాది రోగములు గల మాత గలవాడును నగును. ఇట్లు భృగుమహాఋషి బుధుడు ద్వాదశ స్థానముల యందున్నపుడు ఫలభేదమును నిర్దేశించి యున్నాడు.

5. గురుడు

గురుడు మేషము లేక వృశ్చికమునందుండగా బుట్టినవాడు సేనలో యొక శాఖకు అధిపతిగా నుండుట లేక పెద్ద అధికారమును పొందువాడగును. సంపద, కళత్ర సౌఖ్యము, అనేకమంది పుత్రులు గలవాడుగను, దానపరుడును, ఔదార్యము గలవాడును, శౌర్యము, పరాక్రమము, మంచి గుణములు గలవాడును, మంచి సేవకులు గలవాడుగా నుండును.

గురుడు వృషభ తులారాశులయందున్న జాతకుడు మంచి శరీరము గలవాడును, ఆరోగ్య వంతుడును, స్నేహితులు, సంపద, పుత్రులు గలవాడును, అందరి చేత ఆదరింపబడువాడును, సుఖజీవనము చేయువాడును, దానపరుడును అగును.

గురుడు మిథున కన్యారాశుల యందున్న జాతకుడు ఆడంబర సామగ్రి ఉపకరణములు గలవాడును, పుత్రులు, స్నేహితులు గలవాడును, యితరుల పని యందు బాగా సహాయము చేయువాడును అగును.

గురుడు కర్కాటకము నందున్న జాతకునికి సంపద, ఆభరణములు పుత్రులు, భార్యలు యుండుటయును, తెలివి తేటలు, సుఖజీవనము గలవాడగును.

గురుడు సింహరాశియందున్న జాతకుడు సేనలో యొక శాఖకు ఆధిపత్యము పొందు వాడుగను, లేక పెద్ద అధికారము పొందువాడుగను యుండును. మిగిలిన ఫలములు గురుడు కర్కాటక రాశిలో యున్నపుడు యేఫలములు గలుగుచున్నవో అదే ఫలములు గురుడు సింహరాశి యందున్నపుడు గలుగు చుండును.

గురుడు ధనుస్సు మీనరాశుల యందున్న జాతకుడు రాజులకు ప్రధానాధికారిగను, మంత్రిగను, లేక సేనాధిపతిగను, లేక పెద్ద అధికారము నందుండు వాడుగను, ధనవంతుడుగను యుండును.

గురుడు మకరరాశి యందున్నపుడు జాతకుడు అధిక ధనము గలవాడుగను, సౌఖ్యము లేనివాడుగను, నీచపనులు చేయువాడుగను యుండును.

గురుడు కుంభరాశి యందున్నపుడు జాతకునికి గురుడు కర్కాటకము నందున్నపుడు యే ఫలములు గలుగుచున్నవో అదే ఫలములు గలుగుచున్నవి.

భృగు సూత్రములలో గురుని యొక్క ఫలములు ఈ క్రింది విధముగా వ్రాయబడి యున్నవి

1. లగ్న స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

గురుడు ధనుర్మీనరాశుల యందొకరాశి లగ్నమై యందుండెనేని శబ్దశాస్త్రాదులకు నధికారియును, పుత్రవంతుడును, సుఖము గలవాడును, చిరాయువు గల వాడగును. కర్కాటకము లగ్నమై ఆ గురుడు యందుండెనేని యెక్కువ శుభ ఫలముతో గూడినవాడై షోడశ వర్షప్రాయమున మహారాజ యోగము గల వాడగును. ఆ గురువు శత్రు నీచ పాపక్షేత్రముల యందుండెనేని నీచకర్మలు చేయువాడును, పుత్రహీనుడును, స్వజనులను విడుచువాడును, అహంకారము గలవాడును, తిరుగు వాడును, పాపచింతతో సంభోగము చేయువాడును అగును.

2. లగ్నమునకు ద్వితీయ స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు ద్వితీయ స్థానమున గురువున్న ధనము, బుద్ధికౌశల్యము, పదారవ సంవత్సరమునందు ధనధాన్య సమృద్ధిగలవాడగును. ఆ గురువు స్వక్షేత్రోచ్ఛ ద్వితీయస్థానముల యందు బలియుతుడై యుండినచో ధనము గలవాడును, పాపగ్రహ యుతుడగునేని విద్యావిఘ్నము గలవాడును, చోరబుద్ధి, మోసపు గుణము, అవినీతి వచనము లాడువాడు నగును. ఆ గురువు నీచపాప క్షేత్రముల యందు పాపగ్రహములతో గూడినను, చూడబడినను, మద్యపానము, మాంస భక్షణమును జేయును. కులమును విడనాడును. పుత్ర హీనుడగును. ఆ గురువు రాహువుతో గూడినచో వ్యభిచారముగల కళత్రము నొందువాడగును.

3. లగ్నమునకు తృతీయ స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు తృతీయస్థానమున గురువుండినచో అతిలోభగుణము, భ్రాతృవృద్ధి, దాక్షిణ్యము గలవాడుగును. ముప్పదెనిమిదవ సంవత్సరప్రాయమున తీర్థయాత్రలు, బంధువులను విడనాడువాడగును. భావాధిపతి బలవంతుడగునేని భాతృ దీర్ఘాయువు గలవాడును, ధైర్యము లేనివాడును, మందబుద్ధి గలవాడును, దరిద్రుడును అగును.

4. లగ్నమునకు చతుర్థ స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు చతుర్థస్థానమున గరువున్న సుఖము గలవాడును, బుద్ధిమంతుడును, క్షేత్రాదులు గలవాడును, క్షీరసమృద్ధి గలవాడును, ధర్మకార్యములు చేయువాడును అగును. భావాధిపతి బలవంతుడై చంద్రశుక్రులతో శుభవర్గము నొందినచో నరవాహన యోగముగాని, అశ్వవాహన యోగముగాని గలవాడును, గృహ విస్తారము గలవాడును అగును. ఆ గురువు పాపగ్రహములతో గూడినను, చూడబడినను, పాపిష్టుడగును. క్షేత్రవాహనహీనుడును, మాతృనాశము గలవాడును, సత్కార్య విఘ్నము గలవాడును అసుఖము గలవాడగును.

5. లగ్నమునకు పంచమ స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు పంచమ స్థానమున గురువున్న జాతకునికి బుద్ధిచాతుర్యము, వెడల్పగు కన్నులు, అన్నదానము చేయుటయందు ఆసక్తి, కులమునందు ప్రియము గలుగును. పదునెనిమిదవ సంవత్సర ప్రాయమున రాజద్వారమునందు సేనాధికార యోగము గలవాడును, పుత్రసమృద్ధి గలవాడును అగును. భావాధిపతి బలవంతుడై పాప క్షేత్రమునగాని, శత్రునీచ స్థానముల యందుగాని యున్న పుత్రనాశము గలుగును. మరియొక పుత్రుడు గలవాడును, రాజద్వారమున రాజకార్యము చేత ధన వ్యయము గలవాడును అగును. ఆ గురువు రాహు కేతువులతో గూడియున్న సర్పశాపము వలన పుత్రనాశము గలుగును. శుభ దృష్టి గల్గిన తద్దోష పరిహారమగును.

6. లగ్నమునకు షష్ఠ స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు ఆరవ స్థానమున గురుడున్న శత్రు నాశము, జ్ఞాతి వృద్ధి, కురుపులు గల దేహము గల్గును. శుభగ్రహములతో ఆ గురువు చేరియున్న రోగము లేనివాడగును. ఆ గురువు పాపక్షేత్రముననుండుటగాని, పాపులతో గూడుటగాని యగునేని వాత శైత్య రోగము గల్గును. ఆ గురువు శనిక్షేత్రము నందుండి రాహువుతో గూడినచో బృహద్రోగము అనగా పెద్ద కుష్టువ్యాధి గలుగును

7. లగ్నమునకు సప్తమ స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు సప్తమ స్థానమున గురువున్న విద్యాధనాఢ్యుండును, అనేక లాభముల నొసంగువాడును, పతివ్రతయును, భక్తియుక్తయునగు కళత్రము గల వాడుగును. భావాధిపతి బలహీనుడై రాహు కేతు శని సంబంధముగాని, కుజ సంబంధముగాని, పాపగ్రహ వీక్షణముగాని గల్గినచో కళత్ర నాశమగును. ఆ గురువు శుభ గ్రహములతో గూడినను నుచ్చ స్వక్షేత్రములయందు పాపగ్రహములతో జేరి యుండెనేని యొక కళత్రముతో నుండువాడును, కళత్ర గృహము ధనముతో

గూడినదియు అనగా కళత్రము యొక్క తండ్రి ధనవంతుడై యుండును మరియు ముప్పది నాల్గవ సంవత్సర ప్రాయమున రాజయోగము గలవాడగును.

8. లగ్నమునకు అష్టమ స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు అష్టమస్థానమున గురువున్న అల్పాయువు గలవాడును, నీచ కృత్యములు చేయువాడును, పాపగ్రహములతో గూడియున్న పాపిష్టుడును, భావాధిపతి శుభగ్రహములతోచేరి అష్టమస్థానమునందున్న దీర్ఘాయువు గలవాడును భావాధిపతి బలహీనుడై యున్న అల్పాయు గలవాడును, పాపగ్రహయుతుడైనచో ఐదునేడవ సంవత్సర ప్రాయమునకు మీద విధవా సంభోగము గలవాడగును. ఈ గురువు ధనుస్సు, మీనము, కర్కాటక రాశుల యందుండెనేని దీర్ఘాయువు గలవాడును, బలహీనుడును, విద్వాంసుడు అగును. గురువు మారకుడై యుండి ధనుర్మీన కర్కాటక రాశులయందుండిన గురుదశాకాలములో మారకము చేయునవి తెప్పుచున్నారు.

9. లగ్నమునకు నవమ స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు నవమస్థానమున గురువుండినచో ధార్మికుడును, తపస్సు చేయువాడును, ధనికుడును, ముప్పదైదవసంవత్సర ప్రాయమున యజ్ఞ కర్మాదులు చేయువాడును,, దీర్ఘాయువు గల పిత గలవాడును, తోటలు, బావులు, చెఱువులు, దేవాలయములు మొదలగునవి నిర్మించువాడును, అనేక జనులను రక్షించు వాడును అగును.

10. లగ్నమునకు దశమస్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు దశమస్థానమున గురువున్న ధార్మికుడును, శుభకార్యములు చేయువాడును, గీతాపాలకుండును, బహుజన సంరక్షకుండును, బహుజనులచే పూజించ బడువాడును అగును. భావాధిపతి బలవంతుడై యున్న అనేక యజ్ఞ ఫలసిద్ధి గలవాడును, పాపగ్రహములతో కూడినను, పాపక్షేత్రముల యందున్నను కర్మవిఘ్నము గలవాడగును.

11. లగ్నమునకు ఏకాదశ స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము

లగ్నమునకు ఏకాదశస్థానమున గురువున్న జాతకుడు విద్వాంసుడును, ధనవంతుడును, ముప్పది రెండవ సంవత్సర ప్రాయమున అశ్వవాహన యోగముగలవాడును, శుభగ్రహములతో గూడియున్నను, పాపగ్రహములతో గూడి యున్నను, గజలాభము గలవాడును, భాగ్యవృద్ధి గలవాడును అగును. ఆ గురువు చంద్రునితో గూడినను, చూడబడినను నిక్షేప ధనలాభము గలవాడు నగును.

గురువు శనితో గూడి మిథున లగ్నమునకు ఏకాదశమగు మేషమున నుండెనేని అధిక సంచారమును, రాజయోగ భంగమును, శత్రు భయము గలవాడును అగును.

12. లగ్నమునకు ద్వాదశ స్థానమున గురుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము

లగ్నమునకు ద్వాదశస్థానమున గురువున్న ధనము లేనివాడును, గ్రంథములు చదువువాడును, అల్పపుత్రులు గలవాడును, గణితశాస్త్రజ్ఞుడును, అన్య స్త్రీ సంభోగియును, కంతులుగల కురుపు గల్గినవాడును, అయోగ్యత గలవాడునగును. ఆ గురువు శుభగ్రహములతో చేరినను, స్వక్షేత్రోచ్ఛస్థానముల నుండినను స్వర్గలోకప్రాప్తి గల్గును. పాపగ్రహములతో చేరినచో పాపలోకప్రాప్తి గలుగును. ధర్మము మూలముగ ధనవ్యయ మగును. బ్రాహ్మణ గర్భిణీ స్త్రీ సంభోగము గలుగును. ఇట్లు భృగుమహాఋషి గురువు ద్వాదశ స్థానముల యందున్నపుడు ఫల భేధము నిర్దేశించియున్నాడు.

6. శుక్రుడు

శుక్రుడు మేష వృశ్చికరాశులయందున్న జాతకుడు యితరుల భార్యల యందు ఆసక్తి గలిగి వారిని తనవైపు మళ్లించుకొనుటకు సంపదను గోల్పోవు వాడును, కుటుంబమునకు చెడ్డపేరు తెచ్చువాడుగా నుండును.

శుక్రుడు వృషభ తులారాశులయందున్న జాతకుడు భయములేని వాడును, తన స్వశక్తి ధైర్య సాహసముల వలన యెక్కువ ధనము సంపాదించుకొనువాడును, ప్రభుత్వముచే మంచి మెప్పు పొందువాడును, పేరు ప్రతిష్ఠలుపొంది జనులకు ఆధిక్యత గలవాడుగా నుండును.

శుక్రుడు మిథునరాశి యందున్న జాతకుడు ప్రభుత్వ ?.సకుడిగా నుండి కళలు, విజ్ఞానములో మేటియై యుండును. మంచి సంపద గలిగి యుండును.

శుక్రుడు కర్కాటక రాశియందున్న జాతకునికి యిద్దరు భార్యలుండెదరు. (ఒకటి భార్య లేక రెండవది పరిచారికగా యుండవచ్చును) పిరికితనము గల వాడును, యితరులు తనను పొగడవలెనను కోర్కెగలవాడును, పనికిమాలిన వాడును, మనోవ్యధచే బాధపడువాడుగా నుండును.

శుక్రుడు సింహరాశియందున్న జాతకుడు గొప్పవారి కుమార్తెను పెండ్లియాడు వాడుగా నుండును. స్త్రీ ధనము గలవాడును, కొద్ది పుత్ర సంతానము గల వాడుగా నుండును.

శుక్రుడు కన్యారాశి యందున్నపుడు జాతకుడు నీచవృత్తి యందుండుట, కష్టజీవనము చేయుట, బీద దశయందు కాలము గడుపుట మొదలగునవి గల్గును.

శుక్రుడు ధనుస్సురాశి యందున్న జాతకుడు మంచి ధన సంపదలు గలవాడును, వాని వంశీకులు, బంధువులు, యితర జనులచే మర్యాదలు పొందు వాడుగను యుండును.

శుక్రుడు మకర కుంభరాశులయందున్న జాతకుడు సుందరదేహముగల వాడును, స్త్రీ అధికారమునకు లోబడి యుండువాడును, పనికిమాలిన స్త్రీ సాంగత్యము గలవాడుగా నుండును.

శుక్రుడు మీనరాశి యందున్నపుడు జాతకుడు సుందర దేహము గల వాడును, విద్య సంపద గలవాడుగను, ప్రభుత్వ మన్ననలు పొందువాడుగను యుండును.

భృగు సూత్రములలో శుక్రుని యొక్క ఫలములు ఈ క్రింది విధముగా వ్రాయబడి యున్నవి.

1. లగ్న స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నస్థానమున శుక్రుడున్న జాతకుడు గణితశాస్త్ర మెరింగినవాడును, దీర్ఘాయువు గలవాడును, కళత్ర ప్రియుడును, వస్త్రాలంకార ప్రియుడును, రూప లావణ్యములు గలవాడును, గుణవంతుడును, స్త్రీ ప్రియుడును, ధనవంతుడును, విద్వాంసుడును అగును. ఆ శుక్రుడు శుభులతో గూడినచో అనేక భూషణములు గల వాడును, బంగరువంటి దేహము గలవాడును, పాపగ్రహములతోను నీచశత్రు గ్రహములతో గూడినచో చోరత్వము, మోసగుణము, వాతశ్లేష్మాది రోగములు గల వాడుగ నుండును. భావాధిపతి రాహువుతో గూడి యుండి భావమున శుక్రుడుండె నేని బృహద్బీజము గలవాడగును. చతుర్థస్థానమున శుభగ్రహ ముండినను, చతుర్థాధిపతి శుభునితో గూడినను, శుక్రుడు లగ్నస్థానమున నున్నను, మహదైశ్వర్యము గలవాడగును. ఆ శుక్రుడు తులాలగ్నము నందుండి వాహనాధిపతిగాని, వాహన స్థానమునగాని శుభగ్రహముండెనేని మహారాజయోగము గలుగును. శుక్రుడు 8-12 స్థానాధిపతులతో గూడినను, చూడబడినను, శుక్రుడు దుర్బలుడై యున్నను, స్త్రీ ద్వయము, కఠినబుద్ధి గలవాడగును.

2. లగ్నమునకు ద్వితీయ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నస్థానమునకు ద్వితీయస్థానమున శుక్రుడున్న ధనము, కుటుంబము, మంచి భోజనము, అణకువ, దయ, పరోపకారము గలవాడుగానుండును. ముప్పది రెండవ సంవత్సరమున నుత్తమ స్త్రీ లాభము గలవాడగును. భావాధిపతి బలహీను డైనను, దుస్థానములనుండినను, నేత్రవైకల్యము గలుగును. అచ్చట చంద్రుడు చేరినచో రేచీకటిగల - కన్నులు గలవాడును, కుటుంబహీనుడును, ధననాశము గలవాడును, నేత్రపీడ గలవాడును అగును.

3. లగ్నమునకు తృతీయ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నస్థానమునకు తృతీయస్థానమున శుక్రుడున్న అతిలుబ్ధుడును, దాక్షిణ్యము గలవాడును, భవాధిపతి స్వక్షేత్ర యుచ్చస్థానములయందు బలవంతుడై యున్నచో భ్రాతృవృద్ధి గలవాడగును. దుస్థానముల యందు పాపగ్రహములతో జేరి యున్న భ్రాతృనాశముగాని, కలహముగాని గలవాడగును. ధనమనుభవించు వాడును నగును.

4. లగ్నమునకు చతుర్థ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నస్థానమునకు చతుర్థస్థానమున శుక్రుడున్న దేహకాంతి గలవాడును, బుద్ధి మంతుడును, సహోదరీ సౌఖ్యము గలవాడును, సుఖము, శాంతము, గల వాడును, ముప్పదవ సంవత్సర ప్రాయమున వాహన యోగము, ఉద్యోగము గల వాడును, పశువృద్ధియు, క్షీరాభివృద్ధియు గలవాడునగును. భావాధిపతి బలవంతుడై యున్న చతురంగ బలాభివృద్ధి గలవాడును, మాతృప్రీతి గలవాడును, పశ్వాదిజంతు మైథునము చేయువాడును, అన్యస్త్రీ సంభోగము గలవాడును, కళత్ర ప్రియుడునగును. ఆ శుక్రుడు పాపక్షేత్రములయందు నీచశత్రుగ్రహములతో జేరి యున్న కార్య విఘ్నము గలవాడును, అన్యగ్రామ నివాసము చేయువాడును, విధవాస్త్రీ సంభోగము చేయువాడును, నీచకార్యములను నీచసంభోగమును చేయువాడును నగును.

5. లగ్నమునకు పంచమ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నస్థానమునకు పంచమ స్థానమున శుక్రుడున్న, బుద్ధిమంతుడును, మంత్రిత్వము చేయువాడును, వయస్సుగల భార్యయును, పుత్రులుగలవాడును, రాజ సన్మానము గలవాడునగును. ఆశుక్రునితో పాపగ్రహములు చేరినను, పాప క్షేత్రముల యందుగాని, నీచశత్రు స్థానములయందుగాని, మూఢత్వముగాని, గల్గి యున్న బుద్ధిజాడ్యము గలవాడును, పుత్రనాశము గలవాడును నగును. ఆ శుక్రుని తో శుభగ్రహములు చేరియుండెనేని సుబుద్ధిగలవాడును, బలముతో గూడిన వాడును నగును.

6. లగ్నమునకు షష్ఠ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నస్థానమునకు షష్ఠ స్థానమున శుక్రుడున్న జ్ఞాతిజనవృద్ధి గలవాడును, శత్రునాశము గలవాడును, అపాత్రదానము చేయువాడు (అనగా దుష్కార్యాదులకు గాని, దుర్జనులకు గాని ధనమొసంగువాడని యర్థము.) కపటవచనము లాడు వాడును, రోగములు గలవాడును అగును. భావధిపతి బలవంతుడైయున్న శత్రువులు, జ్ఞాతులు వృద్ధినొందినవాడగును.

7. లగ్నమునకు సప్తమ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నస్థానమునకు సప్తమ స్థానమున శుక్రుడున్న అత్యంత కాముకుడును, పరభార్యా రతుడును,ముఖమును ముద్దిడువాడును, సకల కార్య సమర్థుడును, బంధువులచేత గౌరవింప బడువాడును, సద్భార్యాయుతుడును నగును. ఆ శుక్రుడు పాప క్షేత్రముల యందుగాని, శత్రునీచస్థానముల యందుగాని యుండినను, పాపగ్రహములతో జేరినను, శుక్రుడు చరస్థిరరాశుల యందు బలహీనుడై రవి బుధులతోగూడి శని అంగారకుల చూపుగల్గినను కళత్ర నాశమగును. రెండు

పెండ్లిండగును. పుత్రహీనుడగును. ఆ శుక్రుడు శుభగ్రహములతో గూడి స్వక్షేత్రోచ్ఛ స్థానములనుండెనేని కళత్ర జన్మప్రదేశమున బహుధనముతో గూడి యుండును. కళత్ర మూలకముగా భర్తకు ప్రబలయోగము గలుగును. మరియు స్త్రీ ప్రియుడై యుండును.

8. లగ్నమునకు అష్టమ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నస్థానమునకు అష్టమ స్థానమున శుక్రుడున్న శుభముగలవాడును. నాల్గవ సంవత్సరమున మాతృగండము గలవాడును. అల్పాయువు గలవాడును. రోగియును, శ్రేష్ఠయగు భార్య గలవాడును, తృప్తిలేనివాడును అగును. శుక్రుడు శుభగ్రహములతో గూడినచో సంపూర్ణాయువు గలవాడగును.

9. లగ్నమునకు నవమ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నస్థానమునకు నవమ స్థానమున శుక్రుడున్న ధార్మికుడును. సదాచారశక్తిగలవాడును. పుత్రులతో గూడిన భార్య సౌఖ్యము గలవాడును. పితృ దీర్ఘాయువుగలవాడును నగును. ఆ శుక్రుడు పాపగ్రహములతో గూడినను పాపక్షేత్రముల యందున్నను, దుర్బలుడైయున్నను, అరిష్టదోషముగల పిత గలవాడును, ధనహాని గలవాడును, గురుభార్యా ప్రియుడును నగును. ఆ శుక్రుడు శుభగ్రహములతో చేరి బలీయుడై యున్నచో భాగ్యాభివృద్ధియును మహారాజయోగము గలవాడును, 4-7 స్థానాధిపతులతో శుక్రుడు జేరియున్నచో శ్రేష్ఠమగు వాహనము గలవాడును వస్త్రాలంకార ప్రియుడును, ముద్రాధికారము గలవాడును, కామశాస్త్ర మెరింగినవాడు నగును.

10. లగ్నమునకు దశమస్థానమున శుక్రుడున్న జాతకుని జన్మనాడి లక్షణము.

లగ్నస్థానమునకు దశమ స్థానమున శుక్రుడున్న జాతకుడు అధిక పరాక్రమము గలవాడును, శుక్రుడు పాపులతో గూడినచో కర్మవిఘ్నము గలవాడును. ఆ శుక్రుడు గురు, బుధ, చంద్రులతో కూడినచో శ్రేష్ఠమగు వాహనము నెక్కు వాడును. అనేక యజ్ఞకర్మలసిద్ధి గలవాడును, అధికముగా మాట్లాడువాడును. సుఖము గలవాడును, రాజయోగము గలవాడును అగును.

11. లగ్నమునకు ఏకాదశ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నస్థానమునకు ఏకాదశ స్థానమున శుక్రుడున్నజాతకుడు విద్వాంసుడును, బహుధనము గలవాడును, భూలాభము గలవాడును, దయగల వాడును అగును. ఆ శుక్రుడు పాపగ్రహములతో కూడియున్న పాపకార్యములచే ధన లాభము నొందువాడును. శుభకర్మల మూలమున ధనలాభము గలవాడును అగును. ఆ శుక్రుడు నీచశత్రు పాపక్షేత్రముల యందుగాని, ఎనిమిదవ యింటగాని యుండినచో యోగమును, లాభమును లేనివాడు నగును.

12. లగ్నమునకు ద్వాదశ స్థానమున శుక్రుడున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నస్థానమునకు ద్వాదశ స్థానమున శుక్రుడున్న అధిక దరిద్రుడును. పాపగ్రహ యుతుడైనచో లోభత్వము నందు ఆసక్తి గలవాడును. శుభయుతుడగునేని బహుధనము గలవాడును. శయ్యా సౌఖ్యము గలవాడును. శుభలోకప్రాప్తి గలవాడును. పాపయుతుడైనచో పాపలోక ప్రాప్తి గలవాడును నగును. ఇట్లు భృగు మహా ఋషి శుక్రుడు ద్వాదశ స్థానముల యందున్నపుడు ఫలభేదములను నిర్దేశించి యున్నారు.

7. శని

శని మేషరాశియందున్న జాతకుడు విజ్ఞానము లేనివాడును. దేశాటనము చేయువాడును. మంచి స్నేహితులకు దూరముగా నుండువాడును. వంచకుడును. కపటబుద్ధిగలవాడును అగును.

శని వృషభరాశియందున్న జాతకుడు పనికిమాలిన స్త్రీలకు ప్రీతిపాత్రుడుగా నుండును. సంపదలేనివాడును అనేక భార్యలు గలవాడును. లేక ప్రేమ కలాపములు గలవాడుగా నుండును.

శని మిధునరాశి యందున్ననూ లేక కన్యారాశియందున్న పుత్రసౌఖ్యము లేనివాడును. సంపద సౌఖ్యము లేనివాడగును. ప్రభుత్వ అధికారములో పెద్ద హోదాగలవాడును. ఆస్థిలేక ప్రజలపై అధికారము గలవాడుగా యుండును. వ్రాతలో అనేక పొరపాట్లు చేయువాడును. అపచారమునకు దూరముగా నుండును.

శని కర్కాటక రాశియందున్న జాతకుని తల్లి దీర్ఘాయుష్యము లేనిదైయుండును. పుత్ర సుఖము లేనివాడును. విజ్ఞానము లేనివాడును. యెడ దంతములు గలవాడగును.

శని సింహరాశియందున్న జాతకుడు కుచ్ఛిత స్వభావము గలవాడును సౌఖ్యము లేనివాడును. పుత్రులతో సౌఖ్యములేనివాడును. హీన జీవనము గడుపువాడుగా యుండును.

శని తులారాశియందున్న జాతకుడు గొప్ప అధికారము గలవాడై తన వంశీయులు, బంధువులు, గ్రామ పట్టణ ప్రజలచే మెప్పు పొందెడివాడుగానుండును. పేరు ప్రతిష్ఠలు, అధిక ధనము గలవాడుగ నుండును.

శని వృశ్చికరాశియందున్న జాతకుడు కొట్లాట, కూని మొదలగు నేరములలో ముద్దాయిగా నుండువాడుగా నుండవచ్చును. శరీర కష్టము చేయువాడును, క్రూరుడును, చురుకు తనము గలవాడుగా నుండును.

శని ధనుస్సు లేక మీనము నందున్న జాతకుడు మూడు భాగములలో తన జీవిత ఆఖరు భాగమునందు అతిసౌఖ్యము. మంచి వృద్ధిపొందువాడుగా నుండును. అధికారులచే ప్రేమ, ఆదరణ పొందువాడును. మంచి కళత్రము, పుత్రులు గలవాడుగా నుండును. గొప్ప అధికారము పొంది జనులకు యొక మార్గదర్శిగా యుండును. మంచి సంపద గలవాడగును.

శని మకరము లేక కుంభరాశియందున్న జాతకుడు యితరుల భార్యల ప్రేమ కలాపములలో యుండి వారి సంపద అనుభవించువాడుగా యుండును. అతని అభివృద్ధి శాశ్వతమైనదిగా యుండును. యెక్కువ సంపాదన గలవాడును. తన శ్రేయస్సునకు అధికముగా ఖర్చుచేయువాడగును. ఈ జాతకుడు మంచి అలవాట్లు లేనివాడును. నేత్రములు అంత బలము లేని వాడును అగును.

భృగు సూత్రములలో శని యొక్క ఫలములు
ఈ క్రింది విధముగా వ్రాయబడి యున్నవి.

1. లగ్నస్థానమున శనియున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నస్థానమున శనియున్న జాతకుడు వాతపిత్త శరీరము గలవాడును. శని యుచ్చ స్థానమగు లగ్నమునందున్న గ్రామాధికారము గాని. పౌరోహిత్యాధికారము గలవాడుగాని, ధనధాన్య సమృద్ధి గలవాడును. స్వక్షేత్రములగు లగ్నముల నుండెనేని పితృధనము గలవాడును. ఆ శని 4-9-10 స్థానములయందున్న మహాభాగ్యమును. రాజయోగమును గలుగును.

2. లగ్నమునకు ద్వితీయ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నమునకు ద్వితీయస్థానమున శనియున్న ద్రవ్యము లేనివాడును. యిద్దరు భార్యలు గలవాడును. ఆ శని పాపనీచక్షేత్రముల యందున్న నీచకార్యములచేత జీవించువాడును. నేత్రరోగము గలవాడును. ఋణధనాధివృద్ధి గలవాడును అగును.

3. లగ్నమునకు తృతీయ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నమునకు తృతీయస్థానమున శనియున్న భ్రాతృహాని గలవాడును. దుర్వృత్తిచే జీవించువాడును. అచ్చట పాపగ్రహముండెనేని భ్రాతృద్వేషము గలవాడును. స్వక్షేత్రోచ్చస్థానముల నుండెనేని భ్రాతృవృద్ధి గలవాడును అగును.

4. లగ్నమునకు చతుర్థ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నమునకు చతుర్థ స్థానమున శనియున్న మాతృహాని యగును మరియు యిద్దరు తల్లులు గలవాడును. సౌఖ్యహీనుడును. నిర్ధనుండును. విద్యాభంగము గలవాడునగును. ఆ శని లగ్నాధిపతియైనచో మాతృదీర్ఘాయువు గలవాడును. స్వక్షేత్రోచ్చస్థానములగునేని వాహన లాభము గలవాడగును.

5. లగ్నమునకు పంచమ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నమునకు పంచమ స్థానమున శనియున్న పుత్రహీనుండును. దరిద్రుడును. దుర్వృత్తిగలవాడును. దత్తపుత్రుడు గలవాడగును. గురుదృష్టి గల్గినచో స్త్రీ ద్వయము గలవాడగును. శని బలవంతుడై యున్న యొక స్త్రీ గలవాడగును.

6. లగ్నమునకు షష్ఠ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు షష్ఠమ స్థానమున శనియున్న శత్రుక్షయమును, ధన ధాన్యాభి వృద్ధియును, అంగారకునితో శని చేరెనేని దేశాంతర సంచారమును, అల్పరాజ యోగమును, కించిదుద్యోగ సౌఖ్యము గలవాడగును, శని అష్టమ స్థానాధి పతి యైనచో అరిష్టదోషము గలుగును. వాతరోగము, వ్రణములు గల దేహము గల వాడగును,

7. లగ్నమునకు సప్తమ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు సప్తమ స్థానమున శనియున్న సన్నని దేహముగల భార్యతో నుండువాడును; వేశ్యాస్త్రీ సంభోగము గలవాడును, దుఃఖము గలవాడును నగును. శని స్వక్షేత్ర యుచ్ఛ స్థానముల నుండినచో,అనేక స్త్రీలను గూడు వాడగును. కేతువుతో శని చేరినచో రజస్వలా స్త్రీ సంభోగము గలవాడగును. అంగారకునితో జేరియుండెనేని శిశ్నచుంబనము చేయువాడగును. శుక్రునితో జేరియుండినచో యోని చుంబనము చేయువాడగును. మరియు బ్రాహ్మణ స్త్రీలు తక్క యితర స్త్రీలతో సంభోగమును, మద్యపానమును చేయువాడుగా నుండును.

8. లగ్నమునకు అష్టమ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు అష్టమ స్థానమున శనియున్న దరిద్రుడును, శూద్ర స్త్రీ సంభోగియును, సేవకుడును అగును. ఆ శని నీచారిక్షేత్రముల నుండెనేని అల్పాయువు గలవాడును, అష్టాన్నము భుజించువాడు నగును.

9. లగ్నమునకు నవమ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు నవమ స్థానమున శనియున్న ముప్పది తొమ్మిదవ సంవత్సర ప్రాయమున గోపురములు, చెఱువులు, తోటలు, బావులు నిర్మాణము చేయువాడునగును. ఆ శని యుచ్ఛ స్వక్షేత్రముల యందు నుండెనేని తండ్రి దీర్ఘాయువు గలవాడై యుండును. బలహీనుడై యుండెనేని అరిష్టదోషయుతుడగు తండ్రిగలవాడును, రాజయోగ భంగ మొందువాడు నగును.

10. లగ్నమునకు దశమ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు దశమ స్థానమున శనియున్న యిరువది యైదవ సంవత్సర ప్రాయమున గంగాస్నానము చేయువాడును, అతిలోభియును, పిత్తశరీరము గలవాడును, ఆ శని పాపగ్రహములతో గూడినచో కర్మ విఘ్నము గలవాడును, శుభగ్రహములతో గూడినచో కర్మలయందు శ్రేష్ఠుడును, రాజపూజ్యత గలవాడును, మహాభాగ్యము గలవాడు నగును.

11. లగ్నమునకు ఏకాదశ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నమునకు ఏకాదశస్థానమున శనియున్న బహుధనవంతుడును, భూలాభము గలవాడును, రాజపూజ్యత గలవాడును నగును. ఆ శని యుచ్చ స్వక్షేత్ర స్థానముల యందున్న విద్వాంసుడును, వాహన యోగము గలవాడగును.

12. లగ్నమునకు ద్వాదశ స్థానమున శనియున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నమునకు ద్వాదశ స్థానమున శనియున్నవికలాంగము గలవాడును, ఆ శని పాపగ్రహముతో గూడనచో నేత్రపీడ గలవాడును. శుభయుతముచేత మంచినేత్రములు గలవాడగును, పుణ్యలోక ప్రాప్తి గలవాడును, అపాత్ర వ్యయము చేయువాడగును. ఇట్లు భృగు మహ ఋషి ద్వాదశ స్థానముల యందు శని యున్నపుడు ఫలభేదమును నిర్దేశించి యున్నాడు.

8. రాహు కేతువులు

రాహువు మేష, వృషభ, మిథున, కర్కాటక, కన్య లేక మకర రాశుల యందున్న మంచిది. రాహువునకు 180 భాగల యెడములో కేతువుండును. కాబట్టి రాహువు మేషరాశి యందున్నపుడు కేతువు తులారాశి యందుండును. రాహువునకు వృషభమును, కేతువునకు వృశ్చికమును యుచ్చరాశులగును. రాహు కేతువులు యుచ్చరాశుల మొదటి భాగల యందున్నపుడే వారికి యుచ్చ బలము పూర్తిగా యుండును. వారికి యుచ్చరాశుల యందే పరమోచ్ఛ స్థానముండును. వారి యుచ్ఛ రాశుల కేడవరాశి యొక్క ఆదియందు పరమ నీచస్థానమగును. రాహువునకు మిథునమును, కేతువునకు వృశ్చికము యుచ్చరాశులని యింకొకరి మతము. రాహువునకు కుంభమును, కేతువునకు సింహమును మూలత్రికోణ రాశులన బడుచున్నవి. రాహువునకు కన్యయును, కేతువునకు మీనమును శుభ స్థానములుగా భావించ బడుచున్నవి.

భృగు సూత్రములలో రాహు కేతువుల యొక్క ఫలములు ఈ క్రింది విధముగా వ్రాయబడి యున్నవి.

1. లగ్నస్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడి లక్షణము.

లగ్నస్థానమున రాహువుగాని కేతువుగాని యున్న మృత పుత్రులు గల్గుదురు. మేష, వృషభ, కర్కాటక రాశుల యందున్న దయగలవాడును, భోగవంతుడును అగును. శుభదృష్టి గలిగియున్న గుఋతు గల ముఖము గలవాడుగ నుండును.

2. లగ్నమునకు ద్వితీయ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు ద్వితీయ స్థానమున రాహువుగాని కేతువుగాని యుండెనేని దేహమునందు వ్యాధి. పుత్రశోకము. శ్యామలవర్ణము గలవాడుగ నుండును. పాపగ్రహములతో గూడియున్న నిద్దరు భార్యలు గలవాడుగా నుండును.

3. లగ్నమునకు తృతీయ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు తృతీయ స్థానమున రాహువుగాని కేతువుగానియున్న నూవులు. ఉలవలు మొదలగు ధాన్య సమృద్ధి గలవాడును. శుభగ్రహములు గూడినచో కంఠమునందు గురుతు గలవాడును. పూర్ణాయువు గలవాడును. ధైర్యము గలవాడు నగును.

4. లగ్నమునకు చతుర్థ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు చతుర్థ స్థానమున రాహువుగాని కేతువుగాని యున్న అనేక భూషణములు గలవాడును. యిద్దరు భార్యలచే పోషించబడువాడును. మాతృదుఃఖము గలవాడును అగును. పాపగ్రహములతో గూడినచో మాతృనాశము గలవాడును. శుభయుతులైరేని మాతృనాశము లేనివాడగును.

5. లగ్నమునకు పంచమ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు పంచమ స్థానమున రాహుకేతువులున్న పుత్రులులేనివాడును. సర్పశాపము చేత పుత్రనాశము గలవాడును అగును. నాగ ప్రతిష్టచేతగాని. పంచాక్షరీయంత్ర గోపాలయంత్ర పూజలచేత పుత్రప్రాప్తి గలవాడును. వాతవ్యాధి గలవాడును. దుర్మార్గము. రాజకోపము. దుష్టగ్రామ నివాసము. అన్యపురుషుని వలన గల్గిన పుత్రులు గలవాడగును.

6. లగ్నమునకు షష్ఠ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు షష్ఠ స్థానమున రాహుకేతువులున్న ధైర్యము. అతిసౌఖ్యము గలవాడగును. చంద్రునితో గూడియున్న రాజస్త్రీ సంభోగము. చోరుండును. ధనహీనుడు. అండరోగము గలవాడగును.

7. లగ్నమునకు సప్తమ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు సప్తమ స్థానమున రాహుకేతువులున్న యిద్దరు భార్యలు గలవాడును. రెండవ భార్యకు గుల్మవ్యాధి గలవాడును. విధవ స్త్రీ సంభోగము. అనాచార కార్యముల యందు ఆసక్తి గలవాడగును.

8. లగ్నమునకు అష్టమ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు అష్టమ స్థానమున రాహుకేతువులున్న ముప్పది రెండవ సంవత్సర ప్రాయమున అధిక రోగము గలవాడగును. భావాధిపతి బలవంతుడై యుండెనేని అరువది సంవత్సరముల ఆయువు గలవాడగును.

9. లగ్నమునకు నవమ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు నవమ స్థానమున రాహుకేతువులున్న పుత్రహీనత, శూద్ర స్త్రీ సంభోగము, గురుద్వేషము, పితృనాశము, ధర్మహీనత, సేవకుండును అగును.

10. లగ్నమునకు దశమ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు దశమ స్థానమున రాహుకేతువులున్నవిధవ స్త్రీ సంభోగము, దుష్టగ్రామ నివాసము, కించిత్ శాస్త్ర విజ్ఞానము, దాసీసంప్రదాయ ప్రవర్తకుండునగును.

11. లగ్నమునకు ఏకాదశ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు ఏకాదశ స్థానమున రాహుకేతువులుండిరేని పుత్రసమృద్ధి గల వాడును, ధనధాన్య సమృద్ధి గలవాడును, వ్యాపార మూలకముగా ధనలాభము గల వాడగును.

12. లగ్నమునకు ద్వాదశ స్థానమున రాహు కేతువులున్న జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నమునకు ద్వాదశ స్థానమున రాహుకేతువులున్న అల్పపుత్రులు గలవాడును, నేత్ర రోగము గలవాడునగును. శుభగ్రహములతో గూడియున్న పుణ్య లోకము గలవాడగును. గురు బుధులతో గూడియుండినచో సన్న్యాస యోగము గల వాడగును.

ఇట్లు భృగుమహాఋషి ద్వాదశ స్థానములయందు రాహుకేతువులు యున్నపుడు ఫల భేదములను నిర్దేశించి యున్నారు.

స్థానాధిపతులు ద్వాదశభావముల యందున్నపుడు
జాతకుని జన్మ నాడీ లక్షణము.

లగ్నస్థానము నుండి లెక్కించగా........

లగ్నాధిపతి ద్వితీయాధిపతితో కలిసి ద్వితీయస్థానమునందున్న జాతకునికి విశేషధనము గలుగును.

ద్వితీయస్థానాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు కొద్ది పెట్టుబడి తో తన వ్యాపారమును వృద్ధిచేయు వాడగును.

తృతీయ స్థానాధిపతి పంచమస్థానము నందున్న జాతకునికి సవతి తల్లి లేక దత్తత వలన గల్గిన చిన్ని తోబుట్టువు లుందురు.

చతుర్థ స్థానాధిపతి కళత్ర స్థానమునందున్న జాతకుడు విద్యలలో వృద్ధిజెందుచూ వివిధ రకములైన విద్యలలో నేర్పరిగా యుండును. సవతి తల్లి సంబంధమైనవారు యుండెదరు. జాతకుడు అతిసౌఖ్య జీవనము గలవాడగును.

పంచమ స్థానాధిపతి నవమస్థానమునందున్న జాతకునికి దత్తత, ద్వితీయ వివాహము లేక ఉంపుడుకత్తెవలన సంతానము యుండగలదు.

షష్ఠ స్థానాధిపతి యేకాదశ స్థానమునందున్న జాతకునికి యొక రోగము యుండగా యింకొక రోగము, ఒక ఋణము యుండగా యింకొక ఋణము, యొక శత్రుత్వము వలన యింకొక శత్రుత్వము వృద్ధిచెందుచుండును.

సప్తమ స్థానాధిపతి లగ్నమునందున్న జాతకుడు అనేకమంది భార్యలు లేక ఉంపుడుకత్తెలు గలవాడుగా యుండును.

అష్టమ స్థానాధిపతి తృతీయ స్థానము నందున్న యొక మరణమునకు చంపబడుట వలనగాని లేక సహగమనము లేక ఆత్మహత్య వలన గాని యింకొక మరణము కారణమగును.

నవమ స్థానాధిపతి పంచమస్థానమునందున్న జాతకునికి యున్న భాగ్యమునకు యింకా కొంతజేరి వృద్ధియగును. తండ్రి మరణము వలన తల్లి వితంతు వివాహము జేసుకొనుట లేక యింకొక విటగానితో సంబంధము గలిగియుండి జాతకుడు అతని ఆధీనము నందుండును.

దశమస్థానాధిపతి సప్తమస్థానమునందున్న జాతకుడు యొక వృత్తి లేక వ్యాపారము నుండి యింకొక దానికి మార్పుజేసుకొనువాడగును.

ఏకాదశ స్థానాధిపతి నవమస్థానము నందున్న అమిత లాభములను పొందు వాడగును.

ద్వాదశ స్థానాధిపతి ఏకాదశస్థానము నందున్న జాతకుడు అతి వ్యయము చేయువాడుగా యుండును.

1. లగ్న స్థానము

రవి లగ్నమునందున్న జాతకుడు భయములేనివాడును, క్రూరుడు, పని యందు పట్టుదల గలవాడగును. గాని దృష్టిమాంద్యము సంభవించును. మేషము లగ్నమై యందు సూర్యుడున్న జాతకుడు ధనవంతుడును, ప్రసిద్ధికెక్కిన వాడగును. సింహ రాశి యందున్న వార్ధక్యమున రేచీకటియు, కర్కాటకమునందున్న కంటి యందు మచ్చలేక అణువున్నూ, తులారాశియందున్న సంపదలేనివాడును, వార్ధక్యమున నేత్రదృష్టి మందగించుటయును గలుగును.

జాతక పారిజాతమును బట్టి సూర్యుడు లగ్నమునందున్న జాతకునికి కొద్ది పుత్రసంతతియు, గట్టి మనస్సు, మితభోజనము, నేత్రరోగము, సుఖజీవనము, అతి గర్వము, మంచి అలవాట్లు గలవాడగును. సూర్యుడు మీనమునందున్న జాతకుడు మంచి స్త్రీమతగలవాడును, పెద్దవారితో స్నేహము, నేత్రరోగను గల వాడగును. ఫలదీపికను బట్టి లగ్నమున సూర్యుడున్న జాతకుడు ధైర్యముగలవాడగును.

చంద్రుడు :- కృష్ణపక్ష చీకటి 14-15 దినములలో క్షీణచంద్రుడు లగ్న స్థానమునందున్న జాతకుడు యేదోయొక అంగవైకల్యము గలవాడును. చెముడు లేక మంద బుద్ధి గలవాడగును. ఇదే చంద్రుడు పాపగ్రహ సంయోగము చెందియున్న అల్పాయుష్యము, తక్కువైన హోదాలో యుండుట సంభవించును. వృద్ధి చంద్రుడై యున్న జాతకుడు విద్య, దీర్ఘాయుష్యము గలవాడగును. చంద్రుడు మేష, వృషభ కర్కాటక లగ్నరాశుల యందున్న సుందరదేహము, సంపద, పేరు ప్రతిష్ఠ, ప్రసిద్ధి కెక్కినవాడు నగును.

కుజుడు :- కుజుడు లగ్నస్థానమునందున్న జాతకుడు ధైర్యసాహసములు గల వాడును, క్రూరుడు, చురుకుదనము, ప్రయాణప్రీతి, అనారోగ్యము గలవాడుగ నుండును. శిరస్సునందు గాయము లుండవచ్చును. వార్ధక్యమునందు గూడ యవ్వన వంతుడుగా గోచరించును. కుజుడు మేష, సింహ, వృశ్చిక, ధనుస్సు, మకర లగ్నముల యందున్నపుడు మంచి ఫలముల నిచ్చును.

బుధుడు :- బుధుడు లగ్నస్థానమునందున్న జాతకుడు విద్య, సంపద, మత విశ్వాసము, చురుకుదనము, తెలివి, ధర్మశీలము గలవాడగును. ప్రత్యేకముగా బుధుడు మిధున, కన్యాలగ్నముల యందున్నపుడు శుభఫలములనిచ్చు వాడగుచున్నాడు.

గురుడు :- గురుడు లగ్నస్థానమునందున్న జాతకుడు విద్య, వినయము దీర్ఘాయువు, సుఖజీవనము, సుందర దేహము గలవాడుగ నుండును. గురుడు కర్కాటక, ధనుస్సు, మీన లగ్నముల యందున్న జాతకుడు మంచి శుభఫలములను పొందగలడు.

శుక్రుడు :- శుక్రుడు లగ్నమునందున్న జాతకుడు సుందర దేహము, కామోద్రేకము, మోహసంబంధమైన కళానైపుణ్యము, సుఖ జీవనము, విద్య, భార్యా బిడ్డల వల్ల అదృష్టము గలవాడగును. వృషభ, తులా లేక మీనలగ్నముల యందున్న ప్రత్యేకమైన మంచి ఫలముల నిచ్చును.

శని :- శని లగ్నస్థానము నందున్న జాతకుడు కఠిన మనస్సు, వంచెన, పేదరికము, రోగము, మోటు శరీరము, కామవాంఛ, నీచవృత్తులు, పిన్నవయస్సు నందే రోగబాధ, దుర్గంధముగల నాసికము, వయస్సు ముదిరినట్లు గోచరించుట, స్వచ్ఛముగా మాట్లాడలేకపోవుట, మొదలగునవి గలవాడుగ నుండును. కాని తుల, ధనుస్సు లేకమీనలగ్నముల యందున్న పైన చెప్పబడిన చెడుగుణములకు బదులు, మంచి గుణములు గలవాడగును. బలము, చురుకుదనము, ప్రతిష్ఠ రాజాధికారము గలవాడుగా నుండును. మకరము లేక కుంభము నందు శనియున్న జాతకునికి మంచి సుఫలితములు గల్గును." జాతకుడు తన జీవితములో వృద్ధి పొందువాడగుచున్నాడు.

రాహువు :- రాహువు లగ్నమునందున్న జాతకుడు క్రూరుడు, దయా దాక్షిణ్యములు లేనివాడును, మతద్వేషి, రోగము గలవాడును శరీరముపై భాగమున రోగము గలవాడును అగును. లగ్నస్థానమైన మేష, వృషభ, కర్కాటమునందు రాహువున్న జాతకుడు దీర్ఘాయుష్యము గలవాడగును.

కేతువు :- కేతువు లగ్న స్థానమునందున్న జాతకుడు అతియాశ గల వాడును, దయలేనివాడును, రోగియును, సౌఖ్యము లేనివాడును, చాటున నిందించు వాడును కృజ్ఞత లేనివాడును అగును.

లగ్నస్థానమున శుభగ్రహములున్నను లేక వానిచే వీక్షించబడుచున్నను, లగ్నమునందున్న రాహు కేతువు వలన మేలు జరుగునేగాని కీడు సంభవించదు.

జాతక పారిజాతమును బట్టి లగ్నస్థానమైన సింహరాశి యందు రాహు వున్న జాతకునకు సంపద, రాజభోగములు గలుగును. మకర, కుంభములు లగ్నరాశులై యందు రాహువున్న జాతకునకు పుత్రులు, అధిక సంపద గల్గును.

2. ద్వితీయ స్థానము

రవి :- ద్వితీయ స్థానమున రవియున్న జాతకుడు ధారాళముగా ఖర్చు చేయు వాడును, మంచి సంపదగలవాడును అగును. ద్వితీయము రవికి స్వస్థానము కానియెడల జాతకుడు నోటి రోగము, నేత్ర రోగము గలవాడగును. తనకుగల సంపదలో కొంతభాగము పన్నులు లేక జరిమానాల ద్వారా ప్రభుత్వముచే హరించబడును.

చంద్రుడు :- ద్వితీయ స్థానమున చంద్రుడున్న జాతకుడు కామోద్రేకము గల వాడును, సొగసైన శరీరము, మధురవాక్కులు, యితరులు చెప్పిన పనులు శ్రద్ధతో చేయుట, విద్య, సంపద, పెద్దకుటుంబము గలవాడుగ నుండును.

కుజుడు :- ద్వితీయ స్థానమున కుజుడున్న అధిక సంపద, అధిక వ్యయము, నేత్ర రోగము, నోరు, దంతవ్యాధి, ప్రయాణమునందు ప్రీతి, కఠిన వాక్కులు, ముక్కోపము, వ్యవసాయ సంబంధమైన పరికరములు చేయుట, వ్యాపారము, మితభోజనము చేయువాడుగా నుండును.

బుధుడు :- ద్వితీయ స్థానమున బుధుడున్న తన జ్ఞానశక్తితో వ్యాపారము నందు ధనము ఆర్జించువాడును, మంచి అలవాట్లు, గౌరవము, సంపద గలవాడుగ నుండును.

గురుడు :- ద్వితీయ స్థానమున గురుడున్న జాతకుడు ప్రజాయిష్టము గల వాడును, మధురవాక్కులు, వాగ్ధాటి, విద్య, మంచి భోజన సౌఖ్యము, అధిక ధనము, ధారాళముగా ఖర్చు చేయువాడుగా నుండును.

శుక్రుడు :- ద్వితీయ స్థానమున శుక్రుడున్న జాతకుడు విద్య, మోహ సంబంధమైన కళానైపుణ్యము, సుఖ జీవనము, భాగ్యము, ప్రేమనుపుట్టించు వాక్కులు గలవాడుగ నుండును.

శని :- ద్వితీయ స్థానమున శనియున్న జాతకుడు వంచన, అబద్ధములు పల్కుట, చురుకుదనము, ప్రయాణప్రీతి గలవాడుగా యుండును. శని ద్వితీయము నందుండి యది తనకు స్వస్థానము లేక ఉచ్ఛ స్థానముయై యున్నను లేక శుభ వీక్షణము పొందియున్ననే తప్ప జాతకుడు సంపదను పొందజాలడు. నేత్ర లేక నోటిరోగము యుండవచ్చును. తన యొక్క ఆదాయముపై ప్రభుత్వమునకు అపరాధము చెల్లించవలసి యుండును.

రాహువు :- ద్వితీయ స్థానమున రాహువున్న జాతకుడు తగవులు, మాయ మాటలు పల్కువాడుగ యుండును. చోరీ లేక పనికిమాలిన పనులవలన కొంత ధనము హరించును.

కేతువు :- ద్వితీయ స్థానమున కేతువున్న నీచపు మాటలు పలుకు వాడును, యితరులను ద్వేషించువాడును, కఠినము లేక ద్వేషపూరితమైన మాటల వలన యితరుల శత్రుత్వము సంపాదించువాడగును. నౌకర్లు లేక చోరీవలన కొంత సంపద కోల్పోవును.

3. తృతీయ స్థానము

రవి :- తృతీయ స్థానమున రవియున్న జాతకుడు తెలివి, ధైర్యము, సాహసము, ఔదార్యము, మంచి సంపద గలవాడగును. వీని వలన తన సేవకులు క్రింది ఉద్యోగులు చెరపబడుదురు.

చంద్రుడు :- తృతీయ స్థానమున చంద్రుడున్న క్రూరత్వము, ఆలోచనలో గాని, పనిలోగాని తీవ్రత, బంధువులలోకెల్ల మిన్న, యొక మాదిరి సంపద గల వాడగును.

కుజుడు :- తృతీయ స్థానమున కుజుడున్న జాతకుడు తెలివి, బలము, సాహసము, శౌర్యము, ప్రఖ్యాతి, బుద్ధి, జ్ఞానము, ఆయుధములు ధరించువాడుగా యుండును.

బుధుడు :- తృతీయ స్థానమున బుధుడున్న విధేత గలవాడుగ కనుపించుట, మనస్సులో చెడుతలంపులు గలవాడుగ యుండును. ఏదోయొక విధమున యితరులను మోసము చేయవలెనను చెడుతలంపు గలవాడుగ యుండును. తృతీయ స్థానము మిధున లేక కన్యరాశియై యుండి అందు బుధుడున్న జాతకునికి చెడుతలంపులు కనుపించవు. జాతకుడు చురుకుదనము గల్గి ప్రయాణ ప్రియుడుగా యుండును.

గురుడు :- తృతీయ స్థానమున గురుడున్న జాతకుడు లోభియైనను తన కున్న సంపదనంతను గోల్పోవును. స్త్రీ లేక భార్య పలుకులలో యుండును. చెడుబుద్ధి గలవాడగును.

శుక్రుడు :- తృతీయ స్థానమున శుక్రుడున్న జాతకుని పలుకులు కోపో ద్రేకముగా యుండును. భార్య మాటపలుకుల యందుండును. లోభియును, పాపపు పనులు చేయువాడుగ నుండును. దుఃఖము, రోగము గలవాడగును. శుక్రుడు రవి యున్న భాగలకంటె ముందున్న లేక రాశులయందున్న మంచిమేలు చేయు వాడగును.

శని :- తృతీయ స్థానమున శని యున్న జాతకుడు మితభోజనము, సంపద, తెలివి, ధైర్యము, సాహసము, కుటుంబలక్షణము, బాగా పెంచబడిన వాడుగ నుండును.

రాహువు :- తృతీయ స్థానమున రాహువున్న ధైర్యసాహసములు గలవాడును, ధనవంతుడును అగును.

కేతువు :- తృతీయ స్థానమున కేతువున్న జాతకుడు ధనవంతుడును, మంచి నడవడి గలవాడుగ నుండును.

4. చతుర్థ స్థానము

రవి :- చతుర్థ స్థానమున రవియున్న క్రూరుడు, ధనహీనుడు, జ్ఞానము లేనివాడు, మనోవ్యథ గలవాడు, సౌఖ్యము లేనివాడు, హృదయరోగము గలవాడుగ నుండును. చతుర్థ స్థానము సింహము లేక వృశ్చికరాశియై యుండి అందు రవి యున్న పై దుష్ఫలములు పొందనేరడు.

చంద్రుడు :- చతుర్థ స్థానమున చంద్రుడున్న జాతకుడు స్నేహగుణములు గలవాడును, సుఖజీవనము చేయువాడుగ నుండును. వార్థక్యమునందు స్థానచలనము గలుగును. ఇతరుల భార్యలను కాక్షించువాడగును.

కుజుడు :- చతుర్థ స్థానమున కుజుడున్న అసౌఖ్యము, మనోవ్యాధి, ధైర్యము సాహసము గలవాడుగ యుండును, భార్యమాట పలుకులపై యుండుట, బంధువర్గముపై ఆధారపడియుండుటకు అట్టివారు యెవరు లేనివాడుగ యుండును. ధనుస్సు, వృషభము లేక మకరరాశులు చతుర్థస్థానమై అందు కుజుడున్న పై పాపఫలములుండవు.

బుధుడు :- చతుర్థ స్థానమున బుధుడున్న జాతకుడు పాండిత్యము గలవాడును, ధనవంతుడును, బంధువిరోధియును నగును.

గురుడు :- చతుర్థ స్థానమున గురుడున్న జాతకుడు వాక్కు చాతుర్యము గలవాడును, శరీరబలము, సుందరదేహము, ధనము, ప్రతిష్ట, సౌఖ్యజీవనము గలవాడగును. కాని తన కోరికలు చెడ్డవిగా యుండును,

శుక్రుడు :- చతుర్థ స్థానమున శుక్రుడున్న జాతకుని విద్య, తెలివి, మంచివాక్కు, గొప్ప సౌఖ్యజీవనము, భార్యమాటపలుకులలో యుండు వాడగును.

శని :- చతుర్థ స్థానమున శని యున్న జాతకునికి మనోరోగము, అసౌఖ్యము, చెడుతలంపులు, ఏదోయొక నెపముపై యితరులను మోసగించుట, తల్లికి చిక్కులు, చిన్న తనమునందే అనారోగ్యము గలవాడుగనుండును.

రాహువు :- చతుర్థ స్థానమున రాహువున్న జాతకుడు అసౌఖ్యము గలవాడును, దీర్ఘాయుష్యము లేనివాడగును. రాహువు చతుర్థాధిపతి, పంచమాధిపతి లేక నవమాధిపతితో సంయోగము చెందకున్న జాతకునికి దుఃఖమునే కలుగజేయును.

కేతువు :- చతుర్థ స్థానమున కేతువున్న తల్లి వల్ల బాధ, గృహము, వాహనము, భూమి, పశువులు నశించుటయు గలుగును. చతుర్థస్థానాధిపతి చతుర్థ స్థానమునందున్నను, లేక కేతువు పంచమ లేక నవమాధిపతితో కలిసియున్నను పై దుష్ఫలములు కొంతవరకు క్షీణించును.

5. పంచమ స్థానము

రవి :- పంచమ స్థానమున రవియున్న జాతకుడు సంపదలేని వాడును, పుత్ర సంతతి యొక్క దీర్ఘాయువు క్షీణించుటయు, స్వస్థలము గాక యితర చోట్ల

నివాసము జేయుట యందు ప్రీతి గలుగుట. స్థిరమైన ఆలోచన లేకుండుట. ప్రభుత్వ ఆదరణలు పొందుట మొదలగునవి గలుగును.

చంద్రుడు :- పంచమ స్థానమున చంద్రుడున్న జాతకుడు మత సంబంధమైన మంత్రపఠనలు గలవాడును. సంపద. కనికరము. దయ. సంతానము గల వాడును. తీర్మానము ప్రకారము నడిపింటువాడగును.

కుజుడు :- పంచమ స్థానమున కుజుడున్న జాతకునికి అనారోగ్యము లేక శిశునాశనము గలుగును. కుజుడున్న పంచమస్థానము కుజునకు స్వస్థానమై యున్నను, లేక శుభగ్రహదృష్టి గలిగియున్నను, పై దుష్ఫలములు గలుగవు. కడుపు బాధ, భాగ్యము గలవాడును, సౌఖ్య జీవనము జేయువాడును. క్రూరుడును. ప్రయాణ ప్రీతి గలవాడును. ఆచారము అంతగా లేనివాడును. చురుకుదనము ధైర్యసాహసములు గలవాడగును.

బుధుడు :- పంచమ స్థానమున బుధుడున్న జాతకుడు విద్య. ప్రతిష్ట. సంపద. బలము. సుగుణవతియగుభార్య గలవాడుగా నుండును. సుపుత్రులు గలవాడును. సంపద వృద్ధిజేయుట యందుగాని. శత్రువులను జయించుట మొదలగు వుద్దేశములు మంత్రములవల్ల లేక దైవప్రార్థనలవల్ల సాధించుటలో తెలివి గలవాడును. మంత్రి లేక కౌన్సిలరు లేక సలహాదారుగా పని జేయవచ్చును.

గురుడు :- పంచమ స్థానమున గురుడున్న తెలివి. ధర్మశీలమైన మంచి గుణములు గలవాడును. విలాసభోగములు గలవాడును. మితమైన పుత్రసంతతి గలవాడుగ నుండును.

శుక్రుడు :- పంచమ స్థానమున శుక్రుడున్న జాతకుడు సుందరరూపము గలవాడును. మంచిపుత్రులు. స్నేహితులు. సంపద. సేవకులు. వాహనములపై అధికారము. సౌఖ్యజీవనము గలవాడుగ నుండును.

శని :- పంచమ స్థానమున శని యున్న జాతకుడు గర్వము. దీర్ఘాయువు. చురుకు దనము. ధర్మము. ఆచారము గలవాడగును. కాని సౌఖ్యములేనివాడును. శత్రువులను జయించు వాడగును. శని మకర కుంభరాశుల యందు లేకున్న. సంపద. పుత్రులకు కీడు సంభవించును.

రాహువు :- పంచమ స్థానమున రాహువున్న జాతకుడు పిరికి తనము గల వాడును. జాలిగుణము గలవాడును. సంపదలేని వాడగును.

కేతువు :- పంచమ స్థానమున కేతువున్న జాతకుడు రోగము గలవాడును. కడుపులో దీర్ఘవ్యాధి గలవాడైనా కానవచ్చును. నీటి భయము. దుష్టహృదయము గలవాడగును.

6. షష్ఠ స్థానము

రవి :- షష్ఠ స్థానమున రవియున్న జాతకుడు గర్వము. ధైర్యము సంపద. ప్రతిష్ట. బలము. ప్రభుత్వముచే గౌరవించ బడువాడును. శత్రువులను జయించువాడు నగును.

చంద్రుడు :- షష్ట స్థానమున చంద్రుడున్న జాతకుడు సున్నితమైన శరీరము గలవాడును, మంచి ఆకలి లేనివాడును, తక్కువ లేక సమానమైన కామోద్రేకము గలవాడును, తొందరలో కోపము తెచ్చుకొనువాడును, సోమరితనము గలవాడును, శత్రువులు గలవాడు నగును. అమావాస్య సమీపములో జననమైన స్వల్ప ఆయుష్యము గలవాడును, పౌర్ణమి సమీపములో జననమైన దీర్ఘాయువు గలవాడును, సౌఖ్యజీవనము చేయువాడు నగును.

కుజుడు :- షష్ట స్థానమున కుజుడున్న జాతకుడు సాహసము, బలము, మంచి జీర్ణశక్తి, సంపదగలవాడగును. అనేక మందిచే పనిచేయించువాడును, అందరికి తెలిసినవాడును, శత్రువులను నిర్మూలము చేయువాడగును.

బుధుడు :- షష్ట స్థానమున బుధుడున్న జాతకుడు శత్రువులు లేని వాడును, విద్యయందు ప్రీతిగలవాడును, సారస్వత సంబంధమైన పరిజ్ఞానము గలవాడును, ప్రేమించదగిన అలవాట్లు గలవాడును, తగవులకు ప్రేరేపించువాడును, బంధువులకు సహాయము చేయవలెనను బుద్ధిగలవాడు నగును.

గురుడు :- షష్ట స్థానమున గురుడున్న జాతకుడు కామపూరితమైన వాడును, అంత బలము లేనివాడైనను, శత్రువులను జయించు వాడగును. లేక శత్రువులు లేని వాడగును. సింహము లేక వృశ్చికము లగ్నస్థానమై షష్టస్థానమున గురుడున్న పుత్రసంతతికి కీడు గల్గును.

శుక్రుడు :- షష్ట స్థానమున శుక్రుడున్న జాతకుడు శత్రునాశము జేయు వాడును, దుఃఖముతో బాధపడు వాడును, తన ప్రతిష్ఠకు భంగము గలుగుట సంభవించును. లగ్నస్థానము మేషము లేక వృశ్చికమై యున్న జాతకుడు కామసుఖము లేనివాడుగ నుండును. అట్లుగాక ప్రత్యేక స్త్రీతో సంబంధము గలవాడైనా కావచ్చును.

శని :- షష్ట స్థానమున శని యున్న చివరి దశలో శత్రువులను జయించు వాడైనను శత్రువుల వలన బాధ భయము గలవాడగును. మంచి జీర్ణశక్తి గలవాడును, భోజనప్రియుడును, ధనముగలవాడును, అధిక కామోద్రేకము గలవాడును, అంగీకారము లేని స్వభావము గలవాడగును.

రాహువు :- షష్ట స్థానమున రాహువున్న జాతకుడు కుటుంబమునకు పేరు ప్రతిష్టలు తెచ్చువాడును, దీర్ఘాయుష్యము గలవాడును, సుఖము, హాయి గొలుపు జీవితము గడుపు వాడుగ నుండును. ప్రతిపక్షమునందున్న విరోధులను జయించును.

కేతువు :- షష్ట స్థానమున కేతువున్న జాతకుడు మంచి పేరు సంపాదించు వాడును, బంధువులయందు ప్రీతిగలిగి వారి పనులు చేయువాడును, విద్యగలవాడును, మంచి గుణములు గలవాడుగ నుండును.

7. సప్తమ స్థానము

రవి :- సప్తమ స్థానమున రవియున్న జాతకుడు దూషణములచే బాధపడు వాడును, స్త్రీలవలన తలవంపులు పొందువాడగును. అగ్నివలె ప్రజ్వరిల్లు

స్వభావము గలవాడును. దుష్టబుద్ధి గలవాడగును. స్త్రీలతో శత్రుత్వము గలుగజేసుకొను స్వభావము గలవాడగును. స్త్రీ జాతకములో సూర్యుడు స్వరాశియైన సింహములో లేనియెడల పై సంకటనలో భార్యా భర్తలకు సఖ్యత లేనిదిగ యుండును.

చంద్రుడు :- సప్తమ స్థానమున చంద్రుడున్న జాతకుడు అమిత కామో ద్రేకము గలవాడును. ఓర్పు లేనివాడును. భార్య పలుకుబడి క్రింద యుండు వాడును. దయలేనివాడును. ప్రయాణమునందు ప్రీతి గలవాడును. జీవితములో మంచి సౌఖ్యము గలవాడగును.

కుజుడు :- సప్తమ స్థానమున కుజుడున్న జాతకుడు- భార్య వలన కష్టములు అనుభవించువాడును. యెక్కొక్కపుడు భార్యతో యెడబాట్లు గలుగుట యును. పోట్లాటయందు ప్రీతిగలవాడును. ప్రతిపక్షము వారితో బడితెలతో పోరాడువాడుగ నుండును.

బుధుడు :- సప్తమ స్థానమున బుధుడున్న జాతకునికి మత సంబంధ మైన జ్ఞానము యెక్కువగా యుండుటయే గాక ఆచార వ్యవహారములలో కట్టుబడి యుండును. కళలయందు మంచి నేర్పరితనము గలవాడును. వుల్లాసము. ఆనందము. తెలివి గలవాడును. యేదోయొక అవయవము రోగముచే బాధపడు వాడుగ నుండును.

గురుడు :- సప్తమ స్థానమున గురుడున్న జాతకుడు విద్య. సంపద. ఉద్యోగము మొదలగు వానియందు తండ్రిని మించినవాడును. తండ్రికి వినయ విధేయతలు లేనివాడుగా గాని లేక మతాధిపతికి వినయ విధేయతలు లేనివాడుగా గాని యుండును. పట్టుదల. రోగము. గలవాడుగా యుండును. సుగుణములు గల కళత్రము లభించును.

శుక్రుడు :- సప్తమ స్థానమున శుక్రుడున్న జాతకుడు అందమైనవాడును. ఆకర్షణీయమైన వాడును. మిక్కుటమైన కామోద్రేకము గలవాడును. వ్యభిచారము నందు ఆరితేరిన వాడును. తగవులను పెంపొందించువాడును. సరసమాడు స్త్రీలతో యెక్కువగా ప్రేమించ బడువాడును. యేదోయొక అవయవము రోగముచే బాధపడు వాడుగానైన కావచ్చును.

శని :- సప్తమ స్థానమున శని యున్న జాతకునికి అనేక మంది స్త్రీలతో అక్రమ సంబంధము యుండినా యుండవచ్చును. స్త్రీ సంబంధము వలన తలవంపులు పొందువాడుగ నుండును. అనేక మందిచే నిందారోపణలు పొంది శరీరమునకు బాధ. పత్తిడి పొందువాడుగ యుండును.

రాహువు :- సప్తమ స్థానమున రాహువున్న జాతకుడు గర్వము. రోగబాధ. యితర స్త్రీలతో అక్రమ సంబంధము గలవాడుగా యుండును.

కేతువు :- సప్తమ స్థానమున కేతువున్న జాతకుడు జ్ఞానములేనివాడును. విచారముచేత మనస్సు క్రుంగినట్లు మాట్లాడు వాడును. సోమరితనము. నిద్రమత్తు గలవాడును అగును. ప్రయాణ ప్రియుడును. పోషణలేనివాడును. భార్య రోగము

గలదిగానైనా యుండవచ్చును. ఈ పాపగ్రహ సంబంధము వలన దాంపత్యసుఖము క్షీణింప జేయుచున్నది.

8. అష్టమ స్థానము

రవి :- అష్టమ స్థానమున రవియున్న జాతకునికి కొద్దిమంది పుత్రులును, బలహీనమైన నేత్రదృష్టియును, ప్రీతిగొలిపెడు దేహమున్ను, వ్యూహరచనా విద్యయును, తర్కవాదము గలవాడును, తృప్తిలేనివాడుగ నుండును.

చంద్రుడు :- అష్టమ స్థానమున చంద్రుడున్న జాతకుడు మంచి తెలివి తేటలు గలవాడును, దీర్ఘరోగములచే బాధపడువాడును, జగడము నందు ప్రీతి గల వాడును, వుదారము, ఉల్లాసముగ యుండువాడును, తెలివిగల అనుసరణములను అనుసరించు వాడును, కృష్ణపక్షములో పగల్ల జననమైనను లేక శుక్ల పక్షములో రాత్రి జననమైనను దీర్ఘాయుష్యము గలవాడగును. అట్లుగాకున్న అకాల మృత్యువునకు ఆస్కారము గలదు.

కుజుడు :- అష్టమ స్థానమున కుజుడున్న జాతకుడు మితమైన పుత్ర సంతతియును, నేత్రబాధ, అధికవ్యయము, ఋణబాధ, మూలరోగము, పటాటోపములేని దుస్తులు ధరించువాడును, పెద్ద జనసమూహముపై అధికారము చెలాయించువాడును అగును. జాతక పారిజాతమును బట్టి భాగ్యము గలవాడగును. కాని భాగ్యము యున్ననూ అధికవ్యయము గలవాడుగా యుండును.

బుధుడు :- అష్టమ స్థానమున బుధుడున్న జాతకుడు పేరు ప్రతిష్ఠలు గల వాడును, తన మంచి నడవడికలు ప్రఖ్యాతి చెందునవిగా యుండునట్టి వాడును, అధికారము చెలాయించువాడును, ధనవంతుడును, వుదార స్వభావము గల వాడగును.

గురుడు :- అష్టమ స్థానమున గురుడున్న జాతకుడు నీచపనులు చేయు వాడును, తన కుటుంబ అంతస్తుకు తగనిపని చేయువాడును, తెలివిగలవాడును, జ్ఞాపకశక్తి గలవాడును, దీర్ఘాయువు గలవాడును అగును.

శుక్రుడు :- అష్టమ స్థానమున శుక్రుడున్న జాతకుడు శరీర బలము గలవాడును, అన్ని విధములైన ఆడంబరములు గలవాడును, ధనము గలవాడును, మంచి జీవనము గడుపువాడుగా నుండును. కాని అతను జేయుపనులు ప్రజాదరణ లేనివిగా యుండును. శుక్రుడు అష్టమమున వృషభమునందుగాని లేక తులారాశి యందుగాని లేని యెడల జాతకుడు మూత్రవ్యాధి లేక వీర్య స్ఖలనముచే బాధపడు వాడగును.

శని :- అష్టమ స్థానమున శని యున్న జాతకునికి జన్మలగ్నము కన్య లేక తులారాశిగాకున్న జాతకునికి మితమైన పుత్రసంతతి యుండును. నేత్రదృష్టి క్షీణించుట, సంపద, చైతన్యముతగ్గినను ఎక్కువ కాలము జీవించు వాడగును. శౌర్యము గలవాడును, ముక్కోపియు నగును.

రాహువు :- అష్టమ స్థానమున రాహువున్న జాతకుడు రోగము గలవాడును, పనిజేయుటయందు బద్ధకస్తుడును, బాధాకరముగా పనియందు నిలుచు వాడును, పేరు ప్రతిష్ఠలు లేనివాడుగ నుండును.

కేతువు :- అష్టమ స్థానమున కేతువున్న జాతకుడు యితరుల భార్యలను, ధనమును కోరువాడును, రోగముగలవాడును, అవినీతిక దిగువాడును అగును. అష్టమ స్థానమున శుభగ్రహములు వీక్షించుచున్న జాతకుడు ధనవంతుడును, దీర్ఘాయువు గలవాడగును.

9. నవమ స్థానము

రవి :- నవమ స్థానమున రవియున్న జాతకుడు తండ్రియేగాక మతగురువునకు గూడ విరోధిగా నుండుటయు, తన మతమేగాక యితర మత సిద్ధాంతములను గూడ అనుసరించువాడును, ధనవంతుడును, పుత్రసంతతి గలవాడును, సౌఖ్య జీవనము జేయువాడును అగును.

చంద్రుడు :- నవమ స్థానమున చంద్రుడున్న జాతకుడు తండ్రి యందు భక్తి ప్రేమలు గలవాడును, పితృదేవతలు, దైవముపై భక్తి గలవాడును, స్వార్థత్యాగము చేయువాడును, పుత్రసంతతి గలవాడును, స్నేహితులు, బంధువులు గలవాడును, ధనవంతుడును, అదృష్టవంతుడును, అగును.

కుజుడు :- నవమ స్థానమున కుజుడున్న జాతకుడు దుర్మార్గుడును, అన్యాయపు పనులు జేయువాడును, తండ్రికి యిష్టములేని నడవడికలు గలవాడును, లేక తండ్రితో సంబంధములేనివాడును అగును. కాని తాను పేరు ప్రఖ్యాతులు గలవాడుగ నుండును.

బుధుడు :- నవమ స్థానమున బుధుడున్న జాతకుడు ధనవంతుడు, పుత్రసంతతి గలవాడును, సౌఖ్యజీవనము గలవాడును, నీతి ఆచారములు గలవాడును, విద్యగలవాడును, ప్రఖ్యాతి పురుషుడును అగును.

గురుడు :- నవమ స్థానమున గురుడున్న జాతకుడు మత సంబంధమైన ఆచారముల యందు భక్తి గలవాడును, గౌరవము భక్తిగలవాడును, ప్రభుత్వములో మంత్రిగా గాని లేక పెద్ద అధికారము గలవాడుగా యుండును.

శుక్రుడు :- నవమ స్థానమున శుక్రుడున్న జాతకుడు సంపద, విద్యగల వాడును, సుగుణవతియగు భార్య, గుణవంతులైన పుత్రులు గలవాడును, ధనము, మతము, అనేక విలాసభోగములు, వైభవములు అనుభవించువాడుగ నుండును.

శని :- నవమ స్థానమున శని యున్న జాతకునికి సంపద, పుత్రులు, సౌఖ్య జీవనము, మతముకంటె తత్త్వజ్ఞాన సంబంధమైన భక్తిగలవాడును, దాంపత్య సుఖము తగ్గించుకొనువాడుగ నుండును.

రాహువు :- నవమ స్థానమున రాహువున్న జాతకుడు సంపద, పేరు ప్రతిష్ఠలు గలవాడును, మతాచారములను అంతగా పాటించని వాడును, యితరుల పలుకులను వ్యాఖ్యానము జేయువాడును, తండ్రితో శత్రుత్వము గలవాడుగా యుండును.

కేతువు :- నవమ స్థానమున కేతువున్న జాతకుడు గర్వము, ధైర్యము, వాగ్ధాటి గలవాడుగ యుండును. ప్రజ్వలించెడి స్వభావము గలవాడును, మతాచారము లేనివాడును, యితరులను గురించి చెడు పలికెడువాడును, పటాటోపముగా నుండువాడును, తండ్రితో శత్రుత్వము గలవాడుగా నుండును.

10. దశమ స్థానము

రవి :- దశమ స్థానమున రవియున్న జాతకుడు మంచి పోషణ గలవాడును, ధర్మశీలము గలవాడును, విద్య, ధైర్యము, బలము గలవాడును, పిత్రార్జితము గలవాడును, పెద్ద అధికారము పొందువాడును, సుఖజీవనము చేయువాడుగా నుండును.

చంద్రుడు :- దశమ స్థానమున చంద్రుడున్న జాతకుడు శూరత్వము, ఆచారము, తెలివి, ధనము, కళలయందు నేర్పు, తన పథకములు అన్నిటియందు జయము, విలాసభోగములు, వైభవములు, సౌఖ్యజీవనము గలవాడుగా నుండును.

కుజుడు :- దశమ స్థానమున కుజుడున్న జాతకుడు మంచి ధనవంతుడును, సంతోషమైన జీవితము గడుపువాడును, తన జీవితవృత్తికి ఆయుధములు ధరించుట లేక అగ్నియంత్రములతో పనిజేయుట సరిపోవుచున్నది. ధైర్యసాహసములు గలవాడును, శత్రువులకు భయభ్రాంతులను గలుగ జేయువాడగును. తన పనులు కీర్తిని సంపాదించునవిగా యుండును. కుజుడు మేష, వృశ్చిక, మకర రాశులయందు లేనివాడై యితర రాశులలో నవమస్థానము నందున్న జాతకుని తండ్రికి కీడు సంభవించును.

బుధుడు :- దశమ స్థానమున బుధుడున్న జాతకుడు ధైర్యము, ఉల్లాసము, సౌఖ్యజీవనము గలవాడుగా నుండును. విద్య, పేరుప్రతిష్టలు, రాజనీతి గలవాడుగ యుండును.

గురుడు :- దశమ స్థానమున గురుడున్న జాతకుడు తన భారము వహించి జేయు పనులన్నిటిలో జయమును గాంచును. ఆచారము, మంచి ప్రవర్తన గల వాడును విద్యసంపదలు గలవాడును, గౌరవము, మర్యాద గలవాడగును.

శుక్రుడు :- దశమ స్థానమున శుక్రుడున్న జాతకుడు వ్యవసాయము లేక స్త్రీలవల్ల ధనలాభము పొందువాడగును. జాతకుడు గొప్ప అధికారము సంపాదించి సుఖమునుపొంది సౌఖ్యజీవనము చేయువాడుగ నుండును.

శని :- దశమ స్థానమున శని యున్న జాతకుడు ధనవంతుడై సౌఖ్యమైన భోగములతో నిండియుండువాడును, గర్వము, ధైర్యము గలవాడును, క్రమశిక్షణ గలవాడును, శిక్ష లేక జరిమానా విధించు అధికారము గలవాడుగానైనా యుండవచ్చును. తన కుటుంబములకు పేరు ప్రతిష్టలు తెచ్చువాడుగా యుండును.

రాహువు :- దశమ స్థానమున రాహువున్న జాతకుడు కలహ ప్రవర్తన గలవాడును, నీచ వృత్తులతో ధనమును సంపాదించుటకు యత్నించువాడును, బడితెలు ప్రయోగించుటలో అంత్యంతాసక్తి గలవాడునగును.

కేతువు :- దశమ స్థానమున కేతువున్న జాతకుడు సంచారప్రియుడును, బలము, ధైర్యసాహసములు గలవాడును, జనప్రియుడును, యితరులను ప్రతిఘటించు వాడును, కళలయందు మంచి నైపుణ్యము గలవాడును, ఆధ్యాత్మిక సంబంధమైన జ్ఞానము గలవాడుగ నుండును.

11. ఏకాదశ స్థానము

రవి :- ఏకాదశ స్థానమున రవియున్న జాతకుడు మంచి ధనము గల వాడును, పుత్రులు, మంచి కళత్రము, సేవకులు, సౌఖ్యజీవనము గలవాడుగా నుండును. ప్రభుత్వము లేక గొప్పవారి వద్దనుండి లాభము సంపాదించువాడుగా యుండును.

చంద్రుడు :- ఏకాదశ స్థానమున చంద్రుడున్న జాతకుడు సిరిసంపదలు గల వాడును, సామాన్య ప్రజలు, స్త్రీలు, జలసంపద లేక తెలుపు గల వస్తువుల నుండి లాభము పొందువాడుగా నుండును. సరియైన కారణము లేకనే మనస్సుకు బాధ కలిగించుకొను వాడును, ప్రఖ్యాతి చెందిన వాడును అగును.

జననము పగటికాలము నందుండి సూర్యుడు యేకాదశ స్థానము నందున్నను, జననము రాత్రికాలము నందుండి చంద్రుడు యేకాదశ స్థానము నందున్నను దీర్ఘాయువునకు అనుకూలముగా యుండును.

కుజుడు :- ఏకాదశ స్థానమున కుజుడున్న జాతకుడు ధైర్యము, అధిక ధనము, మాటలలో తెలివి గలవాడుగా యుండును. కామ సుఖమునకు మంచి మనో వాంఛ గలవాడుగా యుండును.

బుధుడు :- ఏకాదశ స్థానమున బుధుడున్న జాతకుడు తన విద్యతోగాని లేక వ్యాపారముతో గాని యెక్కువ ధనము, ప్రతిష్ట సంపాదించు వాడగును, మంచి సంపద గలిగి యుండును.

గురుడు :- ఏకాదశ స్థానమున గురుడున్న జాతకునికి మంచి రాబడి, శక్తివంతమైన స్నేహితులుగలుగుదురు. విద్య, తెలివి, మంచి ధనము, పేరు ప్రతిష్టలు గలవాడుగ నుండును.

శుక్రుడు :- ఏకాదశ స్థానమున శుక్రుడున్న జాతకుడు కళలు, రసాయన వస్తువులు, తెలుపువస్తువులు, స్త్రీలు, విలాస వస్తువులు, మోటారుకార్ల పరిశ్రమ, సినిమా మొదలగు వానివలన లాభము పొందువాడును, ప్రయాణ ప్రియుడును, పరస్త్రీ వ్యామోహము గలవాడును, సౌఖ్యజీవనము చేయువాడగును.

శని :- ఏకాదశ స్థానమున శని యున్న జాతకునికి అనేక విధములైన ఆడంబరము లతో సౌఖ్యము పొందువాడును, ప్రభుత్వము నుండియును, సామాన్య ప్రజల నుండి ధనలాభము పొందువాడుగ నుండును. ఇనుము, నూనె, పెట్రోలు, ఖనిజములు లేక వ్యవసాయము వలన ధనమును పొందువాడగును. మంచిభాగ్యము గలవాడగును.

రాహువు :- ఏకాదశ స్థానమున రాహువున్న జాతకుడు తన ఆధీనము నందున్న పనులయందు పోరాడి జయించువాడును, విద్య, ధనము గలవాడును, బహిరంగ లేక రహస్య ప్రదేశములనుండి లాభము సంపాదించువాడును, వినుటలో బలహీనత గలవాడగును.

కేతువు :- ఏకాదశ స్థానమున కేతువున్న జాతకుడు యితరులచే గౌరవించబడువాడును, యితరులను గౌరవించువాడును, మంచి పనులు చేయువాడును ప్రజలపై అధికారము చెలాయించువాడును, ప్రఖ్యాత పురుషుడును, తృప్తి గలవాడును, విలాసములకు తలవొగ్గనివాడును అగును.

12. ద్వాదశ స్థానము

రవి :- ద్వాదశ స్థానమున రవియున్న జాతకుడు మంచి బుద్ధి లోపించిన వాడును జాగ్రత గలవాడును, నేత్రబాధ, అధికవ్యయము, పెద్దవారి రక్షణ లేని వాడును, ఏదో యొక అవయవమున అపలక్షణము రోగము గలవాడును, ప్రయాణ ప్రియుడును, పుత్రసంతానము గలవాడునగును.

చంద్రుడు :- ద్వాదశ స్థానమున చంద్రుడున్న జాతకుడు విదేశయానము గలవాడును, అచ్చట కొంతకాలము నివశించువాడును, విశాల హృదయము లేనివాడును, శరీరములో యేదోయొక బాధ గలవాడుగ నుండును.

కుజుడు :- ద్వాదశ స్థానమున కుజుడున్న జాతకుడు గౌరవము లేని పనులు చేయువాడును, నేత్రములు, దంతముల బాధ గలవాడును, క్రిమినల్ కేసులో ముద్దాయిగా నుండినా యుండవచ్చును, ఋణబాధ గలవాడును, యితరులను ద్వేషించువాడును, భార్య లేక పుత్రులవల్ల సౌఖ్యము లేనివాడును అగును.

బుధుడు:- ద్వాదశ స్థానమున బుధుడున్న జాతకుడు బంధు విరోధియును, తెలివిలేనివాడును, వక్రమనస్సు గలవాడును అగును.

గురుడు :- ద్వాదశ స్థానమున గురుడున్న జాతకుడు ప్రయాణము నందు ప్రీతిగలవాడగును. గురుడు కర్కాటకము, ధనుస్సు, లేక మీనమునందు లేనియెడల జాతకుడు మతసంబంధమైన ఆచారములలో లేనివాడుగా యుండును. తన యొక్క పనులు ప్రేమను కోల్పోవునవిగా యుండును.

శుక్రుడు :- ద్వాదశ స్థానమున శుక్రుడున్న జాతకుడు బంధుప్రేమ లేనివాడును, దుష్టగుణములు గలవాడును, సుఖజీవనము గలవాడును, పరస్త్రీలతో ప్రత్యేక సంబంధము యుండినా యుండవచ్చును.

సారావళి ప్రకారము ద్వాదశ స్థానమున బుధుడు, గురుడు, శుక్రుడు (ఒకరు లేక యెక్కువ మంది) యుండి కుజ వీక్షణము లేకున్న జాతకుడు మంచి ధనవంతుడగును. దీనిని బట్టి ద్వాదశ స్థానమున శుభగ్రహములున్న మేలు చేయువారగుచున్నారు.

శని :- ద్వాదశ స్థానమున శని యున్న జాతకుడు ధనము లేనివాడును విశ్రాంతిలేని మనస్సు, నేత్రబాధ, అకాల దంతబాధ, తెలివి తక్కువ, దుష్టగుణము గలవాడగును.

రాహువు :- ద్వాదశ స్థానమున రాహువున్న జాతకుడు ధనవంతుడును, మంచి పద్ధతులు లేనివాడును, యేదోయొక అవయవమున రోగము గలవాడును అగును.

కేతువు :- ద్వాదశ స్థానమున కేతువున్న జాతకుడు పిత్రార్జిత ధనము లేక కూడియున్న ధనమును ఖర్చుచేయువాడును, ప్రయాణము నందు ప్రీతిగలవాడును, దుష్టబుద్ధి గలవాడుగా నగును.

జాతకఫలములు నిర్ధారించునపుడు జాతకుని వంశపారంపర్య వృత్తి, అంతస్తు, కులము, నైజము, స్వభావము, ఉద్యోగము, సంపద మొదలగు వానిని బట్టి ఏ ఫలములు యెంతవరకు వర్తించునో నిర్ణయించి జాతకునికి అన్వయించు వానిని మాత్రమే గ్రహించి ఫలనిరూపణ చేయవలయును. గ్రహముల యొక్క స్థానబలము, శుభాశుభములు, యితర గ్రహములతో సంబంధము, శక్తి, బలా బలములు, శత్రుమిత్రత్వములు, ఉచ్చనీచలు, మొదలగువానిని విచారించవలెను. గ్రహములు బలహీనులైన పాపఫలములను, బలవంతులైన శుభఫలముల నిచ్చు వారగుచున్నారు. ఒక గ్రహమునకు చెప్పబడిన ఫలములు యింకొక గ్రహముయొక్క సంయోగము వలనగాని, లేక వాని వీక్షణమువలనగాని మార్పుచెంది విపరీత పరిణామములకు దారితీయును. ఇట్టి లోపాలోపములు జ్యోతిష్కుడైనవాడు తనదృష్టి యందుంచుకొని తన బుద్ధిబలము నుపయోగించి వానికి సరిపడు ఫలములను నిర్దేశించవలెను.

స్త్రీ జాతకములందు జ్యోతిష శాస్త్ర ప్రారంభకులు వ్యభిచార సంబంధమైన విషయములు, యితర పురుషులతో సంబంధ బాంధవ్యములు చెప్పరాదు. ఒక గ్రహమునకు చెప్పబడిన ఫలములు యింకొక గ్రహము యొక్క సంయోగము వలన గాని, వీక్షణవలన గాని మార్పుచెందును.

ఈ విషయములే గాక దేశదేశమునకు ధర్మశాస్త్ర వ్యవస్థ సత్ప్రవర్తన మార్పు చెందుచుండును. పశ్చిమ దేశవాసులకు సరసాలాపములు సామాన్య వైఖరి లోనే యుండి నేరముగా భావించబడవు. అదే ఆచారవంతులైన హిందూ స్త్రీలకు వ్యభిచార మనునది గొప్ప నేరముగా భావించ బడుచున్నది. అట్టి లోపాలోపములు జ్యోతిష్కుడైన వాడు బహిరంగపరచుట వలన స్త్రీ యొక్క భవిష్యత్తుకు, తన కుటుంబ భవిష్యత్తుకు విఘాతము గలుగుచున్నది. గాన జ్యోతిష్కుడైనవాడు యిట్టివిషయములను బహిరంగ పరచరాదు.

ద్వాదశ స్థానాధిపతులు వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడీఫల విశేషములు

1. లగ్నస్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణములు

1. లగ్నాధిపతి లగ్నమునందున్న జాతకుడు మంచి పుష్టిగల శరీరము గలవాడును, పరాక్రమవంతుడును, మంచిమనస్సు గలవాడును, అతి చపలుడును, పరస్త్రీలయందు ఆసక్తి గలవాడును, ద్వికళత్రము గలవాడగును.

2. లగ్నాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు సుశీలుడు. పండితుడు. ధర్మవేత్త. సుగుణవంతుడు. అభిమానము గలవాడు. లాభసౌఖ్యములు గలవాడు. బహుభార్యలు గలవాడగును.

3. లగ్నాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు పరాక్రమ వంతుడును. అభిమానియును. సర్వసంపదలు గలవాడును. మతిమంతుడును. ద్విభార్యలు గలవాడగును.

4. లగ్నాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకునికి మాతృ సౌఖ్యము గలుగును. సౌందర్యము. మంచి గుణము. కాముకుడు. సోదరులు యెక్కువమంది గలవాడగును.

5. లగ్నాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు మానవంతుడును. పుత్రసౌఖ్యము గలవాడును. క్రోధము గలవాడును. రాజవల్లభుడును అగును. ఈ జాతకునికి ప్రథమ సంతానము నష్టమగును.

6. లగ్నాధిపతి షష్ఠ స్థానమునందున్నను. పాపగ్రహయుక్తమైననూ. చూడబడిననూ. జాతకునికి శత్రుపీడ. శారీర కష్టములు గలుగును.

7. లగ్నాధిపతి సప్తమ స్థానమునందుండి పాపగ్రహ సంబంధమున జాతకుని భార్య జీవించదు. ప్రావాసిగాని. విరక్తుడుగాని. అగును. రాజైనా దరిద్రుడైనా ఫలితమిదియే సంభవించును.

8. లగ్నాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు మంత్ర సిద్ధి గల వాడును. రోగియును. చోరుడును. పరనారీరతుడును. జూదరియు. అతికోపము గల వాడగును.

9. లగ్నాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు జనప్రియుడును. విష్ణుభక్తుడును. సమర్థుడును. వాగ్మియుడును. భార్యా. పుత్ర. ధనము గలవాడగును.

10. లగ్నాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు స్వార్జితముగా ధనము సంపాదించువాడును. పితృసౌఖ్యము గలవాడును. రాజపూజ్యుడును. ప్రసిద్ధుడును అగును.

11. లగ్నాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకుడు కీర్తి ప్రతిష్టలు గలవాడును. గుణవంతుడును. బహులాభములు పొందువాడును. శీలవంతుడును అగును.

12. లగ్నాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు శరీర సుఖము లేని వాడును. వ్యర్థముగా వ్యయము చేయువాడును. క్రోధము గలవాడగును. శుభగ్రహ సంబంధము లేకున్న ఈ ఫలములు గలుగుచున్నవి. శుభగ్రహ సంబంధమున్నచో జాతకుడు శుభవ్యయము చేయువాడగును.

2. ద్వితీయాధిపతి లేక ధనాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడి లక్షణములు

1. ద్వితీయాధిపతి లగ్న స్థానమునందున్న జాతకుడు ధనవంతుడు. పరకార్య తత్పరుడు. కఠినుడు. తన కుటుంబమునకు కంటకుడగును.

2. ద్వితీయ స్థానాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు ధనవంతుడు. గర్వము కలవాడు. సంతానహీనుడగును.

3. ద్వితీయ స్థానాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు బుద్ధిమంతుడు, గుణవంతుడు, పౌరుషము గలవాడు, లోభి, కాముకుడును అగును. పాపయుక్తుడైన దేవనిందకుడగును.

4. ద్వితీయ స్థానాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకుడు అనేక సంపత్తులు గలవాడును, గురు శుక్రులతో గూడినచో రాజతుల్యుడగును.

5. ద్వితీయ స్థానాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు ధనార్జనచేయు పుత్రులు గలవాడును, ధనవంతుడును అగును.

6. ద్వితీయ స్థానాధిపతి షష్ఠ స్థానమునందున్న జాతకుడు శుభగ్రహసంబంధమున్న శత్రువుల వలన ధనాగమమును, పాపసంబంధమైయున్న ధననష్టము, గుదము తొడలయందు రోగము గల్గును.

7. ద్వితీయ స్థానాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు పాప సంబంధమై యున్న వైద్యుడు, పరధారతుడు, తన భార్య వ్యభిచారిణి యగును.

8. ద్వితీయ స్థానాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు ధనము, భూమి కలవాడును, స్వల్పమైన భార్య సుఖము గలవాడును, భ్రాతృ సుఖము లేని వాడును అగును.

9. ద్వితీయ స్థానాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు ధనవంతుడు, సమర్థుడు, ప్రయత్నము చేయువాడును, బాల్యమున రోగియును, తరువాత ఆరోగ్యవంతుడగును.

10. ద్వితీయ స్థానాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు కీర్తి ప్రతిష్టలు గలవాడును, ఇతరుల పనులు చేయువాడును, పండితుడు, పుత్ర సౌఖ్యము లేనివాడు, అనేక స్త్రీలతో సంబంధము గలవాడగును.

11. ద్వితీయ స్థానాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకుడు కీర్తి, అభిమానము గలవాడు, యెప్పుడును ఉద్యోగము చేయువాడును, లాభమును పొందువాడును అగును.

12. ద్వితీయ స్థానాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు పరుల నాశ్రయించు వాడును, సాహసము కలవాడును, జ్యేష్ఠపుత్రుని సుఖము లేని వాడగును.

3. తృతీయ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

1. తృతీయ స్థానాధిపతి లగ్న స్థానమునందున్న జాతకుడు విద్యాలేనివాడు, ధనవంతుడు, బుద్ధిమంతుడు, సాహసియును, పురుషార్థపరుడును అగును.

2. తృతీయ స్థానాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు పరదార ధనములు కోరువాడును, బలము లేనివాడును, స్థూల శరీరము గలవాడును, స్వల్పారంభము కలవాడును, సౌఖ్యము లేనివాడగును.

3. తృతీయ స్థానాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు భ్రాతృ సౌఖ్యము గలవాడును, విక్రమవంతుడును, ధనసౌఖ్యములు గలవాడును, పుత్రులు గలవాడును, సుఖానుభూతి కలవాడును అగును.

4. తృతీయ స్థానాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకుడు ధనవంతుడును, బుద్ధిమంతుడును, గుణవంతుడును, కాని తన భార్య క్రూరురాలుగా యుండును.

5. తృతీయ స్థానాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు పుత్రులు గలవాడును, గుణవంతుడును, పాపయుక్తుడైనచో తన భార్య క్రూరురాలుగా యుండును.

6. తృతీయ స్థానాధిపతి షష్ఠ స్థానమునందున్న జాతకునికి సోదర శత్రుత్వము, ధనము గలవాడు, మేనమామల సుఖము లేనివాడు, మేనమామ భార్యను కోరువాడుగా యుండును.

7. తృతీయ స్థానాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు బాల్యమున కష్టములు అనుభవించు వాడును, తరువాత రాజాశ్రయము చేరి సుఖించు వాడును అగును.

8. తృతీయ స్థానాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు దొంగతనము చేయువాడును, అంతమున సేవకా వృత్తియును, రాజులవలన మృతి సంభవించును.

9. తృతీయస్థానాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు స్త్రీ వలన అదృష్టము పొందువాడును, పుత్ర సౌఖ్యము కలవాడును, పితృ సౌఖ్యము లేనివాడును అగును.

10. తృతీయస్థానాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు స్వార్జితము కలవాడును, దుష్ట స్త్రీని పోషించువాడును, నానా సుఖములు పొందువాడును అగును.

11. తృతీయస్థానాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకుడు స్వార్జితముగా ధనము సంపాదించు వాడును, మూర్ఖుడును, కృషించిన శరీరము గలవాడును, మహారోగియును, సాహసవంతుడును, పరసేవకుడునై యుండును.

12. తృతీయస్థానాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు చెడుపనులకు ధనవ్యయము చేయువాడును, స్త్రీవలన భాగ్యము పొందువాడును, తన తండ్రి క్రూరచిత్తుడై యుండును.

4. చతుర్థ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడి లక్షణము.

1. చతుర్థాధిపతి లగ్నస్థానమునందున్న జాతకుడు మాతృసౌఖ్యము గలవాడును, విద్య, సద్గుణములు గలవాడును, భూమి, వాహనములు గలవాడుగా యుండును.

2. చతుర్థాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు కుటుంబికుడును, సాహసవంతుడును, మాయావియును, భోగియు, అభిమానము గలవాడుగనుండును.

3. చతుర్థాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు స్వార్జితముగా ధనము సంపాదించువాడును, ఉదారుడును, గుణవంతుడును, దాతయును, పరాక్రమవంతుడును, సేవకులు గలవాడుగా నుండును.

4. చతుర్థాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకుడు ధనవంతుడు, మంత్రి, చతురుడు, శీలవంతుడు, మాని, విజ్ఞుడు, స్త్రీ ప్రియుడు, సుఖియును అగుచున్నాడు.

5. చతుర్థాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు సర్వజనప్రియుడు, విష్ణుభక్తుడు, సుఖ సౌఖ్యములు గలవాడు, స్వార్జితముగా ధనముగలవాడగును.

6. చతుర్థాధిపతి షష్ఠ స్థానమునందున్న జాతకుడు మాతృ సౌఖ్యము లేనివాడును, చోరత్వము గలవాడును, వ్యభిచారవంతుడును, క్రోధము, దుర్మార్గము గలవాడగును.

7. చతుర్థాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు బహు విద్యలు గలవాడును, పితార్జితము వదలి పెట్టినవాడును, సభలో మాట్లాడలేని వాడగుచున్నాడు.

8. చతుర్థాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు గృహసుఖము లేనివాడును, స్వల్పమైన తల్లి దండ్రుల సుఖము కలవాడును, నపుంసకుడు గాని జారుడుగాని అగును.

9. చతుర్థాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు లోకప్రియుడును, అనేక సుఖములు గలవాడును, గుణవంతుడును, విష్ణుభక్తి గలవాడును అగును.

10. చతుర్థాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు రాజులచే గౌరవించ బడువాడును, రసాయన వేత్తయును, సుఖసంతోషములు గలవాడును అగును.

11. చతుర్థాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకుడు యెల్లపుడు పరోపకారము చేయువాడును, ఉదారుడు గుణవంతుడు, దానధర్మములు చేయువాడు, నిత్యరోగియు నగును.

12. చతుర్థాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు గృహ సుఖములేనివాడు, మూర్ఖుడు, దుర్వ్యసనములు గలవాడును, బద్ధకస్తుడును అగును.

5. పంచమ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

1. పంచమాధిపతి లగ్నస్థానమునందున్న జాతకుడు పండితుడును, పుత్ర సుఖము గలవాడు కృపణుడు, కుటిలబుద్ధిగలవాడు, పరవిత్తాపహారియును అగును.

2. పంచమాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు ధనకరుఌ గలవాడు, అభిమాని, స్త్రీ ప్రియుడు కుటుంబపోషకుడు, బహు సంతానము గలవాడగును.

3. పంచమాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు సోదర ప్రియుడును, మాయావియును, లోభగుణము గలవాడు, చాడీలు చెప్పువాడును, స్వార్థపరుడును అగును.

4. పంచమాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకుడు మాతృసుఖము గలవాడును, ధనవంతుడును, బుద్ధిమంతుడును, మంత్రి లేదా గురువు అగును.

5. పంచమాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు శుభగ్రహములున్న పుత్రవంతుడు, పాపగ్రహములున్న పుత్రహీనుడగును. అయిననూ గుణవంతుడు, మిత్రప్రియుడగును.

6. పంచమాధిపతి షష్ఠ స్థానమునందున్న జాతకుడు పుత్రునితో విరోధము గలవాడును, పుత్రులు చనిపోవుట, దత్తుడుగాని క్రీతుడుగాని పుత్రుడగును.

7. పంచమాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు పుత్ర సుఖముగలవాడు, సర్వ ధర్మములు ఆచరించువాడు, ఉపకారము చేయువాడు, అభిమానము గలవాడగును.

8. పంచమాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు పరిమితమైన పుత్ర సుఖము గలవాడు, శ్వాసకోశ రోగము గలవాడు, క్రోధము గలవాడు, సుఖము లేని వాడగును

9. పంచమాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు గ్రంథ రచయిత, కుల దీపకుడు, ప్రసిద్ధుడు, అతని పుత్రుడు రాజతుల్యుడును అగును.

10. పంచమాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు మంచి కీర్తిగలవాడు, రాజు, ప్రభువు, అనేక సుఖములు గలవాడగును.

11. పంచమాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకుడు విద్వాంసుడు, లోక ప్రియుడు, గ్రంథరచయిత, ధనవంతుడు, బహుపుత్రులు గలవాడును అగును.

12. పంచమాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు పుత్రసుఖము లేనివాడు, పుత్రుని కొనుటగాని, చేరదీయుటగాని సంభవించును.

6. షష్ఠ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

1. షష్ఠాధిపతి లగ్నస్థానమునందున్న జాతకుడు రోగములు గలవాడును, ధనము, గుణము గలవాడును, జ్ఞాతులకు శత్రువును సహసి అగును.

2. షష్ఠాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు వంశమునకు [illegible], అతి సాహసము గలవాడు, వక్తయు, సుఖముగలవాడును, [illegible], స్వకార్యపరుడు నగును.

3. షష్ఠాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు సోదరులతో [illegible] గలవాడును, కోపముగలవాడు, భయము గలవాడు, పెద్ద సేవకులు గల

4 షష్ఠాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకుడు మాతృ [illegible]ములేనివాడును, మంచి మనస్సు గలవాడును కొండెములు చెప్పువాడును, ద్వేషియును, చపల చిత్తుడును అగును.

5. షష్ఠాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు ధనము కలవాడును, చంచలమైన స్నేహితులు గలవాడును, స్వార్థపరుడును, దయగలవాడును, సుఖము గల వాడును, పుత్రద్వేషము గలవాడును అగును.

6. షష్ఠాధిపతి షష్ఠ స్థానమునందున్న జాతకుడు జ్ఞాతులతో వైరము గలవాడును, అన్యజాతులతో మైత్రిగలవాడును, ధనాధి సుఖము మధ్యమముగా యుండును.

7. షష్ఠాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు భార్యా సుఖము లేనివాడును, ధనము, కీర్తి, గుణము గలవాడగును, మానవంతుడును, సాహసకార్యములు చేయువాడును అగును.

8. షష్ఠాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు రోగము గలవాడును, పెద్దలతో వైరము గలవాడును, పరధార ధనములు కోరు వాడును, పరిశుద్ధి లేని వాడగును.

9. షష్ఠాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు కొట్టలు, రాళ్ళు విక్రయించు వాడును, వ్యాపారమున ఒకప్పుడు లాభము, ఒకప్పుడు నష్టము పొందు వాడగును.

10. షష్ఠాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు తన కులమున ప్రసిద్ధుడు, వక్తయును, పితృభక్తి లేనివాడును, ప్రవాసమున సుఖించువాడగును.

11. షష్ఠాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకుడు పుత్రులు లేనివాడును, శత్రువుల వలన ధనలాభము పొందువాడును, ధనము, గుణము, అభిమానము, సాహసము గలవాడును అగును.

12. షష్ఠాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు పెద్దలను ద్వేషించు వాడును, వ్యసనములకు ధనవ్యయము చేయువాడును, జీవహింస చేయుటలో ఆసక్తి కలవాడును అగును.

7. సప్తమ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడి లక్షణము.

1. సప్తమాధిపతి లగ్నస్థానమునందున్న జాతకుడు పరభార్యల యందు ఆసక్తి గలవాడును, దుష్టుడును, ధీరుడును, అతి చతురుడును, వాతరోగముచే బాధపడు వాడును అగుచున్నాడు.

2. సప్తమాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు అనేక స్త్రీలతో సంగమము చేయువాడును, స్త్రీ ద్వారా ధనప్రాప్తి గలుగువాడును, బద్ధకస్తుడును అగును.

3. సప్తమాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకునికి సంతాన నాశమగును, ఆడపిల్ల నిలుచును, ప్రయత్నము మీద అనగా వ్రతములు, జపములు చేయగా పుత్రుడు నిలుచును.

4. సప్తమాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకుడు ధర్మాత్ముడు, సత్యవంతుడు, దంతబాధ గలవాడు కాని అతని భార్య పతివ్రత కాదు.

5. సప్తమాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు మానధనములు కలవాడు, యెల్లప్పుడు సంతోషముగా నుండువాడు, సుగుణవంతుడు అగుచున్నాడు.

6. సప్తమాధిపతి షష్ఠ స్థానమునందున్న జాతకుని భార్య రోగిణియు, భార్యాద్వేషము గలవాడును, క్రోధము గలవాడును, సుఖములేని వాడును అగుచున్నాడు.

7 సప్తమాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు భార్య సుఖము గలవాడును, ధైర్యవంతుడును, విద్వాంసుడును, మంచి బుద్ధి గలవాడును, వాత రోగియు నగును.

8. సప్తమాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు భార్య సుఖములేనివాడును, తన భార్య రోగవతి, దుశ్శీల, చెప్పినమాట విననిదియు అగును.

9. సప్తమాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు స్త్రీ లోలుడును, స్త్రీల పైననే దృష్టి గలవాడును, చాలాపనులు ప్రారంభించువాడును అగును.

10. సప్తమాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు ధనము, పుత్రులు గలవాడును, దానపరుడును, కాని అతని భార్య వశ్యురాలు కాదు.

11. సప్తమాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకునికి కళత్రమువలన ధనలాభము గల్గును, పుత్రుల సుఖము లేనివాడును, పుత్రికలెక్కువ గలవాడగును.

12. సప్తమాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు దరిద్రుడును, బట్టల నమ్ముకొనువాడును, అధిక ఖర్చుచేయువాడును అగును.

8. అష్టమ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడి లక్షణము.

1. అష్టమాధిపతి లగ్నస్థానమునందున్న జాతకుడు దేహసుఖము లేనివాడును, దేహమున వ్రణములు గలవాడును, దేవబ్రాహ్మణులయందు ద్వేషము గలవాడును అగును.

2. అష్టమాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు బాహు బలములేనివాడును, కొద్ది ధనము గలవాడును, నష్టద్రవ్య లాభముగలవాడును అగును.

3. అష్టమాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు సోదర సుఖము లేనివాడ[illegible]డును, సేవకులు లేనివాడును అగును.

[illegible]మాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకుడు మిత్రద్రోహము చేయు[illegible] గృహము, భూమి సౌఖ్యమున్నను దుఃఖముగలవాడగును.

[illegible]మాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు దీర్ఘాయువు గల[illegible]బుద్ధి గలవాడును, సంతానము, ధనము కొద్దిగానున్న వాడగును.

6. అష్టమాధిపతి షష్ఠ స్థానమునందున్న జాతకుడు శత్రువులను జయించు వాడును, బాల్యమున రోగము గలవాడును, నీటి గండము, సర్పగండము గల వాడగును.

7 అష్టమాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు యిద్దరు భార్యలు గలవాడును, అందు పాపగ్రహమున్న వ్యవసాయమున ధన నష్టము గలుగును.

8. అష్టమాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు దీర్ఘాయువు గల వాడును, గ్రహము బలహీనమైన మధ్యమాయువు గలవాడును, చోరుడును, గురు నిందితుడును అగును.

9. అష్టమాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు మహాపాపియు, నాస్తికుడును, పరస్త్రీ ధనలుబ్ధుడును, అతని భార్య దుశ్శీలము గలది అగును.

10. అష్టమాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు తండ్రి సౌఖ్యము లేనివాడును, శుభసంబంధము లేకున్న లోభియు, కర్మభ్రష్టుడును అగును.

11. అష్టమాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకుడు బాల్యమున కష్టములు పడి, తరువాత సుఖజీవనము గడుపు వాడుగా యుండును. పాపులున్న దరిద్రుడును, శుభులున్న దీర్ఘాయుష్మంతుడగును.

12. అష్టమాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు చెడు పనులకు ధనమువ్యయము చేయువాడును. పాపులున్న స్వల్పాయువు గలవాడును, మరింతగా ధనము చెడుపనులకు వినియోగించువాడును అగును.

9. నవమ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడీ లక్షణము.

1. నవమాధిపతి లగ్నస్థానమునందున్న జాతకుడు మంచి భాగ్యము కలవాడు, గుణవంతుడు, రూపశీల సంపన్నుడు, రాజపూజ్యుడు, జనపూజ్యుడు అగును.

2. నవమాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు లోకప్రియుడు, కాముకుడు, ధనవంతుడు, విద్యావంతుడు, భార్యాపుత్రాది సుఖము గలవాడగును.

3. నవమాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు సోదరసుఖము గలవాడు, ధనవంతుడును, రూపశీల గుణవంతుడగును.

4. నవమాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకుడు మాతృభక్తి గలవాడు, సంపన్నుడు, గృహము, వాహనము, సుఖము గలవాడగును.

5. నవమాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు పుత్ర భాగ్యము గలవాడు, ధీరుడు, పండితుడు, ధార్మికుడు, జనప్రియుడు, గురుభక్తి గలవాడగును.

6. నవమాధిపతి షష్ఠ స్థానమునందున్న జాతకుడు శత్రుబాధగలవాడు, మాతల సుఖము లేనివాడు, భాగ్యహీనుడు అగును.

7 నవమాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు కళత్ర సుఖము గలవాడు, కీర్తి ప్రతిష్టలు గలవాడు, మంచిగుణములు గలవాడగును.

8. నవమాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు భాగ్యహీనుడు, అన్న వలన వానికెన్నడునూ సుఖముండదు.

9. నవమాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు అనేక సోదరులు గలవాడు, గుణవంతుడు, సౌందర్యవంతుడు, గొప్పభాగ్యము గలవాడగును.

10. నవమాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు లోక ప్రసిద్ధుడును, గుణవంతుడును, రాజసమానుడు, మంత్రి లేక సేనాధిపతి యగును.

11. నవమాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకుడు గురుభక్తి గలవాడును, పుణ్యశీలుడును, గుణవంతుడును, నిత్యము ధనసంపదలతో తులతూగువాడును అగును.

12. నవమాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు అతిధి సత్కారములు చేయువాడు, భాగ్యహీనుడును, సత్కార్యములకు ధనము హెచ్చించి దరిద్రుడగును.

10. దశమ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడి లక్షణము.

1. దశమాధిపత లగ్నస్థానమునందున్న జాతకుడు విద్యాగుణములు గలవాడును, బాల్యమున రోగియు తరువాత ఆరోగ్యవంతుడును, ధనవృద్ధి గలవాడును అగును.

2. దశమాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు రాజపూజితుడును, ధనవంతుడును, గుణవంతుడును, పితృసౌఖ్యము గలవాడును, ధర్మాత్ముడును అగును.

3. దశమాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు పరాక్రమవంతుడును, గుణవంతుడును, వాగ్మియును, సత్యధర్మయుతుడును, సోదరులు, సేవకులు గలవాడగును.

4. దశమాధిపతి చతుర్ధ స్థానమునందున్న జాతకుడు మాతృభక్తి గలవాడు, గుణవంతుడు, ధనవంతుడు, సుఖముగలవాడు, గృహము, భూమి, వాహనములు గలవాడగును.

5. దశమాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు ధనము, పుత్రులు గలవాడు, బహువిద్య, నిత్య సంతోషము గలవాడగును.

6. దశమాధిపతి షష్ట స్థానమునందున్న జాతకుడు దరిద్రుడు, శత్రుబాధగలవాడు, నిపుణుడు, పితృసౌఖ్యము లేనివాడగును.

7 దశమాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు కళత్ర సౌఖ్యము గలవాడు, సత్యధర్మపరుడు, వక్త, మంచి మనస్సు గలవాడగును.

8. దశమాధిపతిఅష్టమ స్థానమునందున్న జాతకుడు పనిలేనివాడు, పరనిందకుడును, దీర్ఘాయువు గలవాడగును.

9. దశమాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు పుత్ర, ధన, సుఖములు గలవాడును, రాజ్యవంశుడైన రాజు అగును.

10. దశమాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు పరాక్రమవంతుడు, సత్యవాది, గురువుయందు భక్తిగలవాడు, అన్నికార్యములయందు నిపుణత్వము గలవాడు, సుఖము గలవాడగును.

11. దశమాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకుడు గుణవంతుడు, ధనపుత్ర సౌఖ్యము గలవాడు, సత్యవాది, సుఖసౌఖ్యములు గలవాడగును.

12. దశమాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు శత్రుభయము గలవాడు, నేర్పరి, ధనవ్యయము చేయువాడు, యెల్లప్పుడు విచారగ్రస్తుడై యుండును.

11. ఏకాదశ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడి లక్షణము.

1. లాభాధిపతి లగ్నస్థానమునందున్న జాతకుడు ధనవంతుడును, సాత్వికుడును, కావ్యకర్తయును, సమదృష్టి గలవాడును అగును. నిత్యము ధనసంపాదన గల్గియుండును.

2. లాభాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు ధనము గలవాడును, ధర్మము, సుఖము గలవాడును, దానపరుడును, కార్యసిద్ధిగలవాడును అగును.

3. లాభాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు అన్ని పనులయందు నిపుణుడును, మాతృ సౌఖ్యము గలవాడును, శూలతో భయపడువాడును అగును.

4. లాభాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకుడు మాతృధనమును పొందువాడును, భూ, గృహసౌఖ్యము గలవాడును, తీర్థాటనము చేయువాడును అగును.

5. లాభాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు ధర్మ తత్పరుడును, సుఖము గలవాడును, మంచి శీలము గలవాడును, విద్యావంతులైన పుత్రులు గలవాడును, గుణవంతుడును అగును.

6. లాభాధిపతి షష్ఠ స్థానమునందున్న జాతకుడు నానారోగములు గలవాడును, క్రూరుడును, ప్రవాసియును, శత్రుబాధితుడును అగును.

7 లాభాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు కాముకుడును, గుణవంతుడును, ఉదారుడును, భార్యావశుడును, భార్యనుండి ధనాగమము గల్గును.

8. లాభాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు దీర్ఘాయువు గలవాడైనను భార్యకంటె ముందుగనే చనిపోవువాడును, అన్ని కర్మల యందు నిపుణుడును అగును.

9. లాభాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు ధనవంతుడును, రాజ్యపూజ్యుడును, చతురుడును, సత్యవాదియు, నిజధర్మ రతుడును నగును.

10. లాభాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు రాజమాన్యుడును, నిగ్రహము గలవాడును, సత్యవాదియును, గుణవంతుడును, స్వధర్మ, తత్పరుడును అగును.

11. లాభాధిపతిఏకాదశ స్థానమునందున్న జాతకుడు అన్నిపనుల యందు లాభము పొందువాడును, విద్య సుఖము గలవాడగును.

12. లాభాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు కాముకుడును, బహుభార్యలు గలవాడును, సత్కార్యములకు వ్యయము చేయువాడును, మ్లేచ్ఛ సంపర్కము గలవాడును అగును.

12. ద్వాదశ స్థానాధిపతి వివిధ స్థానముల యందున్నపుడు జాతకుని జన్మ నాడి లక్షణము.

1. వ్యయాధిపతి లేక ద్వాదశ స్థానాధిపతి లగ్నస్థానమునందున్న జాతకుడు దుర్బలుడును, కఫరోగము గలవాడును, ధనము, విద్యలేనివాడును, ధనము ఖర్చు చేయువాడును అగును.

2. వ్యయాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు ధర్మ గుణము గల వాడును, ప్రియము మాట్లాడువాడును, ధనము సత్కార్యములకు ఖర్చు చేయు వాడును, గుణవంతుడును, సుఖము గలవాడును అగును.

3. వ్యయాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు సోదర సౌఖ్యము లేని వాడును, తన్నుతాను పోషించు కొనువాడును, పరులను ద్వేషించువాడును అగును.

4. వ్యయాధిపతి చతుర్థ స్థానమునందున్న జాతకుడు మాతృసౌఖ్యము లేని వాడును, భూమి, గృహము, వాహనము లేనివాడగుచున్నాడు.

5. వ్యయాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు విద్యపుత్రులు లేని వాడును, తీర్థాటనము చేయువాడును, పుత్రులకై యెక్కువ ఖర్చు చేయు వాడగుచున్నాడు.

6. వ్యయాధిపతి షష్ఠస్థానమునందున్న జాతకుడు తనవారికే శత్రు వగును. పాపబుద్ధి గలవాడును, దుఃఖము, కోపము గలవాడును, పరభార్యారతు డగును.

7 వ్యయాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు భార్యా సుఖము లేనివాడును, భార్యకై యెక్కువ ఖర్చు చేయువాడును, విద్య, బలము లేనివాడగును.

8. వ్యయాధిపతిఅష్టమ స్థానమునందున్న జాతకుడు మధ్యమాయుష్యము గలవాడును, సద్గుణ సంపన్నుడును, లాభము కలవాడును, ప్రియవచనములు పల్కువాడును అగును.

9. వ్యయాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు స్వార్థపరుడును, మిత్రులను, గురువులను ద్వేషించువాడగును.

10. వ్యయాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు పితృసౌఖ్యము లేనివాడును, రాజు ద్వారా ధనవ్యయము చేయువాడగును.

11. వ్యయాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకుడు లాభము వచ్చుచోట లాభము పొందలేనివాడును, పరుల ధనము యెప్పుడైనా స్వల్పముగా లాభించవచ్చును.

12. వ్యయాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు యెక్కుగ ఖర్చుచేయువాడును, దేహ సౌఖ్యము లేనివాడును, లోక ద్వేషియును, కోపము గలవాడును అగును.

గమనిక : గ్రహబలాబలములను చూచి ఫలములు చెప్పవలెను. రెండు స్థానముల కధిపతియైన గ్రహఫలము రెండు విధములుగా యుండునని తెలుసుకొని ఫలము సమానమైనను, విరుద్ధమైనను రెండు ఫలములు జరుగును. గ్రహబలము పూర్ణముగా యున్న ఫలము పూర్ణముగా యుండును. సగము బలమైన ఫలము

సగము, హీనబలునికి ఫలము నాలవ వంతే చెప్పవలెను. ఇట్లు భావాధిపతుల ఫలములు బృహత్పరాశరహోరా శాస్త్రము నందు చెప్పబడియున్నది.

వివిధ నవాంశల యందు జాతకుని జన్మ నాడి లక్షణము

సూర్యనవాంశయందు బుట్టినవాడు కలాత్ముడును, బలసుత, ధనములు గలవాడును, పచ్చని నేత్రములు గలవాడును, కాముకుడును అగును. చంద్రాంశ యందు బుట్టినవాడు భోగశాలి యును, పరస్త్రీల యందాసక్తి గలవాడును, పండితుడును, గోధనాఢ్యుడును అగను. కుజనవాంశయందు బుట్టినవాడు క్రూర కర్మమును జేయువాడును, చపలమైనబుద్ధి గలవాడును, దేశాటనమును జేయు వాడును, పైత్యరోగము గలవాడును, లుబ్ధుడును, రాగత్యాగము గలవాడును అగును. బుధాంశయందు బుట్టినవాడు లలితమైన శరీరము గలవాడును, మిగుల ప్రసిద్ధమైన ఖ్యాతిగలవాడును, ప్రశస్తమైన విద్యగలవాడును, కీర్తి గలవాడును అగును.

గురు నవాంశయందు బుట్టినవాడు బంగారమువంటి చాయగల వెంట్రుకలు గలవాడును, శ్రేష్ఠుడును, విద్వాంసుడును, రూపవంతుడును, మంత్రియును, పండితుడును, ప్రసన్నమైన మోముగలవాడును, రాజాధిరాజ ప్రియుడును అగును. శుక్రనవాంశయందు బుట్టినవాడు పరస్త్రీల యందాసక్తి గలవాడును, త్యాగము గలవాడును, సుఖము గలవాడును, పండితుడును అగును. శని నవాంశయందు బుట్టినవాడు పాపబుద్ధి గలవాడును, ధనము లేనివాడును, స్థూలములైన దంతములుగలవాడును, రోగము గలవాడును అగును.

వివిధ యోగములయందు జాతకుని జన్మ నాడి లక్షణము.

ఈ యోగముల యందు జన్మించిన జాతకులు వారి స్వభావమును బట్టి వివిధ లక్షణములు గల్గియుందురు.

1. విష్కంభము - ప్రజాగౌరవము, జనాధిపత్యము, ధనపుష్టి, పశుసంపద.
2. ప్రీతి - ప్రజాదరణ, స్త్రీ జనాకర్షణ
3. ఆయుష్మాన్ - ఆరోగ్యము, దీర్ఘాయుష్యము.
4. సౌభాగ్యము - ఆసన వైభవము, ప్రసిద్ధమైన సౌఖ్యములు.
5. శోభనము - పరస్త్రీలయందాసక్తి, కామబుద్ధి.
6. అతిగండము - శూరత్వము, హింస, అపాయము, గౌరవహీనము.
7 సుకర్మము - ధనము, సంపద, మంచి కార్యములు.
8. ధృతి - పరస్త్రీలయందు, సంపదలయందు [illegible].
9. శూలము - కోపము, వివాదము.
10. గండము - దుష్టస్వభావము.
11. వృద్ధి - జ్ఞానోదయము, దినదినాభివృద్ధి.
12. ధ్రువము - స్థిరమైన మనస్సు, ధనము, సంపద
13. వ్యాఘాతము - క్రూరత్వము.
14. హర్షణము - సంతోషము, జ్ఞానోదయము.

15. వజ్రము - ధనము, కామాతురత.
16. సిద్ధి - యితరులకు సహాయము, అనేక పనులయందు శ్రద్ధ.
17. వ్యతీపాతము - కుచ్ఛిత బుద్ధి.
18. పరీయాన్ - కామబుద్ధి, చెడునడతలు.
19. పరిఘ - ధనము, వివాదము.
20. శివము - ధనము, శాస్త్రజ్ఞానము, ఓర్పు, రాజసన్మానము, బుద్ధి.
21. సిద్ధము - మంచిమనస్సు, మతాచారము, గౌరవము.
22. సాధ్యము - మర్యాద, మంచిపద్ధతులు.
23. శుభము - ధనము, తేజస్సు, న్యాయము, అనారోగ్యము.
24. శుక్లము - అస్థిరమనస్సు, మంచి అలవాట్లు, ఉద్రేకము, అతివచనము.
25. బ్రహ్మము - అతిరహస్యము, గొప్ప ఆలోచన, న్యాయవిచారణ.
26. ఐంద్రము - ధనము, విద్య, యితరులకు సహాయము.
27. వైధృతి - కుచ్ఛితము, ధనము, బలము, పరధూషణము.

మంత్రేశ్వరుని జాతక ఫలదీపిక ప్రకారము చంద్రుడు వివిధ రాశుల యందుండి యితర గ్రహములచే వీక్షించబడుచున్నపుడు జాతకుని జన్మ నాడిలక్షణము.

మేషరాశి యందు చంద్రుడుండి కుజునిచే గాని లేక గురునిచేగాని వీక్షించ బడుచున్న జాతకుడు రాజు అగును. బుధునిచే చూడబడుచున్న విద్యావంతుడును, శనిచే వీక్షించబడుచున్న చోరుడును, రవిచే వీక్షించబడుచున్న పేదవాడగును.

వృషభరాశి యందు చంద్రుండి కుజునిచే వీక్షించబడుచున్న పేదవాడును, బుధునిచే వీక్షించబడుచున్న చోరుడును, గురునిచే చూడబడుచున్న జనులచే గౌరవ మర్యాదలు పొందువాడును, శుక్రునిచే చూడబడుచున్న రాజును, శనిచే చూడ బడుచున్న ధనవంతుడును, రవిచే చూడబడుచున్న సేవకుడుగా నగును.

మిధునరాశియందు చంద్రుడుండి కుజునిచే వీక్షించబడుచున్న జాతకుడు యినుప పనిముట్లతో వ్యాపారము చేయువాడును, బుధునిచే వీక్షించబడుచున్న రాజగుటయు, గురునిచే చూడబడుచున్న ఉపాధ్యాయుడును శుక్రునిచే వీక్షించ బడుచున్న ధైర్యసాహసములు గలవాడును, శనిచే వీక్షించబడుచున్న నేత పనిచేయు వాడును, రవిచే చూడబడుచున్న ధనవంతుడగును.

కర్కాటకరాశి యందు చంద్రుడుండి కుజునిచే వీక్షించబడుచున్న జాతకుడు యుద్ధప్రవీణుడును, బుధునిచే వీక్షించబడుచున్న విద్యావంతుడును, గురునిచే చూడబడుచున్న గౌరవనీయుడును, శుక్రునిచే వీక్షించబడుచున్న రాజుగాను, శనిచే చూడబడుచున్న లోహముల వ్యాపారియు, రవిచే చూడబడుచున్న నేత్ర రోగము గలవాడగును.

సింహరాశి యందు చంద్రుడుండి కుజునిచే వీక్షించబడుచున్న జాతకుడు రాజగును. బుధునిచే చూడబడుచున్న జ్యోతిషశాస్త్ర వేత్తయు, గురునిచే చూడబడుచున్న ధనవంతుడును, శుక్రునిచే చూడబడుచున్న రాజాగను, శనిచే చూడబడుచున్న మంగలి పని చేయు వాడుగను, రవిచే చూడబడుచున్న రాజాధిరాజాగనగును.

కన్యారాశియందు చంద్రుడుండి కుజునిచే చూడబడుచున్న ప్రతిపని యందు నైపుణ్యము గలవాడును, బుధునిచే చూడబడుచున్న రాజాగను, గురునిచే చూడబడుచున్న యుద్ధపటాలమునకు అధిపతియు, శుక్రునిచే చూడబడుచున్న అన్ని వ్యవహారముల యందు నిపుణత్వము గలవాడును, శనిచే చూడబడుచున్న భూస్వామియు, రవిచే చూడబడుచున్న రాజాగ నగును.

తులారాశియందు చంద్రుడుండి కుజునిచే చూడబడుతున్న జాతకుడు జిత్తుల మారి దొంగయు, బుధునిచే వీక్షించబడుచున్న రాజాగను, గురునిచే చూడబడుచున్న కంసాలి లేక ఆభరణములు చేయువాడును, శుక్రునిచే వీక్షించబడుచున్న వ్యాపారియు, శనిచే చూడబడుచున్న కొండెములు చెప్పువాడును, రవిచే చూడబడుచున్న మోసగాడగును.

వృశ్చికరాశియందు చంద్రుడుండి కుజునిచే చూడబడుచున్న రాజాగను, బుధునిచే చూడబడుచున్న యిద్దరు తండ్రులు తన తండ్రిగాక దత్తత తండ్రి యొకడుండును, గురునిచే చూడబడుచున్న రాజగుటయు, శుక్రునిచే చూడబడుచున్న విశ్వాస ఘాతకుడును, శనిచే వీక్షించబడుచున్న అంగవైకల్యము గలవాడును, రవిచే వీక్షించబడుచున్న పేదవాడు నగును.

ధనుస్సురాశి యందు చంద్రుడుండి కుజునిచే చూడబడుచున్న జాతకుడు మోసగాడును, బుధునిచే చూడబడుచున్న—బంధుజనమును పోషించువాడును, గురునిచే చూడబడుచున్న జనులకు అధిపతియు, శుక్రునిచే చూడబడుచున్న జనుల సహాయముతో సంపాదించువాడును, రాజనీతి నిపుణుడును, శనిచే చూడబడుచున్న వంచకుడును, రవిచే చూడబడుచున్న అహంకారము గలవాడగును.

మకరరాశి యందు చంద్రుడుండి కుజునిచే వీక్షించబడుచున్న జాతకుడు రాజగుటయు, బుధునిచే వీక్షించబడుచున్న ప్రజానాయకుడును, గురునిచే వీక్షించబడుచున్న భూపాలకుడును, శుక్రునిచే వీక్షించబడుచున్న విద్వాంసుడును, శనిచే వీక్షించబడుచున్న ధనవంతుడును, రవిచే చూడబడుచున్న పేదవాడు నగును.

కుంభరాశి యందు చంద్రుడుండి కుజునిచే చూడబడుచున్న జాతకుడు యితరుల భార్యలపై ఆసక్తి గలవాడును, బుధునిచే చూడబడుచున్న రాజగుటయు, గురునిచే చూడబడుచున్న ప్రజానాయకుడును, శుక్రునిచే చూడబడుచున్న తన భార్య వ్యభిచరించుటయు, శనిచే చూడబడుచున్న రాజాధిరాజు అగుటయు, రవిచే చూడబడుచున్న జనులచే గౌరవించబడువాడును అగును.

మీనరాశి యందు చంద్రుడుండి కుజునిచే చూడబడుచున్న జాతకుడు పాపపు పనులు చేయువాడును, బుధునిచే చూడబడుచున్న మంచితెలివి గలవాడును, గురునిచే చూడబడుచున్న రాజాగను, శుక్రునిచే చూడబడుచున్న విద్వాంసుడును, శనిచే చూడబడుచున్న తప్పుడు పనులు చేయువాడును, లేక

యొకరిపై నిందలు మోపువాడును, రవిచే వీక్షించబడుచున్న పాపపు పనులు చేయువాడగును.

మంత్రేశ్వరుని జాతక ఫలదీపిక ప్రకారము చంద్రుడు వివిధ నవాంశల యందుండి యితర గ్రహములచే వీక్షించబడుచున్న జాతకుని జన్మ నాడి లక్షణము

జాతకుని జనన కాలమున చంద్రుడు కుజ నవాంశ యందుండి (అనగా మేష లేక వృశ్చికరాశి) రవిచే చూడబడుచున్న జాతకుడు పట్టణాధిపతి (కార్పొరేషన్ కమీషనరు) గా యుండును. కుజునిచే చూడబడుచున్న జంతువులను చంపుట యందు ఆసక్తి గలవాడును. బుధునిచే చూడబడుచున్న పోట్లాటలయందు ప్రవీణుడును, గురునిచే చూడబడుచున్న రాజాగను, శుక్రునిచే చూడబడుచున్న ధనవంతుడగను, శనిచే చూడబడుచున్న కయ్యములు పెంచువాడ నగును.

చంద్రుడు శుక్ర నవాంశ (అనగా వృషభము లేక తులారాశి) రవిచే చూడ బడుచున్న జాతకుడు అనాగరికుడును, కుజునిచే చూడబడుచున్న దుర్వర్తనములు గలవాడును, బుధునిచే చూడబడుచున్న కవియును, గురునిచే చూడబడుచున్న విద్య, పాండిత్యము గలవాడును, శుక్రునిచే చూడబడుచున్న తిని త్రాగుటలో మునిగి తేలువాడును, శనిచే చూడబడుచున్న యితరుల భార్యలయందు ఆసక్తి గలవాడగును.

చంద్రుడు బుధనవాంశ (మిథునము, కన్య) యందుండి రవిచే వీక్షించ బడుచున్న జాతకుడు ఆటస్థలములయందు లేక నాటకశాలపై మక్కువ గల వాడును, కుజునిచే వీక్షించబడుచున్న చోరుడును, బుధునిచే వీక్షించబడుచున్న కవిరాజగను, గురునిచే వీక్షించబడుచున్న మంత్రిగను, శుక్రునిచే వీక్షించబడుచున్న మాంత్రికుడును, శనిచే వీక్షించబడుచున్న చేతిపనులయందు ప్రావీణ్యము గలవాడగును.

చంద్రుడు జాతకుని జనన కాలమున స్వనవాంశ (అనగా కర్కాటకరాశి) యందుండి రవిచే వీక్షించబడుచున్న బక్కచిక్కినవాడును, పొట్టివాడును, కుజునిచే వీక్షించబడుచున్న అత్యాశ గలవాడును, బుధునిచే వీక్షించబడుచున్న తపస్సు చేయుచుండువాడును, గురునిచే చూడబడుచున్న గొప్పవాడును, శుక్రునిచే చూడబడుచున్న స్త్రీలకు సేవజేయువాడును, శనిచే చూడబడుచున్న సౌఖ్యసంతోషములు గలిగి తన పనుల యందు శ్రద్ధ గలిగియుండును.

చంద్రుడు సూర్యనవాంశ (సింహరాశి) యందుండి రవిచే చూడబడుచున్న జాతకుడు కోపస్వభావము గలవాడును, కుజునిచే వీక్షించబడుచున్న ప్రభువునకు స్నేహితుడును, బుధునితో చూడబడుచున్న గొప్పవాడై ధనము గలిగియుండు వాడును, గురునితో చూడబడుచున్న జాతకుడు గొప్పమనస్సు గలవాడును, శుక్రునితో చూడబడుచున్న సంతానము లేనివాడుగను, శనితో చూడబడుచున్న క్రూరపు పనులు చేయువాడుగా యుండును.

చంద్రుడు గురు నవాంశ (ధనుస్సు, మీనము) యందుండి రవిచే చూడ బడుచున్న జాతకుడు బలపరాక్రమములు గలవాడును, ఆటల యందు నైపుణ్యము

గలవాడును. కుజునితో చూడబడుచున్న మిలిటరీ సర్వీసులో ఉపాధ్యాయుడుగను. బుధునిచే చూడబడుచున్న హాస్యరసము గలవాడును. గురునిచే చూడబడుచున్న మంత్రియును. శుక్రునితో చూడబడుచున్న సంభోగవాంఛ లేనివాడును. శనిచే చూడబడుచున్న ధర్మశీలుడును అగును.

చంద్రుడు శని నవాంశ (మకర, కుంభరాశి) యందుండి, రవిచే చూడబడుచున్న కొద్దిపాటి సంతానము గలవాడును, కుజునిచే చూడబడుచున్న ధనముండి గూడా దరిద్రము అనుభవించువాడును, బుధునిచే చూడబడుచున్న న్యాయ బుద్ధి గలవాడును, అహంభావము గలవాడును, గురునిచే చూడబడుచున్న తన పనులయందు శ్రద్ధ గలిగి యుండు వాడును. శుక్రునిచే చూడబడుచున్న నీచ స్త్రీల యందు ఆసక్తి గలవాడును. శనిచే చూడబడుచున్న జాతకుడు కోపిష్టివాడుగా యుండును.

గమనిక :- ఆదేవిధమైన పై పద్ధతిలో రవి యితర గ్రహ నవాంశల యందుండి, చంద్రుడు మొదలగు గ్రహములచే చూడబడి నట్లైన పై విధముననే ఫలములను చెప్పవలెను. అనగా చంద్రుని స్థానములో రవి యుండి యితర గ్రహములచే చూడబడుచున్నపుడు చంద్రునికి చెప్పిన ఫలములే రవికి వర్తించును.

చంద్రుడు వర్గోత్తమాంశ యందున్నపుడు పూర్ణ శుభఫలములను, స్వనవాంశ యందున్నపుడు మధ్యమ ఫలములను, శత్రు నవాంశ యందున్నపుడు కొద్ది ఫలములను యిచ్చువాడగుచున్నాడు. అశుభఫలములు యిచ్చుటలో చంద్రుడు వర్గోత్తమాంశ యందున్నపుడు చెడు ఫలములు కొద్దిగను, స్వ నవాంశ యందున్న చెడు ఫలములు మధ్యమముగను, శత్రు నవాంశ యందున్నపుడు పూర్తి చెడు ఫలములు యిచ్చువాడగుచున్నాడు. చంద్రుడున్న నవాంశరాశి యొక్క అధిపతి బలమునుబట్టి గూడ చంద్రఫలముల యొక్క తీవ్రత మార్పు చెందుచుండును.

ద్విగ్రహ యోగ నాడీ ఫలములు

సూర్యుడు చంద్రునితో గూడుకొని యున్న స్త్రీకి స్వాధీనుడును, పనుల యందు మిక్కిలి నిపుణుడు నగును. యంత్రములు తయారు జేయుట, లేక వానిని బాగుజేయుట యందు మనస్సు గలవాడగును. శిల్ప కళలయందు గాని లేక భవన నిర్మాణములు చేయువాడుగా యుండును.

రవి కుజునితో కలిసియున్న జారుడును. త్రాగుబోతును, తేజోవంతుడును. బలసత్త్వముడును, అసత్యవంతుడును. పాపాత్ముడును అగును.

రవి బుధునితో కలిసియున్న విశ్వరూప బలాన్వితుడును, స్థిరమైన బుద్ధిగల వాడును. ద్రవపదార్థములు, స్త్రీలు, రత్నముల నుండి విలువైన వస్తువులు సంపాదించు వాడును, సుఖ సౌఖ్యములు. గలవాడును అగును.

సూర్యుడు గురునితో గూడుకొనియున్న జాతకుడు స్థిరమైన మనస్సు గల వాడును. యితరుల పనియందు ఆసక్తి గలవాడును శ్రద్ధా, కర్మపరుడును. రాజప్రియుడును అగును.

రవి శుక్రునితో గూడుకొని యున్న స్త్రీ మూలమున ధనము సంపాదించు వాడును, బంధు సన్మానము గలవాడును. ప్రాజ్ఞుడును, కుస్తీలు పట్టుట వలనను. తుపాకి, కత్తి ధరించుట వలన ధనమార్జించువాడగును.

రవి శనితో గూడుకొని యున్న జాతకుడు రాగి, యినుము, యిత్తడి మొదలగు లోహపు పనులు చేయువాడును లేక కెమికల్ యింజనీరుగా నైనా కావచ్చును. అధైర్య వంతుడును, శత్రువశమును పొందినవాడును, మందమైన బుద్ధిగల వాడగును.

చంద్రుడు కుజునితో కలిసియున్న శూరుడును, సత్కుల ధర్మములు గల వాడును, గుణవంతుడును, కృత్రిమ వస్తువుల వ్యాపారము చేయువాడును, మట్టి పాత్రలు అమ్మువాడును, మాతృద్వేషము గలవాడును అగును.

చంద్రుడు బుధునితో గూడుకొని యున్న ధర్మాత్ముడును, శాస్త్రములను చదువువాడును, విచిత్రములైన గుణములు గలవాడును, అందరితో స్నేహముగా యుండువాడును, పేరు ప్రతిష్ఠలు గలవాడును అగును.

చంద్రుడు గురునితో గూడియున్న జాతకుడు శత్రుజయములను పొందు వాడును, స్థిమితములేని మనస్సు గలవాడును, భాగ్యవంతుడును, తన కులమునకు అధిపతిగా నుండువాడై యుండును. సాధు జనులను ఆశ్రయించు వాడును, మతి మంతుడును అగును.

చంద్రుడు శుక్రునితో గూడుకొనియున్న క్రయ విక్రయముల యందు నిపుణుడును, వస్త్రవ్యాపారము చేయువాడును, పాపపు పనులు చేయువాడును అగును.

చంద్రుడు శనితో గూడియున్న జాతకుడు కుత్సితురాలగు భార్యగలవాడును, తండ్రిని నిందించువాడును, ధనరహితుడును, యొకనికి కాయపర్చి యింకొకనికి వివాహము జరిపిన స్త్రీకైనా పుట్టియుండవచ్చును, లేదా వివాహము చేసుకొన్న వితంతువుకైనా పుట్టియుండవచ్చును, లేదా అక్రమసంతానమైనా కావచ్చును.

కుజుడు బుధునితో గూడుకొని యుండెనేని జాతకుడు విజ్ఞాన శాస్త్రము తెలిసిన వాడును, వనమూలికలు, మొక్కలు, చెట్లపట్టలు, నూనెలు, కల్తీ వస్తువల వ్యాపారము చేయువాడగును. ముష్టియుద్ధము చేయువాడైనా కావచ్చును.

కుజ గురులు కలిసియున్న పట్టణ మేయరుగాని లేక రాజుగాని లేక ధనము గల బ్రాహ్మణుడైనా కావచ్చును. ప్రజాప్రాబల్యము గలవాడును, కాముకుడును, పూజ్యములైన గుణములు గలవాడును, గణిత శాస్త్రములు తెలిసిన వాడును అగును.

కుజుడు శుక్రునితో కలిసియున్న విదేశవ్యాపారము గలవాడును, అత్యధిక రసికుడును, ధూర్తుడును, ధాతువాదమును చేయువాడును, బలపరాక్రమములు గల వాడును, గోవులను పోషించువాడును, యితర స్త్రీలు సంతసించు ప్రతిపని యందు ప్రవీణుడును, జూదరియు నగును.

కుజ శనులు గూడియున్న అసత్యములు పలుకువాడును, దిక్కుమాలిన వాడును, తృణీకరించువాడును, హీనవృత్తియందుండువాడను, వాదమును జేయు వాడును, గాన వినోదములు గలవాడు నగును.

బుధుడు గురునితో గూడుకొని యున్న పేరు ప్రతిష్ఠలు గలవాడును, రూప గుణాన్వితుడును, అధిక ధనము గలవాడును, రాజానుగ్రహము గలవాడును అగును. కుస్తీ పోటీలను తిలకించు వాడును, నాటకములు, సినీమాలు నడుపు వాడును, సంగీతము, నాట్యమునందు ఆసక్తి గలవాడగును.

బుధుడు శుక్రునితో కలిసియున్న జాతకుడు వాగ్ధాటి గలవాడును, భూములు గలవాడును, యొక గుంపుకు నాయకుడుగా యుండువాడగును. శాస్త్ర జ్ఞానము గలవాడును, ధనమును సంపాదించువాడును, గాన వినోద హాస్య రసికుడును అగును.

బుధుడు శనితో గూడుకొని యున్న ప్రతుల వ్రాయువాడుగను, లేక నీచ వృత్తిచే జీవించువాడును, యితరులను మోసము చేయువాడును, పెద్దలయందు వినయ విధేయతలు లేనివాడగును.

గురుడు శుక్రునితో కలిసియున్న జాతకుడు విద్య గలవాడును, మంచి అలవాట్లు, ధనము, సుగుణవతియైన భార్యగలవాడై యుండును. తేజోవంతుడును, రాజప్రియుడును, మంచి బుద్ధి గలవాడును అగును.

గురుడు శనితో గూడుకొని యున్న మోసగాడును, తగవులు పెట్టువాడును అగును. జాతకుడు మంగలి, కుమ్మరి, వంట జేయువాడు లేక సందేశ హరుడైనా కావచ్చును.

శుక్రుడు శనితో కలిసియున్న జాతకుడు దృష్టి లోపము గలవాడును, స్త్రీ సాంగత్యముతో ధనము ఆర్జించు వాడును, కూర్పు జేయువాడును, తర్జుమాచేయు వాడును, లేక టైపు చేయువాడును లేక రంగుపని వాడైనా కావచ్చును. పరిమళ ద్రవ్యములు, వైద్యవృత్తి, లేక మందుల వ్యాపారిగా యుండును. పరాక్రమవంతుడుగా యుండును.

కుజుడు నాల్గవ స్థానాధిపతితో 1-4-5-7-9-10 లేక 11వ స్థానమునందు కలిసియున్ననూ లేక 10వ స్థానాధిపతి శుక్రుడు మరియు చంద్రునితో కలిసి యున్ననూ లేక వారిచే చూడబడిననూ జాతకుడు సంపదగల్గి వ్యవసాయము చేయువాడుగా యుండును.

గమనిక :- రెండు గ్రహములకంటె యెక్కువ గ్రహములు కూడియున్న రెండేసి గ్రహములను సమన్వయ పరచి ఫలములను చెప్పవలెను. రవి, చంద్ర, కుజుడు యొకే స్థానములో గూడియున్న రవి చంద్రులను, రవి కుజులను, చంద్ర కుజులను కలిపి పై ఫలములు సమన్వయ పరచి చెప్పవలెను.

లగ్నము నుండి దశమ స్థానమునగల ద్విగ్రహ యోగ నాడీఫలములు

లగ్నము నుండి దశమస్థానమున రవి చంద్రులున్న జాతకుడు ఉదార స్వభావము గలవాడును, సేనాధిపతిగను, వక్రమైన చూపు గలవాడును, సొగసు గలవాడును, యొక భాగమైన నాశనమొనర్చు శత్రుగుంపులో యుండు వాడును అగును.

లగ్నమునకు దశమ స్థానమున రవి కుజులున్న జాతకుడు పనికిరాని పనులలో చేరువాడును, దయలేనివాడును, వికలాంగుడును, ప్రభుత్వములో ఉద్యోగము చేయువాడుగా యుండును.

రవి బుధులు దశమ స్థానమునందున్న ప్రపంచమంతయు పేరు ప్రతిష్టలు గల వాడును, రాజరికము పొందినవాడును, గుఱ్ఱములు, యేనుగులు గలవాడగును.

రవి గురులు దశమ స్థానమునందున్న జాతకుడు జనులచే గౌరవింపబడు వాడును, పాపపు దంపతులకు జన్మించిన వాడును, సంపద సౌఖ్యములు గల వాడును, రాజరికము పొందుటకు అవకాశము గలవాడుగ యుండును.

రవి శుక్రులు దశమ స్థానమునందున్న జాతకుడు మంత్రిగా నుండు వాడును, ప్రజాకార్యములలో ఆశక్తి గలవాడును, విద్య శాస్త్రములయందు నైపుణ్యము గలవాడును, తెలివి సంపద గలవాడుగా యుండును.

రవి శనులు దశమ స్థానమునందున్న జాతకుడు బానిసయు, విదేశములకు వెళ్ళువాడును, దొంగలించిన సొమ్ముగలవాడును, ప్రభువుచే యివ్వబడిన ధనము గ వాడును, గృహములు గలవాడును అగును.

చంద్ర కుజులు లగ్నమునకు దశమస్థానము నందున్న జాతకుడు పదాతి దళము, అశ్వదళము, యేనుగులు మొదలగునవి గల్గి బలపరాక్రమ వంతుడుగా యుండును.

చంద్ర బుధులు దశమ స్థానమునందున్న జాతకుడు ధనవంతుడును, పేరు ప్రతిష్టలు గలవాడును, గర్వము గలవాడును, మంత్రిగా యుండదగినవాడును, వృద్ధాప్యమున దుఃఖితుడును, బంధువర్గమునకు దూరముగా నుండువాడగును.

చంద్ర గురులు దశమ స్థానము నందున్న జాతకుడు నేర్పు గలవాడును, ధర్మ గుణము గలవాడును, పేరు ప్రతిష్ట, గౌరవము, సంపద, పూజించబడు వాడును, కోపము లేనివాడును, అందరిచే గొప్పగా ఆదరింపబడువాడుగా ఉండును.

చంద్ర శుక్రులు దశమ స్థానమునందున్న జాతకుడు తెలివి తేటలు గల వాడును, రాజుకు మంత్రిగాయుండి సలహాలు యిచ్చువాడుగా యుండును. ప్రజలు, బంధువులలో ప్రసిద్ధి కెక్కిన వాడుగా యుండును. రోగము గలవాడగును.

చంద్ర శనులు దశమ స్థానమునందున్న జాతకుడు ప్రజానాయకుడును, ప్రసిద్ధి చెందినవాడును, పెద్ద భార్య సంతానము గలవాడును, యుద్ధములో తనను ఓడించిన పదాతి దళము గల శత్రువు యుండుటయును సంభవించును.

లగ్నమునకు దశమ స్థానమున చంద్రుడు కుజునితోగాని, శనితోగాని వీక్షించబడినను లేక సంబంధమొందియున్న జాతకుడు యొక యుద్ధ దళమునకు అధిపతిగా యుండును.

లగ్నమునకు దశమ స్థానమున కుజ బుధులు కలిసియున్న జాతకుడు యొక సేనకు అధిపతిగా యుండుట, క్రూరస్వభావము, వెనుక నుండి హాని గలిగించుట ప్రభువుచే మెప్పుపొందుట, విలాస భోగములు గలవాడగును.

కుజ గురులు లగ్నమునకు దశమ స్థానము నందున్న జాతకుడు రాజరికమును పొందువాడుగా యుండును. ధనముగలవాడును, యేపని యందైనను కళా నిపుణత్వము గలవాడును, బంధువులు, సేవకులతో సౌఖ్యముగా నుండు వాడును, గొప్పగా గౌరవింపబడువాడుగా యుండును.

కుజ శుక్రులు లగ్నమునకు దశమస్థానమునందున్న జాతకుడు తెలివిగల వాడును, విలువిద్యలో నిపుణుడును, ధనముగలవాడును, మంచి వస్త్రములు గలవాడును, మంత్రియును, ప్రసిద్ధి కెక్కిన వాడుగా యుండును.

కుజ శనులు దశమ స్థానమునందున్న జాతకుడు ప్రభువువలన ధనము సంపాదించువాడును. నేరములు చేయుటవలన ప్రభుత్వముచే దండించబడు వాడును, అబద్ధములు పల్కువాడుగా నుండును.

లగ్నమునకు దశమస్థానమున బుధ గురులున్న జాతకుడు మంత్రిగాని లేక ప్రభువుగాని కావచ్చును. శాస్త్రజ్ఞానము గలవాడును, గౌరవింపబడువాడును, వినయము గలవాడైనను శాసించువాడై గౌరవము సంపాదించును.

బుధ శుక్రులు దశమ స్థానమునందున్న జాతకుడు ప్రభువైనను లేక సాధువైనా కావచ్చును. బీదలకు, తిండిలేనివారికి రక్షణ కల్పించువాడుగను, ఉపయోగమైన పనులను చేపట్టువాడుగా యుండును. ప్రతిపనియందు నిపుణత్వము గలవాడును, పెద్ద సంపదలేని వాడును అగును.

బుధ శనులు లగ్నమునకు దశమ స్థానము నందున్న జాతకుడు స్నేహితులు, బంధువులతో సంతోషముగా నుండువాడును, వాహనములు గలవాడును, దేవతలను, పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించువాడుగా యుండును.

గురు శనులు లగ్నమునకు దశమ స్థానమునందున్న జాతకుడు ప్రభువుచే ప్రేమించబడును లేక జాతకుడే ప్రభువుగా యుండవచ్చును. గట్టిబలము గల వాడును, సంపదగలవాడును, పశువులు, వాహనములు, పిల్లలు గలవాడగును.

శుక్ర శని గ్రహములు దశమ స్థానమునందున్న జాతకుడు సౌఖ్యమునకు, దుఃఖమునకు దూరముగా యుండువాడును, ప్రతిష్ఠగలవాడును, మెచ్చుకొనదగిన పనులు చేయువాడును, మంత్రి లేక సలహాదారు, మఱియు యితరుల కంటె గొప్పగా యుండును.

చంద్రలగ్నము నుండి దశమ స్థానమునగల ద్విగ్రహ యోగ నాడీ ఫలములు

చంద్ర లగ్నము నుండి దశమస్థానమున రవి కుజులున్న జాతకుడు సేవకుడును, ఆశ గర్వము గలవాడును, జ్యోతిషము, ఇంద్రజాలమునందు నేర్పరిగా యుండును.

చంద్రుని వద్ద నుండి దశమ స్థానమున రవి బుధులున్న జాతకుడు వస్త్రముల యందు అబిమానము, నీళ్ళలో పనిచేయుచూ జీవించుచుండును. వర్తకుడై గూడ యుండవచ్చును.

చంద్రుని వద్దనుండి దశమస్థానమున రవి గురులున్న జాతకుడు ప్రభువుచే గౌరవించబడుట, తనపనిని నిర్వర్తించుట, పరాక్రమము, సాహసము, ఆత్మ నిగ్రహము, ప్రజలచే ఆదరించబడువాడుగా యుండును.

చంద్రుని వద్ద నుండి దశమ స్థానమున రవి శుక్రులున్న జాతకుడు దయార్ద్ర హృదయుడగుటచే స్త్రీలకు ఆకర్షణీయుడుగా యుండును. ధనము సంపాదించు వాడును, బంధువులను చేకూర్చువాడును, ప్రభువుచే ప్రేమించబడు వాడుగా యుండును.

చంద్రుని వద్దనుండి దశమ స్థానమున రవి శనులున్న జాతకుడు బీద వాడును, దుష్టగుణములు గలవాడును, చోరులచే మోసగించబడువాడును, గోల పెట్టువాడును, బంధించబడు వాడును, హానిజేయువాడుగా యుండును.

చంద్రుని వద్ద నుండి దశమ స్థానమున కుజ బుధులున్న జాతకుడు విలుకాడును, విలువిద్యవలన సంపాదించువాడును, వీరుడును, క్రూరుడును, దయలేని స్వభావము గలవాడగును.

చంద్రుని వద్ద నుండి దశమ స్థానమున కుజ గురులున్న పటాలమునకు అధిపతిగను, స్నేహితుల ద్వారా ధనము ఆర్జించుటయు, అదృష్టము గలవాడగును.

చంద్రుని వద్ద నుండి దశమ స్థానమున కుజ శుక్రులున్న జాతకుడు విదేశములు యందుండువాడును, బంగారము, రత్నముల వ్యాపారము వలన జీవించు వాడును, స్త్రీ జనముతో అంటిపెట్టుకొని యుండువాడగును.

చంద్రుని వద్ద నుండి దశమ స్థానమున కుజ శనులున్న జాతకుడు మూర్ఖపు పట్టుదల గలవాడును, రోగము, హీనమనస్సుగల వాడును, శ్రమపడి పనిచేయు వాడుగా యుండును.

చంద్రుని వద్ద నుండి దశమ స్థానమున బుధ గురులున్న జాతకుని భాగ్య వంతునిగను, ప్రభువుచే పూజింపబడు వాడును, కులపతిగను, వేదాంతిగను, ప్రతిష్ట గలవాడుగ యుండును.

చంద్రుని వద్ద నుండి దశమ స్థానమున బుధ శుక్రులున్న జాతకుడు స్నేహితుల వలనను, తన భార్య ద్వారా పొందిన కట్నము వలన సౌఖ్యము పొందును. నేర్పుగలవాడై ప్రభువుకు మంత్రిగను, లేక దేశాధిపతిగా నుండును.

చంద్రుని వద్ద నుండి దశమ స్థానమున బుధ శనిగ్రహములున్న జాతకుడు కుమ్మరిగను, అందరికి తెలిసినవాడును, కులములో గురువుగను, రచయితగను, లేక రంగుపనివానిగా యుండును.

చంద్రుడున్న రాశి స్థానము నుండి దశమ స్థానమున గురుశుక్రులున్న జాతకుడు విచారములేని మంచి మనిషిగను, ప్రతిపనియందు నిపుణుడును, ప్రభుత్వములో గొప్ప ఉద్యోగిగను, బ్రాహ్మణుల నాయకుడుగను, నేర్పు గురువుగా యుండును.

చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున గురు శనియున్న జాతకుడు రంగుపని చేయువాడును, వైద్యుడును, అద్దకము పనిచేయువాడును, మిల్లు యజమానియును, సాంబ్రాణి అత్తరు అమ్మువాడుగా యుండును.

త్రిగహ యోగ నాడీఫలములు

సూర్య, చంద్ర, కుజులు కలిసియున్న యెడల శత్రుకులమును నశింపజేయు వాడును, ధనవంతుడును, నీతిమంతుడు నగును. చంద్ర, సూర్య, బుధులు కలిసి యుండిరేని రాజసముడును, విద్యాకీర్తులు గలవాడును నగును.

చంద్ర, సూర్య, గురులు కలిసియుండిరేని గుణనిధియును, విద్వాంసుడును, రాజప్రియుడు నగును.

శుక్ర సూర్య చంద్రులు కలిసియుండిరేని పర భార్యల యందాసక్తి గల వాడును, క్రూరుడును, అతిభీతుడును, ధనవంతుడు నగును.

శని, చంద్ర, సూర్యులు కలిసియుండిరేని దుష్టమైన బుద్ధి గలవాడును, మాయకుడును, విదేశమునందు ప్రియము-గలవాడును అగును.

రవి. కుజ. బుధులు కలిసియున్న సుఖరహితుడును. పుత్రార్థ భార్యలతో గూడుకొనిన వాడు నగును.

గురు. రవి. కుజులు కలిసియుండిరేని అధికమైన ప్రియము గలవాడును. మంత్రియును, సైన్యాధిపతియును అగును.

చంద్ర. రవి. గురులు కలిసియుండిరేని నేత్రరోగము గలవాడును. భోగము గలవాడును, సత్కుల ప్రసూతుడును. ధనము గలవాడు నగును.

శని. రవి. కుజులు కలిసియుండిరేని బంధు రహితుడును, మూర్ఖుడును. ధనవంతుడును, రోగము గలవాడు నగును.

గురు, రవి, శనులు కలిసియున్న సమర్థమైన బుద్ధిగలవాడును, విద్యాకీర్తి ధనములు గలవాడగును.

సూర్య. బుధ. గురులు కలిసియున్న మృదువైన శరీరము గలవాడు విద్యా కీర్తులు గలవాడును, సుఖము గలవాడును అగును.

శని. రవి. బుధులు కలిసియుండిరేని బంధురహితుడును. ధనరహితుడును. ద్వేషము గలవాడును, దురాచారము గలవాడగును.

గురు, రవి, శుక్రులు నొక్కరాశి యందు కలిసియుండిరేని దారాపుత్రాదులతో గూడుకొనిన వాడును. ప్రాజ్ఞుడును, నేత్రరోగము గలవాడును ధనము గలవాడు నగును.

శని. గురు. రవులు కలిసియుండిరేని దయారహితుడును. రాజప్రియుడును. సాత్త్వికుడును నగును.

రవి. శుక్ర. శనులు కలిసియుండిరేని కుత్సిత చరిత్రలు గలవాడును. గర్వాభిమానములు గలవాడు నగును.

చంద్ర. కుజ. బుధులు కలిసియున్న సర్వకాలముల యందు తిండిపోతును. దుష్కర్మములను జేయువాడును. దూషకుడు నగును.

గురు. చంద్ర కుజులు కలిసియుండిరేని రోషవచనములను పలుకువాడును. కామాతురుడును, రూపవంతుడు నగును.

చంద్ర. కుజ. శుక్రులు కలిసియుండిరేని దుష్టుడగు పుత్రుడు గలవాడును. సంచారశీలుడు నగును.

చంద్ర. శని. కుజులు కలిసియుండిరేని చపలమైన బుద్ధిగలవాడును తల్లిని గొట్టువాడగును.

గురు. చంద్ర. బుధులు కలిసియుండిరేని బహువిధములైన ధనములచేత ప్రసిద్ధుడును. రాజప్రియుడు నగును.

శుక్ర. బుధ. చంద్రులు కలిసియుండిరేని విద్యావంతుడైనప్పటికి నీచకర్మల యందాసక్తి గలవాడును. సేవింపదగినవాడును అగును.

చంద్ర. బుధ. రవులు కలిసియుండిరేని త్యాగము గలవాడును. రాజపూజితుడును. గుణవంతుడు నగును.

శుక్ర. చంద్ర. గురులు కలిసియుండిరేని ప్రాజ్ఞుడును. సాధువులగు పుత్రులు గలవాడును. విద్యలయందు నిపుణు డగును.

..గురు, చంద్ర, శనులు కలిసియున్న శాస్త్రజ్ఞానము గలవాడును, వృద్ధస్త్రీల యందాసక్తి గలవాడును, రాజసము డగును.

శుక్ర, చంద్ర, రవులు, కలిసియుండిరేని యజ్ఞవేదికలు గలవాడును, రాజ పురోహితుడును, అత్యంత సుందరు డగును.

గురు, బుధ, కుజులు కలిసియుండిరేని గాంధర్వ విద్యయందును, కావ్యనాటకముల యందును ఆసక్తిగలవా డగును.

శుక్ర, కుజ, బుధులు కలిసియుండిరేని హీనాంగుడును, బలవంశమునందు బుట్టిన వాడగును.

చంద్ర, కుజ, శనులు కలిసియుండిరేని ప్రేష్యుడును, రోగములతో గూడుకొనిన నేత్రములు గలవాడగును.

శుక్ర, కుజ, గురులు కలిసియుండిరేని రాజున కిష్టుడును, సుపుత్రుడును, సుఖము గలవాడగును.

గురు, కుజ, శనులు కలిసియుండిరేని కృశించిన వాడును, సుఖమైన శరీరము గలవాడును, మానము గలవాడును, దురాచారము గలవాడగును.

శని, కుజ, శుక్రులు కలసియున్న కుత్సితులగు తనయులు గలవాడును, సర్వకాలములయందు ప్రవాసముతో గూడుకొనినవాడు నగును.

శుక్ర, బుధ, గురులు కలిసియున్న శత్రువులను జయించువాడును, కీర్తి ప్రతాపములతో గూడుకొనిన వాడగును.

గురు, బుధ, శనులు కలిసియుండిరేని అత్యధికమైన సుఖము గలవాడును, సంపద గలవాడును, స్వభార్యయందే ప్రియము గలవాడు నగును.

శని, బుధ, శుక్రులు కలిసియుండిరేని అసత్య వాక్యములు పలుకువాడును, దుష్టుడును, పరభార్యల యందాసక్తి గలవాడునగును.

గురు, శుక్ర, శనులు కలిసియుండిరేని నిర్మలమైన బుద్ధి గలవాడును, ప్రసిద్ధమైన సౌఖ్యములు గలవాడగును, చంద్రుడు పాపులతో గూడుకొని యున్న అల్పసుఖము గలవాడగును.

సూర్యుడు పాపులతో గూడుకొని యున్న తండ్రికి సుఖములేని వాడగును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున నుండు త్రిగ్రహయోగ నాడీ ఫలములు

చంద్రుడున్న రాశి స్థానమునుండి దశమ స్థానమున రవి, కుజ, బుధులున్న జాతకుడు అదృష్టవంతుడును, ప్రజానాయకుడును, తండ్రితో సమానుడును, అందరిచే గౌరవించబడువాడగును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున రవి, కుజ, గురుడున్న జాతకుడు ధనముగల వాడును, తన శత్రువులను జయించువాడుగా యుండును.

చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున రవి, కుజ, శనియున్న జాతకుడు బుద్ధిలేని వాడును, దుష్టగుణములు గలవాడును, క్రూరమైన పాపపు పనులు చేయువాడును, చెడు అలవాట్లు గలవాడగును.

చంద్రుడున్న స్థానము నుండి దశమస్థానమున రవి, బుధ, గురులున్న జాతకుడు ఉదారస్వభావము గలవాడును, విద్వాంసుడును, వేదాంతియును, బంధు ప్రేమ గలవాడగును.

చంద్రుడున్న స్థానము నుండి దశమస్థానమున రవి, బుధ, శుక్రులున్న జాతకుడు పేరుప్రతిష్టలు గలవాడును, ధర్మాత్ముడును, దయగలవాడును, కోపము లేనివాడును, అనేకరకములైన వస్త్రములు గల్గియుండి అదృష్టవంతుడుగా ఉండును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానము రవి, బుధ, శనియున్న జాతకుడు నిఖరములేనివాడును, క్రూరస్వభావము గలవాడును, చెడ్డ అలవాట్లు గలవాడును, అవయవములపై కాలినమచ్చలు లేక కత్తిగాట్లుగలవాడుగా ఉండును.

చంద్రుడున్న స్థానము నుండి దశమ స్థానమున రవి, గురు, శుక్రులున్న జాతకుడు అదృష్టము గలవాడును, తనకున్న అనుభవముతో ధనముసంపాదించు వాడును, ధర్మము, యెల్లప్పుడు సంతోషము, సౌఖ్యము గలవాడగును.

చంద్రుడున్న స్థానము నుండి దశమ స్థానమున రవి, గురు శనియున్న జాతకుడు ధైర్యము, ప్రజాపొగడ్తలు గలవాడును, చెడ్డ అలవాట్లు గలవాడుగా యుండును.

చంద్రుడున్న స్థానము నుండి దశమ స్థానమున రవి, శుక్ర, శనియున్న జాతకుడు లోభియును, ఆశించెడువాడును, అత్యాస గలవాడును, ప్రజలచే విసర్జింప బడినవాడును అగును.

చంద్రుడున్న స్థానము నుండి దశమ స్థానమున కుజ, బుధ, గురులున్న జాతకుడు ధర్మకార్యముల యందు మక్కువ గలవాడును, అనేక కుంటుంబములను రక్షించువాడును, మంచి గుణములు గలవాడును, ధనముగలవాడుగా యుండును.

చంద్రుడున్న స్థానము నుండి దశమస్థానమున కుజ, బుధ, శుక్రులున్న జాతకుడు చేతిపనులయందు మక్కువ గలవాడును, దండలు కట్టువాడును లేక కంసాలి పని చేయువాడుగా యుండును.

చంద్రుడన్న స్థానము నుండి దశమ స్థానమున కుజ, బుధ, శనియున్న జాతకుడు బలవంతుడైననూ విచారము గలవాడును, అప్రతిష్ట పొందువాడును, దుష్టుడును, పాపాత్ముడును, శాపము పొందువాడుగా నుండును.

చంద్రుడున్న స్థానము నుండి దశమస్థానమున కుజ, గురు, శుక్రులున్న జాతకుడు ధనము గలవాడును, వీరభటునివలె నుండువాడును, బ్రాహ్మణులను, దేవులను పూజించు వాడుగా యుండును.

చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున కుజ, గురు, శనియున్న జాతకుడు అసౌఖ్యము పొందువాడును, వికలాంగుడును, ఆక్షేపణలు పొందు వాడును, ధనములేనివాడును, బంధువులు, స్నేహితులు లేనివాడుగా యుండును.

చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున కుజ, శుక్ర, శనియున్న జాతకుడు సౌఖ్యము గలవాడును, ధర్మబుద్ధి గలవాడును, ధనముగలవాడును, అనేక కార్యములయందు ఆసక్తి గలవాడును, గొప్పగుణము గలవాడును, మంత్రిగా నుండు వాడగును

చంద్రుడున్న స్థానము నుండి దశమ స్థానము వృషభ లేక తులారాశియై యుండి, అందు బుధ, గురు, శుక్రుడున్న జాతకుడు అన్ని విధముల సౌఖ్యమును పొందును. ఇతర రాశులైన ఈ గ్రహములు జాతకునికి హాని గలుగ జేయును.

చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున బుధ, గురు, శనియున్న జాతకుడు ఉదార స్వభావము, రంగు పనిలో నిపుణత్వము, పద్యకావ్యము, నవలలు వ్రాయుట, సంపద, ప్రయాణము నందు ఆసక్తి, విధేయతగల సేవకులు గల వాడుగా నుండును.

చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున బుధ, శుక్ర, శనియున్న జాతకుడు తెలివిగలవాడును, ఆక్షేపణ లేనివాడును, యెల్లప్పుడు శ్రమపడువాడును, ప్రయాణములు చేయువాడును, శిల్పమునందు ఆసక్తిగలవాడును, అందరిచే ప్రేమించబడువాడుగా నుండును.

చంద్రుడున్న స్థానము నుండి దశమ స్థానమున గురు, శుక్ర, శనియున్న జాతకుడు విద్వాంసుడుగను, కనికరము గలవాడును, మేధావియు నిజము పలుకు వాడుగా యుండును.

చాతుర్గ్రహ యోగ నాడి ఫలములు

సూర్య, చంద్ర, కుజ, బుధులు కలిసియుండిరేని మాయను చేయువాడును, ప్రపంచమునందు కుశలుడును, వ్రాయుటయందు శక్తిగలవాడును, రోగియును అగును.

చంద్ర, కుజ, శని, గురులు కలిసి యుండిరేని ధనము గలవాడును, కీర్తి గలవాడును, బుద్ధిమంతుడును, రాజులకు ప్రియమును చేయువాడును, శోకరోగములు లేనివాడును, అగును.

కుజ, రవి, చంద్ర, శుక్రుడు కలిసియుండిరేని సుత ధారార్థ సంపదకల వాడును, విద్వాంసుడును, మితాశన సుఖములు గలవాడును, నిపుణుడును, దయ కలవాడును అగును.

సూర్య, చంద్ర, శని, కుజులు కలిసియుండిరేని యుబ్బిన నేత్రములుగల వాడును, సంచార శీలుడును, కులటపతియును, ద్రవ్యహీనుడును అగును.

బుధ, రవి, గురు, శుక్రులు కలిసియుండిరేని ప్రియమైన పుత్ర దారార్థములు గలవాడును, గుణ యశోబలములు ,గలవాడును, ఉదారుడును అగును.

శుక్ర, చంద్ర, రవి, బుధులు కలిసియుండిరేని వికలుడును, వాగ్మియుడును అగును.

గురు, చంద్ర, బుధ, రవులు కలిసి యుండిరేని నిర్ధనుడును, కృతఘ్నుడును అగును.

రవి, చంద్ర, గురు, శుక్రులు కలిసియుండిరేని ఉదక భూములయందు సంచరించువాడును, రాజపూజ్యుడును, భోగము కలవాడును అగును.

మఱియును రవి, చంద్ర, గురు, శనులు కలిసియుండిరేని విశాలములయిన నేత్రములు కలవాడును, అనేకులగు పుత్రులును, నానావిధములైన ధనములు గల వాడును, వారాంగనల కధిపతియు నగును.

శని, చంద్ర, రవి, శుక్రులు కలిసియుండిరేని బలరహితుడును, మిగుల భయము గలవాడును, కన్యాజనమును ఆశ్రయించుటయందును, ధనమునందును ఆశయనము నందును, ఆసక్తిగలవాడును అగును.

మఱియును, కుజ, రవి, బుధ గురువులు కలిసియుండిరేని బలముగల వడును, వివన్నుడును, సంచారశీలుడును అగును.

రవి, కుజ, బుధ, శుక్రులు కలిసి యుండిరేని పరస్త్రీల యందు ఆసక్తిగలవాడును, విషయములైన నేత్రములు గలవాడును, చోరబుద్ధి గలవాడును, బలము నశించినవాడును అగును.

మఱియును! రవి కుజ బుధ శనులు కలిసియుండిరేని సేనాధిపతియును, రాజులకు మంత్రియును, నీచకార్యములను చేయువాడును, భోగశీలుడును అగును.

రవి కుజ గురు శుక్రులు కలిసియుండిరేని రాజనముడును, మిగుల ప్రసిద్ధుడును, మిగుల పూజ్యుడును, ధనవంతుడును అగును.

గురు కుజ రవి శనులు కలిసి యుండిరేని ధనరహితుడును, భ్రాంతుడును, మిత్రులును బంధువులు కలవాడును అగును.

కుజ రవి శుక్ర శనులు కలిసియుండిరేని పరాభవమును పొందువాడును, కర్మరహితుడును, గుణవంతుడును అగును.

శుక్ర రవి బుధ గురువులు గలిసియుండిరేని ధనకీర్తులు గలవాడును, ముఖ్యుడును, ప్రధానుడును అగును.

గురు శని బుధ రవులు కలిసియుండిరేని కలహమును జేయువాడును, మానము కలవాడును, దురాచారము కలవాడును అగును.

శని బుధ రవి శుక్రులు కలిసియుండిరేని చక్కనిమోము కలవాడును, సత్యవ్రతాచారము కలవాడును అగును.

గురు చంద్ర బుధ కుజులు కలిసియుండిరేని రాజులకు ప్రియము చేయువాడును, మంత్రియును, కవియును, ప్రభుడును అగును.

చంద్ర కుజ బుధ శుక్రులు కలిసియుండిరేని యుత్తమురాలయిన భార్యయును, శ్రేష్ఠులగు పుత్రులు గలవాడును, ప్రాజ్ఞుడును, విరూపుడును, సుఖము కలవాడును అగును.

శని కుజ చంద్ర బుధులు కలిసియుండిరేని యిద్దరు తల్లులును యిద్దరు తండ్రులు కలవాడును, శూరుడును, అనేకమంది స్త్రీల యందాసక్తి కలవాడును అగును.

చంద్ర కుజ గురు శుక్రులు కలిసి యుండిరేని అధర్మ కుశలుడును, నిద్రాళువును, ధనమునందధికమైనయాతురత గలవాడును అగును.

గురు రవి కుజ చంద్రులు చేరియుండిరేని స్థిరమైన బుద్ధికలవాడును, శూరుడును, సుఖియును, పండితుడును అగును.

శుక్ర బుధ చంద్ర గురువులు కలిసియుండిరేని బధితుడును, విద్వాంసుడును, కీర్తి ధనములు కలవాడునగును.

చంద్ర శని బుధ గురువులు కలిసియుండిరేని అత్యధికమైన ధనముకల వాడును, బంధుప్రియుడును, ధార్మికుడును అగును.

చంద్ర బుధ శుక్ర శనులు కలిసియుండిరేని బహుజన ద్వేషియును, పరస్త్రీ పతియును అగును.

గురు చంద్ర శని శుక్రులు కలిసియుండిరేని సుఖరహితుడును, శ్రద్ధాదయలు లేనివాడును అగును.

కుజ బుధ గురు శుక్రులు కలిసియుండిరేని ధనము కలవాడును, నిందితుడును అగును.

బుధ గురు శని కుజులు కలిసియుండిరేని రోగియు, ధనరహితుడును అగును.

గురు శుక్ర శని బుధులు కలిసియుండిరేని అత్యధికమైన ధన విద్యలు కలవాడును, సత్స్వభావము కలవాడును అగును.

చంద్రుడున్న రాశి స్థానమునుండి దశమ స్థానమున నుండు చాతుర్గ్రహ యోగ నాడీ ఫలములు

చంద్రుడున్న రాశిస్థానమునుండి దశమస్థానమున రవి, కుజ, బుధ, గురు గ్రహములున్న జాతకుడు యుద్ధభటుడై తన శరీరముపై గాయములుండువాడును దయగలవాడును, అదృష్టవంతుడును, మంచి పనులు చేయువాడుగా యుండును.

చంద్రుడున్న స్థానము నుండి దశమ స్థానమున రవి, కుజ, బుధ, శుక్రుడున్న జాతకుడు ప్రింటింగు పనిపైనను, గృహనిర్మాణమునందును, లేక దండలు కట్టుటయందు ఆసక్తి గలవాడుగా యుండును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున రవి, కుజ, బుధ, శనియున్న జాతకుడు సంపదగలవాడును, యేనుగు వాహనము గలవాడగును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున రవి, బుధ, గురు, శుక్రుడున్న జాతకుడు మెత్తగా మాట్లాడువాడును, ఆక్షేపణగాయుండు తల్లి దండ్రులకు జన్మించినవాడును, వ్యవసాయము నీతిస్వభావము గలవాడగును.

చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున రవి, బుధ, గురు, శని గ్రహములున్న జాతకుడు మోసము చేయుటలో తెలివిగను, క్రూరము, తప్పులు చేయుటలో ఆసక్తి గలవాడగును.

చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున రవి, గురు, శుక్ర, శనియున్న జాతకుడు స్వాభావికముగా కోపము గలవాడును, మంచి అదృష్టము గలవాడును, పొలము సాగు చేయుట యందు ఆసక్తి గలవాడును, వాగ్ధాటి గలవాడగును.

చంద్రుడున్న స్థానమునుండి దశమ స్థానమున రవి, గురు, శుక్ర, శనియున్న జాతకుడు దేశదిమ్మరియును, పనికిమాలిన కార్యములయందు ఆసక్తి గల వాడగును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున కుజ, బుధ, గురు, శుక్రుడున్న జాతకుడు చురుకైనవాడును, తెలివిగలవాడును, పరాక్రమవంతుడై యుద్ధములో వోడించబడినవాడుగా యుండును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున కుజ, బుధ, గురు, శనియున్న జాతకుడు మందమతియును, యేపనినైనను సాధించువాడును, శత్రువులను వోడించువాడుగా యుండును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున కుజ, గురు, శుక్ర, శనియున్న జాతకుడు బలపరాక్రమ వంతుడును, సంపదగలవాడును, కుటుంబములో సౌఖ్యముగా యుండువాడగును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున బుధ, గురు, శుక్ర, శనియున్న జాతకుడు యితరులతో సంబంధములేనివాడును, సాధుస్వభావము గలవాడును, నీతిమంతుడును, తెలివిగలవాడును, అందరిచే ప్రేమించబడువాడుగా నుండును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున కుజ, బుధ, శుక్ర, శనియున్న జాతకుడు మంచి జ్ఞానము గలవాడును, సిపాయివంటి విశాలమైన భుజములు గలవాడుగా యుండును.

షరా :- పైన వివరించిన గ్రహములను శుభులు వీక్షించుచున్న జాతకునికి శుభము గల్గును. అట్లుగాక పాపగ్రహములు వీక్షించుచున్న జాతకునికి శుభము గలుగదు. లగ్నమునుండి గాని చంద్రలగ్నము నుండిగాని 3 లేక 6వ స్థానమున పాపగ్రహములున్న జాతకునికి శుభము గలుగును. అట్లుగాక లగ్నము లేక చంద్ర లగ్నము నుండి 8 లేక 12 స్థానములైన జాతకునికి సుభము గలుగదు. లగ్నము నందు పాపగ్రహములున్న తప్పక చెడుఫలములు సంభవించును. లగ్నము లేక చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున గ్రహమును బట్టిగాని లేక వర్గు అధిపతనిబట్టిగాని, యెవరు శక్తివంతులో వారినిబట్టి జాతకుని యొక్క వృత్తిని నిర్ణయించవలెను.

పంచగ్రహ యోగ నాడీ ఫలములు

రవి చంద్ర కుజ బుధ గురువులు కలిసియుండిరేణ యుద్ధము నందు మిగుల సామర్థ్యము కలవాడును, లోభియు, సమర్థుడును అగును.

శుక్ర కుజ రవి బుధ చంద్రులు కలిసియుండిరేని ధర్మమునందు శ్రద్ధలేని వాడును, పరుల కార్యముల యందు మిగుల నాసక్తి గలవాడును, బంధురహితుడును అగును.

కుజ చంద్ర రవి శని గురువులు కలిసియుండిరేని ఆశ గలవాడును, ప్రియమైన భార్యయొక్క వియోగముచేత దుఃఖించువాడును అగును.

కుజ చంద్ర రవి శని గురువులు కలిసియుండిరేని ఆశ గలవాడును, ప్రియమైన భార్యయొక్క వియోగముచేత దుఃఖించువాడును అగును.

చంద్ర కుజ రవి బుధ శనులు కలిసియుండిరేని అల్పాయుష్యము కలవాడును, జనులయందాశ కలవాడును, ధనార్జన పరుడును, కళత్ర పుత్రులు లేని వాడును అగును.

గురు చంద్ర శుక్ర శని రవులు కలిసియుండిరేని ఆకతాయియును, మాతాపితృ బంధుజనులచేత విడువబడినవాడును, నేరములు లేనివాడును అగును.

మఱియును, శని చంద్ర రవి శుక్ర కుజులు యేకముగనుండిన ధన ప్రభావ కుశలత్వములు లేనివాడును,పర భార్యలను పొందువాడును అగును.

చంద్ర రవి గురు బుధ శుక్రులు కలిసియుండిరేని మంత్రియును, ధనవంతుడును, బలకీర్తులు కలవాడును, సైన్యము కలవాడును అగును.

ఈ పంచగ్రహ యోగమున రవి బుధ చంద్ర గురు శనులు కలిసి యుండి రేని పరాన్నము తినువాడును, మిగుల భయము కలవాడును, అత్యధికముగా పాపమును చేయువాడును, భయంకరమైన వృత్తికలవాడును అగును.

బుధ శని చంద్ర శుక్ర రవులు కలిసియుండిరేని ద్రవ్యహీనుడును,దీర్ఘమైన యాకృతి గలవాడును, పుత్రులు పోయినవాడును, బహురోగములు కలవాడును అగును.

గురు చంద్ర శుక్ర రవి శనులు కలిసియుండిరేని మాటలయందును, జాలము చేయుటయందును సమర్థుడును, భార్యయందాసక్తి గలవాడును అగును.

మఱియును, రవి కుజ బుధ గురు శుక్రులు కూడియుండిన జాతకుడు నిశోకుడు, సేనాపతియు, అశ్వపతియు, స్త్రీ లోలుడు నగును.

కుజ గురు రవి బుధ శనులు కలిసియుండిరేని భిక్షాన్నమును తినువాడును, మలినమును మిగులు జీర్ణమును అయిన వస్త్రములు గలవాడును అగును.

శుక్ర శని గురు బుధ కుజులు కలిసియుండిరేని పూజ్యుడగు విద్యలయందు నిపుణుడును, వధ బంధనాఢ్యుడును, రోగియును అగును.

శని కుజ బుధ రవి శుక్రులు కలిసియున్న గ్రేష్టుడును, అత్యధికములైన దుఃఖ భయ రోగములు కలవాడును, ఆకలిచేత పీడింపబడినవాడును అగును.

కుజ చంద్ర గురు శుక్ర శనులు కలిసియున్న ప్రేష్యుడును, ధనరహితుడును, మలినమైన వేషముతో గూడుకొనిన వాడును, అతి మూర్ఖుడును, దొంగయును అగును.

గురు బుధ శని రవి కుజులు కలిసియుండిరేని యంత్రక్రియల యందును, సురతము నందును, ధాతువాదము నందును, బలమునందును, ప్రసిద్ధములైన కర్మములు కలవాడును అగును.

రవి గురు శుక్ర శని బుధులు కలిసియుండిరేని జ్ఞానియును, దేవగురువు వంటి సద్బుద్ధి గలవాడును, ధర్మశీలుడును, శాస్త్ర జ్ఞానము కలవాడును అగును.

చంద్ర బుధ గురు శుక్ర కుజులు కలిసి యుండిరేని సాధువును, సుఖము గలవాడును, బహుధన ప్రబలుడును, విద్వాంసుడును అగును.

చంద్ర బుధ గురు శుక్ర శనులు కలిసియుండిరేని సర్వస్థలముల యందును పూజ్యుడును, మెల్లకన్నులు గలవాడును, రాజ తుల్యుడైనను లేక మంత్రియైనను అగును.

షడ్గ్రహ యోగ నాడీ ఫలములు

సూర్య చంద్ర కుజ బుధ గురు శుక్రులు కలిసియుండిరేని తీర్థయాత్రలను చేయువాడును, అరణ్యగిరి ప్రదేశములయందు నివశించువాడును, స్త్రీ పుత్ర విత్తాదులు గలవాడును అగును.

శుక్ర చంద్ర రవి బుధ గురు శనులు గలిసియుండిరేని శిరోరోగము గల వాడును, ఉన్మాద ప్రకృతి గలవాడును, నిర్ధన ప్రదేశమునందుండువాడును, విదేశమును పొందువాడును అగును.

గురు బుధ రవి కుజ శుక్ర శనులు కలిసియుండిరేని సంచారశీలుడును, విద్వాంసుడును అగును.

చంద్ర బుధ కుజ శుక్ర శని గురువులు కలిసియుండిరేని తీర్థాటనము చేయువాడును, వ్రతియు అగును.

గురు కుజ చంద్ర రవి బుధ శనులు కలిసియుండిరేని దొంగయును, పరస్త్రీ రతుడును, కుష్ఠురోగము కలవాడును, బంధువులచేత దూషింపబడువాడును, పుత్ర రహితుడును, మూర్ఖుడును, విదేశమును పొందువాడును అగును.

కుజ రవి చంద్ర శుక్ర శని బుధులు కలిసియుండిరేని నీచుడును, అన్యుల కర్మముల యందాసక్తి గలవాడును, క్షయ పీనసార్తుడును, నింద్యుడును అగును.

శుక్ర శని కుజ రవి గురు చంద్రులు కలిసియుండిరేని మంత్రియై, కళత్ర ధన పుత్రుల వలన సంతోషము లేనివాడైనను, శాంతుడు అగును.

ఛాధక, వేధక, బంధక, ప్రతిబంధక యోగములు

ఏ భావమునకైనను, ద్వితీయమందున్న గ్రహము ఛాదక గ్రహ మనియు, తృతీయమందున్న గ్రహము వేధక మనియు, చతుర్థమందున్న గ్రహము బంధక మనియు, అష్టమమందున్న గ్రహము ప్రతి బంధక గ్రహ మనబడును. ఛాదక, వేధక గ్రహములు నైసర్గిక శుభులైన కొంతవరకు నా భావమునందు శుభము నిత్తురు. నైసర్గిక పాపులైన యెడల శుభము నివ్వరు. నైసర్గిక పాపులకు స్వక్షేత్రమైన యెడల పాపత్వము గలుగదు. చతుర్థమందున్న గ్రహము బంధక గ్రహము. ఈ గ్రహము నైసర్గిక శుభుడైన శుభుడుగను, నైసర్గిక పాపుడైన పాపిగనే యుండును. చతుర్థమందున్న గ్రహమునుబట్టి వ్యవహారాది చిక్కులు గలుగును. జైమినీ మహర్షి చతుర్థ సప్తమములందున్న నైసర్గిక పాపులను బట్టి కారాగారవాసము, రాజదండన మొదలగు కష్టములు నిర్ణయించియున్నారు. అష్టమ మందున్న గ్రహము నా భావ సంబంధమైన యోగమునకు ప్రతిబంధకము గలుగు జేయును. ఈ స్థానము గ్రహ వర్జితమై యుండుట మంచిది. నైసర్గిక శుభుల దశలలో గూడ యోగభంగము జేయకపోయినను కొన్ని చిక్కులు మాత్రము గలుగును. నైసర్గిక పాపులు కేవలము అవయోగము గూడ జేయుదురు. లగ్నాత్తు అష్టమమునందు నైసర్గిక పాపియున్న జాతకునకు నేకార్యము జేసినను దానికి అవరోధము లేక కార్యము నెరవేరదు.

పాచకాది యోగములను తెలుపు పట్టిక

	యోగ సంజ్ఞలు	రవి	చంద్ర	కుజ	బుధ	గురు	శుక్ర	శని
1	పాచక యోగము	6 శ	5 శు	2 ర	2 చ	6 శ	2 బు	3 శు
2	బోధక యోగము	7 కు	9 కు	6 చ	4 గు	8 కు	6 ర	11 చ
3	కారక యోగము	9 గు	11 శ	11 శ	5 శు	7 చ	12 గు	6 గు
4	వేధక యోగము	11 శు	3 ర	12 బు	3 కు	12 ర	4 శ	7 కు

జన్మ చక్రమునందు పై సంజ్ఞలను బట్టి రవియున్న స్థానము మొదలు 6వ స్థానమున శని యున్నను; చంద్రునికి 5వ స్థానమున శుక్రుడున్నను; కుజునకు 2వ స్థానమున రవియున్నను, బుధునకు 2వ స్థానమున చంద్రుడున్నను; గురునకు 6వ స్థానమున శనియున్నను; శుక్రునకు 2వ స్థానమున బుధుడున్నను; శనికి 3వ స్థానమున శుక్రుడున్నను పాచకయోగ మగును. ఈ విధమునసే పై పట్టికను బట్టి యితర యోగములను చూచుకొనవలెను.

పాచకయోగ గ్రహములు జాతకునికి రాజ్యలాభము, ధనలాభము, భూ లాభము, దేహపుష్టి, ఉత్సాహము, ధైర్యము, మిక్కిలి సౌఖ్యము గలిగించును.

బోధకయోగ గ్రహములు జాతకునికి విద్యావినోదము, కవిత్వము, తపస్సు, కీర్తి, రాజ్యప్రాప్తి, విశేషభాగ్యము, రాజపూజ్యము గలిగించును.

కారకయోగ గ్రహములు మిత్రగ్రహములతో గూడినప్పుడు మంచి ఫలములను, శత్రుగ్రహములతో గూడినప్పుడు దుష్టఫలముల నిచ్చును. కొంత కాలము భాగ్యము, మరికొంత కాలము భాగ్యహీనము, కుటుంబమునకు పీడ, కలహము, చోరాగ్నుల వలన భయము గలిగించును.

వేధకయోగ గ్రహములు జాతకునికి స్థానభ్రష్టము, విదేశగమనము, ధన వ్యయము, రాజ, చోర, అగ్ని, శత్రువుల వలన దుఃఖము గలుగును. ఈ యోగ గ్రహములు బలము గలవియై యన్యోన్య మిత్రత్వము గలిగియున్న శుభఫలములను అట్లుకాని యెడల విపరీత ఫలముల నిచ్చును.

మొదటి రెండు యోగముల యందు శుభఫలములు గలుగు ననియు, మిగిలిన రెండు యోగముల యందు నశుభ ఫలములు గలుగు ననియు తెలుసు కొనవలెను. పై పట్టికయందున్న అన్ని గ్రహములకు ఆయా సంఖ్య ననుసరించి పాచక బోధకాదులను తెలిసుకొన వలయును.

వివాహ నాడీఫల తంత్రము

వైధవ్య యోగములు

1. లగ్నమందు గాని సప్తమ స్థానమునందుగాని శని రాహువులు, కుజ రాహువులు, శని కుజ రాహువులు జేరియుండి, మఱిన్ని సప్తమ భాగ్యాధిపతులు గాని, గురువుగాని వీరలు నీచ అస్తంగత షష్ఠాష్టమ వ్యయస్థానముల యందుండి బలహీనులై పాపగ్రహముచే జూడబడినను, పాపగ్రహములతో చేరియుండినను, యిట్లుండి భాగ్యవ్యయస్థానములలో పాపులున్నను ఆ స్థానములను పాపులు జూచినను బాల్యమునందే వైధవ్య యోగము గలుగును.

2. సప్తమాధిపతి బలహీనుడై చెడిపోయి పాపగ్రహముచే జూడబడిగాన, కూడబడిగాని యుండి, సప్తమస్థానములో పాపగ్రహము యుండినను, ఆ స్థానమును పాపగ్రహము జూచినను, యిందులో గూడ గురువు గూడ బలహీనుడై ఉండిన యెడల బాల్యమునందే వైధవ్య యోగము గలుగును.

3. భాగ్యాధిపతి బలహీనుడై చెడిపోయి పాపగ్రహముచే జూడబడిగాని కూడబడిగాని యుండి, మఱియు భాగ్యస్థానములో పాపగ్రహముండినను, ఆ

స్థానమును పాపగ్రహము చూచినను, యిందులో గూడా గురువుగూడ బలహీనుడై యుండిన యెడల బాల్యమునందే వైధవ్యయోగము గలుగును.

4. చంద్ర, గురు, శుక్రులు బలహీనులై యుండి, చంద్ర రాహువులు, కుజ శుక్రులు, కుజ రాహువులు, గురు రాహువులు, గురు రాహువులు, శని రాహువులు, ఈ గ్రహములు జేరి యేకరాశిలో యున్న యెడల వైధవ్య యోగము గలుగును.

ఒక కన్యకు వివాహము జేయు ప్రయత్నించినపుడు ఆ కన్యయొక్క జాతకము నందు పై జెప్పబడిన బాల్య వైధవ్యయోగములు యున్న యెడల అట్టి కన్యకను ఉత్తమ దీర్ఘాయు నక్షత్రములైన

అశ్వని	కృత్తిక	ఉత్తర - 1
మఖ	ఆశ్లేష	అనూరాధ
మూల	పుబ్బ 1-3	శతభిషము

నక్షత్రముల యందు జన్మించిన పురుషున కిచ్చి వివాహము జేసిన యెడల నాకన్యకకు బాల్య వైధవ్య యోగములు ఖండితముగా తప్పిపోయి గట్టిగా దీర్ఘ సుమంగళి యోగము గలుగుచున్నది.

ధృవనాడి, బృహత్ సంహితనుబట్టి జాతకుని వృత్తి, ఉద్యోగ నాడి ఫల లక్షణములు

భూలోక స్వర్గలోక శ్రేయస్సు కొరకు మానవుని కర్మ మిక్కిలి ముఖ్యమై యున్నది. ఈ కర్మకు సంబంధించిన వృత్తి, ఉద్యోగము, కృషి, ఆజ్ఞ, కీర్తి, విద్య జీవనము మొదలగు తెలుపు రాజ్యభావము అతి ముఖ్యమైనది. జాతకుని వృత్తి, ఉద్యోగము మొదలుగా గలవి జాతకుని యే విధముగా అనుకూలించునది విచారించుటకు రాజ్య లేక దశమ భావముపై సూర్య చంద్రాదుల ప్రభావము, దశమాధిపతి, కారక గ్రహము వలన గ్రహించవలెను. గ్రహముల యొక్క స్థానబలము, స్వభావము, వీక్షణ తారాగణము నందుగల జాతకుని జన్మ నక్షత్ర స్వభావము, నైజము మొదలగు వానిని గూడ జాతకుని వృత్తి, ఉద్యోగము నిర్ణయించునపుడు విచారించవలెను. ఈ విషయము లన్నియు ధృవనాడి, బృహత్ సంహిత మొదలగు గ్రంథములందు వ్రాయబడి యున్నవి.

రాహు కేతువులు

ధృవనాడి ప్రకారము రాహువు శనిని పోలియుండు ననియు, కేతువు కుజునకు పోలి యుండునని చెప్పబడి యున్నది. శని మఱియు, కుజునికి చెప్పబడిన ఫలములనే రాహు కేతువులకు వర్తింప జేయవలెను.

రాహుకేతువుల యొక్క ఫలములు బృహత్ సంహితలో ఈ క్రింది విధముగా చెప్పబడి యున్నది.

రాహువు -

భూమిపైనను పర్వత శిఖరముల యందును కొండగుహలయందు నివశించు కొండజాతి వారు, కార్మికులు, సుగాలీలు, వికలాంగులు, కులమునకు అప్రతిష్ఠతెచ్చు వారు, క్రూర మనస్సు గలవారు, మర్యాదలేని మనుష్యులు, చోరులు, అబద్ధములు

పలుకు వారు, లంచగొండులు, లోభితనము గలవారు, కోపముగలవారు, పాప స్వభావము గలవారు, వంచకులు, సోమరులు, నిద్రమత్తు మొదలగునవి గలవారికి రాహువు అధిపతిగా యుండును.

కేతువు -

చైనాదేశవాసులు, కొండజాతివారు, తెలుపువర్ణము గలవారు, పల్లవులు, ధన వంతులు, అధిక వాంఛగలవారు, మనస్పూర్తిగా పనిజేయువారు, బలవంతులు, పర స్త్రీలయందు ఆసక్తిగలవారు, తర్కించువారు, సాధు స్వభావము, గర్వము, మొండితనము, ధర్మము విడనాడుట, యితరులను జయించుటయందు ఆసక్తి మొదలగు వానికి అధిపతిగా యుండును.

అంశలగ్నము రవి శుక్రులతో వీక్షించబడుచున్న జాతకుడు ప్రభుత్వో ద్యోగము చేయువాడగును.

అంశ లగ్నము నుండి దశమస్థానము బుధునితో వీక్షించబడినను లేక సంబంధించియున్న జాతకుడు ప్రభుత్వోద్యోగము పొందగలడు.

కుజ, శని, రవి గ్రహములు దశమస్థానము నందుండి శుభగ్రహములచే వీక్షించబడకయున్న జాతకుడు రోజువారీ కూలీతో జీవించును.

అంశ లగ్నమునందు శనియును, నీచస్థానమునందు శుక్రుడును, ద్వాదశ స్థానమునందు రవి చంద్రులున్న జాతకుడు రోజువారీ కూలీతో జీవించును.

దశమస్థానము నందున్న గ్రహములను యితర గ్రహములు వీక్షించుచున్న జాతకుడు రోజువారీ కూలీతో జీవించును.

తృతీయాధిపతి కేంద్ర లేక త్రికోణమునందున్నను, లేక లగ్న తృతీయాధి పతులు కలసియున్నను జాతకుడు వీరత్వము గలవాడగును.

అంశలగ్నమునందు శనియున్న జాతకుడు పేరుపొందిన పనియందుండి జీవించును.

షష్ఠాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు వంట చెఱకు లేక రాళ్ళ వ్యాపారము చేయును.

చంద్ర లగ్నమునుండి గురుడు ద్వితీయ లేక పంచమ స్థానమునందుండి అష్టమస్థానమున శుభ లేక పాపగ్రహములు చేరియున్న జాతకుడు మర్యాదలేని ఉద్యోగము నందుండును.

లగ్నాధిపతి దశమస్థానము నందును, శని ద్వితీయ లేక త్రికోణము నందును, అష్టమస్థానమున పాపగ్రహమున్న జాతకుడు నీచమైన ఉద్యోగము నందును, ప్రభుత్వోద్యోగ మైనను యొకప్పుడు నీచమైనదిగనే యుండును.

దశమ స్థానముపై శుభగ్రహ ప్రభావము అధికముగా యున్న జాతకుడు వ్యాపారము చేయువాడగును.

దశమస్థానమున బుధుడున్న జాతకుడు వ్యాపారియగును.

దశమాధిపతి లగ్నాధిపతితో సంబంధమొందియున్న జాతకుడు వ్యాపారము చేయువాడగును.

దశమస్థానమున లగ్నాధిపతియున్న జాతకుడు వ్యాపారము చేయువాడగును.

లగ్న, చతుర్థ, సప్తమ, యేకాదశ, పంచమ, నవమ స్థానముల యందెందైన దశమాధిపతి యుండి శుభగ్రహముచే వీక్షించబడుచున్న జాతకుడు వ్యాపారస్తుడగును.

నవాంశలో దశమస్థానమునందు రవియున్న జాతకుడు ప్రభువు లేక ప్రభుత్వము కొలువులో ఉద్యోగము చేయువాడగును.

లగ్నము యొక్క కేంద్ర స్థానమున రవియున్న జాతకుడు ప్రభుత్వ ఉద్యోగము చేయువాడగును.

లగ్నము యొక్క కేంద్రమునగాని లేక కోణమునందుగాని చంద్రుడున్న జాతకుడు ప్రభుత్వ ఉద్యోగము చేయువాడగును.

దశమాధిపతి యేకాదశ స్థానమునందుగాని లేక కేంద్రము నందుగాని ఉన్న జాతకుడు ప్రభుత్వ ఉద్యోగము చేయువాడగును.

లగ్నము నందుగాని లేక నాలుగవ స్థానమునందుగాని గురుడున్న జాతకుడు ప్రభుత్వ ఉద్యోగము చేయువాడగును.

చంద్రుడున్న స్థానమునందుండి దశమస్థానమున పాప గ్రహము లుండి, శుభ గ్రహములచే వీక్షించబడుచున్న జాతకుడు వైద్యుడును, పురోహితుడును, గణకుడును, యితరులను మోసము జేయు స్వభావము గలవాడుగా యుండును.

దశమాధిపతి శుభుడై శుభగ్రహముచే వీక్షించబడుచున్నను లేక వానిచే సంబంధ మొందియున్న జాతకుడు ఉత్తరవుల నిచ్చెడి అధికారమును పొందును.

దశమాధిపతి మృద్వంశయందుగాని లేక శుభాంశ యందుగాని యున్న జాతకుడు ఉత్తరువుల నిచ్చెడి అధికారమును పొందును.

దశమస్థానమునందు రవిగాని లేక చంద్రుడున్న జాతకుడు ఉత్తరువు లిచ్చెడి అధికారమును పొందును.

దశమాధిపతి శుభునితో కలసి—కేంద్రము నందున్నను లేక శుభునితో వీక్షించబడుచూ క్రూర షష్ఠంశయందున్న జాతకుడు ప్రభువులై ఉత్తరువులిచ్చెడి అధికారమును పొందును.

దశమాధిపతి శనియును, అష్టమాధిపతియును కలిసి కేంద్రమునను మరియు క్రూర అంశయందున్న జాతకుడు ఉత్తరువు లిచ్చుటలో క్రూరముగా యుండును.

దశమ స్థానమున రాహువు, గుళికుడున్న జాతకుడు ఆజ్ఞలిచ్చుటలో క్రూరముగా యుండును..

ద్వితీయ స్థానమున రాహువు లేక కేతువున్నను లేక నవమాధిపతి నీచను పొందిన గ్రహమైయున్న జాతకుడు ఆజ్ఞ లిచ్చుటలో క్రూరముగా యుండును.

ధ్రువనాడి బృహత్ సంహితను బట్టి జాతకుని రాజరిక నాడీఫల లక్షణములు

లగ్న, ద్వితీయ, చతుర్థాధిపతులు స్వక్షేత్రముల యందుండి, నవమాధిపతి లగ్నమునందున్న జాతకుడు సింహాసనము అధిష్ఠించువాడగును.

లగ్న, చతుర్థ, నవమాధిపతులు దశమస్థానము నందుండి బలముగలవారలై దశమాధిపతితో సంబంధ మొందియున్న జాతకుడు సింహాసనము అధిష్టించు వాడగును.

చతుర్థాధిపతి నవమస్థానము నందుండి, గురు శుక్రులు నాల్గవస్థానము నందున్నను, నవమస్థానాధిపతి కేంద్రము లేక పంచమ లేక నవమస్థానమునందున్న జాతకుడు సింహాసనము అధిష్టించువాడగును.

ద్వితీయాధిపతి కేంద్రమునందున్నను లేక ఉచ్చస్థానమునందుండి శుభ గ్రహముచే వీక్షించబడుచున్న జాతకుడు సింహాసనము అధిష్టించువాడగును.

శుభగ్రహములు కేంద్రస్థానముల యందునను, పాపగ్రహములు తృతీయ, షష్ఠాధిపతులతో కలిసియున్న జాతకుడు సింహాసనము అధిష్టించువాడగును.

ఆరుగ్రహములు తమ స్వస్థానముల యందున్నను, లేక రవి శుభ షడ్వర్గ నందున్న జాతకుడు, హోదాయందును, అభివృద్ధియందు రాజసమానుడగును.

గురు చంద్రులు పంచమస్థానము నందున్నను లేక వర్గోత్తమాంశ యందున్నను, లేక లగ్నమునందు చంద్రుడును, నాలుగవ స్థానమున గురుడును, దశమ స్థానమున శుక్రుడును, స్వక్షేత్రమునగాని లేక ఉచ్చస్థానమునగాని శని గ్రహమున్న జాతకుడు రాజ సమానుడగును.

దశమ, తృతీయ స్థానములమధ్య అన్ని శుభగ్రహములున్నను, లేక శుభ గ్రహములు కేంద్రమునందుగాని, పంచమ లేక నవమస్థానమునందుగాని యుండి, పాపగ్రహములు తృతీయ, షష్ఠ మరియు యేకాదశ స్థానమునందుండి లగ్నాధిపతి బలవంతుడై యున్న జాతకుడు రాజసమానుడగును.

యే గ్రహమైనా ఉచ్చక్షేత్రములయొక్క అధిపతి నీచస్థానమునందున్నను లేక చంద్రుని ఉచ్చక్షేత్రముయొక్క అధిపతి నీచక్షేత్రమైన కేంద్రమునందున్న జాతకుడు రాజసమానుడగును.

లగ్నముగాక బలవంతుడైన చంద్రుడు కేంద్రము లేక పంచమ, లేక నవమ స్థానమునందుండి గురుడు లేక శుక్రునితో వీక్షించబడుచున్న జాతకుడు రాజసమానుడగును.

లగ్నమునందు నీచనొందిన గ్రహములు నవాంశయందు ఉచ్చస్థానముల యందున్న జాతకుడు రాజసమానుడగును.

లగ్నస్థానమున గురుడుండి, బుధగ్రహము కేంద్రమునందుండి నవమాధి పతితో వీక్షించబడుచున్న జాతకుడు రాజసమానుడగును.

దశమాధిపతి అంశలో ఉచ్చస్థానమునందును, లేక మిత్రాంశయందును లేక పారవతాంశయందున్న జాతకుడు రాజసమానుడగును.

గురుడు నీచయందుండి, నవమాధిపతి లగ్నమునందుండి, అష్టమస్థానము శుభాంశయైయున్న జాతకుడు రాజసమానుడగును.

ద్వాదశ స్థానమున గురుడును, లాభస్థానమున శనియును, పంచమాధిపతి రవియైయున్న జాతకుడు రాజసమానుడగును.

ఆరు గ్రహములు తమ ఉచ్చస్థానములయందున్న జాతకుడు చక్రవర్తి యగును.

దశమాధిపతి పంచమస్థానమును, చతుర్థాధిపతి దశమస్థానమునందుండి, పంచమ నవమాధిపతులు వీక్షించుచున్న జాతకుడు చక్రవర్తి యగును.

సప్తమ కేంద్రము మినహా యితర కేంద్రములయందు పంచమ, నవమాధి పతులుండి లగ్నాధిపతితో సంబంధమొందియున్న జాతకుడు చక్రవర్తి యగును.

చంద్రుడున్న స్థానము నుండి తృతీయస్థానమున రవి, శని యుండి నాల్గవ స్థానమున బుధ, శుక్రులును, చంద్రునకు యేకాదశస్థానమున గురుడున్న జాతకుడు మహారాజు అగును.

లగ్నమున గురుడును, నాలుగవ స్థానము లేక సప్తమ స్థానమున రవియును, వక్రించియున్న శుక్రుడు పంచమ స్థానమునందున్న జాతకుడు మహారాజు అగును.

మేషరాశి యందు రవి గురుడును, దశమస్థానమున కుజుడును, చంద్ర, బుధ, శుక్రులు నవమస్థానమునందున్న జాతకుడు మహారాజు అగును.

కన్యాలగ్నమై, తృతీయస్థానమున కుజుడును, గురుడు మీనమునందును, రవి కుజులు వృశ్చికమునందున్న జాతకుడు మహారాజు అగును.

నవమస్థానమున శనియును, కుజుడు ఉచ్చయందును, శుక్ర, బుధ, గురులు, పంచమస్థానమునందున్న జాతకుడు మహారాజు అగును.

అన్ని గ్రహములు చరరాశులయందున్న జాతకుడు మహారాజు అగును.

తృతీయస్థానమున శనియు, షష్ఠస్థానమున కుజుడును, దశమస్థానమున శుక్రుడును, రవి ఉచ్చయందు నవమస్థానమునందున్న జాతకుడు మహారాజగును.

పంచమాధిపతి బలవంతుడై కేంద్రమునందు నవమ, దశమాధిపతులతో కలసియున్న జాతకుడు మహారాజు అగును.

దశమాధిపతి దేవలోకాంశయందుండి, లగ్న నవమాధిపతులు పారవతాంశ యందును, లాభస్థానాధిపతి గోపురాంశయందున్న జాతకుడు మహారాజు అగును.

నాలుగు స్థానములైన వృషభము, మీనము, వృశ్చికము, కన్యరాశుల యందు అన్ని గ్రహములున్న జాతకుడు మహారాజు అగును.

అన్ని గ్రహములు సింహ, మిథున, ధనుస్సు, కుంభరాశుల యందున్న జాతకుడు మహారాజు అగును.

అన్ని గ్రహములు అయిదు స్థానములైన ధనుస్సు, కన్య, తుల మకరము, సింహరాశులయందున్న జాతకుడు మహారాజు అగును.

అన్ని గ్రహములు మేష, మిథున, సింహ, వృశ్చిక, ధనుస్సు, కుంభ, మీనరాశుల యందున్న జాతకుడు మహారాజు అగును.

అన్ని గ్రహములు కర్కాటక, మిథున, కన్య, ధనుస్సు, మీనములందున్న జాతకుడు మహారాజగును.

రవి, శుభషడ్వర్గు లేక కేంద్ర, లేక లాభ, లేక పంచమ లేక నవమ స్థానమునందున్న జాతకుడు రాజవంశమునందు పుట్టిన రాజుఅగును. లేదా మంత్రి యగును.

పంచమ, నవమాధిపతులు, పరివర్తన జెందియున్న జాతకుడు పై ఫలములనే పొందును.

5-9-10-1 స్థానాధిపతులు కలిసియున్ననను లేక చంద్రుడున్న స్థానము నుండి దశమస్థానాధిపతి బలవంతుడై కేంద్రమునందుగాని, నవమ లేక ద్వితీయ స్థానమునందున్న జాతకుడు రాజుగాని లేక మంత్రిగాని యగును.

కనీసము యొక్క గ్రహమైనా ఉచ్ఛయందుండి మిత్రగ్రహముచే వీక్షించ బడిననూ లేక నవమాధిపతి ధనుస్సు లేక మీనరాశి యందుండి, దశమస్థానమున శుక్రుడుండి, పంచమాధిపతిచే వీక్షించబడిననూ లేక గురు శుక్రులు నాలుగవ స్థానమునందున్నను; లేక చంద్ర గురులు కర్కాటకము నందున్నను, చంద్ర బుధులు కన్య యందున్ననూ, లేక గురు శుక్రులు నాలుగవస్థానమునందున్నను; లేక రవి తన ఉచ్ఛ క్షేత్రము నందుండి బలమైన శనితో కలిసియున్ననూ; గురు శుక్రులు ఉచ్ఛయందున్ననూ; లేక కేంద్ర లేక నవమస్థానముల యందున్న జాతకుడు రాజుగాని మంత్రిగాని యగును.

అన్ని గ్రహములు 1-2-7-12 స్థానములయందున్ననూ; లేక నాలుగవ స్థానాధిపతి, పంచమ, నవమ, కేంద్రములలో సప్తమ కేంద్రము మినహా యితర కేంద్రముల యందున్ననూ; గురుడు ఉచ్ఛయందున్నను, శుక్రుడు కేంద్రము లేక దశమస్థానమునందున్ననూ; దశమాధిపతి కేంద్ర, పంచమ, నవమస్థానము నందుండి శుభ గ్రహముచే వీక్షించబడుచున్నను; నవమాధిపతి శుభగ్రహముతో కలిసి పంచమ స్థానము నందుండి, పంచమాధిపతి ధనుస్సు రాశియందున్ననూ; లేక ద్వితీయా ధిపతి పారవతాంశ యందుండి శుభగ్రహముచే వీక్షించబడుచుండి, నవమాధిపతి (చంద్రస్థానము నుండి) దేవలోకాంశ యందున్నను, లగ్నాధిపతి నవమస్థానము నందున్నను; దశమాధిపతి లగ్నమునందున్నను జాతకుడు రాజుగాని మంత్రిగాని యగును.

రవి చంద్రులు లగ్నమునందున్నను, కుజుడు దశమస్థానమునను, శని లాభ స్థానమునను, గురుడు ధనుస్సు రాశియందున్నను; లేక కుంభ కర్కాటకములలో నొకటి లగ్నమై శుక్రుడు స్వస్థానమునను, చంద్రుడు నవమ స్థానము నందున్నను లేక లగ్నమున శనియుండి గురుడు నాలుగవస్థానమునను రవి చంద్రులు దశమస్థానమునను, బుధ, కుజ, శుక్రుడు లాభస్థానము నందున్నను లేక చంద్ర, గురు, శని, వరుసగా దశమ, లాభ లగ్నస్థానముల యందును, బుధ, కుజులు, ద్వితీయస్థానమునను, శుక్ర, రవి నాలుగవస్థానమునందున్నను లేక గురుడు గోపురాంశ యందు పంచమాధిపతితో కలసి బలవంతుడై యున్న జాతకుడు రాజు వంశీకుడైన రాజుగను, యితర వంశము నందు జన్మించిన మంత్రిగా యుండును.

నవాంశ చక్రమున దశమస్థానము వివిధ రాశులయందున్నపుడు జాతకుని వృత్తి, ఉద్యోగ నాడీ ఫల లక్షణములు

నవాంశ చక్రమునందు దశమస్థానము మేషరాశియైయున్న జాతకుడు తోటమాలి, నర్సు, వ్యవసాయదారుడు, కెమిష్టు, వ్యాపారి, రాజనీతికుశలుడు, సూర్యుని మొక్కువాడుగా యుండును.

వృషభరాశియై యున్న జాతకుడు వాహనములు, పక్షులు లేక పశువుల వలన జీవించును. కరువుకాటక ప్రదేశములలో ధాన్యము అమ్ముకొని లాభము పొందు చుండును.

దశమ నవాంశ మిథునమైయున్న జాతకుడు వ్రాయుట వలన సంపాదించు వాడును, లేక లెక్కలు కట్టుట లేక రత్నముల వలనను, శంఖముల వలనను, గవ్వలవలనను, లేక నావలలో సేవజేయుట వలనను లేక వ్యాపారము వలన జీవనము చేయుచుండును.

దశమ నవాంశ కర్కాటకమై యున్న జాతకుడు వడ్రంగము, యింజనీరింగు పనులు, వేట, రత్నముల వ్యాపారము, ముళ్ళు, కెమికల్ పనులు, విదేశ సంచారము గలవాడగును.

దశమనవాంశ సింహరాశియైయున్న జాతకుడు వెండి, బంగారము, రవ్వలు, వ్యవసాయము, బియ్యము మొదలగు వానితో వ్యాపారము చేయువాడగును.

దశమనవాంశ కన్యారాశియై యున్న జాతకుడు మోటారు ట్రాన్స్‌పోర్టు లేక కంసాలిపని, లేక రంగుపనిచేయుట, సంగీతము, వస్త్రముల వ్యాపారిగా యుండును.

నవాంశచక్రము నందు దశమస్థానము తులా రాశియైయున్న జాతకుడు జ్యోతిష శాస్త్రజ్ఞుడును, దొంగనాణ్యములు లేక సీసమును బంగారముగా మార్చు వాడును, వ్యాపారియును, కొట్టుపెట్టుకొనువాడును, పాలకు నీళ్ళకు సంబంధించిన పదార్థములను అమ్ముట సంభవించును.

దశమ నవాంశ వృశ్చికరాశియై యున్న జాతకుడు స్త్రీల కొరకు సంపదను కూడబెట్టును. వ్యవసాయమునందు మక్కువ, ప్రభువు సేవచేయుట, పాపపు స్వభావము, వెండి బంగారు గనులలో సేవజేయుట, బంగారు, వెండివ్యాపారము లేక ధాన్యముతో వ్యాపారము జేయువాడగును.

దశమ నవాంశ ధనుస్సురాశియై యున్న జాతకుడు మంత్రిగను, ప్రాకారములు, రేవులు రక్షించువాడును, గుఱ్ఱములు, ఆవులను కాపాడువాడును, కలప వ్యాపారిగను, యంత్రములు మరమత్తు చేయువాడుగను, లెక్కలగుమస్తాగను, లేక డాక్టరుగను యుండును.

దశమ నవాంశ మకరరాశియైయున్న జాతకుడు రత్నముల వ్యాపారమును, వడ్రంగము, వనములు పెంచువాడుగను, లేక కెమికల్ పదార్థముల వ్యాపారము చేయువాడగును.

దశమ నవాంశ కుంభరాశియై యున్న జాతకుడు తుపాకులు, మందుగుండు సామగ్రి తయారు చేయువాడుగను, చోరత్వము గలవాడును, స్త్రీలకు సేవజేయువాడును, మోతమోయువాడుగా నుండును.

దశమ నవాంశ మీనరాశియైయున్న జాతకుడు తన జీవనము ఆయుధముల వలనను, తోటపనులు చేయుటవలనను, గుజ్జముల వ్యాపారము వలన గడుపుకొనును.

లగ్నము నుండి దశమ స్థానమున వివిధ గ్రహములున్నపుడు జాతకుని జన్మనాడీ ఫల లక్షణములు

దశమ స్థానమున రవియున్న జాతకునికి సంపద తండ్రివలనను, చంద్రుడున్న తల్లివలనను, కుజుడున్న శత్రువులవలనను, బుధుడున్న మిత్రుని వలనను, గురుడున్న సోదరుని వలనను, శుక్రుడున్న స్త్రీలవలనను, శనియున్న సేవకుల వలన సంక్రమించును. జాతకునియొక్క సంపదను లగ్నము నందున్న గ్రహముల బలమును బట్టియును లేక ద్వితీయ లేక లాభస్థానము నందున్న గ్రహముల బలమునుబట్టి గ్రహించవలెను.

లగ్నము నుండి దశమస్థానమున రవి, కుజుడున్న జాతకుడు పనికిరాని పనులలో చేరువాడును, భయములేనివాడును, వికలాంగుడును, ప్రభుత్వములో ఉద్యోగము చేయువాడుగా యుండును.

రవి, చంద్రులు దశమస్థానమునందున్న ప్రపంచమంతయు పేరుప్రతిష్టలు గలవాడును, రాజరికము గలవాడగును.

రవి గురులు దశమస్థానమునందున్న జాతకుడు జనులచే గౌరవింపబడు వాడును, రాజరికము పొందుటకు అవకాశము గలవాడుగా నుండును.

రవి, శుక్రులు దశమ స్థానము నందున్న జాతకుడు మంత్రిగా నుండు వాడును, ప్రజాకార్యములలో ఆసక్తిగలవాడును, విద్య, శాస్త్రముల యందు నైపుణ్యము గలవాడును, తెలివి, సంపద గలవాడుగా యుండును.

రవి, శనులు, దశమస్థానమునందున్న జాతకుడు బానిసయు, విదేశములకు వెళ్ళు వాడును, ప్రభువుచే యివ్వబడిన ధనము గలవాడును, గృహములు గల వాడును అగును.

చంద్ర, శుక్రులు దశమస్థానమునందున్న జాతకుడు తెలివి గల వాడును, రాజుకు మంత్రిగా యుండి సలహాలు యిచ్చువాడగును.

దశమస్థానము నందున్న చంద్రుడు, కుజునితోగాని, శనితోగాని వీక్షించ బడినను లేక సంబంధమొందియున్న జాతకుడు యొక యుద్ధ దళమునకు అధిపతిగా యుండును.

కుజ, బుధులు లగ్నమునకు దశమ స్థానమునందున్న జాతకుడు యొక సేనకు అధిపతిగాయుండుట, క్రూరస్వభావము, వెనుక నుండి హానిగలిగించుట, ప్రభువుచే మెప్పుపొందుట, విలాసభోగములు గలవాడగును.

కుజ గురుడు లగ్నమునకు దశమస్థానము నందున్న జాతకుడు రాజరికమును పొందువాడుగా నుండును. ధనము గలవాడును, యేపనియందైనను కళా నిపుణత్వము గలవాడును, బంధువులు, సేవకులతో సౌఖ్యముగా నుండు వాడును, గొప్పగా గౌరవింప బడువాడుగా నుండును.

కుజ, శుక్రులు లగ్నమునకు దశమ స్థానము నందున్న జాతకుడు తెలివి గలవాడును, విలువిద్యలో నిపుణుడును, ధనముగలవాడును, మంచివస్త్రములు గల వాడును, మంత్రియును ప్రసిద్ధి కెక్కిన వాడుగా యుండును.

కుజ, శనులు లగ్నమునకు దశమస్థానము నందున్న జాతకుడు ప్రభువు వలన ధనము సంపాదించువాడును, నేరములు చేయుట వలన ప్రభుత్వముచే దండింపబడువాడును, అబద్ధములు పల్కువాడుగా నుండును.

బుధ, గురులు లగ్నమునకు దశమస్థానమునందున్న జాతకుడు మంత్రిగాని లేక ప్రభువుగాని కావచ్చును.

శుక్ర, శనిగ్రహములు దశమస్థానమునందున్న జాతకుడు సౌఖ్యమునకు, దుఃఖమునకు దూరముగా యుండువాడును, ప్రతిష్టగలవాడును మెచ్చుకొనదగిన పనులు చేయువాడును, మంత్రి లేక సలహాదారు, మరియు యితరుల కంటె గొప్పగా యుండును.

లగ్నమునుండి దశమ స్థానాధిపతి యున్న అంశనాథుడు సూర్యుడై యున్న జాతకుని వృత్తి, వైద్యము, పరిమళ ద్రవ్యము, బంగారము, ఉన్ని, ముత్యము, రత్నము, దలారి, రాయబారి, రోగనిరోధము, రసాయనము, నాట్యము.

అంశనాథుడు చంద్రుడైన జాతకుని వృత్తి, ఉపాధ్యాయుడు, ముత్యము, పగడము, వ్యవసాయము, ఎరువు, అశ్వము, ప్రభుత్వోద్యోగము, స్త్రీ వలన అదాయము.

అంశనాథుడు కుజుడై యున్న జాతకుని వృత్తి బంగారము, కత్తి, చక్రము, గొడ్డలి, పోలీసు ఉద్యోగము, మందుల డాక్టరు, రైలుయింజను డ్రైవరు, బియ్యము మిల్లు డ్రైవరు, వంటపని లేక వాని బలముపై ఆధారపడి యున్న ఉద్యోగము.

అంశనాథుడు బుధుడైయున్న జాతకుని వృత్తి కంపోజింగు, టైపు, షార్టుహాండు, లెక్కలు, యంత్రము, పద్యము, రంగుపని, పుస్తకములు, బొమ్మలు, బాణసంచ, పూలదండలు, పరిమళ ద్రవ్యములు.

అంశనాథుడు గురుడైయున్న జాతకుని వృత్తి దైవారాదన, బ్రాహ్మణ మరియు పండితభక్తి, బంగారము, ఉప్పు, సిరా, యేనుగు, న్యాయము, చందా, పవిత్ర జలము, ఉపవాసము, మఠసేవ.

అంశనాథుడు శుక్రుడైయున్న జాతకుని వృత్తి నవరత్నములు, వెండి, యినుము, గోవులు, నాణ్యమైన గేదెలు, బంగారము, యేనుగు, గుఱ్ఱముల వ్యాపారము.

అంశనాథుడు శనియైయున్న జాతకుని వృత్తి తిరుగుడు యేజంటు, తపాలా, కసాయి, సర్కస్, బరువులమోత, పనికిమాలిన ఉద్యోగము.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున వివిధ గ్రహము లున్నపుడు జాతకుని వృత్తి, ఉద్యోగ నాడీ ఫల లక్షణములు

జాతకుని వృత్తి చర్చించునపుడు శక్తివంతమైన లగ్నమునుండి గాని లేక శక్తివంతమైన చంద్రుడున్న స్థానము (యేది శక్తివంతమైన ఆ స్థానము నుండి 10 వ స్థానము) నుండి పదవస్థానము యొక్క స్వభావము, నైజమును బట్టి నిర్ణయించ

వలెను. దశమస్థానాధిపతి బలవంతుడై యున్న జాతకుడు తన వృత్తి యందు అభివృద్ధి చెందును. అట్లుగాక దశమస్థానాధిపతి బలహీనుడై యున్న జాతకుడు తన వృత్తిని గోల్పోవును.

లగ్నము నుండి దశమస్థానమున చంద్రుడున్న జాతకుడు ఏ కార్యము మొదలు పెట్టినను ఆ కార్యము నిర్విఘ్నముగా కొనసాగును.

చంద్రుడున్న స్థానమునుండి దశమస్థానమున రవియున్న జాతకుడు యుద్ధ భటుడును ధైర్య సాహసములు గలవాడును, సంపదగలవాడును, నీతిమంతుడును, బలమైన అవయవములు గలవాడును, ఉదార స్వభావము గలవాడును, ప్రభువును, ప్రజలచే మొక్కబడువాడును, కావలసినంత సంపద గలవాడుగా నుండును.

చంద్రుని నుండి దశమస్థానమున కుజుడున్న మూర్ఖపు పట్టుదలతో కూడిన వాడును, విదేశములయందు నివసించువాడును, గొంతెమ్మ కోర్కెలుకోరువాడును, క్రూరుడును, వేటాడువాడుగా యుండును.

చంద్రుని నుండి దశమ స్థానమున బుధుడున్న జాతకుడు పండితుడును శాస్త్రజ్ఞానము గలవాడును, ప్రభువుచే ప్రేమించబడువాడును, చేతిపనులయంద ప్రావీణ్యము గలవాడును, సృజనశక్తి గలవాడగును.

చంద్రునివద్ద నుండి దశమస్థానమున గురుడున్న జాతకుడు ప్రతిపని యందు నిపుణత గల్గి మంచి ఫలితములు పొందును. మంత్రి కావచ్చును. ధర్మ కార్యములకు కట్టుబడి యుండుట, పనులయందు నీతిగల్గి యుండుట, ప్రతిష్ఠ సంపద గలవాడుగ యుండును.

చంద్రుని వద్దనుండి దశమస్థానమున శుక్రుడున్న జాతకుడు అదృష్టము, ఉదారము, సంపద, దయ, ప్రభువుచే ఆదరించబడుట, ప్రతి పని సక్రమముగా నెరవేర్చు వాడుగా యుండును.

చంద్రునివద్ద నుండి దశమస్థానమున శనియున్న జాతకుడు రోగము, పేదరికము, విచారము, సంతానహీనము, ప్రతి పనియందు పిరికితనము గలవాడగును.

చంద్ర లగ్నము నుండి దశమస్థానమున రవి, కుజులున్న జాతకుడు సేవకుడును, ఆశ, గర్వము గలవాడును, జ్యోతిషము, ఇంద్రజాలమునందు నేర్పరిగా యుండును.

చంద్రుని వద్దనుండి దశమస్థానమున రవి బుధులున్న జాతకుడు వస్త్రముల యందు అభిమానము, నీళ్ళతో పనిచేయుచూ జీవించుచుండును. వర్తకుడై వుండవచ్చును.

చంద్రునివద్దనుండి దశమస్థానమున కుజ, బుధులున్న జాతకుడు విలుకాడును, విలువిద్యవలన సంపాదించువాడును, వీరుడును, క్రూరుడును, దయలేని స్వభావము గలవాడగును.

చంద్రుని వద్ద నుండి దశమ స్థానమున కుజ గురులున్న పతాలమునకు అధిపతిగను, స్నేహితుల ద్వారా ధనము ఆర్జించుటయు, అదృష్టముగలవాడగును.

చంద్రునివద్ద నుండి దశమస్థానమునపై గ్రహములేయున్న జాతకుడు విదేశముల యందుండువాడును. బంగారు, రత్నముల వ్యాపారమువలన జీవించువాడును. స్త్రీ జనముతో అంటిపెట్టుకొని యుండువాడగును.

చంద్రుని వద్ద నుండి దశమస్థానమున కుజ శనులున్న జాతకుడు మూర్ఖపు పట్టుదల గలవాడును. రోగియు, మనస్సు గలవాడును, శ్రమపడి పనిచేయు వాడుగా నుండును.

చంద్రుని వద్దనుండి దశమస్థానమున బుధ గురులున్న జాతకుని భాగ్యవంతునిగను, ప్రభువుచే పూజింపబడువాడును, కులపతిగను, వేదాంతిగను, ప్రతిష్ఠగలవాడుగా యుండును.

చంద్రునివద్ద నుండి దశమస్థానమున బుధ శుక్రులున్న జాతకుడు స్నేహితుల వలనను, తన భార్యద్వారా పొందిన కట్నము వలన సౌఖ్యము పొందును. నేర్పుగలవాడై ప్రభువుకు మంత్రిగను, లేక దేశాధిపతిగా నుండును.

చంద్రునివద్ద నుండి దశమ స్థానమున బుధ శనిగ్రహములున్న జాతకుడు కుమ్మరిగను, అందరికి తెలిసిన వాడును, కులములో గురువుగను, రచయితగను, లేక రంగుపనివానిగా యుండును.

చంద్రుడున్న రాశి స్థానమునుండి దశమస్థానమున గురు శుక్రులున్న జాతకుడు విచారములేని మంచి మనిషిగను, ప్రతి పనియందు నిపుణుడును, ప్రభుత్వములో గొప్ప ఉద్యోగిగను, బ్రాహ్మణుల నాయకుడుగను, నేర్పు గురువుగా నుండును.

చంద్రుడున్న స్థానము నుండి దశమస్థానమున గురు శనియున్న జాతకుడు లోభియును, యితరులకు దుఃఖము గలిగించువాడును, గట్టి మనస్సు గలవాడుగా యుండును.

చంద్రుడున్న స్థానము నుండి దశమస్థానమున శుక్ర, శనియున్న జాతకుడు రంగుపని చేయువాడును, వైద్యుడును, అద్దకము పనిచేయు వాడును, మిల్లు యజమానియును, సాంబ్రాణి అత్తరు అమ్మువానిగా యుండును.

ఫలా :- పైన వివరించిన గ్రహములను శుభులు వీక్షించుచున్న జాతకునికి శుభము గలుగును. అట్లుగాక పాపగ్రహములు వీక్షించుచున్న జాతకునికి శుభము గలుగదు. లగ్నమునుండి గాని చంద్రలగ్నము నుండిగాని 3 లేక 6వ స్థానమున పాపగ్రహములున్న జాతకునికి శుభము గలుగును. అట్లుగాక లగ్నము లేక చంద్ర లగ్నము నుండి 8 లేక 12 స్థానములైన జాతకునికి శుభము గలుగదు. లగ్నము నందు పాపగ్రహములున్న తప్పక చెడుఫలములు సంభవించును. లగ్నము లేక చంద్రుడున్న స్థానము నుండి దశమస్థానమున యున్న గ్రహమును బట్టిగాని లేక వర్గు అధిపతినిబట్టిగాని, యెవరు శక్తివంతులో వారినిబట్టి జాతకుని యొక్క వృత్తిని నిర్ణయించవలెను.

జాతకుని పూర్వ జన్మ వృత్తాంతము

జనన కాలమున సూర్యచంద్రులలో బలవంతుడైన గ్రహముతో గూడిన ద్రేక్కాణమునకు అధిపతి యే గ్రహమో ఆ గ్రహమునకు చెప్పబడు లోకము నుండి యిచ్చుటకు వచ్చెనని గ్రహించవలెను. ఆ ద్రేక్కాణమునకు అధిపతి గురుడైన దేవలోకము నుండియు, చంద్ర శుక్రులలో నొకరైన పితృలోకము నుండి వచ్చెననియు, రవి అంగారకులలో నొక గ్రహమగు నెడల తిర్యల్లోకము నుండి వచ్చెననియు, శనైశ్చర, బుధులలో నొకడైన యెడల నరక లోకము నుండి వచ్చి జనించెనని చెప్పవలయును. ఆ గ్రహము యుచ్చరాశి యందుండు నెడల జాతకుడు పూర్వ జన్మమున శ్రేష్ఠుడై యుండెననియు, నీచరాశి గతుడైన యెడల పూర్వజన్మమున నీచుడై యుండెననియు, యుచ్చనీచరాశుల మధ్యమమున నుండు నెడల జాతకుడు గొప్పవాడుగా గాక తక్కువ వాడుగా గాక మధ్యముడై యుండెనని గ్రహించవలెను.

జననకాలమున లగ్నమునకు షష్ఠ, సప్తమ, అష్టమ స్థానముల యందు గ్రహములు లేకుండు నెడల ఆ భావము లందు యే ద్రేక్కాణములగునో యందు బలవంతమగు గ్రహసంపద లోకము నుండి వచ్చి జన్మించెనని గ్రహించవలెను. ఆ స్థానములందు షష్ఠ, సప్తమ, అష్టమ స్థానము లందుగాని, యందొక స్థానము నందుగాని గ్రహముండునెడల ఆ గ్రహమునకు సంబంధించిన లోకము నుండి వచ్చి జన్మించినట్లు గ్రహించవలయును. అందులో బలాధిక గ్రహము ననుసరించి చెప్పవలయును. షష్ఠమమునగాని, సప్తమమునగాని, అష్టమమునగాని, కేంద్రములందు గాని, బృహస్పతి తన యుచ్చక్షేత్రమున జన్మించిన వానికి మోక్షము ప్రాప్తించును. మీనరాశి జన్మరాశియైనచో శుభగ్రహ నవాంశయందు బృహస్పతియు తక్కిన గ్రహములు బలహీన మగుచో నప్పుడు పుట్టిన వానికి మోక్షము గలుగును.

జనన కాలమునకు లగ్నద్రేక్కాణమునకు యిరువది రెండవ ద్రేక్కాణము తదధిపతియు, అష్టమస్థానము దాని కధిపతియు, కేంద్రస్థానములు, షష్ఠస్థానము, బృహస్పతి ఈ మొదలగు బలములు సమస్తము పరిశీలించి జాతకునకు మరణానంతరముగాని, జన్మపూర్వమునకుగాని యే లోకము నుండి వచ్చినవాడో గ్రహించి ఆ విషయము నిర్ణయించి జాతకునకు చెప్పవలయును.

ద్రేక్కాణ మనగా రాశిని 3 సమభాగములు చేయగా ఒక్కొక్క భాగము 10 భాగల ప్రమాణ మగును. మొదటి భాగమునకు ఆ రాశ్యాధిపతియే ద్రేక్కాణాధిపతి, రెండవ భాగమునకు ఆ రాశికి పంచమ రాశ్యాధిపతి ద్రేక్కాణాధిపతి, మూడవ భాగమునకు ఆ రాశికి నవమ రాశ్యాధిపతి ద్రేక్కాణాధిపతి యగును.

జాతకుని మరణానంతరము పరలోక ప్రాప్తి నాడీఫల విశేషములు

జాతకుని మరణానంతరము దైవసంకల్పము వలన జేరు స్థానము, ద్వాదశ స్థానమునందున్న శక్తివంతమైన గ్రహమును బట్టియును, మఱియు ద్వాదశాధిపతిని

బట్టిగూడ నిర్ణయించవచ్చును. అష్టమస్థానమున రవి చంద్రులున్న జాతకుడు మరణానంతరము కైలాసమును, కుజుడున్న భూమి యందును, బుధుడున్న వైకుంఠమును, గురుడున్న దేవ లోకమును, శుక్రుడున్న స్వర్గలోకమును జేరును. అష్టమస్థానమున శనియున్న జాతకుడు మరణానంతరము యమలోకమును జేరును.

ద్వాదశ స్థానమునందు అష్టమాధిపతి శని రాహుకేతువులతో గలసి యుండెనేని జాతకుడు దుర్గతిని పొందును. షష్ఠాధిపతిచేత జూడబడినపుడు గూడ జాతకునకు దుర్గతి గలుగును. శుక్రుడు సప్తమ స్థానము నందును, చంద్రుడు కన్యరాశి యందును యుండగా ధనుస్సు జన్మలగ్నమై మేష నవాంశమయ్యెనేని జాతకుడు పరమపదమును పొందును. అష్టమాధిపతి బలవంతుడై దుస్థానము నందుండెనేని ఆ భావమునకు పుష్టిగలుగును. ఆ భావాధిపతి బలరహితుడై యున్న ఆ భావము నశించును. వ్యయస్థానమున శుభగ్రహమున్ననూ లేక వ్యయాధిపతి ఉచ్ఛస్థానము నందున్ననూ లేక శుభులచే వీక్షించబడుచున్ననూ లేక వీరిచే సంబంధ మొందియున్న జాతకుడు మోక్షమును పొందును. గురుగ్రహము శుభ గ్రహములతో చేరియున్నను, స్వక్షేత్రోచ్ఛ స్థానముల నుండినను జాతకునికి స్వర్గలోక ప్రాప్తి గలుగును. పాపగ్రహములతో చేరినచో పాపలోక ప్రాప్తి గలుగును.

ఆత్మకారకునికి శుభరాశ్యాంశ గలిగి లగ్నాంశయందు శుభగ్రహముండి అంత్యగ్రహము శుభగ్రహమైయుండగా తాను ఉచ్ఛ, స్వక్షేత్ర, శుభక్షేత్రాదుల యందుండి పాపగ్రహ దృష్టిలేకున్న నా జాతకునికి కైవల్యము గలుగును. పై యోగములందు శుభ పాపములు మిశ్రమముగా యున్న స్వర్గవాసము గలుగును. విపరీతముగా పాప భూయిష్టమైయున్న జాతకునికి నరకప్రాప్తి గలుగును. కారకాంశకు పండ్రెండవ స్థానమందు శుభగ్రహమున్న శుభలోక ప్రాప్తి గలుగును. కారకాంశయందు శుభుడుండగా ముక్తి సంభవించును. లేక కారకాంశకు ద్వాదశ స్థానమందు కేతువున్ననూ ముక్తి గలుగును. మేషముగాని, ధనుస్సుగాని కారకాంశ యగుచు నచ్చట శుభగ్రహమున్న యెడల సాయుజ్యముక్తి గలుగును. మేషముగాని ధనుస్సుగాని ద్వాదశస్థానమగుచు ఆస్థానమందు కేతువున్న యెడల సాయుజ్యముక్తి గలుగును. కారకాంశ యందుగాని కారకాంశకు పండ్రెడవ స్థానమందుగాని పాపగ్రహములున్న యెడల శుభలోకప్రాప్తిగాని ముక్తిగాని గల్గును. చంద్రుడు లగ్నమునకు ద్వాదశ స్థానము నందుండి పాపగ్రహ, శత్రుగ్రహములతో గూడియున్న నరక లోక ప్రాప్తి గలవాడగును. ఈ చంద్రుడుడే ద్వాదశము నందుండి శుభగ్రహములతో గూడియున్ననూ, మిత్రగ్రహములతో గూడి యున్ననూ, పుణ్యలోకము పొందువాడగుచున్నాడు. బుధుడు పాపగ్రహములతో గూడినను, పాపక్షేత్రములు పాపులచే చూడబడినను, నీచస్థానమున నుండినను పాపలోకము నొందువాడుగను. శుక్రుడు లగ్నమునకు ద్వాదశ స్థానమున శుభయుతుడగునేని శుభలోక ప్రాప్తి గలవాడును, పాపయుతుడైనచో పాపలోకప్రాప్తి గలవాడగును.

దత్త నాడి

(సర్వజనుల భవిష్యత్ గ్రంథము)

ASTROLOGY FOR ALL

ప్రథమ స్కంధము

(నిరయనపద్ధతి)

ద్వాదశ భావ ఫలములు

ఏయే భావములు శుక్ర బుధ గురులచేతను ఆ భావాధిపతిచేతను చూడబడి నవియును కూడబడినయును యైయుండి యితర గ్రహములయొక్క దృగ్యోగాది సంబంధమును లేకయున్న అటువంటి భావములు సర్వోత్తమములైన ఫలములను గలుగజేయును. తమ భావము మొదలుగాగల భావములయందు శుభ గ్రహములున్నను, వాని భావాధిపతులచేత చూడబడినను కూడబడినను ఆ భావము లకు జెప్పబడిన శుభఫలములు గలుగును. మఱియు నాభావముల యందు పాప గ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు లేకున్న సమృద్ధిగ ఫలములు గలుగును.

నీచస్థానమునందున్న గ్రహమును శత్రుస్థానమునందున్న గ్రహమును భావమును నశింపజేయును. ఉచ్చ, మూల త్రికోణ, మిత్ర క్షేత్రములయందున్న గ్రహము భావములకు వృద్ధిని గలుగజేయును. ఏభావాధిపతి రిపురంధ్రద్వాదశ స్థానముల యందుండునో ఆ భావము నశించును. ఏ భావమునందు దుస్థానాధిపతి యుండునో ఆ భావముగూడ నశించును. ఏ భావమునకు శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు గలిగియుండునో ఆ భావము శుభఫలముల గలుగ జేయును. ఏభావాధిపతి స్వోచ్చ, మూల, త్రికోణములైన కేంద్రకోణముల యందు బలవంతుడై యుండి తుంగాది వర్గముల చేరినను శుభగ్రహములచేత జూడబడినను అటువంటి భావము మిగుల నభివృద్ధిని పొందును. ఏయే భావముల యొక్క త్రికోణమును చతుర్థ, సప్తమ, దశమస్థానములును శుభులతో గాని బావాధిపతిలతో గాని గూడుకొనియుండి పాపగ్రహముల సంబంధములు లేకయున్న అట్టి భావములు శ్రేష్ఠములైన ఫలములు కలివియగును. అట్లు గాకున్న పాపఫలములు గలవియగును. మిశ్రమముగా యున్నయెడల మిశ్రమ ఫలములు గలివి యగును.

ఏ భావాధిపతి శుభగ్రహముల యొక్క సంబంధము లేనివాడై నాశస్థానము నందున్న వాడును, అస్తంగతుడును, నీచశత్రుస్థానములను పొందున వాడును, అగునో అటువంటి రాశ్యాధిపతి భావము పూర్తిగా నిష్ఫలముగలది యగును. ఆ రాశ్యాధిపతికి యితర గ్రహసంబంధమున్నను శుభము జేయజాలడు.

ఏ భావాధిపతి దుస్స్థానము (6-8-12) నందైనను. శత్రుస్థానము నందైనను మూఢస్థానము నందైనను బలహీనుడై యుండునో ఆ భావము సంపదను గలుగ జేయుటకు శక్తి లేనిదగును. దుస్స్థానము నందున్న గ్రహమైనను పాపారి నీచాంశల యందున్న గ్రహమైనను స్వతుంగ మిత్రాంశ రాశులయందుండి శుభగ్రహములచేత చూడబడెనేని శుభమును గలుగజేయు వాడగును. భావేశునిచేత ఆక్రమింపబడిన రాశి నాథుడు దుఃస్థానము నందుండెనేని ఆ భావము దుర్బలమగును. ఏ భావమునకు లాభ. ధన. విక్రమ (11-2-3) రాశులను పొందిన గ్రహములు. సుహృదుచ్ఛ తదుచ్ఛ నాథుడు. ఆ భావమునకు బలపుష్టిని గలుగజేయును. భావాంశతుల్యుడుగ ప్రవర్తించుచున్నవాడు భావోద్భవమైన పూర్ణ ఫలమును గలుగజేయును. భావము నందు గ్రహము భావాంశకంటె భావసంధికి అధిక దూరముననో తక్కువ దూరముననో యుండెనేని త్రైరాశిక విధిని ఫలము విచారింప వలయును.

ఆయా భావఫలములకు కారకులైన గ్రహములు ఆయాభావముల యందు కలసి యుందురేని అల్పమగు ఫలముల నిచ్చువారగుదురు. కాని ఆయాఫలములకు కారకులైన గ్రహములయొక్క రాశులలో పాపగ్రహములున్నచో పై ఫలములు కలుగవని నిర్ణయింపవలయును. జన్మకుండలి యందున్న గ్రహములలో యేవేవి తొమ్మిదవ స్థానము గ్రహముల చేతను. ఐదవస్థానము గ్రహములచేతను కూడుకొని లేక వీక్షించబడుచుండునో అవి యన్నియు శుభఫలముల నిచ్చెడి గ్రహములగును. మఱియు నీ గ్రహములు దుస్స్థానాధి (6-8-12) పతులచేత చూడబడినను కూడి యున్నను వారా జాతకునికి శోకమును గలిగించువారును మారకమునిచ్చెడి వారగుదురు.

ఏ భావమునైతే చర్చించ దలచితిమో ఆ స్థానమునే లగ్నముగా గ్రహించి వానియొక్క నైజము. ఆకారము. స్వభావము. భాగ్యము అనువానిని 12స్థానముల నుండి వరుసగా గ్రహించవలెను.

జాతకుని యొక్క తండ్రిని చర్చించునప్పుడు జాతకుడు పగలుజన్మించిన కారకగ్రహము సూర్యునిగను. రాత్రిజననమైన కారకగ్రహము శనిగను భావించి తామున్న స్థానమునే లగ్నముగా గ్రహించి ఈ లగ్నమును బట్టి జాతకుని తండ్రి యొక్క నైజము. ఆకారము. రూపము మొదలగు వానిని తెలుసుకొనవలెను. ఈ నిర్ణయించిన లగ్నస్థానము నుండి రెండవ స్థానమును తండ్రియొక్క ధనస్థానముగా భావించి వాని శ్రేయస్సు. ధనము. భాగ్యము. సంపద. అభ్యుదయము మొదలగు వానిని విచారించవలెను. వీని మూడవ స్థానమును బట్టి జాతకుని తండ్రి యొక్క సోదరుల స్వభావము మొదలగునవి తెలుసుకొనవలెను. నాల్గవస్థానమునుబట్టి జాతకుని నాయనమ్మ యొక్క సౌఖ్యమును. ఐదవస్థానమును బట్టి తండ్రి యొక్క తెలివి. ఆదరణ. అభిమానమును. షష్ఠ స్థానమును బట్టి వాని ప్రేమ. గర్వము. అహంభావమును. భాగ్యస్థానమును బట్టి వాని యోగ్యత. గుణము మొదలగునవియును. రాజ్యస్థానమును బట్టి వాని వృత్తి మొదలగునవియును. లాభస్థానమును బట్టి ధనార్జన హెచ్చు తగ్గులను ద్వాదశ స్థానమును బట్టి వాని ధన వ్యయము హెచ్చు తగ్గులను విచారించవలెను.

జాతకుని యొక్క మాతృశ్రేయస్సు విచారించునప్పుడు మాతృకారక గ్రహములైన శుక్రుడు మఱియు చంద్రుని బట్టి నిర్ణయించవలెను. జాతకుడు పగలు

జన్మించిన వాని జన్మచక్రములో శుక్రుడున్న స్థానము లగ్నముగను, రాత్రి జననమైన చంద్రుడున్న స్థానమును లగ్నమును, తరువాత స్థానమును ద్వితీయము గా గ్రహించి ఈ వరుస క్రమములో ద్వాదశ స్థానము వరకు గ్రహించి జాతకుని తల్లి యొక్క ఫలములను నిర్ధరించవలెను.

శత్రువులు, సోదరుల కారకుడు కుజుడును, బంధువులు, స్నేహితులు కారకుడు బుధుడును, పుత్రులు, ధనకారకుడు గురుడును; కళత్ర, వాహన, లైంగిక కారకుడు శుక్రుడును, ఆయుస్సు, సేవకులు, జీవనకారకుడు శనియును, తండ్రి తరపు తాత కారకుడు రాహువును; మాతృతరపు తాతకారకుడు కేతువగుటచే వాని నైజము, శ్రేయస్సు మొదలగునవి విచారించుటకు ఆ గ్రహములున్న స్థానమును లగ్నముగా భావించి అచ్చట నుండి వరుస క్రమమున ద్వాదశ స్థాన బలా బలము లను విచారించి వారి ఫలములను నిర్ధరించవలెను.

లగ్నము లేక యితర స్థానముల యందు శుభగ్రహములుండి, పాపగ్రహములతో యెట్టి సంబంధము లేకున్న అట్టి స్థానముయొక్క ఫలములు వర్ధిల్లుచుండును. పాపగ్రహములు అట్టి స్థానముల యందున్న ఆ స్థానముల యొక్క ఫలములు కొంతవరకు నశించును. దుస్థానములైన 6-8-12 నందు పాప గ్రహములున్న ఆ స్థానఫలము వృద్ధిచెందును. ఆ స్థానములందు శుభగ్రహములున్న వీని భావములు కొంతవరకు నశించును. 6-8-12 స్థానములందు శుభగ్రహములున్న అవి యిచ్చు పాపఫలముల యొక్క ఉద్భృతము కొంత వరకు నశించును. షష్ఠ స్థానమున పాపగ్రహములున్న దీనత్వము, దుఃఖము, ఋణము, రోగము, శత్రు భయము వృద్ధిచెందును. అష్టమస్థానమున పాపగ్రహములున్న జాతకుని ఆయువు వృద్ధిచెందును. అందు శుభ గ్రహములున్న ఆయువు క్షీణించును.

1. తనుభావము

ఈ తను లేక లగ్నస్థానమునకు హోర, తనువు, జన్మము, విలగ్నము, భావ, శిరస్సు, మూర్తి, కల్పము, ఉదయము, ఆద్యము అని నామములు.

లగ్నము సౌమ్యగ్రహమయ్యేనేని రాజపూజితుడును సుఖము, గలవాడును అగును. లగ్నమును లగ్నాధిపతి చూచెనేని ధనము గలవాడును, కుశాగ్రబుద్ధి గల వాడును, కులకీర్తివర్ధనుడును అగును. లగ్నాంశాధిపతి వలనను, లగ్నమునందలి వీర్యవంతుడగు గ్రహము వలనను, శరీరము యొక్క స్వరూపము, ఆకృతి, లక్షణము వలన సకల శుభాశుభములను చెప్పవలయును.

లగ్నాధిపతి బలవంతుడై కేంద్రకోణముల యందుండి శుభగ్రహములతో గూడుకొనియున్నను, వానిచేత చూడబడినను, వానియొక్క గృహములయందున్నను ప్రసిద్ధమైన, కీర్తిగలవాడగును. లగ్నాధిపతి రిపురంధ్ర ద్వాదశస్థానముల యందుండి పాపులచేత చూడబడినను, వానితో కూడుకొనియున్నను, వాని గ్రహములను పొందినను కీర్తిప్రతిష్టలు లేనివాడగును. దశమాధిపతి అనగా కీర్తిస్థానాధిపతి లగ్నము నందున్న జాతకుడు స్వయముగా కీర్తిని సంపాదించు కొనువాడగును. ధనస్థానము నందు స్వోచ్చాదివర్గములతో గూడుకొని యుండెనేని అధికమైన కీర్తి గలవాడగును. గ్రహము దుస్థానము నందుండెనేని చపలుడును, యోగ్యతలేని వాడగును. వికలాంగుడుగాని దుర్గుణుడుగాని అగును. కేంద్రకోణముల యందు

శుభగ్రహములతో గూడుకొని యుండేని యాత్రాసుఖము గలుగును. విద్యాస్థానాధిపతి లగ్నము నందైనను సుఖస్థానము నందైనను యుండి లగ్నాధిపతితో గలిసికొనియుండి బలవంతుడై పాపగ్రహముల యొక్క దృగ్యోగాధి సంబంధములు లేని వాడయ్యేనేని విద్యగలవాడును కీర్తిగలవాడును అగును.

గురుశుక్రులు, బుధచంద్రులు లగ్నరాశియందు గూడియున్నను, లేక లగ్నమునుండి కేంద్రమును జేరియున్నను అట్టి జాతకుడు మహారాజలక్షణములు గలవాడగును. జన్మలగ్నము రాహుగ్రహముతో కూడియుండి కుజశనులచే చూడ బడినను, శనిగాని లేక సూర్యుడుగాని లగ్నాధిపతిగాయున్నను అట్టి జాతకుడు కృశించి ఉష్ణప్రకృతియైన శరీరము కలిగి ఆలస్యము గలవాడుగా నుండును. లగ్నమునందు రాహు శనులుండి లగ్నమున కిరు పార్శ్వముల యందు గురు బుధ శుక్రులచే వీక్షింపబడుచున్న యెడల నట్టి జాతకుడు నాళముతో చుట్టబడినవాడై జనించును. లగ్నాధిపతి శుభగ్రహములతో కూడి కేంద్రమందుగాని కోణమందుగాని, ఉచ్ఛ, స్వక్షేత్ర, మిత్రక్షేత్రముల యందు బలముగానున్న యెడల నా జాతకుడు పూర్ణాయుర్దాయము గలిగి శరీరసౌఖ్యము, భోగభాగ్యములు గలవాడుగా నుండును. లగ్నాధిపతి శుభ గ్రహముతో కలిసియున్నను, లగ్నమును శుభగ్రహము చూచు చున్నను, చంద్రుడు బలవంతుడై యున్నను, జాతకుడు దేహసౌఖ్యము గలవాడగును. లగ్నము, లగ్నాధిపతి, చంద్రుడు యివి మూడు శుభగ్రహములతో కలిసి బలముగా యున్నయెడల జాతకుడు దేహదారుఢ్యము గలవాడును, భోగియును, అందమైనవాడు నగును. లగ్నాధిపతి బలముగలవాడై యుండి కేంద్రమందుగాని, కోణమందుగాని శుభగ్రహముండి పాపవీక్షణము లేనియెడల జాతకుడు దేహసౌఖ్యము గలవాడగును. షష్ఠాష్టమ వ్యయ స్థానాధిపతులలో నెవరైన నొకరు లగ్నమందుండి శుభగ్రహదృష్టి లేనియెడల జాతకుడు రోగియు దేహ దారుఢ్యము లేనివాడుగానగును. లగ్నాధిపతి నీచ యందున్నను, నీచగ్రహముతో గలిసి యున్నను, నీచాంశ యందున్నను, పాపగ్రహ వర్గుల యందున్నను జాతకుడు దుష్టస్వభావము గలవాడును రోగియునగును.

లగ్నము జలరాశియై శుభగ్రహములు లగ్నమందున్నను, లగ్నాధిపతి జలరాశియందుండి శుభగ్రహములతో కలసినను, జలగ్రహముచే చూడబడినను, లగ్నము శుభక్షేత్రమైనను, లగ్నాధిపతియున్న నవాంశాధిపతియున్న జలరాశి యందున్నను జాతకుడు స్థూలముగా నుండును. లగ్నాధిపతి కుజుడై లగ్నమందు న్నను, పాపగ్రహములతో కలసినను జూడబడినను రాళ్ళచేతను ఖడ్గములచేతను వ్రణములచేతను భాధపడును. లగ్నము రవి చంద్ర కుజులు బుధ గురు శుక్రులతో కూడియున్నను, వీక్షించబడియున్నను జాతకుడు సుందర దేహము గలవాడగును. శనిరాహువులు చూచినను చేరినను కృష్ణవర్ణము గలవాడగును. శని గురులలో నెవరైనను లగ్నమందుండినను జూచినను జాతకుడు సాత్వికుడగుటయు, కుజ రాహువులచే తామసుడగుటయు, కేతువుచే జ్ఞానబలము గలవాడగుటయు, యితర గ్రహములచే రాజసుందరుడగుటయు గలుగును. లగ్నము శని, కుజ, గురులచే జూడ బడినను కూడియున్నను మధ్యమ దేహుడగును. ఇతర గ్రహములచే కృశాంగుడగును. లగ్నమున శనియున్నను చూచినను జాతకుడు వాతరోగియు, దుర్బలుండును.

స్త్రీలోలుండునగును. కుజుడు లగ్నమునందున్నను. వీక్షించినను జాతకుడు ఆయుధ వ్రణ. స్ఫోటక. అగ్నిభీతుడును. మేహరోగియు నగును. లగ్నము శని ద్రేక్కాణమై నచట శనియుండి కుజునితో గాని లేక రాహువుతో గాని కూడియున్న జాతకుడు కుంటివాడగును. 4-6-8-12 స్థానములలో నెచ్చటనైననూ సూర్య. చంద్ర. అంగారకులు చేరియుండి శత్రుగ్రహములచేగాని. పాపులచేగాని జూడబడిన జాతకుడు చెవిటి వాడగును. అష్టమస్థానమున కుజ. శని రాహువులు చేరియుండి రేని జాతకునికి నాసికాభంగము గలుగును. అష్టమస్థానమునందు కుజుడుండి శని చేత జూడబడినను. కూడియున్నను. జాతకుడు కలహమున శిరచ్ఛేదనము నొందును. సప్తమస్థానమునగాని లేక అష్టమస్థానమునగాని కలహమున జేరియున్న రక్తకాస రోగము సంభవించును. వారితో సూర్యుడు జేరిన క్షయము సంభవించును. ద్వితీయస్థానాధిపతి గురువుతో గాని చంద్రునితోగాని జేరి 6-8-12 భాగములయందు నీచులైయున్న జాతకుడు మూగవాడగును. లగ్నమునందు కుజరాహువులున్న జాతకుడు పొట్టివాడగును. అష్టమము నందున్న అవమానమును పొందును. లగ్నాధిపతి చంద్రుడు గాని బుధుడుగాని గాని యుండి రాహుకేతుయుక్తుడయి శనిచే చూడబడిన జాతకునికి శ్వేతకుష్ఠురోగము సంభవించును. మిథున. కర్కాటక. కన్యాలగ్నము లందు యీ యోగము సంభవించును.

లగ్నాధిపతి పంచమస్థానము నందుండినను పంచమాధిపతితో గూడుకొని యున్నను. భాగ్యస్థానము నందుండినను భాగ్యాధిపతితో గూడుకొనియున్నను జాతకుని తండ్రి కీర్తిగలవాడగును. భ్రాతృస్థానాధిపతి లగ్నము నందుండగా గాని భ్రాతృకారక కుజ భ్రాతృస్థానాధిపతిలు బలవంతులై యుండగాగాని వాని సోదరులలో నొకరు కీర్తిమంతుడగును. లగ్నాధిపతికి మిత్రుడగువాడు లగ్నాధిపతి వ్యయము నందున్నను. ఉచ్చమిత్ర స్వక్షేత్రములలో నెక్కడనైనయున్నను జాతకుడు ప్రసిద్ధుడగును.

లగ్నాధిపతికి వ్యయాధిపతికి నీచయందైనను. శత్రుస్థానము నందైనను యుండి దుర్బలులై గురునిచేత జూడబడుచుండెనేని విదేశమునందు నివసించు వాడగును. లగ్నాధిపతి ద్వాదశాధిపతి అస్తంగతుడయ్యేనేని పరదేశమునందు స్వల్పగ్రామమునందైనను అధిగ్రామమునందైనను నివసించువాడగును. లగ్నాధిపతికి వ్యయాధిపతి కేంద్రకోణముల యందు స్వోచ్చమిత్రస్థానములను పొందియుండగా పార్శ్వముల యందు శుభగ్రహములుండిరేని మనస్సునకు రమ్యమైన భూమి యుందు సంచరించు వాడగును. జన్మలగ్నము చరమైయుండగా లగ్నాధిపతి చర గ్రహము చేత జూడబడెనేని జాతకుడు పరదేశమునందు సంపద ననుభవించును. జన్మలగ్నము స్థిరమై స్థిరగ్రహముచేత జూడబడెనేని స్వదేశము నందే విశేషమగు సంపదనను పొందును.

లగ్నాధిపతి శుభరాశులయందుండి బలవంతుడై యుండెనేని జాతకుడు శరీరపుష్టి గలవాడగును. దుఃస్థానాధిపతి రిపునీచభాగగతుడై లగ్నము నందుం డెనేని జాతకుడు శరీరసుఖము లేనివాడగును. లగ్నము జలరాశియై యుండగా ఆ లగ్నము నందు శుభగ్రహములుండిరేని శరీరము స్థూలమైయుండును. లగ్నాధిపతి జలరాశిలో నుండి బలవంతుడగుచు శుభగ్రహములచేత చూడబడెనేని శరీరము పుష్టివంతమై యుండును. లగ్నాధిపతి శుష్కరాశియగు అష్టమరాశిస్థానమును పొంది

యుండెనేని శరీరమునకు నానావిధములగు కష్టములు గలుగును. లగ్నాంశాధిపతియున్న అంశనాథుడు శుష్కగ్రహమయ్యెనేని శరీరము శుష్కించినదగును.

లగ్నాధిపతి శత్రుగ్రహములయొక్క మధ్య నుండెనేని శత్రుభయము గలవాడగును. శత్రుస్థానాధిపతి లగ్నమునందు రాహువుతో గూడుకొని యున్న దేహమునందు వ్రణములు గలుగును. లగ్నాధిపతి బలహీనుడై కేంద్రత్రికోణము యందున్నను. లగ్నాధిపతియున్న రాశినాథుడు దుస్థానము నందున్నను, దుర్బలవంతుడగును. లగ్నాధిపతి దుస్థానముల యందుండి పాపగ్రహములతో గూడుకొని యున్న జాతకుడు దేహసౌఖ్యము లేనివాడగును. లగ్నాధిపతి షష్టాధిపతి గలసికొని లగ్నమునందుగాని దుస్థానములయందుగాని యున్నయెడల జాతకుడు దుర్బలుడగును. ఏ భావేశుడున్న రాశినాథుడు దుస్థానము నందుండునో ఆ భావము దుర్బలమైనదగును.

కుజరాహువులుగాని రాహుశనులుగాని కలిసియున్న బృహద్బీజము గలుగును. లగ్నమునందు కుజుడున్న నాభిగుల్యవృషణముల వాపు గలవాడగును లగ్నాధిపతి ద్వాదశస్థానమునందుండి సూర్యస్థితరాశి కాఋవస్థానమున కధిపతి యగువానితో గూడుకొని యుండెనేని నానావిధములగు రోగములు గలవాడును, కృశించిన శరీరము గలవాడును, యెఱ్ఱని వెంట్రుకలు గలవాడును అగును. లగ్నాధిపతి శత్రుస్థానాధిపతితో కలసియుండెనేని తెల్లని శరీరము గలవాడగును. లగ్నాధిపతి రాహువుతో కలిసి యుండెనేని వంచెనచేతనైనను విషము చేతనైనను భయము పొందును.

శుక్రుడు దేవలోకాంశ యందున్నను. లగ్నేశుడు గోపురాంశ యందున్నను, లగ్నము శుభగ్రహములచేత చూడబడెనేని జీవిత మధ్యాంతముల యందు సౌఖ్యమును పొందువాడగును. లగ్నమునందు శుభగ్రహములును, ధనస్థానము నందును కేంద్రము నందును పాపగ్రహములుండి లగ్నేశ్వరు డుత్తమాంశ యందున్న యెడల బాల్యము నందు దుఃఖమును, పిమ్మట సుఖమును పొందువాడగును. లగ్నాధిపతి శుభరాశి యందుండి శుభగ్రహముల చేత జూడబడి గోపురాంశను పొందియున్న పదునాఱు సంవత్సరముల వయస్సు అతిక్రమించిన పిదప సుఖములు పొందును. లగ్నేశుడున్న అంశనాథుడు కేంద్రకోణోచ్చల యందైనను, లాభము నందైనను బలవంతుడై యున్నయెడల ముప్పది సంవత్సరములు గడచిన పిదప సుఖము గలవాడగును.

లగ్నము రవ్యాదిగ్రహములచేత జూడబడినదగుచు సూర్యుడైన రాజులను సేవించువాడును, పితృధనము గలవాడును, చంద్రుడైన ఓడ వర్తకుడును, అధికమైన ధనము గలవాడును, కుజుడైన ధార్మికుడును, స్థూలమైన శిశ్నము గలవాడును,బుధుడైన విద్యాశిల్ప యశస్సులు గలవాడును, గురుడైన రాజపూజ్యుడును, సద్వ్రతము లాచరించు వాడును, శుక్రుడైన వేశ్యాసక్తుడును, ధనము గలవాడును, సుఖము గలవాడును; శని చూచిన యెడల వృద్ధభార్యలు గలవాడును, మలినవంతుడును, ఖలుడును అగును. లగ్నమును యేగ్రహమును చూడకపోయెనేని రాశిగ్రహవశమును బట్టి ఫలము జెప్పవలయును.

లగ్నమును లగ్నాధిపతి చూచెనేని రాజయినను రాజప్రియుడైనను అయి, ధనవంతుడును, సుఖవంతుడును అగును. లగ్నము సౌమ్యగ్రహముల చేత జూడబడెనేని సమస్తములు శుభముగ నుండును. పాపదృష్టి యుండిన అశుభ ఫలము గలుగును. లగ్నము రెండు మొదలుగాగల శుభగ్రహముల చేతచూడబడెనేని సుఖముగల వాడగును. లగ్నము సర్వశుభగ్రహముల చేత జూడబడెనేని రాజగును. లగ్నమున ముగ్గురు పాపగ్రహములుండిరేని దుఃఖము గలవాడగును. లగ్నాధిపతి అత్యధికమైన బలము గలవాడై పాపగ్రహ దృష్టిలేకయు కేంద్రమునందుండు శుభగ్రహదృష్టి గలిగియున్న జాతకుడు నూరుసంవత్సరముల కాలము జీవించును. నానావిధములైన సుగుణములు గలవాడును, లక్ష్మీవంతుడును అగును.

లగ్నాధిపతి సూర్యుడుగానుండి, పంచమస్థానమున గురువుండి శుక్రునిచే వీక్షింపబడుచున్న యెడల జాతకుడు బ్రాహ్మణతత్వమును బొందియుండును. లగ్నాధిపతి గురువుతో గూడియుండి అంగారక వీక్షణము గలిగిగాని లేక అంగారక గ్రహముతో కూడియున్నను అట్టిజాతకుడు క్షత్రియతత్వమును బొందియుండును. లగ్నస్థానాధిపతి బుధగ్రహముతో గూడియుండి చంద్రుని క్షేత్రమున రాహువుచే వీక్షింపబడుచున్న యెడల జాతకుడు వైశ్యతత్వమును బొందియుండును. లగ్న స్థానాధిపతి రాహువుతో గూడియుండి శనిగ్రహముచే వీక్షింపబడుచున్ననూ లేక శుక్రునితో గూడియుండినను అట్టిజాతకుడు శూద్రతత్వమును బొందియుండును.

లగ్నాధిపతి లగ్నమునందున్న జాతకుడు దీర్ఘాయువు గలవాడును, ఆరోగ్యవంతుడును, ఉద్రేకము, కామము, కోపము, బలము, సంతోషము, ధనము, వైభవముగల వాడుగనుండును. లగ్నాధిపతి ధనస్థానమునందున్న జాతకుడు ధనము దీర్ఘ శరీరము, మంత్రశాస్త్రమునందు అభిరుచి, ధర్మకార్యములు చేయువాడుగా నుండును. తనజీవనోపాధికి గల ధనమును సులువుగా సంపాదించుకొనును. లగ్నాధిపతి తృతీయస్థానమునందున్న జాతకునికి యెక్కువ మంది సోదరులుందురు. మిత్ర గ్రహముతో కలసియున్న ఉదారముగా సత్కరించుట. ధైర్యసాహసములు గలిగి యుండును. శుభగ్రహ దృష్టి గల్గియున్న వాక్చాతుర్యము గలవాడగును. లగ్నాధిపతి నాల్గవస్థానమునందున్న జాతకుడు సౌఖ్యము, మంచి ఆహారము, సంతోషము గౌరవము, రాజాదరణ, తల్లివలన సౌఖ్యము, వాహనవైభవము, ధర్మకర్తృత్వము మొదలగు సుఫలములు గల్గును.

లగ్నాధిపతి పంచమ స్థానమునందున్న జాతకునికి నడవడికలు, దీర్ఘాయువుగల బిడ్డలు, ధర్మకార్యముల వలన అనేక విధముల ధనార్జన, సంగీతమునందు అభిరుచి గలవాడుగా నుండును. లగ్నాధిపతి షష్ఠస్థానమునందున్న జాతకునికి అనేకమంది శత్రువులు, కపటస్వభావము గల పుత్రులు, తల్లి, మేనమామ, పశువుల వలన సౌఖ్యము, దౌర్భాగ్యము, అనేక విధములైన ఆస్తులుగల వాడుగా యుండును. లగ్నాధిపతి సప్తమస్థానమైన స్త్రీరాశియందున్న జాతకుడు కళత్ర సౌఖ్యము, ధనము, మంచిబుద్ధి, స్త్రీ సాంగత్యము, ఆభరణములు, మంచి దుస్తులు గలవాడగును. లగ్నాధిపతి అష్టమస్థానమునందున్న మృత్యుభయము, మోసము, దౌర్భాగ్యము, కష్టనష్టములు గల్గును. లగ్నాధిపతి శుభవీక్షణలుగల్గియున్న

జాతకునికి గౌరవప్రదమైన జీవితము, మంచి కార్యములయందు ఆసక్తి, తెలివి, వివేకము గల్గియుండును.

లగ్నాధిపతి నవమస్థానమునందున్న జాతకునికి స్నేహితులు, సోదరులు, ధర్మగుణము, ఔదార్యము, రాజమన్ననలు, పేరుప్రతిష్ఠలు, మంచిగుణములు గలవాడగును. లగ్నాధిపతి దశమస్థానము నందున్న జాతకునికి గౌరవ మర్యాదలు, పెద్దల ఆశీర్వచనములు, తల్లిదండ్రులవలన సుఖసౌఖ్యములు, రాజసమానవృద్ధి ధర్మకార్యముల వలన అన్ని విధములైన సౌఖ్యములు గల్గును. లగ్నాధిపతి ఏకాదశ స్థానమునందున్న జాతకునికి దీర్ఘాయువు, మంచి మనస్సు, రాజసౌఖ్యము, ప్రఖ్యాతి, మానసికశక్తి, అధికారము గల్గియుండును. లగ్నాధిపతి ద్వాదశస్థానము నందున్న జాతకునికి కఠినవాక్కులు, పాపులతో స్నేహము, నిరర్థకమైన పనులు, జాలిలేని మనస్సు, విదేశయానము, సోదర, బంధువులతో విరోధము, సోదర నాశమునకు ప్రభోదము, శత్రుత్వము మొదలగునవి గల్గియుండును.

లగ్నమును రవివీక్షించుచున్న జాతకునికి మంచి ధైర్యము, శక్తి, ప్రభుత్వ సేవకావృత్తి, తండ్రి స్థిరచరాస్తులను పొందువాడగును. లగ్నమును చంద్రుడు వీక్షించుచున్న జాతకుడు స్త్రీలకు లోబడియుండుట, కనికర స్వభావము, మైత్రని మనస్సు గల్గియుండును. లగ్నమును కుజుడు వీక్షించుచున్న జాతకుడు ధైర్య సాహసములు గల్గి తన పనులయందు తొందరపాటు గలవాడగును. ఇతరులతో తగవులాడువాడగును. తన బంధువులు పేరు ప్రతిష్ఠలు గలవారుగా నుండెదరు. లగ్నమున బుధుడు వీక్షించుచున్న జాతకుడు యితరులచే గౌరవింపబడువాడుగా యుండును. లగ్నమును గురుడు వీక్షించుచున్న జాతకుడు సాదుగురుజనులతో మైత్రి, రాజమన్ననలు పొందువాడగును. లగ్నమును శుక్రుడువీక్షించుచున్న జాతకుడు ధనసౌఖ్యము, బలము, అదృష్టము, అప్రతిష్టాకరమైన స్త్రీ జనముతో సంచరించు చుండును. లగ్నమును శని వీక్షించుచున్న జాతకుడు దౌర్భాగ్యుడును, బంధు నాశనము, ధాన్య నష్టము మొదలగు వానివలన సౌఖ్యము గోల్పోవును.

గ్రహము స్వస్థానమును వీక్షించుచున్న జాతకుడు ధన సౌఖ్యములు గలవాడగును. గ్రహము పాపస్వభావము గల్గియున్న జాతకునికి హాని గల్గించును. శుభ స్వభావము గల్గియున్న సౌఖ్యమునిచ్చును. లగ్నమును యే గ్రహము వీక్షించకున్న జాతకునికి వ్యక్తిత్వమునశించి అస్థానఫలములను పొందగలడు. లగ్నమును అన్ని గ్రహములు వీక్షించుచున్న జాతకుడు రాజసమానుడైన కావచ్చును లేక హోదగల ఉద్యోగిగానైన యుండవచ్చును.

లగ్నాధిపతి, గురుడు, శుక్రుడు, కేంద్రస్థానములయందున్న జాతకుని పుత్రుడు ధనవంతుడును, దీర్ఘాయువు గల వాడగును. లగ్నాధిపతి ఉచ్ఛస్థానము నందుండి శుభగ్రహములచే వీక్షించబడుచున్న జాతకుడు ధనము, సౌఖ్యము, బలము గలవాడగును. లగ్నమునందు రవియుండి కుజునిచే వీక్షించబడుచున్న జాతకుడు శ్వాసకోశము, క్షయ, కడుపునొప్పి మొదలగు వ్యాధులచే బాధనొందుచుండును. లగ్నమునందు కుజుడుండి శనిచేవీక్షించబడుచున్న జాతకుడు ఆయుధముల వలన బాధనొందుచుండును. లగ్నమునందు కేతుగ్రహముండి పాప గ్రహములచే వీక్షించబడుచున్న జాతకుడు చోర, పిశాచి భయముగల వాడగును.

లగ్నము చరరాశియై. లగ్నాధిపతి చరరాశియందున్న జాతకుడు. దేశదిమ్మరి యగును. లగ్నము, నవాంశ లగ్నము చరరాశులైన పైఫలములనే పొందగల్గును. లగ్నము, లగ్నాధిపతి చర రాశులయందుండి, లగ్నాధిపతిని చరగ్రహములు వీక్షించుచున్న జాతకుడు విదేశముల యందు సంచరించును. లగ్నము స్థిరరాశియై యున్న జాతకుడు తన స్వప్రదేశమునందే అదృష్టవంతుడగును. లగ్నము స్థిరరాశియై అందు స్థిరగ్రహములున్న జాతకుడు మంచి ధనవంతుడగును.

లగ్నాధిపతి, గురుశుక్ర బుధులతో కలసి కేంద్రస్థానమునందున్న జాతకుడు అన్ని భోగములను అనుభవించును. లగ్నాధిపతి శుభగ్రహక్షేత్రమునగాని లేక వాని ఉచ్ఛక్షేత్రమునగాని లేక మిత్ర క్షేత్రమునందుండి శుభులచే వీక్షించ బడుచున్న జాతకుడు వృద్ధిపొందు చుండును. సూర్యుడు దేవలోకాంశయందుండి కేంద్రాధిపతితో కలసియున్నను లేక రవి లగ్నమునందుండి శుభులచే వీక్షింప బడుచు, లగ్నాధిపతి రాజ్యము నందున్నను లేక పంచమ ఏకాదశ స్థానముల యందు శుభగ్రహములు చేరియున్నను. లేక భాగ్యస్థానాధిపతి లగ్నమునందుండి, ద్వితీయ స్థానమును పంచమ నవమాధిపతులు వీక్షించుచున్నను. లేక ద్వితీయాధిపతి మఱియు గురుడు ద్వితీయస్థానమందును లేక కేంద్రమందున్న జాతకుడుమంచి వృద్ధిని పొందును.

రవి చంద్రులు లగ్నమునందున్న జాతకుడు తల్లిదండ్రుల సంకటనలకు బాధ నొందుట, సంపదకు, కుమారునికి, గౌరవమునకు దూరమగుట, యితరులచే అగౌరవమును పొందుట, అసౌఖ్యము పొందుచుండును. రవి కుజులు లగ్నము నందున్న జాతకుడు పైత్యరోగస్వభావము గలవాడును, కోపము, యుద్ధ ప్రవీణుడును, శరీరముపై గాయములు గలవాడును, క్రూరుడును, వెనుకనుండి చెడుపనులు చేయుచుండును. రవి, బుధులు లగ్నమునందున్న జాతకుడు అపార ప్రతిభ వాగ్ధాటి, బలము, పరాక్రమవంతుల ప్రేమ, దీర్ఘాయువు, తెలివిగలవాడుగా యుండును. రవి, గురులు లగ్నమునందున్న జాతకుడు మంచి స్వభావము, మంత్రి లేక సేనాధిపతిగా నుండుట, నేర్పు, సౌఖ్యము, సంపద, ప్రతిష్ఠ గల వాడుగా నుండును. రవి, శుక్రులు లగ్నపు నందున్న జాతకుడు పోట్లాట, జగడముల యందాసక్తి, చెడు అలవాట్లు, నమ్రత లేకపోవుట, నీచము, దుఃఖము, వివాహ సంబంధమైన ఆనందము లేనివాడుగా యుండును. రవి శనిగ్రహములు లగ్నము నందున్న జాతకుడు నీచవృత్తి, నీచముగా చూచుతల్లికి పుట్టినవాడును, క్రూరమనస్సు, చెడు అలవాట్లుగలవాడుగా యుండును.

చంద్రకుజులు లగ్నమునందున్న జాతకుడు రక్తముచెడిపోవుటవలన రోగములు, ఉష్ణము, పైత్యము, ప్రభువైనా కావచ్చును. కాని క్రూరస్వభావము గల వాడగును. చంద్ర బుధులు లగ్నమునందున్న జాతకుడు సౌఖ్యము, బలము, తెలివి ఉదారము, అదృష్ట, సామర్థ్యము గల వ్యక్తి, జ్ఞానము గలవాడుగా యుండును. చంద్ర గురులు లగ్నమునందున్న జాతకుడు ప్రభువైని కావచ్చు, విశాలమైన భుజములు, అనేకమంది పుత్రులు, స్నేహితులు, భార్యలు, బలమైన శరీరము, బంధు గౌరవము గలవాడుగా యుండును. చంద్ర శుక్రులు లగ్నమునందున్న జాతకుడు ఉదారము, స్త్రీలచే ప్రేమించబడుట, మంచిమనుష్యులచే గౌరవించబడుట,

సుగంధరూపములు, దుస్తులుయందు ఆసక్తిగలవాడుగా యుండను. చంద్రశనులు లగ్నమునందున్న జాతకుడు సేవకుడుగను, క్రూరము, లోభము, నీచము, సోమరితనము, జగడములు, మనుస్సుకు నచ్చినట్లు చెడుపనులు చేయుచుండును.

కుజ, బుధులు లగ్నమునందున్న జాతకుడు అగ్నికి సంబంధించిన కార్యములు చేయువాడగును. యజ్ఞములు చేయువాడైనా కావచ్చును. లేదా యింజను డ్రైవరుగాని లేక సీసమును కరిగించి బంగారము చేయు తాంత్రికుడైనీ కావచ్చును. సందేశహరుడు లేక రక్షకభటుడైనా కావచ్చును. కుజగురులు లగ్నము నందున్న జాతకుడు మంత్రియు, ఉత్సాహము, మంచి స్వభావము, వేదాంత సంబంధమైన కార్యములయందు పని కలుగజేసుకొను వాడగును. కుజశుక్రులు లగ్నమునందున్న జాతకుడు వ్యభిచారణులయందు ఆసక్తి, ధననాశము, లోభి మనస్సు, యితరులచే దూషించబడు వాడగును. కుజ శనులు లగ్నమునందున్న జాతకుడు యుద్ధముల యందు జయమును పొందువాడును, తల్లిచే దూషించబడు వాడును, అల్పాయువు గల వాడును, కొద్ది అదృష్టము గల వాడగును.

బుధ, గురులు లగ్నమునందున్న జాతకుడు మంచి స్వభావము గలవాడును ఉదారుడును, ప్రభువుచే గౌరవించబడువాడును, పండితుడును, జాతీయ నాయకుడును, సంతోషము, సౌఖ్యము గలవాడుగా నుండును. బుధ, శుక్రులు లగ్నము నందున్న జాతకుడు బలము గలవాడును, పండితుడును, జనులచే ప్రేమించబడువాడును, ప్రభువుచే గౌరవింపబడువాడును, బ్రాహ్మణులు, దేవతలయందు భక్తిగలవాడును, మంచి అదృష్టము, ప్రతిష్ఠ గలవాడుగా యుండును. బుధ శనులు లగ్నమునందున్న జాతకుడు వికారస్వరూపము, చిరిగిన దుస్తులు, ధనము లేని వాడును, లోభియు అదృష్టము లేని వాడుగా యుండును.

గురు, శుక్రులు లగ్నమునందున్న జాతకుడు పెద్దవారిద్వారా నేర్చుకొనుట, ప్రభుభక్తి, బ్రాహ్మణ జన్మమెత్తినను అందరికి సహాయకారియై ప్రతిష్ఠ గల్గి యుండును. గురు, శనులు లగ్నమునందున్న జాతకుడు గర్వము, క్రూరత్వము, తెలివి, జ్ఞానము, సంపద, కొన్ని సమయములలో కిరాతకత్వముకల్గి యుండును. శుక్ర శనుల లగ్నమునందున్న జాతకుడు స్త్రీలతో స్నేహము, ఉదారము, సంతోషము, అదృష్టము, అనేకమంది సేవకులతో యుండును.

2. ధన భావము

ఈ ధనస్థానమునకు కుటుంబరాశియనియు, నేత్రరాశియనియు, ద్రవ్య రాశియనియు, వాక్స్థానమనియు, భుక్తి, అక్షిస్థానములని ద్వితీయ భావనామములు, ధనము, నేత్రము, ముఖము, విద్య, వాక్కు, కుటుంబము, అశనము అను వానిని ద్వితీయస్థానము వలన విచారించవలయును.

గురుడుధనరాశికధిపతియై ధనరాశియందున్నను, లేక అంగారకునితో కలసి యున్నను, అట్టిజాతకుడు మితిలేని ధనవంతుడగును. జన్మలగ్నమునకు రెండవదియైన ధనరాశికి అధిపతిగా నున్నవాడు పదునొకండవదియైన లాభరాశి యందుండి, అటులనే లాభరాశ్యాధిపతి ధనమునందున్నను, లేక ధనాధిపతియు లాభాధిపతియు కేంద్రములైన 1-4-7-10 రాశులను పొందియున్నను జాతకుడు కుబేరునితో సమానుడై ధనవంతుడుగా యుండును. ధనాధిపతి కేంద్రముల యందు

న్నను. లాభాధిపతి కోణములైన 5-9 రాశులను పొందియుండి గురు శుక్రులతో జేరి యున్నను లేక జూడబడినను అట్టి జాతకునికి ద్రవ్యలాభము గల్గును.

ధనస్థానాధిపతి ద్వాదశరాశియందుగాని, లాభస్థానాధిపతి ఆరు, పండ్రెండు రాశులయందుండి ధన, లాభస్థానములు రెండు పాపగ్రహములై రవి, కుజ, శని, రాహు కేతువులచే జూడబడుచున్న యెడల జాతకుడు సర్వదా నిర్ధనుడై దరిద్రుడుగనే యుండును. ధనస్థానాధిపతియును, లాభస్థానాధిపతియును పాప గ్రహములైన రవి, కుజ, శని, రాహుకేతువులతో కూడియున్నచో అట్టి జాతకుడు జన్మించినది మొదలు దరిద్రుడై భిక్షాన్నము దెచ్చుకొని జీవించువాడుగా నుండును. ధనస్థానాధి పతియును, లాభస్థానాధిపతియును 6-8-12 స్థానము యందున్నను లాభరాశి యందు కుజుడును, ధనరాశియందు రాహువును వున్న యెడల అట్టి జాతకునికి రాజదండన వలన ధనహాని గలుగును. ధనరాశియందు శుక్రుడును, లాభరాశియందు గురుడున్నూ యుండి, ధనలాభాధిపతులు శుభగ్రహములగు గురు, శుక్ర బుధ, చంద్రులతో గూడియుండి వ్యయ స్థానమగు పండ్రెండవ రాశి శుభ గ్రహములతో గూడియున్న అట్టి జాతకుడు దానధర్మములు చేయుటద్వారా ధనము వ్యయము జేయువాడగును. ధనస్థానము నందున్నవాడును, ధనస్థానమును చూచిన వాడును, ధనాధిపతియును, అనుగ్రహములయొక్క దశాంతర్దశల యందు ఆయా కారకవర్గమూలకముగా ధనము గలుగును. లగ్నాధిపతి బలవంతుడై ధనస్థానము నందుండెనేని నిధిరూపమైన ధనము గలవాడగును. లగ్నాధిపతి బలరహితుడై పాపులతోగలిసికొని శత్రు నీచ మూఢస్థానముల యందుండెనేని అట్టి గ్రహముయొక్క దశాంతర్దశలయందు ధననాశమగును. కుటుంబస్థానమునందనేక గ్రహములుండగా ధనాధిపతి బలవంతుడై స్వక్షేత్రోచ్ఛ మిత్రక్షేత్రముల యందుండెనేని మరణమును పొందువరకును ధనవంతుడుగ నుండును.

ధనాధిపతి తృతీయాధిపతితో గలిసి లగ్నమునందుండెనేని భ్రాతృ ధనమును పొందును. మాతృస్థానాధిపతితో కలిసి యుండెనేని మాతృధనమును పొందును. ధనాధిపతి నేభావాదిపతితో గలిసియుండునో యట్టి ధనమును పొందును. లగ్నాధిపతి ధనస్థానమునందును ధనాధిపతి లగ్నమునందును నుండెనేని అప్రయత్నముగ ధనమును సంపాదించువాడగును. లగ్నధనాధిపతులు ఏభావము నందుందురో ఆ భావ మూలకముగ ధనముగలుగును. చంద్రుడు కుటుంబ స్థానము నందుండి శుక్రుని చేత చూడబడెనేని ధనము నిచ్చువాడగును. ధన స్థానమున సౌమ్యుడుశుభగ్రహముల చేత చూడబడెనేని సదా అధికముగా ద్రవ్యము గల వాడగును. ధనాధిపతి యే దిశ నుండునో ఆ దిశనుండి అతని దశయందు విశేషముగా ద్రవ్యము గలుగును. మఱియు నాభావమున సంచరించునపుగే ద్రవ్యలాభమును గల్గుజేయును. నిట్టి గ్రహము వక్రించి యుండెనేని అన్ని దిక్కులయందును సర్వార్థసిద్ధి గలవాడగును.

లగ్నలాభ ధన భాగ్యాది (1-11-2-9) పతులు పరమోచ్చాంశ యందుండినను వైశేషికాంశ యందుండినను కోటీశ్వరుడగును. ధనాధిపతి నీచస్థుడును అస్తంగతుడు నునై పాపషష్ఠ్యంశయందున్న యెడల ఋణగ్రస్తుడగును.

శుక్ర చంద్ర ధనాధిపతులు ఒక్కచోటనుండి రేని రేచీకటి వాడగును. సూర్య శుక్ర లగ్నాధిపతులు ఒక్కచోటనుండి యేగ్రహము చేతను చూడబడక పోయిరేని అనగా 2 నుండి 7 భావములలో నుండిరేని మధ్యనేత్రములు గలవాడగును. లగ్న ధన సప్తమ భాగ్య పంచమాధిపతులు ఆఋ. పంద్రెండు. యెనిమిది స్థానముల యందుండుగా. శుక్రునకు లగ్నసంబంధము కలిగియుండెనేని నేత్రములు లేని వాడగును. ధనాధిపతియును. కుజుడును లగ్నము నందుండిన యెడల కర్ణరోగము గలుగును. నేత్రాధిపతి శని కుజులతో సంబంధము గలవాడై గుళికునితో గూడుకొనియున్న నేత్రరోగము గలవాడగును. నేత్రస్థానమునందు పాప గ్రహముల యొక్క సంబంధము కలిగియుండగా యమగ్రహముచేత జూడబడినను నేత్రరోగము కలవాడగును. నేత్రాధిపతి శుభగ్రహములతో గలిసికొని శుభగ్రహముల చేత చూడబడి శుభాంశ యందుండెనేని శుభకరములైన నేత్రములు గలవాడగును. శుక్రుడు పంచమ షష్టాధిపతులలో గూడుకొని లగ్నమునందున్న రాజకోపము వలన నేత్రహాని గలుగును.

బుధగ్రహము రెండవదియైన కుటుంబరాశికి అధిపతియై కేంద్రములైన 1-4-7-10 రాశులయందున్నను. తనకు ఉచ్చస్థానమగు కన్యరాశియందున్నను. లేక తనకు మిత్రక్షేత్రములైన వృషభ. సింహరాశియందున్నను. సౌమ్యగ్రహములతో కూడి యున్నను అట్టి జాతకుడు పుణ్యవంతుడై కుటుంబ జనమును పోషించు వాడగును. వాక్చాతుర్యాదులు గలవాడుగ నుండును. కుటుంబరాశ్యాధిపతి పరమోచ్చను పొంది యుండి గురుగ్రహ వీక్షణము బొందియున్న జాతకుడు ప్రకాశవంతుడుగను. శూరుడుగను యుండి వేలకొలది జనులను కాపాడువాడుగా నుండును. కుటుంబరాశికి గురువు. శుక్రుడు లేక బుధుడు అధిపతిగా యున్నను లేక వారు ముగ్గురును తమ తమ యుచ్చక్షేత్రము లందున్నను లేక మిత్రక్షేత్రముల యందున్నను జాతకుడు పరోపకార పారీణుడును. జనుల రక్షించు స్వభావము గలవాడగును.

నేత్రరాశియైన రెండవస్థానమునకు అధిపతియైనవాడు స్వోచ్చసువ్వా క్షేత్రాదులను బలముతో కలిసి యుండు వాడయ్యెనేని జాతకుడు అందమైన కన్నులు గలవాడగును. నేత్రాధిపతి 6-8-12 స్థానములందుండెనేని అట్టి జాతకునికి నేత్రవైకల్యము అనగా కన్నులు పోవుట. కాయలు కాయుట. పూవులు యేర్పడుట మొదలగునవి గలుగును.

ధనాధిపతి పాపగ్రహముతో కూడియున్నను. ధనస్థానము పాపగ్రహములతో జేరియున్నను జాతకుడు అసత్యములు పలికెడు స్వభావము గలవాడగును. మరియు పిసినుడై పాపకార్యముల వలన గలిగెడు సుఖవ్యాధులు మొదలగునవి గల వాడగును. ధనస్థానాధిపతి కోణములైన 5-9 రాశుల కధిపతులైన వారితో జేరియున్నచో అట్టి జాతకుడు విస్తారమైన ధనము గలవాడుగను. మహారాజుల వంటి భోగభాగ్యములు గలవాడుగను. దయాదాక్షిణ్యములు గలవాడుగను. విశేష పాపకృత్యములు జేయువాడుగను. విశేష విద్యలు గలవాడుగను. గృహదారాదులకు సౌఖ్యములు గల్గుజేయువాడుగనగును. ధనస్థానమున రాహుగ్రహముండి. ధన స్థానాధిపతి శత్రుగ్రహముతో చేరియుండెనేని జాతకునకు ధనాధిపతి దశయందు

పశుసమృద్ధి, ధన ధాన్యాది సమృద్ధి శూన్యములగును. ధనస్థానాధిపతి 6-8-12 స్థానములయందున్ననూ లేక పాపగ్రహములతో కూడిగాని వీక్షించబడిగాని యున్ననూ పాపక్షేత్రములను పొందియున్ననూ అట్టి జాతకుడు స్వల్పవిద్య గలవాడగును.

వాక్స్థానమైన రెండవస్థానమున అంగారక గ్రహముండి చంద్రగ్రహముతో కలసియున్నను; లేక బుధగ్రహవీక్షణము గలిగియున్నను, కేంద్రరాశులలో బుధ గ్రహమున్నను జాతకుడు గణితశాస్త్రము నెరింగిన వాడగును. వాక్స్థానాధిపతి బుధుడుగా నుండి, జన్మలగ్నమునందు గురువుండి, అష్టమరాశిలో శని సంబంధ మున్న యెడల జాతకుడు గణితశాస్త్ర పండితుడుగానగును. రెండవరాశియైన వాక్స్థానమును బుధగ్రహము పొందియుండి శుక్రుడు ఉచ్ఛరాశి యందున్నను, గురుడు కేంద్ర త్రికోణములగు 1-4-10-5-9 రాశులను పొందియున్న జాతకుడు గణితశాస్త్రము నందు అభినివేశము గలవాడగును.

గురు శుక్రులిద్దరును ధనస్థానమునకు అధిపతులై సూర్య అంగారకులచేత జూడబడూచూ మూలత్రికోణ యుచ్ఛరాశులను పొందియుండి నేజాతకుడుండునో అట్టివాడు తర్కశాస్త్రమునందు మంచి నేర్పరిగా యుండును.

గురుడు సంపూర్ణము కలిగి అతని రాశియగు వాక్స్థానమున కధిపతియై యుండి సూర్య శుక్రగ్రహములచే వీక్షింపబడిన జాతకుడు వ్యాకరణ శాస్త్రవేత్త యగును. గురుడు సంపూర్ణబలము గలిగి ధనరాశితో సంబంధము గలిగియున్నను. నవమాంశాధిపతి తన ధనరాశియొక్క నవాంశతో జేరినను లేదా తన నవాంశముతో జేరియున్నను, కేంద్రత్రికోణములను శుభగ్రహములు వీక్షించుచున్నను అట్టి జాతకుడు క్రమాంతవేదాధ్యయన మెఱింగిన వాడుగను. తర్కవ్యాకరణాదులగు శాస్త్రములందు పాపగ్రహములచే వీక్షింపబడిన యెడల జాతకునికి వాగ్భ్రంశము గలుగును. వాక్స్థానాధిపతి పాపగ్రహములచే వీక్షింపబడుచున్న యెడల జాతకుడు సర్వదా యితరులకు హానిని కలిగించు విషవాక్కులను పల్కెడివాడుగను పంచనా దులను జేయుచుండువాడుగ నుండును. వాక్స్థానమునకు రవి కుజులు అధి పతులుగా నుండి గురు శుక్రులచే వీక్షింపబడుచున్నప్పటికి లేక పారావతాంశము నందున్నను జాతకుడు తర్కశాస్త్రమునందు విశేషముగా పరిశ్రమ జేయువాడగును.

ముఖస్థానము పాపులతో గూడుకొనియున్నను కురూపియు పాపగ్రహముచేత జూడబడిన యెడల కోపోద్రిక్తమైన ముఖము గలవాడును. ముఖస్థానాధిపతి గుళికునితో గూడుకొనియున్న పాపాత్ముడును అగును. ముఖస్థానాధిపతి కేంద్రము నందుండెనేని మిగుల వికారముతో గూడిన ముఖము గలవాడును. శ్రీమంతుడును అగును. ఆ ద్వితీయాధిపతి స్వోచ్ఛస్వమిత్ర వర్గముల యందుండి శుభగ్రహములచేత జూడబడెనేని కురూపియగును. వాక్స్థానాధిపతి రాహువుతో నైనను. రాహువున్న స్థానాధిపతితోనైనను కలిసికొని దుస్స్థానము నందుండెనేని అతని యొక్క దశాంతర్దశలయందు దంతరోగము గలుగును. మఱియు బుధుని దశాభుక్తుల యందు నాలుక రోగము గలుగును. రాహు ధనాధిపతులు తృతీయాధి పతితో గూడుకొనిన కష్టమైన గళరోగము గలుగును. సూర్యశనులు ధనస్థానము నందున్న

దారిద్ర్యము సంభవించును. అందే శని కుజులున్న సకల విధములగు రోగములు గలవాడగును.

వాక్స్థానాధిపతి గురునితో గూడుకొని నాశస్థానము నందుండెనేని జాతకుడు మూగవాడగును. ఆ స్థానములలో స్వోచ్చస్వక్షేత్రముల యందున్న గ్రహము పూర్వోక్తదోషమును జేయువాడు కాదు. వాగీశుడును బుధ గురువులును నాశస్థానము నందున్న విద్యారహితుడగును. ఈ ముగ్గురును కేంద్రత్రికోణముల యందైనను స్వక్షేత్రము నందైనను యున్నయెడల విద్యనేర్చువాడగును. ధన స్థానమున గురు ధనాధిపతులు బలరహితులై యున్న జాతకుడు నత్తిగలవాడగును.

సప్తమ ద్వితీయస్థానాధిపతులు శుక్రునితోగాని పాపులతోగాని సంబంధము గలవారై దుస్థానమును పొందియున్న ఆ స్థానమును ఆ స్థానమును పొందిన గ్రహసంఖ్యను బట్టి కళత్రముల నొకరినో యిద్దరినో చంపుదురు. కాని ధనాధిపతి యైనను సప్తమాధిపతియైనను బలవంతుడై యుండి స్వోచ్చయందో, శుభవర్గమందో యున్ననొక కళత్రమే గలవాడగును. భుక్తి స్థానమునందు శుభ గ్రహములున్నను, భుక్తి స్థానాధిపతి శుభగ్రహములతో కలిసియున్నను, శుభ గ్రహముల చేత చూడ బడినను సుఖభోగియగును. భుక్తిస్థానాధిపతి నీచ శత్రుగ్రహముల చేత గలిసియున్న పరాన్నమును తినువాడగును. భుక్తి స్థానాధిపతి నీచగ్రహములచేత జూడబడెనేని తినుచునే పరాన్న దూషణపరాయణుడగును. భుక్తిస్థానాధిపతి శనియైనను, భుక్తి స్థానాధిపతి శనితో గూడుకొనియున్నను, భుక్తి స్థానాధిపతి నీచయందుండి శనిచేత జూడబడినను సర్వకాలముల యందును శ్రాద్ధాన్నమును తినువాడగును. గురుడు సింహాసనాంశ యందును శుక్రుడు గోపురాంశ యందును, ధనాధిపతి బలవంతుడై ఐరావతాంశ యందును యున్న యెడల అనేక వేలమందిని రక్షించువాడగును.

ద్వితీయస్థానము మేషరాశియైయున్న జాతకునికి అనేక విధముల ధనము ప్రాప్తించును. జాతకుడు అదృష్టముగలవాడును, అమాయకుడును, గొప్పకుటుంబ మునకు నాయకుడును, పశువులు గలవాడును, విద్వాంసులచే గౌరవించబడు వాడుగా యుండును. ద్వితీయస్థానము వృషభరాశియై యున్న జాతకుడు వ్యవసాయ పనుల యందు తీరిక లేనివాడును, సంపదగలవాడును, జంతువులచే లాగబడు బండ్ల మీద ప్రయాణముచేయువాడును, బంగారము, ఆభరణములు, రత్నములు మొదలగు విలువైన రాళ్ళుగలవాడుగా యుండును. ద్వితీయస్థానము మిథునరాశియై యున్న జాతకుడు ధనము గలవాడును, సంతానము గలవాడును, మంచిభాగస్తుల సహాయముతో యిదివరకున్న వస్తువులకంటె యెక్కువ బంగారు, వెండి, రత్నములు మొదలగు వానిని సంపాదించుకొనును. ద్వితీయస్థానము కర్కాటక రాశియై యున్న జాతకుడు పాచికల ద్వారా ధనమును సంపాదించువాడును, భార్య ద్వారా సౌఖ్యము, మంచి ఆహారము, బిడ్డల వలన సౌఖ్యము, సత్యమార్గముల ద్వారా ప్రతిష్ఠపొందు వాడుగా నుండును. ద్వితీయస్థానము సింహరాశియై యున్న జాతకుడు ప్రజలచే గౌరవించబడువాడును, యితరులకు సహాయము జేయు వాడును, స్వశక్తిచే సంపాదించు కొనువాడును, గౌరవము పొందువాడును, మంచి పదార్థములు పానీయములు పొందువాడుగా నుండును. ద్వితీయస్థానము

కన్యరాశియై యున్న జాతకుడు ప్రభువులద్వారా ధనము, వెండి, బంగారము, ఆభరణములు, రత్నములు, యేనుగులు, గుఱ్ఱములు మొదలగునవి సంపాదించుకొనును.

ద్వితీయస్థానము తులరాశియైయున్న జాతకుడు మంచిపనులు చేయుట వలన పుణ్యమును, రాళ్ళు, బండలు, మట్టి, పంటల ద్వారా స్వకృషితో ధనమును సంపాదించును. ద్వితీయస్థానము వృశ్చికరాశియైయున్న జాతకుడు తన మతమునకే కట్టుబడి యుండువాడును, స్త్రీల స్నేహము కొరకు ప్రాకులాడువాడును, హాస్య స్వభావముగా మాటలాడు వాడును, దైవ, బ్రాహ్మణులను గౌరవించువాడుగా పట్టుదలతో చేయు పనుల వలన ధనమును ఆర్జించుట, పశువులు, సంపద గల్గి యుండుట, యుద్ధము, మతమునకు కట్టుబడియుండుటచే పేరుప్రతిష్ట సంపాదించు వాడగును. ద్వితీయ స్థానము మకరరాశియై యున్న జాతకుడు అనేక కార్య కలాపములు, చమత్కారములతో ప్రభువును మెప్పించు వాడుగా నుండును. ద్వితీయ స్థానము కుంభరాశియైయున్నను జాతకుడు అధిక సంపద, కావలసినంత ధనము గలవాడై యుండును. గొప్పవారిని ఆదరించుటకు, మంచి కార్యములు చేయుటకు ప్రజాధనమును హెచ్చించుచుండును. ద్వితీయ స్థానము మీనరాశియై యున్నను జాతకుడు తన మత సంబంధమైన కార్యములవలన, స్వార్జిత సంపాదన వలన, పాతిపెట్టబడిన ధనాగారమువలన, తనతల్లిచే సంపాదించబడిన సంపదవలన అధిక సంపద గలవాడుగ నుండును.

ద్వితీయాధిపతి లగ్నమునందున్న జాతకుడు, ధనముగలవాడును, వ్యాపారస్తుడును, ఆహారమునందు అధికకాంక్ష గలవాడును, ఐహిత సంబంధమైన సంతోష కార్యములకు తన కాలమును వినియోగించును. అన్ని విధములైన సదు పాయములు గలవాడును, ప్రభువులచే గౌరవించబడువాడును, మంచి కార్యములు చేయువాడును, సుందరమైన నేత్రములు గల వాడగును. ద్వితీయాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు ధనమున్నవాడును, లాభములు పొందువాడగును. మంత్రిగా యుండదగిననాడును, పెద్దకుటుంబము గలవాడును, రత్నములు, రాళ్ళతో పొదిగిన ఆభరణములు గలవాడును, అన్నివిధములైన సౌఖ్యములు అనుభవించు వాడును, జ్ఞానేంద్రియములను అదుపులో నుంచుకొనువాడుగా యుండును. ద్వితీయాధిపతి తృతీయస్థానము నందున్న జాతకుడు పనికిమాలిన వాడును, ఉద్రేకములుగలవాడును, సోదరుల వలన సౌఖ్యసదుపాయములు లేనివాడుగా యుండును. తృతీయస్థానమునశనియున్న జాతకుడు సోదరులు లేనివాడును, శత్రుభావము గలవాడుగా నుండును. తృతీయ స్థానమున కుజాడున్న జాతకుడు చోరుడగును. ద్వితీయాధిపతి నాల్గవస్థానమునందున్న జాతకుడు ధనము గల వాడుగను, తల్లిదండ్రులు, పూర్వుల ద్వారా సంపద గల్గును, ఆధ్యాత్మికముగా శక్తివంతమైన వాడును, దీర్ఘాయువు గలవాడుగా నుండును. ద్వితీయాధిపతి శుభుడై యున్నపుడే పైఫలములు గల్గును. ద్వితీయాధిపతి పాపియై నాల్గవస్థానము నందున్న జాతకుడు పాపాత్ముడై అనేక రోగములకు గురియగును. ద్వితీయాధిపతి పంచమస్థానము నందున్న జాతకుని సంతానమునకు లాభము, సుఖము గల్గును. ద్వితీయాధిపతి శుభుడై పంచమస్థానమునందున్న జాతకుడు స్వాభావికముగా

ఉదారవంతుడై యుండును. అట్లుగాక ద్వితీయాధిపతి పాపియై పంచమ స్థానము నందున్న జాతకుడు లోభియు, విచారవంతుడు, చెడుగుణములు గల పుత్రులకు దూరమగును. ద్వితీయాధిపతి బలవంతుడై శుభగ్రహములతో కలసి షష్ఠస్థానము నందున్న జాతకుడ శత్రువులను నశింపజేయువాడును. సంపదను కూర్చుటలో విరామము లేనివాడగును. ద్వితీయాధిపతి పాపగ్రహములతో సంబంధమొంది షష్ఠస్థానము నందున్న జాతకుడు మోసగాడు, పాపాత్ముడగును.

ద్వితీయాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు ఉదారము, యెక్కువ సంకటనలు, లోగడయున్న అధిక సంపదవలన ధనవంతుడుగా యుండుట, మోహము గల భార్య, అనేక మంది పుత్రులుండెదరు. ద్వితీయాధిపతి పాపులతో కలసి సప్తమ స్థానమునందున్న జాతకునికి కొద్దిమంది పుత్రులతోగాని లేక పుత్రహీనుడైగాని యుండును. ద్వితీయాధిపతి అష్టమస్థానము నందున్న జాతకునికి వాత రోగము వలన శరీరనొప్పులు, గాయములుండును. క్రొత్త పానీయములు తినుపదార్థముల వలన సౌఖ్యమున్ననూ గుండె పెద్దదై యుండును. ద్వితీయాధిపతి నవమస్థానము నందున్న జాతకుడు కోటీశ్వరుడై, పేరుప్రఖ్యాతులు, బలము గల్గి మత సంబంధమైన కర్మలు ఆచరించుచుండును. ద్వితీయాధిపతి శుభగ్రహములతో కలసి నవమస్థానము నందున్న జాతకుడు మత సంబంధమైన మనస్సుగలవాడై యుండును; అదే పాపగ్రహముతో కలసియున్న జాతకుడు యేమిలేనివాడును, లోభియు, మోసగాడును, దిక్కులేనివాడుగా యుండును. ద్వితీయాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు ప్రభువుల వలన నగలు, నాణెములను పొందు వాడును, ఉద్ధారుడును, పేరుప్రతిష్ఠలు, గౌరవము, తల్లిదండ్రులపై విశ్వాసము, సౌఖ్య జీవితము గడుపుచుండును. అదే పాపగ్రహమై యున్న ఫలములు వ్యతిరేకమై జాతకుడు తన తల్లిదండ్రులకే విరోధియగును. ద్వితీయాధిపతి యేకాదశ స్థానము నందున్న జాతకుడు అనేక వస్తువులకు సంపదకు అధిపతిగా యుండును. మంత్రిగను, రాజ్యాధినేతగను లేక న్యాయ స్థానాధిపతిగను, వ్యాపారస్తుడుగను, గొప్ప మనిషిగను, లాభము పొందువాడుగను, సుఖాననములు గలవాడుగా నుండును. ద్వితీయాధిపతి పాపగ్రహములతో గూడి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు విదేశమునకు పోవును. జాతకుడు అపకార బుద్ధిగలవాడును, అవివేకియును, లేక కపాలికుడుగా యుండును. పరాయి మనుష్యులతో కలిసియుండుట, క్రూర స్వభావము, అధిక చోరత్వము, బలము గల్గియుండును.

ద్వితీయస్థానము రవిచే వీక్షించబడుచున్న జాతకుడు తండ్రి సంపదను పొందలేనివాడగును. పితృహత్య చేయువాడును, మర్యాద, సౌకర్యములతో జీవించు వాడును, పశువుల వలన సౌకర్యములు పొందువాడును, సుఖరోగములతో బాధపడువాడుగా నుండును. ద్వితీయస్థానము చంద్రునిచే వీక్షించబడుచున్న జాతకుని కుటుంబమునకు మంచి క్షేమమును, కుటుంబ అభివృద్ధియును, శరీర నొప్పులు సంభవించును. జాతకునికి యెనిమిదవయేట యినుము, నీటి భయము గల్గును. ద్వితీయ స్థానము కుజునిచే వీక్షించబడుచున్న జాతకుడు కుటుంబ సౌఖ్యము లేని వాడును, ధనలాభము లేనివాడును, కడుపునొప్పి, యితర బాధలచే

రోజురోజుకు క్షీణించుచుండును. ద్వితీయస్థానము బుధునిచే వీక్షించబడుచున్న జాతకునికి సంపద సౌకర్యములు అనేకములుండును. మంచి అదృష్టమును పొందును. చెడుమార్గముల ద్వారా తన జీవనోపాదికి సంపాదించగల్గును. అన్ని సుఖసౌఖ్యములను పొందు వాడుగా నుండును. ద్వితీయస్థానము గురునితో వీక్షించబడుచున్న జాతకునికి గల అధికసంపద తనను అదృష్టవంతునిగను. పవిత్రమైన మనస్సుగలవానిగను, గౌరవము గలవానిగను, తన సొంతమనుష్యులచే సౌఖ్యవంతునిగను చేయును. ద్వితీయ స్థానము శుక్రునిచే వీక్షించబడుచున్న రోజురోజుకు జాతకునికి ద్రవ్యసంబంధమైన లాభములు గల్గుచుండును. తన సొంత సోదరులకు అభివృద్ధిని గల్గుజేయు చుండును. తన సొంత మనుష్యుల యొక్క శత్రువులను నశింపజేయుచూ వారికి కష్టము గలుగకుండునట్లు చేయు వాడగును. ద్వితీయస్థానమును శని వీక్షించుచున్న జాతకునికి ధననాశము. తన సొంత మనుష్యులకే విరోధియగును. ద్వితీయ స్థానమును రాహువు వీక్షించు చున్న జాతకుడు సుఖసౌఖ్యములు లేనివాడగుటయు, 8వ యేట బాలారిష్టభయము గల్గుట, 14వ యేట నీటి గండము వలన భయముగల్గును.

ద్వితీయస్థానము శుభరాశిక్షేత్రమై యుండి, లగ్నలాభస్థానాధిపతులు ద్వితీయ స్థానమునందున్న జాతకుడు కొద్ది ధనవంతుడగును. చంద్రుడున్న స్థానమునకు 3-6-10-11 స్థానములయంద శుభగ్రహములున్న జాతకుడు ఆకస్మికముగా ధనవంతుడగును. ధన రాజ్యాధిపతిలు యిఋవురు కలసి యేక స్థానమైన కేంద్ర త్రికోణముల యందున్న జాతకుడు ఆకస్మికముగా ధనవంతు డగును. దశమస్థానాధిపతి యేరాశియందుండునో ఆరాశిస్థానమునందు యేకాదశాధిపతి కలసి యున్న జాతకుడు ఆకస్మికముగా ధనవంతుడగును.

ద్వితీయాధిపతి సింహాసనాంశ యందున్న జాతకుడు ధనవంతుడుగా యుండును. ద్వితీయ, తృతీయాధిపతులు కేంద్రస్థానమునందున్న జాతకుడు ధనవంతుడగను. నాల్గు గ్రహములు తమ స్వస్థానముల యందున్న జాతకుడు ధనవంతుడగును. ద్వితీయాధిపతి మూలత్రికోణము నందుండి క్రూర షష్ఠంశయందున్న జాతకుడు స్వల్ప ధనవంతుడగును. ఏకాదశాధిపతి యున్న రాశ్యాధిపతి క్రూర షష్ఠంశ యందుండగా గురు శుక్రులు వానిని వీక్షించుచున్ననూ, లేక వానితో కలసియున్నను జాతకుడు స్వల్పధనము గలవాడగును. శుభగ్రహములు 3-6-10-11 స్థానముల యందున్న జాతకుడు గొప్ప ధనవంతు డగును. లగ్నాధిపతియున్న రాశ్యాధిపతి బలవంతుడై వైశేషికాంశను పొంది శుభగ్రహ వీక్షణ పొందియున్న జాతకుడు గొప్ప ధనవంతుడగును. రాజ్య స్థానాధిపతియున్న రాశ్యాధిపతి వైశేషికాంశను పొంది దశమ, యేకాదశాధిపతులతో కలసిగాని లేక వీక్షించబడిగాని యున్న జాతకుడు గొప్ప ధనవంతుడగను. కేంద్రములైన 1-4-7-10 స్థానములయందు శుభులున్న జాతకుడు గొప్ప ధనవంతుడగును.

లగ్న, ద్వితీయ, యేకాదశాధిపతులు వైశేషికాంశయందున్న జాతకుడు గొప్ప ధనవంతుడగును. కర్కాటకరాశియందు బుధుడుండి యేకాదశ స్థానము నందు శనియున్న జాతకుడు ధనము సంపాదించు వాడగును. శని స్వస్థానము నందున్నను లేక పంచమ లేక యేకాదశస్థానమునందున్న జాతకుడు మితిలేని

ధనము గలవాడగును. గురుడు తన స్వస్థానము లేక యేకాదశ స్థానము నందుండగా, రవి పంచమస్థానమునందున్న జాతకుడు మితిలేని ధనము గల వాడగును. గురుడు తన స్వస్థానమునందుండగా చంద్రుడు పంచమ స్థానము నందున్న జాతకుడు మంచి ధనము గల వాడగును. సూర్యుడు తన స్వస్థానము నందుండగా గురుకుజులు లగ్నమునందున్న జాతకుడు మంచి ధనము గలవాడగును. కర్కాటక లగ్నమునందు చంద్రుడు కుజగురులతో కలిసియున్న జాతకుడు మితిలేని ధనము గలవాడగును. కుజుడు తన స్వస్థానమైన లగ్నమునందుండి శని, శుక్ర, బుధులతో కలసియున్న జాతకుడు మితిలేని ధనము గలవాడగును. గురుడు తన స్వస్థానమైన లగ్నమునందుండి చంద్ర కుజులతో కలసియున్న జాతకుడు మంచి ధనవంతుడగును.

బుధుడు తన స్వస్థానమైన లగ్నమునందుండి, శని శుక్రులతో కలసి యున్నను, లేక వారిచే వీక్షించబడుచున్నను జాతకుడు మితిలేని ధనము గలవాడగును. శుక్రుడు తన స్వస్థానమైన లగ్నము నందుండి, రవి చంద్రులతో కలసి యున్నను లేక వారిచే వీక్షించబడిననూ జాతకుడు మితిలేని ధనము గలవాడగును. శని, కుజ, రాహు, శుక్రులు, కన్యారాశియందున్న జాతకుడు మితిలేని ధనము గలవాడగును. శుభరాశ్యాధిపతి లగ్నాధిపతి యున్న స్థానమునందుండి గురునిచే వీక్షించబడుచున్న జాతకుడు బంగారు నాణెములు గలవాడగును.

లగ్నాధిపతి ధనస్థానమునందునను, లాభాధిపతి దశమస్థానమున నుండి గురునితో వీక్షించబడుచున్నను, లేక లగ్నాధిపతియున్న స్థానాధిపతి గోపురాంశను పొందినను, లేక దశమాధిపతి బలవంతుడై నవాంశాధిపతి మరియు సప్తమాంశాధి పతియున్న స్థానమునందుండి గురు శుక్రులచే వీక్షించబడుచున్నను లేక ధనలాభాధి పతులు బలవంతులై శుభషష్ఠాంశయందున్నను లేక లగ్నాధిపతి ద్రేక్కాణాధిపతితో యున్ననూ, సప్తమాంశాధిపతి వైశేషికాంశయందున్నను, లేక ధనస్థానమునుండి ద్వాదశ స్థానమున శుక్రుడున్నను, ధనస్థానమున గురుడున్నను, లగ్నాధిపతి వైశేషికాంశయందున్నను, లేక గురుడు మరియు లగ్నాధిపతి ద్వితీయస్థానము నందున్నను, లేక వైశేషికాంశను పొందియున్నను, లేక కేంద్రస్థానమునందున్న జాతకుడు సువర్ణ నిక్షేపము గలవాడగును.

రాజ్యస్థానాధిపతి యొక్క ద్రేక్కాణ సప్త అంశాధిపతులు పారావతాంశ యందున్నను, ధనాధిపతి పారావతాంశయందుగాని లేక సింహాసనాంశయందుగాని యుండి, 4-7-10 స్థానములయందు శుభులున్నను, 1-2-11 స్థానాధిపతులు వైశేషికాంశయందుగాని లేక సౌమ్యషష్ఠంశ యందుగాని 2-9-11 స్థానాధిపతులు బలవంతులై కేంద్రస్థానముయందున్నను, జాతకుడు లక్షాధికారియగును. లాభాధి పతి వైశేషికాంశయందుండి, జన్మలగ్న అంశాధిపతియు, భాగ్యరాశ్యాధిపతియు, పరమోచ్చాంశయందున్న జాతకుడు కోటీశ్వరుడగును. ధనలాభాధిపతులు కలసి కేంద్రము నందుండి లగ్నాధిపతి, నవాంశలగ్నాధిపతులచే వీక్షించబడుచున్న జాతకుడు బాల్యమునందే భాగ్యము పొందగలడు. ద్వితీయాధిపతి, తన స్థానమును వీక్షించుచుండి 1-2-11 స్థానములయందు శుభగ్రహములు శక్తివంతమైయున్న జాతకుడు బాల్యమునందే భాగ్యమును పొందగలడు. ఏకాదశాధిపతి లగ్నము

నందును. లగ్నాధిపతి ద్వితీయమునందును. ద్వితీయాధిపతి లాభస్థానము నందునను లేక లగ్నాధిపతి శుభుడై ధనస్థానమునందున్న జాతకుడు ఆకస్మిక భాగ్యలాభమును పొందగలడు.

ధనాధిపతి వైశేషికాంశయందుండి గురునితో కలసి కేంద్రస్థానమున అన్ని గ్రహముల కంటె బలవంతుడైన లగ్నాధిపతియున్న జాతకుడు తన స్వశక్తిచే భాగ్యవంతుడగును. లగ్నాధిపతియున్న స్థానాధిపతి బలవంతుడై కేంద్ర లేక కోణము నందుండి ద్వితీయస్థానాధిపతికి మిత్రుడై యున్న జాతకుడు తన సొంత అర్జనతో ధనవంతుడగును. ధనాధిపతి—లగ్నాధిపతితో కలసి కేంద్ర కోణము నందుండి శుభులతో వీక్షించబడుచున్న జాతకుడు తన స్వశక్తిచే గొప్పవాడగును.

లగ్న. ద్వితీయాధిపతులు బలవంతులై తృతీయస్థానమునందుండగా పురుష గ్రహములచే కలసియున్నను. లేక వీక్షించబడియున్నను. లేక వైశేషికాంశ యందున్న తృతీయాధిపతిచే కలసియున్నను వీక్షించబడుచున్న జాతకుడు తన సోదరుని భాగ్యమును పొందగలడు. ధనాధిపతి నాల్గవ స్థానాధిపతితో 'గలసి యున్నను లేక వీక్షించబడుచున్న జాతకుడు తన తల్లి ఆస్తిని పొందగలడు. భాగ్య స్థానాధిపతి అష్టమస్థానమునందున్న భాగ్యస్థానాధిపతి దశాభుక్తి కాలము నందు జాతకుడు దాచి పెట్టబడిన సొత్తును పొందగలడు. ధనాధిపతి వైశేషికాంశ యందున్న నాల్గవ స్థానాధిపతితో కలసియున్నను. లేక వీక్షించబడుచున్న జాతకుడు వ్యవసాయము వలనగాని. లేక సోదరులవలనగాని భాగ్యమును పొందగలడు. ధనాధిపతి. పుత్ర స్థానాధిపతి మరియు పుత్రకారకుడు. యిరువురితో వీక్షింపబడు చున్నను. లేక కలసియున్న జాతకుడు పుత్రుల వలన భాగ్యవంతుడగును.

లగ్నాధిపతి బలముగల్గి వైశేషికాంశయందున్న జాతకుడు తన సుపుత్రుని వలన ధనమును పొందగలడు. షష్ఠాధిపతి. శనికుజులతో కలసి బలముగలవారలై షష్ఠస్థానమునందుండి. ద్వితీయాధిపతితో సంబంధమొందియున్నను. లేక వీరందరు వానిని వీక్షించుచున్నను. జాతకుడు తన శత్రువులవలన భాగ్యమును పొంద గలడు. సప్తమస్థానాధిపతి చంద్రుడై సప్తమక్షేత్రమునందుండి. బలవంతుడైన ద్వితీయాధిపతితో సంభంధమొందియున్నను. లేక వానిని వీక్షించుచున్న జాతకుడు తన భార్య ద్వారా ధనమును పొందగలడు. రాజ్యాధిపతి. రాజ్యక్షేత్రమునకు కారకులైన రవి. బుధ. గురు. శనులచే ద్వితీయాధిపతి కలసియున్నను లేక వారిచే వీక్షించబడుచున్నను జాతకుడు తన తండ్రి ద్వారా ధనమును పొందగలడు. ఏ స్థానముయొక్క అధిపతి లేక కారకుడు భాగ్యస్థానాధిపతిని వీక్షించుచుండునో లేక వానితో కలసియుండునో ఆ స్థానాధిపతి వలన జాతకునికి ధనము ప్రాప్తించును.

నాల్గవ స్థానమునందు రవియున్న జాతకుడు తన తండ్రి ఆస్తికి వారసత్వమును పొందును. లాభస్థానాధిపతియున్న దిక్కునుండి జాతకునికి ధనము ప్రాప్తించును. లాభస్థానమునందు పాపగ్రహముండి. లాభాధిపతి కేంద్రకోణముల యందున్న జాతకుడు ధనలాభము పొందగలడు. ధనలాభాధిపతులు పరివర్తన నొందియున్న జాతకుడు ధనలాభమును పొందగలడు. ధన లాభాధిపతులు కేంద్ర స్థానమునందున్న జాతకుడు ధనలాభమును పొందును. లాభాధిపతి పారవతాంశ యందు గాని లేక యితర అంశలయందుగాని యున్న జాతకునికి ధనలాభము

గల్గును. లాభాధిపతి కేంద్రకోణముల యందుండి శుభునితో కలసి యున్న జాతకుడు ధన లాభమును పొందును. లాభాధిపతి పారవతాంశయందుగాని లేక యితర అంశల యందుగాని యున్న జాతకునికి ధనలాభము గల్గును. లాభాధిపతి కేంద్రకోణముల యందుండి శుభునితో కలసియున్న జాతకుడు ధనలాభమును పొందును. లాభాధిపతి శుభ గ్రహముల మధ్యయున్న జాతకునికి ధన లాభము గల్గును. లాభాధిపతియొక్క అంశాధిపతి శుభులతో కలసియున్న జాతకుడు ధనమును పొందగలడు. ధన స్థానమునందు బుధ శుక్రులున్న జాతకునికి ధనము ప్రాప్తించును. షష్ఠస్థానము నందు శుభుడున్న ధనము నిచ్చును. షష్ఠస్థానమైన మేషమునందు చంద్రుడు. కుంభరాశియందు శని. మకరమునందు శుక్రుడు. ధనుస్సునందు రవియున్న జాతకుడు తన తండ్రి ఆస్తిని పొందజాలడు.

నవాంశచక్రములో లగ్నమునుండి నవమస్థానమున రాహువున్న జాతకుడు తన బంధువు ద్వారా యితరుల భార్యల వలన ధన నష్టము పొందగలడు. ద్వాదశ స్థానమున బుధుడున్న జాతకునికి బంధు కలహముల వలన ధననాశము గల్గును. ద్వాదశాధిపతి పాపగ్రహముతో కలసియున్న అన్యాయముగా ఆర్జించిన ధనము నశించును. బలహీనుడైన లగ్నాధిపతి రవితోడను. ద్వితీయాధిపతితో కలసి ద్వాదశ స్థానమునందున్నను. లేక నీచస్థానము నందుండి పాపగ్రహముచే వీక్షించబడుచున్న ప్రభుత్వ డిగ్రీ వలన ధన నాశనమగును. లాభాధిపతి ద్వాదశ స్థానము నందును. ద్వాదశాధిపతి ద్వితీయస్థానమునందును, ద్వితీయాధిపతి 6-8 లేక 12వ స్థానమునందు నీచను పొందియున్న ప్రభుత్వపు దావా వలన ధన నాశనమగును. ద్వితీయాధిపతి షష్ఠస్థానమున పాపగ్రహముతో కలసి నీచను పొందిన రాజదండన వలన ధననాశనమగును. ద్వితీయాధిపతి పాపగ్రహముతో కలసి షష్ఠస్థానము నందుండి. ద్వాదశాధిపతి ద్వితీయమునందుండి. లగ్నాధిపతి పాపగ్రహముతో కలసి షష్ఠస్థానము నందున్న రాజదండన వలన జాతకునికి ధన నాశమగును. రాజ్య స్థానాధిపతి లగ్నాధిపతితో కలసి యేకాదశ స్థానమునందుండి పాపషష్ఠ్యంశను పొందియున్న జాతకునికి రాజదండన వలన ధననాశమగును.

ద్వితీయ, యేకాదశాధిపతులు కుజునితో వీక్షించబడుచూ పాపులతో సంబంధమొంది బలహీనులై పాపాంశయందున్న జాతకునికి రాజ, చోరాగ్ని వలన ధన నాశమగును. ద్వితీయ, యేకాదశాధిపతులు క్రూర షష్ఠ్యంశయందుండి, ధశమాధి పతిపాపులతో కలసి షష్ఠ స్థానము నందున్న జాతకునికి వదంతులు, పుకార్లు వలన ధననాశమగును. ధనాధిపతియున్న స్థానాధిపతి పాపగ్రహముతో గలసి 6-8 లేక 12వ స్థానమునందుండి లగ్నాధిపతితో వీక్షించబడుచున్న రాజ, చోరాగ్ని వలన ధన నాశమగును. ద్వితీయాధిపతియున్న స్థానాధిపతి 6-8-12 స్థానాధిపతులతో కలసి క్రూర షష్ఠ్యంశయందున్న జాతకుడు దరిద్రుడగును. ద్వితీయ స్థానమునగాని లేక ద్వితీయాధిపతిగాని లేక లాభాదిపతిగాని పాపగ్రహములతో సంబంధపడి యున్న జాతకుడు దరిద్రుడగుచు. ద్వాదశ స్థానాధిపతియున్న స్థానాధిపతి ద్వితీయాధిపతితో సంబంధమొందిగాని లేక వీక్షణగల్గిగాని యున్న జాతకుడు దరిద్రుడగును, రవి నీచయందుండి పాపగ్రహములతో కలసి కేంద్రస్థానమునందున్న జాతకుని పేదవానిగా జేయును. ద్వితీయాధిపతియున్న స్థానాధిపతి షష్ఠ్యంశయైన 'కాలదండ'

యందున్న జాతకుడు దరిద్రుడగును. ఏకాదశాధిపతి తన స్వస్థానమైన యేకాదశ స్థానము నందుండి పాపగ్రహ సంబంధము గల్గియున్న జాతకుడు దరిద్రుడగను.

ద్వాదశాధిపతి బలహీనుడై యుండిగాని లేక గుళిక గ్రహముతో కలిసి యుండగాని లేక షష్టాధిపతితో సంబంధమున్న జాతకుడు శత్రువుల వలన ధన నాశము పొందగలడు. ద్వాదశాధిపతి క్రూరషష్ఠ్యంశను పొంది బలహీనుడై సప్తమాధిపతితో సంబంధమొందియున్న జాతకునికి తన భార్య వలన ధననాశమగును. ద్వాదశాధిపతి బలహీనుడై కుజునితో సంబంధపడియున్న సోదరులవలన ధన నష్టము సంభవించును. ద్వాదశాధిపతి బలహీనుడై పంచమస్థానాధిపతితో సంబంధమొంది యున్న జాతకుడు తనపుత్రులవలన ధనహీనుడగును. ద్వాదశాధిపతి దశమాధిపతితో సంబంధమొందిన జాతకుడు తండ్రివలన ధననాశము పొందగలడు. ద్వాదశాధిపతి చతుర్థాధిపతితో సంబంధము గల్గియున్న జాతకుడు తల్లి వలన ధన హీనుడగును. ద్వాదశాధిపతి షష్ఠస్థానమునందున్న శత్రువుల వలన ధననాశమగును. క్షీణచంద్రుడు ద్వితీయ స్థానము నందుండి బుధునితో వీక్షించబడుచున్న జాతకుడు ఆర్జించిన ధనమంతయు ఖర్చుపడును.

ద్వితీయ స్థానమున శని రాహువులుండి. శుక్ర. చంద్ర. ద్వితీయాధిపతితో కలసియున్న జాతకుడు అధర్మ ప్రవర్తన వలన ధనమంతయు గోల్పోవును. ద్వితీయ స్థానమున కుజుడున్న జాతకునికి చోరులవలన గాని లేక అగ్నివలనగాని ధననాశము సంభవించును. లగ్న. అష్టమాధిపతులు పరివర్తన పొంది మారక గ్రహముతో కలసియున్న జాతకుడు దరిద్రుడగును. లగ్న, షష్ఠాధిపతులు పరివర్తన జెంది మారక గ్రహముతో కలిసియున్న జాతకుడు దరిద్రుడగును. రవి, చంద్రులు లగ్నస్థానము నందుండి మారకగ్రహముతో గలసిగాని లేక వీక్షించబడిగానియున్న జాతకుడు దరిద్రుడగును. ధన కారకుని 2-4-5 స్థానములయందు పాపగ్రహములున్న జాతకుడు దరిద్రుడగును. ద్వితీయస్థానాధిపతికి 3-6 స్థానములయందు శుభులున్నను, 10వ స్థానమునశుభుడుండి. రెండవస్థానమున పాపగ్రహమున్న జాతకుడు దరిద్రుడగను.

భాగ్యాధిపతి ద్వాదశ స్థానమునందునను, ద్వాదశాధిపతి ద్వితీయస్థానము నందునను. మరియు పాపగ్రహములు తృతీయ స్థానమునందున్న జాతకుడు అతి దారిద్ర్యము అనుభవించును. శని, గురు, చంద్రులు కేంద్రముల యందును, గుళిక, కుజ గ్రహములు 5-11 లేక 8 స్థానముల యందున్న జాతకుడు అమిత దారిద్ర్యము అనుభవించును. రాశి, అంశలయందు రవి, చంద్రులు పరివర్తన జెందియున్న జాతకుడు యెల్లప్పుడు దరిద్రుడుగనే యుండును. సూర్యచంద్రులు కుంభరాశి యందుండి, యితర గ్రహములు నీచయందున్నను, లేక శుక్రుడు మకరము నందుండి, బుధుడు, చంద్రుడు, కుజుడు, శని నీచస్థానముల యందున్నను, లేక నీచ క్షేత్రాధిపతియైన రవి, లగ్న, పంచమ, లేక నవమస్థానము నందుండి, కుజుడు అష్టమ స్థానమునందున్న యెట్టి రాజాధిరాజైనను, దరిద్రుడగును. ద్వితీయ స్థానమున కుజ, చంద్రులుండి పాపులతో వీక్షించబడుచున్న జాతకుడు తెలివిలేనివాడగును. ద్వితీయాధిపతి పాపగ్రహములతో సంబంధమొంది రవితో గూడి నీచక్షేత్రమైన దశమస్థానమునందున్న జాతకుడు తెలివిలేనివాడగును. ద్వితీయాధిపతి 6-8 లేక 12వ స్థానమునందున్న జాతకుడు భిక్షాటనము చేయు

వాడుగా గాని లేక సేవాకావృత్తిచే జీవించువాడుగా నుండును. ద్వితీయాధిపతి నీచ లేక శత్రుస్థానము నందుగాని లేక రవితో సంబంధమొందియున్న జాతకుడు భిక్షాటనయేవృత్తిగా పెట్టుకొని జీవించును.

ద్వితీయ స్థానమునందు కుజుడున్న జాతకుని భార్య అగ్ని వలనను, చంద్రుడున్న బావిలోపడి మరణించును. ద్వితీయస్థానమున బుధుడున్న జాతకుని భార్య చోరగుణములు గలదియగును. ద్వితీయస్థానమున శుక్రుడున్న జాతకుడు భార్యను తొందరలో పొందగలడు. ద్వితీయస్థానమున శనియున్న జాతకుని భార్య త్రాగుబోతు అగును. ద్వితీయ స్థానమున రాహువున్న జాతకుని భార్య ఉరి పోసుకొని ఆత్మహత్య గావించుకొనను. ద్వితీయస్థానమును గురుడు వీక్షించు చున్నను, లేక సంబంధమొందియున్న పై పాపఫలములు నశించుట లేక శక్తిని కొంతవరకు గోల్పోవుట సంభవించును. అదే విధమైన ఫలములు జాతకుని సప్తమ స్థానము నందున్న 2 లేక 3 గ్రహములను బట్టి నిర్ధారించవచ్చును.

ద్వితీయాధిపతితో శని, కుజ గుళిక గ్రహములు సంబందమొంది రెండవ స్థానమునందున్న జాతకునికి నేత్రరోగము తప్పక సంభవంచును. ద్వితీయస్థానము పాపగ్రహములతో నిండియుండి వానిచే వీక్షించబడుచున్న జాతకునికి యొక నేత్రము గ్రుడ్డిదగును. రవి లేక కుజుడు ద్వితీయాధిపతియై శనిగాని గుళికునిచే గాని వీక్షించబడుచున్న జాతకుడు నేత్రవ్యాధిచే బాధపడుచుండును. బుధగ్రహముతో కలసి ద్వితీయాధిపతి 6-8 లేక 12వ స్థానమునందున్న జాతకునికి జ్వరము, మొండి వ్యాధులవలన నేత్రరోగము సంభవించును. పంచమ, సప్తమాధిపతులు 3-5 లేక 6వ స్థానమునందున్న జాతకునికి నేత్రరోగము సంభవించును. రవి గ్రహము వలన గల్గిన జబ్బు వలన 20 యేండ్ల ప్రాయమునందును, చంద్రుని వలన నాల్గవ సంవత్సరమునందునను, 9 లేక 27 సంవత్సర ప్రాయమున కుజునిచే గల్గిన రక్తసంబంధమైన జబ్బుల వలనను, బుధుని వలన 36వ యేటను, గురుని వలన 27వ సంవత్సరమునందును, శుక్రుని వలన 60వ సంవత్సరమునందును, ద్వితీయ మున రాహువున్న కుజునివలె 27వ యేటను, శని వలన 64వ యేటను అదే విధమున కుజ, శనుల వలన 64వ యేట జాతకునికి నేత్రరోగము సంభవించును.

ద్వితీయాధిపతి, రవి, శుక్ర, లగ్నాధిపతిలతో కలసి షష్ఠ లేక అష్టమ లేక ద్వాదశ స్థానములయందున్నను జాతకుడు జన్మతో పుట్టుగ్రుడ్డిగా యుండును. కుజుడు ద్వాదశస్థానమునందున్న జాతకుడు పుట్టినప్పుడే యెడమ నేత్రమును గోల్పోవును. శని ద్వాదశ స్థానమునందున్న జాతకుడు రేచీకటి వాడగును. లగ్నాధి పతి, రవి, ద్వితీయాధిపతి, ద్వితీయస్థానమునందున్న జాతకుడు పుట్టుగ్రుడ్డివాడగును. వీనితో నవమస్థానాధిపతి గూడ కలసియున్న జాతకుని తండ్రిగూడ గ్రుడ్డివాడగును.

3. భ్రాతృ భావము

లగ్నస్థానమునకు మూడవరాశి భ్రాతృస్థానమనియు, సోదరస్థానమనియు జెప్పబడును. భ్రాతృకారకుడు కుజుడు భ్రాతృస్థానాధిపతి గాని, భ్రాతృకారకుడు గాని శుభగ్రహముల యోగము గలవారుగాని, శుభగ్రహ వీక్షణము గలవారుగా నున్నను, భ్రాతృ భావము బలము గలిగియున్నను అట్టిజాతకుడు సోదరుల కభివృద్ధిని

గలిగించును. భ్రాతృస్థానాధిపతిగాని, భ్రాతృకారకుడుగాని కేంద్రకోణముల యందున్నను, లేక ఉచ్చక్షేత్రములను గాని, మిత్రక్షేత్రములను గాని, స్వక్షేత్రములను గాని పొందియున్న అట్టిజాతకునికి భ్రాతృలాభముగలుగును అనగా తోబుట్టువులు తోడబుట్టిన వారు గలుగుదురు. భ్రాతృస్థానమునకు కుజుడు అధిపతిగానుండి పాప గ్రహములతో గూడియున్న జాతకునికి సోదర సోదరీ జనముపుట్టి నశించి పోవుదురు. భ్రాతృస్థానాధిపతియును, కుజుడును స్త్రీ గ్రహములచే గూడియున్నను, లేక వీక్షింపబడినను జాతకునికి తోబుట్టువులు స్త్రీలుగా నుందురు. భ్రాతృస్థానాధిపతియును, కుజుడును, కుజక్షేత్రమును, పురుషక్షేత్రమును పొందియున్నను, పురుష గ్రహవీక్షణము గలవారైనను జాతకునికి మగ తోడబుట్టువులును, ఆడు తోబుట్టువులును కలసి యుందురు. భ్రాతృస్థానమున రాహుగ్రహముండి భ్రాతృస్థానాధిపతి భ్రాతృకారకుడైన కుజునితో కలసియున్ననూ లగ్నాధిపతి సూర్యుడున్న రాశిని పొందినను జాతకునికి తన తరువాత మఱియెవ్వరు తోబుట్టువు లుండరు.

మూడవస్థానమైన భ్రాతృరాశి శుక్రగ్రహముతో గూడియున్నను, భ్రాతృ రాశ్యాధిపతి చంద్రగ్రహముతో కలసి యున్నను, భ్రాతృకారకుడైన కుజుడు పాప గ్రహముతో జేరియున్నను, అట్టిజాతకునికి ఒంటి ఆడుతోబుట్టువు గలిగియుండును. భ్రాతృరాశ్యాధిపతి లగ్నము నందున్నను, భ్రాతృరాశ్యాధిపతియు లగ్నాధిపతియు భ్రాతృరాశి యందేకత్రసంయోగము గలిగియున్న జాతకునికి కవలపిల్లలు గలుగుదురు. చంద్రుడు పాపగ్రహముల యొక్క రాశియందున్నవాడై మూడవదైన భ్రాతృరాశి యందున్నచో జాతకునికి చెల్లెలు మరణించును లేక ఆచంద్రుడు మిథున రాశియందు గాని పురుషాంశమునందు గాని యున్నచో నతనితరువాత నతని తల్లి తండ్రులకు మరియొక పురుషసంతానము గలుగును. అనగా జాతకునికి తమ్ముడు ఒకడు మాత్రమే గలుగును.

సోదరస్థానమైన మూడవరాశి, స్త్రీగ్రహముయొక్క రాశియైయున్నను, స్త్రీ గ్రహముల వీక్షణము గలిగియున్నను, లేక స్త్రీ గ్రహముల సంబంధము గలిగి యున్నను, ఆ తృతీయ స్థానాధిపతి నిర్దుష్టముగ స్వోచ్చాది రాశులను పొంది యున్నను, స్త్రీ గ్రహవీక్షణము గలిగియున్నను, జాతకునికి స్త్రీ సంతానము తరచుగా గలుగుచుండును.

భ్రాతృస్థానము శుభగ్రహములతో గూడియున్న సోదరులకు దీర్ఘాయుష్యము గలుగును. భ్రాతృస్థానము పాపగ్రహములతో గూడుకొనియుండి పాపులచేత చూడబడుచున్న జ్యేష్ఠభ్రాత నశించును. సూర్యుడుగాని లేక శనిగాని భ్రాతృస్థానము నందుండి పాపులచేత చూడబడిన కనిష్ఠభ్రాతలందరును నశింతురు. భ్రాతృ స్థానమునకు కేంద్రకోణముల యందు పాపగ్రహములున్న తన వెనుకటి తమ్ముడే నశించును. భ్రాతృస్థానమునకు కేంద్రకోణముల యందు శుభగ్రహములున్న యెడల తమ్ములకు వృద్ధి గలుగును. శుభాశుభగ్రహముల సంబంధము గలిగియున్న మిశ్రమ ఫలము గలుగును. చంద్రుడు సోదరాధిపతితో గూడుకొని దుస్థానము నందున్న జాతకుడు తల్లి గాక యితరుల యొద్ద పాలుత్రాగును. మాతృస్థానాధిపతులు బంధు స్థానమును పొందిరేని భ్రాతృవృద్ధి గలుగనేరదు. ధనాధిపతి బలవంతుడై నాస్థానము నందు పాపగ్రహములతో గూడుకొనియున్నను, సోదరకారకుడు పాపగ్రహములతో

కలిసి భ్రాతృభావమునకు నాల్గవస్థానమునందున్న సవతితల్లి గలుగును. భ్రాతృభావమైనను భ్రాతృకారకుడైనను అతిక్రూరులతో గూడుకొని యున్నను. భ్రాతృభావ నాయకుడు క్రూరగ్రహములతో గలసియున్నను బాల్యము నందు సోదరనాశము గలుగును. సోదరభావ నాయకుడును, తత్కారకుడును నీచాంశను పొందినను నీచ సమాగతులైనను గ్రూరషష్ట్యంశలను పొందినను భ్రాతలను కలిగించి నశింపజేయుదురు.

భ్రాతృస్థానాధిపతి పురుషరాశి యందుండెనేని తమ్ముడు గలుగును. యుగ్మరాశి యందుండి శుక్ర చంద్రుల యొక్క దృగ్యాగాది సంబంధములు కలిగి యున్నను, సౌమ్యక్షేత్రమునందుండి శుభగ్రహములతో కలిసియున్నను, తత్సదృశ్యమైన కేంద్రకోణముల యందుండినను దీర్ఘాయురారోగ్య సౌఖ్యములు గల భ్రాతలు గలుగుదురు. లాభ వ్యయస్థానములు రెంటియందును కలిసి యెన్ని గ్రహములుండునో అందరు జ్యేష్ఠభ్రాతలుందురు అదే ద్వితీయ స్థానములు రెంటియందు లెందరు గ్రహములుందురో అందరు అనుజులుందురు. భ్రాతృస్థానాధిపతి, కారకుడు, భ్రాతృ స్థానమును చూచుగ్రహము, భ్రాతృస్థానమునందున్న గ్రహము అను నీనాలు గ్రహములలో నెన్ని బలవత్తరములైయుండునో అందరు సోదరులుగలుగుదురు. ఈ నాలుగ్రహములు నీచస్థాన, అస్తమయ, మూఢములను పొందినవైనను శత్రుస్థానము నందైననుయున్న అనుజులనుగాని అనజలనుగాని పుట్టినతోడనే నాశనమొందుదురు. ఆగ్రహములే మిత్రములై బలవంతులై యున్న అనుజులలో నొక్కొక్కరికి దీర్ఘాయువు నిత్తురు. అంగారక భ్రాతృస్థానముల యందెన్ని బిందువులుండునో యా బిందువులలో శత్రునీచగ్రహముల బిందువులయందు మిగిలిన బిందుసంఖ్య యెంతో అంతమంది సోదరులు గలిగియుందురు. భ్రాతృస్థానము చంద్రహోరతోనైనను స్త్రీ గ్రహముతో నైనను కూడుకొనియున్న యెడల స్త్రీ సహోదర లాభము గలుగును. దీనికి విపరీతమైన పురుషభ్రాతలు గలుగుదురు.

భ్రాతృకారకుడును, భ్రాతృస్థానాధిపతియును, వారిస్థానముల యందున్న గ్రహములను, వారిని చూచుగ్రహములు అనువారి యొక్క దశాంతర్దశల యందు భ్రాతృలాభము గలుగును. ఈ నాలుగు గ్రహముల యొక్క స్ఫుటాంశల యందు నీచారి మూఢాంశలను వదిలిన స్వోచ్చాంశయందున్న వారి సంఖ్యకు ద్విగుణీ కృతముగ భ్రాతృసంఖ్య గలుగును. భ్రాతృస్థానాధిపతి లగ్నాధిపతితో కలిసి యుండెనేని భ్రాతలు పరస్పర స్నేహము గలిగియుందురు. భ్రాతృస్థానాధికారకులు బలాఢ్యులును, పరస్పర మిత్రులునునై యుండరేని సోదరులు పరస్పర మిత్రులై యుందురు. తమ జీవితకాలమున వారు వంచుకొనరు. లగ్నాధిపతియు, భ్రాతృ స్థానాధిపతియు బలహీనులై పరస్పరము శత్రువులై యున్నను. తృతీయభావ మందున్న గ్రహమును, తత్కారకుడును బలహీనులై దుస్థానమునందున్నను బలహీనగ్రహ దశాకాలమున గాని, దుస్థాన గ్రహదశ యందు గాని ఆయా గ్రహముల గుణానురూపముగా అన్నదమ్ములలో కలహము లేర్పడి కోపాంశమున ధన నాశమును తీరని పగ మొదలైనవి గలుగును.

భ్రాతృస్థానము నందున్నవాడును, భ్రాతృస్థానాధిపతియును, భాతృ కారకుడును, అను ముగ్గురు నీచారిదుస్థానముల యందుండిరేని అట్టి వారి యొక్క దశాంతర్దశలయందు ధనసత్త్వములు నశించును. పరాజయము గలుగును.

భ్రాతృనాశము గలుగును. తృతీయాధిపతి శనియయ్యేనేని విరుడగును. తృతీయాధిపతి చంద్రునితో గూడుకొని యుండెనేని మానస ధైర్యము గలవాడగును. విక్రమాధిపతి కుజునితో గూడుకొనియున్న దుష్టుడును, జడుడును, కోపము గల వాడును అగును. బుధునితో గూడుకొని యుండెనేని సాత్త్వికబుద్ధి గలవాడగును. తృతీయాధిపతి చంద్రునితో గూడుకొని యుండెనేని మానసధైర్యము గలవాడగును. విక్రమాధిపతి కుజునితో గూడుకొనియున్న దుష్టుడును, జడుడును, కోపము గలవాడును అగును. బుధునితో గూడుకొని యుండెనేని సాత్త్వికబుద్ధి గలవాడగును. తృతీయాధిపతి గురునితో గూడుకొని యుండెనేని ధీరగుణముల చేత నభిరాముడును, సమస్తశాస్త్రార్థ విచారము గలవాడును అగును. శుక్రునితో గూడు కొని యుండెనేని కామాతురుడును, కామమూలకముగా, అధికమైన కలహము గల వాడును అగును. తృతీయాధిపతి శనితో గూడుకొనియున్న అత్యధికముగ భయము పొందు వాడగును. రాహువుతో గూడియున్న బాహ్యాభ్యంతరముల యందు రోగము గలవాడగును. కేతుమాంధి గ్రహములతో గూడియున్న యీ ఫలములే గలుగును.

లగ్నమునందు గురుడు తృతీయాధిపతితో గూడుకొనిన చతుష్పాద జంతువుల వలనగాని జలరాశియందున్న జలగండమును గాని పొందును కుజుడును, భ్రాతృస్థానము నందున్న వాడును, భ్రాతృస్థానాధి పతియును అను ముగ్గురును బలిష్టులై యుండిరేని రణరంగ శూరుడగును. తృతీయాధిపతి రాహువుతో గూడు కొనియున్న రాశినాథునితో గలిసియున్నను, రాహువుతో గలిసి లగ్నము నందున్నను సర్పభయము గలుగును. బుధునితో గూడుకొనియున్న గళ రోగముచే బాధపడును. పాపగ్రహము తృతీయస్థానమునందు మాంధితో కూడుకొని యున్న గళరోగము గలుగును. శని బలవంతుడై కుజునితో గూడుకొని తృతీయ స్థానము నందుండెనేని తిటరోగము గలుగును.

తృతీయస్థానము వలన గల్గు అంశ సోదర సంఖ్యను తెలుపును. తృతీయ స్థానము నందున్న గ్రహముయొక్క అంశ సోదర సంఖ్యను తెలుపును. తృతీయాధిపతి, తృతీయస్థాన కారకుడున్న రాశియొక్క అంశనుబట్టి సోదరుల సంఖ్యను తెలుపును. తృతీయాధిపతి యే గ్రహముచే సంబంధమొంది యుండునో ఆగ్రహమున్న రాశియొక్క అంశవలన సోదరుల సంఖ్యను తెలుపును. భాగ్య స్థానమున స్త్రీ గ్రహములున్న స్త్రీ సోదరీమణులును, పాపగ్రహములున్న సోదరులు జనించెదరు. బుధగురులు ద్వితీయ స్థానమునందుండి రాహువు కన్యరాశి యందున్న ముగ్గురు సోదరులుందురు. తృతీయ స్థానము చంద్రవర్గునందుండి, కుజునితో వీక్షించబడుచున్న జాతకునియొక్క సోదరుడు రోగముతో బాధనొందు చుండును. కుజుడున్న స్థానము నుండి తృతీయస్థానమున పాపగ్రహమున్న సోదరులు అనారోగ్యముగా యుందురు. లగ్నమునుండి ద్వాదశ స్థానమున పాప గ్రహమున్న జాతకునికి చిన్న తమ్ముడుండును.

సోదరరాశివలన వుదయించు అంశకు సమాన సంఖ్యగల సోదరులుందురు. భావాధిపతి, కారకుడున్న రాజ్యాధిపతి వల్ల ఉదయించు అంశకు సమానసంఖ్యగల సోదరులుందురు.

తృతీయాధిపతి, లగ్నాధిపతి మిత్రులై యున్న జాతకునికి అనుకూలమైన సోదరులుందురు. వారిరువురు శత్రువులైయున్న జాతకునికి సోదర సఖ్యత యుండదు. తృతీయాధిపతి, తృతీయకారకుడు పురుషరాశి యొక్క అంశయందుండి, పురుషగ్రహముచే వీక్షించబడుచున్న జాతకునికి సోదరులుండురు. అట్లుగాకున్న జాతకునికి సోదరీమణులుండెదరు. అవియే కలగలుపుగాయున్న జాతకునికి సోదరసోదరీ మణులుండెదరు.

4. మాతృ భావము

లగ్నస్థానమునకు నాల్గవరాశి మాతృస్థానమనియు, గృహరాశి యనియు, సుఖరాశియనియు, బంధురాశియనియు, క్షేత్రరాశియనియు, వాహనరాశి యనియు, మంత్రరాశి యనియు, హృదయరాశి యనియు నామములు. ఈ స్థానమును బట్టి జాతకుని యొక్క విద్య, భూమి, వాహనము, గృహము, మాతృసౌఖ్యము, సుఖము, పశువృద్ధి, వ్యవసాయము, బంధువులు, వాపీకూపతటాకాది నిర్మాణములు మొదలగునవి తెలియును.

నాల్గవస్థానమైన మాతృరాశ్యాధిపతి తనయంశమును పొందియున్నను, తనయుచ్చరాశిని పొందియున్నను, లేక మాతృస్థానము నందున్నను జాతకునికి సుఖ సమృద్ధియు, వాహన సమృద్ధియు, రాజకుటుంబీకుల వలె ద్వారమున శంఖ భేర్యాది వాద్యధ్వనులు చెలరేగునట్టి స్థితి గలుగును. మాతృరాశ్యాధిపతి కర్మ స్థానమైన పదియవస్థానమున కధిపతియగు వానితో కూడియున్నను, కేంద్రస్థానము శనిగ్రహముతో జేరియున్నను, జాతకునికి గృహలాభము గలుగును. బంధుస్థానమైన నాల్గవ రాశియందు బుధుడుండి శుభగ్రహములచేత వీక్షింపబడుచున్నను, బుధుడు పూర్ణబలము గలిగి యున్నను జాతకుడు బంధువులచే గౌరవ మర్యాదలను బొందు చుండును. మాతృస్థానము శుభగ్రహములచే గూడియున్నను, మాతృస్థానాధిపతి తన యుచ్చస్థానము పొందియున్నను, మాతృకారకుడగు చంద్రుడు బలవంతుడై యున్నను జాతకుని తల్లికిదీర్ఘాయువు గలిగియుండును. చతుర్థస్థానాధిపతి కేంద్ర త్రికోణముల యందున్నను, స్వక్షేత్ర మిత్రక్షేత్రముల యందున్నను, స్వోచ్చరాశి యందున్నను జాతకుడు నిరంతరము చిత్ర విచిత్ర మూల్యములు వస్త్రముల నలం కారములతో బూర్ణుడై వెండి పళ్ళెరముల యందు భుజించు వాడుగనుండును. చతుర్థ స్థానమును గురుడు పొందియున్నను, చతుర్థస్థానాధిపతి బలవంతుడై యున్నను, చతుర్థ స్థానము గురునిచే వీక్షింపబడుచున్నను జాతకుడు తన బంధు జనులలో కెల్ల మిన్నయగు చున్నాడు. శుభగ్రహమైనను, బుధగ్రహమైనను చతుర్థ స్థానమున కధిపతియై యుండి చతుర్థస్థానమున గురుడున్నను, గురుడు బలవంతుడై లగ్నాధిపతిగా యుండి చతుర్థస్థానము నందున్నను జాతకుడు సర్వజనులలో ప్రాధాన్యము గల వాడుగా నుండును. గురు, శుక్ర, చంద్ర, బుధులు బలవంతులుగా యుండి వారి యొక్క క్షేత్రములు సుఖరాశులుగా గాని శుభగ్రహ వీక్షణములు గలవిగా గానియున్న యెడల జాతకుడు భూలోకమున యున్నపుడును, లగ్నాధిపతి స్వక్షేత్రమును పొంది యున్నపుడును, లగ్నము బలము గలిగి యున్నపుడును, గృహాధిపతి శుభగ్రహముల యొక్క సంయోగమును పొందియున్నను లేక శుభగ్రహ వీక్షణమును పొందినపుడు గాని జాతకుడు మంచి

బలవంతుడగును. సుఖరాశి కధిపతియగు గ్రహము ధనస్థానమైన రెండవ యింటగాని, ఆయుస్థానమైన పదునొకండవ యింటగాని కేంద్ర కోణములందుగాని యున్నను, శుభగ్రహ వీక్షణమును గలిగి యున్నను, శుభగ్రహ యంశమునందున్నను జాతకుడు తన బంధువులకునుపకారము జేయునట్టివాడగును.

చతుర్థస్థానమైన క్షేత్రరాశి కధిపతియగువాడు, కర్మరాశియైన పదవ యింటిలో నుండగా కర్మాధిపతి క్షేత్రరాశిని పొందియున్నను అంగారకుడు బలము గలిగియున్నను జాతకుడు మిక్కిలి మడిమాన్యములు గలవాడగును. క్షేత్రరాశి పాప గ్రహములతో గూడియున్నను, పాపగ్రహముల నడుమయున్నను, పాపగ్రహములచే వీక్షింపబడుచున్నను, పాపగ్రహములయొక్క క్షేత్రమైయున్నను, క్రూరాంశమైనను అట్టి జాతకునికి భూనష్టము గలుగును. క్షేత్రరాశ్యాధిపతి పాపగ్రహములతో సంబంధపడి ధనరాశియందున్నను, నీచక్షేత్రమును శత్రుక్షేత్రమును పొంది యున్నను, ఆ క్షేత్ర రాశ్యాధిపతి ఉచ్ఛరాశియందుండి పాపగ్రహములతో జేరి యున్నను జాతకుని యొక్క భూమి విక్రయింపబడును.

చతుర్థస్థానాధిపతి లగ్నమునందుండిగాని లేక లగ్నాధిపతితో గూడుకొని యున్నను జాతకుడు మంచి మతిమంతుడుగను విద్యార్జనాశక్తి గలవాడగును. గృహరాశ్యాధిపతి కేంద్రకోణముల యందుండి శుభగ్రహములచే వీక్షితుడై యున్నను, శుభగ్రహరాశుల యందున్నను, లేదా శుభాంశమున నుండి శుభగ్రహములతో గూడియున్నను అట్టి జాతకుడు సమస్త విద్యలచేత పరిపూర్ణుడై యుండును. చతుర్థస్థానాధిపతి 6-8-12 రాశులయందుండి పాపగ్రహములతో సంబంధ ముండినను, లేక పాపక్షేత్రమునందున్న జాతకుడు కొలదిపాటి విద్యగలవాడగును.

బంధురాశ్యాధిపతి త్రికోణరాశియగు 5-9 రాశుల అధిపతులతో గూడియున్నను లేక వారిచే వీక్షింప బడుచున్నను జాతకుడు సామ్రాజ్యైశ్వర్యము, విద్యాధికత్వము, అశ్వాందోళికాది వాహన సంపదయు గలవాడగును. అత్యధికమగు మాతృవాత్సల్యము గలవాడుగాను, సమస్త బంధువులపోషించెడి వాడుగను, సమస్త సంసార భోగములు గలవాడుగను, జితేంద్రియుడుగా నుండును. గృహరాశ్యాధిపతి గృహస్థానమున నుండి శుభగ్రహములతో గూడియున్నను లేక శుభగ్రహ వీక్షణము పొందియున్నను జాతకుడు మేడలు, మిద్దెలు వస్తువాహనములు గల వాడగును. క్షేత్రస్థానాధిపతి లాభస్థానమైన 11వ రాశియందు బలము గలిగి యున్నను, బంధు స్థానాధిపతి అంగారకక్షేత్రమందుగాని యున్నయెడల జాతకుడు రాజ్యలాభమును, ద్రవ్యలాభమును, సౌఖ్యలాభమును, వస్తువాహన సౌఖ్యమును గలవాడగును.

భాగ్యరాశియగు నవమ రాశ్యాధిపతి కేంద్రమందున్నను, గృహస్థానమున కధిపతియై యున్నను లేక స్వోచ్ఛస్థానమునందుగాని, మిత్రస్థానమునందుగాని గృహరాశియున్నచో జాతకుని గృహము బహుచిత్రములచే చిత్రితమైయుండును. గృహస్థానాధిపతి పాపగ్రహములతో గూడియుండి 6-8-12 స్థానములయందున్న యెడల జాతకునికి చాలాకాలము వరకు స్వగృహము లేకపోవుటయు, విద్యా విహీనము, సౌఖ్యవిహీనము గలుగును. నాల్గవరాశియైన మాతృస్థానము శుభ గ్రహములతో గూడియున్నను, మాతృస్థానాధిపతి ఉచ్ఛక్షేత్రమును పొందియున్నను, మాతృకారకుడగు చంద్రుడు బలవంతుడై యున్నను జాతకుని తల్లికి దీర్ఘాయువు

గలుగును. చంద్రుడు పాపగ్రహముల నడుమయున్న, పాపగ్రహములతో జేరి యున్నను, పాపగ్రహవీక్షణము బొందియున్నను జాతకునికి మాతృవినాశము సంభవించును. క్షీణచంద్రుడు శత్రుస్థానమును పొందుట నీచస్థానమును పొందుట మొదలగు బలహీనతలు గలవాడైనను, పాపక్షేత్రములగు వ్యయస్థానాదులను పొంది యున్నను జాతకునికి మాతృవినాశము తప్పక గలుగును. చంద్రుడు మాతృస్థానము నందుండి పాపగ్రహములచే వీక్షింపబడినను మాతృస్థానాధిపతి నీచక్షేత్రమును పొందినను జాతకునికి కన్నతల్లి మరణించును.

(భ్రాతృ): పుత్రస్థానములైన 3-5 రాశులలో పాపగ్రహము జేరియున్నను, శనిగ్రహమునకు నాల్గవదియైన పాతాళరాశి నీచక్షేత్రమై యున్నను, చంద్రుడు పాపగ్రహమువీక్షణమును గలిగియున్నను జాతకుని యొక్క తల్లికి మరణము గలుగును. క్షీణచంద్రుడు 6-8-12 రాశుల యందుండి పాపగ్రహములతో గూడి యున్నను, నాల్గవరాశి పాపగ్రహములతో గూడియున్నను, లేక వీక్షింపబడినను జాతకునికి మాతృమరణము సంభవించును. చంద్రుడున్న స్థానమునకు ఏడవరాశిలో పాపగ్రహమున్నను, చంద్రుడున్న స్థానము నుండి పంన్రెండవరాశి యందు సూర్యుడు పాపగ్రహములతో గూడియున్నను. శుక్రుడున్న రాశి మొదలు ఐదవ రాశి యందు సూర్యుడు శనితో గూడియున్నను లేక శనితో వీక్షింపబడు చున్నను అట్టి జాతకుడు తల్లికి మరణకారకుడగును. రాత్రులయందు చంద్రుని యొక్క త్రికోణస్థానమునందు శనిగ్రహము గూడియున్నను, లేక పగటివేళలందు శుక్రుని యొక్క త్రికోణస్థానమునందు పాపగ్రహవీక్షితుడై అంగారకుడు యెన్మిదవ యింటి యందుండినను, లేక అంగారకుని శనికి నడుమనుండెడి లగ్నము నందు చంద్రుడున్నను, అట్టి యోగము జాతకుని తల్లికి మరణము గలిగించును.

లగ్నాధిపతియగు సుఖస్థానాధిపతియును పరస్పరము మిత్రగ్రహములుగా యుండి శుభగ్రహములచే వీక్షింపబడుచున్న జాతకునికి మాతృప్రేమ అపరిమితముగా యుండును. చంద్రగ్రహము బలము గలిగి యున్నను, శుక్ర గ్రహము శుభగ్రహములచే వీక్షింప బడుచున్నను లేక శుభగ్రహ భాగములతో గూడి యున్నను సుఖస్థానము శుభగ్రహ సంబంధము గలిగి యున్నను లేక శుభగ్రహ బలము పూర్ణముగా నున్నచో జాతకునికి సుగంధ వస్త్రాభరణములు, మంచి సౌఖ్యము, వాహనములు మొదలగునవి గలుగును. సుఖరాశి శుభగ్రహ సంబంధము గాని శుభగ్రహ వీక్షణముగాని గలిగియున్నను, నాల్గవరాశికి అధిపతియైన గ్రహము చంద్రునితో గూడి లగ్నరాశి లగ్నాధిపతి సంబంధము గలిగియున్నను జాతకునికి అశ్వలాభము గలుగును. వాహన రాశ్యాధిపతి శుక్రునితో గూడియున్నను లేక లగ్నము నందున్నను జాతకునికి అందలములు, పల్లకీలు మున్నగు నర వాహనముల యోగములభించును. లగ్నము గురునితో గూడియున్న జాతకునికి గజాశ్వాందోళక శిబికా యానములు లభించును. లగ్నము నీచమూఢములను బొందియుండి చంద్ర, గురు శుక్రగ్రహములతో గూడియున్నను, వాహనరాశ్యాధి పతియును పైవారితో గలిసియున్నను, యీ మూడు సన్నివేశములు గలవారికి వాహన యోగము లందురు. సుఖరాశ్యాధిపతి కేంద్రస్థానము లందున్నను, లేక లగ్నమునందున్నను, జాతకుడు అనేక వాహనయోగములు గలిగి సుఖించును.

కర్మరాశియైన పదోరాశి లగ్నమైయున్నను. ఆలగ్నాధిపతి లగ్నమునందున్నను జాతకునికి విశేషమగు వాహనయోగములు గలుగును. కర్మరాశియైన పదోరాశి కధిపతియైనవాడు లగ్నమును పొందియున్నను లేక ఆ లగ్నాధిపతి కర్మరాశి యందున్నను జాతకుడు విశేష వాహనయోగములు గలవాడై సుఖించును. విద్యారాశి కధిపతియైనవాని రాశి శుభక్షేత్రమై యున్నను. శుభగ్రహములచే గాని శుక్రగ్రహముచే గాని వీక్షింపబడుచున్నను జాతకుడు విశేషవాహనములు గలవాడగును.

శుక్ర చంద్రగ్రహములు ధనరాశిలో గాని లేక క్షేత్రరాశిలో గానియుండి శుభగ్రహములతో గూడియున్నను లేక శుభగ్రహ క్షేత్రములను పొందియున్నను జాతకుడు అశ్వముల నెక్కి తిరుగువాడుగ నుండును. వాహనరాశ్యాధిపతి లగ్నాధిపతిచేతను చంద్రునిచేతను వీక్షింపబడుచున్నను జాతకుడు అశ్వముల నెక్కి తిరుగువాడుగ నుండును. 1-9-10 రాశులైన లగ్న, భాగ్య, కర్మరాశులు అధిపతులైన వారితో గూడుకొని యుండెనేని జాతకుడు అందలము పల్లకి మొదలగు వాహన సౌఖ్యమును పొందును. సుఖరాశి శుభగ్రహములతో గూడియున్నను. సుఖరాశ్యాధి పతి కేంద్రత్రికోణరాశులను పొందియున్నను భాగ్యరాశ్యాధిపతి పరమోచ్చక్షేత్రమును పొందియున్నను జాతకుడు విశేష శయన పరికరములు గలవాడుగ నుండును.

లగ్నాధిపతి సుఖరాశియందుండి నీచగ్రహముగా యున్నను లేక నీచగ్రహములతో జేరియున్నను. పాపగ్రహములతో గాని జలగ్రహముతో గాని గూడుకొనియున్న జాతకుడు సుఖము లేనివాడగును. వాహనరాశ్యాధిపతి దుష్టరాశుల యందున్నను. అస్తమయమును పొందియున్నను. భాగ్యరాశ్యాధిపతిచే వీక్షింపబడు చున్నను. లేక లాభరాశ్యాధిపతిచే జూడబడుచున్నను జాతకుడు చెడ్డవాహనముల నెక్కి సంచరించువాడగును. సుఖరాశ్యాధిపతి రాహువు లేక శనిగ్రహముతో కూడి యున్నను. కుజవీక్షణము గలిగియున్నను. శుభగ్రహ వీక్షణబలము లేక యున్నను జాతకుడు శిలాపీడితుడగును. అనగా రాళ్ళదెబ్బలచే బాధపడును. హృదయరాశి పాపగ్రహ సంయోగమునొంది హృదయరాశ్యాధిపతి పాపగ్రహ వీక్షణమును పొంది యున్నను లేక హృదయరాశి యందు పాపగ్రహము జేరియున్నను. లేక పాపగ్రహముల మధ్య హృదయరాశియున్నను జాతకుడు హృదయమున కపటము గలవాడుగ నుండును. హృదయరాశి సూర్యునితోగాని. క్షీణచంద్రునితో గాని గూడియున్న జాతకుడు క్షణకాలము కపటియై తదుపరి కపటమునువీడి యుండును. చతుర్థరాశ్యాధిపతి తన స్వక్షేత్రమున యున్నను. ఉచ్చ క్షేత్రము నందున్నను. నాల్గవరాశియైన మంత్రగృహము నందుండినను. శుభగ్రహ వీక్షణము గలిగియున్నను లేక శుభగ్రహ సంయోగము గలిగియున్నను జాతకునికి భూములు మొదలగు క్షేత్రములు సమృద్ధిగా గలుగును. .

సుఖరాశ్యాధిపతి కేంద్రము నందున్నను. శుక్రగ్రహము చంద్రుని యొక్క కేంద్ర రాశియందున్నను. బుధుడు తన ఉచ్చరాశియైన కన్యయందున్నను జాతకుడు మంచి విద్వాంసుడగును. సుఖరాశి శని గ్రహముతోగాని. సూర్యునితోగాని కూడుకొని యున్నప్పటికి చంద్రుడు తొమ్మిదైన భాగ్యరాశిని పొందియున్నను. కుజుడు 11-వది యగు లాభరాశిని పొందియున్నను జాతకుడు ఆవులు. గేదెలు మొదలగు పశు ధనము గలవాడగును. సుఖరాశి నీచగ్రహముతో గూడియుండి సుఖరాశ్యాధిపతి

ఆరవ యింటిని పొందియున్నను. కుజుడు వ్యయరాశిని జేరియున్నను. జాతకుడు మూగవాడగును. బుధగ్రహము 8-వది యగు రంధ్రరాశి కధిపతియై యున్నను. సుఖరాశ్యాధిపతి నీచస్థానమును పొందినను. సుఖకారకుడైన గ్రహము వ్యయస్థానము నందున్నను. జాతకుడు దేశసంచారి యగును. షష్ఠరాశ్యాధిపతి శుభ క్షేత్రము నందుండి రంధ్రరాశ్యాధిపతితో కూడుకొని యున్నను. సుఖరాశ్యాధిపతి యొక్కువ దుర్బలుడుగా నున్నను జాతకుడు తన బంధువుల విషయమున కుత్సితుడుగా నుండును. అనగా కపటము గలిగి యుండును. లాభరాశ్యాధిపతి సుఖరాశిని పొందియున్నను. ఆ సుఖరాశ్యాధిపతి లాభస్థానమును పొందియున్నను. జాతకుడు పండ్రెండేండ్లు నిండుసరికి నరవాహన లాభము పొందును. వాహనస్థానమైన నాల్గవరాశి సూర్యగ్రహముతో గూడుకొని యున్నప్పటికి. వాహన స్థానాధిపతి తన ఉచ్ఛక్షేత్రమును పొందియున్నను, శుక్రుని వీక్షణముతో గూడుకొని యున్నను, జాతకుడు ముప్పది రెండవ యేట వాహన లాభము బొంద గలుగును.

సుఖస్థానాధిపతి షష్ఠాధిపతితో గూడుకొని ధర్మస్థానము నందుండెనేని తండ్రియగువాడు విటుడగును. మఱియును మాతృస్థానాధిపతి భాగ్యాధిపతితో గూడుకొని సౌఖ్యస్థానము నందుండినపుడు గూడ తండ్రి జారుడగును. చతుర్థషష్ఠస్థానాధి పతులు పితృస్థానము నందుండిరేని తండ్రి వ్యభిచారి యగును. మాతృ. పితృ షష్ఠ. లగ్నాధిపతులు నొక్కచోట నుండిరేని జాతకుడు పరజాతకుడగును. చంద్రుడైనను సూర్యుడైనను కేంద్రములందుండి పాపగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు కలవాడయ్యెనేని క్రూరగ్రహము సుఖస్థానము నందుండగా పాపుని చేత జూడబడెనేని మాతృగామి యగును. చంద్రుడైనను శుక్రుడైనను కేంద్రము నందుండి పాపులచేత జూడబడినను. క్రూరుడు సుఖస్థానము నందున్నను. మాతృగామియైనను గురుభార్యను పొందువాడైనను అగును. చంద్రుడు సారషష్ఠాధిపతియై సుఖస్థానము నందున్న యెడల మాతృతుల్య స్త్రీలను పొందువాడగును, చంద్రుడు రాహువుతో గూడుకొని యుండెనేని నీచునితో తల్లి వ్యభిచారిణియై యుండును. చంద్రుడు రాహుకేతువులతో గూడుకొని యుండెనేని నీచునితో తల్లి క్రీడించును. శనితో గూడుకొనియుండెనేని తల్లియగునది శూద్ర పురుష సంయోగములు పొందును. బుధునితో గూడుకొని యుండెనేని తల్లియగునది క్షత్రియునితో క్రీడించును. గురునితో గూడియుండెనేని బ్రాహ్మణునితో వ్యభి చరించును. చంద్రుడు కుజారిశులతో గూడుకొని యుండెనేని తల్లి వ్యభిచారురాలగును.

చంద్రుడు భ్రాతృస్థానాధిపతితో గూడుకొని అనిష్టస్థానము నందుండెనేని ఇతర స్త్రీ యొక్క స్తన్యమును త్రాగును. లగ్నాధిపతి బలవంతుడై యుండగా మాతా పితృస్థానాధిపతులు దుస్స్థానముల యందుండిరేని మాతపితలు నాశనమును పొందుదురు. మాతృస్థానాధిపతి లగ్నాదిపతులు కోణములను పొందియుండగా ఆ త్రికోణాధిపతులలో నొకడు లగ్నమును పొందియుండెనేని తల్లిదండ్రు లిరువురును ఏకకాలమునందు మరణమును పొందుదురు. మాతృపితృ లగ్నాధిపతులు కేంద్ర కోణముల యందుండిరేని ఆ ముగ్గురి యొక్క దశాంతర్దశ కాలముల యందు తల్లికి తండ్రికి మరణము వెంటనేకలుగును. సూర్యచంద్రులు పితృస్థానముల యందుండి రేని మాతపితలకు మరణము గలుగజేయుదురు. సూర్యచంద్రులు

మాతాపితృస్థానాధిపతులతో గలిసియుండినప్పుడు మాతాపితలకు మరణమును గలుగ జేయుదురు. నవమాధిపతి చతుర్థాధిపతులు సూర్యునితో గూడియుండినను, సంబంధ పడినను కూడ మాతపితలకు మరణము గలుగును. మాతృభావాధిపతి మాతృకారకుడు వారితో కూడినవారును, మాతృరాశి యందున్నవారు, మాతృ స్థానమును చూచినవారు, అయిన గ్రహములకు అనిష్టకరులగు గ్రహముల యొక్క అంతర్దశా కాలమునందు మాతకు మరణము గలుగును.

ఉక్తస్థానములు మూటిలో (1-4-9) నొక్కచోటనైనను వాహనాధిపతి బలవంతుడై లగ్నలగ్నేశ సంబంధములు గలవాడై యుండెనేని అట్టివానిదశ యందు వాహనము గలుగును. చతుర్థ ధర్మాయ ధనాది (4-9-11-2) పతులు లగ్న సంబంధము చేత బలాధికులై రేని వారియొక్క దశాంతర్దశల యందు క్రమముగా ధనలాభాధికము కలుగును. చతుర్థాధిపతి నీచశత్రుభాగము యందైనను, కాలాగ్ని శూల అంతక షష్ఠభాగముల యందైనను యుండి పాపాన్వితుడైనను, పాపులచేత చూడబడినను క్షేత్రాములు నశించును. శత్రుస్థానాధిపతి లగ్నాధిపతి యొక్క గృహమును పొందియుండెనేని అతని యొక్క దశాంతర్దశల యందు గృహధామములు నశించును. శన్యారమాంధులతో గూడిన వాహనాధిపతియొక్క దశాంతర్దశల యందు బంధు నాశమును అనేకములైన అనర్థకములు సంభవించును. పాపగ్రహమైనను, రాహువైనను పాపదృష్టుడై సుఖస్థానము నందుండెనేని గృహమందు సుఖార్తిని పొందువాడగును. కుజుడైనను, సూర్యుడైనను సుఖస్థానమునగు నీచయందైనను శత్రుస్థానము నందైనను యున్నయెడల గృహము లేనివాడగును. చతుర్థస్థానము నందున్న గ్రహము నీచాస్తమయములను పొందిన వాడయ్యెనేని సూయి మొదలగువానిలో పడిపోవును. సుఖస్థానమునందు పాపుడుండెనేని పాపము జేయువాడగును. సుఖస్థానమునందు శని యుండెనేని సుఖము లేనివాడగును. సుఖాధిపతి వ్యయస్థానము నందుండెనేని యితరుల గృహముల యందుండు వాడును, యితర దేశముల యందుండు వాడును అగును. సుఖాధిపతి అష్టమమందుండిన గృహశూన్యుడగును. షష్ఠము నందుండెనేని జ్ఞాతిజనము మొదలుగా గల జనుల గృహమున నివసించువాడగును. వ్యయ, ధన చతుర్థాధి పతులు ఆరు మూడు పన్నెండు యెనిమిదిస్థానముల యందుండి యెంతమంది పాపగ్రహములతో గూడుకొని యుండురో అన్నిగృహభాగములు నశించును. లగ్న త్రికోణ కేంద్రముల యందున్న వారలలో నెందరు బలవంతులై యుందురో అన్ని మంచివగు గృహములు గలుగును. సుఖాధిపతి లగ్నమునకు పన్నెండవ యింటి యందుండెనేని జాతకునకు జీర్ణగృహము గలుగును.

గృహాధిపతి బలవంతుడై యుండి తృతీయస్థానమునందు సౌమ్య గ్రహమున్న జాతకునకు మందిరము లభించును. గోపురాద్యంశ యందైనను శుభ వర్గములయందైనను యున్న యెడల దృఢమైన గృహము గలుగును. దశాధిపతి పాపులతో గూడుకొని చతుర్థస్థానము నందుండెనేని క్షేత్రవినాశమగును. క్రూరాంశ యందైనను మృత్యుకరాశి భాగముల యందైనను యుండి యష్టమాధిపతితో గూడు కొనియున్న క్షేత్ర వినాశమగును.

చతుర్థస్థానమునకు సూర్యదృష్టిగలిగియున్న జాతకుని తల్లికి ఆపద, బంధు నాశము, ధనలాభము, గౌరవము, డంబము కల్గును. చంద్రవీక్షణ గల్గి యున్న బంధు నాశము, ధనలాభము, గౌరవము, డంబము, ఆయుస్సువృద్ధి, తల్లి దండ్రుల వలన అసౌఖ్యము గల్గియుండును. కుజుడు నాల్గవ భావమును వీక్షించుచున్న జాతకుని నాల్గవయేట తల్లికి ఆపద సంభవించును. కుజదృష్టి వలన జాతకునికి భూలాభము, రాజ్యలాభము, శత్రువుల అపజయము గల్గును. బుధుని దృష్టివలన తల్లికి అమిత సౌఖ్యము రాజానుగ్రహము, ధనలాభము, పిత్రార్జిత లాభము, స్త్రీసాంగత్య సంతోషము గల్గును. గురువీక్షణ గలిగియున్న తల్లి సౌఖ్యమభివృద్ధి బొందును. వాహన సౌఖ్యము, విద్య బంధువులవలన గౌరవముగల్గును. శుక్ర దృష్టివలన తల్లిసౌఖ్యము, సంతోషము, ధనలాభము, గౌరవము, వాహనసౌఖ్యము గల్గును. శనిదృష్టివలన జాతకుని తల్లి యొక్క తండ్రి మరణించును. జాతకుని 4 లేక 16వ యేట రోగబాధవలన భయము. తక్కువ స్థాయిగల వానితో అపజయము, అనేక కష్టములు సంభవించును.

నాల్గవ స్థానమున శుభగ్రహముండి, కారకగ్రహము శుభగ్రహముతో సంబంధపడియున్న జాతకుని తల్లి యెక్కువకాలము జీవించియుండును. చంద్రుడు గాని లేక శుక్రుడుగాని బలవంతులై శుభగ్రహముచే వీక్షించ బడుచుండి, శుభాంశ యందుండి, నాల్గవస్థానమున కేంద్రమున శుభగ్రహమున్న జాతకుని తల్లి యెక్కువ కాలము జీవించియుండును.

5. పుత్రభావము

లగ్నము మొదలు ఐదవ స్థానమునకు పుత్రస్థానమనియు, బుద్ధి స్థాన మనియు అందురు. పుత్రులయొక్క జననము సాధారణమగు గ్రహముల బలమును బట్టిగాక పుత్రస్థానాధిపతియొక్క బలమును బట్టియే నిశ్చయించవలయును.

పంచమస్థానమైన పుత్రరాశి బుధ గురు శుక్రులును పంచమాధిపతులతో గూడు కొని యున్నను, లేక వారిచే వీక్షించ బడుచున్నను జాతకునికి పుత్రసంతా నము గలుగును. పుత్రస్థానాధిపతి బలవంతుడై లగ్నాధిపతితో గూడిగాని, వీక్షించ బడిగాని యుండి, పంచమస్థానమున పాపగ్రహములు లేనియెడల జాతకునికి సంతానము గల్గును. పుత్రస్థానాధిపతి బలవంతుడై లగ్నాధిపతితో గూడిగాని, వీక్షించ బడిగాని యుండి, పంచమస్థానమున పాపగ్రహములు లేని యెడల జాతకునికి సంతానము గల్గును. పుత్రస్థానాధిపతి తన యుచ్ఛ క్షేత్రమును బొందియు, కేంద్రకోణములను బొందియు, గురువుతో గూడియు లేక వీక్షింప బడియు నుండెనేని జాతకుడు పుత్ర సంతానము గలవాడగును. పంచమస్థానము నందు శుభగ్రహముండి దానితో మరియొక శుభగ్రహము కలిసియున్నను లేక వీక్షించుచున్నను లేక లగ్నాధిపతితో గూడిగాని చూడబడిగాని యున్నయెడల జాతకునకు సంతానము గలుగును. గురు గ్రహమును లగ్నధనాధిపతియు, కళత్రస్థానాధిపతియు, పుత్రస్థానాధిపతియు వీరందరు బలహీనులైయున్నయెడల జాతకునికి అనపత్యభావము గలుగును. అనగా బిడ్డలులేని కొరత సంభవించును. లగ్నము, చంద్రుడు, గురుడు, వీరికి ఐదవరాశి యందుండు గ్రహములు శుభగ్రహ వీక్షణమును పొందక పాపగ్రహములతో గూడియున్న జాతకునికి బిడ్డలుగలుగరు.

పుత్రస్థానమున పాపగ్రహమున్నను పంచమ స్థానాధిపతి పాప గ్రహముల మధ్యనున్నను. యితరములగు శుభగ్రహముల వీక్షణము లేక పోయినను జాతకునికి అనపత్యభావము అనగా సంతాన విహీనత సంభవించును.

పుత్రస్థానమున పాపగ్రహముండి బలహీనమైయున్న యెడల జాతకునికి పుత్రులు పుట్టినను చనిపోవు చుందురు. బుధుడు అష్టమాధిపతిగాక యుండి, అష్టమాధి పతిచే వీక్షించబడకుండి, అష్టమాధిపతిచే కూడక యుండి బలవంతుడై యున్న జాతకునికి శుభములు గలిగించును. అనగానట్టి విశేషములుగల బుధుడు సమస్త దోషములను పోగొట్టి శుభముల నిచ్చును. పుత్రస్థానము కుంభరాశియై అందు సూర్యుడుండుట సంభవించినచో జాతకునికి పుత్రభాగ్యము నశించును. కర్కాటక రాశి యందు సూర్యగ్రహమున్న యెడల జాతకునికి కొలది మంది పుత్రులు గలుగు దురు. కర్కాటకరాశి గాక తక్కిన క్షేత్రములు పుత్రస్థానములైనచో సమసంఖ్యగల పుత్రులు గలుగుదురు.

శుక్రగ్రహము పంచమస్థానము నందున్న యెడల జాతకుడు మంచి గుణ వంతురాలగు భార్యను పొందగలడు. జాతకుడు యెక్కువ సంతానమును గూడ పొందగలడు. శనిగ్రహము పుత్రస్థానము నందుగాని లేక స్వక్షేత్రము నందుగాని యున్నయెడల జాతకునికి యేక పుత్రయోగము గలుగును. గురుగ్రహము సింహరాశి యందున్నచో జాతకునికి పుత్రకొరతగాని, పుట్టినను మరణించుటగాని సంభవించి పుత్రశోకము గలుగును. గురుడు మిథునరాశియందున్న జాతకునికి భాగ్యములు గలుగును. గురుడు కన్యాలగ్నమందును కర్కాటక లగ్నమందున్న యెడల జాతకుడు పుత్రులు లేనివాడుగా నగును.

గురుగ్రహము మీనరాశిలోనున్న యెడల జాతకునకు కొలదిమంది బిడ్డలు గలుగుటయు, ధనుస్సులోనున్న యెడల అధిక సంతానమును, కర్కాటక రాశిలోనున్న యెడల విశేష అధిక సంతానము, కుంభరాశియందున్న యెడల బిడ్డలు లేని కొరత గలవాడగును. బృహస్పతి మకరరాశినిగాని కన్యారాశిని గాని పొందియున్న జాతకుడు పుత్రశోకమును బడయుటయు. కర్కాటకరాశి యందున్న ఆడు సంతానము విశేషించి యుండును. పంచమరాశియందు బుధుడున్న జాతకునికి తరచు స్త్రీ సంతానము గలిగి కొలదిపాటి సుఖము అనుభవించు చుండును. పంచమస్థానము పురుష గ్రహముచే కూడియున్నను లేక వీక్షింపబడునను, పురుషగ్రహము వసించు క్షేత్రమైనను జాతకునికి ఆ సన్నివేశము పుత్రప్రదమగును.

పంచమస్థానమునందు అంగారకుడున్న జాతకునికి పుట్టిన సంతానమెల్ల నశించుటయు, రాహువున్నయెడల జాతకుడు అల్పసంతానము పొందెడు వాడగును. దయాళుడును, చంచల హృదయము గలవాడగును. కళత్రస్థానమైన యేడవరాశిలో పుత్రస్థానాధిపతి యున్నను, పుత్రస్థానమునందు కళత్రస్థానాధిపతి యున్నను, పుత్ర స్థానాధిపతి పాపగ్రహముగాని, పాపగ్రహవీక్షణము గలిగిగాని యున్న జాతకుడు సంతాన విహీనుడగును. పదియవదియైన కర్మస్థానాధిపతిగాని, అంగారకుడుగాని, భాగ్యస్థానాధిపతి యొక్క రాశియందున్నను లేదా అతని నవాంశమునందున్ననూ జాతకునికి 50 సం॥లు దాటిన వెనుకనే పుత్రసంతానము గలుగును. అంగారకుడు మేష, సింహ, వృశ్చిక, మీనరాశిని పొందియుండి పుత్రస్థానమందుండినను లేక

గురునిచే వీక్షింపబడుచున్నను లేక కూడుకొనియున్నను జాతకునికి జీవిత కాలములో తప్పక పుత్రసంతతి గలుగును. పుత్రస్థానాధిపతి పాపగ్రహములతో గూడియున్న మొదట పుట్టిన సంతానము నశించుటయు తరువాత గలిగిన బిడ్డలు జీవించుటయు సంభవించును. కళత్రస్థానాధిపతి పుత్రస్థానాధిపతితో చేరియున్న జాతకుడు నశించి పోయెడి బిడ్డలుగలవాడుగను, కళత్రము నశించెడువాడుగనగును.

కన్యాలగ్నము జన్మలగ్నమై దానియందు సూర్యుడుండగా శని హీనము నందుండగా బ్రతికియుండగనే భార్యమరణమును పొందును. కన్యాలగ్నము జన్మ లగ్నమై దానియందు సూర్యుడుండగా పంచమమునందు కుజుడున్న పుత్ర మరణము కలుగును. పుత్రస్థానాధిపతియైనను నవమాధిపతియైనను సప్తమముననో యుగ్మరాశి యందో నివసించియుండి చంద్ర శుక్రుల యొక్క దృగ్యోగాది సంబంధము కలవాడయ్యేనేని పుత్రికాసంతానము గలవాడగును. గురుని వలనను, పంచమ స్థానము వలనను పుత్రప్రాప్తిని విచారింపవలయును. పుత్రస్థానమునకు సప్తమ స్థానము నందు సౌమ్య గ్రహమున్నను, ఆ రాశినాథుడు శుభ గ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు కలవాడైనను లేక కేంద్రకోణముల యందున్నను, పుత్ర స్థానాధిపతి స్వక్షేత్రము నందున్నను అల్పసంఖ్యగల పుత్రులు గలవాడగును. పుత్రేశుడున్న అంశనాథుడు స్వరాశ్యంశను పొందియుండెనేని యొక్క పుత్రుడే కలవాడగును. సప్తమాధిపతి పుత్ర స్థానము నందుండెనేని సంతాన హీనుడైనను భార్యా హీనుడైనను నగును. పాపగ్రహములు అష్టమశత్రురిఃఫ గృహముల యందుండి రేని కులనాశమును జేయుదురు. రాహువు పుత్రస్థానము నందుండగా పుత్రాధిపతి దుస్థానము నందుండెనేని పుత్రనాశము గలుగును. పుత్రస్థానము నందు లగ్నాధిపతియును, లగ్నమునందు పుత్రాధిపతియును దుస్థానమున నుండి శుభగ్రహ వీక్షణము కలిగిన జాతకునకు ఔరస పుత్రుడొకడును దత్తపుత్రుడొకడును కలుగుదురు.

పుత్రస్థానాధిపతి శుభక్షేత్రములగు కేంద్రకోణముల యందుండి శుభగ్రహముల చేత జూడబడెనేని బాల్యమునందే పుత్రులు కలుగుదురు. పంచమ ద్వితీయాధిపతులు బలరహితులై పాపులచేత చూడబడుచు పుత్రస్థానము నందుండి రేని అనేక మంది భార్యలు కలిగియున్నను పుత్రులు లేని వాడగును. మఱియు నిట్టి జాతకుని భార్య పుత్రయోగము కలదైయున్నను సౌమ్య గ్రహము చేతనైనను షష్ఠాధిపతి చేతనైనను చూడబడినయెడల జారపురుషుని వలన సంతానము కలదగును. దశమ స్థానమునందు చంద్రుడును సప్తమ స్థానమునందు శుక్రుడును సుఖస్థానమునందు పాపులును యున్న యెడల సంతతికి విచ్ఛేదము గలుగును. వంధ్యయును, వృద్ధురాలును, రోగముచే కృశించినదియు, బాలికయును, రోగిణి యును, ప్రతిమాసమునందును పుష్పవతికానిదియును, కఠినురాలును, స్థూల దేహము కలదియును అయినస్త్రీలు విడువదగినవారు.

ఏ గ్రహమైనను పరిపూర్ణమైన బలము గలవారై పుత్రస్థానము నందుండి నను పుత్రస్థానాధిపతికి ఏగ్రహము చూపును లేకపోయినయెడల దత్తపుత్రుడు కల వాడగును. చంద్రుడు పాపక్షేత్రమునను, పుత్రస్థానాధిపతి తొమ్మిదవ క్షేత్రము నందునను లగ్నాధిపతి త్రికోణక్షేత్రము నందుండినను దత్తపుత్రడే కలుగును. పుత్ర

స్థానాధిపతి యుగ్మోదయము నందున్నను, చతుర్థస్థానము నందున్నను, మందాంశను పొందియున్నను, దత్తపుత్రుడు ప్రాప్తించును. పుత్రస్థానాధిపతి రవి చంద్ర కుజాలతో గూడు కొనియుండి ఉగ్రాంశయందైనను, శని అంశయందైనను యున్న యెడల దత్త పుత్రుడు ప్రాప్తించును.

గురునకును, చంద్రునకును లగ్నమునకును అయిదవస్థానము పుత్రప్రద రాశియనబడును. ధర్మస్థానము వలన గూడ పుత్రప్రాప్తిని విచారించవలయును. ఈ చెప్పబడిన స్థానాధిపతుల యొక్కయును, స్థానములయందున్న వారియొక్కయును దశాంతర్దశల యందు పుత్రప్రాప్తిని విచారింపవలయును. పుత్రస్థానాధిపతి కారకుడు అను వారియొక్క దృగ్యోగాది సంబంధములు గల దుస్స్థానాధిపతులు దుర్బలులైరేని అట్టివారి యొక్క దశాంతర్దశల యందు పుత్రప్రాప్తి మొదలుగాగల అనేక శుభములు గలుగును.

సూర్యుడు దుష్టస్థానమును పొందినను, సింహమీనముల ద్వాదశాంశ యందున్నను, జననకాలమునకు పూర్వమునందే తండ్రి మరణమును పొందును. సూర్యగుళికుల స్ఫుటరాశికి త్రికోణమునందు శనివచ్చిన యెడల జనకునకు రోగము గలుగును. గురుడు తదంశను పొందినయెడల జనకునకు మరణము గలుగును. పితృ మాతృనాథులు రాశిచక్రమున అదృశ్యస్థానమును పొందిన యెడల మాతాపిత ముఖములు చూచు నదృష్టముండదు. మరియు పుత్రాధిపతి అదృశ్య స్థానము నందుండెనేని అంత్యకాలమునందు పుత్రశోకమును చూడకయే మరణమును పొందును. గురుడు స్వాంశయందైనను, మృద్వంశయందైనను గోపురాద్యంశయం దైనను శుభాంశయందైనను యుండి శుభులచేత చూడబడెనేని త్రికాలజ్ఞానము కల వాడగును. చతుర్థ, పంచమ స్థానములయందు పాపులుండగా ఆ పాపులు క్రూర షష్ట్యంశల యందుండి శుభదృగ్యోగములు లేనివారైరేని హృద్రోగము కలవాడగును.

పంచమస్థానము రాహుకేతువుల యొక్క దృగ్యోగాది సంబంధము కలదై యుండగా పంచమాధిపతి కూడ రాహుకేతువుల సంబంధము కలవాడయ్యెనేని సర్పదోషము వలన పుత్రనాశము కలుగును. గురుడు పంచమాధిపతి, సప్తమాధిపతి కుజుడు ఒక భావమునందు కలసియుండిరేని దుష్టదేవతా పీడచేత పుత్రీపుత్రనాశ మగును. మాతృస్థానము పాపులతోడను, పుత్రాధిపతి శనితోడను, కూడుకొని యుండగా పాపులు వ్యయనాశ స్థానముల యందున్న యెడల మాతృదోషము వలన పుత్రనాశము కలుగును. నవమస్థానము పాపులతోడను, పుత్రస్థానాధిపతి శనితోడను త్రికోణ స్థానములు మందిమాంది గ్రహములతోడను కూడుకొనియున్న యెడల పితృదోషము వలన పుత్రనాశము కలుగును. పుత్రాధిపతి కుజునితో గలిసి శత్రు స్థానాధిపతిచేత చూడబడి శుభదృష్టి లేనివాడయ్యెనేని శత్రుదోషమువలన పుత్ర నాశము కలుగును. పుత్రస్థానాధిపతియైనను గురుడైనను పుత్రస్థానమైనను పాప గ్రహము చేతచూడబడెనేని దేవశాపము వలన పుత్రనాశమగును. మరియును, షష్ఠాధిపతితో గూడుకొనియున్నను చూడబడినను, బ్రాహ్మణశాపమువలన పుత్రనాశము కలుగును.

పుత్రస్థానాధిపతి నీచ లేక శత్రుక్షేత్రమును పొందియున్నను, 6-8-12 స్థానాధి పతులతో జేరియున్నను, పుత్రస్థానాధిపతి శుభగ్రహ వీక్షణము యేదియు

లేక యున్నను. జాతకునికి పుత్రనాశము దప్పదు. అష్టమాధిపతి పంచమస్థానము నందున్నను. పంచమాధిపతి అష్టమస్థానము నందున్నను. శుభగ్రహ వీక్షణము యేమియు నతనికి లేక పోయినను అట్టి జాతకునికి పుత్రనాశము తప్పదు.

పుత్రస్థానము బుధగ్రహముండెడి రాశిగా యున్నను లేక శనియుండు రాశిగా యున్నను. శనిక్షేత్రము శనితో కలసి యున్నను లేక శని వీక్షణము గలిగి యున్నను జాతకుడు దత్తపుత్రవంతుడుగునే గాని పుత్రులు గలుగరు. గురు గ్రహము పాపగ్రహముల నడుమనున్నను. పుత్రస్థానాధిపతి బలములేక యున్నను. శుభగ్రహ వీక్షణము లేకపోయినను జాతకునికి పుత్రనాశము గలుగును.

పంచమాధిపతి చంద్రశుక్రులును స్త్రీరాశినిగాని తదంశనుగాని పొంది యుండిన జాతకుడు బుద్ధిమంతుడును స్త్రీ సంతానము గలవాడుగ నగును. గురు గ్రహము పాపగ్రహముల మధ్య నివశించుచున్నను. లగ్నాధిపతి పాపగ్రహములతో కూడుకొని యున్నను. లగ్నస్థానమున పాపగ్రహములున్నను జాతకునికి దత్తపుత్రులే గాని ఔరసులు గలుగరు. మిధునలగ్నము మిధునాంశములో బుధ వీక్షణమున్నచో కవలపిల్లలును. స్త్రీగ్రహ వీక్షణమున్నచో ఆడుపిల్లలును. రాహు వీక్షణమున్నచోగూడ స్త్రీ సంతానము గలుగును.

బుద్ధిస్థానమైన పంచమరాశిలో బుధగ్రహముండి గురు లేక శుక్ర వీక్షణము గలిగియున్నను. పంచమస్థానాధిపతిపై గురు శుక్ర వీక్షణము గలిగి యున్నను జాతకుడు ప్రజ్ఞాశాలియు. బుద్ధిమంతుడును కాగలడు.

6. శత్రుభావము

లగ్నస్థానము లగాయితు ఆరవక్షేత్రము శత్రుస్థానమగును. ఈ షష్ఠ స్థానమునుబట్టి జాతకుని యొక్క శత్రు. రోగ. ఋణములను తెలుసుకొనవలెను. దీనినే అరిస్థానమనియు. రోగస్థానమని గూడ యందురు.

శత్రుస్థానాధిపతి వ్యయరాశిని పొందియు నీచక్షేత్రమునుగాని మూఢమునుగాని. శత్రుక్షేత్రమునుగాని పొందియుండి లగ్నాధిపతి బలవంతుడై యుండెనేని జాతకునికి శత్రువులు నశించెదరు. షష్ఠస్థానమునందు శుభగ్రహములున్న శత్రునాశమును. పాపగ్రహములున్న శత్రువృద్ధియు దేహమునందు వ్రణప్రాప్తియు సంభవించును. షష్ఠస్థానమున క్రూరగ్రహమున్నను. షష్ఠాధిపతి క్రూరగ్రహక్షేత్రమును గాని. నీచక్షేత్రములనుగాని. ద్వితీయమును గాని. వక్రమునుగాని పొందియున్నను శత్రుగ్రహములచే జూడబడినను జాతకునికి విశేషము శత్రువులు యుందురు.

షష్ఠాధిపతి శుభగ్రహ సంబంధముగాని. వీక్షణముగాని గలిగియుండి శుభ క్షేత్రమునందున్న యెడల జాతకునికి శత్రుస్నేహముగల్గును. షష్ఠస్థానమున సూర్యుడున్నను. లగ్నాధిపతి మిత్రక్షేత్రమును పొందియున్నను. జాతకునికి విశేషముగా జ్ఞాతులు యుండి శత్రువులుగాని వ్రణములుగాని గలుగవు. షష్ఠాధిపతి గురుగ్రహమై యుండి శుభగ్రహ సంబంధముగాని. వీక్షణముగాని యున్నను. షష్ఠాధిపతి శుభగ్రహములతో కలసియున్నను. జాతకునికి జ్ఞాతులు విశేషముగా గలుగుదురు. సూర్య అంగారకులు పరస్పరము నొకరినొకరు చూచుకొనుచు నొండరుల యొక్క నవాంశల . యందుండిరేని జాతకునికి ద్వంద్వయుద్ధము వలన మరణము సంభవించును.

'లగ్న, ద్వితీయ, సప్తమస్థానములందు కుజుడు సూర్యునితో కలిసి యున్నను, కుజునిచే జూడబడినను, కుజుడు సూర్యునిచే జూడబడినను జాతకునికి మశూచికాది రోగములు గలుగును. అష్టమస్థానమునందు శని యున్నను, వ్యయ స్థానమున కుజుడున్నను, జాతకునికి పదునైదు లేక ముప్పదవ సంవత్సరమునందు స్ఫోటకము మొదలగునవిగల్గును. రోగస్థానమును అంగారకుడున్నను, రోగస్థానాధిపతి పాపగ్రహసంబంధము గలిగియున్నను, జాతకునికి ఆరు లేక పండ్రెండవయేట జ్వరముసంభవించును. షష్ఠస్థానమున గురుగ్రహముండి, ఆగ్రహమునకు పండ్రెండవ యింట చంద్రుడుండిన జాతకునికి 19 లేక 22వ సంవత్సరమున కుష్ఠిరోగము సంభవించును. రోగస్థానమున రాహువుండి చంద్ర శనులతో సంబంధించినను, లగ్నాధిపతి రోగస్థానమునందున్నను జాతకునికి ముప్పది ఆరవయేట క్షయరోగము సంభవించును. రోగస్థానాధిపతి వ్యయరాశియందును వ్యయస్థానాధిపతి రోగస్థానము నందున్న జాతకునికి మూడు లేక పందొమ్మిదవయేట గుల్మరోగము సంభవించును. షష్ఠమమున చంద్రుడుండి కేతువుతో గలిసియున్న జాతకునికి నైదవ లేక యేబదైదవ యేట రక్తకుష్ఠ రోగము గలుగును.

లగ్నాధిపతి రంధ్రరాశియై యెనిమిదవ యింటనుండి శనితో గాని యితర శత్రుగ్రహములతో గాని సంబంధమున్న యెడల జాతకుడు 59-వ సంవత్సరము నందు వాతరోగముచే బాధపడును. లగ్నాధిపతి షష్ఠమమున గాని, వ్యయాధిపతి లగ్నమున గాని, చంద్రుడు షష్ఠస్థానము నందుగాని యున్న యెడల జాతకుడు మృగబాధ వలన భయము నొందును. షష్ఠస్థానము నందు రాహువుండి, రాహువునకు ఆరింట శనియున్న యెడల జాతకునికి ఒక సంవత్సరములోపుననే అగ్ని భయమును, మూడవ యేట పక్షవాతమును గలుగును. అష్టమాధిపతి రాహువుతో గలసి త్రికోణమును బొందియున్న జాతకుడు 18 లేక 20వ యేట గ్రంథులు మొదలగు విషవ్యాధుల చేతను సుఖసంబంధమగు మేహవ్యాధుల చెత భాధపడును. లాభస్థానాధిపతి షష్ఠస్థానమందుండి షష్ఠమాధిపతి లాభస్థానమునందున్న జాతకునికి 41వ సంవత్సరమున శత్రువుల వలన ధననాశము గలుగును. షష్ఠమాదిపతి షష్ఠమమున నుండి గురువుతో కలిసి యున్నను, వ్యయాధిపతియు లగ్నాధిపతియు గురువుతో గూడి షష్ఠమమున నుండినను జాతకునికి పుత్రుడేవాని శత్రువుగానగును. లగ్నాధిపతి షష్ఠమరాశియందును, షష్ఠమాధిపతి షష్ఠమము నందుండిన జాతకునికి 10 లేక 19వ యేట కుక్కచేత భీతి గలుగును.

శత్రుస్థానాధిపతియును బుధుడును రాహువుతో గూడియుండిరేని జాతకుడు నపుంసకుడగును. రోగాధిపతి అనగా కుజుడును బుధుడును రాహువును యేదో విధమున లగ్నాధిపతితో సంబంధము కలవారైయున్న యెడల లింగరోగము కలుగును. మఱియును, లగ్నాధిపతి షష్ఠమము నందుండెనేని రుధిరరోగము కలుగును. సప్తమాధిపతి శుక్రునితో గూడుకొని శత్రు స్థానమును పొందియుండెనేని భార్య పందు రాలగును. కుజుడు శనిచేత చూడబడి శత్రుస్థానమును పొందియున్న జాతకుడు శత్రు భార్యను పొందువాడగును.

షష్ఠాధిపతితో గూడుకొనిపాపుడు లగ్నమునందుండెనేని జాతకునకు దేహము నందు వ్రణములు పుట్టును. పుత్రస్థానము నందుండెనేని తండ్రికి

కుమారునకు వ్రణములు గలుగును. సుఖస్థానము నందున్న తల్లికి వ్రణములు గలుగును. కళత్ర స్థానమునందున్న భార్యకు వ్రణములు కలుగును. ధర్మస్థానము నందుండెనేని - మేనమామకు వ్రణములు గలుగును. తృతీయస్థానము నందున్న సోదరులకు వ్రణములు కలుగును. లాభస్థానము నందుండెనేని జ్యేష్ఠభ్రాతకు వ్రణములు గలుగును. అష్టమ స్థానము నందుండెనేని గుదార్తుడగును. లగ్నాధిపతి బుధ క్షేత్రమునందున్నవాడై బుధునితో గూడుకొనియున్నను బుధునిచేత చూడబడినను గుహ్యరోగము కలుగును.

శత్రుస్థానాధిపతి నీచ మూఢాదిరాశులను పొంది దుస్థానము నందుండగా లగ్నాధిపతి బలవంతుడై యుండెనేని సమస్త శత్రునాశము కలుగును. షష్ఠాధిపతి గోపురాది వైశేషికాంశల యందుండి సూర్యునిచేత చూడబడుచుండగా లగ్నాధిపతి సంపూర్ణబలవంతుడై యుండెనేని జ్ఞాతుల కుపకారము చేయువాడగును.

షష్ఠస్థానము మేషరాశియైయున్న జాతకుడు పశువులవలన ఆస్తులు పొందుట, మంచిమనస్సు, శత్రువులను ఓడించుట, చేపట్టినపనులు జయించుట మొదలగునవి గల్గియుండును. షష్ఠస్థానము వృషభరాశియైయున్న జాతకుడు జంతు జాలముతో పోరాడుట, బిడ్డలవలన యితరులతో పోరు, లైంగిక వ్యవహారములో అభిరుచిగల్గి తన బంధువర్గములో యొక స్త్రీతో సంబంధముగల్గియుండును. షష్ఠ స్థానము మిథున రాశియైయున్న జాతకుడు స్త్రీలవలన శత్రుత్వము పొంది బాధ నొందుట, జనులు ద్వేషపరులై యుండుట, వ్యాపారస్తులతో సంబంధము గల్గించు కొని తక్కువ జాతివారితో స్నేహభావముగాయుండును. షష్ఠస్థానము కర్కాటక రాశియై యున్న జాతకుడు యెక్కువ సంతతి, సోదరులు, గల్గి ప్రజా నాయకులు, బ్రాహ్మణ శ్రేష్ఠులతో సమానస్థాయి గల్గియుండును. కాని సామాన్య జనులతో విరోధిగా యుండును. షష్ఠస్థానము సింహరాశియైయున్న జాతకుడు బంధువుల తోను, యొకని పుత్రికతో విరోధియై యుండును. ఆదాయవ్యయములు సమానముగా యుండును, స్త్రీలవలన ధనము ఆర్జించి మరల వారివలననే గోల్పోవును. షష్ఠ స్థానము కన్యరాశియైయున్న జాతకుని మంచి పనుల వలన మంచి వారు విరోధు లగుదురు. బంధువులు జాతకునితో శత్రుత్వము గల్గియుండుట సంభవించును.

షష్ఠస్థానము తులారాశియై యున్న జాతకుడు తన యజమానికి, తన భార్యకు, చెడు స్త్రీలకు, పనికిమాలిన వ్యభిచారిణులకు విరోధియగును. షష్ఠస్థానము వృశ్చిక రాశియైయున్న జాతకుడు పవిత్రమైన బ్రాహ్మణులతోను, మృగములు, సర్పములు, చోరులు, యేనుగులు, స్వంత అశ్వము మఱియు స్త్రీలతో విరోధి యగును. షష్ఠస్థానము ధనుస్సు రాశియైయున్న జాతకుడు, ఆయుధములు ధరించిన వారు, మోసగాండ్లు, చరస్థిర వస్తువులు, అశ్వములు, యేనుగులు, మొదలగువాని వలన మరణము పొందును. షష్ఠస్థానము మకరరాశియైయున్న జాతకుడు ధనము వలన స్నేహితులు, మంచిజనులు మఱియు యితరులతో విరోధిగాయుండును. షష్ఠస్థానము కుంభరాశియైయున్న జాతకుడు యోగ్యుడగుట వలన తన నూతన యజమాని, మంచిజనులచే ప్రేమించబడును. షష్ఠస్థానము మీనరాశియై యున్న జాతకుడు యొక స్త్రీ ప్రేరేపణ వలన తన సొంత కుమారునిపై అయిష్టత, స్వజనులపై ద్వేషము గలిగియుండును.

షష్ఠస్థానాధిపతి లగ్నమునందున్న జాతకుడు శత్రుభయము లేనివాడును, బలవంతుడును, స్వజనులకు దుఃఖము గలిగించువాడును, వాహనసుఖము పొందువాడగును. షష్ఠస్థానాధిపతి ద్వితీయస్థానమునందున్న జాతకుడు తెలివిగలవాడును, క్రూరపదజాలము గలవాడును, ధనము కూడ బెట్టుటలో నేర్పుగలవాడును, తన నౌకరిలో నిపుణతగలవాడును, గుబులు మనస్సు, అనారోగ్యము, బలహీనత గలవాడుగా యుండును. షష్ఠస్థానాధిపతి తృతీయస్థానమునందున్న జాతకుడు ఓర్పు, ఉల్లాసము, తొందరలో కోపము మరల శాంతము, అనేక కార్యకలాపములు గల్గియుండుట, పిత్రార్జితము నష్టపోవుట మొదలగునవి గల్గియుండురు. షష్ఠస్థానాధిపతి నాలవస్థానమునందున్న జాతకుడు తగవులు, తండ్రి ఆధీనములో యుండుట, అనారోగ్యము, తండ్రి కుమారియొుక్క ఆస్తి అనుభవించుట, నిలకడలేని మనస్సు, మాతృప్రాబల్యము వలన సంతోషము పొందును. షష్ఠనాధిపతి పంచమ స్థానము నందున్న జాతకుడు తన తండ్రి కుమారునితో తర్కించుట, వాత్సల్యము గలవాడుగా యుండును. శుభగ్రహముచే సంబంధపడియున్న ధనవంతుడు, అందరితో గౌరవించబడు వాడగును. పాపగ్రహముచే సంబంధమొందియున్న జాతకుడు తన కుమారుని గోల్పోవచ్చును, షష్ఠస్థానాధిపతి షష్ఠస్థానమునందున్న జాతకుడు లోభియును, శత్రుస్నేహము చేయువాడును, దుష్టులచే బహిష్కరించ బడినవాడును, స్వస్థానములో సుఖముగా నుండువాడును, మాతృక్షేమము కొరకు పాటుపడు వాడుగా యుండును.

షష్ఠస్థానాధిపతి సప్తమస్థానమునందుండి పాపగ్రహముతో సంబంధమొంది యున్న జాతకుడు కామాతురతగలవాడుగును, స్త్రీలతో కలసియుండు వాడును, కలహ ప్రియుడును, విషద్రవ్యములతో వ్యవహరించువాడుగా యుండును. పాప గ్రహముతో సంబంధమొందియున్న జాతకునికి సుందరమైన సంతానముగల్గును. షష్ఠస్థానాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు అతిసారము లేక విషము వలన మరణించును. షష్ఠస్థానాధిపతి చంద్రుడై అష్టమస్థానమునందున్న జాతకునికి తప్పక మరణము సంభవించును. షష్ఠస్థానాధిపతి రవియై అష్టమస్థానమునందున్న జాతకుడు రాజసమానుడగును. షష్ఠస్థానాధిపతి గురుడుగాని లేక శుక్రుడు గానియై అష్టమ స్థానము నందున్న జాతకునికి నేత్రరోగముగాని, అంధత్వముగాని సంభవించును. షష్ఠస్థానాధిపతి భాగ్యస్థానమునందుండి, పాపగ్రహముతో సంబంధ మొంది యున్న జాతకుడు అంగహీనుడును, పాపాత్ముడును, కలహప్రియుడును, ప్రియమైన వాడుగా యుండును. షష్ఠస్థానాధిపతి దశమస్థానమునందున్న జాతకుడు తల్లితో జగడములాడు వాడును, దుర్బలుడును, కఠిన హృదయుడును అగును. శుభగ్రహ సంబంధము గల్గియున్న జాతకునికి పోషకుడైన ప్రియపుత్రుడు గల్గును. ఈ పుత్రుడే తన తల్లికి రక్షకుడుగా యుండును. తన తండ్రిని కోల్పోవును. షష్ఠస్థానాధిపతి లాభస్థానము నందున్న జాతకుడు దుష్టజనముతో సంబంధమొంది తన శత్రువు వలన మరణము. శుభగ్రహ సంబంధము గల్గియున్న జాతకుడు యెల్లప్పుడు సౌఖ్యముగా యుండును. షష్ఠస్థానాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుని జంతుజాలము నశించును. ధన సుఖములు కుంటుపడును. జాతకుడు ధనము కొరకు ప్రాకులాడుచుండును.

7. కళత్రభావము

లగ్నము లగాయతు సప్తమ స్థానమునకు కళత్ర భావమని పేరు. ఈ స్థానమును బట్టి జాతకుని యొక్క కళత్ర మంచి చెడులను, ఆయురారోగ్యములను, యాత్ర, సౌఖ్యము, పుత్రసుఖాదులు మొదలగు వానిని తెలియచేయును. దీనినే జామిత్ర స్థానమనియు, అస్తమయ స్థానమని గూడ యందురు.

కళత్ర క్షేత్రమైన సప్తమ స్థానమునందు గురుగ్రహముండి, శుక్రుడు వరరాశియందుండి లగ్నాధిపతి బలవంతుడై యుండెనేని జాతకునికి మంచి కళత్రము లభించును. కళత్రస్థానాధిపతి గురువుతో కలసిగాని చూడబడిగాని బలవంతుడుగాగాని యుండి కళత్ర కారకుడైన శుక్రుడు గురువుతో కలిసిగాని చూడబడిగాని బలవంతుడుగా గాని యుండిన జాతకుని భార్య మంచి పతివ్రతగా యుండును. కళత్ర స్థానాధిపతి గురుడై బుధ శుక్రులు చూచినను, కళత్ర స్థానమునందు గురుడుండినను, జాతకునికి భార్య పతివ్రత, ధర్మశీలము గలది గానగును. కళత్రస్థానాధిపతి కేంద్రమున నుండి శుభగ్రహముతో గూడియు, శుభగ్రహము యొక్క నవాంశము నందుగాని శుభగ్రహక్షేత్రములోగాని యున్న యెడల జాతకుని యొక్క భార్య పతివ్రత యగును. కళత్ర స్థానాధిపతి శుభగ్రహములతో కలసిగాని చూడబడిగాని యుండెనేని జాతకునికి కళంకము లేని కళత్రము వలన సౌభాగ్యము గలుగును.

కళత్రస్థానాధిపతి, కళత్రరాశి, కళత్రకారకుడు, వీనిలో దోషబలము గల వానియొక్క జాతియేదో జాతకుని యొక్క కళత్రము ఆ జాతిదగును. కళత్ర స్థానమును గురుడు చూచిన జాతకునియొక్క భార్య మంచి గుణములు గలది, రూపము గలది యగును. కళత్ర స్థానమున పాపగ్రహములున్నను, పాపగ్రహములు చూచినను జాతకుని భార్య కురూపియు దుర్గుణములుగలది యగును. శుక్రుడున్న స్థానమున కధిపతియగు వాడైనను ద్వితీయాధిపతి యైనను, లగ్నాధిపతియైనను దశమస్థానమునందున్న జాతకునికి వివాహమైన వెంటనే భాగ్యము గలుగును. లగ్నాధిపతి కంటె కళత్రస్థానాధిపతి విశేష బలవంతుడై శుభగ్రహము యొక్క నవాంశము నందున్నను, శుభగ్రహము సంబంధము గాని వీక్షణముగాని గలిగి యున్నను, జాతకునికి కళత్రము ఉత్తమమైన జాతియందు దొరుకును. కళత్ర స్థానాధిపతి లగ్నాధిపతి కంటె దుర్బలుడై శత్రునవాంశమును బొందిగాని, మూఢమునుబొందిగాని నీచగ్రహముయొక్క నవాంశమునుబొందిగాని నీచగ్రహముతో జేరిగాని చూడబడిగానియున్నయెడల జాతకునికి కళత్రము నీచజాతియందుగలుగును.

సప్తమ స్థానాధిపతి పరమోచ్చమును పొందినను, సప్తమ స్థానమునకు శుభగ్రహ సంబంధముగలిగి లేక శుక్రునితో కలసియున్నను, శుక్రునికి యుచ్చస్థానము కళత్రస్థానమైనను జాతకునికి విశేషభాగ్యము గలుగును.

సప్తమ స్థానమున సూర్యుడున్న గొడ్రాలితో పొందున్నూ, చంద్రుడున్న పనిదానితో పొందున్నూ, కుజుడున్న పుష్పిణితో పొందున్నూ లేక వంధ్యాసంభోగ మున్నూగలుగును. సప్తమమున బుధుడున్న వెలయాలి లేక వేశ్య స్త్రీల పొందున్నూ గురువున్న బ్రాహ్మణస్త్రీ పొందున్నూ. శుక్రుడున్న గర్భవతితో పొందున్నూ గలుగును. సప్తమమున రాహువున్న గర్భవతితోపొందున్నూ. శనియున్న గయ్యాళియగు

మఱుగుజ్జుదానితో పొందున్నూ సంభవించును. పైనచెప్పబడిన గ్రహములన్నియు సుఖస్థానమైన నాల్గవయింటిలోయున్ననూపై స్త్రీలతో పొందుసంభవించును.

సప్తమ స్థానమున అంగారకుడున్న శుష్కస్తనములు గలదియు, శని, రాహుకేతువులున్న వ్రేలాడు స్తనములు గలదియు, సూర్యుడున్న కఠినములైన యూర్ధ్వములైన స్తనములు గలదియు, చంద్ర, బుధ, గురు, శుక్రులున్న కులుకు కుచములు గలదియగు భార్య జాతకునికి లభించును. కళత్ర స్థానాధిపతి శుభగ్రహముతో కలిసియున్న సమానమైన స్తనములు గలదియు, పాపగ్రహములతో గూడియున్న విషమ స్తనములు గల భార్య జాతకునికి లభించును. కళత్ర స్థానాధిపతి శుభగ్రహము గాక జలగ్రహమై, జలరాశియందుండి గురువుతో జూడబడిన జాతకుని భార్య మిక్కిలి బలిసిన కుచములు గలదియగును. కళత్ర స్థానాధిపతి గురువుగాని శుక్రుడుగానియై శుభగ్రహాంశలతో గలసి యుండుదురేని వాని భార్యకు భగము సమమై యుండుననియు, పాపగ్రహము లుండెనేని దీర్ఘ భగము గలది యగును.

ద్వాదశ సప్తమ స్థానములతో పాపగ్రహమైనను, క్షీణచంద్రుడు పంచమ స్థానము నందైన నుండగా జనించినచో జాతకుని బార్య వంధ్యయగును. సప్తమ స్థానమునశనిగాని అంగారకుడుగాని యుండినను, కళత్రస్థానాధిపతి శనిగాని అంగారకుడై గాని యుండిన జాతకుని బార్య వెలయాలుగానైనను, జంకురాలుగా నైన అగును. శుక్రుడు శనినవాంశలో నున్నను, శని క్షేత్రములు పొందిగాని, కలసి గాని జూడబడిగాని యున్నను, అట్టి జాతకుడు శిశ్నచుంబన తత్పరుడగును. కళత్ర స్థానాధిపతి తన ఉచ్చరాశి యందున్నను, కళత్రస్థానమున శుభగ్రహము లున్నను, శుక్రుడు లగ్నకేంద్రము లందున్నను, జాతకునికి భార్య యొక్కటియే యగును.

కళత్రరాశిలో గాని కుటుంబరాశిలోగాని పాపగ్రహ సంబంధముగాని వీక్షణమున్నను, కళత్రకుటుంబరాశుల అధిపతులు బలహీనులై యున్నను అట్టి జాతకుడు మరియొక వివాహము జేసికొనును. సప్తమ, అష్టమ, వ్యయస్థానముల యొందైనను అంగారకుడు గూడి యుండి ఆయా స్థానాధిపతులచే వీక్షింపబడు చున్నచో జాతకుడు కళత్రాంతరమును పొందువాడగును. సూర్యఅంగారకులు సప్తమస్థానము నందు, భాతృ స్థానమునందును, అష్టమస్థానము నందును, ప్రవేశించి గ్రహవీక్షణత దృష్టిని పొందకున్నచో జాతకుని భార్య మేహరోగముచే బాధ పడుచుండును. కళత్ర స్థానమునుండి 3-4-8 స్థానముల యందుండు పాప గ్రహములు శుభగ్రహములు శుభగ్రహ సంయోగము గాని, శుభగ్రహ వీక్షణముగాని పొందకయున్న అట్టివానిని రోగయుక్తమగుమర్మ స్థానము గల వానిని గాను, శుభగ్రహ సంయోగమును, వీక్షణమును పొందిన జాతకుని భార్యను రోగవంతు రాలిగా భావించవలెను. కళత్రస్థానము నుండి నాల్గవ రాశిలో శని, కుజ, రాహు కేతువులు యుండి శుభగ్రహ వీక్షణమును గాని, శుభగ్రహ సంబంధముగాని పొందకున్న జాతకుని భార్య జారురాలుగాను దొంగతనము చేయు స్వభావము గలదిగా నగును.

6-7-8 స్థానములలో నెందైనను పాపగ్రహములు జేరియుండినను, క్రూర గ్రహముల షష్టాంశతో గూడియున్నను జాతకునికి మూత్రకృచ్ఛ రోగము గలుగును.

పంచమ నవమరాశ్యాధిపతులు కళత్రస్థానాధిపతితో కూడియున్నను. లేక అతని వీక్షణమును పొందియున్నను. లేక ఎద్దైనా దుస్థానమును పొందియున్నను. శుభ గ్రహ సంయోగము గాని వీక్షణముగాని పొందినను. హీనబలము గలవారైనను జాతకునికి బహుభార్యాత్వయోగము సంభవించును. క్షీణచంద్రుడు పాపగ్రహముల సంయోగము గలిగియున్నను. లేక కళత్రరాశిలో యున్నను లేక కళత్రాధిపతి స్వక్షేత్రమునందున్నను జాతకునికి స్వదారతో మాత్రమే సంచరించును. కళత్ర రాశ్యాధిపతి ఉచ్చస్థానములో నుండి వక్రించియున్నను లేక ద్విస్వభావరాశులలో యున్నను. అట్టి జాతకునికి బహుభార్యాయోగము గలుగును. సప్తమాధిపతి పరమోచ్చలో యుండి సప్తమ లగ్నమునకు శుభగ్రహ వీక్షణమున్నను. శుక్రుడు స్వోచ్చరాశిని పొందినను జాతకునికి బహుభార్యాయోగము గలుగును. లగ్నాధిపతి కళత్రస్థానమందున్నను. కళత్ర రాశ్యాధిపతి విలగ్నగతుడైనా. వారిలో నెవరైనా నొకరు శుక్రునితో గూడియున్నను కళత్రరాశిలో శుక్రుడు ఉచ్చస్వక్షేత్రగతుడై యుండి ఆ రాశ్యాధిపతితో వీక్షింపబడినను. జాతకుడు నూర్లకొలది స్త్రీలతో రమించు వాడగును. దీనినే మదన గోపాలయోగ మందురు.

కళత్రాధిపతి చంద్రుడైనను గురువైనను శుక్రుడైయుండి జలగ్రహములచే జూడబడిన జాతకునికి పానకము. క్షీరము మొదలగు పానీయములు త్రాగుటవలన సౌఖ్యము గలుగును. కళత్రాధిపతిగురుడుగాని శుక్రుడుగానియైయుండి వారు శుభగ్రహ నవాంశములలో నుండి లేక బుధనవాంశయందుండి గాని లేక బుధునిచే వీక్షింపబడిన జాతకుడు అస్వాద్యములగు పదార్థములు అనగా పప్పు పెరుగు నెయ్యి మొదలగునవి గల అన్నము భుజించువాడగును.

శుక్రుడు సప్తమస్థానము నందుండెనేని జాతకుడు జారుడగును. సప్తమాధిపతి రాహువుతో గూడుకొనియున్నను జాతకుడు జారుడగును. సప్తమ స్థానము శుభరాశి యైనను, దానికి గురువు యొక్క దృగ్యోగాది సంబంధములు కలిగి యున్న యెడల జాతకుడు జారుడు కానేరడు. సప్తమాధిపతి శుభస్థానముల యందుండి శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు కలిగియున్న యెడల సప్తమభావఫలము శుభకరమైయుండును. సప్తమాధిపతి దుష్టస్థానము నందున్నను. పాపక్షేత్రమునందున్నను పాపులచేత చూడబడినను. పాపులతో గూడుకొని యున్నను. సప్తమ భావఫలము మధ్యమముగా నుండును. సప్తమాధిపతి శుక్రునితో గూడుకొని పాపక్షేత్రము నందుండెనేని జాతకుడు కామబుద్ధికలవాడగును. ధన. సప్తమ. షష్ఠ స్థానాధిపతులును. శుక్రుడును తమ స్థానము నందుండి పాపులతో గూడుకొని యుండిరేని జాతకుడు కాముకుడగును. పాపుడు సప్తమ స్థానము నందుండి షష్ఠ ద్వితీయలగ్నాధిపతులతో గూడుకొనియున్న యెడల పరస్త్రీ హితుడగును. షష్ఠసప్తమాధిపతులు పాపులై నవమస్థానము నందుండిరేని కామాతురు డగును. కర్మ. ధన. సప్తమాధిపతులు దశమస్థానమునుపొందిరేని జాతకుడుజారుడగును.

గురుడును. సప్తమాధిపతియును. పుత్రస్థానమునందుండి పాపులచేత జూడబడెనేని జాతకుడు సంతాన రహితుడగును. గురు. బుధులైనను సూర్య చంద్రు లైనను సప్తమస్థానమునందున్న అనేక మంది స్త్రీలయందాసక్తి కల వాడగును. శుక్రుడు సప్తమస్థానమునందు బలవంతుడై యుండెనేని అనేకమంది

స్త్రీలకు భర్త యగును. శుక్ర, అంగారకులు సప్తమస్థానమునందుండిరేని భార్యాహీను డగును. శుక్ర అంగారకులు ధర్మాత్మజస్థానముల యందున్నపుడుగూడజాతకుడు భార్యాహీనుడగును. చంద్రశుక్రులు శత్రుస్థానము నందుండిరేని యొక్కడే పుత్రుడు కలుగును. సప్తమ స్థానమైనను లగ్నమైనను నీచమూఢగ్రహాంశలు కలదై యుండెనేని భార్యయౌవనమున దుష్టురాలైనను, భర్తహీనురాలైన అగును.

సప్తమస్థానము చంద్రాంశ రాశియై యుండగా చంద్రరాశి దుర్బలమై యుండెనేని పతిని హింసించునట్టి భార్యకలుగును. కళత్రస్థానమునందు పాప గ్రహములున్న యెడల భార్య దుష్టస్వభావము గలది యగును. కళత్రస్థానమునందు సూర్యుడుండెనేని భార్య గొడ్డురాలగును. క్షీణచంద్రుడుండెనేని వ్యభిచారులగును. సప్తమ స్థానమునందు కుజుడుండెనేని భార్య మరణము పొందును. శని యుండెనేని భర్తకిష్టము లేనిదగును. రాహువుండెనేని భర్త పరభార్యలను పొందువాడగును. కేతువుండెనేని నిషేకము లేనందున పుత్రుడు కలుగడు. కేతువు సప్తమము నందుండెనేని భార్య గొడ్డురాలగును. కాని సద్గుణవతిగనే యుండును. పాపగ్రహము సప్తమము నందున్నయెడల భార్యకు గర్భస్రావమగును. పూర్ణచంద్రుడుసప్తమము నందుండెనేని స్త్రీ సంతానమును కనియెడు భార్య కలుగును. సప్తమమునందు బుధుడుండెనేని చక్కని పుత్రలను కనునట్టి భార్య కలుగును. శుక్రుడు సప్తమస్థానము నందుండెనేని భార్య సౌభాగ్యవతియగును. ఆ శుక్రుడు బలవంతుడై యుండెనేని మిగుల సంపద గల భార్య కలుగును.

సప్తమాధిపతియును పంచమాధిపతియును బలవంతులై శుభగ్రహములతో గూడుకొని యుండగా షష్ఠాధిపతి యొక్క దృగ్యోగాది సంబంధములు కలవారై రేని స్వభార్యయందు జారపురుషుని వలన సంతానము గలుగును. మఱియును, యిట్టి జాతకుడు అనేక మంది భార్యలు కలవాడైనను సంతాన రహితుడగును. గురుడు మంద కుజుల యొక్క అంశల యందుండినను, శనికుజులతో గూడుకొని యుండినను జాతకుడు జారుడగును. సప్తమమునందైనను అష్టమమునందైనను పాపులుండగా కుజుడు ద్వాదశస్థానమునందుండి ఆ ద్వాదశాధిపతి అస్తంగతుడై యుండెనేని యిరువురు భార్యలు కలవాడగును. కళత్రాధిపతి సూర్యకిరణముల చేత కప్పబడి యుండెనేని రూప హీనురాలగు భార్య కలుగును. ధనస్థానమునందు బహుమంది పాపులుండగా కళ త్రాధిపతి అనేక మంది పాపులతో గూడుకొని యుండి కేతువు శత్రు స్థానము నందుండెనేని జాతకునకు ముగ్గురు భార్యలు కలుగుదురు. సప్తమాధిపతి కేంద్రమునందో కోణమునందో యుండి స్వక్షేత్రముననో యుచ్ఛయందో మిత్రస్థానముననో యున్నను దశమాధిపతి చేత చూడబడుచున్నను అనేక భార్యలు కలవాడగును.

సప్తమాధిపతి బుధుడై పాపులతో గూడుకొని నీచశత్రువర్గమైన షష్ఠాష్టమ స్థానములందు పాపమధ్యగతుడై యుండి పాపగ్రహములచేత చూడబడుచుండెనేని భర్తను చంపునట్టిదియును కులమునునశింపజేయునట్టిదియును అయిన భార్య కలుగును. సప్తమాధిపతి పాపరూఢుడై పాపవర్గము నందుడెనేని దుష్టవంశము నందు బుట్టిన భార్య కలుగును. సప్తమాధిపతి సొచ్చాది స్థానముల యందున్న యెడల యొక్కటియే వివాహమగును. బలవంతమైన గ్రహము సప్తమాధిపతితో నై

నును. కుటుంబాధిపతితో నైనను సంబంధపడిన జాతకునకు భార్య ఒక్కటియేయని తెలుసుకొనవలెను. గురుడు మిత్రనవాంశయందు బలవంతుడై యుండెనేని జాతకునకు యొక్కటే భార్య కలుగును. స్వాంశయందుండెనేని యిద్దఱు ముగ్గురు భార్యలు కలవాడగును. గురుడు యుచ్చన వాంశయందుండెనేని అనేక మంది స్త్రీలకు వల్లభుడగును.

కళత్రాధిపతియున్న రాశినాధుడు కళత్రాధిపతియున్న యంశనాధుడు శుక్రుడు, చంద్రుడు అనువారిలో నెవడు బలవంతుడో వానియొక్క దశాంతర్దశల యందు జాతకునకు వివాహము జరుగును. మఱియును, సప్తమాధిపతి యున్న నవాంశరాశికి త్రికోణమునందు గురుడు ప్రవేశించి నప్పుడైనను వివాహము జరుగును. శుక్రునితో గూడుకొనిన కళత్రాధిపతి యున్న రాశినాధునియొక్క దశాంతర్దశలయందు జాతకునికి వివాహము జరుగును. మరియును, దశాధిపతి యున్న రాశి నాధునియొక్క దశాంతర్దశల యందు గూడ వివాహము జరుగును. మఱియును, పదిపదునొకండు స్థానముల కధిపతులగు వారియొక్క దశాంతర్దశల యందు గూడ వివాహమగును. సప్తమాధిపతితో గూడుకొని శత్రుస్థానమునందున్న వాని యొక్క దశాంతర్దశల యందు గూడ వివాహమగును. శుభగ్రహములతో గూడుకొనిన శుభగ్రహము దశారంభమున సంపదను కలుగజేయును. పాపరాశి యందున్న శుభగ్రహము దశామధ్యమందు వివాహాదికము సమకూర్చును. పాపరాశుల యందున్న క్రూరగ్రహము దశాంతమందు ఫలమునిచ్చును. శుభక్షేత్రము, నందున్న గ్రహము సర్వకాలముల యందును ఫలములను కలుగజేయును.

లగ్నాధిపతియున్న నవాంశాధిపతి యొక్క స్వక్షేత్రమునందు గోచార వశముచేత గురుచంద్రులు ప్రవేశించియున్న కాలమునందు జాతకునకు వివాహ మగును. సప్తమాధిపతి గోచారవశముచేత శుక్రుని గృహమునందు ప్రవేశించిన కాలము నందైనను, గోచారవశముచేత గురుచంద్రులు కేంద్రముల యందున్న కాలము నందైనను జాతకునికి వివాహమగును. మఱియును, లగ్నాధిపతి తోడను, సప్తమాధిపతి తోడను కూడిన గ్రహములయొక్క దశాంతర్దశల యందు మనోహరు రాలగు భార్యలభించును.

కుజుడు రెండు పండ్రెండు ఏడు నాలుగు ఎనిమిది స్థానముల యందుం డెనేని ద్వికళత్రయోగమని తెలియవలయును. మరియును, స్త్రీ జాతకముల యందు గూడ అంగారకుడు యీ స్థానముల యందుండెనేని భర్తృ మరణము కలుగును. స్త్రీ జాతకముల యందు క్రూరగ్రహము అష్టమస్థానమునందు నీచాది పాపవర్గగతుడై యుండెనేని భర్తృమరణము కలుగును. సప్తమాధిపతి బలవంతుడై పాపగ్రహ యోగమును వీక్షణమును లేకుండిన భార్యభర్తలు యేకకాలమునందు మరణమును పొందుదురు. సప్తమస్థానమున అష్టమాధిపతియొక్క దశాంతర్దశల యందును, శుక్రాష్ట వర్గమునందు పుట్టిన రాశియందు శనియుండెనేని అతనియొక్క దశాంతర్దశల యందును, గురుడు తదంశాన్వితుడై యుండెనేని దశాంతర్దశల యంధును, భార్య మరణము గలుగును. సప్తమాధిపతి పారిజాతాదివర్గమును పొంది గురుని యొక్క దృగ్యోగాది సంబంధములు కలవాడై శోభన స్థానము నందుండెనేని

పెరుగు, పాలు, నెయ్యి మొదలగుగాగల వానితో గూడుకొనిన రుచివాన్నమును, సుందరురాలగు భార్యను పొందును.

కళత్రస్థానాధిపతి శత్రు నీచక్షేత్రముల యందున్నను, అస్తంతుడైనను, పాపగ్రహ వీక్షణము గలిగియున్నను, కళత్రరాశి పాపగ్రహ వీక్షణము లేక సంయోగము పొందియున్నను జాతకునికి కళత్రనాశముగలుగును. జామిత్రస్థానము అనగా కళత్రస్థానము పాపగ్రహముల మధ్యయున్నను, శుక్రుడు పాపగ్రహముల నడుమయున్నను లేక జామిత్రి స్థానమునకు అధిపతియైయున్నను జాతకునికి భార్యారిష్టము సంభవించును. సప్తమరాశ్యాధిపతి 6-7-8 రాశులలో యున్నను జాతకునికి కళత్రనాశము గలుగును.

కళత్రస్థానాధిపతి నీచరాశిలో గాని, చరరాశిలో గాని, పాపగ్రహముల రాశులలో గాని, పాపగ్రహములతో కూడిగాని యున్నను క్లీబ గ్రహములైన బుధ శని కేతువులలో నొకరు సప్తమరాశిలో యున్నను జాతకునికి వృదయాంశలో ద్వికళత్ర యోగము సంభవించును. అంగారకుడుగాని, చంద్ర శుక్రులుగాని కళత్రస్థానములో యున్నను, లగ్నాధిపతి అష్టమరాశిలో యున్నను జాతకునికి త్రికళత్ర యోగము సంభవించును. శుక్రగ్రహము ద్విస్వభావరాశిని పొందినను, కళత్రస్థానాధిపతి బలవంతుడై యున్నను జాతకునికి బహుధారాత్వము అనగా అనేక పెండ్లిండ్ల యోగముండును. కళత్ర స్థానాధిపతి శుభరాశియందున్నను, శుక్రుడు స్వస్థానమునుగాని స్వోచ్ఛక్షేత్రమును గాని పొందియున్నను అట్టి జాతకునికి 5 లేక 9వ సంవత్సరమునందు వివాహము సామాన్యముగా జరుగును. శుక్రగ్రహము కుటుంబ రాశిలో యున్నను, కళత్రస్థానాధిపతి స్వోచ్ఛాది బలరాశుల యందున్న జాతకునికి 10 లేక 16వ సంవత్సరమున సామాన్యముగా వివాహము జరుగును. శుక్రుడు లగ్నాధిపతి శనిరాశిలో యున్నను జాతకునికి 11వ యేట వివాహము సంభవించును. శుక్రుడు లగ్న కేంద్రగతుడై యున్నను లేక ఆ లగ్న కేంద్రముల నుండి సప్తమరాశిలో యున్నను జాతకునికి 12వ సంవత్సరమునందు వివాహము సంభవించును. చంద్రుడున్నస్థానము నుండి సప్తమస్థానమునందు శుక్రుడున్నను, లేక శుక్రుని స్థానము నుండి సప్తమస్థానమున శనియున్నను జాతకునికి 18వ సంవత్సరమునందు వివాహము జరిగితీరును. శుక్రుడు భాగ్యరాశి మొదలు నవమ రాశిలో వున్నను, దానికి పండ్రెండో రాశి రాహువుతో గూడియున్నను, జాతకునికి 24 లేక 20 సంవత్సరమునందు కళత్రప్రాప్తి గలుగును. భాగ్యస్థానము మొదలు సప్తమరాశిలో శుక్రుడున్నను, కళత్రస్థానాధిపతి దానికంటె సప్తమరాశిలో నున్నను, జాతకునికి 27 లేక 30వ యేట వివాహము జరుగును.

లగ్నము మొదలు కళత్రరాశియైన మీనరాశిలో శుభగ్రహము లున్నను 1-4-7 రాశులలో శుభగ్రహములున్నను, లేక ఆయారాశ్యాధిపతులు శుభగ్రహ నవాంశలతో గూడియున్నను లేక శుభ వీక్షణము గలిగియున్నను జాతకునికి బాల్య వివాహము జరుగును. కళత్ర కారకుడు, కళత్ర స్థానాధిపతి, కుటుంబ రాశ్యాధిపతి, లగ్నాధిపతి వీరు వ్యయస్థానము నందున్నను, లేక నీచ మూఢ శత్రు క్షేత్రములను పొందియున్నను, పాపగ్రహ సంయోగము గలిగియున్నను, అట్టి జాతకునికి వివాహము జరుగునంత వరకు మాత్రమే సంపదలు నిలుచును. లగ్న కళత్రరాశి

ధర్మ స్థానాధిపతి శుక్ర బృహస్పతులు వీనిలో నెవరు బలవంతముగా యుందురో వారి యొక్క దశలో వివాహాదులు జరుగుచుండును. లగ్నము పాపగ్రహములచే గూడి యున్నను, కుటుంబరాశిగాని, భాగ్యస్థానముగాని, కళత్రస్థానముగాని పాప గ్రహములతో కూడియున్నను లేక క్రూరగ్రహముల నవాంశను గాని వీక్షణమును గాని యొందియున్నను. జాతకునికి వివాహము చాలా కాలమునకు గాని జరుగదు.

కళత్రస్థానాధిపతి నీచరాశియందున్నను. శుక్రగ్రహము అష్టమస్థానములో యున్నను జాతకునికి 18 లేక 30వ సంవత్సరమున కళత్రనాశముగలుగును. సప్తమాధిపతి ద్వాదశస్థానమునందున్నను. ద్వాదశస్థానాధిపతి సప్తమస్థానము నందున్నను జాతకునికి 19వ సంవత్సరమునందు కళత్రనాశము సంభవించును. లగ్నాధిపతి నీచరాశి యందున్నను. సప్తమాధిపతి ధనస్థానమైన అష్టమాన్ని పొంది యున్నను జాతకునికి 40వ సంవత్సరమున కళత్రము నశించును. శుక్రుడున్న స్థానము నుండి సప్తమములో చంద్రదున్నను. చంద్రుడున్న స్థానమునుండి సప్తమములో బుధుడున్నను వీరియొక్క రాశులలో నేదో యొకటి లగ్నముగా యున్నను. సప్తమరాశ్యాధిపతి లగ్నమునందున్నను. జాతకునికి 21వ యేట వివాహము జరుగును. సప్తమస్థానాధిపతి లాభరాశిలో యున్నను. లగ్నాధిపతి కర్మ రాశియైన 10వ రాశిలో యున్నను. జాతకునికి సామాన్యముగా 18వ సంవత్సరమున వివాహము సంభవించును. ద్వితీయాధిపతి లాభస్థానము నందును. సప్తమ స్థానాధి పతి ధనస్థానమునందును యున్నయెడల జాతకునికి 13వ యేడు నిండు లోపల వివాహము జరుగును. శుక్రుడు రంధ్రరాశి మొదలు జామిత్రి రాశిలో యున్నను ఆ రాశ్యాధిపతి అంగారకునితో గూడియున్నను జాతకునికి 22 లేక 27వ సంవత్సరము దాటు లోపలి వివాహము జరిగితీరును. రంధ్రస్థానాధిపతి లగ్న స్థానాధిపతిగా యున్నను. శుక్రుడు లగ్నములోయున్నను జాతకునికి 20 లేక 23 యేండ్లు నిండు లోపల వివాహము జరుగును. అష్టమాధిపతి లగ్నములో యున్న యెడల జాతకునికి 10వ సంవత్సరమున మొదటి వివాహమును, 22వ సంవత్సరములో ద్వితీయ వివాహమును. 33 వ సంవత్సరములో వివాహము జరుగును.

సప్తమస్థానము మేషరాశియైయున్న జాతకుని భార్య క్రూరస్వభావము. చపలమనస్సు, పాపపుపనులు, అత్యాశ, దుష్టులు, యాచకులచే శ్లాఘించబడును. సప్తమస్థానము వృషభరాశియైయున్న జాతకుని భార్య భర్తతో మంచి జతగాయుండుట, మెత్తని పలుకులు, వినయము, సుకుమారి, పరిశుద్ధ స్వభావము, మంచి గుణము, భయము, బ్రాహ్మణులు, దేవుళ్ళయందు గౌరవము గల్గి యుండును. సప్తమస్థానము మిధునరాశియై యున్న జాతకుని భార్య ధనవంతు రాలు, మంచి నడవడిక, రూపవతి, మంచి స్వభావము, శాంతిగుణములు గలదిగా యుండును. సప్తమస్థానము కర్కాటక రాశియై యున్న జాతకుడు యెన్ని వివాహములు చేసుకొన్ననూ వాని భార్యలు మంచిగుణము, ఆనందము, శ్రేయస్సు, లోపము లేని అదృష్టము, శుభమును కోరువారుగా యుందురు. సప్తమస్థానము సింహరాశియై యున్న జాతకునికి ధైర్యము, చపలమనస్సు, సాహసము, మొరటైన దుస్తులు, సోమరితనము, స్నేహితులను దర్శించుట, కఠినస్వరము, బక్కపలచన, కొద్ది సంతానము గల భార్య లభించును. సప్తమస్థానము కన్యారాశియై యున్న

జాతకుని భార్య చక్కని శరీరము, భయము, ధనసౌఖ్యము, సంతోషము, శుభము, ప్రేమ, నిజాయితీ, దుడుకైనదైననూ సంతాన హీనురాలగును.

సప్తమస్థానము తులారాశియై యున్న జాతకుని భార్య స్థూలము, పవిత్రము, నిష్కల్మషము, ధర్మము, భేదించు స్వభావము, యొక్కువ సంతానము గలదిగా యుండును. సప్తమ స్థానము వృశ్చిక రాశియై యున్న జాతకుని భార్యలు పిసినితనము పోకిరితనము, ప్రేమహీనము, గుణమునందు లోపము గలవారుగా యుండెదరు. సప్తమస్థానము ధనుస్సురాశియై యున్న జాతకునిభార్య దైవభక్తి లేనిదియును కాని నీతి గలది యును, శ్రేయస్సు, మంచి గుణములుగలదియగును. సప్తమ స్థానము కుంభరాశియై యున్న జాతకుని భార్య విధేయత, అనుభవము పవిత్రత దేవుళ్ళు బ్రాహ్మణులయందు భక్తి, ధర్మగుణము, సౌఖ్యముగానుండును గాని బైటకు ఆడంబరముగా నుండును. సప్తమస్థానము మీనరాశియై యున్న జాతకుని భార్య వికార స్వరూపము, జగడము మోసగుణము, గాని నైజము, ప్రేమ ధర్మమునకు దూరముగానుండును. తన బిడ్డలు గూడ తనతో సమానస్థాయి యందుండి చెడుగుణములు గల వారగుదురు.

సప్తమస్థానమున రవిచంద్రులు కూడియున్న జాతకునికి దుఃఖము, కుమారునికి, స్నేహితులకు దూరమగుట, స్త్రీలచే అగౌరవము పొందువాడుగా నుండును. రవి కుజులు సప్తమ స్థానమునందున్న జాతకుడు తన భార్యకు దూరమగుట, అసౌఖ్యము స్త్రీలయొక్క నింద, విదేశములకు పోవుటకు ఆసక్తిగల వాడగును. రవి, బుధులు సప్తమ స్థానము నందున్న జాతకుడు ధర్మాత్ముడను, యితరుల సలహాలు వినువాడును, ధనాశక్తి లేనివాడును, వివాహ సౌఖ్యము లేని వాడును, యితరులకు హాని కలిగించువాడును, చోరుడైన కావచ్చును. రవి, గురులు, సప్తమ స్థానము నందున్న జాతకుడు స్త్రీల నాకర్షించు వాడును, వెండి, బంగారము, గలవాడును, బలము, పేదరికము, యితరులచే ద్వేషించబడువాడును, కొండలు, అడవుల యందు నివసించువాడుగా యుండును.

రవి, శనులు సప్తమ స్థానము నందున్న జాతకుడు మందమతిగను, సోమరిగను, దురదృష్టుడుగను, స్త్రీలకు, సంపదకు దూరమైనవాడును, వేటయందు ఆసక్తిగలవాడుగానుండును. చంద్ర కుజులు సప్తమస్థానమునందున్న జాతకుడు లోభియును, అసూయ, అబద్ధము, అతివాగుడు, యితరుల ఆస్తులయందు ఆసక్తి గలవాడగును. చంద్రబుధులు సప్తమస్థానము నందున్న జాతకుడు ప్రజలచే యెక్కువగా గౌరవించబడువాడును, ప్రభువుచే ప్రేమించబడు వాడును, రాజ సమానుడును, ఉదారుడును, కవియునై యుండును. చంద్ర గురులు సప్తమస్థానము నందున్న జాతకుడు అపార ప్రజ్ఞగలవాడును, ప్రభువును, చేతి వృత్తులయందు నైపుణ్యము గలవాడును, వ్యాపారస్తుడును, ప్రభువుచే ప్రేమించబడువాడును, గొప్ప వారిచే పూజించ బడువాడుగా నుండును. చంద్ర శుక్రులు సప్తమ స్థానమునందున్న జాతకుడు అనేక స్త్రీలతో సంబంధము గలవాడును, అనేకమంది కుమార్తెలు గలవాడును, చేసిన కార్యములు జనుల యందు జ్ఞాపకము గల వాడుగా యుండును. ప్రభుత్వముపై ఆధారము, కుమారుడు, సంపదలేనివాడగును. చంద్ర,

శని గ్రహములు సప్తమ స్థానమునందున్న జాతకుడు గ్రామము లేక పట్టణమునకు నాయకుడును ప్రభువుచే ప్రేమించబడువాడును, భార్యలేనివాడుగా యుండును.

కుజ, బుధులు సప్తమ స్థానమునందున్న జాతకుడు దేశాటనము చేయు వాడును సేవకుడును, చాలామంది జనులచే గౌరవింపబడనివాడును, భార్య లేని వాడును, తర్కించు వాడుగా యుండును. కుజ, గురులు సప్తమ స్థానమునందున్న జాతకుడు కొండలు, అడవులు, లోయలు, సముద్రముపై భార్య లేకుండగనే సంచారము చేయువాడును, ధైర్యము సాహసము గలవాడును, బంధువులతో సౌఖ్యముగా నుండు వాడగును. కుజ శుక్రులు సప్తమస్థానమునందున్న జాతకుడు చెడు అలవాట్లుగలవాడును, పరస్త్రీల సాంగత్యము, దాని వలన దుఃఖము, క్లేశము గల్గును. కుజ శనులు సప్తమస్థానమునందున్న జాతకుడు లోభియు, యితరులచే అయిష్టత, రోగములు, దుఃఖము, భార్య, పుత్ర లేక సౌఖ్యము లేనివాడుగా నుండును. బుధ, గురులు సప్తమ స్థానమునందున్న జాతకుడు మంచి, భార్య, సౌఖ్యము, శత్రుజయము, సంపద, అనేకమంది స్నేహితులు, బంధువులు గలవాడును, తండ్రికంటె అగ్రగణ్యుడుగా యుండును. బుధ శుక్రులు సప్తమ స్థానమునందున్న జాతకుని చుట్టూ మంచి స్త్రీలు, సంతోషము, సౌఖ్యము, సంపద, అన్నిటి యందు నాయకత్వము, ప్రభువుచే ప్రేమించబడుట, రాజసమానుడుగా యుండును. బుధ, శని సప్తమస్థానము నందున్న మంద బుద్ధిగలవాడును, మూర్ఖము, గొప్పవ్యవసాయదారుని వద్దసేవ, యితరులకు సహాయము చేయుటకు ప్రయత్నించువాడుగా యుండును.

గురు శుక్రులు సప్తమ స్థానము నందున్న జాతకుడు స్త్రీప్రేమగల వాడును, రత్నాభరణములు, సంపదగలవాడును, పుత్రికలు మాత్రమే గలవాడును, సర్వ సౌఖ్యములు గల్గి ప్రతిష్ఠగలవాడగును. గురు, శనులు సప్తమస్థానమునందున్న జాతకుడు ఉదారము, తండ్రి ఆస్తికొరకు ఆత్యాశ, స్త్రీ కోపము వలన ఆస్తి కోల్పోవుట దుఃఖము, వెనుకనుండి అపకారము చేయువాడుగానుండును. శుక్ర శనులు సప్తమ స్థానమునందున్న జాతకుడు అదృష్టము, ప్రతిష్ట, సౌఖ్యము, మంచి స్త్రీల స్నేహము గౌరవము, అందరిని అతిశయించి మంత్రియగును.

సప్తమాధిపతి లగ్నమునందున్న జాతకునికి సౌఖ్యము, శ్రేయస్సు, శత్రువులను నశింపజేయు శక్తి, అనేక స్త్రీలపై ప్రేమ, భార్యల అసౌఖ్యము పొందువారగుదురు. సప్తమాధిపతి ద్వితీయస్థానమునందున్న జాతకుని భార్య జగడములు, పైత్యరోగము అసౌఖ్యము, అవిధేయత, తెలివి, సంతానహీనము గలదియగును. సప్తమాధిపతి తృతీయస్థానమునందున్న జాతకుడు బంధుస్నేహము, విశ్వాసముగల వాడుగనుండును. సప్తమస్థానమున పాపగ్రహములున్న జాతకుని భార్య అతని సోదరుని వైపు జేరి పిచ్చి వ్యామోహము గలదియగును. సప్తమాధిపతి నాల్గవ స్థానమునందున్న జాతకుడుబలహీనము, తండ్రితో శత్రుత్వము పొంది దుష్ట స్వభావము గలవాడగును. అయితే తన భార్య భక్తినిరతిగలదై తన సంకల్పమునకు విధేయత గల్గియుండును. సుందరవతియై దృష్టికి అందముగా కనిపించును. సప్తమాధిపతి పంచమస్థానమునందున్న జాతకునికి సంతానసౌఖ్యము, అందము, సౌఖ్యము కామసుఖము శత్రునాశము, దుష్టబుద్ధిగల వారి సహాయముతో భార్యను రక్షించుకొను

స్వభావము గలిగి యుండును. సప్తమాధిపతి షష్ఠస్థానమునందున్న జాతకుడు యవ్వన వంతుడుగా కనిపించుట, కష్టములు సహించుట, బాల్యకాలము సుందర రూపుడై తన భార్యకు ప్రేమరూపుడుగా యుండును. కాని పాపగ్రహము సంబంధము గల్గియున్న జాతకుడు క్షయ సంబంధమైన వ్యాధులచే బాధపడవలసి యుండును.

సప్తమాధిపతి సప్తమస్థానము నందేయున్న జాతకుడు ఏ రోగము లేక ఆరోగ్యముగా యుండుట, ఎక్కువకాలము జీవించుట, మెత్తని మాటలు, మర్యాద, ప్రసిద్ధి స్త్రీలయొక్క సాంగత్యము గలవాడుగా నుండును. సప్తమాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు భార్యతో కామసుఖము లేనివాడై జగడములాడుచూ తనకు యింకొక వివాహ సంబంధము ఏదైనా కుదిరిన ఆమెను చంపుటకుగూడ ప్రయత్నించవచ్చును. సప్తమాధిపతి నవమస్థానమునందున్న జాతకుడు మంచి స్వభావము గలవాడగును. సప్తమాధిపతితో పాపగ్రహము సంబంధమొందియున్న జాతకుడు కామహీనుడై భార్యతో ద్వేషము గలవాడుగా నుండును. కాని అతని శక్తి, సన్యాసమునకు గౌరవించబడును. సప్తమాధిపతి దశమ స్థానమునందున్న జాతకుడు చెడ్డపనులు, మోసము, చపలమనస్సు, ప్రభుత్వమునకు తప్పుచేయుట, భార్య బంధువులకు మంచి చేయలేకపోవుట, చెడుసహవాసము, తనుకోరినట్లు తన మామ గారు చేయవలసి యుండుట సంభవించును. సప్తమాధిపతి ఏకాదశస్థానము నందున్న జాతకుని భార్య తనకు ఎల్లప్పుడు ప్రేమ పాత్రురాలై యుండుట, వినయము, నీతి, మంచిస్వభావము, తన తెలివి, జ్ఞానమువల్ల ఆమెతండ్రికి ప్రేమ పాత్రురాలై యుండును. సప్తమాధిపతి ద్వాదశస్థానమునందున్న చపలమనస్సు, కఠినమైన మాటలు, అతి వ్యయముచేసెడి స్వభావము, తన సొంత యింటి వస్తువులనే దొంగిలించుచుండును.

సప్తమ స్థానమును సప్తమదృష్టిచే రవి వీక్షించుచున్న జాతకుడు కామసుఖమును విడుటయేగాక భార్యను గూడ గోల్పోవును. శత్రుబాధ, పాలిపోయిన శరీరము గలవాడగును. సప్తమస్థానమును చంద్రుడు వీక్షించుచున్న జాతకుని భార్య అతిసుందరి, మంచి స్వభావము, బలహీనమైన మనస్సు, ఏనుగు నడచురీతి, తప్పుడు తీర్పు, చెడు ప్రవర్తన గలదియగును. సప్తమస్థానమును కుజుడు వీక్షించుచున్న జాతకుడు భార్యను విసర్జించుట లేక ఆమె చనిపోవుట, మూత్రపిండ రోగము, భార్యవలన వివాదము, ప్రయాణ భయము గల వాడగును. సప్తమ స్థానమును బుధుడు వీక్షించుచున్న జాతకుడు భార్యాసౌఖ్యము, తెలివితేటలు ధనధాన్య సౌఖ్యము, ఆకర్షణీయమైన వాడుగ నుండును. సప్తమస్థానమును గురుడు వీక్షించుచున్న జాతకుడు ధర్మగుణము, ధనము, కళత్ర, సంతానసౌఖ్యము, ఖ్యాతి, సరుకులు విక్రయములో జయము గలవాడగును.

సప్తమస్థానమును శుక్రుడు వీక్షించుచున్న జాతకునికి భార్య బిడ్డల సౌఖ్యము అధిక సంతానముగల్గును. సప్తమస్థానము శుభగ్రహముతో సంబంధమొంది యున్న జాతకుడు సరుకువిక్రయములో జయము, జ్ఞానము, వివేకము గల వాడగును. సప్తమస్థానమును శని వీక్షించుచున్న జాతకుని భార్య చనిపోవుట, రక్తహీనమైన రోగములు, జ్వరము, గ్రహణి, అతిసారము మొదలగునవి సంభవించును. సప్తమ స్థానమును రాహువు వీక్షించుచున్న జాతకుని మొండిపట్టు

గలవానిగను, కామాతురుని గను జేసి తన దశాకాలమునందు జాతకుని భార్యను నశింప జేయును. సప్తమాధిపతి శుభగ్రహముచే వీక్షించబడిననూ లేక వాని సంబంధమొందిననూ జాతకుడు అభివృద్ధిచెంది గొప్పవాడు, మంచి స్వభావము గలవాడగును. భార్య ద్వారా యెక్కువ ధనము, అదృష్టము, ధాన్యము పొందువాడగును. సప్తమాధిపతి ఉచ్ఛస్థానము నందున్ననూ లేక వక్రించియున్ననూ జాతకుడు మంచివాడును, ధనము గలవాడగును. అయితే సప్తమాధిపతి శత్రు, నీచక్షేత్రముల యందున్ననూ, లేక పాపక్రాంతము చెందియున్న ఫలములు పైవానికి వ్యతిరేకముగా యుండును.

8. ఆ యు ర్భా వ ము

బాలారిష్టము

కలియుగమున శిశు జనన కాలము భూపతనమైన లేదనే లగ్నమారంభించ వలెనని జ్యోతిపరత్నమాల యందు వ్రాయబడియున్నది. శిశువు జన్మించిన దశా శేషము యెన్ని సంవత్సరములుండునో యా దశలోనే మృతినొందిన యది బాలారిష్ట మనబడును. బాలారిష్టము నందు జన్మించిన దశలో అష్టమాధిపతి యొక్క భుక్తిలో విశేషముగగాని, షష్ఠ, వ్యయాధిపతుల యొక్క భుక్తులలో గాని, రాహువు యొక్క భుక్తిలోగాని ప్రాణహాని సంభవించును. జననాదిగా పండ్రెండు సంవత్సరముల లోపల బాలుడు తల్లిదండ్రుల యొక్క దోషముల చేతను బాలగ్రహముల చేత నశించును. జననాదిగా నాలుగు సంవత్సరముల లోపల స్వకీయ అనగా పూర్వజన్మ దోషముల చేత నశించును.

చంద్రుడు యెక్కువగా బలహీనుడై యున్నపుడే జాతకునకు బాలారిష్ట దోషము సంభవించును. చంద్రుడు నీచస్థానమైన వృశ్చికరాశిలో యున్నపుడును, సూర్యునితో జేరి యేక నక్షత్రమునందు గాని లేక సమీప పాదముల యందుగాని యుండి అ స్తంగతుడై యున్నప్పుడు, షష్ఠ, అష్టమ, వ్యయస్థానములలో యున్నప్పు డును, అశ్విని నక్షత్ర 2వ పాదము, మృగశిర 1వ పాదము, హస్త 4వ పాదము, జ్యేష్ఠ 3వ పాదము, మూల 2, 3వ పాదము, ధనిష్ఠ 2వ పాదములో యున్నపుడు బలహీనుడై యుండును. లగ్నాధిపతి నీచస్థానము నందున్నపుడును, రవితో జేరి అస్తంగతుడైనను వీనికి సప్తమస్థానములో శత్రు గ్రహముండి వాని వీక్షణము తగిలినను, వీనికి అష్టమ స్థానములో శత్రుగ్రహముండినను, లగ్నమునకు 6, 8, 12 స్థానములలో బలహీనుడై యున్నట్లు గ్రహించవలెను.

నవాంశాధిపతి అనగా జన్మలగ్నమునందు జాతకుడు యే నవాంశరాశి యందు జన్మించెనో ఆ నవాంశరాశికి అధిపతియని అర్థము. సింహలగ్నములో మిథున నవాంశలో జాతకుడు జన్మించిన మిథునరాశికి బుధుడు అధిపతి గనుక బుధుడు నవాంశాధిపతి యని అర్థము.

గ్రహములు శత్రుక్షేత్రములు పొందినపుడును, నీచస్థానమును పొందినపుడును, సూర్యునితోజేరి అస్తంగతులైనపుడును, వక్రించి యున్నపుడును బలహీనులగుదురు.

గురువు యొక సప్తమ దృష్టియే ఆయుర్దాయ విషయము నందు చూడ వలయును. వాని 5, 9 దృష్టి బలహీనమైనవిగాన గ్రహించరాదు.

చంద్రారిష్టమనగా - చంద్రుడు బలహీనుడై యున్నపుడు శత్రుగ్రహములైన బుధ, శని రాహువుల చేతను, క్రూరగ్రహములైన రవి, కుజుల చేతను పరస్పర దృష్టి వలనగాని చేరిక వలన గాని అప్పుడప్పుడు వేధలు గలిగి అతి దుర్బలుడై యుండును. అట్టి కాలమునకు చంద్రారిష్టమందురు.

చంద్రారిష్ట కాలమందు ప్రసవించిన తల్లికి ప్రసవము కష్టతరమై శిశువునకు దోషము సంభవించును. చంద్రారిష్టము అతిక్రూరమై యున్న యెడల బాలారిష్టమే గాక చంద్రుడు మాతృకారకుడై నందున మాతారిష్టము గూడ సంభవించును. చంద్రుడు బలవంతుడై యున్న సుఖప్రసవమైన తల్లి శిశువు సౌఖ్యమును పొందుదురు.

క్షీణ చంద్రుడు లగ్నము నందుండి, పాపులు కేంద్రముల యందుగాని అష్టమము నందుగాని యుండిరేని బాలుడు బాల్యమునందే మరణమును పొందును. అశుభ గ్రహములు అశుభ గ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు పొంది ఆరు యెనిమిది స్థానముల యందుండిరేని నెలదినముల లోపలనే బాలుడు మరణమును పొందును. శన్యంగారక సూర్యచంద్రులు ముగ్గురును చేరి అష్టమము నందుగాని యుండి, సౌమ్యుల యొక్క దృగ్యోగాది సంబంధములు లేక యుండిరేని శిశువు పుట్టిన తక్షణము నందే మరణమును పొందును.

సప్తమమైన చంద్రనవాంశ యందు అంగారకుడుండి శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు లేని వాడయ్యెనేని పుట్టిన దినము మొదలుకొని డెబ్బది యేడు దినముల లోపల మరణమును పొందును. శన్యంగారక సూర్యులు మాత్రము అయిదవస్థానము నందుండిరేని డెబ్బదియేడు దినములలో మరణమును పొందును. అంగారకుడు చంద్రనవాంశ యందైనను, లగ్న నవాంశయందైనను యుండి గురుని చేత చూడబడుచుండగా చంద్రుడుఅయిదవ రాశి యందుండెనేని బాలుడు శీఘ్రముగా మరణమును పొందును.

లగ్నాధిపతి నీచస్థానము నందుండినను శనియు లగ్నమున కెనిమిదవ స్థానముననో యేడవ స్థానముననో యున్నను పడరాని బాధపడి బాల్యమునందే మరణమునుపొందును. చంద్రుడు శుభగ్రహములయొక్క దృగ్యోగాది సంబంధములు లేనివాడై పాపగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు గలవాడై లగ్న షష్టాష్టమ ద్వాదశముల యందుండుగా కేంద్రముల యందు శుభగ్రహము లెవ్వరును లేక పోయిరేని బాల్యమునందే మరణమును పొందును. శని సప్తమమునందుగాని లగ్నము నందుగాని యున్నను, లగ్నము జలరాశియై చంద్రుడు లగ్నమందైనను కీటరాశియందుగాని యున్నను, యిట్టి కాలమునందు సౌమ్యగ్రహములు కేంద్రముల సమీపము నందుండగా బాల్యమునందే మరణమును పొందును. బృహస్పతి అంగారక క్షేత్రము నందైనను నీచరాశి యందైనను యుండగా సంధ్యాత్రయము నందు బుట్టినవాడు మాసము దినములలోపల మరణమును పొందును. కుజ, రవి, శనులు అష్టమము నందుండుగా బుట్టినవాడు మాసము దినముల లోపల మరణమునుపొందును. కేతువులగ్నమునందుండెనేని రెండు నెలలకు మరణించును.

ఒక పాపగ్రహము లగ్నమునందును, మరియొక పాపగ్రహము సప్తమము నందును యుండగా చంద్రుడు యేదో యొక రాశియందు క్రూరగ్రహముతో గూడికొని యుండి శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు లేని వాడయ్యేనేని జాతకుడు మిగుల బాల్యమునందే మరణమును పొందును. క్షీణచంద్రుడు వ్యయస్థాయము నందును లగ్నాష్టముల యందు పాపగ్రహములును యుండగా కేంద్రములయందు శుభగ్రహములు లేక పోయిరేని తత్క్షణమే మరణమును పొందును. క్రూరగ్రహములతో గూడుకొనిన చంద్రుడు సప్తమ ద్వాదశాష్టము లగ్నములలో నెక్కడనైనా యుండగా శుభగ్రహములు కేంద్రముల యందుండకను, ఆ చంద్రుని చూడక యుండిరేని బాల్యము నందే మరణమును పొందును. చంద్రుడు లగ్నమునకు షష్ఠస్థానము నందుగాని అష్టమస్థానము నందుగాని యుండి పాప గ్రహములలో నెవ్వనిచేతనైన నొకనిచేత జూడబడి శుభగ్రహములచేత జూడబడక పోయినేని బాల్యమునందే శీఘ్రముగా మరణమును పొందును.

లగ్నమునకు ద్వితీయ, ద్వాదశ స్థానములలో శని రాహువులుండి, చంద్రుని శని 3, 10, దృష్టితో చూచినను, చంద్రుని కుజుడు చూచినను బాలారిష్ట దోషము గలుగును. లగ్నమునకు ద్వితీయ, అష్టమస్థానములలో శని రాహువులుండి, చంద్రుని శని 3, 10, దృష్టితో జూచినను, చంద్రుని కుజుడు జూచినను బాలారిష్టము సంభవించును. లగ్నమునకు ద్వితీయ, సప్తమ స్థానములలో శని, కుజులుండి, చంద్రుని శని 3, 10 దృష్టితో జూచినను, చంద్రుని కుజుడు జూచినను బాలారిష్టము సంభవించును. లగ్న, అష్టమ స్థానము నందు గురుగ్రహము లేకున్న బాలారిష్టము సంభవించును. లగ్నమందు కుజుడుండి, షష్ఠ, సప్తమ, అష్టమ స్థానము లందెందైనను శని యుండి చంద్రుడు బలహీనుడై, కేంద్రమునందు గురువులేకున్న బాలారిష్టము గల్గును. లగ్నమందు శనియుండి, సప్త, అష్టమము లందు కుజుడుండి, చంద్రుడు బలహీనుడై కేంద్రము నందు గురువు లేకున్న బాలారిష్టము గల్గును, లగ్నమందుగాని, సప్తమస్థానమునందుగాని శని కుజులుండి, చంద్రుడు బలహీనుడై, కేంద్రము నందు గురువు లేకున్న బాలారిష్టము సంభవించును.

లగ్నమందు కుజుడు, అష్టమమందు రాహువుయుండి చంద్రుడు బలహీనుడై కేంద్రమునందు గురువులేకున్న బాలారిష్టము గల్గును. లగ్నమందు రాహువు, అష్టమమందు కుజుడు యుండి చంద్రుడు బలహీనుడై, కేంద్రమునందు గురువు లేకున్న బాలారిష్టము గల్గును. లగ్నమునందు రాహువు, అష్టమమందు శని యుండి చంద్రుడు బలహీనుడై, కేంద్రమునందు గురువులేకున్న బాలారిష్టము సంభవించును. పై అంశములు మూటిలో యే అంశము లోపించినను బాలారిష్టము లేదు.

జననకాలమున శని అంగారకాంశము నందుండి అంగారకునిచే గాని లేక రాహువుచే గాని చూడబడిన నా శిశువు ఒక సంవత్సరము జీవించియుండును. శని శుక్రాంశము నందుండి శని శుక్రునిచే గాని లేక కేతువుచేగాని చూడబడినా శిశువు మూడు సంవత్సరముల వరకు జీవించియుండును. శని బుధాంశము నందుండి బుధునిచే గాని లేక సూర్యునిచేగాని చూడబడిన 3 సంవత్సరముల వరకు జీవించి యుండును. శని సూర్యాంశము నందుండి సూర్యునిచే గాని లేక శుక్రునిచే గాని చూడబడిన 4 సంవత్సరముల వరకు జీవించి యుండును. శని చంద్రాంశము

నందుండి చంద్రునిచే గాని దేహాధిపతిచే గాని చూడబడిన 6సం।। వరకు జీవించి యుండును లేక 8వ సంవత్సరమున తప్పక మరణము పొందును. శని గురువు యొక్క అంశము నందుండి గురునిచే గాని లేక చంద్రునిచేగాని చూడబడిన శిశువు 4 సం।। వరకు జీవించి యుండును. 4వ స్థానమునందు రాహువుండి వానిని పాపగ్రహములు చూచిన జాతకునికి 10 లేక 16 సం।।న మరణము గలుగును.

షష్ట, అష్టమ, వ్యయ చంద్రుడు నీచస్థానము లేక శత్రుస్థానమును బొంది యుండి పాపగ్రహముచే జూడబడినను లేక పాపగ్రహముతో చేరియుండినను యిది సద్యోమరణ బాలారిష్టము.

సద్యో బాలారిష్టమనగా - జన్మించిన శిశువు 1- 3 మాసముల లోపలను అథవా శుభదృష్టి బలము గలిగియున్న ఒక సంవత్సరము లోపల మరణించును.

సౌమ్య బాలారిష్టమనగా - బాలారిష్టదోషము బలముగా యుండి శుభదృష్టి బలము తక్కువగా యున్న సౌమ్య బాలారిష్టమగును. సౌమ్య బాలారిష్టము గల శిశువు 3, 4, 5 సంవత్సరముల వరకు జీవించి తరువాత గతించును.

బలహీనుడైన చంద్రుని శని 3, 10 దృష్టితో జూచినను. కుజుడు చూచినను. రవి శుక్రులు చేరి చూచినను, బుధుడు చూచినను బాలారిష్టము గల్గును.

రవి చంద్రులు జేరి యేకరాశిలో నుండగా వారికి 12వ స్థానమున రాహు వుండిన బాలారిష్టము గల్గును. అట్టి రవి, చంద్రులకు 12వ స్థానమున గురు, శుక్ర, బుధులున్న బాలారిష్టము లేదు. అట్టి రవి చంద్రులను గురువు సప్తమదృష్టితో జూచిన బాలారిష్టము లేదు.

రవికి 12వ స్థానమున రాహువుండిన సామాన్య బాలారిష్టము. అట్టి రవిని గాని, రాహువును గాని గురువు సప్తమ దృష్టితో జూచినను, వానితో గురువుచేరి యున్నను బాలారిష్టము లేదు.

అష్టమాధిపతి పాపగ్రహముతో జేరి యుండినను లేక జూడబడియుండగా 12వ స్థానమున పాపగ్రహమున్న యెడల బాలారిష్టము గల్గును.

అష్టమాధిపతి శత్రుక్షేత్రమును గాని పాపక్షేత్రమునుగాని బొందియుండి పాప గ్రహముచే జూడబడినను వానితో జేరియున్నను బాలారిష్టము గల్గును. అష్టమాధిపతి అష్టమస్థానములో నుండగా చంద్రుడు బలహీనుడైయుండి, ఆ చంద్రుని శని 3, 10 దృష్టితో జూచినను, ఆ చంద్రుని కుజుడు జూచినను బాలారిష్టము సంభవించును.

లగ్నాధిపతిగాని, అష్టమాధిపతిగాని బలహీనుడై యుండి కేంద్ర త్రికోణముల యందు పాపగ్రహములున్నను, త్రిషడాయ, అష్టమస్థానముల యందు శుభగ్రహము లున్నను బాలారిష్టము సంభవించును.

లగ్నమునందు శుక్రుడును, అష్టమస్థానమునందు గురుడును యున్నయెడల బాలరిష్టము. శుక్రునకు అష్టమస్థానమునందు గురువుండిన బాలారిష్టము గల్గును.

లగ్నమునకు సప్తమస్థానమున గురువున్న బాలారిష్టములేదు. లగ్నము నందు యేగ్రహముండినను, వానికి అష్టమస్థానమున శత్రుగ్రహమున్న బాలారిష్టము గల్గును.

మృగశిర నక్షత్రము యొక్క 1వ పాదములో రవి యుండినను, చంద్రుడుండినను గురుబలము లేని యెడల ప్రబల బాలారిష్టము గల్గును. హస్తనక్షత్రమందున్న చంద్రుని శని లేక కుజుడు జూచిన బాలారిష్టము సంభవించును.

లగ్నాధిపతి షష్ట - అష్టమ - వ్యయస్థానముల యందున్నను, గురువుగాని, గురు చంద్రులు చేరిగాని లగ్నమునకు షష్ట, అష్టమ, వ్యయస్థానముల యందున్నను, రవికి 11వ స్థానమున కుజుడున్నను బాలారిష్ట సహాయులగుదురు. చంద్రునకు రవి, కుజ బుధులును; గురునకు కుజ, బుధ, శుక్రులు; శనికి, రవి, కుజ, రాహువులు యే రాశిలోనైన నొంటరిగా నొకరి కొకరు సమ సప్తమస్థానములలో గాని లేక షష్ట, అష్టమ, వ్యయస్థానములలో గాని యున్న యెడల బాలారిష్టమునకు మిక్కిలి సహాయులగుదురు. తులారాశి యందున్న రవియు, కన్యారాశి యందున్న కుజుడును, సింహరాశి యందున్న బుధుడును, వృశ్చికరాశి యందున్న శుక్రుడును, బాలారిష్టము నకు మిక్కిలి సహాయులగుదురు.

చంద్రుడు షష్టాష్టములలో నెక్కడనైన నుండి పాపులచేతను శుభులచేతను చూడబడెనేని నాలుగు సంవత్సరముల కాలము జీవించి పిమ్మట మరణమును పొందును. చంద్రుడు లగ్నమునకు షష్టాష్టమములలో నెక్కడనైనా నొకచోట నుండి శుభగ్రహముల చేత జూడబడి పాపగ్రహము చేత జూడబడక పోయెనేని యెనిమిది సంవత్సరముల కాలము జీవించును. షష్టాష్టముల యందు శుభగ్రహములలో నెవ్వడైన నొకడుండి పాపగ్రహములచేత జూడబడిన యెడల మాసము దినములు జీవించి పిమ్మట మరణమును పొందును. లగ్నాధిపతి సప్తమము నందుండి పాపగ్రహముల చేత జయింపబడెనేని నెలదినముల పిమ్మట మరణమును పొందును. శని ద్వాదశమునందును, సూర్యుడు నవమునందును, చంద్రుడు లగ్నమునందును, అంగారకుడు అష్టమమునందును యుండి వీరిలో నెవ్వరును బలవంతుడైన గురుని చేత చూడబడక పోయెనేని జాతకుడు పుట్టిన పిమ్మట కొన్ని దినముల లోపలనే మరణమును పొందును.

వక్రించియున్న శని, కుజుని క్షేత్రమునుపొంది కేంద్రమునందు గాని నాశస్థానము నందుగాని యుండి, బలవంతుడైన అంగారకుని చేత చూడబడెనేని శిశువు రెండు సంవత్సరములు జీవించి యుండును. బృహస్పతి లగ్నమునకు అష్టమస్థానమునను, కుజక్షేత్రము నందుండి రవి కుజ చంద్రశనుల చేత చూడబడి శుక్రుని చేత చూడబడకపోయెనేని మూడు సంవత్సరముల కాలము జీవించిన పిమ్మట మరణమును పొందును. జన్మలగ్నమునకు ఆరు, యెనిమిదిస్థానములలో యేదో యొకటి కర్కాటకమై నచ్చట బుధగ్రహముండి చంద్రునిచేత జూడబడెనేని శిశువు నాలుగు సంవత్సరములు జీవించి యుండును. రవి, చంద్ర, కుజ, గురులైనను కుజ, గురు, శని చంద్రులైనను, రవి, శని, కుజ, చంద్రులైనను నొకచోట నుండి రేసి అయిదు సంవత్సరముల కాలము జీవించి యుండును. శని, చంద్ర నవాంశయందుండి చంద్రుని చేత చూడబడు చుండగా లగ్నాధిపతి చంద్రుని చూడబడెనేని ఆరు సంవత్సరముల కాలము జీవించును. లగ్నమునందలి ద్రేక్కాణము పాపగ్రహములతో కూడియుండగా, తదధిపతిచేత చూడబడుచుండెనేని శిశువు యేడు సంవత్సరముల కాలము జీవించియుండును.

లగ్నమునందు రవి, శని, కుజగ్రహము లుండగా సప్తమమైన శుక్ర క్షేత్రము నందు క్షీణ చంద్రుడుండి గురువుచూపు లేకపోయెనేని యేడు సంవత్సరముల కాలమైనను, యెనిమిది సంవత్సరముల కాలమైనను జీవించును. సూర్య చంద్ర కుజాలు అయిదవ స్థానమునందుండిరేని తొమ్మిదవ సంవత్సరము నందు మరణమును పొందును. లగ్నాధిపతి పాపుడై చంద్రునకు పండ్రెండవ స్థానము నందుండి పాపులచేత జూడబడినను, తదీశుడు చంద్ర నవాంశ యందున్నను తదీశుడు స్వనవాంశయందుండినను తొమ్మిది సంవత్సరముల కాలము జీవించును. శని మకర నవాంశయందుండి బుధదృష్టి కలవాడయ్యెనేని పుట్టిన నాటినుండియు ద్వేషింపబడి పది సంవత్సరముల కాలము జీవించును. బుధుడు సూర్యునితో గూడుకొని శుభగ్రహముల చేత జూడబడు చుండెనేని రాజతుల్య భోగసంపత్తుగలిగి యుండినను పదునొకండు యేండ్లు మాత్రమే జీవించియుండును. చంద్రలగ్నాధిపతి సూర్యుడై శనితో గూడుకొని లగ్నమున కెనిమిదవ స్థానము నందుండెనేని పండ్రెండు సంవత్సరములు జీవించి యుండును. శని తుల నవాంశ యందుండి గురునిచేత మాత్రము చూడబడెనేని పితృద్వేషియై పదుమూడవ సంవత్సరమునందు మరణమును పొందును. శని కన్యాంశ యందుండి బుధునిచేత చూడబడెనేని జాతకుడు కోపియైయుండి పదునాల్గవ సంవత్సరమునందు మరణము పొందును. శని సింహాంశ యందుండి రాహువు చేత చూడబడెనేని శనిపీడ గలిగి పదునైదవ సంవత్సరమునందు మరణము గల్గును. శని కర్కటాంశ యందుండి కేతువుచేత చూడబడెనేని సర్ప పీడయును, పదునారవ సంవత్సరమునందు మరణము కలుగును.

బాలారిష్టము యీ దిగువ నక్షత్రపాదములయందు చంద్రుడు దుర్బలుడగుటచే జరుగును గాని యితర నక్షత్రముల యందు బుట్టిన శిశువులకు బాలారిష్టము లేదు.

బాలారిష్ట నక్షత్రములు.	పాదములు
అశ్విని	2, 4
భరణి	2
కృతిక	3
రోహిణి	1, 2, 4
మృగశిర	1
పుష్యమి	1
మఖ	2
ఉత్తర	2
హస్త	3, 4
చిత్త	2
విశాఖ	4
అనూరాధ	3
జ్యేష్ఠ	3
మూల	2, 3

ఉత్తరాషాఢ	1
ధనిష్ఠ	2
శతభిషము	1
ఉత్తరాభాద్ర	4

లగ్నముగాని, లగ్నాధిపతిగాని అష్టమస్థానముగాని, అష్టమాధిపతిగాని, చంద్రుడుగాని, నేదైనా నొకటి పాపద్వయ మధ్యగతమైయున్న యెడల బాలారిష్టము. పాపద్వయ మధ్యగత మనగా రెండుపాపగ్రహములు ఇరుప్రక్కరాశులలో యుండుట.

లగ్నాధిపతి, చంద్రరాశ్యధిపతి, నవాంశాధిపతి అస్తంగతులై యున్న యెడల బాలారిష్టము సంభవించును.

బాలారిష్టభంగ కారణములు

జాతక చక్రమునందు బాలరిష్ట దోషము లెన్నియున్నను, యీ క్రింది నక్షత్రముల యందు జన్మించిన శిశువులకు బాలారిష్ట దోషము సంభవించదు.

బాలారిష్టములేని నక్షత్రములు

మృగశిర 2, 3, 4 పాదములు.

ఆరుద్ర, పునర్వసు, ఆశ్లేష, పుబ్బ.

చిత్త -3, 4 పాదములు.

స్వాతి, విశాఖ - 1, 2, 3 పాదములు.

పూర్వాషాఢ 1 పాదము, పూర్వాభాద్ర రేవతి.

చంద్రుడు, మీన, మిథున, కటక, తులారాశుల యందున్నపుడు బలవంతుడు గనుక అట్టి సమయమునందు జన్మించిన శిశువునకు బాలారిష్టము లేదు. మీనరాశిలో ఉత్తరాభాద్రయు, కటకరాశిలో పుష్యమియు కొంచెము దుర్బలమైనందున వీనికి కంత దోషము సంభవించును.

లగ్నమునందు గురువున్నను, లగ్నమును గురువు చూచినను, లగ్నాధిపతితో గురువు జేరియున్నను, బాలారిష్టభంగ మగును. లగ్నాధిపతిని గురువు చూచినను బాలారిష్టభంగ మగును. లగ్నము శుభగ్రహ మధ్యగతమై యున్నను లగ్నాధిపతి శుభగ్రహ మధ్యగతుడై యున్నను, లగ్నమును శుక్రుడు వంటరిగా చూచినను బాలారిష్ట భంగమగును.

అష్టమాధిపతి గురువుతో జేరియున్నను, వానితో చూడబడినను, శుక్రునితో జేరియున్నను, జూడబడినను, శుభగ్రహ మధ్యగతుడై యున్నను, అష్టమస్థానము శుభగ్రహ మధ్యగతమై యున్నను, మీనలగ్నమున శిశువు జన్మించియున్నను, శుక్రుడు మీనరాశి యందున్నను బాలారిష్ట భంగము సంభవించును.

లగ్నమునకు సప్తమస్థానమున చంద్రుడున్నను, చంద్రునకు సప్తమస్థానమున గురువున్నను, చంద్రునకు సప్తమమున శని యున్నను, చంద్రునకు సప్తమమున శుక్రుడున్నను బాలారిష్టభంగమునకు సహాయకారు లగుదురు. వృషభకుంభముల యందు రవియున్నను, వృషభమునందు కుజుడున్నను, మేష, మిథున, మకరము లందు బుధుడున్న బాలారిష్టభంగమునకు సహాయకారులగుదురు. లగ్నమునకు 3,11 స్థానములలో రాహువు మాత్రముండినను, అష్టమాధిపతి బలవంతుడై

శుభగ్రహముతోజేరి లగ్నమందున్న యెడల బాలారిష్ట భంగమునకు మిక్కిలి సహాయకారుల గుదురు.

బాలారిష్టమందు మాతృమరణ విశేషము

చంద్రలగ్న జన్మలగ్నములు క్రూరగ్రహములచేత చూడబడు చుండగా శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములేకపోయిన యెడలను, గురుడు కేంద్రగతుడు కాకున్నను, జాతకుని తల్లి నాశము పొందును. చంద్ర సూర్యులు శనితో గూడుకొని లగ్నమునకు పంత్రెండవ స్థానమునందును. అంగారకుడు చతుర్థము నందును యున్న యెడల తల్లిగర్భముతో గూడ మరణమును పొందును. లగ్న చంద్రులు శుభగ్రహ దృగ్యోగాది సంబంధ రహితులై పాపగ్రహముల యొక్క మధ్యనుండిన తల్లిగర్భముతో గూడ మరణమును పొందునని గాని మాతాశిశువులు భిన్నభిన్నముగా మరణమును పొందుదురని గాని జెప్పవలయును.

క్రూరగ్రహములు సౌమ్యగ్రహ సంబంధ రహితులై షష్టాష్టమ ద్వాదశ స్థానముల యందుండి యుండగా గురువుగాని శుక్రుడుగాని పాపమధ్యగతులై యుండెనేని, యప్పుడే కుమారునితో గూడ తల్లి మరణమును పొందును. పాప గ్రహములు లగ్న సప్తమము లందుండి శుభుల యొక్క దృగ్యోగాది సంబంధము లేని వారై యుండగా మాసాధిపతి నష్టములైన కిరణములు గలవారై యుండెనేని తల్లి యగునది గర్భముతో గూడ శస్త్రచికిత్స పొందుచు మరణించును. చంద్రునకు నాలవ స్థానము నందు పాపులుండి శుభదృష్టి లేక గాని చంద్రునకు పదియవ స్థానము నందున పాపులుండి వారితో సూర్యుడును యున్న తల్లి మరణమును పొందును.

సూర్యుడు బలవంతుడై శుక్రునకు మూడవ స్థానమునందుండి శని చేత చూడబడి యైనను కూడబడియైనను యుండగా చంద్రుడు క్షీణుడై పాపులతో గూడుకొని యుండెనేని పుత్రునితో గూడ తల్లి శీఘ్రముగా మరణించును. లగ్నాధి పతిగాని అష్టమాధిపతిగాని అష్టమస్థానము నందుండి శుభదృష్టి విహీనులై కేవలం పాపులచేత చూడబడుచుండగా చంద్రుడు క్షీణుడై యుండెనేని శీఘ్రముగా మాతృమరణము గలుగును. పగటి యందు జననమై అంగారకుడు శుక్రునకు ఐదు తొమ్మిది స్థానముల యందును, శని బలహీనుడైన చంద్రునకు అయిదు తొమ్మిది స్థానముల యందును, యుండగా చంద్రుడు, శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు లేని వాడయ్యెనేని శీఘ్రముగా మాతృమరణము గలుగును.

శుభగ్రహములు చంద్రలగ్న జన్మలగ్నములకుభయ పార్శ్వముల యందున్నను, అయిదు తొమ్మిది రెండు నాలుగు పదిస్థానముల యందు శుభగ్రహము లున్నను, పాప గ్రహములు మూడు పదునొకండు స్థానముల యందుండి సూర్యుని చేత చూడబడుచున్నను తల్లి సుఖముగా జీవించి యుండును.

చంద్రుడు పాపగ్రహములతో గూడుకొని అనగా శనిగ్రహముతో గూడుకొని లగ్నమునందుండి రాహుగ్రస్తుడైనవాడై యుండగా అంగారకుడు అష్టమము నందుండెనేని తల్లియును బిడ్డయును మరణమును పొందుదురు. మరియు సూర్యుడు బుధునితోగాని శనితోగాని కూడియుండి రాహుగ్రస్తుడై చంద్రసంయోగము కలవాడై లగ్నమును పొందియుండగా అంగారకుడు అష్టమమునందుండెనేని

జాతకునియొక్క తల్లియును జాతకుడు ఆయుధముచేత మరణమును పొందుదురని తెలియ వలయును. ఈ యోగములు శుభగ్రహ దృగ్యోగాధి సంబంధములులేనపుడు ఫలించును. శుక్రుడు నీచయందైనను, శని నవాంశ యందైనను యుండి దుఃఖ స్థానమును పొంది శనిచేత జూడబడు చుండగా చంద్రుడు సూర్యునితో గూడుకొని సప్తమము నందుండెనేని తల్లితో గూడ మరణమును పొందును.

అల్పాయుర్దాయము

ముప్పది రెండు సంవత్సరముల వయస్సునకు లోపల మరణించిన అల్పాయుర్దాయమగును.

లగ్నాధిపతిగాని లేక చంద్రుడుగాని షష్ఠ, అష్టమ. వ్యయస్థానములయందుండి వారు దుర్బలులై యున్నను, లగ్నము పాపద్వయ మధ్యగతమై గురు దృష్టి లేకయున్నను, లగ్నమునకుగాని లగ్నాధిపతికిగాని ద్వాదశరాశియందు గురువైనను, పాపగ్రహమై యున్న యెడలను, లగ్నమునకు షష్ఠ, అష్టమ, వ్యయస్థానముల యందు గురు చంద్రులు నొకటిగా జేరియున్నను, లగ్నాధిపతి అష్టమాధిపతులు నీచులైనను లేక దుర్బలులైనను, లగ్నాధిపతి అష్టమాధిపతి లేక వ్యయాధిపతితో జేరి యుండి పాపగ్రహముచే జూడబడినను లేక జేరియున్నను, సూర్యుడుగాని లగ్నాధిపతి గాని శత్రుక్షేత్రగతులై యున్నను, తృతీయాధిపతి అష్టమ స్థానము నందుండి పాప గ్రహముచే జేరియున్నను లేక జూడబడినను, కేంద్రస్థానముల యందు అష్టమాధిపతి యుండగా లగ్నాధిపతి బలహీనుడైయున్నను, అష్టమాధిపతి యుండగా లగ్నాధిపతి బలహీనుడైయున్నను, అష్టమాధిపతి నీచుడై, అష్టమము నందు పాపగ్రహముండి, లగ్నాధిపతి బలహీనుడై యున్నను, కేంద్రకోణముల యందు పాపగ్రహములుండి గురుదృష్టి లేక, లగ్నాధిపతి గూడ దుర్బలుడై యున్నను, షష్ఠ, అష్టమ, వ్యయస్థానముల యందు పాపగ్రహములు గురుదృష్టి లేక యుండి లగ్నాధిపతి గూడ దుర్బలుడై యున్నను, లగ్నముగాని సప్తమ స్థానము గాని శుద్ధిగా నుండి శుక్రునిచే నొంటరిగా జూడబడినను లేక ఆ స్థానమునందు శుక్రుడు నొంటరిగా యున్నను, ఇట్లుండి మరియు లగ్నాధిపతి గూడ లగ్నమునకు 8, 12 స్థానములలో దుర్బలుడై యున్నను జాతకునకు అల్పాయువు సంభవించును.

మిథున, కన్యా, తులారాశులలో కుజుడు వంటరిగా యున్నను, వృశ్చిక రాశిలో బుధుడున్నను, వృషభ మకరరాశులలో శుక్రుడున్నను, లగ్న, సప్తమ స్థానముల యందుగాని, మిథునరాశి యందుగాని, శని వంటరిగా యున్నను, షష్ఠ, అష్టమ వ్యయస్థానమున యందు గురువున్నను, తులారాశిలో రాహువున్నను, మిథున, కన్యారాశులలో కేతువు నొంటరిగా యున్నను, రవి చంద్రులు, రవి కుజులు, రవి గురులు, రవి శనులు, కుజ గురులు, బుధ చంద్రులు జేరి యేకరాశిలో యున్నను, రవి చంద్రులు, రవి కుజులు, రవి గురులు, రవి శనులు, కుజ చంద్రులు, కుజ గురులు, కుజ శనులు, బుధ చంద్రులు, గురు బుధులు, గురు శుక్రులు నొకరి నొకరు సమ సప్తమ స్థానములలో నొంటరిగానున్నను, అష్టమాధిపతి అష్టమస్థానములో యున్నను, అష్టమస్థానమును జూచినను అల్పాయువునకు సహాయ బలకారులగుదురు.

లగ్నాధిపతి దుర్బలుడై యుండగా, షష్ఠాష్టమముల యందు పాపులున్న కాలమున వీరిలో నెవనికిని శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు లేకపోయెనేని అల్పాయుష్యము కలవాడైనను, సంతానము లేనివాడైనను అగును. అష్టమాధిపతి శనియైన పాపుడైనను, క్రూరషష్ట్యంశ యందుండి పాపులయొక్క దృగ్యోగాది సంబంధములు కలవాడై యుండెనేని అల్పాయుష్యము కలవాడగును.

శని యమాంశ యందుండి లగ్నాధిపతి చేత చూడబడెనేని రణశూరుడును, మహాభోగియునునై పదునేడవ సంవత్సరము నందు మరణము పొందును. లగ్న రంధ్రాధి పతులు పరస్పర క్షేత్రముల యందు అనగా లగ్నాధిపతి అష్టమము నందును, అష్టమాధిపతి లగ్నము నందును యుండి శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు లేని వారైనను, షష్ఠ ద్వాదశములు గురురహితమైనను, పదునెనిమిదవ సంవత్సరమునందు మరణమునుపొందును. శనిజీవాంశ యందుండి రాహువు చేత జూడబడి, లగ్నాధిపతికి సౌమ్య గ్రహదృష్టి లేకున్న యెడల పుట్టిన తోడనే మరణము పొందును. ఆ లగ్నాధిపతి యుచ్చము నందుండెనేని పందొమ్మిది సంవత్సరముల కాలము జీవించును. మరియు కేంద్రముల యందు పాపులు మాత్రముండి యుండగా చంద్రుడు శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధ ములు లేని వాడయ్యెనేనియు, చంద్రుడు లగ్నమునకు షష్ఠాష్టమ స్థానములం దున్నను జాతకుడు సుఖవంతుడై యిరువది సంవత్సరముల కాలము జీవించును.

లగ్నమునందు కుజుడును, కేంద్రస్థానములందు రవి శనులుండి లగ్నాధిపతి బలహీనుడై యున్న అట్టి జాతకుడు 20 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. షష్ఠ, అష్టమస్థానములందు శని చంద్రులును, అపోక్లి బస్థానములందు శుభగ్రహములున్న అట్టిజాతకునకు 20 సంవత్సరము నందు ఆయుప్రమాణమగును. జన్మలగ్నము రవితో గూడుకొని యుండి అందు చంద్రుడుండి యితర గ్రహముల దృష్టిగాని కూడికగాని యున్నయెడల జాతకునికి 20 సంవత్సరములు ఆయుష్య ముండును. లగ్నస్థానమునందు రవి కుజులును, భాగ్యస్థానము నందు చంద్రుడును, చరరాశియందు గురుడున్న అట్టి జాతకుడు 20 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. అష్టమ, కేంద్రస్థానముల యందు పాపగ్రహములును, అపోక్లిబస్థానముల యందు శుభగ్రహములును, మృత్యు శత్రుస్థానముల యందు చంద్రుడున్న అట్టి జాతకుడు 20 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. అష్టమాధిపతి అష్టమ స్థానము నందుండి, లగ్నాధిపతి బుధునితో గూడియుండి, లగ్నమునకు యితర గ్రహములదృష్టిలేకున్న అట్టిజాతకుడు 20సంవత్సరములుమాత్రమేజీవించి యుండును.

మేష రాశియందు శనిగ్రహమును, వృషభరాశియందు శుభగ్రహములును, వృషభ, కన్య లేక కుంభరాశుల యందు రవిగ్రహమును, అష్టమస్థానమునందు క్రూర గ్రహములును యున్నయెడల జాతకునకు 21 సంవత్సరములు మాత్రమే ఆయుష్య ముండును.

లగ్నస్థానమునందు క్రూరగ్రహములతో గూడిన గురుడుండి, వానిని చంద్రుడు వీక్షించుచుండగా అష్టమస్థానమునందు యితర గ్రహములున్న అట్టి జాతకునికి 22 సంవత్సరములు మాత్రమే పరమాయువగును.

లగ్నమునకు చతుర్థస్థానమునందు చంద్రుడును. అష్టమ స్థానమునందు రాహువును. షష్టస్థానమునందు గురుడును. సప్తమస్థానమునందు శనియును యున్నపుడు అట్టి జాతకుడు 23 సంవత్సరములు మాత్రమే జీవించియుండును.

లగ్నమునందుగాని, పృష్ఠోదయరాశి యందుగాని. కేంద్ర స్థానములందుగాని. గ్రహములుండి చంద్రుడు అష్టమస్థానము నందున్న అట్టి జాతకుడు 24 సంవత్సరములు మాత్రమే జీవించియుండును. లగ్నాధిపతి అష్టమస్థానము నందుండి. అష్టమాధిపతి నవమమునందు పాపగ్రహదృష్టి గలిగిన అట్టి జాతకుడు 24 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

కేతువు లగ్నము నందుండి రవ్యాంశము పొందియున్న అట్టి జాతకుడు ఎముకల సంబంధమైన వ్యాధి గలిగి 25 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. నీచాంశను పొందిన చంద్రుడు అష్టమస్థానము నందుండగా కుజశనుల చేత చూడబడిన అట్టి జాతకుడు 25 సంవత్సరములు మాత్రమే జీవించియుండి క్షయ వ్యాధిచే మరణము జెందును. తృతీయ, యేకాదశస్థానములలో నొకదాని యందు గురుడును, పంచమ, నవమస్థానములలో నొకదాని యందు శుక్రుడును యుండి ఆ గ్రహములకు ఆ స్థానములు నీచమైనపుడు. అట్టి జాతకుడు 25 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

చంద్రుడు పాపగ్రహము యొక్క కూడికగాని వీక్షణము గాని గలిగి యుండి. లగ్న, షష్ఠ, సప్తమ, అష్టమ, ద్వాదశ స్థానములందున్న అట్టి జాతకుడు 26 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. మందోదయరాశి శత్రురాశియై యుండగా శుభగ్రహములు ఆపోక్లిబముల యందుండెనేని జాతకునకు యిరువది ఆరవ సంవత్సరము నందైనను, యిరువది యేడవ సంవత్సరమునందైనను, మరణము గలుగును. లగ్న, సప్తమ, అష్టమ, నవమ, ద్వాదశ స్థానము లందు పాపగ్రహములుండి. చంద్రుడు గూడ పాపసంబంధుడై యున్న అట్టి జాతకుడు 27 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. గురుడు తన త్రింశాంశమును పొంది తన క్షేత్రములైన ధనుస్సు, మీనములలో నొకదాని యందున్న జాతకుడు 27 సంవత్సరములు జీవించును. లగ్న, అష్టమాధిపతులు ద్వాదశ అష్టమస్థానము లందున్నపుడు అట్టి జాతకుడు 27 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. చంద్రుడు లగ్నాష్టమాధిపతుల మధ్యనుండగా గురుడు ద్వాదశము నందుండెనేని జాతకుడు 27 లేక 30 సంవత్సరమున మరణించును. అష్టమాధిపతి పాపుడై పాపుల చేతను, గురుని చేతను జూడబడు చుండగను, చంద్రుడున్న రాశ్యాధిపతి లగ్నాష్టమము నందుండెనేని జాతకుడు యిరువది యెనిమిదవ సంవత్సరము నందు మరణమును పొందును. ద్వాదశస్థానమునందు రవి కుజులును, లగ్నస్థానము నందు చంద్ర శనులును యుండగా లగ్నమునకు శుభగ్రహ వీక్షణము లేనపుడు అట్టి జాతకుడు 28 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. లగ్న స్థానమందు చంద్రుడును, రవియు, రాహువును కలిసియున్న యెడల అట్టి జాతకుడు 28 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. జన్మలగ్నము నుండిగాని. చంద్రలగ్నము నుండిగాని అష్టమాధిపతి వ్యయ, కేంద్రస్థానము

నందున్నపుడు అట్టి జాతకునికి 28 సంవత్సరములు ఆయుష్యముండును. సూర్యుడు చంద్ర మంద సహాయుడై అష్టమము నందుండెనేని జాతకునికి 29వ సంవత్సరము నందు మరణము గలుగును. దశమస్థానమునందు సూర్యుడుండి పాప గ్రహము లన్నియు చూచునపుడు జాతకునికి 29 సంవత్సరము నందు పిడుగు పడుట వలన మృత్యువు సంభవించును. ఇట్టి యోగమున బుట్టిన జాతకుడు ప్రధానుడును, ధనవంతుడును, రాజ్యాధిపతియునై 29 సంవత్సర వయస్సునందు ప్రమాదములలో గూడుకొని యుండును.

లగ్నస్థానము నందు శుభగ్రహములేని కుజుడును. సప్త, అష్టమ స్థానములలో నొకదానియందు శనిగ్రహమున్న అట్టి జాతకుడు 30 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. అష్టమస్థానము గ్రహములు లేనిదై కేంద్రస్థానము లందు శుభగ్రహములున్నపుడు జాతకుడు 30 సంవత్సరములు జీవించియుండును. చతుర్థ స్థానమునందు గురుడును. పంచమస్థానము నందు శుక్రుడును. మిత్ర స్థానమైన సప్తమస్థానము నందు చంద్రుడును యున్నపుడు జాతకుడు 30 సంవత్సరములు జీవించియుండును. గురుడు ధన. వ్యయస్థానములలో నొకదాని యందుండి. సప్తమ. అష్టమాధిపతులు శత్రురాశి యందున్నపుడు 30 సంవత్సరము లు జాతకునికి ఆయుష్యముండును. చంద్రలగ్నము నుండి అష్టమస్థానాధిపతి కేంద్ర స్థానములందుండి, అష్టమస్థానము నందు ఏవో కొన్ని గ్రహములు గూడ యుండి కేంద్రస్థానములందు యితర శుభగ్రహములు లేనపుడు అట్టిజాతకుడు 30 సంవత్సరములు జీవించియుండును. చంద్రరాశ్యాధిపతి అష్టమ స్థానమునందును, కేంద్ర స్థానములందును, అష్టమస్థానము నందును పాపగ్రహములుండుగా లగ్నాధిపతి బలహీనుడై యున్న జాతకునకు 30సంవత్సరములు ఆయుష్యము గలిగి యుండును. లగ్నస్థానము నుండి గాని చంద్రలగ్నము నుండిగాని కేంద్ర స్థానములు శుభ గ్రహములతో గూడుకొని. కొన్ని గ్రహములు అష్టమస్థానము నందు గూడ యున్నపుడు అట్టి జాతకుడు 30 సంవత్సరములు జీవించును. లగ్నాధిపతి బలహీనుడై అష్టమ స్థానాధిపతి కేంద్రస్థానము నందున్నపుడు జాతకుడు 30 సంవత్సరములు లేక 30 సంవత్సరముల వరకు గూడ జీవించి యుండును. కేంద్ర స్థానమునందు బుధుడు మిక్కిలి బలవంతుడై యుండి. అష్టమస్థానమునందు గ్రహములు లేనట్లయిన అట్టి జాతకుడు 30 సంవత్సరములు జీవించి యుండును. అష్టమ స్థానాధిపతియు. లగ్నా ధిపతియు బలహీనులై కేంద్రస్థానము నందున్నచో అట్టి జాతకుడు 30 సంవత్సరములు జీవించి యుండును. లగ్న. చతుర్థ. సప్తమ. దశమ కేంద్రములందు శుభగ్రహము లేవియును లేకుండి అష్టమస్థానమునందు ఏవో కొన్ని గ్రహములు న్నపుడు అట్టి జాతకునికి 30 సంవత్సరముల ఆయుఃప్రమాణము గలిగియుండును.

వ్యయస్థానము నందు క్షీణచంద్రుడు శుభవీక్షణము లేకయుండి. లగ్న. అష్టమస్థానములందు పాపగ్రహము లున్నపుడు అట్టి జాతకుడు మిక్కిలి బలవంతుడై యున్నను 31సంవత్సరములు మాత్రమే ఆయుష్యము గలిగి

యుండును. జన్మలగ్నము పాపగ్రహముల మధ్యనుండి ఆట్లే రవిగూడ యున్నపుడు అట్టి జాతకునికి 31 సంవత్సరములు మాత్రమే ఆయుర్దాయము గలిగి యుండును.

లగ్నస్థానము నందు రాహువును. కేంద్రస్థానము నందు చంద్రుడును యున్న యెడల అట్టి జాతకుడు 32 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. కేంద్ర స్థానము నందు అష్టమస్థానాధిపతి యుండి లగ్నాధిపతి బలహీనుడై పాపగ్రహము లతో గూడుకొని యున్నను లేక వానిచే వీక్షింపబడు చున్నను అట్టి జాతకుడు 32 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. లగ్నస్థానము నందు రవి చంద్రులును, వ్యయస్థానము నందు శుభగ్రహ దృష్టిలేని పాపగ్రహములతో గూడిన శనియును యున్నపుడు అట్టి జాతకుడు 32 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. చంద్రుడును లగ్నాధి పతియు బలహీనులై ఆపోక్లిబ స్థానములు అనగా తృతీయ, షష్ట, నవమ, ద్వాదశస్థానముల యందుండి పాపగ్రహముల వీక్షణాది సంబంధములు యున్న యెడల అట్టి జాతకుడు 32 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. క్షీణచంద్రుడు పాప యుక్తుడును, అష్టమాధిపతి కేంద్రగతుడును, జన్మలగ్నము పాపసంబంధము గలదై బలహీనమై యుండెనేని జాతకునికి 32 సంవత్సరము నందు మరణము గలుగును.

అల్పాయుర్భంగ కారణములు

మేష, కన్యారాశులలో రాహువు మాత్రమున్నను, సింహరాశిలో చంద్రుడున్నను, సింహరాశిలో గురు రాహువులు జేరి యున్నను, కన్యారాశిలో రాహువు మాత్రము గాని, గురువు మాత్రము గాని యున్నను, కన్యారాశిలో గురు కేతువులు జేరి యున్నను, ధనురాశిలో శని యున్నను, మకరరాశిలో బుధుడున్నను, కుంభ రాశిలో కుజుడు మాత్రమే జేరియున్నను, వృశ్చికరాశిలో కుజచంద్రులు జేరి యున్నను, మీన లగ్నమున జాతకుడు జన్మించినను అల్పాయువు సంభవించదు.

కుంభలగ్నమున జాతకుడు జన్మించియున్నను, తుల కుంభరాశులలో రవి యున్నను, మీనములో కుజుడున్నను, మేష కటకరాశులలో బుధుడున్నను, వృషభరాశిలో గురువున్నను, సింహ మీనరాశులలో శుక్రుడున్నను, తుల మకర రాశులలో శనియున్నను, కుంభరాశిలో రాహువున్నను అల్పాయుర్భంగములగును.

అశ్విని, కృత్తిక, మృగశిర -2, 3, 4 పాదములందును, పునర్వసు, ఆశ్లేష, మఖ, పుబ్బ -1, 2, 3 పాదములు, ఉత్తర -1 పాదములు, ఉత్తరాషాఢ -2, 3, 4 పాదములు, ధనిష్ఠ -3, 4 పాదములు, శతభిషము, పూర్వాభాద్ర - యీ నక్షత్రములు యీ పాదములలో జన్మించిన వారికి అల్పాయువు సంభవించదు.

మధ్యమాయుర్దాయము

ముప్పది రెండు సంవత్సరములకు వయస్సు పైబడి 60 సంవత్సరములకు లోగా మరణము సంభవించిన మధ్యమాయువగును. 32 నుండి 42 సంవత్సరముల కు లోగా మారకము సంభవించిన అధమ మధ్యమాయువనియు, 42 నుండి 60 సంవత్సరములకు లోగా మరణము సంభవించిన ఉత్తమ మధ్య మాయువని జెప్పబడును.

జాతకునికి బాలారిష్టమున్ను, అల్పాయువు, యోగమును మరియు దీర్ఘాయు యోగము కూడలేని యెడల మధ్యమాయు జాతకమనియే నిశ్చయింపవలెను. అల్పాయు యోగములు కొద్దిగను, దీర్ఘాయు యోగములు బలీయముగనున్న అట్టి జాతకము ఉత్తమ మధ్యమాయువులో జేరి యుండును. అల్పాయు యోగములు బలీయముగను, దీర్ఘాయు యోగములు కొద్దిగనున్న జాతకము అధమ మధ్య మాయువులో జేరుచున్నది.

లగ్నాధిపతి బలహీనుడై యుండి గురుడు కేంద్రకోణ రాశులలోనున్ననూ లేదా షష్ఠ, అష్టమస్థానముల యందు శనియున్నను అట్టి జాతకుడు మధ్య మాయుర్దాయము గలవాడగును.

పునర్వసు నక్షత్రములో జన్మించిన జాతకునకు మధ్యమాయువు గలుగును. పునర్వసు 4 పాదమున జన్మించిన జాతకునకు దుర్లభముగా దీర్ఘాయువు సంభ వించును. హస్త, ధనిష్ట -3, 4 పాదములు, పూర్వాభాద్ర యివి మధ్యమ దీర్ఘాయు నక్షత్రములు. ఇందు బలమైన దీర్ఘాయు యోగము లుండిన దీర్ఘాయువు సంభ వించును. లేని యెడల మధ్య మాయువు గలుగును. మేష లగ్నములో జన్మించిన వారికి దీర్ఘాయు యోగము లేని యెడల మధ్యమాయువు గలుగును. బాలారిష్ట, అల్పాయు యోగములున్న బాలారిష్ట అల్పాయువులు గూడ సంభవించును. రవి మేషరాశి లేక తులరాశిలో యుండి బాలారిష్టము లేని యెడల మధ్యమాయువు గలుగును. ఇందు ప్రభలమైన దీర్ఘాయుయోగముయున్న దీర్ఘాయువుగూడ గలుగును.

లగ్నాధిపతి లగ్నము నందున్నను, లగ్నమును సప్తమదృష్టితో జూసినను అష్టమాధిపతి అష్టమస్థానములో నున్నను, అష్టమస్థానమును సప్తమ దృష్టితో జూచినను తులారాశిలో కుజుడు గాని, బుధుడుగాని, రాహువుగాని యున్నను, బుధ గురువులు నొకరి కొకరు సమసప్తమ స్థానములో నున్నను, గురు శుక్రులు నొకరి కొకరు సమసప్తమ స్థానముల యందున్నను చాలా వరకు: అల్పాయువు, మధ్యమాయువులు మాత్రమే గలుగును. అట్టి జాతకము నందు ప్రబల దీర్ఘాయు యోగమున్న యెడల దీర్ఘాయువు గలుగును.

చంద్రుడు లగ్నము నందుండి పాపులకు మధ్యమున్నవాడై అనగా పాపార్గళ మందున్నవాడై యుండగా, చతుర్థస్థానము నందు తమోగ్రహములను, సప్తమ స్థానము నందు కుజుడును యున్న అట్టి జాతకుడు 33 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

చతుర్థస్థానమునందు చంద్రుడును శుభపాపగ్రహముల సంబంధ కూడికలతో యున్నపుడు అట్టి జాతకునికి 34 సంవత్సరములకు మరణము సంభవించును.

అష్టమ, ద్వాదశ స్థానములు కర్కాటక రాశియై అందు కుజుడుండి, పంచమస్థానము నందు తమోగ్రహములైన రాహువు లేక కేతువు యున్నపుడు అట్టి జాతకుడు 35 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

రవి యొక్క నక్షత్రము నందుగాని, రవియున్న రాశియందు గాని 5 గ్రహములున్నపుడు అట్టి జాతకుడు 36 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. లగ్నమందును, వ్యయస్థానమునందును, దశమస్థానము నందును పాప గ్రహములు లేనపుడు యమ నామక యోగమై అట్టి జాతకునికి 36 సంవత్సరముల

వయస్సునకు మారకము గలుగును. లగ్నము నందు శత్రుగ్రహమును, పాపులమధ్య సూర్యుడును యుండి నపుడు పుట్టిన జాతకుడు రోగపీడితుడై అట్టి పరమాయువునే గలిగి యుండును.

సప్తమ స్థానమున కుజుడుండి చంద్రుడు పాపగ్రహముల నడుమ యుండిన కాలదండయోగ మగును. అట్టి యోగమున జన్మించిన జాతకుడు 37 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

సప్తమ స్థానమందు రవిగ్రహముండి, షష్ఠ, అష్టమ, దశమస్థానము లందు పాపగ్రహములున్న అట్టి జాతకునకు అగ్ని ప్రమాదము వలనలేక అగ్నిమాంద్యపు అజీర్ణ రోగము వలన 38 సంవత్సరముల ప్రాయమున మరణము గలుగును.

రవి రాహువులు నొకచోట కలిసి యుండగా పాపగ్రహము లన్నిటి దృష్టి గలిగి యుండగా విషము, శస్త్రములు, అగ్ని మొదలగు వాని ప్రమాదముల వలన జాతకునకు 39 సంవత్సరముల ప్రాయము నందు మరణము సంభవించును.

అష్టమస్థానము గ్రహశూన్యమై చంద్రుడు కేంద్రము నందుండగా జాతకునకు 30 సంవత్సరము లాయువును. శుభగ్రహదృష్టి యున్నపుడు 40 సంవత్సరముల ఆయువును యిచ్చును. తృతీయ లేక యేకాదశస్థానము నందు గురుడును, పంచమ లేక నవమస్థానము నందు శుక్రుడును యుండి పాపగ్రహ వీక్షణము గలిగియున్న అట్టి జాతకునకు 40 సంవత్సరములు ఆయు ప్రమాణముండును. బుధుడు బలవంతుడై కేంద్రస్థానము నందుండి అష్టమస్థానము గ్రహశూన్యమై యుండి, శుభ గ్రహములచే వీక్షింపబడినపుడు అట్టి జాతకుడు 40 సంవత్సరములు జీవించి యుండును. అష్టమాధిపతి స్థిరరాశియగు లగ్నము నందుండినను జాతకునకు 40 సంవత్సరములకు మారకము జరుగును. అష్టమస్థానము గ్రహశూన్యమై కేంద్రస్థానము లందు శుభగ్రహము లుండి, శని యొక్క వీక్షణమున్నపుడు అట్టి జాతకునకు 40 సంవత్సరముల ఆయుష్యముండును. అష్టమస్థానము శుభగ్రహసంబంధము లేనిదై యుండి అష్టమాధిపతి లగ్నము నందున్న అట్టి జాతకుడు 40 సంవత్సరములు జీవించి యుండును.

జన్మలగ్నము పాపగ్రహ మధ్యగతమై లగ్న ద్వాదశ స్థానములు పాప గ్రహములచే కూడియున్న శృగాల శ్వాస యోగమై అందు పుట్టిన వరునకు 41 సంవత్సరములు ఆయుఃప్రమాణము గలిగి యుండును.

క్షీణ చంద్రుడు లగ్నము నందును పాపగ్రహములు కేంద్ర స్థానములందును లేక అష్టమస్థానము నందును యున్న యెడల అట్టి జాతకుడు 42 సంవత్సరములు జీవించి యుండును. కేంద్రస్థానములు శుభగ్రహ సంబంధము లేనివై యుండి, చంద్రుడును, రాహువును సింహాంశను జెందియుండి పాపుల దృష్టి గలిగియున్న అట్టి జాతకుడు 42 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

సూర్యుడు లగ్నము నందును, గురుడు అష్టమస్థానము నందును, శుక్రుడు తులారాశి యందుగాని లేక వృశ్చికరాశి యందుగాని యున్న యెడల అట్టి జాతకుడు 43 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

లగ్నస్థానమునందు చంద్రుడును, అష్టమద్వాదశ స్థానములందైనను గురుడుండి, ద్వాదశ స్థానమునందు రవియున్న అట్టి జాతకుడు 44 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. రవియున్న స్థానము నుండి తృతీయలేక షష్ట స్థానము నందు కుజుడుండి, లగ్నము కుజునిచే జూడబడుచు, అష్టమాధిపతి కేంద్ర స్థానము నందున్న అట్టి జాతకుడు 44 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. అష్టమాధిపతి కేంద్రస్థానము నందుండి, రవి శనులు మకరరాశి యందును లేక తృతీయ, షష్టస్థానములలో నెందైనను యున్న యెడల అట్టి జాతకుడు 44 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

సూర్యుడు లగ్న లేక అష్టమస్థానము నందుండి, కుజశనులు ద్వాదశస్థానము నందున్న అట్టి జాతకుడు 45 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

లగ్నము నందు శనియు, అష్టమస్థానమునందు కుజుడును, ద్వాదశ స్థానము నందు చంద్రుడును, తేంద్రస్థానము లందు క్రూరగ్రహములన్న యెడల అట్టిజాతకుడు 46 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

చంద్రుడు పాపయుక్తుడై కేంద్రస్థానములందు పాపగ్రహములన్నియు యున్న యెడల అట్టి జాతకుడు ఎనుబోతు ప్రమాదము వలన 47 సంవత్సరముల కాలమందు మరణము జెందును.

లగ్నస్థానము నందున్న చంద్రుడు వర్గోత్తమాంశను పొంది యుండి పాపగ్రహ సంబంధము లేనివాడై శుభగ్రహములు బలములేని స్థితిలో యున్నపుడు అట్టి జాతకుడు 48 సంవత్సరములు మాత్రమే జీవించియుండును.

గురు శుక్రులు చతుర్థస్థానము నందును, వృషభరాశి యందు కుజుడును తృతీయ లేక పంచమస్థానము నందు శనియును, చతుర్థ లేక ఏకాదశ స్థానము నందు చంద్రుడును యున్న యెడల రాజహంస యోగమగును. ఈ యోగ మందు జన్మించిన జాతకుడు గౌరవర్ణ దేహము గలిగి వర్తక వ్యాపారమున సుఖజీవియై 49 సంవత్సరముల కాలము జీవించి యుండును.

తృతీయ, యేకాదశస్థానములలో నొకదానియందు గురుడును, పంచమ నవమ స్థానములలో నొకదాని యందు శుక్రుడును యుండి ఆయాస్థానములు నా గ్రహములకు నీచక్షేత్రములు గానియెడల అట్టి జాతకుడు 50 సంవత్సరములు జీవించి యుండును. లగ్నాధిపతి అష్టమాంశను, అష్టమాధిపతి లగ్నాంశను పొంది గ్రహములతో గూడుకొని యున్న అట్టి జాతకుడు 50 సంవత్సరములు జీవించి యుండును. గురు శుక్రులు ఒకే రాశియందు కలిసి యుండి, లగ్న, చతుర్థ, అష్టమ ద్వాదశ స్థానములందు బుధుడును యితర గ్రహములును యున్న యెడల అట్టి జాతకుడు 50 సంవత్సరములు జీవించి యుండును. చతుర్థలేక దశమ స్థానము నందు బుధుడుండి, లగ్న, అష్టమ, ద్వాదశస్థానముల యందైనను చంద్రుడుండి గురుశుక్రులు ఒకే రాశియందున్న అట్టి జాతకుడు 50 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

లగ్న, ద్వితీయ, చతుర్థస్థానము లందు శుభగ్రహములున్న అర్థచంద్ర యోగ మగును. అట్టి యోగమున జన్మించిన జాతకుడు, కీర్తి, ధనము, స్త్రీలతో గూడి యుండి 51 సంవత్సరములు ఆయుర్దాయము గలిగి యుండును.

జన్మలగ్నము ద్విస్వభావరాశియై అష్టమస్థానము నందుగాని లేక ద్వాదశ స్థానము నందుగాని శనియున్న అట్టిజాతకుడు 52 సంవత్సరములు జీవించియుండును.

జన్మలగ్నము నందు గురుడును, మేషమునందు రవియు, వృషభము నందు చంద్రుడు యున్న యెడల గజేంద్రయోగ మగును. అట్టి యోగమున పుట్టిన జాతకుడు 53 సంవత్సరములు జీవించి యుండును.

స్వస్థానమైన కర్కాటకరాశి యందు చంద్రుడును, ఆ రాశియందే గురుడును మీనరాశి యందు శుక్రుడును యున్న యెడల స్వర్ణచ్ఛత్ర యోగమై అందు జన్మించిన జాతకుని జ్ఞానవంతునిగను, ధనవంతునిగను, పుత్రులు గలవానిగనుజేసి 54 సంవత్సరములు జీవింప జేయును.

ద్విస్వభావరాశియైన జన్మలగ్నమునందు శనియుండి, ద్వాదశస్థానాధిపతి బలహీనుడై అష్టమస్థానము నందున్నపుడు అట్టి జాతకుడు 55 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. లగ్నస్థానము నందు సూర్యుడును, దశమస్థానము నందు పాపగ్రహములును, చంద్రుడును, కేంద్రస్థానము నందు గురుడును యున్న యెడల అట్టి జాతకుడు 55 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును. లగ్నము కర్కాటకమై అందు సూర్యుడు పాపగ్రహములతో గూడి యుండగా కేంద్ర స్థానమునందు గురుడును, దశమస్థానము నందు చంద్రుడును యన్న యెడల అట్టి జాతకుడు 55 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

బుధ శుక్రులు బలవంతులై జన్మలగ్నమునందుండి శుభగ్రహములచేత జూడబడినప్పుడు అట్టి జాతకుడు 56సంవత్సరములు మాత్రమే జీవించియుండును.

లగ్నాధిపతి లగ్నమునందుగాని లేక కేంద్రస్థానము నందుగాని యుండి శుభ గ్రహముల దృష్టి గలవాడైన అట్టి జాతకుడు 57సంవత్సరములు జీవించియుండును.

శుభ గ్రహములు శత్రుక్షేత్రములందును పాపగ్రహములతోను చంద్రుడును గూడుకొనియున్న మహీశనామ యోగమగును. అట్టి యోగమున జన్మించిన జాతకుడు 58 సంవత్సరములకు మృతిజెందును. లగ్నాధిపతి చంద్రునితో గలసి షష్ఠ, అష్టమ, ద్వాదశస్థానముల యందెందైన యుండి శని యొక్క నవాంశను పొందియున్న అట్టి జాతకుడు 58 సంవత్సరములు మాత్రమే జీవించి యుండును.

రవి రాహువులు పాపత్వమును గలిగి అష్టమస్థానము నందున్న అట్టి జాతకుడు 59 సంవత్సరములకు మరణమును జెందును.

షష్ఠ, అష్టమ, వ్యయస్థానములలో నొకదాని యందు లగ్నాధిపతియు, అష్టమస్థానము నందు గురునితో కలిసి పాపగ్రహము లన్నియునున్న యెడల అట్టి జాతకుడు 60 సంవత్సరములు ఆయుష్యము గలిగి యుండును. లగ్నాధిపతి పాపగ్రహములతో కూడి యుండి, పాపగ్రహములు కేంద్రముల యందుండగా, లగ్నము నందు గురుడు లేకున్న అట్టి జాతకుని యొక్క ఆయుష్యము 60 సంవత్సరములకు మించకుండును. చంద్రుడు యుచ్చస్థుడై వృషభరాశి యందుండ

గా బలవత్తరమైన లగ్నమునందు లగ్నాధిపతి యుండి, బుధ, గురు, శుక్రులు, తమ స్వక్షేత్రముల యందున్న అట్టి జాతకుడు 60 సంవత్సరములు జీవించి యుండును. స్వక్షేత్ర రాశియైన కర్కాటకము నందు చంద్రుడును, సప్తమ స్థానము నందు శుభ గ్రహములున్న యెడల అట్టి జాతకునకు 60 సంవత్సరములు ఆయుష్యముండును. చంద్రుడు వృషభరాశియందును, శుభగ్రహములు తమ తమ స్వక్షేత్రముల యందున్న అట్టి జాతకునకు 60 సంవత్సరములు ఆయుష్యముండును. జన్మలగ్నమైన స్వరాశి యందు చంద్రుడుండి, సప్తమస్థానము నందున్న శుభగ్రహముల చేత చూడబడుచున్న అట్టి జాతకుడు 60 సంవత్సరములు జీవించి యుండును. శుభగ్రహములు అష్టమ స్థానమునందు గాక తదితర స్థానముల యందుండి, లగ్నాధిపతి పాపగ్రహములతో గూడి షష్ఠ, అష్టమ, వ్యయస్థానముల యందెందైన యున్న యెడల అట్టి జాతకుడు 60 సంవత్సరములు జీవించి యుండును. లగ్నాధిపతి, చంద్రరాశ్యాధిపతి రవితో గూడి అష్టమ స్థానము నందున్నపుడు, కేంద్రస్థానములందు గాక తదితర స్థానముల యందు గురుడున్న అట్టి జాతకుడు 60 సంవత్సరములు జీవించి యుండును. గ్రహములన్నియు పంచమస్థానము నందున్న అట్టి జాతకుడు 60సంవత్సరములు జీవించియుండును.

దీర్ఘాయుర్దాయము

జాతకునకు 60 మొదలు 90 సంవత్సరముల వయస్సు వరకు దీర్ఘాయు వగును. 90 సంవత్సరములు పైబడిన పూర్ణాయువని చెప్పుదురు. బాలారిష్టఘట్టము దాటిన వెనుకనే దీర్ఘాయు యోగములు ప్రయోజనకారి యగును. బాలారిష్టము నిశ్చయమైనపుడు దీర్ఘాయు యోగములు ప్రయోజనకరము కావు.

అశ్విని, మఖ, మూల, కృత్తిక, ఆశ్లేష, ఉత్తర -1 పాదము, అనూరాధ, శతభిషము నక్షత్రముల యందు జన్మించి బాలారిష్టము లేని యెడల ప్రబలమైన దీర్ఘాయువు గలుగును. ఈ నక్షత్రముల యొక్క ఆది యందు 3 ఘడియలును అంత్యమందు 4 ఘడియలు బలహీనమైనవి గనుక అట్టి సమయము లందు జన్మించిన జాతకులకు దీర్ఘాయు యోగ బలము గనిపెట్టి జెప్పవలయును.

మేషరాశిలో రాహువు మాత్రమున్నను, సింహరాశిలో గురురాహువులు జేరి యున్నను, సింహరాశిలో (పుబ్బ -4వ పాదము చంద్రుడు తప్ప) చంద్రుడున్నను, కన్యారాశిలో రాహువుగాని, గురువు మాత్రమే గాని, లేక గురు కేతువులు జేరి యున్నను, వృశ్చికరాశిలో కుజ చంద్రులు జేరియున్నను, ధనురాశిలో శనియున్నను మకర రాశిలో బుధుడున్నను, కుంభరాశిలో కుజుడు మాత్రమే యున్నను, యే రాశి లోనైన గురు, చంద్ర, కుజులు నొకటిగా జేరియున్నయెడల దీర్ఘాయువు గలుగును.

మీనలగ్నములో జన్మించిన జాతకునకు దీర్ఘాయువు గలుగును. లగ్నము నందు గురువు బలవంతుడై యున్నను, లగ్నమును సప్తమ దృష్టితో బలవంతుడై జూచినను, లగ్నాధిపతి గురువుతో జేరియున్నను, లగ్నాధిపతిని గురువు సప్తమ దృష్టిచే బలవంతుడై జూచినను, లగ్నముగాని, లగ్నాధిపతి కేంద్రకోణములందు ఉచ్చుడై యుండి, కేంద్రకోణములలో గురు శుక్రులున్న యెడలను లగ్నమునందు గురువైనను శుక్రుడైనను ఉచ్చుడై యుండి లగ్నాధిపతి బలముగలిగియున్నను:

లగ్నమునకు 3, 6, 11 స్థానములలో పాపగ్రహములుండి శుభ వీక్షణమైనను, శుభ యుక్తమైన గలిగియున్నను; లగ్నమునకు 3, 6, 11 స్థానములలో రాహువుయుండి శుభ వీక్షణమైనను, శుభయుక్తమైన గలిగి యున్నను అష్టమస్థానముగాని, అష్టమాధిపతిగాని శుభగ్రహ మధ్యగతమై యున్నను, అష్టమాధిపతి బలవంతుడైన గురునితో జేరియున్నను లేక జూడబడినను; అష్టమాధిపతి ఉచ్చుడై లగ్నమునకు 1, 3, 12 స్థానములలో గాని కేంద్రకోణ లాభస్థానములలో గాని యున్న యెడలదీర్ఘాయువు గలుగును. అష్టమాధిపతి 1, 3, 12 స్థానములలో నుండి, గురు శుక్ర వీక్షణముగాని, గురు శుక్రయుతముగాని గలిగి యున్నను, అష్టమాధిపతి 11వ స్థానములోను, 11వ స్థానాధిపతి అష్టమములో నున్నను, శని ఉచ్చుడై శుభ వీక్షణముగాని, శుభయుతముగాని గలిగియుండి లగ్నాధిపతి బలవంతుడై యున్నను; అష్టమమందు శనియుండి, శనికి కేంద్రమందు గురువున్నను; గురు శుక్రులలో నొకరు యుచ్చుడై చంద్రుడు బలవంతుడై యున్న దీర్ఘాయువు గలుగును. గురు శుక్రులలో నొకరు యుచ్చుడై లగ్నాధిపతి బలవంతుడై యున్నను; చంద్రుడు గురువుతో జేరి బలవంతుడై కేంద్రము నందుండగా లాభస్థానమునందు పాపగ్రహములు శుభ వీక్షణము, శుభయుతము గలిగియున్న యెడల దీర్ఘాయువు గలుగును. చంద్రుడు, షష్ఠ, అష్టమ స్థానముల యందుండుగా, కేంద్రమునందు గురువుగాని, 3, 6, 11 స్థానముల యందు పాపులుగాని, అష్టమస్థానము పాపగ్రహ రహితముగా గాని వీనిలో నేదైనా నొక అంశము యున్నయెడల దీర్ఘాయువు గలుగును. అష్టమాధిపతి యుచ్చుడై గాని, బలవంతుడై గాని యుండి కేంద్రస్థానమున గురువు గూడ యున్నను, లగ్నము నందు రవియు, అష్టమమందు కుజుడును, లగ్నాధిపతి బలవంతుడై యున్నయెడల దీర్ఘాయువు గలుగును.

సూర్యుడు వృషభ, కటక, కుంభ రాశుల యందున్నపుడును, కుజుడు వృషభ మందున్నపుడును, బుధుడు మేష, మిథున, సింహరాశుల యందున్న పుడును, గురుడు మకర మందున్నపుడును, శుక్రుడు మీనమందున్నపుడును, శని తుల మీనముల యందున్నపుడును, రాహువు మకర ధనుస్సులందున్నపుడు దీర్ఘాయు యోగమునకు సహాయకారులగుదురు. గురు చంద్రులును, శుక్ర చంద్రులును, శని చంద్రులు నొకరికొకరు వంటరిగా సమస్త స్థానముల యందున్నపుడు దీర్ఘాయు యోగమునకు సహకారులగుదురు. గురువుతో బుధుడుగాని, శుక్రుడుగాని, శనిగాని, చంద్రుడుగాని నొకటిగా జేరి యేకరాశిలో నున్నను, కుజునితో చంద్రుడుగాని, శుక్రుడుగాని, శనితో చంద్రుడుగాని నొంటిగా జేరి యేకరాశిలోనున్న యెడల దీర్ఘాయు యోగమునకు సహాయకారు లగుదురు.

లగ్నస్థానమునుండి క్రమముగా 1-2-3-4 స్థానముల యందు గ్రహములున్న యెడల అట్టి జాతకులకు 61 సంవత్సరములకు మరణము సంభవించును.

కర్కాటక, ధనుస్సు, మీనరాశులలో నేదైన నొకటి లగ్నమై అందు గురుడున్న యెడల అట్టి జాతకుడు గుణవంతుడును, జ్ఞానవంతుడును, మనుజ నాయకుడును, సుఖవంతుడై 62 సంవత్సరములు జీవించును.

సింహరాశియందు చంద్రుడును, యితర గ్రహములున్నపుడు రక్తవికార సంబంధమైన బాధతో జాతకుడు 65 సంవత్సరములకు మరణమును నెందును.

లగ్నస్థానము నందు గురు గ్రహము నొకటి యే యుండి, గ్రహములన్నిటి చేతను చూడబడుచూ బుధ శుక్రులు కలిసియున్న అట్టి జాతకుడు 68 సంవత్సరములకు మరమము జెందును.

మిత్ర, స్వక్షేత్ర, పరమోచ్చరాశి కేంద్రస్థానమై, అందు శుక్రుడున్న అట్టి జాతకుడు 70 సంవత్సరములు జీవించియుండి పుణ్యక్షేత్రమునందు మృతినొందును. శనిగ్రహము స్వోచ్చరాశి యందుగాని, స్వక్షేత్రరాశి యందుగాని, పరమోచ్చభాగ యందుగాని యుండి సర్వగ్రహముల దృష్టి గలిగియున్న అట్టి జాతకుడు చక్రవర్తి యై 70 సంవత్సరములు జీవించి యుండును. గురుడు బలహీనుడై లగ్నము నందుండి, రవి గ్రహము కుజునితో కలిసి శత్రురాశి యందుండగా, చంద్రుడు పంచమ లేక ద్వాదశస్థానముల యందుండి, గురుడు బలహీనుడై యుండి, శుక్ర, శని, కుజులు సూర్యునితో కలిసి జన్మలగ్నము నందున్న అట్టి జాతకుడు 70 సంవత్సరములు జీవించి యుండును.

లగ్నము పాపగ్రహ దృష్టి గలిగి దానికి సప్తమస్థానమున కుజుడున్న అట్టి యోగ జాతకునకు 71 సంవత్సరములకు మృత్యువు సంభవించును.

శుభ గ్రహములు శత్రుక్షేత్రముల యందుండి, చంద్రుడు పాపగ్రహములతో కలిసి యున్న అట్టి జాతకుడు 73 సంవత్సరములకు మరణము జెందును. శుభ గ్రహములు బలవంతులై యుండగా లగ్నాధిపతి పాప గ్రహములచే చూడబడుచుండి, చంద్రుడు షడ్వర్గులలో శుభవర్గులను పొందియున్నట్లయిన అట్టి జాతకుడు 73 సంవత్సరములు జీవించి యుండును.

రాహువు చంద్రుని దృష్టితో అష్టమస్థానము నందుగాని లేక వ్యయస్థానము నందుగాని యుండి పాపగ్రహములు నీచాంశములను పొందియున్న అట్టి జాతకుడు 74 సంవత్సరముల కాలము జీవించి యుండును.

పూర్ణచంద్రుడు లగ్నమునందుండి శుభగ్రహ దృష్టి గలిగి యున్న నృప చంద్రయోగమై అట్టి జాతకుడు 75 సంవత్సరములు జీవించి యుండును.

లగ్నాధిపతి లగ్నమునందున్నను లేక కేంద్రస్థానము నందున్నను లేక లగ్నమును జూచుచున్నను అట్టి జాతకుడు 76 సంవత్సరములకు మరణించును. చతుర్థాది కేంద్రస్థానములందు గురుడుండి, ఆ స్థానమునకు పంచమమందు బుధుడును, ఆ బుధ స్థానమునకు 6వ స్థానమునందు శుక్రుడును యున్న యెడల అట్టి జాతకునకు 76 సంవత్సరములును అంతకు మించిన ఆయుష్యమును గలిగియుండును.

పంచమ, నవమస్థానములలో నొకదానియందు శుక్రుడును, సప్తమ స్థానములో గురుడును, కేంద్రములైన చతుర్థ, దశమస్థానములందు శుభగ్రహము లున్న యెడల అట్టి జాతకుడు 77 సంవత్సరములు జీవించును.

గ్రహములు స్థిరరాశుల యందును అట్లే ద్విస్వభావ రాశుల యందును యున్న యెడల అట్టి జాతకుడు హీనవంశమున జన్మించి నప్పటికి శ్రేష్టుడై 78 సంవత్సరములు ఆయుష్యము గలిగి యుండును.

నాలుగు గ్రహములు కేంద్రస్థానముల యందుండి అవి స్వోచ్ఛరాశులైనపుడు అట్టి జాతకుడు ధనవంతుడై 79 సంవత్సరములు జీవించి యుండును.

లగ్నస్థానమునందు గురుడును, సప్తమస్థానము నందు శుక్రుడును, ఏకాదశ స్థానము నందు శనియున్న అట్టి జాతకుడు 80 సంవత్సరములు జీవించి యుండును. చతుర్థస్థానము నందు గురు చంద్రులును, ఏకాదశ స్థానము నందు లగ్నాధిపతి బలవంతుడై యుండగా దశమస్థానము నందు శుభగ్రహములున్న యెడల అట్టి జాతకుడు 80 సంవత్సరములు జీవించి యుండును. శుభగ్రహములు మూల త్రికోణస్థానము లందును, గురుడు స్వోచ్ఛరాశియందును, అచ్చటనే బల వంతుడైన లగ్నాధిపతి యున్న అట్టి జాతకుడు 80 సంవత్సరములు జీవించి యుండును. శుభగ్రహములు తమ మూల త్రికోణస్థానము లందును, గురుడు తన యుచ్ఛక్షేత్రమగు కర్కాటకము నందును యుండి లగ్నాధిపతి మిక్కిలి బలవంతుడై యన్న అట్టి జాతకుడు 80 సంవత్సరములు జీవించి యుండును. కర్కాటకరాశి లగ్నమై అందు గురుడుండి, కోణస్థానముల యందు శుభగ్రహములున్న అట్టి జాతకుడు 80 సంవత్సరములు జీవించియుండును. గ్రహములన్నియు పాపగ్రహ నవాంశలను బొంది యుండి, అవి కేంద్రములైన 1-4-7-10 స్థానముల యందున్న అట్టి జాతకుడు 80 సంవత్సరములు జీవించియుండును. సమస్త గ్రహములు ఆపోక్లిబముల యందున్న అట్టి జాతకుడు 80 సంవత్సరములు జీవించియుండును.

గురుడు లగ్నము నందుండి, గురు నవాంశము నందు సూర్య, కుజ, శనులుండుట, అవి కేంద్రస్థానములగుట, గురుడు మినహ తక్కిన గ్రహములు అష్టమ స్థానము తప్ప మిగతా 2-4-5-7-9-10-12 స్థానము లందున్నపుడు అట్టి జాతకుడు 85 సంవత్సరములు జీవించి యుండును.

సమస్త గ్రహములు ఫణావరముల యందున్న అట్టి జాతకుడు 90 సంవత్సరముల ఆయుర్దాయము గలిగి యుండును.

లగ్నస్థానము నందు గురుడును, చతుర్థయందు శుక్రుడును, పంచమ స్థానమునందు బుధుడును, షష్ఠస్థానమందు రవియును యుండి, తక్కిన గ్రహములు 6, 8 స్థానముల యందు గాక యితర స్థానముల యందున్నపుడు అట్టి జాతకుడు 96 సంవత్సరములు జీవించును.

అష్టమస్థానములో యే గ్రహములును లేకుండి, కేంద్రత్రికోణస్థానము లందు శుభగ్రహములును, తృతీయ షష్టస్థానముల యందు పాపగ్రహములున్న అట్టి జాతకుడు 97 సంవత్సరములు జీవించి యుండును.

లగ్నము లగాయితు 1-4-5-7-8-9-10 స్థానములలో పాపగ్రహములు లేకుండి ధనుస్సుగాని లేక మీనముగాని జన్మలగ్నమై, కేంద్రస్థానములలో నెందైనను గురు శుక్రులుండి, 8-9వ స్థానమునకు బుధ దృష్టి లేక శుభగ్రహ వీక్షణము గూడ యున్న యెడల అట్టి జాతకుడు 100 సంవత్సరములు

ఆయుఃప్రమాణము గలిగి యుండును. జన్మలగ్నము ధనుస్సు యొక్క అంతిమ నవాంశమై శుభగ్రహములు కేంద్రస్థానముల యందున్న అట్టి జాతకులకు 100 సంవత్సరములు ఆయుర్దాయము గలిగి యుండును. సమస్త గ్రహములు కేంద్రాదుల యందున్న అట్టి జాతకుడు 100 సంవత్సరములు జీవించి యుండును. ధనుస్సు లగ్నమై చంద్రహోరలో జననమై యుండగా, బుధుడు వృషభరాశి యందు 24 భాగమును పొంది యుండగా, తక్కిన అన్ని గ్రహములు తమ తమ యుచ్ఛ క్షేత్రముల యందున్న అట్టి జాతకునకు పూర్ణాయువు గలుగును. లగ్నాత్తుకేంద్ర స్థానములందు గురు శుక్రులును, లాభస్థానము నందు చంద్రుడును యున్నచో పూర్ణాయువు గలుగును. శుక్రుడు జన్మలగ్నమైన మీనరాశి యందును, చంద్రుడు బుధదృష్టి లేక శుభుల దృష్టి గలిగి అష్టమస్థానము నందును, గురుడు ఒక కేంద్ర స్థానమునందునుయున్న యెడల అట్టి జాతకుడు 100 సంవత్సరములు జీవించి యుండును. లగ్నాధిపతి అష్టమస్థానము నందును, చంద్రుడు దశమస్థానము నందుండుగా, గురుడు నవమస్థానము మినహా యితర స్థానములలో నెచ్చటనైనా బలవంతుడై యుండగా, మిగిలిన గ్రహము లన్నియును నవమస్థానము నందున్న యెడల అట్టి జాతకుడు 100 సంవత్సరములు జీవించి యుండును. జన్మలగ్నము కర్కాటకరాశియై, 3-6-11 స్థానములలో గురు చంద్రులుండి, కేంద్రస్థానముల యందు బుధ శుక్రులున్న అట్టి జాతకునకు 100 సంవత్సరములు ఆయుష్యము గలిగి యుండును. గ్రహములు సంపూర్ణ పాపత్వము గలవియై చతుర్థస్థానము నందుగాని లేక నవమ స్థానమునందు గాని యుండి గురునియొక్క శుభగ్రహముల యొక్క నవమాంశము నందు గూడ యున్నపుడు లేక సమరాశి నవాంశముల యందున్నపుడును లగ్నము నందు పూర్ణచంద్రుడును, ద్వితీయ, ద్వాదశస్థానము లందు శుభగ్రహము లున్నపుడు అనగా లగ్నమునకు శుభార్గళము పట్టినపుడు అట్టి జాతకుడు 100 సంవత్సరములు జీవంచి యుండును.

పాప లేక క్రూరగ్రహములై శుభగ్రహముల అంశలను బొందినవై ఉపచయ స్థానములైన 3-6-10-11 స్థానము లందుండగా అపజయమును పొందిన శుభ గ్రహములు 1-4-7-10 యగు కేంద్రస్థానముల యందుండగా అట్టి జాతకుడు 120 సంవత్సరములు ఆయుష్యము గలిగి, యుండును. లగ్నాధిపతియును, గురుడును, కేంద్రస్థానముల యందుండి పాపగ్రహములు కేంద్రస్థానములయందుగాని, త్రికోణ స్థానముల యందుగాని, అష్టమస్థానము నందుగాని లేకుండిన అట్టి జాతకునికి 120 సంవత్సరముల పూర్ణాయుర్దాయము గలుగును.

మారక నిర్ణయము

ఒక జాతకునికి మారకము నిర్ణయించునపుడు మొదట జాతకుడు బాలారిష్ట, అల్ప, మధ్యమ, దీర్ఘాయువులలో నెందున్నది నిర్ణయించుకొని తరువాత గ్రహస్థితిని పరిశోధించి అట్టిస్థితికి తగిన దశలో మారకమును నిశ్చయించ వలయును.

సామాన్యముగా షష్ఠ, అష్టమ, వ్యయాధిపతుల యొక్క దశాభుక్తి అంతరము లలో గాని, అష్టమాధిపతియొక్క దశలో గాని, అష్టమస్థానము నందున్న వాని యొక్క దశలో గాని, షష్ఠాధిపతియొక్క దశాభుక్తులలోగాని మారకముగలుగును. లగ్నమునందు ధనాధిపతిగాని, కర్మాధిపతిగాని, అష్టమాధిపతిగాని, శనిగాని యెవరు బలహీనులై యుందురో వారియొక్క దశలో మారకము గలుగును. సప్తమ, అష్టమ స్థానములలో నుండు గ్రహములు ఆ స్థానములలో అస్తంగతులై యున్నను, నీచమును బొందియున్నను, శత్రుక్షేత్రగతులై యున్నను, వారి యొక్క దశలలో మారకము గలుగును. లగ్నాధిపతియున్న స్థానమునకు అష్టమాధిపతి యెవరోవాని యొక్క దశలోగాని ఆ స్థానములో నుండు వానియొక్క దశలో గాని, లగ్నాధిపతి యుండు స్థానమునకు మూడవ యింటి వానియొక్క దశలో గాని ఆస్థానములో నుండు వానియొక్క దశలో గాని మారకము గలుగును.

ఈ క్రింద వుదహరించిన లగ్నములో జన్మించిన వారికి ఆయా గ్రహములు క్రూరమారకులుగాను, ఆయా గ్రహములు సామాన్య మారకులుగాను యుందురు.

లగ్నము	క్రూర మారకులు	సామాన్య మారకులు
మేషము	బుధ - శుక్ర	శని - రాహు
వృషభము	--	రవి - గురు - శుక్ర
మిథునము	బుధ - శుక్ర - రాహు	రవి - శని
కర్కాటకము	--	బుధ - గురు - శని రాహు - కేతు
సింహము	బుధ - శని	గురు - శుక్రు - రాహు - కేతు
కన్య	బుధ - రాహు	చంద్ర - గురు - శుక్ర - కేతు
తుల	--	రవి - గురు - రాహు
వృశ్చికము	రవి-బుధ-శుక్ర-శని-రాహు	గురు
ధనుస్సు	బుధ - శుక్ర - రాహు	చంద్ర - గురు - శని
మకరము	--	రవి - చంద్ర - బుధ - గురు - శుక్ర - రాహు
కుంభము	బుధ - గురు	చంద్ర - శుక్ర - శని - రాహు
మీనము	రాహు	రవి - బుధ - శుక్ర - శని

మారక దశాభుక్తి అంతరములు

మహాదశలు

రవి	కుజ	బుధ	గురు	శని	రాహు
ద.భు.అ.	ద.భు.అ.	ద.భు.అ.	ద.భు.అ.	ద.భు.అ.	ద.భు.అ.
ర.చ.శు.	కు.బు.బు.	బు.శు.బు.	గు.రా.శు.	శ.బు.శ.	రా.శ.శ.
ర.శు.బు.	కు.బు.రా.	బు.శ.బు.	గు.రా.రా.	శ.శు.బు.	రా.రా.బు.
ర.శ.శు.	కు.శు.బు.	బు.శ.రా.	గు.కే.బు		
ర.రా.శు.		బు.రా.శు.			
చంద్ర	బుధ	గురు	శుక్ర	రాహు	కేతు
చ.బు.రా.	బు.బు.చ.	గు.బు.శు.	శు.చ.ర.	రా.ర.బు	కే.రా.గు.
చ.గు.శు.	బు.గు.గు.	గు.బు.శ.	శు.బు.శ.	రా.కు.ర	
	బు.గు.కే	గు.బు.రా	శు.శు.శు.	రా.బు.శ	
	బు.గు.శు.	గు.గు.రా	శు.శు.శ.	రా.బు.రా	
		గు.శు.రా.	శు.రా.ర.	రా.శు.శ	

జన్మ నక్షత్రమునుబట్టి మారక నిర్ణయము

అశ్విని-మఖ-మూల. ఈ నక్షత్రముల యందు జన్మించిన వారికి జాతకమున మధ్యమాయువు నిర్ణయమైన యెడల .రాహుదశ రాహుభుక్తి రాహు అంతరములో గాని, రాహుదశ శనిభుక్తి శని అంతరములో గాని మారకము జరుగును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల రాహుదశ బుధభుక్తి రాహు అంతరములో గాని. రాహుదశ రవిభుక్తి బుధాంతరములో గాని, రాహుదశ కుజభుక్తి రవి అంతరములోగాని మారకము సంభవించును. పూర్ణాయు యోగము గాని ప్రబలమైన దీర్ఘాయు యోగముగాని నిర్ణయమైన యెడల శనిదశ బుధభుక్తి శని అంతరములో గాని, శనిదశ శుక్రభుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును. ప్రబల అల్పాయు యోగము నిర్ణయమైన యెడల శుక్రదశలో మారకము గలుగును.

భరణి - ఈ నక్షత్రమున జన్మించిన వారికి జాతకమున అల్పాయు యోగము నిర్ణయమైన యెడల (ర-చ-శు) రవిదశ చంద్ర భుక్తి శుక్ర అంతరములోగాని (ర-రా-శు) రవిదశ రాహుభుక్తి శుక్రాంతరములోగాని (ర-శ-శు) రవిదశ శనిభుక్తి శుక్రాంతరములోగాని (ర-శు-బు) రవిదశ శుక్రభుక్తి బుధాంతరములో గాని . మారకము సంభవించును. మధ్యమాయు యోగము నిర్ణయమైన యెడల భరణి 2, 3, 4 పాదములలో జన్మించిన వారికి రాహుదశలో మారకము గలుగును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల శనిదశ బుధభుక్తిలో గాని శుక్రభుక్తిలో గాని మారకము గలుగను.

కృత్తిక - ఈ నక్షత్రమున జన్మించిన వారికి అల్పాయువు, మధ్యమాయువు లేదు. ఇది దీర్ఘాయునక్షత్రము. ఇందు బాలారిష్టము లేనియెడల శనిదశ .బుధభుక్తి

శని అంతరములో గాని శనిదశ శుక్రభుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును.

రోహిణి - ఈ నక్షత్రమున జన్మించిన వారికి జాతకమున దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల బుధ దశలో మారకముగలుగును. అల్పాయు యోగము నిర్ణయమైన యెడల రాహు దశలో మారకము గలుగును. మధ్యమాయు యోగము నిర్ణయమైన యెడల శనిదశ బుధభుక్తి శని అంతరములోగాని శనిదశ శుక్రభుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును.

మృగశిర - ఈ నక్షత్రము యొక్క 1 పాదములో జన్మించిన వారికి గురు బలముగాని బాలారిష్టభంగముగాని లేనియెడల బాలారిష్టము నిశ్చయము. ఈ నక్షత్ర 2- పాదమున జన్మించిన వారికి బాలారిష్టము లేదు. ఈ జాతకము నందు మధ్య మాయు యోగము నిర్ణయమైనయెడల శనిదశ బుధభుక్తి శని అంతరములోగాని శని దశ శుక్రభుక్తి బుధాంతరములోగాని మారకము సంభవించును. దీర్ఘాయుయోగము నిర్ణయమైనయెడల బుధదశ బుధభుక్తిలోగాని గురుభుక్తిలోగాని మారకము గలుగును. మృగశిర 3, 4 పాదములో జన్మించిన వారికి బాలారిష్టము లేదు. జాతకమునందు మధ్యమాయు యోగము నిర్ణయమైన యెడల గురుదశ గురు భుక్తిలోగాని, గురుదశ బుధభుక్తిలోగాని మారకము గలుగును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశ బుధభుక్తిలో గాని, బుధదశ గురుభుక్తిలో గాని మారకము గలుగును.

ఆర్ద్ర - ఈ నక్షత్రమున జన్మించిన వారికి బాలారిష్టము లేదు. ఈ నక్షత్రము 1- పాదములో జన్మించిన వారికి గురుదశ బుధభుక్తిలో గాని, గురుదశ కేతు భుక్తిలో గాని గురుదశ రాహు భుక్తిలో గాని మారకము సంభవించును. ఈ నక్షత్రము 2, 3, 4 పాదములలో జన్మించిన వారికి మధ్యమాయు యోగము నిర్ణయ మైన బుధదశలో మారకము సంభవించును. ప్రబలమైన దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల శుక్రదశలో మారకము సంభవించును. శుక్రదశలో మారకము సామాన్యముగా జరుగదు. అల్పాయు యోగము నిర్ణయమైన యెడల గురు దశతో మారకము కలుగును.

పునర్వసు - ఈ నక్షత్రములో జన్మించిన వారికి బాలారిష్టము లేదు. అల్పాయువు లేదు. దీర్ఘాయువు సామాన్యముగా యుండదు. ఇది మధ్యమాయు నక్షత్రము. ఈ నక్షత్రము 1, 2, 3 పాదములలో జన్మించిన జాతకునకు మధ్య మాయువు నిర్ణయమైన యెడల బుధదశ శుక్రభుక్తితో గాని, బుధదశ గురుభుక్తిలో గాని, బుధదశ శనిభుక్తిలో గాని, మారకము సంభవించును. ఈ నక్షత్రము 4వ పాదములో జన్మించిన వారికి శుక్రదశ శుక్రభుక్తిలో గాని. శుక్రదశ శుక్రభుక్తిలోగాని. శుక్రదశ చంద్రభుక్తిలో గాని, శుక్రదశ రాహు భుక్తిలో గాని. శుక్రదశ బుధభుక్తిలో గాని మారకము శుక్రదశలోనే సంభవించును.

పుష్యమి - ఈ నక్షత్రమున జన్మించిన వారికి దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల చంద్రదశ గురుభుక్తి శుక్రాంతరములో గాని, చంద్రదశ బుధభుక్తి రాహు అంతరములో గాని మారకము సంభవించును. మధ్యమాయు యోగము నిర్ణయమైన యెడల శుక్ర దశలో మారకము సంభవించును. అల్పాయు

యోగము నిర్ణయమైన యెడల బుధదశలో గాని, శుక్రదశ ఆరంభమునందు గాని మారకము సంభవించును.

ఆశ్లేష - ఇది దీర్ఘాయు నక్షత్రము. ఇందు జన్మించిన వారికి విశేషముగా రాహుదశలో మారకము సంభవించును. జాతకమునందు ప్రబలమైన బాలారిష్ట అల్పాయు యోగములున్న యెడల జన్మించిన బుధదశలో అంత్యమందు శని భుక్తిలో మారకము సంభవించును.

పుబ్బ - ఈ నక్షత్రమున జన్మించిన వానికి బాలారిష్టము లేదు. ఈ నక్షత్రము యొక్క 1, 2, 3 పాదములు దీర్ఘాయువు నిచ్చును. ఈ నక్షత్ర 1, 2 పాదములలో జన్మించిన శనిదశ బుధభుక్తి శని అంతరములో గాని శనిదశ శుక్ర భుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును. ఈ నక్షత్రము యొక్క 3వ పాదమున జన్మించిన వారికి బుధదశలో మారకము సంభవించును. ఈ నక్షత్ర 4వ పాదమున జన్మించిన వారికి జాతకమున అల్పాయు యోగము నిర్ణయమైన చంద్రదశలో గాని రాహుదశలో గాని మారకము గలుగును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన శనిదశలో గాని, బుధదశలో గాని మారకము గలుగును.

ఉత్తర - ఈ నక్షత్ర 1- పాదమునందు జన్మించిన వారికి బాలారిష్టము లేని యెడల దీర్ఘాయువు గలుగును. వీరికి అల్పాయువు మధ్యమాయువులు లేవు. శనిదశ బుధభుక్తి శని అంతరములో గాని, శనిదశ శుక్రభుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును. ఈ నక్షత్ర 2, 3, 4 పాదములలో జన్మించిన వారికి దీర్ఘాయు యోగము నిర్ణయింపబడిన బుధదశలో మారకము సంభవించును. మధ్యమాయు యోగము నిర్ణయమైన గురుదశ బుధభుక్తిలో గాని, గురుదశ శుక్రభుక్తిలో గాని, గురుదశ రాహుభుక్తిలో గాని, గురుదశలోనే మారకము సంభవించును. ఈ నక్షత్ర 2, 3, 4 పాదములలో జన్మించి తులారాశిలో కుజుడుగాని, రాహువు గాని యుండి చంద్రుడు గూడ బలహీనుడై ప్రబలమైన అల్పాయు యోగము నిర్ణయమైన అట్టి వానికి రాహుదశలో మారకము సంభవించును.

హస్త - ఈ నక్షత్రములో జన్మించిన వారికి దీర్ఘాయు యోగము నిర్ణయమైన బుధదశలో మారకము సంభవించును. మధ్యమాయువు నిర్ణయమైన గురుదశ బుధభుక్తి శుక్రాంతరములో గాని, గురుదశ శుక్రభుక్తి బుధ రాహు అంతరములలో గాని, గురుదశ రాహుభుక్తి శుక్రాంతరములో గాని గురుదశలోనే మారకము సంభవించును.

చిత్త - ఈ నక్షత్రము యొక్క 1, 2 పాదములలో జన్మించిన వారికి జాతకము నందు దీర్ఘాయు యోగము నిర్ణయమైన బుధదశ బుధభుక్తిలోగాని, బుధదశ గురుభుక్తిలో గాని, మారకము సంభవించును. దీర్ఘాయు యోగము లేని యెడలగురు దశ గురు భుక్తిలో గాని గురుదశ బుధభుక్తిలో గాని, గురుదశ శుక్రభుక్తిలో గాని, గురుదశ రాహుభుక్తిలో గాని మారకము సంభవించును. ఈ నక్షత్ర 3, 4 పాదములలో జన్మించిన వారికి బాలారిష్టము లేదు. దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశలో మారకము గలుగును. మధ్యమాయు యోగము నిర్ణయమైన శనిదశ బుధభుక్తి శని అంతరములో గాని, శనిదశ శుక్రభుక్తి

బుధాంతములో గాని మారకము సంభవించును. అల్పాయు యోగము నిర్ణయమైన యెడల రాహు దశ కుజభుక్తి రవి అంతరములో మారకము సంభవించును.

స్వాతి - ఈ నక్షత్రమునకు బాలారిష్టము లేదు. ఈ నక్షత్రమున జన్మించిన వారికి అల్పాయు యోగమున్న రాహుదశ కుజభుక్తి రవి అంతరములో మారకము సంభవించును. ఇందు స్త్రీలకు విశేషముగా గురుదశలో మారకము సంభవించును. మధ్యమాయు యోగము నిర్ణయమైన బుధదశ రాహుభుక్తిలో గాని, బుధదశ గురు భుక్తిలో గాని; బుధదశ శనిభుక్తిలో గాని మారకము సంభవించును. దీర్ఘాయు నిర్ణయమైన యెడల శుక్రదశలో మారకము సంభవించును.

విశాఖ - ఈ నక్షత్ర 1, 2, 3 పాదములలో జన్మించిన వారికి బాలారిష్టము లేదు. ఈ నక్షత్రమున జన్మించిన వారికి అల్పాయు యోగము నిర్ణయమైన శనిదశ బుధభుక్తి శని అంతరములో గాని, శనిదశ శుక్రభుక్తి బుధాంతరములో గాని మారకము సంభవించును. మధ్యమాయు యోగము నిర్ణయమైనకేతుదశ రాహుభుక్తి గురు అంతరములో మారకము సంభవించును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన శుక్రదశాంత్యములో గాని, రవిదశలో గాని మారకము సంభవించును.

అనూరాధ - ఈ నక్షత్రములో జన్మించిన వారికి బాలారిష్టము లేని యెడల దీర్ఘాయువు గలుగును. వీనికి అల్పాయువు మధ్యమాయువులు విశేషముగా లేవు ప్రబలమైన అల్పాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశలో మారకము సంభవించును.

జ్యేష్ఠ - ఈ నక్షత్రములో జన్మించిన వారికి దీర్ఘాయుయోగము నిర్ణయమైన యెడల రాహుదశలో మారకము గలుగును. మధ్యమాయు యోగము నిర్ణయమైన యెడల రవిదశలో గాని, చంద్రదశలో గాని మారకము గలుగును. అల్పాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశ శనిభుక్తి బుధాంతరములో గాని, శుక్రదశలో గాని మారకము గలుగును.

పూర్వాషాఢ - ఈ నక్షత్ర 1 పాదములో జన్మించిన వారికి గురుబలము లేని యెడల రవిదశలో గాని చంద్రదశలో గాని మారకము సంభవించును. జన్మ లగ్నము వృశ్చికరాశియై పూర్వాషాఢ 1వ పాదములో జన్మించిన రవి దశలో మారకము సంభవించును. 2, 3, 4 పాదములలో జన్మించిన వారికి దీర్ఘాయువు గలుగును. పూర్వాషాఢ 1వ పాదములో జన్మించిన జన్మలగ్నము ధనుస్సుయైన యెడల చంద్రదశ గురుభుక్తిలో మారకము గలుగును.

ఉత్తరాషాఢ - ఈ నక్షత్ర 1వ పాదములో జన్మించి దీర్ఘాయు యోగము నిర్ణయమైన శని దశలోగాని బుధదశలోగాని మారకము సంభవించును. అల్పాయు యోగము నిర్ణయమైన రాహుదశలో మారకము సంభవించును. ఈ నక్షత్ర 2, 3, 4 పాదములలో జన్మించి దీర్ఘాయు యోగము నిర్ణయమైన బుధదశలో మారకము సంభవించును. దీర్ఘాయుయోగము లేని యెడల గురుదశ బుధభుక్తిలో గాని, గురుదశ శుక్రభుక్తిలో గాని, గురుదశ రాహుభుక్తిలో గాని గురుదశలోనే మారకము సంభవించును.

శ్రవణము - ఈ నక్షత్రమునకు బాలారిష్టము లేదు. ఇందు జన్మించిన వారికి అల్పాయు యోగము నిర్ణయమైన యెడల రాహుదశలో గూడ మారకము

గలుగును. ఇందు మధ్యమాయు యోగము నిర్ణయమైన గురుదశలో మారకము జరుగును. గురుదశ గురుభుక్తిలో గాని, గురుదశ బుధభుక్తిలో గాని, గురుదశ శుక్ర భుక్తిలో గాని, గురుదశ రాహుభుక్తిలో గాని మారకము సంభవించును. దీర్ఘాయు యోగము నిర్ణయమైన బుధదశలో మారకము గలుగును.

ధనిష్ఠ - ఈ నక్షత్రము యొక్క 1, 2 పాదములలో జన్మించి దీర్ఘాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశలో మారకము సంభవించును. దీర్ఘాయు యోగము లేని యెడల గురుదశలోనే మారకము సంభవించును. గురుదశ గురు భుక్తిలో గాని, గురుదశ బుధ శుక్ర, రాహు భుక్తులలో గాని మారకము సంభవించును. ఈ నక్షత్ర 3, 4 పాదములలో జన్మించిన వారికి దీర్ఘాయు యోగము నిర్ణయమైన బుధదశలో మారకము గలుగును. ఇందు దీర్ఘాయు యోగము లేని యెడల శనిదశ బుధభుక్తి శని అంతరములోగాని, శనిదశ శుక్రభుక్తి బుధాంతములో గాని మారకము సంభవించును. ఇందు అల్పాయువు లేదు.

శతభిషము - ఇది దీర్ఘాయు నక్షత్రము. ఈ నక్షత్రములో జన్మించిన వారికి బాలారిష్టము లేని యెడల దీర్ఘాయువు గలుగును. వీరికి అల్పాయువు మధ్య మాయువులు లేవు. వీరికి సామాన్యముగా బుధదశలోనే మారకము సంభవించును.

పూర్వాభాద్ర - ఈ నక్షత్రములో జన్మించిన వారికి బాలారిష్టము గాని అల్పాయువు గాని లేదు. ఇందు దీర్ఘాయు యోగము లేని యెడల బుధదశ, శని భుక్తి బుధాంతరములో మారకము సంభవించును. ఇందు దీర్ఘాయుయోగము నిర్ణయమైన యెడల రవిదశ శుక్రభుక్తి బుధాంతరములో మారకము సంభవించును.

ఉత్తరాభాద్ర - ఈ నక్షత్రములో జన్మించిన వారికి అల్పాయు యోగము నిర్ణయమైన యెడల బుధదశ గురుభుక్తిలో గాని, బుధదశ శనిభుక్తిలో గాని మారకము సంభవించును. మధ్యమాయువు నిర్ణయమైన యెడల శుక్రదశలో శని రాహు భుక్తులలో మారకము గలుగును. దీర్ఘాయువు నిర్ణయమైన యెడల శుక్ర దశాంత్యములో గాని, రవి దశాంత్యములో గాని, చంద్ర దశాంరంభములో గాని మారకము జరుగును.

రేవతి - ఈ నక్షత్రమున జన్మించిన వారికి బాలరిష్టము లేదు. దీర్ఘాయు యోగము నిర్ణయమై యున్న యెడల రాహుదశయందు మారకము గలుగును. రాహుదశలో శుక్రభుక్తి బుధాంతరములో గాని శనిభుక్తి శని అంతరములో గాని, బుధభుక్తి శని అంతరములో గాని, శుక్రభుక్తి శని అంతరములో గాని రవిభుక్తి బుధాంతరములో గాని, కుజభుక్తి రవి అంతరములో గాని మారకము జరుగును. ఈ నక్షత్రమున జన్మించిన వారికి సామాన్యముగా మధ్యమాయువు సంభవింపదు. దీర్ఘాయువు అల్పాయువులు మాత్రమే విశేషముగా సంభవించును. అల్పాయు యోగము నిర్ణయమైయున్న యెడల శుక్రదశ శుక్రభుక్తిలో గాని, శుక్రదశ రాహుభుక్తిలో గాని, శుక్రదశ బుధభుక్తిలో గాని మారకము సంభవించును.

అరిష్ట దోషములు

లగ్న ద్వాదశస్థానమందు రవి శనియును, సప్తమస్థానమందు క్షీణచంద్రుడుయున్న యెడల తక్షణమే తండ్రికి అరిష్టము గలుగును. శుభగ్రహములు జూచిరేని 3 సంవత్సరముల తరువాత అరిష్టము గలుగును. జనన

కాలము నందు సూర్యుడు, చంద్రుడు, శని 5-7-12 స్థానముల యందుండిరేని తల్లికి, తండ్రికి శిశువునకు గండము గలుగును. జన్మలగ్నమునకు అష్టమస్థానమున అంగారకుడున్న జాతకుని యొక్క మేనమామలకు ప్రాణభయము సంభవించును. సూర్యుడు అంగారకుడు కలిసిగాని లేక వేర్వేరుగా గాని లగ్నస్థానము నందున్నను లేక 12-9-8వ స్థానములలో యున్న యెడల జాతకుడు పితృమారకుడును, అనగా నట్టివాని తండ్రి మరణించునని భావము. కేతు గ్రహము 4వ స్థానము నందుండి పాపగ్రహముల వల్ల చూడబడినను లేక 5 స్థానమును 9వ స్థానమును పాపగ్రహములు వీక్షించినను జాతకుని తండ్రికి అరిష్టము గలుగును. మరియు పై స్థానముల యందు రాహు వుండి పాపగ్రహములచే వీక్షింపబడినను జాతకుని పితృవంశీయులకు 3 దినములలో అరిష్టము సంభవించును. అంగారకుడు సప్తమ స్థానము నందుండి వానిని శని నీచ రాశిగతుడై వక్రించి చూచినచో జాతకుని తండ్రి విదేశగతుడై మరణించును. శని వక్రించి నీచ రాశియందుండగ 7వ స్థానమున అంగారకుని వీక్షించినచో అవక్రము నివర్తించిన వెంటనే జాతకుని తండ్రికి అరిష్టము గలుగును.

లగ్నమునందు క్రూరగ్రహములుండి శుభగ్రహవీక్షణము లేక యుండి శని గ్రహముచే చూడబడు చున్నను లేక కేంద్రము నందు గురుడు లేక యున్న జాతకుని తండ్రికి అరిష్టము గలుగును. సూర్యాంగారక శని గ్రహములు అష్టమగతులై యుండి శుభగ్రహ వీక్షణము లేక యున్న జాతకుని తండ్రికి అరిష్టము గలుగును. సూర్య చంద్ర శని గ్రహములు 5-7-12 స్థానములలో కలిసిగాని వేర్వేరుగా గాని కూడియున్న, పురుషుడు జన్మించిన తండ్రికిని, స్త్రీ జన్మించిన తల్లికిని అరిష్టము గలుగును. అరిష్టమనగా మరణమని అర్థము.

జన్మలగ్నమునందు సూర్య చంద్రగ్రహములును, సప్తమమునందు కుజుడును యుండి పై స్థానమును పాపగ్రహములు వీక్షించు చున్నను, కేంద్ర త్రికోణము లందు శుభగ్రహములు లేకయున్నను అట్టి జాతకుని తల్లి యేడు దినములలోపు మరణమును పొందును. లగ్నమునందును దశమస్థానము నందును సూర్యుడు చంద్రుడు, శని కలిసి యుండి బృహస్పతి వీక్షణము బొత్తుగా లేకయున్న జాతకునికిని, జాతకుని యొక్క తల్లికిని అరిష్టము సంభవించును.

చంద్రుడున్న లగ్నము మొదలు అయిదవ స్థానమున కుజగ్రహముండి గురు వీక్షణము లేని యెడల జాతకుని మేనమామకు అరిష్టము సంభవించును. ఇదే విధముగా సూర్యాదులగు గ్రహములు పంచమము నందుండెనేని క్రమముగా తండ్రి, తల్లి, సోదరులు, మేనమామ, అమ్మమ్మ, అమ్మను కన్నతండ్రి, కుమారుడు అనువారలకు అరిష్టము సంభవించును. అనగా పంచమ స్థానమునందు సూర్యుడున్న జాతకుని తండ్రికి అరిష్టమనియు, చంద్రుడుండెనేని తల్లికి అరిష్ట మనియు, అంగారకుడున్న మాతామహికి అరిష్టమనియు, శుక్రుడున్నచో మతా మహునకు అరిష్టమనియు శనియున్నచో శిశువునకే అరిష్టము గలుగునని అర్థము.

263

నిర్యాణ హేతువులు

జన్మలగ్నమునకు అష్టమస్థానము శూన్యమై బలయుక్తమగు నేగ్రహముచేత చూడబడునో ఆ గ్రహ ధాతుజనితమగు వ్యాధుల వలన మరణము గలుగును. సూర్యునకు పిత్తము, చంద్రునకు వాతశ్లేషములు, అంగారకునకు పిత్తవికారము బుధునకు వాతపిత్తశ్లేష్మాదులు, గురువునకు శ్లేష్మము, శుక్రునకు వాతశ్లేష్మములు, శనికి వాతము అని యీ విధముగా గ్రహములకు దాతుదోషములు చెప్పబడి యున్నవి. బలసమేతములైన అనేక గ్రహముల చేత ననేక దాతు దోష జనితమైన మరణము సంభవించును. లగ్నమునకు అష్టమమున రవియుండెనేని అగ్నివలనను చంద్రుడుండెనేని ఉదకము వలనను, అంగారకుడుండెనేని ఆయుధము వలనను బుధుడుండెనేని జ్వరము వలనను, గురుడుండెనేని తెలియని హృద్రోగము వలనను, శుక్రుడుండెనేని దప్పివలనను, శనియుండెనేని ఆకలి వలనైనను, వ్రణముల వలననైనను మరణము సంభవించును. ఈ గ్రహములు బలయుక్తములై యుండి వీరికి చెప్పబడిన ఆగ్న్యాదుల వలన మరణము గల్గుననియు, బలహీనులై యుండిరేని గ్రహోక్త ఆగ్న్యాది బాధ కొంత గలిగి శాంతించుననియు, మధ్యమ బలయుతులై యుండిరేని ఆ గ్రహమునకు చెప్పబడిన మృత్యువు కలుగునట్లుండి పరిహారమగునని గ్రహించవలెను.

జన్మలగ్నమున అష్టమరాశి చరమైనచో పరదేశముననను, స్థిరమైనచో స్వదేశముననను, ద్విస్వభావమైనచో మార్గప్రదేశమున మృతి గలుగును.

రవి కుజు లిద్దరు దశమ లేక చతుర్థస్థానమున యుండగా పుట్టిన వానికి, పర్వతాగ్రమున రాతిదెబ్బచేత మృతిగలుగును. రవి చతుర్థమందును, చంద్రుడు సప్తమమందును, కుజుడు దశమమందు నుండగా జనించిన వానికి బావియందు మృతి గలుగును. పాపగ్రహములచేత చూడబడుచున్న చంద్ర సూర్యులు కన్యారాశి యందుండగా పుట్టిన వానికి తన బంధువుల వలన మృతి సంభవించును. ద్విస్వభావరాశి లగ్నమై యా లగ్నమునందు సూర్య చంద్రులుండిరేని అపుడు పుట్టినవాడు ఉదకమున మునిగిపోవువాడని గ్రహించవలెను. కర్కాటకమునందు శనియు, మకరమునందు చంద్రుడు నుండగా పుట్టిన వానికి జలమధ్యమున మరణము గలుగును. కొందరు జలోదరమనెడి వ్యాధిచే జాతకునకు మరణము సంభవించునవి చెప్పి యుండిరి. చంద్రుడు రెండు పాపగ్రహముల నడుమ మేష వృశ్చికములలో నొక రాశియందుండగా పుట్టిన వానికి శస్త్రఅగ్నిప్రమాదులచే మృతి సంభవించును. చంద్రుడు రెండు పాపగ్రహముల నడుమ కన్యారాశి యందుండగా పుట్టిన వానికి దుష్టరక్తముచేగాని క్షయరోగముచే గాని మృతి గలుగును. చంద్రుడు మకర కుంభములలో నొక రాశియందు పాపద్వయ మధ్యస్థితుడై యుండగా జనించిన వాడు అగ్నిచేతగాని క్రిందపడుటచేగాని త్రాళ్ళచే గాని ప్రయత్న పూర్వకముగా మరణము నొందును.

శుభగ్రహములచేత చూడబడకయుండు రెండు పాపగ్రహములు పంచమ స్థానమున నొకడును, నవమ స్థానమున నొకడును నుండగా పుట్టినవాడు బంధనముచే మృతినొందును. మీనము లగ్నమైయుండగా పాపగ్రహ యుక్తుడైన చంద్రుడు సప్తమగతుడై కన్యయందుండగా, శుక్రుడు మేషమునందుండగా, సూర్యుడు లగ్నమగు మీనమునందుండగా జనించిన వానికి స్వగృహమున స్త్రీ మూలముగా మరణము సంభవించును.

చతుర్థమందు అంగారకుడుగాని సూర్యుడుగాని, యుండగా, దశమమందు శనియుండగా బుట్టినవాడు కొఱత వేయబడి మృతినొందును. పూర్వోక్త పాప గ్రహములు క్షీణ చంద్రసహితములై యేక కాలమున లగ్న పంచమ నవమముల యందుండినను శూలముచేత మృతిపొందును. చతుర్థమున సూర్యుడును, దశమమున అంగారకుడుండి క్షీణ చంద్రునిచేత చూడబడుచుండగా పుట్టినవాడు శూలముచేత హతుడగును. ఆ చతుర్థ దశములందున్న సూర్యాంగారకులు శనిచేత చూడబడు చుండగా పుట్టినవాడు కొట్టబడుటచేతనో కొట్టచే కొట్టబడియో మృతి నొందును.

చంద్రుడు అష్టమమున క్షీణత్వమునొందినవాడై యుండగా దశమమున నంగారకుడును, లగ్నమున శనియు, చతుర్థమున సూర్యుడుండగా పుట్టినవాడు దుష్టులచేత హతుడగును. దశమమునక్షీణచంద్రుడును, నవమమున అంగారకు డును, లగ్నమున శనియును, పంచమమున రవియును నుండగా బుట్టినవాడు అగ్ని చేతగాని, పొగచేత గాని, బంధనముచేతగాని మృతిపొందును. చతుర్థమున అంగార కుడును, సప్తమమున రవియును, దశమమున శనియు నుండగా పుట్టినవానికి ఖడ్గా ద్యాయుధముల వలనగాని అగ్నివలనగాని రాజదండనచేగాని మరణము గలుగును. ద్వితీయమందు శనియును, చతుర్థమందు చంద్రుడును, దశమమున అంగారకు డును నుండగా బుట్టినవాడు వ్రణ, క్రిమి గణముచేత మరణము నొందును.

సూర్యుడు దశమమందుండగా చతుర్థమున నంగారకుడుండగా జన్మించిన వానికి వాహనము మీదనుండి క్రిందపడుటచే మరణము గలుగును. అంగారకుడు సప్తమరాశి యందుండి శని, చంద్ర, సూర్యులు లగ్నమునందుండగా బుట్టినవానికి యంత్రముల చేత మరణము గలుగును. అంగారకుడు తులారాశియందును, శని మేషము నందును, చంద్రుడు మకర కుంభములలో నొకదాని యందుండిరేని అమేధ్యము నందు బడి మృతినొందును. దశమమందు క్షీణచంద్రుడును, సప్తమమున రవియు, చతుర్థమున అంగారకుడు నుండగా బుట్టినవాడును అమేధ్యమున బడి మృతి నొందును.

క్షీణచంద్రుడు బలయుతుడైన కుజునిచేత చూడబడుచుండగా శని అష్టమమున నుండగా జనించిన వానికి గుహ్యావయమున జనించిన భగంధరాది రోగాదుల చేత గానిశస్త్రపీడలు గలిగిగాని క్రిమిబాధవలనగాని నిప్పున గాలుటచేగాని పొక్కుమందులచేగాని మరణము గలుగును. లగ్నమందు సూర్యుడు, పంచమమున

అంగారకుడు అష్టమమున శని. నవమమున చంద్రుడుండగా పుట్టినవాడు పర్వత శిఖరమునుండి పడుటచేగాని. పిడుగుచేగాని. గోడపడుట వలనగాని మృతిపొందును.

జన్మకాలమునందు మాందిగ్రహము యే నవాంశమును పొందుయున్నదో ఆ మాందిరాశికి సప్తమస్థానమునందు బలవంతుడైన శుభగ్రహమున్న యెడల శుభమైన మరణము గలుగును. అంగారకుడుండెనేని యుద్ధముచేత మరణము పొందును. శని యుండెనేని దొంగలు. రాక్షసులు. సర్పములు మొదలగు వాని చేతను. సూర్యుడుండెనేని రాజుల మూలకముగాను. క్షీణచంద్రుడున్న యజ్ఞము చేతను మరణము గలుగును.

లగ్నాధిపతి వాహనాధిపతితో గూడుకొనినను. ధనాధిపతితో గూడు కొనినను. అజీర్ణము వలన మరణము కలుగును. మరియు వానేశ్వరుడు ధన వాహనాదిపతులతో గూడుకొనిన యెడల అజీర్ణము వలన మరణము గలుగును. రవియైనను. కుజుడైనను అష్టమస్థానము నందుండి జలహానుడై యుండగా ధనస్థానము నందు పాపగ్రహము లుండిరేనిపైత్య రోగము వలన మరణము కలుగును. చంద్రుడుగాని. గురుడుగాని జలరాశియై అష్టమస్థానము నందుండి పాప గ్రహములచేత చూడబడిన క్షయరోగము వలన మరణము ప్రాప్తించును. శుక్రుడు అష్టమస్థానము నందుండి పాపగ్రహములచేత చూడబడెనేని వాతరోగము వలనగాని. క్షయరోగము వలనగాని ప్రమేహరోగము వలనగాని మరణము గలుగును. బుధుడు సూర్యుని గృహమునందుండి పాపగ్రహములజేత చూడబడెనేని త్రిదోషము వలనగాని జ్వరముచేతగాని మరణము గలుగును. రాహువు మృత్యుస్థానమునందుండి పాపగ్రహములచేత చూడబడెనేని మసూచకాది రోగముల వలనగాని పిత్తరోగము వలనగాని మరణము పొందును. గురుశనులలోనెవ్వరైను అస్తంగతుడై అష్టమ. స్థానము నందైనను. వ్యయమునందైనను యుండగా రాహు శని బుధులు కర్మ స్థానము నందుండిరేని శిరచ్ఛేదమును పొందును. అష్టమాధిపతి శుక్రునిచేత చూడ బడినను. శనియైనను సూర్యుడైనను రాహువుతో గూడినను. క్రూరాది షష్ట్యంశలతో కలసికొనినను. శిరచ్ఛేదము వలన మరణము పొందును. శని లగ్నమునందుగాని సప్తమమునందుగాని రాహువుతో గూడుకొనియును. శుక్రుడు కన్యారాశిని పొందియును. క్షీణచంద్రుడు సప్తమస్థానమును పొందియును యుండగా హస్తపాదముల ఛ్ఛేదమును పొందినవారై మరణమును పొందును. లగ్నాధిపతిగాని అంశాధిపతిగాని అంగారకుడై యుండి సూర్యునితో గూడుకొని యున్నను. క్షీణచంద్రుడు రాహు బుధులతో గూడుకొని సూర్యరాశియందున్నను జాతకునకు ఉదరచ్ఛేదము గలుగును.

చంద్రుడు మంద మంద్రి రాహువులతో గూడుకొని షష్టాష్టమ వ్యయములలో నెక్కడైన నుండి లగ్నాదిపతిచేత చూడబడెనేని దుర్మరణము గలుగును. సూర్యుడు దశమ స్థానమునందును. అంగారకుడు శుభగ్రహములతో గూడుకొనక చతుర్థము నందును. బుధుడు లగ్నమునందును యుండెనేని గ

శృంగముల వలననో శూలపాతము వలననో మరణము గలుగును. చతుర్థదశమ ములయందుగాని లగ్నాష్టముల యందుగాని యున్న శుభులు పాపగ్రహములచేత జూడబడిరేని శూలపాతము వలన మరణము గలుగును. చంద్రుడు లగ్నమునందును, శని చతుర్థమునందును, అంగారకుడు దశమమందును యుండెనేని కలహము వలన గలిగిన దోషముచేత మరణము బొందును. లగ్నమునందు సూర్యుడును, చంద్రుడు కన్యయందును యుండి పాపులచేత జూడబడిరేని కలహము వలనగాని ఉదకము వలనగాని మరణము గలుగును. మీనోదయమునందు సూర్య చంద్రులు పాపయుక్తులై గాని పాపులచేత చూడబడి గాని యుండిరేని కలహము వలనగాని ఉదకము వలనగాని మరణము గలుగును. మీనోదయము నందు సూర్య చంద్రులు పాపయుక్తులై గాని పాపులచేత చూడబడి గాని యుండిరేని స్త్రీ మూలకముగా మరణము కలుగును. అంగారకుడు చతుర్థము నందును, సూర్యుడు సప్తమమునందును, శని చంద్రులు అష్టమము నందున్నను. అన్న దోషము వలన మరణము గలుగును. అష్టమము నందు శనియును, దశమమునందు బలహీనుడైన చంద్రుడును, నాల్గవస్థానమునందు సూర్యుడును యున్నయెడల గుప్తమైన కష్టము హఠాత్తుగా పైన బడుటచే మరణము గలుగును. జన్మ లగ్నాధిపతి కేతువుతో గూడి పాపమధ్య గతుడైనను, అష్టమము నందుండి పాపమధ్య గతుడైనను, పాపగ్రహయుక్తుడైనను, తల్లియొక్క కోపము వలన మరణమును పొందును. శని ద్వితీయ నందును, చంద్రుడు నాల్గవ స్థానము నందును, అంగారకుడు దశమయందును యుండిరేని వ్రణముల వలన మరణము గలుగును. అంగారకుడు చతుర్థస్థానము నందును, చంద్రుడు ధన స్థానము నందును, సూర్యుడు దశమస్థానము నందుండిరేని గుఱ్ఱములు, యేనుగులు మొదలగు వాని నెక్కుట వలన మరణము గలుగును. పాపగ్రహములు లగ్నమునకు నాల్గవ స్థానము నందైనను పంచమము నందైనను, త్రికోణము నందైనను, నుండగా అష్టమాధిపతి అంగారకునితో కలిసియుండినేని ఉద్బంధనము వలన మరణము గలుగును. లగ్నము నందు సూర్యుడును, పంచమమునందు శనియును, అష్టమము నందు చంద్రుడును నవమమునందు అంగారకుడును యుండిరేని వృక్షములు రాళ్ళు పిడుగులు మొదలగునవి పడుటవలన మరణము గల్గును.

9. పితృభావము

లగ్నమునుండి తొమ్మిదవ స్థానమునకు నవమ భావమనియు, భాగ్యస్థాన మనియు, విభవ స్థానమనియు, పితృస్థానమనియు, సంప్రరాశి యనియు, ధర్మ స్థానమనియు నామములు. ఈ స్థానమును బట్టి జాతకుని యొక్క పితృసౌఖ్యము, భాగ్యము మొదలగునవి తెలుసుకొనదగి యుండును.

వాహన రాశ్యాధిపతి భాగ్యస్థానమైన తొమ్మిదవ యింటిలోనున్నను, గురు శుక్రు లిరువురు శుభరాశిలో యున్నను, భాగ్యస్థానాధిపతి కేంద్రకోణములలో నున్నను, జాతకుడు అనేక దేశములనుండి భాగ్య భోగములను ఆర్జించితెచ్చును. భాగ్య స్థానాధిపతి కేంద్రములందున్నను, బృహస్పతి వీక్షణముగాని సంయోగముగాని

పొందియున్నను, జాతకుడు సంపూర్ణమగు ధనాఢ్యుడును, ప్రజలనుసంతోషపరచు పాలకుడగును. దానముల నొసంగు దాతయునగును. నవమస్థానాధిపతి నవమస్థానమందున్నను, లగ్నాధిపతి లగ్నమునందున్నను లేక నవమ స్థానాధిపతి లగ్నములో యున్నను, లగ్నాధిపతి నవమస్థానములో యున్నను, లేక గురుని యొక్క సంబంధము గలిగియున్నను జాతకుడు మితిలేని భోగభాగ్యములను పొందును.

చతుర్థస్థానమైన వాహనస్థానమునకు అధిపతియైన గ్రహము వాహన స్థానములోనే యున్నను, భాగ్యరాశ్యాధిపతి భాగ్యస్థానమైన తొమ్మిదవరాశిలో యున్నను పదొవదైన కర్మస్థానాధిపతి కర్మరాశియందే యున్నను, లగ్నాధిపతి లగ్నమందున్నను, లేక వాహన భాగ్య కర్మ రాశ్యాధిపతులు నలుగురు కలసి లగ్నస్థానమునందున్నను, లేక ఒకరి నొకరు ఆశ్రయించుకొని యున్నను, లేక స్వక్షేత్ర, ఉచ్చక్షేత్ర, మిత్రక్షేత్రములలో యున్నను, శుభగ్రహబలము వీక్షణము గలిగి యున్నను, జాతకునికి విస్తారముగా క్షేత్రములు గృహములు గలుగును. అశ్వాది వాహనసౌఖ్యము, ఆసనములు, పరుషులు సమృద్ధిగా నుండుట, దీర్ఘాయువు, మాతృ సౌఖ్యము, బంధు మిత్రులను ఆనందపరుచుట మొదలగునవి సంభవించును. మరియు బుధుడు అత్యుచ్చాదులగు స్థానముల యందున్నను జాతకునికి పైన వుదహరించిన ఫలములే గలుగును. లగ్నస్థానము నుండి భాగ్యస్థాన కర్మస్థానాధిపతులు యొకరి నొకరు వీక్షించినను, నవమాధిపతి కర్మాధిపతులు భాగ్యస్థానము నుండి పరస్పరము వీక్షించుచున్న, కర్మస్థానము నుండి నవమాధిపతి దశమాధిపతులు పరస్పరము వీక్షించుచున్నను లేదా పరస్పర క్షేత్రములందు జేరియున్నను లేక పరస్పర కేంద్రములందున్నను లేక లగ్నముతో సంబంధపడి యున్నను, జాతకుడు ధనవంతుడు, శ్రీమంతుడై యుండును. మరియు వాహన స్థానాధిపతి సంబంధమును బట్టి వాహన భాగ్యములు గలవాడుగూడ నగును. పుత్రకారక సంబంధమును, వాని బలమును బట్టి దీర్ఘాయుష్యము గల పుత్రులను బడయుట, కళత్రసౌఖ్యము, సంతాన సౌఖ్యము గలవాడగును. నవమస్థానాధిపతి బలవంతుడై యున్న జాతకునికి పశుక్షేత్రాదులును, ధనధాన్యములు పుష్కలముగా గలుగును. దశమాధిపతి బలవంతుడైయున్న జాతకుడు తలచిన కార్యములన్నియు సిద్ధించుచుండును.

శుక్రగ్రహము పరమోచ్చమగు అంశమునందుండి భాగ్యరాశ్యాధిపతితో గూడినను, భాగ్యరాశి చంద్రునితో గలసియున్నను జాతకుడు గొప్ప ధనవంతుడగును. నవమాధిపతి కర్మరాశిలోనున్నను, కర్మరాశ్యాధిపతిభాగ్యరాశిలో నున్నను జాతకుడు సర్వదా ధర్మపరుడును, ధనవంతుడును, కీర్తిమంతుడును, తత్వవేత్తయు నగును. సూర్యగ్రహము పరమోచ్చమగు అంశమును పొంది నవమరాశ్యాధిపతి లాభస్థానమునందున్నను, జాతకుడు ధర్మపటుడును, రాజవల్లభ్యమును ఆర్జించువాడును, పితృపూజ్యుడును అగును. సూర్యుడు లగ్నము మొదలుకొని త్రికోణస్థానముల యందుండి భాగ్యరాశ్యాధిపతితో గూడియున్నను లేక గురు వీక్షణము గలిగి యున్నను జాతకుడు పితృ మాతృభక్తి గలవాడగును. లాభరాశ్యాధిపతి భాగ్యరాశిలో నున్నను, భాగ్యరాశ్యాధిపతి లాభరాశిలో నున్నను జాతకుడు జన్మించినది మొదలు సర్వసౌఖ్యములను తరువాత అధికమగు ఐశ్వర్యములను పొందగలడు.

భాగ్యరాశ్యాధిపతి తృతీయ రాశ్యాధిపతితో గూడియున్నను. శుభగ్రహ వీక్షణము గలిగియున్నను, లేక శుభగ్రహనవాంశ గల్గి శుభగ్రహముల యొక్క వర్గముతో గలసి యున్నను, జాతకుడు తోబుట్టువుల ద్వారా భోగభాగ్యముల ననుభవించును. పుత్ర స్థానాధిపతి భాగ్యరాశియందున్నను లేక భాగ్యరాశ్యాధిపతి సంయోగమును గాని వీక్షణమును గాని పొందియున్నను. మరియు భాగ్యకారక గ్రహము పుత్రభావములో యున్నను, జాతకుడు కుమారుల ద్వారా భాగ్యములను పొందెడి వాడగును. గురు గ్రహము నవమస్థానము నందున్నను, నవమరాశ్యాధిపతి కేంద్రము నందున్నను, లగ్నాధిపతి బలవంతుడై యున్నను జాతకుడు మంచి భాగ్యవంతుడగును.

నవమాధిపతి శుక్రునితో గలిసియున్నను, భాగ్యరాశిలో శుక్రుడున్నను, లేక శుక్రుడు లగ్న కేంద్రరాశులను జేరియున్నను. జాతకుడు పితృభాగ్యమును పొందును. నవమ, ద్వితీయస్థానములలో కేతువు అంగారకుడు కలిసియున్నను, నవమ రాశ్యాధిపతి నీచరాశిలో యున్నను, జాతకుని తండ్రి తప్పక దరిద్రుడగును. భాగ్య రాశ్యాధిపతి పరమోచ్ఛరాశిలోనున్నను. లేక గురునితో కలసియున్నను, లేక నాల్గవ స్థానమున శుక్రుడున్నను, జాతకుని తండ్రికి విశేష దీర్ఘాయువు గలుగును. కేంద్రస్థానముల యందు భాగ్యరాశ్యాధిపతియైన శుభగ్రహముండి గురు వీక్షణము పొంది యున్న జాతకుని తండ్రి ధనవంతుడు. పేరు ప్రతిష్టలుగలవాడు, వస్త్ర వాహనములు గలవాడగును. భాగ్యస్థానాధిపతి ధనస్థానమునందున్నను, లేక లాభస్థానమందున్నను, ధనాధిపతి భాగ్యస్థానములోనున్నను, జాతకునికి 22 యేండ్లు నిండిన పిమ్మటగాని భోగభాగ్యములు, వస్త్రవాహనములు, కీర్తి ప్రతిష్టలు గలుగజాలవు.

భాగ్యరాశ్యాధిపతి అష్టమస్థానము నందున్నను. అష్టమాధిపతి నవమ స్థానమును జేరియున్నను జాతకునికి అతని తండ్రికిని పరస్పర వైరము గలుగుటయే గాక జాతకుని తండ్రి మిగుల కుత్సితస్వభావము గలవాడగును. తృతీయ రాశ్యాధిపతి కర్మ స్థానాధిపతితో గలసి అత్యంత దుర్బలుడైయున్నను, నీచరాశియందు న్నను. మూఢముననున్నను జాతకుడు భిక్షాటనము జేయుటయందు ఆసక్తిగలవాడగును.

శుక్రుడు పరమోచ్ఛరాశిలో నుండి భాగ్యాపతితో కలసి యున్నను, భాగ్య స్థానములో చంద్ర బుధులు నివశించియున్నను జాతకుడు విశేషభాగ్యవంతుడగును. లగ్నాధిపతి భాగ్యరాశిలో నున్నను, భాగ్యాధిపతి లగ్నములో యున్నను, సప్తమ స్థానమున గురుగ్రహమున్నను, జాతకుడు ధన వాహన లాభములను పొందును. రాహువు భాగ్యరాశి నుండి తొమ్మిదవస్థానము నందున్నను, బుధుడు భాగ్యరాశిలోనున్నను, భాగ్యరాశ్యాధిపతి పన్నెండవదైన నాశరాశిలో యున్నను జాతకుడు బొత్తిగా భాగ్యహీనుడగును. శనిగ్రహము నవస్థానమైన విభవరాశిలో నుండి చంద్రునితో కలిసియున్నను, లగ్నమునందున్న గ్రహము నీచరాశిలో యున్నను, జాతకుడు బిక్షాటనము జేయువాడును, కుత్సితుడు నగును.

సూర్యుడు షష్టాష్టమ వ్యయస్థానముల యందున్నను, అష్టమ రాశ్యాధిపతి సంపద్రాశిలో యున్నను, వ్యయాధిపతి లగ్నమునందున్నను, షష్టరాశ్యాధిపతి పంచమ స్థానమందున్నను, జాతకునికి జననమునకు పూర్వమే పితృమరణము సంభవించును. సూర్యుడు కేంద్రరాశి యందును, సంపద్రాశ్యాధిపతి అష్టమములో

నుండగా జాతకునికి పుట్టినయేటనే మరణము గలుగును. రాహువు సంపద్రాశికి యెనిమిదవ స్థానమును పొందియున్నను. సూర్యుడు సంపద్రాశికి తొమ్మిదవ స్థానమును పొందియున్నను జాతకునికి 6 లేక 16 యేండ్లు వచ్చు సరికి పితృ మరణము సంభవించును. సూర్యుడు రాహువుతో కలిసి యున్నను, శని సంప ద్రాశిని జేరియుండినను జాతకునికి 7 లేక 9-వ యేట పితృమరణము గలుగును. భాగ్య స్థానాధిపతి యెడవదైన అస్తమయ స్థానమును జేరియున్నను, శని సూర్యునికి యెడవదైన యింటిలో సూర్యుని నవాంశలో యున్నను. లగ్నాధిపతి రంధ్ర స్థానములో యున్నను జాతకునికి 35 లేక 41వ యేట పితృమరణము సంభవించును. పితృస్థానాధిపతియైనవాడు సూర్యుడుగా యున్నను, అతడు అంగారకునితో గాని శనితోగాని కూడినను జాతకునికి 50వ యేట పితృమరణము గలుగును. సంపత్ స్థానమునకు పతియైనవాడు నీచస్థానములో యుండి శత్రుగ్రహ వీక్షణము పొందినను లేక క్రూరాంశములోగాని క్రూరరాశిలోగాని యున్నయెడల జాతకుడు పరమ దరిద్రుడుగా నుండును. భాగ్యాధిపతి చాల పాపగ్రహముల సంబంధము గలిగి యున్నను బలహీనుడైయున్నను, లగ్నాధిపతి బలహీనుడుగా నున్నను జాతకుడు దరిద్రుడగును.

గురుడుగాని శుక్రుడుగాని తన ఉచ్చ, మిత్ర, శత్రుక్షేత్రముల యందున్నను, ధర్మాధిపతి బలవంతుడై యున్నను, జాతకుడు ధర్మాధికరణమునకు అధ్యక్షపదవి పొందును. దాన రాశ్యాధిపతి తన ఉచ్చరాశిలో నుండి శుభగ్రహము వీక్షణము పొందియున్నను, ఆ దానస్థానము శుభగ్రహ సంయోగమును పొందినను, జాతకుడు ధర్మాత్ముడు దానశీలుడు నగును. ధనరాశ్యాధిపతి చతుర్థస్థానము నందున్నను, ఆ చతుర్థస్థానాధిపతి కేంద్రము నందున్నను వ్యయభావమునకు పతియైన వాడు గురుని వీక్షణము గలిగియున్నను, జాతకుడు మహోత్తములైన దానములను జేయువాడగను. బుధగ్రహము తన ఉచ్చక్షేత్రముననున్నను, భాగ్యరాశ్యాధిపతి వీక్షణము గలిగియున్నను, లాభరాశ్యాధిపతి కేంద్రమునందున్నను జాతకుడు యుత్తమోత్తములైన భూదాన మహాదానములను జేసి కీర్తినొందును. పుత్రస్థానాధిపతి భాగ్యరాశిలోనున్నను, భాగ్యస్థానాధిపతి కర్మరాశిలో జేరియున్నను, మరియు నతడు లగ్నాధిపతిచే వీక్షింపబడినను, కేంద్రకోణములను పొంది యున్నను, లేక పరమోచ్చాంశలోనున్నను జాతకునికి దానప్రాప్తి గలుగును. బుధుడు పితృరాశ్యాధిపతియై యుండి పితృకారకుడైన సూర్యుడు శుభగ్రహ సంయోగమును పొందియున్నను, నవమస్థానము శుభగ్రహముతో గూడియున్నను, జాతకునియొక్క తండ్రికి అత్యంత సౌఖ్యము గలుగును.

నవమరాశ్యాధిపతి కేంద్రములో నున్నను, శుభగ్రహ సంయోగము గలిగి యున్నను, పితృకారకుడు బలవంతుడై యున్నను జాతకునితండ్రికి దీర్ఘాయుష్యము గలుగును. 6-8-9-12 రాశులలో పాపగ్రహములు జేరియున్నప్పటికి అంగారక గ్రహముగాని సూర్యగ్రహము గాని నవమరాశిలో నున్నను, జాతకునికి పితృ మరణము గలుగును. పితృరాశ్యాధిపతిగాని, పితృకారకుడుగాని పాపగ్రహ సంయోగమును పొందియున్నను, పాపగ్రహ వీక్షణము పొందియున్నను పాప గ్రహముల నడుమ జేరియున్నను జాతకునికి పితృదుఃఖము గలుగును. పితృరాశ్యాధి

పతియు, పితృకారకుడు క్రూరగ్రహముల యంశలోగాని, నీచక్షేత్రమునందు గాని యుండినను, శనిగ్రహ సంయోగముగాని శనిగ్రహ వీక్షణముగాని గలిగియున్నను జాతకునికి పితృదుఃఖము గలుగును. పితృరాశ్యాధిపతి చరరాశిలో యున్నను, చర రాశ్యాంశములో సూర్యుడున్నను లేక మకరరాశ్యాధిపతితో సంయోగము నొంది యున్నను లేక నతని వీక్షణము గలిగియున్నను జాతకునికి పితృదుఃఖము గలుగును. సంపద్రాశ్యాధిపతి శత్రుక్షేత్రములో నున్నను, శత్రుస్థానాధిపతి విభవరాశిని పొందియున్నను జాతకునికి శత్రుసంబంధమైన సంపద వశపడుననియు అతని యొక్క విభవము శత్రువులకు వశమగుననియు యెరుంగ వలయును. కర్మరాశ్యాధిపతి విభవరాశిలోనున్నను, ఆ విభవరాశ్యాధిపతి బలవంతుడైగాని శుక్ర బృహస్పతుల సంయోగమును లేక వీక్షణముగలిగి యున్నను జాతకుడు జపయోగసమాధి నిష్ఠుడై యుండును. లగ్నాధిపతి విభవరాశిలోనున్నను, విభవస్థానాధిపతి లగ్నములో యున్నను, వీరిరువురు కేంద్రములలో యున్నను జాతకుడు పితృవిభవము అనగా తండ్రి తాలూకు సంపద పొందెడి వాడగును. ధర్మస్థానాధిపతి నీచరాశితో యున్నను లేక రాహు సంయోగము పొందియున్నను జాతకుడు పితృద్వేషి, మూర్ఖుడు, దుష్కృతిని పొందెడివాడగును.

భాగ్యస్థానమునందు శుక్రచంద్రులలో నొకడుండి పాపగ్రహములతో గలిసి యుండిన గురుభార్యాలంపాసక్తుడగును. నవమస్థానమునందు గురుడుండి సూర్యుని చే జూడబడిన జాతకుడు రాజగుననియును, అంగారకుడు చూచిన యెడల మంత్రి యగుననియును, బుధుడు చూచినయెడల అర్థవంతు డగుననియును, శుక్రుడు చూచిన యెడల అశ్వపతి యగుననియును, చంద్రుడు చూచినయెడల సుఖము కలవాడ గుననియును, శని చూచిన యెడల సుస్త్ర్యాదివాహనములు కల వాడగును. గురుడు నవమస్థానము నందుండి సూర్యచంద్రుల చేత జూడబడిన విద్వాంసుడును, గోవులు, ఏనుగులు, గుఱ్ఱములు, ధనము అనునవి గల వాడగును.

మఱియును, కుజరవుల చేత చూడబడెనేని సేనావాహన రత్నములు కలవాడగును. సూర్య బుధుల చేత చూడబడెనేని విద్యావాద వినోదములు కలవాడును, అధికముగా ధనము కలవాడును అగును. శుక్ర రవులచేత జూడబడెనేని వినయముగా మాటలాడు వాడగును. గురుడు భాగ్య స్థానము నందుండి శని రవులచేత చూడబడెనేని గుణనిధియును, ప్రాజ్ఞుడును, అనేకములైన గ్రామములు కలవాడును అగును. చంద్ర కుజులచేత జూడబడెనేని అధికమైనకీర్తి కలవాడును, సేవాసుఖ శ్రీయుతుడును అగును. చంద్ర బుధులచేత జూడబడెనేని గృహసుఖము కలవాడును, శ్రేష్ఠమగు ధనము కలవాడును, అజ్యప్లుతమగుభోజనము కలవాడును అగును. శుక్రచంద్రులచేత చూడబడెనేని శూరుడును, ధనము కలవాడును, సత్కర్మములను జేయువాడును, సంతాన రహితుడును అగును. గురుడు భాగ్య స్థానము నందుండి చంద్ర శనులచేత చూడబడెనేని గుణవంతుడును విదేశమున న్యాయవాదియు అగును. శుక్ర బుధులచేత చూడబడెనేని విద్యాధికుడగును. ఆ గురుని సకల గ్రహములు చూచునెడల రాజోత్తముడును అనేక విధములైన ద్రవ్యములు కలవాడును, అగును.

మఱియును సకల గ్రహములు భాగ్యస్థానము నందున్న యెడల సౌభాగ్యము కలవాడును, శ్రేష్ఠమైన రాజ్యము కలవాడును, ధనము కలవాడును అగును.

చంద్రుడు భాగ్యస్థానము నందుండి శని బుధ కుజులచేత చూడబడిన జాతకుడు రాజగును. ఉచ్చగ్రహము భాగ్యస్థానము నందుండి శుభగ్రహములచేత చూడబడెనేని రాజగును. సూర్యచంద్రులు భాగ్యస్థానము నందున్న ధనికుడును, నేత్రరోగము కలవాడును అగును. భాగ్యస్థానమునందు సూర్యుడు కుజునితో గూడి యున్న రాజప్రియుడగును. బుధునితో గూడుకొనియున్న అనేక శత్రువులు కలుగుదురు. మఱియును, దుఃఖములు, రోగములును కలిగి భాధపడు చుండును. సూర్యుడు భాగ్యస్థానము నందుండి గురునితో గూడుకొని యుండెనేని, తండ్రికి ప్రియమును కలుగజేయువాడును, ధనము కలవాడును అగును. శుక్రునితో గూడు కొని యుండెనేని రోగము కలవాడగును. నవమస్థానమునందు సూర్యుడు శనితో గూడియున్న జాతకుడు రుగ్ణుడగును. తండ్రి కుక్షిరోగము కలవాడగును. చంద్రుడు భాగ్యస్థానము నందుండి కుజునితో గూడుకొనియున్న తల్లిని చంపు వాడును, ధనత్యాగము చేయవలసినవాడు నగును. చంద్రుడు భాగ్యస్థానము నందుండి బుధునితో గూడుకొని యుండెనేని చక్కగ మాటలాడువాడును, శాస్త్ర కలాపములు తెలిసినవాడును అగును. గురువుతో గూడుకొని యుండెనేని ధీరమైన బుద్ధిగలవాడును పురుష శ్రేష్ఠుడును సంపన్నుడును అగును. చంద్రుడు భాగ్య స్థానము నందుండి శుక్రునితో గూడుకొని యుండెనేని కులటాస్త్రీకి భర్తయునగును. చంద్రుడు శనితో గూడుకొని భాగ్యస్థానము నందుండెనేని జాతకుడు విపరీత ధర్మముచేయువాడగును.

కుజుడు బుధునితో గూడుకొని భాగ్యస్థానము నందున్న శాస్త్రజ్ఞానము కల వాడును, భోగసుఖము కలవాడును అగును. కుజుడు శుక్రునితో గూడుకొని భాగ్యస్థానము నందున్న యిద్దరు స్త్రీలకు, యజమానియును, జగడములు చేయువాడును విదేశమున న్యాయవాదియు అగును. సూర్యునితో గూడు కొనియున్న పాపాత్ముడును, పరస్త్రీలయందాసక్తి కలవాడును అగును. బుధుడు గురునితో గూడుకొని భాగ్యస్థానమునందున్న బుద్ధిమంతుడును, ధనవంతుడును, పండితుడును అగును. బుధుడు శుక్రునితో గూడుకొని యుండెనేని ప్రాజ్ఞుడును, సంగీతము నందాసక్తి కలవాడును, పండితుడును అగును. బుధుడు శనితో గూడుకొనియున్న రోగము కలవాడును, ధనాధికుడును, అసత్యమాడువాడును అగును. గురుడు శుక్రునితో గూడుకొని భాగ్యస్థానమునందుడెనేని దీర్ఘాయుష్యము కలవాడును, అధికమైన సంపద కలవాడును అగును. గురుడు శనితో గూడుకొని భాగ్యస్థానము నందుండెనేని రోగియు, రత్నధనములు కలవాడు నగును. శుక్రుడు శనితోగూడుకొని భాగ్య స్థానము నందున్న రాజతుల్యుడగును.

సూర్య చంద్ర కుజులు భాగ్యస్థానము నందుండిరేని గాయపడిన శరీరము కలవాడును, తల్లిదండ్రులు లేనివాడును అగును. రవి చంద్ర బుధులుండి రేని హింసను చేయువాడును, విగతమైన సత్కర్మలు కలవాడును అగును. రవి చంద్ర గురువులు భాగ్యస్థానము నందుండిరేని సుఖవాహనాదులు కలవాడగును. చంద్ర

సూర్యులు శుక్రునితో గూడుకొనియున్న భార్యతో కలహములు చేయువాడును, రాజ ప్రియుడును, ధనమును నశింప జేయువాడును అగును. సూర్యచంద్రులు శనితో గూడుకొని భాగ్యస్థానము నందున్న భృత్యుడును, సత్పురుషులతో విరోధము నవలంభిచు వాడును అగును. సూర్యకుజులు బుధునితో గూడుకొని భాగ్యస్థానము నందుండిరేని సుందరుడును, క్రుద్ధుడును, వినాశప్రియుడును అగును, సూర్య కుజులు గురునితో గలిసి భాగ్యస్థానము నందుండిరేని దేవతలయందును పితురులందును ప్రియము కలవాడును, పుత్రులుభార్యలు ధనము అనువానితో గూడు కొనిన వాడును అగును. కుజ, రవులు శుక్రునితో గూడుకొని భాగ్యస్థానము నందున్న వివాదమును జేయువాడును, రోగము గలవాడును, స్త్రీలను దూషించు వాడును అగును. కుజరవులు శనితోగూడుకొని భాగ్యస్థానమునందున్న బంధురహితు డును, ధన రహితుడును, మిత్తనివాడును, తండ్రికి మారకుడును అగును.

రవి బుధులు గురువుతో కూడుకొని భాగ్యస్థానము నందున్న యెడల రాజ ప్రియుడును, ధనము కలవాడును అగును. రవి బుధులు శుక్రునితో గూడు కొని భాగ్యస్థానము నందుండెనేని రాజసముడగును. రవి బుధులు శనితో గూడుకొని భాగ్యస్థానము నందున్న యెడల పాపాత్ముడును, పరస్త్రీయందాసక్తి కలవాడును అగును. గురు రవులు శుక్రునితో గూడుకొని భాగ్యస్థానము నందుండిరేని పరస్త్రీల యందాసక్తి కలవాడును, ధనము కలవాడును, పండితుడును అగును. గురురవులు శనితో గూడుకొని భాగ్యస్థానము నందున్న యెడల విటస్వామి యగును. రవి, శని, శుక్రులు భాగ్యస్థానము నందుండిరేని హీనుడును, రాజుచేత శిక్షను పొందువాడును అగును. చంద్ర, కుజ, బుధులు భాగ్యస్థానము నందుండిరేని బాల్యమునందు తపించు నష్ట మనస్సు కలవాడును పిమ్మట సుఖము కలవాడును అగును. చంద్ర, కుజ, గురువులు భాగ్యస్థానము నందుండిరేని దేవతలను పూజించుట యందు మిగులనాసక్తి గలవాడగును. శుక్ర, చంద్ర, కుజులు భాగ్యస్థానము నందుండిరేని నష్టమగు కళత్రము కలవాడును, గాయములతో కూడిన శరీరము కలవాడును అగును. చంద్ర, కుజ, శనులు భాగ్యస్థానము నందుండిరేని నీచుడును, తల్లికి మారకుడును, రాజతుల్యుడును అగును. చంద్ర, బుధ, గురువులు భాగ్యస్థానము నందుండిరేని ఆచార్యుడును, ధనవంతుడును, విభుడును అగును.

చంద్ర, బుధ, శుక్రులు భాగ్యస్థానమునందుండిరేని సవతి తల్లియొక్క తండ్రికి వశుడగును. చంద్ర, బుధ, శనులు, కలిసి భాగ్యస్థానము నందుండిరేని పాపుడును, వివాదప్రియుడును అగును. చంద్ర, గురువులు, శుక్రునితో గలిసి భాగ్య స్థానము నందుండిరేని రాజగును. చంద్ర, గురువులు, శనితో గూడి భాగ్యస్థానము నందుండి రేని సద్గుణియు సత్కర్మశీలు డగును. మంద, బుధ, శుక్రులు భాగ్యస్థానము నందుండిరేని రాజతుల్యుడై కృషిక్రియావిత్తపరుడు అగును. కుజ బుధులు గురువుతో గూడుకొని భాగ్యస్థానము నందుండిరేని రాజప్రియుడును మాండలికుడును అగును. కుజ బుధులు శుక్రునితో గూడుకొని భాగ్యస్థానము నందున్న శాస్త్రజ్ఞానము కలవాడును, చపలుడును, భయశీలుడును అగును. కుజ బుధులు శనితో గూడుకొని భాగ్యస్థానము నందున్న వివాదమునందు ప్రియము కలవాడును, అసమర్థుడు అగును. గురు బుధులు శుక్రునితో గూడుకొని

భాగ్యస్థానము నందున్న ప్రఖ్యాతుడును, విద్వాంసుడును ధర్మాత్ముడును అగును. గురు శుక్రులు చంద్రునిలోగూడుకొని భాగ్యస్థానమునందున్న రాజసంపద కల వాడగును. చంద్ర గురులు బుధులు శుక్రునితో కూడి భాగ్యస్థానమునందున్న శ్రీమంతుడు జనించును. సూర్య, కుజ, గురు, శనులు కలసి భాగ్యస్థానము నందుండిరేని సాహస పరాక్రమము చేత నార్జించువాడగును. శుక్ర కుజ గురు చంద్రులు కలిసి యుండిరేని శూరుడును, సర్వగుణముల చేతను అధికుడును రసికుడును అగును. భాగ్యస్థానమునందు ముగ్గురైనను, నలుగురైనను, అయిదుగురైనను, ఆర్గురైనను నివసించి యుండిన సంపన్నుడగును. ఆ కూటమిలో బుధుడున్న రాజత్వమును సంపదను పొందును. ఆ కూటమిలో బుధుడుగాని, గురుడుగాని లేకున్న జాతకునకు దురదృష్టము కలుగును. గురుబుధులు తప్ప తక్కిన గ్రహములు భాగ్యస్థానమునందుండి రేనివ్యాధికలవాడును, కాంతాజనము లేని వాడును, బంధునార్తుడును, అతిదీనుడును అగును.

నవమస్థానము మేషరాశియైన జాతకుడుజంతువుల యందు ప్రేమగల వాడై వానిని యితరులకు గూడ దానము చేయుచుండును. నవమస్థానము వృషభ రాశియైన జాతకుడు అధిక సంపద, అందరితో కలిసిమెలసి యుంటయు, అధిక వాక్కులు, మతసంబంధమైన ధర్మము చేయుట, యితరులకు సహాయము చేయుట ఆహారము మంచి దుస్తులయందు మమతగలవాడుగయుండును. నవమస్థానము మిధునరాశియై యున్న జాతకుడు ధర్మగుణమునకు తలవొగ్గు వాడుగా యుండును. బ్రాహ్మణులకు భోజనవసతులు కల్పించి బీదలయందు ప్రేమగల్గియుండును. నవమ స్థానము కర్కాటకరాశియైయున్న జాతకుడు యాత్రలు జేయువాడును, కఠిన తపస్సు చేయువాడును, అడవుల యందు నివసించుచూ మంచిధర్మము చేయువాడుగా యుండును.

. నవమస్థానము సింహరాశియైయున్న తన ధర్మమును ఉపేక్షించి యితరుల ధర్మము నిర్వర్తించుచూ తన సంతానమును, సంపదను చెడుపనుల వలన గోల్పోవును. నవమస్థానము కన్యరాశియై యున్న జాతకుడు స్వప్రయోజనము గల వాడై స్త్రీల అక్కరల కొరకు నీచమతమునకు తలవొగ్గుచుండును. నవమస్థానము తులారాశియై యున్న జాతకుడు తన ధార్మికపనులతో శ్రేష్ఠమైన ప్రతిభ గల్గి యుండును. తన భక్తితో బ్రాహ్మణులను, దేవుళ్ళను తృప్తిపరచి అందరితో స్నేహ భావముగా యుండి పేరు ప్రతిష్టలు సంపాదించును. నవమస్థానము వృశ్చికరాశియై యున్న జాతకుడు అప్రతిష్ఠ విచారకరమైన పనులు జేయుచుండును. వేదములకు సంబంధించని మతతత్వమును పాటించుచూ మతమనునది లేనివాడుగాయుండును.

నవమస్థానము ధనుస్సురాశియై యున్న జాతకుడు మతాచారము గల వాడై బ్రాహ్మణుల శ్రేయస్సు కొరకు పాటుపడును. తాను స్వతంత్రముగా యుండి క్రొత్తపనులు చేపట్టును. దేశమంతటిలో పేరు ప్రతిష్టలు గలవాడై సౌఖ్యముగా యుండును. నవమస్థానము మకరరాశియై యున్న జాతకుడు తన ధర్మగుణముల వలన ప్రతిభగలవాడై ద్వితియ దశయందు తన బంధువులచే ప్రేమించబడుచూ స్త్రీ జనముచే బహిష్కరింప బడు వాడగుచున్నాడు. నవమస్థానము కుంభరాశియైయున్న జాతకుడు అడవులు వృద్ధి పరచుట యందును, తోటలలో మొక్కలు నాటుట

యందు మక్కువ గల్గియుండును. మతాచారములు గలవాడుగానుండును. నవమ స్థానము. మీనరాశియైయున్న జాతకుడు తోటపనియందు ఆసక్తి. యజ్ఞములు చేయుట. యాత్రాస్థలములు దర్శించుట, ధర్మగుణము గలవాడగును.

గురుడు. నవమస్థానాధిపతియై లగ్నముందున్న జాతకుడు గణేశ పూజయందు నిమజ్ఞుడై యుండుట,అదృష్టము. పిసినితనము. ప్రభుత్వము కొరకు పనిచేయుట మంచి జ్ఞాపకశక్తి. అభిప్రాయములలో పవిత్రత గల్గియుండును. నవమ స్థానాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు నిశ్చలము. నిష్కపటమైనగుణము సుపుత్రులు, జంతుబాధ, ధనవ్యయము, యింద్రియ నిగ్రహము గలవాడుగా యుండును. నవమస్థానాధిపతి తృతీయస్థానమునందున్న జాతకుడు అందమైన ఆకారము, స్నేహితులతో ప్రేమించబడుచూ బంధువర్గమునకు దూరముగా నుండుట, మంచి కర్మలు చేయుచూ సౌఖ్యముగా నుండును. నవమస్థానాధిపతి చతుర్థ స్థానము నందున్న జాతకుడు తల్లిదండ్రులు, స్నేహితులు. గురువులకు భక్తి గల్గి యుండుట, సిరిగల్గి మతాచార మనస్సుతో యుండును.

నవమస్థానాధిపతి పంచమస్థానము నందున్న జాతకుడు ప్రత్యేకమైన తెలివి. జ్ఞానము గలవాడును, అందము, మృదువైన నాలకగలవాడుగాయుండును. నవమ స్థానాధిపతి షష్ఠస్థానమునందున్న జాతకుడు విస్పష్టమైన భేదముగలవాడుగ నుండుట, అనేక మంది శత్రువులుండుట మంచినడవడికకు, యితరులతో స్నేహము చేయుటకు ప్రయత్నించుట, అంగహీనమైన చెడు నేత్ర దృష్టితో బాధ పడుచుండును. నవమస్థానాధిపతి సప్తమస్థానమునందున్న జాతకుడు కామసౌఖ్యము గలవాడును, వినయము, పవిత్రత, మంచిస్వభావము, అందమైన భార్యగల వాడగును. నవమస్థానాధిపతి అష్టమస్థానమునందున్న జాతకుడు మోసము, చెడు పనులు చేయువాడగును. బలహీనమైన శరీరముగలవాడై కామహీనుడుగా యున్ననూ స్త్రీల వెంటబడి చెడ్డపనులు చేయుచుండును.

నవమస్థానాధిపతి నవమస్థానమునందున్న జాతకుడు స్నేహితులు, బంధువులు, మతబోధకులు, మతాచారవంతులతో స్నేహముగాయుండును. తనకు స్నేహితులు గాని వారితో చిన్న విషయములందు గూడ వాదించుచూ తగువు లాడుచుండును. నవమస్థానాధిపతి దశమస్థానమునందున్న జాతకుడు ప్రభుత్వ ఉద్యోగము నందుండును. పవిత్రత గలవాడై తన తల్లియందు భక్తిగల్గియుండును. యెల్లప్పుడు మంచి పనులు చేయుచుండును. నవమస్థానాధిపతి లాభస్థానము నందున్న జాతకుడు యితరుల వలన ఉద్యోగము పొందినను. పాలకుడుగా యుండి తన క్రిందనున్న సేవకుల పనిని గమనించుచుండును. మంచి సంపద గల వాడైనను మంచి ధర్మగుణము గల వాడుగా నుండును. నవమస్థానాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు నమ్రత, గౌరవము, ఆకర్షణీయము, వివేకము గలవాడుగా నుండును. విదేశములకు పోవు చుండును. ద్వాదశస్థానమునందు పాప గ్రహమున్న జాతకుడు మోసగాడగును.

నవమస్థానమును రవి వీక్షించుచున్న జాతకుడు స్త్రీలు తన వెంటపడిననూ కామోద్రేకము లేనివాడగును. దుర్మార్గుడై తన ముసలి తనమునందు , అన్ని విధములైన సౌఖ్యములు అనుభవించును.

నవమస్థానమున రవియున్న వాని ఫలము జాతకుని 22వ యేటను. చంద్రుడున్న 24వ యేటను. కుజుడున్న 28వ యేటను. బుధుడున్న 32వ యేటను. గురుడున్న 16వ యేటను శుక్రుడున్న 25వ యేట కనుపించును. నవమస్థానాధిపతి నవమస్థానమునందున్న వాని ఫలములు పలువిధముగా యుండును. నవాంశ లగ్నాధిపతిలగ్నమునందుండి. నవమాధిపతితో సంబంధమొంది గురుడు లేక శుక్రునితో వీక్షించబడుచున్న జాతకుడు యెక్కువ గురుభక్తి గలవాడగును. బుధుడు నవమ స్థానము నందుండి గురునితో వీక్షించబడుచుండి. నవమాధిపతి కేంద్రము నందున్న జాతకుడు గురుభక్తిగలవాడగును. నవమ ద్వితీయాధిపతులు పరివర్తన జెందియున్న జాతకుడు అభివృద్ధి చెందుట వాహనములు. కీర్తి సంపాదించును.

భాగ్యలాభాధిపతులు పరివర్తన జెందియున్న జాతకుడు పుట్టినప్పటినుండి అదృష్టవంతుడై వృద్ధినొందు చుండును. శుక్రుడు పరమోచ్చయందుండి నవమాధిపతితో సంబంధమొంది. నవమస్థానమున గురుడున్న జాతకుడు యెక్కువ అభివృద్ధి జెందును. నవమాధిపతి కేంద్రమునందుండి. నవమస్థానము గురునితో సంబంధ మొంది యున్న జాతకుడు 20 సంవత్సరముల తరువాత సంపదను. అభివృద్ధిని సంపాదించును. బుధుడు పరమోచ్చయందుండి నవమాధిపతి స్వక్షేత్రమునందున్న జాతకుడు తన 36 యేట వృద్ధిని పొందును.

10. రాజ్యభావము

లగ్నమునుండి పదవస్థానమునకు కర్మస్థానమనియు. కీర్తిస్థానమనియు. ఆజ్ఞ స్థానమనియు. మానస్థానమనియు. రాజ్యస్థానమనియు. నామములు. ఈ స్థాన బలము వలన జాతకుని యొక్క ఆచార అనాచారములు. ఉద్యోగము. వృత్తి. నిద్ర. కృషి. ఆజ్ఞ. సన్యాసము. ఆగమకర్మలు. జీవనము. కీర్తి. విజ్ఞానము. విద్య. మానము. భూషణములు. వస్త్రములు. అనువానిని దశమాధిపతి. సూర్యుడు. బుధుడు. గురుడు. శని అనువారివలన విచారించవలయును. మఱియు దశమ భావము పాపగ్రహ సంబంధము కలదయ్యేనేని సకల శుభఫలములును చెడిపోవును. గర్వ గౌరవము లేర్పడవు.

వ్యాపార ధర్మస్థానములు (10-9) శుభగ్రహయుక్తములై యుండగా ఆ రాశినాథుడును. గురువును బలవంతులై యుండిరేని ఆచారము. ధర్మగుణము. సత్కర్మము అనువానియందు మిగుల శ్రద్ధకలవాడును. బ్రాహ్మణ కులమునందు శ్రేష్ఠుడును అగును. భాగ్య కర్మ కళత్ర పుత్ర లగ్న (9-10-7-5-1) భావములు అయిదును శుభగ్రహముల యొక్క దృగ్యోగాధి సంబంధములు కలవైయుండగా అభావాధిపతులు బలవంతులై యుండిరేని సర్వవిద్యాధికుడును. క్రతువులను చేయువాడును. సకల గుణముల యందును ప్రసిద్ధుడును అగును. జనన కాలమున నలుగరు గ్రహములైనను. అయిదుగురు గ్రహములైనను కలసి కేంద్రము నందైనను కోణము నందైనను నివసించియుండిరేని ప్రవ్రజ్యాయోగమని (సన్యాసాశ్రమ యోగమని) తెలియవలయును. సూర్యుడు శని గురుడు శుక్రుడు కుజుడు చంద్రుడు బుధుడు అనువారు కేంద్రకోణములలో నెక్కడైనను కలసి యుండిరేని వాన ప్రస్థ నివాస భిక్షక చరకశాక్య గురుజీవకులగుదురు. వాన ప్రస్థుడునగా తపస్వి.

నివాసుడనగా వనగిరుల యందు నివసించు దిగంబరుడు; భిక్షకుడనగా సర్వకాలము యందును ఉపనిషత్తత్త్వనిష్ఠులై మహాత్ములైన ఏకదండి; చరకపతి యనగా నానాదేశ ప్రవాసి; శాక్యుడనగా బౌద్ధయోగి. కుశీలుడును; గురుడనగా రాజశ్రీమంతుడు. యశ్వస్సి జీవకుడనగా ఆశనపరుడు. జల్పకుడు.

దశమభావమున ముగ్గురు గ్రహములు సోచ్చాది వర్గముల యందు బలవంతులై యుండగా కర్మాధిపతి బలాధికుడై యుండెనేని యతియైనను. యతియొక్క స్వభావమువంటి స్వభావము కలవాడైనను అగును. ఒకచోటనున్న అనేక గ్రహములచేత లగ్నాధిపతి చూడబడిన యెడలను సన్యాసయోగము నిచ్చు నట్టి భావకారకుని యొక్క (దశమభావకారకునియొక్క) భుక్తియందు సన్యాసా శ్రమము పొందును. చంద్రుడు కుజక్షేత్రము నందైనను శని ద్రేక్కాణము నందైనను నివసించి యుండి శనిచేత చూడబడెనేని యతి యగును. శుక్ర రవి కుజ శనులైన ను. గురు కుజ రవి శనులైనను. కుజ బుధ శనులైనను. మిగుల బలము కల వారైనను రాశుల యందుండిరేని తపోవంతుడగును. రవి చంద్ర కుజ శని గురువులు కలసి యుండినను. కుజ రవి బుధ శని శుక్రులైనను కుజ రవి చంద్ర శని శుక్రులైనను కలసి దశమస్థానము నందుండిరేని వ్రతాచరణు డగును. శుక్ర కుజ శని గురు రవులైనను. కుజ చంద్ర గురు బుధ శనులైనను. శుక్ర బుధ శని చంద్ర కుజులైనను కలిసి కేంద్రముల యందైనను కోణముల యందైనను యుండరేని తపోవంతుడై వనపర్వతాదులను ఆశ్రయించువాడగును. చంద్ర బుధ కుజ శనులు గురువుతోనైనను. శుక్రునితోనైనను కూడి యొక్క రాశియందుండిరేని జాతకుడు ముని యగును.

రవి చంద్ర కుజ బుధ గురు శుక్రులైనను. చంద్ర కుజ శని గురు బుధ రవులైనను. కుజ చంద్ర సూర్య శని శుక్ర బుధులైనను కలసి యొక్కచో నుండిరేని వ్రతాచరణ పరుడగును. శుక్ర చంద్ర సూర్య శని శుక్ర బుధులైనను, శుక్ర, శని, కుజ. రవి, చంద్ర బుధులైనను ఒక్కరాశియందు ప్రవేశించి యుండిరేని మునులును తపోవంతులును అగుదురు. కుజ బుధ గురు శుక్ర శని రవులైనను. శుక్ర శనిగురు బుధ చంద్ర కుజులైనను కలసి యుండిరేని తపోవంతుడగును. రవి చంద్ర గురు శనులైనను. శని చంద్ర రవి శుక్రులైనను. రవి బుధ కుజ గురులైన కలసి యుండిరేని తపోవంతులును కందమూల ఫలాదులను భుజించువారును అగును. చంద్ర బుధ కుజ శనులైనను. బుధ కుజ గురు శనులైనను ఒక్కరాశియందుండిరేని తపోవంతుడును. శాంతుడును అగును. చంద్ర రవి శుక్ర బుధులుగాని కుజ బుధ శుక్ర శనులు గాని శని చంద్ర గురు శుక్రులుగాని ఒక్కరాశియందున్న వల్కలాదు లను ధరించునట్టి యతులగుదురు. రవి చంద్ర కుజ శుక్రులైనను. చంద్ర కుజలు బుధ సూర్యులైనను. గురు శుక్ర రవి శనులైనను. శుక్ర శని చంద్ర గురులైనను. బుధ శుక్ర చంద్రులైన ఒక్కరాశి యందుండిరేని అరణ్యమున నివసించువాడును. ముని యగును. శుక్ర. చంద్ర కుజ గురు సనులైనను. చంద్ర బుధ కుజ గురు శుక్రులైనను రవి కుజ శని బుధ గురువులైనను కలసి ఒక్క రాశి యందుండి రేని దుఃఖితుడును. దీనుడును అయిన యతియగును. కుజ శని గుడు శుక్ర

బుధులైనను, శని రవి బుధ చంద్ర కుజులైనను కలసి యొక్కచోట నుండిరేని జటా వల్కలములను ధరించునట్టి మునియగును.

రవి చంద్ర కుజ గురు శుక్ర బుధులైనను, రవి చంద్ర కుజ గురు శుక్ర శనులైనను, కలసి యొక్క రాశియందుండి రేని తపోవంతుడును దీర్ఘ దృష్టికలవాడు నగును. లగ్నాధిపతి యితర గ్రహములచేత చూడబడక శనిని చూచుచున్నను, శని లగ్నాధిపతిని చూచినను, సన్న్యాసయోగము బలహీనమైనదై యుండును. సన్న్యాస యోగము కల్పింపగల లగ్నాధిపతి మొదలైన బలిష్ఠగ్రహములు సూర్యకిరణములచేత కప్పబడిన కిరణములు కలవారై అనగా అస్తంగతులై యుండిన జాతకుడు సన్న్యాసి కాక వారియందు గౌరవము కలవాడగును. అట్లుగాక ఆగ్రహములు గ్రహయుద్ధమున ఓడి యితర గ్రహములచే చూడబడక సన్న్యాసి యగుటకు ప్రయత్నముండునేగాని ఫలింపదు. సూర్యుడును తదితర గ్రహములును లగ్నము నుండిగాని చంద్రుని నుండిగాని దశమభావము నాక్రమించుకొని యున్నపుడు తండ్రి, తల్లి, శత్రువు, స్నేహితుడు, సోదరుడు, భార్య, భృత్యజనము అనువారి మూలమున క్రమముగా అర్థాప్తియగునని తెలియవలయును. అదియుగాక, దశమాధిపతి వలన నేర్పడు వృత్తి మూలమున గాని లగ్నమునకో, చంద్రునకో, సూర్యునకో, దశమ స్థానము నందలి నవాంశాధిపతివలన నేర్పడు వృత్తిమూలమునగాని అర్థాప్తిని చెప్ప వలయును. జన్మరాశికి అధిపతియైన గ్రహమును బట్టి జీవన వ్యాపారమును ధన లాభమును చెప్పవలయును. పైన చెప్పబడిన గ్రహము సూర్యాంశ యందుండెనేని వైద్యము ఉన్ని జలము ధాన్యము కనకము ముత్యములు మొదలగువాని మూలకముగా జాతకుడు జీవించునని తెలియవలయును. పైన చెప్పబడిన గ్రహము కుజాంశ యందుండెనేని ధాతువాదముచేతను, రణప్రకారము , వలనను, అగ్నిస్తంభనము వలనను, కలహప్రవృత్తిచేతను, సాహసమార్గముల వలనను, జీవించును. పైన చెప్పబడిన గ్రహము బుధనవాంశ యందుండెనేని శిల్పములు, కావ్యములు, శాస్త్రములు, వేదములు, మొదలగువాని వలనను, జ్యోతిషశాస్త్రము మొదలగు వానివలనను, పరుల నిమిత్తము వేదాధ్యయనాదుల వలనను, జపము వలనను, హోమముల వలనను జీవించుచుండును. పైన చెప్పబడిన గ్రహము గుర్వంశ యందుండెనేని దేవబ్రాహ్మణులకు పూజలు మొదలగు వానిని చెయుట వలనను, పురాణశాస్త్రాగమ నీతిమార్గముల వలనను ధర్మోపదేశములచేతను, జీవన వ్యాపారము చేయును. శుక్రాంశయందుండెనేని సువర్ణము, మాణిక్యము, ఏనుగులు, గుఱ్ఱములు మొదలగువానివలనను, గోవుల యొక్క క్రయ విక్రయ వ్యాపారముల వలనను, గుడోదనక్షీరదధిక్రయములచేతను, స్త్రీలయందాసక్తి చేతను జీవించును. పైన చెప్పబడిన గ్రహముశన్యంశయందుండెనేని కుత్సితమార్గముచేతను, శిల్పాదుల చేతను, వధాదులచేతను, భారవాహకత్వముచేతను, పరస్పరవైరములను కలిగించుట వలనను జీవించును.

చంద్రలగ్నమునకు దశమస్థానమునందు కుజుడు బుధునితో గలిసి యుండెనేని శాస్త్రజ్ఞానముజేత జీవించువాడును; గురునితో గూడుకొనియున్న నీచ జనాధిపతియు; శుక్రునితో గూడుకొని యుండెనేని విదేశములందు వ్యాపారవశమున సంచరించువాడును; శనితో గూడుకొనియున్న సాహసికుడును, సంతానరహితుడును

అగును. చంద్రలగ్నమునకు దశమస్థానమునందు బుధుడు శనితో గూడుకొని యుండెనేని పుస్తకములను వ్రాసి జీవించువాడైనను, విషమాచార ప్రవృత్తుడైనను అగును. ఆజ్ఞ (10) స్థానాధిపతి శుభగ్రహమైనను, శుభగ్రహములతో గూడుకొనియున్నను, శుభగ్రహములచేత చూడబడినను, శుభగ్రహాంశమును పొందియున్నను, ఆజ్ఞాధరుడగును. ఆజ్ఞాధిపతి శనితోగూడుకొని అష్టమాధిపతిచేత చూడబడినను, క్రూరాంశయందైనను, క్రూరరాశియందైననున్నను, క్రూరుడైన యజమాని యజ్ఞము నిర్వహించవలసినవాడగును. బుధుడు కర్మస్థానము నందుండె నేని వాణిజ్యశీలుడగును.

చంద్రుడొక్కడే రాహుకేతువులతో గలయక దశమస్థానమైన కర్మరాశిలో యున్నను, కర్మరాశ్యాధిపతి శుభగ్రహసంయుతుడై యున్నను, నాజాతకుడు యజ్ఞయాగాది క్రతువుల నాచరించువాడగును; కర్మరాశ్యాధిపతి లగ్న చతుర్థ సప్తమ స్థానముల యందున్నను, దశమస్థానము శుభగ్రహములతో కలసియుండినను వానికి తలచిన తలంపులన్నియు సిద్ధించును. చంద్రుడు కర్మరాశిని పొందియున్న జాతకునికి కాశీ మొదలగు క్షేత్రయాత్రలు జేయు విభవము గలుగును. అతడే ధనస్థానమందున్న యజ్ఞయాగాదులను నొనర్చువాడగును. కర్మరాశ్యాధిపతి ఉచ్ఛక్షేత్రమునందున్న జాతకుడు రాజమంత్రిగను, స్వక్షేత్ర, యుచ్ఛక్షేత్రములందున్న బలపరాక్రమవంతుడుగానగును. దశమరాశ్యాధిపతి యుచ్ఛక్షేత్రమున యుండి త్రికోణాధిపతులతో గలసియున్న జాతకుడు చక్రవర్తిగనగును. లగ్న, విత్త, శుఖ, కర్మస్థానాధిపతులు వీర్యవంతులైన యెడల జాతకుడు దీర్ఘాయుష్మంతుడును, ధర్మాత్ముడు, రాజాధిరాజై యుండును. లగ్నాధిపతి దశమస్థానమగు మీనరాశిలో యున్న యెడల జాతకుడు రాజ్యాధిపతియు, మంచి గుణశీలములు గలవాడగును.

కర్మస్థానాధిపతి, లగ్నాధిపతి, సప్తమాధిపతిలో శుభగ్రహములు కలసియున్నను, పరస్పర వీక్షణము గలగియున్నను జాతకునికి రాజయోగము గలుగును. బంధుభావపతితో కలసియున్నట్టి యుచ్చాంశలో యున్నను జాతకునికి 42-వ యేట నరవాహన యోగము సంభవించును. చతుర్థ దశమ రాశ్యాధిపతులు తమ యుచ్ఛక్షేత్ర, మిత్రక్షేత్ర, స్వక్షేత్రములను పొందియున్నను లేక కేంద్రస్థానములు శుభగ్రహములతో నిండియున్నను జాతకుడు రాజయోగము గలవాడగును. ధర్మస్థానాధిపతి ధర్మస్థానమందును, కర్మస్థానాధిపతి కర్మస్థానమును పొంది యున్నను లేక పంచమాధిపతి వీక్షణము పొందియున్నను జాతకుడు రాజ యోగమును పొందును. పంచమస్థానాధిపతి పంచమములో యున్నను, పంచమ స్థానమునకు తొమ్మిదవదైన స్థానములో యున్నను, కర్మస్థానాధిపతి ధర్మస్థానము లోనున్నను, ధర్మస్థానాధిపతి ధర్మస్థానమునకు తొమ్మిదవదైన స్థానములోనున్నను జాతకుడు రాజయోగము గలవాడగును. నవమ, దశమ, చతుర్థభావములకు నాయకులు 8-11 స్థానములకు పతులై యున్నచో జాతకుడు యోగమును పొందజాలకుండును. అనగా నాగ్రహసంయోగము వలన యోగభంగము గలుగును.

బుధగ్రహము అంగారకునితో గాని గురునితోగాని కలసియున్న జాతకుడు దేవాలయములు మొదలగునవి నిర్మించు పుణ్యాత్ముడగును. మరియు దశమ రాశి దానికి నాథుడైనవానితో గూడుకొనియున్న జాతకుడు జీర్ణదేవాలయమును మరల

సుద్దానము జేయువాడగును. బుధగ్రహము కీర్తిరాశికి పతియై స్వక్షేత్ర. మిత్రక్షేత్ర. స్వోచ్ఛ క్షేత్రములలో నున్నను. లేక బుధగ్రహ నవాంశలో యున్నను జాతకుడు మంచి కీర్తిమంతుడగును. షష్టరాశ్యాధిపతి కర్మరాశిలోయున్నను. కర్మరాశ్యాధిపతి శనిగ్రహ సంబంధము గలిగియున్నను. కేంద్ర త్రికోణములను పొందియుండినను జాతకునికి దాసదాసీజనులు పుష్కలముగా నుండగలరు. దశమరాశ్యాధిపతి స్వక్షేత్ర. కేంద్ర త్రికోణములను పొందియున్నను. గురుని వీక్షణము లేక సంయోగము గలిగి యున్నను. జాతకుడు సత్కార్యములు జేయువాడగును. దశమస్థానములో గురువుండినను లేక దానిలో చంద్రుడుండినను లేక గురుడు బుధశుక్రులతో కలసియున్నను జాతకుడు ఆభరణ వస్త్రసౌఖ్యములను పొందును. షష్టస్థానాధిపతి దశమ స్థానమందుండి నవమాధిపతి 6-8-12 రాశులలో వసించిన జాతకుడు దుర్వ్యసనమును పొందును. దశమస్థానాధిపతి యుచ్ఛక్షేత్రమును పొంది గురునితో గూడియున్నను. నవమ రాశ్యాధిపతి దశమస్థానములోనున్నను. జాతకుడు మానవంతుడు, ఐశ్వర్యవంతుడు, మిక్కిలి ప్రతాపవంతుడునగును.

లగ్నాధిపతి కర్మస్థానమునందున్నను. కర్మరాశ్యాధిపతి లగ్నమందున్నను కర్మలగ్న రాశ్యాధిపతులు యిరువురు కేంద్రములో యున్నను జాతకుడు అదృష్టవంతుడు సుఖజీవనము చేయువాడగును. కర్మరాశియందు యేగ్రహము లేక యుండినను, యే గ్రహముయొక్క వీక్షణము లేకయుండినను జాతకుడు దరిద్రుడగును. దశమ రాశ్యాధిపతి రాశిలో సూర్యగ్రహముయున్నను. జాతకుడు పుణ్య యాత్రలు సేవించువాడగును. దశమస్థానములో శనియున్న జాతకునికి సన్యాసియోగము సంభవించును. లగ్నాధిపతి, శని వీక్షణము పొంది యితర గ్రహ వీక్షణము లేకున్నను. లగ్నాధిపతి దుర్బలుడైయున్నను జాతకునికి సన్యాసి యోగము గలుగును సన్యాసి యోగము నిచ్చెడి గ్రహము రాహువుతో గూడియుండి క్రూర గ్రహము యొక్క అంశను పొందియున్నను, లేక గుళికగ్రహముతో కలసి యున్నను, జన్మలగ్నము శుభగ్రహములచే కూడిక లేకున్నను జాతకునికి సన్యాస యోగము వైకల్యముల చేత తప్పిపోవును. బుధుడు దశమ స్థానమందున్నను, దశమ రాశ్యాధిపతి బలవంతుడైన యున్నను. లేక జలగ్రహయంశలను పొందియున్నను జాతకునికి గంగాస్నానము లభించును. లగ్నమునకు దశమస్థానము మీనరాశిగా యున్నను. చంద్రుని సంబంధము గలిగియున్నను. కన్యా వృషభములకు శుక్రగ్రహ సంబంధమున్నను జాతకునికి గంగాస్నానము లభించును. లగ్నాధిపతి బుధుడై యుండి శుభగ్రహముల యొక్క నవాంశన్ను పొందియున్నను జాతకుడు ప్రజలపై అధికారము జేయు దండధరుడై యుండును.

ఆజ్ఞాస్థానమున సూర్య అంగారకులు కలసియున్నను. ఆజ్ఞాస్థానాధిపతి కేంద్రమును పొందియున్నను జాతకుడు ప్రజలపై అతిక్రూరమైన ఆజ్ఞలచే నధికారము జేయు వాడగును. దశమస్థానాధిపతి కేంద్రములను జేరియున్నను, లేక కేంద్రములలోని గ్రహములచే వీక్షింపబడుచున్నను లేక శుభ గ్రహరాశిలోనున్నను లేక శుభగ్రహముల నడుమనున్నను జాతకుడు సౌమ్యములగు ఆజ్ఞలవలన ప్రజలపైనధికారము జేయుచుండును. కర్మస్థానాధిపతి గురుని సంయోగమును పొందియున్నచో జాతకుడు మహారాజుల ద్వారా ధనప్రాప్తి గలవాడగును. ఆ

బృహస్పతియే శని సంయోగమును పొందియున్నచో శూద్రుల మూలమున ధనప్రాప్తి నొందెడివాడగును. అతడే రాహుగ్రహ సంయోగము నొందిన హీనజాతుల మూలమున ధనలాభము పొందును. దశమ రాశ్యాధిపతి కళత్ర రాశ్యాధిపతితోగాని, శుక్ర గ్రహముతో గాని కూడుకొని యున్నచో జాతకుడు స్త్రీల ధనము లభించు వాడగును. కళత్ర స్థానమునందు సూర్యగ్రహమున్న జాతకునికి మేధా సంపద, శౌర్యప్రతాపములు, యశస్సు, పుత్రులు, సంపదగలుగును. దశమరాశిలో సూర్యుడుండి పాపగ్రహ వీక్షణము గలిగియున్నను, శత్రు స్థానముల నున్నను, జాతకునికి మరణము నిచ్చెడి వాడగును. అంగారకుడు దశమ స్థానములోయున్న యెడల జాతకునికి ధైర్యము, శౌర్యము, ప్రతాపము, ధనద్రవ్యాదులు, పుత్రులు, సౌఖ్యము గలుగును. అంగారకుడు దశమస్థానమునందుండి పాపగ్రహ వీక్షణము పొందియున్న జాతకునికి శౌర్యము చూపవలసిన పనులలో విఘ్నములు గలుగును.

బృహస్పతి దశమస్థానము నందున్న జాతకుడు గ్రామాధికారి యగును లేక ధండనాయకుడుగానగును. శనిగ్రహము దశమస్థానముందుండి పాపగ్రహ వీక్షణము పొందియున్న జాతకుడు శత్రువిరోధమును, గొప్ప మాతలను పొందును. రాహుగ్రహము కర్మరాశిని పొందియున్న జాతకుడు శూల రోగియును, మ్లేచ్ఛుల మూలమున ధనద్రవ్యాదుల నార్జించువారును, దుష్టస్వభావము గలవాడగును. కర్మస్థానమందు బుధ, చంద్ర, శుక్ర గ్రహములలో నేదేని యున్నను, రాహువుతో సంయోగము గలిగినను జాతకుడు పై ఫలములు గలవాడై యుండును. ఇది చండాల యోగ మనబడును. ఇట్టి యోగమున పుట్టిన జాతకుడు స్వకులాచార శూన్యుడై యుండును. దశమ స్థానాధిపతి సప్తమములో యున్నను, శనిగ్రహము అంగారకునితో గలసియందున్నను, శని వీక్షణము పొందియున్నను జాతకుడు కారణాంతరములచే శిరచ్ఛేదమును పొందును.

దశమస్థానాధిపతి పాపగ్రహముతో సంబంధమొందియున్నను లేక దశమాధిపతి పాపవర్గు లేక క్రూరషష్ఠ్యంశనందున్న జాతకుడు సిగ్గుమాలిన వాడగును. దశమస్థానాధిపతి బలహీనుడై పాపగ్రహముతో సంబంధమొందియున్న జాతకుని పనులన్నియు విఘ్నమగును. బుధ గురులు పాపస్థానములైన 6-8-12 స్థానముల యందుండి పాపగ్రహములచే వీక్షించబడుచున్న జాతకుని ఫ్యాక్టరీ మొదలగు పనులు చెడిపోవును. దశమస్థానమున పాపగ్రహములున్నను, లేక దశమాధిపతి పాపస్థానములైన 6-8-12 స్థానములయందున్న జాతకుని పనులన్నియు విఘ్నమగును.

11. లాభభావము

లగ్నము నుండి పదుకొండవ యింటిని యేకాదశ స్థానమనియు, ఆయ స్థానమనియు, లాభస్థానమనియు నామములు గలవు. ఈ స్థానమును బట్టి జాతకుని యొక్క ధనార్జన హెచ్చుతగ్గులను, న్యాయాన్యాయములను తెలుపును.

లాభస్థానాధిపతి ధనరాశిలోయున్నను లేక ధనస్థానాధిపతి కేంద్ర మందున్నను గురు వీక్షణము పొందియున్నను జాతకుడు అధికమైన సంపద ధనము గలవాడగును. సూర్యుడు మొదలగు గ్రహములు వరుసగా లాభరాశిని, స్వోచ్ఛ క్షేత్రమును, మిత్రక్షేత్రమును చేరియున్న జాతకుడు పేరుప్రతిష్ఠలు గల వాడుగను ధన, వస్తువాహనములు గలవాడుగను, విద్యావంతుడునగును. ఏకా దశాధిపతి ఆయ స్థానమునందు బలవంతుడై యుండినను, ధనరాశ్యాధిపతి జలరాశిలో గాని లేక జలరాశిగ్రహము యొక్క నవాంశలోయున్నను, లగ్నము జలరాశిగా యున్నను లేక జలగ్రహమే ఆ లగ్నమునకు నాథుడై యున్నను జాతకుడు ద్వీపద్వీపాంతరముల నుండి సమృద్ధిగా వస్తువాహనములు నార్జించువాడగును. దశమస్థానమున గురుడున్నను, లేక యేదేని శుభగ్రహమున్నను, దశమరాశ్యాధిపతి శుభగ్రహ సంబంధము గలవాడై యున్నను, లేక శుభగ్రహ మధ్యమును పొందియున్నను, జాతకుడు ఇంగితజ్ఞుడును సన్మానవంతుడునగును. ఏకాదశస్థానాధిపతి లాభరాశిలోయున్నను, గురుడు శుక్రునితో గలసి యున్నను, జాతకుడు ధన ద్రవ్య ధాన్యాదులు గలవాడగును. లాభరాశ్యాధిపతి కేంద్ర త్రికోణములను పొందియుండి శుభగ్రహ సంయోగము గలిగి బలవంతుడై యున్నను లేక యేదేని శుభగ్రహ సంయుతుడై యున్నను జాతకుడు విశేష ఆదాయము గలవాడగును.

ఏ భావకారకుడగు గ్రహమైనను ఆయస్థానమునందును, స్వోచ్ఛ క్షేత్ర మిత్రక్షేత్రములందును, మూలత్రికోణములయందు నుండుట గలుగునో నా భావకారక గ్రహము ద్వారా జాతకునికి ధనప్రాప్తి గలుగును. ఆయస్థాన స్వోచ్ఛక్షేత్ర మిత్రక్షేత్ర మూల త్రికోణములందు సూర్యుడున్న యెడల జాతకునికి తండ్రి సంబంధము వలన ధనప్రాప్తియు, చంద్రుడున్న తల్లి సంబంధమున ధన ప్రాప్తియు, అంగారకుడున్న అన్నదమ్ముల సంబంధము వలన పరాక్రమము ద్వారా ధనార్జనోపాయము లభించుటయు, బుధగ్రహమున్న మేనమామలు మొదలగు వారి ద్వారాగాని, వ్యాపారదశల మూలమున గాని, వేదవిద్యాదుల వలన గాని యజ్ఞయాగాదుల ద్వారా గాని ధనాదాయము లభించుటయు, గురుడున్న కుమారుల ద్వారా వెండి, బంగారు, ధనప్రాప్తి గలుగుటయు, శుక్రుడున్న స్త్రీ మూలమునరజత స్వర్ణాదులు, వెండి ముత్యములు ఆర్జించుట, సమస్త కళలయందు సమస్త శాస్త్రముల యందు నేర్పు నార్జించుట, సంగీత నృత్యాది విద్యల మూలమున ధనము నార్జించుటయు, శని గ్రహమున్న, భృత్యులు మొదలగువారి ద్వారా దానాదులను స్వీకరించి ధనము నార్జించునట్టి వాడుగ నగును.

లాభస్థానమునందు రాజగ్రహ వీక్షణము పొంది యున్నను, జాతకుడు రాజుల సొమ్ము వెచ్చించు వాడగును. లాభరాశిలో వైశ్యగ్రహమున్న జాతకుడు వైశ్యుల నుండి ధనము నార్జించు వాడగును, వైశ్యుల ధనము వెచ్చించు వాడుగనగును. లాభస్థానమందు శూద్రగ్రహమున్న జాతకుడు శూద్రుల ద్వారా ధనమార్జించు వాడుగను, శూద్రుల ధనమును వెచ్చించు వాడుగ నుండును. లాభరాశిలో బ్రాహ్మణ గ్రహమున్న జాతకుడు బ్రాహ్మణుల ద్వారా ధనమార్జించు వాడుగను, బ్రాహ్మణుల ధనమును వెచ్చించు వాడుగను యుండును. లాభ

స్థానమున గురుడున్నను, ధనరాశిలో చంద్రుడున్నను, భాగ్యరాశిలో శుక్రుడున్నను, జాతకుడు మంచి ఐశ్వర్యము గలవాడగును. సప్తమాధిపతి లాభరాశిలో నుండి, లాభ రాశ్యాధిపతి సప్తమములో నున్న జాతకునికి వివాహమైనది మొదలు బహు భాగ్యయోగము గలుగును. తృతీయస్థానమైన ధైర్యరాశికి పతియైనవాడు లాభరాశిలో యుండి, లాభాధిపతి మూడవదైన భ్రాతృస్థానములో నున్న యెడల జాతకుడు భ్రాతృవర్గము ద్వారా ధనప్రాప్తి ఆభరణాధి లాభములను పొందువాడుగ నగును.

శుభగ్రహములు లాభస్థానము నందున్నయెడల శుభమార్గమున ధనము లభించుననియును. పాపులు లాభస్థానము నందుండి రేని పాపకార్యముల మూల ముగ ధనము లభించు ననియును తెలియనలయును. లాభస్థానమునందున్న గ్రహము సర్వబలములు కలవాడయ్యేనేని యాతడు భూషణాంబర వధూభోగాది విద్యాధికుడగును. ధనలాభాధిపతులు తనుస్థానాధిపతికి యిష్టగ్రహములై రేని ధనము కలుగగా సత్కర్మములను చేయు ననియును, దానాదులను చేయు ననియును తెలియ వలయును. లాభస్థానము నందున్న గ్రహము బలరహితమైనదై యుండి నీచాదీ వర్గములను పొందెనేని రేకాయోగము కలుగును. అనగా ప్రతిదినము భిక్షాటనము చేసి జీవించునని తెలియవలెను.

లాభస్థానమునందు సూర్యుడైనను చంద్రుడైనను, నివశించియున్న యెడల రాజాశ్రయముననో, రాజతుల్యమైన యాశ్రయముననో, కుజుడు లాభస్థానము నందుండెనేని, మంత్రతత్వకృషి క్రియాదుల వలనను, బుధుడు లాభస్థానము నందుండెనేని విద్యాబంధుసుతుల వలనను, గురుడు లాభస్థానము నందుండెనేని నిజాచారము వలనను, శుక్రుడు లాభస్థానము నందుండెనేని కుత్సిత వృత్తి వలనను, ధనమును పొందును. లాభాధిపతి లగ్నమునకు కేంద్రకోణముల యందుండగా లాభస్థానము నందు పాపగ్రహములుండి తుంగాది రాశ్యాంశలను స్వమిత్ర స్థానములను పొంది రేని ధనవంతుడగును. ఆయా కారకగ్రహములకు గల బలాబలాదులను విచారించియు వారి వారి దశాంతర్దశలయందు ఫలమును చెప్పవలయును.

నవమాధిపతి లేక యేకాదశాధిపతి శుభగ్రహముచే వీక్షించబడినను. లేక వానితో సంబంధమొందిన జాతకుడు తన తండ్రి కంటే వృద్ధి యందుండును. పంచమ స్థానాధిపతి యేకాదశ స్థానమునందుండి, యేకాదశస్థానాధిపతి ఉచ్ఛ యందున్ననూ లేక మిత్ర క్షేత్రమునందున్న జాతకునికి మంచి భార్య, యోగ్యత గల సంతానము గల్గును ద్వితీయ స్థానమున యేకాదశాధిపతియుండి, ద్వితీయాధిపతి కేంద్రముననూ, గురుడు యేకాధశస్థానమునందున్న జాతకుడు యెక్కువ లాభము సంపాదించు కొనువాడగును. యేకాదశాధిపతి కేంద్రమునందుగాని లేక పంచమ స్థానము నందుగాని లేక నవమ స్థానమునందుగాని యుండి, యేకాధశ స్థానము యొక్క పాపగ్రహముచే వీక్షించబడకున్న జాతకుడు యెక్కువ సంపదలు గల్గి యుండును. ద్వితీయ, ఏకాదశాధిపతులు కేంద్రముల యందుండి పరివర్తన చెంది యున్న జాతకుడు యెక్కువ సంపదగల్గి యుండును. ఏకాదశస్థానమునగాని శుభ గ్రహముల మధ్యయుండియేకాదశాధిపతి పారవతాంశయందున్న జాతకుడు యెక్కువ ధనము గల వాడగును. ఏకాదశాధిపతియున్న స్థానము యొక్క అధిపతి

శుభగ్రహముల మధ్య యుండినను లేక శుభగ్రహములచే వీక్షించబడిన జాతకునికి యెక్కువ సంపద గల్గును. ఏకాదశ స్థానాధిపతియున్న నవాంశాధిపతి శుభుడై ద్వితీయ స్థానాధిపతితో వీక్షించబడుచున్న జాతకునికి యెక్కువ సంపద గల్గి యుండును. ఏకాదశాధిపతి యున్న ద్రేక్కాణాది పతిశుభుడై దశమాధిపతితో వీక్షించ బడుచున్న జాతకునికి యెక్కువ సంపద గల్గియుండును.

ఏకాదశాధిపతి పాపగ్రహములతో సంబంధమొందియున్న జాతకుడు తన ఆస్తిని పోగొట్టుకొనును. ఏకాదశస్థానమునగాని. లేక ఏకాదశాధిపతిపాపియైనను. లేక యేకా దశ స్థానము పాపులతో సంబంధమొందియున్న జాతకుడు తన ఆస్తినిగాని సంపదను గాని గోల్పోవును. తృతీయస్థానాధిపతి. యేకాదశాధిపతి బలము గల్గి యుండి శుభగ్రహములచే వీక్షించబడుచున్న జాతకుడు కర్ణాభరణములు పొంద గలడు. తృతీయ ఏకాదశ స్థానములు పాపగ్రహములచే వీక్షించబడుచున్నను లేక వానిచే సంబంధమొందియున్న జాతకుడు చెవిటివాడగును. కర్ణ సంబంధమైన విషయములను తృతీయ లేక యేకాదశాధిపతుల వలన విచారించవలెను. తృతీయ, యేకాదశాధి పతులు శుభగ్రహ సంబంధమొందియున్న కర్ణము సౌఖ్యముగా యున్నట్లు గ్రహించవలెను. యేకాదశాధిపతి పాపగ్రహ సంబంధమొందియున్న జాతకుడు కర్ణరోగముతో యున్నట్లు గ్రహించవలెను.

ఏకాదశాధిపతి కేంద్రముననుండి శుభగ్రహముచే వీక్షించబడుచున్ననూ. లేక శుభాంశ యుందున్న జాతకునికి పెద్దవాడైన అన్నయుండును. ఏకాదశాధిపతి బలహీనుడై యున్న జాతకునికి పెద్దవాడైన అన్నయుండడు. పురుషగ్రహముతో సంబంధ మొంది చరరాశియైన అంశయందు ఏకదశాధిపతియున్న జాతకునికి జన్మించిన శిశువు పురుషుడుగా యుండును. అట్లుగాకున్న జాతకునికంటె పెద్దదైన శిశువు స్త్రీయై జాతకుని అక్కయైయుండును. ఏకాదశాధిపతియున్న స్థానము సరిలేక సమ సంఖ్య గలదియైనను. లేక సరి అంశయై. లగ్నమునందు శుభగ్రహముండి. శుభ గ్రహముచే వీక్షించబడుచున్న జాతకునికి యిద్దరు అన్నలుండెదరు.

ఏకాదశస్థానము రవితో సంబంధమొందియున్నను. లేక వీక్షించబడు చున్నను లేక రవి వర్గునందున్న జాతకుడు రాజులవల్లగాని. లేక జంతువుల వలన గాని జాతకుడు సంపదను సంపాదించును. ఏకాదశస్థానము చంద్రవర్గుయై చంద్రునితో సంబంధమొందిగాని లేక చంద్రునితో వీక్షించబడి గాని యున్న జాతకుడు నీటి సంబంధమైన వస్తువులు ద్వారా సంపదను పొందును. వానికి స్త్రీ జనము, గుఱ్ఱములు, యేనుగులు యెక్కువగాయుండును. అదే క్షీణ చంద్రుడైన జాతకుడు, వాని అన్నిటిని గోల్పోవును. ఏకాదశ స్థానమునందు కుజుడున్నను లేక వీక్షించు చున్న జాతకుడు అనేక ప్రమాణములు చేయుచుండును. ప్రమాదమైన మొండిపనులతో తీరిక లేనివాడుగా యుండును. చేతిపనులలో నిపుణుడును, బంగారు ఆభరణములు, రత్నముల సంపద గలవాడుగా నుండును.

ఏకాదశస్థానము గురు వర్గునందుండి, గురువీక్షణ గల్గియున్నను, లేక వానితో సంబంధమొందియున్న జాతకుడు యజ్ఞములు చేయువాడును, పెద్దవారిని అనుసరించి పోవువాడును, గొప్పకుటుంబమున జన్మించినవాడును, ప్రభువులతో పోషించబడు వాడుగా యుండును. ఏకాదశస్థానము శుక్రవర్గునందున్ననూ, లేక

శుక్రుడు అందున్నను, లేక శుక్రునిచే వీక్షించ బడినను జాతకుడు వ్యభిచారుల చేత లేక బయట వ్యాపారము వలన మంచి ముత్యములు, వెండి, బంగారము మొదలగు సంపదలను సంపాదించును. ఏకాదశస్థానము శని వర్గునందుండి, శని వీక్షించ బడుచున్ననూ లేక వానితో సంబంధమొందియున్న జాతకునికి చిక్కిన పశువులు, గుఱ్ఱములు, యేనుగులు గలిగియుండుట, తన గ్రామ పట్టణవాసులచే గౌరవింపబడును, ఏకాదశ స్థానము రాహు వర్గునందున్ననూ, లేక రాహువు యేకాదశ స్థానము నందున్ననూ లేక ఆస్థానమును వీక్షించుచున్న జాతకుడు అన్ని వైపులనుండి లాభము పొందును అన్ని గ్రహములు యేకాదశ స్థానమును వీక్షించుచున్న జాతకుడు పై ఫలములనే పొందగలడు.

ఏకాదశ స్థానాధిపతి స్వక్షేత్రము, కేంద్రము, నవమ స్థానము లేక ఉచ్ఛ స్థానము లేక అంశ లేక సూర్యాంశయందున్న జాతకుడు మంచి లాభమును పొంద గలడు. ఏకాదశాధిపతి ద్వితీయ స్థానము నందును, ద్వితీయాధిపతి కేంద్రమునను, గురుడు యేకాదశ స్థానము నందున్న జాతకుడు అధిక లాభమును పొందగలడు. ఏకాదశ స్థానాధిపతి శుభగ్రహ సంబంధిమొంది కేంద్రము లేక కోణము నందున్న జాతకుడు తన 37 వ యేట 6000 శవర్ణ బంగారము పొందగలడు. నవమ స్థానమున గురుడున్నను, లేక యేకాదశ స్థానము నందు గురు చంద్రులున్న జాతకుడు ధాన్యము, సంపద, ఆభరణములు, రత్నములు గలవాడగును. లగ్న స్థానమున యేకాదశ స్థానాధిపతియున్న, లగ్నాధిపతి యేకాదశ స్థానము నందున్న జాతకుడు తన 33 వ యేట 1000 సవర్ణ బంగారము పొందగలడు. ద్వితీయా ధిపతి యేకాదశ స్థానమునను, యేకాదశాధిపతి ద్వితీయ స్థానము నందున్న జాతకుడు వివాహానంతరము గొప్ప అదృష్టము పొందగలడు. తృతీయాధిపతి యేకా దశ స్థానమునను, యేకాదశాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు తన సోదరుని ద్వారా ఆభరణములు, అధిక లాభమును పొందగలడు.

ఏకాదశ స్థానము మేషరాశియై యున్న జాతకుడు జంతువులు, ప్రభుత్వము, విదేశముల నుండి లాభమును పొందగలడు. ఏకాదశ స్థానము వృషభ రాశి యైయున్న జాతకుడు గొప్ప హోదాగల పెద్దలనుండి లాభము పొందగలడు. స్త్రీలు, మంచి ప్రజలు, భూములు, ధనము వడ్డీ కిచ్చుట వలన లాభము పొంద గలడు. ఏకాదశ స్థానము మిథునరాశియై యున్న జాతకుడు పేరు ప్రతిష్టలు గల్గి స్త్రీలకు నచ్చిన వాడుగను, మంచి వస్త్రములు, వస్తువులు, వాహనములు గల వాడుగాయుండును. ఏకాదశ స్థానము కర్కాటక రాశియై యున్న జాతకుడు మంచి స్త్రీలను ఆకర్షించును. వ్యవసాయము, శాస్త్రజ్ఞానము వలన ధనము ఆర్జించును. మంచి మనుష్యులకు సహాయము చేయువాడుగా యుండును. ఏకాదశ స్థానము సింహరాశియై యున్న జాతకుడు అభిశంసన వల్ల అసౌఖ్యము. ఏనుగులను పట్టుటకు చంపుటకు పరదేశమునకు పోవు వాడగును. ఏకాదశాధిపతి కన్యారాశియై యున్న జాతకుడు పాపపు పనులు, మోసము, తెలివి గల మాటలు, మంత్రవిద్య వలన లాభము పొందువాడగును.

ఏకాదశ స్థానము తులారాశియై యున్న జాతకుడు తన ప్రియ మిత్రుని వలన మరియు వ్యాపారస్తుని వలన ధనమార్జించును. గౌరవనీయులకు సేవ

జేయుట వలన మంచి ప్రతిష్టను పొంది నాయకుడగును. ఏకాదశ స్థానము వృశ్చిక రాశియై యున్న జాతకుడు వేదములు, శాస్త్రముల యందు అతిశయించి, వాని జ్ఞానము వలన లాభము సంపాదించును. ఏకాదశ స్థానము ధనుస్సు రాశియై యున్న జాతకుడు ప్రభుత్వము వలన గుఱ్ఱముల వలన, సేవచేయుట వలన లాభము పొందును. ఏకాదశ స్థానము మకర రాశియైయున్న జాతకుడు నావలు, నావికా యానము వలన, ప్రవీణత, అనుభవము, స్నేహము, ధర్మము, పేరుప్రతిష్టల వలన లాభము పొందును. ఏకాదశ స్థానము కుంభరాసియై యున్న జాతకుడు నావికా వ్యాపారము, ప్రభుత్వ పనిపై విదేశయానము చేసి ధనలాభము పొందును, అమిత ఖర్చు చేయువాడగును. ఏకాదశ స్థానము మీన రాశియై యున్న జాతకుడు అనేక విధముల ధనమార్జించును. సభల ఆహ్వానములచే గౌరవించబడును. జాతకునికి మిత్రలుండెవరు.

ఏకాదశాధిపతి లగ్నమునందున్న జాతకుడు అదృష్టము, అందరిని ప్రేమించుట మేధావి. మంచి స్వభావము, మంచి సంతానము, ప్రభుత్వ బహుమతులు పొందుచుండును. ఏకాదశాధిపతి ద్వితీయస్థానమునందున్న జాతకుడు యొక ఉద్యోగము నందు గూడ నిలకడ లేనివాడగును. కొద్ది సౌఖ్యముగల వాడగును. ఏకాదశాధి పతి పాపగ్రహముతో సంబంధ మొందియున్ననూ లేక లాభాధిపతి పాపియైననూ జాతకుడు చోరుడగును. అయితే ఏకాదశాధిపతి శుభగ్రహముతో సంబంధమొంది యున్న జాతకుడు వృద్ధి జెందుచూ యెక్కువ కాలము జీవించును. లాభాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు తన సోదరులు, బంధువులు, స్నేహితులతో సౌఖ్యముగా యుండును. ధనము గల వాడును, సహాయము చేయువాడుగా యుండును. ఏకాదశాధిపతి నాల్గవ స్థానము నందున్న జాతకుడు యెక్కువ కాలము జీవించు వాడును, ఉదారుడును, లాభము గల మంచిపనులు చేయు వాడును, కనికరము గలవాడుగా యుండును. ఏకాదశాధి పతి పంచమ స్థానమునందున్న జాతకుడు సవతి తల్లిపై ప్రేమ గలవాడును, సౌఖ్యము, మెత్తని స్వభావము గల వాడగును. పాపగ్రహము పంచమ స్థానము నందున్న జాతకుడు అ సౌఖ్యమును పొందును. ఏకాదశాధిపతి షష్ఠస్థానము నందున్న జాతకుడు ఆనంద కరమైన, తెలివిగల, పేరుప్రతిష్టలు గలవారితో సహవాసము చేయును. విదేశములలో నివసించవచ్చును. జాతకుడు మరణమునకు, చోరులకు భీతిచెందును.

ఏకాదశాధిపతి సప్తమ స్థానమునందున్న జాతకుడు క్రోధస్వబావము గల వాడును, అధిక సంపదగలవాడును, చాలాకాలము జీవించు వాడును, మంచి స్వబావము గల వాడగును. అందు పాపగ్రహమున్న జాతకుడు రోగముతో బాధపడువాడుగా యుండును. అందు శుభగ్రహమున్న మంచి సౌఖ్యవంతుడై యుండును. ఏకాదశాధిపతి పాపియై అష్టమ స్థానమునందున్న జాతకుడు అనేక రోగములచే బాధపడు వాడును, శత్రువులతో ద్వేషము గలుగజేయువాడుగా నుండును. ఏకా దశాధిపతి నవమస్థానము నందున్న జాతకుడు వేదములు, శాస్త్రముల యందు మంచిజ్ఞానము గలవాడును, ధర్మమార్గములకు పేరు ప్రతిష్టలు గలవాడును, గురు దైవము నందు భక్తి గలవాడుగా యుండును. అది పాపగ్రహమై యుండి నవమ స్థానము నందున్న జాతకునికి బంధువర్గము విరోధమగును.

ఏకాదశాధిపతి రాజ్యస్థానము నందున్న జాతకునికి బంధువర్గము విరోధమగును. ఏకాదశాధిపతి రాజ్యస్థానము నందున్న జాతకుడు తనతండ్రిపై ద్వేషము గల వాడగును. అయితే తల్లిని ప్రేమించు వాడును. ధనము, ప్రతిష్ఠగల వాడుగా యుండును. ఏకాదశాధిపతి స్వక్షేత్రమునందున్న జాతకుడు దీర్ఘాయుష్యము గల వాడును, ఆరోగ్యమైన శరీరము గలవాడును, వాహనములు, వస్త్రములు మంచి సహచరులు గల వాడగును. ఏకాదశాధిపతి ద్వాదశస్థానము నందున్న జాతకుడు చోరత్వము, నిలకడ లేని వాడును, గర్వము, సంపద, లోగుట్టు గల్గి యితరులకు హానిజేయు వాడుగా యుండును.

ఏకాదశ స్థానమును రవి వీక్షించుచున్న జాతకుడు కావలసిన దెల్లా పొంద గల్గును. అయితే జాతకుడు రోగముగలవాడై సంతానము గోల్పోవును. తెలివి గలవాడై సేవచేయుచు ప్రాకులాడుచుండును. ఏకాదశస్థానమును చంద్రుడు వీక్షించు చున్న జాతకుడు అన్ని విధముల లాభము సంపాదించును. రోగము శమించును. సంపద వృద్ధియగును. మచ్చిక చేయబడిన జంతువులుండును. ఏకాదశస్థానమును కుజుడు వీక్షించుచున్న జాతకుడు దీర్ఘకాలము జీవించువాడును, భార్యరక్తస్రావము పొందునదిగను యుండును. తృతీయ స్థానము సమానరాశియైన జాతకుడు బలసిన వారుగా యుండును. వాహనములుగల్గి కుమారునితో సౌఖ్యముగా యుండును. ఏకాదశి స్థానమును బుధుడు వీక్షించుచున్న జాతకుడు అదృష్టము, తనకున్న ఆస్తితో సౌఖ్యము, విజ్ఞానశాస్త్రములలో ప్రవీణత, గొప్పగా గౌరవించబడుట, అనేక మంది కుమార్తెలు గలవాడగును. ఏకాదశ స్థానమును గురుడు వీక్షించుచున్న జాతకుడు దీర్ఘకాలము జీవించువాడును, ధనసౌఖ్యము, భార్య, కుమారుడు, రోగము లేని జీవితము, చేపట్టిన పనియందు విజయము, ప్రకాశించు శరీరము వాడుగా యుండును. ఏకాదశస్థానమును శుక్రుడు వీక్షించుచున్న జాతకుడు సంపదవృద్ధి, సౌఖ్యము, గ్రామాధిపత్యము, పూర్వాచారము పాటించుచూ పూర్వులు చేయుపనినే చేయుచూ బంధువర్గమును పోషించుచుండును. ఏకాదశ స్థానమును శని వీక్షించుచున్న జాతకుడు చోరులద్వారా లాభము పొందును. నల్ల ధాన్యముతో లాభము పొందుచూ కుమారునితో సౌఖ్యముగా యుండును. ఏకాదశస్థానమును రాహువు వీక్షించుచున్న జాతకుడు దీర్ఘకాలము జీవించువాడును, తన సౌఖ్యము కొరకు యెల్లప్పుడు ప్రాకులాడువాడును, ప్రభుత్వము వలన లాభము పొందుచుండును.

12. వ్యయభావము

లగ్నము నుండి పన్నెండవ స్థానమునకు ద్వాదశ స్థానమనియు, వ్యయస్థానమనియు రిపుస్థానమనియు నామములు. ఈ స్థానమును బట్టి జాతకుని యొక్క ధన వ్యయము విశేషముగా నుండునా లేక తక్కువగా యుండునా అను విషయములను, దుర్వ్యయమా లేక సద్వ్యయమాజేయునా అను విషయములను, జాతకుడు వుత్తమ లోకమును పొందనా లేక నరకము ప్రాప్తించునా అన్న విషయములను తెలుసు కొనవచ్చును.

వ్యయస్థానాధిపతి పాపపు రాశులలో నున్నను, వ్యయస్థానము పాప గ్రహములతో జేరియున్నను, లేక పాపగ్రహ వీక్షణము గలిగియున్నను, అట్టి యోగము గల జాతకుడు స్వదేశభ్రష్టుడై పరదేశముల యందు ప్రాకులాడవలసిన

వాడగును. వ్యయస్థానాధిపతి శుభస్థానముల యందున్నను, శుభగ్రహ వీక్షము పొందినను జాతకుడు స్వదేశముననే సంచరించువాడగును. వ్యయస్థానమున పాప గ్రహములున్న జాతకుడు వివాదశీలుడును, శుభగ్రహములున్న త్యాగశీలుడు నగును.

వ్యయస్థానాధిపతి క్రూర గ్రహరాశులలో యున్న యెడల జాతకుడు అత్యంత కష్టములు ననుభవించుట, సంపదల గోల్పోవుట, ధనహాని గలుగుట, పశువులు మొదలైనవి నశించుట, కృష్యాదులు చెడిపోవుట మొదలగు దుష్ఫలములు సంభవించును. శుభగ్రహములకు ఉచ్చక్షేత్రముగా వ్యయభావమున్నను, శుక్ర వీక్షణము పొందియున్నను, వ్యయాధిపతి స్వోచ్చక్షేత్రము నందున్నను జాతకుడు స్వర్గమును పొందువాడగును. గురు, శుక్ర, బుధులు నా వ్యయరాశిలో యున్న యెడల జాతకుడు వాహనప్రాప్తినొందును. వ్యయస్థానము శుభగ్రహ సంయోగము పొంది యున్నను. వ్యయస్థానాధిపతి శుభగ్రహములతో గూడి యున్నను జాతకునికి ఆసన విభవములు గలుగును. వ్యయనాధుడు లగ్నములో లగ్ననాథుడై యున్నను, జాతకునికి ధనము పెట్టుబడి పెట్టి పనిచేయుట వలన ధనక్షయము సంభవించును. నవాంశమునకు శుభగ్రహము యేదియైనను నాథుడిగా నుండి శుభగ్రహ వీక్షణము గలిగియున్న జాతకుడు ధర్మకార్యములు జేయుట వలన ధనక్షయము పొందును.

లాభస్థానాధిపతియు, ధనస్థానాధిపతియు, లగ్నస్థానాధిపతి మిత్ర గ్రహములుగా నున్నచో జాతకుని ద్రవ్యమంతయు దేవతా వినియోగమునకు బ్రాహ్మణ సంతర్పణములకు, చెరువు, బావులు మొదలగునవి నిర్మించుటకు విని యోగించబడును. చతుష్పాత్తులకు నాయకుడైన గ్రహము వ్యయస్థానములో యున్నను, లేక చతుష్పాత్తుల నాయకుని రాశిలోనే యున్నను జాతకునికి చతుష్పా జంతువులు అనగా ఆవులు, యెద్దులు మొదలగు పశుధనము నశించును, వ్యయస్థానాధిపతి శనితో గూడియుండి అంగారకుని వీక్షణము గలిగియున్న జాతకుని ద్రవ్యమంతయు అధర్మ కార్యములకు నశించును.

ద్వాదశ స్థానము చరగృహమైనను, దుస్స్థానాధిపతి చరరాశియందున్నను, నానాదేశముల యందు సంచరించు వాడగును. ద్వాదశస్థానమును శని చూచినను ద్వాదశస్థానమునందు శనియున్నను, నానాదేశముల యందును తప్పక సంచరించు వాడగును. ద్వాదశస్థానమునందు శుభగ్రహమున్నను, ద్వాదశాధిపతి శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధము కలవాడై యున్నను, ద్వాదశాధిపతి బలరహితుడై శత్రు నీచరాశుల యందున్నను, జాతకుడు ధనవ్యయము లేనివాడగును. ద్వాదశ స్థానము నందున్న గ్రహము బలరహితమైనదై యుండగా ద్వాదశాధిపతి బల సహితుడై యుండెనేని ధననాశ మగును. ద్వాదశస్థానమునందు మిశ్రగ్రహము లుండినేని మిశ్రవ్యయము కలుగును. ద్వాదశస్థానమునందు ఏ జాతిగ్రహము లుండునో ఆజాతి మూలకముగ ధననాశ మగును. ద్వాదశస్థానమునందు స్త్రీ గ్రహ ములున్న యెడల స్త్రీ మూలకముగా ధననాశమగును. శత్రుస్థానాధిపతి మిత్రస్థానము నందుండెనేని మిత్రుల మూలకముగా ధననాశ మగును.

ద్వాదశస్థాన ద్వాదశాధిపతులకు శుభత్వము వచ్చియుండెనేని త్యాగియు, కృషికుడును, ధార్మికుడును అగును. పాపత్వము వచ్చియుండెనేని వివాద శీలుడును, నేత్రరోగము కలవాడును అగును. ఉచ్చస్వమిత్ర శుభ గ్రహసంబంధము

కలిగియుండెనేని పరోపకారమును చేయువాడగును. సూర్యుడైనను క్షీణచంద్రుడైనను ద్వాదశము నందుండెనేని రాజులచేత ధననాశమగును. అంగారకుడు ద్వాదశ స్థానము నందుండి బుధునియొక్క దృగ్యోగాది సంబంధము కలవాడయ్యెనేని నానా విధముల చేత ధననాశమగును. గురు, బుధ, శుక్రులు ద్వాదశ స్థానము నందుండ రేని ధనమును రక్షించువారగుదురు. బుదుడు ద్వాదశము నందుండి శుక్రుని యొక్క దృగ్యోగాది సంబంధములు కలవాడయ్యెనేని శయ్యాసుఖము కలుగును. ద్వాదశ స్థానము నందు అష్టమాధిపతి చేత శనిరాహు కేతువులతో గలసి యుండెనేని దుర్గతిని పొందును. షష్ఠాధిపతిచేత జూడబడినపుడు గూడ జాతకునకి దుర్గతి కలుగును. శుక్రుడు సప్తమమునందును, చంద్రుడును కన్యయందును యుండగా ధనుస్సు జన్మలగ్నమై మేషనవాంశ యయ్యెనేని జాతకుడు పరము పదమును పొందును. అష్టమాధిపతి బలవంతుడై దుస్థానము నందుండెనేని ఆ భావమునకు పుష్టి కలుగును. ఆభావాధిపతి బలహీనుడైయున్న ఆభావము నశించును. ఏ భావాధిపతినీచారిస్థానములయందుండునో ఆ భావమునకు హాని కలుగును. లగ్నాధిపతి శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధము కలవాడ య్యెనేని ఆ భావమునకు శుభఫలము కలుగును.

రవి లేక చంద్రుడు లేక యిఋవురు వ్యయ స్థానమునందున్న జాతకునికి నష్టము సంభవించును. బుధుడు వ్యయస్థానమునందుండి కుజునితో సంబంధ మొందినను లేక వానిచే వీక్షించబడిన జాతకునికి నష్టము సంభవించును. పూర్ణ చంద్రుడు, బుధుడు గురుడు, శుక్రుడు వ్యయస్థానము నందున్నను లేక కుజుడు వ్యవస్థానమును వీక్షించుచున్నజాతకుని యొక్క సంపద నష్టమగుటయే గాక నాశమగును. వ్యయస్థానమున పాపగ్రహమున్ననూ, లేక వ్యయాధిపతి పాపిష్టునా, లేక వ్యయస్థానము పాపగ్రహముచే వీక్షించబడిననూ, పాపపు పనులు చేయుట వలన జాతకునికి ధననష్టము సంబవించును. శని, మాంది, రాహువు వ్యయ స్థానమందున్ననూ లేక వ్యయాధిపతి క్రూరాంశయందున్న పాపపుపనులు చేయుట వలన జాతకునికి ధననష్టముగల్గును.

వ్యయాధిపతి పంచమ లేక నవమ కేంద్రమునందున్ననూ లేక పాపగ్రహముచే వీక్షించబడిననూ, లేక క్రూరషష్ట్యంశనందున్న పాపపు పనులు చేయుటవలన జాతకునికి ధననష్టము సంభవించును. వ్యయాధిపతి పాపపు రాజ్యాధిపతితో వీక్షించబడినను లేక వానితో సంబంధమొందిననూ, లేక వ్యయాధిపతి శత్రుక్షేత్రము నందున్ననూ, లేక అంశ లేక నీచ క్షేత్రమునందున్న పాపపు పనులు చేయుట వలన జాతకునికి ధననష్టము గల్గును. ద్వాదశాధిపతి యున్న స్థానముయొక్క అంశాధిపతి శుభగ్రహమై, అంశ శుభస్థానమై, లేక ద్వాదశాధిపతి శుభగ్రహముల మధ్య యున్న జాతకుడు ధనమును ధర్మకార్యములకు ఖర్చుచేయును. గురు,శుక్రులు వ్యయస్థానమునందుండి, చంద్ర, బుధులు శుభగ్రహముచే వీక్షించబడుచూ పారవతాంశయందున్న జాతకుడు ధనమును సత్యసమ్మతమైన పనులకు హెచ్చుగా ఖర్చుచేయును. వ్యయాధిపతి శుభుడై తన స్వవర్గునందుగాని లేక ఉచ్చయందుగాని లేక మిత్ర క్షేత్రమునందుగాని యుండి దశమ స్థానాధిపతి సంబంధముగాని లేక వీక్షణముగాని గల్గియున్న

జాతకుడు సత్యసమ్మతమైన పనులకు ధనమును హెచ్చుగా ఖర్చుచేయును. వ్యయాధిపతి బలహీనుడై గుళికునితో కలసి షష్ఠాధిపతి వీక్షణగాని. వాని యొక్క సంబంధముగాని పొందియున్న జాతకుడు శత్రువులవలన సంపదను గోల్పోవును. వ్యయాధిపతి బలహీనుడై సప్తమాధిపతితో వీక్షించబడిగాని లేక సంబంధమొందిగాని యున్న జాతకుడు తన భార్యవలన గాని యొక స్త్రీవలనగాని సంపదను గోల్పోవును. వ్యయాధిపతి క్రూర అంశయందుండి బలహీనుడై పంచమాధిపతితో వీక్షించబడుచున్ననూ లేక వానితో సంబంధమొందియున్న జాతకుడు తన కుమారుని వలన తన సంపదను గోల్పోవును. వ్యయాధిపతి క్రూరాంశయందుండి బల హీనుడైన కుజునితో వీక్షించబడిననూ లేక వానితో సంబంధమొందియున్న జాతకుడు తన సోదరుని వలన ధనమును గోల్పోవును.

వ్యయాధిపతి పాపాంశయందుండి చతుర్థాధిపతిచే వీక్షించబడి గాని లేక వానితో సంబంధమొందిగాని యున్న జాతకుడు తనతల్లి వలనధనమును గోల్పోవును. వ్యయాధిపతి నవమ స్థానాధిపతితోగాని లేక పుత్రకారకునితో గాని కలసియున్ననూ లేక వారెవరితోనైనా వీక్షించబడినను జాతకుడు తన తండ్రి వలనధనమును ఖర్చు చేయును వ్యయాధిపతి బలహీనుడై పాపాంశయందుగాని లేక నీచాంశ లేక నీచ క్షేత్రమునందున్న జాతకుడు అంగవైకల్యము కలవాడగును. వ్యయ స్థానమున పాపపు వ్యయాధిపతి, శని, మాంది, రాహువున్న జాతకుడు అంగవైకల్యము గల వాడగును.

వ్యయాధిపతి శుభగ్రహముతో కలసియున్ననూ లేక శుభాంశయందున్న జాతకునికి నేత్రదృష్టి బాగుగా యుండును. వ్యయాధిపతి పాపగ్రహముతో కలసి యున్ననూ లేక పాపాంశ యందున్న జాతకునికి దృష్టిమాంద్యము సంభవించును. వ్యయస్థానమున రాహువు, కుజ, శని, రవి గ్రహములతో కలసియున్ననూ లేక వ్యయాధిపతి రవితో కలసియున్న జాతకునికి నరకము ప్రాప్తించును. వ్యయస్థానమున శుభగ్రహమున్ననూ లేక వ్యయాధిపతి ఉచ్చస్థానమునందున్ననూ లేక శుభులచే వీక్షించబడుచున్ననూ లేక వీరిచే సంబంధమొందియున్న జాతకుడు మోక్షమును పొందును. వ్యయాధిపతి శుభక్షేత్రమునందున్ననూ లేక శుభగ్రహముచే వీక్షించ బడిననూ లేక వీనిచే సంబంధమొందియున్న జాతకుడు విదేశములకు ప్రయాణము చేయుచుండును. వ్యయస్థానమున శని, రాహు, కుజుడుండి, శుభగ్రహము చే వీక్షించబడు చున్న జాతకుడు పాపపు కార్యములు చేయుట వలన ధనమును సంపాదించును. లగ్నాధిపతి వ్యయస్థానము నందుండి, వ్యయాధిపతి శుక్రునితో గూడ లగ్నమునందున్న జాతకుడు సత్యసమ్మతమైన పనులకు ధనమును ఖర్చుచేయును.

వ్యయాస్థానాధిపతికి చంద్రుడు 5, 9 లేక 11 వ స్థానము నందున్ననూ లేక తన ఉచ్చక్షేత్రము నందున్ననూ లేక తన స్వస్థానము నందున్ననూ, లేక తనస్వ అంశయందున్ననూ లేక 5, 9 లేక 11 వ అంశయందున్న జాతకుడు మంచి సంపద, గృహము, సుఖజీవనమునకు గల సదుపాయములు, శయనములు, మంచి వస్త్రములు సువాసన ద్రవ్యములు. యింకా యితర విలాసవస్తువులు గల వాడగును. వ్యయాధిపతియైన చంద్రుడు శత్రుక్షేత్రమునందున్ననూ లేక శత్రు

నవాంశ యందున్ననూ, లేక నీచ క్షేత్రము లేక నీచనవాంశయందున్ననూ లేక షష్ఠ, లేక అష్టమ స్థానమునందున్న జాతకుడు వివాహ సంబంధమైన ఆనందము లేని వాడగును. సౌఖ్య సంబంధమైన సదుపాయములు లేనివాడై అధిక ఖర్చుచే బాధపడుచుండును. వ్యయస్థానమున వ్యయాధిపతితో సహా శుభగ్రహములున్న జాతకుడు మంచి మంచములు, ఉయ్యాలలు, సుఖపరమైన పడక సదుపాయములు గల్గి సౌఖ్యమును పొందు చుండును. వ్యయాధిపతి తన ఉచ్ఛక్షేత్రమునందున్ననూ, లేక శుభ వర్గునందున్ననూ లేక శుభునిచే వీక్షించబడుచున్న జాతకుడు పై ఫలములనే పొందగలడు. వ్యయస్థానమున శుభగ్రహమున్న జాతకుడు ధనమును మంచి కార్యములకు వినియోగించును. అదే స్థానమున పాపగ్రహములున్న జాతకుడు ధనమును దుర్మార్గ ప్రవర్తనలకు వినియోగించును. వ్యయస్థానమున శుభపాపగ్రహములున్న జాతకుడు మంచి లేక చెడు కార్యములకు గూడ ధనమును వుపయోగించును.

ద్వాదశ స్థానమున రవి, శుక్ర, రాహువున్న జాతకుడు రాజకార్యములకు ధనమును ఖర్చు చేయును ద్వాదశస్థానమున గురుడున్న జాతకుడుధనమును పన్నులకు, ప్రభుత్వ చెల్లింపులకు ఖర్చుచేయవలసియుండును. క్షీణచంద్రుడు, రవి ద్వాదశ స్థానమునందున్న జాతకుని ఆస్తి అంతయూ ప్రభుత్వమునకు సంక్రమించును. వ్యయస్థానమున శుభుడున్న జాతకుడు ఆస్తి అంతయూ ప్రభుత్వమునకు సంక్రమించును. వ్యయస్థానమున శుభుడున్న జాతకుడు ఆస్తి నంతటిని నష్టపరచుకొనును. వ్యయస్థానము కుజ, శని గ్రహములున్న జాతకునికి ఖర్చులు తన సోదరుని వలన సంభవించును. ద్వితీయస్థానమున పాపగ్రహమును, వ్యయస్థానమున లగ్నాధిపతియును, రాజ్యాధిపతి యేకాదశాధిపతితో సంబంధ మొందిననూ లేక వానిచే వీక్షించబడిననూ జాతకుడు అప్పులపాలగును. లగ్నాధిపతి పాప గ్రహముతో కలసియుండి, 6–8–12 స్థానాధిపతులతో సంబంధమొందియున్న నూ, లేక వీక్షించబడిననూ జాతకుడు అప్పులపాలగును. ఏకాదశాధిపతియున్న అంశాధిపతి శుభగ్రహముతో సంబంధ మొందియుండి 6–8 లేక 12 స్థానము క్రూర షడ్వర్గునందున్న జాతకుడు అప్పులపాలగును. లగ్నాధిపతి పాపద్రేక్కాణమై యున్న నూ లేక శత్రుక్షేత్రము నందున్ననూ లేక నీచస్థానమునందున్ననూ లేక 6– 8–12 స్థానము నందుండి మారకాధిపతితో సంబంధమొంది శుభగ్రహ వీక్షణము లేకున్న ప్రభువైననూ బాకీలు చేయవలసి యుండును.

ద్వితీయ, యేకాదశాధి పతులు కలసి యే ద్రేక్కాణము నందుండెదరో ఆద్రేక్కాణము యొక్క అధిపతి యున్న అంశానాధుడు వైదేషికాంశయందుగాని లేక కేంద్రము నందుగాని లేక పంచమ స్థానమునందుగాని లేక నవమ స్థానము నందు గాని యున్న జాతకుడు యితరులకు తన ధనమును బాకీలుగాగాని లేక ఋణములుగా గాని యిచ్చుచుండును. లగ్నాధిపతియున్న అంశాధిపతి మృద్వంశ యందుండి గురునిచే వీక్షించబడుచున్న జాతకుడు తన ధనమును యితరులకు బాకీలు లేక ఋణములుగా యిచ్చుచుండును.

వ్యయాధిపతి తృతీయ లేక నవమ స్థానమునందున్న జాతకుడు తన భార్యను గురువులను, స్నేహితులను ద్వేషించువాడును, తన దేహమును పెంచు

కొనుటకు ఆసక్తి గలవాడుగా యుండును. వ్యయాధిపతి ద్వితీయ లేక అష్టమ స్థానమునందున్న జాతకుడు విష్ణుభక్తి గలవాడును, మిత్రనిమాటలు, ధర్మకార్యముల యందు ఆసక్తి గలవాడుగా యుండును. వ్యయాధిపతి సప్తమ లేక లగ్నము నందున్న జాతకునికి వివాహ సంబంధమైన ఆనందము యుండదు. జాతకుడు అదృష్ట హీనుడై శ్లేష్మపూరితమైన జబ్బుతో బాధపడుచుండును. పేదరికము, అమాయకత్వము గలిగి యుండును. వ్యయాధిపతి నాల్గు, ఆరు లేక ద్వాదశ స్థానము నందున్న జాతకుడు తన తల్లి మరణము కొఱకు ఆలోచించుచుండును. బిడ్డలు, యితర స్త్రీతో సంబంధమొందుట వలన కోపము, అసౌఖ్యముగాయుండును.

పంచమాధిపతి, బుధుడు గురునితో గూడి షష్ఠ, అష్టమ, ద్వాదశస్థానముల యందున్న జాతకునికి మాట్లాడుట, తెలుసుకొనుట యందు సంబంధముండదు. లగ్నాధిపతి వ్యయస్థానము నందుండి, వ్యయాధిపతి లగ్నమునందున్న జాతకుడు అందరికి శత్రువుగను, అమాయకుడుగను, లోభిగాయుండును. ద్వితీయాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు గర్వము, పేదరికము, ఆత్మగౌరవము గల వాడగును. ద్వాదశాధిపతి స్వక్షేత్రమునందున్న జాతకుడు ధనముగలవాడై లోభిగా యుండును. అనేక గోవులు గలవాడుగా యుండును. పాపగ్రహములు లగ్న, ద్వాదశ, సప్తమ స్థానముల యందున్న జాతకుడు తన సంతతిని, భార్యను గోల్పోవును. నవమాధిపతి ద్వాదశస్థానమునను, ద్వాదశాధిపతి స్వక్షేత్రమునందున్న జాతకుడు ధనము గలవాడై లోభిగా యుండును. అనేక గోవులు గలవాడుగా యుండును. పాపగ్రహములు లగ్న, ద్వాదశ, సప్తమ స్థానముల యందున్న జాతకుడు తన సంతతిని, భార్యను గోల్పోవును. నవమాధిపతి ద్వాదశస్థానమునను, ద్వాదశాధిపతి ద్వితీయస్థానమునను, పాపగ్రహముతృతీయ స్థానమునందున్న జాతకుడు క్రూరకార్యములు చేయువాడును, చెడ్డపదార్థములు భుజించువాడును, యితరులపై ఆధారపడి జీవించువాడగును. షష్ఠాధిపతి రవి లేక రాహువుతో గూడి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు తక్కువస్థాయిలో సేవకుడుగాయుండి పేద గృహములో నివాసము చేయును. రవి లగ్నమునందుగాని లేక ద్వాదశ స్థానము నందుగాని యుండి, చంద్రుడు షష్ఠస్థానమునందును కుజుడుసప్తమస్థానము నందున్న జాతకుడు తల్లి దండ్రులకు హానికరముగా యుండును. చతుర్థాధిపతి, దశమాధిపతి బలహీనులై షష్ఠ, అష్టమ, లేక ద్వాదశస్థానమునందుండి లగ్నాధిపతి బలవంతుడై యున్న జాతకుని తల్లిగాని లేక తండ్రిగాని జాతకుడు జన్మించిన వెంటనే మరణించును.

చంద్ర రాహువులు పాపగ్రహముతో కూడి ద్వాదశ స్థానమునందున్న జాతకుడు ఉన్మాదము, వివాదము గలవాడుగా యుండును. లగ్నాధిపతి ద్వాదశ స్థానము నందును, పాపగ్రహము చంద్రకుజులతో గూడి దశమ స్థానము నందున్న జాతకుడు తన సొంత గ్రామము నుండి వెళ్ళి భోజనము కొఱకు భిక్షాటనము చేయుచూ విచారవంతుడై యుండును. గురుడును, ద్వితీయాధిపతియు షష్ఠ, ద్వాదశ స్థానముల యందున్న జాతకునికి పేదరికము, దుఃఖము ప్రాప్తించును. చంద్ర లగ్నమునుండి ద్వాదశ స్థానమున రవి మినహా యితర గ్రహములున్న జాతకుడు రాజసమానుడై గౌరవము సంపద, ప్రతిష్ఠగల వాడగును. చంద్ర లగ్నమునుండి

ద్వితీయ, ద్వాదశ స్థానముల యందు యేగ్రహము లేకున్న జాతకుడు రాజవంశమునందు జన్మించియున్ననూ గుడ్డ పేలికలు ధరించువాడును, దుఃఖితుడును, పేదవాడును, లోభిమనస్సు గల వాడగును. ద్వితీయ, ద్వాదశ స్థానముల యందు రవి మినహా యితర గ్రహములున్న జాతకుడు ఆస్తి, వాహనములు గల్గియున్న వానితో సుఖజీవనము చేయువాడగును.

ద్వాదశ లేక వ్యయస్థానము మేష రాశియైయున్న జాతకుడు అమిత వ్యయము, అనారోగ్యము, నిద్రమత్తు గలవాడగును. శుభగ్రహము మేషరాశి యందున్న జాతకునికి కొంతలాభము ప్రాప్తించును. వ్యయస్థానము వృషభరాశియై యున్న జాతకునికి సంపద, లాభము, బలమైన కోడెలు, మంచి స్త్రీలుండెదరు. వేదాంత సంబంధమైన కథా విషయములు చెప్పునట్టి పండితులతో కలసి యుండును. వ్యయస్థానము మిధున రాశియైయున్న జాతకుడు స్త్రీల సంబంధ మున్నవాడును. చెడుపనులకు కాలము కొంత వృథా చేయువాడును, దెయ్యములు, భూతములతో వ్యవహరించుచుండును. వ్యయస్థానము కర్కాటకరాశియై యున్న జాతకుడు యజ్ఞయాగాదులకువుదారముగా ఖర్చు చేయువాడును. బ్రాహ్మణులకు, దైవ కార్యములకు దానము చేయువాడును. జనులచే గొప్పగా గౌరవింపబడు వాడుగా నుండును. వ్యయస్థానము సింహరాశియైయున్న జాతకుడు చెడు అలవాట్లు, అనారోగ్యము వలన ధనవ్యయము, విద్యాకార్యముల కొరకు ధనము ఖర్చుచేయుట, నష్టములను పూడ్చుటకు ప్రభుత్వ సొమ్మును దొంగిలించుచుండును. వ్యయ స్థానము కన్యారాశియైయున్న జాతకుడు ధనమును గృహోపకరణములకు, వివాహములకు, స్త్రీల విలాసములకు, సాధువుల స్నేహమునకు వినియోగించును.

ద్వాదశస్థానము తులారాశియైయున్న జాతకుడు దేవ, బ్రాహ్మణులతో సంబంధము, శాస్త్రములు, వేదవిద్య అభ్యసించుట, పూర్వపద్ధతులను కాపాడుటకు ధనము వినియోగించుట, ధర్మశీలమైన వ్రతములు, ఉపవాసములు, యాత్రలు సగ్రహము గల్గి దైవకార్యములకు ధనమును ఖర్చు చేయువాడుగా నుండును. ద్వాదశ స్థానము వృశ్చికరాశియై యున్న జాతకుడు యితరులను పతికల్పన చేయుటకు ఆడంబర ప్రదర్శనలకు ధనమును హెచ్చించును. చెడు సహవాసము నకు అభిశంసన చేయబడు వాడగును. తనశక్తిని, కాలమును చేసిలను దర్యాప్తు చేయుటకు వినియోగించు వాడగును. ద్వాదశ స్థానము ధనుస్సురాశియైయున్న జాతకుడు పనికిమాలిన స్నేహితులు, అవివేకపరులతో పరిచయము వలన మోసము, రోగము వలన ధనము హెచ్చుగా ఖర్చుచేయు వాడగును. ద్వాదశ స్థానము మకరరాశియైయున్న జాతకుడు త్రాగుడు, భోజనమునకు హెచ్చుగా ఖర్చు చేయును. అభిశంసన చేయబడు వాడగును. బంధువర్గమును తృప్తిపరచుటకు ఆసక్తి గల వాడగును. ద్వాదశస్థానము కుంభరాశియై యున్న జాతకుడు మత సంబంధమైన కార్యములకు, సాధువులకు, బ్రాహ్మణులకు, వేదపారాయణులకు మతగురువులకు, భాగవతాదులకు, సన్యాసులను పూజించుటకు, పోషించుటకు ధనమును ఖర్చుచేయును. ద్వాదశస్థానము మీనరాశియైయున్న జాతకునికి చెడు సహవాసము వల్ల ధనము ఖర్చుపడును. నీటిపై ప్రయాణమునకు వెళ్ళుచుండును.

ద్వాదశ లేక వ్యయాధిపతి లగ్నమునందున్న జాతకుడు తన యిష్టముపై విదేశమునకు పోవును. చోరులతో సహవాసము, సహజముగా తగాదాలు, కామాతురత గలవాడైనను నపుంసకుడుగా యుండును. వ్యయాధిపతి ద్వితీయ స్థానమునందున్న జాతకుడు లోభిగుణము వలన క్రూరముగా యుండును. అంగవైకల్యము, వక్రబుద్ధి గల వాడగును. కుజుడు అందున్న జాతకుడు ప్రభువునకు, చోరులకు, మృగములకు దుష్కృత్యములకు పురికొల్పుచు పాపము చేయువాడగును. ద్వాదశాధిపతి తృతీయ స్థానమునందున్న జాతకుడు బంధువులకు దూరమగును. చోరులచే పొగడబడు వాడగును. ధనవంతుడైనను లోభిగుణము గలవాడగును. వ్యయాధిపతి నాల్గవ స్థానము నందున్న జాతకుడు కష్టమైన కార్యములలో పనిచేయును. మంచి పనులు చేయువాడును, సౌఖ్యము, మూర్ఖము, మరణము కుమారుని వలన గలుగ వచ్చును. అందు రవియున్న జాతకుడు యితరులకు సహాయకుడుగాయుండును. వ్యయాధిపతి పంచమ స్థానమునందున్న జాతకుడు చోరుడగును. శుభగ్రహము అందున్న జాతకుడు సౌఖ్యము గలవాడై తండ్రియొక్క సంపద, తెలివిని సంపాదించును. వ్యయాధిపతి షష్ఠస్థానము నందున్న జాతకుడు లోభియగును. వ్యయాధిపతి పాపియై యున్న జాతకునికి నేత్రబాధసంభవించును. వ్యయాధిపతి శుక్రుడున్న స్థానము నుండి షష్ఠ స్థానమునందున్న జాతకుడు మేధావియైనను కుమారులను గోల్పోవును.

వ్యయాధిపతి పాపియై సప్తమ స్థానము నందున్న జాతకుడు మోసగాళ్ళకు, దేశద్రిమ్మరులకు నాయకుడుగా యుండును. వ్యయస్థానమున పాప గ్రహములున్న జాతకుడు నిబ్బరపు మనస్సు గలవాడై వ్యభిచారుల వలన ధనలాభము పొందును. వ్యయాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుడు బీదసాదలను పోషించును కాని తాను అభిశంసించబడిన వాడగును. వ్యయాధిపతి పాపియై అష్టమస్థానము నందున్న జాతకుడు ధనమును సంపాదించుటకు ఆసక్తి గలవాడగును. వ్యయాధిపతి నవమస్థానము నందున్న జాతకుడు నీతిగలవాడగును. ధనము గలవాడై కోడెలు, ఆవులు, గెదెలు యుండును. గొప్ప తెలివిగలవాడై యాత్రలకు సత్యసమ్మతమైన కార్యములకు కాలము వినియోగించును. వ్యయాధిపతి పాపియై నవమస్థానము నందున్న జాతకుడు పాపాత్ముడగును. వ్యయాధిపతి దశమస్థానమునందున్న జాతకుడు సంతాన సౌఖ్యము, విదేశములకు కూలీలను పంపుట యందు ఆసక్తి, యితరుల పనులయందు చొరవగల వాడగును. తల్లితో సంబంధము లేనివాడై దూషణ జేయుచూ పనికిమాలిన వానిగా ప్రవర్తించును. వ్యయాధిపతి లాభస్థానమునందున్న జాతకుడు ధనము గల వాడును, దీర్ఘాయువు గలవాడును, రోగము లేనివాడును, గర్వము, ఉదార మనస్సు, సత్యము, సహకారము, మంచి పలుకులు గలవాడుగా యుండును. వ్యయాధిపతి తన స్వస్థానమునందున్న జాతకుడు తెలివి, లోభత్వము, చోరత్వము, తలదపోతుయగును, యితరుల యిండ్లయందు నివసించుట, పనికిమాలిన వారితో సహవాసము, తన పనులయందు మూర్ఖపు పట్టుదలగలవాడుగా యుండును.

ద్వాదశ భావమును రవి వీక్షించుచున్న జాతకుడు యింకొక ఉద్యోగము చూచుకొనవలెను లేక యింకొక ప్రదేశమునకు పోవలెను. క్రొత్త వాహనము సంక్రమించవచ్చును. కొమ్ములు గల మృగములతో భీతి, జీవితములో 12 సంవత్సరములు కొన్ని దశలలో కష్టముగా యుండును. వ్యయస్థానమును చంద్రుడు వీక్షించు

చున్న జాతకుడు తన తండ్రిద్వారా పొందిన సౌఖ్యమును గోల్పోవును. నేత్రము లెప్పుడు అదురుచుండును. తన పనియందు యెప్పుడు ఉపేక్ష చేయువాడుగా యుండును. అబద్ధము లాడుట, వ్యయము గల కార్యములను చేయుచుండును. వ్యయస్థానమును కుజుడు వీక్షించుచున్న జాతకుడు తండ్రితరపు సౌఖ్యమును గోల్పోవును. శత్రునాశ మొనర్చును. ఇతరులతో కలహాగాను, సౌఖ్యముగా యుండును. ద్వాదశ స్థానమును బుధుడు వీక్షించుచున్న జాతకుడు వివాహముల జరుపుటకు ధనమును హెచ్చించును. స్నేహితులు, బంధువులతో విరోధము తెచ్చుకొనును. గుండెజబ్బు, గాయములు మొదలగు వానితో బాధపడుచుండును.

ద్వాదశ స్థానమును గురుడు వీక్షించుచున్న జాతకుడు దేవ పూజలకు, బ్రాహ్మణులకు, ధనమును ఖర్చుచేయుట, ప్రజల కరువు కాటకములకు ధనము వినియోగించుట, శత్రుబాధ, తిండి పదార్థములయందు ఆసక్తి, అమిత తెలివిగల వాడగును. వ్యయస్థానమును శుక్రుడు వీక్షించుచున్న జాతకునికి మంచి కార్యములు చేయుట వలన అధిక ధనవ్యయము, తెలివి, మంచి ఆదాయము సౌఖ్యము, ఆరోగ్యము, సుఖజీవనము కుటుంబ సౌఖ్యము గలవాడగును. వ్యయ స్థానమును శని వీక్షించుచుచున్న జాతకుడు చోరీవలన ధననష్టము, బాకీలు చెల్లించక పోవుట, అగ్నిభయము, భార్యబిడ్డల వలన కొద్ది సౌఖ్యము యుద్ధములో జయము, తన సొంత పనుల క్రింద అతివ్యయము గలవాడగును. వ్యయస్థానమున రాహువున్న జాతకుడు ఖర్చుచేయలేనివాడును, ధర్మగుణము లేనివాడును, అసౌఖ్యము, యుద్ధములో జయము, శత్రునాశనము చేయువాడుగా యుండును.

జాతకుని కారాగార వాస లక్షణములు

పాపగ్రహములు వ్యయస్థానమునను లేక పంచమ స్థానమునను లేక నవమ స్థానమునను లేక ద్వితీయ స్థానమునందున్న జాతకునికి కారాగారవాసము ప్రాప్తించును. ఒక గ్రహము ద్వితీయ స్థానమునను, యింకొక గ్రహము వ్యయ స్థానము నందున్ననూ లేక రెండు గ్రహములు పంచమ స్థానమునను, యింకొక రెండు గ్రహములు నవమ స్థానమునందున్న జాతకునికి కారాగార వాసము సంప్రాప్తమగును. మేష, వృషభ లేక ధనుస్సు రాశి లగ్నమై, ద్వితీయ, పంచమ, నవమ, ద్వాదశ స్థానములు పాపక్షేత్రములైయున్న జాతకుడు తాళ్ళచే బంధించబడు వాడగుచున్నాడు. వృశ్చిక రాశి లగ్నమై, 2 – 5 – 9 – 13 స్థానములు పాపక్షేత్రములై యున్న జాతకుడు భూమియందు కారాగారమున బంధింపబడును. కర్కాటకము, తుల, మేషము, కన్యారాశులు లగ్నమై, పాప గ్రహములు 2–12 – 9–5 స్థానముల యందున్న జాతకుడు సంకెళ్ళతో బంధించబడును. మీనము, కర్కాటకము, మకర రాశులలో యొక రాశి లగ్నమై, పాపగ్రహములు 2–12–9–5 స్థానముల యందున్న జాతకుడు సముద్ర మధ్యమము నందున్న కారాగారములో బంధించబడును. షష్ఠస్థానము, లగ్నము, షష్ఠాధిపతి శనితో కలసి కేంద్రము లేక పంచమ స్థానము లేక నవమ స్థానము నందున్న జాతకునికి కారాగారము తప్పదు. పై యోగముల యందు గల గ్రహములు యేవి శక్తివంతమై యుండునో వాని దశాకాల భుక్తులయందు వాని ఫలములను యిచ్చుచుండును.

షష్ఠాధిపతి రవి లేక రాహువుతో కలసి ద్వాదశ స్థానము నందున్న జాతకుడు నీచ సేవకుడై పరగృహము నందు నివసించుచుండును. తృతీయ స్థానమున రవి యున్న జాతకుని పెద్దన్న మరణించును.

సర్ప, మాతృ, పితృ, కళత్ర, సోదరశాపముల వలనను, మేనమామ, బ్రాహ్మణ, మంత్ర, తంత్ర ప్రేత శాపమువలన జాకునికి సంతానము నశించును.

సర్పశాపమువలన జాతకునికి సంతాననాశము :-

పంచస్థానమున రాహువుండి, కుజునితో వీక్షించబడుచున్న సర్పశాపము వలన జాతకునికి సంతానము నశించును. పంచమస్థానమున శనియుండి చంద్రునితో వీక్షించబడుచుండి, పంచమాధిపతి రాహువుతో సంబంధమొందియున్న జాతకునికి సర్పశాపము వలన సంతానము నశించును. పుత్రకారకుడు రాహువుతో సంబంధ మొంది, పంచమాధిపతి బలహీనుడై కుజుడు నవాంశాధిపతితో సంబంధ మొందియున్న జాతకునికి సర్పశాపము వలన సంతానము నశించును. పుత్ర కారకుడు పంచమ స్థానమునందుండి, రాహువు లగ్నాధిపతితో సంబంధమొంది, పంచమాధిపతి 6-8 లేక 12వ స్థానమునందున్న జాతకునికి సర్పశాపము వలన సంతానము నశించును. కుజుడు తన స్వనవాంశయందుండి, బుధుడు పంచమాధిపతియై పాపగ్రహముతో సంబంధమొందియున్న జాతకునికి సర్పశాపము వలన సంతానము నశించును. పంచమాధిపతి కుజుడై, రాహువు పంచమస్థానము నందుండి, శుభగ్రహముతో వీక్షించబడుచున్న, సర్పశాపము వలన జాతకునికి సంతానము నశించును. లగ్నపంచమాధిపతులు బలహీనులై పాపగ్రహములు పంచమ స్థానమునందున్న జాతకునికి సర్పశాపము వలన సంతానము నశించును. లగ్నాధిపతి రాహువుతోడను పంచమాధిపతి కుజుని తోడను సంబంధమొందియున్న జాతకునికి సర్పశాపము వలన సంతానము నశించును.

పితృశాపము వలన జాతకునికి సంతాననాశము :-

పంచమస్థానాధిపతి రవియై పాపగ్రహముల మధ్యనున్ననూ లేక 1-5 లేక 9వ స్థానమునందుండి పాపగ్రహముచే వీక్షించబడుచున్న జాతకునికి పితృశాపము వలన సంతానము నశించును. పంచమస్థానమున రవియుండి, పాపగ్రహములచే వీక్షించ బడుచున్ననూ లేక వాని మధ్యనున్ననూ, లేక వానిచే సంబంధమొంది, శని, కుజులు నీచను పొందియున్న జాతకునికి పితృశాపమువలవ సంతానము నశించును. సింహరాశియందు గురుడుండి, పంచమాధిపతి రవితో సంబంధమొంది, పాపగ్రహములు లగ్నమునందునను, పంచమస్థానమునందున్న జాతకునికి పితృ శాపము వలన సంతానము నశంచును. అష్టమస్థానమున రవి, పంచమస్థానమున శని, పంచమాధిపతి రాహువుతో సంబంధమొందియున్న జాతకునికి పితృశాపము వలన సంతానము నశించును. ద్వాదశాధిపతి లగ్నమునందుండి, అష్టమాధిపతి పంచమస్థానమునను, దశమాధిపతి అష్టమస్థానమునందున్న జాతకునికి పితృశాపము వలన సంతానము నశించును.

మాతృ శాపము వలన జాతకునికి సంతాననాశము :-

పంచమాధిపతి చంద్రుడై బలహీనత గల్గియున్ననూ లేక పాపక్రాంతము చెందియున్నను, లేక చతుర్థ, పంచమస్థానములయందు పాపగ్రహములున్నను జాతకునికి మరణించిన మాతృశాపము వలన సంతానము నశించును.

లగ్నమునందు శనియుండి, నాల్గవస్థానమున పాపగ్రహములును, నీచపొందిన చంద్రుడు పంచమ స్థానము నందున్న జాతకునికి మాతృశాపమువలన సంతానము నశించును. పంచమాధిపతి షష్ఠ లేక ద్వాదశ స్థానమునందును, లగ్నాధిపతి నీచ క్షేత్రముననూ, చంద్రుడు పాపులతో సంబంధమొందియున్న జాతకునికి మాతృశాపము వలన సంతానము నశించును. పంచమాధిపతి షష్ఠ, అష్టమ లేక ద్వాదశ స్థానమునందును, పుత్రకారకుడు పంచమ లేక లాభస్థానముల యందుండి, శని రాహువు కుజునితో సంబంధమొందియున్న జాతకునికి మాతృశాపము వలన సంతానము నశించును. పంచమాధిపతి 6-8 లేక 12వ స్థానముననూ, లగ్నాధిపతి నీచక్షేత్రముననూ చంద్రుడు పాపగ్రహముతో సంబంధమొందియున్న జాతకునికి మాతృశాపము వలన సంతానము నశించును.

నాల్గవస్థానాధిపతియైన కుజుడు, రాహువు లేక శనితో సంబంధమొంది, రవి చంద్రులు పంచమ స్థానమునందున్న జాతకునికి మాతృశాపమువలన సంతానము నశించును. లగ్న, పంచమాధిపతులు షష్ఠస్థానమునందును, నాల్గవ స్థానాధిపతి అష్టమస్థానమునందును, నవమస్థానాధిపతి లగ్నమునందున్న జాతకునికి మాతృశాపమువలన సంతానమునశించును. షష్ఠ, అష్టమాధిపతులు లగ్నమునందును, పంచమాధిపతి ద్వాదశ స్థానమునందును, కుజ, గురులు పాపగ్రహములతో సంబంధమొందియున్న జాతకునికి మాతృశాపము వలన సంతానము నశించును. లగ్నమునకు యిరుపార్శ్వములయందు పాపగ్రహములుండి, క్షీణచంద్రుడు సప్తమ స్థానమునందును, రాహువు, శని గ్రహములు నాల్గు, అయిదు స్థానముల యందున్న జాతకునికి మాతృశాపము వలన సంతానము నశించును. అష్టమాధిపతి పంచమ స్థానముననూ, పంచమాధిపతి అష్టమస్థానముననూ, నాల్గవస్థానాధిపతి చంద్రుడు 6-8 లేక 12వ స్థానమునందున్న జాతకునికి మాతృశాపము వలన సంతానము నశించును. కర్కాటకము లగ్నమై, కుజ రాహువులు అందుండి, శని చంద్రులు పంచమస్థానము నందున్న జాతకునికి మాతృశాపమువలన సంతానము నశించును. కుజ, రాహు, రవి మరియు శని వరుసగా లగ్న, షష్ఠ, అష్టమ, ద్వాదశ స్థానముల యందున్న జాతకునికి మాతృశాపము వలన సంతానము నశించును. అష్టమ స్థానమున గురుడు, కుజ రాహువులతో సంబంధమొంది, శని చంద్రులు పంచమ స్థానమునందున్న జాతకునికి మాతృశాపమువలన సంతానము నశించును.

సోదర శాపమువలన జాతకునికి సంతాననాశము :-

తృతీయాధిపతి పంచమస్థానమునందుండి కుజ రాహువులతో సంబంధ మొంది యుండి, పంచమ, లగ్నాధిపతులు అష్టమస్థానమునందున్న జాతకునికి సోదర శాపము వలన సంతానము నశించును. లగ్నమున కుజుడు, పంచమమున శని భాగ్యస్థానమున తృతీయాధిపతి, అష్టమ స్థానమున పుత్రకారకుడున్న జాతకునికి, సోదర శాపము వలన సంతానము నశించును. తృతీయస్థానమున బలహీనుడైన గురుడు, పంచమస్థానమున శని, అష్టమ స్థానము పంచమాధిపతి యున్న జాతకునికి సోదర శాపమువలన సంతానము నశించును.

ద్వాదశస్థానమున లగ్నాధిపతి, పంచమస్థానమున కుజుడు, పంచమాధిపతి అష్టమ స్థానమునందన్న జాతకునికి సోదర శాపమువలన సంతానము నశించును.

లగ్న, పంచమస్థానములు పాపగ్రహములచే ఆవరించబడి, పంచమాధిపతి లేక పుత్రకారకుడు 6-8 లేక 12వ స్థానమునందున్న జాతకునికి సోదరశాపమువలన సంతానము నశించును. దశమాధిపతి తృతీయ స్థానమునందును, పంచమస్థానమున పాపగ్రహము శుభగ్రహముతో సంబంధమొందియుండి, పంచమాధిపతి కుజునితో సంబంధమొందియున్న జాతకునికి సోదరశాపమువలన సంతానము నశించును. పంచమస్థానము బుధుని స్వక్షేత్రమై రాహువు, శనితో సంబంధమొందియుండి, కుజ బుధులు ద్వాదశస్థానమునందున్న జాతకునికి సోదరశాపమువలన సంతానము నశించును. లగ్నాధిపతి తృతీయస్థానము నందున్నను, తృతీయాధిపతి పంచమ స్థానమునందున్నను, పాపగ్రహములు లగ్న, తృతీయ, షష్ఠ స్థానములందున్న జాతకునికి సోదరశాపమువలన సంతానము నశించును. అష్టమాధిపతి తన స్వక్షేత్రము నందునను, పుత్రకారకుడు పంచమస్థానమున రాహువు శనిచే వీక్షించబడిగాని లేక వానిచే సంబంధమొందిగానియున్న జాతకునికి సోదరశాపము వలన సంతానము నశించును. అష్టమ, ద్వితీయాధిపతులు పంచమస్థానమునందును కుజ శనులు అష్టమ స్థానమునందున్న జాతకునికి సోదర శాపము వలన సంతానము నశించును.

మేనమామ శాపమువలన జాతకునికి సంతాననాశము :

నీచస్థానమైన పంచమమున బుధుడుండి, కుజరాహువులతో సంబంధమొంది, శని లగ్నము నందున్న జాతకునికి మరణించిన మేనమామ శాపమువలన సంతానము నశించును. పంచమాధిపతి లగ్నమునందుండి, అష్టమస్థానమున రాహువు కుజులు, శనితో సంబంధమొందియున్న జాతకునికి మేనమామ శాపమువలన సంతానము నశించును. పంచమాధిపతి అస్తంగతుడై లగ్నమునందుండి, సప్తమస్థానమున శనియుండి, లగ్నాధిపతి బుధునితో సంబంధ మొందియున్న జాతకునికి మేనమామ శాపము వలన సంతానము నశించును. లగ్న స్థానమున పాపగ్రహముండి పంచమాధిపతి నీచ స్థానమునందుండి, సప్తమాధిపతి, బుధుడు పాపగ్రహములతో సంబంధమొందియున్న జాతకునికి మేనమామ శాపము వలన సంతానము నశించును. పంచమాధిపతి లగ్నమునందునను, ద్వాదశాధిపతి, పంచమస్థానమున కుజశనులతో సంబంధమొందియున్న జాతకునికి మేనమామ శాపమువలన సంతానము నశించును.

బ్రాహ్మణ శాపమువలన జాతకునికి సంతాననాశము :

గురుని స్వక్షేత్రములైన ధనస్సు, మీనములలో రాహువుండి, గురు, కుజ, శని గ్రహములు పంచమస్థానమునందున్నను, నవమస్థానాధిపతి అష్టమ స్థానము నందున్న జాతకునికి బ్రాహ్మణశాపమువలన సంతాననాశము గల్గును. నవమాధిపతి పంచమస్థానమునందుండి, పంచమాధిపతి అష్టమస్థానమునను, గురు, కుజ, శని గ్రహములు అష్టమస్థానమునందున్న జాతకునికి బ్రాహ్మణ శాపము వలన పంచమ స్థానమున రాహువుచే వీక్షించబడుచున్నను లేక వానిచే సంబంధమొందియున్న జాతకునికి బ్రాహ్మణ శాపము వలన సంతానము నశించును.

గురుడు నీచక్షేత్రమునందుండి, రాహువు, లగ్న లేక పంచమాధిపతి 6-8 లేక 12వ స్థానమునందున్న జాతకునికి బ్రాహ్మణ శాపమువలన సంతానము

నశించును. పంచమాధిపతి గురుడై పాపగ్రహముచే సంబంధమొంది అష్టమస్థానము నందుండి, శని, రాహు, చంద్ర, కుజులు పంచమస్థానమునందున్న జాతకునికి బ్రాహ్మణశాపము వలన సంతానము నశించును. గురుడు, కుజుడు లేక శనితో సంబంధమొంది శని అంశలోయుండి, పంచమాధిపతి ద్వాదశ స్థానమునందున్న జాతకునికి బ్రాహ్మణశాపము వలన సంతానము నశించును.

కళత్రశాపము వలన జాతకునికి సంతాననాశము :-

సప్తమాధిపతి పంచమస్థానమునందుండి, వాని అంశాధిపతి శనియై, పంచమాధిపతి అష్టమస్థానమునందున్న జాతకునికి కళత్రశాపము వలన సంతానము నశించును. సప్తమాధిపతి అష్టమస్థానమునందున్నను, ద్వాదశాధిపతి పంచమ స్థానమునను, పుత్రకారకుడు పాపగ్రహముతో సంబంధమొందియున్న జాతకునికి కళత్ర శాపమువలన సంతానము నశించును. శుక్రుడు పంచమస్థానమునను, సప్తమాధిపతి అష్టమస్థానమునందునను, పుత్రకారకుడు పాపగ్రహముతో సంబంధ మొందియున్న జాతకునికి కళత్రశాపము వలన సంతానము నశించును. శుక్రుడు భాగ్యస్థానమునను, సప్తమాధిపతి అష్టమస్థానమునను, పాపగ్రహము లగ్నమునందున్న జాతకునికి కళత్రశాపము వలన సంతానము నశించును.

భాగ్యస్థానాధిపతి శుక్రుడై, పంచమాధిపతి శత్రుక్షేత్రమునను, గురుడు, లగ్నాధిపతి, సప్తమాధిపతి వరుసగా 6-8-12వ స్థానమునందున్న జాతకునికి కళత్రశాపము వలన సంతానము నశించును. ద్వితీయస్థానము పాపగ్రహముతో సంబంధమొంది; సప్తమాధిపతి అష్టమస్థానమునందుండి, పాపగ్రహము పంచమ స్థానమునందున్న జాతకునికి కళత్రశాపము వలన సంతానము నశించును. శుక్ర గృహము పంచమస్థానమై, రాహువు చంద్రునితో సంబంధమొంది, పాపగ్రహములు ద్వాదశ, లగ్న, ద్వితీయ స్థానములయందున్న జాతకునికి కళత్రశాపము వలన సంతానము నశించును.

శని శుక్రులు సప్తమ స్థానమునను, గురుడు అష్టమస్థానమునను, రవి పంచమస్థానమునను, రాహువు లగ్నమునందున్న జాతకునికి కళత్రశాపము వలన సంతానమునశించును. ద్వితీయస్థానమున కుజుడును, ద్వాదశస్థానమున గురుడును, పంచమస్థానమున శనియుండి రాహువుచే వీక్షించబడినను, లేక వానిచే సంబంధ మొందినను, జాతకునికి కళత్రశాపము వలన సంతానము నశించును. పంచమ, సప్తమాధిపతులు షష్ఠస్థానమునను, పంచమస్థానమున కుజుడును, లగ్నమున శనియును, పుత్రకారకుడు పాపగ్రహముచే సంబంధమొందియున్న జాతకునికి కళత్రశాపము వలన సంతానము నశించును. లగ్న, పంచమ, భాగ్యస్థానముల యందు రాహువు, శని, కుజులు వరుసగాయుండి, సప్తమాధిపతి అష్టమస్థానము నందున్న జాతకునికి కళత్రశాపము వలన సంతానము నశంచును.

మంత్ర తంత్ర ప్రేత శాపముల వలన జాతకునికి సంతాననాశము :

పంచమస్థానమున రవి, శనియుండి, సప్తమస్థానమున క్షీణచంద్రుడును, లగ్న, ద్వాదశస్థానములయందు వరుసగా రాహువు, గురుడున్న ప్రేతశాపము వలన జాతకునికి సంతానము నశించును. పంచమాధిపతి శనియై అష్టమస్థానము నందుండి, లగ్నమున కుజుడును, పుత్రకారకుడు అష్టమ స్థానమునందున్న ప్రేత

శాపము వలన జాతకునికి సంతానము నశించును. లగ్నమునందు పాపగ్రహమును, ద్వాదశమున రవియును, పంచమస్థానమున కుజ, శని, బుధుడును, పంచమాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకునికి ప్రేత శాపము వలన సంతానము నశించును.

లగ్నమున రాహువును, పంచమస్థానమున శనియును, పుత్రకారకుడు అష్టమస్థానమునందున్న జాతకునికి ప్రేతశాపము వలన సంతానము నశించును. లగ్నమున రాహువును, శుక్ర గురులు చంద్రశనులతో సంబంధమొంది, లగ్నాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకునికి ప్రేతశాపము వలన సంతానము నశించును. లగ్నమున రాహువుండి, పంచమస్థానమున శనియుండి, కుజునిచే వీక్షించ బడుచున్న జాతకునికి ప్రేతశాపము వలన సంతానము నశించును. పుత్రకారకుడు నీచ స్థానమునను, పంచమాధిపతి స్థిరరాశియందుండి, బలహీన గ్రహముచే వీక్షించబడినను లేక వానిచే సంబంధమొందినను జాతకునికి ప్రేతశాపము వలన సంతానము నశించును. లగ్నమునందు శని రాహువులుండి, అష్టమస్థానమున రవియును, ద్వాదశ స్థానమున కుజుడున్న జాతకునికి ప్రేతశాపము వలన సంతానము నశించును. సప్తమాధిపతి 6-8 లేక 12వ స్థానమునను, పంచమ స్థానమున చంద్రుడును, లగ్నమున శని మాంది(గ్రహములున్న జాతకునికి ప్రేత శాపము వలన సంతానము నశించును. అష్టమాధిపతి పంచమ స్థానము నందుండి, శనిశుక్రులతో సంబంధమొంది, అష్టమస్థానమున పుత్రకారకుడున్న జాతకునికి ప్రేతశాపము వలన సంతానము నశించును.

జాతకుని సంతాన నాశ లక్షణములు

నవాంశాధిపతులు, పంచమ, ద్వితీయ లేక సప్తమస్థానాధిపతులతో సంబంధమొంది పాపాంశలయందున్నను, లేక పాపులతో సంబంధమొందియున్నను, జాతకుడు సంతానహీనుడగును. అష్టమస్థానాధిపతి ద్వాదశాధిపతితో సంబంధ మొంది అష్టమ స్థానమునందున్నను లేక పంచమాధిపతి అష్టమస్థాన పాపషడ్వర్గు నందున్ననూ జాతకుడు సంతానహీనుడగును. గురుడు క్రూర షష్ఠాంశయందుండి, పుత్రకారకుడు పంచమ స్థానము నందు గాని లేక అష్టమ స్థానము నందు గాని యున్నను, లేక నీచ యందున్న జాతకునికి పుత్రప్రాప్తియుండదు. అదే విధముగా పంచమ స్థానాధిపతి లగ్నమునందుండి, కారకగ్రహము షష్ఠ, అష్టమ లేక ద్వాదశ స్థానము నందుండి, నీచను పొంది పంచమస్థానము సంతాన హీనమై యున్న జాతకునికి పుత్రప్రాప్తి యుండదు. పంచమాధిపతి సప్తమస్థానము నందుండి పాప గ్రహముతో వీక్షించబడిగాని లేక సంబంధమొందిగాని యుండి, చంద్రుడు కేంద్ర స్థానమున పాపగ్రహముతో సంబంధమొందియున్న జాతకుడు సంతాన హీనుడగును. పంచమాధిపతి సప్తమస్థానమునందుండి, పాపగ్రహ వీక్షణగాని లేక సంబంధము గాని యుండి చంద్రుడు కేంద్రములో పాపగ్రహముతో సంబంధమొంది యున్న జాతకుడు సంతాన హీనుడగును. పాపులైన షష్ఠ, అష్టమ, ద్వాదశాధిపతులు ఆస్థానముల యందెందైన యుండి, శత్రు, నీచ, పాపగ్రహములతో సంబంధమొందియున్న జాతకుడు సంతాన హీనుడగును. పంచమాధిపతి పంచమ స్థానమునందుండి పాపగ్రహములు ద్వాదశ, షష్ఠ స్థానముల యందున్న జాతకుడు

సంతాన హీనుడగును, లేక బిడ్డలు జనించినను మరణించెదరు. పంచమస్థానమున కుజుడుండి, లగ్నాధిపతి ద్వితీయస్థానమునందున్న పుట్టిన సంతానమెల్ల నశించును.లగ్నమునందు పాపులును, నాల్గవస్థానమున చంద్రుడును పంచమ స్థానమున లగ్నాధిపతియున్న జాతకునికి సంతాన నాశము గల్గును.

జాతకుని వంశనాశ లక్షణములు

చంద్ర గురులు లగ్నము నందును, కుజుడు లేక శని సప్తమ స్థానమునను, పాపగ్రహములు 1-12-5-8 స్థానములందున్న జాతకుని వంశము నశించును. 1-8-12 స్థానముల యందు పాపగ్రహములను, చంద్రుడు పంచమ స్థానము నందును, శుక్రుడు బుధునితో సంబంధమొంది సప్తమ స్థానమునందును, నాల్గవ స్థానమున పాపులును, పంచమస్థానమున గురుడున్న జాతకుడు తన వంశనాశనమునకు కారకుడగును. పంచమస్థానాధిపతి నీచనుపొంది క్షీణచంద్రుడు లగ్నమునందుండి శని లేక గురుడు పాపక్రాంతము పొందిన గ్రహముతో సంబంధ మొందిన జాతకుడు సంతానహీనుడై తనవంశ నాశనమునకు కారకుడగును. బుధుడు లగ్నాధిపతి లగ్నమునందు గాక యితర క్షేత్రముల యందున్న జాతకుని వంశము అంతటితో అంతరించును. పాపగ్రహము 5-8-12 స్థానములయందున్న జాతకుని వంశము అంతరించును. గురుచంద్రులు లగ్నమునందునను, కుజ, శనులు, సప్తమ స్థానము నందున్న జాతకుని వంశము నశించును. నాల్గవస్థానమున పాపగ్రహమున్న వంశ నాశనమునకు హేతువగును. లగ్న, ద్వాదశ, పంచమ లేక అష్టమ స్థానములయందు పాప గ్రహములున్న జాతకుని వంశము నశించును. పంచమ స్థానమున చంద్రుడు, లగ్న, అష్టమ, ద్వాదశ స్థానముల యందు పాప గ్రహములున్న జాతకుని వంశము తనతో నశించును. ద్వాదశ స్థానమున బుధుడు, శుక్రుడు, శనియుండి, నాల్గవ స్థానమున పాపగ్రహములును, పంచమస్థానమున గురుడున్న జాతకుని వంశము నశించును. చంద్రుడున్న స్థానము నుండి అష్టమ స్థానమున పాపగ్రహములున్న జాతకుని వంశము అంతరించును. లగ్నమునందు పాపగ్రహమును. నాల్గవస్థానమున చంద్రుడును, పంచమస్థానమున లగ్నాధి పతియును, పంచమాధిపతి బలహీనుడైయున్న జాతకుని వంశము తప్పక అంతటి తో అంతరించును. పంచమస్థానమున పాపగ్రహములున్న జాతకుని వంశము నశించును. సప్తమ స్థానమున శుక్రుడును, అష్టమ స్థానమున శనియును, పంచమ స్థానమున రవియున్న జాతకుని వంశము తనతో అంతరించును. లగ్నము నందు కుజుడును, అష్టమస్థానమున శనియు, పంచమస్థానమున రవియున్న జాతకుని వంశము తనతో అంతరించును.

చంద్రుడు లగ్నమునందుండి అష్టమస్థానమున పాపగ్రహములున్న జాతకుని వంశమునశించును.

విదేశములో వివాహము

వివాహకారకుడైన శుక్రుడు సప్తమాధిపతి పాపగ్రహముతో కలసి కోణము నందున్న జాతకునికి వివాహము విదేశమునందు జరుగును.

బాల్య వివాహములు

లగ్నాధిపతి సప్తమాధిపతి దగ్గరయున్న జాతకుడు బాలుడుగా యున్నప్పుడే వివాహము జరుగును. శుభగ్రహము లగ్నాధిపతి లేక సప్తమాధిపతి వద్దనున్నపుడు జాతకునికి బాల్యమునందే వివాహము జరుగును. సప్తమాధిపతి బలముగలవాడై పారవతాంశయందుండి, ద్వితీయ స్థానమునందున్న జాతకునికి బాల్యమునందే వివాహము జరుగును.

సప్తమాధిపతి శుభస్థానమునందుండి, శుక్రుడు ఉచ్ఛ క్షేత్రమందున్నను లేక స్వస్థానము నందున్న జాతకునికి 5వ యేటగాని లేక 9వ యేట గాని వివాహము జరుగును. సప్తమస్థానమున బుధుడుండి, సప్తమాధిపతి శుక్రునితో కలసియున్న జాతకునికి 7వ యేట గాని లేక 11వ యేటగాని వివాహము జరుగును. సప్తమాధిపతి శుక్రుడై స్వస్థానము నందుగాని లేక ద్వితీయ స్థానము నందుగాని యుండి లగ్నాధిపతితో వీక్షించబడుచున్న జాతకునికి బాల్యమునందే వివాహము జరుగును.

అక్రమమైన శిశుజననములు

సప్తమాధిపతి శుభగ్రహముచే వీక్షించబడిన జాతకుని భార్య తనవిటుకానిచే శిశువును పొందగలదు. సప్తమాధిపతి పాపగ్రహముతో కలసియుండి కుజునిచే వీక్షించ బడుచూ ద్వితీయస్థానమునందున్న జాతకుని భార్య తన విటగానిచే శిశువును పొందును.

దాంపత్యమునకు సంబంధించిన అవకతవకలు

లగ్నషష్టాధిపతులు పాపగ్రహముతో కలసియున్న జాతకుడు స్త్రీ జననముపై మమతగలవాడేగాక యితరులకు కుంటెనకాడుగా యుండి స్త్రీలను సరఫరాచేయు చుండును. సప్తమాధిపతి పాపగ్రహముతో కలసి లగ్నమునందున్న జాతకుడు పర స్త్రీతో సంబంధమొందియుండుటయే గాక యితరులకు కుంటెన కాడుగాయుండి స్త్రీలను సరఫరా చేయుచుండును. క్షీణచంద్రుడు పాపగ్రహముతో కలసి సప్తమ స్థానమునందున్న జాతకుడు యితర వివాహ స్త్రీతో సంబంధ మొంది యుండును. శుక్రుడు లేక చంద్రుడు నీచస్థానమునందున్న జాతకుని భార్య నీటిలో మునిగి చనిపోవును. సప్తమాధిపతి రాహువుతోగాని లేక మాంధి గ్రహముతో కలసియున్న జాతకుని భార్య విషప్రయోగమువలన మరణించును.

జాతకుని కళత్ర లక్షణములు

లగ్నాధిపతిగాని లేక కారకుడైన శుక్రుడు శుభగ్రహములచే కలసియున్ననూ లేక వీక్షించబడుచున్ననూ, లేక రెండు శుభగ్రహముల మధ్యనున్న జాతకునికినీతిగల భార్య లభించును. సప్తమస్థానమునగురుడున్న జాతకుడు భార్యపై శ్రద్ధాభక్తులు

గలవాడుగానుండును. సప్తమస్థానము శుభగ్రహమునకు చెందినదైయున్న జాతకునికి సుగుణవతియైన భార్య లభించును. శుక్రుడు ఉచ్ఛస్థానమునందున్ననూ, లేక తన స్వషడ్వర్గు నందున్ననూ, లేక గోపురాంశయందున్న జాతకునికి సుగుణవతియైన భార్య లభించును. శుక్రుడు ఉచ్ఛస్థానమునందున్ననూ, లేక తన స్వషడ్వర్గు నందున్ననూ, లేక గోపురాంశయందున్న జాతకునికి సుగుణవతియైన భార్య లభించును. సప్తమాధిపతి బలవంతుడైయుండి శక్తివంతుడైన గురునిచే వీక్షించ బడుచున్న జాతకునికి భార్య నీతిమంతురాలై యుండును. సప్తమాధిపతియైన రవి శుభ గ్రహముచే వీక్షించబడుచున్న జాతకుని భార్య నీతికలదై యుండును.

సప్తమాధిపతియైన శుక్రుడు శుభగ్రహముచే వీక్షించబడుచున్న జాతకుని భార్య నీతిగలదై యుండును. సప్తమస్థానమున గురుడున్న జాతకుని భార్య నీతి గలదియును. పరోపకారము గలదిగాయుండును. సప్తమస్థానాధిపతి కేంద్రము నందునను లేక శుభాంశయందుండి శుభగ్రహముతో కలసిగాని లేక వీక్షించబడిగాని యున్న జాతకుని భార్య మంచిస్వభావము గలదిగాయుండును. లగ్నాంశనుండి సప్తమస్థానమున రాహువున్న జాతకుని భార్య వైదవ్యమును పొందును.

షష్ఠ, అష్టమ, నవమాధిపతులు పాపగ్రహములచే వీక్షించబడిగాని లేక సంబంధమొందియున్నను జాతకుని భార్య వ్యభిచారిణి అగును. అష్టమాధిపతి అష్టమస్థానమునందున్న జాతకుని భార్య వ్యభిచారిణి అగును. సప్తమస్థానమున శని యున్న జాతకుని భార్య చెడునడతలుగలదియైయుండును. సప్తమస్థానాధిపతియున్న అంశానాథుడు పాపగ్రహమైయున్న జాతకుని భార్య చెడుగుణములుగలదియగును. సప్తమాధిపతి పాపపు షష్ఠాంశయందున్న జాతకుని భార్య చెడుగుణములు గలదియగును.

సప్తమాధిపతి లేక కారకగ్రహమైన శుక్రుడునీచయందున్ననూ లేక నీచాంశ యందున్న జాతకుని భార్య చెడుగుణములు గలదియగును. సప్తమాధిపతి రవియై యుండి పాపస్థానము నందుండి పాపగ్రహముచే వీక్షించబడియున్ననూ లేక వానిచే సంబంధ మొంది యున్న జాతకుని భార్య చెడుగుణములు గలదియై యుండును. సప్తమ స్థానాధిపతి చంద్రుడై యుండి పాపాంశయందున్న జాతకుని భార్య చెడుగుణములు గలదియై యుండును. సప్తమస్థానమున చంద్రుడున్న జాతకుని భార్య సేవకురాలువలె యుండును. శనిగ్రహము లగ్నముయొక్క వృక్షసంధి అనగా కర్కాటక, లేక వృశ్చిక లేక మీన అంత్యభాగమునందుండి. సప్తమస్థానమున శుక్రుడున్న జాతకుని భార్య వ్యభిచారిణియగును.

తృతీయాధిపతి శుక్రుడు సప్తమస్థానమునందున్న జాతకుని భార్య కామహీనురాలగును. సప్తమాధిపతి శుభగ్రహముచే వీక్షించబడుచున్ననూ లేక సంబంధమొంది యున్ననూ లేక శుభగ్రహముల మధ్యయున్ననూ జాతకుని భార్య మంచి గుణములు గలదిగా యుండును. సప్తమాధిపతి లేక కళత్రకారకుడైన శుక్రుడు శుభ స్థానమునందుగాని లేక శుభ నవాంశయందుగాని యుండి, దశమాధిపతి బలవంతుడై యున్న, జాతకుని భార్య మంచి గుణములు గలదిగా యుండును. శుక్రుడు ఉచ్ఛస్థానము నందుగాని లేక స్వస్థానమునందుగాని లేక స్వషడ్వర్గు నందుగాని లేక గోపురాంశయందుగాని లేక షడ్వర్గులో మృద్వంశయందు గాని యున్న జాతకుని భార్య సుగుణవతిగా యుండును.

సప్తమాధిపతి చంద్రుడుగాని లేక శుక్రుడుగానియై యుండి శుభనవాంశ యందుండి శుభగ్రహ సంబంధమున్ననూ లేక మిత్రస్థానమందున్ననూ, లేక శుభషష్ఠ్యంశ యందు ఉచ్ఛను పొందియున్న జాతకునిభార్య సుగుణవతి, మంచి మనస్సు, అనుకువగల నడతగలదియై యుండును. సప్తమాధిపతి, లగ్నాధిపతి కంటె బలవంతుడై పాపగ్రహముతో సంబంధమొందియున్న జాతకుని భార్య తక్కువ జాతిదై యుండును. లగ్నాధిపతి సప్తమాధిపతి కంటె బలహీనుడై పాపగ్రహముచే సంబంధమొందిననూ లేక నీచాంశయందున్ననూ లేక వైశేషికాంశ యందున్ననూ లేక పరమోచ్ఛస్థానము నందున్న జాతకుడు శ్రేష్ఠమైనదియూ, గొప్పవంశమున జన్మించిన స్త్రీని వివాహమాడును.

నవాంశలగ్నము నుండి సప్తమస్థానమున గురుచంద్రులున్న జాతకుని భార్య సుందరరూపముగలదిగా యుండును. లగ్న నవాంశమునుండి సప్తమస్థానమున శనియున్న జాతకుని భార్య తన కంటె పెద్దిగాయుండును. లగ్న నవాంశమునుండి సప్తమ స్థానమున కుజుడున్న జాతకుని భార్య అంగహీనురాలుగా యుండును. లగ్నాంశమునుండి సప్తమస్థానమున బుధుడున్న జాతకునిభార్య రోగపీడితురాలుగా యుండును.

శని కుజులు, లగ్నస్థానమునందున్న భార్య నాసికా రోగము గలదిగా యుండును. సప్తమాధిపతి నాల్గవస్థానము నందుగాని లేక దశమ స్థానమునందుగాని యున్న జాతకునియొక్క భార్య సుగుణవతిగాయుండును. సప్తమాధిపతి అష్టమ స్థానమునందున్న జాతకుని భార్య కోపము, రోగము గలదిగా యుండును.

శని బుధులు సప్తమస్థానమునందున్న జాతకుని భార్య లోగడ వివాహము అయినదిగా యుండును. లేక యొకని యుంపుడి కత్తెగానైనాయుండును. శని చంద్రులు సప్తమస్థానమునందున్న జాతకుని భార్య లోగడ వివాహము అయినదిగా యుండును. లేక యొకని యుంపుడికత్తెగానైనా యుండును. సప్తమాధిపతియున్న అంశ సంఖ్య యెంత యుండునో జాతకునికి అందరు భార్యలు యుండెదరు.

లగ్నాధిపతి కంటె సప్తమాధిపతి బలహీనుడై యున్ననూ లేక సప్తమాధిపతి శత్రుక్షేత్రమునందుగాని లేక శత్రు అంశయందుగాని లేక పాపక్రాంతము చెందిననూ లేక నీచగ్రహముతో సంబంధమొందియున్ననూ లేక నీచాంశయందున్ననూ, జాతకుడు తక్కువ స్థాయిగల స్త్రీని వివాహమాడును. లగ్నాధిపతి కంటె సప్తమాధిపతి శక్తి వంతుడై శుభాంశ యందుండి శుభగ్రహముచే వీక్షించబడుచున్ననూ లేక పరమోచ్ఛ యందున్ననూ లేక వైశేషికాంశయందున్న జాతకుడు గొప్పవారింటి స్త్రీని వివాహమాడును.

లగ్నాధిపతి సప్తమాధిపతి కంటె బలహీనుడై పాపగ్రహముచే సంబంధ మొంది నీచక్షేత్రము లేక అష్టమస్థానమునందున్ననూ లేక ఉచ్ఛ నుండి నీచ స్థానమునకు పోవుచున్న జాతకుడు తన భార్య కంటె తక్కువ అంతస్తు నందుండును. లగ్నాధిపతి సప్తమాధిపతి కంటె బలవంతుడై నీచక్షేత్రమునందుండి ఉచ్ఛస్థానము వైపుపోవుచున్ననూ లేక పరమోచ్ఛస్థానమునందున్ననూ లేక శుభ గ్రహముచే సంబంధమొందియున్ననూ లేక కేంద్రము లేక కోణము నందున్ననూ జాతకుడు తన భార్య కంటె గొప్ప అంతస్తునందుండును.

లగ్నాధిపతి, సప్తమాధిపతి సమానబలము గల్గియున్న జాతకుని అంతస్తు తన భార్య అంతస్తుకు సమానముగా యుండును. తన భార్య భక్తి నిరతురాలుగను నీతి నియమములు గలదిగనుయుండును. లగ్నాధిపతికి సప్తమాధిపతి శత్రువైయున్న భార్య బంధువులు జాతకునికి విరోధులగుదురు. సప్తమాధిపతి మిత్రుడై యున్న జాతకునికి స్నేహితులగుదురు. సప్తమాధిపతి, మరియు కారకగ్రహమైన శుక్రుడు వీరిరువురిలో యెవరు బలవంతులైయుందురో ఆగ్రహముయొక్క రంగునుబట్టి జాతకుని భార్య రంగును నిర్ణయింపవచ్చును. సప్తమస్థానమును గురుడు, శుక్రుడు వీక్షించుచున్న జాతకుని భార్య సుందరరూపము గలదియూ, మంచి స్వభావము గలదిగా యుండును.

సప్తమాధిపతి రవియై పాపరాశ్యాంశయందుండి పాపగ్రహముతో వీక్షించ బడిననూ లేక వానితో సంబంధమొందియున్న జాతకుని భార్య పాపాత్మురాలుగా యుండును. సప్తమాధిపతి రవియై బలముగల్గి శుభగ్రహముచే వీక్షించబడుచున్ననూ లేక వానిచే సంబంధమొందియున్ననూ, లేక శుభాంశయందున్ననూ, లేక లగ్నాధిపతి యొక్క మిత్రుడైనను జాతకుని భార్య భక్తి నిరతురాలుగను నీతిగలదిగను యుండును. సప్తమాధిపతి లేక చంద్రుడు పాపగ్రహముచే వీక్షించబడినను, లేక వానితో సంబంధమొంది పాపాంశయందు గాని లేక పాపుల మధ్యగానియున్న జాతకుని భార్య పాపాత్మురాలును, యితరులను దండించుటలో క్రూరముగా యుండును. శుక్రుడు, చంద్రుడు శుక్రాంశయందుండి శుభగ్రహముతో సంబంధ మొందినను, లేక అధిమిత్ర స్థానమునందున్నను లేక మంచి షష్ఠంశయందున్న జాతకుని భార్యభక్తి నిరతి గలదియూ, మంచి స్వభావము, నడతగలదిగా యుండును.

సప్తమాధిపతి, కుజుడు బలహీనుడై పాపషష్ఠంశయందుగాని లేక నీచక్షేత్రము నందుగాని లేక షష్టస్థానమునందుగాని, లేక పాపక్రాంతము చెందిగాని లేక శత్రు క్షేత్రమునందున్ననూ జాతకుని భార్య వినయ విధేయతలు లేనిదియు, తలపొగరు గల్గి యితర పురుషునితో సంబంధము గల్గియుండును. సప్తమాధిపతి మిత్రవర్గు లేక ఉచ్చ వర్గునందుండి శుభగ్రహముచే వీక్షించబడుచున్ననూ లేక సంబంధ మొంది యుండి పారవతాంశయందు బలము గల్గియున్న జాతకుని భార్య పాపియు క్రూరాత్మురాలైనను, భక్తివిశ్వాసములు గలిగియుండును. బుధుడు సప్తమాధి పతియై నీచస్థానమున పాపగ్రహముతో చేరిననూ లేక పాపక్రాంతము చెందిననూ, లేక శత్రుస్థానమునందు గాని లేక అష్టమస్థానమునందుగాని లేక పాపగ్రహముల మధ్యయున్నను, లేక పాపగ్రహముచే వీక్షించబడియున్న జాతకుని భార్యభర్తను చంపి వంశనాశనమొనర్చును. సప్తమాధిపతియైన బుధుడు బలముగల్గి అధిమిత్రవర్గునందుగాని లేక గోపురాంశయందు గాని యున్న జాతకుని భార్య సౌఖ్యము, మంచిపుత్ర సంతానము, ధర్మగుణము, మంచిమనస్సు, భక్తి, మంచి అలవాట్లు, మంచి స్వభావము గల్గియుండును.

వివాహానంతరము జాతకుని శ్రేయస్సు

శుక్రుడు 3-6-10 లేక 11వ స్థానమునందున్న జాతకుడు మంచివృద్ధిని పొందును. శుక్రుడు నీచయందుగాని లేక శత్రుస్థానమునందుగానియున్న జాతకుడు కష్టనష్టములను పొందును. సప్తమస్థానమున శుభగ్రహములు చేరియున్ననూ లేక ఆ

స్థానమును శుభగ్రహములు వీక్షించుచున్ననూ లేక సప్తమస్థానము శుభప్రదమై యున్న జాతకుడు అన్నివిధముల సంసారసంబంధమైన సుఖమును పొందగలడు. అందుకు వ్యతిరేకముగాయున్న వ్యతిరేక పరిణామములు సంభవించును. ఇందు శుభపాపులు కలసియున్న జాతకుడు పనికిమాలిన మాటలతో కాలముగడుపును. శుక్రుడు వక్రించిన గ్రహముయొక్క గృహమునందున్న జాతకుడు తన భార్యకు సంసార సుఖమును యివ్వజాలడు.

సప్తమస్థానమునయున్న శుక్రుని, స్వక్షేత్రమునయున్న గ్రహమును, లగ్నాధిపతి వీక్షించుచున్న జాతకుడు వివాహానంతరము వివాహసుఖమును పొందగలడు. చంద్రస్థానమునుండి దశమ లేక నాల్గవస్థానమున శనియును మఱియు చంద్రుడున్న జాతకుడు సంసారసుఖమును పొందగలడు. శనిచంద్రులు తులాంశయందున్న జాతకుడు వర్తకవ్యాపారము చేయుచుండును. శని, చంద్రులు, బుధాంశయందుగాని లేక కర్కాటకాంశ యందుగానియున్న జాతకుడు వివాహానంతరము వర్తకవ్యాపారము చేయువాడుగా యుండును.

జాతకుని కళత్ర మరణ కాలనిర్ణయము

సప్తమాధిపతి నీచస్థానమునందుండి శుక్రుడు షష్ఠ లేక అష్టమస్థానముల యందున్న జాతకుడు తన 18వ యేట గాని లేక 32వ యేటగాని భార్యను గోల్పోవును. సప్తమాధిపతి అష్టమస్థానమునందుండి, ద్వాదశాధిపతి సప్తమస్థానము నందున్న జాతకుడు తన 19వ యేట భార్యను గోల్పోవును. ద్వితీయ స్థానమున రాహువుండి, సప్తమస్థానమున కుజుడున్న జాతకుని భార్య వివాహానంతరము మూడవ దినము గాని లేక సంవత్సరములోపున గాని మరణించును.

అష్టమస్థానమున శుక్రుడుండి, అష్టమాధిపతి శనియొక్క స్థానమునందున్న జాతకుని భార్య తన 12వ యేటగాని లేక 19వ యేటగాని మరణించును లగ్నాధిపతి నీచస్థానమునందుండి, ద్వితీయాధిపతి అష్టమస్థానమునందున్న 13వ యేట జాతకుడు తన భార్యను గోల్పోవును. శుక్రుడున్నస్థానమునుండి సప్తమ స్థానమున చంద్రుడుండి, చంద్రుడున్న స్థానమునుండి సప్తమ స్థానమున బుధుడుండి, అష్టమాధిపతి పంచమస్థానమునందున్న జాతకుడు తన 10వ యేట మొదటి భార్యను, 22వ యేట రెండవ భార్యను, 33వ యేట మూడవ భార్యను గోల్పోవును. సప్తమాధిపతి అష్టమస్థానమునను, అష్టమాధిపతి సప్తమస్థానము నందున్న జాతకుడు తన 22వ యేట భార్యను గోల్పోవును. శుక్రుడు అష్టమ స్థానమునందుండి, అష్టమాధిపతి సప్తమస్థానమునందున్న జాతకుడు తన 21వ యేట భార్యను గోల్పోవును.

జాతకుని కళత్ర మరణ విశేషములు

లగ్నమున రవియుండి, సప్తమస్థానమున శనియున్న జాతకుని భార్య నశించును. శుక్రుడున్న స్థానమునుండి నాల్గు లేక అష్టమ స్థానమున పాప గ్రహములున్న జాతకుని భార్య త్రాడుతో ఉరిపోసుకొని మరణించును. శుక్రుడు పాప గ్రహముతో కలసియుండి శుభగ్రహము వానిని వీక్షింపకున్న జాతకుని భార్య అగ్ని వలన మరణించును. శుక్రుడు, రవి, నవమ, సప్తమ లేక పంచమస్థానము నందున్న జాతకుని యొక్క భార్య నశించును. శని కుజులు చంద్రుడున్న

స్థానమునకు సప్తమస్థానమునందుండి. శుక్రునితో సంబంధమొందియున్న జాతకుని యొక్క భార్య నశించును. అష్టమస్థానమున శనియును, షష్ఠస్థానమున కుజుడును, సప్తమ స్థానమున రాహువున్న జాతకుని భార్య నశించును.

లగ్నమున నీచ గ్రహమున్ననూ, లేక లగ్నాధిపతి నీచ స్థానమునందున్న జాతకుని భార్య నశించును. లగ్నమునందుశని రాహువులున్న జాతకుని భార్య ప్రజల నీలాపనిందల వలన ఘరణించును: శుక్రుడు సప్తమాధిపతితో గాని లేక నవమాధిపతితో గాని కలసియుండి యెందరు శుక్రుని వీక్షించుచుందురో జాతకుడు అందరు భార్యలను గోల్పోవును. లగ్నమునుండిగాని లేక చంద్రుడున్న స్థానము నుండిగాని సప్తమస్థానమును శుభగ్రహము వీక్షించుచున్నను లేక సప్తమాధిపతి సంబంధ మొందియున్న జాతకునికి వివాహ సౌఖ్యము గలును. కన్యరాశియందు రవి యుండి మేషము నందు శనియున్న జాతకుని భార్య నశించును. శుక్రుడున్న స్థానము నుండి నాలుగు, యెనిమిది స్థానముల యందు పాపగ్రహములున్న జాతకుని భార్య అగ్నిప్రమాదము వలన మరణించును.

శుక్రునకు యిరు పార్శ్వములందు పాపగ్రహములున్న జాతకుని భార్య యెత్తు ప్రదేశమునుండి పడి మరణించును. శుక్రుని శుభగ్రహము వీక్షించుచున్ననూ లేక సంబంధ మొందియున్న జాతకుని భార్య ఉరిపోసుకొని మరణించును. శుక్రునితో షష్ఠస్థానాధిపతి సంబంధమొందియున్న ప్రమాదము వలన జాతకుని భార్య నశించును. పంచమాధిపతి సప్తమస్థానమునందుండి సప్తమాధిపతి యైన శుక్రుడు బలహీనుడై పాపగ్రహముతో సంబంధమొందియున్న జాతకుని భార్య ప్రసవకాలమున మరణించును.

శుక్రుడుగాని లేక చంద్రుడు గాని నీచ స్థానమును పొంది నాల్గవ స్థానమునందున్న జాతకుని భార్య నశించును. సప్తమాధిపతి క్రూర షష్ఠంశయందున్న జాతకుని భార్య నశించును. శని, కుజ, రాహువు లేక కేతువు సప్తమస్థానమునందున్న జాతకుని భార్య దయ్యము పట్టియుండుట వలన మరణించును. పాపగ్రహము పాపక్రాంతముచెంది బలహీనుడై సప్తమ స్థానము నందున్న జాతకుని భార్యనశించును. శుక్ర బుధులు సప్తమ స్థానమునందున్న జాతకుని భార్య నశంచును.

చంద్రుడు ద్వాదశ స్థానమునందున్ననూ, శుక్రుడు సప్తమ స్థానము నందున్న జాతకుని భార్య నశించును. సప్తమస్థానమున శక్తివంతుడైన రవియున్న జాతకుని భార్య నశించును. సప్తమస్థానమున కుజుడుండి, ద్వితీయాధిపతి షష్ట స్థానము నందున్న జాతకుని భార్య నశించును. శుక్రుడున్న స్థానమునుండి సప్తమ స్థానమున పాపగ్రహమున్ననూ లేక పాపగ్రహము శుక్రునితో సంబంధమొంది యున్న జాతకుని భార్య ముఖము చెక్కబడినదగును.

జాతకుని దుర్మార్గ వ్యభిచార లక్షణములు

10 - 7 లేక 8వ స్థానమునందు శుక్ర బుధులున్న జాతకుడు దుర్మార్గు డగును. సప్తమ లేక దశమ స్థానమునందు శుక్రుడు, కుజుడున్న జాతకుడు దుర్మార్గుడగును. శుక్రుడు మరియు కుజుడు దశమ, చతుర్థస్థానములకు అధిపతిలై యున్న జాతకుడు దుర్మార్గప్రవర్తన గలవాడగును. చంద్రుడున్న స్థానము నుండి

దశమ స్థానమున శుక్రుడును, శుక్రుడున్న స్థానమునుండి దశమస్థానమున శని యున్న జాతకుడు అతి దుర్మార్గుడును, వ్యభిచారియును అగును. దశమ, సప్తమ లేక శుక్రుడుండు స్థానమున బుధుడు, శుక్రుడు, శని గ్రహములున్న జాతకుడు దుర్మార్గుడు, వ్యభిచారియగును.

షష్టస్థానాధిపతి, షష్ట, అష్టమ లేక ద్వాదశ స్థానములయందున్న జాతకుడు వ్యభిచరించు వాడగును. సప్తమ, ద్వితీయ, దశమ స్థానాధిపతులు దశమ స్థానము నందున్న జాతకుడు దుర్మార్గ ప్రవర్తన గలవాడగును. సప్తమ స్థానాధిపతి రాహువుతో గాని లేక కేతువుతోగాని యుండి పాపగ్రహముచే వీక్షించబడుచున్న జాతకుడు దుర్మార్గుడు, వ్యభిచరించువాడగును. శుక్రుడు, శని, కుజుడు వారి వారి షడ్వర్గుల యందుండి, కుజరవులచే వీక్షించబడుచున్న జాతకుడు దుర్మార్గుడు, వ్యభిచరించు వాడగును.

నవాంశలగ్నమునకు కుజ, రవులు ద్వాదశ స్థానమునందున్న జాతకుడు దుర్మార్గుడు, వ్యభిచరించువాడగును. నవాంశలగ్నమున కేతువున్న జాతకుడు మరణించు వరకు యితర స్త్రీతో సంబంధమొందియుండును. తృతీయ లేక చతుర్థ స్థానమునందు ద్వితీయాధిపతియున్న జాతకుడు బలవంతుడును, గొప్పవాడును దుర్మార్గుడును, వ్యభిచరించువాడగును. సప్తమాధిపతి లగ్నమునందుగాని లేక సప్తమస్థానమునందున్న జాతకుడు దుర్మార్గప్రవర్తన గలవాడగును. సప్తమాధిపతి ద్వాదశ లేక ద్వితీయస్థానముల యందున్న జాతకునికి అనేకమంది యితర స్త్రీలతో లైంగిక సంబంధము గల్గియుండును.

శుక్రుడు, శని, కుజుడు వారి వర్గుల యందుండి, సప్తమ స్థానమును శని, కుజులు, వీక్షించుచున్న జాతకుడు దుర్మార్గప్రవర్తన గలవాడగును. సప్తమ స్థానమున చంద్రునితో కలసి శని కుజులున్న జాతకునితో గూడ తన భార్య చెడు నడతలు గల్గియుండును. లగ్న, షష్టస్థానాధిపతులు పాపగ్రహముతో సంబంధ మొంది యున్న జాతకుడు దుర్మార్గ ప్రవర్తన గలవాడగును. సప్తమస్థానము క్షీణ చంద్రుడు పాపగ్రహముతో కలసి యున్ననూ లేక అష్టమ, నవమాధిపతులతో సంబంధ మొందియున్న జాతకుడు దుర్మార్గప్రవర్తన గలవాడగును. సప్తమాధిపతి పాపగ్రహముతో కలసియున్న జాతకుడు దుష్టప్రవర్తన గలవాడగును. శని చంద్రులు సప్తమ స్థానమునందున్న దంపతులిద్దరు దుష్ప్రవర్తన గలవారగుదురు.

సప్తమస్థానమున బుధుడున్న జాతకుడు దుష్ప్రవర్తన గలవాడగును. లగ్నాధిపతిగాని లేక సప్తమాధిపతిగాని అంశయందు నీచక్షేత్రమునందుగాని, లేక శత్రు స్థానమునందుగాని లేక పాపక్రాంతము చెందియున్న జాతకునికి యింకొక భార్య గలిగి యుండును. ద్వితీయ, సప్తమ, లేక షష్ఠ స్థానమున శుక్రగురులు పాప గ్రహముతో కలసియున్న జాతకుడు దుర్మార్గప్రవర్తన గలవాడగును. లగ్నాధిపతి పాపగ్రహముతో సంబంధమొందియున్న జాతకుడు దుర్మార్గ ప్రవర్తన గల వాడగును. లగ్నాధిపతి లగ్నము నందున్న జాతకునికి యిద్దరు భార్యలుందురు లేక జాతకుడు దుర్మార్గ ప్రవర్తన గలవాడగును.

పరస్త్రీతో జాతకుని వ్యభిచార లక్షణములు

చంద్రుడు లేక శుక్రుడు కేంద్రము నందుండి పాపగ్రహముచే వీక్షించబడు చున్ననూ లేక సంబంధము పొంది పాపాంశయందుండి నీచగ్రహము వైపునకు పోవుచున్న జాతకుడు వివాహమునకు కూడని వావివరుసలులేని తల్లితో వ్యభిచరించును. రవి చంద్రులు కేంద్రమునుండి పాపగ్రహముచే వీక్షించబడు చున్ననూ లేక సంబంధమొందియున్న జాతకుడు తల్లితో వ్యభిచరించును. చతుర్థ స్థానాధిపతి పాపగ్రహముచే సంబంధమొందిననూ లేక వానిచే వీక్షింపబడిననూ మఱియు శుభగ్రహముచే వీక్షించబడకుండి సప్తమాధిపతికంటె లగ్నాధిపతి బలహీనుడై యున్న జాతకుడు తల్లితో సమానురాలైన యింకొక స్త్రీతో వ్యభిచరించును. సప్తమాధిపతి పాపగ్రహముచే వీక్షించబడిననూ లేక సంబంధ మొంది యుండి నాల్గవ స్థానమునందున్ననూ లేక పాపాంశయందున్న జాతకుడు తన సొంత చెల్లెలుతో వ్యభిచరించును.

శని నాల్గవ స్థానము నందుండి పాపగ్రహముచే వీక్షించబడుచున్న జాతకుడు తన చెల్లెలుతో వ్యభిచరించును. సప్తమస్థానమున శనియున్న జాతకుడు గొడ్డు బోతైన స్త్రీతో వ్యభిచరించును. సప్తమ స్థానమున కుజుడున్న జాతకుడు గొడ్డు బోతైన స్త్రీయే గాక యింకొక స్త్రీతో గూడ వ్యభిచరించును. ద్వాదశస్థానమున శని బుధులున్న జాతకుడు వ్యభిచార వృత్తిలోయున్న స్త్రీతో వ్యభిచరించును. సప్తమ స్థానమున గురుడున్న జాతకుడు గొప్పయింటి స్త్రీతో వ్యభిచరించును. సప్తమ స్థానమున రాహువుగాని, శుక్రుడుగాని లేక శనిగానియున్న జాతకుడు గర్భిణి స్త్రీతో వ్యభిచరించును.

సప్తమస్థానమున శనియున్న జాతకుడు నల్లని గూనుగల స్త్రీతో వ్యభిచరించును. చంద్రుడు పాపగ్రహముతో సంబంధమొంది భాగ్యస్థానమునందున్న జాతకుడు గురుని భార్యతో వ్యభిచరించును. శుక్రుడు పాపగ్రహముతో సంబంధ మొంది భాగ్యస్థానము నందున్న జాతకుడు గురుని భార్యతో వ్యభిచరించును. చంద్రుడు మఱియు భాగ్యాధిపతియు లేక శుక్రుడు మఱియు భాగ్యాధిపతియును. పాపగ్రహముతో సంబంధమొందియున్న జాతకుడు గురుని భార్యతో వ్యభిచరించును.

నవమాధిపతి నీచనుపొంది నీచాంశయందు శుక్రునితో కలసియున్న జాతకుడు గురుని భార్యతో వ్యభిచరించును. చంద్రుడు నవమస్థానము నందున్న జాతకుడు ముసలిస్త్రీతో వ్యభిచరించును. సప్తమ స్థానాధిపతి నీచను పొందియున్న జాతకుడు గురువుకి సంబంధించిన స్త్రీతో వ్యభిచరించును.

జాతకునియొక్క వివాహములు వివరణ

సప్తమస్థానమునందున్న బలమైన గ్రహములను బట్టి లేక సప్తమాధిపతి వీక్షించుచున్న గ్రహములను బట్టి లేక అష్టమస్థానమునందున్న గ్రహములను బట్టి లేక అష్టమాధిపతి వీక్షించుచున్న గ్రహ సంఖ్యను బట్టి జాతకుని యొక్క వివాహములు నిర్ణయించవలెను. శుభగ్రహములు కేంద్రముల యందుండి సప్తమ. ద్వితీయాధిపతులు నీచస్థానమునందున్న జాతకునికి ఏక వివాహము మాత్రమే జరుగును. బుధుడు మఱియు గురుడు. కుజ మఱియు రవియొక్క అంశల

యందున్న జాతకునికి యొక్క వివాహము మాత్రమే జరుగును. సప్తమ నవాంశ గురునిదై అందు బుధుడున్న జాతకునికి యొక వివాహము మాత్రమే జరుగును.

అష్టమాధిపతి లగ్నమునగాని లేక సప్తమ స్థానమునగాని యున్న జాతకునకు యిద్దరు భార్యలుండెదరు. లగ్నాధిపతి షష్ఠస్థానమునందున్న జాతకునికి యిద్దరు భార్యలుండెదరు. షష్ఠస్థానమున ద్వితీయాధిపతి యుండి, సప్తమస్థానమున పాపగ్రహమున్న జాతకునికి యిద్దరు భార్యలుండెదరు. సప్తమస్థానమున పాపగ్రహ ముండి, సప్తమాధిపతి శుభగ్రహముతో గూడి శత్రుక్షేత్రమునందున్ననూ లేక నీచ క్షేత్రమునందున్న జాతకునికి యిద్దరు భార్యలుండెదరు. కళత్రకారకుడైన శుక్రుడు పాపగ్రహముతో సంబంధమొంది నీచక్షేత్రమును జేరియున్ననూ లేక శత్రుక్షేత్రము నందున్ననూ లేక పాపక్రాంతము చెందియున్న గ్రహముయొక్క గృహము నందున్ననూ లేక వారి అంశల యందున్న జాతకునికి యిద్దరు భార్యలుండెదరు. సప్తమ స్థానమున అనేక పాపగ్రహములున్న జాతకునికి యిద్దరు భార్యలుండెదరు. ద్వితీయ స్థానమున పాపగ్రహములుండి, ద్వితీయాధిపతిచే వీక్షించబడుచున్న జాతకునికి ముగురు భార్యలుండెదరు. సప్తమస్థానమున పాపగ్రహములుండి, సప్తమాధిపతి నీచయందుగాని లేక పాపక్రాంతము చెందిగాని లేక శత్రుక్షేత్రము నందున్న జాతకునికి ముగ్గురు భార్యలుండెదరు.

లగ్నమునందున్న గ్రహము పరమోచ్ఛ యందుండి, లగ్నాధిపతిగూడ ఉచ్ఛ స్థానమునందున్న జాతకునికి అనేక మంది భార్యలుండెదరు. చంద్ర శుక్రులు కలసి యుండి బలముగల వారలైయున్న జాతకునికి అనేక మంది భార్యలుండెదరు. సప్తమస్థానము శక్తి వంతమైన శుక్రునితో వీక్షించబడుచున్న జాతకునికి అనేకమంది భార్యలుండెదరు. లగ్న, ద్వితీయ, షష్ఠస్థానాధిపతులు పాపులతో కలసి సప్తమ స్థానమునందున్న జాతకునికి అనేకమంది భార్యలుండెదను. సప్తమాధిపతి శనియై పాపగ్రహములతో సంబంధమొందియున్న జాతకునికి అనేక మంది భార్యలుండెదరు.

సప్తమ స్థానాధిపతియున్న స్థానమునుండి తృతీయ స్థానమున శక్తి వంతమైన చంద్రుడున్న జాతకునికి అనేకమంది భార్యలుండెదరు. ద్వితీయ, ద్వాదశాధిపతులు తృతీయ స్థానమునందుండి, గురుడు గాని లేక నవమాధిపతిగాని వీక్షించు చున్న జాతకునికి అనేకమంది భార్యలుండెదరు. సప్తమాధిపతి కేంద్రము నందుగాని లేక కోణమును జేరి శుభషడ్వర్గునందుండి శక్తివంతమైన దశమాధిపతిచే వీక్షించబడుచున్న జాతకునికి అనేకమంది భార్యలుండెదరు. సప్తమ, లాభాధిపతులు సంబంధమొంది యున్ననూ లేక యొకరి నొకరు వీక్షించకొనుచున్న జాతకునికి అనేక మంది భార్యలుండెదరు. సప్తమ, లాభస్థానముల గ్రహములు బలవంతులై కోణములయందున్న జాతకునికి అనేకమంది భార్యలుండెదరు. శుక్రుడు సమరాశి యందున్న జాతకునికి అనేకమంది భార్యలుండెదరు.

దత్తనాడి

సర్వజనుల భవిష్యత్ గ్రంథము

దేహము

దేహమును చర్చించునపుడు లగ్నము, లగ్నాధిపతి, లగ్నస్థానము నందున్న గ్రహములు, లగ్నమును వీక్షించుచున్న గ్రహములను ఆలోచనలో గ్రహించవలెను. చాలాభాగము జాతకునియొక్క యెత్తు, శరీరచ్ఛాయ, రూపము, స్వభావము తన వంశానుక్రమముపై ఆధారపడి యుండును. చంద్రుడు, గురుడు, మఱియు శుక్రుడు లగ్నస్థానమునందున్న జాతకుడు మంచి సుందర స్వరూపుడుగా యుండును. లగ్నము నందు కుజుడున్న గోధుమవర్ణముగను, శని, రాహు కేతువులున్న నలుపువర్ణముగను, బుధుడున్న చురుకుతనము గలవాడుగను నుండును. లగ్నమునందు రవియున్న జాతకుని దురహంకారమును, చంద్రుడున్న మైత్రని స్వభావమును, కుజుడున్న కోపమును, బుధుడున్న చురుకుదనమును, గురుడున్న తెలివి, వివేకము, జ్ఞానమును, శుక్రుడున్న రసికత్వము, విలాసమును, శనియున్న మితభాషిత్వము, శాంతి జీవనము, అపనమ్మకమును సూచించును. చంద్రుడు, చంద్రుడున్నస్థానము, వాని రాశి, యితర గ్రహములతో వాని సంయోగము, వానిపైగల యితర గ్రహముల దృష్టి మొదలగు వానిని బట్టి గలుగు ఫలములను పైఫలములతో మిశ్రమము జేసి జాతకునియొక్క రూపము, స్వభావము, ఆరోగ్యము మొదలగునవి చెప్పవలెను.

మిథున, సింహ, ధనుస్సు, కుంభ లగ్నములయందు జన్మించిన జాతకుడు దీర్ఘ శరీరము గలవాడును, మేష, కన్య, తుల, వృశ్చిక లగ్నములయందు జన్మించిన మధ్యమ పొడవు గలవాడును, వృషభ, కర్కాటక, మకర, మీనముల యందు జన్మించిన జాతకుడు పొట్టివాడై యుండును.

లగ్నాధిపతి రాశి స్థానములో మొదటి భాగల యందున్న దీర్ఘశరీరము గలవాడును, మధ్యభాగల యందున్న మధ్యమ పొడవు గలవాడును, రాశి చివరగల యందున్న పొట్టివాడగును. లగ్నాధిపతి యెక్కువ భాగలను అతిక్రమించియున్న జాతకుడు స్థూలశరీరము గలవాడగును. లగ్నమును గురుడు శుభదృష్టిచే వీక్షించుచున్న జాతకుడు అధిక బరువు గలవాడుగా యుండును. అదే శని వీక్షణ గలిగియున్న జాతకుడు కృశించిన శరీరము గలవాడగును. లగ్నమును శుక్రుడు వీక్షించుచున్న జాతకుడు సుందర రూపము గలవాడగును. లగ్నస్థానమును చంద్రుడు వీక్షించుచున్న, గొప్ప ముఖలక్షణములు గలిగియుండును. లగ్నమును కేతువు వీక్షించుచున్న జాతకుడు పొట్టివాడగును. శని లేక రవి దృష్టివలన వెంట్రుకలు తొందరలో వృద్ధి జెందును.

నవాంశచక్రములో చంద్రుడున్న స్థానమునుబట్టి జాతకునియొక్క రూపము, నైజమును విచారించవలెను. వరాహ మిహిరాచార్యులు యిదే పద్ధతి అవలంభించియున్నారు. జాతకతత్వములో మహదేవుడు లగ్న చక్రములో యే గ్రహమైతే బలవత్తరమైన శక్తి గలిగియుండునో ఆ గ్రహముయొక్క రూపము గలిగియుండునని చెప్పియున్నాడు. అదే గాక నవాంశ చక్రములో చంద్రుడున్న స్థానమునుబట్టి జాతకుని రంగు, వన్నె, చాయను, త్రింశాంశలో రవియున్న స్థానమునుబట్టి స్వభావము, నైజమును విచారించవలెను.

సంపద

జాతకుని భాగ్యమును సంపదను చర్చించునపుడు 4-5-9-11 స్థానములను, కారకగ్రహమైన గురుని విచారించవలెను. రెండు గ్రహముల యొక్క సంబంధము సూచించుటకు (1) రెండు గ్రహములు ఒకేస్థానము నందుండుట (2) రెండు గ్రహములు పరస్పర వీక్షణము గల్గియుండుట (3) రెండు గ్రహములు పరివర్తన గలిగియుండుట (4) ఒక గ్రహము యింకొక గ్రహముయొక్క స్థానమునందుండి ఆ స్థానాధిపతిని వీక్షించుచుండుట (5) ఒక గ్రహము యింకొక గ్రహమును వీక్షించుచూ వీక్షించబడు గ్రహము వీక్షించుచున్న గ్రహముయొక్క స్వస్థానమును జేరియుండుట మొదలగునవి గలిగి యుండవలెను.

ఈ క్రింద వివరించిన స్థానాధిపతుల సంబంధము జాతకునికి ధనము, సంపద వృద్ధిపొందుట సహకారులుగా నుండును.

(1) 1-2 (2) 1-4 (3) 1-5 (4) 1-9 (5) 1-10 (6) 1-11 (7) 2-4 (8) 2-5 (9) 2-9 (10) 2-10 (11) 2-11 (12) 4-5 (13) 4-9 (14) 4-10 (15) 4-11 (16) 5-9 (17) 5-10 (18) 5-11 (19) 9-10 (20) 9-11 (21) 10-11.

జాతకునియొక్క ధనసంపదలు పై గ్రహములయొక్క బలాబలములు, స్థానము, రాశి, అవి పొందు శుభవీక్షణములు మొదలగు వానిపై ఆధారపడి యుండును.

దారిద్ర్యము

జాతకునియొక్క దారిద్ర్యమును చర్చించునపుడు ఈ క్రింద చూపబడిన స్థానాధిపత్యములు గల గ్రహముల యొక్క సంయోగము, పరివర్తన, పరస్పర వీక్షణ జాతకుని ధనము, సంపదను క్షీణింపజేయును.

(1) 1-6 (2) 2-6 (3) 3-6 (4) 4-6 (5) 5-6 (6) 7-6 (7) 8-6 (8) 9-6 (9) 10-6 (10) 11-6 (11) 12-6 (12) 8-12 (13) 1-12 (14) 2-12 (15) 3-12 (16) 4-12 (17) 5-12 (18) 7-12 (19) 9-12 (20) 10-12 (21) 11-12.

ఏ జాతక చక్రమునందైనను ప్రత్యేకముగా మంచిగాని చెడుగాని తెలుపుటకు గ్రహముల యొక్క సంయోగము గలిగియుండుట అరుదు. అట్టి సందర్భములలో ఆ కలయికలన్నిటిని సమన్వయ పరచి ఫలములను నిర్ధారించ

వలయును. ఒక్కొక్కపుడు జాతకునికి గ్రహదశాబలము శుభప్కరమై యున్నపుడు భాగ్యము, సంపద గలుగుటయు, గ్రహదశ వ్యతిరేకముగా యున్న పుడు భాగ్యము, సంపద మొదలగునవి గోల్పోవుటగూడ సంభవించు చుండును.

చంద్రుడు, గురుడు, శుక్రుడు బలహీనులై పాపగ్రహ సంయోగముగాని, పాపగ్రహ వీక్షణముగాని గలిగియున్న అట్టి జాతకునికి ధన లోపము గలుగుచున్నది. ఏకాదశస్థానము ధనాదాయమునకు, ద్వితీయ స్థానము అధిక సంపదకు, నవమస్థానము భాగ్యమునకు, నాల్గవస్థానము స్థిరాస్తులకు నిలచియున్నవి. లగ్న, ద్వితీయస్థానములందు శుభగ్రహములున్న జాతకుడు ధనముగల వాడగును. ఏకాదశస్థానమందు పాపగ్రహములున్నను, శుభ గ్రహములున్నను జాతకునికి ఆదాయము వృద్ధి పొందును. ద్వాదశ స్థానము నందు శుభగ్రహములున్న కీడు చేయునుగాని అదే స్థానమునందు పాప గ్రహము లున్న జాతకుని ధనసంపదలు నశింపజేయును. పాపగ్రహములే గాక షష్ఠ, అష్టమ, ద్వాదశాధిపతులు ద్వితీయ స్థానమునందున్న జాతకుని యొక్క సంపద, ధనము దుర్వ్యయమగును.

వాక్కు

వాగ్ధాటి లేక ప్రసంగము ద్వితీయస్థానము, బుధుని బట్టి విచారించ వలయును. ఇవి రెండు బలముగలిగి శుభవీక్షణము గలిగియున్న జాతకుడు మంచి వాగ్ధాటి గలవాడగును. ద్వితయస్థానమునందు పాపగ్రహములున్నను లేక పాపగ్రహములచే వీక్షింపబడుచున్న జాతకుడు క్రూరమైన ప్రసంగము నిచ్చు వాడుగా యుండును. అట్లుగాక ద్వితీయస్థానము నందు శుభగ్రహము లున్నను లేక శుభగ్రహములచే వీక్షించబడుచున్న జాతకునియొక్క వాక్కులు సరసత గలవిగను, మధురమైనవిగను యుండును.

స్థిరాస్తులు

స్థిరాస్తులు చర్చించునపుడు నాల్గవస్థానము, వాని స్థానాధిపతిని, కుజుని విచారించవలెను. నాల్గవస్థానము బలహీనమైన అష్టమస్థానము శక్తి వంతమై యున్న జాతకుడు పూర్వులు ఆర్జించిన గృహమును విక్రయించి నూతన గృహ నిర్మాణము చేయును. లగ్నాధిపతి చతుర్థ స్థానాధిపతితో ముఖ్యముగా చతుర్థ స్థానములో కలిసియున్న జాతకునికి ఆకస్మికముగా స్థిరాస్తి సంక్రమించును.

స్త్రీ పురుష భ్రాతలు

స్త్రీ పురుష భ్రాతలను తృతీయస్థానము, భ్రాతృకారకుడైన కుజుని వలన విచారించవలయును. తృతీయస్థానము, తృతీయాధిపతి బలముగాయుండి కుజుడు పాపగ్రహ సంయోగము, పాపగ్రహ వీక్షణము గలిగి బలహీనుడై యున్నను లేక కుజుడు బలవంతుడై తృతీయస్థానము, తృతీయాధిపతి బలహీనులై యున్న భ్రాతృసౌఖ్యము అంతగాయుండదు. తృతీయస్థానము, తృతీయాధిపతి, కుజుడు బలహీనులై యున్న భ్రాతృ సౌఖ్యము క్షీణించును.

తృతీయస్థానమునందు పాపగ్రహములున్న జాతకుని ధైర్యసాహసములు వృద్ధి చెందును. కాని భ్రాతలయొక్క దీర్ఘాయుష్యమునకు కీడు గలుగుట జాతకునికి వారితో స్నేహభావము చెడిపోవుట మొదలగునవి సంభవించును. తృతీయ స్థానమునందు పురుష గ్రహములున్నను లేక ఆస్థానమును పురుషగ్రహములు వీక్షించుచున్నను పురుషభ్రాతలు యెక్కువుగా యుందురు. అదే స్త్రీ లేక నపుంసక గ్రహములు తృతీయస్థానము నందున్నను, లేక తృతీయస్థానమును వీక్షించుచున్న స్త్రీభ్రాతలు యెక్కువుగా యుందురు.

తల్లి

తల్లిని నాల్గవస్థానము, చంద్రునిబట్టి, విచారించవలయును. ఈ నాల్గవ స్థానము చంద్రుడు పాపగ్రహ వీక్షణము, పాపగ్రహ సంయోగము చెందియున్న జాతకుని తల్లి కొద్దికాలమునకే నశించును. నాల్గవస్థానము పాపగ్రహ వీక్షణము, పాపగ్రహ సంయోగము చెందియున్న జాతకుని తల్లికి స్నేహభావము యుండదు. ఆదేవిధముగా చంద్రుడు పాపక్రాంతుడై పాపగ్రహ సంయోగముగాని, పాపగ్రహ వీక్షణముగాని గలిగియున్న జాతకుడు పై ఫలములనే పొందును. లగ్నాధిపతి యొక్కయు, నాల్గవ స్థానాధిపతి యొక్క సంబంధమును గూడ చర్చించవలెను.

జాతకుని యొక్క మాతృశ్రేయస్సు విచారించునపుడు మాతృ కారక గ్రహములైన శుక్రుడు మఱియు చంద్రునిబట్టి నిర్ణయించవలెను. జాతకుడు పగలు జన్మించినవాని జన్మచక్రములో శుక్రుడున్న స్థానము లగ్నముగను, రాత్రి జననమైన చంద్రుడున్న స్థానమును లగ్నముగను, తరువాత స్థానమును ద్వితీయముగా గ్రహించి ఈ వరుసక్రమములో ద్వాదశస్థానము వరకు గ్రహించి జాతకుని తల్లియొక్క ఫలములను నిర్ణయించవలెను.

తండ్రి

తండ్రిని గుఱించి దశమస్థానమును, సూర్యుని విచారించవలయును. దశమస్థానము, దశమాధిపతి, రవి బలము గలిగియున్న జాతకునియొక్క తండ్రి దీర్ఘాయుష్యము గలవాడుగ నుండును. దశమ స్థానమునందు పాపగ్రహము లున్నను లేక దశమస్థానమును పాపగ్రహములు వీక్షించుచున్నను లేక దశమస్థానాధిపతి లేక రవి పాపగ్రహ సంయోగముగాని లేక పాపగ్రహ వీక్షణముగాని గలిగియున్న జాతకుని తండ్రికి ఆయుష్యము క్షీణించును. లేదా జాతకుడు తండ్రితో యెక్కువ కాలము కలిసి యుండడు. జాతకుడు తండ్రికి మంచి సఖ్యత లేనివాడుగా యుండును. హిందూదేశములో దక్షిణప్రాంత జ్యోతిష్కులు తండ్రిని గుఱించి దశమస్థానమునకు బదులు నవమస్థానమును బట్టి విచారించెదరు.

జాతకుని యొక్క తండ్రిని గూర్చి చర్చించునపుడు జాతకుడు పగలు జన్మించిన కారకగ్రహము సూర్యునిగను, రాత్రి జననమైన కారక గ్రహము

శనిగను భావించి తానున్న స్థానమునే లగ్నముగా గ్రహించి ఈ లగ్నమును బట్టి జాతకుని తండ్రియొక్క నైజము, ఆకారము, రూపము మొదలగు వానిని తెలుసుకొనవలెను. ఈ నిర్ణయించిన లగ్న స్థానము నుండి రెండవస్థానమును తండ్రియొక్క ధనస్థానముగా భావించివాని శ్రేయస్సు, ధనము, భాగ్యము, సంపద, అభ్యుదయము మొదలగు వానిని విచారించవలెను. వీని మూడవస్థానమును బట్టి జాతకుని తండ్రియొక్క సోదరుల స్వభావము మొదలగునవి తెలుసుకొనవలెను. నాల్గవస్థానమును బట్టి జాతకుని నాయనమ్మ యొక్క సౌఖ్యమును, ఐదవ స్థానమును బట్టి తండ్రియొక్క తెలివి, ఆదరణ, అభిమానమును, షష్ఠస్థానమును బట్టి వాని ప్రేమ, గర్వము, అహంభావమును, భాగ్యస్థానమును బట్టి వాని యోగ్యత, గుణము మొదలగునవియును, రాజ్యస్థానమును బట్టి వాని వృత్తి మొదలగునవియును, లాభస్థానమును బట్టి ధనాభివృద్ధి హెచ్చుతగ్గులను, ద్వాదశస్థానమును బట్టి వాని ధన వ్యయము హెచ్చు తగ్గులను విచారించవలెను.

వృత్తి

వృత్తి యనునది నాలుగు భాగములుగా విభజింపవచ్చును. (1) వ్యవసాయము (2) ఉద్యోగము (3) సొంతవృత్తి (4) వ్యాపారము పూర్వము భారతదేశములో వృత్తి వారసత్వపు హక్కుగా నిర్ణయించబడి యుండెడిది. కాని యిప్పటి కాలములో యెవరికి అనుకూలమైన పనులు వారు చేసుకొనుచున్నారు. అయినప్పటికి వారసత్వము, అర్హత, అభిరుచి మరియు పూర్వాచారము మొదలగునవి జాతకుని యొక్క వృత్తిని చర్చించునపుడు విచారించవలెను.

వ్యవసాయము :- నాల్గవస్థానము లేక నాల్గవ స్థానాధిపతి ద్వితీయ, నవమ లేక ఏకాదశ స్థానములకు గాని లేక వాని అధిపతులకుగాని సంబంధము గలిగియుండును. శుక్రుడు మాగాణి భూములకును, శని వ్యవసాయమునకు స్నేహభావము గలిగియుండును. హిందూశాస్త్రరీత్యా కుజుడు భూపుత్రుడుగా పరిగణింపబడుచున్నది. కాన యివియును చర్చనీయాంశములై యున్నవి.

ఉద్యోగము :- తృతీయ, షష్ఠ, దశమ స్థానములను, వానియొక్క అధిపతులను విచారించవలెను. లగ్నాధిపతి తృతీయస్థానము నందున్నను, లేక షష్ఠస్థానము నందున్న జాతకుడు ఉద్యోగము జేయు బుద్ధి గలవాడుగా యుండును. కుజుడు లగ్న, తృతీయ లేక దశమస్థానము నందున్నను లేక శక్తివంతుడైన కుజుడు లగ్నచక్రములో యేస్థానము నందున్నను జాతకుడు ఆయుధములు ధరించునట్టి మిలటరీ లేక పోలీసు ఉద్యోగమునందు ప్రవేశించును. అట్లుగాకున్న అగ్నికి సంబంధించిన ఫ్యాక్టరీలలో ఉద్యోగము చేయువాడుగ నుండును.

వర్తకము, వ్యాపారము లేక స్వంతవృత్తి అనగా డాక్టరు లేక లాయరు మొదలగు వానికి సరియైన నిబంధన లేవి తెలిపి యుండలేదు. సప్తమ

స్థానాధిపతి బలహీనుడై యున్నను లేక సప్తమ స్థానమునందు పాపగ్రహ ములున్నను లేక సప్తమస్థానమును పాపగ్రహములు వీక్షించుచున్నను జాతకుడు భాగస్వాములున్న వ్యాపారములలో భాగస్తుడుగా యుండరాదు.

సాధారణముగా నవమ, దశమస్థానములు, వాని అధిపతులు బలము గలిగియున్న జాతకుడు తన వృత్తిలో మంచి పదవి యందుండగలడు. రాజకీయమైన వృత్తికి సూర్యుడు గూడ బలవంతుడై యుండవలెను. ప్రజలచే యెన్నుకొనదగిన ప్రతినిధికి చంద్రుడు బలవంతుడై యుండవలెను. చంద్రుడు పామర జనులకును రవి పెద్దవారలకు ప్రాతినిధ్యము వహించి యుందురు.

వివాహము

కళత్రాధిపతియున్న రాశినాథుడు కళత్రాధిపతియున్న అంశనాథుడు, శుక్రుడు, చంద్రుడు, అను వారిలో నెవరు బలవంతులో వాని యొక్క దశాంతర్దశలయందు జాతకునకు వివాహము జరుగును. మఱియు సప్తమాధిపతి యున్న నవాంశరాశికి త్రికోణమునందు గురుడు ప్రవేశించినపుడైనను వివాహము జరుగును. శుక్రునితో గూడుకొనిన కళత్రాధిపతి యున్న రాశినాథునియొక్క దశాంతర్దశల యందు జాతకునికి వివాహము జరుగును. మఱియును, ధనాధిపతి యున్న రాశనాథుని యొక్క దశాంతర్దశల యందు గూడ వివాహము జరుగును. మఱియును, పది పదునొకండు స్థానముల కధిపతులగు వారియొక్క దశాంతర్దశల యందు గూడ వివాహ మగును. సప్తమాధిపతితో గూడుకొని కళత్రస్థానము నందున్న వానియొక్క దశాంతర్దశల యందుగూడ వివాహ మగును. పాపరాశియందున్న శుభగ్రహము దశామధ్యమందు వివాహాదికము సమకూర్చును. లగ్నాధిపతియున్న నవాంశాధిపతియొక్క స్వక్షేత్రమునందు గోచారవశము చేత గురు చంద్రులు ప్రవేశించియున్న కాలమునందు జాతకునకు వివాహ మగును.

సప్తమాధిపతి గోచారవశము చేత శుక్రుని గృహమునందు ప్రవేశించిన కాలమునందైనను, గోచారవశము చేత గురు చంద్రులు కేంద్రముల యందున్న కాలమునందైనను జాతకునికి వివాహమగును. మఱియును, లగ్నాధిపతితోడును, సప్తమాధిపతితోడను కూడిన గ్రహముల యొక్క దశాంతర్దశల యందు మనోహరురాలగు భార్య లభించును.

కళత్ర స్థానాధిపతి శుభరాశియందున్నను. శుక్రుడు స్వస్థానమునుగాని స్వోచ్చక్షేత్రమును గాని పొందియున్నను అట్టి జాతకునికి 5 లేక 9వ సంవత్సరము నందు వివాహము సామాన్యముగా జరుగును. శుక్ర గ్రహము కుటుంబరాశిలో యున్నను, కళత్ర స్థానాధిపతి స్వోచ్చాది బల రాశుల యందున్న జాతకునికి 10 లేక 16వ సంవత్సరమున సామాన్యముగా వివాహము జరుగును. శుక్రుడు లగ్నాధిపతియై యున్నను, లేక కేంద్రగతుడై యున్నను, లేక లగ్నాధిపతి శనిరాశిలో యున్నను, జాతకునికి 11వ యేట వివాహము

సంభవించును. శుక్రుడు లగ్న కేంద్రగతుడై యున్నను లేక ఆ లగ్న కేంద్రముల నుండి సప్తమరాశిలో యున్నను జాతకునికి 12-వ యేట వివాహము జరుగును. చంద్రుడున్న స్థానము నుండి సప్తమ స్థానమునందు శుక్రుడున్నను, లేక శుక్రుని స్థానమునుండి సప్తమస్థానమున శని యున్నను జాతకునికి 18-వ సంవత్సరము నందు వివాహము జరిగిటిరును. శుక్రుడు భాగ్యరాశి మొదలు నవమరాశిలో యున్నను, దానికి పండ్రెండో రాశి రాహువుతో గూడియున్నను, జాతకునికి 24 లేక 20-వ సంవత్సరమునందు కళత్రప్రాప్తి గలుగును. భాగ్యస్థానము మొదలు సప్తమరాశిలో శుక్రుడున్నను. కళత్ర స్థానాధిపతి దానికంటె సప్తమ రాశిలోయున్నను, జాతకునికి 27 లేక 30-వ యేట వివాహము జరుగును.

లగ్నము మొదలు కళత్రరాశియైన మీనరాశిలో శుభగ్రహములున్నను. 1-4-7 రాశులలో శుభ గ్రహములున్నను, లేక ఆయా రాశ్యాధి పతులు శుభగ్రహ నవాంశలతో గూడియున్నను లేక శుభవీక్షణము గలిగి యున్నను జాతకునికి బాల్యవివాహము జరుగును.

లగ్న, కళత్రరాశి, ధర్మస్థానాధిపతి శుక్ర బృహస్పతులు వీనిలో నెవరు బలవంతులుగా యుందురో వారియొక్క దశలో వివాహాదులు జరుగుచుండును. లగ్నము పాపగ్రహములచే గూడియున్నను, కుటుంబ రాశిగాని, భాగ్యస్థానము గాని, కళత్రస్థానముగాని పాపగ్రహములతో గూడియున్నను లేక క్రూరగ్రహముల నవాంశనుగాని వీక్షణమునుగాని పొందియున్నను, జాతకునికి చాలాకాలమునకు గాని వివాహము జరుగదు. శుక్రుడున్న స్థానమునుండి సప్తమములో చంద్రుడున్నను, చంద్రుడున్న స్థానమునుండి సప్తమములో బుధుడున్నను వీరియొక్క రాశులలో నేదోయొకటి లగ్నముగా యున్నను, సప్తమ రాశ్యాధిపతి లగ్నము నందున్నను, జాతకునికి 21-వ యేట వివాహము జరుగును. సప్తమ స్థానాధిపతి లాభరాశిలో యున్నను, లగ్నాధిపతి కర్మరాశియైన 10-వ రాశిలో యున్నను, జాతకునికి సామాన్యముగా 18-వ సంవత్సరమున వివాహము సంభవించును, ద్వితీయాధిపతి లాభస్థానము నందును, సప్తమ స్థానాధిపతి ధనస్థానమునందున్న యెడల జాతకునికి 13-వ యేడు నిండు లోపల వివాహముజరుగును. శుక్రుడు రంధ్రరాశి మొదలు జామిత్రరాశిలో యున్నను, ఆ రాశ్యాధిపతి అంగారకునితో గూడియున్నను జాతకునికి 22 లేక 27-వ సంవత్సరము దాటులోపల వివాహము జరిగితీరును. రంధ్ర స్థానాధిపతి లగ్న స్థానాధిపతిగాయున్నను, శుక్రుడు లగ్నములో యున్నను జాతకునికి 20 లేక 23 యేండ్లు నిండులోపల వివాహము జరుగును. అష్టమాధిపతి లగ్నములో యున్న యెడల జాతకునికి 10-వ సంవత్సరమున మొదట వివాహమును, 22-వ సంవత్సరములో ద్వితీయ వివాహమును, 33-వ సంవత్సరములో తృతీయ వివాహము జరుగును.

ద్వితీయస్థానమున శుక్రుడును, సప్తమాధిపతి లాభస్థానమునందున్న జాతకునికి 10-వ యేట గాని లేక 16-వ యేట గాని వివాహము జరుగును. శుక్రుడు లగ్నకేంద్రమును, లగ్నాధిపతి సప్తమస్థానమునందున్న జాతకునికి 11-వ యేట వివాహము జరుగును. శుక్రుడు లగ్నము యొక్క కేంద్రముననుు, శుక్రుడున్న స్థానమునుండి సప్తమస్థానమున శని యున్న జాతకునికి 11-వ యేట వివాహము జరుగును. లగ్నాధిపతి సప్తమాధిపతి పరివర్తన జెందియున్న జాతకునికి 14-వ యేటగాని లేక 21-వ యేటగాని వివాహము జరుగును. ద్వితీయస్థానమున శుక్రుడుండి, ద్వితీయాధిపతి కుజునితో కలసియున్న జాతకునికి 22-వ యేటగాని లేక 27-వ యేటగాని వివాహము జరుగును. సప్తమాంశయందు లగ్నాధిపతియుండి, సప్తమాధిపతి ద్వాదశస్థానము నందున్న జాతకునికి 23-వ యేటగాని లేక 26-వ యేటగాని వివాహము జరుగును. అష్టమాంశ యందు సప్తమాధిపతి యుండి, లగ్నాంశయందు శుక్రుడున్న జాతకునికి 23-వ యేటగాని లేక 25-వ యేటగాని వివాహము జరుగును. తృతీయ స్థానమున శుక్రుడుండి, నవమస్థానమున సప్తమాధిపతి యున్న జాతకునికి 27-వ యేటగాని లేక 30-వ యేటగాని వివాహము జరుగును. పంచమస్థానమున శుక్రుడుండి, నాల్గవస్థానమున రాహువు యున్న జాతకునికి 24 లేక 27వ యేటగాని లేక 30 లేక 31-వ యేటగాని వివాహము జరుగును.

సప్తమస్థానమున గురుడుండి శుభగ్రహముచే వీక్షించబడుచున్ననూ లేక సప్తమస్థానమున గురుడు ఉచ్చను పొందియున్న జాతకునికి 21-వ యేట వివాహము జరుగును. లగ్నముయొక్క కేంద్రము నందు శుక్రుడుండి, లగ్నాధిపతి నాల్గు లేక సప్తమ స్థానమునందున్న జాతకునికి 11-వ యేట వివాహము జరుగును. నాల్గు, యేడు లేక దశమ స్థానమున శుక్రుడుండి, సప్తమస్థానమున శనియున్న, జాతకునికి 12-వ యేటగాని లేక 21-వ యేటగాని వివాహము జరుగును. చంద్రుడున్న స్థానమునుండి సప్తమస్థానమున శుక్రుడుండి, శుక్రుడున్న స్థానమునుండి సప్తమస్థానమున శనియున్న జాతకునికి 15-వ యేట వివాహము జరుగును. లగ్నాధిపతి దశమస్థానమునను, ద్వితీయాధిపతి లాభస్థానమునందున్న జాతకునికి 15-వ యేట వివాహము జరుగును. ద్వితీయ లాభాధిపతులు పరివర్తన జెందియున్న జాతకునికి 13-వ యేట వివాహము జరుగును. షష్ట స్థానాధిపతి సప్తమస్థానము నందుండి, లగ్నాధిపతి శుక్రునితో కలసియున్న జాతకునికి 25-వ యేటగాని లేక 33-వ యేటగాని వివాహము జరుగును.

సప్తమ స్థానాధిపతికి మూలత్రికోణరాశి యందు గురుడు ప్రవేశించిన కాలమున జాతకునికి వివాహము జరుగును. కళత్రకారకుడైన శుక్రుని మూలత్రికోణరాశి (అనగా తులారాశి 15°) యందు గురుడు ప్రవేశించి

నపుడుగూడ వివాహము జరుగును. జన్మలగ్నాత్తు, చంద్రలగ్నాత్తు సప్తమ స్థానమున గురుడు ప్రవేశించిన కాలమందుగూడ వివాహము జరుగును. జన్మ జాతకచక్రము ప్రకారము లగ్నమును, సప్తమాధిపతిని శోధించగా స్ఫుటరాశి యొకటియై ఆ రాశియందు గురుడు ప్రవేశించినపుడు జాతకునికి వివాహము జరుగును. చంద్రాధిష్టత రాశిని బట్టిగూడ యిటులనే విచారించవలయును. సప్తమస్థానము నందున్న గ్రహము యొక్క దశయందుగాని లేక సప్తమ స్థానాధిపతి యొక్క దశయందు గాని లేక సప్తమ స్థానమును వీక్షించుచున్న గ్రహముయొక్క దశయందుగాని జాతకునియొక్క వివాహము జరుగునని మంత్రేశ్వరుని యొక్క జాతక ఫలదీపికలో వ్రాయబడియున్నది.

సప్తమ స్థానమునందున్న గ్రహము, సప్తమాధిపతి మఱియు శుక్రుడు, వీరిలో నెవరు బలవంతులో వారున్న రాశిక్షేత్రము యేదిశను సూచించునో ఆదిశయందున్న గ్రామము లేక పట్టణము నుండి జాతకునికి కళత్రము ప్రాప్తించును. శుక్రుడున్న స్థానమునకు యేడవస్థానము యేదిక్కును సూచించునో ఆ దిక్కున జాతకుని కళత్రము జనించి యుండును.

కళత్రము

భార్యను గూర్చి చర్చించునపుడు సప్తమస్థానము, సప్తమాధిపతి, శుక్రుని విచారంచవలెను. శుక్రుడు బలవంతుడై యున్న జాతకుడు సుఖదాంపత్యము గలవాడగును. సప్తమస్థానమును బట్టి జాతకుని కామసుఖమును గూడ విచారించవచ్చును. సప్తమస్థానము సప్తమాధిపతి, శుక్రుడు బలహీనులైయున్న జాతకుడు కామసుఖము అంతగా లేనివాడగును. కామసుఖము విచారించు నపుడు ద్వాదశస్థానమును గూడ చూడవలయును. ద్వాదశస్థానము నందు శుక్రుడున్న జాతకుడు కామసుఖము గలవాడును, యితర స్త్రీలతో సంబంధము గలవాడుగా యుండును. లగ్నాధిపతికంటె సప్తమాధిపతి బలవంతుడై యున్న జాతకుడు తనకంటె గొప్పవారింట స్త్రీని వివాహము చేసుకొనును. పాపగ్రహములు లగ్న, ద్వితీయ, చతుర్థ సప్తమ, అష్టమ, ద్వాదశ స్థానము నందున్న జాతకుడు యుక్తకాలమునకు ముందుగనే భార్యను గోల్పోవును. కాని భార్య జాతకములో ఈ సంకటనలు అస్తమించియున్న పై సంకటన జరుగనేరదు. భర్తను చర్చించునపుడు భార్యకు వుపయోగించిన నిబంధనలనే పాటించవలెను. ఈ నియమములే గాక ఆమె యొక్క గురునిగూడ పరీక్షించవలెను. భర్త కారకుడు గురుడు.

ఆయుర్దాయము

ప్రాచీన గ్రంథములలో ఆయుర్దాయ విషయములో అనేకలెక్కలు, నిబంధనలు యున్నప్పటికి వానిలో దీర్ఘాయువును సూచించు ముఖ్యమైన కొన్ని అంశములు ఈ క్రింద వివరించబడినవి.

1. లగ్నము, లగ్నాధిపతి బలము గలిగియుండి వీని రెండింటికి శుభగ్రహ వీక్షణము గల్గి యుండవలెను.

2. శుభగ్రహములు కేంద్రము లేక కోణములందుండి బలముగల వారలై యుండవలెను.

3. పాపగ్రహములు తృతీయ, షష్ఠ, యేకాదశ స్థానములయందుండ వలెను.

4. అష్టమస్థానాధిపతి మంచి బలవంతుడై లగ్నాధిపతికంటె తక్కువ బలము గలిగి యుండవలెను. అష్టమాధిపతి శుభగ్రహ సంయోగముగాని శుభగ్రహ వీక్షణముగాని గల్గియుండవలెను.

5. అష్టమస్థానము శుభగ్రహ వీక్షణము గలిగి యుండవలెను.

6. చంద్రుడు బలవంతుడై శుభగ్రహ సంయోగముగాని లేక శుభ గ్రహ వీక్షణము గాని గలిగి యుండవలెను. చంద్రుడు బలహీనుడై పాపగ్రహ సంయోగము గాని పాపగ్రహ వీక్షణముగాని గలిగియున్న జాతకుడు బాల్యము నందే నశించును.

7. లగ్నము, లగ్నాధిపతి, లగ్నాధిపతియున్న యింటి యొక్క అధిపతియును శుభస్థానమునందున్న సుభగ్రహములచే జూడబడుచుండగా బుట్టినవాడు దీర్ఘాయుష్మంతు డగును.

8. లగ్నము నుండి మూడవ స్థానమున అష్టమ స్థానాధిపతి యున్నను లేక శనిగ్రహము అష్టమ స్థానమునందున్న జాతకుడు దీర్ఘాయుష్యము గలవాడగును.

పై అంశములను బట్టి జాతకునికి ఆయుర్దాయము దీర్ఘ, మధ్యమ, అల్పమైనది నిర్ణయించ వచ్చును.

పిత్రార్జితము

పిత్రార్జితము లేక పూర్వీకుల వలన సంక్రమించిన ఆస్తి సామాన్యమైన జాతకుని చక్రములో చెప్పదగిన సూచన లేమి గోచరించవు. పిత్రార్జితమునకు అష్టమస్థానము, అష్టమస్థానాధిపతి బలముగా యుండవలెను. అష్టమాధిపతి ద్వితీయ లేక ఏకాదశస్థానము నందున్నను లేక ద్వితీయాధిపతి లేక ఏకాదశాధిపతి బలముగలిగి అష్టమస్థానము నందుండి శుభగ్రహ దృష్టి గలిగియున్న జాతకునికి పిత్రార్జితము సంక్రమించును.

విదేశయానము

విదేశయానమును విచారించునపుడు నవమస్థానము, ద్వాదశస్థానమును బట్టి చర్చించవలెను. నవమస్థానమున శుభగ్రహములున్న జాతకుడు విదేశీయులు, విదేశముల నుండి లాభము పొందగలడు. నవమ స్థానాధిపతి ద్వాదశస్థానమునందున్నను లేక ద్వాదశస్థానాధిపతి నవమ స్థానమునందున్న జాతకుడు విదేశయానము చేయగలడు. అష్టమస్థానమున శుభ గ్రహములు

బలవంతులై యుండి శుభగ్రహ వీక్షణము గలిగియున్న జాతకుడు సముద్రయానముపై లాభము పొందగలడు.

వాహనములు

వాహనములు నాల్గవస్థానము, శుక్రుని బట్టి విచారించవలెను. జాతకునికి మోటారువాహనము లుండవలెనన్న అతని జీవిత హోదా, సంపద ధనమును గూడ చర్చించవలెను.

స్నేహితులు

పశ్చిమదేశవాసులు స్నేహితులను ఏకాదశస్థానమును బట్టి విచారించెదరు. కాని హిందూ జ్యోతిష్కులు నాల్గవస్థానము, బుధుని బట్టి విచారించుచున్నారు. శుక్రుడు యితరులతో ముఖ్యముగా స్త్రీలతో సంబంధ బాంధవ్యములు కలుగ జేసుకొని మిత్రత్వము గలిగియుండువాడు గనుక వానిని గూడ విచారించవలెను. లగ్నాధిపతి బలముగా యుండి శుభ గ్రహములతో సంబంధము గలిగి శుభ స్థానమునందున్న జాతకుడు గౌరవ మర్యాదలు గలిగి గొప్పవారితో స్నేహము గలిగియుండును. అట్లుగాక లగ్నాధిపతి బలహీనుడై పాపగ్రహ వీక్షణము గలిగి, పాపగ్రహములతో సంబంధము గలిగియున్న జాతకుడు హీనులతో స్నేహము చేయువాడును, వంచెనచేయు స్నేహితులు గలవాడుగ నుండును.

శత్రువులు

షష్ఠస్థానము, షష్ఠాధిపతి, కుజుడు, శని గ్రహములను బట్టి శత్రువులను విచారించవలెను. ఇవి శక్తివంతమైయున్న జాతకునికి శత్రు నాశము గలుగును. వీనితోపాటు లగ్నము, లగ్నాధిపతికూడ బలము గలిగి యుండవలెను. లగ్నము, లగ్నాధిపతి బలహీనులై షష్ఠస్థానాధిపతి లగ్నాధిపతికంటె బలవంతుడైయున్న జాతకుడు శత్రుభయము గలవాడగును. కుజుడు బలవంతుడైయున్న శత్రునాశము గలుగజేయును. శని బలవంతుడైయున్న అదేవిధమైన గుణములు గలిగియుండును.

వ్యాధులు

ఏ స్థానమైతే నైసర్గిక పాపిచే వీక్షించబడుచుండునో లేక ఆక్రమించ బడుచుండునో ఆ స్థానమునకు సంబంధించిన శరీరభాగమునకు రోగము సంభవించును. ద్వితీయ ద్వాదశస్థానములందు పాపగ్రహములున్నను, అష్టమ, షష్ఠస్థానముల యందున్న పాపగ్రహములు ద్వితీయ, ద్వాదశస్థానములను వీక్షించుచున్నను జాతకునికి దృష్టిమాంద్యము సంభవించును. రవి శుక్రులు లేక చంద్ర శుక్రులు కలిసి షష్ఠ లేక ద్వాదశ స్థానమునందున్న యెడమ నేత్రమునకును, వారలే అష్టమ లేక ద్వితీయ స్థానమునందున్న కుడినేత్రమునకు దృష్టిమాంద్యము గలుగజేయు వారలగుచున్నారు. ఈ స్థానములయందు శుక్రుడున్న జాతకుని యొక్క దృష్టిని క్షీణింపజేయు స్వభావసిద్ధమైన మనో లక్షణములు గలవాడగు చున్నాడు. దంతములకు ద్వాదశస్థానము సంబంధించి

యున్నది. పాపగ్రహములు పంచమస్థానము నందున్ననూ లేక ఏకాదశ స్థానము నందున్న పాపగ్రహములు పంచమస్థానమును వీక్షించుచున్న జాతకుడు గర్భ రోగము గలవాడగును. అష్టమస్థానమున పాపగ్రహములు ముఖ్యముగా కుజుడున్న జాతకునికి మూలవ్యాధి, రక్తసంబంధమైన వ్యాధులు సంభవించును. నాల్గవస్థానమున్ను, చంద్రుడు పాపక్రాంతమైయున్న జాతకునికి హృదయరోగము సంభవించును. లగ్నస్థానమైన కుంభరాశి యందు రవియున్న జాతకునికి హృదయ రోగము సంభవించును. బుధుడు పాపగ్రహ సంయోగముగాని, పాప గ్రహ వీక్షణముగాని గలిగియున్న జాతకునికి నరముల సంబంధమైన రోగము గాని లేక మనో రోగముగాని సంభవించును. చంద్ర బుధులు పాపగ్రహ సంయోగము గాని లేక పాపగ్రహ వీక్షణముగాని గలిగియున్న జాతకునికి ఉన్మాద రోగము సంభవించును.

కుజుడు గడ్డలు, గాయములు, జ్వరములు, కోతలు మొదలగు రోగములను, శుక్రుడు మూత్రరోగములను, గురుడు రక్తపోటు మొదలగు రోగము లను, శని అజీర్ణము, పోషక ఆహారములు లోపించుట మొదలగు రోగములను గలుగజేయును. కేతువు కుజునివలెను, రాహువు శనివలెను ఫలముల నిచ్చును.

ఏ గ్రహమైనను 2-3-6-8-11-12 స్థానములకు అధిపతియై బలహీనమైన రాశియందుండి, దుస్థానమును చేరి పాపగ్రహదృష్టి గలిగి, ప్రత్యేకముగా వీక్షించు గ్రహము దుస్థానాధిపతియైయున్న జాతకుడు పై గ్రహస్థితిని బట్టి వాత, పిత్త లేక కఫరోగములచే బాధపడును.

జాతకుని రోగసంబంధమైన విషయములు చర్చించునపుడు కుజుడు, శని, షష్ఠస్థానము, షష్ఠస్థానాధిపతిని విచారించవలెను. లగ్నాధిపతి 6-8-12 స్థానముల యందుండి పాపగ్రహ సంయోగము చెందియున్న జాతకు[illegible] యొక్క ఆరోగ్యము క్షీణించును. మేషరాశియందు పాపగ్రహములు చేరియుండి పాపగ్రహ వీక్షణము పొందియున్న జాతకునికి శిరోరోగము, మెదడుబాధ గలుగును.

సంతానము

పంచమస్థానము, పంచమస్థానాధిపతి, గురునిబట్టి సంతానమును విచారించవలెను. పంచమ స్థానమునందు పాపగ్రహము లున్నను, పంచమస్థానమును పాపగ్రహములు వీక్షించుచున్నను జాతకుని సంతానము అనారోగ్యమై యుండుట లేక నశించుట సంభవించును. లగ్నాధి పతియును పంచమాధిపతియును మిత్రత్వము గలిగి పరస్పర వీక్షణము గలిగియున్నను లేక కలిసియున్నను లేక అధిమిత్రులై యున్నను జాతకుడు తన సంతానము, అధిక ప్రేమానురాగములు గలిగి యుందురు. వారలే అధిశత్రువులై యుండి యొకరికొకరు షష్ఠ, అష్టమ స్థానమునందున్న జాతకునియొక్క సంతానము అధివిధేయత గలవారై యుందురు.

పంచమాధిపతి. చంద్రుడు. శుక్రుడు స్త్రీ క్షేత్రముల యందున్నను లేక స్త్రీ నవాంశల యందున్న వానిని బట్టి జాతకునికి స్త్రీ సంతానము యెంత యుండునది చెప్పవచ్చును. జాతకునియొక్క పుత్ర సంతానము తెలుసుకొనుటకు సప్త, పంచమ, నవమ స్థానముల యొక్క అధిపతులను. గురుని లెక్కించుకొనవలెను.

పంచమస్థానమున రాహువుండి. పంచమాధిపతికి పాపగ్రహముతో సంబంధమొంది యున్న జాతకునికి జనించిన ఆరుగురిలో ముగ్గురు నశించెదరు. గురుడు నీచ లేక శత్రుస్థానమునందున్న జాతకునికి 32వ యేట పుత్రనాశము సంభవించును. లగ్నము లేక గురుడున్న స్థానమునుండి పంచమస్థానమున పాప గ్రహమున్న జాతకుని 32వ యేట పుత్రనాశముగల్గును. గుళికుడు లగ్నమునందుండి, లగ్నాధిపతి నీచస్థానమునందున్న జాతకునికి 26, 33 లేక 40వ యేట సంతాన నష్టముగల్గును. నాల్గవస్థానమున క్రూర గ్రహముండి, అష్టమస్థానమున పంచమాధిపతి యుండి లగ్నాధిపతితో సంబంధము నొందకుండి. పుత్రాధిపతి శుభగ్రహములతో సంబంధమొందియున్న జాతకునికి అయిదుగురు బిడ్డలు నశించెదరు.

పంచమస్థానమున గురుడుండి, పంచమాధిపతి శుక్రునితో సంబంధ యొందియున్న జాతకునికి 32 లేక 33వ యేట పుత్రసంతతిగల్గును. పంచమాధిపతి కేంద్రము నందుండి కారక గ్రహముతో సంబంధమొందియున్న జాతకునికి 30 లేక 35వ యేట పుత్రసంతతి గల్గును. లగ్నమునుండి పంచమస్థానమున గురుడును గురుడున్న స్థానమునుండి నవమస్థానమున శుక్రుడును లగ్నాధిపతితో శుక్రుడు సంబంధ మొందియున్న జాతకునికి 40వ యేట పుత్ర సంతతిగల్గును.

పంచమాధిపతి చరమోచ్చ స్థానము నందుండి, లగ్నాధిపతితో సంబంధ మొంది సంతాన కారకుడైన గురుడు శుభగ్రహముతో సంబంధ మొంది యున్న జాతకునికి 10 మంది సంతానము గల్గును. గురుడు పరమోచ్చ స్థానమునందుండి, ద్వితీయాధిపతి రాహువుతో సంబంధమొంది, సప్తమాధిపతి తన స్వక్షేత్రమునందున్న జాతకునికి 9 మంది బిడ్డలుండెదరు. పంచమ స్థానము నుండి లెక్కించగా నవమ స్థానమున గురుడుండి, పంచమాధిపతి బలవంతుడై, ద్వితీయాధిపతి దశమ స్థానమునందున్న జాతకునికి 8మంది పుత్రులు జనించెదరు. పంచమస్థానమునుండి పంచమ స్థానమున శనియుండి, పంచమాధిపతి తన స్వస్థానమునందున్న జాతకునికి 7 గురు పుత్రులుండి అందులో యిద్దరు కవలలుగా యుందురు. ద్వితీయాధిపతి పంచమస్థానము నందుండి, పంచమాధిపతి ద్వితీయ స్థానము నందున్న జాతకునికి 6గురు పుత్రులుండి, అందులో ముగ్గురు నశించెదరు. లగ్నమునుండి పంచమ స్థానమున గురుడుండి, గురునివద్ద నుండి పంచమ స్థానమున శనియుండి, శనివద్ద నుండి పంచమ స్థానమున రాహువున్న జాతకునికి యేకపుత్ర సంతానము కల్గును. పంచమ స్థానమున కుజుడుండి, లగ్నాధిపతి ద్వితీయ స్థానము నందున్న జాతకుడు కనిన బిడ్డలనెల్ల గోల్పోవును. జనన మొందిన పుత్రులు యెక్కువకాలము జీవించరు.

పంచమస్థానమున రాహువుండి, అష్టమాధిపతి పాపగ్రహముతో సంబంధమొంది, గురుడు నీచయందున్న జాతకునికి తన 32వ యేట పుత్ర మరణము గల్గును. గురుడున్న స్థానమునుండి పంచమ స్థానమునను లేక లగ్నము నుండి పంచమస్థానమునను, పాపగ్రహమున్న జాతకునికి 26వ యేట గాని లేక 33వ యేట గాని లేక 40వ యేట గాని పుత్రనాశము సంభవించును.

ఆకస్మిక లాభములు

ఆకస్మిక లాభములు అనగా స్పెక్యూలేషను, పందెములు, జూదము, లాటరీలు మొదలగు వానివలన గలుగు లాభము. ఇవి విచారించుటకు పూర్వము జాతకచక్రము ధనయోగములు గలిగియుండవలెను. ఈ ఆకస్మిక లాభములు పంచమస్థానము, వాని అధిపతిని బట్టి విచారించవలయును. పంచమస్థానము బలముగలదై వానియందు శుభ గ్రహములుండి శుభగ్రహ వీక్షణము గలిగి పంచమాధిపతి బలవంతుడై ద్వితీయ లేక ఏకాదశస్థానము నందుండి శుభగ్రహ వీక్షణము పొందువాడైయున్న జాతకునికి ఆకస్మిక లాభములు గలుగును. ఈ సంఘటన వ్యతిరేకమై పంచమస్థానము పాపగ్రహ సంయోగము, పాపగ్రహ వీక్షణము గలిగి పంచమాధిపతి ద్వాదశస్థానము నందుండి పాపగ్రహ సంయోగము, పాపగ్రహ వీక్షణము గలిగియున్న జాతకుడు స్పెక్యూలేషన్ మొదలగు వ్యాపారములలో నష్టమును పొందును. చంద్రుడు లేక రాహువు పంచమస్థానము నందున్న జాతకునికి స్పెక్యూలేషన్ వ్యాపారములపై అమితప్రీతి గలిగి యుండును.

సుఖ సంతోషములు

గృహము, సౌఖ్యము రెండును నాల్గవస్థానమును బట్టి విచారించ వలయును. లగ్నాధిపతియును నాల్గవ స్థానాధిపతియు బలవంతులై యుండి శుభగ్రహములతో సంబంధము గలిగియున్న జాతకుడు సౌఖ్యమును పొందును. లగ్నమునందు పాపగ్రహము లున్నను లేక లగ్నాధిపతిని, చంద్రుని పాపగ్రహములు వీక్షించుచున్న జాతకుడు సౌఖ్యము లేనివాడగును. శుక్రుడు బలవంతుడైయున్న జాతకుడు సుఖజీవియై సౌఖ్యమును పొందువాడగును. శుక్రుడు పాపగ్రహ వీక్షణముగాని, పాపగ్రహ సంయోగముగాని చెందియున్న జాతకునికి తినుటకు తిండి, ధనమున్నను సౌఖ్యము లేనివాడగును. జాతకుడు గ్రహములయొక్క మంచి దశాంతర్దశల యందు సౌఖ్యమును, చెడు దశాంతర్దశల యందు చెడు ఫలములను పొంది సౌఖ్యము లేనివాడగును.

విద్య

పంచమస్థానము, పంచమాధిపతిని బట్టి విద్యను విచారించవలెను. గురుడు జ్ఞానమునకును, బుధుడు బుద్ధికి, కారకులగుచున్నారు. కాబట్టి విద్యను చర్చించునపుడు ఈ రెండు గ్రహములకు గూడ స్థానము సమకూర్చవలెను. పంచమస్థానము నందున్న గ్రహములనుబట్టిన్ని, పంచమ స్థానమును వీక్షించు చున్న గ్రహములను బట్టిన్ని, పంచమాధిపతిని బట్టియును విచారించవలెను. దక్షిణ దేశవాసులు నాల్గవస్థానమును బట్టి విద్యను చర్చించెదరు.

ఆకస్మిక ప్రమాదములు

శుక్రనాడి యందు జాతకునికి ప్రమాదముల వలన గలుగు ఆకస్మిక మరణ దోషములు ఈక్రింది విధముగా వ్రాయబడియున్నవి.

లగ్నము నుండి అష్టమస్థానమున అష్టమాధిపతి రవి కుజులచే కలసి యుండి, శని రాహువులచే వీక్షించబడుచున్న జాతకుడు యెత్తయిన కొండ ప్రదేశము నుండి గాని లేక దేవాలయ గోపురము నుండి గాని లేక పెద్ద వృక్షముపై నుండిగాని పడి దుర్మరణము జెందును. లగ్నము నుండి అష్టమ స్థానమున శనికుజులు చేరియుండి, చంద్ర లగ్నమునుండి అష్టమ స్థానమున రవి యుండి అట్టిస్థానము కర్కాటక రాశియైయున్న జాతకునికి సముద్రజలమున మునుగుట వలనను, అట్టిస్థానము మకరరాశియై యున్న తటాకమున మునుగుట వలనను, అట్టిస్థానము వృశ్చిక లేక మీనరాశియైనయున్న బావిలోపడుట వలన దుర్మరణము గలుగును.

లగ్నమున శనియును, క్షీణచంద్రుడుండి, పంచమస్థానమున రవియును, నవమస్థానమున కుజుడును యున్నవారలై రాహు కేతువుల వంటి పాపులచే వీక్షించబడుచున్న జాతకుడు అగ్నిప్రమాదము వలన మృతి జెందును. షష్ఠ, అష్టమ, లేక ద్వాదశ స్థానమునందు షష్ఠ, అష్టమాధిపతులు కుజునితో కలసియున్న జాతకుడు ఆయుధములచే మరణము జెందును. నీచను పొందిన రవి, చంద్ర, రాహువులు లగ్నమునందు జేరినట్లయిన జాతకుడు యుద్ధము నందు ఆయుధములచే కాల్చబడుట వలనగాని లేక పోరాటములో కాల్చబడుట వలనగాని మరణము జెందును. లగ్న అష్టమాధిపతులు కుజునితో జేరి అష్టమస్థానము నందుండగా అట్టి స్థానమును శని రాహువులు వీక్షించుచున్న జాతకుడు పిడుగుపాటువలన మరణము జెందును. ఇవియేగాక అనేక ప్రమాద విషయములు యితర శాస్త్రవేత్తలు ఈక్రింది విధముగా చెప్పియున్నారు.

చంద్రుడు శని రాహువులతో సంబంధమొంది, లగ్నాధిపతితో వీక్షించ బడుచుండి, 6-8 లేక 12వ స్థానమునందున్న జాతకునికి ప్రమాదము వలన ఆకస్మిక మరణము సంభవించును. షష్ఠస్థానాధిపతి చంద్రునితో కలసియున్న జాతకునికి నీటివలన ప్రమాదము సంభవించును. షష్ఠస్థానాధిపతి కుజునితో కలసి యున్న జాతకునికి యుద్ధమువలన గాని లేక పెద్ద గాయముల వలనగాని ప్రమాదము సంభవించును. లగ్నస్థానమున రవి యుండి, ద్వాదశ స్థానమున చంద్రుడున్న జాతకునికి నీటివలన 5-వ యేటను, మరల 9-వ యేట ప్రమాదము సంభవించును. షష్ఠస్థానమున రవి శనులుండి, రాహువు లేక కేతువుతో సంబంధమొందియున్న జాతకునికి సర్పములు, చోరులు, అగ్ని లేక తుఫాను వలన ప్రమాదము సంభవంచును.

లగ్నమునందుగాని లేక అష్టమస్థానము నందుగాని క్షీణచంద్రుడు కుజునితో గూడియుండి రాహువు వీక్షించుచున్నను, లేక వానితో సంబంధ మొందియున్న జాతకునికి శిరచ్ఛేదము జరుగును.

షష్ఠ స్థానాధిపతి, లగ్నాధిపతి మఱియు శని కేంద్ర లేక కోణముల యందున్న జాతకుడు సంకెళ్ళచే బంధించబడును. రాహువు కేంద్ర లేక కోణమునందున్న జాతకుడు సంకెళ్ళచే బంధించబడును. 4-5-7-8 లేక 9వ స్థానము పాపక్షేత్రమై అందు శనియుండి, పాపగ్రహముచే వీక్షించ బడుచున్న జాతకుడు సంకెళ్ళచే బంధించబడును.

అష్టమాధిపతి ద్రేక్కాణము పాద లేక సర్ప ద్రేక్కాణమైన జాతకునికి రోగము వలన గాని లేక ఉరితీయుట వలన గాని మరణము సంభవించును. అష్టమాధిపతి ద్రేక్కాణము శని, మాంధీ లేక రాహువుతో సంబంధ మొంది యున్నను, లేక శని ద్రేక్కాణము మాంది లేక రాహువుతో సంబంధ మొందియున్న జాతకునికి ఉరితీయుట వలన మరణము సంభవించును.

లగ్నమునందు రవి, కుజులును, అష్టమస్థానమున చంద్రుడున్న జాతకునికి శస్త్రముల మూలమున మృతిసంభవించును. దశమ స్థానమున కుజ గురులును, సప్తమ స్థానమున రవియున్న జాతకునికి కుక్కకాటు వలన మరణము సంభవించును. ద్వాదశ స్థానమున కుజుడును, అష్టమ స్థానమున శని యున్న జాతకునికి బలమైన ప్రమాదము వలన మరణము సంభవించును. రవి రాహువులు కలిసియున్న జాతకునికి పవిత్రమైన నీళ్ళయందును లేక పర్వతము నందు మరణము సంభవించును. షష్ఠస్థానమున కుజుడున్న జాతకునికి అపాయ కరమైన మరణము సంభవించును. అష్టమ స్థానమున శనియున్న జాతకునికి కారు ప్రమాదము వలన మరణము సంభవించును. అష్టమ స్థానమున బుధశనులున్న జాతకునికి మరణము కారాగారమునందు గాని లేక శస్త్రముల వలనగాని సంభవించును.

అష్టస్థానమున కుజశనులున్న జాతకుడు కంఠమునకు ఉరిపోసుకొని ఆత్మహత్య జేసుకొనును. రవియును, లగ్నాధిపతి శని స్వస్థానములైన మకరము మఱియు కుంభరాశియందున్న జాతకుడు పిడుగుపాటు వలన నశించును. నవమస్థానమున గురుడున్న జాతకుడు పవిత్రమైన నదిజలమునందు మరణము జెందును. నవమస్థానాధిపతి లగ్నము నందున్న జాతకుడు నీళ్ళయందు మరణించును.

నాలవస్థానాధిపతి శనితో కలసి షష్ఠస్థానమునందున్న జాతకుడు కారు ప్రమాదములో మరణించును. షష్ఠస్థానమున చతుర్థాధిపతి, రాహువున్న చోరులవలన జాతకునికి మరణము సంభవించును. చతుర్థాధిపతి, కేతువు షష్ఠస్థానమునందున్న జాతకుడు శస్త్రముల వలన మరణించును. రవి కుజులునాల్గు లేక దశమస్థానమునందున్న జాతకుడు రాళ్ళచే కొట్టబడి మరణించును. శని, కుజులు నాల్గు, యేడు మఱియు పదవస్థానము నందెందున్నను జాతకుడు భావిలోపడి మరణించును.

రవి చంద్రులు కన్యారాశియందుండి పాపగ్రహముచే వీక్షించబడుచున్న తన స్వంత మనుష్యుల చేతనే జాతకుడు చంపబడును. రవిచంద్రులు ద్విస్వభావ లగ్నము నందున్న జాతకుడు, నీటిలో మునిగి మరణించును.

మేషము లేక వృశ్చిక రాశులందు చంద్రుడు పాపగ్రహముల మధ్యయున్న జాతకునికి మరణము అగ్ని ప్రమాదము వలనగాని లేక శస్త్ర భయము వలనగాని సంభవించవచ్చును. లగ్నమునందు రవియును, మేషము నందు శుక్రుడును, సప్తమస్థానమునందు పాపగ్రహముతోకలసి చంద్రుడున్న జాతకుని మరణమునకు యొక స్త్రీ కారకురాలగును. రవికుజులు నాల్గవస్థానమునందును, శని దశమ స్థానమునందున్న జాతకుడు పదునైనకత్తిచే చంపబడును. క్షీణచంద్రుడు, పాపగ్రహములతో కలసి పంచమ, అష్టమ లేక నవమ స్థానములయందున్న పై ఫలమునే పొందగల్గును. నాల్గవస్థానమునరవియును, దశమస్థానమునకుజుడున్నను, లేక వానిచే వీక్షించబడుచున్న జాతకుడు పైఫలములనే పొందగలడు. దశమ స్థానమున కుజుడును, నాల్గవస్థానమున రవియుండి శనిచేవీక్షించబడుచున్న జాతకుడు కొయ్యపలక దెబ్బలవలన మరణించును. అష్టమస్థానమున క్షీణ చంద్రుడును, దశమస్థానమున కుజుడును, నాల్గవస్థానమున శనియును, లగ్నము నందురవియున్న జాతకుడు గట్టి కర్రదెబ్బలచే మరణమును పొందును.

దశమస్థానమున క్షీణచంద్రుడును, నవమస్థానమున కుజుడును, లాభ స్థానమున శని రవులున్న జాతకుడు ధూమ, అగ్ని, బంధన లేక కొట్టబడుటచే మరణము జెందును. దశమస్థానమున శనియును, సప్తమస్థానమున రవియును, నాల్గవ స్థానమున కుజుడున్న జాతకుని మరణము శస్త్రము, అగ్ని లేక రాజా గ్రహము వలన సంభవించును. నాల్గవస్థానమున కుజుడును, దశమస్థానమున రవి యున్న వాహనము నుండి పడుట వలన జాతకుని మరణము సంభవించును. ద్వితీయ స్థానమున శనియును, నాల్గవస్థానమున చంద్రుడును, దశమస్థానమున కుజుడున్న క్రిమి దోషమువలన జాతకుడు మరణించును. సప్తమస్థానమున కుజుడును, రవిచంద్రులు లగ్నమునందున్న జాతకుడు యంత్రప్రమాదము వలన మృతిజెందును.

రవి, కుజ మఱియు, క్షీణచంద్రుడు, సప్తమ, చతుర్థ మఱియు దశమ స్థానమునందున్న జాతకుడు పెడకుప్పయందు పడి మరణము జెందును. సప్తమ స్థానమున రవికుజులును, అష్టమస్థానమున శనియును, నాల్గవస్థానమున క్షీణ చంద్రుడున్న జాతకుని శవము చంపితినెడి పక్షులచే భక్షించబడును. లగ్న, పంచమ, లేక అష్టమస్థానముల యందెందైనా చంద్ర, రవి, కుజ, శని గ్రహములున్న జాతకుని మరణము పిడుగుపాటువలనగాని, యెత్తైన శిఖరమునుండి గాని, లేక గోడపడుట వలన గాని సంభవించును. లగ్న, అష్టమాధిపతులు బలహీనులై, కుజుడు అష్టమాధిపతితో కలసియున్న జాతకుడు పర్వతముపై నుండి పడుటవలన మరణము జెందును. నాల్గవస్థానాధిపతితో లగ్న అష్టమాధిపతులు కలిసియున్న జాతకుడు వాహనమునుండి పడుటవలన మరణము జెందును.

షష్ఠస్థానమున లగ్న, అష్టమాధిపతులు రాహువు లేక కేతువుతో కలసి యున్న జాతకుడు దొంగలు కత్తులతో పోరాడుటవలన మరణము జెందును. లగ్న, ద్వితీయాధిపతులు షష్ఠ, అష్టమ లేక ద్వాదశ స్థానమునందు రాహువు లేక కేతువుతో కలసియున్న జాతకుని మరణము ఉరితీయుట వలన సంభవించును.

దత్తనాడి

(సర్వజనుల భవిష్యత్ గ్రంథము)

ASTROLOGY FOR ALL

ప్రథమ స్కంధము

(నిరయనపద్ధతి)

స్త్రీ జాతకము

స్త్రీ జాతకమున సంపద, బలము, ఆరోగ్యము, సంతానము, విద్య, కీర్తి అను వానిని విచారించ వలయును. స్త్రీలయొక్క దేహ శుభఫలము చంద్ర లగ్నము వలనను జన్మ లగ్నము వలనను విచారింపవలయును. స్త్రీ జాతకమునందు భర్త యొక్క గుణా గుణములు సప్తమస్థానము వలన విచారింపవలయును. భర్త మరణమును అష్టమస్థానము వలననే సౌమంగళ్యమును ఇష్టానిష్టములను విచారింప వలయును. ఈ అష్టమస్థానము వలననే సౌమంగళ్యమును ఇష్టానిష్టములను విచారింప వలయును. సప్తమస్థానము వలన భర్త సంపదను విచారింప వలయును. అష్టమస్థానము వలన వైధవ్యమును. లగ్నము వలన తేజో యశస్సంపదలను. పంచమ స్థానము వలన పుత్ర సంతతి విచారించ వలయును. ఇతర భావఫలములు స్త్రీ పురుషులకు సమానముగనే చెప్పవలయును.

వివిధ నక్షత్రముల యందు స్త్రీ జన్మ లక్షణములు

1. అశ్వని నక్షత్రము నందు బుట్టిన స్త్రీ మనస్సునకు ఆనందము నిచ్చెడిదగను, అధిక ధనము గలదియును, సుందర నేత్రములు, ఆకర్ణ గలవాక్కులు, అన్ని విధముల సౌఖ్యము, దైవభక్తి, పెద్దలు, గురువులతో స్నేహబావముగా యుండును.

2. భరణి నక్షత్రమునందు బుట్టిన స్త్రీ తన సహచరులలో మిన్నగా యుండుట, దుష్టగుణము, యితరులతో కలహించునదియు, చెడ్డ అభిప్రాయములు గలదియు, ధనము లేక గౌరవము లేనిదియు, మలిన వస్త్రములు, ఆభరణములు ధరించునదిగా యుండును.

3. కృత్తికా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ కోపము గలదియు, యితరులతో కలహించునదియు, చిఱచిఱలాడే స్వభావము గలదియు, ప్రతివానిని దూషణ చేయునదియు, బంధువులు లేనిదియు, శ్లేష్మ పూరితమైన రోగములు గలదియు, పల్చటి శరీరము గలదిగా యుండును.

4. రోహిణి నక్షత్రమునందు బుట్టిన స్త్రీ చిన్న శరీరము. గలదియు, శుభ్రమైన మంచి దుస్తులు గలదియు, క్రమమైనదియు, దూషణలకు తావివ్వనిదియు, భర్తకు విధేయత గలదియు, తల్లితండ్రులయందు భక్తిగలదియు, మంచి సంతానము గలదియు, మంచి భాగ్యము, ధనము గలదిగా యుండును.

5. మృగశిర్షా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ అందరిచే గౌరవించ బడునదియు, మంచి అందమైనదియు, స్పష్టమైన వివరణ, వలపుగల ఆభరణము లు, వస్త్రములు, వస్తువులు, ఆహారము, మంచి సంతానము, ధర్మమునకు కట్టుబడి యుండుట, మంచి మనస్సు గలవారితో సంబంధమేుందియుండును.

6. ఆరుద్ర నక్షత్రము నందు బుట్టిన స్త్రీ కోపము, కలహము, పైత్య శ్లేష్మ రోగములు గలదియు, దైవభక్తి గలదియు, యితరులను నిందించునదియు, అతి వ్యయము చేసెడిదియు, యితరుల నూతన విషయములను సొంత భావములుగా ప్రకటించును.

7. పునర్వసు నక్షత్రమునందు బట్టిన స్త్రీ యోగ్యతగలది యైనను పటా టోపము లేనిదై విధేయతగా యుండుట, ప్రశ్నించి తెలుసుకొను గుణము గలదియు, పవిత్రమైన వానియందు భక్తి, మంచి మనస్సు, మత సంబంధమైన మనస్సు, సుందమైనదియు, అందరితో గౌరవించబడునదిగా యుండును.

8. పుష్యమి నక్షత్రమునందు బుట్టిన స్త్రీ చూచుటకు అందముగా నుండునదియు, పెద్దపనులు జయప్రదముగా నిర్వహించుటయు, దేవులయొక్క భక్తిసంబంధమైన పనులయందు ఆకర్షించుట, విలాస భోగములతో నివసించుట, బంధు జనముతో సౌఖ్యము, స్నేహభావముతో నుండును.

9. ఆశ్లేష నక్షత్రమునందు బుట్టిన స్త్రీ కపటము లేనిదియు, ప్రేమ లేనిదియు, దుఃఖముతో మనస్సు చలింపజేసుకొనునదియు, పనిలేక సోమరితనము గలదియు, కఠినముగా మాటలాడునదియును, తక్కువ పనులనైనా చేయునదియు, వృద్ధిపొందు నదియు, మోసగుణము గలదియు, కృతజ్ఞత లేనిదియు నగును.

10. మఘా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ శీఘ్రగ్రాహిణియు, యెక్కువ సంపదగలదియు, శత్రువులయందు దయగలదియు పుణ్యాత్ములను, గురువు, బ్రాహ్మణులయందు భక్తిగలదియు రాజసౌఖ్యము అనుభవించునదిగా యుండును.

11. పుబ్బా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ శత్రువులను జయించునదియు, చూచుటకు అందముగా నుండునదియు యోగ్యులైన బిడ్డలు గలదియు, బైటకు చట్ట బద్ధముగా కనిపించునదియూ, వస్తువుల లావాదేవీలలో తెలివిగలదియు, శాస్త్రముల యందు మక్కువగలదియు, వాక్కులలో ఆకర్షణ గలదియు, పవిత్రమైన పనుల యందు విశ్వాసము కృతజ్ఞత గలదిగా యుండును.

12. ఉత్తరా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ యింటి పనుల యందు నేర్పరి తనము గలదియు, నిలకడ మనస్సు గలదియు, చట్టబద్ధమైన నీతి సూత్రములను పాటించునదియు, మంచిపనులకు కట్టుబడి యుండుటయు, విచారము లేనిదియు, రోగము లేనిదియు నగును.

13. హస్తా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ యేపనియందైనను నిపుణత గలదియు, అందమైన నేత్రములు, కర్ణములు గలదియు, మంచిస్వభావము గలదియు, అన్ని విధముల నేర్పరితనము గలదియు, యోగ్యత చులుకు తనము గలదియు ఆరోగ్యము, సౌఖ్యముగలదియు, బాధలు సహించునదిగా యుండును.

14. చిత్తా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ అందమైనదియు, క్షీణ చంద్రుని 14వ దినము కాని చిత్తా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ వింత ఆభరణములు

ధరించు నదిగా యుండును. క్షీణ చంద్రుని వైపు నున్న చిత్రా నక్షత్రమున బుట్టిన విషకన్య యగును. వృద్ధి చంద్రుని వైపు నున్న చిత్రా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ పేదరాలును, కురుచ, దుష్ప్రవర్తన గలదిగా యుండును.

15. స్వాతీ నక్షత్రమునందు బుట్టిన స్త్రీ నెమ్మది, మనోహరమైనదియును, యెల్లప్పుడు బిడ్డల మధ్యనుండునదియు, మంచి సంపద గలదియు, నీతి, నిజాయితి గలదియు, పేరు ప్రతిష్టగలదియు, స్త్రీ స్నేహితులు గలదియు, వాహనముగలదియు శత్రువులను జయించునదిగా యుండును.

16. విశాఖ నక్షత్రమునందు బుట్టిన స్త్రీ మృదువుగను, నెమ్మదిగా మాట్లాడు నదియు, అందమైన అవయవములు గలదియు, సంపద, శక్తి, బలము గలదియు, యాత్రలయందు మక్కువ గలదియు, ధర్మకార్యముల యందు దీక్షగలిగి యుండుట, బంధువర్గముపై ప్రేమ, ఆదరణ గల్గియుండును.

17. అనూరాధ నక్షత్రమునందు బుట్టిన స్త్రీకి అనేకమంది మంచి స్నేహితులు గలిగి యుండుట గర్వముగలదియు, శుభ్రమైన దుస్తులు ధరించు నదియు, డంబములేనిదై ఆభరణములు ధరించుటయు, సుందరమైన నడుము గలదియు, మతగురువులతో సహా భర్తకు గూడ వ్యతిరేకముగా యుండును.

18. జ్యేష్ఠా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ అందమైనదియు, తెలివిగలదియు, మంచి పలుకులు గలదియు, స్త్రీ స్నేహితులమధ్య నుండునదియు, గొప్ప సంపద గలదియు, మంచి సంతానము గలదియు, బంధువర్గమునకు స్నేహముగా యుండు నదియు, నీతినిజాయితీ గలదియు, నిష్కపటముగా నుండునదియు అగును.

19. మూలా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ కొద్ది సౌఖ్యముగలదియు, వైధవ్యము పొందునదియు, బీదరికము, రోగముగలదియు, బంధు జనమునకు దూరముగా నుండునదియు, యెక్కువ జనులచే అగౌరవము పొందునదియు, పొట్టిగా నుండునదియు, లోభియునగును.

20. పూర్వాషాఢ నక్షత్రమునందు బుట్టిన స్త్రీ వుపకారము చెయునదియు, బంధువులలో మిన్నగా నుండునదియు, మంచి కార్యములు చేయునదియు, నిజము, ధైర్యమునందు సాటిలేనిదిగా యుండును. నేత్రములు గలదియు, చూచుటకు యెంతో గౌరవము పొందు చుండునదిగా యుండును.

21. ఉత్తరాషాఢ నక్షత్రమునందు బుట్టిన స్త్రీ ఊహాకల్పనగలదియు, గొప్పపేరు ప్రతిష్టలు గలదియు, ప్రపంచవ్యవహారకార్యములయందు మంచి అనుభవము గలదియు, ప్రతిపనియందు నిపుణతగల్గి యుండుటయు, సంతోషమైన మనస్సు గలదియు, తన భర్తచే ప్రేమించబడునదిగాయుండును.

22. శ్రవణా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ మంచి అందముగలదియు, తెలివి గలదియు, పవిత్రగ్రంధములయందు ఆసక్తి గలదిగాయుండుటయు, గొప్ప ప్రతిష్ట గలదియు, వేదాంత సంబంధమైన కార్యములలో చొరవ గల్గి యుండుటయు, నిజ వాక్కులనే మాట్లాడుటయు, ధర్మగుణము గలదిగాయుండును.

23. ధనిష్ఠా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ యెల్లప్పుడు కూర్చుని పరిశీలించుటయు, కధలు, నవల, యందు ఆసక్తిగలదియు, ఆకర్షనీయమైన

దుస్తులు ధరించుటయు, వాహనములు గలదియు, దానము చేయుటయందు ఔదార్యము గలదియు, మంచిస్వభావము, నడవడిక గలదిగా యుండును.

24. శతభిషా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ మధ్యరకముగా యుండుటయు, స్త్రీలకు యిష్టమైనదియు, బంధువుల చే గౌరవింప బడునదియు, పెద్దలకు సేవ చేయునదియు, దైవపూజగలదియు, సంతోషకార్యములకు మెప్పుపొందునదియగును.

25. పూర్వాభాద్రా నక్షత్రమునందు బుట్టిన స్త్రీ గౌరవనీయమైన గొప్ప వంశములో జన్మించునదియు, బిడ్డల శ్రేయస్సుకొరకు తనకాలము వినియో గించుటయు, దానము చేయుటయందు ఔదార్యము గలదియు, సాధువులు, పెద్దలను ఆహ్వానించుటలో ఆసక్తిగలదియు, నేర్పరియు, సంపద గలదియు, ప్రతి కార్యము నందు ముందడగు వేయుచుండును.

26. ఉత్తరాషాఢ నక్షత్రమునందు బుట్టిన స్త్రీ పెద్దలకు అనుకూలముగా ప్రవర్తించునదియు, పెదవారిపై యెక్కువ ప్రేమగలదియు, నెమ్మదిగలదియు గురువును గౌరవించునదియు, తారతమ్యముతెలుసుకొనునదియు చేతిలోవున్న పనిపై ఏకాగ్రత గలిగియుండునదియు, వృద్ధి, సౌఖ్యముగాయుండును.

27. రేవతీ నక్షత్రమునందు బుట్టిన స్త్రీ గౌరవింపతగినదియు, స్నేహ భావము గలదియు, సామాన్యముగా పవిత్రత, మంచిగుణములు గలదియు, కోర్కెలు తీర్చునదియు, ఆచారపద్ధతుల ప్రకారము చేయునదియు, దైవశక్తి గలదియు, అనేక జంతువులు గలదియు, ఆకర్షణీయమైన మంచి నేత్రములు గలదిగా యుండును.

లగ్నము వివిధ రాశులయందున్నపుడు స్త్రీ జన్మ లక్షణములు

లగ్నస్థానము మేషరాశియై యున్న స్త్రీ నిజాయితీ గలదియు, వుద్రేకము, కోపముగలదిగా యుండును. శ్లేష్మ పూరితమైనదియును, కఠినముగా మాట్లాడునది యు, తన బంధువుల యందు ఆసక్తి గలదియు నగును. లగ్నము వృషభరాశియైయున్న స్త్రీ నిజాయితీ, ఊహాకల్పన గలదియు, వినయ విధేయతలు గలదియు, భర్త సహకారిగా నుండునదియు, కళాప్రవీణత గలదియు, పిల్లల పెద్దలకు స్నేహభావముగా యుండునదియు, భర్తమాటలకు జవదాటనిదిగా యుండును. లగ్నము మిధునరాశియైయున్న స్త్రీ క్రూరముగా మాట్లాడునదియు, ఉద్రేక పూరితమైన కోర్కెలు గలదియు, చెడు అలవాట్లు గలదియు, ఉద్రేక స్వభావము గలదియు, శ్లేష్మ పైత్యము గలదియు, అమితముగా ఖర్చుచేయునదియు, క్రూరప్రవర్తన గలదిగా యుండును. లగ్నము కర్కాటక రాశియైయున్న స్త్రీ అందమైనదియు, చట్టబద్ధముగా నుండునదియు, సంపద, బంధుస్నేహము, శ్రేష్ఠమైన స్వభానము గలదియు, తెలివి, చురుకుదనము, సౌఖ్యము గలదిగా యుండును.

లగ్నము సింహరాశియై యున్న స్త్రీ తెలివిగలదియు, చురుకైనదియు, శ్లేష్మము గలదియు, తగవుల మారిదియు, శృంగార ప్రదమైన ద్రవ్యములు యెక్కువగా ఉపయోగించుట వలన అందవికార స్వరూపము గలదిగా కనిపించును. అయితే యెల్లప్పుడు తత్త్వజ్ఞాన స్వరూపిణిగనే యుండును. లగ్నము కన్యా రాశియై యున్న స్త్రీ అభివృద్ధి, సౌఖ్యము, అందరికి ఆనందము నిచ్చెడిదిగా యుండును. వేదాంత సంబంధమైన కార్యములక్కు అంటిపెట్టుకొని యుండును. కళాప్రవీణత గలదియు, ఆత్మనిగ్రహము గలదిగా యుండును లగ్నము

తులారాశియైయున్న స్త్రీ నెమ్మదిగా పనులు నెరవేర్చుకొనుట. మందహాసి స్వభావము గలదియు, గర్వము, ప్రేమ లేనిదియు, ఉద్రేకపూరితమై చట్ట విరుద్ధముగా నుండునదియు, ఓర్పు గలదిగా యుండును. లగ్నము వృశ్చిక రాశియై యున్న స్త్రీ కొద్ది శరీరము, ఆకర్షణీయమైన నేత్రములు, శ్రేష్ఠమైన స్వభావము, నీతిగల్గి యెల్లప్పుడు నిజాయితీ గలదిగా యుండును.

లగ్నము ధనుస్సురాశియై యున్న స్త్రీ మంచి తెలివితేటలు గలదియు, పురుషుని వలె ప్రవర్తించునదియు, మంచి మాటలతో నిదానించు నదియు, ఆత్మ నిగ్రహము గలదియు, స్నేహితులు మఱియు ప్రేమలేనిదిగా యుండును. లగ్నము మకర రాశియై యున్న స్త్రీ కనికర స్వభావము గలదియు, నిజాయితీ గలదియు, యాత్రలయందు ఆసక్తి గలదియు, శత్రుశేషము లేకుండా చేయునదియు, పనిపై యెక్కువ దీక్షవహించి యుండుటయు, పేరుప్రతిష్టలు, మంచి నీతిగలదియు, సంతానము గలదిగా యుండును. లగ్నము కుంభరాశియైయున్న స్త్రీ పుత్రికా సంతానము గలదియు, రక్తసంబంధమైనరోగము గలదియు, మంచి దుస్తులు ధరించునదియు, అమితమైన ఖర్చు చేయునదియు, వేదాంత సంబంధమైన కార్యములకు అంటి పెట్టుకొని యుండుట, అవిధేయత గలదిగా యుండును. లగ్నము మీనరాశియై యున్న స్త్రీ యెక్కువ సంతానము గల్గి మనుమలు, మనుమ రాండ్లు గూడ వుందురు. భర్త యందు ప్రేమ గలదియు, పెద్ద చిన్నవారల గౌరవము పొందుటయు, సుందరమైన నేత్రములు, వెంట్రుకలు గలదియు, గురు బ్రాహ్మణ భక్తిగలదియు, తన విధి తెలిసియున్నదిగా యుండును.

యుగ్మరాశియందు లగ్న, చంద్ర లగ్నములు యున్న జాతకురాలు శ్రేష్ఠమైన రూపలావణ్యములు గలిగియుండును. ఈ రెండు లగ్నముల యందు శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు గలిగియున్న గుణవతియు, పతివ్రతయు, సంపద గలదియు నగును. జన్మలగ్న చంద్రలగ్నములు ఓజ రాశి యందుండెనేని పురుషాకృతి గలదియును, పురుషచేష్టలు గలదియై, పాప స్వభావము గలదియు నగును. మఱియు నీ రెండు గ్రహములు పాపగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు కలవయ్యేనేని దురాచారవంతు రాలగును.

లగ్న, చంద్ర లగ్నములు విషమ రాశి యందుండి శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు కలవియై యుండెనేని మిశ్రమగుణములు గలది యును, ప్రజ్ఞ కలదియు నగును. ఆ లగ్నములు రెండును యుగ్మరాశులై యుండగా పాప గ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు కలవయ్యేనేని పాపబుద్ధి కలది యగును.

జన్మలగ్నమైనను చంద్ర లగ్నమైనను ఓజ రాశియై యుండగా ఆ లగ్నము నందు బలవంతులగు పురుష గ్రహములైనను, బలవంతులైన చంద్ర, బుధ, శుక్రులైనను యుండినపుడు శని సామాన్యమైన బలము కలవాడయ్యేనేని అనేక భర్తలు కలది యగును. లగ్నము యుగ్మరాశియై దానియందు కుజ, బుధ, గురు, శుక్రులు బలవంతులై యున్న ప్రసిద్ధమైన పేరు గలదియును, సకల విషయములను తెలిసినదియు, పతివ్రతయు నగును. జన్మలగ్నము ఓజరాశియై యుండగా మధ్యమ బలము గల శనియును, బలవంతులగు చంద్ర, శుక్ర, బుధులు

కలసియుండిరేని పురుష స్వభావము కలదియగును. కుజరాశియైన జన్మలగ్నము నందు గురు, కుజ, బుధ, శుక్రులు బలవంతులై యున్న ప్రసిద్ధురాలును, అఖిల శాస్త్రయుక్తి కుశలురాలును, బ్రహ్మవిద్య గలదియు నగును.

లగ్న చంద్రులలో నెవరు బలాధికులో వారున్న రాశియైయుండగా కుజ త్రింశాంశయుందు పుట్టిన కన్య దురాచారము కలది యగును. శని త్రింశాంశ యుందు బుట్టెనేని వేశ్యరాలై జీవించును. గురు త్రింశాంశయుందు బుట్టెనేని గుణవతియు పతివ్రతయునగును. బుధ త్రింశాంశ యందు బుట్టెనేని మలిను రాలగును. శుక్ర త్రింశాంశయందు బుట్టెనేని జాతవ్రతాచారము గలది యగును.

జన్మలగ్నమైనను చంద్రలగ్నమైనను శుక్రరాశియైయుండగా కుజ త్రిశాంశ యందు బుట్టెనేని కలహమును జేయునట్టిదియు, దుష్టురాలునగును. శని త్రిశాంశ యందు బుట్టెనేని పతివ్రతయును అనేక పుత్రుల తల్లియునగును. శని త్రింశాంశ యందు బుట్టెనేని సకల విద్యలు కలదియు, సంగీత విద్యను నేర్చినదియు, వాద్య ప్రియురాలును యగును. శుక్ర త్రింశాంశయందు బుట్టెనేని విద్వాంసుల యందు ప్రియము గలదియు, సుందరియు, లోకప్రియురాలు నగును.

జన్మలగ్నమైనను చంద్రలగ్నమైనను బుధక్షేత్రమై యుండగా కుజుని యొక్క త్రింశాంశ యందు బుట్టిన కన్య పుత్రరహితురాలగును. అట్లు కాదేని మృతపుత్రులు కలదైనను, క్లీబాకృతి కలదియును, దుష్టురాలును అయిన నగును. గురు త్రింశాంశ యందు బుట్టెనేని భర్తనేదైవముగా దలచునది యగును. బుధుని యొక్క త్రింశాంశ యందు బుట్టెనేని ప్రసిద్ధమైన తేజస్సు గలది యగును. శుక్ర త్రిశాంశయందు బుట్టెనేని మిగుల సుందరములైన వస్తువులు, ఆభరణములు, గోవులు, ధనము, మొదలగు వానిచేత ప్రసిద్ధురాలగును.

జన్మలగ్నమైనను చంద్రలగ్నమైనను కర్కాటకమై బలముగలదై యుండగా కుజ త్రింశాంశ యందు బుట్టిన కన్య జార వినోద శీల రసికురాలగును. మరియు నిట్టి కాలమునందు చంద్రుడు పాపగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధము కలవాడయ్యెనేని విశ్వస్తయగును. శని త్రింశాంశయందు బుట్టినను విధన యగును. గురు త్రింశాంశయందు బుట్టెనేని అల్పాయుష్యము గలదియు, స్వల్ప సంతానము గలదియు నగును. బుధ త్రింశాంశయందు బుట్టెనేని శిల్ప కళలు కలది యగును.

జన్మలగ్నమైనను చంద్రలగ్నమైనను రవిక్షేత్రమై యుండగా కుజ త్రింశాంశ యందు బుట్టిన కన్య పురుష స్వభావము గలదియును దుష్టురాలును అగును. శని త్రింశాంశ యందు బుట్టెనేని దుఃఖము గలది యగును. గురు త్రింశాంశయందు బుట్టిన రాజవల్లభురాలును, గుణవతియు నగును. బుధ త్రింశాంశయందు బుట్టిన పురుష చేష్టలు కలదియు దుష్టురాలు నగును. శుక్ర త్రింశాంశయందు బుట్టెనేని కుత్సితుడగు భర్త గలదియై రోగములు గలదిగా యుండును.

జన్మలగ్నమైనను చంద్రలగ్నమైనను గురుక్షేత్రమై యుండగా కుజుని త్రింశాంశ యందు బుట్టిన కన్య ప్రసిద్ధురాలును, పరిచారకురాలును అగును. శని త్రింశాంశ యందు బుట్టెనేని దరిద్రురాలగును, గురు త్రింశాంశయందు బుట్టెనేని ధన వస్త్రభూషణములు గలది యగును. బుధ త్రింశాంశయందు బుట్టెనేని

పూజ్యురాలును. పతివ్రతయు నగును. గురు త్రింశాంశయందు బుట్టెనేని పుత్రులు గలదియు, సద్వస్త్ర భూషణములు గలదియు నగును.

జన్మలగ్నమైనను చంద్రలగ్నమైనను శనిక్షేత్రమై బలము గలదై యుండగా కుజ త్రింశాంశ యందు బుట్టిన కన్య శోకము గలది యగును. శని త్రింశాంశ యందు బుట్టెనేని దుర్భగు రాలగును. గురు త్రింశాంశయందు బుట్టిన రాజకులాచారము నందు అనురాగము గలదియును, బధ త్రింశాంశయందు బుట్టిన సర్వజ్ఞురాలై కులటయును, శుక్ర త్రింశాంశయందు బుట్టెనేని వంధ్యురాలును. అసతియు నగును. త్రింశాంశ ఫలములను లగ్న చంద్రములను బట్టి విచారించవలయును.

క్రూరగ్రహములు అనగా అగ్నిదేవతా గ్రహములు సప్తమ స్థానము నందుండిరేని విధవయగును. క్రురగ్రహము బలరహితమైనదై సప్తమస్థానము నందుండ యుండగా ఆ రాశ్యాధపతిచేతను సౌమ్యగ్రహముచేతను చూడబడెనేని భర్త యాజ్ఞలకు లోబడి పరపురుషులతో సంచరించునది యగును. మిశ్రగ్రహములు సప్తమ స్థానము నందున్న పునర్భవు అగును. రజస్వలకాకమునుపు రెండవ వివాహము చేసికొనిన కన్య పునర్భవు యనబడును.

శని కుజక్షేత్రములు జన్మలగ్నములై యుండగా ఆ లగ్నముల యందు శుక్రుడు లేక చంద్రుడుండి జన్మకాలము పగలు లేక రాత్రియై యుండి పాప గ్రహయోగమున్న తల్లితో గూడ వ్యభిచారమును చేయునది యగును. కుజ నవాంశ యైనను శని నవాంశయైనను అయ్యెనేని వ్యాధిగ్రస్తమైన యోని గలది యగును. మరియు శుభగ్రహాంశయయ్యెనేని సుందరములైన పిరుదులు గలదియును, మిగుల సౌందర్యము గలదియు నగును. బలహీనుడగు గ్రహము సప్తమ స్థానము నందుండి శుభగ్రహము చేత చూడబడెనని భర్తచేత విడిచి పెట్టబడిన దగును. నీచ శత్రు గ్రహములు సప్తమస్థానము నందుండిరేని భర్తతో జగడ మాడునది యగును.

సప్తమస్థానమునందు సూర్యుడుండి శత్రుగ్రహముచేత జూడబడెనేని భర్త చేత విడువబడిన దగును. అంగారకుడు సప్తమస్థానము నందుండి శత్రుగ్రహముల చేత చూడబడెనేని విశ్వస్తయగును. అట్లుకాదేని భార్యాభర్తలు పరస్పరము విరోధము కలవారైనను యగుదురు. సప్తమ స్థానము నందు శుభగ్రహములున్న యెడల పునర్భువు యగును. శని సప్తమస్థానము నందుండి శత్రుగ్రహములచేత చూడ బడెనేని భర్తతో నుండియే ముసలి దగును.

సప్తమస్థానము పాపరాశియైయుండగా దానియందు శనియుండెనేని వైధవ్యమును పొందును. శుక్ర కుజులు పరస్పర రాశులలోగానియంశములలోగా యున్న యెడల జాలసక్తయై విలాసవతి యగును. చంద్రుడు సప్తమస్థానము నందుండె నేని భర్తతో గూడ దురాచారము గలది యగును. చంద్ర, శుక్రులు, శన్యంగారక లగ్నముల యందున్నను, పాపులు పంచమము నందున్నను గొడ్డు రాలగును. కుజుడు కళత్ర రాశ్యాంశ యందుండి శనిచేత చూడబడెనేని దుర్భగు రాలగును. కుజుడు సప్తమ స్థానమున శుక్రాంశయందుండి శుభగ్రహముల చేత చూడబడిన భర్తృవల్లభురాలగును. చంద్ర శుక్రులు కుజలగ్న జన్మలగ్నములను పొందియుండిరేని భర్తృద్వేషము గలది యగును. ఆ స్థానమున చంద్ర, బుధులుండ

రేని పరతత్త్వవాదము నందు మిగుల నేర్పుగలదియగును. కుజ బుధులుండి రేని భోగవతి యగును. చంద్ర బుధులుండిరేని దేవతలకు గూడా పూజ్యురాలును, సుఖ ద్రవ్యాన్వితురాలును అగును. గురుడు లగ్నము నందుండె నేని చక్కని పుత్రులు గలదియును, అధికమైన ప్రజ్ఞ గలదియును, చక్కని ఆభరణములు గలదియు నగును.

ఉచ్చయందున్న గ్రహములు అష్టమస్థానమును పొందిరేని శుభమును కలుగజేయు వారగుదురు. అష్టమస్థానమునందు పాపులుండిరేని వైధవ్యమును పొందును. అష్టమాధిపతియున్న అంశనాధుడు పాపక్షేత్రమునందుండి పాప గ్రహముల చేత చూడబడెనేని నిస్సందేహముగ విధవయగును. అష్టమ లగ్నము నందు శుభగ్రహములున్న యెడల భర్తకంటె ముందుగ మరణమును పొందును. శుభ గ్రహములు భాగ్యస్థానమునందును, అష్టమస్థానము నందైనను, సప్తమ స్థానము నందైనను పాపగ్రహములును యున్న యెడల అనేకులు పుత్రులును, సౌఖ్య విభవములు గలదై చిరకాలము జీవించును. క్రూర గ్రహములు చతుర్థ స్థానము నందుండిరేని అనేక పుత్రులు గలదియగును. ధనుస్సుగాని కర్కాటకము గాని పుత్రస్థానమైన దరిద్రురాలును పుత్రులు గలదియు నగును.

జన్మలగ్నము వృషభ, సింహ, వృశ్చిక, కన్యరాశులలో నొకటియై చంద్రుడు పుత్ర స్థానమందున్న అల్పపుత్రులు గలది యగును. పాపులు చతుర్థాష్టమముల యందుండిరేని దారిద్ర్య దుఃఖముచేత వ్యాకులమైన దగును. శుభాశుభ గ్రహము లుండిరేని మిశ్రమఫలము కలదగును. శుభగ్రహములు మాత్రమే యున్న శుభసంపద కలదియగును. పుత్రాధిపతి శత్రుస్థానము నందున్నను, శరీర స్థానము నందు శత్రు గ్రహమున్నను, శస్త్రముచేత మరణముగలుగును. క్రూర గ్రహములన్ని యును సప్తమ స్థానము నందుండిరేని విధవ యగును. మిశ్రము గ్రహములు సప్తమ స్థానము నందుండిరేని పునర్భువగును. బలరహితులైన పాప గ్రహములు సప్తమ స్థానమునందు శని, కుజ నవాంశలలో నుండిరేని భర్తచేత విడువ బడినదగును. స్త్రీ జన్మ లగ్నమునకు సప్తమస్థానమున కధిపతి శుక్రకుజులతో గూడుకొని యుండిరేని భర్త యనుజ్ఞచేత పరపురుషుని పొందునది యగును. సప్తమాధిపతి శన్యంగారకుల యంశ యందుండినపుడు గూడ భర్తయనుజ్ఞ చేత పరపురుషుని పొందునది యగును.

అశుభగ్రహములు శని, అంగారకుల యొక్క యంశలయందుండి శుక్ర చంద్రులతో గూడుకొని యుండిరేని గుణరహితురాలును, తల్లితోగూడ వ్యభిచారము చేయు నదియునగును. కుజ నవాంశలు సప్తమస్థానము నందుండగా ఆ సప్తమ స్థానము రవి బుధుల చేత చూడబడెనేని వ్యాధియోని గలదియగును. కాని సప్తమ స్థానము శుభగ్రహ నవాంశ కలదయ్యెనేని చక్కని పుత్రులు కలదియు శుభగు రాలగును. దీనికి విపరీతమైన దుర్భగురాలగును. రెండు పాప గ్రహములు సప్తమ స్థానమునందున్న యెడల కామబుద్ధి గలదియును.విధవయును. ముగ్గురు పాపులు సప్తమము నందుండిరేని భర్తను చంపి పిమ్మట వ్యభిచారము చేయునది యగును. శుభగ్రహము సప్తమ స్థానము నందుండెనేని రాజమాత్యవ రాంగనయగును.

ముగ్గురు శుభగ్రహములు సప్తమ స్థానము నందుండరేని గుణవంతురాలను రాణియునగును.

కుంభ లగ్నమునందలి యెనిమిదవ భాగము జన్మకాలమైయుండగా శుక్రశనులు పరస్పరాంశ యందున్నను. పరస్పర దృష్టులైయున్నను. కామాగ్ని చేత పీడింపబడినది యగును. చంద్రలగ్నమునకు సప్తమ స్థానమునందు క్రూరగ్రహము లుండిరేని వైధవ్యమును పొందును. చంద్రలగ్నమునకు సప్తమ స్థానమునందు శుభ గ్రహము లుండిరేని రాజ్యలాభము కలదియగును. కుంభలగ్నమందలి యెనిమిదవ భాగమనగా యెనిమిదవ నవాంశము వృషభనవాంశము. దాని యధిపతి శుక్రుడు. స్త్రీల జన్మలగ్నమునందు చంద్ర శుక్రులుండిరేని కోపము గలదియును. సుఖవతియు నగును. సర్వ స్థలముల యందు చంద్రుడు లగ్నమందుండిన శుభుడు. సుఖమును జేయును. ఆ స్త్రీ రతిప్రియము లేనిదనియును. ప్రియురాలునగును. లగ్నమునందు శుక్ర చంద్రులలో నొకడుండిన రూప గుణములచే అభిమానురాలగును. అదే లగ్నమున గురుడు లేక బుధుడుండిన కళలయందు నేర్పరియగును. గురు, బుధ, శుక్రులు. లగ్నమున నుండిన సర్వగుణములచేత ప్రసిద్ధురాలగును. గురుడు కేంద్ర త్రికోణముల యందుచ్చమూల త్రికోణ మిత్ర క్షేత్ర గతుడై యుండెనేని సత్స్వభావము కలదియు, అధిక కీర్తిగలదియు, పుట్టిన యింటికి మెట్టినయింటికి కూడ గౌరవము తెచ్చున దగును.

జన్మలగ్న చంద్రలగ్నములు శుభగ్రహములు చేత చూడబడెనేని శిల్పములను చేయునదియు, పరిశుద్ధమైన చిత్తము గలదియు, లజ్జ గలదియు. సుందరమైన యాకారము గలదియు. చక్కని పుత్రులు గలదియు, ధన సంపద గలదియు, శుభము. గలదియు, భర్తయందు మిక్కలి ప్రియము గలదియు, నగును. చంద్రుడు కర్కాటక రాశి యందుండగా శుక్ర, బుధ, గురు, చంద్రులు బలవంతు లై యుండిరేని నానాశాస్త్ర కళారసజ్ఞ చతురురాలును, ప్రసిద్ధమైన తేజస్సు గలదియు నగును. పై గ్రహములే సప్తమము నందైనను భాగ్యస్థానము నందైన నుండిరేని సన్న్యాసయోగము లభించును.

సప్తమస్థానమందు పాపగ్రహముండగా ద్వితీయ స్థానమున శుభ గ్రహము లుండిన భర్త కనంతరమందు మరణమును పొందును. చంద్రుడు కన్య. వృశ్చిక, సింహములలో నెచ్చటనైనా నొక చోటయున్న స్వల్ప సంఖ్యగల సంతానము గలుగును. చంద్రస్థానము మిశ్రబలము గలదైయున్న, శుభాశుభ గ్రహముల చేత చూడబడిన దంపతులు సమకాలమునందు మరణము పొందుదురు. లగ్నసప్త మాధిపతులు యేక స్థానము నందున్నను. సప్తమాధిపతిలగ్నము నందున్నను, సప్తమము నందుండి శుభగ్రహములచేత చూడబడెనేని దంపతులకు సమకాలము నందు మరణము గలుగును. గ్రహములు ధనస్థానము నందుండగా ఆ జాతకురాలు అట్టి గ్రహముల యొక్క దశాంతర్దశాకాలముల యందు మరణము పొందును. అష్టమ స్థానమునందున్న గ్రహము. అష్టమాధిపతి, ఈ గ్రహములయొక్క యంశ నాధుడు బలవంతులైన వారియొక్క దశాంతర్దశలయందు మరణము గలుగును.

తృతీయాధిపతి పురుషగ్రహమై పురుష గ్రహరాశియందు పురుష గ్రహములతో గూడుకొనియున్నను. పురుషగ్రహముల చేత చూడబడినను ద్వితీయ స్థానమునకు కేంద్రము నందు అయినను కోణమునందయినను బలిష్ఠుడైయున్నను, నానావిధ ధన సమృద్ధి గల సోదరుడు గలది యగును. తృతీయ లాభాధిపతులు పంచమము నందుండిరేని రాజ తేజస్సు గలవాడును, గుణవంతుడును అగు సహోదరుడు కలది యగును. జన్మలగ్నమునకు సప్తమస్థానము బల రహితమైనది యును, గ్రహరహితమైనదియును, దుష్టులచేత చూడబడినదియును, శుభగ్రహముల చేత చూడ బడనిదియునైన భర్త కుత్సితుడగును. సప్తమ స్థానమునందు బుధుడుం డెనేని భర్త నపుంసకుడగును. శని సప్తమ స్థానము చరరాశియయ్యేనేని సర్వ కాలముల యందును దేశాటనము జేయునట్టి భర్త కలుగును.

సూర్యుడు సప్తమస్థానమునందు స్వక్షేత్రాంశగతుడై యున్న భర్త మృదువైన వాడును, అతిక్రీడా వినోదములు గలవాడు నగును. చంద్రుడుండెనేని సౌఖ్యవంతుడగు భర్త గలుగును. అంగారకుడు సప్తమస్థానము నందుండెనేని జారుడైనను, వధుతత్పరుడగును. బధుడు సప్తమస్థానము నందుండెనేని విద్వాంసు డగు భర్త లభించును. గురుడు సప్తమస్థానము నందుండెనేని జితేంద్రియుడగు భర్త లభించును. శుక్రుడు సప్తమస్థానము నందుండెనేని మిగుల చక్కని భర్త లభించును. సప్తమస్థానమున శని యుండెనేని మూర్ఖుడును, వృద్ధుడునునగు భర్త మృదువైన అవయవములు గలవాడును, గుణవంతుడును, ప్రగల్భుడును అగును. శని సప్తమస్థానము నందు స్వాంశగతుడయ్యెనేని వృద్ధుడును, మూర్ఖుడును, అయిన భర్త కలుగును.

ధర్మస్థానాధిపతియును, గురుడును, అష్టమస్థానము నందుండి రేని భర్త ఆయుః క్షీణుడగును. ధర్మస్థానాధిపతియును, గురుడును, కేంద్ర త్రికోణముల యందుండి రేని దీర్ఘాయుష్యము గలవాడును, ధనము గలవాడు నగును. ధర్మాధి పతియును, గురుడును, బుధుడును, శనియును, కుజుడును, కలిసి యుండిన దున్నకొని జీవించునట్టి భర్త లభించును. భాగ్యాధిపతియును, గురుడును, రాహు కేతువులతో గలసియుండి రేని కలుడగును. షష్ఠభావాధిపతి సహితుడయ్యెనేని చోరాధి నాథుడగును. సూర్యుడు సప్తమ స్థానమునందున్న గౌరాంగములు గలభర్త లభించును. కాముకుడును, రోషయుక్తములైన చూపులు గలవాడగును. చంద్రుడు సప్తమ స్థానమునందున్న రూపగుణములు గలవాడును, కృశించిన శరీరము గల వాడును, భోగము గలవాడును, రోగార్తుడునగును. ఆ సప్తమ స్థానమునందు కుజుడుండెనేని నమ్రుడును, క్రూరరసము గలవాడును, అలసుడును, పమర్థములగు వాక్కులు గలవాడు, యెర్రని దేహకాంతి గలవాడు నగును. బుధుడు సప్తమ స్థానము నందుండెనేని విద్యావిత్తగుణ ప్రపంచ రసికుడగును. సప్తమ స్థానము నందు గురుడుండెనేని దీర్ఘాయుష్యము గలవాడును, రాజతుల్యమైన ధనము గల

వాడును. బాల్యమునందే కాముకుడు నగును. శుక్రుడు సప్తమ స్థానము నందుండెనేని కాంతుడును, నిత్య వినోదకేళి చతురుడును, కలియును, క్ష్మాపతియు నగును. శని సప్తమ స్థానమునందుండెనేని ముసలివాడును, స్థిరమైన శరీరము గలవాడును, పాపాత్ముడు నగును. రాహువు సప్తమ స్థానము నందుండినను, కేతువు సప్తమస్థానము నందున్నను మలినమైన బుద్ధి గలవాడును, నీచుడును లేక నీచతుల్యుడైన నగును.

స్త్రీ రాజయోగ లక్షణములు

లగ్నస్థానమున గురుడుండి, చంద్రుడు సప్తమ స్థానము నందును లేక తన స్వంత వర్గునందును, శుక్రుడు దశమ స్థానమునందున్న స్త్రీ రాణి యగును. ఆమె చండాల గృహమునందు జన్మించినను పై యోగము తప్పదు. శుభగ్రహము యేదో యొక కేంద్రము నందుండి, లగ్నమునందు పాపగ్రహమును, సప్తమస్థానము పురుష రాశియై యున్న స్త్రీ రాణి యగును. ఆమె యెల్లప్పుడు అనేకమైన సంపదలు గల్గి సౌఖ్యము, వృద్ధిచెందుచుండును. శక్తివంతమైన గురుడు యొక్కడే షడ్వర్గును పొంది కేంద్రము నందుండి చంద్రునిచే వీక్షించబడుచున్న స్త్రీ రాణి యగును ఆమెకు యెక్కువ సంపద, భూమియందు పేరు ప్రతిష్టలు గల్గి యేనుగులను దానము చేయుచుండును. దశమ స్థానమున చంద్రుడు, సప్తమ స్థానమున శుక్ర, బుధలుండి గురునితో వీక్షించబడుచున్న స్త్రీ రాణియై అందరిచే గౌరవించ బడును. ఉచ్చరాశి యైన లగ్నమునందు బుధుడుండి, లాభస్థానమున గురుడున్న స్త్రీ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రాణియగును.

తృతీయ స్థానమున బుధుడును, నాల్గవస్థానమున షడ్వర్గునందు గురుడును, లగ్నమున శుక్రుడున్న స్త్రీ రాజుతో ప్రేమించబడి అనేక గుఱ్ఱములు గలదిగా యుండును. సప్తమ స్థానమైన శీర్షోదయ రాశియందు చంద్రుడును, నాల్గవ స్థానము నందు పాపగ్రహము లేకున్న స్త్రీ రాణియై అనేక గుఱ్ఱములు, యేనగులు గలిగి యుండును. తన మనస్సునందు రాజే అన్నిటికన్న మిన్నయని భావించును. శత్రువుల వోడించుటలో ఆమె సహకరించును. మూడు గ్రహములు పవిత్రమైన షడ్వర్గునందున్న స్త్రీ రాణి యగును: అందేనాల్గుగ్రహములున్న దైవ భూమియైన మూడు లోకములకు కధిపతియై రాణిగాయుండును. ఉచ్చక్షేత్రమైన నాల్గవ స్థానమున చంద్రుడుండి గురుడు వీక్షించున్న స్త్రీ విద్యాదరి, ప్రధానరాణి, శత్రువులను జయించునదియు, అనేకమంది బిడ్డలు, ఆ బిడ్డలకు బిడ్డలు గలదిగా యుండును. స్వస్థానమున బుధుడును, శక్తివంతమైన గురుడు నాల్గవ స్థానమున షడ్వర్గు నందుండి శుక్రనిచే వీక్షంచబడుచున్న స్త్రీ గొప్పరాణియగును.

తృతీయ లేక షష్ఠ స్థానమునందు కుజుడును, లాభస్థానషడ్వర్గునందు శక్తివంతమైన శనియు, స్థిర లగ్న స్థానమున గురుడున్న స్త్రీ తన భర్తచే ప్రేమింపబడును. తృతీయస్థాన షడ్వర్గునందు శక్తివంతమైన రవియు, షష్ఠ స్థానమున శని యున్న స్త్రీ ప్రధాన రాణియై రాజులచే ప్రేమించబడుచూ పవిత్రమైన దైవభక్తి గల్గి,

ప్రార్థనల యందు తన కాలమును వినియోగించును. లాభస్థానమున ఉచ్ఛ యందున్న రవియుండి, లగ్నమున వృద్ధి చంద్రుడును. దశమ స్థానమున బుధుడున్న స్త్రీ రాణియై తన భర్తకు వినయ విధేయతలు గలదియై తన బిడ్డలే గాక తన బిడ్డలకు బిడ్డలు గలదిగా యుండును. లగ్నము స్థిరరాశియై, శక్తివంతుడైన బుధుడు షడ్వర్గునందుండి, లగ్నముతో సంబంధమొంది యున్నను లేక లగ్నమును వీక్షించు చుండి, యేదో యొక గ్రహము ఉచ్ఛస్థానమునందున్న స్త్రీ రాణియై యొక సమీకరణమైన యుద్ధబలము గల యేనుగులతో యుండును. ఉచ్ఛక్షేత్రమైన లగ్నము నందు బధుడును. లాభస్థానమున గురుడును, ధనస్థానమున శుక్రుడును. దశమ స్థానమున చంద్రుడున్న స్త్రీ యొక పెద్ద రాజ్యమునకు రాణిగా యుండును.

స్త్రీ గ్రహబలమును బట్టి తన భర్త యొక్క స్వభావము

సప్తమ స్థానము శని క్షేత్రము లేక శని నవాంశయైన భర్త తప్పక ముసలి వాడై యుండును. సప్తమ స్థానము కుజుని క్షేత్రము లేక కుజునినవాంశయైయున్న జాతకి భర్త కోపము గలవాడై యుండును. సప్తమ స్థానము శుక్రుని క్షేత్రము లేక శుక్ర నవాంశయైన జాతకి భర్త ఆకర్షణీయమైన వాడును. అందమైనవాడును, ఆనందకరమైన వాడుగా నుండును. సప్తమ స్థానము బుధుని క్షేత్రమైనను లేక బుధ నవాంశయైన జాతకి భర్త తెలివిగలవాడును, చేతిపనులయందు నిపుణత గలవాడగును. సప్తమ స్థానము చంద్ర క్షేత్రము లేక చంద్ర నవాంశయైన జాతకి భర్త ఉద్రేకము, కోపము గలవాడై నొప్పి లేక బాధకు సున్నిత హృదయము గలవాడుగా యుండును.

సప్తమస్థానము గురు లేక శుక్రుని నవాంశయైయున్న జాతకి భర్త మంచి స్వభావము, తన అనభవమునకు హద్దులు పెట్టుకొని యుండును. సప్తమస్థానము రవి క్షేత్రముగాని లేక వాని అంశగానియైయున్న జాతకి భర్త చురుకు దనము, కష్టమైన పనిచేయుట యందు నిపుణత, కోపస్వభావముగల వాడుగానుండును. సప్తమ స్థానము చరరాశియై చంద్రుడు శుక్రునితో గూడి వీక్షించుచున్న జాతకి భర్త చపల చిత్తుడును, తండ్రికి గాక యితరులకుపుట్టినవాడును. తెలివితక్కువవాడుగా యుండును. సప్తమస్థానము సమరాశియై శుభగ్రహములతో సంబంధమొందినను, లేక వీక్షించబడుచున్న జాతకి భర్త రాజగౌరవమునకు, దీవెనలకు యోగ్యత గలవాడుగా యుండును.

సప్తమస్థానము ఖాళీగాయుండి బలహీనమై శుభగ్రహముచే వీక్షించ బడకున్న జాతకురాలి భర్త క్రూరస్వభావము గలవాడుగాయుండును సప్తమ స్థానమున రవియున్న స్త్రీతన భర్తచే హింసించబడును. సప్తమ స్థానమున కుజుడున్న జాతకురాలు వివాహమైన వెంటనే వైధవ్యమును పొందును. సప్తమ స్థానమున శనియుండి పాప గ్రహముచే వీక్షించబడుచున్న జాతకురాలు బాల్యము నందే యవ్వనవతిగా కనుపించును. సప్తమ స్థానము పాపగ్రహములచే కూడి

యుండి పాపగ్రహములచేవీక్షించబడుచున్న జాతకి సంతాన హీనురాలగును. సప్తమ స్థానమున పాపగ్రహములున్న జాతకి వైధవ్యమును పొందును. సప్తమ స్థానమున శుభ పాపగ్రహములున్న జాతకి యింకొక వివాహము చేసుకొనును లేక యింకొక పురుషునితో సంబంధమొంది యుండును. శుక్రుడు కుజాంశయందు, కుజుడు శుక్రాంశ యందున్న జాతకి యింకొకనితో - సంబంధమొందియుండును. రవి చంద్రులు సప్తమ స్థానమునందున్న జాతకి తన భర్త యిష్టము పైననే యింకొక పురుషునితో సంబంధమొంది యుండును.

సప్తమస్థానమున శని కుజాలుండి, శుక్ర, చంద్రులు లగ్నమునందుండగా పాప గ్రహముచే వీక్షించబడుచున్న తల్లి, కుమార్తె వ్యభిచరించు వారలగుదురు. కుజ నవాంశ సప్తమస్థానమై చంద్రునిచే వీక్షించబడుచున్న జాతకి యొుక్క జననేంద్రి యమునకు రోగము సంభవించును. అట్లుగాక సప్తమస్థానము శుభనవాంశయై న జాతకి యొుక్క నడుము సుందరవంతమై తన భర్తకు జాతకి ప్రేమపాత్రురాలుగా యుండును. లగ్నమునందు చంద్ర శుక్రలున్న జాతకి యొుక్క స్వభావము శత్రుత్వము గలదిగా యుండి తన సౌఖ్యమునే యెల్లప్పుడు కాపాడుకొను చుండును. లగ్నమునందు బుధచంద్రులున్న జాతకి తెలివి, సౌఖ్యము, మంచి స్వభావము, సంతానప్రాప్తి, నిర్మలము, సంస్కృతి గలదిగా యుండును. లగ్నమునందు బుధ శుక్రులుండి శుభగ్రహములచే వీక్షించబడుచున్న జాతకి సుందర మైనదియు, తెలివి, కళలయందు సామర్థ్యము, ధనము, ఆభరణములు, సౌఖ్యము గలదిగా యుండును. పాపగ్రహములు వీక్షించుచున్న పై ఫలితములు బిన్నముగా యుండును.

అష్టమ స్థానమున పాపగ్రహములుండి అష్టమస్థానాధిపతియున్న నవాంశా ధిపతి దశాకాలమునందు జాతికి వైధవ్యమును పొందును. ద్వితీయ స్థానమున శుభ గ్రహములున్న జాతకి మరణమును చెందును. పంచమస్థానమున కన్య, వృశ్చిక, వృషభ, సింహ రాశులలో నొకటియై అందు చంద్రుడున్న జాతకికి కొద్దిసంతానము గల్గును. పంచమస్థానము పాపగ్రహముచే వీక్షించబడుచున్ననూ లేక వానితో సంబంధమొందియున్న పైఫలితమే సంభవించును. బుధ, గురు, శుక్ర గ్రహములు బలహీనమై శని వారి మధ్యయుండి, యితరగ్రహములు శక్తివంతమై, లగ్నము చర రాశియై యున్న ఈ యోగమునందు జన్మించిన జాతకి పురుష చిహ్నములు గల్గి చెడ్డపనులకు పేరు పొందునదిగా యుండును.

షష్టస్థానమున క్రూరగ్రహమును, నవమస్థానమునయింకొక గ్రహమున్ననూ లేక సప్తమ స్థానమున పాప గ్రహమున్న జాతకి సన్యాసినియగును. బుధ, గురు, శుక్రులు బలవంతులై చంద్రనితో కలసి సమలగ్నమునందున్న జాతకి దైవభక్తి గలిగి వేదాంత సంబంధమైన వాటిలో నిపుణత్వము గలిగియుండును. యెల్లప్పుడు సౌఖ్యము, భర్తచే గౌరవించబడుట, భక్తి, పవిత్రత, మంచి స్వభావము గలదిగా

యుండును. లగ్నమునందు శుక్ర చంద్రులున్న జాతకి కోపము, స్వార్థపరత్వము, తన సొంతసౌఖ్యము కొరకునూ, తన ఆభరణములు ధరించుకొనుటయందు యెక్కువ మక్కువ గల్గియుండును. లగ్నమున బుధుడున్ననూ లేక లగ్నమున శుక్రుడు లేక గురుడున్న జాతకి తన సొంతసౌఖ్యము కొరకు యెక్కువ ప్రాకులాడుచుండును.

లగ్నమునందు చంద్రుడు, శుక్రుడు లేక బుధుడున్న జాతకి అన్ని విధములైన సౌఖ్యములు, మంచి స్వభావము, పరిచారకుల సేవపొందుట మొదలగునవి గల్గి యుండును. లగ్నమునుండి రెండవ స్థానమున శుభగ్రహమున్న జాతకి భర్త ముందుగనే చనిపోవును. చంద్రుడు వృషభ, సింహ లేక కర్కాటక రాశి యందున్న జాతకికి కొద్దిమంది బిడ్డలు మాత్రమే యుండెదరు. పంచమ స్థానము నీచ క్షేత్రమై అందు పాపగ్రహముండి శత్రుగ్రహముచే వీక్షించబడుచున్న జాతకి చెడుగుణములు గలదిగా గాని లేక సుకుమారమైన బిడ్డలుగలదిగా గాని యుండును. గ్రహములు స్వక్షేత్రముల యందునూ ఉచ్ఛయందునూ, లేక కోణముల యందున్న జాతకి గౌరవము, మంచి స్వభావము, తెలివి, దీర్ఘాయుష్యము గలదిగా యుండును.

కుజునితో గురు శుక్రులు కలసియున్న జాతకికి జననేంద్రియ రోగము యుండుట వలన పుట్టిన బిడ్డలు నశించెదరు. అష్టమస్థానమున రవి శనియున్ననూ లేక వారి స్వస్థానముల యందున్న జాతకి గొడ్రాలగును. బుధ చంద్రులపై స్థానముల యందున్న జాతకికి యొక బిడ్డ మాత్రమేయుండును. కుజుని క్షేత్రము నందు శనియుండి, లగ్నమున శుక్రచంద్రులుండి వీరిని పాపగ్రహము వీక్షించుచున్న జాతకి గొడ్రాలగును. సప్తమస్థానమున కుజుడుండి శనిచేవీక్షించబడుచున్న తరచుగా గర్భస్రావములు సంభవించును. సప్తమస్థానమున కుజుడుండి శనియున్న జాతకి యెప్పుడు రోగము గల్గి బిడ్డ లేనిదిగా యుండును. సప్తమస్థానమున రవి లేక రాహువున్న జననమొందిన కొద్దికాలమునకే బిడ్డలకు మరణము సంభవించును. సప్తమ స్థానమున చంద్రుడు లేక బుధుడున్న జాతకికి కుమార్తెలు మాత్రమే యుండెదరు.

పంచమస్థానమున గురుడున్ననూ లేక పంచమాధిపతిగురుడై యున్న జాతకురాలికి యొక కుమారుడు మాత్రమేయుండును. పంచమ స్థానమున చంద్రుడుండి పంచమాధిపతి వీక్షించుచున్న యొక కుమారుడు లేక యొక కుమార్తె మాత్రమే యుండును. పంచమ స్థానము బుధునిది గాని లేక శనిదిగానియైయుండి, శని, గుళికుడు ఆ స్థానమును వీక్షించుచున్ననూ లేక ఆస్థానముతో సంబంధ మొంది యున్న జాతకికి బిడ్డలువుండురు. పంచమస్థానమున అనేక పాప గ్రహము లుండి, పంచమాధిపతి నీచక్షేత్రమునందున్ననూ లేక శత్రు షడ్వర్గులం దున్న స్త్రీ వంధ్య యగును. గురుడున్న స్థానమునుండి పంచమస్థానమునగాని లేక లగ్నమున గాని లేక పాపగ్రహముతో కూడిన పంచమాధిపతిగా యున్న స్త్రీ వంధ్య యగును.

మకర లేక కర్కాటక రాశి పంచమస్థానమై, యందు గురుడు లేక చంద్రుడు గాని శుక్రుడుగాని శనితో కలసి పంచమస్థానమునందున్న పై ఫలములనే పొందును.

పంచమస్థానమున గురుడు, పంచమాధిపతియుండి శుభగ్రహముతో వీక్షించ బడిన స్త్రీకి యొక కుమారుడు మాత్రమే యుండును. పంచమస్థానమున శుక్ర చంద్రులుండి పంచమస్థానము లేక పంచమాధిపతి బలము గల్గియున్న, స్త్రీకి యొక కుమార్తె మాత్రమే యుండును. చంద్ర, శని, కుజాలు పంచమస్థానము లేక పంచమాధిపతిని వీక్షించుచున్ననూ లేక వానితో సంబంధమొందియున్న స్త్రీ మృత వంధ్యాదోషముతో బాధపడును. పంచమస్థానమున కుజాడున్న సంతానముజననమైన వెంటనే నశించును; పంచమ స్థానముగానిలేక పంచమాధిపతి గాని ఆరు, ఎనిమిది లేక పన్నెండవ స్థానాధిపతితో సంబంధమొంది షష్ఠ, అష్టమ లేక ద్వాదశ స్థానము నందున్న స్త్రీకి వంధ్యాదోషము సంభవించును. గురుడు నీచను పొందినను, పాపక్రాంతము చెందినను లేక శత్రుగ్రహముతో సంబంధమొందిననూ స్త్రీయొక్క గర్భధారణలో లోపము సంభవించును. లగ్నమున రాహువును, పంచమమున గురుడును, నవమ స్థానమున శనియున్న స్త్రీకి యొక కుమారుడు మాత్రమే జనించును. లగ్నము లేక చంద్ర లగ్నమునకు యిరు పార్శ్వముల యందు పాప గ్రహములున్న ఈ యోగమున జనించిన కన్య తన తండ్రి యొక్కయు, మామగారి యొక్క కుటుంబములను నశింపజేయును. లగ్నము నందు రెండు శుభగ్రహములుండి, లగ్నము వారికి శత్రు స్థానమై యింకొక క్రూరగ్రహము లగ్నమునందున్న ఈ యోగమున జనించిన కన్య తన తండ్రి మరియు మామ యొక్క కుటుంబమును నశింపజేయును.

రెండవ తిధియైన విదియ, ఆశ్లేష, శతభిషము, లేక కృత్తికా నక్షత్రము మరియు మంగళ, శని లేక ఆదివారము కలసినపుడు జన్మించిన స్త్రీ "విషకన్య" అగును. ద్వాదశ తిథి, శతభిషానక్షత్రము మరియు ఆదివారమునను, సప్తమీ తిథి, విశాఖ నక్షత్రము మరియు మంగళ వారమునను, ద్వితీయ తిథి, ఆశ్లేష నక్షత్రము మరియు శనివారమునను జన్మించిన స్త్రీ "విషకన్య" అగును. ఈ విషకన్య తండ్రి కుటుంబమునే గాక తన భర్త యొక్క తండ్రి కుటుంబమును గూడ నశింపజేయును. అష్టమ లేక ద్వాదశ స్థానమున కుజాడుండి, క్రూరగ్రహము రాహువుతో గూడ కలసి లగ్నస్థానమునందున్న స్త్రీ వైధవ్యమును పొందును. లగ్నమునందు రవి, కుజ లేక శనియున్న స్త్రీ విధవ యగును. అయితే సాత్వికమైన గుణముగలది యగును. పైగ్రహమును శుక్రనితో కలిసియున్న స్త్రీ యింకొక పురుషుని వివాహమాడుటకు తలంచును. అనగా ఆమె విడాకులకు వెదకుచుండును.

లగ్నస్థానము నుండి గాని లేక చంద్రుడున్న స్థానమునుండి సప్తమ స్థానము యొక్క అధిపతి శుభుడై సప్తమ స్థానమందున్న అట్టి యోగమున జన్మించిన స్త్రీ విషకన్య యగును. భరణి నక్షత్రము ఆదివారము, చిత్తానక్షత్రము

సోమవారము. మూలా నక్షత్రము మంగళవారము. ధనిష్ఠానక్షత్రము బుధవారము నందు జన్మించిన కన్యలు విషయోగమున పుట్టిన వారగుచున్నారు. జ్యేష్ఠానక్షత్రము గురువారము. పూర్వాషాఢ నక్షత్రము శుక్రవారము. రేవతి నక్షత్రము శనివారము నందు జన్మించిన స్త్రీ తన కుటుంబమును నశింపజేయును. అయితే శుభులు లేక గురుడు ఆ నక్షత్రములను వీక్షించుచున్న పైనశింపు వుండదు.

మూలానక్షత్రమున పుట్టిన కన్య తన మామను చంపును. ఆశ్లేషా నక్షత్రమున పుట్టిన స్త్రీ తన అత్తను చంపును. జ్యేష్ఠా నక్షత్రమున జన్మించిన స్త్రీ తన భర్త యొక్క అన్నను చంపును. విశాఖ నక్షత్రమున పుట్టిన కన్య తన భర్త తమ్ముని చంపును. విశాఖ నక్షత్రము నాల్గవపాదము [అనగా వృశ్చికరాశి] యందు జన్మించిన కన్య తన భర్తయొక్క తమ్ముని చంపును. కాని విశాఖ నక్షత్రము మొదటి మూడు పాదములు [అనగా తులారాశి] యందు జన్మించిన కన్య తనభర్త తమ్ములకు మంచి అదృష్టము తెచ్చును. కాని మూల. ఆశ్లేష. విశాఖ. లేక జ్యేష్ఠా నక్షత్రముల యందు పుట్టిన పురుషులకు యెట్టి ప్రమాదము జరుగదు. పై నక్షత్రముల యందు జన్మించిన స్త్రీలకు మాత్రమే వర్తించును.

పురుష జాతకమునందు పురుషులకు జెప్పబడిన ఫలములలో కొన్ని స్త్రీలకు గలుగుననియును. స్త్రీ జాతక ఫలములు పురుషులకు గలుగుననియు తెలుసుకొనవలెను.

దత్తనాడి

(సర్వజనుల భవిష్యత్ గ్రంథము)

ASTROLOGY FOR ALL

ప్రథమ స్కంధము

(నిరయనపద్ధతి)

జైమిని జాతక లక్షణము

జైమినీ మహర్షి తెలిపిన సూత్రములయందు యోగ భాగమునకు కారకాంశ లగ్నము, ఆరూఢలగ్నము, హోరాలగ్నము, ఘటికాలగ్నములకే యెక్కువ ప్రాధాన్యత నిచ్చియున్నారు. జన్మకాలమునకు గ్రహములన్నింటిని స్ఫుటముచేయుగా తామున్న రాశులలో సూర్యుడు మొదలు శని వరకు యేడు గ్రహములలో యెవడు అధికాంశము గలవాడో ఆ గ్రహము ఆత్మగారకుడగును. మేషాధి రాశి చక్రమునందు రాశి ఒకటికి 30 భాగముచేయుగా తానున్న రాశియందు గ్రహములన్నిటిలోను యేగ్రహము యెక్కువ భాగల నతిక్రమించి యుండునో ఆ గ్రహమే ఆత్మ కారకుడగును. కాని రాహువునకు విపరీత సంచారముచే మేషమునందు ప్రారంభమై యెక్కువ దూరము నడచిన కొలది వెనుకకు వచ్చుటచే న్యూనాంశ కలవాడగును. విలోమ గమనము గల రాహువునకు అన్ని గ్రహములయొక్క అంశల కంటె తక్కువ అంశలున్నప్పుడు ఆత్మకారకుడగును. అనగా తానున్నరాశియందు అన్ని గ్రహముల కంటె తక్కువ భాగాలను పొంది యుండవలెను. ఇట్టి ఆత్మకారకుడున్న రాశియే కారకలగ్న మనబడును. గ్రహములు లగ్నసమయమునకు స్ఫుటము చేయుటచే యే గ్రహమున కెన్ని భాగాలగునో తెలియును.

ఆత్మ కారక గ్రహము అంశచక్రములో యే లగ్నమందుండునో ఆ లగ్నమునే కారకాంశలగ్న మందురు.

కారకత్వమును గురించి రెండు మూడు గ్రహములు సమానముగా నున్న యెడల కళలచే నధికమైన గ్రహమును విచారింపవలయును. కళలచే సామ్యము గలిగినపుడు స్వభావసిద్ధమగు బలము గ్రహముల యందు విచారింపవలయును. యేడు గ్రహములలో శని దుర్బలుడు. శని, కుజుడు, గురుడు, శుక్రుడు, చంద్రుడు, రవి, యీ యేడు గ్రహములలో క్రమముగా శని మొదలు సూర్యుని పర్యంతము ఒకరి కంటె నొకరు బలవంతులు.

జాతకుని యొక్క జననకాలమునకు స్ఫుటగ్రహములు యీ క్రింది విధముగా నున్నవి. జననకాలము 21-4-67 తేది రాత్రి గ. 12-32 ని. ఆంధ్రపత్రిక

శ్రీ ప్లవంగ నామ సం పంచాంగమును బట్టి 21-4-67 తేదీల యందుగల నిరయన రవ్యాది స్ఫుటగ్రహముల టేబులును బట్టి త్రయరాశికరీత్యా జననకాలమునకు స్ఫుటగ్రహములు యీ క్రింది విధముగా సాధించబడినవి.

	రా- భా- లి	
రవి	00 - 07 - 34	అశ్విని 3 వ పాదము
చంద్రుడు	04 - 29 - 21	ఉత్తర 1 వ పాదము
కుజుడు	05 - 29 - 02	చిత్త 2 వ పాదము
బుధుడు	11 - 17 - 59	రేవతి 1 వ పాదము
గురుడు	03 - 02 - 33	పునర్వసు 4వ పాదము
శుక్రుడు	01 - 15 - 17	రోహిణి 2 వ పాదము
శని	11 - 12 - 36	ఉ.భా. 3 వ పాదము
రాహువు	00 - 14 - 03	భరణి 1 వ పాదము
కేతువు	06 - 14 - 03	స్వాతి 3 వ పాదము
లగ్నము	09 - 03 - 45	ఉషా 3 వ పాదము

జాతకుని యొక్క జన్మకుండలీ, ఆరూఢకుండలీ, అంశకుండలీ, కారక లగ్నము, కారకాంశలగ్నము యీ క్రింది విధముగా యున్నవి.

12 - 36 17 - 59 07 - 34 14 - 3 15 - 17

	శ. బు	ర. రా కోశారూఢము	శు ఆరూఢ లగ్నము మంత్రారూఢము		
	వాహనా రూఢము ఉపపదము	జాతక జన్మ ఆరూఢ కారక లగ్న చక్రము		గు	2 - 33
3 - 45	ల			కారక లగ్నము చ	29 - 21
	రాజ్యారూఢము		కే	ధారా రూఢము భాగ్యారూఢము కు	29 - 2

14 - 3

		శు	ర
ల కే	అంశ కుండలీ చక్రము		గు
			రా
బుచ కారకాంశ లగ్నము		శ	కు

పైరవ్యాధి స్ఫుటగ్రహములను బట్టి తానున్న రాశులలో చంద్రుడు యెక్కువ భాగల నతిక్రమించి యుండుటచే ఆత్మకారకుడగు చున్నాడు. చంద్రుడు తానున్న రాశియైన సింహమునందు అన్ని గ్రహముల కంటె యెక్కువ భాగలు (29 భాగలు -21లిప్తలు) నతిక్రమించి యుండుటచే ఆత్మకారకుడు అగును. ఆత్మకారకుని రాశి సింహమై యుండుటచే కారకలగ్నము సింహరాశి యగుచున్నది.

ఆత్మకారకుడైన చంద్రుడు అంశచక్రములో ధనుస్సురాశి యందుం డుటచే ధనుస్సు రాశి కారకాంశ లగ్నమగుచున్నది.

ఆత్మకారకుడు ఉచ్ఛ మిత్ర స్వక్షేత్రాది స్థితుల వల్లను. మిత్రగ్రహ శుభ గ్రహ సంబంధాదుల వల్లను బంధనాది కష్టములను తొలగించుటకు సమర్థుడగును. ఆత్మకారకుడు నీచ. శత్రుక్షేత్రాది స్థానముల యందుండుట చేతను పాపగ్రహ సంబంధాముల చేతను తన దశయందుగాని. అంతర్దశాదుల యందుగాని బంధనాది కష్టములను గలిగించు వాడగును. ఆత్మకారకుడు పాపసంబంధము వలన బ్రతికాలుడై దుష్కర్మలయందు ప్రవర్తింప జేసి సంసార రూపమగు బంధమును గలిగింపజేయును. శుభగ్రహ సంబంధాదులచే జ్ఞానము కలిగించుట పుణ్యక్షేత్రముల యందు నివసింపజేయుట మొదలగు సుకృత కర్మలచే సంసార విముక్తునిజేయును.

ఆత్మకారకునికి అధిగ్రహమని గూడ చెప్పబడును. అధికునితో కూడుకున్న సూర్యుడు రాజస్థానమందు సమస్త కార్యములు నిర్వహించు వాడగును. పూర్ణ చంద్ర శుక్రులు యిద్దరు కూడిరేని గొప్పధనవంతుడు. పండితుడు. భోగియగును. కుజుడు కూడెనేని సేనాధిపతి. లోహము మొదలగువానిని కూడిక జేయువాడును అయోగ్యుడును అగును. బుధుడు కూడెనేని చిత్రపట నిర్మాణాదుల యందును. పాత్ర సామానులు వస్త్రములు మొదలగు వ్యాపారముల యందును. వాణిజ్య వృత్తి యందును సమర్థుడగును. గురువు కూడెనేని వేదోకర్మలు జేయువాడును. శుక్రుడు గూడెనేని దీర్ఘాయుష్మంతుడుగను స్త్రీ సురత యందెల్లప్పుడు ఆసక్తి గలవాడగును. శనికూడెనేని సమస్త విషయములయందు వ్యాపకము గలవాడగును. రాహుకేతువులు గూడిరేని విషవైద్యమందును. లోహాది కార్యమందును సమర్థుడగును.

అధిక గ్రహమున్న రాశికి రెండవ స్థానము రవిశుక్రులచే కూడియున్న జాతకుడు రాజు వద్ద సేవకుడగును. అధికునికి 3వ స్థానమునందు పాప గ్రహమున్న శౌర్యాదులు గలవాడగును. అచ్చటనే శుభులున్న మిక్కిలి భయము గల వాడగును. అధికునకు 4వ స్థానమున శుక్రదృష్టిగల చంద్రుడున్న గొప్ప యోధలు గల వాడగును.

కారకాంశలగ్నము

ఆత్మకారకగ్రహము అంశచక్రములో యే నవాంశరాశి యందుండునో ఆ లగ్నమునే కారకాంశలగ్న మందురు. సూర్యాది గ్రహములలో ఆత్మకారకుని నవాంశయే ముఖ్యమైనది కాబట్టి యా నవాంశమును బట్టి ఫలమును విచారింప వలయును. పైజాతకమునందు ఆత్మకారకుడుచంద్రుడు. నవాంశచక్రమునందు ఆత్మకారకుడైన చంద్రుడు ధనుస్సురాశి యందుండుటచే కారకాంశలగ్నము ధనుస్సు రాశియైనది.

మేషము కారకాంశయైన మూషిక మార్జాలాదుల వలన దుఃఖము గలుగును. వృషభాంశము కారకాంశయైన సుఖకరము. మిధునము కారకాంశమగునేని శరీరము నందు తీటయు, స్థూలశరీరము గలుగును. కర్కాటకము కారకాంశ యగునేని జలభయము కుష్ఠురోగాదులుగలుగును. సింహము కారకాంశయగునేని శునకములు మొదలగు వానిచే దుఃఖము గలుగును. కన్య కారకాంశయగునేని మిధునమువలె శరీరమునకు కండూతిస్థౌల్యము గలుగుటయే గాక అగ్నికణము మొదలుగు వాని బాధలచే దుఃఖము గలుగును. తుల కారకాంశయగునేని వర్తకవ్యాపారముగలుగును. వృశ్చికాంశయగునేని జలసర్పాదుల వలన దుఃఖమును, తల్లి యొక్క స్తన్యము లేక పోవుటయు గలుగును. ధనుస్సు కారకాంశయగునేని వాహనప్రదేశము నుండిగాని, యున్నత ప్రదేశము నుండిగాని, యేదోయొక వస్తువు ఆధారము దొరుకుటచే క్రమముగా జారిపడుట సంభవించును. మకరము కారకాంశ యగునేని మత్స్యము లు, పక్షులు, గ్రహముల వలన బాధ గలుగును. శరీరమునందు తీట కణుతులు మొదలగు దుష్టజాడ్యములు గలుగును. కుంభము కారకాంశయగునేని చెరువులు, బావులు మొదలగువానిని త్రవ్వించునట్టి పుణ్యకార్యకర్త యగును. మీనము కారకాంశయగునేని నిత్యము ధర్మము నందాసక్తియు ముక్తియును గలుగును.

శుభరాశియందుగాని శుభాంశయందుగాని కారకాంశయుండెనేని ధనవంతు డగును. కారకుని యొక్క అంశయగు రాశికి అనగా కారకాంశ చక్రమునందు కేంద్రములయందు శుభుడుండిన నిశ్చయముగా రాజగును. కారకునికి శుభరాశ్యాంశ గలిగి లగ్నాంశయందు శుభగ్రహముండి అంత్యగ్రహము శుభగ్రహమై యుండగా తాను ఉచ్చ స్వక్షేత్ర శుభక్షేత్రాదుల యందుండి పాపగ్రహదృష్టి లేకున్న నా జాతకునికి కైవల్యము గలుగును. పైయోగములచే శుభపాప మిశ్రముగా నున్న మిశ్రమఫలము అనగా స్వర్గవాసముగలుగును. విపరీతముఃగా పాపభూయిష్టమైయున్న నరక ప్రాప్తి గలుగును. కారకుడు చంద్ర శుక్ర కుజుల రాశి వర్గముల యందున్న పరదారాగమన శీలుడగును. వృషభ తులాంశలయందున్న వాణిజ్య వ్యాపారము జేయు వాడగును. మేష సింహాంశలయందున్న కష్టజీవియగును. ధనురంశయందు కారకుడున్న వాహనపతనము గలుగును.

కారకాంశయందు సూర్యుడున్న రాజకార్య తత్పరుడగును. కారకాంశ యందు పూర్ణచంద్రుడు శుక్రుడు నుండిరేని యైశ్వర్యవంతుడును, విద్యల వలన జీవించువాడు నగును. కారకాంశయందు అంగారకుడున్న రసాయన శాస్త్రవేత్తయు, ఆయుధములు ధరించి యుద్ధముజేసి జీవించువాడును, అగ్నివలన లోహములు కరగించి వస్తువులను జేసి జీవించు వాడగును. కారకాంశయందు బుధుడుండగా వర్తకము జేయువాడును, బట్టలు నేయువాడును, చిత్తరువులు మొదలగు పనులు జేయువాడును వ్యవహారియునగును. కారకాంశయందు గురుడున్న కర్మయందు, జ్ఞానమందు వాసక్తిగలవాడును, వేదశాస్త్రములు తెలిసినవాడగును. కారకాంశయందు శుక్రుడున్న రాజసంబంధమగు యుద్యోగము గలవాడును, బహుస్త్రీలయందు ఆసక్తి గలవాడును, దీర్ఘాయుష్మంతుడు నగును. కారకాంశయందు శనియున్న లోక ప్రసిద్ధ కర్మలచే జీవించు వాడగును. కారకాంశయందు రాహువుండగా ధనుర్బాణ ములను ధరించి యుద్ధము జేయువాడును, దొంగతనము చేయువాడును,

విషవైద్యము జేయువాడును. లోహయంత్రములు చేయువాడునగును. కారకాంశ యందు కేతువుండగా యేనుగుల సంబంధమగు వ్యవహారము కలవాడును. దొంగ తనము చేయువాడు నగును.

కారకాంశ యందు సూర్య రాహు, కేతువులున్న సర్పము వలన మరణము సంభవించును. వారిరువురికి శుభగ్రహ దృష్టియున్న నా సర్పగండము తొలగి పోవును. కారకాంశయందు రవి రాహువులిద్దరు కలిసియుండగా వారితో గూడ శుభ గ్రహములు కలసియున్న విష వైద్యముచే జీవించువాడగును. ఆ రవి రాహువులను అంగారకుడు చూచుచున్న ఆ జాతకుని యొక్క గృహము దగ్ధమగును. లేదా జాతకుడు యితర గృహములను దగ్ధము జేయువాడగును. ఆ కుజునిచే జూడ బడుచున్న రవి రాహువులకు శుక్రుని చూపు గలిగిన యెడల జాతకుడు యితర యిండ్లకు నగ్ని ముట్టించువాడగును. ఆత్మకారకాంశయందు కేతువుండగా పాపగ్రహ దృష్టి గలిగిన యెడల జాతకుడు కర్ణరోగము గలవాడుగాని లేక కర్ణములు తెగిన వాడు గాని యగును. కారకాంశ కేతువుతో గూడి యుండగా శుక్రుడు చూచుచున్న యెడల నేదైన యజ్ఞదీక్ష వహించువాడగును. కారకాంశ కేతువుతో గూడి యుండగా బుధుడు శనియు జూచుచున్న జాతకుడు నపుంసకుడగును. కారకాంశ కేతువుతో గూడి యుండగా బుధుడు శుక్రుడు చూచుచున్న యెడల పోషముగా మాట్లాడు వాడుగాని దాసీ పుత్రుడు గాని యగును. కారకాంశ కేతువుతో గూడియుండగా నితర గ్రహముల యొక్క చూపుగలిగి యున్నను శని చూచుచున్న యెడల తపస్సు జేయువాడు గాని యితరులకు నౌకరీ జేయువాడుగాని యగును. కారకాంశకేతువుతో గూడి యుండి యితర గ్రహములచే జూడబడి యుండక యొక్క శనిచేతనే జూడబడిన యెడల సన్యాసితో సమానుడగును. కారకాంశ పదియవ అంశయందు బుధుడుండినను లేక బుధునిచే జూడబడినను శనికి జెప్పబడిన రీతి ప్రసిద్ధి కర్మచే జీవించు వాడగును. కారకాంశకు పదియవయంశ బుధుని కంటె నితర శుభగ్రహముల చే జూడబడిన యెడల స్థిరస్వభావము కలవాడగును. కారకాంశకు పదియవ స్థానము నందు సూర్యుడుండి యితరగ్రహములచే చూడబడక యొక్క గురునిచేచూడబడిన యెడల గోరక్షకుడగును. కారకాంశకు నాల్గవస్థానమునందు చంద్ర శుక్రుల దృష్టిగాని సంబంధముగాని గలిగిన యెడల మేడలు మొదలగునవి గల వాడగును. కారకాంశకు చతుర్థస్థానమందు యే గ్రహమైన నుచ్ఛస్థితిలో నున్న యెడల మేడలు గలుగును. కారకాంశకు నాల్గవస్థానమునందు శనిగాని రాహువుగాని యున్నయెడల శిలానిర్మితమగు గృహము గలవాడగును. కారకాంశకు చతుర్థ స్థానమందు కుజకేతువులున్న యెడల నిటుకలచే నిర్మింపబడిన గృహమును, గురువుండిన యెడల దారువుల గృహమును, రవియున్న యెడల పూరిగృహమును గలవాడగును. కారకాంశకు నవమస్థానమందు శుభగ్రహమున్నను శుభగ్రహదృష్టి గలిగినను ధర్మమందాసక్తి గలవాడును సత్యము మాట్లాడువాడును గురువునందు భక్తి గలవాడునగును. నవమస్థానము పాపగ్రహములతో గూడియున్నను, పాప గ్రహములచే చూడబడుచున్నను ధర్మ సత్యత్వాది గుణములేవియు నుండవు. నవమ స్థానమందు శనిరాహులున్నను, నవమస్థానమును శని రాహువులు చూచు చున్నను గురుద్రోహము చేయువాడగును. నవమస్థానమున గురు సూర్యులుండినను

వారి దృష్టికలిగినను గురువునందు విశ్వాసముండదు. కారకాంశకు నవమాంశము శుక్రుని షడ్వర్గముగాని కుజుని షడ్వర్గముగాని కలదియైన పరదారాగమనము జేయు వాడగును. నవమస్థానమునకు శుక్ర కుజులలో నెవరు షడ్వర్గము గలిగి యున్నను ఆ నవమస్థానమునందు శుక్ర కుజులుండినను వారి దృష్టి యున్నను దాని కంటె అధికమై యుండుటచే జాతకుడు బ్రతికి యున్నంత వరకు పరదారాగమనము జేయుచుండును. కారకాంశకునవమస్థానమందు కేతువున్నను. కేతుదృష్టి గలిగినను యౌవనప్పుడు మాత్రమే పరదారాగమనము జేయువాడగును. గురుడు నవమ స్థానము జూచిననుయందున్నను స్త్రీలోలుడగును. నవమ స్థానమునకు రాహువు యొక్క దృష్టిగానియున్న యెడల పరదారాగమనము ద్రవ్య నాశనము గలుగును. కారకాంశకు సప్తమ స్థానమందు చంద్రుడు గురుడున్న సుందరమైన స్త్రీగలవాడగును. సప్తమ స్థానమందు రాహువున్న విధవస్త్రీ గలవాడగును. సప్తమస్థానమందు శనియున్న యెడల తనకంటె నెక్కువ వయస్సు గలదిగాని, రోగము గలదిగాని, సన్యాసినిగానియుండును. సప్తమస్థానమందు కుజుడున్న వికలాంగి స్త్రీ యుండును. సప్తమస్థానమందు రవియున్న వికలాంగి యగు స్త్రీ స్వకులమునందే మరణ పర్యంతము వరకు రక్షించబడుచుండును. సప్తమ స్థానమందు బుధుడున్న గీతావాద్యాది విద్యలయందు నేర్పరియగు స్త్రీ గలుగును. కారకాంశకు చతుర్థస్థానమందు చంద్రుడున్న ఆచ్ఛాదనరహితమగు ప్రదేశమునందు స్త్రీ సంగమము గలుగును లేక కారకాంశకు సప్తమస్థానము ధనుర్లగ్నమై దాని యందు చంద్రుడున్న అదే ఫలము కలుగును. కారకాంశకు తృతీయస్థానమందు పాపగ్రహమున్న పరాక్రమవంతుడు డగును. శుభగ్రహమున్న భయ శీలుడగును. కారకాంశకు తృతీయ షష్ఠములందు పాపగ్రహములున్న వ్యవసాయదారుడగును. కారకాంశకు నవమ స్థానమందు బృహస్పతియున్న విశేషముగా వ్యవసాయ దారుడగును. కారకాంశకు పంద్రెండవస్థానమందు శుభగ్రహమున్న శుభలోక ప్రాప్తియగును. కారకాంశయందు శుభుండగా ముక్తి సంభవించును. లేక కారకాంశకు ద్వాదశస్థానమందు కేతువున్నను ముక్తి కలుగును.

మేషమునగాని ధనస్సుగాని కారకాంశయగుచు నచ్చట శుభగ్రహమున్న యెడల సాయుజ్య ముక్తి గలుగును. మేషముగాని ధనుస్సుగాని ద్వాదశ స్థానమగుచు ఆ స్థానమందు కేతువున్న యెడల సాయుజ్యముక్తి గలుగును.

కారకాంశయందుగాని కారకాంశకు పంద్రెండవ స్థానమందు గాని పాప గ్రహములున్న యెడల శుభలోక ప్రాప్తిగాని ముక్తిగాని కలుగును. కారకాంశయందు సూర్యుడు కేతువు కలసియున్న శివభక్తి గలవాడగును. కారకాంశయందు కేతు వుండగా చంద్రుడున్న యెడల పార్వతియందును. శుక్రుడున్న లక్ష్మీదేవియందును. అంగారకుడున్న కుమారస్వామియందును. బుధ శనిలున్న విష్ణువునందును. బృహస్పతియున్న శివునియందును రాహువును భూతాది దేవతలయందును దుర్గాదేవి యందును భక్తిగలవాడగును. ఒక్క కేతువుమాత్రమే యున్న విఘ్నేశ్వరునియందును కుమారస్వామియందును భక్తిగలుగును. కారకాంశ పాపక్షేత్ర మగుచు దానియందు శనియున్న క్షుద్రదేవతల యందు భక్తిగలుగును. కారకాంశ పాపక్షేత్రమై దాని యందుశుక్రుడున్న నీచదేవతలయందు భక్తిగలుగును. కారకాంశకు పంచమ నవమ

స్థానముల యందు పాపగ్రహములున్న మంత్ర శాస్త్రమును చదివినవాడగును. పంచమ నవమస్థానముల యందు పాపగ్రహము లుండి ఆ స్థానములను పాప గ్రహములచే జూడబడిన ఖేదాళాది గ్రహములను స్వాధీనము జేసికొను వాడగును. పంచమ నవమస్థానముల యందు పాపగ్రహము లుండి శుభగ్రహదృష్టి గలిగిన ప్రజలను అనుగ్రహించువాడగును.

కారకాంశయందు శుక్ర చంద్రులుండినను చంద్రుడుండి శుక్రునిచే జూడ బడినను జాతకుడు రసాయన శాస్త్రవేత్త యగును. కారకాంశయందు శుక్ర చంద్రులుండగా బుధదృష్టి యున్న యెడల వైద్యశాస్త్రమును చదివినవాడగును.

కారకాంశకు నాల్గవస్థానమందు చంద్రుడుండగా శుక్రుని దృష్టియున్న యెడల తెల్లకుష్ఠు రోగము గల వాడగును. చతుర్థస్థానమందు చంద్రుడుండగా అంగారకుని దృష్టియున్న యెడల కుష్ఠువ్యాధి గలవాడగును. చతుర్థస్థానమందు చంద్రుడుండగా కేతువు యొక్క దృష్టియున్న నల్లకుష్ఠురోగము గలవాడగును. కారకాంశకు చతుర్థస్థానమందు గాని పంచమస్థానమందు గాని కుజరాహువులున్న క్షయ రోగము గలవాడగును. చతుర్థ స్థానమందుగాని పంచమస్థానమందుగాని కుజ రాహువులుండగా వారికి చంద్రదృష్టియున్న యెడల ప్రబలమగు క్షయరోగము గలుగును. చంద్రదృష్టి లేని యెడల రోగము స్వల్పముగా యుండును. నాల్గవ స్థానమందు గాని పంచమస్థానమందుగాని అంగారకుడున్న కురుపులు మొదలుగు చర్మవ్యాధులు గల వాడగును. చతుర్థస్థానమందుగాని పంచమస్థానమందు గాని కేతువు వున్న యెడల అతిసారము జలోదరము మొదలగు రోగములు గలుగును. చతుర్థ స్థానమందు శనియున్న విలువిద్యలయందు నేర్పుగలవాడగును. నాల్గవ స్థానమందు కేతువున్న యెడల లోహ యంత్రములను జేయు నేర్పరి యగును. నాల్గవ స్థానమందు బుధుడున్న పరమహంసగాని యతీశ్వరుడు గానియగును. రాహువున్న లోహ యంత్రములు గలవాడును, సూర్యుడున్న ఖడ్గము గలవాడును, అంగారకుడున్న కుంతమనెడి ఆయుధముగల వాడగును.

కారకాంశయందు గాని దానికి నైదవస్థానమందుగాని చంద్ర గురులున్న జాతకుడు గ్రంథకర్త యగును. కారకాంశ యందుగాని దానికి నైదవ స్థానమందు గాని చంద్ర శుక్రులున్న కొంచెము తక్కువగా గ్రంథకర్త యగును. కారకాంశయందు గాని దానికి నైదవ స్థానమందు గాని చంద్ర బుధులున్న పై వానికంటె తక్కువుగా గ్రంథ కర్తృతము గలుగును. కారకాంశయందు గురుడున్న యెడల సర్వవిద్యలను యెరిగిన వాడును గ్రంథకర్తయు నగును. కారకాంశయందు బుధుడున్న మీమాంశ శాస్త్రమునందు నిపుణుడగును. కారకాంశయందు అంగారకుడున్న తర్కశాస్త్రమునందు ప్రావీణ్యము గలుగును. కారకాంశయందు చంద్రుడున్న యెడల సాంఖ్యయోగ శాస్త్రమును, కావ్యనాటకాది గ్రంథములను చదివినవాడును. సంగీత శాస్త్రమును నేర్చిన వాడునగును. కారకాంశయందు సూర్యుడున్న యెడల వేదాంత శాస్త్రమును భగవద్గీతాది గ్రంథములను సంగీత శాస్త్రమును చదివినవాడగును. కారకాంశయందు కేతువున్న యెడల గణితశాస్త్రము దెలిసినవాడగును. కారకాంశకు ద్వితీయ స్థానమందు కేతువుండి దానికి పాపగ్రహ దృష్టి గలిగెనేని మందమగు సంభాషణ గలవాడగును.

ఆరూఢలగ్నఫలము

ఆరూఢలగ్నమునకు ఏకాదశస్థానమందు గ్రహముండి యితర గ్రహదృష్టి యున్న యెడల నైశ్వర్యము గలుగును. ఏకాదశస్థానమందున్న గ్రహములును ఆ స్థానమును జూచు గ్రహములును శుభగ్రహములైన యెడల న్యాయమార్గమున ద్రవ్యము సంపాదించును. ఏకాదశస్థానమందున్న గ్రహములును నాస్థానమునుజూచు గ్రహములును పాపులైన అన్యాయ ప్రవర్తనమున ద్రవ్యమును సంపాదించును. కొందరు పాపులు శుభులైన మిశ్రమార్గమున అనగా అన్యాయమునను న్యాయమునను ద్రవ్యార్జనము చేయును. ఆరూఢలగ్నమునకు ద్వాదశ స్థానమందు గ్రహములున్నను, యితర గ్రహముల దృష్టి గలిగినను దోషముగా ఖర్చు చేయువాడగును. శుభ గ్రహములున్న యోగ్యముగా ఖర్చుచేయును. పాపగ్రహములున్న దుర్వ్యయమగును. ఆరూఢ లగ్నమునకు ద్వాదశ స్థానమందు సూర్యుడు రాహువు శుక్రుడు యీ మూడు గ్రహములు కలసియున్నను లేక యుంటే గ్రహమున్నను ప్రభుమూలముగా ఖర్చగును. ద్వాదశస్థానమందు రవి రాహు శుక్రులుండగా చంద్రుడు చూచుచున్న యెడల నిశ్చయముగా రాజమూలమున ఖర్చగును.

ఆరూఢలగ్నమునకు ద్వాదశమందు బుధుడున్న జ్ఞాతులవల్ల గాని లేక కలహ రూపముగా గాని ఖర్చుపడును. ద్వాదశమందు బృహస్పతియున్న పన్నుల రూపముగా ఖర్చగును. ద్వాదశమందు కుజుడు శనియున్న రోగములు మొదలగు వారి వలన ఖర్చుగలుగును.

ఆరూఢలగ్నమునకు సప్తమస్థానమందు రాహువుగాని కేతువుగాని యున్న యెడల నుదరరోగము గలుగును. ఆరూఢలగ్నమునకు ద్వితీయస్థానమందు కేతువున్న యెడల త్వరలోనే ముసలి లక్షణములు ప్రారంభమగును. ఆరూఢ లగ్నమునకు ద్వితీయ స్థానమందు శుభగ్రహములు లేకుండ పాపగ్రహములున్న యెడల చోరుడగును. ఈ ద్వితీయస్థానమందు శుభగ్రహములున్న యెడల పాలించు ప్రభువగును. బృహస్పతియున్న యెడల సర్వజ్ఞుడును. శుక్రుడున్న కవీశ్వరుడును వక్తయగును. ఆరూఢలగ్నమునకు ద్వితీయస్థానమందు చంద్రుడు, గురుడు శుక్రుడు అందరు కలసిగాని లేక వారిలో కొందరుగాని యున్నయెడల ఐశ్వర్యము గలవారగును. ఈ ద్వితీయ స్థానమందు శుభులుగాని పాపులుగాని యుచ్ఛస్థాన స్థితి యందుండిరేని ఐశ్వర్యము గలవారగుదురు. లగ్నారూఢస్థానమునకు కేంద్రస్థానము గాని త్రికోణస్థానము గాని లగ్నమునకు సప్తమారూఢస్థానమైన యెడల శ్రీమంతు లగుదురు. లగ్నారూఢమునకు సప్తమారూఢము కేంద్రస్థానముగాని త్రికోణ స్థానముగానియుపచయ స్థానము గాని యైనయెడల భార్యాభర్తలకు స్నేహ భావముండును. ఈ ప్రకారముగనే పుత్రభావము, సోదరభావము మొదలగు వానిని విచారించునపుడు పైనచెప్పబడిన రీతినే నాయాభావములకు కేంద్రస్థానముగాని త్రికోణ స్థానముగాని యుపచయస్థానముగాని యైనయెడల భార్యాభర్తలకు స్నేహ భావముండును. ఈ ప్రకారముగనే పుత్రభావము, సోదరభావము మొదలగు వానిని విచారించునపుడు పైనచెప్పబడిన రీతినే నాయాభావములకు కేంద్ర త్రికోణోపచయ స్థానముల నాలోచించి మిత్రత్వమును చెప్పవలయును. లగ్నారూఢమునకు సప్తమా రూఢము షష్ఠస్థానమైన యెడల భార్యాభర్తలిరువురకు వైరము గలుగును. లగ్నా

రూఢస్థానము సప్తమారూఢ స్థానము పరస్పరము కేంద్రస్థానములైనను తృతీయ లాభ త్రికోణ స్థానములైనను చిన్న రాజగును. పైన చెప్పబడినస్థానముల కంటె నితర స్థానములైన హీనుడగును. పుత్రారూఢము పిత్రారూఢము తృతీయ లాభ త్రికోణ స్థానములైన యెడల వారిరువురకు నెప్పుడు ప్రేమభావము గలిగి యుండును. త్రికోణస్థానమైన సమత్వముగా యుండును. పైన చెప్పబడిన స్థానముల కంటె వ్యతిరేకముగా యున్నయెడల కలహము గలవారై యుందురు. ఈ ప్రకారము నుభయుల జాతకముల నాలోచించి హారాది భావముల వలన పత్యాదులకు మిత్రత్వమును జెప్పవలయును.

ఉపపదమునకు ద్వితీయస్థానము పాపగ్రహాధిపత్యము గలదై దాని యందు పాపగ్రహమున్న నా జాతకునకు సన్యాసముగాని భార్యానాశము గాని సంభవించును. ఉపపదమునకు ద్వితీయ పాపగ్రహరాశియై యందు శుభులు లేకుండిన యెడల చోరుడగును. ఉపపదమునకు ద్వితీయస్థానమందు శుభ గ్రహమున్న యెడల సర్వ దిక్కులకు నధిపతి యగును. నా ద్వితీయ స్థానమందు బృహస్పతి యున్న యెడల సర్వజ్ఞుడును.శుక్రుడున్న యెడల కవియు, వక్తయు నగును. ఉపపదమునందు సూర్యుని పాపగ్రహముగా నెంచగూడదు. అందుచే సూర్యుడు సింహమందున్ననూ ఉపపదమునకు ద్వితీయస్థానమగు మేషాది పాపరాశి యందున్ననూ పూర్వము చెప్పబడిన దుష్టఫలము గలుగదని యెంచ వలయును. ఉపపదమునకు ద్వితీయస్థానము నందు శుభగ్రహమున్నను శుభగ్రహ దృష్టి సంభవించినను దుష్టఫలము సంభవింపదు. ఉపపదమునకు ద్వితీయ స్థానము నీచగ్రహాంశ గలదియైనను లేక నీచగ్రహమాస్థానమునందున్నను భార్య నశించును. ఉపపదమునకు ద్వితీయ స్థానము యుచ్ఛగ్రహాధి పత్యము గలదియైనను ఆ స్థానమందు గ్రహ ముచ్ఛస్థితిలో యున్నను ననేక భార్యలు గలవాడగును. ఉపపదమునకు ద్వితీయ స్థానము తదధిపతితో గూడినను ఉపపద ద్వితీయాధిపతికి స్వక్షేత్ర స్థితి గలిగినను పూర్వవయస్సు యనగా 50 సంవత్సరములు గడచిన పిదప భార్యా వియోగము గలుగును. ఉపపద ద్వితీయాధిపతికి ఉచ్ఛరాశిస్థితి గలిగెనేని యుత్తమ కులపతి యగు స్త్రీనిబొందును. ఉపపద ద్వితీయాధిపతి నీచరాశి యందున్న యెడల తనకంటె తక్కువ కులమునుండి స్త్రీని పొందు వాడగును. ఉపపద ద్వితీయస్థానమునకు శుభగ్రహ స్థితిగాని దృష్టిగాని యున్న యెడల సౌందర్యముగల భార్య గలవాడగును. ఉపపదమునకు ద్వితీయస్థానమందు రాహుశనులున్న యెడల లోకోపవాదము వలన భార్యనువిడిచి పెట్టుటగాని భార్యవినాశముగాని సంభవించును. ఉపపదమునకు ద్వితీయ స్థానమందు శుక్ర కేతువులున్న యెడల భార్యరక్తప్రదరోగము గలదియగును. ఉపపదమునకు ద్వితీయ స్థానమునందు బుధకేతువులున్న యెడల భార్యకు అస్థిస్రావమను రోగము గలుగును. ఉపపదమునకు ద్వితీయ స్థానమందుశని సూర్యుడు రాహువు యున్న యెడల నెముకలను గూడ బాధించునట్టి జ్వరము భార్యను పీడింపబడును. ఉపపదమునకు ద్వితీయ స్థానమందు బుధ కేతువు లుండుట వలన భార్య స్థూలశరీరము గలదియగును. ఉపపదమునకు ద్వితీయ స్థానముబుధునిగృహముగాని అంగారకుని గృహముగాని యైయుండి దానియందు శని అంగారకులున్న భార్యకు నాసికా రోగము గలుగును. ఉపపదమునకు ద్వితీయ స్థానము బుధుని క్షేత్రముగాని అంగారకుని క్షేత్రముగాని యైయుండి యందు శని గురులున్న యెడల భార్యకు

కర్ణరోగము, నరముల రోగము గలుగును. ఉపపదమునకు ద్వితీయస్థానము బుధ కుజులలో నెవరి క్షేత్రమైన నగుచు దానియందు గురువు రాహువున్న యెడల భార్య దంతరోగము గలదియగును. ఉపపద ద్వితీయస్థానము కన్యారాశిగాని తులారాశిగావి యగుచు దానియందు శని రాహువులున్న యెడల భార్య కుంటిదిగాని వాత రోగము గలదిగాని యగును.

ఉపపదమునకు సప్తమభావ నవాంశగ్రహములు బుధునితో గాని శనితో గాని శుక్రునితోగాని గూడియున్న యెడల జాతకుడు సంతానము లేని వాడగును. ఉపపదమునకు సప్తమభావ నవాంశగ్రహములకు పంచమస్థానములందు సూర్యుడు రాహువు, బృహస్పతియున్న యెడల అనేకమంది తనయులు గలుగుదురు. సప్తమాంశ గ్రహములకు పంచమ స్థానములందు చంద్రుడున్న ఒక కుమారుడు మాత్రమే గలుగును. ఉపపదమునకు సప్తమాంశ గ్రహములను పంచమస్థానముల యందు సంతానము కలిగించు గ్రహములను, సంతానము కలిగించని గ్రహములును యున్న యెడల చాలాకాలమునకు సంతానము గలుగును. ఉపపదమునకు సప్తమాంస గ్రహములకు పంచమస్థానముల యందు అంగారకుడుగాని, శని, గాని యున్న యెడల సంతానహీనమైన కుమారుని దత్తత చేసికొనును. ఉపపదమునకు సప్తమాంశ గ్రహములకు పంచనుస్థానము విషమరాశి యగునేని బహుపుత్రులు గల వాడగును.

జన్మలగ్నము నుండి ఫలములు యే విధముగ విచారించబడుచున్నవో అదే విధముగనే ఉపపదమువల్లను, తదుపరి పదాధిపతి వల్లను, పంచమ భావము వల్లను, పంచమభావము నందుగల నవాంశము వల్లను, పంచమ భావ నవాంశాధి పతుల వల్లను పూర్వము జెప్పబడిన ఫలములను విచారింపవలయును.

ఉపపదమునకును యుపపదాధిపతికిని యేకాదశ తృతీయస్థానముల యందు శని రాహువులున్న యెడల సోదరనాశముగలుగును. ఏకాదశస్థానమువలన జ్యేష్ఠుని గురించియు, తృతీయస్థానము వలన కనిష్ఠుని గురించియు జెప్పవలెను. ఉపపదమునకు ఉపపదాధిపతికి యేకాదశ తృతీయ స్థానములందు అంగారకుడు, బృహస్పతి, చంద్రుడు, బుధుడు యున్న యెడల అనేక సోదరులు గలవాడగును. ఉపపదమునకు యుపపదాధిపతికి యేకాదశ తృతీయ స్థానములు శనిచేతను అంగారకుని చేతను జూడబడిన యెడల దృష్టికి తగినట్లు అనగా యేకాదశస్థానము జూడబడిన జ్యేష్ఠభ్రాతకుడు, తృతీయస్థానము జూడబడిన కనిష్ఠ భ్రాతకుడు రెండు స్థానములు జూడబడిన యుభయులకును నాశముగలుగును. ఉపపదమునకు యుపపదాధిపతికి యేకాదశ తృతీయస్థానములలో దేనికైనను శని వీక్షణమున్న యెడల సోదరులందరు నశించి జాతకుడొక్కడే మిగిలియుండును. ఉపపదాధి పతులకు యేకాదశ తృతీయ స్థానములలో కేతువుండగా యాస్థితికి తగినట్లు తనకు ముందు గాని వెనుక గాని తోబుట్టువులు విశేషముగా నుందురు.

ఉపపదమునకు సప్తమ స్థానాధిపతియున్న రాశినుండి ద్వితీయ స్థానమందు రాహువున్నయెడల జాతకుడు విశేషదంతములు గలవాడుగాని, దంతములు లేని వాడుగాని దంతములు లేని వాడుగాని, మూగవాడుగాని పెద్దకోరలు గలవాడుగాని యగును. మరియు కేతువున్న యెడల వాతరోగము

గలవాడుగాని. శక్తిగలవాడుగాని యగును. శుభులు పాపులు మిశ్రమముగా యున్న యెడల మిశ్రమ ఫలముగలుగును. ఉపపద సప్తమరాశ్యాధిపతి ద్వితీయరాశి యందు శనియున్న వికారరూపమును; కేతువున్న నంగి మాటలు గలవాడగును.

కారకగ్రహములు

రవి మొదలు సప్తమ గ్రహములను, రాహు కేతువులలో నొక్కరును కలసి యెనిమిది గ్రహములు యే యే రాశులలో నున్నవో నారాశులలో వారికెన్ని భాగలు భుక్తియైనవో చూచుకొని యందులో నొక్కువ భాగలు భుక్తియైన గ్రహము మొదలు క్రమముగా తక్కువ భాగలు భుక్తియైన గ్రహము వరకు వరుస నేర్పరచుకొన వలెను. ఈ క్రింది వుదహారణమును గ్రహించుడు.

వరుస నెంబరు	రాశిలో భుక్తియైన భాగలు, లిప్తలు	రాశినామము	గ్రహనామము	కారకము
1	29 - 21	సింహము	చంద్రుడు	తను
2	29 - 02	కన్య	కుజుడు	అమాత్య
3	17 - 59	మీనము	బుధుడు	భాతృ
4	15 - 57	మేషము	రాహువు	మాతృ
5	15 - 17	వృషభము	శుక్రుడు	పుత్ర
6	12 - 36	మీనము	శని	జ్ఞాతి
7	07 - 34	మేషము	రవి	కళత్ర
8	02 - 33	కర్కాటకము	గురుడు	ఆయువు

రాహువు న్యూనాంశగలవాడై విలోమగమనము నొందుటచే రాశియందు నతిక్రమించిన భాగలు స్ఫుటగ్రహ భా. 14-3లి ప్తలను రాశిమొత్తము భాగలైన 30-0లో తగ్గించగా భుక్తియైన భాగలిప్తలు వచ్చును. 30-00-14-03=15 భాగల 57 లిప్తలు అనగా రాహువు మేషరాశిలో భా. 15-57లిప్తలు వెనుకకు నడిచినట్లగును.

గ్రహస్ఫుటను చెయజాలని వారు జాతకునికి జన్మకాలమునకు పంచాంగమును బట్టి రవ్యాదిగ్రహములు తమ తమ రాశులలో యెన్ని నక్షత్రపాదములు భుక్తియైనవో చూసుకొనవలెను. ఒకే పాదములో రెండుగ్రహములు భాగాధిక గ్రహములై యున్న యెడల అందులో ముందు యేగ్రహము ఆ పాదమునుండి పోవునో వానిని భాగాధిక గ్రహముగా నెంచవలెను. అపుడును రెండు గ్రహములు గూడ నొకే కాలమున ముందుకు పోవుచో శీఘ్రగ్రహము భాగాధిక గ్రహమగును.

యెక్కువ భాగలు గల ప్రధమ గ్రహము లగ్న కారకగ్రహమనియు లేక తను కారకుడనియు చెప్పవలెను. వీనిని బట్టి లగ్నాధిపతి వలెనే ఫలములను గ్రహించవలెను. రెండవదిగా భాగలు భుక్తియైన గ్రహము అమాత్యకారక గ్రహ

మగును. వీనిని పట్టి బుద్ధి, ఆలోచనాశక్తి మొదలగునవి చూచుకొనవలెను. మూడవదిగా భాగలు భుక్తియైన గ్రహము భ్రాతృకారకుడగును, నాల్గవది మాతృ కారకుడును. ఐదవది పుత్రకారకుడును. ఆరవది జాతికారకుడును. ఏడవది కళత్ర కారకుడును, యెనిమిదవది ఆయుష్కారకుడును అగును. ఈ కారకత్వములు జైమినీ మతమున భాగల యొక్క భుక్తులను బట్టి గ్రహములకు వివిధ జన్మ జాతకములందు మార్పుజెందు చుండును.

పారాశర్యమతముననుసరించి రవ్యాది నవగ్రహములకు కారకత్వము యెప్పుడును మార్పు జెందకుండును. సూర్యుడు ఆత్మకారకుడు, చంద్రుడు మాతృ కారకుడు, కుజుడు భ్రాతృకారకుడు, బుధుడు విజ్ఞానకారకుడు, గురుడు పుత్ర కారకుడు, శుక్రుడు కళత్రకారకుడు, శని ఆయుఃకారకుడు, రాహువు నీచవిద్యా కారకుడు, కేతువు మోక్షకారకుడుగా నిర్ణయింపబడినది. కాని జైమినీ పరాశర్యుని భావ నిరూపణ యొప్పుకొనుచు వానికి బలకరముగా భాగాధిక కారకత్వమిచ్చెను. కాబట్టి యీ రెండు కారకత్వములను సమకూర్చి గ్రహముల యొక్క బలమును గ్రహించి ఫలమును నిరూపించవలెను.

దత్తనాడి

(సర్వజనుల భవిష్యత్ గ్రంథము)

HUMAN ASTROLOGY FOR ALL

ప్రథమ స్కంధము

(నిరయన పద్ధతి)

గ్రహాష్టక వర్గులు

జనన కాలమందు సూర్యాది సప్తగ్రహములు, లగ్నము నేయే రాశి యందుండునో ఆయా రాశి మొదలుకొని చారవశంబున రాశుల యందు సంచరించుచున్న శుభాశుభఫలములు గలుగును. అవి బిందు రూపమున నిరూపించునదే గ్రహాష్టక వర్గు. జన్మకాలమున యేగ్రహము యేరాశి యందుండ నో ఆగ్రహమునకు ఆరాశి స్వస్థానముగా యిందు పరిగణింప వలయును.

సూర్యాష్టక వర్గు

సూర్యుడు తానున్న రాశి లగాయితు	1-2-4-7-8-9-10-11	స్థానములలో శుభుడు
చంద్రుడున్న రాశి లగాయితు	3-6-10-11	శుభుడు
కుజుడున్న రాశి లగాయుతు	1-2-4-7-8-9-10-11	శుభుడు
బుధుడున్న రాశి లగాయితు	3-5-6-9-10-11-12	శుభుడు
గురుడున్న రాశి లగాయుతు	5-6-9-11	శుభుడు
శుక్రుడున్న రాశి లగాయుతు	6-7-12	శుభుడు

శనియున్న రాశి లగాయితు	1-2-4-7-8-9-10-11	శుభుడు
లగ్నము లగాయితు	3-4-6-10-11-12	శుభుడు

సూర్యునకు సాముదాయక బిందువులు మొత్తము 48.

చంద్రాష్టక వర్గు

చంద్రుడు తానున్న రాశి లగాయితు 1-3-6-7-10-11 స్థానములలో శుభుడు

సూర్యుడున్న రాశి లగాయితు	3-6-7-8-10-11	శుభుడు
కుజుడున్న రాశి లగాయితు	2-3-5-6-9-10-11	శుభుడు
బుధుడున్న రాశి లగాయితు	1-3-4-5-7-8-10-11	శుభుడు
గురుడున్న రాశి లగాయితు	1-4-7-8-10-11-12	శుభుడు
శుక్రుడున్న రాశి లగాయితు	3-4-5-7-9-10-11	శుభుడు
శనియున్న రాశి లగాయితు	3-5-6-11	శుభుడు
లగ్నము లగాయితు	3-6-10-11	శుభుడు

చంద్రునకు సాముదాయక బిందువులు మొత్తము 49.

కుజాష్టక వర్గు

కుజుడు తానున్న రాశి లగాయితు 1-2-4-7-8-10-11 స్థానములలో శుభుడు

సూర్యుడున్న రాశి లగాయితు	3-5-6-10-11	శుభుడు
చంద్రుడున్న రాశి లగాయితు	3-6-11	శుభుడు
బుధుడున్న రాశి లగాయితు	3-5-6-11	శుభుడు
గురుడున్న రాశి లగాయితు	6-10-11-12	శుభుడు
శుక్రుడున్న రాశి లగాయితు	6-8-11-12	శుభుడు
శనియున్న రాశి లగాయితు	1-4-7-8-9-10-11	శుభుడు
లగ్నము లగాయితు	1-3-6-10-11	శుభుడు

కుజునకు సాముదాయక బిందువులు మొత్తము 39.

బుధాష్టక వర్గు

బుధుడు తానున్న రాశి లగాయితు 1-3-5-6-9-10-11-12 స్థానములలో శుభుడు

సూర్యుడున్న రాశి లగాయితు	5-6-9-11-12	శుభుడు
చంద్రుడున్న రాశి లగాయితు	2-4-6-8-10-11	శుభుడు
కుజుడున్న రాశి లగాయితు	1-2-4-7-8-9-10-11	శుభుడు
గురుడున్న రాశి లగాయితు	6-8-11-12	శుభుడు
శుక్రుడున్న రాశి లగాయితు	1-2-3-4-5-8-9-11	శుభుడు

శనియున్న రాశి లగాయుతు 1-2-4-7-8-9-10-11 శుభుడు
లగ్నము లగాయుతు 1-2-4-6-8-10-11 శుభుడు
బుధునకు సాముదాయక బిందువులు మొత్తము 54.

గుర్వష్టక వర్గు

గురుడు తానున్న రాశి లగాయితు 1-2-3-4-7-8-10-11 స్థానములలో శుభుడు
సూర్యుడున్న రాశి లగాయితు 1-2-3-4-7-8-9-10-11 శుభుడు
చంద్రుడున్న రాశి లగాయుతు 2-5-7-9-11 శుభుడు
కుజుడున్న రాశి లగాయితు 1-2-4-7-8-10-11 శుభుడు
బుధుడున్న రాశి లగాయుతు 1-2-4-5-6-9-10-11 శుభుడు
శుక్రుడున్న రాశి లగాయుతు 2-5-6-9-10-11 శుభుడు
శనియున్న రాశి లగాయుతు 3-5-6-12 శుభుడు
లగ్నము లగాయుతు 1-2-4-5-6-7-9-10-11 శుభుడు
గురునకు సాముదాయక బిందువులు మొత్తము 56.

శుక్రాష్టక వర్గు

శుక్రుడు తానున్న రాశి లగాయితు 1-2-3-4-5-8-9-10-11 స్థానములలో శుభుడు
సూర్యుడున్న రాశి లగాయితు 8-11-12 శుభుడు
చంద్రుడున్న రాశి లగాయుతు 1-2-3-4-5-8-9-11-12 శుభుడు
కుజుడున్న రాశి లగాయితు 3-5-6-9-11-12 శుభుడు
బుధుడున్న రాశి లగాయుతు 3-5-6-9-11 శుభుడు
గురుడున్న రాశి లగాయుతు 5-8-9-10-11 శుభుడు
శనియున్న రాశి లగాయుతు 3-4-5-8-9-10-11 శుభుడు
లగ్నము లగాయుతు 1-2-3-4-5-8-9-11 శుభుడు
శుక్రునకు సాముదాయక బిందువులు మొత్తము 52.

శన్యష్టక వర్గు

శని తానున్న రాశి లగాయితు 3-5-6-11 స్థానములలో శుభుడు
సూర్యుడున్న రాశి లగాయితు 1-2-4-7-8-10-11 శుభుడు
చంద్రుడున్న రాశి లగాయుతు 3-6-11 శుభుడు
కుజుడున్న రాశి లగాయితు 3-5-6-10-11-12 శుభుడు
బుధుడున్న రాశి లగాయుతు 6-8-9-10-11-12 శుభుడు
గురుడున్న రాశి లగాయుతు 5-6-11-12 శుభుడు

శుక్రుడున్న రాశి లగాయితు	6-11-12	శుభుడు
లగ్నము లగాయితు	1-3-4-6-10-11	శుభుడు

శనికి సాముదాయక బిందువులు మొత్తము 39.

అష్టకవర్గుజేయు విధానము

జాతకునియొక్క జన్మకుండలీ చక్రములో ముందుగా గ్రహస్థితి యేర్పరచుకొనవలెను. బిందువులను గుర్తు పెట్టుటకుగాను ప్రతి గ్రహమునకు ఒక్కొక్క రాశి చక్రమును వ్రాసుకొనవలెను. పైన జూపిన సూర్యాష్టక వర్గులలో వ్రాసిన అంకెల ప్రకారము జన్మకుండలీ చక్రములోయున్న ఆయా గ్రహముల స్థానముల లగాయితు లెక్కించుచు ఒక్కొక్క బిందువు ఒక్కొక్క స్థానసంఖ్యకు రాశి చక్రములో గుర్తుపెట్టుచూ రావలెను. అట్లు గుర్తుపెట్టుచూ రాగా సూర్యాష్టకవర్గులో మొత్తము బిందువులు 48 యేర్పడును. ఈ ప్రకారము బిందువుల నేర్పరచగా (1) సూర్యాష్టక వర్గు (2) చంద్రాష్టకవర్గు (3) కుజాష్టకవర్గు (4) బుధాష్టకవర్గు (5) గుర్వష్టకవర్గు (6) శుక్రాష్టకవర్గు (7) శని అష్టక వర్గులు అని 7 వర్గులు వేర్వేరుగా యేర్పడును. తరువాత గుర్తించిన బిందువులను లెక్కించి 12 రాశులలో ఒక్కొక్క రాశిలో నెన్నెన్ని బిందువులు వచ్చునో యేర్పరుచు కొనవలెను. ఈ మొత్తము బిందువులు 337 యుండును. యే రాశి యందు బిందువులు యెక్కువగా నుండునో ఆ భావము మిక్కిలి బలముగా యుండును. 25 బిందువులకు తక్కువగా యున్న రాశికి బలములేదు. 30 బిందువులుగాని 30 కంటె యెక్కువ బిందువులున్న భావము మిక్కిలి బలముగా యున్నట్లు చెప్పవలెను.

గ్రహ బలము

8 బిందువులు గల గ్రహము సంపూర్ణ శుభ ఫలము నిచ్చును. 7 లేక 6 బిందువులు గల గ్రహము సామాన్య శుభ ఫలము నిచ్చును. 5 బిందువులు గల గ్రహము కొంచెము శుభ ఫలమునే యిచ్చును. 4 బిందువులు గల గ్రహము శుభ పాప మిశ్రమ ఫలము నిచ్చును. 4 బిందువుల కంటె తక్కువగా యున్న గ్రహము చెడుఫలము నిచ్చును. ఒక బిందువైనను లేనియెడల ఆ భావమున్ను ఆ భావమందున్న గ్రహమున్ను పూర్ణముగా చెడిపోవును.

1 బిందువున్న మహారోగము. 2 బిందువులున్న మనస్తాపము. 3 ప్రవాసము. 4 స్వల్పధనము. 5 సౌఖ్యము. శుభము. 6 విశేష సౌఖ్యము. 7 సౌభాగ్యము. 8 అధికారప్రాప్తి లేక రాజ్యలాభము నిచ్చును. ఏ గ్రహమునకు బిందువులు కావలెనో ఆయా అష్టక వర్గులో నా గ్రహమున్న భావమందు యెన్ని బిందువులున్నవో ఆ బిందువులే ఆ గ్రహముయొక్క బిందువులని గ్రహించవలెను. ఏ మహాదశ యొక్క వర్తమాన ఫలము కావలయునో ఆ గ్రహము యొక్క దశకు బిందువులు 4 కంటె తక్కువగానున్న యెడల ఆ మహాదశలో

చెడు ఫలములను, 4 బిందువుల కంటె అదనముగా నున్న యెడల సుభ ఫలములను చెప్పవలయును.

ఈ అష్టకవర్గు యీక్రింది జాతకముపై వుపయోగించి గ్రహముల యొక్క బలాబలములను విచారింతము.

ఉదాహరణము :- శ్రీ ప్లవంగ నామ సం॥చైత్ర శుద్ధ ద్వాదశి శుక్రవారము 21-4-67 రాత్రి గం.12-32 ని. లకు (22-4-67) తేది గం. 0-32 ని. (A. M.) జాతక పురుషని యొక్క జననము - ఉత్తరానక్షత్ర ప్రధమ పాదము. మకరలగ్నము.

జననకాల రవి మహాదశ శేషము - 4 సం॥ల 9 మా॥ 12 దినములు.

బు శ	రా ర	శు.	
	జన్మ కుండలీ చక్రము		గు
ల			చ
		కే	కు.

రవి యొక్క బిందువులు మొత్తము 48.

○○ ○○	○○○ ○○	○○○ ○○	○○○ ○
○○	రవ్యష్టక వర్గు		○○ ○
○○○ ○			○
○○○ ○○○	○○○ ○○○	○○○ ○○○	○○

పై జాతకములో రవి మేషము నందున్నాడు. ఈ రవ్యష్టకవర్గులో రవి యున్నచోట అనగా మేషమున 5 బిందువులు మాత్రమే వచ్చినవి. కాబట్టి రవి మహాదశలో కొంచెము శుభ ఫలముల నిచ్చును.

చంద్రుని యొక్క బిందువులు మొత్తము 49.

○○ ○	○	○○○ ○○	○○○ ○○○
○○○ ○○	చంద్రాష్టక వర్గు		○○○ ○○
○○○○ ○○○			○○ ○
○	○○ ○○	○○○ ○○○	○○ ○

జన్మకుండలిలో చంద్రుడు సింహ రాశి యందున్నాడు. చంద్రాష్టక వర్గులో సింహము నందు చంద్రునకు 3 బిందువులు మాత్రమే వచ్చినవి. కాబట్టి చంద్ర మహాదశ చెడు ఫలముల నిచ్చును.

కుజుని యొక్క బిందువులు మొత్తము 39.

oo oo	oo o	oo	ooo ooo
o			oo
ooo oo	కుజష్టక వర్గు		oo
oo oo	oo	ooo oo	oo o

జన్మకుండలిలో కుజుడు కన్యా రాశి యందున్నాడు. కుజాష్టక వర్గులో కన్య యందు కుజునకు 3 బిందువులు మాత్రమే వచ్చినవి. కుజ మహాదశ చెడు ఫలముల నిచ్చును.

బుధుని యొక్క బిందువులు మొత్తము 54.

ooo ooo	oo o	ooo oo	ooo ooo
oo oo			oo o
ooo oo	బుధాష్టక వర్గు		oo oo
ooo ooo	oo oo	oo o	ooo oo

బుధుడు లగ్న కుండలిలో మీన రాశి య్యందున్నాడు. బుధాష్టక వర్గులో మీనమందు బుధునకు 6 బిందువులు వచ్చినవి: ఈ మహాదశ శుభ ఫలముల నిచ్చును.

గురుని యొక్క బిందువులు మొత్తము 56.

oo o	ooo ooo	oo oo	ooo ooo
ooo ooo			ooo ooo
ooo oo	గుర్వాష్టక వర్గు		oo o
oo oo	oo o	ooo oo	ooo oo

జన్మకుండలిలో గురుడు కర్కాటకము నందున్నాడు. గుర్వాష్టక వర్గులో గురునకు కర్కాటకము నందు 6 బిందువులు వచ్చినవి. గురు మహాదశ శుభ ఫలముల నిచ్చును.

శుక్రుని యొక్క బిందువులు మొత్తము 52.

ooo oo	oo o	ooo ooo	oo o
ooo oo			ooo oo
ooo oo	శుక్రాష్టక వర్గు		ooo oo
oo o	oooo ooo	oo	oo o

శుక్రుడు లగ్న చక్రమున వృషభము నందున్నాడు. శుక్రాష్టక వర్గులో వృషభము నందు శుక్రునకు 6 బిందువులు వచ్చినవి. ఈ మహాదశ యందు శుభ ఫలముల నిచ్చును.

శనియొక్క బిందువులు మొత్తము 39.

oo	oo o	oo o	oo oo
oo o			oo o
ooo ooo	శన్యష్టక వర్గు		oo o
o o	ooo oo	ooo oo	

శని లగ్న చక్రము నందు మీనము నందున్నాడు. శన్యష్టక వర్గులో శనికి మీనమున 2 బిందువులు వచ్చినవి. ఈ శని మహాదశ చెడు ఫలముల నిచ్చును.

సాముదాయష్టక వర్గు (సర్వాష్టక వర్గు)

గ్రహ ములు	మే	వృ	మి	క	సిం	క	తు	వృ	ధ	మ	కుం	మీ	మొ
ర	5	5	4	3	1	2	6	6	6	4	2	4	48
చ	1	5	6	5	3	3	6	4	1	7	5	3	49
కు	3	2	6	2	2	3	5	2	4	5	1	4	39
బు	3	5	6	3	4	5	3	4	6	5	4	6	54
గు	6	4	6	6	3	5	5	3	4	5	6	3	56
శు	3	6	3	5	5	3	2	7	3	5	5	5	52
శ	3	3	4	3	3	-	5	5	2	6	3	2	39
మొ	24	30	35	27	21	21	32	31	26	37	26	27	337

ఈ మకరలగ్న జాతకమునందు 30 కంటె యెక్కువ బిందువులు వృషభ, మిథున, తుల, వృశ్చిక, మకర రాశుల యందుండుటచే జాతకునకు 1. తనుభావము, 5. పుత్రభావము, 6. శత్రుభావము, 10. రాజ్యభావము, 11. లాభభావము మిక్కిలి బలముగా యున్నవని చెప్పవలెను.

సర్వాష్టక వర్గు ఫలము

సర్వాష్టకవర్గులో 14 బిందువులున్న సిద్ధినాశము, 15 దారిద్ర్యము, 16 శరీరపీడ, వ్యాధులు, 17 దుఃఖము, 18 ధననష్టము, 19 బంధుపీడ, 20 కలహావమాన ధననాశములు, 21 సౌఖ్యహాని, కార్యభంగములు, 22 అతి క్లేశావమానములు, 23 ద్రవ్యనాశలాదులు, 24 అర్థనాశము, 25 పశుధన ధాన్యహాని, 26 మనఃక్లేశము 27 సమత్వము, 28 ద్రవ్యలాభము, 29 లోక పూజ్యత, 30 సౌఖ్యము, అప్రావమానము, 31 ధనధాన్యసుఖములు, 32 విశిష్ట సౌఖ్య ద్రవ్యప్రాప్తి, రాజ్యపూజ్యత్వాదులు, 33 మహైశ్వర్యము, 34 సమస్త భోగములు, రాజుల యాదరము, 35 మంత్రిత్వము, 36 మహారాజ్య ప్రాప్తి గలుగును. 36 బిందువులకంటె యెక్కువగా సర్వాష్టక వర్గులో నుండిన మహా రాజపదవి గలుగును. అష్టకవర్గులో బిందువులు లేని యింటిలో గాని శత్రు నీచ క్షేత్రములలోగాని యేవేని గ్రహములున్న యెడల అర్థనాశాది దుఃఖాదులు గలుగును.

మేషాది మీన పర్యంతముగల రాశులలో గ్రహములు యేయే భావముల యందుండునో, ఆగ్రహములు 8 బిందువులతో యున్నచో ఆ భావములు బలవత్తరములై మిక్కిలి శుభఫలముల నిచ్చును. 5 లేక 6 బిందువులతో నున్నచో శుభఫలములు సామాన్యముగా నుండును. 4 బిందువులతో నున్నచో నాగ్రహము శుభాశుభ మిశ్రమ ఫలముల నిచ్చును. 1, 2, 3 బిందువులతో నున్న గ్రహము అశుభ ఫలముల నిచ్చును. ఒక బిందువైనను లేనిదో నాగ్రహము యొక్క మహాదశలో రోగము, అపవాదము, దరిద్రము సంభవించును.

ఒక బిందువుతో నున్న గ్రహము యొక్క మహాదశలో రోగమును, వివిధములైన కష్టములు, దరిద్రము, దేశాటనము, రాజదండనాది భయములు సంభవించును. రెండు బిందువులతో నున్న గ్రహము యొక్క మహాదశలో రాజదండనాది భయములను, అగ్ని, చోర, వ్రణ, స్ఫోటకాదుల వలన భయమును, శత్రువృద్ధియు, ప్రాణపాయమును, దరిద్రమును సంభవించును. మూడు బిందువులతో నున్న గ్రహముయొక్క మహాదశలో సంచారమును, నానావిధ విచారముల వలన దేహము కృశించుటయును సంభవించును. నాలుగు బిందువులతో నున్న గ్రహము యొక్క మహాదశలో కష్టసుఖములు సమానముగా సంప్రాప్తమగు చుండును.

అయిదు బిందువులు గల గ్రహము యొక్క మహాదశలో వస్త్రాభరణ ప్రాప్తియు, గొప్పవారితో పరిచయమును, పుత్రసంతాన ప్రాప్తియు, విద్య,

ధనలాభము, వ్యాపారోద్యోగాభివృద్ధియు, ప్రియ స్త్రీ సందర్శనమును గలుగును. ఆరు బిందువులతో నున్న గ్రహము యొక్క మహాదశలో ఉత్సాహము, ధనలాభము, శత్రుజయము, కీర్తి, వాహన సౌఖ్యము, స్వగృహమున ధనధాన్య సంకులంబును గలిగి యోగదాయకముగా నుండును. ఏడు బిందువులుగల గ్రహము యొక్క మహాదశలో వాహన సౌఖ్యము, విశేష ధనలాభము, అధికార ప్రాప్తి, సదాచారము, స్వంతకృషియందు అభివృద్ధియును గలుగును. ఎనిమిది బిందువులతో నున్న గ్రహము యొక్క మహాదశలో కీర్తి, స్వంత కృషియందు విశేష ధనలాభము, అధికారప్రాప్తి సర్వజన సమ్మతమైన స్వభావము గలుగును.

భావాధిపతి స్వక్షేత్రమందున్నచో నా భావము శుభఫల ప్రదాయకముగను బలయుక్తముగను యుండును. భావాధిపతి నీచ యందున్నను, శత్రుక్షేత్రముల యందున్నను, షష్టాష్టమ వ్యయాధిపతులతో కలిసి యున్నను నా భావము చెడిపోవును. ఏ భావమందు పాపులు అనగా షష్టాష్టమ వ్యయాధిపతులుందురో ఆభావము పూర్తిగా చెడిపోవును. ఏ భావమందు శుభులుందురో ఆ భావము శుభఫలముల నిచ్చును. శుభులును పాపులును కలసియున్నచో నా భావము మిశ్రమ ఫలముల నిచ్చును. పాపగ్రహముల స్వోచ్ఛస్వక్షేత్ర మిత్రక్షేత్రముల యందున్నను శుభము నీయరు. ఆదిపత్యపాపులు నీచయందున్నను శత్రు క్షేత్రగతులైనను శుభఫలముల నిచ్చెదరు.

సూర్యాధి ముఖ్య గ్రహములు నాలుగ కంటె నెక్కువ బిందువులున్న స్థానములయందుండి బలవంతులై యున్నప్పుడు ఒక్క శని మాత్రము బిందువులు లేని వాడయ్యేనేని తల్లిదండ్రులకు రోగమును నానా విధ కష్టములు సంభవించును.

షష్టాష్టమ వ్యయస్థానముల యందైనను, పాపాంశల యందైనను, నీచ, శత్రు, పాపగ్రహముల వర్గములతో నున్నవైనను, మాంది గుళికుడు రాశ్యాధి పతితోగూడి వేదించబడినవైనను, అధిక బిందువులున్నచో నాయా భావముగాని గ్రహములుగాని యిచ్చు సర్వపాపఫలితములను బోగొట్టి తప్పక శుభఫలములను గలుగజేయును.

జన్మలగ్నమునకు దశమ స్థానమునందున్న బిందువులకంటె లాభస్థానము నందు బిందువులు యెక్కువగానున్నను, లాభస్థానమునందున్న బిందువలకంటె వ్యయస్థానమునందున్న బిందువులు తక్కువగానున్నను, వ్యయస్థానమునందున్న బిందువుల కంటె లగ్నమునందున్న బిందువులు యెక్కువగానున్నను జాతకుడు, ధనవంతుడు, ఆరోగ్యవంతుడు, కులదీపకుడును, సమస్తభోగముల ననుభవించు వాడును అగును.

లగ్న వాహనాధిపతులకు పరివర్తన గలిగినపుడు అనగా లగ్నాధిపతి చతుర్థమునందును చతుర్థాధిపతి లగ్నమునందున్నపుడు నా రెండు రాశుల యందును నున్న బిందువులు ముప్పడిగాని ముప్పదికి మించిగాని యున్నచో నా

జాతకుడు రాజగును. లేదా రాజసమానమైన యోగముల ననుభవించి కీర్తిమంతుడగును.

1-4-11 స్థానముల యందు ముప్పదిగాని ముప్పదికి మించిగాని బిందువులున్నచో నా జాతకునకు నలుబది సంవత్సరములు గతించిన వెనుక సకలైశ్వర్యములును, కీర్తియును, రాజ్యప్రాప్తియును గలుగును. గురుడు వాహనస్థానము నందుగాని ఉచ్చయందుగాని 40 బిందువులు గలిగియున్నను, లగ్నమునందు సూర్యుడున్నను, కుజుడు స్వక్షేత్రమైన మేషరాశియందున్నను, జాతకుడు లక్ష అశ్వములు గలవాడగును. జన్మలగ్నమునందు 40 బిందువులును, గురుడు ధనరాశియందును, శుక్రుడు తనకు యుచ్చరాశియైన మీనమునందును, కుజుడు మకరము నందును, శని కుంభము నందును యున్నచో నా జాతకుడు సార్వభౌముడై సకలైశ్వర్యములుగల వాడగును.

మేష, వృషభ, మిథునములు తూర్పుదిశ యనియు; కర్కాటక, సింహ, కన్యలు దక్షిణ దిశ యనియు; తులా, వృశ్చిక, ధనుస్సులు పశ్చిమదిశ యనియు; మకర, కుంభ, మీనములు ఉత్తరదిశ యనియు భావించ వలయును. ఏ దిశయందు అధిక బిందువు లుండునో ఆ దిశ యందు జాతకునకు అధిక లాభమును సకల కార్యముల యందు జయమును కలుగును.

సూర్యాష్టక వర్గు ఫలము

సూర్యుడు లగ్నమునందున్నను, శత్రు నీచస్థానముల యందుండి నాలుగు బిందువుల కంటె తక్కువ బిందువులు గలిగియున్నప్పుడు ఆ జాతకుడు సదా రోగములచే బాధపడుచుండును. ఆ సూర్యుడు నైదు బిందువులు గాని అంతకంటె యెక్కువ బిందువులుగాని గలిగియుండి జన్మ లగ్నములో యున్నను లేక స్వోచ్చ స్వక్షేత్రాలలో నున్నను రాజ సమానమైన యోగముల ననుభవించుచు పూర్ణాయుర్దాయమును గలిగి యుండును.

సూర్యుడు కేంద్రకోణములలో 5, 6, 7, 8 బిందువులతో నున్న జాతకుని యొక్క తండ్రి శ్మశానమునందుగాని, పర్వతప్రాంతముల యందుగాని, సముద్రములో పడిపోవుట వలనగాని, అగ్నివలనగాని మరణమును జెందును.

సూర్యుడు కేంద్రకోణములలో మిత్రరాశి యందు 3,4 లేక 5 బిందువులతో నున్నచో జాతకునికి 17 సంవత్సరముల వయస్సు నందు తండ్రి మరణించును. సూర్యుడు నవమస్థానము నందు రాహువుతో కలిసియుండి 3 బిందువులు మాత్రమే గలిగియున్న జాతకునకు 5 సంవత్సరములు గడిచిన వెనుక తండ్రి మరణించును. సూర్యుడు పంచమ స్థానమునందు చంద్ర, కుజ, శని గ్రహములతో కలసి యుండి 3 బిందువులు మాత్రమే గలిగియున్న జాతకుని బంధువులకు, సోదరులకు అరిష్టము గలుగును. సూర్యుడు తృతీయస్థానమున 3 లేక 4 బిందువులు మాత్రమే గలిగి యుండి నవమస్థానము నుండి పాపగ్రహముచే

చూడబడుచున్న జాతకునకు 20 సంవత్సరములు గడిచిన వెనుక తండ్రి మరణించును. సూర్యుడు షష్టస్థానమున 4 బిందువులు గల రాశి యందుండి గురునిచే చూడబడుచున్న జాతకునకు 25 సంవత్సరములు గడిచిన వెనుక తండ్రి మరణించును. సూర్యుడు కేంద్రకోణముల యందు 5 లేక యెక్కువ బిందువులు గలిగియున్న జాతకునకు 30 నుండి 36 సంవత్సరముల మధ్య కాలమునందు తండ్రి మరణించును.

చంద్రాష్టక వర్గు ఫలము

కేంద్ర త్రికోణముల యందు చంద్రుడుండి నీచ శత్రు సంబంధము గలిగినను లేక నీచ శత్రుక్షేత్రాదులను పొందినను కళలు తరిగి 2-3 బిందువులు గల్గినను అట్టి వానికి వినాశమే ఫలమగును. 4-7 బిందువులు గల చంద్రుడు త్రికోణ కేంద్రముల యందున్న జాతకునికి వృద్ధియగును. 8 బిందువులు గల చంద్రుడు కేంద్రము నందున్న జాతకుడు విద్యాయుర్ధన కీర్తులచే ప్రసిద్ధి గలుగును. చంద్రుడు 8 బిందువులు గలిగి ఉచ్చ స్వక్షేత్రాలలోగాని, లగ్న, చతుర్థ, దశమరాశులలోగానియున్న జాతకుడు కోటీశ్వరుడగును.

చంద్రుడు పంచమ లేక నవమ స్థానములకు అధిపతియై యుండి 5 లేక యెక్కువ బిందువులు గలవాడై అష్టమ లేక ద్వాదశస్థానములు మినహా యితర స్థానముల యందున్న జాతకుడు గట్టి మనస్సు గలవాడును, ఆదర్శవాదియును, తత్త్వజ్ఞానపరుడును అగును.

చంద్రుడు కేంద్రమునందు 7 లేక 8 బిందువులతో నుండగా జన్మించిన జాతకుడు మంచి విద్యావంతుడును, ఐశ్వర్యవంతుడును, శక్తిమంతుడును, పాలకుడును అగును. చంద్రుడు చతుర్థస్థానమునందుండి యెన్ని యెక్కువ బిందువులు గలిగియున్న జాతకుని తల్లికి అంత యెక్కువ ఆయుష్యము గలిగి యుండునని గ్రహించవలెను. క్షీణ చంద్రుడు బిందువులు యేమియూలేనివాడై సప్తమ, అష్టమ లేక ద్వాదశ స్థానముల యందున్న జాతకుని యొక్క తల్లి త్వరలోనే మరణించునని గ్రహించవలెను. చంద్రుడు సప్తమ లేక అష్టమ స్థానముల యందు 1, 2 లేక 3 బిందువులతో యుండి, రాహువు ద్వితీయ స్థానమునందున్న జాతకుని తల్లి మాటిమాటికి వ్యాధిచే బాధపడు చుండును. చంద్రుని లాగాయితు చతుర్థ లేక అష్టమ స్థానమున కుజుడు తక్కువ బిందువులు గలిగియున్న జాతకుడు తల్లికి యెడబాటు గలవాడై యుండును. చంద్రుడు కేంద్రమునందుగాని లేక ద్వాదశస్థానమునందుగాని 1 నుండి 3 బిందువులు మాత్రమే గలిగియుండి, చతుర్థస్థానమున పాపగ్రహము లున్న జాతకునికి 36 సంవత్సరముల వయస్సునందు తల్లి మరణించవచ్చును. క్షీణ చంద్రుడు లగ్నమునందు 1, 2, 3 బిందువులతో గాని లేక బిందు శూన్యుడైగాని యున్న జాతకునికి ఆయుధ, విషజంతు ప్రమాదము, తల్లి మరణము గూడ

గలుగవచ్చును. చంద్రుడు లగ్నస్థానమున కొద్ది బిందువులు గలిగియుండి చతుర్థస్థానము పాపగ్రహములతో గూడియున్న జాతకునికి 36 సంవత్సరముల వయస్సునందు తల్లి మరణించును.

కుజాష్టకవర్గు ఫలము

అంగారకుడు మేష, సింహ, ధనుస్సు, మకర, కర్కాటక లగ్నముల యందు 4 బిందువులతో నున్న జాతకుడు పాలకుడగును. అంగారకుడు 8 బిందువులతో దశమ, జన్మరాశులలో నున్న జాతకునకు విశేష భూప్రాప్తి గలుగును. జాతకుడు క్షత్రియుడైన రాజగును. అంగారకుడు 4 బిందువులతో స్వోచ్ఛక్షేత్రముల యందున్న జాతకుడు చక్రవర్తి యగును. జాతకుని ఐశ్వర్యము, భూసంపద, భ్రాతృవృద్ధి మొదలగునవి తెలుసుకొనుటకు కుజాష్టకవర్గు చాలా యుపయోగకరముగా యుండును.

కుజాష్టకవర్గునందు కుజుడున్న స్థానము నుండి తృతీయస్థానమునయన్న బిందువుల సంఖ్య జాతకుని యొక్క సోదరసోదరీజన సంఖ్యను తెలియ జేయును. ఇందు స్త్రీ గ్రహముల వలన గలిగిన బిందువులు స్త్రీలుగను, పురుష గ్రహముల వలన గలిగిన బిందువులు పురుషులుగ గ్రహించవలెను. నీచ, శత్రు క్షేత్రముల యందున్న గ్రహముల వలన గలిగిన బిందువులను తగ్గించగా జీవించియుండు స్త్రీ పురుషులగుదురు.

కుజాష్టక వర్గునందు కుజుడున్న స్థానము నుండి తృతీయ స్థానమున యున్న బిందువులను, కుజుడున్న స్థానము నుండి తృతీయ స్థానాధిపతి యున్న స్థానము నందు గల బిందువులను కలుపగా వచ్చిన మొత్తము సంఖ్య జాతకుని యొక్క సోదరసోదరీ జనమును తెలియజేయునని యిది కొందరి మతము. ఈ రెండు పద్ధతులు వాడుక యందుండుట వలన తృతీయ భావము యొక్క బలాధిక్యతను గ్రహించియేదో యొక పద్ధతి నవలంభించవలెను.

కుజుడు యుచ్ఛస్థుడై యుండిగాని లేక స్వక్షేత్రమునందుండిగాని నవమ, చతుర్థ, దశమ లేక లగ్నస్థానముల యందు 8 బిందువులు గలిగియున్న జాతకుడు కోటీశ్వరుడగును. సామాన్యముగా కుజునకు 8 బిందువులు గలిగియున్న అట్టి జాతకుడు గొప్ప అధికారమును పొందువాడుగనగును. కుజుడు 8 బిందువులు గలిగి లగ్నమునందు గాని, ద్వితీయము నందుగాని లేక గొప్ప అధికారమును పొందువాడుగా గాని అగును. కుజుడు 8 బిందువులు గలిగి యుచ్ఛస్థుడైనగాని లేక స్వక్షేత్రమును పొంది లగ్నము నందు గాని, ద్వితీయ లేక దశమమునందుగాని యున్న అట్టి జాతకుడు మంచి పాలకుడగును. కుజుడ 4 బిందువులు గలిగి యుచ్ఛక్షేత్రమును గాని లేక స్వక్షేత్రమునుగాని పొంది లగ్నము, చంద్రలగ్నము, నవమస్థానము లేక దశమస్థానము నందున్న అట్టి జాతకుడు ఐశ్వర్యవంతుడగును. కుజుడు

ద్వితీయ స్థానాధిపతియై షష్టస్థానము నందుండి 6 బిందువులు గలిగి యున్న అట్టి జాతకుడు సర్వసౌఖ్యములను పొందుచూ శత్రువులతో పోరాడు చుండును.

కుజుడు లగ్నాధిపతిగా గాని లేక అష్టమాధిపతిగాగాని బిందువులు లేని వాడైగాని లేక కొద్ది బిందువులు గలవాడైగాని నీచ లేక శత్రుగ్రహముతో కలిసి లగ్నమునందుగాని లేక చంద్రలగ్నమునందుగాని లేక నవమ లేక దశమ స్థానము నందున్న అట్టి జాతకునకు దత్తపుత్రు డొకడుండును. కుజుడు నీచ లేక శత్రుక్షేత్రగతుడై 6 బిందువులు గలిగి వృద్ధిచంద్రునితో కలిసి షష్ట, అష్టమ లేక ద్వాదశ స్థానముల యందున్న అట్టి జాతకుడు సోదర హీనుడగును. పై యోగము గల కుజుడు బలవంతుడైయున్న, అట్టి జాతకుడు గ్రామాధికారిగాని లేక పట్టణాధికారిగాని అగును. ఈ ఫలములే. కుజుడు 4 బిందువు గలిగి పంచమ, లగ్న లేక కేంద్రముల యందున్న గలుగును.

కుజుడు లేక శని 1 నుండి 3 బిందువులు గలిగి తృతీయస్థానము నందున్న అట్టి జాతకుని తల్లి గర్భస్రావము గలది యగుటచే జాతకుడు సోదర సోదరీ జనులను గోల్పోవు వాడగును. తృతీయ స్థానాధిపతిగాని లేక కుజుడున్న స్థానాధిపతిగాని బేసిరాశుల యందున్న జాతకుని యొక్క సోదరులును, సరిరాశుల యందున్న సోదరీణులును మరణించెదరు. లగ్నము చరరాశియై శని 1 నుండి 3 బిందువులు గలిగి యే రాశియందున్నను అట్టి జాతకునకు తోబుట్టువులు యుండరు. శని చరరాశియందుండి లగ్నము యేరాశి యైనను పై ఫలములే గలుగును. లగ్నము స్థిరరాశియై శని లేక కుజుడు 1 నుండి 3 బిందువులు గలిగి యున్న జాతకుని యొక్క తండ్రి, సోదరులకు అరిష్టము గలుగును. లగ్నము చరరాశియై శని 5 బిందువులు గలిగి చర, స్థిర రాశులలో నెందైన యున్న యెడల అట్టి జాతకుడు ఐశ్వర్యవంతుడును, సోదరులు గలవాడును అగును.

లగ్నము స్థిరరాశియై తృతీయాధిపతి 5 బిందువులు గలిగి యే రాశియందున్నను అట్టి జాతకుడు దీర్ఘాయుష్యము గలవాడును, సమస్త సుఖములను అనుభవించువాడును, అనేక మంది సోదరులు గలవాడును అగును.

కుజుడు తృతీయస్థానము నందు 5 గాని అంతకు మించి గాని బిందువులు గలిగియుండి శుభగ్రహముచే కలిసియున్నను లేక వానిచే చూడబడినను జాతకునికి అనేక మంది సోదరు లుందురు.

కుజుడు సప్తమ స్థానాధిపతితో కలిసి బిందువులు యేమియు లేనివాడై నీచక్షేత్రమునగాని లేక శత్రుక్షేత్రమున గాని లేక పాపులతో కలిసిగాని యున్న జాతకునకు సోదర నష్టము గలుగును. కుజ శనులు లగ్నము నందుండి 1 నుండి 3 బిందువుల వరకు గలిగియున్న అట్టి జాతకునకు సోదర నష్టము గలుగును. కుజుడు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి శని లగాయితు

అష్టమ స్థానము నందున్నను లేక శని 1 నుండి 3 బిందువులు వరకు గలిగి కుజుని లగాయితు అష్టమ స్థానము నందున్నను అట్టి జాతకునకు సోదరనాశము సంభవించును. కుజుడు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి శని లగాయితు అష్టమ స్థానము నందుండి, పాపగ్రహములు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి లగ్నము లగాయితు తృతీయస్థానము నందున్న అట్టి జాతకునకు సోదరనాశము గలుగును.

కుజక్షేత్రమునకుగాని, ఆక్షేత్ర త్రికోణస్థానములకుగాని, వేనికి శుభగ్రహ దృష్టి గలిగి యుండునో ఆ రాశి క్షేత్రమున గల బిందువులు జాతకునియొక్క సోదర జనమును తెలియజేయునని కేరళీయ మతము.

కుజునకు 3 బిందువులు గలిగి తృతీయస్థానము నందున్న అట్టి జాతకుని యొక్క సోదర జనము 9 మంది యుండెదరు. కుజక్షేత్రమునగల బిందుసంఖ్య సోదర జనమును తెలియచేయునని నారధీయుని యొక్క మతము. కుజునకు 5 బిందువులు గలిగి శని చూచుచున్నను లేక శనితో కలిసి యున్నను అట్టి జాతకుడు రాష్ట్రాధిపతి యగును. కుజునకు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి బుధునిచే చూడబడుచున్నను లేక వానితో కలిసి యున్నను అట్టి జాతకుడు దారిద్ర్యము, దుఃఖము అనుభవించు వాడగును. కుజునకు 5 బిందువులు గాని యెక్కువ గాని గలిగి చంద్రునిచే చూడబడుచున్నను లేక వానితో కలిసియున్నను అట్టి జాతకుడు రెండు లేక మూడు గ్రామములకు అధిపతిగా యుండును. కుజునకు దశమ స్థానమున 4 బిందువులు గలిగి శనితో చూడబడుచున్న అట్టి జాతకుడు సేనానాయకుడగును. కుజునకు 4 బిందువులు గలిగి తన స్వరాశియైన చతుర్థస్థానము నందున్న అట్టి జాతకుడు రాజ వంశమున జన్మించినవాడై యున్న తన దుర్గములపై అధికారమును పొందు వాడగును. కుజునకు 4 బిందువులు గలిగి తన స్వరాశియైన దశమ స్థానము నందున్న అట్టి జాతకుడు సేనానాయకుడగును. ఈయోగమునందు జన్మించిన బ్రాహ్మణ, వైశ్య, శూద్ర జాతిలో నెవరైనను మత కర్మలను జేయుచుండి గొప్ప వ్యాపారమును, అధికారమును పొంది యుండును. కుజునకు 4 బిందువులు గలిగి కేంద్ర లేక త్రికోణరాశులైన మేష, ధనుస్సు, మకరముల యందెందైనా యున్న యెడల అట్టి జాతకుడు రాష్ట్రమునకు అధిపతిగా నుండును.

బుధాష్టకవర్గు ఫలము

బుధుడు 8 బిందువులు గలిగి కేంద్ర కోణముల యందున్న జాతీయ విద్యచే జాతకుడు నధిక భోగశాలి యగును. బుధుడు స్వక్షేత్రములో గాని లేక యుచ్ఛక్షేత్రములోగాని 2 లేక 3 బిందువులతో యున్ననది వృద్ధిభావ మగును. బిందువులు అధికముగా యున్న రాశిలో బుధుడున్న విశేష విద్యాప్రద మగును.

బుధుడు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి షష్ట లేక అష్టమ స్థానముల యందు శుభదృష్టి లేనివాడైయున్న అట్టి జాతకుడు వంచకుడును, వక్రమైన దృక్పథము గల వాడగును. 1 నుండి 3 బిందువులు వరకు గలిగి శుక్రునితో కలిసి షష్ట, అష్టమ లేక ద్వాదశ స్థానముల యందున్న అట్టి జాతకుడు విద్యలేని వాడగును. బుధుడు 5 బిందువులు గలిగి కేంద్ర కోణముల యందు గురునితో గాని లేక శనితో గాని కలిసిగాని లేక చూడబడుచుండిగాని యున్న అట్టి జాతకుడు వేదవిద్య యందు ప్రవీణత పొందిన వాడగును. బుధుడు 5 బిందువులు గలిగి శనికి నాల్గవ స్థానమునందుగాని లేక ఆరవ స్థానమునందు గాని యుండి రెండవ స్థానమును గురుడు చూచుచున్నను లేక అందున్నను అట్టి జాతకుడు జ్యోతిషవిద్య యంద ప్రవీణత పొంది యుండును. బుధుడు 5 బిందువులు గలిగి గురునితో కలిసియున్నను లేక కుజునితో కలిసిగాని చూడబడుచుండిగాని యున్న అట్టి జాతకుడు తర్కశాస్త్ర పండితుడగును. బుధాష్టకవర్గు నందు కేతువు 3 బిందువులు గలిగి పంచమ స్థానమునందుగాని లేక పంచమాధిపతితో కలిసిగాని యున్న అట్టి జాతకుడు జ్యోతిషశాస్త్రము నందును, వానికి సంబంధించియున్న విషయము లందును ప్రవీణత గలిగియుండును. బుధుడు 4 బిందువులు గలిగి శుక్రనవాంశను పొంది గురునిచే చూడబడుచూ కుజస్థానము నందున్న అట్టి జాతకుడు పాండిత్యము గలవాడగును. బుధుడు 4 బిందువులు గలిగి పాపగ్రహములతో కలిసి నీచ నవాంశను పొందియున్న అట్టి జాతకుడు నృత్యము, నాటకము, సంగీతము, మెస్మరీజము మొదలగు విద్యలందు ప్రవీణత గలిగియుండును.

బుధుడున్న రాశ్యాధిపతి యెక్కువ బిందువులు గలిగి కేంద్రత్రికోణముల యందున్న అట్టి జాతకుడు కీర్తిమంతుడును, విద్యావంతుడును, జ్ఞానవంతుడును అగును. అట్లుగాక ఆ యధిపతి షష్ట, అష్టమ, ద్వాదశ స్థానముల యందున్న జాతకునకు విద్యాభంగము గలుగును.

బుధుడు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి స్వక్షేత్రము నందున్నను లేక యచ్ఛక్షేత్రము నందున్నను తానున్న భావఫలము వృద్ధి యందుండును. అట్లుగాక బుధుడు 4 లేక యెక్కువ బిందువులు గలిగి నీచను పొంది శత్రుక్షేత్రము నందున్నను, అస్తంగతుడైయున్నను తానున్న భావఫలము వృద్ధియందుండును. 4 బిందువులకు తక్కువయున్న అట్టి భావము అభివృద్ధి చెందనేరదు. బుధుడు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి సరిలేక యుగ్మనవాంశ యందున్న ఆభావము పనికిమాలిన దగునని గర్గముని యొక్క వచనము. ఇది జైమినీ నవాంశమునకు సంబంధించి చెప్పబడినదని కొందరి అభిప్రాయము

బుధునకు ద్వితీయస్థానమున బిందువులు లేక యున్న అట్టి జాతకుడు మూగవాడుగాని లేక సక్రమముగా పలుకలేనివాడుగా గాని యుండును. 2 లేక 3 బిందువులు గలిగియున్న జాతకునికి చపల వాక్కుగా యుండును. 4, 5 లేక 6 బిందువులు గలిగియున్న అట్టి జాతకుడు శక్తివంతమైనట్టియు. యింపైనట్టియు వాక్కుగల వాడును, తన మాటయందు ప్రాముఖ్యత గలవాడును అగును.

బుధునకు ద్వితీయస్థానమున 7 బిందువులున్న జాతకుడు మంచి కవి యగును. 8 బిందువులున్న ధారళమైన వాక్కుగలవాడగును. అందు పాపగ్రహ బిందువులున్న మిక్కిలి డంబముగల వాక్కులు పల్కువాడును అట్లుగాకున్న మితముగను, నమ్రతగను మాటలాడు వాడగును.

బుధాష్టకవర్గులో బుధుడున్న స్థానము నుండి ద్వితీయమునయున్న గ్రహ బిందువులలో పాపగ్రహముల వలన గలిగిన బిందువులను శుభగ్రహముల వలన గలిగిన బిందువులను గ్రహించవలెను. అందు సూర్యుని వలన గలిగిన బిందువున్న జాతకుని యొక్క ప్రసంగము ఆదరణ గలిగి యుండుటయును; శని బిందువున్న అస్పష్టమైన అబద్ధపు పలుకులు గలదిగను; కుజ బిందువున్న వాని ప్రసంగము క్రూరమైనదిగను కోపము పుట్టించునదిగను యుండును. మఱియు బుధ బిందువున్న జాతకుని యొక్క ప్రసంగము ఆనందకరముగను సరసమైనదిగను; గురుని యొక్క బిందువున్న బోధాకరముగను, తేటతెల్లమైనదిగను, జ్ఞానవంతమైనదిగను యుండును. శుక్రుని యొక్క బిందువున్న జాతకుని ప్రసంగము యుత్తమోత్తమమైన యొకే ముచ్చటగను; క్షీణచంద్ర బిందువున్న లక్ష్యము లేనట్టియు, నీతి నియమము లేని వాక్కుగను యుండును.

గుర్వాష్టక వర్గు ఫలము

గుర్వాష్టక వర్గునందు బృహస్పతి స్వల్ప బిందురాశి యందున్న జాతకుని శుభములన్నియు నశించును. గురుడు 5 లేక యెక్కువ బిందువులు గలిగి షష్ట, అష్టమ లేక దశమస్థానములయందున్న శత్రుజయము, ఐశ్వర్యము, దీర్ఘాయుష్యము గలుగును. గురుడు నీచ, శత్రు, మూఢ రాశులను తప్ప తక్కిన స్వక్షేత్ర, యుచ్ఛక్షేత్ర, కేంద్రస్థానముల యందున్న కీర్తిమంతుడగు మహారాజగును. పై లక్షణములు గలిగి 7 బిందువులతో యున్న స్త్రీ భోగధనప్రాప్తియును, 6 బిందువులతో యున్న వాహన ధనప్రాప్తియును, 5 బిందువులతో యున్న శత్రుజయమును గలుగును.

గుర్వాష్టక వర్గునందు సూర్యుడు అన్నిటికంటె తక్కువ బిందువులు గల రాశి యందున్న జాతకుడు దరిద్రుడును, యెల్లప్పుడు కష్టములను పొందు వాడును అగును.

గురుడు 8 బిందువులు గలిగి నీచ, శత్రు, మూఢరాశులను తప్ప తక్కిన స్వక్షేత్ర, యుచ్చక్షేత్ర, కేంద్రకోణముల యందున్న అట్టి జాతకుడు తన స్వశక్తి వలన పాలకుడగును. నారదీయ మతమునందు యిట్టి యోగ జాతకుడు బ్రాహ్మణుడైన దీక్షితుడును లేక యజ్ఞములు జేయువాడును, అగ్రహారీకుడును, శాస్త్రములు తెలిసిన వాడును, సభల యందు ఆహ్వానింపబడు వాడును అగును. వైశ్యుడైన వ్యాపారమునందు నైపుణ్యము గలవాడును, శూద్రుడైన రాజమన్నల వలన అధికారమును పొంది జీవించు వాడగును. ఈ యోగము నందు గురునకు 7 బిందువులున్న అట్టిజాతకుడు సంపద, అదృష్టము, స్త్రీలు గలవాడును, 6 బిందువులున్న ఐశ్వర్యము, వాహనములు గలవాడును, 5 బిందువులున్న జయము, కీర్తిగలవాడును అగును.

జాతకుడు రాజయోగముల యందు జన్మించిన వాడైనను గురుడున్న స్థానమునండి షష్ఠ, అష్టములందు చంద్రుడు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి యున్న యెల్లప్పుడు విచారము, ఋణములతో నిండియుండును.

గురుడున్న రాశ్యాధిపతి యుచ్చ లేక స్వక్షేత్రము నందుండి 5 లేక యెక్కువ బిందువులు గలిగియున్న అట్టి జాతకుడు పాలకులలో ఉన్నత స్థానమును వహించి యుండును.

గురుడున్న స్థానాధిపతి 3 బిందువులు గలిగి గురునకు షష్ఠ లేక అష్టమమునందున్న అట్టి జాతకుడు పేదవాడును, మధ్యరకమైన జీవితము గడుపువాడగును.

గుర్వాష్టకవర్గు నందు గురుడున్న స్థానాధిపతి కేంద్రకోణముల యందుండి 4 లేక యెక్కువ బిందువులు గలిగియున్న అట్టి జాతకుడు తన కుటుంబము నందు ఐశ్వర్యము, అదృష్టము గలవాడగును.

గురుడు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి నీచనావాంశమును పొందియుండి, శని ద్వితీయ లేక ఏకాదశ స్థానముల యందున్న అట్టి జాతకుడు జడుడు ,లేక పనికిమాలిన వాడగును.

గురుడు 4 లేక యెక్కువ బిందువులు గలిగి, శుక్రునకును లగ్న స్థానమునకును కేంద్రము నందుండి, గురు శుక్రులు నొకరినొకరు సంబంధించి యుండిగాని లేక చూచుచున్న అట్టి జాతకుడు రాజగును లేదా రాజ సమానుడగును.

లగ్నాధిపతి బలహీనుడై లగ్నము 1 నుండి 3 బిందువుల వరకు గలిగియుండి, గురుస్థానము నుండి షష్ఠ, అష్టమము లందు లగ్నమున్న అట్టిజాతకుడు మామూలు తెలివితేటలు గలవాడును, అదృష్టహీనుడును అగును.

గురుడుగాని లేక నవమ స్థానాధిపతిగాని. లేక దశమ స్థానాధిపతిగాని 7 లేక యెక్కువ బిందువులు గలిగి కేంద్రమునందు బలవంతుడైయున్న అట్టి జాతకుడు గొప్ప అదృష్టవంతుడగును.

లగ్నాధిపతి ద్వితీయ లేక నవమస్థానము నందుండి గురుడు కేంద్రమునందు 5 లేక యెక్కువ బిందువులు గలిగియున్న అట్టి జాతకుని వలన తండ్రి ఘనతను సంపాదించును.

గురుడు యెక్కువ బిందువులు గలిగి నవమస్థానాధిపతియై కేంద్ర, యుచ్ఛ, స్వక్షేత్రముల యందున్న అట్టి జాతకుడు సేనాధిపతిగాని లేక పాలకుడుగాని అగును.

గురుడు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి పాపగ్రహములతో కలిసి తన స్వక్షేత్రమైన లగ్నము లేక త్రికోణము నందున్న అట్టి జాతకుడు పుత్ర నష్టము వలన దుఃఖమును పొందువాడగును.

పంచమ, అష్టమస్థానాధిపతులు బిందువులు లేనివారై పరివర్తన జెందియుండి గురుదృష్టి లేక యున్న అట్టి జాతకుడు తన సంతతి వలనను, మనుమ సంతతి వలనను కష్టములు పొందువాడగును.

గురుడు లగ్నస్థానమునకు, షష్ట, అష్టమ, ద్వాదశస్థానముల యందెందైనా యుండి, గురునకు 3-5 స్థానముల యందు యెన్ని బిందువులున్న జాతకునకు అంత సంతాన నష్టము గలుగును.

పంచమాధిపతి యున్న స్థానాధిపతి 5 లేక యెక్కువ బిందువులు గలిగి గురునితో. కలిసిగాని లేక చూడబడిగాని యున్న అట్టి జాతకుని కుటుంబమునకు వెలుగుదీపము వంటి కుమారుడు గలుగును. అట్లుగాక పై స్థానాధిపతి నీచను పొంది 1 నుండి 3 బిందువుల వరకు గలిగియున్న అట్టి జాతకుని కుమారుడు తండ్రికి ద్రోహము చేయువాడగును.

పంచమాధిపతి కేంద్రాధిపత్య దోషము గలిగి కారకుడు 1 నుండి 3 బిందువుల వరకు గలిగి యుండి పాపగ్రహ మధ్యగతుడై యున్న కర్మ హీనమైన కుమారుడు గలిగి కుటుంబమునకు అపకీర్తి గలిగించును.

గురుప్రస్తార అష్టక వర్గు

అష్టకవర్గు చక్రములో యున్న బిందువులు యేయే గ్రహముల వలన కలిగినది తెలుపు చక్రమే ప్రస్తార అష్టకవర్గు చక్రమనబడును. జాతకుని యొక్క జన్మకుండలీ చక్రములో గ్రహస్థితి ముందుగా యేర్పరచు కొనవలెను. అష్టకవర్గు చక్రములో గ్రహముల యొక్క శుభస్థానములను బట్టి యే విధముగా బిందువులను గుర్తుపెట్టుచుంటిమో అదే విధముగా బిందువులకు బదులు గ్రహ అక్షర గుర్తులను ప్రస్తారఅష్టక చక్రమున నేర్పరచవలెను. అట్లు అన్ని గ్రహములకు బిందువులకు బదులు గ్రహ అక్షర గుర్తులను నేర్పరచిన

అష్టకవర్గులో బిందువులు యే గ్రహముల వలన యేర్పడినది సులభముగా తెలుసు కొనవచ్చును. దీనినే గురు అష్టకవర్గు వలన యేర్పడినదైన గురుప్రస్తార అష్టకవర్గు చక్రమనబడును. ఇట్లు సప్తగ్రహములకు ప్రస్తారఅష్టకవర్గుచక్రములను యేర్పరచుకొనవలెను. ఈ దిగువ చూపబడిన జన్మలగ్న చక్రమును బట్టి గుర్వష్టక వర్గు చక్రము, గురు ప్రస్తార అష్టకవర్గు చక్రము వేయబడినది చూడుడు.

		కే	గు
చ	జన్మ కుండలీ చక్రము		
ల			శ
	కు రా	బు	ర శు

		గు శ	
రా	నవాంశ కుండలీ చక్రము		శు
చ			ల కే
కు		బు	ర

○○ ○○	○○○	○○ ○○	○○○ ○ ○○○
○○ ○○	గుర్వాష్టక వర్గ		○○○ ○○○
○○○ ○○			○○ ○○
○○○ ○○	○○ ○○	○○○ ○○○	○○ ○○

గు ర చ బు	గు ర ల	ర కు శు ల	గు ర చ కు బు శు ల
కు బు శు ల	గురు ప్రస్తార అష్టక వర్గ చక్రము		గు ర బు కు శ ల
గు బు శు శ ల			గు చ కు బు
గు ర చ కు శ	ర కు బు ల	ర చ బు శు శ ల	గు ర కు ల

జన్మకుండలీ చక్రమునందు గురుడు మిథునరాశి యందున్నాడు. గురునకు పంచమస్థానము తులారాశియైనది. ఈ రాశి 6 బిందువులు గలదియై యున్నది. ఈ 6 బిందువులు గురుప్రస్తార అష్టకవర్గు చక్రము నందు రవి, చంద్ర, బుధ, శుక్ర, శని, లగ్నము వలన యేర్పడినట్లు తెలియుచున్నది. ఈ స్థానము వలన జాతకుని యొక్క సంతాన, స్త్రీ, పురుష జాతి వివరములు తెలిసుకొనుటకు ఉపయోగపడును.

గుర్వష్టక వర్గు వలన జాతకుని సంతాన నిరూపణము

జాతకుని యొక్క సంతానము చర్చించునపుడు లగ్నము లగాయితు పంచమస్థానమును బట్టిన్ని లేక గురుని లగాయితు పంచమ స్థానమును బట్టి యేస్థానము బలవత్తరమై యుండునో అందున్న బిందువులు సంతాన సంఖ్యను సూచించును. ఈ బిందువులు యే యే గ్రహమువల్ల గలిగినది గురుప్రస్తార అష్టకవర్గు చక్రమును బట్టి ముందు గ్రహించవలెను. పంచమస్థానము నందున్న గ్రహబిందువులలో నీచ లేక శత్రు క్షేత్రముల యందున్న గ్రహముల వలన గలిగిన బిందువులను, అస్తంగతమైన గ్రహముల వలన గలిగిన బిందువులను తగ్గించవలెను. అట్లు తగ్గించగా మిగిలిన బిందువులకు స్వక్షేత్రము, యుచ్ఛక్షేత్రము, వక్రించియున్న గ్రహములకు వానివలన బిందువులు కలిగియున్న అట్టి గ్రహములకు మరల ఒకొక్క బిందువు కలుపవలెను. వర్గోత్తమాంశయందున్న గ్రహము వలన బిందువులు గలిగియున్న అట్టి గ్రహమునకు మరల రెండు బందువులు కలుపవలెను. ఇందు వర్గోత్తమాంశ యనగా ఒకే గ్రహము రాశిచక్రము నందును, నవాంశ చక్రమునందును ఒకే రాశి యందున్న వర్గోత్తమాంశ యగును.

ఉదాహరణము :-

పై జాతక చక్రములో గుర్వష్టక వర్గు నందు గురుడున్న స్థానము నుండి పంచమ స్థానమున 6 బిందువులు గలవు. ఈ బిందువులు శని, రవి, శుక్ర, బుధ, చంద్ర, లగ్నములవల్ల గలిగినట్లు గురుప్రస్తార అష్టక వర్గు చక్రము వలన తెలియుచున్నది. శని శత్రుస్థానము నందును, శుక్రుడు నీచ క్షేత్రమునందును, రవి బుధులు వర్గోత్తమాంశ యందన్నారు. జాతకుని యొక్క సంతానము యీక్రింది విధముగా గ్రహించవలెను.

గురునకు పంచమస్థానమున యున్న బిందువులు - 6

తగ్గించ వలసిన బిందువులు -

శత్రుస్థానము నందున్న శని కి - 1

నీచక్షేత్రము నందున్న శుక్రునికి - 1

మొత్తము 2 - 2

మిగిలిన బిందువులు 4

కలుప వలసిన బిందువులు -

వర్గోత్తమాంశ యందున్న రవికి - 2

వర్గోత్తమాంశ యందున్న బుధునకు - 2

మొత్తము 4 + 4

మొత్తము వచ్చిన బిందువులు 8

ఈ 8 బిందువులు జాతకుని యొక్క సంతాన సంఖ్యను సూచించును. ఇందు శుక్ర చంద్రులు స్త్రీ గ్రహములు. బుధుడు నపుంసక గ్రహ మైనప్పటికి యిందు పురుషరాశి యందుండుట వలన పురుషునిగా భావించవలెను. కాబట్టి జాతకుని 8 మంది సంతానములో 6 పురుషులు. 2 స్త్రీలు అని గ్రహించవలెను. ఈ జాతకము నందు లగ్నము లగాయితు పంచమస్థానము కంటె గురుని లగాయితు పంచమస్థానము బలముగలదై యుండుటచే సంతాన నిరూపణ కొరకు గురుడున్న స్థానము నుండి పంచమస్థానమున నున్న బిందువులను బట్టియే సంతాన నిరూపణ జేయటమైనది.

శుక్రాష్టకవర్గు ఫలము

శుక్రునకు 8 బిందువులు గలిగి కేంద్రకోణముల యందున్న జీవితకాల మంతయు అనేక వాహనములు గలిగి యుండును. 7 బిందువులు మాత్రమే యున్న ధనవంతుడగును. శుక్రుడు నీచక్షేత్రమునయున్నను లేక అస్తంగతుడై యున్నను, లేక ద్వాదశస్థానము నందున్నను పై యోగమునకు భంగము గలుగును.

శుక్రుడు 4, 5 లేక 6 బిందువులు గలిగి కేంద్రకోణముల యందున్న అట్టి జాతకునకు బహు వివాహములు జరుగవచ్చు. ననియు; మఱియు శుక్రుని కుజుడు చూచుచున్న వివాహములకు బదులు జాతకునకు 4 లేక 5 గురు స్త్రీలతో సంబంధము గలిగి యుండునని కేరళీయము నందు గలదు.

శుక్రుడు 5 లేక యెక్కువ బిందువులు గలిగి లగ్నమునందు గాని లేక దశమస్థానము నందుగాని యున్న అట్టి జాతకునకు ఒకటి కంటె యెక్కువ వాహనములు గలిగి యుండును.

శుక్రుడు 5 లేక యెక్కువ బిందువులు గలిగి శుభ గ్రహములచే చూడబడుచూ మేష వృశ్చిక రాశులలో నెందైనా యున్న యెడల అట్టి జాతకునకు వాహనములు, ఐశ్వర్యము, గొప్ప ఆస్తి సంక్రమించును. శుక్రుడు కేంద్ర కోణముల యందు 4 లేక యెక్కువ బిందువులు గలిగ యుండి కుజ సంబంధము లేక యున్న అట్టి జాతకునకు బాల్యముననే వివాహము జరుగవచ్చును.

శుక్రుడు రాశి లేక నవాంశ యందు నీచను పొంది 5 బిందువులు గలిగి కుజునితో కలిసియున్నను లేక వానితో జూడబడుచున్నను అట్టి జాతకునకు త్వరలో వివాహము జరుగదు.

శుక్రుడు 8 బిందువులతో త్రికోణము నందుండి లగ్నము లగాయితు ద్వితీయస్థానమున పాపగ్రహము లున్నను లేక అట్టి స్థానము పాపగ్రహ సంబంధము కలిగియున్నను జాతకునకు వివాహ విషయములో అనేక ప్రతిబంధకములు గలుగును. శుక్రరాశ్యాధిపతి కేంద్రము నందుగాని లేక త్రికోణమునందుగాని 5 లేక యెక్కువ బిందువులు గలిగి యున్న అట్టి జాతకునకు సుఖము, సౌఖ్యము, ఐశ్వర్యము గలుగును.

శుక్ర రాశ్యాధిపతి 5 లేక యెక్కువ బిందువులతో శుక్రస్థానమునకు షష్ఠాష్టములయందు లగ్నము లేక కోణమునందున్న అట్టి జాతకుడు భార్యను ద్వేషించు వాడగును. ఆ విధముననే శుక్రాష్టకవర్గు నందు కుజుడు 5 లేక యెక్కువ బిందువులతో సప్తమస్థానము నందుండి, పంచమ సప్తమాధిపతులు కోణముల యందున్న అట్టి జాతకుడు భార్యను విడనాడువాడగును.

కుజుడు లేక శని 5 లేక యెక్కువ బిందువులతో సప్తమస్థానము నందుండి సప్తమాధిపతి కుజ లేక శని నవాంశల యందున్నను లేక వారిరువురులో నెవరితోనైనా చూడబడుచున్న అట్టి జాతకుని భార్య యొక్క శీలము సంశయాస్పదముగా నుండును.

శుక్రుడు 4 బిందువులతో నీచరాశి లేక నవాంశయందుండి కుజుడు గూడ నీచను పొందియున్న జాతకుని భార్య అపకీర్తికరమైనదిగా యుండును. కుజుడు నీచను పొందుట కంటె శుక్రుని చూచుచున్న పై యోగము గలుగునని కొందరి మతము. శుక్రుడు 1 నుండి 3 బిందువులతో శని నవాంశయందుండి, కుజుడు శని స్థానమునందున్న జాతకుని భార్య వ్యభిచార వంతురాలగును.

శుక్రుడు 5 లేక యెక్కువ బిందువులతో కుజనవాంశ యందుండి, కుజుడు స్వస్థానమును పొందియున్న జాతకుడు యితర స్త్రీలతో అలవాటు

పడిన వాడగును. శుక్రుడు 4 లేక యెక్కువ బిందువులతో యుచ్చస్థుడై నవాంశను పొంది కుజదృష్టి బలము గలిగియున్న అట్టి జాతకుడు కామాతురుడై యుండును. శుక్రుడు 2 లేక 3 బిందువులతో 6-7-8-12 స్థానములలో నెందైనా యుండి, సప్తమస్థానాధిపతి నీచను పొందియున్న జాతకుడు తక్కువ జాతి స్త్రీలను పొందువాడగును. శుక్రుడు 2 లేక 3 బిందువులు గలిగి శనితో కలిసి షష్ఠ లేక అష్టమస్థానము నందుండి కుజునితో చూడబడుచున్న జాతకుడు గుడ్డి స్త్రీతో సంభోగించును. శుక్రాష్టకవర్గు నందు కళత్రస్థానము అన్ని స్థానముల యందున్న బిందువుల కంటె తక్కువ బిందువులు గలిగియున్న జాతకుడూ భార్యవలన దుఃఖము, రోగము, దౌర్భాగ్యము అనుభవించు వాడగును. శుక్రాష్టకవర్గునందు కళత్రస్థానము అన్ని స్థానముల యందున్న బిందువుల కంటె యెక్కువ బిందువులు గలిగి యున్న జాతకుడు భార్య వలన సుఖము, దీర్ఘాయుష్యము, అదృష్టము, సంతానము పొందువాడగును. శుక్రాష్టక వర్గు నందు శుక్రస్థానము నుండి సప్తమమున యున్న బిందువులలో ఒక బిందువు జాతకుని యొక్క జన్మనక్షత్రమునకు సంబంధించియున్న గ్రహముచే గలిగియున్న జాతకుడు, జాతకుని భార్య అన్యోన్య ప్రేమగలిగి యుందురు.

శని అష్టకవర్గు ఫలము

శని బిందుశూన్యమైన త్రికోణములో యున్న మృత్యువైనను ధననాశమైనను గలుగును. 1 నుండి 4 బిందువులు కేంద్ర స్వోచ్చరాశులలో నున్న అల్పాయువగును. శని 6-5 బిందువులు గల లగ్నమున నున్న నా జాతకుడు దుఃఖియగును. శని బలవంతులగు నీచగ్రహముల సంబంధముతో చరరాశుల యందున్న బంధునాశమగును. శుభగ్రహ కేంద్రముల యందున్న దీర్ఘాయువగును. మూఢాతి నీచ సంబంధము గలిగి 4-5 బిందువులతో శనికూడియున్న జాతకునికి సేవకావృత్తి గలుగును. శని 8 బిందువులతో జన్మలగ్నము నందున్న ప్రభువును, మంత్రియు నగును. శని 7 బిందువులతో నున్న యింట యందున్న గ్రామాధిపతియు, ధనవంతుడు నగును. శని అష్టకవర్గునందు, శనిలగ్నమునందు బిందుశూన్యమైయున్న మృత్యువైనను, ఐశ్వర్యహాని, బాధలైనను గలుగును.

శని 5 లేక 6 బిందువులు గలిగి లగ్నము నందున్న జాతకుడు పుట్టిన నాటి నుండి ధనహీనము, దరిద్రము, కష్టములతో నిండి యుండును. శని 5 నుండి 8 బిందువులతో నీచనుగాని శత్రుక్షేత్రమునుగాని పొందియున్న దీర్ఘాయుష్మంతుడగును. శని 4 లేక 5 బిందువులతో బలవంతుడై లగ్నము నందున్న అట్టి జాతకుడు దుఃఖియు, భిక్షకుడును, కఠినమైన వేదనలు గలవాడగును. శని నీచ నవాంశను పొంది 5 లేక యెక్కువ బిందువులు గలిగి లగ్నమందుగాని లేక పంచమస్థానము నందుగాని యున్న జాతకుడు దరిద్రము, కష్టములు

అనుభవించును. శని 4 బిందువులతో స్వస్థానమునగాని యుచ్ఛస్థానమునగాని లేనివాడై లగ్నము లేక చతుర్థస్థానము నందున్న అట్టి జాతకునకు అల్పాయువైనను అదృష్టవంతుడగును. శని 5 లేక యెక్కువ బిందువులతో నీచను పొంది స్వనవాంశ యందు గాని లేక యుచ్ఛనవాంశ యందుగాని యున్న జాతకుడు సుఖము, ఐశ్వర్యము, దీర్ఘాయుష్యము పొందును.

శని 1 నుండి 3 బిందువులతో స్వరాశినిగాని స్వనవాంశనుగాని పొంది యుండి కేంద్ర లేక కోణములయందున్న జాతకుడు అనేక మార్గముల నుండి విపరీతముగా ధనార్జన గలవాడగును. శని 1 నుండి 3 బిందువులతో నవమ, దశమ స్థానాధిపతియై 3-6-11 స్థానములలో నెందైన యున్న జాతకుడు రాజుగా గాని లేక రాజసమానుడుగా గాని యగును. శని 4 బిందువులతో లగ్నాధిపతి గాని లేక ద్వాదశాధిపతిగానియై స్వస్థానము నందుండి, కోణముల యందు పాపగ్రహములున్న జాతకుడు సన్యాసియై భిక్షాటనము జేసి జీవించు వాడగును.

శని అస్తంగతుడై లగ్నాధిపతిగాని లేక అష్టమాధిపతిగాని యై, లగ్న స్థానమునగాని లేక త్రికోణమునందుగాని యున్న అట్టి జాతకుడు యెల్లప్పుడు దుఃఖమును అనుభవించు వాడగును. లగ్నము లేక శని లగాయితు అష్టమ స్థానాధిపతి అస్తంగతుడైన శత్రుస్థానము నందుండి శుభదృష్టి లేక యున్న అట్టి జాతకుడు జన్మాంతరము భిక్షకుడై యుండును. లగ్నము లేక శని లగాయితు అష్టమ స్థానమునందు శుభగ్రహముండి అష్టమాధిపతి బలవంతుడై యున్న అట్టి జాతకుడు జన్మాంతరము వరకు సుఖ మనుభవించును. శని లగాయితు అష్టమ స్థానమున శుభ గ్రహమున్న జాతకుడు కుటుంబమునందు సంతోషము, సుఖము అనుభవించును. అష్టమాధిపతి బలవంతుడై యున్న అట్టి జాతకుడు ఐశ్వర్యమును పొంది పాలకులచే గౌరవించబడును. శని చంద్రునితో కలిసి లగ్న మందుండి 5 లేక యెక్కువ బిందువులు గలిగియున్న జాతకుడు పాలకుడు గాని లేక పాలకునితో సమానుడు గాని అగును. శని కుజులు 4 లేక యెక్కువ బిందువులు గలిగి మేష మకరము లందుండి అష్టమాధిపతి బలహీనుడై యున్న అట్టి జాతకుడు దరిద్రుడై వాతరోగములచే బాధపడుచుండును. కుజుడు 1 బిందువు గలిగి నీచను పొంది శనితో సంబంధించి యుండిగాని లేక చూడబడి గాని యున్న అట్టి జాతకుడు కష్టసుఖములు కలిగియున్న వాడగును. శని 1 నుండి 3 బిందువులు గలిగి యున్న అట్టి జాతకుడు పరదేశమునందు మరణమును పొందవచ్చును. శని 2, 3 బిందువులు గలిగి ద్వితీయస్థానము నందుండి ద్వితీయాధిపతితో కలిసిగాని చూడబడిగాని యున్న అట్టి జాతకుడు యాత్రలతో కాలము గడుపుచుండును.

శని 2 లేక 3 బిందువులు గలిగి దశమస్థానము నందున్నను లేక దశమాధిపతితో కలిగియున్నను జాతకుడు పరదేశములందు సంచరించు

చుండును. శని ద్వితీయస్థానము నందుండి ద్వితీయాధిపతి బలహీనుడై శని అష్టకవర్గులో 4 బిందువులు గలిగియున్న అట్టి జాతకుడు పాపపు పనులను జేయు వాడగును. దశమాధిపతి బలవంతుడై కేంద్రకోణముల యందున్న అట్టి జాతకుడు ప్రపంచప్రఖ్యాతి గలిగి వాహనములు, రాజాధికారము గలిగియుండును.

శన్యష్టకవర్గు చక్రము నందు గల బిందువులను లగ్నము లగాయితు శని యున్న స్థానము వరకు యెంచి మొత్తమును గ్రహించుము. మరల శని లగాయితు లగ్నమును వదలి లగ్నస్థానము వరకు గల బిందువులను యెంచి మొత్తమును గ్రహించుము. ఈ రెండు సంఖ్యలు జాతకునికి రోగములు లేక దురదృష్టములను అనుభవించు వయస్సును తెలుపును. పై రెండు కలుపగా వచ్చిన మొత్తము జాతకునికి మరల యే వయస్సు నందు కష్టములు వచ్చునది తెలియజేయును.

ఉదాహరణము :- శ్రీ ప్లవంగ నామ సం॥ర చైత్ర శుద్ధ ద్వాదశి శుక్రవారము 21-4-67 రాత్రి గం. 12-32 ని.లకు (22-4-67) తేది గం. 0-32 ని. (A. M.) జాతక పురుషని యొక్క జననము - ఉత్తరా నక్షత్ర ప్రథమ పాదము. మకర లగ్నము. శని గ్రహము మీనరాశి యందున్నాడు. శన్యాష్టకవర్గు యీ క్రింది విధముగా యున్నది.

2 శ	3	3	4
3	శన్యష్టక వర్గు		3
6 ల			3
2	5	5	

ఈ జాతకునకు లగ్నము నుండి శని యున్న స్థానముతో గూడ గల బిందువులు	11
శని స్థానము నుండి లగ్నమును వదలి లగ్న స్థానము వరకు గల బిందువులు	30
మొత్తము	41

ఈ జాతకునకు 11వ యేటను, 30వ యేటను, మరల 41వ సంవత్సరము నందును రోగము, సౌఖ్యహీనము, కష్టములు గలుగును.

పాపగ్రహదశల యందు మొదలునగాని చివరనుగాని జాతకుని యొక్క పై మూడు వయస్సులు కలియుచున్న అట్టి కాలమునందు మరణము లేక గొప్ప కష్టములు గలుగవచ్చును.

సర్వష్టకవర్గు ముఖ్య విశేషాంశములు

సర్వాష్టకవర్గునందు ప్రశ్నమార్గము ప్రకారము ద్వాదశస్థానములలో కనీసము తక్కువ యుండవలసిన బిందువులు యీక్రింద వివరించబడినవి. ఇందుకు యెక్కువ బిందువులు గలిగిన భావము యెక్కువ బలమును పొందును.

లగ్నము 25. ద్వితీయస్థానము 22. తృతీయస్థానము 29. చతుర్థ స్థానము 24. పంచమస్థానము 25. షష్టమస్థానము 34. సప్తమస్థానము 19. అష్టమస్థానము 24. నవమ స్థానము 29. దశమస్థానము 36. ఏకదశస్థానము 54. ద్వాదశ స్థానము 16.

ఏకదశస్థానమున 54 బిందువులును. ద్వాదశస్థానమున 16 బిందువులును సహజముగా గలుగుట కష్టము.

లగ్న, నవమ, దశమ, ఏకాదశ స్థానములు 30 బిందువులకు పైగా పొందియున్న అట్టి జాతకుడు జన్మాంతరము వరకు గొప్ప భోగము అనుభవించును. ఈ స్థానములే తక్కువ బిందువులు గలిగియున్న జాతకుడు దరిద్రుడు, రోగవంతుడు, కపట స్వభావము గలవాడగును.

లగ్న, నవమ, దశమ, ఏకాదశ స్థానములు 21 లేక 22 బిందువులు గలిగి ఆయా స్థానముల యందు పాపగ్రహములున్న జాతకుడు భిక్షాటనము జేసుకొను వాడగును. లగ్నస్థానము 30 బిందవులకు తక్కువ లేనిదైయుండి, తృతీయ స్థానము గూడ యెక్కువ బిందువులు గలిగియున్న అట్టి జాతకుడు రాజ భోగములను పొందువాడగును. లగ్న, చంద్రలగ్న, దశమ, ఏకాదశ స్థానములందు 30 బిందువులు గలిగి లగ్నముగాని చంద్రుడుగాని గురునితో కలిసిగాని లేక చూడబడుచున్న అట్టి జాతకుడు గ్రామాధికారిగాని, పట్టణాధికారిగాని లేక గొప్ప మంత్రిగాని యగును. ద్వితీయ, నవమ, దశమ, ఏకాదశ స్థానములు 30 లేక యెక్కువ బిందువులు గలిగియున్న అట్టి జాతకుడు పాలకుడగును. లగ్నము 30 లేక యెక్కువ బిందువులుగలిగి నవమ, దశమ లేక చతుర్థస్థానాధిపతులలో నెవరితోనైన కలిసియున్న జాతకుడు తన కుటుంబమునకు పేరుప్రతిష్టలు తెచ్చువాడగును.

చతుర్థస్థానము, చతుర్థాధిపతి యున్న స్థానము 30 లేక యెక్కువ బిందువులు గలిగి చతుర్థస్థానమున శుభగ్రహముండి, చతుర్థస్థానాధిపతిని శుభ గ్రహము చూచుచుండిగాని లేక నాల్గవస్థానము 30 బిందువులు గలిగి శని దృష్టి గలిగియుండి చతుర్థాధిపతి కేంద్రమునందున్న అట్టి జాతకుడు సర్వసుఖములు అనుభవించును. అష్టమాధిపతి లేక కేంద్రము 25 నుండి 30 బిందువుల వరకు గలిగి అష్టమ స్థానమును కుజుడు చూచుచున్న అట్టి జాతకుడు సుఖవ్యాధులు, వ్రణములతో బాధపడుచుండును.

తృతీయ స్థానమున చంద్రుడు రవి శనులతో కలిసి 30 బిందువులు గలిగియున్న జాతకుడు వ్రణములు, త్రిప్పు రోగములచే బాధపడుచుండును. తృతీయస్థానము 25 నుండి 30 బిందువులు గలిగి శని చూచుచున్న జాతకుడు మూత్ర వ్యాధులచే బాధపడుచుండును. చంద్రుడు అస్తంగతుడై, చంద్ర స్థానాధిపతి బలహీనుడై శనితో చూడబడుచున్న జాతకుడు భూతవ్యాధిచే బాధపడుచుండును.

దశమస్థానమున యున్న బిందువుల కంటె ఏకాదశస్థానమున బిందువులు యెక్కువ యుండి, ఏకాదశ స్థానమున యున్న బిందువుల కంటె ద్వాదశస్థానమున బిందువులు తక్కువ యుండి, ద్వాదశస్థానమునయున్న బిందువుల కంటె లగ్నస్థానమున బిందువులు యెక్కువయున్న జాతకుడు ఐశ్వర్యము, సుఖము, ప్రతిష్ఠ గలిగియుండును.

మీనము నుండి మిథునము వరకును, కర్కాటకము నుండి తుల వరకును, వృశ్చికము నుండి కుంభము వరకు జాతకునియొక్క జీవితము మూడు భాగములుగా యుండును. బాల్యము, యౌవనము, వృద్ధత్వము. ఏ భాగమునకు ఆ భాగరాశుల యందు గల బిందువులు కలిపిన యే భాగరాశుల యందు బిందువులు యెక్కువగా యుండునో ఆ దశ యందు జాతకుడు సంతోషము, సుఖమును అనుభవించును. ఏ భాగమునందు శుభగ్రహములున్న ఆ భాగము యొక్క జీవితము సుఖమును పొందును. ఏ భాగమునందు శుభ పాపగ్రహములుండునో ఆ భాగము లేక దశయందు జీవితము కష్టసుఖములతో కలిసి యుండును. ఏ భాగమునందు పాపగ్రహములు ప్రత్యేకముగా యున్న ఆ భాగ జీవితము పూర్తిగా అసౌఖ్యమును పొందును.

లగ్న చతుర్థస్థానాధిపతులు పరివర్తన గలిగి యుండి వారున్న స్థానముల యందు 23 బిందువులు చొప్పున యున్న అట్టి జాతకుడు ఐశ్వర్యమును పొంది మంత్రిగా యుండును. లగ్న, చతుర్థ, ఏకాదశ స్థానముల యందు 30 బిందువుల చొప్పున యున్న జాతకునికి 40 సంవత్సరముల తరువాత గొప్ప, అదృష్టము, జనాకర్షణ గలుగును. చతుర్థ, నవమ స్థానములు 25 నుండి 30 బిందువులు గలిగియున్న జాతకుడు 28 యేండ్ల ప్రాయము తరువాత మంచి ఐశ్వర్యవంతుడగును.

గురుడు యుచ్చస్థుడై చతుర్థస్థానము నందు 40 బిందువులు గలిగియుండి, లగ్నమున సూర్యుడును, మేషమున కుజుడున్న అట్టి జాతకుడు రాజగును లేక అశ్వములపై అధికారము పొంది యుండును. లగ్నము 40 బిందువులు గలిగి, గురుడు ధనుస్సు నందును, శుక్రుడు మీనము నందును, కుజుడు యుచ్చస్థానము నందును, శని కుంభము నందున్న జాతకుడు పాలకుడగును.

సర్వాష్టకవర్గును బట్టి జాతకుని దేహ కుశలత కాల నిర్దేశము

సర్వాష్టకవర్గులో లగ్నస్థానము నుండి శని వరకు యున్న బిందువుల మొత్తమును 7చే గుణించి 27చే భాగించగా వచ్చిన శేషసంఖ్య స్థిర నక్షత్రము లేక రవ్యాధి పాప గ్రహములచే ప్రసారము చేయబడిన వాని త్రిమూర్తిత్వ మగును. దీని వలన జాతకునకు అనారోగ్యము, దౌర్భాగ్యము మొదలగు దుస్థితులు సంభవించును. పై పద్ధతి వలన వచ్చిన లబ్ధసంఖ్య జాతకుడు యే వయస్సునందు కష్టములు అనారోగ్యము అనుభవించునో ఆ సంవత్సర సంఖ్యను తెలియజేయును.

శని నుండి లగ్నము వరకు; లగ్నము నుండి శని వరకు; కుజుని నుండి లగ్నము వరకు; లగ్నము నుండి కుజుని వరకు; రాహువు నుండి లగ్నము వరకు; లగ్నము నుండి రాహువు వరకు యున్న మొత్తము బిందువులను 7చే గుణించి 27చే భాగించగా వచ్చిన లబ్ధము యొక్క సంఖ్యగూడ జాతకుడు యే సంవత్సర వయస్సు నందు దుఃఖము, అనారోగ్యము, ఆయుధముల వల్ల గాయములు, అపార్థములు, బడలిక మొదలగు దుస్థితులు పొందునో ఆ సంవత్సర సంఖ్యను తెలియజేయును. ఈ యొక్క ఫలితములే శేషసంఖ్య వలన గలుగు పాపగ్రహములు ప్రసారముజేయు స్థిరనక్షత్రముల వలన గలుగును.

ఈ పద్ధతి వలన శుభగ్రహములకు గలిగిన ఫలితములు ఆయా సంవత్సర ఆయా నక్షత్రములలో జాతకునకు శుభదాయకముగా యుండి సౌఖ్యము, అదృష్టము, ఐశ్వర్యము మొదలగు శుభఫలము లొసగును.

ఉదాహరణము :- ఒక జాతకుని యొక్క జన్మకుండలీ చక్రము సర్వాష్టకవర్గు చక్రము యీ క్రింది విధముగా యున్నవి. వాని భోగ, అరిష్టములు యే యే ప్రాయమునందు వచ్చినది వివరింపబడినవి గ్రహించుడు.

		కే	గు
చ			
ల	జన్మకుండలి చక్రము		శ
	కు రా	బు	ర శు

31	33	25	33
27			30
24	సర్వాష్టక వర్గు చక్రము -337		26
30	29	26	23

పై జాతకము నందు (1) లగ్నము నుండి శని వరకు గల బిందువులు (24+27+31+33+25+33+30+26)=229; (2) శని గ్రహము నుండి లగ్నము వరకు మొత్తము బిందువులు (26+23+26+29+30+24)=158. ఈ రెండు మొత్తము బిందువులను విడివిడిగా 7చే హెచ్చించి 27చే భాగించిన

1. (1) శేషము లబ్ధము (2) శేషము లబ్ధము
10 (మఖ) 59 26 (ఉత్తరాభాద్ర) 40

జాతకునికి 40వ సంవత్సరము నందును మఱియు 59 సంవత్సరముల వయస్సు నందు శని, కుజుడు, పాపగ్రహములు మఖ, ఉత్తరాభాద్ర నక్షత్ర ప్రసారము నందున్నపుడు అనారోగ్యము, దుఃఖము, అపార్థములు మొదలగు దుష్ఫలములు గలుగును.

2. (1) కుజుడు నుండి లగ్నము వరకు గల బిందువులు = 83

83 × 7 లబ్ధము 21
-------- =
27 శేషము 14 (చిత్త)

(2) లగ్నము నుండి కుజుని వరకు గల బిందువులు = 307

307 × 7 లబ్ధము 79
---------- =
27 శేషము 16 (విశాఖ)

3. రాహువు కుజునితో కలిసి ఒకే రాశి యందున్నందు వలన కుజుని ఫలితములే యుండును. కాబట్టి జాతకునికి 21 మరియు 79 సంవత్సరముల ప్రాయమునందు పాపగ్రహములు చిత్త, విశాఖ నక్షత్ర ప్రసారము నందున్నపుడు పైన చెప్పబడిన పాపఫలములచే యిచ్చును.

4. శుభగ్రహ ఫలితములను పొందునపుడు లబ్ధము వలన పొందిన సంవత్సరములందు జాతకునికి గ్రహముల వలన శేషముతో పొందిన స్థిర నక్షత్ర ప్రసారము నందు సౌఖ్యము, సంతానము, వృత్తియందు అభివృద్ధి, జయము, కీర్తి, ఐశ్వర్యము మొదలగునవి సత్ఫలితములు గల్గును.

(1) లగ్నము నుండి గురుని వరకు గల బిందువులు = 173

173 × 7 లబ్ధము 44
---------- =
27 శేషము 23 (ధనిష్ఠ)

(2) గురుని లగాయితు లగ్నము వరకు గల బిందువులు = 221

221 × 7 లబ్ధము 57
---------- =
27 శేషము 8 (పుష్య)

జాతకునకు 44 మఱియు 57 సంవత్సరముల ప్రాయము నందు గురుడు ధనిష్ఠ, పుష్యమి నక్షత్ర ప్రసారము నందు పైన జెప్పబడిన సత్ఫలితముల నిచ్చును.

గృహసృష్టి

ముహూర్త, వాస్తు, నిర్మాణ భాగములు

Science of House Building in Ancient & Modern Theory

పూర్వార్థము – ముహూర్త, వాస్తు భాగములు

ముహూర్త భాగము:-

ఇందు భూగోళ, ఆకాశగోళ పరిస్థితులు, వాని నమూనాలు, గ్రహములు, నక్షత్రములు, వాని వివరములు, రాశులు, లగ్నములు, అవి యేర్పడు విధానములు, పంచాంగమును చూచు లక్షణము, లగ్న నిర్ణయము, లగ్న ప్రశంస, నిర్ణీత లగ్నకాల సాధన, ఏక వింశతి మహాదోషములు మొదలగునవి యిందు గలవు.

వాస్తు భాగము:-

ఇందు గృహారంభము చేయవలసిన కాలము, భూశోధన, వివిధ గృహనిర్మాణములు, వాస్తు సంగ్రహము, గృహగర్భ నిర్ణయము, శుభవర్గు పట్టికలు, శంకుస్థాపన, స్తంభ ప్రతిష్ఠ, ద్వార నిర్మాణము, కూప నిర్మాణము, జలనిక్షేప జాడలు తెలుసుకొను విధానము, వన లక్షణము, గృహప్రవేశము, 103 గృహవేధలు పద్యతాత్పర్యములతో అనేక విషయములు యిందు గలవు.

లిమ్ బైండు రూ. 90-00

ఉత్తరార్థము - నిర్మాణ భాగము

పునాది త్రవ్వకము మొదలు భవన నిర్మాణము పూర్తియగునంత వరకు జరుగు కంకర, యిటుక రాతిగోడ పనులు, లాదులు, కప్పులు, స్లాబులు, ప్లాస్టింగులు, ఫ్లోరింగులు, కఱ్ఱపనులు, రంగు పనులు, ప్రభుత్వ షెడ్యూల్సు, పనివాండ్ల, కూలీల వివరములు, యినుము, ఉక్కు, సిమెంటు రేకులు, జింకు రేకులు బరువు వివరణ పట్టికలు, బిల్డింగు ప్లానులు అనేకములు యిందు గలవు.

లిమ్ బైండు రూ. 75-00

Publishers
A.S. Rao & Co.,
Rama Krishna Santhi Samithi
5th Line, Nehru Nagar
GUNTUR - 1
Phone : 221861

దత్తనాడి

(సర్వజనుల భవిష్యత్ గ్రంథము)

ASTROLOGY FOR ALL

యోగప్రశంస

గ్రహముల కేంద్రత్రికోణ ఆధిపత్యముల వలనను. పరివర్తన, పరస్పర దృష్టులు, యుచ్చ, స్వక్షేత్ర, మిత్రక్షేత్రముల యందుండుట వలన విశేష బలవంతులై యోగ కారకులగుచున్నారు. ఒకటి కంటె నెక్కువ గ్రహముల కలయిక వలన యోగము ప్రాప్తించుచున్నది. నైసర్గిక పాపులగు కేంద్రాధిపతులు, నైసర్గిక శుభులగు కోణాధిపతులు కేంద్రములందుగాని లేక కోణములందు గాని, కలసి లేక విడిగా యున్నను అత్యంత రాజయోగము గలుగును. ఈగ్రహములకు కోణాధిపతులగు నైసర్గిక శుభగ్రహ సంబంధము యుత్తమము. వీరు పాపస్థానములందు కలసినను లేక విడిగా యున్నను అవయోగ మొసగుచున్నారు. కేంద్రాధిపతులగు నైసర్గిక శుభులు 3, 6, 8,12 స్థానాధిపతులతో యుతినొంది కేంద్ర కోణములందున్న యోగప్రదులగుచున్నరు. కోణాధిపతులగు నైసర్గక పాపులు 3-6-8-12 స్థానములందు పాపస్థానాధిపతుల యుతినొందిన యోగప్రదులగుచున్నారు. వీరి కలయిక విడిగా పాపస్థానములందున్న విశేషయోగము గలుగును.

చంద్రునకు సర్వగ్రహదృష్టి గల్గిన ఉత్తమ రాజయోగము ప్రాప్తించును. రాజ్యభావము సర్వగ్రహముల దృష్టినొందిన రాజయోగము గలుగును. ఏ భావమునకు పంచగ్రహముల దృష్టిగల్గినో ఆ భావసంబంధమగు రాజయోగము గలుగును. చంద్రునకు ద్వితీయ ద్వాదశస్థానములందు తారాగ్రహములన్నియు యుండ మంగళప్రదమగు రాజయోగము గలుగును. చంద్రునకు 6-7-8 స్థానము లందు నైసర్గిక శుభగ్రహములున్న అధికారప్రదమగు యోగము ప్రాప్తించును.

రాహుకేతువులు వీరున్న భావాధపతుల ననుసరించి ఆయాస్థితి సంబంధ రూపములగు ఫలముల ప్రభలముగా యిచ్చుచున్నారు. కాని కొన్ని భావములందు వీరు స్వతంత్రించి ఫలముల నొసగుచున్నారు. ద్వాదశ రాహువు అనేక యోగముల భంగపరచును. రవి గురులవలె రాహువు బహుపుత్ర యోగమిచ్చును. కేతువు యితర గ్రహముల వలన గలుగు యోగములకు ప్రతిబంధక గ్రహము. వ్యయభావగతుడగు కేతువు స్వతంత్రించి రాజయోగ మిచ్చును. రాహు కేతువుల కేంద్ర లేక కోణములందుండి, కేంద్ర త్రికోణాధిపతులతోను, త్రికోణ కేంద్రాధి

పతులతోను సంబంధమొంది రాజయోగ ప్రదులగుచున్నారు. ఆయా స్థానాధిపతులు యోగప్రదులైన రాహుకేతువులు యోగకారకులుగా యున్నను విశేష శుభులగుచున్నారు.

6-8-12 స్థానములందు నీచగ్రహములు; నీచనొందిన 6-8-12 స్థానాధిపతులు; కేంద్రములందున్న యుచ్చగ్రహములు; ఉచ్చనొందిన కేంద్రాధిపతులు శుభులగుచున్నారు. 6-8-12 స్థానములందున్న కేంద్రాధిపతులు అల్పయోగకారకులగుచున్నారు. 6-8-12 స్థానాధిపతులు కేంద్రవర్తులైన విశేషించి శుభఫలముల నివ్వగలరు.

స్వతస్సిద్ధ దోషము అనగా శుభగ్రహములకు కేంద్రాధిపత్యము, పాపగ్రహములకు కోణాధిపత్యము సంభవించినప్పుడు యీ గ్రహములకు 3-6-8-12 స్థానాధిపతుల సంబంధము ప్రాప్తించిన యోగకారకులగు చున్నారు. లగ్నాధిపతితో కూడిన త్రికోణాపతుల వలన పూర్ణయోగము గలుగదు. లగ్న షష్ఠాధిపత్యము గల గ్రహము. షష్ఠ సప్తమాధిపత్యము గల గ్రహము కోణాధిపతులు చతుర్థ దశమాధిపతులు కాగా వీరలకు త్రికోణాధిపతులు, తృతీయ, షష్ఠాధిపత్యములు గలవారై యోగప్రదులగు చున్నారు.

లగ్న, పంచమ, నవమాధిపతులును, నైసర్గిక పాపులైన చతర్ధ, సప్తమ దశమాధిపతులు ఆధిపత్యము వలన శుభులగుచున్నారు. తృతీయ, షష్ఠ, యేకాదశ స్థానాధిపతులును, నైసర్గిక శుభులైన చతుర్థ, సప్తమ, దశమాధిపతులు దృగ్యోగాధి సంబంధముచే పాపులైనపుడు పాపఫలములను, శుభులైనపుడు శుభఫలముల నిచ్చుటచే మిశ్రమ ఫలదాయినులుగా భావించబడుచున్నారు.

సూర్యచంద్రులు మినహా తారాగ్రహములైన కుజ, బుధ, గురు, శుక్ర, శనులకు రెండు భావములకు ఆధిపత్యము ప్రాప్తించుచున్నది. వీరియొక్క శుభాశుభత్వములు నిర్ణయించుటకు సమత్వము గలిగిన గ్రహము సమఫలముల కన్న విశేషించి పాపఫలముల నొసగుచున్నారు. మేషము లగ్నమైనప్పుడు లగ్నమునకు కుజుడును, ధనభావమునకు శుక్రుడును, భాగ్యస్థానమునకు గురుడును, రాజ్య భావమునకు, శనియు అధిపతులై సమత్వమునొంది క్రమముగా అష్టమ, సప్తమ, ద్వాదశ, యేకాదశ భావమునకు ఆధిపత్యము నొంది పాపులై విషమ ఫలముల నొసగుచున్నారు. కాని శనివిషయములో వ్యత్యాసము గలదు. ఈ క్రమము విచారించగా లగ్నాధిపతి శుభుడైనను, అష్టమాధిపత్యము గలుగుటచే పాపియై, సముడగుచూ లగ్నభావమునకు సమఫలములను, అష్టమభావమునకు విశేషించి పాపఫలముల నొసగుచున్నాడు. ఈక్రమమునే యితర గ్రహములకు గూడ విచారింపవలెను.

గ్రహములయొక్క ప్రాముఖ్యత వాని శుభ, పాపత్వములు వివిధ లగ్నముల యందు యీ క్రింది విధముగా యుండును.

వ.నెం.	లగ్నము	శుభులు	అతిశుభులు	పాపులు	అతిపాపులు
1	మేషము	గు-కు-చ	ర	శ శు	బు
2	వృషభము	శు	శ-బు	ర	చ కు గు
3	మిథునము	శు శ	బు	చ-గు	ర కు
4	కర్కాటకము	గు ర	కు-చ	శు	బు శ
5	సింహము	గు చ	కు-ర	శు బు	శ
6	కన్య	శ	కు-బు	గు ర	చ కు
7	తుల	బు-శు	శ	చ కు	ర గు
8	వృశ్చికము	ర-కు	చ-గు	శ	శు బు
9	ధనుస్సు	కు-చ	ర-గు	బు శ	శు
10	మకరము	బు	శు-శ	కు ర	చ గు
11	కుంభము	బు-శ	శు	కు చ గు	ర
12	మీనము	ర	కు-చ-గు	బు	శ శు

సర్వభోగముల నొసగునది రాజయోగము. ఉన్నతాధికారము. అమాత్య పదవి, ముద్రాధికారము. అధ్యసత్వము మొదలగునవి రాజయోగములగును. ఈ యోగముల తారతమ్యత జననకాల గ్రహస్థితి ననుసరించి నిర్ణయించవలెను. గ్రహముల సంబంధములు యోగములకు మూలము. గ్రహములు యుతినొందుట యొక రాశియందు గ్రహములు కలసియుండుట; పరివర్తన. పరస్పర వీక్షణ. నక్షత్ర పరివర్తన, పరస్పర కేంద్ర లేక కోణము లందలి స్థితి గ్రహములకు ప్రాప్తించు శుభత్వము వీని వలన యోగములు గలుగుచున్నవి. ఏ గ్రహమునకు శుభత్వ మెక్కువ ప్రాప్తించునో ఆ గ్రహదశాభుక్తులందు సహజముగా ఆయా గ్రహకార కత్వమగు యోగములు ప్రాప్తించును.

ఈ యోగప్రభావము వాని గ్రహముల బలాబలములపై ఆధారపడి యుండును. గ్రహబలములను (1) షడ్బలసాధన (2) సప్తమవర్గజ బలసాధనల వలన గ్రహించవలెను. మిత్రక్షేత్ర. హోర. ద్రేక్కాణ. సప్తాంశ. నవాంశ. ద్వాదశాంశ త్రిశాంశలచే గ్రహింపబడిన గ్రహబలము సప్తమవర్గజ బలసాధనయగును. ఈ సాధన ఒక్కొక్కప్పుడు వాని స్వాభావిక గుణములచే శక్తివంతముగనే గోచరించు చుండును. కాని యిట్టి యోగముల యందు గ్రహముల యొక్క నిజశక్తిని గ్రహించుటకు షడ్బలసాధనమే ఉత్తమము. సామాన్య పద్ధతిలో విచారించునపుడు సప్తవర్గజ బల సాధన వలన గ్రహించవచ్చును.

ఇక రెండవది గ్రహముల యొక్క స్థానబలము. గ్రహములు వాని స్థానములయందు యెక్కువ భాగల నతిక్రమించిన కొలది వాని స్వశక్తిని గోల్పోవు చుండును. రాశి మధ్యభాగము నందున్నపుడు పూర్ణఫలము లొసగును. వాని

సందులయందు గ్రహములు శక్తిహీనమై ఒక్కొక్కప్పుడు దుష్ఫలముల నొసగు చుండును. కాన యోగఫలములు విచారించునపుడు గ్రహముల బలాధిక్యతను గ్రహించుటకు భావస్ఫుటము గూడ అవసరము.

యోగప్రభావము గ్రహశక్తపై ఆధారపడి యుండుటచే వాని బలాబలములను చక్కగా పరికించి ఫలములను నిరూపించవలెను.

గ్రహ యోగములు

1. సామ్రాజ్యయోగము

షష్ట షష్ఠమ స్థానాధిపతులు నీచరాశులయందున్నను లేక నీచరాశ్యాధి పతులు నీచరాశులలో యున్నను జాతకుడు ఐశ్వర్యశాలియగును. దశమస్థానము అనగా కర్మస్థానమందు నాలుగు గ్రహములున్నను లేక వానివీక్షణము గలిగి యున్నను జాతకునికి సామ్రాజ్య యోగము పట్టును.

2. సన్యాసియోగము

చంద్రునికి దశమస్థానమందు బుధ గురు శుక్రులుండిన జాతకుడు రాజై పుట్టినను సన్యాసియగును.

3. భూపతి-యోగము

జన్మలగ్నము స్థిరలగ్నమై యందు శుక్రున్నను లేక చర లగ్నమై కేంద్రములో శుక్రుడున్నను. లేక ఉభయరాశయై త్రికోణములో శుక్రుడున్నను జాతకుడు దుర్గాధినాథుడగును. చంద్ర గురు శుక్ర బుధులు కేంద్ర స్థానముల యందున్న జాతకునికి విద్యా ధన శుభములను శాస్త్రపాండిత్యము విశేషముగా లభించును.

4. మండలాధిపాదియోగము

కర్కాటకరాశియందు గురుడు. కుంభరాశియందు శని యున్నచో క్షత్రియుడైన చక్రవర్తియును. యితరుడైన మండలాధిపతియు నగును. లగ్నములో రెండు గ్రహములు యుచ్ఛ క్షేత్రములో నున్న సామంతరాజగుటయు. మూడుండిన ప్రధానుడును. నాల్గుండిన. సమ్రాట్టును. ఐదున్న లోకనాయకుడగును.

5. రాహుతుంగయోగము

సింహ వృషభ కన్య కర్కాటకరాశులలో రాహువున్న రాజాధిరాజగుటయే గాక అశ్వరథ పదాతి పర్గాది చతురంగసేనలు గలవాడై చక్రవర్తియగును.

6. అసముద్రక్షితీశయోగము

దశమస్థానమున చంద్రుడును. ద్వితీయస్థానమున గురుశుక్రులును. తృతీయ స్థానమున సూర్య రాహువులును. ఏకాదశస్థానమందు శని బుధులుండిరేని జాతకునికి రాజ్యలాభము తప్పక గలుగును.

7. భాస్కర యోగము

సూర్యరాశికి రెండవస్థానమందు బుధుడును. దానికి యేకాదశస్థానములో చంద్రుడును. చంద్రునకు త్రికోణములో గురుడున్న యెడల నది భాస్కర యోగమగును. యీ జాతకుడు ప్రభుతుల్యుడును. శాస్త్రవేత్తయు. రూపవంతుడు.

సంగీత నాట్య కవిత్వ గణితములందు నేర్పరియు, ధీరుడును, సమర్థుడును అగును.

8-9 చంద్రయోగము

1. అన్ని గ్రహములు 1-3-5-7-9-11 స్థానముల యందున్న చంద్రయోగ మగును.

2. చంద్రుడున్న రాశికి మూడవస్థానమందు అంగారకుడు, దీనికి ద్వాదశ స్థానమందు శనియు, దీనికి సప్తమస్థానమందు శుక్రుడు, నతనికి సప్తమ స్థానమునందు గురుడున్నచో నది చంద్రయోగము. ఈ యోగజాతకుడు సదాచార వంతుడై రాజుగనో లేక రాజతుల్యుడుగనో యుండి చిత్రవిచిత్ర భూషణాదులతో విరసిల్లుచు రెండవ మన్మధునివలె తేజరిల్లు చుండును.

10. మరుద్యోగము

శుభగ్రహమునకు త్రికోణమందు గురుడు, నతనికి పంచమస్థానమందు చంద్రుడు, నతనికి కేంద్రములో సూర్యుడున్న యెడల మరుద్యోగము. ఈ యోగ జాతకుడు వాగ్మి విశాల హృదయుడును స్థూలాకృతి, శాస్త్రవేత్త, క్రయ విక్రయ వ్యవహారములందు నేర్పరి, రాజు నగును; లేదా రాజతుల్యుడుగానైనను యగును.

11. సామాన్య రాజయోగము

దశమస్థానమైన కర్మరాశిపతి ధర్మరాశియైన నవమరాశియందును దానిపతియే దేని శుభరాశియందుండి నీచ శత్రు మూఢస్థానములను పొంద కుండిన రాజయోగము. భాగ్యరాజ్యాధిపతులు అనగా నవమ దశమాధిపతులు మిత్రులైన రాజయోగము. చరరాశులు కేంద్రములై వానిలో నాలుగు గ్రహములు యుచ్చయందున్న జాతకుడు నైదు లేక ఆరు దేశములకు పాలకుడగును.

దశమ పంచమాధిపతులు గూడినచో రాజయోగము. చతుర్థ దశమ రాశ్యాధిపతులు కలసిన రాజయోగము. దశమరాశ్యాధిపతి సప్తమ రాశ్యాధిపతితో కలసిన స్త్రీలాభ స్త్రీ భోగములు గలుగును. వీరిరువురికిని స్థానపరివర్తనమైన రాజయోగము.

12. ద్వాదశయోగము

లగ్నాధిపతియు ధనాధిపతి కలసి యొక స్థానమందున్న జాతకునికి విశేష ధనార్జన గలుగును. ద్వితీయ తృతీయాధిపతులు కలసిన రాజోద్యోగము జేయును. తృతీయ చతుర్థాధిపతులు కలసిన సేనాధిపతి యగును. చతుర్థ పంచమాధిపతులు కలసిన మంత్రి యగును. పంచమ షష్టాధిపతులు కలసిన దారుణమగు కర్మలు జేయును. షష్ట సప్తమాధిపతులు కలసిన రాజయోగము గలుగును. సప్తమ అష్టమా ధిపతులు కలసిన కళత్రము నశించును. అష్టమ భాగ్యాధిపతులు కలసిన భాగ్య హీనుడగును. భాగ్యరాజ్యాధిపతులు కలసిన రాజయోగము. రాజ్య లాభాధిపతులు కలసిన భూ లాభము గలుగును. లాభ వ్యయాధిపతులు కలసిన ఋణము జేసి జీవించును. లగ్న వ్యయాధిపతులు కలసిన జాతకుడు దరిద్రుడగును.

—•

13. చంద్రమంగళ యోగము

చంద్రునకు కేంద్రమునందు కుజాదున్నను, చంద్రుడు కుజునితో కలసి యున్నను, చంద్రమంగళయోగము. ఈ జాతకుడు నీచవృత్తిచే భాగ్యవంతుడుగను, బంధువిరోధిగను, తల్లి యందు ద్వేషము గలవాడుగను అగును.

14-15 గజయోగము

1. సప్తమస్థానాధిపతి యేకాదశస్థానమున చంద్రునితో కలసియుండి యేకాదశ స్థానాధిపతితో చూడబడుచున్న గజయోగమగును.

2. బుధ శుక్రులు లగ్నమందుగాని, చతుర్థస్థానమునందుగాని యున్నను, తృతీయస్థానమందు రాహువును నవమ పంచమస్థానములలో గురుడును యున్న యెడల గజయోగమగును. ఈ యోగజాతకుడు సుఖజీవియై జన్మాంతము వరకు పశువులు, గుఱ్ఱములు, యేనుగుల పై అధికారము పొందియుండు వాడగును.

16.పుష్టియోగము

లగ్నమునకు సప్తమస్థానమున శనియు, చంద్రునకు ఆరవ స్థానమందు సూర్యుడును, లగ్నమందు చంద్రుడును యున్నయెడల పుష్టియోగము. ఇందుజాతకుడు భూపాలుడుగనో లేక బంధుప్రియుడుగనో లేక నగరాధిపతిగనో లేక గ్రామాధిపతిగనో యగును. ఈ యోగము జననాదిగా యిరువది సంవత్సరముల పిమ్మట లభించును.

17-18 చక్రయోగము

1. మేషరాశి లాభస్థానమై అందు రవియును, కర్కాటకరాశి ద్వితీయ స్థానమై అందు గురుడును, దశమస్థానమందు శుక్రుడును యున్నపుడు అనగా మిథునరాశి జన్మలగ్నమై యుండగా చక్రయోగమగును.

2. దశమస్థానమందు రాహువు, లగ్నస్థానమందు దశమాధిపతియు, నవమస్థానమునందు లగ్నాధిపతియున్న చక్రయోగము. ఇందు జాతకుడు 21 సంవత్సరములపైన దేశాధిపతియైనను, సేనాధిపతియైనను, రాజపండితుడైనను అగును.

19. నాగయోగము

స్వనవాంశను పొందిన దశమాధిపతి లగ్నాధిపతితో కూడి లగ్నమందున్న నాగయోగము. ఇందు జాతకుడు విద్య, వినయ, సంపద రాజమన్నన, ధనవంతుడగును.

20. భేరీయోగము

లాభస్థానాధిపతి తన పరమోచ్చను పొందిధనరాశియందు ఆ రాశినాధునితో కలసియున్న భేరీయోగము. ఇందు జాతకునికి 36 సంవత్సరముల పైన నాలుగు సంవత్సరములు వాద్య ఘోషారవములతో గూడిన గజాశ్వములు వాహనసమూహ సుఖమనుభవించును.

21. శ్రీభద్రయోగము

నవమస్థానాధిపతి చంద్రుడున్న రాశికి నవమస్థానము పొందిన శ్రీభద్రయోగము. ఇందు జాతకుడు భూపాలుడైనను లేక పుణ్యకృత్యములు జేయు

వాడైనను లేక యోగియైనను నగును. యీ యోగము జాతకునికి 15 సంవత్సరముల పిమ్మట 5 సంవత్సరములు జరుగును.

22. పర్వతయోగము

లగ్నాధిపతియున్న రాశినాథుడు కేంద్ర త్రికోణముల యందున్నను లేక మూల త్రికోణమందు గాని లేక స్వక్షేత్రమందున్న పర్వతయోగము. ఇందు జాతకుడు 35 సంవత్సరముల పిమ్మట గ్రామాధిపతియైనను, నగరాధిపతియైనను లోక ప్రసిద్ధుడు గ నగును.

23. చతుర్ముఖయోగము

భాగ్యవానికి కేంద్రస్థానముల యందు గురుడును లాభస్థానమునకు కేంద్రముల యందు శుక్రుడును నొకరి స్థానములో నొకరును అనగా ధనుస్సు మీనములలో శుక్రుడు, వృషభ తులలయందు గురుడును యున్న యెడల జాతకునికి దేవ బ్రాహ్మణ భక్తి, తపస్సు, జయము, ధనలాభము, అధికార గౌరవము, భూలాభము, మృష్టాన్న భోజనము మొదలగునవి తొమ్మిది సంవత్సరము ల పిదప గలుగును

24-25. విష్ణుయోగము

1. నవమ రాశ్యాధిపతియును నవాంశాధిపతియును, దశమాధిపతియును, ద్వితీయ స్థానమందు నవమాధిపతితో కలసియున్న విష్ణుయోగమగును.

2. నవమాంశను పొందిన దశమాధిపతి ద్వితీయాధిపతితో గూడి భాగ్యాధి పతితో కలసియున్న యెడల జాతకుడు భోగభాగ్యములు, వినోదగోష్టి, విష్ణుభక్తి, జనులచే గౌరవింపబడువారును, రసికుడును, నిరోగియు నగును.

26. చామరయోగము

చతుర్థస్థానాధిపతి తన యుచ్ఛక్షేత్రమును పొంది ఆ యుచ్ఛ రాశ్యాధిపతి దశమ కేంద్రమందుండి, లగ్నాధిపతి నవమస్థానమును పొందియుండగా జనించిన వానికి రాజపూజ్యత, సేనాధిపత్యము, సర్వజన పూజ్యత, సంపద, వాక్చాతుర్యము, విద్య, ఆధిపత్యము మొదలగునవి గలుగును.

27. శారదాయోగము

వర్గోత్తమాంశను పొందిన లగ్నాధిపతి శుభగ్రహయుక్తుడై లాభాధిపతిచే వీక్షింపబడిన జనించినవానికి 18 సం॥ల పిమ్మట 15 సం॥లు గొప్పసుఖము, అధికారము, శూరత్వము, ధర్మము, సంపద మొదలగునవి గలుగును.

28. మృదంగయోగము

లాభస్థానాధిపతి తన పరమోచ్ఛస్థానము నందుండి శుక్రునితో కలసి యుండగ యుచ్ఛరాశ్యాధిపతి కేంద్రస్థానమును పొందిన యెడల జాతకుడు 18 సం॥ల పిదప 9 సంవత్సరములు గొప్ప అధికారిగా గాని, గ్రామాధిపతిగా గాని, ధనవంతుడుగా గాని నగును.

29. గౌరీయోగము

దశమాధిపతి స్వనవాంశను పొంది స్వక్షేత్రగతుడై దశమస్థానమందు లగ్నాధిపతితో కలసిన జాతకునికి 30 సం॥ల పిదప 12 సంవత్సరముల వరకు కీర్తి, ఆధిక్యత, సత్కర్మలు, భోగము, బ్రాహ్మణులచే సత్కరింపబడువాడునగును.

30. లక్ష్మియోగము

భాగ్యరాశ్యాధిపతి స్వనవాంశను పొందియుండగా ఆ అంశనాథుడు భాగ్యస్థానమందు యుచ్చుడై పంచమాధిపతితో కలసియున్న జాతకుడు రాజవంశజు డయ్యెనేని రాజగును. శ్రీమంతుడు గొప్ప రాజ్యము గలవాడగును.

31. భారతీయోగము

లాభాధిపతియున్న నవాంశాధిపతి యుచ్చుడై లాభస్థానమందు భాగ్యాధిపతితో కలిసి యున్నపుడు జనించిన జాతకుడు కీర్తివ్యాపకుడును, విజయ వంతుడును, సుగుణుడును, బ్రాహ్మణవిశ్వాసియు, సుభాషియు, నిర్మల మానసుడై 40 సం॥ల పిదప 8 సంవత్సరములు వరకుండును.

32. కలానిధియోగము

ద్వితీయ నవమాధిపతులు కలసి సప్తమస్థానమందును, సప్తమాధి పతివ్యయ స్థానమందును తన యుచ్చను పొందియుండగా అట్టి వ్యయాధిపతి గురువుతో కలిసి భాగ్యస్థానమందుండగ జనించిన జాతకుడు సంపద, ధర్మ బుద్ధియు, ప్రసిద్ధి, దేశాధికారియై యుండును.

33. ఇంద్రయోగము

లగ్నాధిపతి లాభస్థానమందును, లాభాధిపతి లగ్నమునందును, ధనాధిపతి దశమందును, దశమాధిపతి ధనస్థానమునను యిట్లు పరవర్తనులై యుండగ జనించిన జాతకునికి సుందర శరీరము, కీర్తి, మధురవాక్కు, దుర్గాధిపత్యము, ధర్మకార్యములు, రాజసన్మానము మొదలగునవి 36 సం॥ల పిదప 8 సంవత్సరముల నుభవించును.

34. మదనయోగము

రాజ్యాధిపతి లగ్నమందు శుక్రునితో కలసి యుండగా లాభాధిపతి లాభమందు యుచ్చను పొందియున్న యెడల జన్మించిన జాతకుడు 20ల పిదప 8 సంవత్సరములు అధికారుల వద్ద మంత్రియై విశేష పరిశీలుడై, సుందరాకారుడై యుండును.

35. మేఘయోగము

గురునకు తృతీయమున శుక్రుడును, శుక్రునకు నవమస్థానమున రవియు, దశమాధిపతి చతుర్థ కేంద్రమందు యుండగా జన్మించిన జాతకునికి మంత్రిత్వమైనను గ్రామాధికారియైనను, పురాధికారియైనను, విశేష సుఖవంతుడై 27 సం॥ల పిమ్మట 3 సంవత్సరములుండును.

36. విభావసుయోగము

కుజుడు స్వక్షేత్రమునుగాని దశమకేంద్రమును గాని పొందియుండి రవిధన స్థానమందు యుచ్చను పొందియుండగా గురువు భాగ్యస్థానమందు చంద్రునితో కలసి యున్న యెడల జనించిన జాతకునికి కీర్తి, లాభము, ధనప్రాప్తి, సౌఖ్యము గలుగును. యీ యోగమున 14 సం॥ల పైన 8 సంవత్సరములు అధిపత్యము, సన్మానము, పశువృద్ధి జరుగును.

ఖండత్రయ వివరము

మీనరాశి మొదలు మిధునరాశి వరకు వానియందు గల బిందువులను మొత్తము జేసిన ప్రథమ ఖండమనబడును. కర్కాటము నుండి తులారాశి వరకు గల బిందువులు మొత్తము ద్వితీయ ఖండమనబడును. వృశ్చికమునుండి కుంభము వరకు గల బిందువులు తృతీయ ఖండమనబడును. 6-8-12 స్థానములయందున్న బిందువులను వదలి తక్కిన రాశుల యందుగల బిందువులనే తీసుకొని ఖండ త్రయము చేయవలెను. ఇందు పాపగ్రహము లెక్కువయున్న జాతకునకు కష్ట ఫలము, శుభగ్రహములు యెక్కువయున్న శుభఫలము. పాపులు శుభులు సమాన ముగా యున్న మిశ్రమఫలము గలుగును.

37. డమరుకయోగము

ప్రథమ తృతీయ ఖండబిందువులు అధికమై మధ్యఖండబిందువులు లోపించిన డమరుక యోగమనబడును. ఈ జాతకుడు పూర్వ అంత్య వయస్సునందు మిక్కలి సుఖియై మధ్యమ వయస్సునందు శ్రమించును.

38. కాహళయోగము

మొదటిఖండ బిందువులు స్వల్పమై, మధ్యఖండ బిందువులు అధికమై, దీని కంటె అంత్యఖండ బిందువులు అధికములైనకాహళయోగము. యీ జాతకుడు ఆది యందు స్వల్పసుఖము, మధ్యకాలమున మధ్యమ సుఖము, అంత్యమున అధికార సుఖమనుభవించును.

39. వీణాయోగము

ప్రథమఖండ బిందువులు అధికమై, మధ్యఖండ బింధువులు తక్కువై వీటి కంటె అంత్యఖండ బిందువులు మరీతక్కువైన వీణాయోగము. యీ జాతకునికి ఆదియందు సంపద, మధ్యవయస్సునందు స్వల్పసుఖము, అంత్యమందు సామాన్య సుఖ మనుభవించును.

40. సర్వాంగయోగము

మూడు ఖండముల యందు బిందువులు సమముగా యున్న సర్వాంగయోగము దీనియందు జన్మించిన జాతకునికి అన్ని విధములగు సౌఖ్యములు గలుగును.

41. గురుచంద్ర యోగము

గురుడును, చంద్రుడును, పరస్పరము నొకరి క్షేత్రమున మరియొకరున్న గురుచంద్రయోగ మగును. యీ యోగము వలన మహాశుభత్వము గలుగును.

42-43 జీవయోగము

1. 2-5 స్థానములందు శుభగ్రహములును, 6వ స్థానమందు యితర పాపగ్రహములును, కేంద్రస్థానమందు శుభగ్రహములును, వ్యయస్థానమున పాప గ్రహములున్న జీవయోగమగును.

2. గురునకు సప్తమస్థానమందు చంద్రుడున్నను లేక యిద్దరు కలసియున్నను జీవయోగమగును. యీ యోగజాతకుడు అనేక వైభవములు పొందు

వాడుగను, గుణవంతుడుగను, రాజపూజితుడుగను, అనేక స్త్రీల భోగము గలవాడుగను, దానశీలుడుగను, దీర్ఘాయుష్మంతుడుగను యుండును.

44. దోలాయోగము

మీన, మేష, ధనుస్సు యీ మూడు రాశులందును గ్రహములున్న దోలా యోగమగును. యీ రాశులలో నొకటి కేంద్రస్థానమై అందు పాపదృష్టి సంబంధము లేని గురుడు యున్నపుడు యీ యోగము ప్రబలమై అధిక శుభఫలము నిచ్చును. యీ యోగ జాతకుడు సన్మానములచేతను, దానధర్మ గుణములతోను ప్రసిద్ధి గాంచును. కళాజ్ఞానమును, సంగీత నృత్యాదులందు కుశలతయు, మంత్రి శ్రేష్ఠుడుగను, ప్రధానమంత్రిగను అగును.

45. కుబేరయోగము

కన్యారాశియందు రాహు, శుక్ర, కుజ, శనులుండగా బుట్టిన జాతకుడు కుబేరుని యంత అధికధనము గలవాడగును.

46. బుధాదిత్య యోగము

మేషమునందుగాని, సింహమునందుగాని రవి బుధులు కలసియున్న బుధాదిత్యయోగమగును. యీ యోగము జాతకుని సాధుగుణము గలవానిగను, అనేకమందిని పోషించు వానిగను, దీర్ఘాయువు, బలముగల సంపన్నునిగా జేయును.

47-48. వజ్రయోగము

1. లగ్న, సప్తమస్థానములందు శుభగ్రహములును, చతుర్థ, దశమస్థానము లందు పాపగ్రహములున్న వజ్రయోగమగును. ఈ యోగ జాతకుని జీవితకాలములో మొదటి భాగమునందు శాంతి, సౌఖ్యము, భాగ్యములతో గూడుకొనియుండును. మధ్య భాగమునందు దరిద్రునిగను కామక్రోధములతో గూడుకొన్న వానినిగాజేయును.

2. 1-4-12 స్థానములందు శుభగ్రహములును, త్రికోణస్థానములందు పాపగ్రహములను, పాపక్షేత్రమునందు గురుడును యున్న వజ్రయోగమగును. ఈ యోగజాతకుడు కులశ్రేష్ఠుడును, యెల్లపుడు విజయము పొందువాడును, సేవకులను పోషించు వాడును, అన్ని విధములైన సామగ్రులు గలవాడును అగును.

49. శుక్రయోగము

దశమస్థానమందు పాపగ్రహములును, పంచమస్థానమందు శుభగ్రహము లును, పంచమస్థానాధిపతి పాపగ్రహములతో గూడియుండగా లేక పంచమ స్థానమునందు మిత్రగ్రహదృష్టిని పొందుచున్న రవి, కుజాలున్నను శుక్ర యోగమగును. ఈ యోగజాతకుడు సుఖవంతుడును, ధనవంతుడును, జీవిత మధ్య కాలమున సామాన్యమైన సౌఖ్యమును పొందువాడును, వృద్ధదశలో మహా సుఖమును అనుభవించు వాడును అగును.

50-51. నలయోగము

1. గ్రహములన్నియు ద్విస్వభావరాశుల యందున్నపుడు నలయోగ మగును.

2. పాపగ్రహక్షేత్రమునందు చంద్రుడును, శుభగ్రహ క్షేత్రములందు కుజరవులును, లగ్నాధిపతి పాపియై శత్రుక్షేత్రమునందును, కేంద్రస్థానములందు

శుభగ్రహములును యున్నపుడు నలయోగమగును. ఈ యోగ జాతకుడు కీర్తి మంతుడు,ధర్మపరుడు, నరపతియు, భోగి, బహు సంతానము గలవాడును అగును.

52. మహానన్ద యోగము

త్రికోణ స్థానములందు గాని, కేంద్రస్థానములందు గాని; యేకాదశ స్థానము నందు గాని యుచ్చగ్రహములుండి, పంచమ స్థానము నందు పాప గ్రహములును, త్రికోణ స్థానములందు శుభగ్రహములున్నను మహానన్దయోగమగును. ఈ యోగ జాతకుడు గౌరవప్రదుడును, ధనాఢ్యుడును, సుఖవంతుడును, యెల్లప్పుడు విజయము గాంచువాడును, పుత్రపౌత్రాభివృద్ధి గలవాడును అగును.

53-57 మాలవ్యాధి పంచ యోగములు

శుక్రుడు, కుజుడు, శని, గురుడు, బుధుడు యీ గ్రహములు నాలుగు కేంద్రస్థానములలో నుండగా అవి ఆయా గ్రహములకు స్వక్షేత్రములుగా గాని, యుచ్చస్థానములుగా గానియై యున్నప్పుడు ఆ విధముగా

1. శుక్రుడు యున్నపుడు మాలవ్యయోగమును; 2. కుజుడు యున్నపుడు రుచకయోగమును; 3. శనియున్నపుడు శశకయోగమును; 4. గురుడున్నపుడు హంసయోగమును; 5. బుధుడున్నపుడు భద్రయోగమును ఆగును. యీ యోగ జాతకులు మహాపురుషులు, కులాధికులై గొప్ప కీర్తి గలవారగును.

58. అధియోగము

చంద్రునకు శుభగ్రహములు 6-7-8 రాశులలో యున్నపుడు అధియోగ మగును. అట్టి శుభగ్రహములు పూర్ణబలముతో గూడినవారైనపుడు యీ యోగ జాతకుడు భూపాలకుడగును. మధ్యబలముతో గూడియున్న మంత్రియగును. మిక్కిలి తక్కువ బలము గలవారైన సేనానాయకుడగును.

59. మహాదధి యోగము

తుల, మకర, మేష, కర్కాటక రాశులందు అభిముఖముగా నాలుగు రాశులందు అన్ని గ్రహములున్నపుడు మహాదధియోగమగును. యీ యోగ జాతకుడు ఇంద్రునితో సమానమైన శ్రేష్ఠుడగును.

60. సింహాసన యోగము

కన్య, మీన, వృషభ, వృశ్చికక్షేత్రములందు అన్ని గ్రహములున్నపుడు ఆధిపత్యమును, కీర్తిని గలిగించును. ధనుస్సు, మిధున, కుంభ, సింహక్షేత్రములందు అన్ని గ్రహములున్నపుడు రాజపదవినిచ్చును. ఇట్టిసింహాసన యోగ జాతకుడు బలవంతుడై భూపాలకుడుగాను, బలీయమైన యేనుగులు, గుఱ్ఱములు మొదలగు సైన్యముతో కిరీటమును ధరించువాడుగా నుండును.

61. లగ్నాధియోగము

లగ్నస్థానము నుండి 7-8 స్థానములందు పాపగ్రహదృష్టి లేకుండి శుభ గ్రహములున్నపుడును, 4వ స్థానమందు పాపగ్రహ సంబంధము లేనపుడును లగ్నాధియోగమగును. ఇట్టి యోగజాతకుడు విద్యా వినయములు గలవాడును, శక్తి పరుడును, శాస్త్రగ్రంథములు రచించువాడును, ధనమార్జించువాడును, మంచి గుణములు గలవాడు నగును.

62. విపరీత యోగము

అష్టమాధిపతి షష్ఠ వ్యయస్థానముల యందుండుట, షష్ఠాధిపతి అష్టయ వ్యయస్థానములలో నొకదాని యందుండుట, వ్యయాధిపతి అష్టమ షష్ఠస్థానములలో నొకదాని యందుండుట, వీనికి యితర గ్రహవీక్షణాది సంబంధములు లేక యుండుట లేక నా అధిపతులకు ఆ స్థానములలో యితర గ్రహసంబంధ వీక్షణాదులు శూన్యమై యున్నపుడును, విపరీతయోగమగును. అట్టి విపరీతయోగ జాతకుడు రాజును, వైభవమును గలవాడును అగును.

63. శంఖయోగము

పంచమ షష్ఠాధిపతులు అన్యోన్య కేంద్రములందు స్థిరమై లగ్నాధిపతి బలవంతుడై యున్నను; లగ్నరాజ్యాధిపతులు చతుర్థస్థానముల యందుండి భాగ్యాధిపతి బలవంతుడై యున్నను శంఖయోగమగును. ఈ యోగ జాతకుడు భోగములనను భవించువాడును, దయాళుడును, భార్యా పుత్రులు ధన భూములు గలవాడును, పుణ్య కార్యములు జేయువాడును, శాస్త్రములు దెలిసినవాడును, సాధు క్రియలు గలవాడును, యెనుబది సంవత్సరములు ఆయుర్దాయము గలవాడును అగును.

64. శ్రీనాధయోగము

సప్తమాధిపతి యుచ్చస్థానమైన దశమస్థానమునందుండి దశమాధిపతి భాగ్యాధిపతితో గలిసియున్న శ్రీనాధయోగమగును. ఈ యోగజాతకుడు ఇంద్రునితో సమానుడగు రాజుగానుండును.

65. గజకేసరీ యోగము

చంద్రునికి కేంద్రస్థితిలో గురుడున్న యెడలను: పంచమస్థానమునకును, అస్తంగత నీచస్థితులు లేని చంద్రునకును బుధదృష్టి గలిగినపుడు గజ కేసరియోగమగును. ఈ యోగజాతకుడు, తేజోవంతుడు, ధనవంతుడు, గుణవంతుడు రాజాను గ్రహము గలవాడగును.

66-67. అమలాయోగము

1. జన్మలగ్నమందును, చంద్రుడున్న స్థానమందును శుభగ్రహములున్న అమలాయోగ మగును.

2. జన్మలగ్నము నుండి దశమస్థానమందు శుభగ్రహములున్న అమలాయోగమగును. ఈ యోగజాతకుడు జీవితాంతము వరకు సంపత్తు సుఖములను, శాశ్వత కీర్తిని, మహాభోగమును బడయువాడుగను, గుణవంతుడుగను, బంధువుల కిష్టుడుగను, రాజపూజ్యుడుగను యుండును.

68. నందయోగము

రాశియొకటికి రెండు గ్రహముల వంతున మూడు రాశులయందుండుట, నొక్కొక్క గ్రహము వంతున మూడురాశుల యందు గ్రహములుండుట నందయోగమగును. ఈ యోగజాతకుడు దీర్ఘాయువును, ప్రసిద్ధిని, రాజపూజితమును పొందును.

69. శ్రీనందయోగము

మీనరాశియందు చంద్ర శుక్రులును, కర్కాటకమ నందు గురుడును, తృతీయ, యేకాదశస్థానములందు పాపగ్రహములున్న శ్రీనందయోగమగును. ఈ

యోగజాతకునకు యశస్సు, ధనము, సుఖము, భోగము శాంతము, శ్రేష్టగుణము, మంత్రోపాసన యందిచ్ఛయు గలుగును.

70. యుగయోగము

రెండు స్థానములలో సమస్తగ్రహములుండుట యుగయోగమగును. ఈ యోగజాతకుడు సంతోషము లేనివాడును, లజ్జ లేకుండువాడును, మూర్ఖుడును, నిరాధారముగా తోసినట్లు వాదించువాడును, పుత్రులతోను, ధర్మకర్మలతోను, అన్ని విధముల యెడబాటు గలవాడును అగును.

71. శూలయోగము

మూడు స్థానములలో గ్రహములన్నియు యిమిడియున్న శూలయోగ మగును. ఈ యోగజాతకుడు దరిద్రుడును, క్రూరుడును, స్వతంత్రుడును, యుద్ధ వాద తత్పరుడును, శూరుడును, అగును.

72. కేదారయోగము

గ్రహములన్నియు నాలుగు స్థానములలో యిమిడియున్న కేదార యోగ మగును. యీ యోగజాతకుడు సత్యధర్మము గలవాడును, ధనవంతుడును వినయము గల వాడును, అధికముగా కృషిజేయువాడును, యితరులను ఆదరముతో జూచు వాడును, పరోపకారియును, గౌరవ మర్యాదలు గలవాడును, ధీరుడును అగును.

73. పాశయోగము

గ్రహములన్నియు యైదుస్థానములలో యున్న పాశయోగమగును. యీ యోగ జాతకుడు దీనాకారుడును, దుఃఖితుడును, దంభమును, గర్వమును గల వాడును, చెడ్డకార్యములు జేయుచు బంధింప బడువాడును, వివిధ రీతుల ధనము తెచ్చుకును వాడును, అరణ్యములందు ప్రీతిగలవాడును అగును.

74. దామినీయోగము

గ్రహములన్నియు ఆరుస్థానములలో యున్నపుడు దామినీయోగమగును. యీ యోగజాతకుడు ఆనంద సౌఖ్యములతో గూడుకొని యున్నవాడును, మంచి ధైర్యము గలవాడును, విద్యావంతుడును, అలంకారాది ధనముతో పుష్టిగలవాడును, శీలవంతుడును, ఉదారుడును, మంచి బుద్ధిగలవాడును అగును.

75. షట్ఛూన్యయోగము

వరుసగా ఆరురాశుల యందు గ్రహములుండి మిగిలిన ఆరురాశుల యందు గ్రహములు లేకున్న షట్శూన్యయోగమగుచూ రాజతుల్య ఫలము నిచ్చును.

76. ధ్వజయోగము

మేష, వృషభ, ధనుస్సు, మీనరాశులయందు సర్వగ్రహములున్నందున ధ్వజయోగ మగును. యీ యోగజాతకుడు విజయ దండయాత్రలతో రాజప్రాప్తి గల వాడగును.

77. పృథ్వీధరయోగము

కన్య, కుంభ, మకర, మీన, వృషభ, సింహక్షేత్రములందు గ్రహము లన్నియు యున్న పృథ్వీధర యోగమగును. యీ యోగజాతకుడు రాజు కంటె అధిక సుఖము పొందువాడగును.

78. రాజహంస యోగము

కుంభ. మీన. మిధున. ధనుస్సు. తులాస్థానములందు గ్రహములున్న రాజహంస యోగమగును. యీ యోగ జాతకుడు రాజటీవి గలిగి రాజ సౌఖ్యమను భవించును.

79. నిశాశంకాయోగము

గురునకు శుక్ర. చంద్ర. రవి. బుధ. కుజ. శనుల. వీక్షణము గలిగియున్న నిశాశంకా యోగమగును. యీ యోగజాతకుడు రాజవంశ శ్రేష్టుడును. భూపాలుడును. పేరు ప్రతిష్టలు పొందినవాడును. యుద్ధసేనలు గలవాడును. చరిత్రాత్మక ప్రసిద్ధుడును అగును.

80. మోదితయోగము

రవి గురుక్షేత్రమునందును. గురుడు కుజక్షేత్రమునందును. జన్మలగ్న. ద్వితీయ. పంచమ. కేంద్రస్థానములందు శుభులు లేక పాపులు లేక యిరువురు కలసి గాని యున్న మోదితయోగమగును. యీ యోగజాతకుడు రాజపూజ్యుడును. సుఖసంపత్తి గల్గి మహారాజుగాని మహామంత్రిగాని అగును.

81. సాధారణ యోగము

చంద్రుడు శనిక్షేత్రము నందుండి 6-12 స్థానములందు కుజ. శుక్రులుండి 10వ స్థానమున శుభ పాప గ్రహములుండగా 8వ స్థానమునందు శని యుండి చూచినను సాధారణ యోగమగును. యీ యోగ జాతకుడు సర్వసంపదలు గలిగియుండును.

82. శ్రీవత్సయోగము

లగ్న. చతుర్థ. అష్టమాధిపతులలో నెవరైన పాపులైనను లేక పాప గ్రహములతో గూడియున్నను. లేక పాపస్థానముల యందున్నను. 4-6-8-12 స్థానములు పాపక్షేత్రములై పాపగ్రహము లందున్నపుడును. అట్లే పాపియైగాని లేక శత్రుక్షేత్రము నందున్న వాడుగాని అయిన గురుడు యున్నపుడును శ్రీవత్స యోగమగును. యీ యోగ జాతకుడు తప్పక సుఖ సంపదల నొందును.

83. నీహుషయోగము

లగ్నమునందు పాపగ్రహములును. యుచ్చస్థానమునందు లేక త్రికోణ స్థానమునందు గురు. శని. బుధులున్నను లేక లగ్న. లాభస్థానము లందు పాప గ్రహములున్న నహుష యోగమగును. యీ యోగజాతకుడు రాజుగాని మంత్రి గానియగును.

84. కేంద్రయోగము

పంచమ స్థానమందు పాపగ్రహములుండి పంచమస్థానాధిపతి పాప గ్రహములతో గూడియుండి పాపగ్రహములు ద్వితీయ. వ్యయస్థానములందును కేంద్ర స్థానములందున్న కేంద్రయోగమగును. యీ యోగజాతకుడు పూర్వజన్మ సుకృతముచే ధనాఢ్యుడును. రాజపూజితుడును అగును.

85. మాతజ యోగము

1-9-11 స్థానములయందు శుభగ్రహములుండి, పంచమస్థానమునకు పాప గ్రహ దృష్టి గలిగి, శత్రుక్షేత్రమునందు పంచమస్థానాధిపతియుండి, శత్రుగ్రహములతో గూడియున్నను లేక శత్రుగ్రహ వీక్షణము పొందియున్నను మాతజయోగ మగును. యీ యోగజాతకుడు పితృసౌఖ్యము గలవాడును, కీర్తిమంతుడును, బహుపుత్రులు గలవాడును అగును. 16 సంవత్సరముల తరవాత సుఖమును పొందువాడై ఆత్మబలము గలిగి యుండును. ఏనుగులు, గుఱ్ఱములు మొదలగు వాహనములు గలిగి రాజుగా గాని మంత్రిగా గాని అగును.

86. పంకజ యోగము

శుక్రక్షేత్రము నందు కుజుడును, 1-6-8-12 స్థానములలో నెందైనను శని యుండి, త్రికోణస్థానమందు అష్టమాధిపతి గాని యున్నపుడు పంకజయోగ మగును. యీ యోగ జాతకుడు గౌరవర్ణ దేహమును, చపలత్వ బుద్ధితో మాటలాడు వాడును, సాధుకన్నులు, దృష్టిగల వాడును, సుందరమైన చెక్కిళ్ళును, పలుచనైన జుట్టును, రాజ గౌరవమును పొందువాడును, ధనాగారాధి పతియును, స్వతంత్రమైన భుక్తి కలిగి పరులను పోషించును.

87. సునఫాయోగము

చంద్రదున్న స్థానమునకు రెండవ యింటియందు రవి తప్ప తక్కిన గ్రహము లేవైనాయున్న సునఫాయోగ మగును. యీ యోగజాతకుడు స్వ కాయకష్టము వలన ధనార్జన జేయువాడును, మర్యాద, కీర్తిగలవాడును, బుద్ధి మంతుడును సుఖముగా జీవించువాడును, మంచికార్యములు జేయువాడును, మంత్రియు నగును.

88. ధురుధురా యోగము

చంద్ర స్థానమునకు 2-12 యిండ్లయందు రవి తప్ప యితర గ్రహములున్న యెడల నది ధురుధురా యోగమగును. యీ యోగజాతకుడు ధనము, వాహనములు, భూములు గలిగి సుఖము ననుభవించును. శత్రువుల జయించు వాడును, అందమైన స్త్రీలను పొందువాడును, మంచి నేత్రములు గల వాడును అగును.

89. కేమద్రుమ యోగము

చంద్ర స్థానమునకు 2-12 యిండ్ల యందు గ్రహములు లేకుండిన కేమ ద్రుమయోగమగును. ఈ [illegible] వృత్తుల యందుండి దుష్ట వేషముల [illegible]ను, దారా పుత్ర ధన సంపత్తి లేకుండుటయును, మలినుడును, విదేశముల యందుండు వాడును అగును.

చంద్రునకు 2-12 స్థానముల యందు గ్రహములు లేనప్పటికి పాప శుభ గ్రహములలో యే గ్రహ[illegible] నైనా చంద్రుడు జూడబడిన కేమద్రుమ యోగము భంగమై జాతకుని చక్రవ[illegible] దీర్ఘాయుష్మం[illegible] జేయును.

చంద్రునకు ప్రక్కస్థానముల రెంటి యందును గ్రహములు లేనప్పటికి నాల్గు కేంద్రము లందును పాపగ్రహము లేవి యున్నను కేమద్రుమ యోగ భంగమై కల్పద్రుమ యోగమగుచూ జాతకునికి యెల్లప్పుడు శుభఫలముల నిచ్చును.

జన్మకాలమందు తులారాశిలో కుజ గురులును, కన్యారాశిలో రవియు నుండి, మేషరాశియందుండు చంద్రునకు-(బు.,. శని. శుక్రులు) యితర గ్రహదృష్టి యున్నపుడు కేమద్రుమ యోగభంగమగును. శుక్రుడు, గురుడు, బుధుడు కలిసి లగ్నమునకు కేంద్ర స్థానముల యందున్నను చంద్రుడు పూర్ణుడై యుండ ఆ పూర్ణ చంద్రునకు కేంద్రము లందు గ్రహములున్నను, కేమద్రుమ యోగఫలము లుండవు.

90. నీచ భంగరాజయోగము

జన్మ జాతకములో నేగ్రహము నీచపొందునో ఆ నీచస్థానాధిపతియు, నీచ పడిన గ్రహము యొక్క యుచ్చరాశ్యాధిపతియు, ఈయుభయులును జన్మలగ్నము నకుగాని, చంద్రుడున్న రాశికిగాని కేంద్రముల యందున్నపుడు ఆగ్రహము యొక్క నీచ దోషము నశించి రాజుగను, చక్రవర్తిగను, కీర్తివంతునిగను జేయు మంచి ఫలములుండును.

91-92 మాలాయోగము

1. గురు చంద్రలు కర్కాటక రాశియందున్న మాలాయోగమగును.

2. మూడు కేంద్రములయందు వరుసగా శుభగ్రహము లుండుట మాలాయోగ మగును. ఈ యోగ జాతకుడు పుత్ర, మిత్ర, గజతురంగాది నానావిధ అలంకారములతో గూడు కొనుటయు, స్త్రీలతో రతిక్రీడలను భోగములను అనుభవింప జేయుచూ ఆనందించు చుండును.

93. సర్ప (వ్యాళ) యోగము

మూడు కేంద్రముల యందు వరుసగా పాపగ్రహము లుండుట వ్యాళ యోగ మగును. యీ యోగ జాతకుడు పరాన్న భోజనము చేయు వాడును, కోపి, దరిద్రుడు, నిద్రమత్తుగా చురుకు లేనివాడు, సంతోషము లేనివాడు, రోగవంతుడు, గర్వి, యితరులను దూషించు వాడును అగును.

94. శివయోగము

శుభగ్రహములు పాపగ్రహ క్షేత్రముల యందును, పాపగ్రహములు శుభగ్రహ క్షేత్రముల యందును, కొన్ని గ్రహములు శత్రు క్షేత్రముల యందు యున్నప్పుడు శివయోగమగును. యీ యోగజాతకుడు బాల్యమునందే సుఖమను భవించుటయును, ధనధాన్య సంపదలు గలిగి మహారాజసేవలో యుండును.

95-96 హంసయోగము

1. గురుడు కేంద్రము నందుండి అది స్వక్షేత్రముగాని లేక యుచ్చక్షేత్రము గాని యైనట్లైన హంసయోగ మగును.

2. 4-9 స్థానములందు శుభగ్రహము లుండుటయును, ఆ స్థానములు శుభుల గృహములైనపుడు అధిక యోగఫల ముండును. మరియు, 3,6,11. స్థానము లందు పాపగ్రహములున్న హంసయోగ మగును. యీ యోగజాతకుడు రాజు కంటె శక్తిని గలిగి యుండును.

97. ధ్వజయోగము

5-9 స్థానములందుగాని, వ్యయస్థానము నందుగాని కుజదృష్టితో పాప గ్రహములుండి, పంచమ స్థానాధిపతి పంచమ స్థానమును చూచు చుండుటయును, కేంద్ర స్థానము లందును త్రికోణ స్థానము లందును శుభగ్రహము లుండుట ధ్వజయోగమగును. యీ యోగజాతకుడు భాగ్యవంతుడును, గొప్ప సుఖవంతుడును, రాజసమానుడును అగును.

98. మణియోగము

పంచమ స్థానాధిపతి యైనను, యేకాదశ స్థానాధిపతియైనను, 1-4-10 స్థానములలో నెందైన యుండి లగ్నము శుభగ్రహములతో గూడి యున్నపుడు మణి యోగ మగును. యీ యోగజాతకుడు గుణవంతుడును, ధర్మబుద్ధి, త్యాగము, భోగము,సౌఖ్యము గలవాడై 24 సంవత్సరములు గడుపును. వీర్యవంతుడును, మంచి మాటకారియై ధనధాన్య సంపత్తిగలిగి వృద్ధాప్యమందు అధిక సౌఖ్యమును పొందును.

99. గన్ధర్వయోగము

పాపగ్రహములు వ్యయస్థానమందును, అష్టమస్థానము నందును యుండి వ్యయస్థానమందు అష్టమాధిపతియు, ద్వితీయ, దశమస్థానము లందు పాపగ్రహము లున్న గన్ధర్వయోగ మగును. ఈ యోగజాతకుడు మహాసుఖమును పొందును.

100. భృంగరీటి యోగము

ద్వితీయ స్థానము నందు పాపగ్రహములును, కేంద్రస్థానములందు బుధ, గురు, శుక్ర, కుజాలును, 3,5 స్థానములందు శనియున్న భృంగరీటియోగ మగును. యీ యోగజాతకుడు చపలుడు, మాటకారి, మృదువైన శరీరము గలవాడును, సుఖియును, ధనవ్యయము నందును, ధనార్జన మందును గొప్ప ఆలోచన పరుడును అగును.

101. పద్మయోగము

సింహరాశియందు గురుడును, గురుక్షేత్రము నందు శుక్రుడును, శుక్ర క్షేత్రము నందు శనియున్నను లేక కేంద్రస్థానము లందైనను, 2-4 స్థానము లందైనను, యుచ్చస్థానము లందైనను, స్వక్షేత్రము లందైనను, శుక్ర, గురు, సూర్యులలో నెవరైన యున్నపుడు పద్మయోగ మగును. యీ యోగజాతకుడు మహా పురుషుడగును.

102. సమరేశ్వర యోగము

సప్తమాధి శత్రు క్షేత్రమున పాపగ్రహములతో గూడియున్నను, లేక పాపగ్రహములచేత చూడబడినను, సప్తమ స్థానము పాపక్షేత్రమగుట లేక అందు పాప గ్రహములున్న సమరేశ్వర యోగమగును. ఈ యోగజాతకుడు ఏనుగులు, గుఱ్ఱములు గలవాడై ధనము గలిగి మహారాజగును.

103. వాపియోగము

కేంద్రములలో తప్ప యితర స్థానములందు గ్రహములున్న యెడల వాపియోగ మగును. యీ యోగ జాతకుడు దీర్ఘాయువు గలవాడును, వంశ

శ్రేష్ఠుడును, సౌఖ్యముతో గూడిన వాడును, ప్రతాప వంతుడును, ధైర్యవంతుడును, మంచివాక్కు, మనస్సు గలవాడును అగును.

104. శరయోగము

చతర్థమునుండి వరుసగా నాలుగు స్థానములందు గ్రహములున్న యెడల శరయోగ మగును. యీ యోగజాతకుడు నధికముగా హింసాక్రియలు జేయు వాడును, శిల్పకళల వల్ల దుఃఖముతో కరగి పోవు వాడును, సుఖభోగములకు దూరమైన వాడును, అడవుల వేటయందానందించు వాడును అగును.

105. యూపయోగము

లగ్నమునుండి వరసగా నాలుగు స్థానముల యందు గ్రహములున్న యెడల యూపయోగ మగును. యీ యోగజాతకుడు ధీరుడును, ఔదార్యము గలవాడును, విద్యల యందు నేర్పరియును, వైదిక కర్మలు జేయు వాడును, పరమాత్మ తత్త్వమును విచారించు వాడును అగును.

106. శక్తియోగము

సప్తమస్థానము నుండి వరుసగా నాలుగు స్థానముల యందు గ్రహములున్న శక్తియోగ మగును. యీ యోగజాతకుడు సర్వజనులతో స్నేహముగా నుండు వాడును, బద్ధకస్థుడును, ధనసౌఖ్యములు లెక్కచేయక బలహీనుడగు వాడును, యుద్ధవాదము నందు విశాలబుద్ధి గలవాడును, గృహసౌఖ్యము తక్కువగా నుండువాడును అగును.

107. దండయోగము

దశమస్థానము నుండి వరుసగా నాలుగు స్థానముల యందు గ్రహములున్న దండయోగమగును. యీ యోగజాతకుడు సేవకులచే ద్వేషింపబడు వాడును, జ్ఞాతులతో శత్రుత్వము గలవాడును, దారాపుత్ర ధనసంపత్తి లేని వాడును, దీనులు, తక్కువజాతి యున్నత్తు [illegible] స్నేహితులు గలవాడును అగును.

108. బుధయోగము

జన్మలగ్నమందు గురుడును, కేంద్ర [illegible]మందు చంద్రుడును, చంద్ర స్థానమునకు రెండవ యింట రాహువును, [illegible] మూడవయింట రవి కుజులును యున్న బుధయోగమగును. యీ యోగజాతకుడు ప్రఖ్యాత పురుషుడును, శాస్త్రములు నేర్చినవాడును, క్రయ విక్రయములందు సమర్థుడును, గొప్ప బుద్ధి గలవాడును, శత్రువులు లేనివాడును అగును.

109. భీష్మక యోగము

లగ్నాధిపతిగాని, చతుర్థాధిపతిగాని, అష్టమ స్థానాధిపతిగాని పాపులైనను, పాపులతో గూడియైనను యుండగా పాపగ్రహము[illegible] గూడి [illegible]ములైన 6-8-12 స్థానముల యందుండగను, గురు[illegible] కేంద్రస్థా[illegible] [illegible] త్రికోణస్థానముల యందైనను, స్వక్షేత్రము నందైనను, [illegible]త్రము నందైనను యున్నపుడు భీష్మకయోగమగును. యీ యోగజాతకుడు యెల్లప్పుడు సుఖము, సంపత్తులు గలిగి యుండును.

110. జీమూత యోగము

8 లేక 12వ స్థానమునందు పాపగ్రహములుండి ఆ స్థానాధిపతి 12వ యింటిలో. శుభగ్రహములు దశమ స్థాన మందును. పాపగ్రహములు ద్వితీయ స్థానము నందును యున్నపుడు జీమూతయోగ మగును. యీ యోగజాతకుడు సుఖమును పొందును.

111. వాగ్భవయోగము

4-5-11-12 స్థానములందు రెండేసి గ్రహములు చొప్పున ఒక్కొక్క స్థానము నందున్నపుడు వాగ్భవయోగము గలుగును. యీ యోగజాతకుడు రాజ సన్మానములు పొందువాడును, గొప్ప బుద్ధిగలవాడును, చక్కగా మాట్లాడు పండితుడును అగును.

112-123 మాలికా యోగము

1. లగ్నమాలికా యోగము:- లగ్నము నుండి 7వరాశి వరకు వరుసగా 7 గ్రహములున్న భూమండలాధిపతియు, అనేకమైన యేనుగులు మొదలగు దళములకు నాయకుడును అగును.

2. ధన మాలికా యోగము :- ధనస్థానము నుండి అష్టమ స్థానము వరకు వరుసగా 7 గ్రహములున్న పితృభక్తి గలవాడును, ధీరుడును, ధనవంతుడును, భయంకరుడును, మనుజులకు చక్రవర్తియు నగును.

3. విక్రయ మాలికా యోగము :- తృతీయస్థానము నుండి 7 గ్రహములు మాలికగా యున్న భూపతియు, శూరుడును, ధనికుడును, రోగియునగును.

4. సుఖ మాలికాయోగము :- చతుర్థస్థానము నుండి 7 రాశుల వరకు గ్రహములు వరుసగా నున్నప్పుడు అనేక దేశముల భాగ్యమును అనుభవించు వాడును, మహాదాతయును, మహీపతియు నగును.

5. పుత్రమాలికా యోగము :- పంచమస్థానము నుండి 7 రాశులవరకు గ్రహములు వరుసగా నున్నపుడు నరపతిగాని, కీర్తిమంతుడు గాని అగును.

6. శత్రుమాలికా యోగము :- షష్ఠస్థానము నుండి 7 రాశులవరకు గ్రహములు వరుసగా నున్నపుడు ధనమున్నప్పటికి దరిద్రత అనుభవించును.

7. కళత్రమాలికా యోగము :- సప్తమస్థానము నుండి 7 రాశుల వరకు గ్రహములు వరసగా నున్నపుడు బహుభార్యలు గలవాడును, భూపతియు, దీర్ఘాయుష్మంతుడును అగును.

8. రంధ్రమాలికా యోగము :- అష్టమస్థానమునుండి 7 రాశుల వరకు గ్రహములు వరుసగా మాలికవలె నున్నపుడు ధనహీనుడును, స్త్రీభోగము లేని వాడును అగును.

9. భాగ్యమాలికా యోగము :- నవమస్థానము నుండి మాలికవలె 7 రాశుల వరకు గ్రహములు వరుసగా మాలికవలె నున్నపుడు అధిక గుణవంతుడును, యజ్ఞాదిక్రతువులు జేయువాడును, తపస్సుగల శ్రేష్ఠుడును అగును.

10. కర్మ మాలికా యోగము :- దశమస్థానము నుండి మాలికవలె 7 రాశుల వరకు గ్రహములు వరుసగా నున్నపుడు ధర్మకర్మ నిరతుడును, సజ్జనుల చేతపూజింపబడు వాడును అగును.

11. లాభ మాలికా యోగము :- ఏకాదశస్థానము నుండి మాలికవలె 7 రాశుల వరకు గ్రహములు వరసగా నున్నపుడు శ్రేష్ఠమైన స్త్రీలతో గూడుకొన్న రాజగును. సకల కార్యములందు సామర్థ్యము జూపువాడును అగును.

12. వ్యయ మాలికా యోగము :- ద్వాదశస్థానము నుండిమాలికవలె 7 రాశుల వరకు గ్రహములు వరుసగా నున్నపుడు అట్టి యోగజాతకుడు ధనమధికముగా వ్యయము చేయువాడును, యెల్లప్పుడును గౌరవింపబడు వాడును అగును.

124. సోదరనాశ యోగము

కుజుడును, తృతీయ స్థానాధిపతి యును కలసి అష్టమస్థానము నందుండి పాప గ్రహములతో చూడబడుచున్న సోదర నాశయోగ మగును. యీ యోగ జాతకుడు సోదర సోదరీ నష్టమును పొందువాడగును.

125. ఏకభాగినీ యోగము

బుధుడును, తృతీయాధిపతియును, కుజుడును, తృతీయస్థానమున చంద్రశనులతో కలసిన ఏకభాగినీ యోగమగును. యీ యోగజాతకునికి ఒక సోదరిణి మాత్రమే యుండును.

126. ద్వాదశ సహోదర యోగము

తృతీయాధిపతి కేంద్రము నందుండి, తృతీయాధిపతి వద్దనుండి త్రికోణమున యుచ్చను పొందిన కుజుడు గురునితో కలసియున్న ద్వాదశ సహోదర యోగమగును. యీ యోగజాతకుడు తన పండ్రెండుమంది సోదర సోదరీ సంతతిలో మూడవ వాడుగా యుండును.

127. సప్తశంభాయ సహోదర యోగము

ద్వాదశ స్థానాధిపతి కుజునితో కలసి తృతీయ స్థానము నందు చంద్రుడు గురునితో కలసియుండి శుక్రసంబంధము గాని శుక్రవీక్షణము గాని లేని యెడల సప్తశంభాయ సహోదరయోగ మగును. యీ యోగజాతకుడు యేడుగురు సోదరులను గలిగి యుండును.

128. పరాక్రమ యోగము

తృతీయాధిపతి శుభనవాంశను పొంది శుభగ్రహముల చేత జూడబడుచున్నను లేక కలసి యున్నను, మరియు కుజుడు శుభస్థానముల యందున్నపుడు పరాక్రమ యోగమగును. యీ యోగజాతకుడు మంచి ధైర్యవంతు డగును.

129. యుద్ధప్రవీణ యోగము

తృతీయాధిపతి యే నవాంశను పొందియుండునో ఆ నవాంశము యొక్క అధిపతి యే నవాంశను చేరియుండునో ఆ నవాంశము యొక్క అధిపతి తన పద్వర్గుల యందున్న యుద్ధప్రవీణయోగ మగును. యీ యోగమున జన్మించిన జాతకుడు మంచి కౌశలము గలవాడును, యుద్ధమునందు సమర్థత గలవాడును అగును.

130. సత్కథాది శ్రవణయోగము

తృతీయక్షేత్రము శుభస్థానమై శుభగ్రహములచే చూడబడుచు తృతీయాధిపతి శుభాంశమునందున్న సత్కథాది శ్రవణయోగమగును. యీ యోగ జాతకుడు మంచి విజ్ఞాన వంతుడును మతసంబంధమైన పురాణగాథలు వినువాడును అగును.

131. ఉత్తమ గృహయోగము

చతుర్థస్థానాధిపతి కేంద్రము లేక త్రికోణము నందు శుభులతో కలిసియున్న ఉత్తమ గృహయోగ మగును. యీ యోగజాతకుడు మంచి గృహములు గలిగి యుండును.

132. విచిత్రసౌధ ప్రాకార యోగము

చతుర్థ, దశమ స్థానాధిపతులు, శని కుజునితో కలసియున్న విచిత్రసౌధ ప్రాకారయోగ మగును. యీ యోగజాతకుడు అనేక భవనములు గలిగి యుండును.

133-134 అయత్న గృహప్రాప్తి యోగములు

1. లగ్న, సప్తమాధిపతులు లగ్నస్థానము నందు గాని లేక చతుర్థస్థానము నందుగాని యుండి శుభదృష్టి గలిగి యున్న అయత్న గృహప్రాప్తి యోగమగును.

2. నవమ స్థానాధిపతులు కేంద్రము నందుండి, చతుర్థ స్థానాధిపతి యుచ్చమూల త్రికోణ లేక స్వక్షేత్రము నందున్న అయత్న గృహప్రాప్తి యోగ మగును.

యీ యోగజాతకుడు ప్రయత్నము లేకనే అనేకమైన గృహ ఆస్తులను సంపాదించును.

135-136 దుర్ముఖ యోగము

1. ద్వితీయ స్థానము నందు పాపగ్రహములుండి, ద్వితీయ స్థానాధిపతి పాపగ్రహముతో కూడియున్నను లేక నీచను పొందియున్నను దుర్ముఖ యోగమగును.

2. ద్వితీయ స్థానాధిపతి పాపుడై గుళిక గ్రహముతో కలిసియున్నను లేక నవాంశ యందు పాపగ్రహములతో జేరి శత్రు స్థానమును, నీచను పొందియున్న దుర్ముఖయోగ మగును.

యీ యోగమున జన్మించిన జాతకుడు అందవికార ముఖము గలిగి కోపోద్రేకుడగును.

137. భోజనసౌఖ్య యోగము

ద్వితీయ స్థానాధిపతి బలవంతుడై వైశేషికాంశను పొందియుండి గురునిగాని లేక శుక్రునిగాని దృష్టి గలిగియున్న భోజనసౌఖ్య యోగమగును. యీ యోగజాతకుడు మంచి ధనవంతుడై భోజన సౌఖ్యము గలవాడును.

138. అన్నదాన యోగము

ద్వితీయస్థానాధిపతి వైశేషికాంశను పొంది గురుడు లేక శుక్రునితో కలిసి యున్నను లేక చూడబడినను అన్నదాన యోగమగును. యీ యోగజాతకుడు దయాదాక్షిణ్యములు గలవాడై అనేక జనులకు భోజన వసతులు చేయువాడుగా నుండును.

139. పరాన్న భోజన యోగము

ద్వితీయ స్థానాధిపతి నీచను పొందియున్నను లేక శత్రునవాంశను పొంది నీచగ్రహముచే జూడబడుచున్న పరాన్న భోజనయోగమగును. యీ యోగజాతకుడు పరులపోషణపై ఆధారపడియుండి పరాన్న భోజన చేయుచుండును.

140. శార్థాన్న భుక్త యోగము

శని స్వస్థానమైన ద్వితీయమును పొందియున్నను లేక ద్వితీయ స్థానాధిపతిలో కలిసియున్నను, లేక ద్వితీయ స్థానము నీచను పొందిన శనిచే చూడబడుచున్నను శార్థాన్నభుక్తి యోగమగును. ఈ యోగజాతకుడు కర్మలయందు చేయబడిన భోజనము పొందువాడగును.

141. సర్పగంధ యోగము

ద్వితీయ స్థానమున రాహువు మాంద్రీ గ్రహముతో కలిసి యున్న సర్పగంధ యోగమగును. యీ యోగజాతకుడు సర్పముచే కరువ బడువాడగును.

142. వాక్చాలన యోగము

ద్వితీయ స్థానాధిపతి పాపుడై శుభగ్రహ దృష్టి గాని లేక శుభగ్రహ సంబంధముగాని లేకుండ క్రూరనవాంశను పొందియున్న వాక్చాలన యోగమగును. యీ యోగ జాతకుడు నత్తి గలవాడగును.

143. విషప్రయోగ యోగము

ద్వితీయ స్థానమందు పాపగ్రహములుండి పాపగ్రహదృష్టి గలిగి ద్వితీయాధిపతి క్రూరనవాంశను పొంది పాప గ్రహదృష్టి గలిగి యున్న విషప్రయోగ మగును. యీ యోగజాతకుడు యితరులచే విషప్రయోగము చేయబడు వాడగును.

144. భ్రాతృవృద్ధి యోగము

తృతీయాధిపతి గాని లేక కుజుడు గాని లేక తృతీయ స్థానమున గాని బలవత్తరమై యుండి పాపగ్రహములతో కలసి యున్నను లేక చూడబడినను భ్రాతృవృద్ధి యోగమగును. యీ యోగజాతకుడు సోదరుల వలన సౌఖ్యమును, ఐశ్వర్యమును పొందు వాడగును.

145. పుత్రసుఖ యోగము

పంచమ స్థానమున గురు శుక్రులుండినను లేక పంచమ స్థానమందు బుధుడున్నను లేక పంచమ స్థానము శుభక్షేత్రమై శుభులచే కూడియున్నను పుత్ర శుభయోగ మగును. ఈ యోగజాతకుడు పుత్రసంతతి వలన సుఖమును పొందును.

146. జార యోగము

దశమ, ద్వితీయ సప్తమాధిపతులు దశమ స్థానము నందున్న జారయోగ మగును. ఈ యోగజాతకుడు అనేక స్త్రీలతో సంబంధము గలిగి యుండును.

147. జారజపుత్ర యోగము

పంచమ సప్తమాధిపతులు బలవంతులై షష్ఠమ స్థానాధిపతితో కలిసి యుండి శుభులచే చూడబడుచున్న జారజ పుత్ర యోగమగును. ఈ యోగ జాతకుడు సృష్టికి కావలసిన కామశక్తి కోల్పోవుట వలన యీతని భార్యకు యితరులచే పొందిన కుమారు డొకడుండును.

148. బహు స్త్రీ యోగము

లగ్నాధిపతియు సప్తమాధిపతియు కలసి యున్న లేదా ఒకరి నొకరు చూచుకొను చున్నను బహుస్త్రీ యోగ మగును. ఈ యోగజాతకునకు అనేక మంది భార్యలుండెదరు.

149. సత్కళత్ర యోగము

సప్తమాధి పతిగాని లేక శుక్రుడుగాని, గురునిచే గాని లేక బుధునిచే గాని జూడబడినను లేక కలసి యున్నను సత్కళత్ర యోగమగును. ఈ యోగజాతకుని యొక్క భార్య యోగ్యురాలుగను, నీతిమంతు రాలుగను యుండును.

150. భగచుంభన యోగము

సప్తమాధిపతి చతుర్థ స్థానమున శుక్రునితో కలిసి యున్న భగచుంభన యోగ మగును. ఈ యోగజాతకుడు తన మనస్సుకు నచ్చినట్లు భగచుంభన చేయు వాడగును.

151. భాగ్యయోగము

బలవత్తరమైన శుభగ్రహము లగ్నము, తృతీయ లేక పంచమస్థానము నందుండి నవమ స్థానమును చూచుచున్న భాగ్య యోగమగును. ఈ యోగమున జన్మించిన జాతకుడు భాగ్యవంతుడును, మంచి అదృష్టము గలవాడును, సుఖమును పొందు వాడును అగును.

152. జననపూర్వము పితృమారణ యోగము

సూర్యుడు 6-8-12 స్థానముల యందైన యుండి అష్టమాధిపతి నవమ స్థానమునందును, ద్వాదశాధిపతి లగ్నము నందును, షష్ఠ స్థానాధిపతి పంచమ స్థానము నందున్న పై యోగమగును. అట్టి యోగజాతకుడు తండ్రి మరణా నంతరము జనించిన వాడగును.

153. దాతృత్వ యోగము

నవమాధిపతి యుచ్ఛయందుండి శుభగ్రహముచే చూడబడుచుండి నవమ స్థానము శుభగ్రహముచే కూడియున్న దాతృత్వ యోగమగును. యీ యోగ జాతకుడు ధానధర్మములు చేయువాడును. యితరుల యందు దాతృత్వము గలవాడు నగును.

154. అపకీర్తి యోగము

రవి శనులు దశమ స్థానము నందుండి పాపంశలను పొందియున్నను లేక పాపులతో చూడబడినను అపకీర్తి యోగమగును. యీ యోగమున జన్మించిన జాతకుడు పరులచే అపకీర్తి పొందు వాడగును.

155. కళత్రసంధ యోగము

సప్తమ స్థానాధిపతి శుక్రునితో కలిసి షష్టస్థానము నందున్న కళత్ర సంధ యోగమగును. యీ యోగజాతకుని యొక్క భార్య కామహీనురాలుగా యుండును.

156. బంధన యోగము

లగ్న, షష్టాధిపతులు శని, రాహువు లేక కేతువులతో కలసి కేంద్రము నందుగాని లేక త్రికోణము నందు గాని యున్న బంధన యోగమగును. యీ యోగ జాతకుడు చరసాల యందు బంధింప బడువాడుగా నగును.

157. దుర్మరణ యోగము

చంద్రుడు లగ్నాధిపతితో చూడబడుచుండి 6-8-12 స్థానముల యందు శని, కుజుడు లేక రాహువులతో కలసి యున్న దుర్మారణ యోగమగును. యీ యోగ జాతకుడు సాధారణ మరణమును పొందజాల కుండును.

158. సంఘాతక మరణ యోగము

పాపాంశలను పొందిన అష్టమాధిపతి రవి. రాహు. శనులను జూచుచున్న సంఘాతక మరణ యోగమగును. యీ యోగజాతకుడు అనేక మంది యితరులతో కలసి మరణమును జెందును.

159. భార్యసహా వ్యభిచార యోగము

సప్తమ స్థానమున చంద్రుడు శుక్ర. శని. కుజులతో కలసిన భార్యసహా వ్యభిచార యోగమగును. యీ యోగజాతకుడు భార్యతో సహా యిరువురును వ్యభిచారము చేయు నిందను మోపబడిన వారుగానగును.

160. వంశచ్ఛేద యోగము

దశమ స్థానమున చంద్రుడును. సప్తమ స్థానమున శుక్రుడును. చతుర్థ స్థానమున పాపగ్రహములున్న వంశచ్ఛేద మగును. యీ యోగజాతకుని యొక్క వంశ మంతయు నాశన మగును.

161. నిష్టూరభాషి యోగము

చంద్రుడు శనితో కలిసి యున్న నిష్టూరభాషి యోగమగును. యీ యోగ జాతకుడు తీవ్రవాదిగా యుండును.

162. రాజభ్రష్ట యోగము

ఆరూఢ లగ్నాధిపతియును. ఆరూఢ ద్వాదశాధి పతియును కలసి యున్న రాజభ్రష్ట యోగమగును. యీ యోగ జాతకుడు గొప్ప అధికారము నుండి భ్రష్టత్వము జెందు వాడగును.

163. వేశి-యోగము

రవి యుండు రాశికి రెండవ స్థానమునందు చంద్రుడు తప్ప యితర గ్రహములున్న వేశి యోగమగును. యీ యోగముగల జాతకుడు అదృష్టవంతుడును. సుఖవంతుడును. పేరుప్రతిష్టలు గలవాడును. నిరంకుశత్వముగల వాడును అగును.

164. వాసి యోగము

రవి యుండు రాశికి 12 వ స్థానమునందు చంద్రుడు తప్ప యితర గ్రహములున్న వాశియోగ మగును. యీ యోగజాతకుడు పని యందు బద్ధకము గలవాడును వాక్పటుత్వము గలవాడును. స్వల్ప ద్రవ్యవంతుడును. మంచి దేహము గలవాడును. దయాళుడును అగును.

165. హలనామ యోగము

లగ్నము నుండి 2-3-4-6-7-8-10-11-12 స్థానములందు గ్రహము లన్నియు నున్నపుడు అది హలనామయోగ మగును. ఈ యోగ జాతకునకు త్యాగమును. కోపమును. ధనమును. వ్యవసాయవృత్తిని. సహనమును గలిగించును.

166. రజ్జు యోగము

గ్రహములన్నియు చరరాశుల యందున్నపుడు రజ్జుయోగ మగును. ఈ యోగ జాతకుడు రూపవంతుడు. క్రూర స్వభావము గలవాడును. ఉత్సాహ వంతుడును. క్రూర పనులు జేయు వాడును. స్వదేశమందును యితర దేశముల యందు తిరుగుచు ధన సంపాదన జేయువాడునై యుండును.

167. ముసల యోగము

గ్రహములన్నియు స్థిరరాశుల యందున్నపుడు ముసలయోగ మగును. ఈ యోగజాతకుడు గౌరవమును పొందువాడును, జ్ఞానసంపత్తు గలవాడును, పుత్రాది లక్ష్మీసంపత్తు గలవాడును, గొప్ప తేజోవంతుడును, రాజ పాలకులకు యిష్టులై సంతోషము గలిగించువారై యుండును.

168. యువ యోగము

లగ్న, సప్తమ స్థానము లందు పాపులును, 4, 10 స్థానము లందు శుభులుండుట యువయోగ మగును. ఈ యోగజాతకుని మధ్యకాలము నందు ధర్మము ననుసరించి జీవనము జేయుటయును, ధన సుఖము గలవాడును, యుత్సాహవంతుడును, సత్ప్రవర్తన గలవాడుగను, శాంతము, క్రోధము గలవాడుగను, గొప్ప వాడుగను యుండును.

169. కమలా యోగము

లగ్న, చతుర్థ, సప్తమ, దశమ స్థానము లందు శుభులును, పాపులును, మిశ్రమై యుండుట కమలాయోగ మగును. ఈ యోగజాతకుడు సౌందర్యము, బలము, కీర్తి నిత్యసంతోషము, రాజభోగము గలవాడుగను, రాజవంశమున బుట్టినవారై దీర్ఘాయుష్మంతు డగును.

170. సముద్ర యోగము

ద్వితీయ స్థానము నుండి ప్రతి మూడవ స్థానము నందును అనగా లగ్నము నుండి సరిరాశులందు అన్ని గ్రహములుండుట సముద్రయోగ మగును. ఈ యోగ జాతకుడు ధైర్యము గలవాడును, మంచి ప్రవర్తనము, దానధర్మములు జేయు వాడును, దయ గలవాడును, రాజపాలకుని వలన సౌఖ్యము పొందువాడును అగును.

171. గోళ యోగము

సమస్త గ్రహములు నొకే స్థానమునందున్న గోళయోగ మగును. యీ యోగ జాతకుడు విద్యావిహీనుడు, ఔదార్యము లేనివాడు, అసమర్థుడు, సత్యగుణము లేనివాడు, అనేక శ్రమలు జెందుచు యెల్లప్పుడు యితర స్థలముల యందు దిరుగు చుండు వాడును అగును.

172-173 క్రిసంఘ యోగము

1. లగ్నాధిపతి మేష, వృషభ, మిథున, సింహ, కన్య, ధనుస్సు రాశులు యందైనను లేక రవి, కుజ, శని స్వక్షేత్రముల యందైనను యున్నయెడల క్రిసంఘ యోగమగును.

2. నవాంశలగ్నమున పాప గ్రహములుండి అట్టి లగ్న స్థానము రవి, కుజ, శని స్వక్షేత్రములో నొకటియైన క్రిసంఘయోగ మగును. యీ క్రిసంఘ యోగమున జన్మించిన జాతకుడు కృశించిన శరీరము గలిగి శరీర నొప్పులచే బాధపడు చుండును.

174. విహగ యోగము

గ్రహము లన్నియు 4-10 స్థానముల యందున్న విహగ యోగమగును. యీయోగ జాతకుడు నీచుడును, తగవులాడు వాడును, దేశద్రిమ్మరియును అగును.

175.శృంగాతక యోగము

గ్రహములన్నియు 1-5-9 స్థానముల యందున్న శృంగాతక యోగమగును. యీ యోగ జాతకుడు అంత్య దశలో సుఖమును పొందును.

176. హల యోగము

గ్రహము లన్నియు 2-6-10 స్థానముల యందును లేక 3-7-11 స్థానముల యందును లేక 4-8-12 స్థానముల యందును యున్న యెడల హలయోగ మగును. యీ హలయోగ జాతకుడు వ్యవసాయదారుడగును.

177. పల్లకి యోగము

అన్ని గ్రహములు యెచ్చటనైనా 7 స్థానముల యందున్న పల్లకి యోగ మగును. దీనినే వీణా యోగమని గూడ అందురు. ఈ యోగ జాతకునికి యెక్కువ మంది స్నేహితులును, సంగీత సాహిత్యములందు ప్రీతియును, గౌరవము, సుఖము ను పొందువాడును అగును.

178. దుర్యోగము

దశమాధిపతి 6, 8, 12 స్థానములలో నెందైనా యున్నయెడల దుర్యోగమగును. ఈ యోగ జాతకుడు యితరులచే హీనముగా చూడబడు వాడును, స్వార్థపరుడును, పరులను మోసగించువాడు, పరదేశమున నివసించువాడును, సోమరి తనము గలవాడును అగును.

179. హర్ష యోగము

షష్ఠస్థానాధిపతి షష్ఠమందున్న హర్ష యోగ మగును. ఈ యోగ జాతకుడు బంధు విరోధియును, పరుల స్నేహమును చెరచు కొనువాడును అగును.

180. సరళ యోగము

అష్టమ స్థానాధిపతి అష్టమమునందున్న సరళ యోగ మగును. యీ యోగ జాతకుడు దీర్ఘాయుష్యము గలవాడును, భయము లేని వాడును, శత్రువులను జయించు వాడును, నేర్పరియును అగును.

181. విమల యోగము

ద్వాదశ స్థానాధిపతి ద్వాదశ స్థానమునందున్న విమలయోగ మగును. యీ యోగ జాతకుడు దుష్టబుద్ధి గలవాడును, మితవ్యయము జేసెడి వాడును, సుఖియును, యితరులపై ఆధారపడని వాడును అగును.

182. శరీరసౌఖ్య యోగము

లగ్నాధిపతియును, గురుడు, లేక శుక్రుడు కేంద్ర స్థానముల యందున్న శరీర సౌఖ్యయోగ మగును. యీ యోగజాతకుడు దీర్ఘాయుష్యము గలవాడును, ఐశ్వర్యము రాజమన్ననలు పొందు వాడును అగును. లగ్నాధిపతి యును, గురుడును, శుక్రుడును, యీ మువ్వురు కేంద్రముల యందున్న పై యోగము యెక్కువ బలవత్తరమై యుండును.

183. దేహపుష్టి యోగము

లగ్నాధిపతి చరరాశి యందుండి శుభగ్రహములచే చూడబడుచున్న దేహపుష్టి యోగమగును. యీ యోగజాతకుడు ఆరోగ్యవంతుడును, శరీరపుష్టి గలవాడును, దేహ సౌఖ్యమును పొందు వాడును అగును.

184. దేహకష్ట యోగము

లగ్నాధిపతి పాపగ్రహముతో కూడియున్నను లేక అష్టమ స్థానము నందున్న దేహకష్ట యోగమగును. యీ యోగ జాతకుడు కాయకష్టముచే జీవించు వాడును, శరీరమునకు సౌఖ్యము లేనివాడును అగును.

185. జయ యోగము

షష్ట స్థానాధిపతి నీచస్థానము నందుండి దశమ స్థానాధిపతి పరమోచ్చ స్థానమునందున్న జయ యోగమగును. యీ యోగ జాతకుడు సుఖవంతుడును, శత్రువులను జయించు వాడును, దీర్ఘాయుష్యము గలవాడును, ప్రతి కార్యమునందు జయము పొందువాడును అగును.

186. విద్యుత్ యోగము

లగ్నాధిపతి యుండు స్థానమునుండి కేంద్రమున ఏకాదశ స్థానాధిపతి యుచ్ఛ యందుండి శుక్రునితో కలసిన విద్యుత్ యోగమగును. యీ యోగజాతకుడు ధర్మ గుణము గలవాడును, గౌరవప్రదుడును, ధనాధికుడును, భాగ్యవంతుడును, రాజును లేక రాజసమానుడును అగును.

187. బ్రహ్మ యోగము

నవమ స్థానాధిపతి యున్న స్థానమునకు కేంద్రమున గురుడును, ఏకాదశ స్థానాధిపతి యున్న స్థానమునకు కేంద్రమున శుక్రుడును యుండి లగ్న లేక దశమ స్థానాధిపతులుండు స్థానములకు కేంద్రమున బుధుడున్న బ్రహ్మయోగ మగును. యీ యోగ జాతకుడు మంచి భోజన సౌఖ్యము గలవాడును, పండితులచే గౌరవింప బడిన వాడును, విద్వాంసుడును, దీర్ఘాయుష్యము గలవాడును, ధర్మగుణము గలవాడును, మంచి కార్యములు చేయుట యందు ఉత్సాహము గల వాడును అగును.

188. రవి యోగము

దశమ స్థానమున రవియుండి, దశమ స్థానాధిపతి శనితో కలసి తృతీయ స్థానము నందున్న రవి యోగమగును. యీ యోగ జాతకుడు రాజులచే గౌరవింప బడువాడును, 15సం॥రముల తరువాత పేరుప్రతిష్టలు పొందువాడును, కమలము ల వంటి కన్నులు గలవాడును, మంచి వక్షస్థలము గలవాడును, సాధారణ భోజన పదార్థములతో తృప్తి చెందు వాడును, శాస్త్రములు బాగుగా తెలిసిన వాడును, ఉద్రేక పూరితుడును అగును.

189. గరుడ యోగము

నవాంశము నందు చంద్రుడున్న రాశ్యాధిపతి యుచ్ఛ స్థానము నందుండి పూర్ణచంద్రుడై యుండగా జననము పగటి కాలమునందైన గరుడ యోగమగును. యీ యోగమున జన్మించిన జాతకుడు దైవభక్తి గలవారిచే గౌరవింపబడు వాడును, మంచి మాటలు గలవాడును, శత్రుభయము గలవాడును, బలాఢ్యుడును, 34 సంవత్సరముల ప్రాయమున విషగండము యెదుర్కొన వలసిన వాడును అగును.

190. గో యోగము

గురుడు బలవంతుడై ధనాధిపతితో గూడి తన మూలత్రికోణము నందుండి లగ్నాధిపతి యుచ్చ స్థానము నందున్న గో యోగమగును. యీ యోగ జాతకుడు ధనవంతుడును, బలవంతుడును, గౌరవ కుటుంబము నందు జన్మించిన వాడును, రాజును లేక రాజసమానుడును అగును.

191. పారిజాత యోగము

లగ్నాధిపతి యున్న రాశ్యాధిపతి యే స్థానము నందుండెనో ఆ స్థానాధిపతి స్వస్థానము నందును లేక కేంద్రము నందును లేక కోణము నందును లేక యుచ్చస్థానము నందైన యున్నను; లేక లగ్నాధిపతియున్న రాశ్యాధిపతి యే నవాంశరాశి నందెందైన యున్న యెడల పారిజాత యోగ మగును. అట్టి యోగమున జన్మించిన జాతకుడు తన జీవిత మధ్య భాగము నుండి జీవితాంతము వరకు సుఖ జీవిగను, రాజమన్ననలు పొందు వాడుగను, యుద్ధాభిలాషియును, యేనుగులు, గుఱ్ఱములు గలవాడును, వుదార స్వభావము గలవాడును, పేరు ప్రతిష్టలు గలవాడును, సంప్రదాయములకును, ఆచారములకు కట్టుబడి యుండు వాడును అగును.

192. హంసావతార యోగము

గురు శుక్రులు కేంద్ర స్థానముల యందుండి శని యుచ్ఛస్తుడై కేంద్రము నందుండి, లగ్నము చరరాశియై యున్న హంసావతార యోగమగును. యీ యోగ జాతకుడు రాజ లక్షణములు గలవాడును, కాముకుడును, తర్కశాస్త్రము నందు పాండిత్యము గలవాడును, అనేక విషయములలో ప్రవేశము గలవాడును, తన ఉద్రేకమును అదుపులో నుంచుకొను వాడును, పేరుప్రతిష్టలు గలవాడును అగును.

193. హరిహర బ్రహ్మ యోగము

ధనాధిపతి యున్న స్థానము నుండి అష్టమ లేక ద్వాదశ స్థానము లందు శుభులున్నను; లేక గురుడు, చంద్రుడు, బుధుడు అనువారలు సప్తమ స్థానాధిపతి యున్న స్థానము నుండి 4-9-8 స్థానముల యందున్నను; లేక లగ్నాధిపతి యున్న స్థానము నుండి 4-10-11 స్థానములలో సూర్య, శుక్ర, కుజులున్న హరిహర బ్రహ్మ యోగ మగును. ఈ యోగ జాతకుడు వేదముల యందు విద్వాంసుడును, సత్యవంతుడును, మంచి వాక్కుగల వాడును, స్త్రీలోలుడును,శత్రువులను జయించువాడును, యితరులకు సహాయ పడువాడును, వినోదములతో నిండి యుండువాడును, మంచి కార్యముల యందు పని కలుగ జేసుకొను వాడును అగును.

194. మకుట యోగము

నవమ స్థానాధిపతి యున్న స్థానము నుండి నవమస్థానము నందు గురుడుండి, గురుడున్న స్థానము నుండి నవమ స్థానము నందు శుభుడును, దశమ స్థానము నందును యున్న యెడల మకుట యోగ మగును. ఈ యోగ జాతకుడు గిరిజనులకు రాజుగను అధికారము చలాయించు వాడును, చెడుస్వభావము గలవాడును, మంచి వేటగాడును అగును.

195. చండికా యోగము

లగ్నము స్థిరరాశియై షష్ఠాధిపతితో చూడబడుచుండి, షష్ఠ నవమాధిపతులు నవాంశ లగ్నములో యే రాశుల యందుండునో ఆ రాశ్యాధిపతులు సూర్యునితో కలసియున్న చండికా యోగమగును. ఈ యోగజాతకుడు ధర్మాత్ముడును, ధనవంతుడును, మంత్రి లేక మంత్రితో సమానుడును, సుఖవంతుడును, కీర్తిమంతుడును అగును.

196. అపుత్ర యోగము

పంచమ స్థానాధిపతి దుస్థానములైన 6-8-12 స్థానముల యందెందైన యున్న యెడల అపుత్ర యోగమగును. యీ యోగమున జన్మించిన జాతకునకు సంతతి లేకుండును.

197. ఏకపుత్ర యోగము

పంచమ స్థానాధిపతి కేంద్రమున గాని లేక త్రికోణమున గానియున్న ఏకపుత్ర యోగ మగును. యీ యోగమున జన్మించిన జాతకునకు ఏక పుత్రుడు మాత్రమే యుండును.

198. సత్పుత్ర యోగము

పంచమ స్థానాధిపతి గురుడై యుండి, రవి శుభ స్థానము ఆక్రమించి యున్న సత్పుత్ర యోగమగును. యీ యోగ జాతకునకు మంచి పుత్ర సంతానము సంక్రమించును.

199-200. కాలనిర్దేశ పుత్రయోగములు

1. పంచమ స్థానము నందు గురుడుండి, పంచమ స్థానాధిపతి శుక్రునితో కలిసి యున్న కాలనిర్దేశ పుత్రయోగ మగును.

2. లగ్న స్థానము నుండి నవమ స్థానము నందు గురుడుండి, గురునకు నవమ స్థానమున శుక్రుడు లగ్నాధిపతితో కలసియున్నను కాలనిర్దేశ యోగమగును. యీ మొదటి యోగ జాతకునకు 32 లేక 33 సంవత్సరము నందును, రెండవ యోగ జాతకునకు 40వ సంవత్సర ప్రాయము నందును పుత్ర సంతానము గలుగును.

201-202. కాలనిర్దేశ పుత్రనాశన యోగములు

1. పంచమ స్థానము నందు రాహువుండి, పంచమ స్థానాధిపతి పాపగ్రహముతో కలిసియుండి, గురుడు నీచను పొందియున్న కాలనిర్దేశ పుత్రనాశన యోగమగును. యీ యోగమున పుట్టిన జాతకునకు 32వ సంవత్సరమున సంతాన నష్టము గలుగును.

2. గురునకు పంచమ స్థానము నందును, లగ్నమునకు పంచమ స్థానము నందును పాపగ్రహములున్న కాలనిర్దేశ పుత్రనాశన యోగమగును. యీ యోగమున జన్మించిన జాతకునకు 40వ సంవత్సరమున సంతాననష్టము గలుగును.

203. బుద్ధిమాతుర్య యోగము

పంచమ స్థానాధిపతి శుభుడై యింకొక శుభగ్రహముచే చూడబడుచున్నను లేక శుభక్షేత్రము నందున్నను బుద్ధి మాతుర్య యోగమగును. యీ యోగమున జన్మించిన జాతకుడు మంచి బుద్ధి గలవాడును, మేధావంతుడును అగును.

204. తీవ్రబుద్ధి యోగము

పంచమాధిపతి యున్న నవాంశాధిపతి శుభులచే జూడబడుచూ పంచమాధిపతి శుభుడై యున్న తీవ్ర బుద్ధి యోగ మగును. యీ యోగమున జన్మించిన జాతకుడు తీవ్రమైన తెలివి తేటలు గలవాడుగా నుండును.

205. బుద్ధిజడ యోగము

పంచమ స్థానము నందు శని క్రూరగ్రహములతో కలిసిగాని చూడ బడిగాని యుండి లగ్నాధిపతికి శని దృష్టి కలిగియున్న బుద్ధిజడ యోగమగును. యీ యోగము నందు జన్మించిన జాతకుడు తెలివి మాలిన వాడుగా నుండును.

206. త్రికాలజ్ఞాన యోగము

గురుడు తన షష్ట్యంశములో మృద్వంశను పొంది యున్నను లేక గోపురాంశ యందుండి శుభగ్రహముచే చూడబడుచున్న త్రికాలజ్ఞాన యోగమగును. యీ యోగ జాతకుడు జరిగినది, జరుగుచున్నది, జరగబోవునది చెప్పగల సమర్థుడుగా యుండును.

207. కూర్మ యోగము

పంచమ, షష్ట, సప్తమ స్థానములందు శుభగ్రహములుండి ఆ స్థానములు వానికి స్వక్షేత్రములు, స్వోచ్ఛ స్థానములు మిత్రక్షేత్రములై యుండగా 1-3-11 స్థానములందు పాపగ్రహములుండి ఆ స్థానములు వానికి మిత్ర, స్వోచ్ఛ క్షేత్రములై యుండిన అది కూర్మయోగ మగును. యీ యోగజాతకుడు కీర్తి, ప్రఖ్యాతి, రాజ్యభోగము గలవాడగును. ధీరుడును, సుఖియును, ధర్మాత్ముడును, సత్వగుణ ప్రధానుడును, ఉపకారియు, మానవసంఘ నాయకుడును అగును.

208. ఖడ్గ యోగము

భాగ్యాధిపతి ధనస్థానమునందును, ధనాధిపతి భాగ్య స్థానమునందును, లగ్నాధిపతి కేంద్ర కోణ స్థానములలో నొకదాని యందున్న నది ఖడ్గయోగమగును. అట్టి యోగ జాతకుడు వేదములు వేదార్థశాస్త్రములు తెలిసిన విద్వాంసుడును, బుద్ధి, ప్రతాపము, వీర్యము, బలము, గలవాడును, సుఖజీవనము జేయువాడును, ఈర్ష్యమత్సరములు లేనివాడును, స్వశక్తి వలన మహానుభావుడును అగును.

209. మత్స్య యోగము

లగ్న, భాగ్యస్థానములందు పాపగ్రహములును, పంచమ స్థానము నందు శుభ గ్రహములును, చతుర్థ అష్టమ స్థానములందు పాపగ్రహములున్న మత్స్యయోగ మగును. అట్టి యోగజాతకుని కాలజ్ఞునిగను, జ్యోతిష్కునిగను, దయామయునిగను, గుణవంతునిగను, బుద్ధిమంతునిగను, బలవంతునిగను, రూపవంతునిగను, కీర్తిమంతునిగను, విద్యావంతునిగను, తపోవంతునిగను జేయును.

210. కాహళ యోగము

గురుడును చతుర్థ కేంద్రాపథితియును నొకరి నొకరు పరస్పర కేంద్రము లందుండి లగ్నాధిపతి బలవంతుడై యుండిన కాహళయోగ మగును. మరియు ఆ చతుర్థాధిపతి స్వోచ్ఛ స్థానముగ గాని స్వక్షేత్రముగగాని యైయుండి దశమాధిపతి యొక్క సంబంధ వీక్షణములు గలిగి యున్నపుడు కాహళయోగ మగును. ఇట్టి

కాహళ యోగజాతకుడు తేజస్సు గలవాడును, సాహసుడును, మూర్ఖుడును, చతురంగ బలముతో గూడినవాడును, కొంచెము గ్రామాధిపత్యము గలవాడును అగును.

211-212. కుసుమ యోగములు

1. స్థిరరాశియగు లగ్నమందు శుక్రుడును, త్రికోణము లందు గాని కేంద్ర స్థానము లందుగాని పాపులతో గూడిన చంద్రుడును, దశమ స్థానమందు శనియును యున్న యెడల కుసుమ యోగ మగును.

2. లగ్నము నందు గురుడును, సప్తమ స్థానము నందు చంద్రుడును, చంద్రునకు అష్టమ స్థానము నందు సూర్యుడును యున్న యెడల కుసుమ యోగ మగును. యీ యోగ జాతకుడు దాతయు, రాజపూజితుడును, భూమండల రాజుల వందనముల గై కొనువాడును, గొప్ప రాజవంశములో బుట్టిన శ్రేష్ఠుడును, లోకకీర్తి గలవాడును, ప్రతాపవంతుడును, జననాయకుడును అగును.

213. చక్రవామినీ యోగము

బుధక్షేత్రము నందు గురుడుండగను, గురు క్షేత్రము నందు శుక్రుడుండగను, అందొక క్షేత్రమున మరి నాలుగు గ్రహములు కూడియున్న చక్రదామినీ యోగ మగును. యీ యోగ జాతకుడు నైపుణ్యము, మంచి గుణములు గలవాడును, [illegible] వంకరచూపు గలవాడును, మంచి వాగ్ధోరణి గల ఉపన్యాసకుడును, దీర్ఘాయుస్సు గలవాడును, కొంచెము దాన ధర్మములు చేయు వాడును, మహా సౌఖ్యము నొందువాడును అగును.

214. చతుశ్చక్ర యోగము

మేష, సింహ, కన్య, కుంభ, మిధున, మీన, ధనుస్సు, వృశ్చిక స్థానము లందు గ్రహములుండగా జన్మించిన వాడు చతుశ్చక్ర యోగము గలవాడగును. సకల సుఖ భోగములు గలవాడును, భూపాలుర యొక్క జోహారులు పొందు వాడునగును.

215. మనోజ్ఞ యోగము

శని తులారాశి యందును, కుజుడు చతుర్థ స్థానము నందును, రవి, శుక్ర, గురు, బుధులలో నెవరైనను మేషరాశిలో నున్నను మనోజ్ఞ యోగ మగును. యీ యోగ జాతకుడు రాజసన్మానములు గలవాడును, ధనవంతుడును, ధానధర్మములు జేయు వాడును, అనేక మంది పుత్రులు నౌకర్లు గలవాడును, మేలైన రత్నములు, బంగారము గలవాడును అగును.

216. శ్రీముఖ యోగము

గురుక్షేత్రము నందు శుక్రుడును, శుక్ర క్షేత్రము లగ్నమై అది శనిలో గూడి యుండగా గురు, బుధ రవులు కర్కాటక క్షేత్రము నందున్న శ్రీముఖ యోగ మగును. యీ యోగ జాతకుని యౌవనదశలో సుఖము గలుగును. 20 సంవత్సరములు గడచిన పిదప మహాద్భుతముగా జాతకుని రాజమాన్యుని జేయును. గోవులను మేకలను గలిగించి ధనవంతునిగా జేయును.

217. అద్భుత యోగము

నాలుగు కేంద్రముల యందు శుభగ్రహములును, 6-11 స్థానములందు పాపగ్రహములున్న అద్భుత సాగగ యోగమగును. యీ యోగ జాతకుడు విష్ణ్వంశము గల సౌఖ్యమిచ్చు చక్రవర్తి యగును.

218. ఊర్ధ్వోద్భుత యోగము

జన్మ లగ్నమందు పాపగ్రహములతో గూడిన చంద్రుడును, చతుర్థ, సప్తమ స్థానము లందు శుభ గ్రహములును పాపగ్రహములును గలిగి యున్నపుడు ఊర్ధ్వోద్భుత యోగ మగును. యీ యోగజాతకుడు ప్రభుసన్మానము గలవాడును, ఒకప్పుడు సుఖము గలవాడును, మరియొకప్పుడు విచారము గలవాడును, ఒకప్పు డు ధనము గల వాడును, యింకొక్కపుడు ధనహీనుడుగను యుండును, కాని యెల్లప్పుడు రాజ గౌరవ మర్యాదలతో కీర్తిప్రదుడై సౌఖ్యముతో నిండి యుండును.

219. విలాస యోగము

శుభగ్రహరాశియగు చతుర్థ స్థానము నందు లగ్నాధిపతి యున్న విలాస యోగ మగును. యీ యోగ జాతకుడు శివారాధకుడును, డంబము, గర్వము, కపటము గలవాడును, దానధర్మములు జేయువాడును, సుగుణములు గలవాడును, చక్కగ భుజించ గలిగిన వాడును అగును.

220-221. దేవేంద్ర యోగములు

1. కేంద్ర స్థానము లందు యుచ్చ గ్రహములును, గురు, రవి, కుజ, శని, చంద్రులు జన్మలగ్నమునను, కేవల పాపగ్రహములు నీచ స్థానములైన కోణ స్థానములను పొందియున్న దేవేంద్ర యోగ మగును.

2. స్థిరరాశిలగ్నమై లగ్నాధిపతియును యేకాదశ స్థానాధిపతియును పరివర్తన జెందియుండి, ధనాధిపతి దశమస్థానము నందుండి దశమాధిపతి ధనాధిపతి యున్న స్థానమున జేరియున్న దేవేంద్ర యోగమగును. ఈ దేవేంద్ర యోగము అన్ని యోగములలో ముఖ్యమైనది.

222. చతుస్సాగర యోగము

నాలుగు కేంద్రముల యందు శుభగ్రహములుండి అందు గురుడు తన స్థానము నందున్నపుడు చతుస్సాగర యోగమగును. యీ యోగ జాతకుడు మహారాజును, గొప్ప ధనవంతుడును అగును.

223. చంద్రరాజ యోగము

చతుర్థ స్థానము నందు చంద్రుడును, చంద్రుడున్న రాశ్యాధిపతి కర్కాటకము నందును యున్న చంద్ర యోగ మగును. యీ యోగ జాతకుడు ధనికుడును, సుఖప్రదుడును, మంత్రియును అగును.

224. వంచనా చోరభీతి యోగము

లగ్నము లగాయితు 5-9 స్థానములందు గుళికుడున్నను, 1-4-7-10 మరియు 5-9 స్థానాధిపతులతో గుళికుడు-సంబంధించి యున్నను, లగ్నాధిపతి శని లేక రాహువు కేతువుతో కలిసియున్నను పంచనా చోరభీతి యోగమగును. యీ

యోగమున జన్మించిన జాతకుడు యితరుల యందు అనుమానము గలవాడును వంచన చేయబడునని భయభ్రాంతులు గలవాడును అగును.

225-226. శకట యోగములు

1. లగ్నమునందును, సప్తమ స్థానము నందును అన్ని గ్రహములున్న శకట యోగ మగును.

2. గురుడున్న స్థానము నుండి చంద్రుడు 6-8-12 స్థానములలో నెందైన యున్న యెడల శకట యోగ మగును. యీ యోగమున జన్మించిన జాతకుడు బంధు విరోధియును, దారిద్ర్యము, దౌర్భాగ్యము అనుభవించు వాడును, అనామధేయుడును, మొండితనము గలవాడును అగును.

227. ఉభయచరీ యోగము

రవియుండు రాశికి ద్వితీయ ద్వాదశ స్థానము లందు చంద్రుడు తప్ప యితర గ్రహములున్న ఉభయచరీ యోగమగును. యీ యోగజాతకుడు మంచి వాక్కు గలవాడును, బలాఢికుడును, సమత్వ పరిమాణము గల దేహము గలవాడును, ప్రకాశమానుడును, సమత్వమైన సాధు దృష్టి గలవాడును, న్యాయార్జనము వల్ల బహు ధనికుడును అగును.

228. మహాభాగ్య యోగము

పురుష జాతకమునందు జాతకుడు పగలు జన్మించిన లగ్నము, రవి, చంద్రుడు బేసి స్థానమును లేక బేసి రాశుల యందును, స్త్రీ జననము రాత్రియైన లగ్నము, రవి, చంద్రుడు సమస్థానము లేక సమరాశుల యందున్న యెడల మహాభాగ్య యోగ మగును. ఈ యోగమున జన్మించిన జాతకుడు మంచి బుద్ధి గలవాడును, యితరులచే ప్రేమింపబడు వాడును, ఔదార్యవంతుడును, దాతృత్వము గలవాడును, రాజ లక్షణములు గలవాడును, దీర్ఘాయుష్య మంతుడును అగును.

229. పుష్కళ యోగము

చంద్ర స్థానాధిపతి లగ్నాధిపతితో సంబంధము గలిగి కేంద్రము నందున్నను, లేక మిత్రక్షేత్రము నందుండి లగ్నమును చూచుచుండి, లగ్నస్థానమున బలవంతమైన గ్రహమున్నను పుష్కళయోగ మగును. యీ యోగ జాతకుడు ధనవంతుడును, మంచి మాటలు గలవాడును, పేరు ప్రతిష్టలు గలవాడును, రాజులచే గౌరవింప బడువాడును అగును.

230. వసుమతి యోగము

జన్మ లగ్నము లేక చంద్రలగ్నము లగాయితు యుప చయస్థానములు అనగా 3-6-10-11 స్థానముల యందు శుభగ్రహములున్న వసుమతి యోగ మగును. యీ యోగ జాతకుడు యెల్లప్పుడు ధన ధాన్య సౌఖ్యములు గలిగి స్వతంత్ర జీవనము గలవాడగును.

231. రాజలక్షణ యోగము

లగ్నము లేక కేంద్ర స్థానముల యందు గురుడు, శుక్రుడు, బుధుడు, చంద్రుడు యున్న యెడల రాజలక్షణ యోగమగును. యీ యోగ జాతకుడు రాజలక్షణములు గలిగి మంచి రూపవంతుడుగా నుండును.

232. అర్థచంద్ర యోగము

అన్ని గ్రహములు పణపరములైన 2-5-8-11 స్థానముల నుండి గాని లేక అపోక్లిబములైన 3-6-9-12 స్థానముల నుండి గాని వరుసగా యేడు స్థానముల యందున్న అర్థ చంద్ర యోగమగును. యీ యోగ జాతకుడు మంచి గుణములు గలిగి జీవితాంతము వరకు సుఖ మనుభవించును.

233. గోలా యోగము

పూర్ణ చంద్రుడు గురు శుక్రులతో కలసి నవమ స్థానము నందుండి, బుధుడు నవాంశ లగ్నము నందున్న గోలాయోగ మగును యీ యోగ జాతకుడు వినయ విధేయతలు గలవాడును, నేర్పరియును, అధికారము చెలాయించు వాడును లేక గ్రామాధికారియును, దీర్ఘాయుష్మంతుడును, తృప్తిగా భుజించువాడును అగును.

234. త్రిలోచన యోగము

రవి, చంద్ర, కుజులు నొకరి కొకరు త్రికోణ స్థానముల యందున్న త్రిలోచన యోగమగును. యీ యోగ జాతకుడు మంచి ఐశ్వర్యము గలవాడును శత్రువులను జయించు వాడును, మంచి తెలివి తేటలు గలవాడును, దీర్ఘాయుష్మంతుడును అగును.

235. కులవర్ధన యోగము

అన్ని గ్రహములు లగ్న సూర్య చంద్రులకు పంచమము నందున్న కులవర్ధన యోగమగును. యీ యోగ జాతకునకు మంచి సంతానము, వంశాభివృద్ధి, ఐశ్వర్యము, ఆరోగ్యము, దీర్ఘాయుష్యము గలిగి యుండును.

236. నౌ యోగము

లగ్నము నుండి యేడు స్థానముల యందును వరుసగా సప్తమ గ్రహములున్న యెడల నౌ యోగమగును. ఈ యోగ జాతకుడు జలగతమైన పనులను జేయు చుండును.

237. కుట యోగము

లగ్నము లగాయితు చతుర్థ స్థానము నుండి యేడు రాశుల యందు వరుసగా సప్తగ్రహములున్న కుట యోగ మగును. యీ కుట యోగ జాతకుడు పర్వతముల యందును గుహల యందును సంచరించుచూ మోసపు పనులను జేయుచుండును.

238. ఏకావళీ యోగము

జన్మ కాలము నందు వరుసగా ఒక్కొక్క రాశిలో ఒక్కొక్క గ్రహమున్న ఏకావళీ యోగమగును. యీ యోగ జాతకుడు భూపతుల పైన శ్రేష్ఠుడుగను, కీర్తిమంతుడుగను, సుందరమైన స్త్రీలమధ్య ఆనందించు వాడుగను, గుణశ్రేష్ఠుడు గను, విద్యావంతుడుగను యుండును.

239. అసఫా యోగము

చంద్రుడున్న స్థానమునకు వ్యయ స్థానము నందు రవి తప్ప తక్కిన గ్రహము లేవి యున్నను అసఫా యోగమగును. యీ యోగ జాతకుడు ఔదార్య

వంతుడుగను, మేలైన గుణములు గలవాడుగను, విజయ వాక్కులు గలవాడుగను, సచ్ఛీలుడుగను, ప్రభువుల యెడల వినయ గౌరవములు గలవాడుగను యుండును.

240-241. చాప యోగములు

1. లగ్నాధిపతి యుచ్చ స్థానము నందుండి, చతుర్థ దశమాధి పతులు పరివర్తన గలిగి యున్న చాప యోగ మగును.

2. లగ్నము లగాయితు దశమ స్థానము నుండి వరుసగా యేడు రాశుల యందు యేడు గ్రహములున్న చాప యోగ మగును. యీ యోగ జాతకుడు సభా పతియును, రాజలక్షణములు గలవాడును, సుఖజీవితము గడుపు వాడును అగును.

242-245. గద యోగములు

గ్రహము లన్నియు రెండు కేంద్రముల యందు వరుసగా యున్న గదయోగ మగును. ఇందు నాలుగు రకములు:

1. గ్రహములన్నియు 1-4 స్థానముల యందున్న గదయోగ మనియు;

2. 4-7 స్థానముల యందున్న సనహాయోగ మనియు;

3. 7-10 స్థానముల యందున్న విభుకయోగ మనియు;

4. 10-1 స్థానముల యందున్న దురీయయోగ మనియు అనబడును. ఈ యోగము లన్నియు జాతకునికి ఆచారమును, ఐశ్వర్యమును గలుగ జేయును.

246-247. ఛత్ర యోగములు

1. లగ్నము లగాయితు సప్తమ స్థానము నుండి వరుసగా యేడు స్థానముల యందు యేడు గ్రహములున్న ఛత్రయోగ మగును

2. జన్మ లగ్నము నందును, చతుర్థ దశమ స్థానములందును, పాపగ్రహములుండి, లగ్నము నందును, పంచమ స్థానము నందును యితర శుభగ్రహములుండి, అష్టమ స్థానాధిపతి తృతీయ స్థానము నందున్నపుడు ఛత్ర యోగము గలుగును. ఈ జాతకునకు యెల్లప్పుడు సుఖానుభవ మిచ్చును.

248-249. శుభ యోగములు

1. లగ్నాధిపతి శుభగ్రహములతోను శుభ శనులతోను కలసి కేంద్రకోణ స్థానముల యందుండి రవి యొక్క దృష్టి గల గురుడైనను లేక శనియైనను యున్న శుభయోగ మగును. యీ యోగము వలన జాతకునికి తండ్రికి కష్టములు గలుగును. శ్రేష్టమైన వైభవము గలిగి గ్రామముతో గూడిన దేశపాలకు డగును, లేదా రాజగును.

2. లగ్నాధిపతి శుభగ్రహములతో గూడి శుభగ్రహము నందు తమ యుచ్చ లేక కేంద్ర స్థానము లందును, తక్కిన శుభగ్రహములు తమ క్షేత్రములైన ద్వితీయ, నవమ స్థానముల యందున్న శుభయోగ మగును. యీ యోగ జాతకుడు మంగళకరమైన పేరు గడించుట, రాజసమానమైన గౌరవమును పొందుట, సుఖప్రదమైన నివాసము లుండి రాజమంత్రియు నగును.

250. నస్థయోగము

కర్కాటక రాశియందు శనియుండి, శని యొక్క క్షేత్రములైన మకర కుంభరాశులు పాపగ్రహములతో గూడినవై కేంద్ర త్రికోణస్థానము లందు శుభగ్రహములున్న నస్థయోగ మగును. ఈ యోగజాతకునికి శుభము గలుగును.

251. శ్రీపుష్ప యోగము

జన్మ లగ్నము చంద్ర క్షేత్రమై యుండ శుక్రునితో గూడిన గురుడు నవమ స్థానము నందు యుచ్చ గలిగి యున్నపుడు శ్రీపుష్ప యోగము గలుగును. ఈ యోగ జాతకునకు మొదటి 10 సంవత్సరములు దుఃఖములు పైశమముగను. తరువాత 4 సంవత్సరములు రాజమాన్యుడుగను. తరువాత 32 సంవత్సరములు ధనధాన్య సంపత్తి, పుత్ర సౌఖ్యములతో తులతూగు చుండును.

252. కార్ముక యోగము

చంద్ర దృష్టి గల గురు శుక్ర బుధులలో నెవరైనను లగ్న, ద్వితీయ స్వక్షేత్ర, మిత్రక్షేత్ర, చతుర్థ స్థానములలో నెండైనను యున్నపుడు కార్ముక యోగ మగును. యీ యోగము గల జాతకుడు సుఖవంతు డగును.

253. ఉన్నత యోగము

లగ్నాధిపతి శత్రుక్షేత్ర మందుండి, కేంద్ర స్థానము లందును, త్రికోణ స్థానము లందును శుభగ్రహములుండ 1-5-6-8-12 స్థానములలో దేనినైన కుజుడు వీక్షించు చున్నపుడు యున్నత యోగమగును. యీ యోగజాతకునికి సౌఖ్యములు గలుగును.

254. ఊర్ధ్వ యోగము

శుభగ్రహ రాశియగు జన్మలగ్నము నందు శుభగ్రహములును, 4-10 స్థానముల యందు పాపగ్రహములును, మిత్రక్షేత్రము నందు గురుడును యున్నపుడు ఊర్ధ్వయోగమై జాతకుని సుఖింపజేయును.

255-265. ధన యోగములు

1. లగ్నము లగాయితు 5వ స్థానము శుక్ర స్వక్షేత్రమై యుండి శుక్రుడు పంచమ స్థానము నందును, శని ఏకాదశ స్థానము నందును యున్న యెడల ధనయోగ మగును.

2. లగ్నము లగాయితు పంచమ స్థానము బుధుని యొక్క స్వక్షేత్రమై యుండి బుధుడు పంచమ స్థానము నందును, చంద్ర కుజులు ఏకాదశ స్థానము నందున్న ధనయోగ మగును.

3. లగ్నము లగాయితు పంచమ స్థానము శని యొక్క స్వక్షేత్రమై యుండి శని పంచమ స్థానము నందును, బుధ, కుజులు ఏకాదశ స్థానమునందున్న ధనయోగ మగును.

4. లగ్నము లగాయితు పంచమ స్థానము రవి యొక్క స్వక్షేత్రమై యుండి పంచమ స్థానమునందును, చంద్ర కుజులు ఏకాదశ స్థానము నందున్న యెడల ధనయోగ మగును.

5. లగ్నము లగాయితు పంచమ స్థానము గురుని యొక్క స్వక్షేత్రమై యుండి, గురుడు పంచమస్థానము నందును, చంద్ర కుజులు ఏకాదశ స్థానము నందున్న యెడల ధనయోగ మగును.

6. లగ్నము సింహ రాశియై అందు రవి యుండి కుజ గురులచే చూడబడినను లేక వారితో గలసి యున్నను ధనయోగ మగును.

7. లగ్నము కర్కాటక రాశియై అందు చంద్రుడుండి కుజ గురులచే చూడబడిన యెడల ధన యోగ మగును.

8. లగ్నము కర్కాటక రాశియై వృశ్చికము గానియై అందు కుజాడుండి చంద్ర, శుక్ర, శనులచే చూడబడి గాని లేక కలసి గాని యున్న యెడల ధనయోగమగును.

9. లగ్నము నందు బుధుడుండి వానికిది స్వక్షేత్రమై శని శుక్రులచే చూడబడి గాని లేక కలిసి గాని యున్న యెడల ధనయోగ మగును.

10. లగ్నము నందు గురుడుండి వానికిది స్వక్షేత్రమై బుధ కుజాలచే చూడబడి గాని లేక కలిసి గాని యున్న యెడల ధనయోగ మగును.

11. లగ్నము నరదు శుక్రుడుండి వానికిది స్వక్షేత్రమై బుధ శనులచే చూడబడి గాని లేక కలసి గాని యున్న యెడల ధనయోగ మగును.

పై యోగము లన్నిటి యందును జాతకునకు అధిక ధనము, ఐశ్వర్యము గలుగును.

266. బహు ద్రవ్యార్జన యోగము

లగ్నాధిపతి ధనస్థానము నందును, ధనాధిపతి లాభస్థానము నందును, లాభస్థానాధిపతి లగ్నమునందున్న యెడల బహు ద్రవ్యార్జన యోగమగును. ఈ యోగ జాతకుడు అధికముగా ధన మార్జించి మంచి అదృష్ట వంతుడై యుండును.

267-269. స్వవీర్య ధనయోగము

1. లగ్నాధిపతి బలవంతుడై గురునితో కలిసి కేంద్రము నందుండి ధనాధిపతి వై శేషికాంశ యందున్న స్వవీర్య ధనయోగ మగును.

2. లగ్నాధిపతి యున్న నవాంశ రాశ్యాధిపతి యే రాశి యందుండునో ఆ రాశ్యాధిపతి బలవంతుడై ఆ రాశి ద్వితీయాధిపతికి అనగా ద్వితీయ స్థానమునకు కేంద్రము నందుగాని లేక త్రికోణము నందు గాని యున్నను లేక తన స్వక్షేత్రము నందు గాని లేక తనయుచ్ఛ క్షేత్రము నందు గాని యున్న యెడల స్వవీర్య ధన యోగ మగును.

3. లగ్నాధిపతి యున్న స్థానము నుండి కేంద్రమున గానీ లేక కోణమున గాని ధనాధిపతి యుండినను, లేక ధనాదిపతి శుభుడై యుచ్ఛ స్థానము నందున్నను లేక యుచ్ఛ యందున్న గ్రహముతో కలిసి యున్నను స్వవీర్య ధన యోగ మగును.

ఈ యోగముల యందు జన్మించిన జాతకుడు తన స్వకృషిచే ధనమార్జించు వాడగును.

270. బాల్య ధనయోగము

లగ్నాధిపతి నవాంశ యందుండి, ఆ నవాంశాధిపతి ధనాధి పతియును, దశమాధి పతియును కలసి యున్న కేంద్రమును జూచుచున్న బాల్య ధన యోగ మగును. ఈ యోగ జాతకుడు ప్రారంభ దశ యందే అధిక ధన వంతుడగును.

271. మధ్య వయస్సు ధన యోగము

ద్వితీయాధిపతి కాలబలము గలిగి లగ్న, లాభాధిపతులతో కేంద్రమున గాని కోణమున గాని కలిసి యుండి శుభులచే జూడబడుచున్న మధ్య వయస్సు

ధన యోగ మగును. యీ యోగ జాతకుడు తన స్వకృషిచే మధ్యమ వయస్సు నందు ధన మార్జించును.

272. అంత్య వయస్సు ధన యోగము

లగ్నాధిపతియు, ద్వితీయాధిపతియు శుభ గ్రహముతో కలిసి యుండి యీ స్థానాధిపతి బలవంతుడై లగ్నము నందున్న అంత్య వయస్సు ధన యోగ మగును. యీ యోగజాతకుడు తన అంత్యదశయందు అనేక విధముల ధనమార్జించు వాడగును.

273-274. భ్రాతృమూల ధనప్రాప్తి యోగములు

1. లగ్నాధిపతియు, ద్వితీయాధి పతియు, తృతీయాధి పతితో కలసి శుభులచే చూడబడిన భ్రాతృమూల ధన ప్రాప్తి యోగ మగును.

2. ధన స్థానము నందు తృతీయాధిపతి గురునితో గూడి యుండి వైశేషికాంశను పొంది యున్న లగ్నాధిపతితో జూడబడినను లేక కలసి యున్నను భ్రాతృమూల ధనప్రాప్తి యోగ మగును. యీ యోగమున జన్మించిన జాతకుడు సోదర బంధు వర్గము వలన ధనము పొందు వాడగును.

275. మాతృమూల ధనయోగము

ధనాధిపతి చతుర్థాధి పతితో కలసి గాని లేక చూడ బడు చుండి గాని యున్న అట్టి జాతకుడు తల్లి సహాయము వలన ధనము సంపాదించు వాడగును.

276. పుత్రమూల ధనయోగము

ద్వితీయాధిపతి బలవంతుడై పంచమాధిపతితో గాని లేక గురునితో గాని కలసి యుండి, లగ్నాధిపతి వైశేషికాంశ యందున్న పుత్రమూల ధన యోగ మగును. యీ యోగ జాతకుడు పుత్రుల మూలమున ధనమును పొందును.

277. శత్రు మూల ధనయోగము

ద్వితీయాధి పతి బలవంతుడై షష్టాధిపతితో గాని లేక కుజునితో గాని కలిసి యుండి, బలవంతుడైన లగ్నాధిపతి వై శేషికాంశ యందున్న శత్రుమూల ధన యోగ మగును.

278. కళత్రమూల ధనయోగము

బలవంతుడైన ద్వితీయాధి పతియును సప్తమ స్థానాధి పతియును శుక్రునితో కలిసి గాని లేక చూడబడి గాని యుండి లగ్నాధిపతి బలవంతుడై యున్న కళత్ర మూల ధన యోగ మగును. యీ యోగమున జన్మించిన జాతకుడు భార్యమూలముగా ధనమును పొందు వాడగును.

279. అమరానంత ధనయోగము

ధన స్థానము అనేక గ్రహములతో గూడి యుండి ధనాధిపతి యును గురుడును బలవంతులై యున్నను లేక స్వక్షేత్రముల యందున్నను లేక యుచ్చ క్షేత్రము లందున్నను అమరానంత ధన యోగ మగును. యీ యోగ జాతకుడు జీవిత మంతయు ధన ఐశ్వర్యములను పొంది యుండును.

280. అయత్న ధనలాభ యోగము

లగ్నాధిపతియు, ధనాధిపతియు పరివర్తన గలిగి యున్న అయత్న ధన లాభయోగ మగును. యీ యోగ జాతకుడు కష్టము లేకనే ధనమార్జించు వాడగును.

281 - 305 దరిద్ర యోగములు

1. ఏకాదశ స్థానాధిపతి 6 - 8 -12 స్థానములలో నెందైనా యున్నయెడల దరిద్రయోగమగును. యీ యోగమున జన్మించిన జాతకుడు స్వార్థపరుడును, పాపపు పనులు జేయువాడును, పరదేశ వాసియును, సోమరియును, మోసము గలవాడును, పరులచే హీనముగా చూడబడు వాడును, దరిద్రుడును అగును.

2. లగ్నాధిపతి ద్వాదశ స్థానమందును, ద్వాదశ స్థానాధిపతి లగ్నమునందుండగా మారకాధిపతి కూడినను లేక వీక్షించినను జాతకుడు ధనము లేనివాడగును.

3. లగ్నాధిపతి షష్ఠమ స్థానము నందును, షష్ఠాధిపతి లగ్నము నందును యుండి మారకాధిపతి వీక్షణము గలిగియున్న అట్టిజాతకుడు దరిద్రుడగును.

4. జన్మలగ్నము నందు చంద్రుడును కేతువును గలిసియుండి అష్టమ స్థానమునందు లగ్నాధిపతి మారకాధిపతితో గూడియున్నను లేక చూడబడినను అట్టి జాతకుడు దరిద్రుడగును.

5. లగ్నాధిపతి 6 - 8 -12 నెందైనను పాప గ్రహములతో గూడి యుండగా మారకాధిపతి యొక్క దృష్టిగాని కలయిక గాని గలిగియున్నచో రాజవంశమున బుట్టిన జాతకుడైనను ధనములేని దరిద్రుడగును.

6. లగ్నాధిపతి 6 - 8 -12 స్థానాధిపతుల నెవరితోనైన గూడియుండి పాపగ్రహదృష్టి యున్నను, శనితో కలిసిగాని లేక శని దృష్టిగాని యుండి శుభగ్రహ దృష్టి యేమియు లేకున్న జాతకుడు దరిద్రుడగును.

7. భాగ్యరాజ్యాధిపత్యములు లేని పాపగ్రహము లగ్నము నందుంతగా ఆ స్థానమునందు మారకాధిపతియున్నను లేక చూచినను అట్టి జాతకుడు ధనశూన్యుడగును.

8. చంద్రుడున్న నవాంశాధిపతి మారకాధిపతితో కలిసియున్నను లేక మారక స్థానము నందున్నను అట్టి జాతకుడు ధనహీనుడును, దరిద్రుడును అగును.

9. నవాంశ లగ్నాధిపతి స్థానములలో నొకదాని యందున్నపుడు అచ్చట మారకాధిపతి కలిసినను లేక చూచినను అట్టి జాతకుడు ధనహీనుడగును.

10. ద్వితీయ స్థానము నందు కుజ చంద్రులున్నచో అట్టి జాతకునకు ధనము నశించును.

11. ద్వితీయ స్థానము నందు గురుడు యుండి బుధుని దృష్టి గలిగియున్న అట్టి జాతకుడు దరిద్రుడగును.

12. ద్వితీయస్థానమునందు బుధుడు యుండి చంద్రునిచే జూడబడిన జాతకుని కున్న యావదాస్తియు నశించును. పాపగ్రహములు అచ్చటయున్నను దరిద్రుడగును.

13. లగ్నాధిపతియు, చతుర్థ స్థానాధిపతియు నవమాధిపతియు, ధనాధిపతియును 12-6-8-7 స్థానములందున్న బలములేని వారై జాతకుని ధనహీనుని జేయును.

14. లగ్నమునందు చంద్రుడును, కేంద్రస్థానమునందు శనియును, వ్యయ స్థానమునందు గురుడును యున్నయెడల జాతకుడు యాచకుడగుటయేగాక శోక దుఃఖములు గలవాడై అన్యస్థలముల బట్టును.

15. నవమ స్థానాధిపతి ద్వాదశ స్థానమునందును పాపగ్రహములు కేంద్ర స్థానముల యందును యున్న జాతకుడు విద్యావిహీనుడై పరుల ధనమును అన్నమును భుజించుచూ పాపకార్యములు జేయుచుండును.

16. అష్టమాధిపతి భాగ్యాధిపతి కంటె బలవంతుడును, గురుడు లగ్నాధిపతియై కేంద్రముల యందుండని వాడును, అస్తంగతుడును, లాభాధిపతి బలహీనుడు అయ్యేనేని దరిద్రుడగును.

17. గురు కుజ శని బుధులు నీచులును అస్తంగతులైన లాభాధి వ్యయ రంధ్ర పుత్రస్థానముల యందుండి రేని దర్రదుడగును.

18. శని భాగ్యస్థానము నందుండి పాప గ్రహముల చేత చూడబడుచుండగా బుధుడు లగ్నాధిపతియై సూర్యునిలో గలిసియుండి నీచాంశను పొందెనేని దరిద్రుడగును.

19. గురు, బుధ, శుక్ర, శని, అంగారకులు క్రమముగా రంధ్రాదిరిఃఫ సుత కర్మస్థానముల యందుండగా వ్యయాధిపతి లగ్నాధిపతి కంటె బలవంతుడై నీచ యందుండి సూర్యునితో గలిసెనేని దరిద్రుడగును.

20. శుక్ర గురు చంద్ర కుజులు నీచులై పది పదునొకండు తొమ్మిది యేడు అయిదు స్థానముల యందుండి రేని దరిద్రుడగును.

21. లగ్నమునందు శుక్రుడు, పంచమమునందు గురుడు, లాభమునందు అంగారకుడు యుండగా చంద్రుడు మూడవ యింట నీచడై యుండెనేని దరిద్రుడగును. అనగా కన్యా లగ్నమునకు యీ యోగము సంభవించును గనుక అప్పుడు భిక్షకుడై జవించును.

22. లగ్నము చరమై చర నవాంశను పొందుయుండగా శుక్రుని చేతను నీచ గురువు ఛేతను జూడబడిన యెడల భిక్షమునెత్తి జీవించువాడగును.

23. స్థిర లగ్నము జన్మ లగ్నమై యుండగా పాపులందరును కేంద్ర కోణముల యందును, శుభులందరును కేంద్రముల కంటె నితర స్థానముల యందును యుండినేని, భిక్షాన్నమును తినువాడును పరస్త్రీలను పొందువాడగును.

24. రాత్రియందు చరరాశి జన్మలగ్నమై యుండగా, శుభగ్రహములు బలరహితులై కేంద్ర కోణముల యందును, పాప గ్రహములు కేంద్రముల కంటె నితరములైన స్థానముల యందును యుండిరేని సర్వకాలముల యందును భిక్షాన్నమును తినువాడగును.

25. పాపులు నీచయందును, శుభగ్రహములు నీచయందున్నను, గురుడు నీచుడై దశమము నందున్నను, అంగారకుడు నీచుడై పంచమము నందున్నను పాప కర్మలను చేయుచు జీవించు వాడగును.

306 - 311 ప్రేష్య యోగములు

1. మాన స్థానమునందు సూర్యుడును, సప్తమమునందు చంద్రుడును, మేషమునందు శనియును, తృతీయమునందు అంగారకుడును యుండగా లగ్నము చరమై ధనము నందు గురుడుండి రాత్రికాలము జనన కాలమయ్యేనేని పరుల కార్యమును జేసి జీవించువాడగును.

2. ధర్మస్థానము నందు శుక్రుడు, సప్తమము నందు చంద్రుడు, ధనస్థానము నందు గురుడు గాని లగ్నాధిపతి గాని, అష్టమము నందు శనియును, దశమము నందు అంగారకుడును యుండగా జన్మలగ్నము స్థిరరాశి యయ్యేనేని పరులకు పనివాడై జీవించును.

3. స్థిరరాశిగాని, చరరాశిగాని, జన్మలగ్నమై తదధిపతి రాశి సంధిగతుడై యుండగా పాపగ్రహము కేంద్రమందును, శని చంద్ర గురు శుక్రులు కేంద్ర కోణముల యొక్క సంధులు యందుండి రేని పరులకు పనివాడై జీవించును.

4. గురుడు రాశి సంధి యందుండి ఐరావతాంశ యందును, చంద్రుడుత్తమ మార్గమును పొంది కేంద్రముల కంటె నితర స్థానముల యందును, శుక్రుడు లగ్నము నందును యుండగా రాత్రికాలము జనన కాలమయ్యేనేని పరులకు పనివాడై జీవించును.

5. కుజ, గురు, రవులు ఆరు, నాలుగు, పది రాశుల యొక్క సంధుల యందును, చంద్రుడు శుభరాశి యుక్తుడై పాపాంశయందును, గురుడు లగ్నాధిపతి యున్న రాశియందును యుండెనేని పరులకు కార్యములు జేసి జీవించు వాడగును.

6. గురుడు ఆరు, యెనిమిది పంన్రెండు రాశులలో నేదో యొకటి యైన సింహరాశి యందుండగా, చంద్రుడు లగ్నమునకు నాల్గవ యింట యుండుండెనేని పరులకు పనివాడై జీవించును.

ప్రేష్యయోగము నందు బుట్టిన జాతకుడు పాపాత్ముడును, కలహప్రియుడును, కఠిన మాటలు గలవాడును, విద్యా భాగ్యములు లేనివాడును, దుష్ట రసికుడును, వంచనము జేయువాడును, అసత్యము పలుకువాడును, బ్రాహ్మణులను నిందించువాడును, కారుణ్యము లేనివాడును, కోప మాత్సర్యములతో గూడుకొనిన వాడునగును.

312 - 314 సర్పచాప యోగములు

1. పంచమస్థానము నందు రాహువుండి కుజదృష్టి గలిగియున్నను లేక పంచమ స్థానము కుజుని స్వక్షేత్రమై అందు రాహువున్న యోగ ల సర్పచాప యోగమగును.

2. పంచమాధిపతి రాహువుతో కలిసియుండి, పంచమ స్థానమున శనియుండి చంద్ర దృష్టి గలిగియున్నను లేక చంద్రునితో కలిసియున్నను సర్పచాప యోగ మగును.

3. పంచమ స్థానము కుజుని స్వక్షేత్రమై అందు, రాహువుండి బుధునితో కలిసిగాని లేక వీక్షింపబడిగాని యున్న సర్పచాప యోగమగును. ఈ యోగ జాతకుని యొక్క సంతతి సర్పములచే కరువబడి మరణమును పొందును.

315 పితృచాప సుతక్షయ యోగములు

సూర్యుడు నీచను పొంది పంచమ స్థానము నందున్నను లేక మకర నవాంశమును గాని కుంభ నవాంశమును గాని పొందియున్నను లేక పాపగ్రహముల మధ్యగతుడై యున్నను పితృచాప సుతక్షయమగును. యీ యోగమున జన్మించిన జాతకునకు పితృచాపము వలన సంతాన నష్టము గలుగును.

316. మాతృచాప సుతక్షయ యోగము

పంచమ అష్టమాధిపతులు పరివర్తన పొంది చంద్రుడును చతుర్థాధిపతి యును షష్ఠస్థానము నందున్న మాతృచాప సుతక్షయ యోగమగును. యీ యోగము న జన్మించిన జాతకునకు మాతృచాపము వలన సంతాన నష్టము గలుగును.

317. భాతృచాప సుతక్షయ యోగము

లగ్న పంచమాధిపతులు అష్టమస్థానము నందుండి, తృతీయ స్థానాధిపతి కుజ, రాహువులతో కలిసి పంచమ స్థానము నందున్న భాతృచాప సుతక్షయ యోగమగును. ఈ యోగమున జన్మించిన జాతకునకు సోదర చాపము వలన సంతాన నష్టము గలుగును.

318. ప్రేతచాప యోగము

రవి, శనులు పంచమ స్థానము నందును, క్షీణ చంద్రుడు సప్తమ స్థానమునందును, రాహువు లగ్నము నందును, గురుడు ద్వాదశ స్థానము నందున్న ప్రేత చాప యోగమగును. ఈ యోగమున జన్మించిన జాతకునకు ప్రేత చాపము వలన సంతాన నష్టము గలుగును.

319 - 320 బహుపుత్ర యోగములు

1. పంచమ స్థానము నందు రాహువుండి, శని మినహా ఇతర నవాంశను పొందియున్న బహుపుత్ర యోగమగును.

2. సప్తమాధిపతితో సంబంధించి యున్న గ్రహము యే నవాంశను పొంది యుండునో ఆ నవాంశాధిపతి లగ్న, ద్వితీయ, పంచమ స్థానముల యందున్న బహుపుత్ర యోగమగును. ఈ యోగమున జన్మించిన జాతకునకు యెక్కువ సంతానము గలుగును.

321 - 322 దత్తపుత్ర యోగములు

1. కుజశనులు పంచమ స్థానము నందుండి, లగ్నాధి పతి బుధ స్థానము నందుండి బుధ దృష్టి గలిగి గాని లేక బుధునితో కలిసిగాని యున్న దత్తపుత్ర యోగమగును.

2. సప్తమ స్థానాధిపతి ఏకాదశ స్థానము నందుండి, పంచమ స్థానాధి పతి శుభ గ్రహముతో కలిసియుండి, పంచమ స్థానము నందు కుజుడు గాని, శనిగాని యున్న యెడల దత్తపుత్ర యోగమగును. ఈ యోగమున జన్మించిన జాతకునకు దత్తపుత్రులు మాత్రమే యుండెదరు.

323 - 324 గృహనాశ యోగములు

1. చతుర్థ స్థానాధిపతి లగ్నమునకు తృతీయ స్థానము నందుండి పాపులచే చూడబడుచున్న గృహనాశన యోగమగును.

2. చతుర్థ స్థానాధిపతియున్న నవాంశాధిపతి లగ్నమునకు తృతీయ స్థానము నందున్న గృహనాశ యోగమగును. ఈ యోగ జాతకుడు తన గృహస్థులను పోగొట్టుకొనును.

325 - 326 దత్తపుత్ర యోగములు

1. చతుర్థాధిపతి శుభుడై లగ్నము నందున్న బుధుని చేతను శుభగ్రహముల చేతను చూడబడుచున్న బంధుపూజ్య యోగమగును.

2. చతుర్థ స్థానము గాని లేక చతుర్థాధిపతి గాని గురుని యొక్క సంబంధము గాని దృష్టిగాని గలిగియున్న బంధు పూజ్య యోగమగును.

యీ యోగ జాతకుడు స్నేహితుల చేతను బంధువుల చేతను పూజింపబడువాడగును.

327. బంధు భిక్షక యోగము

చతుర్థ స్థానాధిపతి పాపులతో సంబంధము గలిగియున్నను లేక పాప షష్ఠంశల యందున్నను లేక శత్రుస్థానములను పొందియున్నను లేక నీచ స్థానముల యందున్నను బంధు భిక్షక యోగమగును. యీ యోగ జాతకుడు బంధువులచే విడనాడు వాడగును.

328 - 329 మాతృ దీర్ఘాయు యోగములు

1. చతుర్థ స్థానము నందు శుభ గ్రహముండి, చతుర్థ స్థానాధిపతి యుచ్ఛను పొంది చంద్రుడు బలవంతుడై యున్న మాతృ దీర్ఘాయు యోగమగును.

2. చతుర్థస్థానాధిపతి యున్న నవాంశాధిపతి బలవంతుడై లగ్నము నుండి యున్న కేంద్రము నందున్న మాతృ దీర్ఘాయు యోగమగును.

ఈ యోగ జాతకుని యొక్క తల్లి దీర్ఘాయుష్యము గలిగి యుండును.

330 - 331 మాతృ నాశ యోగములు

1. చంద్రుడు పాపగ్రహముల మధ్యనుండి వాని సంబంధము గలిగయున్నను లేక వాని దృష్టిని పొందియున్నను మాతృనాశ యోగమగును.

2. చతుర్థాధిపతి యున్న నవాంశాధిపతి లగ్నము నుండి షష్ఠ, అష్టమ, లేక ద్వాదశ స్థానముల యందున్న మాతృనాశ యోగమగును.

యీ యోగ జాతకుని యొక్క మాతృ మరణము త్వరలో సంభవించును.

332. మాతృగామి యోగము

చతుర్థస్థానము నందు పాప గ్రహముండి, కేంద్రము నందు చంద్రుడు గాని లేక శుక్రుడు గాని యుండి పాప గ్రహముతో కలిసిగాని లేక చూడబడిగాని యున్న మాతృగామి యోగమగును. యీ యోగజాతకుడు తన తల్లిని సంగమించు నేరమును మోపబడిన వాడుగ నగును.

333. సహోదరీ సంగమ యోగము

సప్తమ స్థానాధిపతియు శుక్రుడును చతుర్థస్థానము నందు కలిసియుండి పాప గ్రహములచే జూడబడినను లేక సంబంధించి యున్నను లేక క్రూర షష్ఠంశల యందున్నను సహోదరీ సంగమ యోగమగును. యీ యోగజాతకుడు తన స్వంత సహోదరీమణులతో సంగమము నొందు నేరమును పొందువాడుగ నగును.

334 - 336 కపట యోగములు

1. చతుర్థస్థానము నందు పాప గ్రహముండి చతుర్థస్థానాధిపతి పాప గ్రహముల మధ్యనున్నను. పాప గ్రహ వీక్షణము గలిగినను లేక పాప గ్రహ సంబంధము గలిగియున్నను కపటయోగ మగును.

2. చతుర్థ స్థానము నందు శని. కుజ. రాహువులుండి దశమ స్థానాధిపతి పాప గ్రహమై దశమ స్థానమునకు పాపగ్రహ వీక్షణము గలిగిన కపట యోగమగును.

3. చతుర్థ స్థానాధిపతి. శని మాంది రాహువులతో కలిసియుండి పాప గ్రహ వీక్షణము గలిగియున్న కపట యోగ మగును.

యీ యోగ జాతకుడు వంచకుడును. కపటియును అగును.

337 - 338 నిష్కపట యోగములు

1. చతుర్థస్థానమున శుభ గ్రహమున్నను లేక యుచ్చగ్రహమున్నను. లేక అందున్న గ్రహమునకు స్వక్షేత్రము గాని లేక మిత్రక్షేత్రము గాని యై యున్న నిష్కపట యోగమగును.

2. లగ్నాధిపతి చతుర్థ స్థానమునందుండి శుభగ్రహముతో కలిసిగాని లేక చూడబడి గాని యున్నను లేక పారవతాంశము నందుగాని లేక యుత్తమాంశము నందుగాని యున్న యెడల నిష్కపట యోగమగును.

ఈ యోగ జాతకుడు మంచి మనస్సు గలవాడును. నిష్కపటియును. దురాలోచన లేనివాడును అగును.

339. మాతృ శత్రుత్వ యోగము

లగ్నాధిపతియును. చతుర్థాధిపతియును బుధుడై యుండి పాప గ్రహముతో కలిసియున్నను లేక పాప గ్రహముతో చూడబడియున్నను మాతృశత్రుత్వ యోగ మగును. ఈ యోగ జాతకుడు తల్లిని దూషించు వాడగును.

340. మాతృ స్నేహ యోగము

లగ్నాధిపతియును. చతుర్థాధిపతియును ఒకే గ్రహమైయున్నను. లేక లగ్న చతుర్థాధిపతులు మిత్రులు లేక తాత్కాలిక మిత్రులైయున్నను లేక శుభ గ్రహములచే నీక్షించబడుచున్నను మాతృస్నేహయోగమగును. ఈ యోగ జాతకుడు తల్లిని యెల్లవేళలయందు ప్రేమించు వాడగును.

341 - 342 వాహన యోగములు

1. లగ్నాధిపతి చతుర్థ, నవమ లేక ఏకాదశ స్థానముల యందున్న వాహన యోగమగును.

2. చతుర్థాధిపతి యుచ్చస్థానము నందుండి అట్టి స్థానము కేంద్రము గాని త్రికోణముగాని యైయున్న వాహన యోగమగును.

ఈ యోగ జాతకుడు వాహన సౌకర్యములు గలుగుయుండును.

343. అనపత్య యోగము

లగ్న. పంచమ. సప్తమాధిపతులును. గురుడున్న బలహీనులైయున్న అనపత్య యోగమగును. ఈ యోగజాతకుడు బిడ్డలు లేనివాడగును.

344 - 346 దేహస్థూల్య యోగములు

1. లగ్నాధిపతియును, నవాంశమునందు లగ్నాధిపతియున్న రాశ్యాధి పతియును జలరాశుల యందెందైనా యున్న దేహస్థూల్య యోగమగును.

2. లగ్నస్థానము నందు గురుడున్నను లేక జలరాశియందున్నను గురుడు లగ్నమును చూచుచున్ననూ దేహస్థూల్య యోగమగును.

3. లగ్నాధిపతి శుభగ్రహములతో కలసి జలరాశియందున్నను లేక లగ్నాధిపతి జలగ్రహమైనను దేహస్థూల్య యోగమగును.

ఈ యోగములందు జన్మించిన జాతకుడు స్థూల శరీరము గలిగి అంద వికారమైన స్వరూపము జెందియుండును.

347. సదాచంచర యోగము

లగ్నాధిపతియున్న రాశియును, లగ్నమును, చరరాశులైనను లేక లగ్నమును, నవాంశ లగ్నమును, యీ రెండును చరరాశులైనను సదా చంచర యోగమగును. ఈ యోగజాతకుడు యెల్లప్పుడు దేశద్రిమ్మరియై యుండును.

348 - 349 యుక్తి సమన్విత వాగ్మి యోగములు

1. ద్వితీయాధిపతి శుభునితో కలిసి కేంద్రము నందుగాని లేక త్రికోణము నందు గాని యున్నను లేక గురునితో కలిసిగాని చూడబడి గాని యున్న యుక్తి సమన్విత వాగ్మి యోగమగును.

2. గురుడు లేక శుక్రుడు సింహనవాంశ యందున్నప్పుడు వాక్స్థానాధిపతి పారవతాంశను పరమోచ్చను పొంది కేంద్రస్థానము నందున్న యుక్తి సమన్విత వాగ్మి యోగమగును.

ఈ యోగమున జన్మించిన జాతకుడు నేర్పరితనముగా మాటలాడు వాడును, వాగ్ధాటి గలవాడును అగును.

350 - 356 మతిభ్రమణ యోగములు

1. లగ్నమునందు గురుడును, సప్తమ స్థానమునందు కుజుడున్న మతిభ్రమణ యోగమగును.

2. లగ్నమునందు శనియును, 5 - 7 - 9 స్థానమునందు కుజుడున్న మతిభ్రమణ యోగమగును.

3. శని క్షీణచంద్రునితో కలిసి ద్వాదశ స్థానము నందున్న మతిభ్రమణ యోగమగును.

4. బుధ, చంద్రులు కేంద్రమునందు యితర గ్రహముతో చూడబడినను లేక కలిసి యున్న మతి భ్రమణ యోగమగును.

యీ పై యోగములందు జాతకుడు ఉన్మాద పీడితుడగును.

5. షష్ఠ స్థానము నందు బుధుడు గుళికునితో కలిసియున్న జాతకునకు మతి భ్రమణము గలుగును.

6. చంద్రుడు శని కేతువులతో కలిసినను జాతకునికి ఉన్మాదము గలుగును.

7. లగ్నము కన్యారాశిగాని లేక మీనరాశి గానియై యుండి, కన్యరాశి మొదటి భాగయందు శని రాహువులు కలిసియున్న జాతకుడు ఉన్మాద పీడితుడగును.

357. పరిహాసక యోగము

రవియున్న నవాంశ స్థానాధిపతి ధనస్థానము నందుండి వైశేషికాంశను పొందియున్న పరిహాసక యోగమగును. యీ యోగమున జన్మించిన జాతకుడు యుక్తిగను వికటముగా మాటలాడు వాడగును.

358. అసత్యవాది యోగము

ధనాధిపతి లేక శని కుజస్థానము నందుండి పాపగ్రహములు కేంద్రములందు గాని త్రికోణము లందు గాని యున్న అసత్యవాది యోగమగును. యీ యోగ జాతకుడు యెల్లప్పుడు అబద్ధములు పలుకు వాడగును.

359. జడ యోగము

ధనస్థానాధిపతి దశమ స్థానము నందు పాప గ్రహముతో కూడియున్నను లేక ధన స్థానము నందు రవి మాంది గ్రహములున్నను జడయోగమగును. యీ యోగ జాతకుడు నేర్పరియైనను సభాస్థలము లందు సులభముగా భయమును పొందెడి స్వభావము గలవాడగును.

360. మూక యోగము

ద్వితీయాధిపతి అష్టమ స్థానము నందు గురునితో కలసిన మూక యోగమగును. యీ మూకయోగమున జన్మించిన జాతకుడు చెవిటి వాడగును.

361. సరస్వతీ యోగము

శుభగ్రహములైన గురుడు, శుక్రుడు, బుధుడు 1 - 2 - 4 - 5 - 7 - 9 - 10 స్థానముల యందెందైనను కలిసిగాని విడిగా గాని యుండి గురుడు మాత్రము స్వక్షేత్రము, యుచ్చక్షేత్రము లేక మిత్రక్షేత్రము నందున్న సరస్వతీ యోగమగును. యీ యోగమున జన్మించిన జాతకుడు మంచి విద్యావంతుడును, కవియును, శాస్త్రములు తెలిసిన వాడును, నేర్పరియును, గౌరవ ప్రదుడును, మంచి సంతాన కళత్రము గలవాడును అగును.

362 - 368 క్షయరోగ యోగములు

1. షష్ఠమ స్థానమున రాహువును, లగ్నము నుండి కేంద్రమున మాంది గ్రహమును, లగ్నాధిపతి అష్టమము నందున్న అట్టి జాతకుడు క్షయరోగముచే బాధపడును.

2. రాహువు అష్టమము నందును, మాందిగ్రహము కేంద్రము నందును, లగ్నాధిపతి అష్టమ స్థానము నందున్న యెడల జాతకునకు 28 వ ప్రాయమునందు క్షయరోగము సంభవించును.

3. షష్ఠమ స్థానమునందు బుధుడు కుజునితో కలిసి యుండి శుక్ర చంద్రులతో జూడబడుచున్న అట్టి జాతకునిక క్షయరోగము సంభవించును.

4. షష్ఠమ స్థానమునందు శని కుజులుండి రవి రాహువులతో జూడబడుచున్న అట్టి జాతకునికి క్షయరోగము సంభవించును.

5. చంద్రుడు కుజ, శనుల మధ్యగతుడై సూర్యుడు మకరము నందున్న అట్టి జాతకుడు క్షయరోగముచే పీడింపబడు వాడగును.

6. చంద్రుడు శనితో కలిసియుండి కుజునితో చూచుచున్న జాతకుడు క్షయరోగముచే బాధపడుచుండును.

7. వృద్ధి చంద్రుడు జలరాశియందు పాపులతో కలిసియున్నను లేక చూడ బడుచున్న అట్టి జాతకుడు క్షయరోగ పీడితుడగును.

369 - 377 రేకా యోగములు

1. లగ్నాధిపతి బలహీనుడై అష్టమ స్థానాధిపతి చేత చూడబడుచుండగా గురుడు అస్తంగతుడై యుండెనేని రేక యనియెడి యోగమగును.

2. చతుర్థాధిపతి యున్న అంశనాథుడు అస్తంగతుడై యుండి ద్వాదశాధిపతి చేత జూడబడినపుడు రేకాయోగము గలుగును.

3. సుఖాధిపతి షష్ఠాధిపతి చేత–జూడబడుటయును, దశమాధిపతి రంధ్రాధి పతి చేత జూడబడుటయును, లగ్నాధిపతి పంచమమందు నీచుడై యుండుట యును, అయినపుడు రేకాయోగము గలుగును.

4. శుభగ్రహములు షష్ఠాష్టమ వ్యయ రాశులయందును పాపగ్రహములు కేంద్రత్రికోణముల యందును యుండినపుడు గూడ రేకా యోగమగును.

5. హోరాదిపతి పాపగ్రహముతో గూడుకొనిన వాడును, గురు శుక్రులు అస్తంగతులును, సుఖాధిపతి పాప గ్రహములతో గూడుకొని అస్తంగతుడును యై యుండగా రేకాయోగము గలుగును.

6. భాగ్యాధిపతి అస్తంగతుడై యుండగా లగ్నధనాధిపతులు నీచ యందుండినను రేకా యోగము గలుగును.

7. మూడు గ్రహములు అస్తంగతులై నీచ యందుండగా లగ్నాధిపతి దుష్టస్థానముల యందున్నను లేక బలహీనుడై యున్నను రేకాయోగము గలుగును.

8. పాపగ్రహములు లగ్న ధన భాగ్య రాజ్య లాభ సుఖ పుత్ర కళత్ర భ్రాతృస్థానముల యందుండి నాచాది పాపుల చేత జూడబడిరేని ఆయుష్కాలము నందలి తొమ్మిదవ భాగమునందు రేకాయోగము గలుగును.

9. ఒకటి రెండు మూడు పాపగ్రహములు విక్రమ స్థానము నందుండి శత్రు పాప నీచ గ్రహముల చేత చూడబడిరేని క్రమముగా ప్రథమ, మధ్య మాంత్య వయస్సుల యందు రేకాయోగము గలుగును.

రేకాయోగమున బుట్టిన జాతకుడు విద్యారహితుడు, ధనరహితుడు, దరిద్రుడును, కాముకుడును, క్రోధము గలవాడును, దుఃఖియును, సౌభాగ్య హీనుడును, మలినుడును, భిక్షాశియుడును, ప్రతిదినము దారాపుత్రాదుల చేత నిందింప బడువాడును, దుష్టాత్ముడును, బంధుద్వేషియును, పిచ్చిపట్టిన హృదయము గలవాడును, గ్రుడ్డివాడును, బధిరుడును, కుంటివాడును, రోగము గలవాడును, నేత్రవికారము గలవాడును, దౌర్భాగ్య యోగముతో గూడుకొనిన వాడునగును.

378 - 379 సుముఖ యోగములు

1. ధనాధిపతి కేంద్రము నందుండి శుభగ్రహములచే చూడబడినను లేక శుభగ్రహములు ద్వితీయ స్థానమున కలిసి యున్నను సుముఖయోగమగును.

2. ధనాధిపతి యుచ్చక్షేత్రము, స్వక్షేత్రము, లేక మిత్రక్షేత్రమైన కేంద్రమునందుండి కేంద్రాధిపతి గోపురాంశను పొందియున్న సుముఖ యోగమగును.

ఈ యోగములందు జన్మించిన జాతకుడు ఆకర్షనీయమైన నవ్వు ముఖము గలిగియుండును.

380. రాజభ్రష్ట యోగము

ఆరూఢ లగ్నాధిపతియును ఆరూఢ ద్వాదశాధిపతియును కలిసియున్న రాజభ్రష్ట యోగమగును. ఈ యోగ జాతకునకు గొప్ప అధికార భంగము గలుగును.

381. నిష్ఠుర భాషి యోగము

చంద్రుడు శనిలో కలిసియున్న నిష్ఠుర భాషియోగమగును. ఈ యోగ జాతకుడు మాటల యందు కఠిన స్వభావము గలవాడుగనుండును.

382 - 508 రాజ యోగములు

1. వృషభ, మిధున, సింహ, కన్య, ధనుస్సు, కుంభ, మీనముల యందు గ్రహములన్నియు యున్నప్పుడు జన్మించిన జాతకుడు మదించిన యేనుగులు, గుర్రములు కలిగిన సైన్యములతో యున్న కీర్తిగల రాజగును,

2. మేష, వృషభ, తుల, మీనములందు అన్ని గ్రహములుండగా బుట్టిన వాడు సమస్త భూమండలాధిపతి యగును.

3. గ్రహములన్నియు వృషభ, ధనుస్సు మీనముల యందుండి అవి కేంద్ర స్థానములైన యెడల అట్టి జాతకుడు మహా యశోవంతుడును పృథ్వీశ్వరుడును అగును.

4. మేష, సింహ, కన్య తుల, కుంభరాశుల యందు గ్రహము లుండగా బుట్టిన వాడు భూపాలుడగును. జన్మలగ్నము లగాయితు యా రాశులు 3 - 4 - 5 స్థానములైనపుడు అధిక ధనికుడైన దేశాధిపతి యగును.

5. 1 - 2 - 3 - 4 - 5 - 7 - 9 స్థానములయందు గ్రహములుండగా బుట్టిన జాతకుడు ధర్మపరుడగును.

6. లగ్న చతుర్థ, సప్తమ, దశమ స్థానములందు శుభగ్రహములుండి ఆ స్థానములు ఆ శుభగ్రహములకు బలమైన స్థానములైనపుడును, కుజ శనులు స్థానముల యందున్నప్పుడును జాతకుడు సర్వగుణాభి రాముడగు రాజగును.

7. లగ్నము లగాయుతు ద్వితీయస్థానము శుక్రునకు నీచ లేక శత్రుక్షేత్రము కానట్టిదై అందు శుక్రుడుండగా లగ్నాధిపతి బలవంతుగా యున్న జాతకుడు రాజగును.

8. జాతకుడు రాత్రి జన్మించి యుండగా చంద్రుడు కర్కాటక నవాంశయందుండి అతి మిత్రత గలిగియుండగా శుక్రుని యొక్క యేకగ్రహ వీక్షణము గలిగియున్న రాజగును.

9. మేష, సింహ, ధనుస్సు రాశులలో నొకటి జన్మ లగ్నమై అందు కుజుడుండి మిత్రగ్రహము చేత చూడబడిన అట్టి జాతకుడు స్వంత బలము వల్ల సంపాదించిన రాజ్యాధిపత్యము గలవాడగును.

10. లగ్నము లగాయితు తృతీయ, నవమ, పంచమ స్థానములందు వరుసగా రవి, చంద్రి, గురులు బలవంతులై యున్న అట్టి జాతకుడు కుబేరునితో సమానమైన రాజుగా నుండును.

11. లగ్నము లగాయితు పంచమ స్థానమునందు గురుడును, తృతీయ స్థానము నందు చంద్రుడును, నవమ స్థానము నందు రవియును యుండగా జనించిన జాతకుడు భూపాలుడును కుబేరునితో సమానమగు ధనికుడును అగును.

12. మకరము జన్మలగ్నమై అందు కుజుడు శుభుడై యుండగా లగ్నము లగాయితు నవమ స్థానమున శనియును, సప్తమ స్థానము నందు రవి చంద్రుడున్న జాతకుడు చంచల స్వభావము గల రాజగును.

13. జన్మ లగ్నమునకు దశమ స్థానమునందు రవి యుండగా ఆ క్షేత్రము స్వక్షేత్రము త్రికోణ స్థానమై యుండి, చంద్రునకు 3 - 6 - 11 స్థానముల యందు శుక్ర, గురు, చంద్రులుండి అవి వారికి స్వక్షేత్రములై యున్న అట్టి జాతకుడు భూపాలకుడగును.

14. ద్వితీయ స్థానము నందు బుధ, శుక్ర, గురులును, సప్తమ స్థానము నందు రవి చంద్రులును యున్న యెడల శత్రు విజయమును పొందువాడును, భూపతియునగును.

15. లగ్నస్థానము నందు బుధుడును, ధనుస్సు నందు గురు, శుక్రులతో గూడిన చంద్రుడును, కన్య యందు కుజుడును, చతుర్థస్థానమైన మకర రాశియందు శని యున్నప్పుడు జాతకుడు రాజగును. అధిత బల సమేతుడైన రాజాలందరిలో పూజ్యుడగును.

16. కుజుడు బలవంతుడై మకర రాశి యందున్నప్పుడు రవి, చంద్ర, గురుల దృష్టి గలిగియున్న అట్టి జాతకుడు నరేంద్రుడగును. జాతకుడు కుత్సిత స్వభావము గలవాడైనను రాజరికము శాంతిప్రదమై నడచును.

17. సింహము నందు రవియును, కర్కాటకము నందు చంద్రుడును, మకరము నందు, శనియును, మీనము నందు గురుడును, మిథునము నందు బుధుడును, తులయందు శుక్రుడును, మేషమునందు కుజుడును యున్న జాతకుడు భూమండలాధిపతియై సామంతరాజుల జోహార్లు పొందువాడగును.

18. సింహము నందు రవియును, వృషభము నందు చంద్రుడును, మేషము నందు కుజుడును, కన్య యందు బుధుడును, ధనుసు నందు గురుడును, కుంభము నందు శనియును, తులయందు శుక్రుడును యున్న యెడల జాతకుడు భూపాలకుడగును.

19. భాగ్య రాజ్యాధిపతులు పరివర్తన గలిగి బలవంతులై యున్నప్పుడు అట్టి జాతకుడు మహా సైన్యములో పరాక్రమము గలిగి విజయ కరమైన దండయాత్రలను శత్రు సంఘములపై జేయువాడగును.

20. లగ్నము లగాయుతు 4 - 7 - 10 స్థానములలో నొకదాని యందు గురుడుండి మేషము నందు యుచ్చస్థుడైన రవి యున్నయెడల అట్టి జాతకుడు భయాదుల నుండి రక్షింపగలవాడును, దాతృత్వము గలవాడును, వేదోక్తమైన ఆచారము గలవాడును, మంచి గుణములు గలవాడును, నేర్పరియు, నమ్రత గలవాడును, కుబేరునితో సమానుడై విజయము గాంచువాడును అగును.

21. పంచమ స్థానము నందు రాజ్యాధిపతి శుభగ్రహములతో గూడుకొని యుండి, పంచమ స్థానాధిపతి ధనుస్సు నందుండగా అట్టి జాతకుడు భయాదుల

నతిక్రమించి శూరుడును, భోగియు, దీర్ఘాయుష్మంతుడును, గుణసంపన్నుడును, యేనుగుల బలము గలిగి శత్రువుల నశింపుజేయువాడును, రాజును అగును.

22. ద్వితీయ స్థానాధిపతి పారవతాంశమును పొందిన అట్టి జాతకుడు విస్తారమైన రాజ్యమును పాలించువాడును, బహుబలము గలవాడై శత్రువులను కంపింపజేయువాడును, కీర్తిప్రతాపములతో ఆనంతుడై యుండువాడును, లక్ష్మీప్రదుడై వివిధములైన దానధర్మములను జేయువాడును అగును.

23. జన్మలగ్నము చరరాశియై కేంద్రములు మూడిటి యందును శుభగ్రహములు యుచ్చస్థితిని పొందియున్న అట్టి జాతకుడు నృపతి యగును.

24. జన్మలగ్నము చరరాశియై నాలుగు కేంద్రము లందు శుభగ్రహము లుండి, పాపగ్రహ విసర్జితమై స్థానముల యందు పాపగ్రహములున్న యెడల జాతకుడు నృపుడును, ప్రఖ్యాతుడును, దేవతలలో సమానుడును అగును.

25. లగ్నస్థానమున గాని పంచమ స్థానమున గాని రవి గురులున్న జాతకుడు ధనవంతుడును, శాస్త్రజ్ఞుడును అగును.

26. లగ్నము నందు బలవంతుడైన బుధుడును, కేంద్రస్థానము నందు ద్వితీయాధిపతియు యున్న జాతకునకు శుభము గలుగును.

27. షష్ఠ స్థానము నందు పాపగ్రహమును, కేంద్రములందు శుభగ్రహము లున్న యెడల అట్టిజాతకుడు విద్యాధనములతో యుండును.

28. లగ్నాధిపతి లగ్నమందుగాని కేంద్రస్థానము నందుగాని బలవంతులతో గూడియున్న అట్టి రాజకుమారుడు రాజగును.

29. రవి మిత్రాంశల యందుండి చంద్రునచే జూడబడుచున్న నృప కుమారుడు రాజశ్రేష్ఠుడగును.

30. జన్మలగ్నము కన్యారాశియై అందు బుధ చంద్రులున్న అట్టి జాతకుడు నృపశ్రేష్ఠుడగును.

31. మేషము నందు రవి శనితో గూడి బలవంతుడై యుండగా రాజ శిశువును భూపతిని జేయును. ద్రవిడ కేరళ ప్రదేశములందు అట్టి జన్మము గలిగిన జాతకుడు యుత్తర ప్రదేశములందు మహా ధనికుడగును.

32. గురుశుక్రులు కర్కాటక మీన రాశుల యందు యుచ్చస్థులై యుండ ఆ క్షేత్రములు కేంద్రకోణములు కూడ నయ్యెనేని, రాజవంశమున జనించిన జాతకుడు రాజశ్రేష్ఠుడగును.

33. పంచమ స్థానము నందు దశమ స్థానాధిపతి బలవంతుడై యున్న అట్టి జాతకుడు కాంతిమంతుడగును, సుఖవంతుడును, యశోవంతుడును, పేరుప్రతిష్టగల వాడు అగును.

34. స్వోచ్ఛరాశి యందున్న చంద్రుని గురుశుక్రులు జూచినప్పుడు అట్టి జాతకుడు భూపతియగును.

35. పూర్ణచంద్రుని శుక్ర బుధ గురులు జూచుచున్న అట్టి జాతకుడు భూపతియగును.

36. గురుని బుధుడు జూచునప్పుడు విచిత్రమైన సంపదలు గల నృపతి యగును. అందొక గ్రహము పంచమాంశమునందున్నప్పుడు నృపాలుడగును.

37. రవి అధిమిత్ర క్షేత్రము నందుండగా చంద్రుని చేత జూడబడినప్పుడు, అట్టి జాతకుడు దొంగల గుంపులకు నృపాలుడును, సుశీలుడును, ఔదార్యుడును అగును.

38. ఒకే ప్రశస్తమైన శుభగ్రహము తన యుచ్చ కేంద్రము నందుండి, రవి కేంద్రస్థానము నందుండి బలమైన గ్రహముల చేత చూడబడుచు, పంచమ స్థానము నందు గురుడున్న మానవ నాయకుడగును.

39. కేంద్ర స్థానము నందు గురు చంద్రులు కలిసి యుండి శుక్రుని చేత చూడబడుచు గ్రహములకు నీచత్వము లేని యెడల అట్టి జాతకుడు కీర్తిని పొంది భూపతియగును.

40. మేషము నందు రవియును, వృషభము నందు చంద్రుడును, కుంభము నందు శనియును యుండి అందొక రాశి జన్మలగ్నమై యున్న రాజయోగమగును.

41. మిథునము నందు బుధుడును, సింహము నందు గురుడును, వృశ్చికము నందు కుజుడును యుండి అందొక రాశికి జన్మలగ్నమై యున్న రాజయోగమగును.

42. వృషభము నందు చంద్రుడును, మకరమందు కుజుడును యుండి అందొక రాశి జన్మలగ్నమై యున్న రాజయోగమగును.

43. లగ్నమందు చంద్రుడుగాని లేక శని గాని యుచ్చయందుండి కన్య యందు రవి బుధులున్న రాజయోగమగును.

44. తులారాశి యందు శుక్రుడును మేషమునందు కుజుడును, కర్కాటకము నందు గురుడును యున్నయెడల రాజయోగమగును.

45. వృషభము లగ్నమై రవి చంద్రులు ధనుస్సునందును, కుజుడు మకరము నందును యున్న రాజయోగమగును.

46. ఐదు గ్రహములు ఉచ్చమూల త్రికోణ స్వక్షేత్రగతులైనపుడు రాజయోగమగును.

47. సప్తమ స్థానము నందు చంద్ర శనులును, ధనుస్సునందు గురుడును, లగ్నము నందు యుచ్చ రవియును యున్న రాజయోగమగును. ఈ జాతకుడు నృపుడగును.

48. లగ్నము లగాయితు తృతీయ స్థానము నందు చంద్రుడును, షష్ఠస్థానము నందు కుజుడును, నవమ స్థానము నందు బుధుడును, ద్వాదశ స్థానము నందు గురుడును యున్న యెడల అట్టి జాతకుడు గుణవంతుడైన రాజగును.

49. జన్మలగ్నము వృషభమై అందే చంద్రుడును, చతుర్థస్థానము నందు రవియును, సప్తమ స్థానము నందు గురుడును, దశమ స్థానము నందు శనియును యున్న రాజయోగమగును.

50. జన్మలగ్నము కన్యారాశియై అందు బుధశుక్రులుండి, మకర రాశి పూర్వార్థము నందు కుజుడును, ధనుస్సులో గురు చంద్రులును యున్న యెడల రాజయోగమగును.

51. చతుర్థ స్థానము నందు గురు శుక్రులున్న అట్టి జాతకుడు రాజ కుమారుడు భూపాలుడును అగును.

52. కర్కాటకము నందు చంద్రునితో గురుడు కలిసియున్న అట్టి జాతకుడు రాజగును.

53. గురుడు బుధునిచే జూడబడుచున్న అట్టి జాతకుడు గుణవంతుడు, జ్ఞాని, నృపతి యగును. ఆ స్థానము పంచమ రాశియై బలము గలిగియున్న అట్టి జాతకుడు రాజగును.

54. సప్తమస్థానము నందు శని గురులుండి వానికి అన్యోన్య వీక్షణలు పూర్ణముగా యున్న అట్టి జాతకుడు వస్తు భూమ్యాదులున్నవాడును, ధన గుణ హీనుడైనను ప్రశస్త జీవితమునకు లోపము లేని వాడగును.

55. సింహరాశియందు గురుడును, కన్యారాశి యందు శుక్రుడును, మిధున రాశి యందు శనియును చతుర్థ స్థానము స్వక్షేత్రమై అందు కుజుడున్న జాతకుడు మానవ నాయకుడగును.

56. లగ్న, చతుర్థ పంచమ, రాజ్యాధిపతులు భాగ్యాధిపతితో గూడి బలమైన స్థానము నందున్నప్పుడును లేక పరస్పర వీక్షణములున్నప్పుడును జాతకుడు రాజశ్రేష్టుడగును.

57. లగ్నాధిపతితో పంచమ భాగ్యాధిపతులున్నపుడు రాజయోగమగును.

58. చతుర్థస్థానము నందు రాజ్యాధిపతి యుండి లగ్న భాగ్యాధిపతులతో గూడుకొని యున్నను లేక వీక్షణమున్నను రాజయోగమగును.

59. కేంద్ర త్రికోణాధిపతులు గలిసి బలవంతులైయున్నప్పుడు జాతకునకు రాజయోగము గలుగును. గ్రహములు దుర్బలముగ యున్నప్పుడు జాతకుడు ధనవంతుడగును.

60. స్వగృహమైన పంచమ స్థానము నందు శుక్రుడును, లాభ స్థానము నందు శనియున్న జాతకుడు సర్వసంపదలతో నృపుడగును.

61. పంచమ స్థానము నందు రాహువు శని కుజులతో నుండగా జాతకుడు ధనవంతుడగును. అది నీచ స్థానముగా యుండి 2 - 3 - 10 స్థానము లందు గ్రహములుండగా జాతకుడు సమస్తము గల భూపతియగును.

62. నవమ స్థానమునందు శనియును, మకరము నందు కుజుడును, పంచమ స్థానము నందు గురు, బుధ, శుక్రులును యున్న అట్టి జాతకుడు క్రియాపరుడును, గొప్ప ధన వాహనము గలవాడును, ఉత్తమ సైన్యములతో దండయాత్రలు జేయువాడును అగును.

63. పంచమ స్థానమైన కర్కాటకము నందు చంద్రుడును, లాభస్థానమున శనియును యున్నయెడల అనేక విధముల ధన సమృద్ధి గలవాడును, ధర్మవృద్ధి గల వాడును, భూపతియు నగును.

64. బుధుడు లాభస్థానము నందుండి, పంచమ స్థానము మకరము లేక కుంభమై అందు శని యుండగా ఉన్నతమైన ధనవంతుడగును.

65. చతుర్థాధిపతి దశమాధిపతులు పరివర్తన గలిగి యుండి వారి పంచమ నవమాధిపతుల దృష్టి సంబంధము గలిగినపుడు రాజ్యవంతుడగును.

66. పంచమ, దశమ, చతుర్థ లగ్నాధిపతులు, నవమాధిపతితో గలిసి యుండగా రధాధి సకల బలములతో గూడిన నృపుడగును.

67. చతుర్థదశమాధిపతులు పంచమ స్థానాధిపతితో గలిసినను భాగ్యాధిపతితో గలిసినను రాజ్యవంతుడగును.

68. చంద్ర గురు శుక్రులలో నొకరు ఉచ్చయందుండి ధనస్థానము నందొక గ్రహము బలవంతులై యున్న అట్టి జాతకుడు లక్ష్మీప్రదుడగును.

69. షష్ఠ, అష్టమాధిపతులు నీచను పొందిన వారై లగ్నమును జూచినను లేక గ్రహము తృతీయ లాభస్థానములందు నీచను పొంది లగ్నమును జూచినను అట్టి జాతకుడు రాజ్యము గల వాడగును.

70. మకర కుంభములలో నొకటి లగ్నమై కుజుడు మకరము నందుండి యుచ్చస్థుడై ధనుస్సు నందు రవిచంద్రులున్న భూపతియగును.

71. కుంభమునందు చంద్రుడు అష్టమాంశను పొంది ఆ రాశి పంచమ స్థానము గాని నవమ స్థానము గాని యై యుండగా మేషము నందు అష్టమ భాగము పొందిన కుజుడు యున్నప్పుడును, బుధుడు, మిధునము నందు 21 భాగము యందున్నప్పుడు జాతకుడు భూపతియగును.

72. చతుర్థ స్థానాధిపతి నవమ లేక దశమ స్థానము నందును లేక చతుర్థము నందుగాని లగ్నము నందుగాని మిత్రాంశను పొందినను లేక శుభగ్రహ వీక్షణ సంబందాదులున్నను జాతకుడు వస్తువాహన మొదలగు ప్రశస్తమైన సముదాయములతో నుండును.

73. నవమ స్థానము నందు శుక్రుడును, దశమ స్థానము నందు పూర్ణచంద్రుడును, యేకాదశ స్థానము నందు యితర గ్రహములుండగా పృధ్వీపతియగును.

74. సింహము నందు రవియును, కర్కాటకము నందు చంద్రుడును యుండగా గురు దృష్టి గూడ గలిగియున్నప్పుడు యెల్లప్పుడు పృధ్వీపతిగా యుండును.

75. మీనము నందు చంద్రుడును, కర్కాటకము నందు గురుడును, కుంభమునందు శుక్రుడును యున్న జాతకుడు యేనుగులు, గుర్రములు గలవాడును రాజును అగును.

76. లగ్నమునందు రవియు, కుంభము నందు శుక్రదృష్టి గల శనియు, కర్కాటకము నందుగాని మీనము నందుగాని చంద్రుడున్న జాతకుడు రాజగును.

77. స్వక్షేత్రము లందు గ్రహములున్నప్పుడు కులతుల్యుడును, కులశ్రేష్ఠుడును, బంధు గౌరవమును, ధనమును, సుఖమును గలవాడును, రాజ సమానుడై భూపాలకుడగును.

78. భాగ్యస్థానమున ఆ రాశ్యాధిపతి. యుచ్చపొందిన గ్రహము కూడి యున్నను. దృష్టి గలిగినను జాతకుడు రాజగును.

79. మీన లగ్నమై అందు శుక్రుడును. పంమ స్థానము నందు గురు చంద్రులున్న అట్టి జాతకుడు నీచ కులమున బుట్టిన వాడైనను జాతకుడు రాజగును.

80. ద్వితీయ స్థానము నందు కుజ. శుక్రులును. మీనమందు గురుడును. తుల యందు బుధుడును. మేషయందు శనియును. వృశ్చికయందు చంద్రుడును యున్న రాజయోగ మగును.

81. భాగ్యాధిపతి పంచమ స్థానము నందును. పంచమ స్థానాధిపతి నవమ స్థానమందును యున్న యెడల అట్టి జాతకుడు అతి విచిత్రమైన మణులు గల కిరీట ధారియగు రాజగును.

82. రాజ్యాధిపతి పంచమ స్థానము నందును. పంచమాధిపతి దశమ స్థానము నందును యుండి త్రికోణాధిపతిచే జాడబడుచున్న అట్టి జాతకుడు రాజగును. శుభ క్షేత్రములైన కేంద్రరాశులలో శుభగ్రహములున్న శుభప్రదమైన కర్మలు, కార్యములు చేయించును.

83. చతుర్థ స్థానము నందు శుక్ర. గురు. చంద్ర. రవి. కుజ. శనులున్న జాతకుడు రాజగును.

84. లగ్నము నందు శని చంద్రులును. త్రికోణములందు రవి గురులును. దశమ స్థానము నందు కుజుడును యున్న యెడల రాజయోగమగును.

85. లగ్నము నందు పాపులును. వ్యయస్థానము నందు శుభులును. ద్వితీయము నందు పాపులును యున్న యెడల జాతకుడు భూపతి యగును.

86. గురుడు యుచ్చస్థుడై కేంద్రస్థానము నందును. శుక్రుడు దశమ స్థానము నందును యున్న అట్టి జాతకుడు ముద్రాధికారము గలిగి మంచి ప్రఖ్యాతివంతుడుగా యుండును.

87. మేషము నందు రవి. గురులునే. దశమ స్థానము నందు కుజుడును. నవమ స్థానము నందు శుక్ర. బుధ. చంద్రులును యున్న అట్టి జాతకుడు అన్ని దిశలయందు విజయ ప్రదమగు యాత్రలు గావించి సర్వ ప్రపంచమునకు ఆశ్చర్యము గొల్పువాడగును.

88. పంచమ స్థానము నందు అస్తంగతులుగాని. బుధ. శుక్ర. గురులును. అట్లె మకరమందు కుజుడును. షష్ఠస్థానము నందు రవియును. నవమ స్థానము నందు శనియున్న అట్టి జాతకుడు శత్రు సంహారము జేయుచు ప్రపంచ యాత్రలు జరుపు రాజగును.

89. మీనము లగ్నమైన అందు శుక్రుడును. కర్కాటకము నందు చంద్ర గురులును. మేషము నందు రవి కుజులును యున్న జాతకుడు రాజగును.

90. మకరము లగ్నమై అందు శనియుండి సప్తమ స్థానమున రవి చంద్రులును లాభస్థానమునందు కుజుడును. అష్టమ స్థానము నందు శుక్రుడును యున్న అట్టి జాతకుడు రాజ వంశమున పుట్టినట్లయిన రాజగును.

91. శని దృష్టిగల చంద్రుడు యుచ్ఛయందుండి, రవి, గురు, శుక్రులు గూడ యుచ్ఛస్థానముల యందున్న అట్టి జాతకుడు గొప్ప రాజయోగము గల వాడగును.

92. లగ్నాధిపతి బలవత్తరమైన శుభగ్రహమై పూర్ణచంద్రుని చూచినచో అట్టి జాతకుడు నృపతియగును.

93. ఉచ్ఛస్థుడైన బుధుడు జన్మలగ్నము నందును అనగా కన్యాలగ్నము నందును, మకరమందు కుజ, శనులను, ధనుస్సునందు గురు, చంద్ర, శుక్రులును యున్న అట్టి జాతకుడు తాబుట్టిన దేశమునకే రాజగును.

94. సింహము నందు రవియు, మకరము నందు చంద్రుడును యున్న అట్టి జాతకుడు భూపతి యగును.

95. కర్కాటక లగ్నమందు గురుడును, మేషము నందు రవియును, వృషభరాశి యందు శని, శుక్ర, బుధలును యున్న అట్టి జాతకుడు ప్రఖ్యాతి సుగణములు గల భూపాలకుడగును.

96. మకర లగ్నమందు శనియును, సింహమందు రవియును, మిథునమందు బుధుడును, మేషము నందు కుజుడును, తుల యందు శుక్రుడును, కర్కాటకము నందు చంద్రుడును యున్న అట్టి జాతకుడు భూములు, సముద్రములు గల రాజగును.

97. సింహలగ్న మందు రవియును, మేషమందు చంద్రుడును, కుంభమందు శనియు, ధనుస్సు నందు గురుడును, మకరమందు కుజుడు యున్న అట్టి జాతకుడు రాజాధిరాజగును.

98. మేషరాశి లగ్నమై సప్తమ స్థానమునందు గురుడును, చతుర్థ స్థానము నందు చంద్రుడును, దశమ స్థానము నందు శుక్రుడును యున్న యెడల అట్టి జాతకుడు మంచి కీర్తి ప్రతిష్టలు గల మహీపతియగును.

99. కర్కాటక లగ్నమందు గురుడును, సప్తమ స్థానము నందు శుక్రుడును చతుర్థస్థానమందు శనియును, దశమ మందు కుజుడును యున్న అట్టి జాతకుడు దిగ్విజయ యాత్రలు జేయు రాజగును.

100. మకరము లగ్నమై అందు చంద్రుడును, సింహరాశి యందు రవియును, వృశ్చిక యందు గురుడును, కుంభము నందు శనియును యున్న మంచి నియమము గల ప్రజా రాజగును.

101. మేషము లగ్నమై అందు రవియుండి, శని చంద్రులు సప్తమ స్థానము నందును, గురుడు ధనుస్సు రాశి యందున్నప్పుడు భూపతియగును.

102. వృషభము లగ్నమై అందు చంద్రుడును, సింహరాశి యందు రవియును, వృశ్చిక . యందు గురుడును, కుంభము నందు శనియును యున్న మంచి నియమముగల ప్రజా రాజగును.

103. మకరము లగ్నమై అందు శనియును, తృతీయ స్థానము నందు చంద్రుడును, షష్ఠస్థానము నందు కుజుడును నవమ స్థానము నందు బుధుడును,

వ్యయ స్థానము నందు గురుడును యున్న అట్టి జాతకుడు కీర్తి ప్రతిష్టలు గలిగి శ్రేష్టులైన వారిపై రాజ్యాధిపత్యము చేయగల రాజగును.

104. ధనుస్సు రాశియందు చంద్ర గురులును, మకరమందు కుజుడును శుక్ర బుధులు యుచ్చస్థానముల యందుండి అందొకటి లగ్నమైన అట్టి జాతకుడు గుణవంతుడును, శ్రేష్టుడునగు రాజగును.

105. బుధుడు కన్యాలగ్నము నందును, కుజ శనులు పంచమ స్థానము నందును, చంద్ర, శుక్ర, గురులు చతుర్థస్థానము నందున్న అట్టి జాతకుడు రాజ్యాధిపత్యము గల వాడగును.

106. మీనము లగ్నమై అందు చంద్రుడును, కుంభము నందు శనియును, మకరము నందు కుజుడును, సింహము నందు రవియును యున్న యెడల అట్టి జాతకుడు ప్రజాశాసన కర్తగా యుండును.

107. మేషము లగ్నమై అందు కుజుడును, కర్కాటకము నందు గురుడును యున్న యెడల అట్టి జాతకునకు రాజ్యాధిపత్యము గలుగును.

108. కర్కాటకము లగ్నమై అందు కుజుడును, కర్కాటకము నందు గురుడును యున్నయెడల అట్టి జాతకుడు గుణవంతుడైన భూపాలుడగును.

109. కర్కాటకము లగ్నమై అందు గురుడు, లాభస్థానము నందు చంద్ర శుక్ర బుధులును, మేషము నందు రవియున్న యెడల అట్టి జాతకుడు పరాక్రమము గల రాజగును.

110. కన్యాలగ్నము నందు బుధుడును, దశమ స్థానమైన మిథునములో శుక్రుడును, సప్తమ స్థానమైన మీనమందు చంద్ర గురులును, పంచమ స్థానము నందు కుజ శనులున్న అట్టి జాతకునకు రాజ్యాధిపత్యము గలుగును.

111. బలమైన గ్రహములు మూడు యుచ్చ స్వక్షేత్ర, మూల త్రికోణ రాశుల యందున్నప్పుడు రాజ వంశము నందు పుట్టిన జాతకుడు రాజుగా నుండును. అట్లు అయిదు గ్రహములున్నప్పుడు హీన వంశములో పుట్టిన వాడైనను భూపాలకుడగును. గ్రహములు బలహీనులైనపుడు జాతకుని ధనవంతునిగా జేయును.

112. లగ్నము నందు పాప గ్రహము లుండి, గురుడు కర్కాటకము నందుండి వీక్షించుచున్న అట్టి జాతకుడు దైవ భక్తుడును, బ్రాహ్మణ భక్తుడును, దైవ గృహములు నిర్మించువాడును అగును.

113. వృషభ లగ్నమునందు చంద్రుడును, చతుర్థమందు రవియు సప్తమమందు గురుడును, దశమ స్థానము నందు శనియున్న అట్టి జాతకుడు ప్రచంచ సేనాపరివార సమేతముగా దండయాత్రలు జేయుచుండును.

114. శుక్రుడు లేక బుధుడు యుచ్చయందుండి లగ్నస్థానము నందుండగా అనగా మీన లగ్నమున శుక్రుడు యుండగా లేక కన్యలగ్నమై అందు బుధుడుండగా మకరమందు శనియును, ధనుస్సునందు గురుచంద్రులును యున్న యెడల అట్టి జాతకుడు భూపతియగును.

115. కర్కాటకమందు రవి చంద్రులును, షష్ఠస్థానము నందు గురుడును, కన్యారాశియందు బుధుడును, లగ్నమునందు బలమగు గ్రహము లేక గ్రహములు యున్న యెడల అట్టి జాతకుడు రాజాధిరాజు అనే బిరుదును పొందునట్టి రాజగును.

116. భాగ్య రాజ్యాధిపతులు యిద్దరు శుభగృహముల యందుండుటయు, వారు రాజ్యస్థానమునందు గలియుటయు, భాగ్యస్థానమున యుండుటయు, కేంద్ర స్థానముల యందుండి వారిరువురు వీక్షణము గలవారై యుండుటయు రాజ యోగమగును. ఆ భాగ్య రాజ్యాధిపతులకు ద్వితీయ భావాధిపుని సంబంధమున్న ప్పుడు అట్టి జాతకుడు గొప్ప ధనవంతుడగును. చతుర్థాధిపుని సంబంధము న్నప్పుడు వివిధ ధన వాహనాదులు గల్గియుండును.

117. ఉచ్ఛస్థానమును కేంద్రమును అగు కర్కాటకము నందు గురుడును దశమ స్థానమున శుక్రుడును గల జాతకుడు ముద్రాధికారము గలవాడగును.

118. కర్కాటకము నందుగాని లేక ధనుస్సు నందుగాని చంద్రునితో గురుడుండి కన్యయందు రవి బుధులు యుండి కన్యయే లగ్నమైనపుడు లేక మేష లగ్నమై అందు రవి యున్నప్పుడు అట్టి జాతకుడు రాజ్యపాలకుడగును.

119. మేషము నందు రవి గురులును, దశమ స్థానము నందు కుజుడును, నవమ స్థానము నందు శుక్ర బుధ చంద్రులును యుండగా పుట్టిన జాతకుడు గొప్ప సైన్యములతో విజయ యాత్రలు గావించి ప్రపంచ దేశములన్నిటిని జయించు శక్తి గల రాజగును.

120. కన్యాలగ్నమున బుధుడును, మీనము నందు గురుడును యుండగను, రవి కుజులు బలవంతులై యుండగను పుట్టిన జాతకుడు మహారాజ్య పాలకుడగును.

121. రాజ్యాధిపతి తన యుచ్ఛస్థానము నందుండగా 1 - 2 - 4 - 5 - 7 - 9 స్థానాధిపతులు తమ యుచ్ఛరాశులయందు గాని తదితర రాశుల యందుగాని మిక్కిలి బలవంతులై యున్నప్పుడు అట్టి జాతకుడు మహారాజగును.

122. సింహము లగ్నమై మేషము నందు సూర్యుడును, షష్ఠభావమైన మకరమునందు కుజుడును, దశమ స్థానమైన వృషభము నందు శుక్రుడును, తృతీయమైన తుల యందు శనియును యున్న జాతకుడు అధిక శక్తివంతమైన భూపాలకుడగును.

123. లగ్నము నందు రాజ్యాధిపతియు, భాగ్యస్థానము నందు లగ్నాధిపతి యున్న అట్టి జాతకుడు మహారాజగును.

124. లగ్నము లగాయితు పంచమస్థానము మకరము లేక కుంభమై అందు శనియుండి, యేకాదశ స్థానము నందు బుధుడున్న అట్టి జాతకునకు అన్ని విధములైన భావములు వృద్ధిజెంది ధనాభివృద్ధి యెక్కువగా యుండును.

125. లగ్నము లగాయితు పంచమస్థానము సింహమై అందు రవి యుండగా యేకాదశ స్థానము నందు గురుడున్న అట్టి జాతకుడు శీఘ్రకాలములో ధన, వాహన రత్నాదులు గలవాడగును.

126. జన్మలగ్నము కర్కాటకమై అందు చంద్రుదుండి. ఆ చంద్రునితో గురు కుజులు కలియనప్పుడా జాతకుడు తాత్కాలికముగా లేక అప్పటికప్పుడు ధనవంతుడగును.

127. ధనుర్మీనరాశులలో నొకటి జన్మలగ్నమై అందు గురుడుండి. ఆగ్రహముతో చంద్రకుజులు గలియునప్పుడు అట్టి జాతకుడు చలనము లేని ధనికుడగును.

509 - 552 రోగ యోగములు

1. రాహువు లగ్నమందు కుజశనులతో గూడుకొనియున్న బృహద్బీజమను రోగము గలుగును.

2. లగ్నాధిపతి మృతగతుడై రాహువుతో గూడుకొని యున్నను. రంధ్ర స్థానము నందు శనియున్నను. బృహద్బీజమను రోగము గలుగును.

3. లగ్నము నందు రాహువును. గుళికుడు త్రికోణము నందును. శని కుజులు అష్టమ రాశి యందున్నను. లగ్నాధిపతియున్న అంశనాధుడు రాహు కుజ మాంధి శని గ్రహములతో గూడుకొని యున్నను. లగ్నమునందు సూర్యుడుండి కుజుని చేత జూడబడినను. గుల్మ క్షయ శ్వాసల చేత పీడింపబడును.

4. లగ్నము నందు అంగారకుడుండి శని సూర్యునిచేత జూడబడెనేని మసూఛి కాది రోగముల చేత పీడింపబడును.

5. విక్రమ స్థానాధిపతి బుధునితో గూడుకొని యున్ననూ లేక నీచగ్రహము మూడవ స్థానము నందును.మూఢ గ్రహము శత్రుస్థానము నందును యుండి పాపుల చేత జూడబడెనేని గళరోగము గలుగును. మరియును విషభక్షణాది రోగముల వలనను ధననష్టము వలనను మరణము గలుగును. లగ్న షష్ఠాధిపతులు రాహు కేతువులలో గూడుకొని కేంద్ర త్రికోణముల యందుండిరేని గళరోగము గలుగును. పాపులు తృతీయము నందుండి మాంద్యాధి గ్రహములతో గూడుకొని యుండెనేని గళరోగము గలుగును.

6. శని బలవంతుడై కుజునితో గూడుకొని తృతీయస్థానము నందున్న తీటరోగము గలుగును.

7. సూర్యుడు రిపుస్థానము నందుండి పాపులతో గలిసినను పాపులచేత చూడబడుచున్నను, పైత్యరోగము గలుగును. సూర్యుడు అష్టమము నందుండగా అంగారకుడు బలరహితుడును పాపులు ధనస్థానము నందున్న వారలును అయిన యెడల పైత్యరోగము గలవాడగును.

8. భ్రాతృస్థానము పాపులచేత జూడబడి పాపులతో గూడబడియుండగను. తృతీయాధిపతి పాపషష్ఠ్యాంశల యందుండగను కర్ణరోగము గలుగును.

9. అంగారకుడు బుధునితో గూడుకొని శత్రుస్థానము నందుండి క్రూరాంశము పొంది శుక్ర, చంద్రుల చేత జూడబడుచుండగా కేతువు ధనాష్టమములను పొందియున్నను వ్రణరోగము గలుగును. షష్ఠాధిపతి పాపులతో గూడుకొని లగ్నమందుగాని అష్టమము నందుగాని యున్న యెడల వ్రణములు గల

శరీరము గలవాడగును. షష్ఠాధిపతి పాపులతో గూడుకొని కర్మము నందుండగా శుభుల చూపులేని వాడైనను శరీరము నందు వ్రణములు గలవాడగును.

10. లగ్నాధిపతి, కుజుడు, బుధుడు అనువారు క్రూరస్థానముల యందుండి షష్ఠస్థానమును జూచిరేని అపాన రోగమైనను పవిత్రరోగమైనను గలుగును.

11. లగ్న షష్ఠాధిపతులు సూర్యచంద్రులతో గూడుకొని యుండిరేని జ్వరరోగము గలుగును.

12. లగ్న షష్ఠాధిపతులు అంగారకునితో గూడుకొని యుండిరేని నీటనైనను, యుద్ధము చేతనైనను, స్ఫోటకము వలననైనను మరణము గలుగును.

13. లగ్న షష్ఠాధిపతులు బుధునితో గూడుకొని యుండిరేని పిత్తరోగము వలన ఆపదలు గలుగును. బృహస్పతితో గూడుకొని యుండిరేని వ్యాధి లేకుండా జేయుదురు. శుక్రునితో గూడి యుండిరేని భార్యకు రోగము గలుగను.

14. లగ్న షష్ఠాధిపతులు శనితో గూడుకొని యుండిరేని జాతకునకు అతివాత రోగము గలుగును.

15. షష్ఠాధిపతి చంద్రునిలో గూడుకొని లగ్నము నందుండెనేని శిశ్నరోగము గలుగను. షష్ఠాధిపతి శుభగ్రహముల యొక్క దృక్సంబంధము లేనివాడై కుజునితో గూడుకొని యుండినను లింగరోగము గలవాడగును.

16. క్షీణచంద్రుడు పాపగ్రహములతో గూడుకొని శనిగృహము నందుండి యుదయించినను, ఆరు ఎనిమిది స్థానముల యందుండినను గుల్మాది రోగములు గలుగును.

17. శని సప్తమ స్థానము నందుండగా చంద్రుడు పాపగ్రహముల యొక్క మధ్య యుండెనేని నిద్రధి మొదలగు రోగముల చేత పీడింపబడును.

18. బలహీనుడై అంగారకుడు లగ్నమునందును, షష్ఠాధిపతి పాపులతో గలిసి ఆరవ స్థానమునందును, రాహువు సప్తమాష్టములలో నెక్కడైనా యుండగా శని అష్టమమున నున్నను కుక్షిరోగము గలుగును.

19. రాహువు చతుర్థము నందుండి పాపుల చేత జూడబడుచుండగా లగ్నాధిపతి బలహీనుడై యున్నను, లగ్నాధిపతి రిపు నీచరాశుల యందును కుజశనులలో నొకడు సుఖస్థానము నందున్నను వ్రచ్ఛూల రోగము గలుగును.

20. అష్టమాధిపతి దుర్బలుడై లగ్నము నందుండి పాపులచేత జూడబడుచుండగా పరిభవ స్థానము నందు శని యుండెనేని వాంతి భ్రాంతి పాండురోగములు గలుగును. చంద్రుడు కుజునితో గూడుకొని శత్రుస్థానము నందున్న వాంతి భ్రాంతుల వలన పాండురోగము గలుగును.

21. సూర్యుడు శత్రుస్థానమున చంద్రకుజులతో గూడుకొని యున్న శూలరోగము గలుగును.

22. శత్రు స్థానాధిపతి కుజునిచేత జూడబడి లగ్నము నందైనను, ధశమము నందైనను, సప్తమము నందైనను యున్నయెడల అభిచారిక రోగము గలుగును. అంగారకుడు లగ్నాధిపతితో గూడుకొని లగ్నము నందైనను

కేంద్రములయందైనను యుండి యుండగా శత్రుస్థానాధిపతి లగ్నము నందుండెనేని అభిచారిక రోగము గలుగును.

23. గురుడు లగ్న దశను చతుర్థస్థానముల యందెందైనా యుండి కేంద్రమున మాంధి యుండిన దేవతా దర్శనము వలన రోగములు గల వాడగును.

24. శని సప్తమమునందున్నను, శుభులు చరలగ్నములయందును యుండగా చంద్రుడు పాపుల చేత జూడబడెనేని భూత ప్రేత పిశాచాదుల వలన రోగము గలుగును.

25. చంద్రుడు ఆరవ ఇంటి యందుండి పాపులతో గూడుకొని పాపులచేత జూడబడెనేని వాతరోగము గలుగును.

26. అంగారకుడు గాని సూర్యుడుగాని షష్ట స్థానమునందు పాపులతో గలిసియుండి పాపుల చేత జూడబడెనేని శోణిత పిత్తరోగము గలుగును. మరియు బుధుడు ఈ విధముననే యున్న కఫరోగము గలుగును. శుక్రుడుండెనేని మూలాతి సారము గలుగును. శని యుండెనేని గుల్మరోగము గలుగును. రాహుకేతువు లుండిన పైశాచ రోగము గలుగును.

27. శని గుళిగ గ్రహముతో గూడుకొనినవాడై షష్టస్థానము నందుండి సూర్య, కుజ, రాహువుల చేత జూడబడి శుభగ్రహముల యొక్క దృగ్యోగాది సంబంధములు లేని వాడయ్యేనేని కాస శ్వాస క్షయ రోగములు గలుగును.

28. ద్వాదశము నందు పాపులును, ఆరవ స్థానము నందు చంద్రుడును, అష్టమము నందు శనియును, పాపాంశము యందు లగ్నాధిపతియును యున్న యెడల :.నన రోగము గలుగును.

29. శని కర్కాటకము నందును, చంద్రుడు మకరము నందును యున్న యెడల జలోదర రోగము గలుగును.

30. శన్యంగారకులు షష్టమము నందుండి రవి రాహువుల చేత జూడబడినను లగ్నాధిపతి బల రహితుడు నయ్యేనేని దీర్ఘరోగము గలవాడగును.

31. చరరాశి లగ్నమై షష్టాధిపతి చేత చూడబడియును, లాభ స్థానము కుజునితో కూడుకొనినదియును, ధర్మస్థానము స్థిరరాశియును, సప్తమ స్థానము ద్వంద్వ రాశియును నై యుండగా అభిచార కృత్యము వలన రోగము గలుగును.

32. బృహస్పతి శనితో కూడుకొనియును, అర్ధచంద్రుడు దశమమందును, లగ్నమునందు కుజుడును యున్న యెడల శోషణ రోగము కలుగును. సూర్యచంద్రులు సింహరాశియందున్నప్పుడు గూడ శోషణ రోగము గలుగును.

33. సూర్యుడు లగ్నము నందును అంగారకుడు కళత్రస్థానము నందున్న యెడల ఉన్మాదరోగము గలవాడగును. లగ్నము నందు శనియును కళత్రము నందుగాని పంచమ నవముల యందుగాని అంగారకుడును యున్న యెడల ఉన్మాదము గలుగును. ధనురాధికము జన్మలగ్నమై యుండగా సూర్యచంద్రులు పంచమనవముల యందున్నను, పంచమ నవమాధిపతులతో గలిసినను కేంద్రాధిపతులను గలిసినను ఉన్మాద బుద్ధిగలవాడగును.

34. చంద్రుడు శనితో గూడుకొని కర్కటక కుంభ నవాంశలందైనను వృశ్చిక నవాంశయందైనను యన్న యెడల గుహ్యరోగము గలుగును.

35. చంద్రుడు సుఖస్థానము నెరదుండి సుఖాధిపతితోడను పాపులతోడను కూడుకొని యుండెనేని కంఠరోగము గలవాడగును.

36. చంద్రుడు పాపుల తోడను రాహువు తోడను కూడుకొని ద్వాదశము నందైనను అష్టమ స్థానము నదైనను యున్న యెడల ఉన్మాదము గలవాడగును. రోషము గలవాడును, సర్వకాలముల యందును కలహమును చేయువాడును అగును.

37. వ్యయమునందు చంద్రుడైనను గురుడైనను, పంచమ నవముల యందు శనియును, సప్తమము నందైనను అష్టమము నందైనను సూర్యుడును యుండి నీచాది పాపాంశలను పొందిరేని దంతాక్షి రోగము గలవాడగును.

38. పాపగ్రహములు నాలుగు ఐదు స్థానము లందైనను, యెనిమిది పండ్రెండు ఆరు స్థానముల నందైనను యుండి శుభగ్రహముల చేత జూడబడక పోయిరేని అంధుడగును. శుభగ్రహముల చేత జూడబడిరేని అంధుడు కానేరడు.

39. లగ్నాధిపతి తప్ప తక్కిన గ్రహములు లగ్నము నందుండిరేని కుష్టు రోగము గలుగును. మరియును, శని యుండెనేని నీల కుష్ఠమును, సూర్యుడుండెనేని రక్తకుష్టమును, అంగారకుడుండెనేని శ్వేతకుష్టమును కలుగునని తెలియ వలయును. మరియును శనితోనైనను, కుజునితో నైనను కూడుకొని కర్కాటాంత్యభాగముల యందెందైనను, మకరాంశ యందైనను యుండగా చంద్రుడు శుభ గ్రహముల యొక్క దృష్టిలేని వాడయ్యెనేని ప్రాణులకు కుష్ఠురోగము గలుగును.

40. చంద్రుడు పాపగ్రహములతో కూడుకొని యుండగా లగ్నాష్టమములో నెక్కడనైనను నున్నను, అష్టమాధిపతి రాహువు చేత జూడబడినను గుహ్యరోగము గలవాడగును. మరియును యెనిమిది నాలుగు మూడు స్థానముల యందున్న పాపులు శుభ గ్రహములతో గూడుకొని యుండిరేనియు రోగహీనుడగును.

41. చంద్రుడు జలచరరాశి యందుండగా ఆ జలచరాధిపతి షష్ఠము నందుండి జలరాశుల యందున్న గ్రహముల చేత జూడబడిన యెడల మూత్రకృచ్ఛ రోగము గలుగును.

42. చంద్రుడు పరిభవ స్థానము నందుండగా లగ్నము నందు శని యుండెనేని శోణిత రోగమును, మూలవ్యాధియు గలుగును.

43. సూర్య, చంద్ర, కుజ, శనుల సప్తమము నందుండి శుభగ్రహముల చేత జూడక పోయిరేని దంతరోగము గలుగును.

44. తృతీయ, పంచమ, నవమ, యేకాదశ స్థానము లందు పాపగ్రహము లుండి శుభగ్రహముల చేత చూడబడక పోయిరేని చెవుటి రోగము గలుగును.

553. నేత్రనాశ యోగము

లగ్నము నందు ద్వితీయాధిపతితో కలిసి షష్ట దశమాధిపతులున్నను, లేక వారు నీచాంశ యందున్నను నేత్రనాశ యోగమగును. ఈ యోగమున జన్మించిన జాతకుడు పాలకుల యొక్క అనిష్టత వలన నేత్రదృష్టి పోగొట్టుకొనును.

554 - 568 అంధ యోగములు

1. బుధ చంద్రులు ద్వితీయ స్థానము నందున్నను. లేక లగ్నాధిపతియు ద్వితీయ స్థానమున రవితో కలిసియున్న అంధ యోగమగును. ఈ యోగ జాతకుడు రేచీకటి గలవాడుగను లేక పుట్టుగ్రుడ్డి వాడుగను అగును.

2. సింహము జన్మ లగ్నమై రవి చంద్రులతో గూడుకొని కుజ శనుల చేత చూడబడెనేని నేత్రహీనుడగును. శుభ పాపులు గలసిన బుద్బుద నేత్రములు గలుగును.

3. చంద్రుడు ద్వాదశము నందుండి పాపగ్రహముల చేత జూడబడెనేని వామ నేత్రము లేనివాడగును.

4. సూర్యుడు ద్వాదశము నందుండి పాపగ్రహముల చేత జూడబడెనేని వామనేత్రము లేనివాడగును.

5. మేషము జన్మ లగ్నమై యుండగా నచ్చట యుచ్చ సూర్యుడుండి పాప గ్రహములచేత చూడబడెనేని శూరుడును. స్తబ్ధుడును. ఆ సూర్యుడు సింహము నందుండెనేని రోగదృష్టి గలవాడునగును. ఆ సూర్యుడే తుల యందుండెనేని రేచీకటి నేత్రములు గలవాడును. దరిద్రుడు నగును.

6. సూర్యుడు కర్కటకము నందుండెనేని బుద్బుదాక్షుడు అనగా నేత్రము లుబ్బి యుండు వాడు నగును.

7. ద్వాదశము నందు సూర్యచంద్రు లిరువురు యుండిరేని రెండు కన్నులును పోవును. సూర్యుడు మాత్రమున్న యెడల వామనేత్రము పోవును. చంద్రుడు మాత్రమున్న నెడమ కన్ను పోవును.

8. పాపులు ఆరవ స్థానమునందు యుండిరేని వామనేత్రము పోవును. పాపులు అష్టమము నందుండిరేని కుడి నేత్రము పోవును.

9. సూర్యుడు లగ్న సప్తమములలో నెక్కడనో యొకచోట నుండి శని చేత చూడబడినను. శనితో కలిసికొని యున్నను. దక్షిణ నేత్రము పోవును. ఆ సూర్యుడే కుజరాహువుల యొక్క దృగ్యోగాది సంబంధములు గలవాడైన వామ నేత్రము పోవును.

10. సూర్యచంద్రులు ద్వాదశము నందును. అశుభ గ్రహములు ఆరు, పండ్రెండు. యెనిమిది స్థానముల యందును యుండిరేని వామనేత్రము పోవును. పాపగ్రహములు అష్టమమునందు మాత్రముండిరేని దక్షిణ నేత్రము పోవును.

11. కుజుడు ధనము నందును . సూర్యచంద్రుల అష్టమము నందును. శని శత్రు వ్యయస్థానముల యందును. చంద్రుడు కుజునితో కలిసి షష్టాష్టమ ద్వాదశముల యందును యున్న యెడల నేత్రములు పోవును.

12. చంద్రుడు షష్ఠస్థానము నందును. సూర్యుడు అష్టమము నందును. శని ద్వాదశము నందును. అంగారకుడు ధనస్థానము నందును యుండిరేని దేవేంద్రుడైనను గ్రుడ్డివాడగును.

13. లగ్నాధిపతి దుష్టస్థానము నందుండి (6 - 8 - 12) ద్వితీయాధిపతితో గూడుకొని యుండెనేని నేత్రములు పోవును.

14. చంద్రశుక్రులతో నేత్రాధిపతి లగ్నము నందుండెనేని రాత్ర్యంధు డగును. మరియు నిప్పుడు జెప్పబడిన గ్రహములు స్వోచ్ఛలయందు శుభగ్రహములతో గూడుకొని యుండెనేని నేత్రములు పోవును.

15. లగ్నమునకు పండ్రెండు ఆరు స్థానముల యందు చంద్ర సూర్యులుండిరేని అనగా లగ్నమునకు పెండ్రెండవ స్థానము నందు చంద్రుడును, ఆరవ స్థానము నందు సూర్యుడును లేక పండ్రెండవ యింట సూర్యుడును, ఆరవ యింట చంద్రుడును యున్న యెడల సతీసతులు యేక నేత్రములు గలవారలై యుండును.

569 - 576 అంగహీన యోగములు

1. మేష, వృషభ, ధనుస్సులలో యేదోయొకటి జన్మలగ్న మయ్యెనేని జాతకుడు వికార దంతములు గలవాడుగ నుండును.

2. బుధుడు నవమ పంచమములలో నొక్కచోట నుండగ యితర గ్రహములు నెక్కడనో యొకచోట బలరహితులై యుండిరేని జాతకునకు ముఖము, పాదములు, హస్తములు అను నట్టి అవయవములు ద్విగుణములై యుంగును.

3. చంద్రుడు వృషభము నందుండగా పాపగ్రహములు కర్కాటక, వృశ్చిక, మీనముల యొక్క అంత్యనవాంశలలో యేదో యొక నవాంశయందుండి రేని మూకుడగును. చంద్రుడు వృషభము నందును, పాపగ్రహములు కర్కాట, వృశ్చిక, మీనాంత్యాంత భాగముల యందు తన యిష్టాను సారముగ నున్నప్పుడు చంద్రుడు శుభగ్రహముల చేత జూడబడెనేని చిరకాలమునకు మాటలు వచ్చును.

4. కుజ శనులు బుధక్షేత్రము నందుగాని బుధనవాంశ యందుగాని యొక దాని యందుండి రేని దంతములతో గూడ పుట్టును. ఇది గర్భధారణ సమయములో సంభవించును.

5. చంద్రుడు జన్మలగ్నమైన కర్కాటకము నందైనను జన్మలగ్నము కాని కర్కాట లగ్నము నందైనను యుండగా శన్యంగారకుల చేత జూడబడెనేని జాతకుడు మరుగుజ్జు వాడగును. అంగారకుడు, స్వక్షేత్రము నందును, బుధుడు సుఖ విక్రమ స్థానములలో దేని యందైనను, శని లగ్నము నందును యున్న యెడల వామనుడగును. అంగారకుడు, స్వక్షేత్రము నందును, బుధుడు మూడు నాలుగు స్థానముల యందును, లగ్నాధిపతి శనియున్న రాశియందును యున్న యెడల జాతకుడు వామనుడగును. మకరము యొక్క కడపటి నవాంశము జన్మకాలమై యుండగా ఆ మకర లగ్నము శని, చంద్ర రవులచేత జూడబడెనేని జాతకుడు పొట్టివాడగును.

6. మీనము ఆధాన లగ్నమై యుండగా ఆ లగ్నము శని, కుజ, చంద్రులందరి చేతగాని నొకరి చేతగాని చూడబడెనేని జాతకుడు కుంటివాడగును.

7. రవి, కుజ, శనులలో నెవ్వడో యొకడును, చంద్రుడును, కర్కాట, వృశ్చిక, మీన రాశుల యొక్క అంత్య భాగముల యందుండెనేని జాతకుడు చెవిటి వాడై పుట్టును.

8. చంద్రుడు లగ్నమునకు పదవ స్థానము నందును అంగారకుడు సప్తమ స్థానము నందును, సూర్యుడు ద్వితీయము నందును యున్న యెడల జాతకుడు అంగహీనుడగును. లగ్నము నందలి ప్రథమ ద్రేక్కాణము జనన కాలమై పాపులచేత జూడబడెనేని భుజ రహితుడును, ద్వితీయ ద్రేక్కాణమై పాపగ్రహముల చేత జూడబడెనేని పాదరహితుడును, తృతీయ ద్రేక్కాణమై పాపగ్రహముల చేత జూడబడెనేని శిరోరహితుడును, అంగారకుడు లగ్న ద్రేక్కాణమును పొంది శని చంద్ర సూర్యుల చేత జూడబడెనేని శిరోరహితుడును, అంగారకుడు పంచమము నందుండి శని చంద్ర సూర్యుల చేత జూడబడెనేని బాహురహితుడును అగును.

577 - 600 అనిష్ట యోగములు

1. సూర్యుడు మేషము నందుండి తుల నవాంశము పొంది పాపగ్రహముల చేత చూడబడెనేని నిర్ధనుడుగను, శుక్రుడు కన్యయందుండి కన్యాంశమునే పొందెనేని భిక్షకుడగును. సూర్యుడు నీచయందుండి నీచాంశను గూడ పొందెనేని రాజ కులోత్తముడైనను దారాపుత్ర సంపదలు లేనివాడగును.

2. సూర్యచంద్రులు సప్తమము నందుండి శనిచేత జూడబడి రేని జాతకుడు నీచోపాయముల చేత జీవనము చేయువాడగును.

3. శనియైనను కుజుడైనను కేంద్రము నందైనను లగ్నము నందైనను యుండి సౌమ్యగ్రహముల చేత జూడబడని కాలము నందు పై గ్రహముల యొక్క కాల హోరా సమయముల యందు పుట్టెనేని భిక్షకుడును, దాన భూతుడునగును. చంద్రుడు అంగారకునితో గూడుకొని సౌమ్యగ్రహముల చేత జూడబడక మేషము నందుండెనేని భిక్షకుడగును.

4. శని చంద్ర సూర్యులు కేంద్రముల యందుండిరేని జడుడును, నిర్ధనుడును, పరాన్నభోజియు నగును.

5. శని కేంద్రము నందును, చంద్రుడు లగ్నము నందును, బృహస్పతి ద్వాదశము నందును యున్న యెడల భిక్షకుడును, శోక సముద్రము నందు మునిగిని వాడును. పరదేశమునకు బోవువాడును అగును.

6. ధర్మాధిపతి ద్వాదశము నందును, పాపగ్రహములు కేంద్రము నందును యున్న యెడల పాపరతుడును. పరాన్నమును తినువాడును. విద్యావిహీను డునగును.

7. బృహస్పతి రాహువుతోనైనను కేతువుతోనైనను కూడుకొని పాపుల చేత చూడబడెనేని నీచకృత్యములను చేయువాడగును. బృహస్పతి నీచుడైనను నీచ గ్రహము చేత జూడబడినను దుష్కర్మములను చేయువాడగును.

8. చంద్రుడు లగ్నాధిపతియును సూర్యునితో గూడుకొని శనిచేత జూడబడిరేని పరులచేత ప్రేరేపింపబడి జీవించు వాడగును. పాపగ్రహములు దశమ స్థానము నందుండి శుభగ్రహముల చేత జూడబడక పోయిరేని పరులచేత ప్రేరేపింపబడి యితరులకు దాసుడై యుండును.

9. భాగ్యాధిపతి ద్వాదశము నందును, పాపుడు తృతీయము నందును, ద్వాదశాధిపతి ద్వితీయము నందును యుండిన యెడల దుష్టాన్నమును భుజించు వాడును, బంధనాదులను పొందువాడును, పరుల భార్యల యందు ఆసక్తి గలవాడు నగును.

10. సర్వగ్రహములును నీచాది భాగములను పొంది కర్మస్థానము కంటె నితరములైన స్థానముల యందుండి రేని విద్యాబుద్ధి కళత్రములు లేని వాడును, కోపము గలవాడును, సర్వకాలముల యందు భిక్షాన్నము తినువాడునగును.

11. లగ్నాధిపతి ద్వాదశము నందును, పాపగ్రహము దశమమందును, చంద్రుడు అంగారకుడున్న రాశియందును యున్న యెడల పరదేశమునందు సంచరించువాడును, సుఖధనములను విడుచువాడును, దరిద్రుడును అగును.

12. హోరాధిపతి లగ్నాధిపతియును నిర్ధువురును శుభగ్రహములతో గూడు కొనిన వారును, అస్తంగతులు నై యుండగా భాగ్యాధిపతి ద్వాదశము నందుండె నేని దారాపుత్రాదులు లేనివాడును, కులమును నశింపజేయువాడు నగును.

13. కేంద్రముల యందు శుభ పాపగ్రహము లుండగా చంద్రుడు శని నవాంశయందుండి లగ్నాధిపతి చేత జూడబడెనేని కులనాశకుడును, భార్యరహితుడునగును. చంద్రలగ్నమునకు సప్తమము నందు బుధ, శుక్రులును, పంచమమునందు బృహస్పతియు, శుభుడు చతుర్థము నందును, చంద్రునకు యెనిమిదవ యింట పాపులుండిన కులనాశకుడగును.

14. లగ్నరాశి యొక్క నవాంశాధిపతియును, సూర్యచంద్ర గురులును శత్రుంశల యందైనను, నీచాంశల యందైనను యుండిరేని పరులననుసరించి జీవించు వాడగును.

15. చంద్రుడు దశమ స్థానము నందును, శుక్రుడు సప్తమము నందును, పాపగ్రహము తొమ్మిదవ స్థానము నందుండి రేని కులఘ్నుడగును.

16. శుక్ర, బుధ, చంద్రులు కేంద్రము లందుండగా జన్మలగ్నము నందు రాహువుండెనేని విహిత కర్మమును నశింప జేయువాడును, నీచునితో సమానుడగును.

17. చంద్ర బుధులు దశమము నందుండి పాపులతో గూడుకొని పాపుల చేత జూడబడి నీచాంశ యందుండి శుభగ్రహము యొక్క దృగ్యోగాది సంబంధములు లేని వారై రేని సర్వకాలముల యందును పక్షులను జంపి జీవించువాడగును.

18. గురుడైనను సూర్యుడైనను నీచయందుండి గాని, సూర్యుడు నీచ కేంద్రము నందుండి పాపగ్రహముల చేత జూడబడినను శిశువులను చంపువాడగును. మరియు కేంద్రము నందు పాపగ్రహము లుండగా గురుడు అష్టమ స్థానమందుండి శుభగ్రహముల యొక్క సంబంధము లేని వాడయ్యేనేని గోవులను, జింకలను జంపు వాడును మాంస విక్రేతయునగును.

19. లగ్నాధిపతి చంద్రుని కైదవ స్థానము నందైనను ధనస్థానము నందైనను యుండగా పాపగ్రహములు అష్టమ రాశియందును చంద్రుడు దశమ స్థానము నందును యున్న యెడల మిగుల నీచమైన వృత్తిచేత జీవించును.

20. శుక్ర, గురు, శనులు నీచ శత్రు నవాంశల యందుండి రేని మిగుల దుంఖము గలవాడును, భార్యాపుత్రులు లేనివాడును, భాగ్యవిహీనుడుననై అతి కష్టముతో జీవించును.

21. లగ్నము బలము గలదై రాహువున్న రాశినాథునితో గూడుకొన్నను, రాహువుతో గూడుకొన్నను సర్పము వలన భయము గలుగును. లగ్న షష్ఠాధిపతులు రాహుకేతువులతో కూడుకొని యుండిరేని సర్పము వలన నైనను చోరుల వలన నైనను భయము గలుగును.

22. శని చంద్ర సూర్యులు కేంద్రముల యందుండి క్రూర శత్రుషష్ట్యం శములు పొంది శుభుల చేత జూడబడక పోయిరేని మధ్యపానమును చేయువాడును, దుష్కర్మములను జేయువాడును, పరుల భార్యలను పొందువాడును అగును.

23. శుక్రుడు ధర్మస్థానమునందు నీచుడై యుండి పాపులతో గలిసి పాపుల చేత జూడబడెనేని ద్విజులను కొట్టువాడగును.

24. శుక్రుడు శుభక్షేత్రమైన వ్యయము నందుండి శన్యంశను పొందెనేని దాసీ పుత్రుడగును.

601. కాల సర్ప యోగము

లగ్నస్థానము మినిహా గ్రహములన్నియూ రాహు కేతువులు లేక కేతురాహువుల మధ్య యందున్న కాలసర్పయోగమగును. ఈ గ్రహ యోగము ప్రపంచ పరిస్థితులకు సంబంధించినదియూ జాతకులకు సంబంధించినది కాదని కొందరి మతము. ఈ గ్రహయోగకాలము నందు, రాజ్యనష్టము, ప్రభువుల నాశము, ప్రజలకు కష్టనష్టములు సంభవించుచుండును. ఈ యోగమున జన్మించిన జాతకునికి వీని యందు గల యితర యోగావయోగముల వలన శుభాశుభములు జరుగుచుండును.

ఇందు 1 - 7, 2-8, 3-9, 4-10, 5-11, 6-12 మొదలగు స్థానములకు సంబంధము గల్గినపుడు వాని ఫలములు వివిధరకములుగా మార్పుజెందుచుండును. 1 - 7 స్థానములకు సంబంధము గల్గి, అట్టి స్థానాధిపతులు బలహీనులై యున్న జాతకునికి సంసార సౌఖ్యము, క్షీణించుట, భార్యతో తగవులు, అపార్థములు, యెడబాటు సంభవించును. సప్తమాధిపతిగాని శుక్రుడుగాని, శక్తిమంతులై యున్న పై దుష్ఫలములు గలుగవు. కాల సర్ప యోగము నందు 6 - 12 స్థానాధిపతులకు సంబంధము గల్గి బంధనాధి యోగములు గల్గియున్న అట్టి జాతకునికి యెంత గొప్ప కుటుంబమున జన్మించిననూ ధననాశము, కారాగార వాసము, పేదరికము, దౌర్భాగ్యము సంభవించును. ఈ యోగము నందు యితర యోగముల శక్తి బలముగా యున్న జాతకుడు నైపుణ్యము, స్వకృషి గలవాడును, యితరుల యొక్క శక్తి సామర్థ్యములు తెలిసిన వాడును, వివిధ రంగములలో పేరు ప్రతిష్టలు, మంచి ఖ్యాతి గలవాడగును, గొప్ప అధికారము, సంపద, జ్ఞాన వృద్ధి పెంపొందును. రాహువుతో గాని లేక కేతువుతోగాని యతి నొందిన గ్రహము ఉచ్ఛయందుగాని లేక స్వక్షేత్రమున గాని యుండి శక్తివంతమై యున్న కాల సర్పయోగము యొక్క బలము క్షీణించును.

పాపగ్రహము లన్నియును కేంద్రనీచ శత్రుస్థానముల యందుండి అష్టమ ద్వాదశ స్థానముల యందున్న శుభగ్రహముల చేత జూడబడు చుండగా సర్వగ్రహములును నీచ శత్రుభాగముల యందును, క్రూర షష్ట్యంశల యందును యుండిరేని రాజయోగము నశించును.

ఈ యోగములు బలము గల శుభగ్రహముల చేత జూడబడినపుడు సంభవింపవనియును, మధ్యమ బలము గలవారైన మధ్యమముగా యోగము సంభవించుననియును, అధమ బలులైన శుభగ్రహముల చేత జూడబడిన యెడల యీ దుర్యోగములు స్వల్పముగా నుండుననియు తెలియవలయును.

దత్తనాడి

(సర్వజనుల భవిష్యత్ గ్రంథము)

ASTROLOGY FOR ALL

ప్రథమ స్కంధము

(నిరయనపద్ధతి)

గ్రహముల మహాదశాభుక్తి అంతర్దశా ఫలములు

పూర్వజన్మ యందు పుణ్య పాపరూపంబున యెట్టి కర్మ సంపాదించబడెనో యట్టి కర్మకు ఫలమీ జన్మయందు జాతకునికి ఆయా గ్రహముల యొక్క దశాభుక్తి అంతర్దశల వల్ల తెలియబడును. గ్రహదశా సంవత్సరములలో గతించిన దశా కాలము పూర్వజన్మలో గతించిన ఆ గ్రహదశాకాలమనియు మిగిలిన దశాశేషము ఈ జన్మలో జనన కాలమునకు ప్రారంభమై గతించుచున్నదని గ్రహించవలెను. ప్రతి గ్రహమునకు శుభ దశాఫలమనియు, పాప దశాఫలమనియు రెండు విధములుగా నుండును. గ్రహములకు శుభత్వ పాపత్వములను పద్ధతుల సాధనములతో సాధించి యే గ్రహము శుభుడో యే గ్రహము పాపుడో యేర్పరచుకొని ఆధిపత్యస్థితి సాహచర్య వీక్షణాదుల వల్ల గ్రహము శుభుడై యున్న శుభదశా ఫలములను, పాపుడుగా యున్న పాపదశాఫలములను నిర్ణయించవలెను.

దశాభుక్తినాధుని ఫలము నిర్ణయించునపుడు మహాదశానాధుడున్న రాశిని లగ్నముగా కల్పించుకొని అట్టి లగ్నమునకు భుక్తినాధునియొక్క యాధిపత్య స్థితి, దృష్టి మొదలగు వాని వల్ల బలమును యాలోచించి మహాదశ భుక్తినాధు లిరువురి కిని పరస్పర షష్టాష్టమ స్థిత్యాది దోషములు లేకున్న నాభుక్తినాధుని ఫలము శుభమగును. ఒకవేళ షష్టాష్టమాధి దోషము గలిగి యున్న నా యిరువురిలో బలాధికుని ఫలమునే చెప్పవలయును.

జన్మలగ్నమునకు కేంద్రకోణభావముల కధిపతులగు వారి మహాదశలును భుక్తులును మిక్కిలి శుభము నిచ్చును. 2-3-11 భావాధిపతులు దశాభుక్తులు సామాన్య ఫలముల నిచ్చును. 6-8-12 భావాధిపతుల దశలుకష్టఫలములు నిచ్చును. దశానాధుడున్న స్థానమునకు 6-8-12 స్థానములలోనున్న గ్రహము దశానాధునికి శత్రువగును. 2-3-4-5-9-10-11 స్థానములయందున్న గ్రహము దశానాధునికి మిక్కిలి శుభుడును. సప్తమమందున్న గ్రహమును, దశానాధునితో గూడిన గ్రహమును శుభుడగును. దశానాధుడు పాపుడై యుండగా వానితో సంబంధములేని శుభుని భుక్తి పాపమునిచ్చును. వానితో సంబంధించిన శుభుని భుక్తి మిశ్రమ ఫలమునిచ్చును. వానితో సంబంధములేని రాజయోగ గ్రహముయొక్క భుక్తి మిక్కిలి

పాపఫలము ధైర్యము నిచ్చును. దశానాధుడు యాధిపత్యాదుల వల్ల నతిపాపుడై, మారక సంబంధము వలన మారకుడై, రాజయోగసంబంధము వలన రాజయోగ లక్షణములు గలవాడై యుండును. ఒక దశానాధునికే మారక లక్షణంబును, రాజయోగ లక్షణమును గలిగియున్న యెడల అట్టి దశానాధుడు ప్రవేశించగనే ముందుగా వచ్చెడి తన భుక్తియందే మహారాజయోగము జేయును. ఆ దశయందలి మారకమును మరియొక దశలోనికి త్రోసివేయును.

మేషము మొదలుగా గల ప్రతి లగ్నమునకు అష్టమాధిపతి కొంత కష్ట ఫలము నిచ్చును. ఒకప్పుడు మారకుడు గూడ నగును. అష్టమాధిపతి కంటె వ్యయాధిపతి తక్కువ పాపఫలము నిచ్చును. ఈ వ్యయాధిపతికి రెండవ కోణాధి పత్యమున్న శుభము నిచ్చును. కోణాధిపత్యము గలిగిన గ్రహమునకు రెండవ యాధిపత్యము 3-6-11 స్థానములలో నేదైనను యొక పాపాధిపత్యము గలిగిన యట్టి గ్రహము మిశ్రమ ఫలము నిచ్చును. కోణాధిపత్యము గలిగిన గ్రహమునకు రెండవది అష్టమాధిపత్యము గలిగిన అట్టి గ్రహము కేవలము శుభఫలమునే యిచ్చును. రెండు పాపస్థానములకు ఆధిపత్యము గలిగిన గ్రహము పాపఫలమునే యిచ్చును. ఒక గ్రహమునకు యొక కోణాధిపత్యమును, యొక కేంద్రాధిపత్యము గలిగిన నా గ్రహము శుభుడైయున్న మిశ్రమఫలమును, పాపుడైయున్న శుభఫలము నిచ్చును. ఒక గ్రహమునకు యొక కేంద్రాధిపత్యమును రెండవది పాపాధిపత్యమును గలిగిన ఆ గ్రహము శుభుడైనచో క్రూరఫలము, పాపియైనచో మిశ్రమ ఫలము నిచ్చును. ఒకే గ్రహము లగ్నకేంద్రము గాక మిగిలిన కేంద్రములలో రెండు కేంద్రములకు అధిపతి యైన యెడల ఆ గ్రహము పాపఫలమునే యిచ్చును. లగ్న కేంద్రములతో కలిసి రెండు కేంద్రములకు ఆధిపత్యము గలిగిన గ్రహము మిశ్రమ ఫలము నిచ్చును.

యే విధమైన దోషములులేని కేంద్రకోణాధిపతు లిరువురు నొకచో గలిసిన రాజయోగము నిత్తురు. నవమ, దశమ స్థానాధిపతులు రెండును నొకచోట గలసి యున్న ప్రబలమైన రాజయోగము గలుగును. ఈ భాగ్యరాజ్యాధిపతులలలో నొకరికి పాప స్థానాధిపత్యము గలిగిన మంచి ఫలము నివ్వజాలదు. పాపసంబంధము గలిగి యున్న గ్రహములు యోగభంగము జేయును. భాగ్యరాజ్యాధిపతులు శుభులైన మిక్కిలి శుభఫలముల నిచ్చును. పంచమాధిపతియు, లగ్నాధిపతియు శుభులును, శుభ ఫలములనిచ్చును. తరువాత సప్తమాధిపతియును, చతుర్థాధిపతియును పిమ్మట ద్వితీయాధిపతియు శుభులగుదురు. పాపగ్రహము లన్నిటిలో వ్యయ స్థానాధిపతి యెక్కువ పాపఫలము నిచ్చును. ఈ వ్యయాధిపతి కంటె 3-6-8-11 స్థానాధి పతులు నొకరి కంటె నొకరు క్రమముగా తక్కువ పాపఫలము నిచ్చువారగుదురు.

ఆరోహవీర్యాది గ్రహములను, భావతుల్య బింద్వధికులను, కర్మ భవోదయ ముల యందున్నవారును, ఉచ్చాతి వర్గముల యందున్నవారును, షడ్బలములుగల వారని యును, నిట్టివారు శుభఫలముల నిచ్చువారగును.

మాంధిరాశిపతియును, మాందిభావములను పొందినవారును, స్వల్ప బిందువులుగల వారును, రిపు నీచ మూఢభావముల యందున్నవారును, పాపగ్రహ యుతులును, భావసందుల యందున్న వారును రాశిసంధులను పొందిన వారును, అనిష్ట ఫలముల నిచ్చువారగుదురు. లగ్నమునందున్న వారును, లగ్నమునకు

మూడు, ఆరు, పది, పదునొకండు స్థానముల యందున్న వాడును, స్వకీయమైన సప్తమ వర్గమునందున్నవాడును, మిత్రక్షేత్రము నందున్నవాడును, అయిన పాప గ్రహము యొక్కయును, లగ్నము నందున్న శుభగ్రహము యొక్కయును, దశ శుభఫలము నిచ్చును. దశాధిపతికి మిత్రక్షేత్రము నందున్నవాడును, దశాధినాధుని యొక్క యుచ్చరాశి యందున్న వాడును, సప్తమస్థానమునకు త్రికోణోపచయ స్థానముల యందున్న వాడును, అగు చంద్రుడు సత్ఫలముల నిచ్చును. ఈ రాశులు మినహా యితర రాశుల యందున్న చంద్రుడు అశుభ ఫలముల నిచ్చును. చంద్రుడు దశా ప్రవేశ కాలమునందు స్వగృహము నందుండెనేని పైన చెప్పబడిన శుభఫలము లన్నియు కలుగును. కావున సకల గ్రహములకును దశాప్రవేశ కాలము నందలి లగ్నములను బట్టి శుభాశుభ ఫలముల చెప్పవలయును. భావఫలము లన్నియు దశా నాథుని యిష్టకష్టములను చక్కగా యోచించి ఆ ఫలములను దశాకాలముల యందు జెప్పవలయును. శుభగ్రహాదుల యొక్క సంబంధము అధికముగా గలిగి యున్న శుభఫలము లధికముగా గలుగును. పాపగ్రహముల యొక్క సంబంధము అధికముగా గలిగి యుండెనేని కష్టఫలము లధికముగా గలుగును. శుభపాపగ్రహముల యొక్క సంబంధమధికముగా గలిగి యుండెనేని శుభాశుభ ఫలములు గలుగును. ఏ గ్రహము బలహీనమై యుండునో ఆ గ్రహమునకు చెప్పబడిన ఫలము ప్రత్యక్షానుభవమునకు రాకబోయినను స్వప్నము నందైనను మనోరథమునందైనను అనుభవింపబడును.

సాధారణముగా రాజస్థాపన రాజకారక గురుదశయందు రాజ ప్రసాదమును, దేవగ్రహము యొక్క దశయందు దేవప్రసాదమును, ధర్మాధిపతి యొక్క దశయందు ధర్మాభివృద్ధియును, కర్మాధిపతియొక్క దశయందు యజ్ఞాది సత్కర్మములు సిద్ధించును. సత్వ, రజ, తమో గుణములు గల గ్రహముల యొక్క దశాభుక్తుల యందు సత్వాదిగుణములు గలుగునని తెలియ వలయును.

జన్మనక్షత్రమునకు తొమ్మిదవ నక్షత్రమునందున్న గ్రహము యొక్క దశ వలన భూతకాల ఫలమును, కర్మర్క్షము మొదలుకొని తొమ్మిదవ నక్షత్రమునందున్న బలవద్గ్రహము యొక్క దశయందు భవిశ్యత్ఫలితమును, ఆధానాదిగతమైన గ్రహమును బట్టి సప్తమఫలమును జెప్పవలయును.

షష్ఠాధిపతి యొక్క దశవిలాసమును గలిగించునదియు, మృతువును గలిగించుననియు, తన ప్రభువునకు నాశము గలుగుజేయుననియు తెలియవలెను. సప్తమాధిపతి యొక్క దశాభుక్తుల యందు బంధుమరణము గలుగుననియు, సంవత్సరాధిక మైత్రాధిపతులు తమతమ దశాభుక్తుల యందు సంవత్సమృద్ధి గలిగింతురని తెలియవలయును. జన్మకాలమందు నీచయందున్న వారును, నీచ గ్రహముతో గూడుకొనిన వాడును, శుభఫలముల నీయజాలరు. రాహువుతో గూడు కొనిన వాడును, రాహువున్న రాశినాధుడును శుభఫలముల నీయజాలరు. బాధా స్థానమును పొందిన గ్రహము యొక్క దశ శోకాది రోగములను గలుగుజేయును. కేంద్రమునందున్న గ్రహము యొక్క దశాభుక్తుల యందు దుఃఖములును, విదేశ సంచారము మొదలగునవి ప్రాప్తించును. పరస్పర షష్టములను పొందిన గ్రహముల

యొక్క దశాభుక్తుల యందు దేశ త్యాగమును అనర్థమును గలుగును. ఇట్లు గాక గ్రహములు శుభకరములై మిత్రక్షేత్రము లందుండిన శుభఫలములు గలుగును.

దీప్తావస్థయందున్న గ్రహము యొక్క దశయందు రాజగును. ధన యశోదాన విద్యలతో వినోదించువాడగును. స్వస్థానమునందున్న గ్రహముల వలన ఆచారము, ధర్మముచ సద్వాక్యశ్రవణము, నానావిధ సుఖములు, ఆరోగ్యము, ధనము గలుగజేయును. ముదితావస్థ యందున్న గ్రహముయొక్క దశ రాజప్రీతిని, విభూతిని, సుఖమును గలుగజేయును. శాంతావస్థ యందున్న గ్రహముల యొక్క దశ ఆరోగ్యము, సౌఖ్యము, సంపదలను, రాజప్రీతిని యుత్సాహమును గలుగ జేయును. శక్తావస్థ యందున్న గ్రహము యొక్క దశాభుక్తుల యందు విద్యావినయ ధనతపస్సిద్ధులును, ధర్మ ప్రవృత్తియు గలుగును. పీడావస్థ యందున్న గ్రహము యొక్క దశయందు దొంగలు, శత్రువులు, రాజులు యనువారి చేత భయము గలుగును. తమ్ముని మరణము గలుగును. దీనావస్థ యందున్న గ్రహము దైన్యము గలుగ జేయును. వికలావస్థ యందున్న గ్రహము శోకరోగములను గలిగించును. ఖలావస్థ యందున్న గ్రహము చిత్త దుఃఖమును గలుగజేయును. భీతావస్థ యందున్న గ్రహము ప్రతి దినమందును శత్రుభయము గలుగ జేయును.

జనన కాలమున గుళికుడున్న నక్షత్రము వలన గుళికుని దశను కల్పింప వలయును. గుళికుడున్న భవనాంశేశులును గుళికునితో గూడిన గ్రహములు సహకారులును, మృత్యువు నిచ్చువారు నగుదురు.

పాపగ్రహము లగ్నము నందుండెనేని అట్టివాని దశయందు పాపులయొక్క భుక్తులయందు నానావిధములైన శోకరోగములు గలుగును. ధననాశనము, రాజ భయము, శత్రుభయము మొదలగునవి గలుగును. శుభగ్రహము యొక్క భుక్తి యందు సకల శుభములు కలుగును. లగ్నాధిపతి దశాకాలమందు పాపగ్రహ భుక్తిలో రోగభయము, మృత్యుభయము లేదా స్థాననాశనము గలుగును. ధనాధిపతి యొక్క దశాకాలముందు శని భుక్తియందు ధననాశమగును. ఇష్టబంధు విరోధము గలుగును. ధనాధిపతి పాపగ్రహమైన శని— కుజ, రాహు, రవుల భుక్తులలో ధననాశము గలుగును. ధనస్థానమున పాపగ్రహమున్నను నదేఫలమగును. ధన స్థానమునందున్న పాపగ్రహము యొక్కయు ధనాధిపతి యొక్కయు దశయందు రాజకోపము వలన మానార్థములకు నాశము, బంధము, స్థానభ్రష్టత, మిత్రవిరోధము గలుగును. తృతీయాధిపతి పాపగ్రహమై పాపులతో గూడుకొని యుండెనేని యతని యొక్క దశయందు పాపగ్రహముల యొక్క భుక్తులయందు శత్రువులు, చోరులు, ఆయుధముల మూలకముగా దుఃఖము గలుగును. శుభగ్రహములతో గూడి యుండిరేని శుభఫలము గలుగును. తృతీయాధిపతియొక్క దశయందు శని, కుజ, రాహు, కేతు, రవి భుక్తులయందు సహోదరులకు నాశమైనను, సహోదరులతో విరోధమైనను గలుగును.

పాపుడైన చతుర్థాధిపతి యొక్క దశయందు పాపగ్రహముల యొక్క భుక్తికాలము నందు స్థానభ్రష్టతయును, బంధుజన విరోధమును, కృష్యాది గోవిత్త నాశమును గలుగును. పుత్రస్థానాధిపతి యొక్క దశయందు పాపగ్రహముల యొక్క భుక్తులయందు రాజభయము లేక ప్రియపుత్రునకు రోగము గలుగును. కాని

పంచమాధిపతి యొక్క దశలో శుభగ్రహముల యొక్క భుక్తుల యందు పుత్ర, ధన లాభములును, రాజబంధు లాలనమును, యిష్టసిద్ధియును గలుగును. షష్ఠాధిపతి యొక్క దశలో పాపగ్రహముల యొక్క భుక్తియందు రాజాగ్ని భయములును, వ్యసనమును, రోగమును గలుగును. సప్తమాధిపతియొక్క దశయందు పాపగ్రహము యొక్క ఖలాపహార దశయందు భార్యానాశము, దేశాటనము గలుగును.

అష్టమాధిపతి యొక్క దశయందు పాపగ్రహము యొక్క భుక్తియందు ఆయుర్వృత్త యశోవినాశమగును. దేశాటనము, స్థానచ్యుతియును సంభవించును. మరియు ధర్మాధిపతి యొక్క దశయందు పాపగ్రహము యొక్క భుక్తియందు తల్లి దండ్రులకు మరణము గలుగును. అధర్మములను జేయుట, బంధనము, ధన నాశము గలుగును.

కర్మాధిపతియొక్క దశయందు ఖలస్థితి పాకమందిన పాపగ్రహ భుక్తియందు యిష్ట నాశనము, స్థానభ్రష్టత, సుఖయశోనాశము, రాజభయము, ధననాశము, గలుగును. లాభాధిపతి యొక్క దశయందు, శని, కుజ, రవి, రాహుకేతువుల భుక్తి యందు సుఖ నాశము, కృష్యాది నాశము, రాజభయము, ధననాశము గలుగును. ద్వాదశాధి పతి యొక్క దశయందు రవి, శని, కుజుల భుక్తుల యందు భార్య తోడను, పుత్రుల తోడను, బంధువులతోను, వైరము గలుగును. బలనాశమగును. మాన ధనములకు వినాశ మేర్పడును. రాహుభుక్తిలో విషభయము గలుగును.

పరస్పరము షష్ఠాష్టముల యందున్న గ్రహముల యొక్క భుక్తియందు స్థానభ్రష్టతయైనను మరణమైనను గలుగును. మరియు నొక్కచోటనున్న గ్రహములు బల రహితులై యుండి రేని వారిలో నొకని యొక్క దశయందుమరియొక్కని దశాభుక్తి యందు మరణము గలుగును. క్రూరగ్రహము యొక్క దశాకాలమునందు క్రూర గ్రహము యొక్క భుక్తియందు మరణము తప్పక గలుగును. దశాధిపతి శత్రువైన వాని యొక్క దశయందు అతనికి శత్రువైన పాపగ్రహముల యొక్క భుక్తియందు మరణము గలుగును.

పాపగ్రహమునకు ఉచ్చాతి జన్యమైన ఫలము దశాప్రవేశకాలము నందు గలుగును. భావ జన్యమైన ఫలము శుభగ్రహములకు దశాదియందును, స్థానఫలము దశామధ్యమందును, చూపువలన గలుగు ఫలము దశాంతమందును గలుగును.

భావాధిపతుల దశాఫలము

లగ్నాధిపతి యొక్క దశ బహుధనము నిచ్చును. ద్వితీయాధిపతి యొక్క దశ మృత్యువును, తృతీయాధిపతి దశకష్టములనుగలుగజేసిపాపఫలములనిచ్చును. చతుర్థ పంచమాధిపతుల యొక్క దశలు విద్యను, సౌఖ్యమును యిచ్చును. షష్ఠాధిపతి యొక్క దశ శత్రు భయమును, సప్తమాధిపతియొక్క దశ శోకమును, విచార దుఃఖములను గలిగించును. అష్టమాధిపతి యొక్క దశ యెల్లప్పుడు మృత్యుప్రదమై యుండును. నవమాధిపతి యొక్క దశ మంచికార్యములు జేయుట యందు మనస్సును పోనిచ్చును. దశమస్థానాధిపతి యొక్క దశపాలకుల యొక్కయు, రాజుల యొక్కయు సంబంధము గలిగి శుభఫలముల నిచ్చును. ఏకాదశస్థానాధిపతి యొక్క దశ లాభము పొందులాగున చర్యను నడిపించును. ద్వాదశస్థానాధిపతి యొక్క దశ ద్రవ్యనష్టము, రోగబాధలు, మొదలుగాగల కష్టనష్టములను గలుగ జేయును.

పంచమ నవమాధిపతుల యొక్క దశలలో మిక్కిలి శుభఫలముల నిచ్చును. రాజ్యము, పుత్రాదులను గలిగించును. చతుర్థదశమాధిపతుల యొక్క దశలు గూడ యీ ప్రకారముగనే శుభఫలముల నిచ్చును. నవమస్థానాధిపతితో యున్న భావాధిపతుల దశలు గొప్ప శోభనయోగమై అనేక విలాసాది శుభములు, సౌందర్యము, దారా పుత్రాదుల సంపత్తి, గౌరవము, సౌఖ్యము, రాజ్యాధిక ప్రభుత్వము మొదలగు శుభఫలముల నిచ్చును. పై దశాగ్రహములకు పాపగ్రహ వీక్షణమున్న యెడల రాజ్యము, పాలనము యిచ్చు దశలగును. శుభగ్రహములతో గూడి యున్న ధనము, మంచి పదార్థములు మొదలగు వాని నిచ్చు దశలగును. పంచమాధిపతితో రాజ్యమును గలిసిన లగ్నమై అందలి గ్రహదశలు రాజయోగము గలిగించును. పంచమ నవమాధిపతులు కలిసియుండగా వచ్చుదశ రాజరికము, సౌఖ్యము, ధన లాభము మొదలగు శుభఫలముల నిచ్చును. ఈ ప్రకారమే దశమ పంచమాధిపతుల కలయిక గల దశ శుభఫల ప్రదమైయుండును. పంచమాధిపతితో కలసియున్న దశమాధిపతి యొక్క దశయును, చతుర్థస్థానాధిపతితో కలిసియున్న నవమాధిపతి యొక్క దశయును పంచమస్థానములో నుండిన దశమాధిపతి యొక్క దశయును పంచమస్థానములో నుండిన దశమాధిపతి యొక్క దశయును శుభకరములై యుండును.

షష్ఠ సప్తమాధిపతులు ఒకే గ్రహమై ఆగ్రహము దశమస్థానమునందున్న అట్టి వానిదశ శుభఫలముల నిచ్చును. అట్లుగాకున్న విపరీత ఫలముల నిచ్చును. శని వృషభరాశి యందుండి లగ్నము సింహమైన పై అంశములకు సరిపోవును. ద్వితీయ సప్తమాధిపతులు ఒకే గ్రహమై ఆగ్రహము దశమస్థానము నందున్న అట్టివాని దశ శుభఫలముల నిచ్చును. అనగా మేషము జన్మలగ్నమై శుక్రుడు మకరరాశి యందున్నను, తుల జన్మలగ్నమై కుజుడు కర్కాటకము నందున్నను అట్టివాని దశలు శుభఫలముల నిచ్చును. షష్ఠ, అష్టమ, ద్వాదశాధిపతులు పంచమాధిపతితో గూడియున్న అట్టివానిదశలు శుభఫలమునిచ్చును. దశమస్థానములో చతుర్థాధిపతి యుండి, చతుర్థ స్థానములో దశమాధిపతి యున్న యిరువురి దశలయందు శుభఫలము గలుగును. చతుర్థ, పంచమ, నవమ, దశమ స్థానాధిపతులు ఒక్క రాశిలో కలిసి యున్న అట్టి వాని దశలయందు రాజయోగము గలిగి రాజపూజ్యత, సన్మానములు, ప్రభుత్వాధికారము మొదలగు సత్ఫలములు గలుగును. పంచమాధిపతి చతుర్థస్థానము నందుండగా వాని దశయందు రాజయోగము గలిగించి శుభఫలము నిచ్చును. అట్లే దశమ స్థానాధిపతి చతుర్థస్థానము నందున్నను వాని దశయందు రాజయోగ సంబంధమైన శుభఫలముల నిచ్చును. చతుర్థ పంచమ స్థానములలో యితర గ్రహము లుండి రాజ్యాధిపతి యొక్కయు లేక కోణాధిపతుల యొక్కయు సంబంధ వీక్షణాదులతో గూడియున్న ఆ గ్రహదశల యందు రాజ్యప్రద మగును. దశమస్థానమునందుపంచమాధిపతియున్న అట్టివాని దశయందు ధనము, సంపత్తు, సౌఖ్యము, ఐశ్వర్యము మొదలుగా గల సత్ఫలములు గలుగును. దశమ స్థానమునందు నవమాధిపతియున్న అట్టి వానిదశ రాజ్యప్రదమగును. గ్రహము లన్నియు పంచమ, నవమ, కోణాధిపత్యము గలవియగుచో అట్టివాని దశలు శుభ ఫలము నిచ్చును. అవి తృతీయ, షష్ఠ, ఏకాదశ స్థానాధిపత్యము గలవియగుచో పాప ఫలముల నిచ్చును

శుభగ్రహములు కేంద్రాదిపత్యము గలవియగుచో వాని దశలయందు శుభ ఫలముల నీయజాలవు. అట్లే క్రూరగ్రహములు కేంద్రాధిపత్యము గలవియగుచో వాని దశల యందు పాపఫలముల నీయక తరతరభేదముగల శుభఫలముల నిచ్చెదరు. అనగా లగ్న కేంద్రాధిపత్యము కంటె చతుర్థ కేంద్రాధిపత్య ఫలమును. చతుర్థ కేంద్రాధిపత్యము కంటె సప్తమ కేంద్రాధిపత్య ఫలమును. సప్తమ కేంద్రాధిపత్యము కంటె దశమ కేంద్రాధిపత్యమును హెచ్చు శుభత్వము గలదియై యుండును. కేంద్రాధిపత్యము నొందు శుభగ్రహముల యొక్క పాపఫలములు గూడ యిట్లే యుండును. ఆ గ్రహములు కోణాధిపత్యము నొందునప్పుడు వాని శుభఫలములు. లగ్న కోణాధిపత్యమున కన్న పంచమ కోణాధిపత్యమును. పంచమ కోణాధి పత్యమున కన్న నవమ కోణాధిపత్యమును హెచ్చుగా నుండును. త్రిషడా యాధిపత్య క్రూరఫలములు గూడ తృతీయాధిపత్యము కంటె షష్టాధిపత్యము. షష్టాధిపత్యము కంటె లాభాధి పత్యమును. ఒక దానికంటె నొకటి శక్తివంతమై యుండునని గ్రహించవలెను. ద్వితీయాధి పతియును. వ్యయాధి పతియును స్వతంత్రముగా తమ ఆధిపత్యముల నీయజాలవు. ఇతర గ్రహ లేక స్థాన సంబం ధమును బట్టి వాని ఫలములుండును. రవి. చంద్రులకు ఒక్క ఆధిపత్యమే యుండుట వలన ఆ గ్రహములు వాని స్థితి సంబంధము లను బట్టి ఫలముల నిచ్చుచుండును. రెండు ఆధిపత్యములు గల గ్రహములు అనగా శుక్రుడు ద్వితీయ సప్తమాధి పతియై నప్పుడు పంచమ వ్యయాధి పతియై నప్పుడును. గురుడు ద్వితీయ పంచమాధిపతి యగునపుడును. ఇట్టి విషయములలో ఆయాగ్రహముల కుండు ద్వితీయ వ్యయాధిపత్యఫలములు ప్రచ్ఛన్నమై వాని యొక్క కేంద్రకోణాధి పత్య ఫలములు ప్రస్ఫుటమగును.

అష్టమాధిపతి శుభఫలముల నీయడు. కాని అష్టమాధిపతికి లగ్నాధిపత్యము గలిగినపుడు శుభఫలములు గలుగును. అనగా మేషలగ్నమునకు లగ్న. అష్టమాధి పతియైన కుజునకును. తులాలగ్నమునకు లగ్న . అష్టమాధిపతియైన శుక్రునకును అష్టమాధి పత్యదోషము లేదు. కుజునకు పంచమాధిపత్యదశలో కేంద్రాధిపత్యము గూడ యుండునపుడు అట్టి కుజుడు శుభఫలముల నిచ్చును. పంచమాధిపత్యము లేకుండి దశమ కేంద్రాధి పత్యము గల కుజుడు అశుభుడు అగును. కుంభ లగ్నమునకు కుజుడు శుభప్రదుడు కాడు. కర్కాటక లగ్నమునకు శుభయోగము నిచ్చును. కేంద్రాధి పతులకును త్రికోణాధిపతులకును అన్యోన్య సంబంధము గలిగి తృతీయ షష్ట లాభాధిపతులతో యెట్టి సంబంధము లేకున్న ఆ కేంద్ర త్రికోణాధిపతులు, అధిక శుభఫలముల నిచ్చు వారగుదురు. కేంద్ర త్రికోణాధి పతులు, దోష స్థానాధిపతుల సంబంధమున్నప్పటికి బలవంతులై యోగకారకు లగు చున్నారు. భాగ్య రాజ్యాధిపతులు దోష స్థానాధిపతుల సంబంధము గలిగినప్పటికి, యెవరికి వారు తమ స్థానములలో నున్నను. ఆ అధిపతులు విపర్యయగా నిచను పొందినను. పరస్పరముగా నొకరి యింటిలో నొకరున్నను రాజయోగ కారకు లగుదురు. విపర్యయస్థితి యనగా రెండు గ్రహములును నవమస్థానము నందుం డుట, లేక దశమ స్థానము నందుండుట భాగ్యాధిపతి దశమ స్థానము నందును. రాజ్యాధిపతి నవమ స్థానము నందును యుండుట, యివి అన్యోన్య సంబంధ

రాజయోగ కారకములు. భాగ్యాధిపతి రాజ్యాధిపతి స్థానమునందుండి, రాజ్యాధిపతి యితర స్థానమున నుండుట.రాజ్యాధిపతి భాగ్యాధిపుని యింట యితర స్థానము నుండుట. ఈ యిద్దరిలో నొకరు స్వక్షేత్రమందుండి రెండవ అధిపతి యితర స్థానమునందుండుట, యివి యును రాజయోగము లనబడును.

భాగ్యరాజ్యాధిపతులైన గ్రహములే అష్టమ లాభాధిపత్యములు గూడ గలిగి నపుడు అవి జాతకునకు యోగమివ్వజాలవు. మిధున లగ్నమునకు అష్టమ భాగ్యాధి పతి శని యగును. మేషలగ్నమునకు రాజ్యలాభాధిపతి శని యగును, అట్లు శని యోగించ జాలదు. ఇట్టిది రాజయోగభంగ లక్షణమగును.

3-6-8-11-12 స్థానాధిపతులు యోగకారక గ్రహసంబంధము గలిగినప్పుడు అట్టి గ్రహదశలలో రాజయోగఫలము నిచ్చును. కేంద్రకోణాధిపతులు కలిసి యున్నపుడు మరియొక త్రికోణాధిపతి సంబంధము గూడ యున్నయెడల అది విశేష యోగకారకమగును.

రాహు కేతువులు స్వతంత్రముగా ఫలముల నీయజాలరు. ఈ గ్రహములు యే భావమందుండునో యే భావాధిపతులతో గలిసియుండునో ఆ భావాధిపతుల ఫలముల నిచ్చును. రాహు కేతువులు కేంద్రస్థానముల యందుగాని త్రికోణస్థానము లందుగాని యున్నపుడు కేంద్రముందున్నపుడు త్రికోణాధిపతి సంబంధమును త్రికోణమందున్నపుడు కేంద్రాధిపతి సంబంధమును యున్నయెడల అట్టి రాహు కేతువులు రాజ యోగమును గలుగజేయును.

గురు శుక్రులకు కేంద్రాధిపత్యము గలిగినప్పుడు పాపఫలము నిచ్చుటలో బలవంతు లగుచున్నారు. అట్టి ఆధిపత్యముతో ఆ శుభగ్రహము ద్వితీయ లేక సప్తమ స్థానమందున్న మారకదోషము గలిగించును. బుధుడును చంద్రుడును కేంద్రాధి పత్యము వలన పాపఫలములనిచ్చువారగుచున్నారు. ద్వితీయ లేక సప్తమ స్థానమందున్న మారకదోషము గలిగించు వారగుచున్నారు. ఈ అశుభత్వాది దోషముల నిచ్చుటలో అన్ని గ్రహములలో గురుడు మిక్కిలి బలవంతుడు., అంత కంటె తక్కువ బలవంతుడు శుక్రుడు, తరువాత బుదుడు, తరువాత చంద్రుడు, యింకను తక్కువ బలవంతుని ఫలనిర్దేశముతో తారతమ్యమును గ్రహించ వలసి యుండును.

సూర్యచంద్రులకు అష్టమాధిపత్య దోషము లేదు. మకర లగ్నమునకు సూర్యుడును, ధనుస్సు లగ్నమునకు చంద్రుడును అష్టమాధిపత్యము గలవారగుటచే అట్టి ఆధిపత్య దోషము ఆ గ్రహములకు లేదు. సప్తమస్థానము కంటె ద్వితీయ స్థానము మారకదోషము గలిగించుటకు అధికబలము గలది. అట్టి సప్తమ స్థానా ధిపుని కంటె ద్వితీయస్థానాధిపతి మారకత్వము నిచ్చుటకు అధిక బలవంతుడు మారక స్థానాధిపతులను ఆ మారక స్థానాధిపతులతో గూడిన పాప గ్రహములును, మారకస్థానములలో నుండు పాపగ్రహములును ఆయా గ్రహదశలలో మారకత్వము నిచ్చును. ఈ గ్రహములన్ని దశలలో మారకత్వము గలుగునప్పుడు వ్యయాధిపతి యొక్క దశలో నైనను మృత్యువును సంభవింపజేయును. వ్యయాధిపతి యొక్క దశయందును, వ్యయాధిపతితో గూడిన పాపగ్రహ దశయందును మారకము సంభవింపని యెడల వ్యయాధిపతితో గూడిన శుభగ్రహ దశలోనైనను మారకము

సంభవించును. అట్లుగూడ కానియెడల అష్టమాధిపతి దశలోనైనను మృత్యువు సంభవించును. మారకదశలో శుభగ్రహ భుక్తి మారకాధిపతితో సంబంధమున్నప్పటికి జాతకునకు మారక మివ్వదు. సంబంధము లేనట్టి పాపగ్రహ భుక్తి మారకమిచ్చును. మారకగ్రహ సంబంధము గల పాపశని యితర గ్రహముల నతిక్రమించి తానే మారకత్వము నిచ్చును.

దశానాధుడు లగ్నమందుండి తన ద్వాదశాంశమునందు గాని, తన ద్రేక్కాణము నందుగాని యున్న యెడల అట్టి దశా కాలములో శుభములు గలుగును. దశానాధుడు లగ్నమందుండి తన త్రింశాంశమందు గాని, మిత్రగ్రహము యొక్క త్రింశాంశమునందు గాని యున్న యెడల అట్టిగ్రహము యొక్క దశాకాలములో శుభఫలము గలుగును. దశానాధుడు లగ్నము నందుండి మిత్రక్షేత్రమైన నవాంశము నందున్నను, మిత్రగ్రహము యొక్క ద్వాదశాంశమునందున్నను అట్టి దశాధిపతి యొక్క భుక్తి శుభములనొసంగును. దశానాధుడు పంచమాధిపుని నవాంశము నందున్నను లేక వాని ద్వాదశాంశము నందున్నను లేక వాని మిత్ర ద్రేక్కాణము నందున్నను అట్టి దశాధిపుని భుక్తి శుభఫలము నిచ్చును. దశానాధుడు మిత్ర నవాంశమును పొందినపుడు లేక భాగ్యాధిపుని ద్వాదశాంశమును పొందినప్పుడును లేక గురు ద్రేక్కాణ గతుడై నప్పుడును అట్టి దశాధిపుని దశ శుభఫలము నిచ్చును. దశా నాధుడు చతుర్థాధిపుని నవాంశమును పొందినట్టిగాని, చతుర్థాధిపుని ద్వాదశాంశము పొందినట్టిగాని, చతుర్థాధిపుని ద్రేక్కాణమును పొందినట్టిగాని గ్రహము యొక్క దశ శుభఫలముల నిచ్చును.

గ్రహభుక్తి ఫలము

గ్రహములన్నియు వాని స్వదశలో స్వభుక్తులందుగాని అంతర్దశాధి స్వభుక్తులందు గాని తామివ్వగల శుభాశుభఫలములను పూర్ణముగా నీయజాలవు. ఒక గ్రహ మహాదశలో యితర గ్రహభుక్తులు వచ్చునపుడు, భుక్తినాధునకు మహా దశానాధుని తో చతుర్విధ సంబంధములలో నేదైనా యున్నపుడును లేక యే సంబంధమును లేకుండా తన సహజభావ ధర్మములలో గలవాడైనప్పుడును, ఆ గ్రహము యొక్క భుక్తిలోను, మహాదశానాధుడు స్వభక్తులలో నెట్లు పూర్ణఫలము నివ్వజాలడో అట్లే భుక్తినాధుడు తన శుభాశుభఫలముల నీయక మహా దశానాధుని యొక్క ఫలయోగములనే గలిగించును. దశానాధునితో యితర గ్రహ భుక్తి నాధునకు చతుర్విధ సంబంధములలో నేదియు లేనప్పుడు, విరుద్ధ ఫలము నిచ్చే దశాభుక్తినాధుడై నప్పుడును, అనగా యిద్దరిలో ఒకరు శుభఫలముల నిచ్చుట యును, రెండవది అశుభ ఫలమిచ్చుటయు రెండు సమాన శక్తి వంతమైనప్పుడు భుక్తి నాధుని ఫలమే గ్రహింపదగును.

కేంద్రకోణాధిపుల దశాభుక్తులు వచ్చునపుడు యిద్దరికి చతుర్విధ సంబంధములలో నొకటియున్నపుడు ఆ భుక్తి శుభఫలముయిచ్చును. సంబంధము లేనప్పుడు పాపఫలము నిచ్చును. యోగకారక గ్రహముతో నొక శుభగ్రహమునకు సంబంధముండగా ఆయాగ్రహభుక్తులలో అప్పుడప్పుడు కొంత శుభయోగ ఫలముండును. రాజయోగ గ్రహదశలో సుయోగము ప్రారంభమైనచో ద్వితీయ,

సప్తమాధిపుల మాకర గ్రహభుక్తుల యందును, పాపగ్రహ భుక్తుల యందును శుభ యోగమభివృద్ధి జెందకుండ అశుభమును, అంతరాయములను గలిగించును. యోగ కారక దశలో దశానాధునితో సంబంధమున్న శుభగ్రహ భుక్తిలోను, శుభఫలము నిచ్చును. సంబంధము లేని శుభగ్రహదశభుక్తిలోను, శుభఫలము నిచ్చును. సంబంధము లేని శుభగ్రహ దశభుక్తిలో ఉన్నతిగాని హీనతనుగాని గలిగించక యధా ప్రకారము గా యుండును. పాపగ్రహదశలో ఆ దశానాధునితో సంబంధమున్న శుభగ్రహ భుక్తులు మిశ్రమఫలముల నిచ్చును. సంబంధములేని శుభగ్రహభుక్తులు పాప ఫలముల నిచ్చును. సంబంధముగల యోగకారక భుక్తులు అత్యంత పాప ఫలముల నిచ్చును.

శని శుక్రులు పరస్పర దశాభుక్తులయందు శుభాశుభఫలములు విపరీతముగా నుండును. శనిదశలో శుక్రభుక్తి శని యొక్క ఫలమును, శుక్రదశలో శనిభుక్తి శుక్రఫలముల నిచ్చును. కేంద్రకోణాధిపుల దశాభుక్తులలో శుభఫలములే గలుగును. లగ్నము లగాయితు 2-3-11 స్థానాధిపతుల దశాభుక్తులు సామాన్యముగా యోగించును. 6-8-12 స్థానాధిపతుల దశాభుక్తులలో యెల్లప్పుడు కష్టములు గలిగించును.

రాహుకేతువుల దశా విశేషములు

లగ్నమునకు కోణములైన 5-9 స్థానములందు రాహువు లేక కేతువుండి ద్వితీయాధి పతిచే గాని, సప్తమాధిపతిచేగాని వీక్షింపబడిన వారి దశయందును, భుక్తియందు మారకము జేయును. రాహు కేతువులు లగ్న, ద్వితీయ, సప్తమముల లో నుండి కోణాధిపతులతో గూడియున్నను, వీక్షించబడినను ఆయుర్వృద్ధి గలుగును. ఆద్వితీయ సప్తమాధిపతులలో పాపగ్రహము మారకుడగును. ద్విస్వభావ రాశులైన మిథున, కన్యా, ధనుర్మీనములయందు రాహుకేతువులుండి కేంద్రకోణాధి పతులతో గూడినను, లేక వారలే కేంద్ర కోణాధిపతులై యున్నను, అట్టి రాహు కేతువులు తమ దశలయందు ధనము, రాజ్యము నిత్తురు. రాహు కేతువులు ద్వి స్వభావ రాశుల యందుండి 6-8-12 స్థానాధిపతులతో గూడినను, వారిచే వీక్షించ బడినను, మనుష్యుల కల్పఫల మిత్తురు. తల్లిని, మాతృవర్గమును నశింప జేతురు. రాహు కేతువులు స్థిర, చరరాశుల యందుండి కేంద్రాధిపతులతో గూడినను, వీక్షింపబడినను నెవరేని శుభక్షేత్రమందున్న మహాధైర్యము నిచ్చును. పాప క్షేత్రమందున్న గ్రహము యోగమును జరిపి సౌఖ్యము నిచ్చును. రాహుకేతువులు చర స్థిర రాశులలో నుండి పాపక్షేత్రవర్తులై శుభులతో గూడియున్న మహామారకుల గుదురు. ఇచ్చట శుభదనగా నైసర్గిక శుభుడని యర్థము. రాహుకేతువులు షష్టాష్టమ వ్యయ స్థానమందుండి యాస్థానాధిపతులతో వీక్షింపబడిన హింసింతురు. 6-8-12 స్థానాధి పతులతోను, మారక గ్రహముతో గూడియున్నయెడల మారకము జేతురు. రాహు కేతువులు 6-8-12 స్థానములందు కేంద్రకోణాధిపతులతో గూడిరేని నొకవేళ సౌఖ్యమిచ్చినను తదుపరి వ్యాధి వ్రణ దుఃఖ ఖడ్గసలిలోద్బంధనము వల్ల మరణము నిచ్చెదరు. లగ్న, చతుర్థ, పంచమ, సప్తమ, నవమ, దశమస్థానములందు

రాహు కేతువులుండి బలమైన, రాజయోగ గ్రహములతో గూడియున్న సంపద, సుఖము ధనపుత్ర, రాజ్య, వాహనము లిచ్చెదరు. రాహు కేతువులు ద్వితీయ సప్తమాధిపతుల చేత వీక్షింపబడినను, గూడియున్నను ధనక్షయము, మారకము జేయుదురు. రాహుకేతువులు యే భావమందుండి యే భావాధిపతితో గూడినను, పరస్పరము వీక్షణము గలిగినను అట్టి స్థానమందు తమతో సంబంధముగల యందరిని నతిక్రమించి తామేబలవంతులై యీ శుభాశుభఫలమంతయు తమ దశ యందు తామే యిచ్చెదరు. రాహు కేతువులు యేరాశి యందుండునో వా రాశ్యాధిపతి యొక్క బలమునే పొందుదురు.

గురు శుక్రుల దశాభుక్తులు

గురుదశలో శుక్రభుక్తి, శుక్రదశలో గురుభుక్తి వచ్చినపుడు దశానాధునికి భుక్తి నాథుడును, భుక్తినాధునికి దశనాధుడును నొకరికొకరు శుభస్థానవర్తులై శుభగ్రహములతో సమానాధి సంబంధము గలవారైన యెడల అట్టి దశాభుక్తుల యందు జాతకుడు రాజుగాని, రాజసమానుడు గాని యగును. బహుధనవంతుడు దారా పుత్రాది సుఖములు గలవాడును, యజ్ఞాదిసత్కర్మలు జేయువాడును పుత్రో త్పత్తి వివాహాది మహోత్సవము మొదలగునవి గలిగి యానందించుచుండును.

దశాభుక్తినాధులైన గురు శుక్రులు నొకరి నొకరు 6-8-12 స్థానములందును లేక ఆయా స్థానాధిపతులతో సంబంధించియున్నను, యాస్థానముల అధిపతులైనను, పాపగ్రహములతో సంబంధించియున్నను, స్థానాధిపత్యబలములు తక్కువగా యున్నను, అట్టి గురు శుక్రుల దశాభుక్తి కాలమునందు జాతకునికి కళత్ర పుత్రాది నాశనము, రాజభయము, ఉన్మాదము మొదలగు ఉద్వేగ ఫలములు సంభవించును.

శని శుక్రుల దశాభుక్తులు

శని శుక్రులు పరస్పర దశాభుక్తినాధులైనపుడు వారిరువురు తమ తమ ఉచ్చయందుగాని, స్వక్షేత్రోత్తమాంశవర్గోత్తమాంశ యందుండి వారు సమాన బలయోగము గలిగినపుడు జాతకుడు అదివరకు రాజైయున్నను, ధనవంతుడైనను భిక్షకుడై జీవించుచూ కళాహీనుడగును. ఈ యిరువురిలో నొకరు బలవంతులై మరి యొకరు దుర్బలులైన బలవంతుడు యోగమునిచ్చును. దుర్బలుడు పాపఫలముల నిచ్చును. వారిరువురు బలహీనులై 6-8-12 స్థానములయందున్నను, యీ స్థానాధి పతులైనను,యీస్థానములకు సంబంధము గలిగియున్నను వారు శుభము, సౌఖ్యము, భోగమునిత్తురు. వారిలో నొకరు శుభస్థానాధిపతియై మరియొకరు దుష్ట స్థానాధి పతియైనను వారు యోగము నిత్తురు. మహాపాపులైన యెడల సౌఖ్యము నిత్తురు.

రవి శనుల దశాభుక్తులు

రవి శనులు తమ తమ స్వక్షేత్ర, ఉచ్చక్షేత్ర, స్వాంశస్వోచ్చాంశల యందుండి కేంద్ర కోణముల యందుగాని, కేంద్ర కోణాధిపత్యము గాని గలిగియున్న రవిభుక్తి యందు రాజ సన్మానమును అధికలాభము నిచ్చును; శని భుక్తియందు సుఖము,

ధనలాభము, జయమునిచ్చును. వారిరువురు పాపులైన హానిచేయుదురు. ఒకరు శుభుడు, మరియొ కరు పాపులైన శుభుడు మాత్రము శుభమునిచ్చును. పాపుడు పాపఫలము నిచ్చును.

కుజ గురుల దశాభుక్తులు

కుజ గురులు దశాభుక్తినాధులైనపుడు ఆధిపత్య సంబంధాదులచేత శుభులైన బలవంతులై, శుభసంబంధము గలవారైన కుజ గురులొకరిలో నొకరు భుక్తినాధులైనపుడు రాజయోగము, ఆనందము, సమస్త భోగసుఖ దీర్ఘాయుష్మంతులగు పుత్రులను, వివాహాది శుభకార్యములను యిత్తురు. ఈ లక్షణములను వ్యత్యయముగానున్న దుష్టఫలముల నిత్తురు.

అవశిష్ట గ్రహదశాభుక్తి ఫలము

గురు బుధులు, శుక్ర బుధులు, గురు చంద్రులు, చంద్ర శుక్రులు, గురు సూర్యులు, రవి బుధులు యీ జంటలు గలవారు దశాభుక్తినాధులై ఆధిపత్యస్థితి సాహచర్యాధుల జేత శుభులై బలవంతులైన యెడల వీరలు ఒకరిలో ఒకరు దశాభుక్తినాధులై జాతకునికి సత్కర్మల యందాసక్తుడుగాను, విద్యావంతునిగాను, వ్యాపారమందు నేర్పరిగాను, దారాపుత్రాది సుఖముగల వానిగాను జేయుదురు.

దశానాధుని ద్వాదశస్థానముల యందున్న గ్రహదశాభుక్తిఫలము

దశానాధునితో కలిసియున్న గ్రహదశాభుక్తి యందు బంధువిరోధము, పరదూషణము, అపవాదము, ఉద్యోగ భంగము, ధననాశము, భార్యపుత్ర నష్టము, వృత్తినాశము మొదలగు అనర్థకములు గలుగును.

దశానాధునకు ద్వితీయస్థానమున నుండు గ్రహదశాభుక్తి జాతకునకు సమృద్ధిగా అన్నపానాదులు, విలువైన వస్త్రములు, సుగంధ పుష్పాదులు గలుగును. పరోపకారము, స్వజన సౌఖ్యము, భార్యపుత్ర బంధువుల వల్ల మనోవిలాసము మొదలగు సత్ఫలములు కలుగును.

దశానాధునకు తృతీయ స్థానమునందున్న గ్రహదశాభుక్తి యందు రాజ మూలకముగా ధనము, సౌఖ్యమును, సుగంధపుష్పాదులను, మంచి వస్త్రాలంకారమును, మిత్రులింట, సుఖమును, భోజనాధులను గలిగి జాతకుడు సంతోషబలముతో నుండును.

దశానాధునకు చతుర్థస్థానమున నుండు శుభగ్రహ దశాభుక్తి భార్య పుత్ర ధన, గృహ సౌఖ్యము, ధర్మకార్యములు, యాత్రాదులు గావింపజేయుట, భోజన సమృద్ధి, వస్త్రాలంకారము మొదలగు సత్ఫలములు గలుగును. పాపగ్రహ దశాభుక్తి యిట్టి శుభఫలముల నీయజాలవు.

దశానాధునకు పంచమస్థానమున నుండు గ్రహదశాభుక్తి శుభగ్రహ దశా భుక్తియైన పుత్రసౌఖ్యమును యిచ్చును. పాపగ్రహభుక్తియైన పుత్రనాశ మొనర్చును.

దశానాధునకు షష్టమ స్థానముననుండు గ్రహ దశాభుక్తి పాపగ్రహ దశాభుక్తియైన దొంగల భయము, ఋణ రోగ బాధలు, కష్టములు, ఉద్యోగాది వృత్తులకు చలనము లేక భంగము గలుగును. శుభగ్రహ దశాభుక్తి అట్టి శుభ గ్రహము మూల

త్రికోణము లేక యుచ్చ స్థానమునందున్న పుత్రమిత్ర సౌఖ్యము, సుఖ సంతోషములు మొదలగు సత్ఫలములు గలుగును.

దశానాధునకు సప్తమస్థానమున నుండు పాపగ్రహ దశాభుక్తి వచ్చునపుడు భార్యాపుత్ర బంధునాశము, పాలకుల వల్ల భయము, మొదలగు దుష్ఫలములు గలుగును. అది నీచయందుగాని శత్రుక్షేత్రమునందుగాని లేకుండునట్టి శుభగ్రహ దశాభుక్తి సౌఖ్యమును, వస్త్రాలంకారము, రత్నభూషణ లాభమును మొదలగు సత్ఫలములు గలుగును.

దశానాధునకు అష్టమస్థానమున నుండు పాపగ్రహము యొక్క దశాభుక్తి దారిద్ర్యము, నీచులింట భోజనము, అగ్నిభయము, దొంగల వల్లబాధ పరిపాలకుల వల్ల కష్టములు గలుగును. అది శుభగ్రహ దశాభుక్తియైనపుడు మొదటి భాగములో సుఖమును శుభమును గలిగించి అంతిమ భాగమునందు కష్టములు గలుగజేయును.

దశానాధునకు నవమస్థానమున నుండు పాపగ్రహము యొక్క దశాభుక్తి అశుభము, వృత్తి ఉద్యోగాదుల యందు చలనము లేక భంగపాటు, కష్టములు మనస్సు స్థిమితము లేకుండుట మొదలగు దుష్ఫలములు గలుగును. అది శుభగ్రహ దశాభుక్తి యైనప్పుడు వివాహాది శుభములు, యజ్ఞయాగాది క్రతువులు, సన్మానాది గౌరవములు మొదలగు సత్ఫలములు గలుగును.

దశానాధునకు దశమస్థానమున నుండు పాపగ్రహముయొక్క దశాభుక్తి యందు కర్మలు, వృత్తులు నశించుట, అపకీర్తి, కష్టములు మొదలగు దుష్ఫలములు గలుగును. అది శుభగ్రహ దశాభుక్తి యైనప్పుడు చెరువులు త్రవ్వించుట, దేవాలయాది గోపురాదికములు నిర్మించుట, పుణ్యకర్మాదులను జేయుట, సౌఖ్యము పొందుట మొదలగు సత్ఫలములు గలుగును.

దశానాధునకు ఏకాదశస్థానమున నుండు పాపగ్రహము యొక్క దశాభుక్తి ధనము, పుత్ర మిత్రసౌఖ్యము, పదవులను, వృత్తివుద్యోగాదులను కలిగించుట, స్థిరమైన సంతోషము మొదలగుసత్ఫలములు గలుగును. అది శుభగ్రహ ధశాభుక్తి యైనపుడు భోగాధి సుఖములను, ధన భాగ్యములను భార్యపుత్రాదులను అభివృద్ధి గలిగించుట, పరిపాలకుల సంతోషానుగ్రహములను పొందుట మొదలగు సత్ఫలములు గలుగును.

దశానాధునకు వ్యయస్థానమున నుండు .పాపగ్రహము యొక్క దశాభుక్తి యందు ధననాశము, పరిపాలకుల కోపతాపములకు గురియగుట, ఉద్యోగభంగము మతి చాంచల్యము మొదలగు దుష్ఫలములు గలుగును. అది శుభగ్రహ దశాభుక్తియైనపుడు వాహన ప్రాప్తి, ధనధాన్యాదిభాగ్యము, భోగైశ్వర్యములు, వస్త్రాలంకారము ఆభరణ భూషణా లంకారము మొదలగు సత్ఫలములు గలుగును.

గ్రహముల మహాదశలు, భుక్తులు, అంతర్దశలు, సూక్ష్మదశలు ప్రాణదశల యొక్క కాలప్రమాణము

మహాదశలు -

కృత్తికా నక్షత్రము మొదలు జన్మనక్షత్రము వరకు లెక్కించగా వచ్చిన సంఖ్యను 9చే భాగించిన శేషము 1-టి వచ్చిన రవి, 2- చంద్రుడు, 3- కుజుడు,

4- రాహువు. 5- గురుడు. 6-శని. 7-బుధుడు. 8-కేతువు. 0-శుక్రుడు వీరు క్రమముగా ధశాధిపతులు లేక దశనాధులగుదురు.

జన్మతార	అణుజన్మతార	త్రిజన్మతార	మహాధశాధి పతులు	దశా సంవత్సరములు
కృత్తిక	ఉత్తర	ఉత్తరాషాఢ	రవి	6
రోహిణి	హస్త	శ్రవణ	చంద్ర	10
మృగశిర	చిత్త	ధనిష్ట	కుజ	7
ఆరుద్ర	స్వాతి	శతభిష	రాహు	18
పునర్వసు	విశాఖ	పూర్వాభాద్ర	గురు	16
పుష్యమి	అనూరాధ	ఉత్తరాబాద్ర	శని	19
ఆశ్లేష	జ్యేష్ఠ	రేవతి	బుధ	17
అశ్వని	మఖ	మూల	కేతు	7
భరణి	పుబ్బ	పూర్వాషాఢ	శుక్ర	20
			మొత్తము	120

మహాదశ -

ఉదాహరణము - జాతకుని యొక్క జన్మనక్షత్రము ఉత్తర 1వ పాదము కృత్తిక మొదలు ఉత్తర వరకు లెక్కించగా 10 వచ్చినది. ఈ సంఖ్యను 9చే భాగించగా శేషము 1 వచ్చినది. కాబట్టి జాతకునికి రవి మహాదశ ప్రారంభమగును.

9) 10 (1
9
----
1 శేషము రవి మహాదశ

భుక్తులు -

దశానాధుని యొక్క కాలప్రమాణ సంవత్సరసంఖ్యను భుక్తినాధునియొక్క దశా సంవత్సర సంఖ్యచే గుణించగా వచ్చిన మొత్తములో చివర సంఖ్యను 3చే గుణించగా నది దినములుగను. చివరసంఖ్యపోను మిగిలిన మొత్తము మాసములుగా గ్రహించవలెను.

ఉదాహరణములు -

రవిమహాదశలో రవి భుక్తికనుగొనవలెనన్న
రవి మహాదశ సంవత్సరములు - 6
రవి భుక్తినాధుని దశా సంవత్సరము
లతో హెచ్చించగా 6

మొత్తము 36

చివర సంఖ్యను 3చే గుణించగా 3

-----

18 దినము

లగును. మొత్తము 36లో చివర సంఖ్య 6 పోగా మిగిలిన 3 సంఖ్య మాసములు కాబట్టి రవి మహాదశలో రవి భుక్తి 3 మాసముల 18 దినములు.

2 చంద్ర మహాదశలో రవిభుక్తి కనుగొనవలెనన్న

చంద్ర మహాదశ సంవత్సరములు 10

రవి భుక్తినాథుని దశా సంవత్సర

ములతో గుణించగా 6

మొత్తము 60

చివర సంఖ్యను 3చే గుణించగా 3

-----

0 దినములు

మొత్తము 60 లో చివరి సంఖ్యను '0' పోగా మిగిలిన సంఖ్య 6 మాసములగును. కాబట్టి చంద్ర మహాదశలో రవిభుక్తి 6 మాసములుగా గ్రహించవలెను. ఈవిధముగా అన్ని గ్రహములయొక్క దశాభుక్తులను కనుగొనవలెను.

అంతర్దశలు -

గ్రహముల యొక్క భుక్తి ప్రమాణమును మాసము దినములుగా నుంచుకొని మాససంఖ్యను 4చే భాగించి యవి దినములుగను, దినసంఖ్యను 2చే భాగించి యవి ఘడియలుగను యేర్పరచుకొని. యే గ్రహము యొక్క అంతర్దశప్రమాణము కావలయునో ఆ అంతర్దశనాథుని యొక్క దశా సంవత్సర సంఖ్య చేత పైన యేర్పరచుకొన్న దినములను ఘడియలను విడిగా గుణించిన యెడల అంతర్దశా ప్రమాణము వచ్చును.

ఉదారణము - ర - చ - గు రవి మహాదశలో చంద్ర భుక్తిలో గురుని అంతర్దశ కనుగొనవలెను.

రవి మహాదశలో చంద్రభుక్తి 6 మాసములు

$6 \times 10 = 60$

3

-----

0 రోజులు మిగిలిన 6 మాసములు

పైన వుదహరించిన ప్రకారము 6 మాసములను 4 చే భాగించి అవి దినములుగాను '0' దినములను 2 చే భాగించిన అవి ఘడియలుగా యేర్పరచిన యెడల 6/4 దినములు 0/2 = 0 ఘడియలు అగును. దీనిని అంతర్దశానాథుని దశా సంవత్సరముల సంఖ్య అనగా గురు దశా సంవత్సరములు 16 చేత గుణించగా $6/4 \times 16 = 24$ దినములు $0 \times 16 = 0$ ఘడియలు వచ్చును.

అనగా రవి మహాదశలో చంద్రభుక్తిలో గురు అంతర్దశ 24 దినములు

మా. ది. ఘ.
ర.చ.గు = 0 24 0

ఈవిధముననే అన్ని గ్రహముల యొక్క అంతర్దశలు యేర్పరచు కొనవలెను.

సూక్ష్మదశలు -

120) 1944 (16
1920

24
24
60
------
120) 1440 (12
1440

0

రవి మహాదశలో రవిభుక్తిలో రవి అంతర్దశ 5 దినముల 24 ఘడియలు. వీనికి రవి సూక్ష్మదశలు ఈ క్రింది విధముగా యుండును. 5 దినములను ఘడియలుగా మార్చుటకు 60 చే హెచ్చించుము. 300 ఘడియలగును. దానికి 24 ఘడియలు కలుపుము. 300+24=324 రవిమహాదశలో రవిభుక్తిలో రవి అంతర్దశా ప్రమాణము 324 ఘడియలు. రవి సూక్ష్మదశ కావలెను. కాబట్టి పై సంఖ్యను రవి దశాకాలమైన 6చే హెచ్చింపుము. 324 × 6 = 1944. వీనిని అన్నిదశల . యొక్క ప్రమాణమైన 120 చే భాగింపుము. లబ్ధము 16 శేషము 24 వచ్చినది.

దీనిని వినాడులలో గ్రహించుటకు 60చే హెచ్చించుము. మరల 120 చే భాగించుము. లబ్ధము 12 శేషము 0. అనగా రవి సూక్ష్మదశ ది. 0 - 16 ఘ - 12 వినాడులు ర - ర - ర - ర = 0 - 16 - 12

ఈ విధముననే అన్ని గ్రహముల యొక్క సూక్ష్మ దశలను ఏర్పరచుకొనవలెను.

ప్రాణ దశలు

120) 5832 (48
5760

72
60
----
120) 4380 (36
4380

0

రవి మహాదశలో రవిభుక్తి రవి అంతర్దశలో రవి సూక్ష్మదశ 16 ఘడియల 12 వినాడులు. వీనికి రవి ప్రాణదశలు ఈ క్రింది విధముగా యుండును. 16 ఘడియలను వినాడులుగా మార్చుటకు 60చే హెచ్చించుము. 960 వినాడులగును. దానికి 12 వినాడులు కలుపుము. 960+12= 972 ఇది రవి సూక్ష్మదశ దశ ప్రమాణము. రవి ప్రాణదశ కావలెను. ఈ పై సంఖ్యయైన 972 ను రవి దశాకాలమైన 6చే హెచ్చింపుము. 972 × 6 = 5832 వీనిని అన్ని దశల యొక్క ప్రమాణమైన 120 చే భాగింపుము.

లబ్ధము 48. శేషము 72 వచ్చినది. శేషమును మరల 60 చే హెచ్చించుము. మరల 120 చే భాగించుము.

లబ్ధము 36. శేషము 0 వచ్చినది. అనగా రవి ప్రాణదశ 48 వినాడుల 36 తర్పరలు.

ర - ర - ర - ర - ర = 0 - 48 - 36

ఈ విధముననే అన్ని గ్రహముల యొక్క ప్రాణదశలను ఏర్పరచుకొనవలెను.

జాతకుని జనన కాల దశా శేషము

ఒక జాతకుడు విజయవాడలో 21- 4 - 1967 రాత్రి గ. 12 - 32 ని. ల కు అనగా 22- 4 - 1967 తేదీ గం. 0 - 32 ని. లకు (A.M) జననము. జనన కాలమునకు స్ఫుట గ్రహములు ఈ క్రింది విధముగా యున్నవి.

	రా. భా. లి		రా. భా. లి
రవి	00- 07 - 35	శని	11- 12 - 36
చంద్ర	04- 29 - 22	రాహు	00- 14 - 06
కుజ (వ)	05- 29 - 01	కేతు	06- 14 - 06
బుధ	11- 18 - 00	లగ్నము	09- 03 - 45
గురు	03- 02 - 33	దశమస్థానము	06- 14 - 05
శుక్ర	01- 15 - 18		

శబు	రరా	శు	
	లగ్న		గు
ల			చ
		కే	కు(వ)

		శు	ర
లకే	అంశ		గు
			రా
బుచ		శ	కు(వ)

జననకాల దశాశేషము

జాతకుడు యే నక్షత్రమంద జన్మించెనో ఆ నక్షత్రము యొక్క ఋక్ష్యా ద్యంతమును ముందుగా గ్రహించవలెను. ఋక్ష్యాద్యంత మనగా నక్షత్రము యొక్క మొత్తము ప్రమాణమును ఘడియ విఘడియలలో తెలుపు కాలము. ఈ ఋక్ష్యా ద్యంతములో యెన్ని ఘడియలు నక్షత్రభుక్తి అయిన తరువాత జాతకుడు జన్మించి నది కనుగొనవలెను.

జన్మనక్షత్ర కాలపరిమితి మొత్తమును విఘడియలుగా మార్చినది హారకమని నొక చెట నుంచి. జన్మకాలము వరకు చెల్లుపోగా మిగిలిన ఘటికాదులను ఆ నక్షత్రమునకు గల దశాసంవత్సరములచే గుణించి వెనుకటి హారకముచే భాగించిన లబ్ధము సంవత్సరములగును. మిగిలిన శేషము వల్ల మాసాధికము సాధించగా నది జనన కాలమునకు దశాశేషమగును.

జనన కాల నక్షత్రము ఉత్తర, పంచాంగమును బట్టి ఉ.ఫ. నక్షత్రము 21- 4 - 1967 రాత్రి 8-12 ని.ల నుండి 22- 4 - 1967 సాయంత్రము గం. 5-37 ని.ల వరకు

21- 4 - 1967 రాత్రి 8-12 ని.ల నుండి 22- 4 - 1967 ఉదయము గం. 8-12 ని.ల వరకు = 12 - 00 గం.

22- 4-67 ఉదయం గం. 8-12 నుండి మధ్యాహ్నము
12-0 వరకు 12 - 00
8- 12 = 3 - 48
----
3 - 48

22- 4-67 మధ్యాహ్నము గం. 12-00 నుండి
నక్షత్ర అంత్యము గం. 5-37 ని. ల వరకు = 5 - 37

ఉత్తర నక్షత్ర బుక్త్యాద్యంతము గం. 21 - 25 ని.
= ఘ. 53 - 33 వి. ఘ. లేక 3212 వి. ఘ. లు
జన్మకాలము వరకు గతించిన నక్షత్ర కాలము

జన్మకాలము 21- 4-67 రాత్రి గం. 12-32 ని.
ఉత్తర నక్షత్ర ప్రవేశము 21- 4-67 రాత్రి 8-12

గతించిన నక్షత్రకాలము గం. 4-20 ని.
లేక ఘ. 10 - 50 వి. ఘ. లేక 650 వి. ఘ. లు
ఉత్తర నక్షత్ర శేషము

నక్షత్ర బుక్త్యాద్యంతము 3212 వి. ఘ. లు
నక్షత్ర భుక్తి 650 వి. ఘ. లు

నక్షత్ర శేషము జనన కాలమునకు 2562 వి. ఘ. లు

ఉత్తర నక్షత్రమునకు రవి మహాదశ యగును ఈ రవి మహాదశ ప్రమాణము 6 సంవత్సరములు.

రవి మహాదశ శేషము

నక్షత్ర శేషకాలము 2562 వి. ఘ. లు
రవి మహాదశ 6

హారకము 3212) 15372 (6- 9-13
12848

2524
12 మాసములచే హెచ్చించుము

469

30288
28908

1380
30 దినములచే హెచ్చించుము

41400
38544

2856 శేషము సగము కంటె యెక్కువ యున్నందున దిన సంఖ్యలో 1 టి కలుపుము.

సం. మా. రో

జనన కాలమునకు రవి మహాదశా శేషము 4 - 9 - 13

2 వ పద్ధతి

చంద్రడున్న నక్షత్ర సమాప్తి స్థానము రాశి, భాగ, లిప్తల నుండి జాతకుడు జన్మించిన కాలమున చంద్రుడున్న రాశి, భాగ, లిప్తలను తీసివేయవలెను. అట్లు తీసివేయగా మిగిలిన రాశి, భాగ, లిప్తలను మొత్తము లిప్తలుగా మార్చి, అట్లు మార్చగా వచ్చిన లిప్తలను ఆ నక్షత్ర దశానాథుని సంవస్సరములచే హెచ్చించి నక్షత్ర ప్రమాణమైన 800 లిప్తలచే భాగించిన జనన కాల దశాశేషము సంవత్సరములు, మాసములు, దినములలో గ్రహించవచ్చును.

ఉదాహరణము

ఒక జాతకుని జననము విజయవాడలో 21- 4 - 1967 రాత్రి గ. 12 - 32ని. లకు జనన కాలమునకు చంద్రుని యొక్క స్థానము రా.4 - 29భా 22 లిప్తలు జనన కాల దశాశేషమును కనుగొనుము?

రా. భా. లి.

జనన కాలమునకు చంద్ర స్థితి 4- 29 - 22

12 రాశులయందు 27 నక్షత్రముల యొక్క స్థానములను తెలుపు పట్టి ఉత్తరా నక్షత్ర ప్రారంభ సమాప్తి స్థానము } 4- 26 - 40 నుండి 5-10-0 అనగా ఉత్తర ప్రమాణము 13 భాగల 20 లిప్తలు లేక 800 లిప్తలు

ఉత్తర నక్షత్రమునకు దశానాథుడు రవి - 6 సంవత్సరములు

జనన కాలమునకు ఉత్తరా నక్షత్ర శేషము - 5 - 10 - 00

- 4 - 29 - 22

శేషము 0 - 10 - 38 లేక 638 లిప్తలు

రని దశానాథుని సంవత్సరములు 6 ను నక్షత్ర ప్రమాణమైన 800 లిప్తలచే భాగించి ఆ నక్షత్ర జనన కాల శేషము 638 లిప్తలచే హెచ్చించిన జనన కాలమునకు రవి దశాశేషము వచ్చును.

$$\frac{6}{800} \times 638 = \frac{3828}{800}$$

800)3828(4 సంవత్సరములు
3200

628
12 మాసములచే హెచ్చించుము
----
800) 7536 (9 మాసములు
7200

336
30 దినములచే హెచ్చించుము
----
800) 10080 (12 + 1 = 13 దినములు
9600 — శేషము సగము కంటె యెక్కువ
---------- యున్నందున దిన సంఖ్యలో 1 టి
480 = 1 — కలపడమైనది.

	సం. మా. ది.
జనన కాలమునకు రవి దశాశేషము	4 - 09 - 13

3 వ పద్ధతి

రా. భా. లి.

పై ఉదహరణమును బట్టి చంద్రుని యొక్క స్థానము 4 -29 - 22 అనగా చంద్రుడు సింహరాశిలో 29 భాగల 22 లిప్తల యందున్నాడు. చంద్రుని యొక్క దీర్ఘాంశ రేఖలను బట్టి వింశోత్తరి దశాశేషమును తెలుపు పట్టిక - 6 (నాడీరహస్యాలు చూడుము.)

	సం. మా. ది.
చంద్రుడు సింహరాశి యందున్న కాలము క్రింద 29 భాగల 20 లిప్తలకు ఎదురుగా రవి దశాశేషము	4 - 9 - 18

భాగలు పెరిగిన కొలది దశాశేషము తగ్గుచున్నది.
మిగిలిన 2 లిప్తలకు తగ్గించవలసిన కాలము --
గ్రహముల యొక్క సంబంధ సామ్యము గల లిప్తల

దశావిభాగములు గల పట్టిక –7 లో రవి కాలము 0 - 0 - 05
క్రింద 2 లిప్తల కెదురుగా చూడుము.

జాతకుని జనన కాలమునకు రవి దశాశేషము 4 - 9 - 13

జాతకుని యొక్క మహాదశల వివరణ పట్టిక

	సం. మా. ది.
జాతకుని జనన కాలమునకు రవి మహాదశా శేషము	04 - 09 - 13
జాతకుని జననము	1967 - 04 - 22
రవి మహాదశ అంత్యము	1972 - 02 - 05
చంద్రమహాదశ	10 - 00 - 00
	1982 - 02 - 05
కుజమహాదశ	07 - 00 - 00
	1989 - 02 - 05
రాహు మహాదశ	18 - 00 - 00
	2007 - 02 - 05
గురు మహాదశ	16 - 00 - 00
	2023 - 02 - 05
శని మహాదశ	19 - 00 - 00
	2042 - 02 - 05
బుధ మహాదశ	17 - 00 - 00
బుధ మహాదశ అంత్యము	2059 - 02 - 05

జాతకుని యొక్క రాహు మహాదశా భుక్తులు

		సం. మా. ది.
రాహుమహాదశా ప్రారంభము		1989 - 02 - 05
రాహు మహాదశలో రాహు భుక్తి	రా. రా.	2 - 08 - 12
		1991 - 10 - 17
రాహు మహాదశలో గురు భుక్తి	రా. గు.	2 - 04 - 24
		1994 - 03 - 11
రాహు మహాదశలో శని భుక్తి	రా. శ.	2 - 10 - 06
		1997 - 01 - 17
రాహు మహాదశలో బుధ భుక్తి	రా. బు.	2 - 06 - 18
		1999 - 03 - 05
రాహు మహాదశలో కేతు భుక్తి	రా. కే.	1 - 00 - 18
		2000 - 08 - 23
రాహు మహాదశలో శుక్ర భుక్తి	రా. శు.	3 - 00 - 00
		2003 - 08 - 23
రాహు మహాదశలో రవి భుక్తి	రా. ర.	0 - 10 - 24
		2004 - 07 - 17
రాహు మహాదశలో చంద్ర భుక్తి	రా. చ.	1 - 06 - 00
		2006 - 01 - 17
రాహు మహాదశలో కుజ భుక్తి	రా. కు.	1 - 00 - 18
రాహు మహాదశ అంత్యము		2007 - 02 - 05

పై విధమున వింశోత్తరి దశా పట్టికను బట్టి యితర గ్రహముల దశాభుక్తులను తేదీల వారీగా వివరించవచ్చును.

కృత్తిక, ఉత్తర, ఉత్తరషాఢ – సూర్యదశ సం. 6

భుక్తులు – అంతరములు

భుక్తుల వివరము		సూర్యుడు		చంద్రుడు		కుజుడు		రాహువు	
	నెల.దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
సూర్యుడు	03 –18	సూ	00 – 06	చం	00 – 15	కు	00 – 07	రా	01 – 19
చంద్రుడు	06 –00	చం	00 – 09	కు	00 – 11	రా	00 – 19	గు	01 – 13
కుజుడు	04 –06	కు	00 – 06	రా	00 – 27	గు	00 – 17	శ	01 – 21
రాహువు	10 –24	రా	00 – 16	గు	00 – 24	శ	00 – 20	బు	01 – 16
గురుడు	09 –18	గు	00 – 15	శ	00 – 28	బు	00 – 18	కే	00 – 19
శని	11 –12	శ	00 – 17	బు	00 – 26	కే	00 – 07	శు	01 – 24
బుధుడు	10 –06	బు	00 – 15	కే	00 – 10	శు	00 – 21	సూ	00 – 16
కేతువు	04 –06	కే	00 – 06	శు	01– 00	సూ	00– 07	చం	00 – 27
శుక్రుడు	12 –00	శు	00 –18	సూ	00 – 09	చం	00 – 10	కు	00 – 19
మొ.సం.	06 –00		03 –18		06 – 00		04 – 06		10 – 24

గురు		శని		బుధుడు		కేతువు		శుక్రుడు	
	నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
గురు	01 – 08	శని	01 – 24	బు	01 – 13	కేతు	00 – 07	శు	02 – 00
శ	01 – 16	బు	01 – 18	కే	00 – 18	శు	00 – 21	సూ	00 – 18
బు	01 – 10	కే	00 – 20	శు	01 – 21	సూ	00 – 06	చం	01 – 00
కే	00 – 17	శు	01 – 27	సూ	00 – 15	చం	00 – 11	కు	00 – 21
శు	01 – 18	సూ	00 – 17	చం	00 – 26	కు	00 – 07	రా	01 – 24
సూ	00 – 15	చం	00 – 29	కు	00 – 18	రా	00 – 19	గు	01 – 18
చం	00 – 24	కు	00 – 20	రా	01 – 16	గు	00 – 17	శ	01 – 27
కు	00 – 17	రా	01– 21	గు	01– 11	శ	00 – 20	బు	01 – 21
రా	01 –13	గు	01 – 16	శ	01 – 18	బు	00 – 18	కే	00 – 21
	09 –18		11 – 12		10 – 06		04 – 06		12 – 00

రోహిణి, హస్త, శ్రవణం – చంద్ర దశ సం. 10

భుక్తులు – అంతరములు

భుక్తుల వివరము		చంద్రుడు		కుజుడు		రాహువు		గురుడు	
	నెల.దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
చంద్రుడు	10–00	చం	00–25	కు	00–12	రా	02–21	గు	02–04
కుజుడు	07–00	కు	00–17	రా	01–01	గు	02–12	శ	02–16
రాహువు	18–00	రా	01–15	గు	00–28	శ	02–26	బు	02–08
గురుడు	16–00	గు	01–10	శ	01–04	బు	02–16	కే	00–28
శని	19–00	శ	01–18	బు	01–00	కే	01–02	శు	02–20
బుధుడు	17–00	బు	01–12	కే	00–13	శు	03–00	సూ	00–24
కేతువు	07–00	కే	00–18	శు	01–05	సూ	00–27	చం	01–10
శుక్రుడు	20–00	శు	01–20	సూ	00–10	చం	01–15	కు	00–28
సూర్యుడు	06–00	సూ	00–15	చం	00–17	కు	01–01	రా	02–12
మొ.సం.	10–00		10–00		07–00		18–00		16–00

శని		బుధుడు		కేతువు		శుక్రుడు		సూర్యుడు	
	నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
శ	03–00	బు	02–12	కేతు	00–12	శు	03–10	సూ	00–09
బు	02–21	కే	01–00	శు	01–05	సూ	01–00	చం	00–15
కే	01–03	శు	02–25	సూ	00–11	చం	01–20	కు	00–11
శు	03–05	సూ	00–26	చం	00–17	కు	01–05	రా	00–27
సూ	00–28	చం	01–12	కు	00–12	రా	03–00	గు	00–24
చం	01–18	కు	01–00	రా	01–02	గు	02–20	శ	00–28
కు	01–03	రా	02–16	గు	00–28	శ	03–05	బు	00–26
రా	02–26	గు	02–08	శ	01–03	బు	02–25	కే	00–10
గురు	02–16	శని	02–21	బు	01–00	కే	01–05	శు	01–00
	19–00		17–00		07–00		20–00		06–00

మృగశిర, చిత్త, ధనిష్ఠ – కుజ దశ సం. 7

భుక్తులు – అంతరములు

భుక్తుల వివరము		కుజుడు		రాహువు		గురుడు		శని	
	నెల.దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
కుజుడు	04 –27	కు	00 – 08	రా	01 – 26	గు	01 – 14	శ	02 – 03
రాహువు	12 –18	రా	00 – 22	గు	01 – 21	శ	01 – 24	బు	01– 26
గురుడు	11 –06	గు	00 – 20	శ	02 – 00	బు	01 – 17	కే	00 – 24
శని	13 –09	శ	00 – 23	బు	01 – 23	కే	00 – 20	శు	02 – 06
బుధుడు	11 –27	బు	00 – 21	కే	00 – 22	శు	01 – 26	సూ	00 – 20
కేతువు	04 –27	కే	00 – 09	శు	02 – 03	సూ	00 – 17	చం	01– 04
శుక్రుడు	14 –00	శు	00 – 24	సూ	00– 19	చం	00 – 28	కు	00 – 23
సూర్యుడు	04 –06	సూ	00 – 08	చం	01– 02	కు	00– 20	రా	02 – 00
చంద్రుడు	07–00	చం	00 –12	కు	00 – 22	రా	01 – 20	గు	01 – 23
మొ.సం.	07 –00		04 – 27		12 – 18		11 – 06		13 – 09

బుధుడు		కేతువు		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు	
	నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
బు	01 – 20	కే	00 – 08	శు	02 – 10	సూ	00 – 06	చం	00 – 17
కే	00– 21	శు	00 – 25	సూ	00 – 21	చం	00 – 11	కు	00 – 12
శు	02 – 00	సూ	00 – 07	చం	01 – 05	కు	00 – 07	రా	01 – 02
సూ	00 – 18	చం	00 – 13	కు	00 – 25	రా	00 – 19	గు	00 – 28
చం	01 – 00	కు	00 – 08	రా	02 – 03	గు	00 – 17	శ	01 – 03
కు	00 – 21	రా	00 – 22	గు	01 – 26	శ	00 – 20	బు	01 – 00
రా	01 – 23	గు	00 – 20	శ	02 – 06	బు	00 – 18	కే	00 – 13
గురు	01 – 18	శని	00– 23	బు	01– 29	కే	00 – 07	శు	01 – 05
శ	01 –26	బు	00 – 21	కేతు	00 – 25	శు	00 – 21	సూ	00 – 10
	11 –27		04 – 27		14 – 00		04 – 06		07 – 00

ఆరుద్ర, స్వాతి, శతభిషం – రాహు దశ సం. 18

భుక్తులు – అంతరములు

భుక్తుల వివరము		రాహువు		గురుడు		శని		బుధుడు	
	నెల.దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
రాహువు	32 – 12	రా	04 – 26	గు	03 – 25	శ	05 – 12	బు	04 – 10
గురుడు	28 – 24	గు	04 – 09	శ	04 – 17	బు	04 – 26	కే	01 – 23
శని	34 – 06	శ	05 – 04	బు	04 – 02	కే	02 – 00	శు	05 – 03
బుధుడు	30 – 18	బు	04 – 18	కే	01 – 21	శు	05 – 21	సూ	01 – 16
కేతువు	12 – 18	కే	01 – 27	శు	04 – 24	సూ	01 – 21	చం	02 – 17
శుక్రుడు	36 – 00	శు	03 – 12	సూ	01 – 13	చం	02 – 25	కు	01 – 23
సూర్యుడు	10 – 24	సూ	01 – 19	చం	02 – 12	కు	02 – 00	రా	04 – 18
చంద్రుడు	18 – 00	చం	02 – 21	కు	01 – 20	రా	05 – 04	గు	04 – 02
కుజుడు	12 – 18	కు	01 – 26	రా	04 – 10	గు	04 – 17	శ	04 – 26
మొ.సం.	18 – 00		32 – 12		28 – 24		34 – 06		30 – 18

కేతువు		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు		కుజుడు	
	నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
కే	00 – 22	శు	06 – 00	సూ	00 – 16	చం	01 – 15	కు	00 – 22
శు	02 – 03	సూ	01 – 24	చం	00 – 27	కు	01 – 01	రా	01 – 27
సూ	00 – 19	చం	03 – 00	కు	00 – 19	రా	02 – 21	గు	01 – 20
చం	01 – 01	కు	02 – 03	రా	01 – 18	గు	02 – 12	శ	02 – 00
కు	00 – 22	రా	05 – 12	గు	01 – 14	శ	02 – 26	బు	01 – 24
రా	01 – 27	గు	04 – 24	శ	01 – 21	బు	02 – 16	కే	00 – 22
గురు	01 – 20	శని	05 – 21	బు	01 – 16	కే	01 – 02	శు	02 – 03
శ	02 – 00	బు	05 – 03	కేతు	00 – 19	శు	03 – 00	సూ	00 – 19
బు	01 – 24	కే	02 – 03	శు	01 – 24	సూ	00 – 27	చం	01 – 01
	12 – 18		36 – 00		10 – 24		18 – 00		12 – 18

పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర - గురు దశ సం. 16

భుక్తులు - అంతరములు

భుక్తుల వివరము		గురుడు		శని		బుధుడు		కేతువు	
	నెల.దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
గురుడు	25-18	గు	03-12	శ	04-24	బు	03-25	కే	00-19
శని	30-12	శ	04-02	బు	04-09	కే	01-18	శు	01-26
బుధుడు	27-06	బు	03-19	కే	01-24	శు	04-16	సూ	00-17
కేతువు	11-06	కే	01-15	శు	05-02	సూ	01-11	చం	00-28
శుక్రుడు	32-00	శు	04-08	సూ	01-16	చం	02-08	కు	00-20
సూర్యుడు	09-18	సూ	01-08	చం	02-16	కు	01-18	రా	01-20
చంద్రుడు	16-00	చం	02-04	కు	01-23	రా	04-02	గు	01-15
కుజుడు	11-06	కు	01-15	రా	04-17	గు	03-19	శ	01-23
రాహువు	28-24	రా	03-25	గు	04-01	శ	04-09	బు	01-18
మొ.సం.	16-00		25-18		30-12		27-06		11-06

శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు		కుజుడు		రాహువు	
	నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
శు	05-10	సూ	00-14	చం	01-10	కు	00-20	రా	04-09
సూ	01-18	చం	00-24	కు	00-28	రా	01-20	గు	03-25
చం	02-20	కు	00-17	రా	02-12	గు	01-15	శ	04-17
కు	01-26	రా	01-13	గు	02-04	శ	01-23	బు	04-02
రా	04-24	గు	01-08	శ	02-16	బు	01-18	కే	01-21
గురు	04-08	శని	01-16	బు	02-08	కే	00-19	శు	04-24
శ	05-02	బు	01-11	కేతు	00-28	శు	01-26	సూ	01-13
బు	04-16	కే	00-17	శు	02-20	సూ	00-17	చం	02-12
కే	01-26	శు	01-18	సూ	00-24	చం	00-28	కు	01-21
	32-00		09-18		16-00		11-06		28-24

పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర – శని దశ సం. 19

భుక్తులు – అంతరములు

భుక్తుల వివరము		శని		బుధుడు		కేతువు		శుక్రుడు	
	నెల.దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
శని	36–03	శ	05–22	బు	04–17	కే	00–23	శు	06–10
బుధుడు	32–09	బు	05–03	కే	01–27	శు	02–06	సూ	01–27
కేతువు	13–09	కే	02–03	శు	05–12	సూ	00–20	చం	03–05
శుక్రుడు	38–00	శు	06–01	సూ	01–18	చం	01–04	కు	02–07
సూర్యుడు	11–12	సూ	01–24	చం	02–21	కు	00–23	రా	05–21
చంద్రుడు	19–00	చం	03–00	కు	01–27	రా	02–00	గు	05–02
కుజుడు	13–09	కు	02–03	రా	04–25	గు	01–23	శ	06–00
రాహువు	34–06	రా	05–13	గు	04–09	శ	02–03	బు	05–12
గురుడు	30–12	గు	04–24	శ	05–03	బు	01–27	కే	02–06
మొ.సం.	19–00		36–03		32–09		13–09		38–00

సూర్యుడు		చంద్రుడు		కుజుడు		రాహువు		గురుడు	
	నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
సూ	00–17	చం	01–18	కు	00–23	రా	05–04	గు	04–02
చం	00–29	కు	01–03	రా	02–00	గు	04–17	శ	04–24
కు	00–20	రా	02–26	గు	01–23	శ	05–12	బు	04–09
రా	01–21	గు	02–16	శ	02–03	బు	04–25	కే	01–23
గురు	01–16	శని	03–00	బు	01–27	కే	02–00	శు	05–02
శ	01–24	బు	02–21	కేతు	00–23	శు	05–21	సూ	01–16
బు	01–18	కే	01–03	శు	02–07	సూ	01–22	చం	02–16
కే	00–20	శు	03–05	సూ	00–20	చం	02–25	కు	01–23
శు	01–27	సూ	00–28	చం	01–03	కు	02–00	రా	04–17
	11–12		19–00		13–09		34–06		30–12

ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి – బుధ దశ సం. 17

భుక్తులు – అంతరములు

భుక్తుల వివరము		బుధుడు		కేతువు		శుక్రుడు		సూర్యుడు	
	నెల.దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
బుధుడు	28-27	బు	04-03	కే	00-20	శు	05-20	సూ	00-15
కేతువు	11-27	కే	01-20	శు	02-10	సూ	01-21	చం	00-26
శుక్రుడు	34-00	శు	04-25	సూ	00-18	చం	02-25	కు	00-18
సూర్యుడు	10-06	సూ	01-13	చం	01-00	కు	02-00	రా	01-15
చంద్రుడు	17-00	చం	02-12	కు	00-20	రా	05-03	గు	01-11
కుజుడు	11-27	కు	01-21	రా	01-24	గు	04-16	శ	01-18
రాహువు	30-18	రా	04-10	గు	01-18	శ	05-11	బు	01-14
గురుడు	27-06	గు	03-26	శ	01-27	బు	04-25	కే	00-18
శని	32-09	శ	04-17	బు	01-20	కే	01-29	శు	01-21
మొ.సం.	17-00		28-27		11-27		34-00		10-06

చంద్రుడు		కుజుడు		రాహువు		గురుడు		శని	
	నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
చం	01-12	కు	00-21	రా	04-18	గు	03-19	శ	05-03
కు	01-00	రా	01-23	గు	04-02	శ	04-09	బు	04-17
రా	02-16	గు	01-18	శ	04-25	బు	03-26	కే	01-27
గురు	02-08	శని	01-26	బు	04-10	కే	01-17	శు	05-12
శ	02-21	బు	01-21	కేతు	01-24	శు	04-16	సూ	01-18
బు	02-13	కే	00-21	శు	05-03	సూ	01-11	చం	02-20
కే	01-00	శు	01-29	సూ	01-16	చం	02-08	కు.	01-27
శు	02-25	సూ	00-18	చం	02-17	కు	01-18	రా	04-25
సూ	00-25	చం	01-00	కు	01-23	రా	04-02	గు	04-10
	17-00		11-27		30-18		27-06		32-09

అశ్వని, మఘ, మూల – కేతు దశ సం. 7

భుక్తులు – అంతరములు

భుక్తుల వివరము		కేతువు		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు	
	నెల.దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
కేతువు	04–27	కే	00–08	శు	02–10	సూ	00–06	చం	00–17
శుక్రుడు	14–00	శు	00–25	సూ	00–21	చం	00–11	కు	00–12
సూర్యుడు	04–06	సూ	00–07	చం	01–05	కు	00–07	రా	01–02
చంద్రుడు	07–00	చం	00–12	కు	00–24	రా	00–19	గు	00–28
కుజుడు	04–27	కు	00–09	రా	02–03	గు	00–17	శ	01–03
రాహువు	12–18	రా	00–22	గు	01–26	శ	00–20	బు	01–00
గురుడు	11–06	గు	00–20	శ	02–07	బు	00–18	కే	00–12
శని	13–09	శ	00–23	బు	01–29	కే	00–07	శు	01–05
బుధుడు	11–27	బు	00–21	కే	00–25	శు	00–21	సూ	00–11
మొ.సం.	07–00		04–27		14–00		04–06		07–00

కుజుడు		రాహువు		గురుడు		శని		బుధుడు	
	నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
కు	00–08	రా	01–26	గు	01–15	శ	02–03	బు	01–20
రా	00–22	గు	01–21	శ	01–23	బు	01–27	కే	00–21
గురు	00–20	శని	02–00	బు	01–17	కే	00–23	శు	02–00
శ	00–23	బు	01–23	కేతు	00–20	శు	02–06	సూ	00–18
బు	00–21	కే	00–22	శు	01–26	సూ	00–20	చం	00–29
కే	00–09	శు	02–03	సూ	00–17	చం	01–04	కు	00–21
శు	00–24	సూ	00–19	చం	00–28	కు	00–23	రా	01–24
సూ	00–08	చం	01–02	కు	00–20	రా	02–00	గు	01–17
చం	00–12	కు	00–22	రా	01–20	గు	01–23	శ	01–27
	04–27		12–18		11–06		13–09		11–27

భరణి, పుబ్బ, పూర్వాషాఢ – శుక్ర దశ సం. 20

భుక్తులు – అంతరములు

భుక్తుల వివరము		శుక్రుడు		సూర్యుడు		చంద్రుడు		కుజుడు	
	నెల.దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
శుక్రుడు	40 – 00	శు	06 – 20	సూ	00 – 18	చం	01– 20	కు	00– 25
సూర్యుడు	12 – 00	సూ	02 – 00	చం	01 – 00	కు	01 – 05	రా	02– 03
చంద్రుడు	20 – 00	చం	03 – 10	కు	00 – 21	రా	03– 00	గు	01 – 26
కుజుడు	14 – 00	కు	02 – 10	రా	01 – 24	గు	02 – 20	శ	02 – 06
రాహువు	36 – 00	రా	06 – 00	గు	01 – 18	శ	03 – 05	బు	02 – 00
గురుడు	32 – 00	గు	05– 10	శ	01 – 27	బు	02 – 25	కే	00– 24
శని	38 – 00	శ	06 – 10	బు	01– 21	కే	01 – 05	శు	02 – 10
బుధుడు	34 – 00	బు	05 – 20	కే	00 – 21	శు	03 – 10	సూ	00 – 21
కేతువు	14 – 00	కే	02 –10	శు	02 – 00	సూ	01 – 00	చం	01 – 05
మొ.సం.	20 –00		40 – 00		12 – 00		20 – 00		14 – 00

రాహువు		గురుడు		శని		బుధుడు		కేతువు	
	నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన		నెల. దిన
రా	05 – 12	గు	04 – 05	శ	06 – 00	బు	04 – 24	కే	00 – 24
గురు	04– 24	శని	05 – 02	బు	05 – 12	కే	02 – 00	శు	02 – 10
శ	05 – 21	బు	04 – 16	కేతు	02 – 06	శు	05 – 20	సూ	00 – 21
బు	05 – 03	కే	01 – 26	శు	06 – 10	సూ	01– 21	చం	01 – 05
కే	02– 03	శు	05 – 10	సూ	01 – 27	చం	02 – 25	కు	00 – 25
శు	06 – 00	సూ	01 – 18	చం	03 – 05	కు	02 – 00	రా	02 – 03
సూ	01 – 24	చం	02 – 20	కు	02 – 07	రా	05 – 03	గు	01 – 26
చం	03– 00	కు	01 – 26	రా	05 – 21	గు	04 – 16	శ	02 – 06
కు	02– 03	రా	04 – 24	గు	05 – 02	శ	05 – 11	బు	02 – 00
	36 – 00		32 – 00		38 – 00		34 – 00		14 – 00

ద్వాదశ రాశ్యాది గ్రహదశా ఫలములు

1. మేషాది గ్రహదశా ఫలములు

మేషలగ్నమునకు కోణాధిపతులగు రవి గురులు మంచి యోగము నిత్తురు. కుజునకు అష్టమాధిపత్యము గలుగుట వలన పాపుడైనను లగ్నాధిత్యము గలుగుటచే కుజునకు శుభత్వము గలిగినదిగాని ఆకుజుడు అష్టమ స్థానము నందున్న యెడల స్వక్షేత్రము నందున్న వాడైనను యోగము నిచ్చువాడు కాదు. చతుర్థ వ్యయ మొదలగు స్థానముల యందు కుజుడుండిన యా స్థానముల యొక్క బలాబలములను బట్టి శుభాశుభ ఫలములు నిచ్చును.

3-6 స్థానముల పాపస్థానములగుటచే యీ స్థానములకు అధిపతియైన బుధుడు మిక్కిలి పాపఫలము నిచ్చును. ఈ బుధుడు యే స్థానముల యందున్నను పాప ఫలమునే యిచ్చును. పాపగ్రహములకు కేంద్రాధిపత్యము గలిగిన యెడల శుభఫలము నిచ్చును. మేషలగ్నమునకు శని రాజ్యలాభ స్థానముల కధిపతియై యుండుట వలన అందు రాజ్యస్థానము శుభస్థానమగుట వలన శని మిశ్రమ ఫలము నిచ్చును.

ద్వితీయ సప్తమ స్థానములు మారక స్థానములు. ఈ మేష లగ్నమునకు ద్వితీయ సప్తమ స్థానములకు శుక్రుడు అధిపతియగుటచే మిక్కిలి పాపఫలము నిచ్చును. పూర్ణచంద్రునకు కేంద్రాధిపత్యము గలిగిన యెడల పాపఫలము నిచ్చును. ఇచ్చట, చంద్రుని యొక్క పూర్ణత్వమేమియు నుపయోగించదు. మేషలగ్నమున పూర్ణచంద్రుడు మారకస్థానముల యందున్నను, మారక స్థానాధిపతులతో గూడియున్నను, మొదటి మంచి యోగము నిచ్చును. పిమ్మట మారకము జేయును. ఆ చంద్రునకు క్షీణత్వము గలిగి క్షీణచంద్రుడై నైసర్గికముగా పాపుడైనను శుభఫలములనే యిచ్చును.

మేషలగ్నమునకు గురుచంద్రులు, రవిచంద్రులు కలిసియున్నను వారివురు అధిక ఫలము నిచ్చుచూ రాజయోగము నిచ్చువారగును. రవి గురులు కోణాధిపతులగుట వలన వీరిరువురు కలసి యున్న స్వల్ప ఫలము నిచ్చును. రవి చంద్ర గురులు ముగ్గురును కలసియున్న పరిపూర్ణ రాజయోగము నిచ్చును.

ఒకే నక్షత్ర పాదమందు రవితో గూడిన గ్రహమునకు అస్తంగత దోషము సంభవించును. ఒకే నక్షత్ర పాదమందు గాక యేక నక్షత్రమందు రవితో గూడిన గ్రహములు శుభదాయకము లగును. యే లగ్నమునకైనను భాగ్యరాజ్యాధిపతులిరువురు యెక్కడ కలసియున్నను యోగము నిచ్చువారగును. మేషలగ్నమునకు గురుడు భాగ్యాధిపతియు, శని రాజ్యాధిపతియునై యున్నారు. వీరివురు కలసియున్న యోగభంగము గలుగును. గురు శనులు భాగ్యరాజ్యాది పతులైనను రెండవదియగు వ్యయాధిపత్యము వలన గురుడున్నూ లాభాది పత్యము వలన శనియు మేష లగ్నమునకు పాపులగు చున్నారు. గురుడు నైసర్గికము వలన శుభుడు. శని నైసర్గికము వలన పాపి. వీరిరువురు కలియుట వలన పాపఫలమై యిచ్చువారగును. మేష లగ్నమునకు గురు శనులిరువురు నెచ్చట కలసి యున్నను యోగభంగము చెయుటయే గాక సంతాన క్లేశము, ధననష్టము మొదలగునవి గలుగును.

మేషలగ్నమునకు లగ్నాధిపతియగు కుజుడును, భాగ్యాధిపతియగు గురుడును వీరిరువురు కలసియున్న కుజదశమందు విశేష ఫలమిచ్చును. గురుదశ యందు సామాన్య ఫలము నిచ్చును.

మేషలగ్నమున గురుచంద్రులు, రవిచంద్రులు రవికుజులు, లేక శనిశుక్రులుగాని యీ జంట గ్రహములు నితరులతో కలియుక ప్రత్యేకముగా నెచ్చట నున్నను ప్రబల యోగమునిత్తురు. నీచయందున్న గ్రహములు శుభఫలముల నీయరు.

1. సూర్యుడు:- మేషలగ్నమునకు లగ్నము నందు రవియున్న రవిదశలో జాతకునికి మంచి రాజయోగము గలిగి దైవభక్తి, పరోపకారము, దయాదాక్షిణ్యము, రాజసన్మానము, పేరుప్రతిష్టలు గలుగును. ద్వితీయ స్థానమున రవియున్న స్వల్పయోగము గలిగి ఆర్జించిన ధనమంతయు ఖర్చుబడు చుండును. తృతీయ స్థానమున రవియున్న రవిదశ సామాన్యమైన జాతుకుని ధైర్యసాహసములు మెండుగా నుండును. చతుర్థ స్థానమున రవియున్న దుష్ఫలములు గలిగి మాతృసౌఖ్యము తక్కువగా యుండును. గాని రవిదశ యందు మంచి యోగము గలుగును. పంచమ స్థానమున రవియున్న పేరుప్రతిష్టలు గల పుత్రుడు యొకడే యుండును. రవిదశ యందు రాజసన్మానము గలుగును. షష్టమందున్న రవియున్న ధనవ్యయమును, సప్తమ స్థానమందున్న పుత్రశోకమును గలుగును. అష్టమ స్థానమున రవియున్న పాపఫలము గలుగును. పుత్రశోకము గలుగును. అష్టమ స్థానమున రవియున్న పాపఫలము గలుగును. ధననష్టము, శరీరపీడ, సంతాన విచారము గలుగును. నవమ స్థానము నందురవియున్న ధనప్రాప్తి, రాజసన్మానము గలుగును. దశమ స్థానమందు రవియున్న యోగము గలిగి తీర్థయాత్రలు, సౌఖ్యజీవనము, మంచిఖ్యాతి గలుగును. ఏకాదశ స్థానమందు రవియున్నను శత్రు స్థామందున్నను రవిదశ యోగించును. జాతకునకు మంచి ఉద్యోగము లభించును. ద్వాదశ స్థానమందు రవియున్న రవిదశలో పాపఫలము గలిగి సర్వధనము వ్యయమగును.

2. చంద్రుడు:- మేషలగ్న మందు చంద్రుడున్న చంద్రదశలో మంచి శుభఫలము నిచ్చును. భూధనలాభము గలుగును. క్షీణచంద్రుడైన శుభఫలము నిచ్చునుగాని అన్యాయార్జితము, కపటస్వభావము గలుగును. ద్వితీయ స్థానమందు చంద్రుడున్న చంద్రదశలో పూర్ణచంద్రుడైన శుభఫలము గలిగి ధనలాభము గలుగునుగాని శరీరపీడ, సంభవించును. క్షీణచంద్రుడైన స్వల్పధనలాభము గలుగును. తృతీయమందు చంద్రుడున్న ధనవ్యయము, పిత్రార్జిత నష్టము గలుగును. చతుర స్థానమందు చంద్రుడున్న భూధనలాభమును, పంచమముననున్న చంద్రదశ యందు మంచి సంతానము గలుగును. షష్టమమున చంద్రుడున్న వాని దశయందు భూమియు, ధనము వ్యయమగును. సప్తమమున పూర్ణచంద్రుడున్న కేంద్రాధిపత్య దోషము వలన శరీరపీడ, నొకప్పుడు మారకము గూడ సంభవించును. క్షీణ చంద్రుడైన మారక భయముండదు. అష్టమమందు పూర్ణచంద్రుడైనను క్షీణ చంద్రుడైనను శుభఫలముల నీయరు. పూర్ణచంద్రుని వలన ప్రాణభీతి సంభవించును. నవమ స్థానము చంద్రదశ యోగించును. జాతకునికి పేరుప్రతిష్టలు గలుగును. దశమమందు చంద్రుడున్న చంద్రదశ యందు ధనము తీర్థయాత్రలకు

వెచ్చించబడును. ఏకాదశ చంద్రుని వలన న్యాయధనార్జన గలుగును. వ్యయ స్థానమున చంద్రుడున్న బహునష్టములను, విశేష ధనవ్యయము గలుగును.

3. కుజుడు:- మేషలగ్నమునకు లగ్నమందు కుజుడున్న శరీర సౌఖ్యము గలుగును. ద్వితీయమందు కుజుడున్న కుజదశయందు కళత్రపీడయు, సంతాన విచారము; తృతీయమున దుష్ప్రవర్తన, అపకీర్తి, రక్తహీనము శత్రువృద్ధియు; చతుర్థ స్థానమున కుజుడున్న కుజదశయందు సామాన్య జీవితము, మతవిరుద్ధము, వివాదము, శరీరపీడ గలుగును. పంచమ స్థానమున కుజుడున్న కుజదశ యందు సంతాన విచారము, చిక్కులు, జగడము, ధననష్టము గలుగును. షష్ఠమస్థానమున కుజుడున్న ఋణము, రోగము, ధనహీనము గలుగును. సప్తమ స్థానమున కుజుడున్న కళత్రజాడ్యము, అపకీర్తి, ధననష్టము, బంధువ్యసనము మొదలగునవి వాని దశా కాలములో జరుగును. అష్టమ స్థానమున కుజుడున్న కుజ దశలో కళత్ర విచారము, ధనవ్యయము, యోగభంగము గలుగును. నవమస్థానము నందు కుజుడున్న కుజదశలో పితృసౌఖ్యము చెరచును; దశమ స్థానమున కుజుడున్న శుభ ఫలముల నిచ్చును. పేరుప్రతిష్టలు గలుగును. ఏకాదశ స్థానమున కుజుడున్న బాగుగా యోగించును. ధనసంపాదన న్యాయవిహీనమై యుండును. వ్యయ స్థానమందు కుజుడున్న కుజదశలో విశేష ధననష్టము, దరిద్రము, దుష్టత్వము, ఋణము మొదలగునవి సంభవించును.

4. బుధుడు:- మేషలగ్నమునకు లగ్నమందు బుధుడున్న బుధదశలో రోగ శరీరము, దైవభక్తి, మంచి స్వభావమును; ద్వితీయ మందున్న మంచివాక్కు, ధనము సంపాదించి ఖర్చుపెట్టుటయును; తృతీయస్థానము నందున్న సోదర వృద్ధియు చతుర్థ స్థానమందున్న మాతృపీడ, స్వల్పవిద్య ఋణమును; పంచమందున్న సంతాన సౌఖ్యహీనము; షష్టమునందున్న శత్రుబాధ, రోగము, ఋణము, వ్యవహార చిక్కులు, కష్టనష్టములును; సప్తమము నందున్న శరీరపీడ, కళత్ర రోగమును; అష్టమము నందున్న వ్యవహార చిక్కులును; నవమము నందున్న శత్రువుల వలన భాగ్య లాభమును; దశమ మందున్న యాత్రలవల్ల ధనవ్యయమును; ఏకాదశ మందున్న అన్యాయార్జనమును; ద్వాదశమందున్న మొదట కష్టమును తుదను సుఖము బుధ దశ యందు గలుగును.

5. గురుడు:- మేషలగ్నమందు గురుడున్న వానిదశలో దేహదారుఢ్యము, సంపూర్ణ యోగము, ప్రతిష్టయు ద్వితీయమున ధనలాభము; తృతీయమున యోగ భంగము, బంధు కలహమును, చతుర్థ స్థానమున విద్యావాహన ముద్రాధి కారమును; పంచమమును మంచియోగము, సంతానలాభము ఉద్యోగమును: షష్టమ మున ఋణము, శత్రువులు, కష్టనష్టములును, సప్తమమున మంచి కళత్రప్రాప్తియు; అష్టమమున మొదట యోగమును తరువాత యోగభంగమును; నవమ మందున పితృ సౌఖ్యము, విశేష భాగ్యమును; దశమమున నీచస్థానముగుటచే పిత్రార్జిత నష్టము, ఋణమును; ఏకాదశమున స్వల్పయోగము, న్యాయార్జితము, కీర్తి, అధికారము, ధన వృద్ధియు; ద్వాదశ స్థానమున గురుడున్న వానిదశలో శుభ కార్యములు, ధర్మ కార్యములు, తీర్థయాత్రలు మొదలగునవి గలుగును.

6. శుక్రుడు:- మేషలగ్నమున లగ్నమందు శుక్రుడున్న వానిదశలో మహా భోగము, విద్యావిషయమును; ద్వితీయమందున్న ధన జాతకుడును తృతీయ మందున్న సోదర సోదరీ వృద్ధియు, చతుర్థమందున్న వాహన ముద్రాధికారము, భూ లాభము, మాతృసౌఖ్యము, యోగఫలము, విద్యయును; పంచమమందున్న రాజ యోగము, స్త్రీ సంతతియును; షష్టమందున్న యోగభంగము, శరీరపీడ, కళత్ర నష్టము, దరిద్రమును; సప్తమమందున్న శరీరపీడ, సుందర కళత్రము, వేశ్యా సంభోగమును; అష్టమమందున్న భార్యావిరోధము; నవమమందున్న కళత్ర సంబంధ మైన భాగ్యము, అఖండ యోగమును; దశమమందున్న యోగఫలమును, శుభ కర్మలును; ఏకాదశమందున్న స్వార్జితవిత్తము, న్యాయార్జితమును; వ్యయస్థానము నందున్న తీర్థయాత్రలు, రాజసన్మానము శుక్రదశలో గలుగును.

7. శని:- మేషలగ్నమునకు లగ్నస్థానమున శనిగ్రహమున్న శనిమహాదశలో లగ్నాధిపతియైన కుజుడుగాని రవిగాని చంద్రలగ్నము మొదలు కేంద్రస్థానముల యందున్న యెడల శనిదశ అఖండముగా యోగించును. అట్లులేకున్న శనిదశ యోగించదు. ధనస్థానమందు శనియున్న యెడల ధనక్షయ మగును. శని గూడ యీ స్థానమున నొకప్పుడు మారకుడగును. తృతీయమందు శనియున్న నాతని దశయందు మిశ్రమఫల మిచ్చును. కనిష్ట సోదరులుండరు. చతుర్థస్థానమున శని యున్న మాతృపీడము, విద్యావిఘ్నము, పితృక్షేత్ర నాశమును; పంచమమున సంతాన నష్టము; షష్టమమున శతృనాశమును, సప్తమమున శుభఫలము, కళత్ర విచారమును; అష్టమమున ధననష్టము, శరీరపీడ, చిక్కులును; నవమందు పితృ పీడ, ధనలాభమును; దశమమందున్న ధనలాభము; ఏకాదశమందు ధన సంపాదనయు; ద్వాదశమందున్న విశేష ధనవ్యయమును. శని కుజునితో గలసి యున్న అంగవిహీనము గలుగును.

8. రాహువు:- మేషలగ్నమునకు లగ్నమందు రాహువున్న వానిదశలో శరీర పీడ, దుష్టవర్తన, చింత, శత్రువృద్ధియును; ద్వితీయమున బుధ సంబంధముగాని శని సంబంధము గాని యున్న మారకమును; తృతీయమున మొదట శుభ ఫలములను, బుధాంతర్దశలో యోగభంగము గలిగి అపకీర్తి, ఋణము, శత్రు వృద్ధియు; చతుర్థస్థానమున దుష్ఫలము, మారకము, మాతృచింతయు; పంచమమున సంతాన విచారము, చిక్కులు, ధననష్టమును; షష్టమమున శుభయోగము, జ్ఞాతుల ధన లాభమును; సప్తమమున శరీరపీడ, కళత్ర శరీరపీడ, ధననష్టమును; అష్టమమున బహు కష్టములు; నవమస్థానమున పితృవిచారము; దశమమున గంగా స్నానము; ఏకాదశ మందున్న అన్యాయార్జితమైన ధనమును; ద్వాదశస్థానమున రాహువున్న రాహు దశలో దుర్వ్యయము గలుగును.

9. కేతువు:- మేషలగ్నమునకు లగ్నమందు కేతుగ్రహమున్న కేతుదశలో దేహ దారుఢ్యము, వికట స్వభావమును, ద్వితీయమందున్న ధనక్షయమును; తృతీయ మందున్న మహాయోగమును; చతుర్థమందున్న మాతృపీడ, భూవిక్రయము, విద్యా విఘ్నమును. పంచమమునందున్న సంతాన విచారము, యోగఫలమును, షష్టమము నందున్న యోగఫలము, శత్రుభయము, రోగము, ఋణమును; సప్తమ

మందున్న శరీరపీడ, కళత్ర వియోగమును, అష్టమము నందున్న శరీరపీడ, కష్ట నష్టములును; నవమమందున్న పిత్రార్జిత వ్యయము, పితృసౌఖ్యహీనమును; దశమ మందున్న తీర్థయాత్రులును; ఏకాదశ మందున్న యోగఫలము, అన్యార్జన; ద్వాదశ మందున్న పుణ్యకార్యముల వలన ధనవ్యయమును కేతుదశ యందు గలుగును.

2. వృషభాది గ్రహదశా ఫలములు

వృషభ లగ్నమునకు శనియొక్కడే రాజయోగ కారకుడు శని రవితో కలిసి కేంద్రకోణముల యందున్న రవిదశ గూడ ప్రబలముగా యోగించును. శనిరవితోగాని బుధునితోగాని కలసిన అఖండయోగము గలుగును. తృతీయాధిపతియైన చంద్రుడు శనితో కలసిన చంద్రదశ బాగుగా యోగించును. శని శుక్రులు కలసిన శనిదశలో కొంతవరకు యోగించి తరువాత యోగభంగము గలుగును. శుక్రదశ కొద్దిగా యోగించును. శని కుజులు కలసిన కుజదశబాగుగా యోగించును. శనిదశ కొద్దిగా యోగించి పిమ్మట జాతకునకు శరీరపీడ గలిగించును. శనిదశలో మారకము తప్పక జరుగును. శని గురులు కలసిన యోగభంగము గలుగును. గురుదశ పూర్తిగా యోగించును. వృషభలగ్నము నందు శని రవులు, శనిబుధులు, శని కుజులు, రవి బుధులును యీ జంట గ్రహములలో నేవి కలసియున్నను రాజయోగము గలుగును.

గురు బుధులు కలసి కేంద్రకోణముల యందుగాని ధనస్థానమందుగాని యున్న విశేష ధనలాభము గలుగును. రవిగురులు గలసియున్న గురుదశ యోగించును. రవిదశ యోగించదు. రవిశుక్రులు కలసియున్న శుక్రదశ యోగించును. కుజ బుధులు కలసిన యెడల కుజదశ యోగించును. బుధదశలో మొదట యోగించును. పిమ్మట భంగము గలుగును. బుధశుక్రులు కలసిన శుక్రదశ యోగించును. శనిశుక్రులు గలసిన శుక్రదశ యోగించును. శనిదశ యోగభంగము గలుగును. పై జంట గ్రహములు గాక మిగిలిన యే జంటగ్రహములైనను యోగించవు. శని బుధులు గాని శని కుజులు గాని గలసిన యెడల శనిదశ కొంత వరకు యోగించి పిమ్మట మారకము జేయును. ఈలగ్నమునకు చంద్రుడు తృతీయధిపతి యగుట చేతను, శుక్రుడు షష్టాధిపతి యగుటచేతను, గురుడు అష్టమ లాభాధిపతి యగుట చేతను యీ మూడు గ్రహములు పాపఫలముల నిచ్చెదరు. ఒకప్పుడు మారకము గూడజేయుదురు. ఈ మూడు గ్రహములలో నే గ్రహమైనను శనితో కలసిన యోగమునకు బదులు మారకము జరుగును. ఈ లగ్నమునకు చంద్ర, బుధ, కుజ, శుక్ర, గురులు మారక లక్షణములు గలవియై యుండుటచే యీ గ్రహములలో నేగ్రహము మారకస్థానము నందున్నను తప్పక మారకము జేయును.

1. సూర్యుడు:- వృషభలగ్న జాతకునకు లగ్నమందు రవియున్న మంచి రూపము గల వాడును, మోహన శరీరము గలవాడును, సాత్విక స్వభావము గలవాడు నగును. రవి శని పూర్తిగా యోగించును. ద్వితీయ మందు రవియున్న నేత్రరోగము, ధనక్షయము, స్వల్పయోగమును; తృతీయమందున్న సోదర కీర్తియును చతుర్థమందున్న వాహన ముద్రాధికారమును, వుద్యోగమును; పంచమ మందున్న ఏక పుత్రుడును, సంపూర్ణ యోగమును; షష్టమందున్న భూవ్యయము, శత్రురోగ

ఋణములును; సప్తమమున రవియున్న సుకళత్రము, కళత్రసౌఖ్యహానియు; అష్టమమందున్న మాతారిష్టము, శరీరపీడ, ధనవ్యయమును; నవమమందున్న జ్ఞాతులు శత్రువుల వల్ల భాగ్యలాభమును; దశమమందున్న తీర్థయాత్రలు సత్కార్యములును; ఏకాదశ మందున్న పేరుప్రతిష్ఠలు, అధిక లాభమును; ద్వాదశమందు రవియున్న రవిదశలో పుణ్యకార్యములకు ధనవ్యయము, సత్కథాకాల క్షేపము గలుగును.

2. చంద్రుడు:- వృషభలగ్న జాతకునకు లగ్నమందు పూర్ణచంద్రుడున్న మంచి భాగ్యవంతుడును, క్షీణచంద్రుడైన భాగ్యహీనుడును, శరీరపీడయు గలుగును, చంద్రదశలో గలుగును. ద్వితీయమున పూర్ణచంద్రుడున్న ధనలాభమును క్షీణ చంద్రుడైన ధనవ్యయ మగును. తృతీయమున పూర్ణచంద్రుడున్న సోదరీవృద్ధియు క్షీణ చంద్రుడున్న సోదరీ నష్టమును; చతుర్థమందు పూర్ణచంద్రుడున్న విద్యావాహన భూభాగ్య లాభమును, క్షీణచంద్రుడున్న భూవ్యయము, మాతృచింతయును; పంచమమందు పూర్ణచంద్రుడున్న భాగ్యవంతురాలగు నొక కుమార్తె యుండి యోగ ఫలము గలుగుటయు, క్షీణచంద్రుడున్న సంతాన సౌఖ్యహీనమును; షష్ఠమమందు పూర్ణచంద్రుడున్న స్వల్పశత్రురోగ ఋణములును, క్షీణచంద్రుడున్న హెచ్చుశత్రురోగ ఋణములును, సప్తమమందు పూర్ణచంద్రుడున్న సత్కళత్ర సౌఖ్యమును, క్షీణ చంద్రుడున్న రోగియు, కుటిల స్వభావముగల కళత్ర సుఖహీనమును అష్టమ మందు పూర్ణచంద్రుడున్న శరీరపీడయు, క్షీణచంద్రుడున్న అనేక కష్టనష్టములును; నవమమందు పూర్ణచంద్రుడున్న సంపూర్ణ భాగ్యమును, క్షీణచంద్రుడున్న తాత్కాలిక ఫలమును, దశమమందు పూర్ణచంద్రుడున్న మిక్కిలి రాజయోగమును, గంగా స్నానమును, సత్కార్యములును, క్షీణచంద్రుడున్న అనాచార ప్రవర్తనమును; ఏకా దశమందు పూర్ణచంద్రుడున్న న్యాయముగా బహుధనార్జనమును, క్షీణచంద్రుడున్న అన్యాయముగా ధనమార్జించుటయును; ద్వాదశమందు పూర్ణచంద్రుడున్న పుణ్య కార్యములకు ధనవ్యయమును; క్షీణచంద్రుడున్న దురాచార ప్రవర్తనము, దుష్కార్యములకు ధనవ్యయము వాని దశలో గలగుచుండును.

3. కుజుడు:- వృషభలగ్న జాతకునకు లగ్నమున కుజుడున్న వానిదశలో మశూచికాది రోగములును, సౌఖ్యహీనమును, కుటిల స్వభావమును; ద్వితీయ మందున్న ధనవ్యయము, ద్వికళత్ర యోగమును; తృతీయమందున్న కళత్ర శరీర పీడ, సోదర నష్టము, భూవ్యయమును; చతుర్థమందున్న భూవ్యయము, మాతృపీడ విద్యానాశమును; పంచమమందున్న సంతాననష్టమును; షష్ఠమమందున్న శత్రుభాధ, రోగపీడ, ఋణములతో భూలాభమును; సప్తమమందున్న కళత్ర నష్టము, భూలాభమును; అష్టమమున ద్వికళత్రయోగము, పిత్రార్జిత భూవ్యయము, అష్టనష్ట ములు, ధనవ్యయమును; నవమందున్న రాజయోగము, భూలాభము, పితృసౌఖ్య హీనమును; దశమందున్న వ్యవసాయ జీవనము, తీర్థయాత్రలును; ఏకాదశమ మందున్న విశేష యోగఫలమును, న్యాయార్జితమును, బహు ధనలాభమును; వ్యయ స్థానమందున్న ఋణముతో భూలాభము, ధనవ్యయము, దుర్వినియోగమును కుజదశ యందు గలుగుచుండును.

4. బుధుడు:- వృషభలగ్న జాతకునకు లగ్నమున బుధుడున్న వానిదశలో శరీరసౌఖ్యము, విద్యావినయమున పారమార్థిక చింతయును; ద్వితీయమందున్న విశేష ధనలాభమును, శరీరపీడ, కుజునితోగాని రాహువుతోగాని గలిసియున్న మారకమును; తృతీయమందున్న యోగభంగమును; చతుర్థమందున్న మాతృ సౌఖ్యమును; పంచమమందున్న అఖండ యోగమును, వాహన ముద్రాధికార సౌఖ్యములును; షష్ఠమమందున్న ధనవ్యయమును; సప్తమమందున్న సుకళత్రమును; అష్టమమందున్న శరీరపీడ, ధనవ్యయమును, నవమమందున్న విశేష భాగ్యము, అధిక సౌఖ్యమును; దశమమందున్న వ్యాపారలాభము, ధనార్జనమును, ఏకాదశ మందున్న న్యాయ ధనార్జనమును, తీర్థయాత్రలు, సత్కార్యముల క్రింద ధన వ్యయమును, ద్వాదశమందు బుధుడున్న వానిదశలో సత్కథా కాలక్షేపములు, పారమార్థిక చింతయు, ఋణము గలుగును.

5. గురుడు:- వృషభలగ్న జాతకునకు లగ్నమున గురుడున్న గురుదశ యందు శరీరధారుడ్యము, విద్య మొదలగునవియును; ద్వితీయమందున్న కుటుంబ వృద్ధి, ధనలాభమును; తృతీయమందున్న పేరు ప్రతిష్టలుగల సోదరుల వలన యోగమును; చతుర్థమందున్న మాతృసౌఖ్యము, విద్య, భూమి, వాహనమును; పంచమమున యోగఫలము, సంతానవృద్ధియును; షష్టమమందున్న శత్రురోగ ఋణములును; సప్తమమందున్న సుకళత్రమును; అష్టమమందున్న స్వల్పభాగ్యము, ఆయుర్వృద్ధియును; నవమస్థానమందున్న శరీరపీడ, ధనవ్యయము; దశమమందున్న స్వతంత్ర జీవనము, తీర్థయాత్రలును, ఏకాదశమందున్న న్యాయార్జితము, మంచి యోగమును, ద్వాదశమందున్న సర్వధన వ్యయమును గురుదశలో సంభవించును.

6 శుక్రుడు:- వృషభలగ్న జాతకుడై లగ్నమందు శుక్రుడున్న శుక్రదశ యందు సంగీత సాహిత్యమును, రాజసన్మానము, ద్వితీయమందున్న స్వల్పధనము, పూర్వఖండ దశలో యోగమును, ఉత్తరఖండ దశలోశత్రు రోగ ఋణములును, తృతీయమందున్న మంచి యోగమును, అదృష్ట సోదరీవృద్ధియును, చతుర్థమందున్న ఆంధ్రగీర్వాణముల యందు ప్రవేశమును, వాహనసౌఖ్యము, భూలాభమును, పంచమమందున్న యోగభంగము, కళత్రపీడయును, షష్టమందున్న ఋణము వలన భూ లాభము, యోగభంగమును, సప్తమందున్న యోగఫలము, చపల చిత్తతయును, అష్టమ మందున్న శరీరపీడ, కళత్రరోగము, విశేష ధనవ్యయమును, నవమందున్న మంచి వుద్యోగము, పేరుప్రతిష్టలు, హెచ్చుభాగ్యమును, దశమమందున్న వ్యవసాయ ఫలము, భూధన లాభమును, ఏకాదశమందున్న శుక్రదశలో పూర్వఖండమున రాజ యోగమును, ఉత్తర ఖండమున ఋణబాధయును, వ్యయస్థానమందున్న శరీర పీడయు, శుభకార్యముల వలన ఋణమును శుక్రదశయందు గలుగును.

7. శని:- వృషభలగ్న జాతకుడై లగ్నమున శనియున్న శనిదశ బాగుగ యోగించును, పేరుప్రతిష్టలు, ధనలాభము గలుగును. ద్వితీయమందు శనియున్న యోగ ఫలమును, ధనవ్యయమును, తృతీయమందున్న రోగబాధయును, చతుర్థ మందున్న రాజయోగమును, పంచమమందున్న ఉద్యోగము, వాహన ముద్రాధి కారమును, సంతాన సౌఖ్య హీనమును, షష్టమందున్న జ్ఞాతుల వల్ల భాగ్యమును,

సప్తమమున శనియున్న యోగభంగము. కళత్ర విచారమును. అష్టమమందున్న బంధు మిత్రులకు భాగ్యవినియోగమును. నవమమందున్న పితృసౌఖ్యహీనము. పిత్రార్జితము వల్ల హెచ్చుభాగ్యమును. నవమమందున్న వాహనముద్రాధికారము గల వుద్యోగము, పేరుప్రతిష్ఠలును, ఏకాదశమందున్న అధిక ధనలాభము. సత్కార్యము లను, ద్వాదశమందున్న యోగభంగము. అవమానము, శత్రురోగ ఋణములును శని దశయందు సంభవించును.

8. రాహువు:- వృషభలగ్న జాతకునకు లగ్నమున రాహువున్న రాహుదశ యందు శరీరదారుఢ్యము. పేరుప్రతిష్ఠలు. మంచియోగమును. ద్వితీయమందున్న పిత్రార్జిత ధనవ్యయము, పాపగ్రహ దృష్టియున్న రాహుదశలో మారకమును. తృతీయ మందు రాహువున్న సోదరవృద్ధిక్షయమును. చతుర్థమందున్న మాతృపీడ. భూ వ్యయము. సౌఖ్యహీనమును, పంచమమందున్న పూర్ణయోగమును, సంతాన విచారమును. షష్టమందున్న శత్రురోగ ఋణములును, సప్తమమందున్న శరీరబాధ. కళత్ర పీడయును, అష్టమమందున్న శరీరపీడ, యోగభంగము. కష్టములును. నవమ మందున్న గంగాస్నానమును, ఏకాదశమందున్న విశేష ధనలాభము. ఉద్యోగము. వాహన ముద్రాధికారము. ద్వాదశమందున్న దుర్జన సహవాసము. ధనక్షయము. అధిక నష్టము. శత్రువుల వలన పరాభవము. రాహుదశలో జరుగును.

9. కేతువు:- వృషభలగ్న జాతకునకు లగ్నమున కేతువున్న కేతుదశలో పారమార్థిక చింతయు. బలహీనతయును. ద్వితీయందున్న సంతాన విచారము. ధనవ్యయము శరీరపీడయును. తృతీయమందున్న పూర్ణయోగము, భూధనలాభమును. చతుర్థమందున్న మాతృసౌఖ్యము. విద్య. భూమి. వాహనమును. పంచమము నందున్న సంతాన విచారము, లాభవ్యయములును, షష్ఠమమందున్న యోగఫలము. మాతుల నష్టమును. సప్తమ మందున్న శరీరపీడ. కళత్రవిచారమును. అష్టమ మందున్న శత్రురోగ ఋణములును. నవమమందున్న స్వల్పయోగము. పితృ పీడయును. దశమమందున్న తీర్థయాత్రలు. సత్కార్యములును. ఏకాదశమందున్న ధన లాభము. అన్యాయార్జితమును. ద్వాదశమందున్న భక్తి. వైరాగ్యము. మోక్షము. పురాణశ్రవణము. ధనవ్యయము. వ్యవహారచిక్కులు. శరీరాయాసము కేతుదశ యందు సంభవించును.

3. మిథునాది గ్రహదశా ఫలములు

మిథున లగ్నమునకు పరిపూర్ణ సుయోగము శుక్రుడొక్కడే యిచ్చును. శుక్రబుధులు కలసి కేంద్రకోణముల యందున్న రెండు దశలు పరిపూర్ణముగా యోగించును. శుక్ర బుధులు 1-5-7-9 స్థానముల యందు కలసియున్న రెండు దశలలో వాహన ముద్రాధికారములు గలుగును. ఈ లగ్నమునకు గురుడు ఉభయ కేంద్రాధిపతియైనను శుభగ్రహములతో గలసి సప్తమమందుగాక యితర కేంద్ర కోణముల యందెక్కడ యున్నను పూర్ణముగా రాజయోగము గలుగును. యీ లగ్నమునకు జంటగా యే రెండు శుభగ్రహములు గలసినను యోగించును. నాలుగు శుభగ్రహములలో పాపగ్రహములు దేనితోనైనను కలసియున్న ఆ పాప గ్రహములు యోగించును. రవి చంద్రులు కలసిన యెడల రవిదశ యోగించును. చంద్రదశ యోగించదు. కష్టములు గలుగజేయును. రవికుజులు షష్టాష్టమ వ్యయ

స్థానముల యందెక్కడ కలసియున్నను విపరీత రాజయోగము గూడ చెడిపోవును. వీరిరువురు యితర స్థానముల యందు కలసిన పూర్వమున్న యోగము గూడ చెడిపోవును. రవి బుధులు కలసి యున్న రవిదశ సంపూర్ణ యోగమును బుధదశ సామాన్య యోగము గలుగజేయును. రవిగురులు కలసిన రవిదశ యోగించును. గురుదశ యోగించదు. రవిశనులుగలసిన యోగభంగము గలుగును. చంద్ర కుజులు గలసిన చంద్రదశ కంటె కుజదశ బాగుగా యోగించును. చంద్రబుధులు కలసిన రెండుదశలు పూర్తిగా యోగించును. రవిశుక్రులు కలసిన రవిదశలో విశేష భూధనలాభము గలుగును. చంద్రగురులు కోణమందు కలసిన రెండు దశలు యోగించును. చంద్రశుక్రులు కలసిన జాతకుడు మిక్కిలి ధనవంతుడగును. చంద్రశనులు గలసిన శనిదశ పూర్తిగా యోగించును. చంద్రదశ సామాన్యముగా యుండును. కుజబుధులు, కుజగురులు, కుజశుక్రులు కలసిన కుజదశ బాగుగా యోగించును గాని బుధదశలో శత్రురోగ ఋణములు గలుగుటయు, గురుదశలో విశేష ఋణము పెరుగుటయు, శుక్రదశలో కళత్రశరీరపీడ ధనవ్యయము గలుగును. కుజ శనులు కలసిన రెండు దశలలో యోగభంగము గలుగును. బుధగురులు, బుధ శుక్రులు కలసిన రెండు దశలు సంపూర్ణముగా యోగించును. బుధశనులు, శుక్ర శనులు కలసిన శనిదశ పూర్తిగా యోగించును. బుధదశ శుక్రదశలో మధ్యమధ్య యోగభంగము గలుగును. శుక్రదశలో కళత్రవిచారము ధననష్టము గూడ గలుగును. గురు శుక్రులు గలసిన సంపూర్ణమగు భాగ్యము గలుగును. గురు శనులు కలసిన యీ రెండు గ్రహములు భాగ్యరాజ్యాధిపతులైనను శనికి అష్టమాధిపత్యము వుండుట వలన మధ్యమధ్య యోగభంగము గలుగును. గరుదశ కంటె శనిదశ బాగుగా యోగించును.

1. సూర్యుడు:- మిథునలగ్న జాతకునికి లగ్నమందు రవియున్న యెడల రవిదశలో శరీరపీడ, శత్రువృద్ధి, ఋణవృద్ధియును, ద్వితీయమందున్న శరీరపీడ, తృతీయ మందున్న పేరు ప్రతిష్టలు గల సోదరుడును, చతుర్థమందున్న మాతృపీడ పిత్రార్జిత భూవ్యయము, విద్యా విఘ్నమును, పంచమమందున్న సోదర నష్టము, సమాన లాభ వ్యయములను, షష్టమందున్న శత్రుభాధ, సప్తమమందున్న కళత్ర పీడయును, అష్టమముననున్న విశేష ధనవ్యయము, వ్యవహార చిక్కులును, నవమమున పితృపీడ, పితృ భాగ్యనష్టము, స్వార్జిత భాగ్యలాభము, సుయోగమును, దశమమందున్న తీర్థయాత్రలు, గౌరవ జీవనము, సుయోగమును, ఏకాదశ మందున్న సోదరుని వలన భాగ్యప్రాప్తియు, ద్వాదశమందు రవియున్న రవిదశలో శత్రుబాధ, ఋణము వ్యవహార చిక్కులు, దుర్జన సాంగత్యము, విశేష ధననష్టము గలుగును.

2. చంద్రుడు:- మిథునలగ్న జాతకునికి లగ్నమందు పూర్ణచంద్రుడున్న చంద్రదశలో బాగుగా యోచించును; ద్వితీయమునందున్న పూర్ణచంద్రుడైన మిక్కిలి ధనలాభమును, క్షీణచంద్రుడైన స్వల్పలాభమును; తృతీయమందు చంద్రుడున్న సోదరవృద్ధి, సామాన్య లాభవ్యయములును; చతుర్థమందున్న పూర్ణచంద్రుడైన విద్య, గృహనిర్మాణము, మాతృసౌఖ్యమును, యీ స్థానమందు బుధునితోగాని గురునితో గాని కలసియున్న ప్రసాద సౌఖ్యమును, శుక్రునితో గలసియున్న వాహన ముద్రాధి

కార సౌఖ్యమును; పంచమమున పూర్ణచంద్రుడున్న విశేష స్త్రీ సంతానమును, ధన లాభమును షష్టమమున చంద్రుడున్న సంతాన విచారము, పిత్రార్జిత ధననష్టమును; సప్తమమున చంద్రుడున్న పూర్ణచంద్రుడైన యోగదశయు, శరీరపీడయును, పాప గ్రహ సంబంధమున్న మారకము జేయుటయును; అష్టమమున చంద్రుడున్న బాల్యమున బాలారిష్టమును, వానిదశ యందు యోగబలమును; నవమమందు పూర్ణ చంద్రుడున్న సంపూర్ణభాగ్యమును, విశేష ధన లాభమును; దశమందు చంద్రుడున్న సమస్త తీర్థయాత్రలు సేవించుటయును; ఏకాదశమందు పూర్ణచంద్రుడున్న ధన లాభమును; ద్వాదశమందు చంద్రుడున్న ధనలాభమును సత్కార్యములకు ధనవ్యయమును గలుగును.

3. కుజుడు:- మిథునలగ్న జాతకునికి లగ్నమందు కుజుడున్న కుజదశ యందు శరీరపీడ, రోగము, కపటస్వభావము, దయాహీనమును; ద్వితీయమందున్న గర్వ దరిద్రము, కళత్రనష్టమును, తృతీయమందున్న సోదర నష్టమును; చతుర్థ మందున విద్యావిఘ్నము, మాతృవిచారము, పితృభూనష్టము, వాహన సౌఖ్య హీనమును; పంచమమందున్న సంతాననష్టము, పుత్రశోకమును; షష్టమమందున్న ఋణము వలన భూలాభమును; సప్తమమందున్న కళత్రనష్టము, శరీరపీడయును; అష్టమ మందున్న ప్రాణభయము, వ్యవహార చిక్కులు, ధననష్టము, స్థానచలనము, కళత్రపీడ, ఋణము వలన భూలాభమును, పూర్వఖండమున యోగమును, ఉత్తర ఖండమున యోగభంగమును; నవమమందున్న పిత్రారిష్టము, పితృభాగ్య నష్టమును; దశమ మందున్న ఆచారహీనము, భూధనలాభము, ఉద్యోగ గర్వము, దయా హీనమును; ఏకాదశమందున్న భూధనలాభము, యోగఫలమును; ద్వాదశమందున్న కుజుడు పాపగ్రహ సంబంధమున్న వాని దశయందు వ్యవహార చిక్కులు, కారా గృహప్రాప్తి, శత్రురోగ ఋణములు, కళత్రనష్టము, అవయవ లోపమును గలుగును.

4. బుధుడు:- మిథునలగ్న జాతకునికి లగ్నమందు బుధుడున్న బుధునిదశ యందు పాపగ్రహ సంబంధము లేనియెడల పూర్ణయోగమును పండిత సాంగత్యము, విద్యావినయము, దేహదారుఢ్యమును; ద్వితీయమందున్న మిక్కలి ధన లాభము, సభాపూజ్యత్వము; తృతీయమందున్న విశేష ధనవ్యయమును; చతుర్థ మందున్న పూర్ణయోగము, మాతృఆయుర్వృద్ధి, విద్యావృద్ధి, గురుసంబంధమున్న శాస్త్ర ప్రావీణ్యము, భూలాభమును; చంద్రునితో గాని గురునితోగాని సంబంధమున్న కీర్తి ప్రతిష్టలు, అశ్వాందోళికాది వాహన సౌఖ్యమును; పంచమమందున్న పూర్ణయోగము, సంతానవృద్ధియును; షష్టమమందన్న శత్రురోగ ఋణములును; సప్తమందున్న సుకళత్ర ప్రాప్తి, పాపగ్రహ సంబంధమున్న శరీరపీడయును; అష్టమమందున్న పిత్రా ర్జిత నష్టము, దేశసంచారము; నవమమందున్న పూర్ణభాగ్యమును, పితృభాగ్యమును, వాహన ముద్రాధికారమును; దశమందున్న తీర్థయాత్రలు, సత్కార్యముల వలన ధన క్షయమును; ఏకదశమందున్న ధనలాభమును, సోదర భాగ్యసౌఖ్యమును, ద్వాదశస్థాన మందున్న సత్కార్యములును, సత్కథాకాలక్షేపములను బుధదశ యందు గలుగును.

5. గురుడు:- మిథునలగ్న జాతకునకు లగ్నమునందు గురుడున్న గురుదశ యందు పూర్ణయోగమును, పేరుప్రతిష్టలు, దేహదారుఢ్యము, పరోప

కారమును; ద్వితీయమందున్న విశేష ధనలాభము. పాపభుక్తులయందు మారకము ను; తృతీయ మందున్న బాల్యమందు బాలారిష్టమును; చతుర్థమందున్న మాతృ సౌఖ్యము. విద్య. వాహనము. భూమి. బుధునితో గాని చంద్రునితోగాని కలసి యున్న గొప్పపండితుడు ప్రాసాదసౌఖ్యము. తటాకారామ నిర్మాణములును; పంచమ మందున్న పూర్ణయోగము. పుత్రసంతాన సౌఖ్యము. భూధనలాభమును; షష్టమ మందున్న కళత్రపీడ. శత్రురోగ ఋణములును; సప్తమ స్థానమందున్న శరీర పీడ. స్థూల సుకళత్రము. పాపగ్రహ సంబంధమున్న మారకమును; అష్టమమందున్న దారా పుత్రాదిపీడ. ఉద్యోగ భంగమును; నవమమందున్న విశేష భాగ్యమును. పూర్ణ యోగము. పిత్రాయుర్వృద్ధి. పిత్రార్జితమును; దశమమందున్న ఆచారము. యజ్ఞ యాగాది క్రతువులు. వాహన ముద్రాధికార సౌఖ్యమును; ఏకాదశమందున్న విశేష ధనలాభము. జ్యేష్టసోదర భాగ్యము ద్వాదశమందున్న ధనక్షయము. సద్వ్యయమును గురుదశ యందు సంభవించును.

6. శుక్రుడు:- మిథునలగ్నమై లగ్నమందు శుక్రుడున్న శుక్రదశ యందు పూర్ణయోగమును. బుద్ధి. యోగ్యత. కవిత్వమును; ద్వితీయమందున్న ధనలాభము. సంగీత సాహిత్యము. మృదువాక్కును; తృతీయమందున్న స్వల్పయోగమును; చతుర్థ మందున్న సంతాన విచారము. కళత్రపీడయును; పంచమమందున్న బహు స్త్రీ సంతానమును; షష్టమమందున్న ఆర్జించిన ధనమంతయు వ్యయమగుట యును; సప్తమమందున్న పూర్ణయోగమును. సుకళత్రము. కామోద్రేకము వలన చపలత్వము ను; అష్టమము నందున్న దారాపుత్రాది సౌఖ్యహీనము. స్వల్పార్జన. విశేష ధన వ్యయమును; నవమమందున్న పూర్ణభాగ్యము. విశేష పిత్రార్జిత స్వార్జిత ధనలాభము; దశమమందున్న ఆయుర్భాగ్య సంతానము. రాజసన్మానము. వాహన ముద్రాధి కారమును; ఏకాదశమందున్న విశేష ధనలాభము. పరోపకారము. పారమార్థిక చింతయును యీ శుక్రదశ యందు గలుగును.

7. శని:- మిథునలగ్నమై లగ్నమున శనియున్న శనిదశలో శరీరపీడ. వికృతరూపము. దుర్జన సాంగత్యము. కఠినహృదయమును; ద్వితీయమునందున్న పిత్రార్జిత స్వార్జిత ఆస్తినష్టము. శరీరపీడ. మారక లక్షణములును తృతీయమందున్న కొంత యోగమును. సోదరనష్టము గలుగుటయును చతుర్థమందున్న విద్యావిహీనత. పిత్రార్జిత భూనష్టము. జీర్ణగృహము. మాతృపీడయును పంచమము నందున్న మధ్య విశేష యోగము. పూర్ణాయుర్దాయము. పుత్రశోకము. యెదిగిన సంతాననష్టమును షష్టమమందున్న మధ్యమధ్య యోగము చివర యోగభంగము సప్తమమునందున్న ద్వికళత్ర యోగము లేక ప్రథమ కళత్రము స్థూలమై వికృత రూపము పొంది యుండటయును అష్టమమందున్న పితృభాగ్యము వారింపు పూర్ణాయుర్దాయమును నవమమందున్న మంచియోగము. పితృపీడ. పిత్రార్జిత నష్టము దశమమందున్న మంచి యోగము. స్వల్పాచారమును ఏకాదశమందున్న పిత్రార్జిత నష్టము. స్వల్ప స్వార్జిత నష్టము అన్యాయ ధనార్జన ప్రయత్నభంగమును ద్వాదశమందున్న దుస్సహ

వాసము. విశేష ధనవ్యయము, కుజసంబంధమున్న కారాగృహప్రాప్తి. కఠినశిక్షయు శని దశలో సంభవించు చుండును.

8. రాహువు:- మిథునలగ్నమై లగ్నమున రాహుగ్రహమున్న రాహుదశలో దీర్ఘమేహ రోగబాధ. శరీరపీడయును ద్వితీయమందున్న విశేష ధననష్టము, పాపగ్రహ సంబంధమున్న మారకమును తృతీయమందున్న పూర్ణయోగము, సోదరవృద్ధి, ధన లాభము, ఉద్యోగవృద్ధియును చతుర్థమందున్న మాతృసౌఖ్యము, విద్య, భూమి, వాహనము, మిశ్రమఫలమును పంచమమందున్న యోగము, సంతాననష్టమును, షష్ఠమమందున్న యోగము, నీచవృత్తి, ధనార్జనమును సప్తమమందున్న పూర్వ సువాసినీ సంగమము, పత్నిప్రీతి స్వల్పమును, శరీరపీడయును అష్టమమందున్న అపసవ్య కర్మలు, వ్యవహార చిక్కులు, ధననష్టము, శత్రుబాధ, విశేష ఋణమును, నవమమందున్న స్వల్పయోగము, బాల్యమందు బాలారిష్టము లేక పితృారిష్టమును దశమమందున్న గొప్ప తీర్థయాత్రలు, మధ్యమధ్య యోగమును ఏకాదశమందున్న పూర్ణయోగము, అన్యాయ ధనార్జనము ద్వాదశమందున ధనార్జననష్టము, దర్వ్యయము దుర్జన సహవాసమును రాహుదశలో సంభవించును.

9. కేతువు:- మిథునలగ్నమై లగ్నమున కేతువున్న కేతుదశలో కపట స్వభావము, శరీరసౌఖ్యహీనము, బాల్యమునబాలారిష్టమును, ద్వితీయము నందున్న ధన నష్టము, శరీరపీడ, పారమార్థిక చింతయును తృతీయమందున్న పూర్ణయోగము భూలాభము, ధనలాభమును చతుర్థమందున్న మాతృసౌఖ్యహీనము, పితృభూ నష్టమును పంచమమందున్న సంతాన సుఖహీనము, సంతాననష్టము, సమానలాభ వ్యయములు షష్ఠమమందున్న పూర్ణయోగము, శత్రునష్టము, జ్ఞాతులవలన ధన లాభమును సప్తమమందున్న కళత్రసౌఖ్య హీనము, శరీరపీడయును, అష్టమ మందున్న వ్యవహార చిక్కులు శరీరాయాసము శత్రువృద్ధి, ధనవ్యయము, ఋణవృద్ధి యును, నవమ మందున్న పితృసౌఖ్యహీనము, స్వల్పయోగమును, దశమమందున్న మంచి పూజ్యకార్యములు, తీర్థయాత్రలును, ఏకాదశమందున్న పూర్ణయోగము, అన్యాయముగా ధనార్జనము, వ్యయస్థాన మందున్న సత్కథాకాలక్షేపము, ధననష్టము మొదలగునవి కేతుదశలో సంభవించుచుండును.

4. కర్కాటకాది గ్రహదశా ఫలములు

కర్కాటక లగ్నమున కుజుడు గురునితోకలసి యేస్థానమందున్నను మిక్కిలి రాజయోగము గలుగును. షష్టాష్టమ వ్యయస్థానములయందుండుట కంటె కేంద్ర కోణముల యందున్న అఖండ యోగము గలుగును. చంద్రుడు వీనితో గూడి యున్న మిక్కిలి రాజయోగము గలుగును.

రవిచంద్రులు కలసి కేంద్రకోణముల యందున్న ధనజాతకమగును. రవి గురులు కలసియున్న విశేష ధనజాతకమగును. రవి కుజులు కలసిన రెండుదశలు పూర్తిగా యోగించును. రవి బుధులు గలసిన బుధదశ యోగించును, రవి దశ యోగించదు. శని శుక్రులు కలసి యున్న శుక్రదశ యోగించును. రవి దశ స్వల్పముగ యోగించును. రవి శనులు కలసిన రెండు దశలలో మధ్య మధ్య యోగ భంగము గలుగును. శనిలో పాపగ్రహ భుక్తులయందు మారకముగూడ గలుగును.

చంద్ర కుజులు కలసిన భూలాభము, ధనలాభమును, చంద్ర బుధులు కలసిన చంద్రదశలో విశేష ధనలాభము, బుధదశలో స్వల్ప ధనమును, చంద్ర గురులు కలసియున్న రెండు దశలు సంపూర్ణ యోగమును, చంద్ర శుక్రులు కలసి యున్న శుక్రదశ పూర్ణయోగము చంద్రదశ స్వల్పయోగము, చంద్ర శనులు కలసి యున్న శనిదశ పూర్ణయోగము, చంద్రదశ యందు శరీరపీడ, దననష్టము గలుగును.

కుజ బుధులు కలసిన యెడల బుధదశ యోగమును, కుజదశలో యోగభంగమును, కుజ గురులు కలసిన రెండుదశలు పూర్ణయోగమును, కుజ గురులు కలసిన రెండు దశలును యే స్థానమైనను రాజయోగము గలుగును. కుజ శుక్రులు కలసిన శుక్రదశ యోగించును. గాని కళత్రమునకు మధ్య మధ్య శరీరపీడగలుగును. కుజదశలో యోగము తగ్గు హెచ్చులుగా యుండును. కుజ శనులు కలసినశని దశ యోగించును. కుజదశలో సంతాన విచారము, భూవ్యయము మొదలగు నష్టములు గలుగును. బుధ గురులు కలసిన బుధ దశ యోగించును. గురుదశలో ధనార్జన ధన నష్టము గలుగు చుండును. బుధ శుక్రులు కలసిన బుధదశ యందుస్వల్ప యోగము, శుక్ర దశ యోగించదు. శుక్రదశలో ధనవ్యయము, బంధునష్టము, వ్యవహార చిక్కులు గలుగును. బుధ శనులు కలసిన రెండు దశలయందు యోగభంగము గలుగును. బుధ శనులు అష్టమమందుగాని వ్యయమందుగాని కలసిన వాని దశలో విపరీత రాజయోగము గలుగును. ఇతర స్థానములయందు కలసిన కష్టనష్టములు, వ్యవహార చిక్కులు గలుగును.

గురు శుక్రులు కలసిన శుక్రదశ యోగించును. గురుదశలో యోగము హెచ్చుతగ్గులుగా యుండును. గురు శనులు కలసిన శనిదశ బాగుగా యోగించును. గురుదశలో పూర్వమున్న యోగము గూడ చెడిపోవును. శుక్ర శనులు కలసిన రెండు దశలుగూడ యోగించవు. అష్టకష్టములకు గురియై దరిద్ర మనుభవించును. ఈ జాతకలగ్నమునకు కుజ గురులు పూర్ణయోగకారకులును, రవి చంద్రులు సామాన్య యోగ కారకులును అగుదురు. ఈ లగ్నమునకు బుధుడును, శనియు, మిక్కిలి పాపులగు చున్నారు. ఈ లగ్నమునకు యీ గ్రహదశలు యోగింపవు. వీనిలో యే గ్రహమైనను మారకస్థానమందున్న వాని దశలో మారకము గలుగును. గురుడు షష్ఠాధిపతి యైనను రెండవ యాధిపత్యము వలన భాగ్యాధిపతియై శుభఫలమును, పాప గ్రహములతో కలసియున్న పాపఫలమును, నొకప్పుడు మారకమును గూడ జేయ గలుగుదురు.

1. సూర్యుడు:- కర్కాటకలగ్నమై లగ్నమందు రవియున్న రవిదశలో యోగము, శరీరపీడయును., ద్వితీయమందున్న ధన లాభము, ధనవ్యయమును., తృతీయమందున్న ఒక సోదరుడును, స్వల్పయోగమును., చతుర్థమందున్న సంతాన విచారము, దనవ్యయము, పితృారిష్టము, పితృ బాగ్య నష్టమును, పంచమము నందున్న పూర్ణయోగము, సంతాన విచారమును, షష్ఠమునందున్న ఋణములు ను., సప్తమమునందున్న యోగము, స్వల్ప శరీరపీడ., అష్టమమందున్న పితృార్జిత స్వార్జితనష్టము., నవమమందున్న పూర్ణయోగము, పితృసౌఖ్యహీనమును., దశమ మందున్న విశేషధనలాభము, ఉద్యోగము, ముద్రాధికారమును., ఏకాదశ మందున్న పూర్ణయోగము, స్త్రీ సంబంధమైన ధనలాభమును., ద్వాదశమందున్న పితృ ధన నష్టము,

పాపగ్రహ సంబంధమున్న దురభ్యాసము వలన ధననష్టము. రవిదశ బాల్య మందున్న బాలారిష్టము సంభవించును.

2. చంద్రుడు:- కర్కాటకము లగ్నమై లగ్నమున చంద్రుడున్న చంద్ర దశయందు పూర్ణచంద్రుడైన పూర్ణయోగమును, శరీరపీడయు, ద్వితీయమందున్న ధన లాభమును, పూర్ణచంద్రుడైన ఒకప్పుడు మారకమును, తృతీయమందున్న యే చంద్రుడైనను యోగించక పోవుటయును, చతుర్థస్థానమున పూర్ణచంద్రుడైన మాతృ సౌఖ్యము, విద్య, వాహనము, ప్రాసాద భూసౌఖ్యములును, పంచమమందున్న శత్రురోగ ఋణములును, షష్ఠమమందున్న చంద్రుడు పూర్ణచంద్రుడైన యోగించక పోవుటయును, సప్తమమందున్న సుకళత్రమును, అష్టమమందున్న యే చంద్రుడు యోగించక పోవుటయును, వానిదశలో బాలారిష్టము గలుగుటయును, నవమ మందున్న పూర్ణచంద్రుడైన సుయోగమును, పిత్రార్జిత స్వార్జితలాభమును, దశమ మందున్న పూర్ణచంద్రుడైన పూర్ణయోగమును, వ్యవసాయ జీవనమును, ఏకాదశ మందున్న పూర్ణచంద్రుడైన విశేష ధనలాభము, పేరుప్రతిష్టలు, ఉద్యోగము, వాహన ముద్రాధికార సౌఖ్యమును, ద్వాదశమందున్న పూర్ణచంద్రుడైన సత్కార్యములకు ధన వ్యయము గలుగును.

3. కుజుడు:- కర్కాటక లగ్నమందులగ్నమున కుజుడున్న కుజదశలో శరీరపీడ, కురూపి, దుస్సహవాసమును, ద్వితీయమందున్న సంతాన సౌఖ్యహీనము, కళత్ర పీడయును, తృతీయమందున్న సోదర నష్టమును, చతుర్థమందున్న విద్యా విఘ్నము, మాతృపీడయును, పంచమమందున్న పూర్ణయోగము, వాహన ముద్రాధి కారము, విశేష భూలాభము, సంతాన నష్టమును, షష్ఠమ మందున్న శత్రురోగ ఋణములును, సప్తమమందున్న పూర్ణయోగము, కళత్రనష్టమును, అష్టమ మందున్న ద్వికళత్ర యోగమును, నవమమందున్న పితృపీడయును, దశమ మందున్న పూర్ణయోగమును, విశేష భూలాభమును, ఏకాదశమందున్న భూలాభము, ధనలాభము, అన్యాయార్జనమును, ద్వాదశమందున్న కష్టయోగమును, దుర్వ్యయ మును, కుజుడు శనితో కలసియున్న కారాగృహ ప్రాప్తియు వాని దశలో గలుగును.

4. బుధుడు:- కర్కాటక లగ్నమునకు లగ్నమందు బుధుడున్న బుధ దశలో స్వల్పయోగము, ఖ్యాతియును, ద్వితీయమందున్న ధనలాభము, ధన వ్యయమును., తృతీయమందున్న స్వల్పయోగము, సోదరుల వల్ల భాగ్యమును., చతుర్థ మందున్న మాతృసౌఖ్యము, విద్య, భూమి, వాహనమును., పంచమమందున్న స్వల్పయోగము, విశేష స్త్రీ సంతానము., షష్ఠమమందున్న శత్రురోగ ఋణములును., సప్తమమందున్న సుకళత్రము, శరీరపీడ, బాల్యమందైన యీ దశయందు మారకము ను.,అష్టమమునందున్న ధనవ్యయము, శరీరపీడ, శత్రువృద్ధియును., నవమమందున్న బుధదశలో శుభగ్రహ భుక్తులయందు యోగభంగమును., దశమ మందున్న పూర్ణయోగము, ఆచారమును., ఏకాదశమందున్న లోభము, న్యాయ ధనార్జనమును., ద్వాదశమందున్న సత్కార్యములయందు దనవ్యయము బుధదశలో గలుగును.

5. గురుడు:- కర్కాటకము లగ్నమై లగ్నమందు గురుడున్న గురుదశలో పూర్ణ యోగమును., ద్వితీయమందున్న పూర్ణయోగమును, ధనలాభమును., తృతీయ మందున్న సోదరవృద్ధి, సామాన్య యోగమును., చతుర్థమందున్న విద్య,భూమి,

వాహనము., పంచమమునందున్న పుత్రవృద్ధి, భూధనమును., షష్ఠమమున యోగ భంగమును., సప్తమమున పితృ భాగ్యనాశమును, అష్టమమునందున్న స్వల్ప పితృ భాగ్యము, స్వార్జితమును, నవమమందున్న సంపూర్ణ భాగ్యము, పిత్రార్జిత లాభమును, దశమమందున్న రాజయోగము, ఆచారము, యజ్ఞయాగాది క్రతువులు ను., ఏకాదశమందున్న విశేష ధనలాభము, న్యాయార్జనమును, ద్వాదశమందున్న ధర్మకార్యములయందు పిత్రార్జిత వ్యయమును గురుదశలో సంభవించును.

6. శుక్రుడు:- కర్కాటకము లగ్నమై లగ్నమందు శుక్రుడున్న శుక్రదశలో విద్య, కవిత్వము, బోగమును, ద్వితీయ మందున్న సంగీత సాహిత్య ప్రవేశము, తృతీయమందున్న కష్టములు, ధననష్టమును, చతుర్థమందున్న మాతృసౌఖ్యము, విద్య, భూమి, వాహనము, పంచమమునందున్న విశేష స్త్రీ సంతానము, భూలాభము, ధనలాభము, షష్ఠమమందున్న శత్రురోగ ఋణములును, సప్తమమునందున్న సు కళత్ర ప్రాప్తి, శరీరపీడ, అష్టమమందున్న పితృ భాగ్యవ్యయమును, నవమమందున్న సంపూర్ణభాగ్యము, పితృభాగ్యమును, దశమమందున్న ధనలాభము, వాహన ముద్రాధి కారమును, ఏకాదశమందున్న ధనలాభము, న్యాయార్జితమును, ద్వాదశమందున్న శుభకార్యములందు ధనవ్యయము యీశుక్రదశయందు గలుగును.

7. శని:- కర్కాటకము లగ్నమై లగ్నమందు శనియున్న శనిదశ యందు శరీరపీడ, దుష్టస్వభావమును, ద్వితీయమందున్న విశేష ధనవ్యయము, కుటుంబ సౌఖ్యహీనము, కళత్రపీడయును, తృతీయమందున్న సోదరనష్టమును, చతుర్థ మందున్న పూర్వఖండమున యోగమును ఉత్తర ఖండమున యోగభంగమును, పంచమమందున్న స్వల్పయోగము, విశేష సంతాన లాభమును., షష్ఠమమందున్న స్వల్పయోగము, శత్రురోగ ఋణములును సప్తమము నందున్న స్వల్పయోగము శరీరపీడయును, అష్టమమందున్న నష్టకష్టములు, శత్రురోగ ఋణములును, నవమ మందున్న పిత్రారిష్టము, పితృ భాగ్యవ్యయము, శుభ భుక్తులయందు యీదశలో యోగమును, దశమ మందున్న కళత్ర విచారము, ఏకాదశమందు పూర్ణయోగము, విశేష ధనార్జనమును, ద్వాదశమందున్న దుర్జన సహవాసము, పిత్రార్జితవ్యయము, స్వార్జిత వ్యయము శనిదశ యందు సంభవించును.

8. రాహువు :- కర్కాటకము లగ్నమై లగ్నమందు రాహువున్న రాహుదశలో దయాదాక్షిణ్యహీనము, కఠిన హృదయమును, ద్వితీయమందున్న ధన వ్యయమును, తృతీయమందున్న పూర్ణయోగము, భూలాభము, ధనలాభమును, చతుర్థమందున్న మాతృపీడ, విద్య, భూమి వాహననశింపును, పంచమమందున్న సంతాన నష్టము, షష్ఠమమందున్న శతృరోగ ఋణములు, సప్తమమందున్న కళత్ర విచారము, శరీర పీడయును, అష్టమమందున్న శత్రురోగ ఋణములు, కష్టనష్టము లును, నవమమందున్న పూర్ణయోగము, పితృపీడయును, దశమమందున్న భూ లాభము, ధనలాభమును, ఏకాదశమందున్న వాహన ముద్రాధికారము, ద్వాదశ మందున్న దుర్జన సహవాసము, ధనవ్యయము, ఈ రాహువు శనితో గాని కుజునితో గాని కలసి యున్న వాని దశయందు కారాగృహ వాసము సంభవించును.

9. కేతువు:- కర్కాటక లగ్నమై లగ్నమందు కేతువున్న కేతుదశలో బాల్యమందైన బాలారిష్టమును, ద్వితీయమందున్న ధనవ్యయము, శరీరపీడ, తృతీయ

మందున్న పూర్ణయోగము, ఏతంతు సోదరియును, చతుర్థమందున్న స్వల్ప విద్య, మాతృసౌఖ్యము, పిత్రార్జిత భూనష్టము, పంచమమందున్న యోగము, స్వల్ప సంతాన సౌఖ్యమును, షష్టమమందున్న దశాయోగము, కష్టములు, తుదకుజయము, శత్రువృద్ధి, శత్రుజయమును, సప్తమమందున్న శరీరపీడ, కళత్రనష్టమును, అష్టమ మందున్న శరీరపీడ, శత్రువృద్ధి ఋణవృద్ధి, వ్యవహార చిక్కులును, నవమమందున్న స్వల్ప పితృభాగ్యము, విశేష స్వార్జితమును, దశమమందున్న అనాచార ప్రవర్తనయు, ఏకాదశమందున్న అన్యాయ ధనార్జనము, ద్వాదశమందున్న పారమార్థిక చింతయును కేతుదశ యందు సంభవించును.

5. సింహాది గ్రహదశా ఫలములు

సింహలగ్నమున కుజుడు ప్రత్యేకముగా యున్నను వాహన భాగ్యాధిపతి యగుట వలన వానిదశ యందు సంపూర్ణముగా యోగించును. శుక్రుడు కలసి యున్న శుక్ర కుజ దశలు రెండును యోగించును. కాని శుక్రుడు ప్రత్యేకముగా యున్న శుక్రదశ అంతగా యోగించదు. ఈ లగ్నమందు రవి గూడ కుజునివలె యోగ కారకుడగును. రవి కుజులు కలసియున్నను లేక వేరువేరుగానున్నను యీ రెండుదశలు యోగించును. కాని తక్కిన గ్రహములు స్వతంత్రముగా యోగింపవు. ఈ లగ్నమందు బుధ శుక్రులు మిక్కిలి పాపులగుటచేత ప్రత్యేకముగా నున్నప్పుడు యోగించరు. కాని ఇతర కారక గ్రహములతో కలసి యున్నపుడు యోగించును. గురుడు యీ లగ్నమందు స్వతంత్రముగా యోగించును. రవితో గాని కుజునితో గాని కలసిన సంపూర్ణముగా యోగించును. శని షష్ట సప్తమాధిపతి యగుటచేత యోగించదు. చంద్రుడు వ్యయస్థానాధిపతి యగుటచేత యోగించదు. రవిచంద్రులు కలసియున్న రవిదశ యోగించదు. చంద్రదశ స్వల్పముగా యోగించును. రవి కుజులు కలసిన రెండు దశలు పూర్ణముగా యోగించును. రవి బుధులు కలసిన యెడల రవిదశకంటె బుధదశ బాగుగా యోగించును. రవిదశ కూడ కొంతవరకు యోగించును. గాని పాపభుక్తుల యందు జాతకునకు శరీరపీడ సంభవించును. రవి గురులు కలసియున్న గురుదశ పూర్తిగా యోగించును. రవి దశ కొంతవరకు యోగించి పిమ్మట యోగభంగము గలుగును. రవి శనులు కలసియున్న శనిదశ స్వల్పముగా అప్పుడప్పుడు యోగించును. రవిదశలో పూర్తిగా యోగభంగము గలుగును. చంద్ర కుజులు కలసిన చంద్రదశ పూర్తిగా యోగించును. కుజదశ కొంత యోగించి పిమ్మట యోగభంగము గలుగును.

చంద్ర బుధులు కలసిన చంద్రదశ స్వల్పముగా యోగించును. బుధదశ యోగించదు. మారకస్థానమందున్న మారకము గూడ జేయును. చంద్ర గురులు కలసి యున్న చంద్రదశ స్వల్పముగా యోగించును. గురుదశలో మధ్య మధ్య యోగ భంగము గలుగును. చంద్ర శుక్రులు కలసిన చంద్రదశ బాగుగా యోగించును. శుక్రదశ యోగించదు. కుజ బుధులు కలసిన రెండు దశలు బాగుగా యోగించును. కుజ గురులు కలసిన గురుదశ పూర్తిగా యోగించును. కుజదశ సామాన్యముగా యోగించును. కుజ శుక్రులు కలసిన శుక్రదశ పూర్ణముగా యోగించును. స్త్రీ సంబంధమైన భాగ్యము గలుగును. కుజ శనులు కలసిన శనిదశ యోగించును గాని కళత్రసౌఖ్యముండదు. బుధ గురులు కలసిన గురుదశ పూర్తిగా

యోగించును. బుధ దశలో యోగము హెచ్చు తగ్గులుగా యుండును. బుధ శుక్రులు కలసిన రెండు దశలు యోగించును. బుధ శనులు కలసిన శనిదశ కొంతవరకు యోగించును. బుధదశలో అప్పుడపుడు శరీరపీడ, దననష్టము గలుగును. గురు శుక్రులు కలసిన గురుదశ బాగుగాయోగించును. శుక్రదశలో మధ్య మధ్యను యోగ భంగము గలుగును. గురుశనులు కలసిన యేదశ యోగించదు. విశేష సంతాన నష్టమగును. శని శుక్రులు కలసిన పూర్తిగా యోగించును. శుక్రదశలో మధ్య మధ్యను యోగభంగము గలుగును. ఈ లగ్నమందు రవి, కుజ, బుధులు యోగ కారకులును, శని బుధ శుక్రులు మారకము నిచ్చు గ్రహములు అగును.

1. సూర్యుడు:- సింహలగ్నమై లగ్నమందు రవియున్న రవిదశలో ద్వికళత్ర యోగము గలుగును. లేని యెడల జారత్వము గలుగును. ద్వితీయమందు రవి యున్న రవిదశలో ధనవ్యయము, స్వల్ప యోగమును, తృతీయమందున్న శరీరపీడ, కపట స్వభావమును, చతుర్థమందున్న పూర్ణయోగము., భూమి, విద్య, ధన లాభము., పేరు ప్రతిష్టలును, పంచమమందున్న భాగ్యలాభము, స్వల్ప సంతానమును షష్టమమందున్న శత్రురోగ ఋణములును, సప్తమమందున్న కళత్ర పీడ, స్వల్పయోగమును, అష్టమమందున్న పిత్రార్జితస్వార్జితనష్టము, వ్యవహార చిక్కులు నవమమందున్న పూర్ణయోగము, పితృసౌఖ్యహీనము, దశమమందున్న వాహన ముద్రాధికారము, పూర్ణయోగమును, ఏకాదశమందున్న విశేషదనలాభము, పితృభాగ్యమును, ద్వాదశమందున్న బాల్యమందైన బాలారిష్టము రవిదశలో సంభవించును. సింహలగ్నమైన రవి కేంద్రకోణముల యందెక్కడున్నను యోగము నిచ్చును.

2. చంద్రుడు:- సింహలగ్నమై లగ్నమందు చంద్రుడున్న పూర్ణచంద్రుడైన యోగించును. పేరు ప్రతిష్టలు రూపలక్షణములు గలవాడగును. క్షీణచంద్రుడైన దీనికి వ్యతిరేకముగా నుండును. ద్వితీయమందున్న పూర్ణచంద్రుడైన పూర్ణ యోగమును, సోదరీభాగ్య లాభమును, తృతీయమందున్న పూర్ణచంద్రుడైన పూర్ణ యోగమును, సోదరీ భాగ్యలాభమును, చతుర్థమందున్న ద్వికళత్ర యోగమును, పంచమము నందున్న పూర్ణచంద్రుడైన సంతానసౌఖ్యము, పూర్ణయోగమును, షష్టమమునందున్న శత్రురోగ ఋణములును, పూర్ణచంద్రుడైన శత్రు జయమును, క్షీణ చంద్రుడైన శత్రువుల వలన పరాభవమును, సప్తమమందున్న పూర్ణచంద్రుడైన సుకళత్రమును, క్షీణచంద్రుడై ద్వికళత్రయోగమును, అష్టమము యే చంద్రుడైనను యోగించక పోవుటయు, బాల్యమందైన బాలారిష్టమును., నవమమందున్న పూర్ణ చంద్రుడైన పూర్ణయోగమును, పితృభాగ్యలాభమును, దశమమందున్న పూర్ణ చంద్రుడైన విశేషభూలాభము, ఆచారము, ధనలాభమును, ఏకాదశ మందున్న పూర్ణ చంద్రుడైన దనలాభము, న్యాయార్జితమును, లోభత్వమును, ద్వాదశమందున్న పూర్ణ చంద్రుడైన సత్కార్యముల వలన ధనవ్యయము, క్షీణచంద్రుడైన దుస్సాంగత్యము, దుర్వ్యము, చంద్రదశలో సంభవించును.

3. కుజుడు:- సింహలగ్నమై లగ్నమున కుజుడున్న కుజదశలో శరీర పీడయును, ద్వితీయమందున్న ద్వికళత్రయోగమును, తృతీయమందున్న సోదర నష్టమును, చతుర్థమందున్న పూర్ణయోగమును, మాతృపీడ, విద్యావిఘ్నము, విశేష భూలాభమును, పంచమమందున్న పూర్ణయోగము, సంతాన విచారము, షష్టమ మందున్న శత్రువులు, జ్ఞాతుల వల్ల భాగ్యలాభమును, సప్తమమందున్న ద్వికళత్ర యోగము, అష్టమమందున్న పిత్రార్జితనష్టము, కళత్ర విచారము, సంతాన విచారమును, నవమమందున్న భూలాభము, పితృపీడయును, దశమమందున్న పూర్ణ యోగము, వాహన ముద్రాధికారమును, ఏకాదశమందున్న భూధనలాభము, అన్యాయార్జితమును, ద్వాదశమందున్న మిక్కిలి దరిద్రమును సంభవించును.

4. బుధుడు:- సింహలగ్నమై లగ్నమున బుధుడున్న బుధదశలో ధనము, విద్య, పేరు ప్రతిష్టలును,, ద్వితీయమందున్న ధనలాభము, వాచాలత్వము, తృతీయ మందున్న స్వల్పయోగము, సోదరీసౌఖ్యమును, చతుర్థమందున్న మాతృసౌఖ్యము విద్య, భూమి, వాహన లాభమును, పంచమమందున్న పూర్ణయోగము, స్త్రీ సంతానము, షష్టమమందున్న శతృబాధ, ధనవ్యయము, సప్తమమందున్న శరీరపీడయును అష్టమమందున్న ఋణబాధయును, నవమ మందున్న శతృజయము, ధన లాభమును, దశమమందున్న ధనలాభము, ఖ్యాతియును, ఏకాదశమందున్న కార్యభంగమును, ద్వాదశమందున్న ధనవ్యయమును బుధ దశయందు సంభవించును.

5. గురుడు:- సింహలగ్నమై లగ్నమున గురుడున్న గురుదశలో మిశ్రమ ఫలమును, ద్వితీయమందున్న నొకప్పుడు ధనము, నొకప్పుడు ఋణము, విద్యా లాభమును, తృతీయమందున్న సోదరవృద్ధి, సామాన్య యోగమును, చతుర్థమందున్న భూ లాభము తిరిగి భూనష్టము, పాండిత్యములేని విద్యయును, పంచమమందున్న కష్టము పై పుత్రసంతానము నిలుచుటయును, షష్టమమందున్న అష్ట కష్టములును, సప్తమ మందున్న సుకళత్రము, కళత్రపీడయును, అష్టమ మందున్న మిశ్రమ ఫలము, కుటుంబ వృద్ధియును, నవమమందున్న మంచియోగము, సంపూర్ణ ఆయు ర్భాగ్యములును, దశమమందున్న మంచి సత్కార్యములు, కీర్తి ప్రతిష్టలును, ఏకాదశ మందున్న న్యాయధనార్జనమును, ద్వాదశమందున్న మంచి తీర్థ యాత్రలు, స్వల్ప ఆదాయము, హెచ్చు వ్యయమును గురుదశయందు సంభవించును.

6. శుక్రుడు:- సింహలగ్నమై లగ్నమున శుక్రుడున్న శుక్రదశలో వంశ మందు పేరుప్రతిష్టలు, పూర్ణయోగమును, ద్వితీయమందున్న కుటుంబ నష్టము, యోగభంగము, తృతీయమందున్న పూర్ణయోగము, సంతానలాభము, దీర్ఘాయుష్యమును, చతుర్థమందున్న విద్య, వాహనసౌఖ్యము, భూలాభము, పరస్త్రీ లోలత్వమును పంచమ మందున్న స్త్రీసంతానాభివృద్ధి, ఖ్యాతి, పూర్ణయోగమును, షష్టమమందున్న ఋణ బాధలును, సప్తమమందున్న సామాన్య యోగము, శరీరపీడయును, అష్టమ మందున్న సమస్తసౌఖ్యమును, నవమమందున్న పితృభాగ్యము సామాన్య యోగమును, దశమమందున్న మిశ్రమఫలమును, ఏకాదశమందున్న పూర్ణయోగము, విశేష ధనలాభమును, ద్వాదశమందున్న ధనలాభము సత్కార్యములకు ధన వ్యయమును శుక్రదశయందు గలుగును.

7. శని:- సింహలగ్నమై లగ్నమందు శని యున్న శనిదశలో శరీరపీడ, మందబుద్ధి, కురూపిగా నుండుటయు, ద్వితీయమందున్న ధనహీనము, సంతాన విచారము, కళత్రపీడ, నొకప్పుడు మారకమును, తృతీయమందున్న జ్ఞాతివృద్ధి, సోదర నష్టము, సుకళత్రము, ఋణబాధయును, చతుర్థమందున్న మాతృసౌఖ్యము, విద్య, స్వల్ప భూలాభమును, పంచమ మందున్న సామాన్య యోగము, విశేష సంతాన నష్టమును, షష్ఠమమందున్న పూర్ణయోగము, శత్రు ఆస్తిలాభమును, సప్తమ మందున్న స్థూలకళత్రము, మిశ్రమ ఫలమును, అష్టమమందున్న శరీరపీడ, శత్రురోగ ఋణములును, నవమమందున్న కళత్ర విచారము, దశమమందున్న పూర్ణ యోగము, అనాచారములును, ఏకాదశమందున్న భూలాభము, ధనలాభమును, ద్వాదశమందున్న అనేక కష్టనష్టములు, పాపగ్రహ సంబంధమున్న కారాగృహ ప్రాప్తియును శని దశలో సంభవించును.

8. రాహువు:- సింహలగ్నమందు రాహువున్న రాహుదశలో కుటిల స్వభావము, శరీర సౌఖ్యహీనము, పట్టుదలయును, ద్వితీయమందున్న శరీరపీడ, ధన హీనము, కష్టములును, తృతీయమందున్న పూర్ణయోగము, భూలాభము, ధనలాభము, చతుర్థమందున్న మాతృసౌఖ్యహీనము, విద్యా విఘ్నము, భూవ్యయమును, పంచమ మందున్న సంతాననష్టము, పూర్ణ యోగము, షష్ఠమమందున్న వారసత్వపు ఆస్తి లాభము, శత్రుజయము, వ్యవహార జయమును, సప్తమమందున్న కళత్రనష్టము, శరీర పీడయును, అష్టమమందున్న శత్రురోగ ఋణములును, నవమమందున్న భూ లాభము, ధనలాభము, కుటుంబ స్వల్పసౌఖ్యమును, దశమమందున్న పూర్ణయోగము, ధనలాభము ఏకాదశమందున్న ధనలాభము, అన్యాయార్జనమును, ద్వాదశ మందున్న యోగభంగము, పిత్రార్జిత నష్టమును రాహుదశలో సంభవించును.

9. కేతువు:- సింహలగ్నమై కేతువున్న కేతుదశలో బాల్యమందైన బాలా రిష్టము, ద్వితీయమందున్న శరీరపీడ, ధనవ్యయమును, తృతీయ మందున్న పూర్ణ యోగము, భూలాభమును, ధనలాభమును, చతుర్థమందున్న మాతృసౌఖ్యము, విద్య స్వల్పభూమి, వాహన సౌఖ్యమును, పంచమమందున్న సంతాన సౌఖ్యహీనము, సామాన్య యోగమును, షష్ఠమమందున్న యోగ భంగము, అష్టకష్టములును, సప్తమ మందున్న శరీరపీడ, కళత్ర సౌఖ్య హీనమును, అష్టమమందున్న యోగభంగము, కష్టములును, నవమమందన్న పూర్ణయోగము, ధనలాభము, భూలాభమును, దశమ మందున్న అనాచారము, స్వల్పయోగము, ఏకాదశమందున్న పూర్ణయోగము, పేరుప్రతిష్ట లును,ద్వాదశమందున్న తీర్థయాత్రలు,సత్కార్యములునుకేతుదశలో సంభవించును.

6. కన్యాది గ్రహదశాఫలములు

గురు శుక్రులు కన్యాలగ్నమున యే స్థానమందు కలసినను లేక పరివర్త నముగా నున్నను ఆ రెండు దశలు పూర్ణముగా యోగించును. గురుడును యీ గ్రహములతో కలసియున్న జాతకుడు మిక్కిలి విద్యా వంతుడును, దేశప్రఖ్యాతి గలవాడు నగును. రవిచంద్రులు కలసియున్న రవిదశ యోగించును. చంద్రదశ యోగించదు. రవికుజులు కలసియున్న షష్టాష్టమ వ్యయస్థానముల యందు విశేష యోగమును, మిగిలిన స్థానముల యందు సామాన్యయోగము నిచ్చెదరు. రవి బుధులు కలసియున్న రవిదశ పూర్తిగా యోగించును. బుధదశ సామాన్యముగా

యోగించును. రవిగురులు కలసియున్న రవిదశ మంచియోగమును గురుదశలో ధన వ్యయము గలుగును. రవిశుక్రులు కలసిన యెడల శుక్రదశలో యోగభంగమును రవి దశలో రాజయోగమును గలుగును. రవిశనులు కలసిన రెండుదశలు యోగించును. చంద్రకుజులు కలసిన కుజదశ సామాన్య యోగమును చంద్రదశలో మిక్కిలి కష్ట నష్టములును గలుగును. చంద్రబుధులు కలసిన యెడల రెండుదశలు బాగుగా యోగించును.

కన్యాలగ్నము నందు చంద్రగురులు కలసిన ఆయురారోగ్యములును పూర్ణముగా నుండును. రెండుదశలు యోగించును. చంద్రశుక్రులు కలసిన చంద్ర దశలో అఖండ రాజయోగమును, శుక్రదశలో సామాన్యయోగము గలుగును. చంద్రశనులు కలసిన రెండు దశలు సామాన్యయోగము నిచ్చును. కుజబుధులు కలసిన కుజదశలో రాజయోగమును బుధదశలో యోగభంగము గలుగును. కుజ గురులు కలసిన కుజదశలో విశేషయోగమును గురుదశలో యోగభంగము గలుగును. కుజశుక్రులు కలసిన కుజదశలో విశేషభాగ్యమును శుక్రదశలో కష్టములనుభవించును. కుజ శనులు కలసిన యోగభంగము గలుగును. రెండుదశలలో అవమానము గలుగును. బుధగురులు కలసిన రెండుదశలు యోగించును. జాతకుడు రూప లక్షణములు ఆయురారోగ్యములు గలవాడును, పండితుడును అగును. బుధశుక్రులు కలసిన అఖండ రాజయోగము నిచ్చును. రెండుదశలు పూర్తిగా యోగించును. బుధశనులు కలసిన శనిదశలో విశేషయోగమును బుధదశలో మధ్యమధ్య యోగ భంగము గలుగును. గురుశుక్రులు కలసిన రెండుదశలు గూడబాగుగా యోగించును. శుక్రదశ కంటె గురుదశ విశేషయోగము నిచ్చును. గురుశనులు గలసిన యెడల రెండు దశలు మిశ్రమఫలము నిచ్చును. శుక్రశనులు కలిసిన శనిదశ పూర్తిగా యోగించును. శుక్రదశ మిశ్రమఫలము నిచ్చును.

1. సూర్యుడు:- కన్యాలగ్నమై లగ్నమున రవియున్న రవిదశలో స్వల్పముగా యోగించుటయును, ద్వితీయ మందున్న అన్యాయార్జనము, దుర్వ్యయమును, తృతీయమందున్న స్వల్పయోగమును, చతుర్థ మందున్న మాతృపీడ, పిత్రార్జిత భూ నష్టమును, పంచమ మందున్న యేక పుత్ర సంతానము, పూర్ణయోగమును, షష్ఠమ మందున్న శత్రుఆస్తి లాభము, పూర్ణయోగమును, సప్తమ మందున్న కళత్రపీడ, ధన వ్యయమును; అష్టమ మందున్న మంచి సత్కారములు, ఖ్యాతియును, నవమ మందున్న పుత్ర విచారము, లోభత్వమును, దశమమందున్న తీర్థయాత్రలు పూర్ణ యోగమును, ఏకాదశమమందున్న అన్యాయార్జితము, మంచియోగమును; ద్వాదశమం దున్న దుష్కార్యములు, ధనవ్యయమును రవిదశయందు సంభవించును.

ఈ రవి సామాన్యముగా యే స్థానమునందైనను ఒంటరిగా యున్న సామాన్యయోగము నిచ్చును. ఇంకను ఏ స్థానము నందుండునో ఆ స్థానాధిపతి యొక్క ఫలమును, యేగ్రహముతో కలసియుండునో నాగ్రహము యొక్క ఫలము నిచ్చును.

2. చంద్రుడు:- కన్యాలగ్నమై లగ్నమున చంద్రుడున్న చంద్రదశలో పూర్ణ చంద్రుడైన విశేష ధనార్జనము, పేరుప్రతిష్టలు, రూపలక్షణములును, క్షీణ చంద్రుడైన స్వల్ప యోగమును; ద్వితీయమందున్న పూర్ణచంద్రుడైన విశేషధనార్జనము, మంచి

వాక్కును, క్షీణచంద్రుడైన సామాన్యయోగమును; తృతీయమందున్న పూర్ణచంద్రుడైన స్వల్పయోగము, క్షీణచంద్రుడైన యోగభంగమును; చతుర్థమందున్న పూర్ణచంద్రుడైన విద్యా భూధనలాభము, క్షీణచంద్రుడైని స్వల్పధనలాభమును; పంచమమందున్న పూర్ణచంద్రుడైన విశేష స్త్రీ సంతానము, సంపూర్ణయోగము, క్షీణచంద్రుడైన సల్ప ధనార్జనమును; షష్ఠమమందున్న పూర్ణచంద్రుడైన ఋణబాధయు, క్షీణచంద్రుడైన ఋణము గూడ చిక్కక పోవుటయును; సప్తమమందున్న పూర్ణచంద్రుడైన మంచి తీర్థయాత్రలు, పూర్ణయోగమును, క్షీణచంద్రుడైన సల్పయోగమును; అష్టమ మందున్న పూర్ణచంద్రుడైన బాల్యమందైన బాలారిష్టము, క్షీణచంద్రుడైన శరీర పీడయును, నవమమందున్న పూర్ణచంద్రుడైన ధనలాభమును; పూర్ణ యోగమును క్షీణ చంద్రుడైన స్వల్పయోగమును; దశమమందన్న పూర్ణ చంద్రుడైన మంచి సత్కర్మలును; క్షీణచంద్రుడైన అనాచార ప్రవర్తనమును; ఏకాదశమందున్న పూర్ణ చంద్రుడైన విశేష ధనలాభమును; క్షీణచంద్రుడైన అన్యాయార్జితమును; ద్వాదశ మందున్న పూర్ణచంద్రుడైన సత్కథా కాలక్షేపములును; క్షీణచంద్రుడైన దుర్జన సహ వాసమును చంద్రదశలో సంభవించును.

3. కుజుడు:- కన్యాలగ్నమై లగ్నమందు కుజుడున్న కుజదశలో శరీరపీడ, కష్టనష్టములును; ద్వితీయ మందున్న ధనహీనము, కళత్ర విచారమును; తృతీయ మందున్న భూలాభము, స్వల్ప యోగమును; చతుర్థ మందున్న మాతృసౌఖ్యము, విద్య, వాహనము యివి తక్కువగా నుండుటయును; పంచమ మందున్న సంతాన విచారము, పూర్ణ ఆయుర్దాయమును; షష్ఠమమందున్న శత్రుజయము, పూర్ణ యోగమును, సప్తమ మందన్న కళత్రవిచారము, ఒకప్పుడు మారకమును, అష్టమ మందున్న అష్టకష్టములును, నవమమందున్న పితృవిచారమును, దశమమందున్న ఆచార విహీనము, నీచవృత్తి వలన జీవనమును, ఏకాదశమందున్న విశేష సోదర నష్టము, స్వల్పకుటుంబమును, ద్వాదశమందున్న అంగవిహీనము, శతృరోగ ఋణములును, పాపగ్రహములతో కలసియున్న కఠినశిక్ష, అపఖ్యాతి మొదలగులవి కుజదశలో సంభవించును. ఈ కన్యాలగ్నమునకు కుజు డెక్కుడున్నను యోగింపడు.

4. బుధుడు:- కన్యాలగ్నమై లగ్నమందు బుధుడున్న బుధదశలో పూర్ణ యోగము; భూలాభము, ధనలాభము, విశేషఖ్యాతియును, ద్వితీయ మందున్న పూర్ణ యోగము; ధనము, వాచాలత్వమును; తృతీయమందున్న సోదరనష్టమును, చతుర్థ మందున్న విద్య; భూలాభము, మాతృసౌఖ్యము; గృహములును, పంచమమందున్న స్వల్ప పుత్రలాభము, ధనలాభమును, షష్ఠమ మందున్న వ్యవహార చిక్కులు, కష్ట నష్టములును, సప్తమ మందున్న యోగభంగము, స్వల్ప ఆయుర్భాగ్యములును, అష్టమ మందున్న యోగ హీనము, పిత్రార్జిత వ్యయమును, నవమ మందున్న విశేష భాగ్యమును, దశమ మందున్న న్యాయవృత్తివలన జీవనము, ఆచారమును, ఏకాదశ మందున్న విశేష ధనమును, ద్వాదశమందున్న ఋణవృద్ధియును బుధదశలో గలుగును.

5. గురుడు:- కన్యాలగ్నమై లగ్నమందు గురుడున్న గురుదశలో పూర్ణ యోగము, ఆయుర్భాగ్యములును, ద్వితీయమందున్న ఆదియందు యోగమును అంతమున మారకమును, తృతీయమందున్న యోగహీనము, బాల్యదశయందు బాలా

రిష్ట దోషమును, చతుర్థమందున్న మాతృసౌఖ్యము, వాహనసౌఖ్యము, విశేష భూలాభమును, పంచమమందున్న అష్టకష్టములును, షష్టమమందున్న యోగహీనము, పిత్రార్జిత వ్యయమును, సప్తమమందున్న సుకళత్రము, కళత్రపీడయును, అష్టమ మందున్న యోగహీనము, కుటుంబ వృద్ధి, దరిద్రమును, నవమమందున్న విశేష పిత్రార్జితము, స్వార్జితముః పితృ దీర్ఘాయుష్యమును, దశమమందున్న మంచికర్మలు, పేరు ప్రతిష్టలును, ఏకాదశ మందున్న విశేషభాగ్యమును, ద్వాదశమందున్న యోగ హీనమును గురుదశలో సంభవించును.

6. శుక్రుడు:- కన్యాలగ్నమై లగ్నమందు శుక్రుడున్న శుక్రదశలో నీచభంగ రాజ యోగము గలిగిన యోగించుటయు, ద్వితీయ మందున్న ధనము, వాచాలత్వము, కుటుంబవృద్ధియును, తృతీయమందున్న సామాన్య యోగమును చతుర్థ మందున్న విశేష భూలాభమును, విద్యయును, పంచమ మందున్న విశేష భాగ్యము, పూర్ణయోగము, మంచి సంతానమును, షష్ట మమందున్న యోగహీనము, ఋణమును, సప్తమమందున్న భూలాభము, భాగ్యలాభమును, అష్టమమందున్న యోగహీనము, కుటుంబవృద్ధి, దారి ద్రమును, నవమమందున్న విశేష పిత్రార్జితము, స్వార్జితము, భాగ్య లాభమును; దశమ మందున్న రాజయోగము, మంచి సత్కార్య ములు విశేష ఖ్యాతియును, ఏకాదశమందున్న న్యాయార్జితమును, ద్వాదశ మందున్న యోగ హీనము, ధనవ్యయమును శుక్రదశయందు గలుగును.

7. శని:- కన్యాలగ్నమై లగ్నమందు శనియున్న శనిదశలో సమాన యోగము, శరీరపీడ, శతృవృద్ధియును; ద్వితీయమందున్న పూర్ణయోగము, సంతాన విచారమును; తృతీయమందున్న విశేష భాగ్యమును; చతర్థమందున్న యోగ హీనము, సామాన్య విద్య; పిత్రార్జిత వ్యయమును, పంచమమందున్న పూర్ణయోగము, పుత్ర సంతాన హీనము, స్త్రీ సంతాన సౌఖ్యమును; షష్టమమందున్న యోగహీనము, శతృ రోగ ఋణములును; సప్తమమందున్న కళత్ర విచారమును, అష్టమమందున్న యోగహీనము, కష్టనష్టములును; నవమమందున్న పితృసౌఖ్యహీనము, స్వార్జితము వలన భాగ్యలాభము; దశమమందున్న స్వల్పయోగము, దురాచారము, సేవకావృత్తి వలన జీవనమును; ఏకాదశమందున్న పూర్ణయోగము; విశేష భాగ్యమును; ద్వాదశ మందున్న యోగహీనము, దుష్ప్రవర్తనము దుర్వ్యయమును, శనిదశ యందు గలుగును.

8. రాహువు:- కన్యాలగ్నమై లగ్నమందు రాహువున్న రాహుదశలో యోగము, విశేషధనము, ద్వితీయమందున్న యోగహీనము, యెల్లప్పుడు ధన బాధయును; తృతీయమందున్న పూర్ణయోగము, అన్యాయార్జితము, నీచ వృత్తి వలన జీవనమును; చతుర్థమందున్న యోగహీనము మాతృవిచారము లేక పితృ విచారమును; పంచమ మందున్న యోగము, సంతాన నష్టమును, షష్టమ మందున్న శతృ లేక జ్ఞాతుల ఆస్తిలాభమును; సప్తమ మందున్న యోగము, కళత్రపీడ, శరీర పీడయు, అష్టమ మందున్న గర్వదరిద్రము, అష్ట కష్టములును; నవమమందున్న పూర్ణయోగము, పితృకర్మ, దశమ మందున్న సామాన్య యోగము, తీర్థయాత్రలును, ఏకాదశ మందున్న తీర్థయాత్రలు, సామాన్య యోగమును, ద్వాదశమందున్న విశేష వ్యయము, పిత్రార్జిత స్వార్జిత ధనవ్యయమును రాహుదశలో సంభవించును.

9. కేతువు:- కన్యాలగ్నమై లగ్నమున కేతువున్న కేతుదశలో బాల్యమందైన బాలారిష్టము, యోగహీనమును, ద్వితీయమందున్న దరిద్ర బాధయును, తృతీయ మందున్న పూర్ణయోగము, విశేష భూలాభమును, చతుర్ధ మందున్న మాతృపీడ, విద్యా విఘ్నము, భూవ్యయమును పంచమమందున్న పుత్రసంతాన నష్టము, స్త్రీ సంతాన సౌఖ్యమును, షష్టమమందున్న విశేష భూలాభము, ధనలాభమును, సప్తమ మందున్న వికట కళత్రము పీడయును, అష్టమమందున్న శత్రురోగ ఋణములును, నవమ మందున్న పితృపీడ, పూర్ణయోగమును, దశమమందున్న దేవబ్రాహ్మణ, భక్తి, సత్కార్యములును, ఏకాదశమందున్న విశేష భూలాభము, ధనలాభమును, ద్వాదశమందున్న పారమార్థిక. చింత, ధనవ్యయమును కేతుదశలో సంభవించును.

7. తులాది గ్రహదశా ఫలములు

బుధచంద్రులు .లిరువురు తులాలగ్నమునందు కలసియున్నను, నొకరి స్థానమున మరియొకరున్నను లేక నొకరి నొకరు వీక్షించుచున్నను రెండుదశలు బాగుగా యోగించును. రవిచంద్రులు కలసియున్న రవికి పూర్ణయోగమును, చంద్రునకు స్వల్పయోగము గలుగును. రవికుజులు కలసిన మిక్కిలి ధన లాభమును; రవి కుజులతో చంద్రుడు కలసియున్న పూర్ణముగా ధనము నిలువ యుండును. రవిబుధలు కలసిన రవిదశలో విశేష భాగ్యమును, బుధదశ మధ్యమధ్య సుయోగము గలుగును. రవిగురులు కలసి యున్న గురుదశయందు స్వల్పయోగము రవి దశయందు ఋణము, పిత్రార్జిత స్వార్జిత వ్యయము సంభవించును. రవి శుక్రులు కలసియున్న రెండుదశలలో యోగభంగము గలుగును. రవిశనులు గలసిన శని దశయందు సామాన్యయోగమును, రవిదశయందు పూర్ణయోగము గలుగును. చంద్రకుజులు కలసిన రెండు దశలయందు భూలాభమును, చంద్రబుధులు కలసిన వాహన ముద్రాధికార సౌఖ్యమును గలుగును. చంద్రగురులు కలసిన చంద్రదశ యందు యోగమును గురుదశయందు ఉద్యోగము, సత్కీర్తి సంపద గలుగును. చంద్ర శుక్రులు కలసిన శుక్రదశలో పూర్ణయోగమును చంద్రదశ యోగభంగము గలుగును చంద్రశనులు కలసిన రెండు దశలయందు అఖండయోగము గలుగును.

కుజబుధులు కలసిన రెండు దశలలో భాగ్యలాభమును, కుజగురులు కలసిన ఋణము వలన భూసంపాదన గలుగును. కుజశుక్రులు కలసిన శుక్రదశ యోగించును. కుజదశయందు యోగభంగము గలుగును. కుజశనులు గలసియున్న రెండుదశల యందు విశేష భూలాభము గలుగును. బుధగురులు కలసిన బుధదశలో యోగభంగము, గురుదశలో జ్ఞాతులవల్ల భూధనము లభించును బుధశుక్రులు కలసిన శుక్రదశయందు పూర్ణయోగమును, బుధదశయందు మధ్యమధ్య యోగ భంగము, గలుగును బుధశనులు గలసిన రెండుదశలలోను విశేషభాగ్యము గలుగును. గురు శుక్రులు కలసిన శత్రురోగ ఋణములు గలుగును. గురుశనులు కలసిన గురుదశ యందు సుయోగమును, శనిదశయందు యోగభంగము గలుగును. శుక్ర శనులు గలసిన శనిదశ యోగించును. శుక్రదశలో విశేష సంపాదన గలుగును. గురుశుక్రులు కలసియున్నను, విడిగానున్నను పాపఫలమునే యిచ్చెదరు. మిగిలిన చంద్ర, బుధ, కుజ, శనులు జంటగా యున్నను, విడిగా నున్నను శుభఫలమునే యిచ్చెదరు.

1. సూర్యుడు:- తులా లగ్నమై లగ్నమందు రవియున్న రవి దశలో నీచ భంగము. రాజయోగము లేనియెడల విశేష కష్టములును; ద్వితీయమందున్న ధన లాభము. ధనక్షయమును; తృతీయమందున్న విశేష భాగ్యమును; చతుర్థమందున్న మాతృపీడ. స్వల్పయోగమును. పంచమ మందున్న భాగ్యభోగమును;షష్టమమందున్న స్వల్పయోగమును; సప్తమ మందు పూర్ణయోగమును. అష్టమమందు యోగభంగము. ధనహీనమును. నవమమందు విశేష భాగ్యమును; దశమమందు మంచి తీర్థయాత్ర లును; ఏకాదశమ మందున్న పూర్ణఆయుర్భాగ్యములును; ద్వాదశ మందున్న బాల్యమైన బాలారిష్టము. పిత్రార్థిత నష్టము. శరీరపీడ సంభవించును.

2. చంద్రుడు:- తులా లగ్నమై లగ్నమందు చంద్రుడున్న చంద్రదశలో అఖండ రాజయోగమును. పేరు ప్రతిష్టలును; ద్వితీయ మందున్న సుయోగమును; తృతీయమందున్న సామాన్య యోగము; చతుర్థ మందున్న విద్య. భూలాభము. మాతృ సౌఖ్యమును; పంచమమందున్న మంచిసంతానము. రాజయోగమును; షష్టమ మందున్న ఋణము విశేషమును; సప్తమమందున్న సుకళత్రము. కళత్రము వల్ల ధన లాభమును. అష్టమమందున్న బాలారిష్టము. అఖండ యోగమును; నవమ మందున్న మంచి తీర్థయాత్రులును; ఏకాదశమమందున్న ధనలాభము. న్యాయా ర్జనమును; ద్వాదశమందున్న యోగభంగము. సత్కార్యముల వల్ల ధనవ్యయము సంభవించును. తులాలగ్నమునకు పూర్ణచంద్రుడై కేంద్ర కోణముల యందున్న అఖండ యోగమును. క్షీణచంద్రుడైన సామాన్యయోగము గలుగును.

3. కుజుడు:- తులాలగ్నమై లగ్నమందు కుజుడున్న కుజదశలో యోగము. శరీరపీడ. మేహతత్వమును; ద్వితీయమందున్న ద్వికళత్రము లేక ఉత్తరాయుర్దా యమునందు నిర్ధారయోగమును తృతీయమందున్న సామాన్య యోగమును చతుర్థ మందున్న అఖండయోగము. భూధనలాభమును; పంచమ మందున్న సంతాన నష్టము. అఖండయోగమును; షష్టమమందున్న సామాన్య యోగమును; సప్తమ మందున్న కళత్ర విచారము. భూలాభము; అష్టమ మందున్న సంతాన విచారము. కళత్ర విచారమును; నవమమందున్న పితృపీడ. స్వల్పయోగమును; దశమమందున్న నీచ వృత్తి వలన జీవనము. వ్యవసాయము వలన నష్టమును ఏకాదశమందున్న పూర్ణయోగము. భూధనలాభమును; ద్వాదశమందున్న కళత్ర విచారమును కుజదశలో సంభవించును.

4. బుధుడు:- తులాలగ్నమై లగ్నమందు బుధుడున్న బుధదశలో విశేష భాగ్యమును. ద్వితీయమందున్న విశేష ధనలాభమును; తృతీయమందున్న సామాన్య యోగము. పిత్రార్జిత నష్టమును; చతుర్థమందున్న ప్రాసాద సౌఖ్యము. విశేష భాగ్యమును; పంచమమందున్న యోగ్యమైన సంతానము. అఖండయోగమును; షష్టమమందున్న యోగభంగము. శత్రువులు. పిత్రార్జిత నష్టమును; సప్తమమందున్న సుకళత్రము. కళత్ర భూలాభము. పూర్ణయోగమును; అష్టమమందున్న యోగ భంగము. పిత్రార్జిత స్వార్జిత ధననష్టము. దరిద్రమును; నవమ మందన్న విశేష భాగ్యమును; దశమమందున్న యజ్ఞయాగాధి క్రతువులు. పేరుప్రతిష్టలును. ఏకాదశ

మందున్న విశేషధనము, న్యాయార్జితమును; ద్వాదశ మందున్న యోగభంగము, సత్కార్యముల వలన ధనవ్యయము బుధదశలో సంభవించును.

5. గురుడు:- తులాలగ్నమై లగ్నమందు గురుడున్న గురుదశలో శరీరపీడ, శత్రువృద్ధి యును; ద్వితీయ మందున్న యోగభంగము, మధ్యమధ్య, శరీరపీడ, ఋణమును, తృతీయమందున్న సోదరసోదరీ సౌఖ్యము, పూర్వ ఖండమున యోగము, ఉత్తరఖండమున యోగభంగమును; చతుర్థమందున్న స్వల్పయోగము, శత్రువృద్ధి, తుదిజయము, స్వల్ప భూలాభము, పంచమ మందున్న సంతాననష్టము, సామాన్య యోగమును; షష్ఠమమందున్న శత్రురోగ ఋణములు, సప్తమమందున్న కళత్రపీడ, మధ్యమధ్య శరీర పీడయును; అష్టమమందున్న విశేష కుటుంబము, దారిద్ర్యమును; నవమమందున్న స్వల్పయోగము, శత్రువులు లేక జ్ఞాతుల వలన ఆస్తిలాభమును; దశమమందున్న డాంబిక ఆచారము, తీర్థయాత్రలు, శత్రురోగ ఋణములును; ఏకాదశ మందున్న అన్యాయ ధనార్జనము, ఋణము వలన భూ లాభమును ద్వాదశ మందున్న యోగభంగము, ధనవ్యయమును సంభవించును.

6. శుక్రుడు:- తులాలగ్నమై లగ్నమందు శుక్రుడున్న శుక్రదశలో స్వర్ణ యోగము, పేరుప్రతిష్టలును; ద్వితీయమందున్న ధనలాభము, ధన వ్యయమును; తృతీయమందున్న యోగభంగము, విశేష ధనవ్యయమును; చతుర్థమందున్న స్వల్ప విద్య, సామాన్య భూపతియును; పంచమమందున్న పూర్వఖండమున పూర్ణయోగము, ఉత్తర ఖండమున సామాన్య యోగమును; షష్టమున బాల్యమందు బాలారిష్టమును; సప్తమమందున్న శరీరపీడ, సామాన్య యోగమును; అష్టమమందున్న యోగభంగము; సత్కార్యముల వలన ధనవ్యయమును; నవమమందున్న మిశ్రమఫలము; దశమ మందున్న ఖ్యాతి, వ్యవసాయమువల్ల జీవనమును; ఏకాదశమందున్న విశేష ధనార్జన ము, అన్యాయార్జనమును; ద్వాదశమందున్న సామాన్య యోగము, సత్కార్యముల వల్ల ధనవ్యయము శుక్రదశలో సంభవించును.

7. శని:- తులాలగ్నమై లగ్నమందు శనియున్న శనిదశలో మందమతియు, పేరుప్రతిష్టలును; ద్వితీయ మందున్న ధనార్జనము, ధన వ్యయమును; తృతీయ మందున్న సామాన్యయోగము, కనిష్టసోదర నష్టమును; చతుర్థమందున్న విశేష భూమి యు, సంపూర్ణ ఆయురార్యోగ్యములును; పంచమమందున్న అఖండయోగము, స్త్రీ సంతానమును, షష్టమమందున్న విశేషయోగము, తీర్థయాత్రలకు ధనవ్యయమును, సప్తమమందున్న సామాన్య యోగము, సంతాన విచారము, కళత్రవిచారము; అష్టమ మందున్న యోగహీనము, పిత్రార్జిత నష్టము; నవమమందున్న సుయోగము, పితృసౌఖ్య హీనమును; దశమమందున్న పూర్ణయోగము, వాహన ముద్రాధికారమును; ఏకాదశమమందున్న అఖండయోగము, ధనలాభమును; ద్వాదశమందున్న యోగ భంగము, దుర్వినియోగము ధనవ్యయము శనిదశలో సంభవించును.

8. రాహువు:- తులాలగ్నమై లగ్నమందు రాహువున్న రాహుదశలో యోగభంగము, శరీరపీడయును, ద్వితీయమందున్న ధననష్టము, సంతాన విచారము, కళత్ర పీడయును; తృతీయమందున్న పూర్ణయోగము, భూధన లాభమును చతుర్థ

మందున్న యోగభంగము. విద్యావిఘ్నము. పిత్రార్జిత వ్యయమును; పంచమ మందున్న సంతాన నష్టము. సుయోగమును; షష్టమ మందున్న శత్రుజయము. భూలాభము; సప్తమమందున్న యోగభంగము. మధ్యమధ్య కళత్రపీడ. శరీరపీడయును; అష్టమమందున్న యోగభంగము. దరిద్రము. కష్టములును; నవమమందున్న సుయోగము. పితృపీడయును; దశమమందున్న తీర్థయాత్రలు. సుయోగమును. ఏకాదశమందున్న అఖండయోగము. భూలాభమును; ద్వాదశమంధున్న యోగభంగము. దుర్జన సాంగత్యము. విశేష ధనవ్యయమును రాహుదశ యందు సంభవించును.

9. కేతువు:- తులాలగ్నమై లగ్నమందు కేతుయున్న కేతుదశ యందు బాలారిష్టము. యోగభంగమును; ద్వితీయమందున్న యోగభంగము ధన హీనము. సంతాన హీనమును; తృతీయమందున్న భూధనలాభమును; చతుర్థ మందున్న మాతృ విచారము. విద్యావిఘ్నము. స్వల్పభూమియును; పంచమమందున్న స్త్రీ సంతాన నష్ఠము; షష్టమమందున్న పూర్ణయోగము. శత్రుఆస్తిలాభము. విశేష ధన లాభమును; సప్తమమందున్న యోగభంగము. కళత్రపీడ. శరీరపీడయును; అష్టమ మందున్న యోగభంగము. కష్టములును నవమమందున్న పితృపీడ. సుయోగమును; దశమమందున్న సామాన్య యోగము. మంచి తీర్థయాత్రలును: ఏకాదశమందున్న పూర్ణయోగము. ధనలాభమును; ద్వాదశమందున్న పారమార్థికచింత. సద్వ్యయమును కేతుదశ యందు సంభవించును. తులా లగ్నమందు కేతువు తృతీయ షష్టమ స్థానముల యందు బాగుగా యోగించును.

8. వృశ్చికాది గ్రహదశా ఫలములు

వృశ్చిక లగ్నములకు రవిచంద్రులిరువురు రాజయోగము నిచ్చును. ఈ రెండు గ్రహములు కేంద్రకోణముల యందెక్కడ కలసినను యోగజాతక మగును. రవి కుజులు. రవిబుధులు. రవిగురులు రవిశుక్రులు. రవిశనులు కలసినప్పుడు రెండు దశలును యోగించును. కుజదశలో విశేషభూమి. ధనమును. బుధదశలో మిక్కిలి ధనమును. శనిదశలో విశేష భూమియును లభించును. చంద్రకుజులు. చంద్రగురులు. చంద్ర శుక్రులు కలసినప్పుడు పూర్తియోగమును. చంద్ర బుధులు కలసిన చంద్రదశ సామాన్యముగాను. బుధదశ బాగుగా యోగించును. చంద్రశనులు కలసినప్పుడు శనిదశ పూర్తిగాను చంద్రదశ సామాన్యముగా యోగించును. కుజ బుధులు. కుజశుక్రులు కలసిన కళత్ర పీడయును. కుజశనులు కలసినప్పుడు శరీర రోగమును గలుగును. కుజగురులు కలసిన రెండు దశలు పూర్తిగా యోగించును.

బుధగురులు కలసిన బుధదశ విశేషముగా యోగించును. గురుదశలో యోగభంగము గలుగును. బుధశుక్రుల్ను కలసిన బుధదశలో సామాన్యముగా యోగించును. శుక్రదశ స్వల్పముగా యోగించును. బుధశనులు కలసిన శనిదశ యోగించదు. బుధదశ స్వల్పముగా యోగించును. గురుశుక్రులు కలసిన శుక్రదశ బాగుగా యోగించును. విశేష ధనలాభము గలుగును. గురుదశ సామాన్యముగా యోగించును. గురుశనులు కలసిన శనిదశ విశేషముగా యోగించును. శుక్రదశ సామాన్యముగా యోగించును. వృశ్చిక లగ్నమునకు రవి. చంద్ర. కుజ. గురులలో యే జంటగ్రహములు కలసినను విశేష రాజయోగము నిచ్చును.

1. సూర్యుడు:- వృశ్చిక లగ్నమై లగ్నమందు రవియున్న రవిదశ యందు అఖండయోగము, ధనలాభమును, ద్వితీయ మందున్న ధనలాభము, ధనవ్యయమును; తృతీయమందున్న సామాన్య యోగమును; చతుర్థమందున్న వాహన ముద్రాధికారము; పంచమమందున్న స్వల్ప సంతాననష్టము, అఖండయోగమును; షష్ఠమమందున్న అఖండయోగమును; సప్తమమందున్న సుయోగము, కళత్రము వలన ఆస్తి లాభమును, అష్టమమందున్న పిత్రార్జిత నష్టము, యోగభంగమును, నవమ మందున్న యోగభంగము, పిత్రార్జిత నష్టమును రవిదశ యందు గలుగును. కేంద్ర కోణముల యందు రవి విశేష యోగము నిచ్చును.

2. చంద్రుడు:- వృశ్చిక లగ్నమై లగ్నమందు చంద్రుడున్న చంద్రదశలో నీచ భంగమైనచో సంపూర్ణయోగమును, ద్వితీయమందున్న పూర్ణచంద్రుడైన విశేష ధనలాభము, క్షీణచంద్రుడైన స్వల్పయోగమును; తృతీయమందున్న పూర్ణచంద్రుడైన స్వల్పముగా యోగించును, క్షీణచంద్రుడైన యోగభంగము గలుగును. చతుర్థ మందు చంద్రుడున్న చంద్రదశ యందు పూర్ణచంద్రుడైన పండితుడును విశేష భూలాభము, వాహనసౌఖ్యమును, క్షీణచంద్రుడైన స్వల్పయోగమును, పంచమ మందున్న పూర్ణచంద్రుడైన అదృష్ట సంతానము, పూర్ణయోగమును, షష్ఠమమందున్న పూర్ణ చంద్రుడైన స్వల్పయోగము, క్షీణచంద్రుడైన శత్రురోగ ఋణములును, సప్తమ మందున్న పూర్ణచంద్రుడైన మిక్కిలి రాజయోగము, విశేషభాగ్యమును; అష్టమ మందున్న పూర్ణచంద్రుడైన స్వల్పయోగము, క్షీణచంద్రుడైన విశేష శరీరపీడయును, నవమమందున్న పూర్ణచంద్రుడైన భాగ్యలాభము, విశేష ఖ్యాతి, క్షీణచంద్రుడైన స్వల్పయోగమును, దశమ మందున్న పూర్ణచంద్రుడైన ఆచారము, తీర్థయాత్రలు, భాగ్యలాభము, క్షీణచంద్రుడైన స్వల్పయోగమును; ఏకాదశ మందున్న పూర్ణ చంద్రుడైన భాగ్యలాభము; క్షీణచంద్రుడైన అన్యాయార్జితమును, ద్వాదశమందున్న పూర్ణ చంద్రుడైన మంచి సత్కార్యములు, విశేష ఖ్యాతియును, క్షీణ చంద్రుడైన అన్యాయముగా ధనవ్యయమును చంద్ర దశ యందు గలుగును. వృశ్చిక లగ్నమునకు పూర్ణచంద్రుడు కేంద్రకోణముల యందున్న రాజయోగము నిచ్చును.

3. కుజుడు:- వృశ్చికలగ్నమై లగ్నమందు కుజున్న కుజదశ యందు ద్వికళత్ర యోగము లేక పరస్త్రీ సౌఖ్యమును, ద్వితీయమందున్న ధన వ్యయము; మధ్యమధ్య శరీరపీడయును, తృతీయమందున్న స్వల్పయోగము, సోదరి యొక్క ఆస్తి లాభమును; చతుర్థమందున్న భూలాభము, స్వల్ప ఋణమును, పంచమ మందున్న సంతాననష్టము, పూర్ణయోగమును; షష్టమ మందున్న శత్రురోగ ఋణములును, సప్తమమందున్న జారత్వము స్వల్పయోగమును; అష్టమమందున్న కళత్రపీడయు, సంతాన విచారమును, నవమమందున్న స్వల్పయోగమును, దశమ మందున్న వ్యవసాయము వల్ల గౌరవ జీవనము, భూలాభమును; ఏకాదశ మందున్న అన్యాయార్జనము, ధన లాభమును; ద్వాదశమందున్న పిత్రార్జిత వ్యయమును కుజ దశయందు గలుగును.

4. బుధుడు:- వృశ్చికలగ్నమై లగ్నమందు బుధుడున్న బుధదశలో శరీరా యాసము. ద్వితీయమందున్న విశేష శరీరపీడ. ఋణబాధ. కష్టములును. తృతీయ మందున్న స్వల్పయోగము. శత్రు ఆస్తిలాభమును. చతుర్థమందున్న భూ లాభము. భూనష్టమును. పంచమమందున సంతాన సౌఖ్యహీనము. స్వల్ప పుత్రికా సంతాన లాభమును; షష్టమమందున్న సుయోగము. భూధనలాభము. పరఆస్తి లాభమును; సప్తమమందున్న కళత్ర పీడయును; అష్టమమందున్న పూర్వఖండమున సుయోగము. ఉత్తర ఖండమున యోగభంగమును; నవమమందున్న స్వల్పధన లాభమును; దశమ మందున్న ఆచారమును; ఏకాదశ మందున్న ధనార్జనమును; ద్వాదశ మందున్న యోగభంగము. ధనవ్యయమును బుధదశలో సంభవించును.

5. గురుడు:- వృశ్చిక లగ్నమై లగ్నమందు గురుడున్న గురుదశలో పూర్ణ యోగమును. ధనలాభము. విద్య దేశ ప్రఖ్యాతియును; ద్వితీయమందున్న ధన లాభము. సభాపూజ్యుడుగను; తృతీయమందున్న యోగభంగము. దరిద్రమును; చతుర్థ మందున్న విద్య. భూలాభము. మాతృసౌఖ్యమును; పంచమ మందున్న కుటుంబ వృద్ధి. ధనలాభము. పూర్ణయోగమును; షష్టమమందున్న యోగహీనము. హెచ్చు సంతానము. ఋణమును; సప్తమమందున్న సుకళత్రము. కళత్ర సంబంధమున ఆస్తి లాభము; అష్టమ మందున్న యోగ హీనము. ధనహీనమును; నవమమందున్న విశేష భాగ్యమును; దశమ మందున్న సదాచార ప్రవర్తన. విశేష ఖ్యాతియును; ఏకాదశ మందున్న ధన లాభము. శత్రు ఆస్తిలాభమును; ద్వాదశమందున్న మంచి సత్కార్యములు. ఋణబాధ గురుదశ యందు సంభవించును.

6. శుక్రుడు:- వృశ్చిక లగ్నమై లగ్నమందు శుక్రుడున్న శుక్రదశ యందు జారత్వమును; ద్వితీయమందున్న శరీరపీడ. కుటుంబవృద్ధియును; తృతీయమందున్న భాగ్యసోదరీణులును; చతుర్థమందున్న శాస్త్రపాండిత్యము. రాజపూజ్యమును. పంచమ మందున్న పూర్ణయోగము. కళత్రము వల్ల భాగ్య లాభమును; షష్టమమందున్న కళత్రపీడ. యోగహీనమును; సప్తమ మందున్న సుకళత్రమును. అష్టమమందున్న ధనవ్యయమును. నవమ మందున్న విశేష భాగ్యమును; దశమమందున్న ఆచారము. పేరుప్రతిష్టలును; ఏకాదశమందున్న యోగభంగము. ధనవ్యయము. కళత్ర విచారము ను; ద్వాదశ మందున్న పూర్ణయోగము. మంచి సత్కార్యములు. విశేషఖ్యాతి శుక్రదశ యందు గలుగును.

7. శని:- వృశ్చిక లగ్నమై లగ్నమందు శనియున్న శనిదశయందు కష్ట జీవనమును; ద్వితీయమందున్న సంతాన విచారము. ధనవ్యయము. నేత్ర హానియును తృతీయమందన్న ధనలాభము. ధనవ్యయమును; చతుర్థమందున్న మాతృసౌఖ్యము. విద్య. భూమియును; పంచమ మందున్న పూర్ణయోగము. ధన లాభము. సంతాన విచారమును. షష్టమందున్న యోగ హీనము. బహుకష్టములును; సప్తమమందున్న ద్వికళత్రమును అష్టమ మందున్న యోగహీనము. పిత్రార్జిత స్వార్జిత నష్టమును; నవమ మందున్న స్వల్పాచారమును. ఏకాదశ మందున్న పూర్ణ

యోగము, ఖ్యాతి, పూర్ణ ఆయుర్భాయమును, ద్వాదశమందున్న ధనవ్యయమును శని దశయందు గలుగును.

8. రాహువు :- వృశ్చిక లగ్నమై లగ్నమందు రాహువున్న రాహుదశలో యోగహీనము, నామరూప విహీనమును, ద్వితీయమందున్న ధనార్జనమును, తృతీయ మందున్న విశేష భాగ్యమును, చతుర్థమందున్న మాతృపీడ, విద్యావిఘ్నము ఋణమును, పంచమమందున్న స్వల్పయోగము, సంతాన నష్టమును, షష్ఠమ మందున్న జ్ఞాతుల ఆస్తి లాభమును సప్తమమందున్న విశేష ధనము, కళత్ర విచారమును, అష్టమమందున్న బహుకష్టములు, యోగ హీనమును, నవమమందున్న భూ లాభమును, దశమమందున్న ధనార్జనము, ధనలాభమును; ఏకాదశమందున్న విశేష భాగ్యము, బహు ఖ్యాతియును; ద్వాదశమందున్న దుర్జన సహవాసమును రాహు దశయందు సంభవించును.

9. కేతువు :- వృశ్చిక లగ్నమై లగ్నమందు కేతువున్న కేతుదశలో యోగ భంగము, కష్టములును, ద్వితీయమందున్న ధనవ్యయము, శరీరపీడ, యోగ హీనమును, తృతీయమందున్న ధనవ్యయము, శరీరపీడ, యోగహీనమును, తృతీయ మందున్న విశేషభూమి, ధనలాభమును, చతుర్థమందున్న పిత్రార్జిత నష్టమును; పంచమమందున్న స్వల్పయోగము, సంతాన సౌఖ్యమును; షష్ఠమ మందున్న విశేష భాగ్యమును, సప్తమ మందున్న కళత్ర విచారము, కళత్ర సుఖహీనమును, అష్టమ మందున్న యోగభంగము, శత్రురోగ ఋణములును, నవమ మందున్న పితృసౌఖ్య హీనము, స్వల్పయోగమును, దశమ మందున్న మిశ్రమ ఫలమును, ఏకాదశ మందున్న విశేష ధనార్జనము, పూర్ణయోగమును, ద్వాదశమందున్న యోగహీనము, పారమార్థికచింత, విశేష ధనవ్యయమును కేతుదశలో సంభవించును.

9. ధనురాది గ్రహదశా ఫలములు

గురుకుజ రవిబుధులు ధనుర్లగ్నమునకు యోగకారకులు, వీరిలో రవిబుధులు మిక్కిలి యోగకారకులు, రవి బుధులు భాగ్యరాజ్యాధి పతులగుటచే కేంద్రకోణముల యందు కలసియున్న ముద్రాధికారము గలుగును, షష్టాష్టమ వ్యయము లందున్న ఆయురారోగ్యములు మాత్ర ముండును. వీరు తులయందుగాని మీనమందుగాని యున్న మొదట రాజయోగము పిమ్మట యోగభంగము గలుగును. లగ్నాధిపతియగు గురుడు పాపగ్రహ సంబంధముగాని వీక్షణముగాని లేక యుండి కేంద్రకోణముల యందున్న సంపూర్ణ ఆయురారోగ్యములు గలుగును. రవిచంద్రులు కలసియున్న చంద్రదశ కొంతవరకు యోగించును. రవిదశలో శత్రురోగ ఋణములు గలుగును. రవికుజులు కలసియున్న రెండుదశలు యోగించును. రవిగురులు కలసి యున్న రాజయోగము గలుగును. రవి శుక్రులు కలసిన శుక్రదశ యోగించును. రవి దశలో పిత్రారిష్టము గలుగును. చంద్రకుజులు కలసిన చంద్రదశ యోగించును. మాతారిష్టము గలుగును. కుజదశ యోగించదు. చంద్రబుధులు కలసిన చంద్రదశ యోగించును. బుధదశ చిక్కులు గలిగించును. చంద్రగురులు కలసియున్న చంద్ర దశ యోగించును. గురుదశలో కష్టములు రోగము గలుగును. చంద్ర శుక్రులు కలసిన రాజయోగము గలుగును. వీరు వృషభ, కర్కాటకము నందు కలసిన

విపరీత రాజయోగము గలుగును. మిగిలిన స్థానములందు కలసిన మధ్యమధ్య యోగ భంగములు గలుగును. చంద్రశనులు కలసిన రెండుదశలు యోగ భంగములు గలిగి కష్టములు మారకములు గలుగును.

కుజశనులు కలసిన రెండుదశలు యోగించును. విశేష భూలాభము. స్వల్ప ఆచారము. కళత్రరోగము గలుగును. కుజగురులు కలసిన రెండుదశలు యోగించును. విశేష సంతానము భూమి గలుగును. కుజశుక్రులు కలసిన భూ లాభము. ఋణములు గలుగును. లగ్నమున కుజశుక్రులు గలసియున్న కళత్ర రోగము. స్త్రీసంతానము హెచ్చుగానుండును. శుక్రదశ స్వల్పయోగమును; కుజదశ యోగభంగము గలుగును. కుజశనులు కలసిన సంతాన విచారము. సామాన్య యోగము గలుగును. వీరు వ్యయస్థానమందు కలసిన కారాగృహ ప్రాప్తి గలుగును. బుధగురులు కలసిన పండితుడును ప్రఖ్యాతి గలవాడగును. రెండుదశలు యోగించును. బుధశుక్రులు కలసిన శుక్రదశ కొంతవరకు యోగమును. బుధదశలో. వ్యవహార చిక్కులు గలుగును. బుధశనులు కలసిన బుధదశలో కళత్ర విచారము. ఉద్యోగ భంగము గలుగును. శనిదశ యోగించును. ధనవృద్ధి గలుగును. గురుశుక్రలు కలసిన సామాన్య యోగము. శుక్రదశ స్వల్పయోగము. గురు శనులు కలసిన ధన లాభము శరీరరోగము గలుగును. గురుదశ కంటె శనిదశ స్వల్పముగా యోగించును. శుక్రశనులు కలసిన రెండుదశలు మిక్కిలి పాపులగుచున్నారు. వీని దశాభుక్తులలో మారకము జరుగును.

1. సూర్యుడు:- ధనుస్సు లగ్నమై లగ్నమందు రవియున్న రవిదశలో మిక్కిలి రాజయోగము. పేరుప్రతిష్టలును ద్వితీయమందున్న స్వల్పయోగము. ధననష్టము. తృతీయమందున్న పితృ అల్పాయువును. చతుర్థమందున్న పూర్ణ ఆయు ర్భాగ్యములును పంచమమందున్న వాహన ముద్రాధికారమును. షష్టమ మందున్న వ్యవహార చిక్కులు శత్రురోగ ఋణవృద్ధియును. సప్తమమందున్న సుకళత్రము. యోగము. అష్టమ మందున్న పిత్రార్జిత నష్టమును. నవమమందున్న; సంపూర్ణ ఆయుర్భాగ్యములును. దశమమందున్న రాజ యోగము. ప్రతిష్టయును ఏకాదశ మందున్న వ్యవహార చిక్కులు యోగ భంగమును. ద్వాదశ మందున్న యోగ భంగము. మంచిధర్మ కార్యములును రవిదశలో సంభవించును.

2. చంద్రుడు:- ధనుస్సు లగ్నమై లగ్నమందు చంద్రుడున్న చంద్ర దశలో శరీరరోగము. సుఖహీనమును; ద్వితీయమందున్న పూర్ణచంద్రుడైన గొప్పధన లాభమును. క్షీణచంద్రుడైన దరిద్రుడును. తృతీయమందున్న పూర్ణ చంద్రుడైన సోదరీ వృద్ధి. క్షీణచంద్రుడైన సోదరీనష్టమును; చతుర్థమందున్న పూర్ణచంద్రుడైన మాతృ సౌఖ్యము. విద్య. భూమి. వాహనము. క్షీణచంద్రుడైన యివి స్వల్పమును; పంచమమందున్న పూర్ణచంద్రుడైన ప్రఖ్యాతిగల సంతానము. క్షీణచంద్రుడైన సంతాన నష్టమును. షష్టమమందున్న పూర్ణ చంద్రుడైన స్వల్పశత్రు రోగములు. క్షీణ చంద్రుడైన పూర్ణ శత్రురోగ బాధలును; సప్తమమందున్న పూర్ణచంద్రుడైనను సుకళత్రము క్షీణ చంద్రుడైన కళత్ర నష్టమును అష్టమమందున్న పూర్ణచంద్రుడైన

ఆయుర్వృద్ధి క్షీణ చంద్రుడైన నాస్తికత్వము, దురభ్యాసము, నవమమందున్న పూర్ణ చంద్రుడైన దేవ బ్రాహ్మణ భక్తి, పితృసౌఖ్యము, భాగ్యలాభమును, క్షీణ చంద్రుడైన వీనికి వ్యతిరేక ఫలములును; దశమమందున్న పూర్ణచంద్రుడైన తీర్థయాత్రలు, శిష్టాచారము, పేరు ప్రతిష్టలును, క్షీణచంద్రుడైన నీచజీవనము, ఆచార విహీనమును; ఏకాదశ మందున్న పూర్ణచంద్రుడైన విశేష ధనార్జనము, న్యాయార్జనమును, క్షీణ చంద్రుడైన అన్యాయ ధనార్జనమును; ద్వాదశ మందున్న పూర్ణచంద్రుడైన మోక్షాపేక్ష, శుభ వ్యయమును, క్షీణచంద్రుడైన దుర్జన సహవాసము, దుష్కార్యములు, అల్పాయుర్దాయమును చంద్రదశలో సంభవించును.

3. కుజుడు:- ధనుస్సు లగ్నమై లగ్నమందు కుజుడున్న కుజదశలో శరీరపీడ, కోపము, వికృతరూపము, భూలాభము, మశూచికాది భయమును, ద్వితీయమందున్న ధనవృద్ధి, సంతానవృద్ధి, విశేష స్త్రీసంతానము, కోప స్వభావము, సౌఖ్యహీనమును, తృతీయమందున్న లోభము, మాయ, సోదర ద్రవ్యమపహరించుటయును; చతుర్థమందున్న మాతృసౌఖ్యము, విద్య, భూమి, వాహనము, విశేష సంతాన వృద్ధియును; పంచమమందున్న సుయోగము, సంతాననష్టమును, షష్టమ మందున్న శత్రురోగ ఋణములు, పుత్ర విరోధమును; సప్తమమందున్న కళత్ర సౌఖ్య హీనము, పౌరుషమును; అష్టమ మందున్న సంతానవిచారము, సౌఖ్యహీనము, విద్యా విహీనము, వ్యవహార చిక్కులును; నవమమందున్న సుయోగము, పితృసౌఖ్య హీనమును; దశమ మందున్న గ్రంథరచన, విశేషఖ్యాతి, కీర్తికాముడైన పుత్రుడును; ఏకాదశ మందున్న విశేష సంతానము, పాండిత్యము ఖ్యాతియును; ద్వాదశమందున్న సంతాన సౌఖ్యహీనము, లోభమును కుజదశయందు గలుగును.

4. బుధుడు:- ధనుర్లగ్నమై లగ్నమున బుధుడున్న బుధదశలో విద్య వినయము, ఖ్యాతి, దేహధారుఢ్యము, సుయోగమును; ద్వితీయ మందున్న ధనము, యోగము, వాచాలత్వమును; తృతీయమందున్న స్వల్ప ఉద్యోగము, సామాన్య యోగమును; చతుర్థమందున్న యోగభంగము, కళత్ర విచారమును, పంచమ మందున్న విశేష స్త్రీ సంతానము, ఖ్యాతి, అఖండయోగమును, షష్టమ మందున్న సామాన్య యోగము, అధికారము లేని ఉద్యోగము, కళత్రపీడయును, సప్తమ మందున్న సుకళత్రము, విశేష యోగమును, అష్టమమందున్న దరిద్రము, అసౌఖ్యము, కష్ట జీవనము, యోగ భంగమును, నవమమందున్న సుయోగము, రాజాశ్రయము, తీర్థ యాత్రల యందాసక్తి, పరస్త్రీ లోలత్వమును, దశమమందున్న సుకళత్రము, రాజ యోగమును, ఏకాదశమందున్న యుక్తిచే ధనార్జనము, సౌఖ్యము, సంతాన వృద్ధి యును, ద్వాదశమందున్న దరిద్రము, లోభము, శత్రుబాధ, కళత్ర సౌఖ్యహీనము, యోగ భంగము బుధదశలో సంభవించును.

5. గురుడు:- ధనుర్లగ్నమై లగ్నమున గురుడున్న గురుదశలో అఖండ యోగము, జారత్వము లేక ద్వికళత్రమును, ద్వితీయమందున్న సంతాన విచారము, సుఖహీనము, తీర్థయాత్రా పరత్వము, విదేశ వాసమును, తృతీయ మందున్న సోదరి వృద్ధియును, సామాన్య భాగ్యమును, చతుర్థ మందున్న పితృ, మాతృసౌఖ్యము, పాండిత్యము; భూలాభమును, పంచమ మందున్న మేధావియును, నీశ్వరోపాసన,

విశేష సంతానము, రాజపూజ్యత, పాండిత్యమును, అఖండయోగమును, షష్టమ మందున్న శత్రురోగ ఋణములును, యోగభంగమును, సప్తమమందున్న స్థూల శరీరము గల సుకళత్రము, సుయోగమును, అష్టమమందున్న అల్పాయుర్దాయము, కష్టజీవనము, యోగభంగమును, నవమమందున్న భాగ్యము, పితృసౌఖ్యము, అఖండ యోగము, సత్యవాక్కును, దశమందున్న ఖ్యాతి, శిష్టాచారము, మంచి వృత్తివలన జీవనము, సుయోగమును, ఏకాదశమందున్న న్యాయ ధనార్జనము, రాజోద్యోగము, పిత్రార్జిత ధనము, ధర్మము, సుయోగమును, ద్వాదశమందున్న యోగభంగము, ధన వ్యయము, వ్యవహార చిక్కులును గురుదశలో సంభవించును. గురుడు యీలగ్న మందు లగ్నవాహనాధిపతియు, ఉభయకేంద్రాధిపతి యగుటచే కేంద్రాధిపత్య దోషమున్నను లగ్నాధిపతి యగుటచేత యోగవిషయమందు కేంద్రకోణముల యందెక్కడ యున్నను యోగించును.

6. శుక్రుడు:- ధనుర్లగ్నమై లగ్నమున శుక్రుడున్న శుక్రదశలో పాండిత్యము, కవిత్వము, శరీరపీడయును, ద్వితీయమందున్న స్వల్పయోగము, స్త్రీ సంతానము, స్వల్పధనము, సంగీత సాహిత్య ప్రవేశమును, తృతీయమందున్న స్వల్ప యోగము, సోదరివృద్ధి, కష్టజీవనమును, చతుర్థమందున్న విద్యావినయ సంపన్నత, మాతృసౌఖ్యము, భూలాభము, పంచమమందున్న సుయోగము, విశేష సంతానము, జారత్వమును, షష్టమ మందున్న శత్రువుల వలన లేక జ్ఞాతుల వలన భాగ్యము, శత్రురోగ ఋణములును, సప్తమమందున్న విశేష కామము, ప్రతిష్ట విద్యావినయ సంపన్నత, రూపవతియగు కళత్రమును, అష్టమమందున్న కుటుంబ వృద్ధి దరిద్ర్యమును, నవమమందున్న పితృసౌఖ్యము, భాగ్యము, స్వల్పయోగమును, దశమమందున్న విశేష కష్టములు, కళత్రవిచారము, శత్రురోగ ఋణములును, ఏకాదశమందున్న విశేష యోగము, న్యాయార్జితము, శత్రువుల వల్ల ధనార్జనమును ద్వాదశమందున్న యోగభంగము, శుభవ్యయము, కళత్ర సౌఖ్యహీనమును శుక్రదశ యందు గలుగును.

7. శని:- ధనుర్లగ్నమై లగ్నమున శనియున్న శనిదశలోస్వల్ప యోగము, శరీర సుఖహీనమును, ద్వితీయమందున్న కష్టధనలాభము, శరీపిడ, ద్వికళత్రమును, తృతీయ మందున్న ధైర్యస్థయిర్యములు, పరాక్రమము, సుయోగమును, చతుర్థ మందున్న మాతృ సౌఖ్యము, భూమి, వాహనము, స్వల్ప యోగమును పంచమ మందున్న సుయోగము, స్వల్పసంతానము, అధికారముగల యుద్యోగమును, షష్టమ మందున్న ఆయుర్దాయము, ఖ్యాతి, ధన విహీనమును, సప్తమ మందున్న కళత్ర సౌఖ్యహీనము, శరీరపిడ, స్వల్ప యోగమును, అష్టమ మందున్న ధనహీనము, ధన తాపత్రయము, స్వల్ప యోగమును, నవమమందున్న పితృసౌఖ్య హీనము, సంతాన సౌఖ్యహీనము, స్వల్పయోగమును, దశమమందున్న గొప్ప యుద్యోగము లేక వ్యవసాయము వల్ల జీవనము, ఆచారము, బహుయోగమును, ఏకాదశ మందున్న విశేష ధనలాభము అన్యాయార్జితము, అఖండయోగమును, ద్వాదశ మందున్న శత్రు రోగ ఋణములు, వ్యవహార చిక్కులు, కష్టములు, యోగహీనమును శనిదశ యందు సంభవించును.

8. రాహువు:- ధనుర్లగ్నమై లగ్నమందు రాహువున్న రాహుదశ యందు శరీరపీడ, చంచల స్వభావము; లగ్నాధిపతియగు గురుడు బలవంతుడైయున్న లగ్నము నందున్న రాహువు యోగించును. గురుడు షష్టాష్టమ వ్యయములందు దుర్బలుడుగా యున్న రాహువు యోగించక కష్టములు గలిగించును. రాహువు ద్వితీయమందున్న ధనహీనము, యోగభంగము, శరీరపీడయును; తృతీయ మందున్న సుయోగము, సంపూర్ణ ఆయురారోగ్యములు, విశేష ధైర్యమును; చతుర్థ మందున్న యోగ భంగము, విద్య, భూమి, మాతృసౌఖ్యము యివి తక్కువుగా నుండుట యును; పంచమ మందున్న సుయోగము, సంతాననష్టమును; షష్టమందున్న ప్రబల యోగము విశేష ఖ్యాతి, స్వల్ప శత్రువృద్ధి, శత్రువులకు అపజయమును; సప్తమ మందున్న సు యోగము, కళత్రనష్టము లేక జారత్వదోషమును, అష్టమమందున్న యోగభంగము విశేష కష్టములు, శరీరపీడయును, నవమమందున్న అఖండ యోగము, పిత్రార్జిత మును; దశమ మందున్న సుయోగము, స్వల్ప తీర్థ యాత్రలును, ఏకాదశ మందున్న సుయోగము, అన్యాయార్జనము, ద్వాదశ మందున్న యోగహీనము, విశేష కష్టములు, దుర్వ్యయమును రాహుదశ యందు గలుగును.

9. కేతువు:- ధనుర్లగ్నమై లగ్నమందు కేతువున్న కేతుదశలో పారమార్థిక చింత, కోపము, పట్టుదలయును ద్వితీయమందున్న ధనహీనము, శరీరపీడ, యోగ భంగమును, తృతీయమందున్న సుయోగము, సంపూర్ణ ఆయురారోగ్యములు, చతుర్థ మందున్న యోగహీనము, మాతృసౌఖ్యహీనము విద్యావిఘ్నము, స్వల్పభూమి యును పంచమ మందున్న సుయోగము, సంతాన సౌఖ్యహీనమును, షష్టమ మందున్న స్వల్ప యోగము, మాతృబంధు నష్టమును, సప్తమమందున్న యోగ భంగము, శరీర పీడ, కళత్రపీడయును, అష్టమ మందున్న యోగహీనము, శరీరపీడ, ధన వ్యయము, కష్టములును నవమ మందున్న సుయోగము, పూర్ణఆయురారోగ్యము లును, దశమ మందున్న సుయోగము, స్వల్పఆచారమును, ఏకాదశమందున్న విశేష ధనార్జనము, అన్యాయార్జనము, సుయోగమును, ద్వాదశమందున్న విశేషవ్యయము, పారమార్థిక చింతయును కేతుదశలో సంభవించును.

10. మకరాది గ్రహదశా ఫలములు

మకర లగ్నమందు రవిచంద్రులు కలసిన రవిదశ స్వల్పముగా యోగించును. చంద్రదశ యోగించదు. రవికుజులు కలసిన మధ్యమధ్య యోగించి పిమ్మట యోగభంగము గలుగును. రవిబుధులు కలసిన రవిదశ యోగించును. బుధదశ యోగించదు. రవిగురులు కలసిన రెండుదశలలో వ్యవహార చిక్కులు శరీపీడ గలుగును. రవిశుక్రులు కలసిన కళత్రసౌఖ్య ముండదు. రవిశనులు కలసిన రవిదశ యోగించును. శనిదశ యోగించదు. శరీరపీడ, ధనవ్యయము, నొకప్పుడు మారకము గూడ జరుగును.

చంద్రకుజులు కలసిన కళత్రవియోగము సంభవించును. కళత్రమునకు విశూచికాది బాధలు గలుగును. పూర్ణచంద్రుడైన విశేష భూలాభము గలుగును.

చంద్ర బుధులు కలసిన విశేషభాగ్యము గలుగును. రెండు దశలు యోగించును. కళత్రము వల్ల ఆస్తిగలుగును. చంద్రగురులు కలసిన కళత్రము స్థూలముగా నుండును. రెండుదశలు సామాన్యముగా యోగించును. చంద్రశుక్రులు కేంద్ర కోణముల యందు కలసిన వాహన ముద్రాధికారము గాని రాజసన్మానము గాని గలుగును. రెండుదశలు బాగుగా యోగించును. చంద్రశనులు కలసిన పూర్ణ చంద్రుడైన విశేష ధనజాతక మగును. శనిదశలో స్వల్పముగా శరీరపీడ సంభవించును. కుజ బుధులు కలసిన రెండు దశలు యోగించును. విశేష భాగ్య వంతుడగును. కుజ గురులు కలసిన పిత్రార్జిత నష్టమును, గురుదశ యోగమును, కుజదశ యోగ భంగము గలుగును. కుజశుక్రులు కలసిన సంతాన విచారము, కళత్ర విచారము గలుగును. కుజదశ శుక్రదశ రెండు యోగించును. కుజదశలో విశేష భూ సంపాదన గలుగును కుజశనులు గలసిన మశూచికాది బాధగలుగును. శనిదశ కంటె కుజదశ విశేషముగా యోగించును. బుధగురులు కలసిన బుధదశ యోగించదు. గురుదశ యోగించును. పిత్రార్జిత భూవ్యయము గలుగును. బుధ శుక్రులు రాజయోగ కారకులగుదురు. బుధశుక్రులు కేంద్రకోణములందెక్కడ కలసినను మిక్కిలి ఆయురారోగ్యములు, పేరుప్రతిష్టలు గలుగును. షష్టాష్టమ వ్యయము లందు కలసిన వాహన ముద్రాధి కారములుండవు. వీరు కన్యా మీన రాశుల యందు కలసిన బుధదశలో గాని శుక్ర దశలోగాని మధ్యమధ్య యోగ భంగము గలుగును. బుధశనులు కలసిన శనిదశ కంటె బుధదశ విశేషముగా యోగించును. శనిదశలో శరీరపీడ ధనవ్యయము గలుగును.

గురు శుక్రులు కలసిన విశేష సంతానము, దారిద్ర్యము గలుగును. గురు దశ యోగించునుగాని శుక్రదశ యోగించదు. గురుశనులు కలసిన స్థూలశరీరము వాతతత్వము గలుగును. గురుదశ యోగించును. శుక్రశనులు కలసిన పేరుప్రతిష్టలు, ఆయురారోగ్యములు, పాండిత్యము గలుగును. శుక్రదశలో శనిభుక్తియందుగాని శని దశలో శుక్రభుక్తి యందుగాని కళత్ర విచారము గలుగును. మధ్యమధ్య సంతాన నష్టము గూడ గలుగును. శుక్రదశయు గూడ పూర్తిగా యోగించును. మకర లగ్నమున రవిగురులును పూర్ణచంద్రుడును, మారకస్థానముల యందున్న యెడల మారకము నిచ్చువారగుదురు.

1. సూర్యుడు:- మకర లగ్నమై లగ్నమందు రవియున్న రవిదశలో శరీరపీడ, ధనవ్యయము, యోగహీనము, ద్వితీయమందున్న ధనవ్యయము, యోగ భంగమును; తృతీయ మందున్న సంపూర్ణ ఆయురారోగ్యములు, స్వల్ప యోగమును; చతుర్థమందున్న మాతృసౌఖ్యహీనము, పూర్ణ ఆయురారోగ్యము, పిత్రార్జిత భూ నష్టమును; పంచమమందున్న పూర్ణ ఆయుర్దాయము, సంతాన సౌఖ్యహీనమును; షష్టమమందున్న శతృవృద్ధి పిమ్మట శతృజయము, శరీరపీడయును, సప్తమమందున పతిభక్తి గల కళత్రము, కళత్రపీడయును, అష్టమమందున్న పూర్ణఆయురారోగ్యమును యోగభంగమును, నవమ మందున్న సుయోగము, పితృసౌఖ్యమును, దశమ మందున్న యోగహీనము, అల్పాయురారోగ్యములును; ఏకాదశ మందున్న పూర్ణ

ఆయుర్భాగ్యములు, సుయోగమును, ద్వాదశమందున్న యోగ భంగము బాలారిష్టము, దుర్వ్యయమును రవిదశ యందు సంభవించును.

2. చంద్రుడు:- మకరలగ్నమై లగ్నమందు చంద్రుడున్న చంద్రదశలో పూర్ణచంద్రుడైన రూపము, స్వభావము, శరీరదారుఢ్యము స్వల్పముగా నుండుట యును, స్థూలశరీరమును, క్షీణచంద్రుడైన కృశించిన శరీరము కష్టములు, యోగ హీనమును; ద్వితీయమందున్న పూర్ణచంద్రుడైన ధనలాభము, విద్య, సుయోగము, నొకప్పుడు మారకమును, క్షీణచంద్రుడైన ధనహీనమును; తృతీయ మందున్న పూర్ణ చంద్రుడైన సోదరివృద్ధి, పిరికితనము, స్వల్పయోగము; క్షీణచంద్రుడైన సుయోగము, ధైర్యస్థైర్యములును, చతుర్థమందున్న పూర్ణచంద్రుడైన విద్య, భూమి, వాహనము, మాతృ సౌఖ్యమును; క్షీణచంద్రుడైన పై ఫలములు స్వల్పమును; పంచమమందున్న పూర్ణచంద్రుడైన కీర్తిగల యేకపుత్రుడు, సుయోగమును క్షీణచంద్రుడైన సంతాన నష్టము, స్వల్పయోగమును, షష్టమమందున్న పూర్ణచంద్రుడైన శతృరోగ ఋణ హీనమును, క్షీణచంద్రుడైన స్వల్ప శతృ రోగ ఋణములును; సప్తమమందున్న పూర్ణచంద్రుడైన సుందర కళత్రము, శరీర పీడయును; క్షీణచంద్రుడైన కళత్ర సౌఖ్య హీనము, యోగభంగమును; అష్టమమందున్న పూర్ణచంద్రుడైన మధ్య మాయుర్దా యమును; క్షీణచంద్రుడైన అల్పాయుర్దాయము, యోగభంగమును; నవమ మందున్న పూర్ణచంద్రుడైన సంపూర్ణ ఆయు ర్భాగ్యము, పితృ పేరుప్రతిష్టలును, క్షీణచంద్రుడైన పితృసౌఖ్య హీనమును, సుయోగమును, దశమమందున్న పూర్ణచంద్రుడైన శిష్టా చారము, స్వతంత్ర వృత్తివల్ల జీవనము, తీర్థయాత్రలు, సుయోగమును, క్షీణ చంద్రుడైన ఆచార విహీనము, నీచ వృత్తి, దాంబికము; ఏకాదశమందున్న పూర్ణ చంద్రుడైన స్వల్పయోగము, కళత్ర సౌఖ్యహీనము; క్షీణచంద్రుడైన కళత్ర విచారము, ధన వ్యయమును; ద్వాదశమందున్న పూర్ణచంద్రుడైన ధర్మ కార్యములు, కళత్ర రోగము; క్షీణచంద్రుడైన కళత్రనష్టము, దుర్వ్యయము, యోగభంగము చంద్రదశ యందు సంభవించును.

3. కుజుడు:- మకర లగ్నమై లగ్నమున కుజుడున్న కుజదశలో మిశ్రమ ఫలము, పేరుప్రతిష్టలు, కోపము, శరీరసౌఖ్యహీనము, సుయోగమును, ద్వితీయ మందున్న ధనవ్యయము, సంతానవిచారమును; తృతీయమందున్న ధైర్యము, యోగ హీనము, సోదరనష్టమును; చతుర్థమందున్న సుయోగము, విశేష భూలాభమును; పంచమమందున్న సుయోగము సంతాన విచారము, గర్భస్రావమును. షష్టమమందున్న యోగభంగము, స్వల్పభూనష్టము, వ్యవహార చిక్కులును; సప్తమమందున్న కళత్ర దుర్బలము, యోగభంగము, భూవ్యయమును; అష్టమమందున్న కళత్ర విచారము, ధనవ్యయము యోగ భంగము; నవమమందున్న స్వల్పయోగము, పితృసౌఖ్య హీనమును; దశమమందున్న పూర్ణయోగము, పేరుప్రతిష్టలును, ఏకాదశ మందున్న

సుయోగము. అన్యాయార్జితము. భూలాభమున, ద్వాదశ మందున్న యోగ హీనము. కళత్రపీడ. ధనవ్యయమును. కుజదశయందు గలుగును.

4. బుధుడు:- మకర లగ్నమై లగ్నమందు బుధుడున్న బుధదశలో విద్యావినయ సంపన్నము. వేదశాస్త్రములు. పూర్ణయోగమును; ద్వితీయమందున్న ధన లాభమును. శరీరపీడయును; తృతీయమందున్న యోగ హీనము. కష్టములు. స్వల్ప యోగ పితృసౌఖ్యమును. చతుర్థ మందున్న సుయోగము. విద్య. భూమి. వాహనము. మాతృసౌఖ్యమును; పంచమ మందున్న పూర్ణయోగము. భాగ్యవృద్ధి. స్త్రీ సంతానమును షష్టమమందున్న యోగహీనము. శతృవ్యవహారమువల్ల పిత్రార్జితనష్టమును; సప్తమ మందున్న విశేష శరీరపీడ. భాగ్యాభివృద్ధియును. అష్టమమందున్న. విశేష దరిద్రమును; నవమమందున్న విశేషభాగ్యము. అఖండయోగమును. దశమమందున్న వైద్యము లేక వర్తకమువల్ల విశేష ధనార్జనము. విశేషఖ్యాతి; అఖండ యోగమును; ఏకాదశ మందున్న సుయోగము. యుక్తితో. ధనార్జనమును; ద్వాదశమందున్న విశేష వ్యవహార చిక్కులు. దాతృత్వమును బుధదశలో గలుగును.

5. గురుడు:- మకర లగ్నమై లగ్నమున గురుడున్న గురుదశలో పేరు ప్రతిష్టలు; యోగ్యత. సామాన్య దేహదారుఢ్యమును; ద్వితీయమందున్న కుటుంబ వృద్ధి. ధనవృద్ధి. స్వల్పయోగమును; తృతీయమందున్న సోదరవృద్ధి; సోదరులవల్ల అభివృద్ధియు. స్వల్పయోగమును; చతుర్థమందున్న స్వల్ప. విద్య. భూమి. మాతృ సౌఖ్యము. గృహము. వాహనమును. స్వల్పయోగమును; పంచమమందున్న విశేష సంతానము. స్వల్పసంతాననష్టము. సుయోగమును; షష్టమమందున్న యోగహీనము. విశేష శతృ రోగ ఋణములును; సప్తమ మందున్న స్థూలకళత్రము. సుయోగము. ధన వ్యయమును; అష్టమ మందున్న యోగహీనము. దరిద్రము. కుటుంబ వృద్ధియును; నవమ మందున్న స్వల్పయోగము. పితృసౌఖ్యమును; దశమమందున్న విశేష పేరుప్రతిష్టలు. స్వతంత్రజీవనము. స్వల్పయోగమును; ఏకాదశమందున్న సుయోగము. విశేష ధనార్జనము. న్యాయమైన వృత్తివల్ల జీవనమును. ద్వాదశ మందున్న ధనవ్యయము. న్యాయమైన వ్యయము. సుయోగమును గురుదశ యందు గలుగును.

6. శుక్రుడు:- మకర లగ్నమై లగ్నమున శుక్రుడున్న శుక్రదశలో పిత్రార్జితము. దుష్కార్యములు. అన్యాయార్జనమును; ద్వితీయమందున్న నీచ వృత్తి. ధన లాభము. దుర్మార్గమును; తృతీయమందున్న పేరుప్రతిష్టలు. సోదరీసంపన్నము. స్త్రీలవల్ల ధనాభివృద్ధియును; చతుర్థమందున్న భూలాభము. గృహనిర్మాణము. వాహన ప్రాప్తియును; పంచమమందున్న సౌఖ్యము. ధనలాభము. జారత్వమువల్ల ధనవ్యయము. విశేష పుత్రులును; షష్టమమందున్న వ్యాధ్రోగము. జలగండము. శరీర పీడయును; సప్తమ మందున్న సుకళత్రము. న్యాయశాస్త్రము వల్ల జీవనము; అష్టమ మందున్న కళత్ర సౌఖ్యహీనము. వాహనహాని. కళత్రపీడయును; నవమమందున్న పిత్రార్జిత నష్టము. దుర్మార్గము. భక్తిహీనమును; దశమమందున్న విశేషఖ్యాతి.

గౌరవము, భూలాభము, సత్కార్యములు, ధనలాభము, కళత్రము వల్ల ధన లాభమును, ఏకాదశమందున్న పేరుప్రతిష్టలు, వంశవృద్ధి, వాహన లాభము, కళత్ర సౌఖ్యమును, ద్వాదశ మందున్న ఇహలోక సౌఖ్యము, ధనలాభము, ఉపకారము, దాతృత్వము, వ్యాపారమువల్ల ధననష్టమును శుక్రదశయందు సంభవించును.

7. శని :- మకర లగ్నమై లగ్నమున శనియున్న శనిదశలో సౌఖ్యహీనము, సుయోగమును, ద్వితీయమందున్న ధనవ్యయము, శరీరపీడ, కుటుంబ చిక్కులును; తృతీయ మందున్న పూర్ణ ఆయుర్భాగ్యములు, పారమార్థిక చింతయును; చతుర్థ మందున్న యోగహీనము, శరీరపీడ, ధన వ్యయమును; పంచమమందున్న సుయోగము, సంతాన సౌఖ్యహీనము; షష్టమమందున్న శత్రురోగ ఋణములు, యోగ భంగమును; సప్తమ మందున్న సుయోగము, కళత్రసౌఖ్య హీనమును; అష్టమమందున్న యోగ భంగము, విశేషకష్టములును; నవమమందున్న సుయోగము, పితృసౌఖ్య హీనమును; దశమ మందున్న పేరుప్రతిష్టలు, వాహన ముద్రాధికారము, సంపూర్ణ ఆయుర్భాగ్య ములు, అఖండ యోగమును, ఏకాదశమందున్న సుయోగము, విశేష భూలాభమును, ద్వాదశమందున్న పిత్రార్జిత స్వార్జిత నష్టము, డాంబిక ధనవ్యయము యోగహీనమును శని దశయందు సంభవించును.

8. రాహువు:- మకర లగ్నమై లగ్నమున రాహువున్న రాహుదశ యందు యోగహీనము, శరీరపీడ, ధనవ్యయము, దుష్టస్వభావమును; ద్వితీయ మందున్న యోగహీనము, ధనవ్యయమును తృతీయమందున్న పూర్ణ ఆయుర్దాయము, విశేష భాగ్యము, అఖండ యోగమును; చతుర్థమందున్న యోగహీనము, విద్యావిఘ్నము, భూ వ్యయము, మాతృపీడయును; పంచమ మందున్న సుయోగము, సంతాన విచారమును, షష్టమ మందున్న పూర్ణ ఆయుర్భాగ్యములు, మధ్యమధ్య శత్రురోగ ఋణములును, సప్తమ మందున్న యోగహీనము, కళత్రనష్టము, శరీరపీడయును, అష్టమమందున్న సుయోగము, విశేషకష్టములు, ధనవ్యయమును, నవమమందున్న సుయోగము, పిత్రా రిష్టమును, దశమ మందున్న స్వల్పయోగము, చంచలత్వము, విదేశ సంచారము; తీర్థయాత్రలును, ఏకాదశ మందున్న సుయోగము, నీచవృత్తివల్ల ధనార్జనమును, ద్వాదశమందున్న యోగభంగము, దుర్జన సాంగత్యము, దుర్వ్యయమును రాహుదశ యందు సంభవించును.

9. కేతువు:- మకర లగ్నమై లగ్నమున కేతువున్న కేతుదశ యందు శరీర పీడయును, ద్వితీయమందున్న ధనవ్యయము, పారమార్థిక చింతయును, తృతీయ మందున్న సుయోగము, పూర్ణ ఆయుర్భాగ్యములును, చతుర్థ మందున్న యోగ హీనము, స్వల్పవిద్య, భూమి, మాతృసౌఖ్యమును, పంచమ మందున్న సంతాన సౌఖ్యహీనము, స్వల్ప యోగమును, షష్టమమందున్న శత్రురోగ ఋణములును, సప్తమమందున్న యోగహీనము, శరీరపీడ, కళత్ర నష్టమును అష్టమమందున్న యోగహీనము, శరీరపీడ, ధనవ్యయము, శత్రువృద్ధియును, నవమమందున్న సుయోగము, పూర్ణ ఆయుర్భాగ్యములు, పితృసౌఖ్య హీనమును, దశమమందున్న

స్వల్ప ఆచారము, పారమార్థికచింత, సుయోగమును, ఏకాదశమందున్న సుయోగము, పూర్ణ ఆయుర్భాగ్యములును, ద్వాదశమందున్న ధనవ్యయము, పారమార్థిక చింతయును కేతుదశయందు సంభవించును.

11. కుంభాది గ్రహదశా ఫలములు

కుంభ లగ్నమునకు రవిచంద్రులు కలసి యున్న కళత్రపీడ సంభవించును. చంద్రదశ యోగించును గాని రవిదశ యోగించదు. రవికుజులు కలసిన రెండుదశలు యోగించును. కళత్రరోగము, కళత్ర భాగ్యము కొంత గలుగును. రవి బుధులు కలసిన బుధదశ పూర్ణ యోగమును రవిదశ మధ్యమధ్య యోగించును. రవిగురులు రెండు దశలు యోగించును. విశేష ధనజాతకమగును రవి దశ కంటె గురుదశ పూర్తిగా యోగించును. రవిశుక్రులు కలసిన రెండు దశలు పూర్తిగా యోగించును. కళత్ర భూమి కొంత కలుగును. రవిశనులు కలసిన రవిదశ యోగించదు. శనిదశ మధ్యమధ్య యోగభంగము కలుగును. కళత్రసౌఖ్య హీనమగును.

చంద్రకుజులు, చంద్రబుధులు, చంద్రగురులు, చంద్రశుక్రులు కలసినప్పుడు చంద్రదశ యోగించును గాని కుజ బుధ గురు శుక్రదశలు యోగించవు. చంద్ర దశలో భూలాభము, ధనవృద్ధి, విశేష భాగ్యము గలుగును. కాని కుజదశలో ఋణవృద్ధి, గురుదశలో ఋణవృద్ధి, శుక్రదశలో భాగ్యక్షీణము గలుగును. చంద్ర శనులు కలసిన రెండు దశలు యోగించవు. వాతరోగము, శత్రురోగ ఋణములు గలుగును.

కుజబుధులు కలసిన కుజదశ యోగించదు. బుధదశ కొంత వరకు యోగించి విశేష భూమి సంపాదించ గలుగును. కుజగురులు కలసిన రెండు దశలు పూర్తిగా యోగించును. విశేష ధనజాతక మగును. కుజశుక్రులు కలసిన రాజయోగ కారకులగుదురు. కుజశుక్రలు కేంద్రకోణముల యందున్న విశేష భూలాభము లేక వాహన ముద్రాధికారము గల గొప్పయుద్యోగము గలుగును. షష్టాష్టమ వ్యయము లందు కలసిన మధ్యమధ్య యోగభంగము, కళత్ర విచారము సంభవించును. కుజ శనులు కలసిన కుజదశ మధ్యమధ్య యోగభంగము గలుగును. శరీరసౌఖ్య ముండదు. శనిదశ పూర్తిగా యోగించును.

బుధగురులు కలసిన బుధదశలో విశేష ధనార్జన గలుగును. గురు దశ కంటె బుధదశ బాగుగా యోగించును. బుధ శుక్రులు కలసిన బుధదశ విశేషముగా యోగించును. శుక్రదశ మధ్యమధ్య యోగభంగము గలుగును. బుధశనులు కలసిన రెండు దశలు యోగించవు. శరీరపీడ, ధనవ్యయము, సంతాన సౌఖ్యహీనము గలుగును.

గురుశుక్రులు కలసిన రెండు దశలు పూర్తిగా యోగించును, విశేష ధనవృద్ధి, సంతానవృద్ధియు గలుగును. గురుశనులు కలసిన శనిదశ యోగించును. గురుదశ యోగించదు. జాతకుడు పేరుప్రతిష్టలు గల యోగ్యుడగును.

శుక్రశనులు కలసిన శుక్రదశ కంటె శనిదశ విశేషముగా యోగించును. విద్యావంతుడు, ధనవంతుడు, విశేష భూజాతకుడగును.

1. సూర్యుడు:- కుంభ లగ్నమై లగ్నమందు రవియున్న రవిదశలో స్వల్ప యోగము, శరీరపీడయును; ద్వితీయమందున్న ధనవ్యయము, శరీరపీడ, స్వల్ప యోగమును; తృతీయమందున్న పూర్ణయోగము, సుకళత్రము, కళత్ర భాగ్యమును; చతుర్థమందున్న కళత్రభాగ్యమును; పంచమమందున్న సుయోగము, పుత్ర సంతానమును; షష్ఠమమందున్న కళత్రపీడ, యోగ భంగమును; సప్తమమందున్న సుకళత్రము, సుయోగమును; అష్టమమందున్న కళత్రపీడ, యోగహీనమును; నవమ మందున్న కళత్ర నష్టము, ధన వ్యయమును; దశమమందున్న పూర్ణయోగమును; ఏకాదశమందున్న పూర్ణయోగము, ధనలాభము, భూలాభమును; ద్వాదశమందున్న యోగ భంగము, కళత్రపీడ, ధనవ్యయము రవిదశయందు సంభవించును.

2. చంద్రుడు:- కుంభలగ్నమై లగ్నమందు చంద్రుడున్న చంద్ర దశలో పూర్ణ చంద్రుడైన యోగహీనము, వాతరోగమును; క్షీణచంద్రుడైన దుష్ట స్వభావము, వోష కష్టములును; ద్వితీయమందున్న పూర్ణచంద్రుడైన స్వల్ప ధనము; క్షీణ చంద్రుడైన ధనహీనము, శరీరపీడ, యోగభంగమును; తృతీయమందున్న పూర్ణ చంద్రుడైన స్వల్పయోగము, సోదరీవృద్ధి, క్షీణచంద్రుడైన సుయోగము, సోదర నష్టమును; చతుర్థ మందున్న పూర్ణచంద్రుడైన ఋణము, భూలాభము, పేరు ప్రతిష్టలు, ధనహీనమును, క్షీణచంద్రుడైన స్వల్ప మాతృ సౌఖ్యము, విద్య, భూమి, యోగ హీనమును, పంచమమందున్న పూర్ణ చంద్రుడైన స్వల్పసంతాన నష్టము, స్వల్ప యోగమును, క్షీణచంద్రుడైన సంతాన సౌఖ్య హీనము, యోగహీనమును, షష్ఠమమందున్న పూర్ణచంద్రుడైన స్వల్ప యోగమును, క్షీణచంద్రుడైన యోగ హీనమును, శత్రురోగ ఋణములును, సప్తమమందున్న పూర్ణ చంద్రుడైన సుయోగము, సుకళత్రమును, క్షీణచంద్రుడైన కళత్ర పీడ, యోగభంగమును, అష్టమందున్న పూర్ణచంద్రుడైన మధ్యాయుర్దాయము, శరీర సౌఖ్యహీనము, క్షీణ చంద్రుడైన అల్పాయుర్దాయమును, నవమమందున్న పూర్ణ చంద్రుడైన సుయోగమును, క్షీణచంద్రుడైన పితృసౌఖ్య హీనము, యోగ భంగమును, దశమమందున్న పూర్ణచంద్రుడైన స్వల్పయోగము, క్షీణ చంద్రుడైన పూర్ణయోగమును, ఏకాదశ మందున్న పూర్ణచంద్రుడైన ధన లాభము, క్షీణచంద్రుడైన సుయోగము, అన్యాయా ర్జనమును, ద్వాదశ మందున్న పూర్ణచంద్రుడైన శుభకార్యముల వల్ల ధన వ్యయము, తీర్థయాత్రలు, క్షీణచంద్రుడైన దుర్జన సాంగత్యము, దుర్వ్యయము, యోగ భంగమును చంద్ర దశ యందు సంభవించును.

కుంభలగ్నమున చంద్రుడు కేంద్రకోణముల యందున్న ధన వ్యయమున్నను ధనసంపాదన గలుగును.

3. కుజుడు:- కుంభలగ్నమై లగ్నమున కుజుడున్న కుజదశలో సుయోగము, కోపస్వభావము, శరీర సౌఖ్యహీనమును, ద్వితీయమందున్న కళత్ర లేక సంతాన విచారము, ధనార్జనము, ధనవ్యయమును, తృతీయమందున్న సుయోగము, భూ లాభము, సోదర భాగ్యలాభమును, చతుర్థ మందున్న సుయోగము, విద్యా

విఘ్నమును; పంచమమందున్న సుయోగము, సంతాన సౌఖ్యహీనము; షష్టమ మందున్న యోగహీనము, శత్రువులు, రోగములును; సప్తమమందున్న సుయోగము, కళత్రపీడయును; అష్టమ మందున్న యోగభంగము, అష్టకష్టములు, విశేష వ్యవహార చిక్కులును; నవమమందున్న విశేష యోగము, రాజసన్మానమును, దశమమందున్న అఖండ యోగము, గొప్ప యుద్యోగమును; ఏకాదశ మందున్న విశేష ధనలాభము, సుయోగమును; ద్వాదశమందున్న మధ్యమధ్య యోగభంగము, ధనవ్యయము, యోగ హీనమును కుజదశ యందు సంభవించును.

4. బుధుడు:- కుంభలగ్నమై లగ్నమందు . బుధుడున్న బుధదశలో సుయోగమును; ద్వితీయమందున్న యోగభంగము, ధనహీనము, సంతాన విచారమును; తృతీయమందున్న మిశ్రమ ఫలము, పిరికితనమును; చతుర్థమందున్న సుయోగము విద్యావృద్ధి, భూలాభము, మాతృసౌఖ్యమును; పంచమమందున్న సుయోగము స్త్రీ సంతానమును; షష్టమ మందున్న యోగభంగము, సంతాన నష్టమును; సప్తమ మందున్న సుకళత్రము, స్వల్ప యోగమును; అష్టమమందున్న విశేష స్త్రీ సంతానము, తాపత్రయము, యోగాంగమును, నవమమందున్న సుయోగము, భాగ్య వృద్ధి, విశేష స్త్రీ సంతానమును, దశమమందున్న వైద్యము లేక వాణిజ్యము వల్ల జీవనము, ఏకాదశమందున్న సుయోగము, న్యాయార్జనమును, ద్వాదశమందున్న యోగహీనము, శత్రురోగ ఋణములును బుధదశ యందు గలుగును.

5. గురుడు:- కుంభ లగ్నమై లగ్నమున గురుడున్న గురుదశలో సుయోగము, స్థూలశరీరము, యోగ్యతయును, ద్వితీయ మందున్న సుయోగము, ధన లాభమును, తృతీయమందున్న స్వల్పయోగము, సోదర వృద్ధియును, చతుర్థ మందున్న విద్య, భూమి, సుయోగము, మాతృ దీర్ఘా యుష్యమును, పంచమ మందున్న సుయోగము, విశేష సంతానవృద్ధియును, షష్టమమందున్న యోగ భంగము, ధనవ్యయమును, సప్తమ మందున్న సుకళత్రము, పూర్ణయోగమును, అష్టమ మందున్న ధనవ్యయము, యోగ భంగమును, నవమమందున్న భాగ్య లాభము, విశేష పిత్రార్జిత స్వార్జితమును, దశమమందున్న స్వతంత్ర విద్యవలన జీవితము, విశేషఖ్యాతి, అఖండ యోగమును, ఏకాదశమందున్న విశేషధనము, న్యాయార్జితము, మిశ్రమ ఫలమును, ద్వాదశమందున్న యోగభంగము, సంతాన విచారము, ధన వ్యయము, కష్టములును గురుదశయందు సంభవించును.

6. శుక్రుడు:- కుంభలగ్నమై లగ్నమందు శుక్రుడున్న శుక్రదశలో అఖండ యోగము, విద్యావినయ సంపన్నము, యోగ్యత భాగ్యలాభమును, ద్వితీయమందున్న విశేష ధనలాభము, వాక్చాతుర్యము, సుయోగమును, తృతీయమందున్న యోగ హీనము, సోదరీల సహాయమువల్ల జీవనము, చతుర్థ మందున్న విశేష భూలాభము, వాహన ముద్రాధికారము, గొప్పయుద్యోగము, సుయోగమును, పంచమమందున్న విశేష స్త్రీ సంతానము, స్వతంత్ర విద్య వలన జీవనము, షష్టమమందున్న యోగ భంగము, విశేష శత్రురోగ ఋణములును, సప్తమమందున్న సుకళత్రము, కళత్రము

వల్ల భాగ్య లాభము, సుయోగమును, అష్టమమందున్న కళత్రవిచారము, సంతాన విచారము, మధ్యమధ్య యోగభంగమును, నవమమందున్న విశేషభాగ్యము, అఖండ యోగము, దశమమందున్న సుయోగము, రాజసన్మానము, విద్యవలన స్వతంత్ర జీవనమును, ఏకాదశమందున్న సుయోగము; న్యాయధనార్జనమును, ద్వాదశమందున్న ధర్మకార్యములు, దాతృత్వము, స్వల్పయోగమును శుక్రదశ యందు గలుగును.

కుంభలగ్నమునకు శుక్రుడు వాహన భాగ్యాదిపతి యగుటచే కేంద్ర కోణముల యందున్న అఖండయోగము నిచ్చును. తృతీయ షష్టాష్టమములందున్న మధ్యమధ్య యోగభంగము గలుగును.

7. శని:- కుంభలగ్నమై లగ్నమున శనియున్న శనిదశలో స్వల్ప యోగము, శరీరపీడయును, ద్వితీయమందున్న ధనవ్యయము, యోగహీనము, మారకమును, తృతీయమందున్న దుష్టస్వభావము, శరీరపీడయును, చతుర్థ మందున్న మంచి యోగము, విద్య, భూలాభమును, పంచమమందున్న సుయోగము సంతాన సౌఖ్య హీనము; షష్టమమందున్న యోగహీనము, శత్రురోగ ఋణమును; సప్తమమందున్న శరీరపీడ, కళత్ర పీడయును; అష్టమమందున్న అష్టకష్టములు, శత్రురోగ ఋణము లను; నవమమందున్న సుయోగము, విశేష పేరు ప్రతిష్టలును; దశమమందున్న విశేష ఖ్యాతి,- యోగహీనమును ఏకాదశమందున్న సు యోగము, అన్యాయార్జనము; ద్వాదశమందున్న యోగహీనము, ధనవ్యయమును శనిదశ యందు సంభవించును.

8. రాహువు:- కుంభలగ్నమై లగ్నమున రాహువున్న రాహుదశ యందు శరీరపీడ, ధనవ్యయము, శత్రువృద్ధి, యోగహీనమును; ద్వితీయమందున్న యోగహీనము, ధనవ్యయము, మధ్యమధ్య శరీర పీడయును; తృతీయమందున్న సుయోగము, పూర్ణఆయుర్భాగ్యములును, చతుర్థ మందున్న సుయోగము, పేరు ప్రతిష్టలును; పంచమమందున్న సుయోగము సంతానసౌఖ్య హీనమును; షష్టమ మందున్న యోగహీనము, శత్రురోగ ఋణములును, సప్తమమందున్న యోగ హీనము, కళత్రపీడ, శరీరపీడయును, అష్టమ మందున్న యోగహీనము, శరీరపీడ, ధనవ్యయమును; నవమమందున్న స్వల్పయోగము, పితృసౌఖ్యహీనము, దశమ మందున్న స్వల్పయోగము, నీచవృత్తి వల్ల జీవనమును, ఏకాదశమందున్న సుయోగము, అన్యాయార్జనమును, ద్వాదశమందున్న యోగహీనము, దుర్జనసాంగత్యము, దుర్వ్య యమును రాహుదశ యందు సంభవించును.

9. కేతువు:- కుంభ లగ్నమై లగ్నమందు కేతువున్న కేతుదశలో యోగ హీనము, శరీరపీడ, ధనవ్యయము, పారమార్థిక చింతయును, ద్వితీయ మందున్న యోగహీనము, ధనవ్యయము, శరీరపీడయును, తృతీయమందున్న సుయోగము, పూర్ణా యుర్భాగ్యములును, చతుర్థమందున్న యోగహీనము, విద్యావిఘ్నము, మాతృ విచారము, భూవ్యయమును, పంచమమందున్న సంతాన సౌఖ్యహీనము, స్వల్ప స్త్రీ సంతానము, షష్టమమందున్న స్వల్పయోగము, శత్రువుల వల్ల ధనార్జనమును, సప్తమమందున్న యోగహీనము, కళత్ర పీడయును, అష్టమమందున్న శత్రురోగ

ఋణములు, దరిద్రమును, నవమమందున్న సుయోగము, విశేష పేరు ప్రతిష్ఠలు, విద్యావినయ సంపన్నమును, ఏకాదశమందున్న సుయోగము, ధనార్జనమును, ద్వాదశమందున్న పారమార్థికచింత, యోగహీనము, విశేష ధనవ్యయమును, కేతుదశ యందు సంభవించును.

12. మీనాది గ్రహదశా ఫలములు

మీనలగ్నమున రవిదశ యోగించునుగాని చంద్రదశ యోగించదు. రవి కుజులు, రవిబుధులు, రవిగురులు కలసిన రవిదశ యోగించును. కుజ, బుధ, గురుదశలు యోగించవు. కుజదశ యందు ఋణము, భూవ్యయమును బుధదశ యందు శత్రురోగ ఋణములును, గురుదశ యందు ఉద్యోగ భంగము, శరీరపీడ, ధన వ్యయము గలుగును. రవిశుక్రులు కలసిన రెండుదశలు యోగించవు. శత్రురోగ ఋణములు, కష్టములు సంభవించును. రవిశనులు కలసిన విశేష దరిద్రుడగును, ధనవ్యయము, వ్యవహార చిక్కులు గలుగును.

చంద్రకుజులు, చంద్ర బుధులు, చంద్రగురులు కలసిన అఖండముగా యోగించును. చంద్రకుజుల యందు చంద్రదశలో సంతాన నష్టమును, చంద్ర బుధుల యందు స్త్రీసంతాన లాభమును, చంద్రగురుల యందు అదృష్ట సంతానము వల్ల సౌఖ్యమును గలుగును. చంద్రశుక్రులు కలసిన శుక్రదశ యోగించును. చంద్రదశ యోగించదు. చంద్రదశలో వ్యవహార చిక్కులు, సంతాన విచారము గలుగును. చంద్రశనులు కలసిన శనిదశ కొంతవరకు యోగించును. చంద్రదశ యోగించదు. సంతాన నష్టము గలుగును.

కుజబుధులు కలసిన రెండు దశలు యోగించును. స్త్రీవల్ల భూలాభము, కళత్ర రోగము లేక మనోచిక బాధగలుగును. కుజగురులు కలసిన రెండుదశలు అఖండముగా యోగించును. కుజశుక్రులు కలసిన శుక్రదశ యోగించును. కుజదశ యోగించదు. వ్యవహార చిక్కులు గలుగును. కుజశనులు కలసిన శనిదశ స్వల్పము గా యోగించును. కుజదశ యోగించదు. సంతాన విచారము గలుగును.

బుధగురులు కలసిన రెండు దశలు యోగించును. పంచమ నవమ కోణముల యందు కలసిన అఖండయోగము గలుగును. బుధశుక్రులు కలసిన శుక్రదశ స్వల్పముగా యోగించును. బుధదశ యోగించదు. బుధశనులు కలసిన శనిదశ స్వల్పముగా యోగించును. బుధదశలో శరీరపీడ, కళత్ర విచారము గలుగును. రెండుదశలు మారక లక్షణములు గలిగి యుండును.

గురుశుక్రులు కలసిన శుక్రదశ యోగించును. గురుదశ యోగించదు. గురు దశలో వ్యవహార చిక్కులు, శరీరపీడ, ధనవ్యయము గలుగును. గురుశనులు గలసిన శనిదశ యోగించును. గురుదశ యోగించదు. గురుదశలో శరీరపీడ, ధనవ్యయము, శత్రువృద్ధి గలుగును.

శుక్రశనులు కలసిన రెండు దశలు యోగించవు. కళత్ర విచారము ధనవ్యయము, వ్యవహార చిక్కులు గలుగును.

మీనలగ్నమునకు కుజగురులు రాజయోగ కారకులు. గురుడు యుభయ కేంద్రాధిపతియైనను లగ్నాధిపతియు దశమ కేంద్రదాధిపతి యగుటచే విశేషముగా యోగించును. గురు కుజులు గలసి కేంద్ర కోణము లందున్న గొప్పజాతక మగును. లేక వాహన ముద్రాధికారము గల గొప్ప ఉద్యోగము చేయును. చంద్రుడు పంచమ కోణాధిపతి యగుటచేత అఖండ యోగము నిచ్చును. ఈ లగ్నమున కుజగురు చంద్రులలో నెవరు కలసి యున్నను విశేష రాజయోగము గలుగును. బుధుడు యుభయ కేంద్రాధిపతి యగుట వలన లగ్నము గాక తక్కిన కేంద్రకోణముల యందు యోగించును. రవి శుక్రశనులు యే స్థానమందున్నను యోగించరు.

1. సూర్యుడు:- మీన లగ్నమై లగ్నమందు రవియున్న రవిదశలో శరీర పీడ, ధనవ్యయము, యోగహీనము, ఖ్యాతియును; ద్వితీయమందున్న ధననష్టము, శరీర పీడయును తృతీయమందున్న యోగభంగమును; చతుర్థ మందున్న స్వల్ప విద్య, భూమి, వాహనము, స్వల్ప యోగమును; పంచమమందున్న సంతాన సౌఖ్య హీనము, సుయోగమును, షష్టమమందున్న యోగహీనము, సంపూర్ణ ఆయురారోగ్య ములును, అష్టమ మందున్న యోగభంగము, విశేష కష్టములును; నవమమందున్న సుయోగమును, పూర్ణ ఆయురారోగ్యములును; దశమ మందున్న సుయోగము, స్వల్పధనము, విశేషఖ్యాతియును, ఏకాదశమందున్న స్వల్పయోగము, శత్రుబాధ, జయమును, ద్వాదశమందున్న యోగహీనము, శత్రురోగ ఋణములును రవిదశ యందు సంభవించును.

2. చంద్రుడు:- మీనలగ్నమై లగ్నమందు చంద్రుడున్న చంద్రదశలో అఖండ యోగము, పేరుప్రతిష్టలును, క్షీణచంద్రుడైన స్వల్పయోగము, సంతాన విచారమును, ద్వితీయమందున్న పూర్ణచంద్రుడైన విశేషధనము, ఖ్యాతియును క్షీణ చంద్రుడైన స్వల్పధనము, సుయోగమును, తృతీయ మందున్న పూర్ణచంద్రుడైన ప్రఖ్యాతి గల సంతానము, సుయోగమును, విశేష భాగ్యమును, క్షీణచంద్రుడైన స్వల్ప యోగమును, చతుర్థమందున్న పూర్ణ చంద్రుడైన విద్యాభివృద్ధి, భూలాభము, వాహనసౌఖ్యము, మాతృ సౌఖ్యము, పూర్ణయోగమును, క్షీణచంద్రుడైన స్వల్ప యోగము, విద్యాభివృద్ధియును, పంచమమందున్న పూర్ణచంద్రుడైన సుయోగము, మంచి సంతానమును, క్షీణచంద్రుడైన సంతాననష్టము, స్వల్పయోగమును, షష్టమ మందున్న పూర్ణ చంద్రుడైన స్వల్పయోగమును, క్షీణచంద్రుడైన యోగహీనము, శత్రురోగ ఋణములును, సప్తమమందున్న పూర్ణచంద్రుడైన సుయోగము, సుకళత్ర ము, క్షీణచంద్రుడైన స్వల్ప యోగమును, అష్టమమందున్న పూర్ణ చంద్రుడైన స్వల్ప యోగము, క్షీణచంద్రుడైన యోగహీనమును, నవమ మందున్న పూర్ణ చంద్రుడైన యోగ హీనము, సంతాన విచారము, క్షీణ చంద్రుడున్న యోగభంగమును, దశమ మందున్న పూర్ణచంద్రుడైన విశేష ఆచారము, తీర్థయాత్రలు, అఖండయోగము, క్షీణ చంద్రుడైన స్వల్ప ఆచారము, స్వల్ప యోగమును; ఏకాదశ మందున్న పూర్ణ చంద్రుడైన విశేష ధనార్జనము, తీర్థయాత్రలును; క్షీణచంద్రుడైన స్వల్పయోగము, అన్యాయ ధనార్జనమును సంభవించును. ద్వాదశమందున్న పూర్ణచంద్రుడైన

శుభకార్యముల వల్ల ధనవ్యయము. క్షీణచంద్రుడైన దుర్జన సాంగత్యము. దుర్వ్యయము సంభవించును.

3. కుజుడు:- మీనలగ్నమై లగ్నమున కుజుడున్న కుజదశలో సు యోగము. స్వల్ప శరీరసౌఖ్యమును; ద్వితీయమందున్న కుజదశలో సుయోగము. స్వల్ప శరీర సౌఖ్యమును ద్వితీయమందున్న సుయోగము. స్వల్ప కుటుంబ సౌఖ్యమును. తృతీయమందున్న యోగహీనము. అధికారములేని స్వల్ప వుద్యోగమును; చతుర్థమందున్న సుయోగము. శత్రులేక జ్ఞాతుల వల్ల భూలాభము. స్వల్పవిద్య భూమి. వాహనము. మాతృసౌఖ్యమును; పంచమ మందున్న అఖండయోగము. సంతానసష్టమును. షష్టమ మందున్న వ్యవహార చిక్కులు. యోగ భంగమును. సప్తమ మందున్న సుయోగము. కళత్ర పీడయును. అష్టమమందున్న పితృభాగ్య నాశము. కళత్రసౌఖ్య హీనమును; నవమమందున్న గొప్ప ఉద్యోగము లేక విశేష భూ లాభము. అఖండ యోగము. దశమమందున్న సుయోగమును. విశేష భూ లాభమును. ద్వాదశ మందున్న యోగహీనము. కళత్రవిచారము. ధనవ్యయమును కుజదశ యందు సంభవించును.

4. బుధుడు:- మీనలగ్నమై లగ్నమందు బుధుడున్న బుధదశలో యోగ హీనము. కళత్ర సౌఖ్యహీనము. సామాన్య విద్యయును. ద్వితీయ మందున్న యితర గ్రహములు లేకున్న మారకమును. తృతీయమందున్న యోగహీనము. పిరికి స్వ భావమును. చతుర్థమందున్న మాతృసౌఖ్యము. విద్య. భూమి. సుయోగమును. పంచమమందున్న సుయోగము. స్త్రీ వుపాసనమును. షష్టమమందున్న కళత్రపీడ. యోగ హీనమును. సప్తమమందున్న సుకళత్రము. ఉత్తర ఖండమందు మారకము సంభవించును అష్టమమందున్న యోగహీనము. కళత్రసౌఖ్యహీనము. సామాన్య యోగమును. నవమ మందున్న సుయోగము. విశేష భూలాభమును. దశమమందున్న సుయోగము. స్వతంత్ర వృత్తివల్ల జీవనమును. ఏకాదశ మందున్న పూర్ణయోగము. వాణిజ్యము వల్ల ధనలాభమును ద్వాదశమందున్న యోగభంగము. జ్ఞాతులతో విరోధము. వ్యవహార చిక్కులు. ధనవ్యయము. కళత్ర సౌఖ్యహీనము బుధదశలో సంభవించును.

5. గురుడు:- మీన లగ్నమై లగ్నమున గురుడున్న గురుదశలో ఖ్యాతి దేహదారుఢ్యము విద్యావినయ సంపన్నత. విశేషయోగమును; ద్వితీయమందున్న శరీరపీడ. ధనలాభమును; తృతీయమందున్న యోగహీనము. శత్రురోగ ఋణములు. సోదర వృద్ధియును; చతుర్థమందున్న పాండిత్యము. మాతృదీర్ఘా యుర్దాయము. భూ లాభము. సుయోగమును. పంచమమందున్న అఖండయోగము. పాండిత్యము. విశేష ఖ్యాతియును; షష్టమమందున్న యోగహీనము. శత్రురోగ ఋణములును; సప్తమ మందున్న సుకళత్రము. స్వల్పయోగము. శరీరపీడయును; అష్టమమందున్న దరిద్రము. విశేష కష్టములును; నవమమందున్న విశేషభాగ్యము విశేష భూలాభము. పిత్రార్జిత స్వార్జిత లాభము. అఖండయోగమును; దశమమందున్న శిష్టాచారము. గౌరవ వృత్తి

వల్ల జీవనము, రాజసన్మానము, విశేష యోగమును; ఏకాదశ మందున్న యోగ హీనము, సుఖహీనమును; ద్వాదశమందున్న తీర్థయాత్రలు, ధర్మకార్య ములకు ధన వ్యయమును గురుదశ యందు సంభవించును.

6. శుక్రుడు:- మీనలగ్నమై లగ్నమందు శుక్రుడున్న శుక్రదశలో సు యోగము, పేరుప్రతిష్టలును, విద్యావినయ సంపదయును; ద్వితీయమందున్న ధన వ్యయము, కుటుంబవృద్ధి, ధనార్జనమును, తృతీయ మందున్న స్వల్పయోగము, సోదరీ భాగ్యము, చతుర్థమందున్న మాతృ సౌఖ్యము, విద్య, భూమి, వాహనము, సుయోగమును; పంచమమందున్న సంతాన నష్టము, స్వల్పముగా మధ్యమధ్య యోగమును; షష్టమమందున్న యోగహీనము, సోదర సోదరీలతో వైరము, సప్తమ మందున్న సోదరనష్టము, శరీరపీడ, యోగ హీనమును అష్టమమందున్న విశేష ఆయుర్వృద్ధి, సుయోగమును, నవమ మందున్న సుయోగము, కళత్ర దుష్టస్వభావ మును, దశమమందున్న డాంబిక ఆచారము, రాజసన్మానము, ఏకాదశమందున్న సుయోగము, విశేష ధనలాభమును, ద్వాదశమందున్న తీర్థయాత్రులు, ధర్మ కార్యము లును శుక్రదశలో సంభవించును.

7. శని:- మీనము లగ్నమై లగ్నమున శనియున్న శనిదశలో స్వల్ప యోగము, సౌఖ్యహీనము, లోభత్వమును, ద్వితీయమందున్న సుయోగము, విశేష ధనార్జనము, విశేష ధనవ్యయమును, తృతీయమందున్న సంపూర్ణ ఆయుర్భాగ్య ములు, అఖండయోగమును, చతుర్థమందున్న సుయోగము, మాతృసౌఖ్యహీనము, స్వల్ప విద్య, భూమి, వాహనమును; పంచమమందున్న స్వల్పయోగము, సంతాన విచారమును, షష్టమమందున్న యోగహీనము, శతృ రోగఋణములును, సప్తమ మందున్న కళత్రమునకు లేక జాతకునకు మారకమును, అష్టమమందున్న సు యోగము, సమాన లాభవ్యయములును, నవమమందున్న పితృసౌఖ్యహీనము, స్వల్ప యోగమును, దశమ మందున్న లోభత్వము, విశేష ధనార్జనము, యోగహీనమును; ఏకాదశ మందున్న లోభత్వము, విశేష యోగమును; ద్వాదశ మందున్న తీర్థ యాత్రలు, దుర్వ్యయము, యోగహీనమును శనిదశ యందు సంభవించును.

8. రాహువు:- మీనము లగ్నమై లగ్నమున రాహువున్న రాహుదశలో శతురోగ ఋణములు, యోగహీనమును; ద్వితీయమందున్న శరీరపీడ, విశేష ధనార్జనము, ధనవ్యయము; సుయోగమును; తృతీయమందున్న సంపూర్ణ ఆయుర్భా గ్యములు, అఖండయోగమును, చతుర్థమందున్న సుయోగము, మాతృసౌఖ్యహీనమును, స్వల్పవిద్య, భూమి, వాహనమును; పంచమ మందున్న స్వల్పయోగము, సంతాన సౌఖ్య హీనమును; షష్టస్థానమందున్న సంపూర్ణ ఆయుర్భాగ్యములు, సుయోగమును, సప్తమమందున్న స్వల్ప యోగము, కళత్రవిచారము, శరీరపీడయును, అష్టమ మందున్న యోగహీనము, శతురోగ ఋణములును, నవమమందున్న యోగ హీనము, కుటుంబ వ్యవహార చిక్కులును, దశమమందున్న సుయోగము, స్వల్పతీర్థ యాత్రలును; ఏకాదశమందున్న స్వల్పయోగము, అన్యాయ ధనార్జనమును ద్వాదశ

మందున్న యోగహీనము, దుర్జన సహవాసము, దుర్వ్యయము, వ్యవహార చిక్కులు, అమానుషమును రాహుదశ యందు సంభవించును.

9. కేతువు:- మీన లగ్నమై లగ్నమందు కేతువున్న కేతుదశలో పారమార్థిక చింత, పట్టుదల, స్వల్పయోగమును, ద్వితీయ మందున్న యోగహీనము, శరీరపీడ, ధన వ్యయమును, తృతీయమందున్న స్వల్ప యోగము, పితంతు సోదరి వల్ల భాగ్య వృద్ధియును; చతుర్థమందున్న యోగహీనము; విద్యావిఘ్నము మాతృవిచారము, ధన వ్యయమును, పంచమ మందున్న సుయోగము; సంతానవిచారమును, షష్టమ మందున్న సుయోగము, విశేష శత్రురోగఋణములును, సప్తమమందున్న శరీరపీడ, కళత్ర విచారము, యోగహీనమును; అష్టమమందున్న యోగహీనము, దరిద్రము, విశేష కష్టములును; నవమమందున్న సుయోగము, సంపూర్ణ ఆయుర్భాగ్యములును; దశమ మందున్న స్వల్పయోగము, పారమార్థిక చింతయును, ఏకాదశమందున్న అన్యాయ ధనార్జనము; ద్వాదశమందున్న తీర్థయాత్రులు, విశేష ధనవ్యయము, పారమార్థిక చింతయును కేతుదశ యందు సంభవించును.

దశానాధునకు భుక్తినాధుడు వివిధ స్థానముల యందున్నప్పుడు జాతకునికి సంభవించు సాధారణ ఫలములు

దశానాధుడున్న స్థానము నుండి 1-2-3 స్థానముల యందు భుక్తి నాధుడైన పాపగ్రహమున్న వీని భుక్తికాలమునందు జాతకునికి దుఃఖము, దౌర్భాగ్యము సంభవించును. భుక్తినాధుడు శుభుడైన శుభఫలములు గల్గును. దశా నాధునితో కలసియున్న పాపగ్రహ భుక్తికాలమునందు జాతకునికి భార్యాబిడ్డల నాశము, సంపద భూముల నష్టము, సేవకుల నాశము, బంధు కలహము, అపఖ్యాతి, ఆకస్మిక అపవాదులు సంభవించును. దశానాధునకు ద్వితీయ మందున్న శుభ గ్రహభుక్తి యందు జాతకునికి మంచి ఆహార పానీయ సౌఖ్యము, నూతన వస్త్రాలంకార ఆభరణ సౌఖ్యము, వుదార స్వభావము, భార్యాబిడ్డల బంధు సౌఖ్యము సంభవించును. దశానాధునకు తృతీయస్థానము నందున్న శుభ గ్రహము యొక్క భుక్తియందు జాతకునికి ప్రభుత్వము ద్వారా ధనార్జన, సుగంధ వస్త్రాభరణ సౌఖ్యము, మంచి ఆరోగ్యము, మిత్రుల వలన సంతోషము గలుగును.

దశానాధునకు నాల్గవస్థానమందున్న శుభగ్రహ భుక్తియందు జాతకునికి భార్యాబిడ్డల సౌఖ్యము, గృహము, సంపద, వాహనసౌఖ్యము, మంచి భోజనపానీయ సౌఖ్యము, నూతనవస్త్ర ఆభరణలాభము, న్యాయబుద్ధి గల్గియుండును. దశానాధునకు నాల్గవ స్థానమున పాపగ్రహమున్న వీని భుక్తి కాలమున జాతకునికి పాపఫలములు సంభవించును. దశానాధునకు పంచమస్థానమునందున్న గ్రహభుక్తియందు జాతకునికి శిశుజననము గల్గును. పంచమ స్థానమునందున్న గ్రహము శుభుడైయున్న జన్మించిన శిశువు ఆరోగ్యము, సౌఖ్యము గలిగియుండును. అదేపాప గ్రహమైయున్న శిశువు మరణమును పొందును.

భుక్తినాధుడు పాపియైననూ స్వస్థానమునందుగాని లేక ఉచ్చస్థానము నందుగాని యున్నయెడల జాతకునికి ఆభుక్తికాలములో శుభఫలములు ప్రాప్తించును.

భుక్తినాధుడు శుభుడైనను తన స్వస్థానము నందుగాని లేక వుచ్చస్థానము నందుగాని లేకుండి దుర్బలుడైయున్న తన భుక్తికాలమున జాతకునికి కష్టములు సంభవించును.

దశానాధునకు షష్టస్థానము నందున్న పాపగ్రహ భుక్తియందు జాతకుడు అనారోగ్యవంతుడై చోరబుణ బాధలను పొందును. అదే శుభ గ్రహ భుక్తియైన జాతకుడు ఆరోగ్యవంతుడై స్నేహితులు బిడ్డలు గలవాడుగా యుండును. ఇటువంటి శుభఫలములు భుక్తినాధుడు స్వస్థానము లేక యుచ్చస్థానము నందున్న సంక్రమించును. దశానాధునికి సప్తమస్థానమున పాపగ్రహమున్న వీని భుక్తికాలమున జాతకునికి భార్యాబిడ్డల నాశము. బంధు నష్టము. ధననాశము. రాజాగ్రహము సంభవించును. దశానాధునికి సప్తమస్థానము నందున్న శుభగ్రహము నీచశత్రు క్షేత్రములను పొందకుండి భుక్తిజెందుచున్న అట్టి కాలమునందు జాతకునికి సౌఖ్యము. రత్నాభరణ వస్త్రలాభము గలుగును. దశానాధునకు అష్టమస్థానమున పాప గ్రహమున్న వీని భుక్తికాలమునందు జాతకునికి జ్వరము. చోరాగ్ని. భయము. రాజా గ్రహము. అనారోగ్య భోజనము. చివరకు మరణము సంభవించును. అదే శుభ గ్రహమై యున్న జాతకునికి ఈ గ్రహభుక్తి కాలమునందు ప్రారంభమున సంతోష సౌఖ్యమును తుదియందు కష్టనష్టములు సంభవించును. దశానాధునకు నవమ స్థానమునందున్న పాపగ్రహ భుక్తికాలము నందు ప్రధమదశలో జాతకునికి ప్రతిష్ట భంగము. మనోవ్యధ. పాపకార్యములు చేయుట మొదలగునవి సంభవించును. దశానాధునకు దశమస్థానమున పాపగ్రహ పానీయ సౌఖ్యము. నూతనవస్త్ర ఆభరణ లాభము. న్యాయబుద్ధి గల్గియుండును. దశానాధునకు నాల్గవస్థానమున పాపగ్రహ మున్న వీని భుక్తికాలమున జాతకునికి పాపఫలములు సంభవించును. దశనాధునకు పంచమస్థానము నందున్న గ్రహభుక్తియందు జాతకునికి శిశుజననము గల్గును. పంచమస్థానము నందున్న గ్రహము శుభుడైయున్న శిశువు ఆరోగ్యము. సౌఖ్యము గలిగియుండును. అదేపాపగ్రహమైయున్న శిశువు మరణమును పొందును.

భుక్తినాధుడు పాపియైననూ తన స్వస్థానము నందుగాని లేక ఉచ్చ స్థానము నందుగాని యున్న జాతకునికి ఆభుక్తికాలములో శభఫలములు ప్రాప్తించును. భుక్తినాధుడు శుభుడై తనస్వస్థానము నందుగాని లేక వుచ్చస్థానము నందుగాని లేకుండి దుర్బలుడై యున్న తన భుక్తికాలమున జాతకునికి కష్టములు సంభవించును.

దశానాధునికి షష్టస్థానము నందున్న పాపగ్రహ భుక్తి యందు జాతకుడు అనారోగ్యవంతుడై చోరబుణ బాధలను పొందును. అదే శుభ గ్రహ భుక్తియైన జాతకుడు ఆరోగ్యవంతుడై స్నేహితుల బిడ్డలు గలవాడుగా యుండును. ఇటువంటి శుభఫలములు భుక్తినాధుడు స్వస్థానము లేక యుచ్చస్థానము నందున్న సంక్రమించును. దశానాధునికి సప్తమస్థానమున పాపగ్రహమున్న వీని భుక్తికాలమున జాతకునికి భార్యాబిడ్డల నాశము. బంధునాశము. రాజాగ్రహము సంభవించును. దశానాధునికి సప్తమస్థానము నందున్న శుభగ్రహము నీచశత్రు క్షేత్రములను పొంద

కుండి భుక్తి జెందుచున్న అట్టి కాలమునందు జాతకునికి సౌఖ్యము. రత్నాభరణ వస్త్రలాభము గలుగును. దశానాధునకు అష్టమస్థానమున పాపగ్రహమున్న వీని భుక్తి కాలము నందు జాతకునికి జ్వరము. చోరాగ్ని. భయము. రాజాగ్రహము. .అనారోగ్య భోజనము. చివరకు మరణము సంభవించును. అదేశుభ గ్రహమై యున్న జాతకునికి ఈ గ్రహ భుక్తికాలము నందు ప్రారంభమున సంతోష సౌఖ్యమును తుదియందు కష్టనష్టములు సంభవించును. దశానాధునకు నవమ స్థానమునందున్న పాపగ్రహభుక్తియందు ప్రధమదశలో జాతకునికి ప్రతిష్టభంగము, మనోవ్యధ, పాపకార్యములుచేయుట మొదలగునవి సంభ వించును. దశానాధునకు నవమ స్థానమునందున్న శుభగ్రహ భుక్తియందు జాతకునికి వివాహవేడుకలు, యజ్ఞములు, ధర్మకార్యములు మొదలగునవి సంభవించును. దశానాధునకు దశమ స్థానమున పాపగ్రహమున్న వానిభుక్తి కాలమునందు జాతకుడు నష్టము, అపఖ్యాతి, అపాయములు అనుభవించును. దశానాధునకు దశమస్థానమున శుభగ్రహమున్న వాని భుక్తి కాలమున జాతకునికి సౌఖ్యము. బావులు త్రవ్వించుట. దేవాలయ నిర్మాణములు మొదలగు శుభకార్యములు చేయచుండును. దశానాధునకు ఏకాదశ స్థానమున పాపగ్రహమున్న వీని భుక్తికాలమునందు జాతకునికి సంపద, మిత్ర లాభము. బిడ్డలు. శ్రేయస్సు, తీరని ప్రతీష్ట మొదలగునవి గలుగును. దశానాధునకు ఏకాదశ స్థానమున శుభగ్రహమున్న వీనిభుక్తి కాలమునందు జాతకునికి సంపదవృద్ధి, రాజ గౌరవము, భార్యాబిడ్డల సౌఖ్యము గలుగును. దశానాధునకు ద్వాదశస్థానమున పాపగ్రహమున్న వీని భుక్తికాలమునందు జాతకునికి ధననష్టము, అధికారభంగము, మతిమరుపు. రాజాగ్రహము సంభవించును. దశానాధునకు ద్వాదశ స్థానమున పాప గ్రహమున్న వీని భుక్తికాలమునందు జాతకునికి ధననష్టము, అధికార భంగము, మతిమరుపు. రాజాగ్రహము సంభవించును. దశానాధునకు ద్వాదశస్థానమున శుభ గ్రహమున్న వీని భుక్తికాలమున జాతకునికి వస్త్రాభరణ లాభము, మంచి సౌఖ్యము మొదలగు సుఫలములు గలుగును.

మహాదశలో 6-8-12 స్థానాధిపతులయొక్క దశలు కష్టఫలముల నిచ్చును. మారక గ్రహము యొక్క దశాకాలమునందు 6-8-12 స్థానాధిపతులు భుక్తినాధులైన వాని భుక్తికాలము నందు గూడ జాతకునికి కష్టఫలములు సంభవించును. లగ్నాధిపతి మారక స్థానాధిపతితో గాని లేక షష్టాధిపతితో గాని కలసియున్న లగ్నాధిపతి భుక్తి కాలమునందు జాతకుడు జ్వరముతో బాధపడును. అష్టమ స్థానమున శని రాహుకేతువులున్న వీని భుక్తికాలము నందు జాతకునికి మనోవ్యధ, ఆయాసము, ఉబ్బసము, కలరా మొదలగు వ్యాధులు సంభవించును. మారక గ్రహముతో కలసిన యితరగ్రహముల భుక్తి కాలములయందు గూడ పై దుష్ఫలము లే సంభవించును. ద్వితీయ, తృతీయ, లాబాధిపతుల దశలు లేక భుక్తులు మధ్య మముగా యుండును. షష్ట, అష్టమ, ద్వాదశాధిపతుల యొక్క దశలు జాతకునికి కష్టములు దౌర్భాగ్యము గలుగును.

శుభదృష్టిగల గ్రహము తన భుక్తికాలము నందు జాతకునికి సంపద, గౌరవము, పట్టుదల, సంపూర్ణము, సౌందర్యము గలుగజేయును. షష్ట అష్టమా ధిపతులు పరస్పర దశాభుక్తినాధులైన వాని భుక్తికాలముల యందు జాతకునికి రాజాగ్రహము, భార్యాబిడ్డల నష్టము, స్త్రీలు సేవకుల విరోధము, మనోవ్యధ, చోరాగ్ని భయము, బంధువులవలన కష్టములు సంభవించును. దశానాధునకు ద్వాదశ మందున్న గ్రహభుక్తి యందు జాతకునికి ప్రతిష్టభంగము, కుటుంబములో కలతలు, పరదేశ నివాసము, నేత్రరోగము, హృద్రోగము, కాళ్ళయందు బాధలు సంభవించును.

దశానాదుడు పాపియై భుక్తినాధుడు గూడ పాపియైయున్న వీని భుక్తి కాలమునందు జాతకునికి ధననష్టము, భార్యాబిడ్డలు, బంధునాశము, రాజభయము, అధికార నష్టము సంభవించును. దశానాధదు శుభుడై భుక్తినాధుడు గూడ శుభుడైన, వీని భుక్తికాలమున జాతకునికి అధికార లాభము, ఆభరణసౌఖ్యము మొదలగు సు ఫలములు గలుగును. దశానాధుడు పాపియై భుక్తినాధుడు శుభుడైయున్న వీనిభుక్తి కాలమునందు జాతకునికి ప్రథమ దశయందు సంతోషసౌఖ్యములును తుదిదశ యందు దుఃఖము సంభవించును. దశానాధుడు శుభుడై భుక్తినాధుడు పాపియై యున్న వీని భుక్తికాలము నందు జాతకునికి ప్రధమదశయందు బాధ, దుఃఖమును, తుదిదశ యందు సంతోష సౌఖ్యములు గలుగును. శీర్షోదయ రాశుల యందున్న గ్రహభుక్తి ఫలములు భుక్తిప్రధమ భాగమునను, పృష్టోదయ రాశుల యందున్న గ్రహభుక్తి ఫలములు భుక్తితుది భాగమున సంభ వించును.

జాతకుని యొక్క ఫలములు నిర్ధారించుటకు పూర్వము పై అంశములు మనస్సు నందుంచుకొని గ్రహములయొక్క బలాబలములు గ్రహించి వానికి తగినట్లు శుభపాపఫల నిరూపణ చేయవలయును.

జాతక పారిజాతము, సారావళి, ఫలదీపిక, జాతక అలంకారము మొదలగు గ్రంథముల యందు గ్రహముల మహా దశా ఫలములు మరియు వాని భుక్తి ఫలములు ఈ క్రింది విధముగా వ్రాయబడి యున్నవి.

1. రవి మహాదశ

లగ్నము మొదలు కేంద్రకోణ యుచ్చ స్వక్షేత్రమందు గాని శుభగ్రహ సంబంధము గాని వీక్షణము గాని గలిగి రవి బలవంతుడై యున్న ఆ రవి మహా దశలో ధనకనక సమృద్ధి, పుత్ర లాభము, బుద్ధి, జ్ఞాన, కీర్తి, పౌరుష, అధికారాతిశయము, సుఖప్రాప్తి, ఈశ్వరాను గ్రహము, ధాన్యవృద్ధి, రాజ సన్మానము, రాజకీయోద్యోగము, పితృ సౌఖ్యము, శరీరారోగ్యము, నేత్ర సౌఖ్యము, మొదలగు శుభఫలములు గలుగును.

రవిమూల త్రికోణ రాశి భాగలలో గాని, స్వక్షేత్రము నందు గాని, యుచ్ఛ స్థానములో 10వ భాగముగు పరమోచ్ఛ స్థితిలో బలవంతుడు, లగ్నాత్తు కేంద్ర త్రికోణ స్థానము లందుగాని, లాభ స్థానము నందు గాని నవమ దశమాధిపతులతో గలసి యుండి అధికమైన శుభవర్గులను పొంది యున్న అట్టి రవి మహాదశ మహా సౌఖ్యము ధనము మొదలగు శుభఫలముల నిచ్చును. ఈ స్థానముల యందుండి రవి పంచమాధిపతితో గలిసియున్న అత్యంత సన్మానములను, గౌరవములను, పుత్ర లాభము, అధిక, భోగాదులు, మొదలగు శుభఫలములు గలుగును. మరియు నారవికి ద్వితీయాధిపతితో సంబంధము గలిగి నపుడు మహాభోగములు గల్గి జాతకుడు మంచి సంపన్నుడగును. చతుర్థాధిపతితో సంబంధము గల రవిదశ మూడు రకముల వాహన లాభములను గలుగు జేయును. రవి శుభస్థానముల యందుండి బలవంతుడై యున్న వాని మహాదశలో రాజాధికారము, గొప్ప ఉద్యోగము, ఖ్యాతి, విశేష ధనార్జనము గలుగును.

రవి నీచ షష్టాష్టమ వ్యయశత్రు క్షేత్రముల యందు పాపగ్రహములతో కలసి బలహీనుడై యున్న శత్రు భయము, నేత్ర రోగము, భోజన సౌఖ్య హీనము, జ్వరము, పితృవిచారము, వ్యాపార నష్టము, ద్రవ్య నష్టము, రోగము, రాజాగ్రహము, పితృ మరణము సంభవించును. రవి విశేష దుర్బలుడై యున్న శరీర పీడ, ఉద్యోగ భ్రష్టత్వము, శత్రువృద్ధి, పిత్రార్జిత ధనవ్యయము, సంతాన విచారము, కుటుంబ చిక్కులు మొదలగునవి గలుగును.

1. రవి మహాదశలో గ్రహముల యొక్క భుక్తి ఫలము

దశానాథుడైన రవి లగ్నము నందుండి కుజ, శని, రాహు కేతువుల భుక్తులు సంభవించి నపుడు, జాతకునికి ఉద్యోగ భంగము, రాజ్యనాశము, సంపద నష్టము, గృహనాశము, దౌర్భాగ్యము సంభవించును.

దశానాథుడైన రవి లగ్నము నందుండి గురు, శుక్ర, చంద్ర, బుధ భుక్తులు జరుగుచున్న కాలము నందు జాతకునికి భూలాభము, ధనలాభము, సంపద వృద్ధి, భార్యాబిడ్డల సౌఖ్యము గలుగును.

వృషభము లగ్నమై, నీచ స్థానమైన మకర రాశియందు భుక్తి నాధుడై గురుడున్ననూ, లగ్నము మీనమై శుక్ర భుక్తి జరుగుచున్ననూ, కుంభము లగ్నమై చంద్ర భుక్తి జరుగుచున్ననూ, లగ్నము వృశ్చికమై బుధభుక్తి జరుగుచున్ననూ, మరియు రవిదశ జరిగిన దశలలో 3 వది గాని, 5 వదిగాని లేక 7 వది గానియై యున్న జాతకునికి దౌర్భాగ్య ఫలములు సంభవించును.

జననకాలమున దశానాధుడైన రవి ద్వితీయ స్థానము నందుండి పాపగ్రహ భుక్తులు జరుగుచున్న అట్టికాలమున జాతకునికి ధననాశము, మనోవ్యధ, భయము, క్రూరవాక్కులు, నేత్ర రోగము సంభవించును.

జననకాలమున దశాలుధుడైన రవి ద్వితీయ స్థానము నందుండి శుభగ్రహములైన గురు, శుక్ర, వృద్ధి చంద్ర, పాపలతో యుతినొందని బుధ భుక్తి కాలము నందు జాతకునికి గొప్ప సౌఖ్యము, జ్ఞాన వృద్ధి, రాజ గౌరవము, వాహన సౌఖ్యము, ఆభరణ వస్త్ర లాభము గలుగును.

దశానాధుడైన రవి తృతీయ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న జాతకునికి సౌఖ్యము, ధైర్యము, సంపద, జయము, పుత్ర జననము గలుగును. పాపగ్రహ భుక్తుల యందు జాతకునికి చిక్కులు సంభవించును.

దశానాధుడైన రవి చతుర్ధ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న జాతకునికి భార్యాబిడ్డల సౌఖ్యము, సంపద వృద్ధి, వస్త్ర సుగంధ ద్రవ్యలాభము గల్గును. పాపగ్రహ భుక్తుల యందు మాతృ నాశము, మనోవ్యధ, రాజ అగ్ని భయము సంభవించును.

దశానాధుడైన రవి పంచమ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న జాతకునికి భూలాభము, ఉద్యోగము, పుత్ర జననము, వాహన ప్రాప్తి ఆభరణ లాభము గల్గును. పాపగ్రహ భుక్తుల యందు జాతకునికి రాజచోరాగ్ని భయము, పుత్రుల వలన సంకటనలు సంభవించును.

దశానాధుడైన రవి షష్ఠ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న జాతకునికి ప్రధమమున సౌఖ్యము, తరువాత అసౌఖ్యము సంభవించును. పాపగ్రహ భుక్తుల యందు జాతకునికి హానికరముగా యుండును. ఋణబాధ, రాజ, అగ్ని, చోర భయము సంభవించును.

దశానాధుడైన రవి సప్తమ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న జాతకునికి భార్య సౌఖ్యము, సంతోషము, వస్త్రవాహన ఆభరణ లాభము గల్గును. పాపగ్రహ భుక్తుల యందు దౌర్భాగ్యము, జ్వరము, రోగము, చిక్కులు, శత్రు భయము మొదలగునవి సంభవించును.

దశానాధుడైన రవి అష్టమ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న జాతకునికి సామాన్య సౌఖ్యము గల్గి మధ్య కాలములో కష్టములు సంభవించును. అంత్యకాలమందు సంతోషము, సౌఖ్యము గలుగును. పాపగ్రహ భుక్తుల యందు దౌర్భాగ్యము, జ్వరము, రోగబాధ లేక మరణము, హీనసత్వము గలుగును.

దశానాధుడైన రవి నవమ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న జాతకునికి యజ్ఞయాగాది ధర్మకార్యములు, పండుగలు, వేడుకలు

మొదలగునవి గల్గును. పాపగ్రహ భుక్తుల యందు జాతకునికి దౌర్భాగ్యము మాతాపితల నాశము సంభవించును.

దశానాధుడైన రవి దశమ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న జాతకునికి ఉద్యోగ వృద్ధి, రాజ్య లాభము, అధిక గౌరవము, మర్యాద గలుగును. పాపగ్రహ భుక్తుల యందు జాతకునికి ఉద్యోగ భంగము, సంపద నాశము రాజచోర అగ్నిభయము సంభవించును.

దశానాధుడైన రవి ఏకాదశ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న జాతకునికి అధిక సంపద, రాజసన్మానము, ప్రభువు భార్యబిడ్డల వల్ల ప్రేమ గల్గును. పాపగ్రహ భుక్తుల యందు దౌర్భాగ్యము తరువాత సౌఖ్యము సంభవించును.

దశానాధుడైన రవి ద్వాదశ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న జాతకునికి భూలాభము, పశులాభము, వస్త్రలాభము, ధాన్యలాభము, రత్నములు పగడములు, ఆభరణములు గల్గును. పాపగ్రహ భుక్తుల యందు అధిక భయము, ఉద్యోగ భంగము, స్వదేశము నుండి ప్రవాసము, రాజాను గ్రహము సంభవించును.

రవి దశా భుక్తి ఫలములు

రవి దశాభుక్తి కాలములో భుక్తినాధుడు శుభుడై యున్న శుభఫలములును, పాపుడై యున్న పాపఫలములు యిచ్చువాడగు చున్నాడు. శుభులు, పాపులను నిర్ణయించునపుడు గ్రహముల యొక్క స్థానబలము, స్వభావము, ఉచ్చనీచలు, కేంద్రమూల త్రికోణ స్థానములు, ఆధిపత్యములు మరియు వానికి నియమించిన నిబంధనలను బట్టి సాదారణముగా తెలుసుకొన వలెను. పూర్వ జన్మలో జేసిన పుణ్యాపాపములను బట్టి ఈ జన్మ యందు సుఖ దుఃఖములు గల్గు చుండును. జాతక చక్రములో గ్రహములున్న స్థానములు వాని బలాబలములను బట్టి జాతకునికి శుభాశుభములు యేకాలము నందు జరుగునది వాని దశాభుక్తుల వలన గ్రహించ గల్గు చున్నాము.

1. రవి దశలో రవి భుక్తి ఫలము -

రవి దశలో రవి భుక్తి యందు రవి శుభుడై బలము గల్గియున్న జాతకునికి సంపద వృద్ధి, ధాన్య వృద్ధి, ఆరోగ్యము, ప్రభువును సంతోష పెట్టునట్టి ఉన్నత శ్రేయస్సు, రాజ గౌరవము వలన ప్రతిష్ట, పారితోషికములు మొదలగునవి గల్గును.

రవి దశలో రవి భుక్తి యందు, రవి పాపియై బలహీనుడై యున్న జాతకునికి చోర, అగ్ని, అపాయము వలన భయము, శరీర అలసట, మనోరోగము, ప్రతిపనికి అడ్డంకులు, విదేశయానము, క్షయరోగము, పోరాటము, బంధు హాని, బ్రాహ్మణుల వలన చిక్కులు, కుటుంబములో రక్త స్రావము, తలనొప్పి, కుడి కాలి యందు నొప్పి, మధుమేహము, కొండలు, అడవుల యందు సంచారము, తండ్రి మరణము లేక యెడబాటు సంభవించును.

2. రవి దశలో చంద్ర భుక్తి ఫలము -

రవి దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి మిత్రలాభము, సంపద వృద్ధి, వాహనములు, రాజ గౌరవము, వివాహ వేడుకలు, శత్రుజయము, ధనలాభము, వ్యవసాయ లాభము, కష్టములు తొలగుట, గృహ నిర్మాణము, మిత్ర సమాగమము సంభవించును.

రవి దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి నీటిలో అపాయము, పాండు రోగము, అతి సారము కష్ట సంకటసులు, స్త్రీల వలన శత్రుత్వము, నేత్ర రోగము, గొప్ప కీడు, క్షయరోగము, నీటి కాలుష్యము వలన గలుగు రోగములు, అగ్నిభయము సంభవించును.

3. రవి దశలో కుజ భుక్తి ఫలము -

రవి దశలో కుజ భుక్తి యందు కుజుడు బలము గల్గియున్న జాతకునికి భూలాభము, వ్యవసాయ లాభము, గృహ నిర్మాణము, సాధారణ సౌఖ్యము గలుగును.

రవి దశలో కుజ భుక్తి యందు కుజుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి అగౌరవము, మనోవ్యధ, భూతభయము, రోగము, జ్వరము, ఆయుధ అగ్ని భయము, వ్యాజ్యములు, పైత్య రోగము, దాహ రోగము, బంధు హాని, స్వార్జిత హక్కుగల ఆస్తి నష్టము, వ్యవసాయము నందు ఆదాయము క్షీణించుట, అధికార నష్టము, శత్రు భయము, గాయములు, బంధు విరోధము, రాజ భయము, సంపద నష్టము గల్గును.

4. రవి దశలో రాహు భుక్తి ఫలము -

రవి దశలో రాహు భుక్తి యందు రాహువు శుభుడై బలము గల్గియున్న జాతకునికి సామాన్య సౌఖ్యము, మంచి ఆరోగ్యము, రాజ గౌరవము, ప్రతిష్ట, సంపద వృద్ధి, వివాహ వేడుకలు, బిడ్డల వలన ఆనంద సౌఖ్యము గలుగును.

రవి దశలో రాహు భుక్తి యందు రాహువు పాపియై బలహీనుడై యున్న జాతకునికి నూతన శత్రువులు, ధననష్టము, విషభయము, కామ సుఖము నందు మగత, తలనొప్పి, నేత్ర రోగము, ఆయుధ భయము, పుత్ర లేక సోదర లేక సోదరి ఆస్తి విభాగము లేక స్వదేశము నుండి పుత్ర ప్రవాసము, సోమరితనము కార్య భంగము, చోర అగ్ని బాధ ఎలుకల వల్ల ఆస్తి నష్టము గల్గును.

5. రవి దశలో గురు భుక్తి ఫలము -

రవిదశలో గురు భుక్తి యందు గురుడు శుభుడై బలము గల్గియున్న జాతకునికి విశేష కీర్తి, రాజ సన్మానము, వైభవము, ధర్మ కార్యములు, పుత్ర లాభము గౌరవము; విశేష ధనలాభము, శత్రు పరాజయము, ఆనందము, దైవపూజ, గురు బ్రాహ్మణ భక్తి, ప్రజా కార్యనిర్వహణలో గౌరవము, ప్రతిష్ట మొదలగునవి సంభవించును.

రవి దశలో గురు భుక్తి యందు గురుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి విశేష ధననష్టము, ధర్మ కార్యముల వల్ల ధనవ్యయము, పరదేశ నివాసము, చోర భయము, అగ్నిభీతి, ప్రభువుల వల్ల అపకారము, బంధు

భార్యాబిడ్డల నాశము, అనారోగ్యము, రాజాగ్రహము, భయము, నేత్ర రోగము ఊపిరి తిత్తులకు సంబంధించిన క్షయవ్యాధి మొదలగునవి సంభవించును.

6. రవి మహాదశలో శని భుక్తి ఫలము -

రవి దశలో శని భుక్తి యందు శని శుభుడై బలము గల్గియున్న జాతకునికి రాజ సన్మానము, రాజుల వల్ల ధనలాభము, సౌఖ్యము, పుత్ర సంతానము, వేదాంత శ్రవణము, ధాన్యలాభము, వేడుకలు, శత్రు పరాజయము, శరీర సౌఖ్యము, గంధ మాల్యాంబరములు గలుట మొదలగునవి సంభవించును.

రవి దశలో శని భుక్తియందు శని పాపియై బలహీనుడైయున్న జాతకునికి ధననష్టము, గొప్ప దుఃఖము, ధనధాన్యాది నాశము, బంధు కలహము, శత్రు వృద్ధి, నీచుల సహవాసము, స్నేహితులతో శత్రుత్వము, అవయవములలో లోపము, పక్షవాతము, బంధు నాశము, వాహన నష్టము, జ్వరము, గాయములు, మధు మేహము, కుష్ఠము, భార్యానాశము, మనోవ్యధ, శత్రువుల వలన చిక్కులు, ఆస్తి నష్టము, శ్లేష్మ వ్యాధి, అందరితో విరోధము, అధిక వ్యయము, బిడ్డలు విడిపోవుట, సుఖవ్యాధులు, వస్త్ర నష్టము, భార్యా అనారోగ్యము, బొడ్డు వద్ద బాధ సంభవించును.

7. రవి దశలో బుధ భుక్తి ఫలము -

రవి దశలో బుధ భుక్తి యందు బుధుడు శుభుడై బలము గల్గియున్న జాతకునికి విశేష ధనలాభము, కీర్తి, ధైర్యము, వస్త్రాభరణములు, సంపద, శిల్ప విద్యా ప్రవీణతయు, శరీర సౌఖ్యము, అధికారము, పరిపాలన, రాజ పారితోషికములు, ఆభరణములు, వస్త్రలాభము గల్గును.

రవి దశలో బుధ భుక్తి యందు బుధుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి అన్ని విధముల పరాభవము, విదేశ వాసము వల్ల దుఃఖము, చోర అగ్ని భూపతుల వల్ల భయము, వ్యాపారము వలన ధనవ్యయము, బంధు విరోధము, శరీర బాధ, మనోవ్యధ, రక్తస్రావము, వ్యాజ్యములు, వాక్కు స్వాతంత్రియములపై ఆంక్ష, వాతపిత్త శ్లేష్మ రోగములు వలన భయము, చర్మ రోగములు, కామెర్లు, కడుపు నొప్పి, అంత్య కాలమున బాధాకరమైన సంకటనలు సంభవించును.

8. రవిదశలో కేతు భుక్తి ఫలము -

రవి దశలో కేతు భుక్తి యందు కేతువు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి వ్యవసాయము వల్ల ధనలాభము, గోలాభము, విద్యా సౌఖ్యము, బంధు సమాగమము, భోజనాంతర సౌఖ్యము, స్వబంధువుల వల్ల పూజత్వము, శ్రేయస్సు మొదలగునవి గలుగును.

రవి దశలో కేతు భుక్తి యందు కేతువు పాపియై బలహీనుడై యున్న జాతకునికి స్థాన భ్రష్టత్వము, రాజభీతి, చోరభయము, శత్రుపీడ, వంచనము, వైరాగ్యము, శత్రువుల వల్ల బంధనము, మిత్ర నాశము, శత్రు భయము, ధననాశము, అధికార నష్టము, మతిమరుపు, విష బాధ, వ్యాజ్యము, పోరాటము, కర్ణబాధ, నేత్ర రోగము, గురువుకు అనారోగ్యము, కుటుంబ సభ్యులతో కలతలు, బంధువుల వలన చిక్కులు మొదలగునవి సంభవించును.

9. రవి దశలో శుక్ర భుక్తి ఫలము -

రవి దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు శుభుడై బలము గల్గియున్న జాతకునికి రాజ్యలాభము, ధన ప్రాప్తి, ఛత్ర చామరాది వైభవము, వాహనము, రాజ సన్మానము, వ్యాపారమువల్ల ధనలాభము, కామసుఖము, గృహము' నందు వివాహాది వేడుకలు, అధిక ఆదాయము, సంతోషము, సౌఖ్యము గలుగును.

రవి దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి కళత్ర పీడ, మహా దుఃఖము, ధనధాన్యాది నాశము, శత్రువృద్ధి, వ్యాపారము వల్ల ధననష్టము, జ్వరము, మేహవాత నొప్పులు, స్థాన భ్రష్టత్వము, కడుపు నొప్పి, మూల వ్యాధి, గృహ నాశము, భార్యాబిడ్డలకు తీరని రోగము, శిరోరోగము, గొంతుకలో బాధ సంభవించును.

2. చంద్ర మహాదశ

చంద్రుడు పూర్ణుడై శుభుడుగా యుండి కేంద్ర కోణ యుచ్ఛ క్షేత్రముల యందున్న మంత్రముల వల్ల ఐశ్వర్యము, స్త్రీ ధనక్షేత్ర వృద్ధి, వస్త్రాలంకారము, పరిమళ ద్రవ్యముల వల్ల ధనార్జనము, రాజాను గ్రహము, శరీర సౌఖ్యము, ధనము, సంతానము, రత్నములు, సౌఖ్యము, వ్యవసాయాభి వృద్ధి, బలము దారాపుత్రాది సౌఖ్యమును గలుగును. మఱియు మాతృ సుఖము, తటాక, క్షేత్ర, ఆరామ గృహ, ధ్వజ, పరస్త్రీ శోభనాందోళికాది శుభకార్య సిద్ధి యగును.

చంద్రుడు నీచ షష్టాష్టమ వ్యయముల యందున్న క్షీణచంద్రుడైనను చంద్ర మహా దశలో వ్యవసాయము వల్ల నష్టము, ధాన్యహాని, మాతృపీడ, దుఃఖము, వ్యాపారము వల్ల ధననష్టము, వాత రోగము, పరదేశ నివాసము, శత్రువృద్ధి మొదలగునవి గలుగును. మఱియు ఈ పాప చంద్రదశలో అన్నహీన, కృపనత్వ, బుద్ధిహీనత, జీగుప్స, మాతృహాని, క్రోధ, శీతజ్వరాధి దుష్ట ఫలములు నిచ్చును.

చంద్రుడు వివిధ స్థానముల యందున్నపుడు వాని దశా భుక్తి ఫలములు

జననకాలమున దశానాథుడైన చంద్రుడు లగ్నము నందుండి శుభులైన శుక్ర గురు, చంద్ర, బుధ భుక్తులు జరుగు చున్నపుడు జాతకుడు ఆరోగ్యవంతు డగును. ప్రభువులో ప్రేమించబడు వాడుగను, వస్త్ర, వాహన, ఆభరణములు గల వాడుగా యుండును. పాపగ్రహ భుక్తుల యందు జాతకునికి దౌర్భాగ్యము, పశువులు, వ్యవసాయ భూముల నాశము సంభవించును.

దశానాథుడైన చంద్రుడు ద్వితీయ స్థానము నందుండి పాపగ్రహ భుక్తులు జరుగు కాలము నందు జాతకుడు కొన్ని కారణాంతరముల వలన భార్యకు, బిడ్డలకు, బంధువులకు, ప్రభువుకు భయపడ వలసి యుండును. శుభగ్రహ భుక్తుల యందు జాతకుడు మంచి ఆహారము, పానీయము, వస్త్రములతో సౌఖ్యమును పొందుట, ఆశావాదియై మెలుకువ గల్గి యుండును.

దశానాథుడైన చంద్రుడు తృతీయ స్థానము నందుండి, శుభగ్రహ భుక్తులు జరుగు కాలమున జాతకునికి రాజ గౌరవము, సౌఖ్యము గల్గును. పాపగ్రహ భుక్తుల యందు రాబడి క్షీణించుట, ధైర్యము విడనాడుట సోదర మరణము సంభవించును.

దశానాథుడైన చంద్రుడు చతుర్ధ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న కాలము నందు జాతకుడు అన్ని విధముల అతి సౌఖ్యవంతుడై ప్రభువుచే ప్రేమించబడు వాడుగా యుండును. పాపగ్రహ భుక్తుల యందు జాతకునికి దిక్కులేని జీవితము, భార్య, గృహ, ధననష్టము, రాజభీతి, చోర, అగ్ని భయము సంభవించును.

దశానాథుడైన చంద్రుడు పంచమ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న కాలము నందు జాతకుడు భార్య,బిడ్డలు, స్నేహితులతో సంతోషముగా యుండుట, ధనము, వస్త్రములు గలవాడుగా యుండును. పాపగ్రహ భుక్తుల యందు జాతకుడు చికాకు చెందుట, ప్రజానుకూలము లేక పోవుట, భార్యా పుత్ర, రాజ భయము గల్గి బాధ నొందు చుండును.

దశానాథుడైన చంద్రుడు షష్ట స్థానము నందుండి పాపగ్రహ భుక్తులు జరుగుచున్న కాలము నందు జాతకునికి వ్యవసాయ భూముల నష్టము, ఋణబాధ, మూత్ర వ్యాధి, క్షయరోగము, పాండు రోగము సంభవించును. శుభగ్రహ భుక్తి కాలము నందు జాతకునికి అందరితో స్నేహము, రాజ, చోర, అగ్ని భయము లేకుండుట సంభవించును.

దశానాథుడైన చంద్రుడు సప్తమ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న కాలము నందు జాతకునికి భార్యాబిడ్డల సౌఖ్యము, వాహన లాభము, వస్త్రాభరణ లాభము గల్గును. పాపగ్రహ భుక్తుల యందు దేశము నుండి ప్రవాసము భార్యా బిడ్డలు, బంధువులు మఱియు ధననష్టము సంభవించును.

దశానాథుడైన చంద్రుడు అష్టమ స్థానము నందుండి పాపగ్రహ భుక్తులు జరుగుచున్న కాలము నందు అధిక భయము, భార్యాపుత్రుల మరణము, చెడు పదార్ధ భోజనము, పరాజయము సంభవించును. శుభగ్రహ భుక్తుల యందు మంచి సౌఖ్యము, ప్రతిష్ట, ధైర్యము, వాహన ప్రాప్తి, ఆభరణ లాభము గల్గును.

దశానాథుడైన చంద్రుడు నవమ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న కాలము నందు జాతకుడు సౌఖ్యముగా నుండుట, ధర్మకార్యములు, యజ్ఞములు, వివాహ వేడుకలు జరుపుట, తనపనులు జయ ప్రదముగా నెరవేర్చు కొనుట, భార్యతో సౌఖ్యము, అభివృద్ధి చెందుట మొదలగునవి సంభవించును. పాపగ్రహ భుక్తుల యందు జాతకునికి మతి చాంచల్యము, చర్మము, క్షీణించుట, వృత్తి, ధనము, గృహనాశము సంభవించును.

దశానాథుడైన చంద్రుడు దశమ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న కాలము నందు జాతకునికి తన పని యందు ప్రత్యేక ఆసక్తి, శాస్త్ర జ్ఞానము, స్వశక్తిచే కావలసినవి సంపాదించుకొనుట సంభవించును. పాపగ్రహ భుక్తుల యందు అసౌఖ్యము, వృత్తినష్టము, భయము, అప్రతిష్ట సంభవించును.

దశానాథుడైన చంద్రుడు యేకాదశ స్థానము నందుండి శుభగ్రహ భుక్తులు జరుగుచున్న కాలము నందు జాతకునికి అనేక విధముల ధనలాభము, ధాన్యలాభము వస్త్రములు, వాహన ప్రాప్తి సంభవించును. పాపగ్రహ భుక్తుల యందు ధననష్టము, వ్యవసాయ భూములు, ధాన్య నష్టము, శరీర బాధ, నేత్ర రోగము, రాజ చోరభయము సంభవించును.

దశానాథుడైన చంద్రుడు ద్వాదశ స్థానము నందుండి పాపగ్రహ భుక్తులు జరుగుచున్న కాలము నందు జాతకునికి ధననాశము, దౌర్భాగ్యము, ప్రతివానితో విరోధము సంభవించును. శుభగ్రహ భుక్తుల యందు ధనార్జన వల్ల సౌఖ్యము, భార్యా బిడ్డలు, స్నేహితులతో సౌఖ్యము, ఆభరణ వస్త్రలాభము, వాహన ప్రాప్తి మొదలగునవి సంభవించును.

చంద్ర మహాదశలో గ్రహ భుక్తి ఫలములు

1. చంద్ర దశలో చంద్ర భుక్తి ఫలములు -

చంద్ర దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు బలవంతుడై శుభుడై యున్న జాతకుడు మంచి ఆరోగ్యము గల్గి సంతోషముగా నుండుట, ధనాదాయము యెక్కువగా యుండుట, వాహన ప్రాప్తి, రాజ పారితోషికములు, పుత్రులు గల్గి యుండును. పుత్రిక జననము, వస్త్రలాభము, తల్లి వద్దనుండి తాను కోరినది గ్రహించుట, కామ సుఖము, తలవని తలంపుగా యొక కన్యకతో వివాహము, నాగరికత ఆధ్యాత్మిక సంబంధమైన వారితో కలిసి యుండుట, అనుకున్న పనులన్నియు సక్రమముగా నెరవేర్చుకొనుట, పుత్ర జననము సంభవించును.

చంద్రుడు బలహీనుడై పాపియై యున్న చంద్ర భుక్తి అంత్యకాలము నందు ధననాశము, ఉద్యోగ భంగము, మనోవ్యాకులత, మాతృ మరణము, అసౌఖ్యము, బంధునాశము, కారాగార వాసము, దారాపుత్రాది పీడ, శరీర పీడ, ఋణవృద్ధి వ్యాపారము వల్ల ధన నష్టము మొదలగు దుష్ఫలములు సంభవించును.

2. చంద్ర దశలో కుజ భుక్తి ఫలము -

చంద్ర దశలో కుజ భుక్తి యందు కుజుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి మాతృ, బంధు నాశము, రోగబాధ, యితరులకు హాని గలిగించుటలో తెలివి, ఉద్యోగ భంగము, జ్వరము, కడుపులో బాధ, దెయ్యము మొదలగు శక్తులు ఆసించుట, పైత్యము, వేడి, రక్తము చెడిపోవుట, మనస్సు, శరీర బరువు, శత్రు చోర బాధ, ధననాశము, ప్రతిష్ట భంగము, తగవులు, ఉన్మాదము, కుష్ఠురోగము మొదలగునవి సంభవించును.

చంద్ర దశలోకుజ భుక్తి యందు కుజుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి రాజ పారితోషికములు, సౌఖ్యము, వస్త్రములు, ఆభరణములు, పొలము, పనులు, యింటి పనుల యందు విరామము లేకుండుట, చేపట్టిన పనులు నెరవేర్చుట మొదలగునవి సంభవించును.

3. చంద్ర దశలో రాహు భుక్తి ఫలము -

చంద్ర దశలో రాహు భుక్తి యందు రాహువు పాపియై బలహీనుడై యున్న జాతకునికి చర్మవ్యాధులు, మధుమేహ రోగము, సుఖవ్యాధులు, శత్రువుల వలన అగౌరవము, బంధువులకు రోగము, ఉరుముల వర్షము వలన అపాయము, భోజనము, పానీయము, అజీర్ణ రోగము వలన బాధ, సువర్ణ నాశము, శత్రుభయము, రోగము, దుఃఖము, నీరు, స్త్రీల వలన పోట్లాటలు, రాజభీతి, బిడ్డలకు రోగము సంభవించును.

చంద్ర దశలో రాహు భుక్తి యందు రాహువు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి కావలసినంత ధన, ధాన్య, సంపద, భూములు గల్గి యుండుట, శిశు జననము, మహమ్మదీయ ప్రధాని నుండి పారితోషికములు గల్గును. రాహువు శుభునితో సంబంధ మొంది యున్న జాతకునికి అధిక శుభఫలములు గలుగును.

4. చంద్ర దశలో గురు భుక్తి ఫలము -

చంద్ర దశలో గురు భుక్తి యందు గురుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి శుభకార్యములు, ధర్మకార్యములు, ధనసౌఖ్యము, భార్యాబిడ్డల సౌఖ్యము, రాజ పారితోషికములు, పెద్దవారి యొక్క మర్యాద, శిశు జననము, వస్త్రాభరణ సౌఖ్యము, స్నేహితుల సమాగమము, రాజ గౌరవము, జయము, గుఱ్ఱములు, ఏనుగులు, సంపద సౌఖ్యము, రాజ స్నేహము, పుత్ర జననము ఆవులు, దూడలు మొదలగునవి గలవాడుగా యుండును.

చంద్ర దశలో గురు భుక్తి యందు గురుడు బలహీనుడై పాపియైయున్న జాతకునికి ఉద్యోగ భంగము, .మనోవ్యధ, పోరాటము, పుత్ర మరణము, గృహ వాహన వస్త్ర నాశము గల్గును.

5. చంద్ర దశలో శని భుక్తి ఫలము -

చంద్ర దశలో శని భుక్తి యందు శని పాపియై బలహీనుడై పాపియై యున్న జాతకునిక్ రాజాగ్రహము వలనను చోరీవలన ధననాశము, శరీర బలహీనత, భార్యా నాశము, రోగబాధ, కారాగార వాసము, అమర్యాద, తల్లి విషయములో ధన చిక్కులు, క్షయరోగము, పైత్యరోగము, అనేక విధములైన జాడ్యములు, భార్యకు అనారోగ్యము, బిడ్డలు, స్నేహితులకు అనారోగ్యము, పెద్ద ఉపద్రవము లేక మరణము సంభవించును. పశు నష్టము, మనోవ్యధ, భార్య లేక భర్త మరణము, ఆస్తి నష్టము మొదలగునవి సంభవించును.

చంద్ర దశలో శని భుక్తి యందు శని శుభుడై బలము గల్గియున్న జాతకునికి సంపద, పుత్రుడు, స్నేహితులు, భూగృహ లాభము, రాజ పారితోషికములు, వివాహ వేడుకలు, వాణిజ్యము వల్ల, ధనలాభము, దారా పుత్రుల అభివృద్ధి, రాజమూలమున ధనలాభము, ఋణనాశము గలుగును.

6. చంద్ర దశలో బుధ భుక్తి ఫలము -

చంద్ర దశలో బుధ భుక్తి యందు బుధుడు. శుభుడై బలము కల్గి యున్న జాతకునికి తీరని సౌఖ్యము, పుత్రుని ద్వారా గోవులు, గుఱ్ఱములు, ఏనుగులు, ధనము సంపాదించుట, ప్రత్యేక సౌకర్యములు, సంపద, ఆభరణములు, పుత్ర జననము తలచిన పనులు నెరవేరుట, జ్ఞానాభివృద్ధి, అదిక లాభము సంభవించును. బుధుడు పాపియై బలహీనుడై యున్న వాని భుక్తి కాలము నందు, శరీరమునకు అనారోగ్యము, భార్యాబిడ్డల విరోధము, యింకొక ప్రదేశమునకు ప్రయాణము, మనోవ్యధ, చోర, అగ్ని రాజభయము సంభవించును. కుటుంబములో కలతలు మొదలగునవి గూడా సంభవించును.

7. చంద్ర దశలో కేతు భుక్తి ఫలము -

చంద్ర దశలో కేతువు భుక్తి యందు కేతువు పాపియై బలహీనుడై యున్న జాతకునికి మాతాపితలకు, సోదరులకు దురదృష్టము, ధననాశము, బంధు నాశము, మనస్సుకు అసౌఖ్యము, నీటి అపాయము, సేవకులకు, బానిసలకు చిక్కులు, అగ్ని భయము, ఎడమ నేత్ర రోగము, శత్రుత్వము, అందరిచే ద్వేషించబడుట, శిక్ష మొదలగునవి సంభవించును.

చంద్ర దశలో కేతువు భుక్తి యందు కేతువు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి భార్యాబిడ్డల సౌఖ్యము, అధిక ఆదాయము, కోర్కెలు నెరవేర్చుట, గొప్ప అభివృద్ధి, యాత్రా ప్రదేశములందు పవిత్రమైన స్నానము, దేహారోగ్యము, బంధు మిత్ర సమాగమము, భోజనము సౌఖ్యము, అంబర భూషణాది లాభము గలుగును.

8. చంద్ర దశలో శుక్ర భుక్తి ఫలము -

చంద్ర దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు శుభుడై బలము గల్గియున్న జాతకునికి స్త్రీల ద్వారా సౌఖ్యము, భూములు, పశువులు, నావలు, నీళ్ళు, వాహనముల ద్వారా ధనము వివాహము కుదుర్చుకొనుట, వివాహ వేడుకలలో అధిక వ్యయము, యెక్కువ మంది స్నేహితులు, పుత్రులు, మనుమలు, మనుమరాండ్రతో సుఖసౌఖ్యము, సువర్ణము, ఆభరణములు, వ్యవసాయ పరికరములు, ధాన్యము, మొదలగునవి గల్గి యుండును.

చంద్ర దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి శుక్రవారముల యందు శత్రుత్వము, శత్రువుల వలన పనులకు అడ్డంకులు, ఆస్తి నాశము, బంధు దుఃఖము, రోగము, ఆకస్మిక పోరాటము, ఉద్యోగ భంగము, అధికార నష్టము, మనోవ్యథ, నీటి వలన శరీర రోగము, గృహ నాశము, భోజన సౌఖ్యహీనము, మలిన వస్త్రములు, శుభకర్మ నాశము, ఋణవృద్ధి, శత్రువృద్ధి, నీచ స్త్రీ సంగమము, దుష్ట వార్త, బంధు ద్వేషము గలుగును.

9. చంద్ర దశలో రవి భుక్తి ఫలములు -

చంద్ర దశలో రవి భుక్తి యందు రవి పాపియై బలహీనుడై యున్న జాతకునికి స్థానచలనము, ప్రవాసము, మేహరోగము, కర్మనాశము, రాజభయము, చోరభీతి, నీచ స్త్రీల కొరకు ఆసక్తి, ఆస్తి నష్టము, బంధు విరోధము, జ్వరబాధ, నేత్ర రోగము, పైత్యరోగము, స్నేహితులు, బంధువులతో పోరాటము, లోజ్వరము, మనోచంచలనము, కారణములేని మరణము మొదలగునవి సంభవించును.

చంద్ర దశలో రవి భుక్తి యందు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి రాజ గౌరవము, అధిక బలము, రోగవిముక్తి, శత్రు క్షయము, ప్రభుత్వము ద్వారా ఆదాయము, గృహము నందు వివాహ వేడుకలు, విందుల వలన భూలాభము, ధైర్యము, ధనలాభము, పుత్రలాభము యుద్ధ జయము, మంచి ఉద్యోగము, విశేష కీర్తి గలుగును.

3. కుజ మహాదశ

కుజుడు శుభుడై కేంద్ర కోణ యుచ్చ లాభ స్థానముల యందున్న విశేష భూలాభము, రాజ మూలమున ధనలాభము, సోదరవృద్ధి ఆయురారోగ్యవృద్ధి, పశు

సమృద్ధి, రాజ సన్మానము, యిష్టవస్తు లాభము, జ్ఞానము, నిర్మల మనస్సు, పరాక్రమము, శత్రునాశము గలుగును.

కుజుడు పాపుడై నీచ షష్టామ వ్యయస్థానముల యందున్న శత్రుభయము, మతిపీడ, దారాపుత్ర విచారము, ధననాశనము, జ్వర భయము, పిత్త దోషము, రక్తదోషము, సోదర మిత్ర విరోధము, అగ్ని భీతి, క్షేత్ర నష్టము, వ్రణము, నేత్ర బాధ, రాజ పీడ, ఆయుధ భీతి మొదలగునవి సంభవించును.

కుజ మహాదశలో గ్రహముల భుక్తి ఫలములు

1. కుజ దశలో కుజ భుక్తి ఫలము -

కుజ దశలో కుజ భుక్తి యందు కుజుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి భూలాభము, ధనలాభము, ధారాపుత్రాది సౌఖ్యము, భ్రాతృ సౌఖ్యము, మనస్సంతోషము, వ్యవసాయము, విశేష ధనలాభము, నష్టపడిన ఆస్తి సంపాదించు కొనుట, రాజ గౌరవము, జనన వేడుకలు మొదలగునవి సంభవించును.

కుజ దశలో కుజ భుక్తి యందు కుజుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి కళత్ర పీడ, బంధు విరోధము, గృహ నష్టము, ధనవ్యయము, సోదర హాని, దుర్వృత్తి, స్ఫోటక బాధ, వ్రణపీడ, స్థాన భ్రష్టత్వము, బంధనము, శత్రువృద్ధి, భూత భయము, రాజాగ్ని భయము, అధిక పైత్యము, నీచులతో విరోధము, ప్రభువు వలన ప్రమాదము, కలతలు మొదలగునవి గలుగును.

2. కుజ దశలో రాహు భుక్తి ఫలము -

కుజ దశలో రాహు భుక్తి యందు రాహువు శుభుడై బలము గల్గియున్న జాతకునికి సమాన లాభ నష్టములు, సమాన మిత్ర శత్రువులు, శరీర పీడ గల్గి శీఘ్రమే నివారణము, ఉద్యోగము వలన ధన లాభము, ధనవ్యయము గలుగును.

కుజ దశలో రాహు భుక్తి యందు రాహువు పాపియై బలహీనుడై యున్న జాతకునికి విష పీడ, శస్త్ర బాధ, విదేశ గమనము, మరణ భయము, గోమహిష్యాది నాశము, గర్భపాతము వల్ల స్త్రీ నాశనము, అజ్ఞానము వల్ల అపవాదము, జంతు భయము, శత్రు పీడ, చోర భయము, ఆకలి బాధ, భూతావేశము, మేహరోగ బాధ, విగళ బంధనము, రాజభయము, శిరస్సు, నేత్రములు, కడుపు నందు బాధ, పెద్దలు బంధువుల నాశము, ఆపదలు, మూత్ర రోగము, గడ్డలు, స్థానచలనము, నీచ రోగముల వలన హింస సంభవించును.

3. కుజ దశలో గురు భుక్తి ఫలములు -

కుజ దశలో గురు భుక్తి యందు గురుడు బలవంతుడై శుభుడై యున్న జాతకునికి ధనధాన్య సమృద్ధియు, దాసదాసి జనవృద్ధి, పుత్ర లాభము, అన్నదాన ఫలము, వాహన సౌఖ్యము, ఉద్యోగాభివృద్ధి, రాజ సన్మానము, కీర్తి, ధర్మ మూలకముగా ధనసంపాదన, యొక గుంపునకు నాయకత్వము, జ్ఞానము, ప్రభువుల ఉపకారము వలన సంపద వృద్ధి, దారాపుత్ర బంధువుల వలన గౌరవము, సౌఖ్య జీవనము మంచి స్వభావము, ప్రేమ, దైవ బ్రాహ్మణ భుక్తి, తీర్థ యాత్రలు, అతిథి సత్కారము, బిడ్డలు, అనేక మంది స్నేహితులు గలవాడుగా యుండును.

కుజ దశలో గురు భుక్తి యందు గురుదు పాపియై బలహీనుడై యున్న జాతకునికి ధనవ్యయము, దారా పుత్రాదులకు శరీర పీడ, ధర్మము వల్ల ధన వ్యయము, పరదేశ నివాసము, శరీర పీడ, ఉద్యోగము వల్ల లాభము స్వల్పమును, ఖర్చు అధికము విషభయము, రోగ బాధ, తప్పులు చేయుట, రాజ చోర అగ్ని భయము, మూత్రరోగము, కర్ణరోగము, కుటుంబ ఆస్తి నాశము, ఉత్తర దిశ యందు అనేక శత్రువులు గలుగుదురు.

4. కుజ దశలో శని భుక్తి ఫలము -

కుజ దశలో శని భుక్తి యందు శని శుభుడై బలవంతుడై యున్న జాతకునికి ఉద్యోగము వల్ల ధనలాభము, సేవకావృత్తి వల్ల జీవనము, అన్యాయార్జితము, పుత్ర పౌత్రాభివృద్ధి, భూలాభము, వాహన సౌఖ్యము, నీచ ప్రభు సమాగమము, రాజ్యలాభము, ప్రతిష్ఠ, ధాన్య వృద్ధి, దారాపుత్ర సౌఖ్యము సంభవించును.

కుజ మహా దశలో శని భుక్తి యందు శని పాపియై బలహీనుడై యున్న జాతకునికి దుఃఖము, శస్త్ర పీడ, బంధునాశము, పశు క్షయము, విశేష రోగపీడ, దారా పుత్రాది నాశము, శత్రువృద్ధి, ప్రభువుల వల్ల బంధనము, పరదేశ నివాసము, ఉద్యోగ భ్రష్టత్వము, ధనహాని, మానహాని, బంధు మిత్రులతో విరోధము, బిడ్డలకు సంకటనలు, ఆపదలు, మనోవ్యధ, సంపద నాశము, శత్రువుల వలన చోరత్వము, అధిక భయము, వాత రోగము, లేక మరణమైననూ సంభవించును.

5. కుజ దశలో బుధ భుక్తి ఫలములు -

కుజ దశలో బుధ భుక్తి యందు బుధుడు శుభుడై బలము గలిగియున్న జాతకునికి లిపివిద్య, వర్తకము, శిల్ప విద్య - ఈ తంత్ర విద్యల వల్ల ధనార్జనము, విశేషఖ్యాతి, సోదరులు మిత్రుల వల్ల సహాయము, వివాద మందు పూర్ణ జయము, వ్యాపారుల వల్ల ధనలాభము, ధాన్యవృద్ధి, భార్యాబిడ్డల సౌఖ్యము, సుందరమైన స్త్రీతో సాంగత్యము, సంపద వృద్ధి, దీర్ఘరోగముల నుండి విముక్తి సంభవించును.

కుజ మహా దశలో బుధభుక్తి యందు పాపియై బలహీనుడై యున్న జాతకునికి అపవాదులు, సర్ప భయము, శత్రు భయము, చోరుల వలన చిక్కులు, ధననాశము, నీచులతో సహవాసము, రాజాగ్రహము, కూలీలతో విరోధము, అప జయము, భార్యాబిడ్డల నాశము, పైత్యరోగము, వ్యాపారము వల్ల ధననష్టము, శత్రు వృద్ధి, జ్ఞాతులవల్ల బాధ, కుటుంబ కలహము, బంధుమిత్ర విరోధము గలుగును.

6. కుజ దశలో కేతు భుక్తి ఫలములు -

కుజ దశలో కేతు భుక్తి యందు కేతువు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి ఉద్యోగము వల్ల, ధనలాభము, నీచుల వల్ల ధనప్రాప్తి శరీర రోగము వల్ల బాధ, శీఘ్ర నివారణము, కుటుంబ మందు విరక్తి, పురాణ శ్రవణము, భూలాభము, పుత్రజననము, ధనవృద్ధి, అధిక సౌఖ్యము, ప్రతిష్ట, ప్రభువు వద్దకు రాయబారిగా వెళ్ళి జయమును గాంచుట సంభవించును.

కుజ దశలో కేతు భుక్తి యందు కేతువు పాపియై బలహీనుడై యున్న జాతకునికి నీచులతో విరోధము, దుష్ట వ్యాపారము, ధననష్టము, వాగ్వాదము వల్ల

పాప వృద్ధి, ధర్మము వల్ల ధనవ్యయము, ఋణము, దారాపుత్రాది పీడ, విశేష శత్రువృద్ధి, ప్రభువు వల్ల బంధనము, స్ఫోటకము, వ్రణము, మనో దుఃఖము, నేత్ర రోగము, కడుపులో రోగము, పోట్లాటలు, సంకటనలు, పిడుగు పాటు లేక విద్యుచ్ఛక్తి వలన అపాయము ఆయుధ అగ్ని వలన ఆకస్మిక అపాయము, పరదేశ నివాసము, సంపద నాశము, భార్యా నాశము లేక మృత్యు భయము, స్త్రీల ద్వారా విరోధము, శరీర రోగము, విషభయము, స్త్రీలపై నింద సంభవించును.

7. కుజ దశలో శుక్ర భుక్తి ఫలములు -

కుజ దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు శుభుడై బలము గల్గియున్న జాతకునికిబంగారు ముత్యముల లాభము, బుద్ధికుశలత, స్త్రీ సంభోగము, ధనలాభము, రాజమూలమున ధనలాభము, గొప్ప ప్రభు సన్మానము, దారా పుత్రాభివృద్ధి, వస్త్రాభరణ లాభము, మాతృ మూలమున ఆదాయము, ఉద్యోగా భివృద్ధి, భార్యా బిడ్డల సౌఖ్యము దీర్ఘ కాలము నుండి ఆసించిన ఆస్తి చేజిక్కుట, పెద్దలు మఱియు సుందరమైన స్త్రీతో సమాగమము, దైవపూజ, వాహనప్రాప్తి గలుగును.

కుజ దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి గాయములు, వ్రణముల బాధ, యుద్ధము నందు అపజయము, పరదేశ నివాసము, సేవకుల నష్టము, దొంగల వలన చోరీ, యెడమ నేత్రము నందు బాధ, నరముల రోగము, స్త్రీలతో శత్రుత్వము, మోసము, ప్రతిష్ట భంగము, రోగవృద్ధి, ధారాపుత్ర విరోధము, వ్యవసాయము వల్ల ధనవ్యయము, స్థాన భ్రష్టత్వము, దుఃఖము, నీచ వృత్తి వల్ల జీవనము సంభవించును.

8. కుజ దశలో రవి భుక్తి ఫలములు -

కుజ దశలో రవి భుక్తి యందు రవి శుభుడై బలవంతుడై యున్న జాతకునికి ఉద్యోగలాభము, వాహన సౌఖ్యము, రాజ సన్మానము వల్ల వైభవము, దారాపుత్రాధి సౌఖ్యము, బంధు మిత్ర సమాగమము, గృహ లాభము, భూలాభము, పశువృద్ధి, ధాన్యవృద్ధి, విద్య, చోరత్వము, అధిక ధనము, కుటుంబ సభ్యులు, బంధువులతో స్నేహము, కలతల యందు ఆసక్తి, గౌరవము, ప్రతిష్ట గలిగి యుండుట, రాజగౌరవము, యుద్ధము నందు జయము, వ్యాపార వృద్ధి గలుగును.

కుజ దశలో రవి భుక్తి యందు రవి పాపియై బలహీనుడై యున్న జాతకునికి విశేష శత్రువృద్ధి, మానహాని, దారాపుత్రాది పీడ, రోగ వృద్ధి, ఋణ వృద్ధి, భార్యా నాశము, రోగములు, రాజాగ్రహము, మాతాపితల ఆగ్రహము, శిరోరోగము, పోరాటము, శత్రుభయము, యొక బ్రాహ్మణుని వలన చిక్కులు, మంచి స్వభావము గల భార్యకు రోగము, అందరితో విరోధము, దుఃఖము, మనోవ్యధ, అగ్నిభయము మెడ యందు నొప్పి, కుష్టురోగము సంభవించును.

9. కుజ దశలో చంద్ర భుక్తి ఫలము -

కుజ దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు శుభుడై బలము గల్గి యున్న జాతకునికి వస్త్రాభరణా లంకారము, స్త్రీ సహాయము వల్ల ఉద్యోగము, జలాగ్ని వల్ల ధనలాభము, దారాపుత్రాభి వృద్ధి, గంగా స్నాన ఫలప్రాప్తి, పురాణ శ్రవణము, గొప్ప సౌఖ్యము, సంతోషము, అనేక విధముల ఆదాయము, అనేక

మందితో యెడబాటు, జలుబు, పైత్య శరీరము, పుత్రజననము, విశ్రాంతి, వస్త్రాభరణ నవరత్న ప్రాప్తి సంభవించును.

కుజ దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి జలగండము వలన భయము, మాతృపీడ, పరదేశ నివాసము, శత్రు మూలమున ధన వ్యయము, ఋణవృద్ధి, వ్యాపారము వల్ల నష్టము, శరీర రోగము, వాతరోగము వల్ల బాధ, భార్యాబిడ్డల నాశము, మనోరోగము, రాజ భయము, పశుధాన్య క్షయము, రాజచోర అగ్ని భయము, పెద్దల వలన చిక్కులు, స్థాన చలనము సంభవించును.

4. రాహు మహాదశ

శుభరాహు మహాదశలో రాహువు యుచ్చ, కేంద్ర కోణ, శుభక్షేత్రముల యందు బలముగా యున్న రాజ్యలాభము, పుత్రలాభము, ధనధాన్యాభి వృద్ధి, రాజమూలమున ధనలాభము, ప్రభావము, తీర్థయాత్రలు, పురాణ శ్రవణము, కర్మసిద్ధి మొదలగు సుఫలములు గలుగును.

పాప రాహువు నీచ అష్టమ వ్యయము లందు దుర్బలముగా యున్న రాహుదశలో దూరదేశ ప్రయాణము, దుఃఖము, అరణ్య వాసము వలన భయము, దారాపుత్రాది పీడ, నీచవృత్తి వల్ల జీవనము, సౌఖ్యము లేని భోజనము, సుఖము లేని కళత్రము, దుష్టపుత్ర సంతానము, ఉద్యోగ భంగము, విష జ్వరము, సర్పభీతి, సర్వాంగ రోగము, దుఃఖము, విరోధము, వృకాత్మతనము, శత్రుపీడ, దేహ పీడ, చోర భయము అగ్నిభీతి, రాజుల వల్ల బాధ గలుగును.

రాహు దశా ప్రారంభమున దుఃఖమును, మధ్యమందు సౌఖ్యమును కీర్తియును అంత్యమందు స్థాన భ్రష్టత్వము, గురుపిత్రాది నాశనము సంభవించును.

రాహు మహాదశలో గ్రహముల యొుక్క భుక్తి ఫలములు

1. రాహుదశలో రాహు భుక్తి ఫలము -

రాహు దశలో రాహు భుక్తి యందు రాహువు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి ఉద్యోగము వల్ల ధనలాభము, గృహలాభము, భూలాభము, ధనవృద్ధి, పశుధాన్యాభి వృద్ధి, వ్యవసాయము వల్ల ధనార్జనము, రాజ సన్మానము వల్ల ధనలాభము, బంధు మరణము, సంతోషము, వాహన ప్రాప్తి, వస్త్రాభరణ లాభము, శుభ కార్యములు భార్యాబిడ్డల సౌఖ్య వృద్ధి గలుగును.

రాహు దశలో రాహు భుక్తి యందు రాహువు పాపియై బలహీనుడై యున్న జాతకునికి పితృమాతృ వినాశము, శత్రువృద్ధి, రాజుల వల్ల బంధనము, దారాపుత్రాది పీడ, శత్రువుల వల్ల ఋణము, విషము వల్ల రోగము, కాలుష్యమైన నీరు, పరస్త్రీలతో సాంగత్యము, దగ్గర బంధువుల నాశము లేక యెడబాటు, వినరాని మాటలు, మోసగాండ్ల వల్ల చిక్కులు, అధికార నష్టము, భార్యానాశము, సంపద క్షయము, తండ్రి మరణము, ఆయుధ చోరాగ్ని విషభయము, ప్రభువుల వల్ల నాశము మనోవ్యధ, భార్యకు తీరని దుఃఖము, యొుక చాడీలు చెప్పువాని వలన కలతలు సంభవించును.

2. రాహుదశలో గురు భుక్తి ఫలము -

రాహు దశలో గురు భుక్తి యందు గురుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి ఉత్తమ పురుష సహవాసము, స్త్రీ పుత్ర సౌఖ్యము, తీర్థ స్నాన ఫలము ఔదార్య సాహసములు, స్వర్ణరత్న భూషణ ధనలాభము, యజ్ఞ యాగములు, భార్యా సౌఖ్యవృద్ధి, శిశుజననము, వాహన ప్రాప్తి, వివాహ వేడుకలు, దేవ బ్రాహ్మణపూజ, రోగవిముక్తి, సంసార సుఖము, రాజ గౌరవము, తలంచిన పనులు నెరవేరుట, బ్రాహ్మణుల వలన ఆదాయము సంభవించును.

రాహు దశలో గురు భుక్తి యందు గురుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి కుటుంబ కలహము, బంధుమిత్ర విరోధము, శుభకార్యముల వల్ల ధన వ్యయము, ఋణవృద్ధి, స్వల్ప దుఃఖము, స్వల్ప సౌఖ్యము, పుణ్య పాపమిశ్ర ఫలములు, మాత భార్యాబిడ్డలకు అనారోగ్యము, పెద్ద సోదరుని మృతి, ధననాశము, ప్రతి పని యందు అడ్డంకులు, దైవ ప్రసంగముల యందు నిరుత్సాహము సంభవించును.

3. రాహు దశలో శని భుక్తి ఫలము -

రాహు దశలో శని భుక్తి యందు శని శుభుడై బలవంతుడై యున్న జాతకునికిగొప్ప ఉద్యోగము, విశేష గౌరవము, శూద్రమూలమున ధనలాభము, అందోళి కాది వాహన సౌఖ్యము, దారాపుత్రవృద్ధి, దేహారోగ్యము, మనస్సంతోషము, యశో వృద్ధి, వ్యవసాయాభివృద్ధి, పశువృద్ధి, భూలాభము, సంతాన లాభము, భ్రాతృ మాతృ సౌఖ్యము, వివాహ వేడుకలు, రాజపారితోషికములు, ధనవృద్ధి, సంతోషము గల్గును.

రాహు దశలో శని భుక్తియందు శని పాపియై బలహీనుడై యున్న జాతకునికి దుఃఖము, మానభంగము, వృక్షాత్పతనము వలన భయము, దుస్సాంగత్యము, దుష్ట కార్యములు, పరస్త్రీ సంభోగము, భార్యా వియోగము, కుక్షి రోగము, నేత్ర రోగము, జలగండము, విషభయము, విమానము వృక్షము పైనుండి పతనము, మూలవ్యాధి, వాత నొప్పులు, చోరాగ్ని భయము, భార్యాబిడ్డలు సోదరులతో అపార్థములు, సేవకుల నాశము, అధికార నష్టము, దుఃఖము, జ్వరము, తీరని వ్యాజ్యములు, పోట్లాటలు వాత పైత్యరోగము సంభవించును.

4. రాహు దశలో బుధ భుక్తి ఫలము -

రాహు దశలో బుధ భుక్తి యందు బుధుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి వివాహాది సౌఖ్యము, వాహన సౌఖ్యము, పుత్ర లాభము, ధనవృద్ధి, కుటుంబ సౌఖ్యము, వేశ్యాసంభోగము, అనాచారము, దాంబికము, వ్యాపారము వల్ల ధనలాభము, ఋణ విముక్తి, జ్ఞాతుల వల్ల ధనలాభము, దైవభక్తి, వస్తు లాభము, పెద్దవారిని ప్రతిఘటించు శక్తి గలవారుగా యుండును.

రాహు దశలో బుధ భుక్తి యందు బుధుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి జ్ఞాతివృద్ధియు, వ్యాపారము వల్ల ధనవ్యయము, వ్యవసాయ వర్తకము వల్ల నష్టము, బంధు నాశము, పదభ్రష్టత్వము, మహాద్వేషము, బంధుద్వేషము, మనో వ్యథ, భార్యా బిడ్డల నాశము, రాజాగ్రహము, ఆకస్మిక సంకటనలు, రాజ భయము, చోరుల వలన నష్టము సంభవించును.

5. రాహు దశలో కేతు భుక్తి ఫలము -

రాహు దశలో కేతు భుక్తి యందు కేతు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి బంధు సన్మానము, వాహన సౌఖ్యము, ధనలాభము, సుగంధ పరిమళ ద్రవ్య ప్రాప్తి, పశువృద్ధి, వ్యవసాయము, భూములు వల్ల ధనలాభము, విద్యాభివృద్ధి, బంధు స్నేహము, రాజ పారితోషికములు, ఆభరణ లాభము, ఆరోగ్యము గలుగును.

రాహు దశలో కేతు భుక్తి యందు కేతువు పాపియై బలహీనుడై యున్న జాతకునికి సంతాన విచారము, మిత్ర నష్టము, కళత్రపీడ, గొప్ప ఆపత్తు, రాజుల వల్ల చోరుల వల్ల ధననాశము, బంధు నష్టము, వ్యాధి, శిరోరోగము, నేత్ర రోగము, మూలవ్యాధి, ఉద్యోగ భంగము, స్థాన చలనము, ఆకస్మిక విరోధము; జ్వరము, మిత్ర సమాగమము, ఆయుధ అగ్ని, శత్రువుల వల్ల బాధ, విష భయము సంభవించును.

6. రాహు దశలో శుక్ర భుక్తి ఫలము -

రాహు దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి భులాభము, పుత్ర సౌఖ్యము, శుభకార్యములు, పశువృద్ధి, ధనధాన్యాభివృద్ధి, గొప్ప ఉద్యోగ ప్రాప్తి, వాహన సౌఖ్యము, సంసార సుఖము, రత్నాభరణ లాభము, పరస్త్రీలతో సమాగమము, రాజగౌరవము సంభవించును.

రాహు దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి అనారోగ్యము, అమర్యాద, రాజ చోర అగ్ని వల్ల బాధ, ఉద్యోగ భంగము, దుఃఖము, కళత్ర పుత్ర వినాసము, విశేష శత్రు వృద్ధి, కారాగార వాసము, శిరోబాధ, బంధు విరోధము, వాత శ్లేష్మ రోగములు మొదలగునవి సంభవించును.

7. రాహు దశలో రవి భుక్తి ఫలము -

రాహుదశలో రవి భుక్తి యందు రవి శుభుడై బలవంతుడై యున్న జాతకునికి దారా పుత్రాది సౌఖ్యము, రాజుల వల్ల ధనలాభము, రాజ్యలాభము, వస్త్ర వాహనాలంకార ప్రాప్తి, ధాన్యవృద్ధి, రాజ గౌరవము గలుగును.

రాహు దశలో రవి భుక్తి యందు రవిపాపియై బలహీనుడై యున్న జాతకునికి యుష్ణ జ్వరము వలన సంతాపము, శిరోభ్రమణము, జన విరోధము, నేత్ర రోగము, మహా భయము, స్థాన భ్రష్టత్వము, పరదేశ నివాసము, గురు పిత్రాది నాశము, విశేష శత్రువృద్ధి, ధననష్టము, రాజ చోర అగ్ని భయము, విష భయము, కారాగార వాసము, బంధు నాశము, భార్యా పుత్ర నాశము, శిరోరోగము, అధిక నేత్ర బాధ, రాజా గ్రహము, అపాయము, ధారా పుత్ర సోదరుల కలతలు మరియు వీరి వలన భయము, స్థాన చలనము సంభవించును.

8. రాహు దశలో చంద్ర భుక్తి ఫలము -

రాహు దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి జలయానము వల్ల ధనలాభము, క్షేత్ర వృద్ధి, వాహన సౌఖ్యము, కళత్ర సౌఖ్యము, సంతాన వృద్ధి, రాజ్యనాశము, ధనవృద్ధి, స్వకర్మచేయుట, శాంతము, దానధర్మములు, ప్రయత్నించిన పని నెరవేరుట మొదలగునవి గలుగును.

రాహు దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడుపాపియై బలహీనుడై యున్న జాతకునికి వ్యవసాయము వల్ల నష్టము, ఋణవృద్ధి, చర్మకము వల్ల

నష్టము, దారాపుత్రులకు శరీరపీడ, భూనాశనము, పశునష్టము, ధనక్షయము, మాతృ నాశము, అలసట, బలహీనత, మధుమేహ రోగము, కామెర్ల రోగము, రక్తహీనత మరియు మరణము, పోట్లాటలు, మనోవ్యథ, భార్యా నాశము, ధనధాన్య క్షయము, పశు క్షయము, జలగండము, అధికార నష్టము, నేత్ర రోగము, కాలి యందు బాధ సంభవించును.

9. రాహు దశలో కుజ భుక్తి ఫలము -

రాహు దశలో కుజ భుక్తి యందు కుజుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి రాజ పూజ్యత, పుత్ర సంతాన లాభము, విద్యాభి వృద్ధి, వాహన సౌఖ్యము, అలంకార ప్రాప్తి, భోజన సౌఖ్యము, వస్త్ర లాభము, వ్యవసాయము వల్ల ధనలాభము, వివాహ వేడుకలు, రాజ పారితోషికములు, ప్రతిష్ట గలుగును.

రాహు దశలో కుజ భుక్తి యందు కుజుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి గృహ క్షేత్రనాశము, రాజచోరాగ్ని పీడ, మనో ఏకలత్వము, సోదర నష్టము, స్ఫోటక క్షయబాధ, విశేష శరీర పీడ, శత్రువృద్ధి, రాజుల వల్ల బంధనము, కారా గృహ ప్రవేశము, కళత్ర విచారము, ఆయుధ చోర అగ్ని భయము, అధికార చలనము, గొప్ప రోగము వలన మరణము, నేత్ర రోగము, ఉద్రేగము, నీచజాతి వారి వలన చిక్కులు, విషభయము మొదలగు దుష్ఫలములు సంభవించును.

5. గురు మహాదశ

గురుడు శుభుడై కేంద్ర కోణముల యందు బలముగా యున్న దారాపుత్రాదుల సౌఖ్యము, గ్రామాదికారము, జనపాలత్వము, అశ్వాధియాన లాభము, పుణ్య కార్యములు, సుజన సహవాసము, సాధుజన విద్యా ప్రసంగము, ధన కనక సమృద్ధి, ధాన్యవృద్ధి, పశువృద్ధి, మొదలగు సత్ఫలములు గలుగును.

గురుడు పాపుడై షష్టాష్టమ వ్యయన్థానముల యందున్న గురుదశలో ధనవ్యయము, పశునష్టము, రాజ భయము, అతివ్యాధి, ధైర్యహాని, ధాన్యనాశము, బ్రహ్మ ద్వేషము, పితృ దుఃఖము, క్రోధము, అన్నాభావము, వ్యవసాయము వల్ల నష్టము, భూవ్యయము, బంధు విరోధము, భూ వివాదము, మనోదుఃఖము, రోగ భయము, విదేశ వాసము, కష్టము, సమస్త దుఃఖములు గలుగును.

గురు మహా దశలో గ్రహముల యొక్క భుక్తి ఫలములు

1. గురు దశలో గురు భుక్తి ఫలము -

గురు దశలో గురు భుక్తి యందు గురుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి దారా పుత్రాదుల సౌఖ్యము, గ్రామాధికారము, జనపాలత్వము, అశ్వాధి యాన లాభము, పుణ్యకార్యములు, సుజన సహవాసము, సాధుజన విద్యా ప్రసంగము, ధన కనక సమృద్ధి, ధాన్యవృద్ధి, పశువృద్ధి, రత్నాభరణములు, భార్యా బిడ్డలు స్నేహితుల ప్రేమ, రాజ సన్మానము, వాహన లాభము, మంచి అదృష్టము పవిత్రమైన ప్రజల గురువులతో సహవాసము, తన కోర్కెలు నెరవేరుట, సంతోషము, సుగుణవతి యైన స్త్రీ లాభము, కనికరమైన పనుల యందు ఆసక్తి గలుగును.

గురు దశలో గురు భుక్తి యందు గురుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి విశేష దుఃఖము, రాజుల వల్ల ధననాశము, ఉద్యోగ భంగము, దుఃఖము, ధనధాన్య నాశము, కుటుంబ కలహము, దారాపుత్రుల శరీర పీడ, మనోవ్యథ,

బంధువులు శత్రువుల వల్ల విరోధము, భార్యా పుత్ర మరణము, ఉద్యోగ భంగము సంభవించును.

2. గురు దశలో శని భుక్తి ఫలము -

గురు దశలో శని భుక్తి యందు శని శుభుడై బలము కల్గి యున్న జాతకునికి శరీరారోగ్యాభి వృద్ధి, రాజపూజ్యత, కృషివల్ల లాభము, స్థల వృద్ధి, ధాన్యవృద్ధి, బంధు దారాపుత్ర సౌఖ్యము, అలంకార ప్రాప్తి, ఉద్యోగాభివృద్ధి, ఆభరణ వస్తు లాభము, వాహన ప్రాప్తి సంభవించును.

గురు దశలో శని భుక్తి యందు శని పాపియై బలహీనుడై యున్న జాతకునికి కామక్రోధము వల్ల దుఃఖము, తాపత్రయము వల్ల భయము, బంధుమిత్ర విరోధము వ్యభిచారము వల్ల రోగము, అధర్మ ప్రవర్తన, ధన హాని, గ్రామాధిపత్యము, అబద్ధ సాక్ష్యము, కుటుంబ కలహము, గృహనాశము, మనో దుఃఖము, శత్రువృద్ధి, కారాగార ప్రవేశము, అందిరితో శత్రుత్వము, స్త్రీ దుఃఖము వలన బలహీనత, సేవకుల బాధ, అధిక వ్యయము, కార్యభంగము, మనో చపలత్వము, బ్రహ్మణుల వల్ల అధిక బాధ, వేశ్యలతో సహవాసము, మత్తు పానీయములు త్రాగుట, ప్రతిష్ట క్షయము, అనారోగ్యము, నేత్ర రోగము, బిడ్డలకు రోగము, కీళ్ళవాత నొప్పులు, ఉద్యోగ భ్రష్టత్వము, మధ్య భాగములో దౌర్భాగ్యము, అంత్యము నందు శుభము సంభవించును.

3. గురు దశలో బుధ భుక్తి ఫలము -

గురు దశలో బుధ భుక్తి యందు బుధుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి కుసుమ శయనము, వస్త్రాలంకారము, భూలాభము, కుటుంబ సౌఖ్యము, ఔదార్యము, శుభకార్యములు, సమస్త విద్యల యందు నేర్పరితనము, గణితము, వ్యవసాయము వల్ల ధనలాభము, వైశ్యుల ధనము వల్ల భోగము, బహుజన స్నేహము వాహనము, గౌరవము, సంపద వృద్ధి, బ్రాహ్మణుల యొక్క ప్రేమ, భార్యాబిడ్డల సౌఖ్యము, దైవభక్తి, ప్రతిష్ట గలుగును.

గురు దశలో బుధ భుక్తి యందు బుధుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి ఉత్సాహ భంగము, పశు నష్టము, భూవ్యయము, సువర్ణ వస్త్ర నాశనము, స్థానభ్రష్టత్వము, ద్వేషము, విద్యావిఘ్నము; వ్యవసాయ నష్టము, పర్తకము వల్ల నష్టము, బంధు నష్టము, దుఃఖము, దాసదాసీ జననష్టము, దారాపుత్ర పీడ, పరదేశ నివాసము, సంపద నష్టము, జ్వరము, సుఖవ్యాధులు, క్రూర వాక్కులు, స్త్రీల వలన దుఃఖము, జూదము, త్రాగుడు, వాతపిత్త శ్లేష్మరోగములు సంభవించును.

4. గురు దశలో కేతు భుక్తి ఫలము -

గురు దశలో కేతు భుక్తి యందు కేతువు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి వ్యవసాయము, పశువృద్ధి, భూలాభము, విద్యాభివృద్ధి, బంధువులతో స్నేహము భోజన సౌఖ్యము; వస్త్ర సౌఖ్యము, బంధు గౌరవము, దారాపుత్రాదుల సౌఖ్యము, విశేష పుణ్యకర్మలు, తీర్థ యాత్రలు మొదలగులవి గల్గును.

గురు దశలో కేతు భుక్తి యందు కేతువు పాపియై బలహీనుడై యున్న జాతకునికి పేదరికము, జ్వర బాధ, భార్యాపుత్ర మరణము, రాజ చోర అగ్ని

భయము ఆయుధము వలన గాయములు, సేవకులతో విరోధము, మనోవ్యధ, భార్యా బిడ్డలకు రోగము, గురువు స్నేహితులతో యెడబాటు, పరదేశ నివాసము, స్థాన భ్రష్టత్వము రాజుల వల్ల బాధ, నేత్ర రోగము, గురుని వల్ల ఆపత్తు, పుణ్య కర్మ విఘ్నము, ధర్మము వల్ల ధనవ్యయము, ఋణవృద్ధి గల్గును.

5. గురు దశలో శుక్ర భుక్తి ఫలము -

గురు దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి రాజ్యలాభము, రాజ్య సన్మానము, వస్త్ర వాహనాలంకారము సంతోషము, యశోవృద్ధి, స్త్రీ పుత్ర ధనసంపత్తు, ఉత్తర ఖండ మందు భాగ్యము, మనోధైర్యము రాజానుగ్రహము, ఉద్యోగ ప్రాప్తి, వివాహ వేడుకలు, రాజ పారితోషికములు, మాతాపిత బిడ్డల సౌఖ్యము, పశులాభము, మంచి అధికారము, భూవృద్ధి, ధనవృద్ధి, దగ్గర బంధు వర్గముతో స్నేహము సంభవించును.

గురు దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి ఉద్యోగ భంగము, దుఃఖము, ధనధాన్య నాశము, స్థానభ్రష్టత్వము, కళత్ర పీడ, భూవివాదము, బంధునష్టము, పుత్రవిచారము, రోగవృద్ధి, ఋణవృద్ధి, కారాగార వాసము, సంకెళ్ళు, రోగ బాధ, భార్యామరణము, మూత్ర రోగము, బంధువుల వలన చిక్కులు సంభవించును.

6. గురు దశలో రవి భుక్తి ఫలములు -

గురు దశలో రవి భుక్తి యందు రవి శుభుడై బలము కల్గి యున్న జాతకునికి ధనలాభము, రాజ సన్మానము, దారా పుత్రాదులు రాజుల వల్ల ప్రేమ, ప్రయాసము చేత శత్రుజయము, చిరకాల భోగము, ప్రతిష్ట, పారితోషికములు, ప్రజానాయకుడు, సుఖము, ధనము, బిడ్డల యందు ఆసక్తి, వాహన సౌఖ్యము, క్రూర మనస్సు, తల పెట్టిన కార్యము సఫలమగుట సంభవించును.

గురు దశలో రవి భుక్తి యందు రవి పాపియై బలహీనుడై యున్న జాతకునికి రాజ శత్రుభయము, దుఃఖము, ధన, హాని, శత్రుపీడ, పిత్త జ్వరము, శిరోరోగము అగ్ని, వాయువు వలన చిక్కులు, గృహము నందు కలతలు సంభవించును.

7. గురు దశలో చంద్ర భుక్తి ఫలము

గురు దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి ఉత్తమ స్త్రీలతో భోగము, మంచి వస్త్రానుభవము, భోజన సౌఖ్యము వ్యాపారము వల్ల లాభము, స్త్రీ సంతాన వృద్ధి, శరీరా రోగ్యము, ధనవృద్ధి, వాహన సౌఖ్యము, అలంకార ప్రాప్తి, మాతృసౌఖ్యము, మనస్సంతోషము, దారాపుత్రాభి వృద్ధి, జ్ఞాన వృద్ధి, ప్రతిష్ట, రాజగౌరవము, ప్రేమ, సంతోషము, పోయిన ఆస్తి సంక్రమించుట, గృహము నందు శుభ కార్యములు శిశు జననము సంభవించును.

గురు దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి వ్యవసాయ నష్టము, ధాన్యహాని, మాతృనష్టము, ధనవ్యయము, చర్మవ్యాధి, విషభీతి, చోరభయము, పుత్రమిత్ర నష్టము, భార్యా బంధు విరోధము,

భార్య మరణము, సంకెళ్ళ భయము, కారాగార వాసము, బంధు నష్టము, మూత్ర రోగము మన్య జ్వరము గలుగును.

8. గురు దశలో కుజ భుక్తి ఫలము -

గురు దశలో కుజ భుక్తి యందు కుజుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి వ్యవసాయము, పశువృద్ధి, భూలాభము, దేవస్థాన, గురుస్థాన, రాజ సంస్థాన, గజ, ఛత్ర, అశ్వము, దాస దాసీజనులు మొదలగు వానివల్ల బిరుదాంకితములును ప్రభుత్వ జన సన్మానము, శౌర్యము, సాహసము, మంచి వృత్తి వల్ల ధనలాభము, సోదర సౌఖ్యము, శత్రువుల వలన సంపద, శిథిలమైన విగ్రహ ప్రతిష్ఠ గలుగును.

గురు దశలో కుజ భుక్తి యందు కుజుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి భ్రాతృనష్టము, గృహనష్టము, భూవ్యయము, స్ఫోటకము, ప్రణబాధ, ఉద్యోగ భంగము, దుఃఖము, వ్యవసాయము వల్ల ధనవ్యయము, దారాపుత్ర నష్టము, కారాగృహ ప్రవేశము, శిరోరోగము, మూలవ్యాధి, నేత్ర రోగము, విషభయము, అపాయము, చోర భయము, అగ్ని భయము, బంధు నష్టము సంభవించును.

9. గురు దశలో రాహు భుక్తి ఫలము -

గురు దశలో రాహువు భుక్తి యందు రాహువు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి గృహ లాభము, భూవృద్ధి, రాజసన్మానము, భార్యాపుత్రుల సౌఖ్యము, ఉద్యోగము వల్ల ధనలాభము, బంధుమిత్రులతో స్నేహవృద్ధియు, గృహము నందు వివాహ వేడుకలు, యశోవృద్ధి, స్నేహితులు, బిడ్డల సౌఖ్యము, దూర ప్రదేశములకు ప్రయాణము సంభవించును.

గురు దశలో రాహు భుక్తి యందు రాహువు పాపియై బలహీనుడై. యున్న జాతకునికి అసౌఖ్య భోజనము, జీర్ణవస్త్రము, స్థానభ్రష్టత్వము, రాజభయము, కృషి పశు భూవస్త్ర బంధు సంతాన ధననాశము, శత్రు వృద్ధి, శరీరపీడ, చెడురక్తము, పైత్యము వలన కాలిలో బాధ, సన్నిపాత జ్వరము, చోర అగ్ని భయము,. పంటినొప్పి ఆయుధ భయము మొదలగునవి సంభవించును.

6. శని మహాదశ

శని శుభుడై యుచ్ఛ తృతీయ షష్ట లాభముల యందు గాని కోణముల యందు గాని యున్న యెడల శనిమహా దశలో రాజ సన్మానము, ధనలాభము, దేశాధిపత్యము, గ్రామాధిపత్యము, బంధుదారాపుత్ర శరీరారోగ్యము, అలంకారము, శత్రునష్టము,మనోత్సాహము, ధనధాన్యాభివృద్ధి, వైభవము, ప్రజ్ఞ, యజ్ఞ, క్షేత్ర, గ్రామ, పురాధిపత్యము, వ్యాపార లాభము గలుగును.

పాపశని నీచకేంద్ర వ్యయ అష్టమ ద్వితీయమందు గానియున్న శని మహాదశలో గృహనష్టము, భూవ్యయము, విషప్రయోగము, ధనహాని, దేహబాధ, రాజక్రోధము, విరుద్ధ కార్యము, వాతోద్రేకము, రోగబాధ, స్థానభ్రష్టత్వము, పరదేశ నివాసము, శరీర పీడ, విశేష శత్రువృద్ధి, నీచవృత్తి వల్ల జీవనము, దారాపుత్ర శరీరపీడ, కారాగృహ ప్రవేశము మొదలగు దుష్ఫలములు గలుగును.

శని మహాదశలో గ్రహముల యొక్క భుక్తి ఫలములు

1. శని దశలో శని భుక్తి ఫలము -

శని దశలో శని భుక్తి యందు శని శుభుడై బలము కల్గి యున్న జాతకునికి రాజసన్మానము, ధనలాభము, దేశాధిపత్యము, గ్రామాధిపత్యము, బంధు దారాపుత్ర శరీరారోగ్యము, అలంకారము, శత్రునష్టము, మనోత్సాహము, ధనధాన్యాభి వృద్ధి, వైభవము, ప్రజ్ఞ, యజ్ఞ, క్షేత్ర, గ్రామ, పురాధిపత్యము, వ్యాపార లాభము, రాజ్య లాభము, అధిక సంతోషము, భార్యాబిడ్డల సంతోషము, వివాహ వేడుకలు, వ్యవసాయాభివృద్ధి, సేవకులు, పశువుల వృద్ధి సంభవించును.

శని దశలో శని భుక్తి యందు శని పాపియై బలహీనుడై యున్న జాతకునికి గృహనష్టము, భూవ్యయము, విషప్రయోగము, ధనహాని, దేహబాధ, రాజ క్రోధము విరుద్ధ కార్యము, వాతోద్రేకము, రోగబాధ, స్థానభ్రష్టత్వము, పరదేశ నివాసము, శరీరపీడ, విశేష శత్రువృద్ధి, నీచవృత్తి వల్ల జీవనము, దారాపుత్ర శరీరపీడ, కారాగృహ ప్రవేశము, మూలవ్యాధి వలన రక్తస్రావము, చోరాగ్ని భయము, మనోవ్యధ, సోమరితనము, క్రూర కార్యములు, సేవకుని ద్వారా సంపద లాభము, ముసలిస్త్రీతో సాంగత్యము, బంధువులతో సంకటనలు మొదలగు దుష్ఫలములు గల్గును.

2. శని దశలో బుధ భుక్తి ఫలము -

శని దశలో బుధ భుక్తి యందు బుధుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి శాశ్వతమైన పుణ్యకర్మలు, పశువృద్ధి, వ్యవసాయాభివృద్ధి, భూలాభము, మనోధైర్యము, సంతోషము, విదేశ వస్తులాభము, యజ్ఞము, వివాహము, పురాణ శ్రవణము, బంధుపూజ్యత, ధనార్జనము, యశోవృద్ధి, సౌఖ్యము, స్త్రీ జనము, రాజ గౌరవము, స్నేహితులతో సమాగమము, స్థిరమైన ధనార్జన, సంపద, భర్త బంధువులు బిడ్డలతో స్త్రీల సౌఖ్య జీవనము గలుగును.

శని దశలో బుధ భుక్తి యందు బుధుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి చోరశత్రు అగ్ని వల్ల భయము, నీచ స్త్రీ గృహనివాసము, కర్మహీనము, వ్యవసాయము వల్ల నష్టము, వ్యాపారము వల్ల ధనవ్యయము, శత్రువృద్ధి, ఋణము, రోగము బంధు విరోధము, భయము, మనోచంచలత్వము, వాతపైత్య శ్లేష్మ రోగములు, పుత్ర సోదర అనారోగ్యము సంభవించును.

3. శని దశలో కేతు భుక్తి ఫలము -

శని దశలో కేతు భుక్తి యందు కేతువు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి సౌఖ్యము, దారాపుత్రుల అభివృద్ధి, వాహనసౌఖ్యము, బంధు పూజ్యత, తీర్థయాత్రాది లాభము, పుణ్యకర్మలు, ధనధాన్య లాభము, రాజగౌరవము పవిత్ర ప్రదేశములో స్నానము, శిశుజననము సంభవించును.

శని దశలో కేతు భుక్తి యందు కేతువు పాపియై బలహీనుడై యున్న జాతకునికి వాతపిత్త అగ్ని బాధయు, దారాపుత్ర విరోధము, స్థానభ్రష్టత్వము, మనోదుఃఖము రోగవృద్ధి, కుటుంబ బంధువులతో ఆకస్మిక కలహము, కుడికాలికి కీళ్ళవాత నొప్పులు పైత్యరోగము, విషభయము, పుత్రుని చెడునడతల వలన పేదరికము, భార్య వలన చిక్కులు, పనికిరాని మాటల వలన కలతలు సంభవించును.

4. శని దశలో శుక్ర భుక్తి ఫలము -

శని దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి పశువృద్ధి, భూలాభము, ధనలాభము, పుత్రవృద్ధి, కళత్ర సౌఖ్యము, సంపత్తు, వ్యవసాయము వల్ల ధనలాభము, కళత్ర సౌఖ్యము, సంపత్తు, దూర దేశము నుండి ధనాగమము, రాజ సన్మానము, ఉద్యోగాభివృద్ధి, వివాహవేడుకలు, బంధు సమాగమము, రాజోద్యోగ లాభము, సౌఖ్యము, వాహన లాభము, సముద్ర యానము, స్నేహితులతో సౌఖ్యము సంభవించును.

శని దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి ఉద్యోగ భంగము దుఃఖము, భార్యాపుత్రుల యొక్క నాశనము, ఋణవృద్ధి, వ్యవసాయ నష్టము, చోరాగ్నిబాధ, శరీరపీడ, బంధునష్టము, గొప్ప దుఃఖము, ధన ధాన్య నాశనము, కారాగార వాసము, భార్యాపుత్రుని వల్ల చిక్కులు, ఆయుధముల వలన అపాయము సంభవించును.

5. శని దశలో రవి భుక్తి ఫలము -

శని దశలో రవి భుక్తి యందు రవి శుభుడై బలవంతుడై యున్న జాతకునికి ఆరోగ్యము, ధనలాభము, గౌరవము, పితృసౌఖ్యము, నేత్ర సౌఖ్యము, వాహన సౌఖ్యము, రాజసన్మానము, పోయిన రాజోద్యోగము మరల సంక్రమించుట, గోవులు సంపద, కళత్ర, ఆభరణ, వస్త్రలాభము గల్గును.

శని దశలో రవి భుక్తి యందు రవి పాపియై బలహీనుడై యున్న జాతకునికి రాజశత్రు భయము, మృత్యుభయము, ధనహాని, పితృపీడ, పిత్తజ్వరము, శిరో రోగము, ప్రవాసము, ఉదరరోగము, బంధుహాని, యుద్ధము, దారిద్ర్యము, మానహాని, కారాగృహ ప్రవేశము, యుద్ధములో ఆయుధము వలన గాయము, భార్యాబిడ్డల అసౌఖ్యము, శత్రువుల వలన అపాయము, బంధువులకు అనారోగ్యము, నేత్ర రోగము కడుపు నందు రోగము, ధననష్టము, మూత్ర రోగము, చేతి యందు గాయము, కీళ్ళవాత నొప్పులు—సంభవించును.

6. శని దశలో చంద్ర భుక్తి ఫలము -

శని దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి ఆరోగ్యము, ధనసంపత్తి, భూషణము, వాహనము, మిత్రుల అభివృద్ధి, వర్తక వ్యవసాయాభివృద్ధి, సౌఖ్యము, బిడ్డలు, మనుమలు, మనుమరాండ్లతో సంతోష సౌఖ్యము, రాజగౌరవము, ధనలాభము గల్గును.

శని దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు పాపియై బలహీనుడై యున్న జాతకునికి వ్యవసాయము వల్ల నష్టము, ధాన్యహాని, మలిన వస్త్రములు, అసౌఖ్య భోజనము, మాతృ, పితృపీడ, స్వజనవిరోధము, జలుబు కామెర్ల రోగము, భార్యాబిడ్డల మరణము, శత్రువృద్ధి, నంజారోగము, స్వమరణము, స్నేహితులకు చిక్కులు, నీరు, గాలి, రోగముల వలన భయము, సంపద నాశము, ఆభరణ నాశము, చిక్కుల నుండి తప్పించుకొనుట, ప్రదేశము మార్పిడిలు సంభవించును.

7. శని దశలో కుజ భుక్తి ఫలము -

శని దశలో కుజ భుక్తి యందు కుజుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి భూలాభము. అధిక ఆరోగ్యము. విజయము. ధనలాభము. భ్రాతృ సౌఖ్యము. బలము. మానము. శుభకార్యము. భూలాభము. బంధుమిత్ర సమాగమము. నూతన గృహ నిర్మాణము. వాహన ప్రాప్తి. వస్త్రాభరణ సౌఖ్యము. ప్రభుత్వ సహాయము వలన భూలాభము గలును.

శని దశలో కుజ భుక్తి యందు కుజుడు పాపియై దుర్బలుడైన జాతకునికి మేహ వాతరోగము. దుఃఖము. దేశాటనము. విశేషశ్రమ. స్వల్పధన లాభము. పుత్ర కళత్ర విచారము చోర అగ్ని ఆయుధ విషభయము. పుత్ర కళత్ర సోదర విరోధము. కారాగార వాసము. ఉద్యోగ భంగము. స్వజనవిరోధము. శత్రువృద్ధి. నరముల బలహీనత. నేత్ర రోగము. ద్వేషము. అపవాదులు. దేశ సంచారము. సువర్ణ నాశనము. కులభ్రష్టత్వము సంభవించును.

8. శని దశలో రాహు భుక్తి ఫలము -

శని దశలో రాహు భుక్తి యందు రాహువు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి స్వల్ప సౌఖ్యము. స్వల్పధనము. స్వల్పకీర్తి. వస్త్రవాహన భూషణ లాభము. భూషణ క్రయవిక్రయములు. భూలాభము. భార్యాబిడ్డల సౌఖ్యము. యింటి యందు వివాహవేడుకలు సంభవించును.

శని దశలో రాహుభుక్తియందు రాహువు పాపియై దుర్బలుడై యున్న జాతకునికి నేత్రరోగము. గృహము దగ్ధమగుట. దారాపుత్రాది భయము. స్థాన భ్రష్టత్వము. మనోదుఃఖము. అనాచారము. ప్రవాసము. భూగృహనాశనము. మాతా పిత మరణము. విషచోరభయము. మంచి మార్గము నుండి విడిపోవుట. ప్రాణ భయము. మధుమేహరోగము. సుఖవ్యాధుల వలన అపాయము. తీరని జ్వరము. చర్మరోగము. పరాయివారి శత్రుత్వము. సువర్ణనాశము. సర్పకాటు భయము సంభవించును.

9. శని దశలో గురు భుక్తి ఫలము -

శనిదశలో గురుభుక్తియందు గురుడు శుభుడై బలవంతుడైయున్న జాతకునికి కళత్రసౌఖ్యము. దేవబ్రాహ్మణపూజ. దారాపుత్ర సౌఖ్యము. రాజసన్మానము. జయము. వివాహవేడుకలు. రాజపారితోషికములు. పవిత్ర గంగా స్నానము. ధనధాన్యవృద్ధి. తలంపులో లేని కార్యములు సఫలమగుట. వస్త్రాభరణ ప్రాప్తి బంధుసమాగమము గలుగును.

శనిదశలో గురుభుక్తియందు గురుడు పాపియై దుర్బలుడైనజాతకునికి ధర్మక్షయము. విత్తహాని. అధికార నష్టము. అవసాక్షము. కుటుంబ కలహము. మహాదుఃఖము. భార్యాబిడ్డల మరణము. ఆయుధ. అగ్ని. విషభయము సంభవించును.

7. బుధ మహాదశ

బుధుడు శుభుడై కేంద్రకోణ ధనలాభశుభ స్థానములయందుగాని శుభ గ్రహముతో కలసినను వీక్షించబడినను బుధ మహాదశలో ఆరోగ్యము. భూషణ

లాభము, బంధు లాభము, జయము, మంచి వస్త్రము, వాహనము, గృహము, ధన ధాన్య లాభము, కుటుంబవృద్ధి, వర్తకమువల్ల ధనలాభము, పుత్రోత్పత్తి, నృత్తగీతాది మహోత్సవములు గలుగును.

బుధుడు పాపుడై నీచ షష్టాష్టమ వ్యయ స్థానముల యందుండి పాప గ్రహములతో కలసియున్న వాతపైత్యము, వ్యవసాయమువల్ల ధనవ్యయము, ఋణ వృద్ధి, శత్రువృద్ధి, విదేశ ప్రయాణము, మనోదుఃఖము, బంధు క్షయము, అజ్ఞానము, వ్యాపార నష్టము, కలహము, ధనక్షేత్ర నాశనము, రోగవృద్ధి, కష్టముల వల్ల ధన నాశము, చిరకాలమునకు భోగము గలుగును.

బుధ మహాదశలో గ్రహములయొక్క భుక్తిఫలములు

1. బుధ దశలో బుధ భుక్తి ఫలము -

బుధ దశలో బుధ భుక్తియందు బుధుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి వర్తక వ్యవసాయమువల్ల ధనలాభము, బంధు మిత్ర సమాగమము, గణిత శిల్ప విద్యయందు నేర్పరితనము, పుత్రకళత్రవృద్ధి, ఆనందము, జ్ఞానవృద్ధి, శాస్త్రములను తర్కించుట, వివాహ వేడుకలు, పుత్రసమాగమము, బ్రాహ్మణులద్వారా ధనార్జన, తీరని సౌఖ్యము, విద్యావంతులతో స్నేహము, కల్మషములేని మనస్సు, తలంచిన కార్యము సిద్ధించుట, తెలివి, అదృష్టము గలుగును.

బుధ దశలో బుధ భుక్తియందు బుధుడు పాపియై దుర్బలుడై యున్న జాతకునికి పుత్ర కళత్ర ధనపీడ, రోగోత్పత్తి, విషభయము, కుటుంబకలహము, బుద్ధి నాశనము, ధనవ్యయము, రాజాగ్రహము, బంధు విరోధము, పుత్రకళత్ర నాశము, ధనధాన్యనాశము గలుగును.

2. బుధ దశలో కేతు భుక్తి ఫలము -

బుధ దశలో కేతు భుక్తియందు కేతువు శుభుడై బలవంతుడైయున్న జాతకునికి స్వల్ప దుఃఖము, స్వల్ప సౌఖ్యము, శత్రు మిత్ర స్నేహము, వర్తక వ్యాపారము వల్ల సామాన్య ధనలాభము, ధర్మమూలముగా ధనవ్యయము, బంధువులతో స్నేహము, పశులాభము సంభవించును.

బుధదశలో కేతు భుక్తియందు కేతువు పాపియై దుర్బలుడై యున్న జాతకునికి పుత్రమిత్రాది మరణము, పితృనాశము, స్థానము కొరకు కలహము, బంధుమిత్ర విరోధము, వాహనమునుండి పతనము, పితృవిచారము, రాజ చోర అగ్నిభయము విషజంతు భయము, దౌర్భాగ్యము, దుఃఖము, కలతలు, క్రూరులతో సహవాసమ , భూనష్టము, వాహననాశము, శరీరమునకు అనారోగ్యము, మనోవ్యథ, స్థానచలనము స్వజన విరోధము సంభవించును.

3. బుధ దశలో శుక్ర భుక్తి ఫలము -

బుధ దశలో శుక్ర భుక్తియందు శుక్రుడు శుభుడై బలము గల్గియున్న జాతకునికి రాజ సన్మానము, ధనలాభము, పుత్రలాభము, స్త్రీధన లాభము, వస్త్రవాహన భూషణ ప్రాప్తి, దేహారోగ్యము, సౌఖ్యము, దైవబ్రాహ్మణ భక్తి, స్నేహ లాభము వివాహ వేడుకలు, కామసుఖము, శిసుజననము, బంధు స్నేహము, జ్ఞానవృద్ధి, అనేక విధములైన ఆభరణ ప్రాప్తి, విదేశాగమము సంభవించును.

బుధ దశలో శుక్రభుక్తియందు శుక్రుడు పాపియై దుర్బలుడైయున్న జాతకునికి ఉద్యోగ భంగము, మనక్లేశము, బంధు జననాశము, భూవివాదము, స్థాన భ్రష్టత్వము, జ్వరము, గ్రహణి, భార్య తరపు బంధువులు, పుత్రుని వలన సంకటనలు, రాజాగ్రహము, జన విరోధము సంభవించును.

4. బుధ దశలో రవి భుక్తి ఫలము -

బుధదశలో రవి భుక్తియందు రవి శుభుడై బలము గల్గియున్న జాతకునికి ధనలాభము, సంతాన సౌఖ్యము, యుద్ధమందు జయము, విద్యాలాభము, రాజుల వల్ల సంతోషము, వస్త్రవాహనాలంకార ప్రాప్తి, ప్రభుత్వ పనులు చేయుట వలన అధిక ధనలాభము, వివాహ వేడుకలు, భూగ్రామ లాభము, భార్య గర్భిణిగా యుండుట, అశ్వములు, ఏనుగులు, సువర్ణము, పగడములు గలిగి యుండుట, మంచి పానీయము, భోజన గృహ సౌఖ్యము, రాజగౌరవము సంభవించును.

బుధ దశలో రవి భుక్తియందు రవి పాపియై దుర్బలుడైయున్న జాతకునికి వాక్పారుష్యము, మనోదుఃఖము, నేత్రరోగము, విషభయము, పితృనష్టము, శత్రు వృద్ధి, చోరపీడ, రాజ, అగ్ని, ఆయుధభయము, అడవిమృగములు భూతముల భయము, జ్వరము సంభవించును.

5. బుధ దశలో చంద్రభుక్తి ఫలము -

బుధ దశలో చంద్రభుక్తియందు చంద్రుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి పుత్ర కళత్ర వృద్ధి, మాతసౌఖ్యము, మనోత్సాహము, వస్త్రవాహనాలంకార ప్రాప్తి, ధర్మము, యజ్ఞము, వివాహసౌఖ్యము, రాజ్యలాభము, ధనసంపదయు, సువర్ణప్రాప్తి, జయము, సౌఖ్యము వివాహము, యశోవృద్ధి, కోరిన వానితో సంతోషము సంభవించును.

బుధ దశలో చంద్ర భుక్తియందు చంద్రుడు పాపియై దుర్బలుడైన జాతకునికి మాతృసౌఖ్య హీనము, వ్యవసాయ నష్టము, గోభూనష్టము, వ్యాపారము వల్ల ధననష్టము, గృహదారార్థ నాశనము, చోరాగ్ని వలన ప్రాణభయము, నీచస్త్రీ సాంగత్యము, అప్రతిష్ట, గేదెలు, గోవుల నాశము, తలనొప్పి నేత్రవ్యాధి, కుష్టు రోగము, నారి కురుపులు, కంఠమునందు రోగము, ప్రాణభయము సంభవించును.

6 బుధ దశలో కుజ భుక్తిఫలము

బుధ దశలో కుజ భుక్తియందు కుజుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి భ్రాతృసౌఖ్యము, మనోత్సాహము, విద్యావాహన భూషణసౌఖ్యము, భూ లాభము, ధనలాభము, రాజ సన్మానము, వైభవము, పుత్ర జననము, రాజ పారితోషికములు, వ్యవసాయభూములు, గృహలాభము, వివాహ వేడుకలుగలుగును.

బుధ దశలో కుజ భుక్తియందు కుజుడు పాపియై దుర్బలుడై యున్న జాతకునికి గృహనాశము, భూనాశనము, భ్రాతృనాశనము, పూర్వ విత్తనాశము, రాజమూలమున ధనవ్యయము, పితృ తరపు బంధునాశము, శత్రు ఆయుధ చోరజ్వర భయము, నేత్రరోగము, అధిక దౌర్భాగ్యము, అధికార నష్టము, కీళ్ళవాతము, పైత్యరోగము, కామెర్ల రోగము, శిరోరోగము, విదేశీయులతో విరోధము, తీరని పోరాటము, చిక్కులు సంభవించును.

7. బుధ దశలో రాహు భుక్తిఫలము

బుధ దశలో రాహు భుక్తియందు రాహువు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి ఉద్యోగమువల్ల ధనలాభము, భూలాభము, గృహలాభము, వర్తక వ్యాపారమువల్ల ధనలాభము, రాజమూలకముగా ధనలాభము, ప్రతిష్ఠ, యుద్ధములో జయము, యాత్రా సుఖము, పుత్రుని వివాహవేడుకలు సంభవించును.

బుధ దశలో రాహు భుక్తియందు రాహువు పాపియై దుర్బలుడైయున్న జాతకునికి విశేష దుఃఖము, ఋణ శత్రురోగ వృద్ధియు, కారాగృహ ప్రవేశము, ఆకస్మిక శత్రుపోరాటము, రక్తప్రసారము చెడిపోవుట, పైత్యరోగము, విషభయము, అప్రతిష్ఠ, అధికార పతనము, అనారోగ్యము, నీటి అపాయము, అగ్ని విష ప్రమాదము, శిరోబాధ, నేత్రరోగము, కడుపులో బాధ సంభవించును.

8. బుధ దశలో గురు భుక్తిఫలము

బుధ దశలో గురు భుక్తియందు, గురుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి విదేశ వ్యాపారమువల్ల ధనలాభము, కీర్తి, విద్య, జయము, సుఖము, దేశాధిపత్యము, మంత్రిత్వము, దారాపుత్రాది సౌఖ్యము, న్యాయముగా ధనలాభము, ఆరోగ్యము, వస్త్రలాభము, జ్ఞానవృద్ధి, రోగవిముక్తి, శత్రుజయము, రాజగౌరవము, విధినీతితో నిర్వర్తించుటలో జయము, పుత్రజననము, బంధుసమాగమము, వివాహము, గొప్ప అదృష్టము సంభవించును.

బుధ దశలో గురుభుక్తియందు గురుడు పాపియై దుర్బలుడైన జాతకునికి రాజభయము, అతివ్యాధి, ధైర్యహాని, ధాన్యనాశనము, బ్రహ్మద్వేషము, పితృ దుఃఖము, క్రోధము, అన్నాభావము, దుఃఖము, అగౌరవము, మాతృపితృమరణము, రాజ, చోర, అగ్ని, జ్వర, విషభయము, పశువులు, భూముల నష్టము సంభవించును.

9. బుధ దశలో శని భుక్తిఫలము

బుధ దశలో శని భుక్తియందు శని శుభుడై బలవంతుడైయున్న జాతకునికి దేవ బ్రాహ్మణభక్తి, పుత్రకళత్ర సౌఖ్యము, వస్త్రవాహన సౌఖ్యము, స్త్రీపుత్రులవల్ల ధనలాభము, రాజ్యలాభము లేక ఉద్యోగప్రాప్తి, గొప్ప సంతోషము, గోసంపద, వివాహవేడుకలు, రామేశ్వరములో పవిత్రస్నానము సంభవించును.

బుధ దశలో శని భుక్తియందు శనిపాపియై దుర్బలుడైన జాతకునికి గుల్మ రోగము, శూలవ్యాధి, పరులవలన అపవాదము, బంధుమరణము, ధననాశనము, ఉద్యోగభంగము, దుఃఖము, ధనధాన్య వినాశనము, భయంకరమైన రోగము, ధన వ్యయము, మనోవ్యథ, బంధు మరణము, భార్యబిడ్డల బాధ, వ్యాపార భంగము, శ్లేష్మ వాతరోగము, విరామములేని అసౌఖ్యము, కుడికాలియందు గాయము పరదేశ ప్రవాసము సంభవించును.

8. కేతు మహాదశ

కేతు మహాదశలో శుభుడైన కేతువు తృతీయ షష్ఠలాభస్థానములయందున్న విశేషసుఖము, భ్రాతృవర్గాది సౌఖ్యము, యజ్ఞదానాదివృద్ధి, రాజ్యలాభము, ధన లాభము, గృహలాభము, రాజ్యపూజ్యత , యశస్సు, జయము, క్రూరకార్యములవల్ల ధనప్రాప్తి, తురుష్కరాజ సన్మానము, కవిత్వారంభము శత్రునాశనము గలుగును.

పాపకేతువు కేంద్ర కోణ అష్టమ వ్యయస్థానములయందున్న స్ఫోటకము, విషభయము, బంధుహాని, ధనవ్యయము, దౌర్జన్యము, నీచవ్యాపారమువల్ల జీవనము, అతికష్టము, ఫలశూన్యము, నిష్ప్రయోజనమైన పనులు, ఉద్యోగహాని, ఆస్తి నష్టము, జ్వరము, బ్రహ్మద్వేషము, పిశాచబాధ, మూఢత్వములో పనులు జేయుట మొదలగునవి గలుగును.

కేతు మహాదశలో గ్రహముల యొక్క భుక్తిఫలములు

1. కేతు దశలో కేతు భుక్తిఫలము

కేతు దశలో కేతు భుక్తియందు కేతువు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి జ్ఞానము, ఈశ్వరభక్తి, రోగ దుఃఖవిముక్తి యాత్రాసుఖము, వస్త్రాభరణ వస్తులాభము, దూరదేశ ప్రయాణము, రాజపారితోషికములు, వేడుకలు, సంతోష సౌఖ్యము గలుగును.

కేతు దశలో కేతు భుక్తి యందు కేతువు పాపియై దుర్బలుడై యున్న జాతకునికి శరీరపీడ, స్థానభ్రష్టత్వము, ధననష్టము, ఉద్యోగ భంగము, దుఃఖము, కారాగార ప్రవేశము, చర్మరోగము, గాయములు, ఉబ్బసరోగము, భార్యాబిడ్డల బాధ, యింకా యితర కష్టములు, శత్రువులతో పోరాటము, స్నేహితులతో మనస్పర్ధలు, విచారకరమైన వార్తలు వినుట, జ్వరము వలన అవయవముల యందు మంటలు, అమర్యాదగా యితరుల యిండ్ల యందు ప్రవేశము, సంపద నాశనము, భార్యాబిడ్డలు, సోదరులతో శత్రుత్వము సంభవించును.

2. కేతు దశలో శుక్ర భుక్తి ఫలము -

కేతు దశలో శుక్ర భుక్తియందు శుక్రుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి భూలాభము, ధనలాభము, పుత్రలాభము, వాహనాలంకార ప్రాప్తి, విద్యా లాభము, యశోవృద్ధి, గృహములో కళ్యాణము, శిశుజననము, గ్రామములో భూలాభము, సాధారణ సౌఖ్యము, భార్యాబిడ్డలతో సౌఖ్యము, పశువృద్ధి, తలంచిన కార్యము నెరవేరుట, భుక్తి మొదటి సగభాగములో సౌఖ్యము గలుగును.

కేతు దశలో శుక్ర భుక్తియందు శుక్రుడు పాపియై దుర్బలుడైన జాతకునికి పుత్ర, కళత్ర, దేహపీడ, ధనవ్యయము, రాజకార్యముల వల్ల విరోధము, ధర్మమూలమున ధనవ్యయము, ధనధాన్య నష్టము, భార్యాబిడ్డలు గోవులకు అనారోగ్యము దుశ్శకునములు, బంధు విరోధము, పవిత్రమైన వేదపారాయణము చేయు పండితునితో విరోధము, భార్యాబంధువులతో కలతలు శత్రుపోరాటము, భుక్తి ద్వితీయ భాగములో భార్యకు రోగము తరువాత మరణము సంభవించును.

3. కేతు దశలో రవి భుక్తి ఫలము -

కేతు దశలో రవి భుక్తియందు రవి శుభుడై బలము కల్గి యున్న జాతకునికి వస్త్రువాహనా లంకారప్రాప్తి, ధనలాభము, రాజసన్మానము, దారాపుత్రాభి వృద్ధి, తలంచిన పనులు సక్రమముగా నెరవేరుట, సామాన్య సౌఖ్యము, విదేశ వ్యాపారము వల్ల ధనలాభము, విదేశము నుండి స్వదేశాగమనము సంభవించును.

కేతు దశలో రవి భుక్తి యందు రవి పాపియై దుర్బలుడై యున్న జాతకునికి అన్యాయముగా, ధనవ్యయము, జ్వరాతిసారమువల్ల బాధ, మేహ

పైత్యవ్యాధి, ఉద్యోగ భంగము, దుఃఖము, రాజబంధనము, మాతృ లేక పితృనష్టము, విష, అగ్ని, చోరభయము, కారాగార ప్రవేశము, రాజాగ్రహము, సంపద నష్టము, శిరోరోగము, గౌరవనీయుడైన తన నాయకుని మరణము, జ్వరము, బంధువులతో చెడుసాంగత్యము, వాత శ్లేష్మరోగము సంభవించును.

4. కేతు దశలో చంద్ర భుక్తి ఫలము -

కేతు దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి దేహారోగ్యము, రాజువల్ల సంతోషము, వస్త్రవాహనాలంకార ప్రాప్తి, పుత్రకళత్ర సంపత్తు వ్యాపార లాభము, రాజ్యలాభము, గొప్ప సంతోషము, వివాహ వేడుకలు, మంచి సౌఖ్యము, ధారాపుత్ర సౌఖ్యము, ఆకస్మిక లాభము, ఆలస్యముగా పుత్రికా జననము సంభవించును.

కేతు దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు పాపియై దుర్బలుడైన జాతకునికి మాతృసౌఖ్యహీనము, వర్తక వ్యాపారము వల్ల ధనవ్యయము, ఋణవృద్ధి, రోగవృద్ధి, శత్రువృద్ధి, శిరోరోగము, నేత్ర రోగము, బంధు కలహము, పుత్రుని యెడబాటు, స్త్రీ కలహము, బిడ్డల అనారోగ్యము సంభవించును.

5. కేతు దశలో కుజ భుక్తి ఫలము -

కేతు దశలో కుజ భుక్తి యందు కుజుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి భ్రాతృ సౌఖ్యము, మనస్సునకు యుత్సాహము, భూసంపాదన, భోజన సౌఖ్యము, మంచి వస్త్రవులు, వ్యవసాయ లాభము, వాహన లాభము, భూషణములు గలుగుట, గృహలాభము, రాజగౌరవము, దారాపుత్ర సౌఖ్యము, మంచి కార్యములు సంభవించును.

కేతు దశలో కుజ భుక్తి యందు కుజుడు పాపియై దుర్బలుడైన జాతకునికి దుష్టుని వల్ల ధనలాభము, సర్ప, పీడ, మృత్యుభయము, బంధన ప్రాప్తి, పరదార వల్ల ఆపత్తు, మూత్రరోగము, కలరా, విశేష కష్టములు, ధనవ్యయము, పశు నష్టము, అనేక రోగముల వల్ల బాధ, క్షయరోగము, కీళ్ళవాత రోగము, చోర ఆయుధ అగ్ని భయము, ఎత్తు ప్రదేశము నుండి పడుట, ధనధాన్య నాశము సంభవించును.

6. కేతు దశలో రాహు భుక్తి ఫలము -

కేతు దశలో రాహు భుక్తి యందు రాహువు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి యుత్తమ సహవాసము, పుత్ర కళత్ర సౌఖ్యము, తీర్థయాత్రలు, సాహసము, సువర్ణ రత్నాది భూషణములు, మహమ్మదీయ, క్రైస్తవ, యాంగ్లో యిండియన్ గౌరవనీయులైన పెద్దల వలన సహాయము పొందుట వలన సౌఖ్యము, విదేశ యానము, ధనధాన్య భూలాభము సంభవించును.

కేతు దశలో రాహు భుక్తి యందు రాహువు పాపియై దుర్బలుడైన జాతకునికి ఉద్యోగ భంగము, దేహపీడ, నీచ జీవనము, శత్రువృద్ధి, కారాగృహ ప్రవేశము, భూనష్టము, బానిసత్వము, విష చోర, అగ్ని, రాజభయము, మోసగాండ్ల, భూతభయము, మూత్రరోగము, కాకి సోమాల రోగము, దుష్టుల వల్ల దూషణలు, అగౌరవము, క్రూర సంకటనలు సంభవించును.

7. కేతు దశలో గురు భుక్తి ఫలము -

కేతు దశలో గురు భుక్తి యందు గురుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి వివాహము, భూలాభము, శత్రు నాశనము, శివార్చనము, పుత్రోత్పత్తి, విశేష కీర్తి, రాజ సన్మానము, వైభవము, ధనలాభము, ధాన్యలాభము, నిక్షేపము, రాజగౌరవము, పారితోషికములు, విషభయ విముక్తి, కామ సుఖము, సాధారణ సౌఖ్యము సంభవించును.

కేతు దశలో గురు భుక్తి యందు గురుడు పాపియై దుర్బలుడై యున్న జాతకునికి కర్మనాశనము, స్థానభ్రష్టత్వము, మాతృనాశనము, దారాపుత్రాది పీడ, అగ్ని చోర ప్రణభయము, ధనధాన్య నాశనము గలుగును.

8. కేతు దశలో శని భుక్త ఫలము -

కేతు దశలో శని భుక్తి యందు శని శుభుడై బలవంతుడై యున్న జాతకునికి దేవ బ్రాహ్మణ భక్తి, పుత్ర కళత్ర సౌఖ్యము, వస్త్ర వాహన సౌఖ్యము, స్త్రీ పుత్రుల వల్ల ధనలాభము, వస్త్ర ఆభరణ ప్రాప్తి, నల్లకాయ ధాన్యలాభము, సామాన్య సౌఖ్యము, దన నాయకునికి గౌరవ ప్రతిష్టలు గలుగును.

కేతు దశలో శని భుక్తి యందు శని పాపియై దుర్బలుడై యున్న జాతకునికి మూల రోగము, విషబాధ, జ్వరము, అగ్నిభయము, రాజభయము, ఆప్త బంధు మరణము ఉద్యోగ భ్రష్టత్వము, మనోదుఃఖము, గొప్ప కష్టము, స్థాన నాశనము, ధనక్షయము మాతృ పితృ కళత్ర మరణము, శత్రుభయము, భూముల సంపద నాశనము, సేవకుల వలన చిక్కులు, యితరుల వలన మోసము, శత్రువుల తో పోరాటము దాని వలన అంగ వైకల్యము, అధికార భంగము, స్థాన చలనము, గజ్జి మొదలగు చర్మ రోగములు, స్త్రీల వలన చిక్కులు, మనోవ్యధ సంభవించును.

9. కేతు దశలో బుధ భుక్తి ఫలము -

కేతు దశలో బుధ భుక్తి యందు బుధుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి ఆరోగ్యము, విశేష సౌఖ్యము, వర్తక వ్యాపారము,, ధనలాభము పుత్రకళత్ర సౌఖ్యము, పురాణ శ్రవణము, పుత్ర జననము, భూలాభము, వేడుకలు, కార్యనిర్వహణలో పై వారి పొగడ్తలు గలుగును.

కేతు దశలో బుధ భుక్తి యందు బుధుడు పాపియై దుర్బలుడై యున్న జాతకునికి విషభయము, బంధు ద్వేషము, వ్యవసాయ నష్టము, భూనాశనము, శత్రువృద్ధి, స్వకీయాచార హీనము, కలతలు, రాజుల వల్ల భయము, ధననాశము, ధాన్య నాశము, గోవుల నష్టము, భార్యాబిడ్డల బాధ, రాజుల వల్ల చిక్కులు, వృత్తి నష్టము, బంధువుల వల్ల కలహములు, పుత్ర మరణము, చేపట్టిన పనుల భంగపాటు సంభవించును.

9. శుక్ర మహాదశ

శుక్ర మహాదశలో శుక్రుడు శుభుడై యుచ్చ కేంద్ర త్రికోణముల యందుండి శుభగ్రహముతో గూడినను, వీక్షించబడినను మహాసుఖము, విశేష కీర్తి, రాజపూజ్యత, సర్వజన ఉపకారము, యజ్ఞాది క్రతువులు; పుత్ర ప్రాప్తి, పుత్రకళత్ర సౌఖ్యము,

విశేష ధనము, సౌభాగ్యము, వృద్ధి, ఐశ్వర్య ప్రాప్తి, ధర్మబుద్ధి, సువర్ణము, ఆరామ ప్రాప్తి, అశ్వలాభము, శీతోత్సవాది సంతోష ఫలము గలుగును.

శుక్రుడు పాపుడై అష్టమ వ్యయస్థానముల యందున్న శుక్రమహాదశలో మహాకష్టము, స్థాననాశనము, ధర్మకార్య వినాశనము, దారాపుత్రాది పీడ, ఉద్యోగ భంగము, దుఃఖము, శత్రువృద్ధి, ఋణవృద్ధి, చోరత్వము, నీచత్వము, ధననాశనము, గొప్ప దోషము, స్త్రీ సాంగత్య రోగము, మనోవ్యధ గలుగును.

శుక్ర మహాదశలో గ్రహముల యొక్క భుక్తి ఫలములు

1. శుక్ర దశలో శుక్ర భుక్తి ఫలము -

శుక్ర దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి యేనుగు, అశ్వము, పల్లకి మొదలగు వాహన సౌఖ్యము, ఛత్రచామరము, సువర్ణ రత్నాభరణములు, నాట్య సంగీత సాహిత్యము, కవిత్వము, తాంబూలము, స్త్రీ సౌఖ్యము, మంచి ఆరోగ్యము, గృహము నందు వివాహ వేడుకలు, నూతన గృహ నిర్మాణము, పుత్ర జననము, రాజగౌరవము, కామసుఖము శరీర సౌఖ్యము, రాజాభిమానము వలన సంపద గలుగును.

శుక్ర దశలో శుక్ర భుక్తి యందు శుక్రుడు పాపియై దుర్బలుడైన జాతకునికి మహాకష్టము, స్థాన నాశనము, ధర్మకార్య వినాశనము, దారాపుత్రాదిపీడ, ఉద్యోగ భంగము, దుఃఖము, శత్రువృద్ధి, ఋణవృద్ధి, చోరత్వము, నీచత్వము, ధన నాశనము, గొప్ప దోషము, స్త్రీ సాంగత్య రోగము, మనోవ్యధ, రాజభయము, జ్వర బాధ, భార్యకు అనారోగ్యము, కార్యభంగము, దౌర్భాగ్యము సంభవించును.

2. శుక్ర దశలో రవి భుక్తి ఫలము -

శుక్ర దశలో రవి భుక్తి యందు రవి శుభుడై బలము కల్గి యున్న జాతకునికి పుత్ర కళత్ర సంపత్తు, వాహనము, మంచి వస్త్రములు, భూషణ లాభము, రాజమూలమున ధనలాభము, విశేష కీర్తి, మంచి కార్యములు, మంచి ఆరోగ్యము, అతి సౌఖ్యము, సమానమైన లాభనష్టములు సంభవించును.

శుక్ర దశలో రవి భుక్తి యందు రవి రవి పాపియై దుర్బలుడైన జాతకునికి స్థానభ్రష్టత్వము, ప్రవాసము, నేత్రరోగము, విశేష భయము, పితృ నాశనము, మనో దుఃఖము, రాజభయము, శత్రువృద్ధి, చోరభయము, ప్రణ భయము, అగ్ని భయము, భూగృహ నాశనము, బంధువుల మోసము, ధననాశము, చెడుపదార్థ భోజనము, కడుపు గర్భమునకు రోగము, ప్రభుత్వ ప్రమాదము, పెద్దవారి వలన చిక్కులు, కుటుంబ సభ్యులు, బంధువుల వలన బాధ, దౌర్భాగ్యము, ధనక్షయము, దారాపుత్ర పీడ, అందరితో విరోధము, దేవుళ్ళతో శత్రుత్వము, ప్రభుత్వముతో వైరము సంభవించును.

3. శుక్ర దశలో చంద్ర భుక్తి ఫలము -

శుక్ర దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి స్త్రీ లాభము, భూలాభము, విద్యాలాభము, వస్త్ర వాహన వైభవము, దారా సౌఖ్యాభివృద్ధి, వ్యవసాయము, వ్యాపారము వల్ల ధనలాభము,

తలంచిన కోర్కెలు నెరవేరుట, వివాహ వేడుకలు, పుత్ర జననము, వుంపుడు కత్తె వలన ఆస్తి ప్రాప్తించును.

శుక్ర దశలో చంద్ర భుక్తి యందు చంద్రుడు పాపియై దుర్బలుడైన జాతకునికి ధర్మకార్య వినాశనము, సర్వద్రవ్య నాశనము, దేశాటనము, దుర్గతి, పౌరోహిత్యము, సేవకావృత్తి, అజ్ఞాత వాసము, నానావిధ దుఃఖములు, రాజా గ్రహము, సనస్పర్థలు, కార్యభంగము, దారాపుత్ర మరణము, కారణములేని అధికార భంగము, శిరోరోగము, దంతరోగము, గోళ్ళ యందు రోగము, ఊపిరితిత్తులు, కడుపు, ప్లీహము నందు రోగము, భార్యతో విరోధము సంభవించును.

4. శుక్ర దశలో కుజ భుక్తి ఫలము -

శుక్ర దశలో కుజ భుక్తి యందు కుజుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి భూలాభము, ధనలాభము, రాజమూలకముగా ధనలాభము, సువర్ణ లాభము, వస్త్రలాభము, అశ్వలాభము, ధాన్యలాభము, భార్యా బిడ్డల సౌఖ్యవృద్ధి సంభవించును.

శుక్రదశలో కుజ భుక్తి యందు కుజుడు పాపియై దుర్బలుడైన జాతకునికి పుత్రహాని, ధనవ్యయము, విశేష శత్రువృద్ధి, పిత్రార్జిత ధనవ్యయము, స్థానభ్రష్టత్వము, ప్రవాసము, గృహ క్షేత్రాది నాశనము, సంకటనలు, భార్యా బిడ్డల మోసము, రాజ చోరాగ్ని భయము, పైత్యము, రక్తస్రావము వలన బాధ, స్త్రీల క్రోధము, కార్యభంగము కలగలపు స్వభావము, స్త్రీ వలన ధననష్టము, శత్రువులు యిద్దరి వలన పోరాటము, నేత్రరోగము, కుష్టురోగము తరువాత నివారణ సంభవించును.

5. శుక్ర దశలో రాహు భుక్తి ఫలము -

శుక్ర దశలో రాహువు భుక్తి యందు రాహువు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి ఉద్యోగ లాభము, సౌఖ్యము, ధనధాన్యాభివృద్ధి, విదేశ ప్రయాణము వల్ల ధనలాభము, వర్తక వ్యాపారాభివృద్ధి, శత్రునాశనము, గొప్ప సంతోషము, ప్రభువు తృప్తి కొరకు గొప్ప కార్యము, భూదన వాహన లాభము, భార్యాబిడ్డల సౌఖ్యము, నిక్షేప ప్రాప్తి, పుత్ర జననము, బంధువర్గము నుండి గౌరవ ప్రతిష్టలు సంభవించును.

శుక్ర దశలో రాహు భుక్తి యందు రాహువు పాపియై దుర్బలుడైన జాతకునికి ఉద్యోగ భంగము, దేహపీడ, మాతృ, పితృ నాశనము, పుత్ర కళత్రపీడ, ఋణవృద్ధి, శత్రువృద్ధి, ప్లీహ రోగము, కీళ్ళ వాతరోగము, విష, వ్రణ, అగ్ని చోర భయము, భార్య వలన శత్రుభయము, పుత్రుని వలన పోరాటము, విషప్రయోగము వలన మనస్సు చలించుట సంభవించును.

6. శుక్ర దశలో గురు భుక్తి ఫలము -

శుక్ర దశలో గురు భుక్తి యందు గురుడు శుభుడై బలవంతుడై యున్న జాతకునికి వాహన ప్రాప్తి, బంధు సన్మానము, యజ్ఞము, వివాహము, పుత్ర కళత్ర సౌఖ్యము, కుటుంబ వృద్ధి, గొప్ప ధనలాభము, వస్త్రాభరణ లాభము, మత సంబంధమైన క్రతువులు, దైవపూజ, రాజగౌరవము వలన అనేక సౌఖ్యములు, ధాన్య లాభము సంభవించును.

శుక్ర దశలో గురు భుక్తి యందు గురుడు పాపియై దుర్బలుడైన జాతకునికి వ్యవసాయ నష్టము, భూనాశనము, బంధు విరోధము, స్వకులాచార హీనము, పరదారాసక్తి, భూసంబంధమగు వ్యాపార చిక్కులు, మనోదుఃఖము, ధర్మము వల్ల ధన వ్యయము, చోర అగ్ని ప్రాణ భయము, ధనధాన్య నాశనము, మృత కళత్ర బాధ సంభవించును.

7. శుక్ర దశలో శని భుక్తి ఫలము -

శుక్ర దశలో శని భుక్తి యందు శని శుభుడై బలము కల్గి యున్న జాతకునికి శత్రు నాశనము, మనోత్సాహము, ధనధాన్యాభివృద్ధి, బంధు సౌఖ్యము, భార్యా పుత్ర సౌఖ్యము, అలంకార ప్రాప్తి, మిత్ర దాసదాసీ జనవృద్ధి, శుభకర్మలు, సారవంతమైన భూలాభము, తీరని సౌఖ్యము, ప్రతిష్ఠ, జయము, పోలీసు అధికారులచే గౌరవించబడుట, ఆసన సౌఖ్యము, మంచి కళత్రప్రాప్తి, రాజగౌరవము సంభవించును.

శుక్ర దశలో శని భుక్తి యందు శని పాపియై దుర్బలుడై యున్న జాతకునికి ధననష్టము, కళత్ర పీడ, సంతాన నష్టము, బంధు నష్టము, కర్మ నాశనము, సేవకా వృత్తి, మనోదుఃఖము, గుల్మశూల వల్ల బాధ, స్థాన భ్రష్టత్వము, పరదేశ నివాసము, పాప మూలకముగా ధనవ్యయము, పశు భూనష్టము, చోర అగ్ని ప్రాణభయము, క్రూర పాపపు పనులు చేయుట, శరీర బాధలు, కీళ్ళవాత నొప్పులు, అజీర్ణ వ్యాధి సంభవించును.

8. శుక్ర దశలో బుధ భుక్తి ఫలము -

శుక్ర దశలో బుధ భుక్తి యందు బుధుడు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి రాజపూజ్యత, కీర్తి, వ్యాపారము వల్ల ధనలాభము, విద్య వల్ల జయము, రాజానుగ్రహము, పురాణ శ్రవణము, ఆసన సౌఖ్యము, పుత్రసౌఖ్యము, ప్రతిష్ఠ, గౌరవము, జ్ఞానము, శత్రు జయము, ధనవృద్ధి, పాటలు సంగీతము నందు ఆసక్తి, సుందర రూపము, ఉత్సాహమైన జీవితము సంభవించును.

శుక్ర దశలో బుధ భుక్తి యందు బుధుడు పాపియై బలవంతుడై యున్న జాతకునికి విశేష శత్రువృద్ధి, జ్ఞాతిమూలమున ధనవ్యయము, స్థానభ్రష్టత్వము, ద్వేషము, వ్యాపారము వల్ల ధననష్టము, సంకటనలు, స్నేహితులతో అపార్థములు, చోర అగ్ని ప్రాణభయము, గ్రహణి రోగబాధ, నేత్ర రోగము, విషభయము, వాత పైత్య రోగము వలన బాధ సంభవించును.

9. శుక్ర దశలో కేతు భుక్తి ఫలము -

శుక్ర దశలో కేతు భుక్తి యందు కేతువు శుభుడై బలము కల్గి యున్న జాతకునికి వాహనము, భూలాభము, బంధు పూజ్యతము, పరోపకారము, ధర్మకార్యములు, గృహము నందు వేడుకలు, భుక్తి మధ్యకాలములో ఎక్కువ ప్రయాణములు మరియు అధిక వ్యయము సంభవించును.

శుక్ర దశలో కేతు భుక్తి యందు కేతువు పాపియై దుర్బలుడై యున్న జాతకునికి పుత్రమిత్రాది పీడ, దుస్సహవాసము, ఉద్యోగ భంగము, దుఃఖము, ఋణవృద్ధి, శత్రువృద్ధి, కామెర్ల రోగము, మూత్ర రోగము, దారా పుత్ర బంధు

మరణము, జానిసత్వము, అగ్నివలన అపాయము, నష్టములు, దురదృష్టము, మృగముల బాధ, భార్యకు రోగము, విషభయము సంభవించును.

గమనిక -

జాతకుని దశాభుక్తులకు వర్తించు ఫలములే అంతర్దశ, సూక్ష్మదశ, ప్రాణ దశలకు వర్తించును. జాతక ఫలములు నిర్ధారించునపుడు జాతకుని వృత్తి, అంతస్తు, కులము, వంశపారంపర్య అలవాట్లు, నైజము, స్వభావము, ఉద్యోగము, సంపద మొదలగు వానిని బట్టి దశాభుక్తులలో చెప్పబడిన ఫలములలో ఏ ఫలములు ఎంత వరకు వర్తించునో నిర్ణయించి జాతకునికి అన్వయించు వానిని మాత్రమే గ్రహించి ఫల నిరూపణ చేయవలయును.

దశాభుక్తుల యందు ఫలములు నిర్ణయించునపుడు గ్రహముల యొక్క స్థాన బలము, శుభాశుభములు, యితర గ్రహములతో సంబంధము, శక్తి, బలాబలములు, శత్రు మిత్రత్వము, ఉచ్ఛనీచలు మొదలగు వానిని వివారించవలెను. గ్రహములు బలహీనులైన పాపఫలములను, బలవంతులై యున్న శుభఫలముల నిచ్చు వారగుచున్నారు. ఈ అంశములే అంతర్దశలు, సూక్ష్మ దశలు, ప్రాణ దశలకు గూడ వర్తించును.

అంతర, సూక్ష్మ, ప్రాణదశల యొక్క సామాన్య నిబంధనలు

ఇంతవరకు గ్రహముల యొక్క మహాదశలు, భుక్తులు, వాని వలన సంభవించు ఫలములను వివరించి యున్నాము. జ్యోతిష్కుడైన వాడు జాతకుని యొక్క భవిష్యత్తును నిర్ణయించు నపుడు లగ్న, అంశ చక్రముల యందు గల గ్రహముల బలాబలములను, శుభ పాపత్వములను, మిత్ర శత్రుత్వము, ఉచ్ఛ నీచలను, యితర గ్రహములతో వానికున్న సంబంధమును, వాని వీక్షణలను, వాని స్వక్షేత్రములను వాని ఆధిపత్యములను, వాని కోణ, త్రికోణములను, వాని షష్ట, అష్టమ, ద్వాదశములను, యింకా వానికి సంబంధించిన మూలకములను ప్రయోగించి, వాని నిజ స్వరూపమును గ్రహించి ఫల నిరూపణ జేయవలయును. మహాదశలను విభజించి భుక్తులుగను, భుక్తులను విభజించి ప్రాణ దశలను పొంద వలయును. మహాదశలు, భుక్తులకు వినియోగించిన నిబంధనలే అంతర్దశలు, సూక్ష్మ దశలు, ప్రాణదశలకు వినియోగించి ఫల నిరూపణ జేయవలయును.

లగ్నాధిపతి, షష్టాధిపతి అష్టమాధిపతి కూడియున్ననూ లేక వీరలు మారక స్థానాధిపతితో కూడినను లేక మారకాధిపతి వారిని వీక్షించు చున్నను లేక మారక స్థానాధిపతి తన భుక్తి కాలములో షష్ట స్థానాధిపతి యొక్క అంశ యందున్న జాతకునకి ఆయుధము వలన మరణము సంభవించును. ఇది అంతర్దశలు, సూక్ష్మ దశలు, ప్రాణ దశలకు గూడ వర్తించును. ఏ గ్రహము యొక్క భుక్తి జరుగుచుండునో ఆ గ్రహము లగ్నాధిపతితో గాని లేక షష్ట స్థానాధిపతితో గని కలిసి శుభుడై యున్న జాతకునికి ఆయుధ బాధ యుండదు. అదే పాప గ్రహమైన జాతకునికి మరణము సంభవించును.

1. రవి భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు -

రవి దశలో రవి అంతర్దశ యందు జాతకుడు బలవంతుడై యుండును గాని భయము, భార్యాబిడ్డల దుఃఖము, తలనొప్పులు, బ్రాహ్మణులతో ప్రసంగములు

సంభవించును. రవి భుక్తిలో చంద్ర అంతర్దశ యందు జాతకునికి మనశ్చాంచల్యము సంకటనలు, శరీర వ్యాకులత, వింతయైన చోరీ వలన ధనము, రత్నములు, ముత్యములు గోల్పోవుట సంభవించును. రవి భుక్తిలో కుజ అంతర్దశ యందు రాజ, ఆయుధ, అగ్ని, చోర భయము, బానిసత్వము, అనేక కష్టములు సంభవించును. రవి భుక్తిలో రాహు అంతర్దశ యందు రాజ భయము, ఆయుధ భయము, సంపద నాశము దీర్ఘరోగము సంభవించును.

రవి భుక్తిలో గురు అంతర్దశ యందు శత్రునాశము, ధనవృద్ధి, బంగారు ఆభరణ, వస్త్రలాభము, అశ్వముచే లాగబడు వాహనము ప్రాప్తించును. రవి భుక్తిలో శని అంతర్దశ యందు అన్ని విధములైన కష్టములు, ధననష్టము, పశువుల బాధ, గొప్ప శత్రుత్వము, రోగములతో బాధనొందు చుండును. రవి భుక్తిలో బుధ అంతర్దశ యందు జ్ఞాన వృద్ధి, బంధు సమాగమము, ధనలాభము, మంచి భోజనము, రాజగౌరవము సంభవించును. రవి భుక్తిలో కేతు అంతర్దశ యందు ప్రాణ భయము, గొప్ప నష్టము, రాజ భయము, శత్రువులతో సంకటనలు, పోట్లాటలు సంభవించును. రవి భుక్తిలో శుక్ర అంతర్దశ యందు కొద్దిలాభము, సౌఖ్యము సంభవించును.

2. చంద్ర భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు

చంద్ర భుక్తిలో చంద్ర అంతర్దశ యందు జాతకునికి భూలాభము, ధనధాన్య లాభము, రాజపూజ్యత, గొప్ప సంతోషము, సంసార సుఖము సంభవించును. చంద్ర భుక్తిలో కుజాంతర్దశ యందు జ్ఞానవృద్ధి, గొప్ప భక్తి, బంధువులతో సౌఖ్యము, అధిక ధనవృద్ధి, శత్రుభయము, సంభవించును. చంద్ర భుక్తిలో రాహువు అంతర్దశ యందు వివాహము, ప్రభువు ద్వారా ఆచారము, పాప గ్రహముల వలన ప్రాణాపాయము గల్గును.

చంద్ర భుక్తిలో గురు అంతర్దశ యందు అధికార వృద్ధి, వస్త్రములు గడించుట, గురువు యొక్క శ్రీకారము, ఉద్యోగము మొదలగునవి గల్గును. చంద్ర భుక్తిలో శని అంతర్దశ యందు జాతకుడు చలికాలము నందు వాత పైత్య రోగముతో బాధ, శరీర బాధలు, ధనధాన్యనష్టము సంభవించును. చంద్ర భుక్తిలో బుధ అంతర్దశ యందు శిశుజననము, జ్ఞానవృద్ధి, అశ్వలాభము, గొప్ప సంతోషము, తెల్లటి వస్త్రములు, మంచి భోజనము ప్రాప్తించును.

చంద్ర భుక్తిలో కేతు అంతర్దశ యందు బ్రాహ్మణులతో తగవులు, సౌఖ్యము ఆశాభంగము, అపమృత్యువు సంభవించును. చంద్ర భుక్తిలో అంతర్దశ యందు గొప్ప సౌఖ్యము, పుత్రిక జననము, ధనలాభము, మంచి భోజనము, మెచ్చుట చూచిన సంతోషము సంభవించును. చంద్ర భుక్తిలో రవి అంతర్దశ యందు మంచి ఆహారము, శత్రునాశము, సౌఖ్యము, అన్ని ప్రదేశముల యందు జయము, వస్త్ర లాభము గల్గును.

3. కుజ భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు

కుజ భుక్తిలో కుజ అంతర్దశ యందు శత్రు భయము, భయంకరమైన సంకటనలు, గ్రహణి రోగము, అపమృత్యువు సంభవించును. కుజ భుక్తిలో రాహువు అంతర్దశ యందు నిర్బంధము, ధననాశము, చెడు భోజనము, పోరాటము,

శాశ్వత శత్రువు భయము, అధికారాతి శయము సంభవించును. కుజ భుక్తిలో గురు అంతర్దశ యందు జ్ఞానక్షయము, కష్టములు దుఃఖము వలన చింత, పోరాటము, నిరర్థకమైన పథకములు సంభవించును.

కుజ భుక్తిలో శని అంతర్దశ యందు గురునాశము, శరీర బాధల వలన దుఃఖము, గొప్ప భయము, పోరాటము, అంగవైకల్యము, ధననాశము సంభవించును. కుజ భుక్తిలో అంతర్దశ యందు బద్ధకము, శిరోరోగము, గజ్జి, రాజభయము ఆయుధ భయము, అపమృత్యువు సంభవించును. కుజ భుక్తిలో బుధ అంతర్దశ యందు జ్ఞానక్షయము, ధననాశము, జ్వరము మొదలగు శరీర రోగములు, భోజన వస్త్రనాశము, మిత్రనాశము సంభవించును.

కుజ భుక్తిలో అంతర్దశ యందు చిల్లర వర్తకుల వలన వ్యాకులత, రాజ ఆయుధ విషభయము, గ్రహణి రోగము, కలరా సంభవించును. కుజ భుక్తిలో రవి అంతర్దశ యందు భూలాభము, ధనలాభము, సౌఖ్యము, మిత్ర సమాగమము యెచ్చట జూచిన అభివృద్ధి గల్గును. కుజ భుక్తిలో చంద్ర అంతర్దశ యందు దక్షిణ దిశ నుండి తెల్లటి వస్త్రములు, ఆభరణ లాభము, అనుకున్న కార్యములు నెరవేరుట సంభవించును.

4. రాహు భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు

రాహు భుక్తిలో రాహు అంతర్దశ యందు జాతకునికి బంధనము, రోగములు, చేతియందు బాధ, బంధు భయము, ఆకస్మిక అపాయములు, అగ్ని నీటి భయము సంభవించును. రాహు భుక్తిలో గురు అంతర్దశ యందు యెచ్చట జూచిన లాభములు, ధనము, యేనుగులు, అశ్వములు, రాజ పారితోషికములు గల్గును. రాహు భుక్తిలో శని అంతర్దశ యందు భయంకరమైన బంధనము, గొప్ప భయము, సౌఖ్యహీనము, తీరని, కీళ్ళ వాతము సంభవించును.

రాహు భుక్తిలో బుధ అంతర్దశ యందు జాతకునికి అన్ని విధముల లాభము ప్రతి పని యందు జయము, సంసారసుఖము, విదేశ యానము సంభవించును. రాహు భుక్తిలో కేతు అంతర్దశ యందు జ్ఞాన క్షయము, అడ్డంకులు, భయము, ధననాశము యెచ్చట చూచిన విరోధము సంభవించును. రాహుభుక్తిలో శుక్ర అంతర్దశ యందు విపత్తు, రాజభయము, మాంత్రికులాండ్ల భయము, భార్యానాశము వలన బాధ, అశ్వనాశము, చెడు ఆహారము, మనోవ్యథ సంభవించును.

రాహు భుక్తిలో రవి అంతర్దశ యందు జ్వరము, ప్రతిచోట పెద్దపొరపాటు భయము, బిడ్డలు, మనుములు మనుమరాండ్ల దుఃఖము, అపమృత్యువు సంభవించును. రాహు భుక్తిలో చంద్ర అంతర్దశ యందు అసూయ, విరోధము, అగౌరవము, అవమానము, గొప్పభయము, తండ్రి అంగ వైకల్యము, సంభవించును. రాహు భుక్తిలో కుజ అంతర్దశ యందు మూలవ్యాధి, రక్తలోపము, ధననష్టము, గొప్ప అసూయ సంభవించును.

5. గురు భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు

గురు భుక్తిలోగురు అంతర్దశ యందు జాతకునికి సువర్ణ లాభము వ్యవసాయ వంటవృద్ధి, ప్రతిచోట శుభము, గృహము నందు వివాహ వేడుకలు,

శిశుజననము సంభవించును. గురుభుక్తిలో శని అంతర్దశ యందు భూలాభము, గోవులు, అశ్వములు, మంచి పానీయము, ఆహారము, ప్రతిపని జయప్రదముగా నిర్వహించుట సంభవించును. గురుభుక్తిలో బుధ అంతర్దశ యందు జ్ఞానవృద్ధి, తెలివి, రత్నములు, వస్త్రములు, మిత్రులు, ప్రతిష్ట గలవారితో సహవాసము సంభవించును.

గురు భుక్తిలో కేతు అంతర్దశ యందు చోర నీటి భయము, బంధనము, విరోధము, అపమృత్యువు సంభవించును. గురు భుక్తిలో శుక్ర అంతర్దశ యందు అన్ని విధములైన శిల్పకళల జయము, ధనము, సువర్ణము, వస్త్రములు, ఆభరణములు, సామాన్య ఆరోగ్యము, ఆనందము సంభవించును. గురుభుక్తిలో రవి అంతర్దశ యందు రాజలాభము, తల్లితండ్రులు, స్నేహితుల యందు భక్తి సంభవించును.

గురు భుక్తిలో చంద్ర అంతర్దశ యందు జాతకునికి అన్ని విధములైన దుఃఖములు శమించుట, అన్ని కార్యముల జయము, రత్నలాభము, అశ్వలాభము సంభవించును. గురుభుక్తిలో కుజ అంతర్దశ యందు ఆయుధ భయము, అజీర్ణము, మూల వ్యాధి, శత్రుబాధ, సంభవించును. గురుభుక్తిలో రాహు అంతర్దశ యందు అపవాదులు, శత్రుత్వము, సుఖవ్యాధులు, భయము, శత్రువుల వలన బాధ సంభవించును.

6. శని భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు

శని భుక్తిలో శని అంతర్దశ యందు జాతకునికి శరీర బాధ, పోట్లాటల వలన భయము, దుఃఖము, ప్రవాసము మొదలగునవి సంభవించును. శని భుక్తిలో బుధ అంతర్దశ యందు జాతకునికి జ్ఞానక్షయము, పోట్లాటల వలన భయము, అన్నపానీయ హీనము, ధననష్టము సంభవించును. శని భుక్తి కేతు అంతర్దశలో శరీర చర్మము యొక్క ఛాయ మారిపోవుట, గృహమందు బంధువులతో కలహము, గొప్ప ఆకలి, మనోవ్యథ, భయము, వణుకు సంభవించును.

శని భుక్తిలో శుక్ర అంతర్దశ యందు దీర్ఘ కాలముగా ఆలోచించి చేయబడిన కార్యము లాభించుట, బంధు వివాహము, అడవి సమూలములో లాభము, కార్యసఫలము సంభవించును. శని భుక్తిలో రవి అంతర్దశ యందు జాతకునికి ఆర్థిక శాఖ లేక రైజరీ శాఖయందు ప్రభుత్వ ఉద్యోగము, గృహమందు సంకటనలు, జ్వరము మొదలగునవి సంభవించును. శని భుక్తిలో చంద్ర అంతర్దశ యందు గొప్ప స్వభావము, దీర్ఘ కాల పథకముపై పని ప్రారంభము, కావలసిన కార్యము చేయుటకు అసమర్థత, ధనవ్యయము, అనేక మంది స్త్రీలతో సంబంధము గల్గియుండును.

శని భుక్తిలో కుజ అంతర్దశ యందు జాతకునికి పుత్రుని కష్టములు తగ్గుట, అగ్ని శత్రు భయము, వాత పైత్యరోగము వలన బాధ సంభవించును. శని భుక్తిలో రాహు అంతర్దశ యందు జాతకునికి ధననష్టము, వస్త్ర నాశము, భయము ప్రవాసము మరణము సంభవించును. శని-భుక్తిలో గురు అంతర్దశ యందు భార్య వలన సంకటన, అది పరిష్కరించుటకు అసమర్థత, దాని వలన వైరము, అసూయ సంభవించును.

7. బుధ భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు

బుధ భుక్తిలో అంతర్దశ యందు జ్ఞానవృద్ధి, సామర్థ్యము, ధనము, వస్త్రములు, సువర్ణము, గొప్ప సౌఖ్యము సంభవించును. బుధభుక్తిలో కేతు అంతర్దశ యందు జాతకునికి పనికిమాలిన ఆహారము వలన అజీర్ణము, కడుపులో బాధ, కామెర్ల రోగము, చెడురక్తము సంభవించును. బుధ భుక్తిలో శుక్ర అంతర్దశ యందు ఉత్తరదేశ ప్రయాణమువలో ధనలాబము, పనులు సక్రమముగా జేయుటకు ఆసక్తి, పశునాశము సంభవించును.

బుధ భుక్తిలో రవి అంతర్దశ యందు జాతకునికి బలహీనత, రోగము, మనోవ్యధ, శరీరబాధ, సోమరితనము సంభవించును. బుధ భుక్తిలో చంద్ర అంతర్దశ యందు కళత్రలాభము, యశోవృద్ధి, పుత్రిక జననము, గొప్ప సంపద, సౌఖ్యము సంభవించును. బుధ భుక్తిలో కుజ అంతర్దశ యందు, జ్ఞానము, సంపద, ధర్మకార్యములు, ఆయుధ చోర అగ్ని వలన భయము సంభవించును.

బుధ భుక్తిలో రాహు అంతర్దశ యందు జాతకునికి స్త్రీలతో విరోధము, రాజ ఆయుధ అకస్మిక భయము సంభవించును. బుధ భుక్తిలో గురు అంతర్దశ యందు జాతకునికి రాజ్యలాభము లేక ఉద్యోగ లాభము, రాజాధికారము లేక రాజ గౌరవము సంభవించును. బుధ భుక్తిలో శని అంతర్దశ యందు జాతకునికి వాత పైత్య రోగము, కర్రలతో కొట్టబడు వాడగుట, సంపద నాశము మొదలగునవి సంభవించును.

8. కేతు భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు

కేతు భుక్తిలో కేతు అంతర్దశ యందు జాతకునికి ఆకస్మాత్తుగా నీళ్ళ బొబ్బలు ప్రావానము, ధననాశము, అపమృత్యువు సంభవించును. కేతు భుక్తిలో శుక్ర అంతర్దశ యందు యితర దేశస్థుల భయము, ధననాశము, నేత్రరోగము, తలనొప్పి పశువుల నష్టము సంభవించును. కేతు భుక్తిలో రవి అంతర్దశ యందు స్నేహితులతో గూఢ విరోధము, అపజయము, మనోవ్యధ, సంకటనలు, అపమృత్యువు సంభవించును.

కేతు భుక్తిలో చంద్ర అంతర్దశ యందు ఆకలి లేకపోవుట, శరీర బాధ, మనోవ్యధ, సంతోష భంగము, కొద్దిగా కీళ్ళవాతము సంభవించును. కేతు భుక్తిలో కుజ అంతర్దశ యందు ఆయుధములతో పోరాటము, యెత్తు ప్రదేశము నుండి పడుట, అగ్ని ప్రమాదము, నీచవానితో భయము, ఒక శత్రువు వలన అవమానము సంభవించును. కేతు భుక్తిలో రాహువు అంతర్దశ యందు స్త్రీలు మరియు ప్రభువు వలన భయము, మాంత్రికుల వలన భయము, శత్రువుల వలన బాధ గలుగును.

కేతు భుక్తిలో గురు అంతర్దశ యందు ధననాశము, అనేక అపశకునములు, వస్త్రనాశము, మిత్ర నాశము, ప్రతిదానికి ఆవేదన సంభవించును. కేతు భుక్తిలో శని అంతర్దశ యందు గేదెలు, గోవుల మరణము, శరీర బాధ, పనికి మాలిన వస్తువుల జయము, మిత్ర నాశము సంభవించును. కేతు భుక్తిలో బుధ అంతర్దశ యందు అసౌఖ్యము, జ్ఞానక్షయము, మనోవ్యధ, గొప్ప అసూయ, కార్యభంగము సంభవించును.

9. శుక్ర భుక్తిలో వివిధ గ్రహముల అంతర్దశా ఫలములు

శుక్ర భుక్తిలో శుక్ర అంతర్దశ యందు జాతకునికి శ్వేత అశ్వలాభము, వస్త్రములు, రత్నములు, సువర్ణము, ముత్యములు, సుందరమైన కళత్ర లాభము గలుగును. శుక్ర భుక్తిలో రవి అంతర్దశ యందు శిరోరోగము, జ్వరము, ప్రభువు శత్రువు వలన బాధ, కొద్ది లాభము సంభవించును. శుక్ర భుక్తిలో చంద్ర అంతర్దశ యందు జాతకునికి పుత్రిక జననము, ప్రభువు వలన లాభము, ఆభరణములు, వస్త్రములు, ప్రభువు అగుటకు అవకాశము సంభవించును.

శుక్ర భుక్తిలో కుజ అంతర్దశ యందు జాతకునికి రక్త సంబంధమైన వ్యాధుల వలన బాధ, పోరాటము, అల్లరి, అధిక దుఃఖము సంభవించును. శుక్ర భుక్తిలో రాహు అంతర్దశ యందు స్త్రీ వలన పోరాటము, ప్రభువు, శత్రువు వలన బాధ, ఆకస్మిక భయము సంభవించును. శుక్ర భుక్తిలో గురు అంతర్దశ యందు అధిక ధనము, గొప్ప రాజ్యముపై అధికారము, యేనుగులు, గుఱ్ఱములు, వస్త్రములు, ముత్యములు, ఆభరణములు సంపాదించ గలుగును.

శుక్ర భుక్తిలో శని అంతర్దశ యందు జాతకునికి ఒంటెలు, గాడిదలు, గొర్రెలు లాభము పొందగల్గుట, యినుము, మంచినూనె, మినుములు; మధ్యకాలములో అస్వస్థత సంభవించును. శుక్ర భుక్తిలో బుధ అంతర్దశ యందు ప్రభువగుటకు అవకాశము, ధనలాభము, జ్ఞానము, సంపద గల్గి యుండును. శుక్ర భుక్తిలో కేతు అంతర్దశ యందు జాతకునికి అపమృత్యువు, దిక్కుమాలిన ప్రదేశమునకు పోవుట, మధ్య మధ్య కొద్ది లాభములు సంభవించును.

1. రవి అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మదశా ఫలములు

రవి అంతర్దశలో రవి సూక్ష్మదశ యందు జాతకుడు భూమిని వదలుట, గృహమును విడచుట, అధికారము నుండి పతనమగుట, దౌర్భాగ్యము అనుభవించుట, మరణము సంభవించును. రవి అంతర్దశలో చంద్ర సూక్ష్మదశ యందు బ్రాహ్మణుల, దేవతల భక్తి, ఆచార క్రతువులు, బంధు ప్రేమ గల్గును రవి అంతర్దశలో కుజ సూక్ష్మదశ యందు క్రూర పనుల యందు ఆసక్తి, బలవంతులైన శత్రువుల బాధ, రక్తస్రావము మఱియు యితర రోగములు సంభవించును.

రవి అంతర్దశలో రాహువు సూక్ష్మదశ యందు అగ్ని చోరభయము, పోట్లాటలో అపజయము, మత సంబంధమైన పనులకు దూరముగా నుండుట సంభవించును. రవి అంతర్దశలో గురు సూక్ష్మదశ యందు రాజు, రాజసేవకులచే గౌరవించబడుట, రాజసమాగమము, మనస్సు శాంతి గల్గును. రవి అంతర్దశలో శని సూక్ష్మదశ యందు చోరీ, మొండితనము, బ్రాహ్మణులు, పెద్దల అభ్యంతరము, మనోవ్యథ సంభవించును.

రవి అంతర్దశలో బుధ సూక్ష్మదశ యందు ఆకస్మిక ధనలాభము, సుందర స్త్రీలతో సహవాసము, ప్రియమైన వస్త్రలాభము మొదలగునవి సంభవించును. రవి అంతర్దశలో కేతు సూక్ష్మదశ యందు ధననాశము, శరీర బరువు, సేవకులతో

సంబంధము గల్గియుండును. రవి అంతర్దశలో శుక్ర సూక్ష్మ దశ యందు భార్యా బిడ్డలు స్నేహితులతో సౌఖ్యము. అన్ని విధముల ధనలాభము గల్గును.

2. చంద్ర అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మ దశాఫలములు

చంద్ర అంతర్దశలో చంద్ర సూక్ష్మ దశ యందు భూలాభము. పారితోషికములు, ఆభరణములు. రాజ గౌరవము గలుగును. అయితే సోమరితనము, శరీర బరువు యుండును. చంద్ర అంతర్దశలో కుజ సూక్ష్మదశ యందు దుఃఖము, విరోధులతో శత్రుత్వము, కడుపులో బాధ. తండ్రి మరణము, వాతపైత్య రోగము, శ్లేష్మ రోగము వలన బాధ సంభవించును. చంద్ర అంతర్దశలో రాహు సూక్ష్మ దశ యందు బంధు. మిత్ర విరోధము, ప్రవాసము. ధననాశము. విదేశములో కారాగార వాసము సంభవించును.

చంద్ర అంతర్దశలో గురు సూక్ష్మ దశ యందు ప్రఖ్యాతి. శోభ. పుత్ర జననము. అంతట సౌఖ్యము సంభవించును. చంద్ర అంతర్దశలో శని సూక్ష్మదశ యందు ప్రభువు వలన సంకటనలు, వ్యాజ్యములో ధననాశము. చోరీ, బ్రాహ్మణుల వలన భయము గలుగును. చంద్ర అంతర్దశలో బుధ సూక్ష్మ దశ యందు సంతానము మనమ సంతానము, బిడ్డలతో సౌఖ్యము. వస్త్రలాభము, రాజగౌరవము, విదేశము నుండి వాహన బహుమతులు గలుగును.

చంద్ర అంతర్దశలో కేతు సూక్ష్మ దశ యందు సర్పము. జంతువుల వలన ఆస్తి నష్టము. అగ్ని. పుత్రుని వలన భయము సంభవించును. చంద్ర అంతర్దశలో శుక్ర, సూక్ష్మ దశ యందు వివాహము. ఆభరణములు. వస్త్రములు, భూలాభము, రాజ్యలాభము, లేక ఉద్యోగ లాభము, ప్రతిష్ఠ సంభవించును. చంద్ర అంతర్దశలో రవి సూక్ష్మ దశ యందు దౌర్భాగ్యము వెనుక దౌర్భాగ్యము. పశువులు, ధాన్యము, ధననాశము, శరీర బలహీనత, మనోవ్యథ సంభవించును.

3. కుజ అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మదశా ఫలములు

కుజ అంతర్దశలో కుజ సూక్ష్మ దశ యందు జాతకునికి భూనష్టము, మనోవ్యథ, నరముల వ్యాధి, గ్రామ కలతల వలన అపార్థములు, బంధు సమాగమము సంభవించును. కుజ అంతర్దశలో రాహు సూక్ష్మ దశ యందు అంగ వైకల్యము, ప్రజల వలన భయము, భార్య తరపు బంధువులకు ఆపద, సర్పములు అగ్ని వలన అపాయము సంభవించును. కుజ అంతర్దశలో గురు సూక్ష్మ దశ యందు దైవభక్తి యందు అంటి పెట్టుకొని యుండుట, మంత్రులకు సలహాలు, ప్రజా గౌరవము, సాధారణ సౌఖ్యము గలుగును.

కుజ అంతర్దశలో శని సూక్ష్మ దశ యందు బంధన విముక్తి, ధనధాన్య లాభము, సౌకర్యము గల వస్తువులు, సేవకుల సంపద వృద్ధి, గొప్పవానిగా యుండుట సంభవించును. కుజ అంతర్దశలో బుధ సూక్ష్మ దశ యందు అతి సౌఖ్యము, ప్రభువు కంటె సౌకర్యము గలవాడగుట, సౌఖ్యమైన వాహనము గాని జాతకునికి క్షయ, ఉబ్బసరోగము సంభవించును. కుజ అంతర్దశలో కేతువు సూక్ష్మ

దశయందు జాతకుడు దూషించుట, సోమరితనము, తన పనుల యందు ఆసక్తిలేని వాడుగా నుండును. కాని యితరుల యొక్క పనులు చక్కపెట్టు వాడుగా యుండును.

కుజ అంతర్దశలో శుక్ర సూక్ష్మ దశ యందు సంపద వృద్ధి, కోరిన స్త్రీలతో సహవాసము, మంచి ఆహారము సంభవించును. కుజ అంతర్దశలో రవి సూక్ష్మ దశ యందు రాజవిరోధము, బ్రాహ్మణుల వలన బాధ, ప్రజావాదు, కార్యస్థానము నందు తన అభిప్రాయము అట్టిపెట్టుట సంభవించును. కుజ అంతర్దశలో చంద్ర సూక్ష్మ దశ యందు పవిత్రత, సంపద, బ్రాహ్మణుల యందు ప్రేమ, దేవుళ్ళు పెద్దవారి యందు భక్తి, శరీర రోగము సంభవించును.

4. రాహు అంతర్దశలో వివిధ-గ్రహముల సూక్ష్మదశా ఫలము

రాహు అంతర్దశలో రాహు సూక్ష్మ దశ యందు జాతకుడు యితరులకు దుర్మార్గము చేయుటకు సంక్రమించుట, తన స్వలాభము కొరకు నిర్లక్షయముగా యుండుట, మోసము గల వాడుగా యుండును. రాహువు అంతర్దశలో గురుసూక్ష్మ దశ యందు దీర్ఘ రోగము, పేదరికము, పవిత్రమైన మనస్సు, మంచి స్వభావము, ధర్మ గుణము గలవాడగును. రాహువు అంతర్దశలో శని సూక్ష్మ దశ యందు తెలివి మాలినవాడును, చెడ్డమనస్సు, క్రూరము, చోరత్వము, చెడ్డవారితో సహవాసము జానిసత్వము సంభవించును.

రాహువు అంతర్దశలో బుధ సూక్ష్మ దశ యందు జాతకునికి మృదు వచనములు, ఇంద్రియ వాంఛకు లోబడుట, తిండి పోతును, యొత్తైన శరీరము గల వాడును, చండాల కొరకు ఆశించువాడుగును. రాహువు అంతర్దశలో కేతువు సూక్ష్మ దశ యందు జాతకుడు మనోహరమైన వాడైనను అపకీర్తి, బంధనము, క్రూరము, కఠినమైన వాడుగా యుండును. రాహువు అంతర్దశలో శుక్రసూక్ష్మ దశ యందు బంధనము నుండి విడబడుట, గౌరవము, ప్రతిష్ట, సంపద, అధికారము, ధన లాభము మొదలగునవి గలుగును.

రాహువు అంతర్దశలో రవి సూక్ష్మ దశ యందు జాతకుడు కోపము లేని వాడును వాహనములు గలవాడును, సౌఖ్యము యున్నను మూలవ్యాధితో బాధపడు చుండును. రాహువు అంతర్దశలో చంద్ర సూక్ష్మ దశ యందు అధిక సౌఖ్యము, రత్నములు, ధనము గలవాడును, మంచి జ్ఞానవంతుడును, దేవతలు, దేవుళ్ళను భక్తితో పూజించువాడుగా యుండును. రాహువు అంతర్దశలో కుజ సూక్ష్మ దశ యందు చోరిపై ఆసక్తి, బంధనము లేక కారాగార వాసము వలన కోపము, అపజయము మొదలగునవి సంభవించును.

5. గురుని అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మ దశా ఫలములు

గురుని అంతర్దశలో గురుని సూక్ష్మ దశ యందు జాతకునికి అన్ని విధములైన దుఃఖములు నశించుట, సంపద, శివభక్తి, మతసంబంధమైన క్రతువులు చేయుట, కప్పుగల వాహనము సంభవించును. గురుని అంతర్దశలో శని సూక్ష్మ దశ యందు కఠిన నియమములను వదలుట, సంపద అంతయు నశించి పరదేశ

నివాసము, అందరితో శత్రుత్వము గలవాడగును. గురుని అంతర్దశలో బుధుని సూక్ష్మ దశ యందు జ్ఞానము, ప్రతిష్ఠ, ఉచిత వేతనము, పవిత్ర గ్రంథముల నుండి వ్యాఖ్యానము వినుట, శివపూజ చేయు వాడుగా యుండును.

గురుని అంతర్ధ దశలో కేతు సూక్ష్మ దశ యందు మతసంబంధమైన క్రతువులు జేయుట, గురుభక్తి గల్గి యుండును. గురుని అంతర్దశలో శుక్ర సూక్ష్మ దశ యందు రోగవిముక్తి, సౌఖ్యము, సంతోషము, ధన ధాన్య లాభము, భార్యా బిడ్డల సంసారములో సంతోషము గల్గును. గురుని అంతర్ద దశలో రవి సూక్ష్మదశ యందు కీళ్ళవాతరోగము, వాత, శ్లేష్మ, పైత్య, జలుబు రోగము సంభవించును.

గురుని అంతర్ధ దశలో చంద్ర సూక్ష్మ దశ యందు సంతోషము, పుత్ర జననము నేత్ర రోగము, కడుపులో బాధ సంభవించును. గురుని అంతర్దశలో కుజ సూక్ష్మ దశ యందు స్త్రీల వలన విష ప్రయోగము లేక సుఖ వ్యాధులచే బాధ, కారాగార వాసము ప్రవాసము, మతిభ్రమ గల్గును. గురుని అంతర్దశలో రాహువు సూక్ష్మ దశ యందు జాతకునికి రోగముల వలన బాధ, చోరుల వలన దోపిడి, సర్ప, వృశ్చికముల కాటు సంభవించును.

6. శని అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మ దశా ఫలములు

శని అంతర్దశలో శని సూక్ష్మ దశ యందు జాతకునికి ధననాశము, రోగములు, శత్రుబాధ, అకాల భోజనము, వంశ నాశము, గొప్ప దుఃఖము సంభవించును. శని అంతర్దశలో బుధ సూక్ష్మదశయందు వ్యాపారము వలన ధన లాభము, జ్ఞాన వృద్ధి వలన ప్రతిష్ఠ, భార్య, భూములు సంక్రమించుట సంభవించును. శని అంతర్దశలో కేతు సూక్ష్మ దశ యందు మరణముతో సమానమైన దుఃఖము, భూతభయము, అవమానము, స్త్రీల వలన తలవంపులు సంభవించును.

శని అంతర్దశలో శుక్ర సూక్ష్మ దశ యందు ధన సౌఖ్యము, పుత్రుడు, ప్రతిష్ట భూములు బహుమతిగా సంపాదించుట వలన సౌఖ్యము, మత క్రతువులు పాటించుట, వివాహ వేడుకలు సంభవించును. శని అంతర్దశలో రవి సూక్ష్మ దశ యందు ప్రభుత్వ కార్యాలయములో గొప్ప ఉద్యోగము, గృహము నందు కలతలు, బాధలు, సంభవించును. శని అంతర్దశలో చంద్ర సూక్ష్మ దశ యందు విశాలమైన మనస్సు, గొప్ప పథకము ప్రారంభించి దానిని నడుపుటకు అసమర్థత గల్గి యుండుట, ధన వ్యయము, అయితే భార్యా బిడ్డల సౌఖ్యము సంభవించును.

శని అంతర్దశలో కుజ సూక్ష్మ దశ యందు అసమర్థత, శత్రుత్వము, అసూయ సోమరితనము, తృప్తి, వాతరోగము సంభవించును. శని అంతర్దశలో రాహువు సూక్ష్మదశ యందు మాతాపిత గురు మరణము, ఫలించని పనులు, మనోవ్యథ సంభవించును. శని అంతర్దశలో గురువు సూక్ష్మ దశ యందు రాజపారితోషికములు ధన ధాన్యవృద్ధి, సంతోషము సంభవించును.

7. బుధ అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మ దశా ఫలములు

బుధ అంతర్దశలో బుధ సూక్ష్మ దశ యందు జాతకునికి సౌఖ్యము, రాజపారితోషికములు, ధన ధాన్యలాభము, అందరి యందు స్నేహ భవముగా యుండుట సంభవించును. బుధ అంతర్దశలో కేతు సూక్ష్మ దశ యందు జాతకుడు పుత్ర, గృహ అగ్ని వలన బాధ, చెడుదారులలో బ్రతుకు, చెడు ఆహారము, సుఖ వ్యాధులు సంభవించును. బుధ అంతర్దశలో శుక్ర సూక్ష్మదశ యందు వాహనములు, ధనము, ప్రతిష్ఠ, సుఖము సంభవించును.

బుధ అంతర్దశలో రవి సూక్ష్మ దశ యందు జాతకునికి రాజాగ్రహము, ప్రజలలో అగౌరవము, కొట్టబడుట, మనోవ్యధ, అపవాదులు సంభవించును. బుధ అంతర్దశలో చంద్ర సూక్ష్మ దశ యందు శుభము, సౌఖ్యము, మనస్సు శాంతి, ప్రభువు వలన ధనలాభము, అందరితో స్నేహ భావము గలవాడుగా యుండును. బుధ అంతర్దశలో కుజ సూక్ష్మ దశ యందు పేదరికము, మందమతి, కోపు, అసూయ, చెడ్డ పనులు సంభవించును.

బుధ అంతర్దశలో రాహు సూక్ష్మ దశ యందు రాజ, అగ్ని, సర్పభయము, శత్రువులను కష్టములతో తలవంపులు జేయుట, భూతమును స్వాధీనములో నుంచు కొనుట సంభవించును. బుధ అంతర్దశలో గురు సూక్ష్మదశ యందు జాతకునికి మంచి గృహము పరికరము, సుఖజీవనము, రాజపారితోషికములు సంభవించును. బుధ అంతర్దశలో శని సూక్ష్మ దశ యందు జాతకునికి వ్యాపారములో ధనలాభము, జ్ఞానము వలన ప్రతిష్ట, భార్యా సౌఖ్యము సంభవించును.

8. కేతు అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మ దశా ఫలములు

కేతు అంతర్దశలో కేతు సూక్ష్మదశ యందు జాతకునికి శరీర అనారోగ్యము భార్యాబిడ్డల వలన దుఃఖము, వీదులలో తిరిగి బిక్షాటనము చేయువాడుగును. కేతు అంతర్దశలో శుక్ర సూక్ష్మదశ యందు రోగ విముక్తి, ధనలాభము, గురు బ్రాహ్మణ భక్తి, బంధు సమాగమము జరుగును. కేతు అంతర్దశలో రవి సూక్ష్మ దశ యందు యుద్ధములో అపజయము, యితర దేశము నుండి ప్రవాసము, ధననష్టము, మిత్రునకు అపాయము సంభవించును.

కేతు అంతర్దశలో చంద్ర సూక్ష్మ దశ యందు యుద్ధము నందు జయము, గృహము నందు యెల్లప్పుడు సేవకులు, సేవకురాండ్లు యుండెదరు. కేతు అంతర్దశలో కుజ సూక్ష్మ దశ యందు అక్కచెల్లెలు వలన భయము, రౌడీలు, చోరుల వలన బాధ, మూల వ్యాధి, శిరోరోగము సంభవించును. కేతు అంతర్ద దశలో రాహు సూక్ష్మ దశ యందు గురు, కళత్ర మరణము, దుష్ట స్త్రీతో సాంగత్యము, అవమానము, రక్తవాంతులు, పైత్య రోగము సంభవించును.

కేతు అంతర్దశలో గురు సూక్ష్మ దశ యందు శత్రుత్వము, భూములు, పశువుల నష్టము వలన బాధ, అయితే తొందరలో రాజశోభ అనుభవించును. కేతు అంతర్దశలో శని సూక్ష్మ దశ యందు జాతకునికి లంచ గొండితనము, నీచపుత్రుని విడనాడుట, భార్యతో పోట్లాటలు, ఆకలి బాధ సంభవించును. కేతు అంతర్దశలో

బుధ సూక్ష్మ దశ యందు సంపద, వృద్ధి, శత్రుబాధ, అన్ని విధములైన జనులతో సమాగమమమును మఱల వారిని వదలుట సంభవించును.

9. శుక్ర అంతర్దశలో వివిధ గ్రహముల సూక్ష్మ దశా ఫలములు

శుక్ర అంతర్దశలో శుక్ర సూక్ష్మ దశ యందు జాతకునికి గొప్ప సౌఖ్యము, శత్రవులను జయించుట, సుందరమైన గృహము, శివ దేవాలయము, బావులు, గుంటలు త్రవ్వించుట సంభవించును. శుక్ర అంతర్దశలో రవి సూక్ష్మ దశ యందు హృదయము నొప్పి, నిబ్బరము లేకుండుట, లోపలకు బయటకు వెళ్ళుచుండుట, వ్యాపారములో నొడుదుడుకులు సంభవించును. శుక్ర అంతర్దశలో చంద్ర సూక్ష్మ దశ యందు ఆరోగ్యము, ధనలాభము, ప్రయాణము వలన కార్య సఫలము, శత్రుత్వము విడనాడుటకు ఆసక్తి సంభవించును.

శుక్ర అంతర్దశలో కుజ సూక్ష్మ దశ యందు సోమరితనము, శత్రువు వలన మోసము ప్రవాసము, గొప్ప భయము, రోగము, దుఃఖము సంభవించును. శుక్ర అంతర్దశలో రాహ సూక్ష్మ దశ యందు సర్ప, అగ్ని, రాజ భయము, బంధు నాశము గురువు అనారోగ్యము, అధికార భంగము సంభవించును. శుక్ర అంతర్దశలో గురు సూక్ష్మ దశ యందు అంతట జయము, ప్రతిష్ట, అధికారము, ధనము నందు వృద్ధి, వ్యాపారము నందు ధనలాభము సంభవించును.

శుక్ర అంతర్దశలో శని సూక్ష్మ దశ యందు శత్రుబాధ, గొప్ప దుఃఖము, పశునాశము! గురు మరణము సంభవించును. శుక్ర అంతర్దశలో బుధ సూక్ష్మదశ యందు బంధు స్నేహము, వ్యాపార వృద్ధి, ధనవృద్ధి, భార్యా బిడ్డల సౌఖ్యము సంభవించును. శుక్ర అంతర్దశలో కేతు సూక్ష్మ దశ యందు అగ్ని బాధ, పెద్దవారి బాధ, నేత్రము, ముఖము, శిరస్సు నందు నొప్పి, పోయిన వస్తువును వెదుకుట, శరీర బాధ సంభవించును.

1. రవి సూక్ష్మ దశలో వివిధ గ్రహముల ప్రాణదశా ఫలములు

రవి సూక్ష్మ దశలో రవి ప్రాణ దశ యందు జాతకునికి వ్యభిచారిణీ వలన విషప్రయోగము, చోరీలు జరుగుట వలన బాధ, కొన్ని సంకటనలు, జరిగిన తరువాత మరణము సంభవించును. రవి సూక్ష్మదశలో చంద్ర ప్రాణ దశ యందు సౌఖ్యము, మంచి భోజనము, రాజగౌరవము, భయము సంభవించును. రవి సూక్ష్మదశలో కుజ ప్రాణ దశ యందు భూతభయము, యొకనికి సహాయము చేయ వలెనను ప్రయత్నములో ధననాశము, గొప్ప భయము, దుఃఖము సంభవించును.

రవి సూక్ష్మ దశలో రాహువు ప్రాణ దశ యందు ఆకలి లేకపోవుట, యెద్దు కొమ్ము తగిలిన గాయము వలన బాధ, రాజ, అగ్ని, ధనబాధ సంభవించును. రవి సూక్ష్మ దశలో గురు ప్రాణతశ యందు జ్ఞానవృద్ధి, ధనము, ప్రయాణము నందు కార్య జయము, అలసట, మరణము సంభవించును. రవి సూక్ష్మ దశలో శని ప్రాణదశ యందు బంధనము, అసూయ, దుఃఖము, మరణము సంభవించును.

రవి సూక్ష్మ దశలో రవి ప్రాణ దశ యందు యితరులను తృప్తిపరచుటకు నిత్యము మంచి భోజనములో ప్రభువు వలె సౌఖ్యము నొందు చుండును. రవి సూక్ష్మ దశలో కేతు ప్రాణ దశ యందు పోట్లాటలు, ధననాశము, భార్యా మరణము. గురువు బంధువుల నాశము గల్గును. రవి సూక్ష్మదశలో శుక్ర ప్రాణ దశ యందు రాజగౌరవము ధనలాభము, మంచి ఆహారము పానీయము సంక్రమించును.

2. చంద్ర సూక్ష్మ దశలో వివిధ గ్రహముల ప్రాణదశా ఫలములు

చంద్ర సూక్ష్మ దశలో చంద్ర ప్రాణ దశ యందు జాతకుడు యోగవిద్య నభ్యసించి సమాధి స్థితి యందుండి గురువుగా యుండును. చంద్ర సూక్ష్మ దశలో కుజ ప్రాణయందు భూతదయ, ధననాశము, బంధు నాశము, రక్తస్రావ భయము, కుష్టు యింకా యితర రోగములు సంభవించును. చంద్ర సూక్ష్మదశలో రాహువు ప్రాణ దశ యందు బంధు స్నేహితుల విరోధము, ధననాశము, బంధనము సంభవించును.

చంద్ర సూక్ష్మదశలో గురు ప్రాణ దశ యందు ధనవృద్ధి, ధర్మకార్యములు, పరువు, అధికారము, దేవుళ్ళు, బ్రాహ్మణులను పూజించుట, సౌఖ్యము సంభవించును. చంద్ర సూక్ష్మ దశలో శని ప్రాణ దశ యందు గౌరవము, ప్రభువు ద్వారా ఉద్యోగము అందరితో సమానత్వము సంభవించును. చంద్ర సూక్ష్మదశలో బుధ ప్రాణదశ యందు వస్త్రలాభము, రాజగౌరవము, సౌఖ్యము, వాహన లాభము మొదలగునవి సంభవించును.

చంద్ర సూక్ష్మ దశలో కేతు ప్రాణ దశ యందు ఆయుధ భయము, శత్రు అగ్నిభయము, విషభయము, కడుపులో బాధ, భార్యాబిడ్డల మరణము సంభవించును. చంద్ర సూక్ష్మదశలో శుక్ర ప్రాణదశ యందు భార్యా బిడ్డలు స్నేహితుల సౌఖ్యము, పరదేశము నుండి ధనలాభము, సాధారణ సౌఖ్యము సంభవించును. చంద్ర సూక్ష్మ దశలో రవి ప్రాణ దశ యందు అంతా మోసము, అసూయ, జంతువులపై క్రూరత్వము, యెల్లపుడు దుఃఖము, పరదేశ ప్రవాసము సంభవించును.

3. కుజ సూక్ష్మ దశలో వివిధ గ్రహముల ప్రాణదశా ఫలములు

కుజ సూక్ష్మ దశలో కుజ ప్రాణ దశ యందు బంధనము, ఆయుధముల వలన మరణము సంభవించును. సూక్ష్మదశలో రాహువు ప్రాణదశ యందు జాతకుడు భార్యాబిడ్డలను విడనాడు వాడును, బంధువులచే బాధింపబడు వాడును, విష ప్రయోగముచే మరణము జెందు వాడును. కుజ సూక్ష్మ దశలో గురు ప్రాణ దశ యందు దేవుళ్ళకు పూజ, మత క్రతువులు పాటించుట, తన సంతాపము, మనుమ సంతానముతో సౌఖ్యముగా నుండుట, గొప్ప వానిగా నుండుట సంభవించును.

కుజ సూక్ష్మ దశలో శనిప్రాణ దశ యందు ధననాశము, అధికార భంగము, అగ్నిభయము, మరణము సంభవించును. కుజ సూక్ష్మదశలో బుధ ప్రాణ దశ యందు అందమైన కళత్ర లాభము, మంచి వస్త్రములు, ఆభరణములు

గల్గును. కుజ సూక్ష్మ దశలో కేతు ప్రాణ దశ యందు యెత్తునుండి పడుట, పిడుగుపాటు, నేత్ర రోగము గొప్ప భయము, యొక వేశ్య వలన ధననాశము సంభవించును.

కుజ సూక్ష్మ దశలో శుక్ర ప్రాణ దశ యందు యెక్కువ ధన ధాన్యములను కూడబెట్టుట, పేరు ప్రతిష్టలు, సౌఖ్యము, మనోవాంఛలకు లోనగుట వలన శరీర రోగము సంభవించును. కుజ సూక్ష్మ దశలో రవి ప్రాణదశ యందు భయము, ఉన్మాదము, రాజవిరోధము, దీర్ఘ రోగము, ధననష్టము, పేదరికము సంభవించును. కుజసూక్ష్మ దశలో చంద్ర ప్రాణదశ యందు సౌఖ్యము, మంచి ఆహారము, వస్త్రములు, ఆభరణముల యందు ప్రేమ, వాతావరణము వలన బాధగల్గును.

4. రాహు సూక్ష్మ దశలో వివిధ గ్రహముల ప్రాణదశా ఫలములు

రాహువు సూక్ష్మ దశలో రాహువు ప్రాణ దశ యందు ఆకలి లేకుండుట, విష భయము రేసులు, జూదము వలన ధననాశము సంభవించును. రాహువు సూక్ష్మ దశలో గురు ప్రాణదశ యందు సరీర సంబంధమైన సౌఖ్యము, బాధలేని వాహనములు, నీచ జాతి వారితో స్నేహము, పోట్లాటల వలన భయము సంభవించును. రాహువు సూక్ష్మ దశలో శనిప్రాణ దశ యందు చోరుల వలన ధననాశము, రోగబాధ, బంధనము, బాధలు సంభవించును:

రాహువు సూక్ష్మ దశలో బుధ ప్రాణ దశ యందు మర్మ విద్య నభ్యసించుట, మంచి స్వభావము, దైవ సంబంధమైన భయము, పూజ, భక్తి, అందరితో మిన్నగా యుండును. రాహువు సూక్ష్మ దశలో కేతువు ప్రాణదశ యందు భార్యాపుత్రుని విరోధము, వెడబాటు, వలన కార్యభంగము జరుగును. రాహువు సూక్ష్మదశలో శుక్ర ప్రాణదశ యందు సంతోషము, అనుకున్న కార్యములు సఫలమగుట, శివపూజ మొదలగునవి సంభవించును.

రాహువు సూక్ష్మ దశలో రవిప్రాణ దశ యందు మూలవ్యాధి, గ్రామకక్షలు, పశునాశము సంభవించును. రాహువు సూక్ష్మ దశలో చంద్ర ప్రాణ దశ యందు మంచి స్వభావము, జ్ఞానులు, మతము, పాపభయము, న్యాయము, సౌఖ్యము గలవాడుగా యుండును. రాహువు సూక్ష్మదశలో కుజ ప్రాణదశ యందు అగ్ని, సంపద వలన భయము, అధికార భంగము, పుట్టవ్రణము, మనోవ్యధ, బానిసత్వము సంభవించును.

5. గురు సూక్ష్మ దశలో వివిధ గ్రహముల ప్రాణదశా ఫలములు

గురు సూక్ష్మ దశలో గురు ప్రాణదశ యందు జాతకునికి దుఃఖ విముక్తి, అధిక ధనలాభము, యజ్ఞక్రతువులు శివ పూజ, సంతోషము సంభవించును. గురు సూక్ష్మ దశలో శని ప్రాణదశ యందు అనేక కష్టములు, యెండలో తిరుగుట, పరదేశములో ధననాశము, శత్రుత్వము, తన స్వస్థలములో ఆస్తి నష్టము సంభవించును. గురు సూక్ష్మ దశలో బుధ ప్రాణదశ యందు గొప్పగా చదవి

మంచి స్వభావము అనవరచు కొనుట. చదువరుల సమాజమునకు అధిపతిగా యుండుట. ధన వృద్ధి గల వాడుగ యుండును.

గురు సూక్ష్మ దశలో కేతు ప్రాణదశ యందు గొప్ప జ్ఞానము. ప్రతిష్ట, విద్యావంతుడు. శివభక్తి. మత సంబంధమైన క్రతువులు ప్రసంగములు వినుట. గురుభక్తి గలవారుగా యుండును. గురు సూక్ష్మదశలో శుక్రప్రాణ దశ యందు రోగవిముక్తి సౌఖ్యము. ధనలాభము. ధాన్యలాభము. భార్యాబిడ్డలతో సంతోషము గల్గును. గురు సూక్ష్మదశలో రవి ప్రాణదశ యందు కీళ్ళ వాతము. వాతపిత్త, పైత్యరోగము సంభవించును.

గురు సూక్ష్మదశలో చంద్ర ప్రాణదశ యందు సంతోషము. పుత్ర జననము. కడుపు నొప్పి. నేత్రరోగము సంభవించును. గురు సూక్ష్మదశలో కుజ ప్రాణదశ యందు స్త్రీలచే విషప్రయోగము. బంధనము. అనేక అడ్డంకులు. దేశము వెడలి పోవుట. కలవరము సంభవించును. గురు సూక్ష్మదశలో రాహు ప్రాణదశ యందు రోగబాధ. దొంగల వలన చోరీ. సర్పము. వృశ్చికముచే కరవబడుట సంభవించును.

6. శని సూక్ష్మ దశలో వివిధ గ్రహముల ప్రాణదశా ఫలములు

శని సూక్ష్మదశలో శని ప్రాణదశ యందు గొప్ప జ్వరము. కుష్టువ్యాధి. వలన శరీరము పాలిపోవుట. కడుపు నొప్పి. అగ్ని జలభయముచే మరణము జెందును. శని సూక్ష్మదశలో బుధ ప్రాణదశ యందు ధనధాన్య లాభము. తనకార్య కలాపములకు ప్రజల నుండి గౌరవము. దేవుళ్ళను బ్రాహ్మణులను పూజించుట. యశోవృద్ధి గల్గును. శని సూక్ష్మదశలో కేతు ప్రాణదశ యందు మరణమునకు సమానమైన దుఃఖము. భూతభయము. అవమానము. స్త్రీలవలన దుఃఖము సంభవించును.

శని సూక్ష్మదశలో శుక్ర ప్రాణదశ యందు ధనము వలన సౌఖ్యము. పుత్రుడు. ప్రతిష్ట. భూములు గలవారి పారితోషికములు పొందుట. మతసంబంధమైన క్రతువులు. వివాహ వేడుకలు సంభవించును. శని సూక్ష్మదశలో రవి ప్రాణదశ యందు నేత్రరోగము. శిరోరోగము. అగ్ని. సర్ప. శత్రుభయము. ధన వ్యయము. బాధ సంభవించును. శని సూక్ష్మదశలో చంద్ర ప్రాణ దశ యందు ఆరోగ్యము. పుత్ర జననము. శాంతి లాభకరమైన కార్యములు చేయుట. దేవుళ్ళను. బ్రాహ్మణులను పూజించుట సంభవించును.

శని సూక్ష్మ దశలో కుజ ప్రాణదశ యందు మూల వ్యాధి. వేట యందు. శత్రుమరణ భయము. సర్ప. అగ్ని. శత్రు భయము సంభవించును. శని సూక్ష్మ దశలో రాహువు ప్రాణదశ యందు ప్రవాసము. రాజ భయము. భ్రమ. విషము పుచ్చుకొనుట. పైత్యరోగము వలన బాధ సంభవించును. శని సూక్ష్మ దశలో గురు

ప్రాణదశ యందు సేనాధిపతి, గౌరవము అనుభవించుట, ప్రతిష్ట, రాజ గౌరవము, బంధు సమాగమము సంభవించును.

7. బుధ సూక్ష్మ దశలో వివిధ గ్రహముల ప్రాణదశా ఫలములు

బుధ సూక్ష్మ దశలో బుధ ప్రాణదశ యందు జాతకునికి ఆరోగ్యము, సౌఖ్యము మత సంబంధమైన కార్యములు, ప్రాణకోటి యందు దయగల వాడగును. బుధ సూక్ష్మ దశలో కేతు ప్రాణదశ యందు జాతకునికి దొంగలచే కొట్టబడుట, విష ప్రయోగము వలన మనోవ్యధ, హృదయమందు దుఃఖము సంభవించును. బుధ సూక్ష్మదశలో శుక్ర ప్రాణదశ యందు న్యాయము, ప్రతిష్ట, ధనలాభము, భక్తి, మత సంబంధమైన శివపూజ, క్రతువులు, భార్యాబిడ్డల సౌఖ్యము సంభవించును.

బుధ సూక్ష్మ దశలో రవి ప్రాణదశ యందు లోపల దాహము లేక ఆవేదన, బంధువుల అనారోగ్యము, మతిభ్రమ, ఇంద్రియవాంఛ, చోరీ, పాపపు పనులు చేయుట సంభవించును. బుధ సూక్ష్మదశలో చంద్ర ప్రాణదశ యందు కళత్ర లాభము, ధనలాభము, సౌఖ్యము సంభవించును. బుధ సూక్ష్మదశలో కుజ ప్రాణదశ యందు జాతకుడు పాపిష్టి, కడునొప్పి, వంటినొప్పి, శూలవ్యాధి, నేత్ర రోగము, కళత్రమునకు అపాయము సంభవించును.

బుధ సూక్ష్మ దశలో రాహు ప్రాణదశ యందు జాతకునికి ధనలాభము, వస్త్రలాభము, ఆభరణములు, దేవుళ్ళు, బ్రాహ్మణులతో విరోధము, మరణము సంభవించును. బుధ సూక్ష్మదశలో గురు ప్రాణదశ యందు జాతకుడు గురువై యుండుట, జ్ఞానము వలన మంచి స్వభావము గలవాడగుట, వ్యవసాయవృద్ధి, ధనలాభము సంభవించును. బుధ సూక్ష్మదశలో శని ప్రాణదశ యందు దొంగల వలన మరణము, ధనహాని, వీధులలో భిక్షాటనము సంభవించును.

8. కేతు సూక్ష్మ దశలో వివిధ గ్రహముల ప్రాణదశా ఫలములు

కేతువు సూక్ష్మదశలో కేతువు ప్రాణదశ యందు జాతకునికి గుఱ్ఱము మీద నుండి పడుట వలన దెబ్బలు, కాళ్ళు విరుగుట, ప్రాణసంకటనలు సంభవించును. కేతు సూక్ష్మదశలో శుక్ర ప్రాణదశ యందు పోట్లాటల విరమణ, అశ్వ, పశు, భూ ధన లాభము, సౌఖ్యము సంభవించును. కేతు సూక్ష్మదశలో రవి ప్రాణదశ యందు దొంగలచే కొట్టబడుట, శత్రు అగ్నిభయము, బంధనము, అధిక దౌర్భాగ్యము, ప్రాణసంకటనలు సంభవించును.

కేతువు సూక్ష్మదశలో చంద్ర ప్రాణదశ యందు జాతకునికి దేవతలు, గురువు బ్రాహ్మణ భక్తి, పవిత్ర పుణ్యక్షేత్రములు, సంపద సౌఖ్యలాభము, మెడ యందు గాయము, నేత్ర రోగము గలుగును. కేతు సూక్ష్మదశలో కుజ ప్రాణదశ యందు అధిక రోగము, వాహనము వలన ప్రమాదము, మతిభ్రమ, బంధువులతో శత్రుత్వము సంభవిచును. కేతు సూక్ష్మదశలో రాహు ప్రాణదశ యందు భార్యా

పుత్రునితో శత్రుత్వము. వారు బయటకు పంపబడుట. మూర్ఖము వలన వ్యాపార నష్టము సంభవించును.

కేతువు సూక్ష్మదశలో గురు ప్రాణదశ యందు జాతకునికి గాయములు, ఆయుధముల వలన బాధ, భార్యాపుత్రుని మరణము, మనోవ్యథ సంభవించును. కేతు సూక్ష్మదశలో శని ప్రాణదశ యందు క్రూరస్వభావము, క్రూరమైన పనుల యందు ఆసక్తి, బంధనము, దుఃఖములో మునిగి యుండుట సంభవించును. కేతు సూక్ష్మదశలో బుధ ప్రాణదశ యందు పుష్పములు, ఆభరణములు, సుగంధ ద్రవ్యములు మంచి భోజనము, సౌఖ్యము, విశ్రాంతి, ధూపము సంభవించును.

9. శుక్ర సూక్ష్మ దశలో వివిధ గ్రహముల ప్రాణదశా ఫలములు

శుక్ర సూక్ష్మదశలో శుక్ర ప్రాణదశ యందు జాతకునికి గొప్ప జ్ఞానము, దేవతాభక్తి, శుభకార్యములు, తన సంతానము తన మనుమ సంతాన సౌఖ్యము గలవాడగును. శుక్ర సూక్ష్మదశలో రవి ప్రాణదశ యందు ప్రపంచ ప్రఖ్యాతి గల వాడును, పుత్రునికి అనారోగ్యము, అగ్ని బాధ వలన దుఃఖము సంభవించును. శుక్ర సూక్ష్మదశలో చంద్ర ప్రాణదశ యందు మత సంబంధమైన కార్యకలాపము లలో యెక్కువ కాలము వినియోగించుట, మంత్రపఠన, ధనలాభము, సౌఖ్యము సంభవించును.

శుక్ర సూక్ష్మదశలో కుజ ప్రాణదశ యందు జ్వరము, స్ఫోటకము, గడ్డలు, గజ్జి, దేవబ్రాహ్మణ భక్తి సంభవించును. శుక్ర సూక్ష్మదశలో రాహు ప్రాణదశ యందు శత్రువుల తీరని బాధ, నేత్ర రోగము, కడుపునొప్పి, పెద్దవారితో విరోధము సంభవించును. శుక్ర సూక్ష్మదశలో గురు ప్రాణదశ యందు దీర్ఘాయువు, ఆరోగ్యము, శ్రేయస్సు, ధనము, భార్యాబిడ్డలు, ఆనందము, ప్రతిష్ట, వాహనసౌఖ్యము గలుగును.

శుక్ర సూక్ష్మదశలో శని ప్రాణదశ యందు జాతకునికి రాజాగ్రహము, దౌర్భాగ్యము పెరుగుట, కొద్దివారితో శత్రుత్వము, అనేక రోగములు సంభవించును. శుక్ర సూక్ష్మదశలో బుధ ప్రాణదశ యందు సౌఖ్యము, రాజ్య పారితోషికములు, అన్ని దిశల నుండి వ్యవసాయ భూముల తీరని సంతోషము సంభవించును. శుక్ర సూక్ష్మదశలో కేతు ప్రాణదశ యందు జీవనోపాధి కష్టమగుట, ధననాశము, ధాన్య నాశము గల్గును.

దత్తనాడి

(సర్వజనుల భవిష్యత్ గ్రంథము)

HUMAN ASTROLOGY FOR ALL

ప్రథమ స్కంధము

(నిరయన పద్ధతి)

జాతక పారుజాతము మొదలగు పూర్వగ్రంథములలో గ్రహముల మహాదశా భుక్తి ఫలములు ఈ క్రింది విధముగా వ్రాయబడి యున్నవి —

1. రవి మహాదశాఫల నాడీ లక్షణములు

లగ్నము మొదలు కేంద్ర, కోణ, యుచ్చ, స్వక్షేత్రమునందు గాని, శుభగ్రహ సంబంధముగాని లేక వీక్షణముగాని గలిగి రవి బలవంతుడైయున్న ఆ రవి మహాదశలో ధనకనక సమృద్ధి, పుత్రలాభము, బుద్ధి, జ్ఞాన, కీర్తి, పౌరుష, అధికారాతిశయము, సుఖ ప్రాప్తి, ఈశ్వరానుగ్రహము, ధాన్యవృద్ధి, రాజ సన్మానము, రాజకీయోద్యోగము, పితృసౌఖ్యము, శరీరారోగ్యము, నేత్ర సౌఖ్యము మొదలగు శుభఫలములు గలుగును. రవి మూల త్రికోణరాశి భాగలలోగాని, స్వక్షేత్రము నందుగాని, యుచ్చస్థానములో 10వ భాగయగు పరమోచ్చ స్థితిలోగాని బలవంతుడు. లగ్నాత్తు కేంద్ర త్రికోణ స్థానముల యందుగాని, లాభస్థానమందు గాని, నవమ దశమాధిపతులతో గలిసియుండి అధికమైన శుభవర్గులను పొంది యున్న అట్టి రవి మహాదశ మహాసౌఖ్యము, ధనము మొదలగు శుభఫలముల నిచ్చును. ఈ స్థానముల యందుండే రవి పంచమాధిపతితో గలిసియున్న అత్యంత సన్మానములను, గౌరవములను, పుత్ర లాభము, అధిక భోగాదులు మొదలగు శుభఫలములు గలుగును. మరియు నారవికి ద్వితీయాధిపతితో సంబంధము గలిగినప్పుడు మహాభోగములు గలిగి జాతకుడు మంచి సంపన్నుడగును. చతుర్థాధిపతితో సంబంధముగల రవి దశే మూడు లేక మూడురకముల వాహన లాభముగలుగును. రవి శుభస్థానములందుండి బలవంతుడై యున్న వాని మహాదశలో రాజాధికారము, గొప్ప ఉద్యోగము, ఖ్యాతి, విశేష ధనార్జనము గలుగును.

రవి నీచ షష్ఠాష్టమ వ్యయ శత్రు క్షేత్రముల యందు పాపగ్రహములతో కలసి బలహీనుడైయున్న శత్రుభయము, నేత్రరోగము, భోజన సౌఖ్యహీనము, జ్వరము, పితృవిచారము, వ్యాపారనష్టము, ద్రవ్యనష్టము, రోగము, రాజాగ్రహము, పితృమరణము సంభవించును. రవి విశేష దుర్బలుడైయున్న శరీరపీడ, ఉద్యోగ భ్రష్టత్వము, శతృవృద్ధి, పితార్జిత ధన వ్యయము, సంతాన విచారము, కుటుంబ చిక్కులు మొదలగునవి గలుగును.

---

1. రవి మహాదశలో రవి భుక్తి దశాఫల నాడీలక్షణములు

రవి కేంద్రకోణములయందు బలవంతుడై యున్న శరీర సౌఖ్యము, ధనలాభము, గౌరవము, పితృసౌఖ్యము, నేత్ర సౌఖ్యము, రాజసన్మానము, వాహనప్రాప్తి, ధనలాభము మొదలగునవి గలుగును.

రవి నీచ షష్టాష్టమ వ్యయస్థానములయందు బలముగా యున్న శతృభీతి, రాజభీతి,మృత్యుభయము, ధనహాని, పితృశరీరపీడ, పిత్తజ్వరబాధ, శిరోరోగము, ఉదరరోగము, విదేశవాసము, బంధుహాని, విరోధము, దరిద్రము, మానహాని మొదలగు దుష్ఫలములు గలుగును.

2. రవి మహాదశలో చంద్రభుక్తి దశాఫల నాడీ లక్షణములు

చంద్రుడు పూర్ణచంద్రుడై కేంద్రకోణ యుచ్ఛ స్థానముల యందున్న చంద్రభుక్తిలో రాజసన్మానము, వైభవము, సువస్త్రాభరణప్రాప్తి, సుఖభోజనము, మాతృ సౌఖ్యము, వాణిజ్యము వల్ల ధనలాభము, సర్వజన ప్రియము, తేజస్సు మొదలగునవి గల్గును.

చంద్రుడు క్షీణచంద్రుడై నీచ షష్టాష్టమ వ్యయ స్థానముల యందున్నను, దశనాధుడగు రవికి షష్టాష్టమముల యందున్నను చంద్రభుక్తి కాలములో మాతృ పీడ, వ్యాపారము వల్ల ధనవ్యయము, ఋణవృద్ధి, సంతానసష్టము, శరీరపీడ, విదేశ గమనము గలుగును.

3. రవి మహాదశలో కుజభుక్తి దశాఫల నాడీ లక్షణములు

కుజుడు కేంద్ర త్రికోణ, యుచ్ఛ, స్వక్షేత్ర, మిత్రక్షేత్రముల యందు బలముగా యున్న భూలాభము, వ్యవసాయాభివృద్ధి, ధనలాభము, భ్రాతృసౌఖ్యము, వాహన సౌఖ్యము, మొదలగు సుఫలములు గలుగును.

కుజునకు నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందుగాని, దశానాధునకు షష్టాష్టమ వ్యయస్థానములయందుగాని యున్న మానహాని, విశేషదుఃఖము, గ్రహబాధ, ఆయుధ, అగ్ని, మశూచిబాధ, వ్యవసాయము వల్ల ధనలాభము, భ్రాతృ దుఃఖము, మనోరోగము, భూనష్టము మొదలగు దుష్ఫలములు గలుగును.

4. రవి మహాదశలో రాహుభుక్తి ఫలనాడీ లక్షణములు

రాహువు కేంద్ర, లాభ, త్రికోణ స్థానములయందున్న విశేష ధనలాభము, శరీర సౌఖ్యము, రాజసన్మానము, వైభవము, ఉద్యోగము వల్ల ధనలాభము, వ్యవసాయము వల్ల సౌఖ్యము గలుగును.

రాహువు షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న, రవి రాహువు లన్యోన్య షష్టాష్టమమునందున్నను పితారిష్టము, కార్య హాని, సర్పభీతి, చోరులవల్ల శత్రువులవల్ల ధననష్టము, శరీరపీడయును గలుగును.

5. రవి మహాదశలో గురుభుక్తి దశాఫల నాడీలక్షణములు

గురుడు కేంద్రకోణ యుచ్ఛస్థానములయందున్న విశేషకీర్తి, రాజసన్మానము, వైభవము, ధర్మకార్యములు, పుత్రలాభము, గౌరవము, విశేషధనలాభము గలుగును.

గురుడు షష్టాష్టమ వ్యయస్థానములయందున్న విశేషధన నష్టము, ధర్మ కార్యముల వలన ధనవ్యయము, పరదేశ నివాసము, చోరభయము, అగ్నిభీతి, రాజువల్ల అపకారమును గలుగును.

6. రవి మహాదశలో శనిభుక్తి దశాఫల నాడి లక్షణములు

శని కేంద్రకోణ యుచ్చస్థానములయందున్న పుత్రసంతానము, రాజ సన్మానము, వేదాంతశ్రవణము, రాజుల వల్ల ధనలాభము, సౌఖ్యము, గంధ మాల్యాంబరములును గలుగును.

శని షష్టాష్టమ వ్యయస్థానములయందున్న ధననష్టము, గొప్ప దుఃఖము, ధన ధాన్యాది నాశనము, బంధుకలహము, శత్రువృద్ధియును గలుగును.

7. రవి మహాదశలో బుధభుక్తి దశాఫల నాడి లక్షణములు

బుధుడు కేంద్రకోణ యుచ్చ స్థానముల యందున్న విశేష ధన లాభము, కీర్తి, ధైర్యము, వస్త్రాభరణములు, సంపద, శిల్ప విద్యా ప్రవీణతయు, కీర్తి, శరీర సౌఖ్యము మొదలగునవి గలుగును.

బుధుడు షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న విదేశవాసము వల్ల దుఃఖము, అన్ని విధముల పరాభవము, చోర, అగ్ని భూపతులవల్ల భయము, వ్యాపారము వలన ధన వ్యయము గలుగును.

8. రవి మహాదశలో కేతుభుక్తి దశాఫల నాడి లక్షణములు

కేతువు కేంద్ర, లాభ, త్రికోణస్థానముల యందున్న వ్యవసాయమువల్ల ధనలాభము, గోలాభము, విద్యా సౌఖ్యము, బంధు సమాగమము, భోజనాంబర సౌఖ్యము, స్వబంధువులవల్ల పూజ్యత్వమును గలుగును.

కేతువు షష్టాష్టమ వ్యయముల యందున్న స్థానభ్రష్టత్వము, రాజభీతి, చోర భయము, శత్రుపీడ, వంచనము, వైరాగ్యము, శత్రువులవల్ల బంధనము గలుగును.

9. రవి మహాదశలో శుక్రభుక్తి దశాఫల నాడి లక్షణములు

శుక్రుడు కేంద్రకోణయుచ్చస్థానములయందున్న రాజ్యలాభము, ధనప్రాప్తి ఛత్ర చామరాది వైభవము, వాహనము, రాజసన్మానము, వ్యాపారమువల్ల ధన లాభమును గలుగును.

శుక్రుడు నీచ, షష్టామ వ్యయస్థానముల యందున్న కళత్రపీడ, మహాదుఃఖము, ధనధాన్యాది నాశనము, శత్రువృద్ధి, వ్యాపారము వల్ల ధననష్టమును గలుగును.

2. చంద్రమహాదశా ఫల నాడి లక్షణములు

చంద్రుడు పూర్ణుడై శుభుడుగా యుండి కేంద్రకోణ యుచ్చక్షేత్రముల యందున్న మంత్రుల వల్ల ఐశ్వర్యము, స్త్రీధన క్షేత్రవృద్ధి వస్త్రాలంకారము, పరిమళ ద్రవ్యముల వల్ల ధనార్జనము, రాజానుగ్రహము, శరీరసౌఖ్యము, ధనము, సంతానము, రత్నములు, సౌఖ్యము, వ్యవసాయాభివృద్ధి, బలము, దారాపుత్రాది

సౌఖ్యమును గలుగును. మరియు మాతృసుఖము, తటాక, క్షేత్ర, ఆరామ, గృహ, ద్వజ, పరస్త్రీ శోభ నాందోళికాది శుభకార్యసిద్ధి యగును.

చంద్రుడు నీచషష్టాష్టమ వ్యయములయందున్న క్షీణచంద్రుడైనను చంద్ర మహాదశలో వ్యవసాయమువల్ల నష్టము, ధాన్యహాని, మాతృపీడ, దుఃఖము, వ్యాపారము వల్ల ధననష్టము, వాతరోగము, పరదేశ నివాసము, శత్రువృద్ధి మొదలగునవి గలుగును. మరియు ఈ పాప చంద్రదశలో అన్నహీన, కృపసత్వ, బుద్ధి హీనత, జుగుప్స, మాతృహాని, క్రోధ, శీతజ్వరాధి దుష్టఫలముల నిచ్చును.

1. చంద్రమహాదశలో చంద్రభుక్తి నాడీ లక్షణములు

చంద్రుడు కేంద్రకోణ యుచ్చ స్థానముల యందున్న.. శరీర సౌఖ్యము, ధన లాభము, వాహనాలంకార ప్రాప్తియు, మిత్రవృద్ధి, వ్యాపారములవల్ల ధనలాభము, దారా పుత్రాదిసౌఖ్యము, వ్యవసాయాభివృద్ధి మొదలగు సుఫలములు గలుగును.

చంద్రుడు నీచషష్టాష్టమ వ్యయముల యందున్న దారాపుత్రాది పీడ, శరీర పీడ, ఋణవృద్ధి, వ్యాపారమువల్ల ధననష్టముమొదలగు దుష్ఫలములు సంభవించును.

2. చంద్రమహాదశలో కుజభుక్తి నాడీ లక్షణములు

కుజుడు కేంద్రకోణ యుచ్చ స్థానములయందున్న భాతృవృద్ధి, పుత్రసౌఖ్యము, వ్యవసాయమువల్ల విశేషఫలము, రాజమూలకముగా విశేష భూలాభమును గలుగును.

కుజుడు నీచషష్టాష్టమవ్యయముల యందున్న జ్వరము, ఉన్మాదము, అతిసారము, భూతావేశము, అగ్నివల్ల బాధ, రాజశత్రువుల వల్ల ధనవ్యయము, రక్తస్రావము, జంతుబాధ, భూవ్యయము మొదలగు దుష్ఫలములు గలుగును.

3. చంద్రమహాదశలో రాహుభుక్తి నాడీ లక్షణములు

రాహువు కేంద్ర, లాభ, త్రికోణముల యందున్న సమాన లాభవ్యయములు, సమాన సుఖదుఃఖములు, వ్యవసాయమువల్ల సామాన్య లాభము, ఉద్యోగలాభమును తద్విఘ్నమును, మిత్రశత్రు సమాగమము గలుగును.

రాహువు షష్టాష్టమవ్యయముల యందున్న చర్మరోగము, విపరీతి, చోరభయము, మానహాని, అపస్మారము, వ్రణబాధ, దరిద్రము, మాతృనష్టము, పితృనష్టము, బంధువిరోధము, వనవాసము, ఆకలిబాధ, శత్రువృద్ధి సంభవించును.

.4. చంద్రమహాదశలో గురుభుక్తి నాడీ లక్షణములు

గురుడు కేంద్ర, కోణ, స్వక్షేత్ర, ఉచ్చక్షేత్ర, లాభస్థానముల యందున్న రాజాశ్రయమువల్ల ధనలాభము, పుణ్యకర్మలయందు పరిశ్రమ, పాపక్షయము, విశేషకీర్తి, హోదాలో కొంత వృద్ధి, పుత్రుల వల్ల సౌఖ్యము, భూషణలాభము, వాహనలాభము, పుత్ర జననము, వైభవము, విశేష భాగ్యము, విజయము, దేహసౌఖ్యము మొదలగునవి గలుగును.

గురుడు నీచషష్ఠాష్టమ వ్యయస్థానముల యందున్న ఉద్యోగ చలనము, ధర్మ కార్యముల వల్ల ధనవ్యయము, శరీరవ్యాధి, ధనధాన్యాది నాశనము సంభవించును.

5. చంద్రమహాదశలో శనిభుక్తి నాడీ లక్షణములు

శని కేంద్ర, లాభ, త్రికోణముల యందున్న వ్యవసాయమువల్ల ధనలాభము, వాణిజ్యమువల్ల ధనలాభము, దారాపుత్రుల అభివృద్ధి, రాజ మూలమున ధనలాభము, ఋణనాశనమును గలుగును.

శని షష్ఠాష్టమ వ్యయముల యందున్న స్థానభ్రష్టత్వము, ప్రవాసము, రాజులవల్ల భయము, చోరభయము, దారాపుత్రాది నాశనము, ధననాశనము మొదలగు దుష్ఫలములు గలుగును.

6. చంద్రమహాదశలో బుధభుక్తి నాడీ లక్షణములు

బుధుడు కేంద్ర, లాభ, త్రికోణముల యందున్న రాజప్రీతి, వ్యవసాయా భివృద్ధి, భూలాభము, శరీరసౌఖ్యము, ఆరోగ్యము, పురాణ శ్రవణము, జ్ఞానాభివృద్ధి మొదలగు సుఫలములు గలుగును.

బుధుడు నీచషష్ఠాష్టమ వ్యయముల యందున్న వ్యవసాయము వల్ల వర్తకము వల్ల ధననష్టము, శత్రువుల వల్ల ధనవ్యయమును గలుగును.

7. చంద్రమహాదశలో కేతుభుక్తి నాడీ లక్షణములు

కేతువు కేంద్ర, లాభ, త్రికోణముల యందున్న దేహారోగ్యము, సౌఖ్యము, బంధుమిత్ర సమాగమము, భోజనసౌఖ్యము, అంబర భూషణాది లాభమును గలుగును.

కేతువు షష్ఠాష్టమ వ్యయముల యందున్న కళత్ర పుత్రభంగము, వంశనాశనము, పరదేశ నివాసము, రాజులవల్ల చోరులవల్ల బాధయును గలుగును.

8. చంద్రమహాదశలో శుక్రభుక్తి నాడీ లక్షణములు

శుక్రుడు కేంద్ర, లాభ, త్రికోణముల యందున్న ఉత్సాహము, యశోవృద్ధి, స్త్రీ పుత్ర, ధనసంపత్తు, ఉత్తర ఖండ మందు భాగ్యము, మనోధైర్యము గలుగును.

శుక్రుడు షష్ఠాష్టమ వ్యయముల యందున్న భోజనసౌఖ్యహీనము, మలిన వస్త్రములు, శుభకర్మ నాశనము, ఋణవృద్ధి, శత్రువృద్ధి, నీచస్త్రీసంగమము, దుష్ట వార్త, బంధుద్వేషము గలుగును.

9. చంద్రమహాదశలో రవిభుక్తి నాడీ లక్షణములు

రవి కేంద్ర, లాభ, త్రికోణముల యందున్న ధైర్యము, ధనలాభము, పుత్రలాభము, యుద్ధ జయము, మంచి ఉద్యోగము, విశేష కీర్తియును గలుగును.

రవి షష్ఠాష్టమ వ్యయముల యందున్న స్థానచలనము, ప్రవాసము, మేహరోగము, కర్మనాశనము, రాజభయము, చోరభీతియును గలుగును.

3. కుజమహాదశాఫల నాడీ లక్షణములు

కుజుడు శుభుడై కేంద్రకోణ యుచ్చ లాభ స్థానముల యందున్న విశేష భూలాభము, రాజమూలమున ధనలాభము, సోదరవృద్ధి, ఆయురారోగ్యవృద్ధి,

పశుసమృద్ధి, రాజసన్మానము, ఇష్టవస్తులాభము జ్ఞానము, నిర్మల మనస్సు, పరాక్రమము, శత్రునాశనము గలుగును.

కుజుడు పాపుడై నీచషష్టాష్టమ వ్యయస్థానముల యందున్న శత్రుభయము, మతిపీడ, దారాపుత్ర విచారము, ధననాశనము, జ్వర భయము, పిత్తదోషము, రక్తదోషము, సోదరమిత్ర విరోధము, అగ్ని భీతి, క్షేత్రనష్టము, వ్రణము, నేత్ర బాధ, రాజపీడ, ఆయుధభీతి మొదలగునవి సంభవించును.

1. కుజమహాదశలో కుజభుక్తి నాడీ లక్షణములు

కుజుడు యుచ్చ, లాభ, త్రికోణ, తృతీయ, షష్ఠస్థానములయందున్న కుజభుక్తిలో భూలాభము, ధనలాభము, దారాపుత్రాది సౌఖ్యము, భ్రాతృసౌఖ్యము, మనస్సంతోషము, వ్యవసాయము, విశేష ధనలాభము గలుగును.

కుజుడు నీచ అష్టమ వ్యయస్థానముల యందున్న కుజభుక్తిలో కళత్రపీడ, బంధువిరోధము, గృహనష్టము, ధనవ్యయము, సోదరహాని, దుర్వృత్తి, స్ఫోటక బాధ, వ్రణపీడ, స్థానభ్రష్టత్వము, బంధనము, శత్రువృద్ధియును గలుగును.

2. కుజమహాదశలో రాహుభుక్తి నాడీ లక్షణములు

రాహువు కేంద్ర లాభ త్రికోణముల యందు శుభగ్రహ సంబంధముగలిగి బలముగాయున్న రాహుభుక్తిలో సమాన లాభనష్టములు, సమాన మిత్ర శత్రువులు, శరీరపీడ గల్గి శీఘ్రమే నివారణము, ఉద్యోగము వలన ధనలాభము, ధనవ్యయము గలుగును.

రాహువు నీచ వ్యయస్థానముల యందుగాని, శత్రుక్షేత్రము నందుగాని, దశానాధుడైన కుజునకు షష్టాష్టమ వ్యయముల యందు గాని యున్న యెడల విషపీడ, శస్త్రబాధ, విదేశగమనము, మరణభయము, గోమహిష్యాది నాశనము, గర్భపాతము వల్ల స్త్రీ నాశనము, అజ్ఞానము వల్ల అపవాదము, జంతు భయము, శత్రుపీడ, చోరభయము, ఆకలిబాధ, భూతావేశము, మేహరోగబాధ, నిగళబంధనము మొదలగు దుష్ఫలములు గలుగును.

3. కుజమహాదశలో గురుభుక్తి నాడీ లక్షణములు

గురుడు యుచ్చ కేంద్ర త్రికోణముల యందున్న యెడల ధనధాన్య వృద్ధియు; దాసదాసీ జనవృద్ధి, పుత్రలాభము, అన్నదానఫలము, వాహన సౌఖ్యము, ఉద్యోగాభివృద్ధి, రాజసన్మానము, కీర్తి ధనమూలకముగా ధనసంపాదనము గలుగును.

గురుడు నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న దారాపుత్రాదులకు శరీరపీడ, ధర్మము వల్ల ధనవ్యయము, పరదేశనివాసము, శరీరపీడ, ఉద్యోగము వల్ల లాభము స్వల్పమును, ఖర్చు విశేషమును గులుగను.

4. కుజమహాదశలో శనిభుక్తి నాడీ లక్షణములు

కుజమహాదశలో శనిభుక్తిలో శనియుచ్చలాభకోణముల యందున్న ఉద్యోగము వల్ల ధనలాభము, సేవకావృత్తి వల్ల జీవనము, అన్యాయార్జితము, పుత్రాభివృద్ధి, భూలాభము, వాహనసౌఖ్యము, నీచప్రభు సమాగమము గలుగును.

శని లగ్నము మొదలు షష్టాష్టమ వ్యయస్థానముల యందుగాని, దశానాథుడైన కుజునికి షష్టాష్టమ వ్యయముల యందుగాని యున్న యెడల దుఃఖము, శస్త్రపీడ, బంధునాశనము, పశుక్షయము, విశేష రోగపీడ, దారాపుత్రాది నాశనము, శత్రువృద్ధి, ప్రభువులవల్ల బంధనము, పరదేశ నివాసము, ఉద్యోగ భ్రష్టత్వము, ధనహాని, మానహాని, బంధుమిత్రులతో విరోధము గలుగును.

5. కుజమహాదశలో బుధభుక్తి నాడీ లక్షణములు

కుజ మహాదశలో బుధుడు యుచ్ఛ కేంద్రకోణముల యందు బలవంతుడై యున్న లిపివిద్య, వర్తకము, శిల్పవిద్య ఈ స్వతంత్ర విద్యల వల్ల ధనార్జనము, విశేషఖ్యాతి, సోదరులు మిత్రులవల్ల సహాయము పొందుటయు, వివాదమందు పూర్ణజయము గలుగును.

బుధుడు నీచ షష్టాష్టమ వ్యయముల యందుగాని, దశానాథుడైన కుజుని లగాయితు షష్టాష్టమ వ్యయముల యందుగాని, దశానాథుడైన కుజుని లగాయితు షష్టాష్టమ వ్యయముల యందున్న పైత్యరోగము, వ్యాపారము వల్ల ధననష్టము, శతవృద్ధి, జ్ఞాతులవల్ల బాధ, కుటుంబ కలహము, బంధుమిత్ర విరోధము గలుగును.

6. కుజమహాదశలో కేతుభుక్తి నాడీ లక్షణములు

కుజమహాదశలో కేతువు కేంద్ర లాభ త్రికోణముల యందున్న యెడల ఉద్యోగమువల్ల ధనలాభము, నీచులవల్ల ధనప్రాప్తి, శరీర రోగమువల్ల బాధ, శీఘ్ర నివారణము, కుటుంబమందు విరక్తి, పురాణశ్రవణము మొదలగునవి గలుగును.

కుజమహాదశలో కేతువు లగ్నము నుండి షష్టాష్టమ వ్యయములందుగాని, కుజుని లగాయితు షష్టాష్టమ వ్యయములందు దుర్బలముగా యున్న కేతుభుక్తిలో నీచులతో విరోధము, దుష్టవ్యాపారము, ధననష్టము, వాగ్దోషమువల్ల పాపవృద్ధి, ధర్మము వల్ల ధనవ్యయము, ఋణము, దారాపుత్రాదిపీడ, విశేష శత్రువృద్ధి, ప్రభువులవల్ల బంధనము, స్ఫోటకము, వ్రణము, మనోదుఃఖము, ధనవ్యయము గలుగును.

7. కుజమహాదశలో శుక్రభుక్తి నాడీ లక్షణములు

కుజ మహాదశలో శుక్రుడు యుచ్ఛ కేంద్రకోణముల యందున్న శుక్ర భుక్తిలో బంగారు ముత్యముల లాభము, సుయుక్తి, బుద్ధికౌశలత, స్త్రీ సంభోగము, ధనలాభము, రాజమూలమున ధనలాభము, గొప్ప ప్రభు సన్మానము, దారా పుత్రాభివృద్ధి మొదలగు శుభఫలములు గలుగును.

శుక్రుడు నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న పరదేశ నివాసము, రోగవృద్ధి, దారాపుత్ర విరోధము, వ్యవసాయమువల్ల ధనవ్యయము, స్థానభ్రష్టత్వము, దుఃఖము, నీచవృత్తివల్ల జీవనము గలుగును.

8. కుజమహాదశలో రవిభుక్తి నాడీ లక్షణములు

కుజ మహాదశలో రవి యుచ్ఛ కేంద్రకోణముల యందున్న రవిభుక్తి ఉద్యోగ లాభము, వాహన సౌఖ్యము, రాజసన్మానము వల్ల వైభవము, దారాపుత్రాదిసౌఖ్యము, బంధు మిత్రసమాగమము, గృహలాభము, భూలాభము, పశువృద్ధి, ధాన్యవృద్ధి గలుగును.

రవి నీచ షష్టష్టమ వ్యయస్థానముల యందున్నను. దశానాధుడైన కుజుని లగాయితు షష్టాష్టమ వ్యయ స్థానముల యందున్నను రవి భుక్తిలో విశేష శత్రువృద్ధి, మానహాని, దారాపుత్రాది పీడ, ఋణవృద్ధి, రోగవృద్ధి గలుగును.

9. కుజమహాదశలో చంద్రభుక్తి నాడీ లక్షణములు

చంద్రుడు పూర్ణచంద్రుడై యుచ్చ కేంద్రకోణముల యందు బలముగా యున్న వస్త్రాభరణాలంకారము, స్త్రీ సహాయమువల్ల ఉద్యోగము, జలాగ్నివల్ల ధనలాభము, దారాపుత్రాభివృద్ధి, గంగాస్నానఫలప్రాప్తి, పురాణశ్రవణము మొదలగు శుభఫలములు గలుగును.

చంద్రుడు లగ్నము లగాయితుగాని, కుజుని లగాయితుగాని, షష్టాష్టమ వ్యయస్థానముల యందును, నీచయందున్నను జలగండము వల్ల భయము మాతృపీడ, పరదేశనివాసము, శత్రు మూలమునధనవ్యయము . ఋణవృద్ధి, వ్యాపారమువల్ల నష్టము, శరీర రోగము, వాతరోగము వల్ల బాధ మొదలగు దుష్ఫలములు గలుగును.

4. రాహు మహాదశాఫల నాడీ లక్షణములు

శుభ రాహు మహాదశలో రాహువు యుచ్ఛ, కేంద్ర, కోణ, శుభ క్షేత్రముల యందు బలముగా యున్న రాజ్యలాభము, పుత్రలాభము, ధనధాన్యాభివృద్ధి, రాజమూలమున ధనలాభము, ప్రభావము, తీర్ధయాత్రలు, పురాణ శ్రవణము, కర్మసిద్ధి, మొదలగు సుఫలములు గలుగును.

పాప రాహువు నీచ అష్టమ వ్యయములందు దుర్బలముగా యున్న రాహుదశలో దూరదేశ ప్రయాణము, దుఃఖము, అరణ్యావాసము వల్ల భయము, దారాపుత్రాది పీడ, నీచవృత్తి వల్ల జీవనము, సౌఖ్యము లేని భోజనము, సుఖములేని కళత్రము, దుష్టపుత్ర సంతానము, ఉద్యోగభంగము, విషజ్వరము, సర్పభీతి, సర్వాంగరోగము, దుఃఖము, విరోధము, వృక్షాత్పతనము, శత్రుపీడ, దేహపీడ, చోరభయము, అగ్నిభీతి, రాజులవల్ల బాధయు గలుగును. రాహుదశాప్రారంభమున దుఃఖమును, మధ్యమందు సౌఖ్యమును, కీర్తియును, అంత్యమందు స్థానభ్రష్టత్వము, గురుపిత్రాది నాశనము సంభవించును.

1. రాహుమహాదశలో రాహుభుక్తి నాడీ లక్షణములు

రాహు మహాదశలో రాహువు యుచ్ఛ, కోణ, లాభ, తృతీయ, షష్ట స్థానముల యందున్న రాహుభుక్తిలో ఉద్యోగము వల్ల ధనలాభము, గృహలాభము, భూలాభము, ధనవృద్ధి, పశు ధాన్యాభివృద్ధి, వ్యవసాయము వల్ల ధనార్జనము, రాజసన్మానము వల్ల ధనలాభము, బంధుమరణము మొదలగునవి గలుగును.

రాహువు నీచ అష్టమ వ్యయములందున్నను, పాపగ్రహములు కలిసినను, పాపగ్రహములచే వీక్షింపబడినను, రాహుభుక్తిలో పితృమాతృ వినాశనమును, శత్రువృద్ధి, రాజులవల్ల బంధనము, దారాపుత్రాది పీడయు, శత్రువులవల్ల ఋణమును గలుగును.

2. రాహుమహాదశలో గురుభుక్తి నాడీ లక్షణములు

గురుడు యుచ్చ, కేంద్ర, కోణ, ధన, లాభ, మిత్రస్థానముల యందుండి శుభగ్రహములతో కలిసినను, శుభగ్రహ వీక్షణము గలిగినను, ఉత్తమ పురుష సహవాసము, స్త్రీ పుత్రసౌఖ్యము, తీర్థస్నానఫలము, ఔదార్య సాహసములు, స్వర్ణరత్న భూషణ ధనలాభము గలుగును.

గురుడు నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న గురుభుక్తిలో కుటుంబ కలహము, బంధుమిత్ర విరోధము, శుభకార్యముల వల్ల ధనవ్యయము, ఋణవృద్ధి, స్వల్ప దుఃఖము, స్వల్పసౌఖ్యము, పుణ్యాపాపమిశ్రమఫలములు గలుగును.

3. రాహుమహాదశలో శనిభుక్తి నాడీ లక్షణములు

శని యుచ్చ కోణ లాభతృతీయ షష్ఠముల యందుండి శుభగ్రహములతో కలిసినను, శుభగ్రహములు వీక్షించినను, గొప్పయుద్యోగము, విశేష గౌరవము, శూద్రమూలమున ధనలాభము, ఆందోళికాది వాహనసౌఖ్యము, దారాపుత్రవృద్ధి, దేహారోగ్యము, మనస్సంతోషము, యశోవృద్ధి, వ్యవసాయాభివృద్ధి, పశువృద్ధి, భూలాభము, సంతాన లాభము, భ్రాతృమాతృ సౌఖ్యము గలుగును.

శని నీచ కేంద్ర వ్యయాష్టముల యందు దుర్బలముగా యున్న శని భుక్తిలో దుఃఖము, మానభంగము, వృక్షాత్పతనము వలన భయము, దుస్సాంగత్యము, దుష్టకార్యములు, పరస్త్రీ సంభోగము, భార్యా వియోగము, కుక్షిరోగము, నేత్రరోగము, జలగండము సంభవించును.

4. రాహుమహాదశలో బుధభుక్తి నాడీ లక్షణములు

రాహువు మహాదశలో బుధుడు కేంద్రకోణ లాభముల యందున్న బుధభుక్తిలో వివాహాది సౌఖ్యము, వాహన సౌఖ్యము, పుత్రలాభము, ధనవృద్ధి, కుటుంబ సౌఖ్యము, బంధు సౌఖ్యము, వేశ్యా సంభోగము, అనాచారము, డాంబికము, వ్యాపారమువల్ల ధనలాభము, ఋణవిముక్తి, జ్ఞాతులవల్ల ధనలాభము మొదలగు మంచి ఫలములు గలుగును.

బుధుడు నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న, జ్ఞాతి వృద్ధియు, వ్యాపారమువల్ల ధనవ్యయము, వ్యవసాయ వర్తకములవల్ల నష్టము, బంధు నాశనము పదభ్రష్టత్వము, మహాద్వేషము, బంధు ద్వేషమును గలుగును.

5. రాహుమహాదశలో కేతుభుక్తి నాడీ లక్షణములు

రాహువులో కేతువు కోణ, లాభ, తృతీయ షష్ఠస్థానముల యందున్న కేతుభుక్తిలో బంధు సన్మానము, వాహన సౌఖ్యము, భూలాభము, సుగంధపరిమళ ద్రవ్యప్రాప్తి, పశువృద్ధి, వ్యవసాయము, భూములవల్ల ధనలాభము, విద్యాభివృద్ధి, బంధుస్నేహము మొదలగునవి గలుగును.

కేతువు ధన, సప్తమ, అష్టమ వ్యయస్థానములందుండి పాప గ్రహములతో కలిసినను, వీక్షించబడినను కేతుభుక్తిలో సంతాన వాచారము, మిత్రనష్టము, కళత్ర పీడ, గొప్ప అపత్తు, రాజులవల్ల చోరులవల్ల ధననాశము, బంధునష్టము, వ్యాధి,

శిరో రోగము నేత్రరోగము, మూలవ్యాధి, ఉద్యోగ భంగము, స్థానచలనము, ఆకస్మిక విరోధము మొదలగు దుష్ఫలములు గలుగును.

6. రాహుమహాదశలో శుక్రభుక్తి నాడీ లక్షణములు

రాహువులో శుక్రుడు కేంద్రకోణ లాభస్థానములయందు బలముగా యున్న భూలాభము, పుత్రసౌఖ్యము, శుభకార్యములు, పశువృద్ధి, ధనధాన్యాభివృద్ధి, గొప్ప ఉద్యోగప్రాప్తి, వాహన సౌఖ్యము గలుగును.

రాహువులో శుక్రుడు నీచయందుగాని, లగ్నము లగాయితు గాని, రాహువులగాయితుగాని షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న శుక్రభుక్తిలో అనారోగ్యము, అమర్యాద, రాజచోర అగ్నివల్ల బాధ, ఉద్యోగభంగము, దుఃఖము, కళత్ర పుత్ర విచారము, విశేష శత్రు వృద్ధి, ఋణవృద్ధి, శరీరపీడ మొదలగు దుష్ఫలములు గలుగును.

7. రాహుమహాదశలో రవిభుక్తి నాడీ లక్షణములు

రాహువులో రవి కేంద్రకోణ లాభస్థానములయందున్న రవిభుక్తిలో దారా పుత్రాది సౌఖ్యము, రాజులవల్ల ధనలాభము, రాజ్యలాభము, వస్త్రవాహనాలంకార ప్రాప్తి గలుగును.

రవి నీచయందుగాని, లగ్నమునుండిగాని, రాహువునుండిగాని, షష్టాష్టమ, వ్యయస్థానముల యందున్న, రవిభుక్తిలో యుష్ణజ్వరము వలన సంతాపము, శిరో భ్రమణము, భయము, జనవిరోధము, నేత్రరోగము, మహభయము, స్థాన భ్రష్టత్వము, పరదేశ నివాసము, గురుపిత్రాధినాశనము, విశేషశత్రువృద్ధి, ధననష్టము మొదలగు దుష్ఫలములు గలుగును.

8. రాహుమహాదశలో చంద్రభుక్తి నాడీ లక్షణములు

రాహుమహాదశలో చంద్రభుక్తియందు చంద్రుడు యుచ్చకేంద్ర త్రికోణముల యందున్న జలయానమువల్ల ధనలాభము, క్షేత్రవృద్ధి, వాహన సౌఖ్యము, కళత్ర సౌఖ్యము, సంతానవృద్ధి, రాజ్యలాభము, ధనవృద్ధి, స్వకర్మచేయుట, శాంతము, దానధర్మములు మొదలగు శుభఫలములు గలుగును.

రాహుమహాదశలో చంద్ర భుక్తియందు చంద్రుడు నీచయందు గాని, లగ్నము నుండిగాని, రాహువు నుండిగాని, షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న వ్యవసాయము వల్ల నష్టము, ఋణవృద్ధి, వర్తకము వల్ల నష్టము, దారాపుత్రులకు శరీరపీడ, భూనాశనము, పశునష్టము గలుగును.

9. రాహుమహాదశలో కుజభుక్తి నాడీ లక్షణములు

రాహు మహాదశలో కుజభుక్తియందు కుజుడు యుచ్చ, లాభ, కోణ, తృతీయ షష్టస్థానముల యందుగాని, శుభగ్రహములతో కలసినను, వానిచే వీక్షింపబడినను రాజ పూజ్యత, పుత్రసంతాన లాభము, విద్యాభివృద్ధి, వాహనసౌఖ్యము, అలంకార ప్రాప్తి, భోజన సౌఖ్యము, వస్త్రలాభము, వ్యవసాయమువల్ల ధనలాభము మొదలగునవి గలుగును.

కుజుడు నీచయందుగాని, లగ్నమునుండిగాని, రాహువు నుండిగాని, షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న గృహక్షేత్ర నాశనము, రాజ చోరాగ్నిపీడ, మనో వికలత్వము, సోదరనష్టము, స్ఫోటక క్షయ బాధ, విశేష శరీర పీడ, శత్రు వృద్ధి, రాజుల వల్ల బంధనము, కారాగృహప్రవేశము, కళత్ర విచారము మొదలగు దుష్ఫలములు గలుగును.

5. గురుమహాదశాఫల నాడీ లక్షణములు

గురుడు శుభుడై కేంద్రకోణములయందు బలముగాయున్న దారా పుత్రాదుల సౌఖ్యము, గ్రామాధికారము, జనపాలత్వము, అశ్వాధియాన లాభము, పుణ్య కార్యములు, సుజనసహవాసము, సాధు జనవిద్యా ప్రసంగము, ధనకనక సమృద్ధి, ధాన్య వృద్ధి, పశువృద్ధి మొదలగు సత్ఫలములు గలుగును.

గురుడు పాపుడై షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న గురుమహాదశలో ధనవ్యయము, పశునష్టము, రాజభయము, అతివ్యాధి, ధైర్యహాని, ధాన్యనాశనము, బ్రహ్మ ద్వేషము, పితృదుఃఖము, క్రోధము, అన్నాభావము, వ్యవసాయమువల్ల నష్టము, భూవ్యయము, బంధువిరోధము, భూవివాదము, మనోదుఃఖము, రోగ భయము, విదేశవాసము, కష్టము, సమస్తదుఃఖము గలుగును.

1. గురుమహాదశలో గురుభుక్తి దశాఫలనాడీ లక్షణములు

గురుమహాదశలో గురుభుక్తియందు గురుడుకేంద్రకోణ, యుచ్ఛ, ద్వితీయ లాభస్థానముల యందుండి శుభగ్రహములతో కలసినను, శుభగ్రహములచేత చూడ బడినను, రాజ్యలాభము, మనోత్సాహము, వస్త్రవాహనభూషణప్రాప్తి, విదేశయానము వల్ల ధనలాభము యశోవృద్ధి, విద్యయందు జయము, సౌఖ్యము, దారా పుత్రాదుల తో సౌఖ్యము, రాజసన్మానము గలుగును.

గురుడు నీచ షష్టాష్టమ వ్యయముల యందు దుర్బలుడై యున్న గురు భుక్తిలో విశేష దుఃఖము, రాజులవల్ల ధననష్టము, ఉద్యోగ భంగము, దుఃఖము, ధనధాన్య నాశనము, కుటుంబ కలహము, దారాపుత్రుల శరీరపీడ గలుగును.

2. గురుమహాదశలో శనిభుక్తి దశాఫలనాడీ లక్షణములు

గురు మహాదశలో శని భుక్తియందు శని యుచ్ఛ కేంద్ర కోణ తృతీయ షష్టలాభముల యందు బలముగాయున్న యెడల శరీరారోగ్యాభివృద్ధి, రాజపూజ్యత, కృషివల్ల లాభము, స్థలవృద్ధి, ధాన్యవృద్ధి, బంధు దారాపుత్ర సౌఖ్యము, అలంకారప్రాప్తి, ఉద్యోగాభివృద్ధి, మొదలగు సత్ఫలములు గలుగును.

శని నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న కామక్రోధములవల్ల దుఃఖము, తాపత్రియమువల్ల భయము, బంధు మిత్ర విరోధము, వ్యభిచారమువల్ల రోగము, అధర్మ ప్రవర్తన, ధనహాని, గ్రామాధిపత్యము, అబద్ధసాక్ష్యము, కుటుంబకలహము, గృహనాశనము, మనోదుఃఖము, శత్రువృద్ధి, కారాగృహ ప్రవేశము మొదలగు దుష్ఫలములు గలుగును.

3. గురుమహాదశలో బుధభుక్తి దశాఫలనాడి లక్షణములు

గురు మహాదశలో బుధభుక్తియందు బుధుడు యుచ్ఛ కేంద్రకోణముల యందు బలముగాయున్న కుసుమ శయనము, వస్త్రాలంకారము, భూలాభము, కుటుంబ సౌఖ్యము, ఔదార్యము, శుభకార్యములు, సమస్త విద్యలయందు నేర్పరితనము, గణితము, వ్యవసాయమువల్ల ధనలాభము, వైశ్యుల ధనమువల్ల భోగము, బహుజన స్నేహము, వాహనము, గౌరవము గలుగును.

బుధుడు నీచయందుగాని లగ్నమునుండి లేక దశానాధుడైన గురుని స్థానమునుండి షష్టాష్టమ వ్యయస్థానములయందు దుర్బలముగా యున్న యెడల బుధభుక్తిలో ఉత్సాహభంగము, పశునష్టము, భూవ్యయము, సువర్ణ వస్త్రనాశనము, స్థానభ్రష్టత్వము, ద్వేషము, విద్యావిఘ్నము, వ్యవసాయ నష్టము, వర్తకమువల్ల నష్టము, బంధు నష్టము, దుఃఖము, దాసదాసీ జననష్టము, దారాపుత్రపీడ మొదలగు దుష్ఫలములు గలుగును.

4. గురుమహాదశలో కేతుభుక్తి దశాఫలనాడి లక్షణములు

గురు మహాదశలో కేతు భుక్తియందు కేతువు తృతీయ షష్టలాభముల యందున్న యెడల కేతుభుక్తిలో వ్యవసాయము, పశువృద్ధి, భూ లాభము, విద్యాభివృద్ధి, బంధువులతో స్నేహము, భోజన సౌఖ్యము, వస్త్ర సౌఖ్యము, బంధు గౌరవము, దారాపుత్రాదుల సౌఖ్యము, విశేష పుణ్యకర్మలు గలుగును.

గురు మహాదశలో కేతువు అష్టమ వ్యయములందున్న కేతుభుక్తిలో స్థాన భ్రష్టత్వము, పరదేశనివాసము, రాజులవల్ల బాధ, నేత్రరోగము, గురునివల్ల ఆపత్తు, పుణ్యకర్మ విఘ్నము, ధర్మమువల్ల ధనవ్యయము, ఋణవృద్ధియు గలుగును.

5. గురుమహాదశలో శుక్రభుక్తి దశాఫలనాడి లక్షణములు

గురుమహాదశలో శుక్రభుక్తియందు శుక్రుడు యుచ్ఛ, కేంద్ర, కోణ, ద్వితీయ, లాభముల యందుగాని, శుభగ్రహ సంబంధముగాని వీక్షణముగాని యున్న శుక్రభుక్తిలో రాజ్యలాభము, రాజసన్మానము, వస్త్రవాహనాలంకారము, సంతోషము, యశోవృద్ధి, స్త్రీ పుత్ర ధనసంపత్తు, ఉత్తర ఖండమందు భాగ్యము, మనోధైర్యము, రాజానుగ్రహము, ఉద్యోగ ప్రాప్తియు గలుగును.

శుక్రుడు నీచ షష్టాష్టమ వ్యయములయందు దుర్బలముగా యున్న శుక్రభుక్తిలో ఉద్యోగ భంగము, దుఃఖము, ధన ధాన్యనాశనము, స్థానభ్రష్టత్వము, కళత్రపీడ, భూవివాదము, బంధునష్టము, పుత్రవిచారము, రోగవృద్ధి, ఋణవృద్ధి మొదలగు దుష్ఫలములు గలుగును.

6. గురుమహాదశలో రవిభుక్తి దశాఫలనాడి లక్షణములు

రవి యుచ్ఛ, కేంద్ర, కోణ, లాభ, శుభ, మిత్రస్థానములయందున్నను, శుభగ్రహములతో కలసినను లేక వీక్షింపబడినను ధనలాభము, రాజసన్మానము, దారాపుత్రాదులు రాజులవల్ల ప్రేమ, ప్రయాసముచేత శత్రుజయము, చిరకాలభోగము గలుగును.

గురుమహాదశ రవిభుక్తిలో రవి నీచ షష్టాష్టమ వ్యయములయందు దుర్బలముగా యున్న రాజశత్రు భయము, దుఃఖము, ధనహాని, శత్రుపీడ, పిత్తజ్వరము, శిరోరోగము, నేత్రరోగము గలుగును.

7. గురుమహాదశలో చంద్రభుక్తి దశాఫలనాడి లక్షణములు

చంద్రుడు యుచ్చ కేంద్ర కోణములయందు బలముగాయున్న ఉత్తమ స్త్రీలతో భోగము, మంచి వస్త్రానుభవము, భోజనసౌఖ్యము, వ్యాపారమువల్ల లాభము, స్త్రీ సంతానవృద్ధి, శరీరారోగ్యము, ధనవృద్ధి, వాహన సౌఖ్యము, అలంకారప్రాప్తి, మాతృసౌఖ్యము, మనస్సంతోషము, దారాపుత్రాభివృద్ధి గలుగును.

చంద్రుడు నీచ షష్టాష్టమ వ్యయస్థానములయందున్న చంద్ర భుక్తిలో వ్యవసాయ నష్టము, ధాన్యహాని, మాతృనష్టము, ధనవ్యయము, చర్మవ్యాధి, విషభీతి, చోరభయము, పుత్రమిత్ర నష్టము, భార్య బంధువిరోధము గలుగను.

8. గురుమహాదశలో కుజభుక్తి దశాఫలనాడి లక్షణములు

గురుమహాదశలో కుజభుక్తియందు కుజుడు యుచ్చ, తృతీయ, షష్ట, లాభముల యందుగాని శుభగ్రహ సంబంధము గలిగిన వ్యవసాయము, పశువృద్ధి, భూలాభము, దేవస్థాన, గురుస్థాన, రాజసంస్థాన, గజ, ఛత్ర, అశ్వము, దాస దాసీజనులు మొదలగు వానివల్ల బిరుదాంకితములును, ప్రభుత్వ జన సన్మానము, శౌర్యము, సాహసము, మంచి వృత్తివల్ల ధనలాభము, సోదరసౌఖ్యము గలుగును.

కుజుడు నీచ అష్టమ వ్యయ కేంద్రకోణముల యందు దుర్బలముగా యున్న కుజభుక్తిలో భ్రాతృనష్టము, గృహ నష్టము, భూవ్యయము, స్ఫోటకము, వ్రణబాధ, ఉద్యోగభంగము, దుఃఖము, వ్యవసాయమువల్ల ధనవ్యయము, దారాపుత్ర నష్టము, కారాగృహ ప్రవేశము గలుగును.

9. గురుమహాదశలో రాహుభుక్తి దశాఫలనాడి లక్షణములు

గురుమహాదశలో రాహుభుక్తి యందు రాహువు యుచ్చ తృతీయ షష్టలాభముల యందుగాని యుండి శుభ గ్రహ సంబంధముగాని వీక్షణముగాని యున్న రాహు భుక్తిలో గృహలాభము, భూవృద్ధి, రాజసన్మానము, భార్యాపుత్రుల సౌఖ్యము, ఉద్యోగము వల్ల ధనలాభము, బంధుమిత్రులతో స్నేహవృద్ధియు గలుగును.

రాహువు కేంద్రకోణ అష్టమ వ్యయస్థానముల యందుండి పాపగ్రహములతో కలసినను వీక్షింపబడినను, అసౌఖ్యభోజనము, జీర్ణవస్త్రము, స్థానభ్రష్టత్వము, రాజభయము, కృషి పశు భూ వస్త్రబంధు సంతాన ధననాశము, శత్రువృద్ధి, శరీరపీడ గలుగును.

6. శని మహాదశాఫల నాడి లక్షణములు

శని శుభుడై యుచ్చ తృతీయ షష్ట లాభముల యందుగాని కోణములయందుగాని యున్నయెడల శనిమహాదశలో రాజసన్మానము, ధనలాభము, దేశాధిపత్యము, గ్రామాధిపత్యము, బంధు దారాపుత్ర శరీరారోగ్యము, అలంకారము, శత్రునష్టము, మనోత్సాహము, ధన ధాన్యాభివృద్ధి, వైభవము, ప్రజ్ఞ, యజ్ఞ, క్షేత్ర, గ్రామ, పురాధిపత్యము, వ్యాపారలాభము గలుగును.

పాపశని నీచ కేంద్రవ్యయ అష్టమ ద్వితీయమందుగాని యున్న శని మహాదశలో గృహనష్టము, భూవ్యయము, విప్రప్రయోగము, ధనహాని, దేహబాధ, రాజక్రోధము, విరుద్ధకార్యము, వాతోద్రేకము, రోగబాధ, స్థానభ్రష్టత్వము, పరదేశనివాసము, శరీరపీడ, విశేష శత్రువృద్ధి, నీచవృత్తివల్ల జీవనము, దారాపుత్ర శరీరపీడ, కారాగృహ ప్రవేశము మొదలగు దుష్ఫలములు గలుగును.

1. శనిమహాదశలో శనిభుక్తి దశాఫల నాడీ లక్షణములు

శనిమహాదశలో శనిభుక్తియందు శని యుచ్ఛ, షష్ఠ, తృతీయ, లాభస్థానముల యందున్న రాజసన్మానము, పరోపకారము, రాజులవల్ల భాగ్యము, నల్లధాన్యము, వ్యవసాయమువల్ల లాభము, జనాధిపత్యము, సుఖభోజనము, కళత్ర మిత్రసౌఖ్యము గలుగును.

శని నీచ అష్టమ వ్యయ కేంద్రకోణముల యందుండి పాపగ్రహములతో కలసినను, చూడబడినను, స్థానభ్రష్టత్వము, పరదేశ నివాసము, మాతృనష్టము, కళత్ర నష్టము, సంతాన విచారము, పితృమాతృ విరోధము, నీచస్త్రీ సంగమము, శరీరవ్యాధి సంభవించును.

2. శనిమహాదశలో బుధభుక్తి దశాఫల నాడీ లక్షణములు

శని మహాదశలో బుధభుక్తిలో బుధుడు, యుచ్ఛ కేంద్రకోణ లాభమందున్నను శుభరాశియందున్నను, శుభగ్రహములతో కలిసినను వీక్షింప బడినను శాశ్వతమైన పుణ్యకర్మలు జేయుట, పశువృద్ధి, వ్యవసాయాభివృద్ధి, భూ లాభము, మనోధైర్యము, సంతోషము; విదేష వస్తులాభము, యజ్ఞము, వివాహము, పురాణ శ్రవణము, బంధుపూజ్యత, ధనార్జనము మొదలగు సుఫలములు గలుగును.

శని మహాదశలో బుధభుక్తిలో బుధుడు నీచ షష్ఠాష్టమ వ్యయముల యందున్న చోర శత్రు అగ్నివల్ల భయము, నీచస్త్రీ గృహనివాసము, కర్మహీనము, వ్యవసాయము వల్ల నష్టము, వ్యాపారమువల్ల ధనవ్యయము, శత్రువృద్ధి, ఋణము, రోగము గలుగును.

3. శనిమహాదశలో కేతుభుక్తి దశాఫల నాడీ లక్షణములు

శని మహాదశలో కేతుభుక్తిలో కేతువు తృతీయ షష్టలాభములయందుండి శుభగ్రహములతో కలసినను లేక వీక్షింపబడినను, సౌఖ్యము, దారాపుత్రుల అభివృద్ధి, వాహనసౌఖ్యము, భూలాభము, బంధుపూజ్యత, తీర్థయాత్రాది లాభము, పుణ్యకర్మలు జేయుట మొదలగు సత్ఫలములు గలుగును.

కేతువు అష్టమ వ్యయధన కేంద్రకోణముల యందుండి పాపగ్రహములతో కలసినను, వీక్షింపబడినను, కేతుభుక్తిలో వాత పిత్త అగ్నిబాధయు, దారాపుత్ర విరోధము, స్థానభ్రష్టత్వము, మనోదుఃఖము, రోగవృద్ధి, కుటుంబ బంధువులతో ఆకస్మిక కలహము గలుగును.

4. శనిమహాదశలో శుక్రభుక్తి దశాఫల నాడీ లక్షణములు

శనిమహాదశలో శుక్రభుక్తియందు శుక్రుడు యుచ్ఛ కేంద్రకోణ ధనలాభ స్థానముల యందుండ శుభగ్రహములతో కలసినను, వీక్షింపబడినను, పశువృద్ధి,

భూలాభము, ధనలాభము, పుత్రవృద్ధి, కళత్ర సౌఖ్యము, సంపత్తు, వ్యవసాయము వల్ల ధనలాభము, దూరదేశము నుండి ధనాగమము, రాజసన్మానము ఉద్యోగాభివృద్ధి గలుగును.

శుక్రుడు నీచయందుగాని, లగ్నమునుండి లేక దశానాథుడైన శని స్థానము నుండి షష్టాష్టమ వ్యయస్థానములయందు దుర్బలముగా యున్న శుక్రభుక్తిలో ఉద్యోగ భంగము, దుఃఖము, భార్యాపుత్రుల యొక్క నాశనము, ఋణవృద్ధి, వ్యవసాయ నష్టము, చోరాగ్ని బాధ, శరీరపీడ, బంధునష్టము, గొప్ప దుఃఖము, ధనధాన్య నాశనము మొదలగు దుష్ఫలములు గలుగును.

5. శనిమహాదశలో రవిభుక్తి దశాఫల నాడీ లక్షణములు

రవి తృతీయ షష్ట లాభముల యందున్న ఆరోగ్యము, ధనలాభము, గౌరవము, పితృసౌఖ్యము, నేత్రసౌఖ్యము, వాహనసౌఖ్యము, రాజసన్మానము మొదలగునవి గలుగును.

రవి కేంద్ర కోణ నీచ అష్టమ వ్యయముల యందున్నను పాపగ్రహములతో కలసియున్న రాజ శత్రుభయము, మృత్యుభయము, ధనహాని, పితృపీడ, పిత్త జ్వరము, శిరోరోగము, ప్రవాసము, ఉదరరోగము, బంధుహాని, యుద్ధము, దారిద్ర్యము, మానహాని, కారాగృహ ప్రవేశము గలుగును.

6. శనిమహాదశలో చంద్రభుక్తి దశాఫల నాడీ లక్షణములు

చంద్రుడు కేంద్రకోణ లాభస్థానముల యందున్న ఆరోగ్యము, ధనసంపత్తి, భూషణము, వాహనము, మిత్రుల అభివృద్ధి, వర్తక వ్యవసాయాభివృద్ధియును గలుగును.

చంద్రుడు నీచ షష్టాష్టమ వ్యయములయందు దుర్బలముగా యున్న వ్యవసాయము వల్ల నష్టము, ధాన్యహాని, మలినవస్త్రములు, అసౌఖ్య భోజనము, మాతృపితృ పీడ, స్వజన విరోధము గలుగును.

7. శనిమహాదశలో కుజభుక్తి దశాఫల నాడీ లక్షణములు

కుజుడు తృతీయ అష్టమ లాభస్థానముల యందున్న భూలాభము అధిక ఆరోగ్యము, విజయము, ధనలాభము, భ్రాతృసౌఖ్యము, బలము, మానము, శుభ కార్యము, భూలాభము, బంధుమిత్ర సమాగమము కుజభుక్తిలో కొంతవరకు గలుగును.

కుజుడు నీచ అష్టమ వ్యయకేంద్ర కోణముల యందున్న మేహవాతరోగము, దుఃఖము, దేశాటనము, విశేషశ్రమ, స్వల్పధనలాభము, కళత్ర విచారము మొదలగు దుష్ఫలములు గలుగును.

8. శనిమహాదశలో రాహుభుక్తి దశాఫల నాడీ లక్షణములు

రాహువు తృతీయ షష్ట లాభముల యందున్న స్వల్పసౌఖ్యము, స్వల్ప ధనము, స్వల్పకీర్తి, వస్త్ర వాహన భూషణలాభము, భూషణక్రయ విక్రయములు గలుగును.

రాహువు నీచ కేంద్ర కోణ అష్టమ వ్యయముల యందున్న గృహము దగ్ధమగుట, నేత్రరోగము, దారాపుత్రాది భయము, స్థానభ్రష్టత్వము, మనోదుఃఖము, అనాచారము గలుగును.

9. శనిమహాదశలో గురుభుక్తి దశాఫల నాడి లక్షణములు

గురుడు యుచ్చ కేంద్ర కోణ ధనలాభమస్థానముల యందున్న కళత్ర సౌఖ్యము, దేవబ్రాహ్మణ పూజ, దారాపుత్ర సౌఖ్యము, రాజ సన్మానము, జయము మొదలగు సత్ఫలములు గలుగును.

గురుడు నీచ షష్టాష్టమ వ్యయముల యందున్న ధర్మక్షయము, విత్తహాని, గ్రామాధి కారము, అపసాఖ్యము, కుటుంబ కలహము, మహాదుఃఖము మొదలగు దుష్ఫలములు గలుగును.

7. బుధమహాదశాఫల నాడి లక్షణములు

బుధుడు శుభుడై కేంద్రకోణధనలాభ శుభస్థానముల యందు గాని శుభగ్రహముతో కలసినను వీక్షింపబడినను బుధమహాదశలో ఆరోగ్యము, భూషణలాభము, బంధులాభము, జయము, మంచి వస్త్రము, వాహనము, గృహము, ధనధాన్యలాభము, కుటుంబవృద్ధి, వర్తకమువల్ల ధనలాభము, పుత్రోత్పత్తి గీతాది మహోత్సవములు గలుగును.

బుధుడు పాపుడై నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందుండి పాపగ్రహములతో కలిసియున్న వాతపైత్యము, వ్యవసాయమువల్ల ధనవ్యయము, ఋణవృద్ధి, శత్రువృద్ధి, విదేశప్రయాణము, మనోదుఃఖము, బంధుక్షయము, అజ్ఞానము, వ్యాపార నష్టము, కలహము, ధనక్షేత్రనాశనము, రోగవృద్ధి, కష్టమువల్ల ధనలాభము, చిరకాలమునకు భోగము గలుగను.

1. బుధ మహాదశలో బుధభుక్తి దశాఫల నాడి లక్షణములు

బుధుడు కేంద్రకోణ లాభ ధనయుచ్చ స్థానములయందును, శుభగ్రహములతో కలసినను, వీక్షింపబడినను వర్తక వ్యవసాయము వల్ల ధనలాభము, బంధుమిత్ర సమాగమము, గణిత శిల్పవిద్యయందు నేర్పరితనము, పుత్ర కళత్రవృద్ధి గలుగును.

బుధుడు షష్టాష్టమ వ్యయ నీచ స్థానమున యందున్న పుత్ర కళత్ర ధనపీడ, రోగోత్పత్తి, విషభయము, కుటుంబ కలహము, బుద్ధినాశనము, ధనవ్యయము గలుగును.

2. బుధ మహాదశలో కేతుభుక్తి దశాఫల నాడి లక్షణములు

కేతువు కేంద్రకోణములు యుచ్చస్థానముల యందున్న యెడల స్వల్ప దుఃఖము, స్వల్ప సౌఖ్యము, శత్రు మిత్ర స్నేహము, వర్తక వ్యాపారమువల్ల సామాన్య ధనలాభము, ధర్మమూలముగా ధనవ్యయము గలుగును.

కేతువు షష్టాష్టమ వ్యయముల యందున్న పుత్రమిత్రాది మరణము, పితృనాశము, స్థానముకొరకు కలహము, బంధు మిత్ర విరోధము గలుగును.

3. బుధ మహాదశలో శుక్రభుక్తి దశాఫల నాడీ లక్షణములు

శుక్రుడు యుచ్చ కేంద్ర కోణముల యందున్న రాజసన్మానము, ధనలాభము, పుత్రలాభము, స్త్రీధన లాభము, వస్త్ర వాహన భూషణ ప్రాప్తి, దేహారోగ్యము, సౌఖ్యము గలుగును.

శుక్రుడు నీచషష్టాష్టమ వ్యయస్థానముల యందున్న యుద్యోగభంగము, మనఃక్లేశము, బంధుజన నాశనము, భూవివాదము, స్థానభ్రష్టత్వము గలుగును.

4. బుధ మహాదశలో రవిభుక్తి దశాఫల నాడీ లక్షణములు

రవి యుచ్చ కేంద్రకోణముల యందున్న ధైర్యము, ధనలాభము, సంతాన సౌఖ్యము, యుద్ధమందు జయము, విద్యాలాభము, రాజులవల్ల సంతోషము, వస్త్ర వాహనాలంకార ప్రాప్తియు గలుగును.

రవి నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న వాక్పారుష్యము, మనోదుఃఖము, నేత్రరోగము, దోషభయము, పితృనష్టము, శత్రువృద్ధి, చోరపీడయును గలుగును.

5. బుధ మహాదశలో చంద్రభుక్తి దశాఫల నాడీ లక్షణములు

చంద్రుడు కేంద్రకోణ లాభస్థానముల యందున్న పుత్ర కళత్ర వృద్ధి, మాతృసౌఖ్యము, మనోత్సాహము, వస్త్ర వాహనాలంకారప్రాప్తి, ధర్మము, యజ్ఞము, వివాహ సౌఖ్యము, రాజ్యలాభము, ధనసంపదయు గలుగును.

చంద్రుడు నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న మాతృసౌఖ్యపీడయును, వ్యవసాయ నష్టము, గోభూనష్టము, వ్యాపారము వల్ల ధన నష్టము, గృహ దారార్థ నాశనము గలుగును.

6. బుధ మహాదశలో కుజభుక్తి దశాఫల నాడీ లక్షణములు

కుజుడు లాభకేంద్రకోణముల యందున్న భ్రాతృసౌఖ్యము, మనోత్సాహము, విద్యావాహన భూషణ సౌఖ్యము, భూలాభము, ధనలాభము, రాజసన్మానము, వైభవము గలుగును.

కుజుడు నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న గృహనాశనము, భూ నాశనము, భ్రాతృనాశనము, పూర్వవిత్తనాశనము, రాజమూలమున ధనవ్యయము గలుగును.

7. బుధ మహాదశలో రాహుభుక్తి దశాఫల నాడీ లక్షణములు

రాహువు తృతీయ షష్ఠమ లాభస్థానముల యందున్న యుద్యోగమువల్ల ధనలాభము, భూలాభము, గృహలాభము, వర్తకవ్యాపారమువల్ల ధనలాభము, రాజమూలముగా ధనలాభము గలుగును.

రాహువు నీచ కేంద్రకోణ వ్యయ అష్టమస్థానముల యందున్నను పాపగ్రహములతో కలసినను, వీక్షింపబడినను, దోషదుఃఖము, ఋణశత్రు రోగవృద్ధియు, కారాగృహ ప్రవేశము గలుగును.

8. బుధ మహాదశలో గురుభుక్తి దశాఫల నాడీ లక్షణములు

గురుడు కేంద్రకోణ లాభస్థానముల యందున్న విదేశ వ్యాపారమువల్ల ధనలాభము, కీర్తి, విద్య, జయము, సుఖము, దేశాధిపత్యము, మంత్రిత్వము, దారాపుత్రాది సౌఖ్యము, న్యాయముగా ధనలాభము గలుగును.

గురుడు నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న పాపగ్రహసంబంధము వీక్షణము గలిగియున్నను రాజభయము, అతివ్యాధి, ధైర్యహాని, ధాన్య నాశనము, బ్రహ్మద్వేషము, పితృదుఃఖము, క్రోధము, అన్నాభావము, దుఃఖము గలుగును.

9. బుధ మహాదశలో శనిభుక్తి దశాఫల నాడీ లక్షణములు

శని తృతీయ షష్ఠ లాభమందున్న రాజ్యపూజ్యము, వ్యవసాయమువల్ల లాభము, భూషణలాభము, బంధుమిత్ర సౌఖ్యము, ధనలాభము గలుగును.

శని కేంద్ర కోణ అష్టమస్థానమునందున్నగుల్మవ్యాధి, శూలవ్యాధి, పరులవల్ల అపవాదము, బంధుమరణము, ధననాశనము, యుద్యోగ భంగము, దుఃఖము, ధన ధాన్య వినాశనము గలుగును.

8. కేతు మహాదశాఫల నాడీ లక్షణములు

కేతుమహాదశలో శుభుడైన కేతువు తృతీయ షష్ఠ లాభస్థానముల యందున్న విశేష సుఖము, భ్రాతృవర్గాది సౌఖ్యము, యుజ్ఞదానాధివృద్ధి, రాజ్యలాభము, ధన లాభము, గృహలాభము, రాజపూజ్యతయు, యశస్సు, జయము, క్రూరకార్యమువల్ల ధనప్రాప్తి, తురుష్కరాజ సన్మానము, కవిత్వారంభము, శత్రునాశనము గలుగును.

పాపకేతువు కేంద్ర కోణ అష్టమ వ్యయస్థానముల యందున్న స్ఫోటకము, విషభయము, బంధుహాని, ధనవ్యయము, దౌర్జన్యము, నీచవ్యాపారము వల్ల జీవనము అతికష్టము, ఫలశూన్యము, నిష్ప్రయోజనమైన పనులు, ఉద్యోగహాని, ఆస్తి నష్టము, జ్వరము, బ్రహ్మద్వేషము, పిశాచబాధ, మూఢత్వముతో పనులు జేయుట మొదలగునవి గలుగును.

1. కేతు మహాదశలో కేతుభుక్తి దశాఫల నాడీ లక్షణములు

కేతువులో కేతుభుక్తియందు కేతువు తృతీయ షష్టలాభముల యందున్న జ్ఞానము, ఈశ్వరభక్తి, రోగ దుఃఖవిముక్తియు గలుగును.

కేతువు అష్టమ వ్యయములందున్న శరీరపీడ, స్థానభ్రష్టత్వము, ధననష్టము, ఉద్యోగభంగము, దుఃఖము, కారాగార ప్రవేశము గలుగును.

2. కేతు మహాదశలో శుక్రభుక్తి దశాఫల నాడీ లక్షణములు

కేతుమహాదశలోశుక్రభుక్తియందు శుక్రుడు యుచ్చ కేంద్రకోణములందు బలముగా యున్న భూలాభము, ధనలాభము, పుత్రలాభము, వాహనాలంకార ప్రాప్తి, విద్యాలాభము, యశోవృద్ధి, గృహములో కళ్యాణము మొదలగు సత్ఫలములు గలుగును.

శుక్రుడు నీచ షష్టాష్టమ వ్యయముల యందున్న పుత్ర కళత్రపీడ, దేహపీడ, ధన వ్యయము, రాజకార్యముల వల్ల విరోధము, ధర్మమూలమున ధనవ్యయము మొదలగు దుష్ఫలములు గలుగును.

3. కేతు మహాదశలో రవిభుక్తి దశాఫల నాడీ లక్షణములు

కేతుమహాదశలో రవిభుక్తియందు రవి యుచ్చ తృతీయ షష్ట లాభముల యందున్నను శుభగ్రహములతో కలసినను వీక్షింపబడినను వస్త్ర వాహనాలంకార ప్రాప్తి, ధనలాభము, రాజసన్మానము, దారాపుత్రాభివృద్ధియు గలుగును.

కేతువులో రవి నీచ అష్టమ వ్యయములందున్న యెడల పాపులతో కలసినను, వీక్షింపబడినను అన్యాయముగా ధనవ్యయము, జ్వరాతిసారమువల్ల బాధ, మేహపైత్యవ్యాధి, ఉద్యోగభంగము దుఃఖము, రాజబంధనము మొదలగు దుష్ఫలితములు గలుగును.

4. కేతు మహాదశలో చంద్రభుక్తి దశాఫల నాడీ లక్షణములు

కేతుమహాదశలో చంద్రభుక్తియందు చంద్రుడు యుచ్చ కేంద్రకోణముల యందుండి శుభగ్రహములతో కలసినను, వీక్షింపబడినను, దేహారోగ్యము, రాజావల్ల సంతోషము, వస్త్రవహనాలంకార ప్రాప్తి, పుత్ర కళత్ర సంపత్తు, వ్యాపారలాభము గలుగును.

చంద్రుడు నీచ షష్టాష్టమ వ్యయములందున్నను, పాపగ్రహములందు కూడినను వీక్షింపబడినను, మాతృసౌఖ్య హీనము, వర్తక వ్యాపారమువల్ల ధనవ్యయము, ఋణవృద్ధి, రోగవృద్ధి, శత్రువృద్ధియు గలుగును.

5. కేతు మహాదశలో కుజభుక్తి దశాఫల నాడీ లక్షణములు

కేతుమహాదశలో కుజభుక్తి యందు కుజుడు యుచ్చ తృతీయ షష్ట లాభశుభస్థానముల యందుండి శుభగ్రహముతో గూడినను వీక్షింపబడినను భ్రాతృ సౌఖ్యము, మనస్సునకు యుత్సాహము, భూసంపాదన, భోజనసౌఖ్యము, మంచి వస్త్రవులు, వ్యవసాయలాభము, వాహన లాభము, భూషణములు గలుగును.

కుజుడు నీచ కేంద్రకోణముల యందున్న దుష్టునివల్ల ధనలాభము, సర్పపీడ, మృత్యుభయము, బంధనప్రాప్తి, పరదారలవల్ల ఆపత్తు మూత్రరోగము, కలరా, విశేష కష్టములు, ధనవ్యయము గలుగును.

6. కేతు మహాదశలో రాహుభుక్తి దశాఫల నాడీ లక్షణములు

రాహువు తృతీయ షష్ట లాభస్థానముల యందున్న యుత్తమసహవాసము, పుత్ర కళత్రసౌఖ్యము, తీర్థయాత్రలు, సాహసము, సువర్ణ రత్నాది భూషణములు గలుగును.

రాహువు అష్టమ కేంద్రకోణ వ్యయస్థానముల యందుండి పాపగ్రహములతో గూడినను వీక్షింపబడినను రాహుభుక్తియందు ఉద్యోగభంగము, దేహపీడ, నీచ జీవనము, శత్రువృద్ధి, కారాగృహ ప్రవేశము మొదలగు దుష్ఫలితములు గలుగును.

7. కేతు మహాదశలో గురుభుక్తి దశాఫల నాడి లక్షణములు

కేతుమహాదశలో గురుభుక్తి యందు గురుడు యుచ్ఛ కోణ ద్వితీయ లాభస్థానముల యందుండి శుభగ్రహములతో గలసినను, వీక్షింపబడినను వివాహము, భూలాభము, శత్రునాశనము, శివార్చనము, పుత్రోత్పత్తి, విశేషకీర్తి, రాజసన్మానము, వైభవముగలుగును.

గురుడు షష్టాష్టమ వ్యయ నీచ స్థానముల యందున్న కర్మనాశనము, స్థానభ్రష్టత్వము, మాతృనాశనము, దారాపుత్రాది పీడగలుగును.

8. కేతు మహాదశలో శనిభుక్తి దశాఫల నాడి లక్షణములు

కేతుమహాదశలో శని భుక్తి యందు శని తృతీయ షష్ఠ లాభ స్థానముల యందున్న దేవబ్రాహ్మణ భక్తి, పుత్ర కళత్ర సౌఖ్యము, వస్త్రవాహన సౌఖ్యము, స్త్రీ పుత్రులవల్ల ధనలాభము గలుగును.

శని నీచ అష్టమ వ్యయ కేంద్ర కోణముల యందుగాని పాపగ్రహములతో కలసినను, వీక్షింపబడినను మూలరోగము, విషబాధ, జ్వరము, అగ్నిభయము, రాజభయము, ఆప్తబంధు మరణము, ఉద్యోగ భ్రష్టత్వము, మనోదుఃఖము, గొప్ప కష్టము, స్థాననాశనము ధనక్షయము మొదలగు దుష్ఫలములు గలుగును.

9. కేతు మహాదశలో బుధభుక్తి దశాఫల నాడి లక్షణములు

కేతుమహాదశలో బుధభుక్తియందు బుధుడు యుచ్ఛ కేంద్రకోణముల యందున్న యెడల ఆరోగ్యము, విశేష సౌఖ్యము, వర్తక వ్యాపారము, ధనలాభము, పుత్రకళత్ర సౌఖ్యము, పురాణ శ్రవణము గలుగును.

బుధుడు షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న విషభయము, బంధు ద్వేషము, వ్యవసాయనష్టము, భూనాశనము, శత్రువృద్ధి, స్వకీయాచారహీనము మొదలగు దుష్ఫలములు గలుగును.

9. శుక్రమహాదశాఫల నాడి లక్షణములు

శుక్రమహాదశలో శుక్రుడు శుభుడై యుచ్ఛ కేంద్ర కోణముల యందుండి శుభగ్రహముతో గూడినను, వీక్షించబడినను మహాసుఖము, విశేషకీర్తి, రాజపూజ్యత, సర్వజన వుపకారము, యజ్ఞాది క్రతువులు, పుత్రప్రాప్తి, పుత్రకళత్ర సౌఖ్యము, విశేష ధనము, సౌభాగ్యము, వృద్ధి, ఐశ్వర్య ప్రాప్తి, ధర్మబుద్ధి, సువర్ణము, ఆరామప్రాప్తి, ఐశ్వర్య లాభము, శీతోత్సవాది సంతోషఫలము గలుగును.

శుక్రుడు పాపుడై అష్టమ వ్యయస్థానముల యందున్న శుక్రమహాదశలో మహాకష్టము, స్థాననాశనము, ధర్మకార్య వినాశనము, దారాపుత్రాది పీడ, ఉద్యోగ భంగము, దుఃఖము, శత్రువృద్ధి, ఋణవృద్ధి, చోరత్వము, నీచత్వము ధననాశనము, గొప్ప దోషము, స్త్రీ సాంగత్య రోగము, మనోవ్యధ గలుగును.

1. శుక్ర మహాదశలో శుక్రభుక్తి దశాఫల నాడి లక్షణములు

శుక్రుడు యుచ్ఛ కేంద్ర కోణముల యందున్న శుక్రభుక్తిలో ఏనుగు, పల్లకి, గుఱ్ఱము మొదలగు వాహనసౌఖ్యము, ఛత్రచామరము, సువర్ణ రత్నా

భరణములు, నాట్య, సంగీత, సాహిత్యము, కవిత్వము తాంబూలము, స్త్రీ సౌఖ్యము మొదలగు సత్ఫలములు గలుగును.

శుక్రుడు నీచ షష్టాష్టమ వ్యయస్థానముల యందున్న అనారోగ్యము, అమర్యాద, పుత్రకళత్రపీడ, బంధు ద్వేషము, పితృనాశనము, బంధునాశనము, ఉద్యోగభంగము, క్లేశము, ధర్మమూలమున ధనవ్యయము గలుగును.

2. శుక్ర మహాదశలో రవిభుక్తి దశాఫల నాడి లక్షణములు

రవి తృతీయ, షష్ఠ, లాభస్థానముల యందున్న యెడల పుత్ర, కళాత్ర, సంపత్తు, వాహనము, మంచి వస్త్రములు, భూషణలాభము, రాజమూలమున ధన లాభము, విశేషకీర్తియు మొదలగు సత్ఫలములు గలుగును.

రవి నీచ, అష్టమ వ్యయస్థానముల యందున్న స్థాన భ్రష్టత్వము, ప్రవాసము, నేత్రరోగము, విశేషభయము, పితృనాశనము, మనోదుఃఖము, రాజభయము, శత్రుభయము, చోరభయము మొదలగు దుష్ఫలములు గలుగును.

3. శుక్ర మహాదశలో చంద్రభుక్తి దశాఫల నాడి లక్షణములు

చంద్రుడు కేంద్రకోణములు లాభమందున్న యెడల స్త్రీలాభము, భూ లాభము, విద్యాలాభము, వస్త్రవాహనవైభవము, దారాసౌఖ్యాభివృద్ధి, వ్యవసాయము, వ్యాపారము వల్ల ధనలాభము మొదలగు సత్ఫలములు గలుగును.

చంద్రుడు నీచ షష్ట, అష్టమ, వ్యయస్థానముల యందున్న ధర్మకార్య వినాశనము, సర్వద్రవ్యనాశనము, దేశాటనము, దుర్గతి, పౌరోహిత్యము, సేవాకావృత్తి, అజ్ఞాతవాసము, నానావిధ దుఃఖములు గలుగును.

4. శుక్ర మహాదశలో కుజభుక్తి దశాఫల నాడి లక్షణములు

కుజాడు తృతీయ, షష్ట, లాభస్థానముల యందున్నను, యుచ్ఛ, శుభరాశి స్థానముల యందున్నను, శుభగ్రహములతో కూడినను, వీక్షింపబడినను, స్ఫోటకము, వ్రణబాధ, శీఘ్రముగానివారణ, భూలాభము, ధనలాభము, రాజమూలకముగా ధనలాభము మొదలగుసత్ఫలములు గలుగును.

కుజాడు నీచ, అష్టమ, వ్యయస్థానములయందున్న కళత్ర, పుత్రహాని, పాపమూలకముగా ధనవ్యయము, విశేష శత్రువృద్ధి, పిత్రార్జిత ధనవ్యయము, స్థాన భ్రష్టత్వము, ప్రవాసము, గృహక్షేత్రాధినాశనము గలుగును.

5. శుక్ర మహాదశలో రాహుభుక్తి దశాఫల నాడి లక్షణములు

రాహువు తృతీయ, షష్ట, లాభస్థానముల యందున్న ఉద్యోగలాభము, సౌఖ్యము, ధనధాన్యాభివృద్ధి, విదేశ ప్రయాణమువల్ల ధనలాభము, వర్తక వ్యాపారాభి వృద్ధియు గలుగును.

రాహువు కేంద్ర, కోణ, అష్టమ, వ్యయస్థానముల యందుండి పాపగ్రహములతో గూడినను, వీక్షింపబడినను, ఉద్యోగభంగము, దేహపీడ మాతృపితృ నాశనము, పుత్ర కళత్రపీడ, ఋణవృద్ధి, శత్రువృద్ధియు గలుగును.

6. శుక్ర మహాదశలో గురుభుక్తి దశాఫల నాడీ లక్షణములు

గురుడు యుచ్చ కేంద్ర కోణధన లాభస్థానముల యందుండి శుభ గ్రహముతో గూడినను, వీక్షించబడినను, వాహనము, బంధుసన్మానము, యజ్ఞము, వివాహము, పుత్రకళత్ర సౌఖ్యము, కుటుంబవృద్ధియు గలుగును.

గురుడు షష్ఠాష్టమ నీచ వ్యయస్థానముల యందున్న వ్యవసాయనష్టము, భూనాశనము, బంధువిరోధము, స్వకులాచార హీనము, పరదారాసక్తి, భూ సంబంధమగు వ్యాపార చిక్కులు, మనోదుఃఖము, ధర్మమువల్ల ధనవ్యయము గలుగును.

7. శుక్ర మహాదశలో శనిభుక్తి దశాఫల నాడీ లక్షణములు

శని తృతీయ షష్ట లాభస్థానముల యందున్న శత్రునాశనము, మనోత్సాహము, ధనధాన్యాభివృద్ధి, బంధుసౌఖ్యము, భార్యాపుత్ర సౌఖ్యము, అలంకార ప్రాప్తి, మిత్ర దాసదాసీ జనవృద్ధి, శుభకర్మలు మొదలగు సత్ఫలములు గలుగును.

శని నీచ, కేంద్ర, కోణ, అష్టమ వ్యయస్థానముల యందుండి పాప గ్రహములతో కలసినను, వీక్షించబడినను, ధననష్టము, కళత్రపీడ, సంతాన నష్టము, బంధునష్టము, కర్మనాశనము, సేవకావృత్తి, మనోదుఃఖము, గుల్మశూలవల్ల బాధ, స్థానభ్రష్టత్వము, పరదేశనివాసము, పాపమూలకముగా ధనవ్యయము మొదలగు దుష్ఫలములు గలుగును.

8. శుక్ర మహాదశలో బుధభుక్తి దశాఫల నాడీ లక్షణములు

బుధుడు కేంద్రకోణ లాభస్థానముల యందున్న రాజపూజ్యత, కీర్తి, వ్యాపారమువల్ల ధనలాభము, విద్యవల్ల జయము, రాజానుగ్రహము, పురాణ శ్రవణము గలుగును.

బుధుడు నీచ, అష్టమ, వ్యయస్థానములయందున్న విశేష శత్రువృద్ధి, జ్ఞాతి మూలమున ధనవ్యయము, స్థానభ్రష్టత్వము, ద్వేషము, వ్యాపారమువల్ల ధననష్టము గలుగును.

9. శుక్ర మహాదశలో కేతుభుక్తి దశాఫల నాడీ లక్షణములు

కేతువు తృతీయ, షష్ట లాభస్థానముల యందున్న వాహనము, భూలాభము, బంధు పూజ్యత్వము, పరోపకారము, ధర్మకార్యముల మొదలగు సత్ఫలములు గలుగును.

కేతువు అష్టమ, వ్యయస్థానముల యందున్న యెడల పుత్ర మిత్రాదిపీడ, దుస్సహవాసము, ఉద్యోగభంగము, దుఃఖము, ఋణవృద్ధి, శత్రువృద్ధి మొదలగు దుష్ఫలములు గలుగును.

సౌర సంవత్సర దశాఫలములు

శ్రీ కాళిదాస మహాకవి ఉత్తర కాలామృతములో సౌర సంవత్సర జాతక చక్రములు వేయువిధానము, వాని దశాఫలములు ఈక్రింది విధముగా చెప్పియున్నారు.

సౌర సంవత్సర దశాఫలములు నిర్ధేశించునపుడు జాతకుని యొక్క జన్మచక్రము, అంశచక్రములను ముందుంచుకొని యే సంవత్సరమునకు దశాఫలములు కావలయునో ఆ సంవత్సరమునకు జన్మచక్రము, అంశ చక్రము వలెనే వర్షారంభరాశి, అంశచక్రములను వేయవలయును.

వర్షారంభ మనగా జాతకుడు జన్మించినపుడు సూర్యుడు యేరాశి, భాగ, లిప్త, విలిప్తల యందుండునో అదేస్థానమునకు సూర్యుడు తిరిగివచ్చు కాలమునకు వర్షారంభ మగును. సూర్యుడు అట్టి ప్రారంభ స్థానమునకు వచ్చుటకు 365 దినముల 6 గంటల 12నిమిషముల 36సెకండ్ల కాలము పట్టును. ఏ సంవత్సరమునకు జాతకుని యొక్క వార్షిక ఫలములు కావలయునో ఆ సంవత్సరమున సూర్యుడు జన్మచక్రములో యున్న యథాస్థానమునకు వచ్చిన కాలమందు రాశి, అంశచక్రములను వేసి అట్టి కాలమునందు యితర గ్రహములుండు స్థానములను నిర్ణయించి ఆ స్థానములందు రవ్యాది గ్రహములను రాశి, భాగ, లిప్త, విలిప్తలలో వ్రాసి యుంచవలెను. జాతకుడు జన్మించినపుడు సూర్యుడు యే ప్రదేశము నందుండునో ఈ వార్షిక చక్రము నందు గూడ అదేస్థానము నందుండునని గ్రహించవలెను.

ఉ॥ ఒక జాతకుని జననము గుంటూరు పట్టణములో 2-4-1934 సోమవారము రాత్రి గం. 8-52ని. లకు (P. M. I. S. T.) గ్రహస్ఫుటము చేయగా జనన కాలమునకు గ్రహములు ఈక్రింది విధముగా యున్నవి.

గుంటూరు పట్టణ అక్షాంశలు = 16°-18'. దీర్ఘాంశలు = 80°-29'. జనన కాల ప్రాంతీయ టైము = గం. 20-44ని. లు. నిరయన కాల సమయము గం. 9-26ని. లు. కృష్ణపక్ష తదియ 8°-33'. జనన నక్షత్రము-విశాఖ 1వ పాదము. జనన కాలమునకు గురుమహాదశాశేషము 13సం. 10నెలల 10దినములు.

	రా.భా.లి.		రా.భా.లి.
1. రవి	11-19-14	7. శని	10-01-49
2. చంద్ర	06-21-47	8. రాహు	09-23-47
3. కుజ	11-21-54	9. కేతు	03-23-47
4. బుధ	10-21-28	10. లగ్నము	06-25-45
5. గురు (వ)	05-26-09	11. దశమ స్థానము	03-26-07
6. శుక్ర	10-03-45		

రకు			
బు శు శ	జన్మలగ్నము చక్రము		కే
రా			
		లచ	గు(వ)

	చబు	ల	
కే			
కు	అంశచక్రము		గు(వ) రా
ర	శు	శ	

వార్షిక లగ్న చక్రము వేయుటకు జన్మలగ్న చక్రము నందు సూర్యుడు యున్న రాశి, భాగ, లిప్తలను గ్రహించి వార్షిక ఫలములు కావలసిన సంవత్సరములో సూర్యుడు అదే స్థానమునకు వెచ్చినపుడు యితర గ్రహ స్థానములను గూడ గ్రహించి ఆ గ్రహములను వార్షిక పత్రిక యందు వ్రాసుకొన వలెను. ఆ రవ్యాది గ్రహ పట్టికను బట్టి వార్షిక లగ్న, అంశచక్రములను వేయవలయును.

పై జాతకునికి 2-4-1988 సం॥నకు 55వ సంవత్సరము ప్రవేశించు చున్నది. జాతకునికి 55వ సంవత్సరము యొక్క వార్షిక ఫలములు కనుగొన వలెను. కాబట్టి జనన పత్రికలో సూర్యుడున్న స్థానము 11^{s}-19°-14'. (349°-14') 1888 సం॥ యేప్రియల్ నెల 1 లేక 2 తేదీల ప్రాంతములో సూర్యుడు అదే స్థానములో యెచ్చట యున్నది కనుగొనుము.

మహాబల యఫెమెరీస్సును బట్టి ఉదయము గం. 5-30 ని.లకు

నిరయన గ్రహస్థితి

గ్రహములు	3-4-1988 గ్రహస్థితి	2-4-1988 గ్రహస్థితి	24 గంటలకు గ్రహ గమనము
1. రవి	349°- 52'	348°- 53'	0°- 59'
2. చంద్ర	176°- 48'	164°-29'	12°- 19'
3. కుజ	273°- 48'	273°- 07'	0°- 41'
4. బుధ	333°- 05'	331°- 22'	1°- 43'
5. గురు	12°- 01'	11°- 47'	0°- 14'
6. శుక్ర	35°- 43'	34°- 44'	0°- 59'
7. శని	248°- 55'	248°- 54'	0°- 01'
8. రాహు	328°- 40'	328°- 43'	0°- 03'

పై పట్టికను బట్టి సూర్యుడు దినము లేక 24 గంటల కాలమునకు 59 లిప్తలు అనగా రమారమి 1గంట కాలమునకు 2 1/2 లిప్తలు ప్రయాణము జేయుచున్నట్లు మనకు గోచరించుచున్నది. అనగా 24 నిమిషములకు 1 లిప్త చొప్పున సూర్య గమనము గలుగుచున్నది.

	భా. లి.
జన్మచక్రములో స్ఫుట రవి యున్న స్థానము (11°-19°-14')	349-14
యుఫెమెరీస్సును బట్టి 2-4-1988 తేది వుదయము	
5 గం. 30ని. లకు స్ఫుట రవి స్థానము	348-53

	ఛేదము- 0 - 21

1 లిప్త రవి గమనమునకు - 24 నిమిషములు.

21 లిప్తల రవి గమన కాలమునకు 24 × 21 = 504 ని.లు లేక గం. 8-24 ని.లు

అనగా 2-4-1988 తేది గం. 5-30 ని.లు + గం. 8-24 ని.లు = గం. 13-54 ని. లు లేక గం. 1-54 ని. ల సాయంకాలమునకు రవి భా. 349-14 లిప్తల యందుండునని గ్రహించవలెను.

పై విధముననే 2-4-1988 తేది సాయంత్రము గం. 1-54 ని. లకు అనగా సూర్యుడున్న కాలమునకు యితర గ్రహములను గూడ స్ఫుటము చేయవలయును. అట్లు స్ఫుటముచేయగా వచ్చిన గ్రహస్థితి -

	భా.లి.	రా.భా.లి.
రవి	349-14	11-19-14
చంద్ర	168- 48	05-18- 48
కుజ	273- 21	09-03-21
బుధ	331- 58	11-01-58
గురు	011- 52	00-11-52
శుక్ర	035- 05	01-05-05
శని	248- 54	08-08-54
రాహు	328- 42	10-28-42
లగ్నము	106- 22	03-16-22

2- 4-1988 తేది సాయంత్రము గం. 1-54 ని. లకు పై గ్రహస్థితిని బట్టి వార్షిక, అంశ చక్రములను వేయవలయును.

ర బు	గు	శు	
రా			ల
కు	వార్షిక లగ్న చక్రము		కే
శ			చ

			చ రాశ
కు శు			బు గు
	వార్షిక అంశ చక్రము		
రకే	ల		

శ్రీ కాళిదాస మహాకవి ఉత్తర కాలామృతములో సౌర సంవత్సర గ్రహ దశలు ఈక్రింది విధముగా చెప్పియున్నారు.

1. రవి దశ	110 దినములు	6. శుక్ర దశ	56 దినములు
2. చంద్ర దశ	60 దినములు	7. శని దశ	04 దినములు
3. కుజదశ	32 దినములు	8. రాహు దశ	05 దినములు
4. బుధ దశ	40 దినములు	9. లగ్న దశ	10 దినములు
5. గురు దశ	48 దినములు		-----
		మొత్తము	365 దినముల

ఈ దశలు వింశోత్తరి దశాపద్ధతి వలెనే పై గ్రహముల వరుసలో సంవత్సర కాలమున గల 365 దినములు పంచియున్నవి. ఏ గ్రహము యొక్క దశ మొదట ప్రారంభమగునో, ఆదశలో యెన్ని దినములు యింకా మిగిలియున్నది కనుగొనుటకు, చంద్రుడు యే నక్షత్రములో యెన్ని, భాగ, లిప్తలు గతించినది తెలుసుకొనవలెను. గ్రహ దశా దినములను, గతించి మిగిలిన చంద్ర నక్షత్ర భాగ, లిప్తలచే హెచ్చించి నక్షత్రము మొత్తము భాగ, లిప్తలైన 13°-20'చే భాగించగా మొదటి గ్రహదశ శేషము దినములలో గ్రహించ వచ్చును.

వార్షికములో మొదటి దశానాథుని కనుగొను విధానము

జన్మ నక్షత్రము మొదలుకొని వర్ష ప్రవేశకాలము వరకు నిత్య నక్షత్ర మేది యగునో అంతవరకునైన సంఖ్యను 9చే భాగించగా శేషించిన సంఖ్య 1టి యైన రవిదశ యనియు, 2 మిగిలిన చంద్రదశ, 3 మిగిలిన కుజదశ, 4 మిగిలిన బుధదశ, 5 మిగిలిన గురుదశ, 6 మిగిలిన శుక్రదశ, 7 మిగిలిన శనిదశ, 8 మిగిలిన రాహుదశ, 9 లేక '0' మిగిలిన లగ్నదశ అని భావించవలెను.

ఉ॥ జాతకుని జన్మనక్షత్రము - విశాఖ.

వార్షిక ప్రారంభ నిత్య నక్షత్రము - హస్త.

విశాఖ నక్షత్రము మొదలు హస్తా నక్షత్రము వరకు లెక్కించగా 25 వచ్చినది. ఈ 25 సంఖ్యను 9చే భాగించగా శేషము 7 వచ్చినది. అనగా శనిదశ జరుగుచున్నట్లు విశదమగుచున్నది. ఈ శనిదశ ప్రమాణము 4 దినములు. సౌర సంవత్సర ప్రారంభమునకు ఈ శనిదశ యెన్ని దినములు గతించినది దశాశేషము యెంత యున్నది తెలుసుకొన వలెను.

వర్ష ప్రవేశ కాలమునకు చంద్రుడున్న స్థానము - 5^s-18°- 48'

హస్త నక్షత్ర ప్రమాణము 5^s-10°- 0' నుండి 5^s-23°- 20'.

5^s-18°- 48' హస్త నక్షత్ర రాశి, భాగ, లిప్త లగుటచే చంద్రుడు హస్త

నక్షత్రము నందున్నట్లు తెలియుచున్నది.

హస్త నక్షత్ర అంత్యకాలము	5^s-23°- 20'	
చంద్రుడున్న స్థానము	5^s-18°- 48'	
హస్త నక్షత్రములో శేషించినకాలము	0^s-04°- 32'	లేక 272 లిప్తలు.
హస్త నక్షత్రము యొక్క ప్రమాణము	0^s-13°- 20'	లేక 800 లిప్తలు.

కాబట్టి శనిదశా శేషము $\frac{4}{800} \times \frac{272}{1} = \frac{34}{25} = 1\frac{9}{25}$ లేక 1.36 దినములు.

శనిదశా శేషము	01.36 దినములు
రాహుదశ	05.00 దినములు
లగ్నదశ	10.00 దినములు
రవిదశ	110.00 దినములు
చంద్రదశ	60.00 దినములు
కుజదశ	32.00 దినములు
బుధదశ.	40.00 దినములు
గురుదశ	48.00 దినములు
శుక్రదశ	56.00 దినములు
శనిదశ	2.64 దినములు.
(ప్రారంభ శేషము)	---------
మొత్తము	365.00

ఈ దశల వరుసక్రమమున జాతకుని యొక్క వార్షిక ఫలములు నిర్ణయించవలయును.

వార్షిక ఫలములు

జాతకుని దశాఫలములు నిర్ధరించుటలో జన్మ జాతక పత్రిక ముఖ్యము. జన్మసమయము నందున్న గ్రహములు కాలము గతించిన కొలది స్థాన చలనము నొంది మార్పు జెందుచుండును. ఈ మార్పువలన శుభులు పాపుల గుట. పాపులు శుభులగుట గూడ సంభవించుచుండును. ఈమార్పులను సమన్వయ పరచి ఫలములు నిర్ధరించుటకు వార్షికచక్రము అవసరమై యుండును.

వార్షిక చక్రమునందు గ్రహవీక్షణలు చర్చించు నపుడు సూర్యచంద్రుల యొక్క బింబ ప్రసారము 5 భాగల యెడమ వరకునూ, యితర ముఖ్య గ్రహముల వీక్షణ లేక బింబ ప్రసారము 2 భాగల తేడా వరకునూ, యుతి

నొందిన గ్రహములు కేంద్రకోణముల యందున్న గ్రహప్రసారము 1 భాగ లేక డిగ్రీ తేడా వరకు మాత్రమే వుపేక్షించ వచ్చును. ఈ వీక్షణలు బలము గలగి శక్తివంతముగా యుండును. ఇందుకు బిన్నముగా యుండు వీక్షణలన్నియూ గ్రహములకు బలహీనముగా యుండును.

జన్మజాతక చక్రము నందున్న గ్రహములను, వార్షిక చక్రము నందున్న గ్రహములతో పోల్చిచూడవలయును. జన్మచక్రమునందున్న గ్రహవీక్షణలు, వార్షికచక్రము నందున్న గ్రహవీక్షణలు శక్తివంతమై శుభదాయకముగా యున్న రాబోవు వార్షికములో జాతకునికి భాగ్యము వృద్ధిజెందును. రవిచంద్రులు ముఖ్య గ్రహములు గాన, అవి యున్న స్థానములు అతిముఖ్యముగా భావించవలెను.

సూర్యచంద్రులు కేంద్రస్థానముల యందుండి శుభ వీక్షితులైయున్న జాతకునికి నూతన వార్షికము శుభప్రదమై యుండును. వార్షిక చక్రములో యెక్కువ గ్రహములు కేంద్ర కోణముల యందున్న అట్టి సంవత్సరము జాతకునికి సుఫలముల నిచ్చును. గురు శుక్రులలో నెవరైననూ లేక ద్వితీయ, దశమాధిపతి లేక యేకాదశాధిపతిగాని దశమస్థానమునుచేరి యున్ననూ లేక సమముగా మధ్యాహ్న రేఖ యందుండి రవి లేక చంద్రునియొక్క శుభవీక్షణలు పొందియున్న జరుగబోవు వార్షికము నందు జాతకునికి శ్రేయస్సు, అభివృద్ధి, భాగ్యము మొదలగునవి సంక్రమించును. కాని లగ్నమునందు శని, కుజ, రాహువు లేక కేతువులలో నెవరున్ననూ అట్టి సంవత్సరము నందు జాతకునికి రోగ ఋణములు, కష్టనష్టములు, కలహములు సంభవించును.

వార్షిక చక్రములో పాపగ్రహములు షష్ఠ స్థానమునందున్ననూ, పాపగ్రహములు పాపపు దృష్టిచే లగ్నమును వీక్షించుచున్ననూ, ఆ సంవత్సర కాలములో జాతకుడు అనారోగ్యము, ఆర్థిక బాధలచే అనుభవించవలసి యుండును. రవిచంద్రులు స్వక్షేత్రముల యందున్ననూ, లేక యితర స్థానముల యందు శుభ గ్రహములతో యుతి నొందియున్ననూ అట్టి వార్షికములో జాతకునికి సామాన్యముగా మంచి ఫలములు సిద్ధించును. చంద్రుడు పాపులతో యుతినొంది యున్ననూ, పాపవీక్షితుడై పాపక్రాంతము చెందియున్న అట్టి సంవత్సరము జాతకునికి అశుభదాయకమై యుండును.

చంద్రుడు బుధునితో కలిసి లగ్నస్థానము నందున్న జాతకుడు దేశ దిమ్మరియై అనేక ప్రదేశముల యందు తిరుగుచుండును. బుధ చంద్రులు ద్వితీయ లేక దశమాధిపతితో యుతినొంది ద్వాదశస్థానము నందున్న జాతకునికి ఈ వార్షికములో వృత్తియందు మార్పు జరుగును.

శని గ్రహమునకు యొక ప్రత్యేకత గలదు. ఈతడు లగ్నమును యెప్పుడు జేరిననూ జాతకునికి యిదివరలోయున్న దీర్ఘవ్యాధి యెప్పటికప్పుడు పెరిగి పెద్దదై అధిక బాధ గలిగించుచుండును. వార్షికచక్రములో లగ్నాధిపతి సప్తమస్థానమును జేరియున్న జాతకునికి వివాహము జరుగు అవకాశములు

గలుగుచున్నవి. ఇదివరలో జాతకునికి వివాహము జరిగియున్న దేశాంతరము లేక యాత్ర పోయిన భార్య, తిరిగి వచ్చును. ద్వితీయాధిపతి వార్షిక చక్రములో లగ్న, దశమ లేక లాభస్థానమునందున్న జాతకునికి సుఖ, భోగభాగ్యములు సంభవించును. పంచమస్థానాధిపతి లగ్న, దశమ లేక లాభస్థానము నందుండి ద్వితీయ, షష్ఠ, యేకాదశ స్థానాధిపతుల శుభవీక్షణ గలిగియున్న జాతకునికి తలవని తలంపుగా సౌఖ్యము, అదృష్టము గలుగుచుండును.

అష్టమాధిపతి లగ్న, షష్ఠ, స్థానముల యందున్న జాతకునికి అపాయములు కష్టములు సంభవించును. లగ్నాధిపతి షష్ఠ లేక అష్టమస్థానము నందు పాపక్రాంతుడై యున్న జాతకునికి అపాయకర పరిస్థితులు సంభవించును. జన్మచక్రములో లగ్నాధిపతి వార్షిక చక్రము నందు లగ్నమును జేరియున్ననూ లేక సప్తమస్థానమునందున్న సంవత్సరమునందంతయు భార్య బంధువులు సౌఖ్యముగా యండుటయు, వివాహము కానియెడల వివాహము జరుగుటయు సంభవించును. చంద్రుడుగాని లేక ద్వాదశాధిపతి గాని భాగ్యస్థానమును జేరియున్న దూరపు ప్రయాణములు, పరదేశగమనము, పరదేశ నివాసము సూచించును. ద్వాదశాధిపతియైన బుధుడు పాపగ్రహముతో కలిసి పాపక్రాంతము చెందియుండి సప్తమ స్థానమును జేరియున్న జాతకునికి మోసమువలనగాని లేక చోరత్వము వలనగాని లేక యితర లావాదేవీల వలన గాని నష్టము ప్రాప్తించును.

ఫలములు జెప్పునపుడు వర్ష ప్రవేశకాల లగ్నమును, గ్రహములు, భావములు సాధించి వర్షప్రవేశ కాలగ్రహ చక్రమును వేసి యా బలాను సారముగా వారి స్థితి వీక్షణాదులవల్ల బాగుగ నాలోచించి ఫలములు జెప్ప వలెను. సప్త వర్గులు వలన గ్రహములయొక్క శుభాశుభములను గూడ సాధించ వలెను. లగ్న, హోర, ద్రేక్కాణ, సప్తాంశ, నవాంశ, ద్వాదశాంశ, త్రింశాంశలచే గ్రహించబడిన గ్రహబలము సప్తవర్గజ బలసాధన యగును. ఇట్లు వర్షదశలకు జెప్పబోవు ఫలములు, గోచారరీత్యా జన్మరాశివల్ల దత్కాల గ్రహచారమును గూడ సమన్వయపరచి సగటున జూచి వార్షిక ఫలములను సులభముగ జెప్పవలెను.

జన్మచక్రములో లగ్నమందు సూర్యుడుండి వర్షఫల చక్రములో ద్వితీయ స్థానమునందున్న సంవత్సర మొత్తములో ఆర్థిక పరిస్థితి జాతకునికి నిలకడగా యుండును. ద్వితీయ స్థానమున శనియున్న సంవత్సరములో కొంత లాభము గలుగును గాని హెచ్చుధనము తలవనితలంపు పనులలో హెచ్చించవలసి యుండును. జన్మచక్రములో గురుడు ద్వితయాధిపతియై వర్షఫల చక్రములో యే భావము నందుండునో లేక యే భావమును వీక్షించు చుండునో ఆ భావ కారకత్వము వలన ధనము లభించును. ఆ భావము లగ్నమైన తన స్వకృషి వల్లను, ద్వితీయమైన తన కుటుంబము ద్వారాయున్ను, తృతీయమైన తన

సొంత సాహసము లేక, అన్నదమ్ముల వల్లను, చతుర్థమైన భూములు, తల్లి, గృహములవల్లను, పంచమమైన తన పుత్రసంతతివల్లను, షష్ఠమైన వివాదములలో జయము, రావలసిన బాకీల వల్లను, సప్తమమైన భార్య లేక భాగస్తుల వల్లను, అష్టమమైన పిత్రార్జితము, మరణశాసనము మొదలగువాని వల్లను, నవమస్థానమైన మత సంబంధమైన ఉపన్యాసములు, గురువులు మొదలగువాని వల్లను, దశమ స్థానమైన ప్రభుత్వము, వృత్తివలనను, ఏకాదశమైన రాజతంత్రము, పన్నుల వాపసు వల్లను, ద్వాదశమైన దేవస్థానములు, అన్యాయార్జితము వలన ధనము లభించును. ద్వితీయాధిపతి అష్టమాధిపతితో కలిసియున్న జాతకునికి ధనవ్యయ మగును.

జన్మచక్రమునందు లగ్నాధిపతి బలవంతుడైన బుధుడై యున్నను లేక అట్టి బుధుడు వార్షిక చక్రమునందు తృతీయస్థానము నందున్నను, జాతకుని యొక్క బంధువులు సుఖసౌఖ్యములను పొంది జాతకునికి సోదరుడు జన్మించును. తృతీయాధిపతి లగ్నాధిపతితో కలిసి సప్తమస్థానము నందున్న జాతకుని సోదర సోదరీమణుల యొక్క వివాహము జరుగును. తృతీయాధిపతి కుజుడు, చంద్రునితో కూడియున్న జాతకునికి మనశ్శాంతి లేకుండును. జన్మచక్రములో పంచమస్థానము వార్షిక చక్రములో లగ్నస్థానమైన పిల్లలు వార్షిక మంతయు సుఖముగా యుందురు. జన్మచక్రములో యున్న పంచమస్థానము వార్షిక చక్రములో బుధుడు లేక శుక్రుడున్న రాశిస్థానమై యున్న శిశుజననము గలుగవచ్చును. జన్మచక్రములో లగ్నాధిపతి వార్షిక చక్రమునందు లగ్నమును చేరియున్నను లేక సప్తమ స్థానము నందున్న సంవత్సరము సంతంతయు, భార్య బంధువులు సౌఖ్యముగా యుండుటయు, వివాహము కానియెడల వివాహము జరుగుటయు సంభవించును.

సౌర సంవత్సర గ్రహదశా ఫలములు

రవి దశ

రవిదశా కాలమునందు రవి శక్తివంతుడై యున్న - ఐశ్వర్యలాభము, విలువైన వస్తులాభము, నూతన గృహలాభము, లాభకరమైన ఆదాయము గలుగజేయును.

రవి బలహీనుడై యున్న - పాపకార్యములు జేయుట, శత్రువుల వలన నష్టము, తగవులు, ధనహాని, రోగములు, అసౌఖ్యము, అపార్థములు, సహచరులతో వివాదములు, కర్ణ, మూత్రరోగ బాధలు మొదలగునవి గలుగును.

చంద్ర దశ

చంద్రదశా కాలమునందు చంద్రుడు శక్తివంతుడైయున్న - రాజగౌరవము, ధనవృద్ధి, ఘనత, ఆభరణములు, కీర్తి, సంసారసుఖము, భూమి సంపాదించుట మొదలగునవి గలుగును.

చంద్రుడు బలహీనుడైయున్న - శత్రుభయము, అసూయ, రోగము, స్థానచలనము, యితరులతో తగవులు, ధనవ్యయము, జలుబు, జ్వరము, అప్రతిష్ట మొదలగునవి గలుగును.

కుజ దశ

కుజదశా కాలమునందు కుజుడు శక్తివంతుడై యున్న - రాజాను గ్రహము, ప్రయత్నముల యందు జయము, సౌఖ్యము, భూలాభము, నూతన ఉద్యోగము, దాయాదుల వృద్ధి మొదలగునవి గలుగును.

కుజుడు బలహీనుడై యున్న - తగవులు, శత్రువుల వలన సంకటనలు, కీడు, వేర్పాటు, భార్యభర్తల అసఖ్యత, అధిక వ్యయము మొదలగునవి గలుగును.

బుధ దశ

బుధదశా కాలమునందు బుధుడు శక్తివంతుడై యున్న - చురుకుదనము, మెలుకువ, శక్తివంతమైన పనులు, అధిక ఆదాయము, కీర్తి, విద్యాప్రవీణులతో కలిసి చర్చించుట మొదలగునవి గలుగును.

బుధుడు బలహీనుడై యున్న - శ్లేష్మరోగ బాధ, అవమానము, దాయాదుల తో కలతలు, పాపకార్యములు, మంచివారితో ద్వేషభావము మొదలగునవి గలుగును.

గురు దశ

గురుదశా కాలమందు గురుడు శక్తివంతుడై యున్న - వాహన ప్రాప్తి, నూతన గృహప్రాప్తి, సంపద, విద్యయందు జయము, రోగ విముక్తి, ప్రభువు, పాలకుల నుండి సంపద, కీర్తి, శత్రు జయము, పెద్దవారి సహాయము, అన్నిపనులయందు తృప్తి, శిశు జననము మొదలగునవి గలుగును.

గురుడు బలహీనుడై యున్న - స్థానచలనము, ధనవ్యయము, పాపకార్యములు, హీనులతో స్నేహము, రోగబాధ కుటుంబ దురదృష్టము మొదలగు దుష్ఫలములు గలుగును.

శుక్ర దశ

శుక్రదశా కాలమునందు శుక్రుడు శక్తివంతుడై యున్న - వివాహమునకు అవకాశము, గౌరవము, అధిక ధనము, సౌఖ్యము, శిశు జననము వలన సంతోషము, అన్నివిధముల సుఖసంతోషములకు సంతృప్తి.

శుక్రుడు బలహీనుడై యున్న - భార్యతో కలతలు, వ్యభిచారము, అనారోగ్యము, శత్రుత్వము, అసౌఖ్యము, తగవులు, పరదేశ నివాసము, అపార్థములు మొదలగునవి గలుగును.

శని దశ

శనిదశా కాలమునందు శని శక్తివంతుడై యున్న - భూప్రాప్తి, గృహప్రాప్తి, సౌఖ్యము, విదేశీయుల ద్వారా ధనము, విదేశ ఆహ్వానములు, నూతన కర్మాగారములు స్థాపించుట, తన కులస్తులే గాక యితర కులస్థులతో గూడ పరిచయము, గొప్ప హోదా మొదలగునవి గలుగును.

శని బలహీనుడై యున్న - ధనవ్యయము, అగౌరవము, హోదాలో బలహీనత, దీర్ఘ రోగవృద్ధి, గొప్పబాధలు, మనోవ్యథ, అనారోగ్య సంకటనలు, కుటుంబ కలతలు, అన్ని విషయములలో తీవ్రవేదన మొదలగు దుష్ఫలములు గలుగును.

రాహు దశ

రాహుదశా కాలమునందు రాహువు శక్తివంతుడై యున్న - అభివృద్ధి, భాగ్యము, వివాహము కాకున్న వివాహము, ధనలాభము, ప్రభావము, తీర్థయాత్రలు, రాజమూలమున ధనలాభము, పుత్రలాభము రాజ్యలాభము మొదలగునవి గలుగును.

రాహువు బలహీనుడై యున్న - దూరదేశప్రయాణము, దుఃఖము, దారాపుత్రాది పీడ, నీచవృత్తివల్ల జీవనము, సౌఖ్యము లేని భోజనము, దుష్ట పుత్రసంతానము, ఉద్యోగ భంగము, విషజ్వరము, దేహపీడ, చోరభయము, రాజులవల్ల బాధ, పితృ మరణము మొదలగునవి సంభవించును.

లగ్న దశ

లగ్నదశా కాలమునందు లగ్నము శక్తివంతమై యున్న - సంపద, ఐశ్వర్యము, వృద్ధి, ఉపకారము, గౌరవము మొదలగునవి గలుగును.

లగ్నము బలహీనమై యున్న - అసౌఖ్యము, బంధు విరోధము, అనారోగ్యము, దూరపు ప్రయాణములు, మనస్సు, శరీరరోగ బాధలు మొదలగునవి గలుగును.

జాతకుని జన్మనాడి పత్రిక ప్రకటించు విధానము

1. జాతకుడు జన్మించిన సమయము, తేదీ, మాసము, సంవత్సరము తెలియని యెడల 'నష్టజాతక సాధన' లో వ్రాయబడిన 2 పద్ధతులలో ఒక పద్ధతి తీసుకొని దానిని అనుసరించి జాతకుడు జన్మించిన సమయము, తేదీ, మాసము, సంవత్సరమును కనుగొని లగ్నచక్రము, అంశచక్రములను వేయవలయును. (27)

2. జాతకుడు కోరిన తనయొక్క, తన దాయాదుల యొక్క నామ ప్రథమాక్షరములు మాతృభాషయైన తెలుగునందును, ఆంగ్లభాషయందు తెలుపు విధానము M.C. 1- 31 నందు వ్రాయబడియున్నది. ఈ విధానమును బట్టి జాతకుడు కోరిన పేర్ల యొక్క ప్రథమాక్షరములు చెప్పవచ్చును. (31)

3. పై M.C. 1- 31 ని బట్టియే తన మనస్సునందున్న జన్మతేది, మాసమును చెప్పవచ్చును. పుట్టిన సంవత్సరము చెప్పుటకు M.C. 1 (1 నుండి 31 వరకు), M.C. 2 (32 నుండి 52 వరకు), M.C. 3 (53 నుండి 78 వరకు), M.C. 4 (79 నుండి 108 వరకు) పట్టికలు ఉపయోగించవలెను. (31 - 36)

4. జాతకుని సంతాన సంఖ్య, స్త్రీ, పురుష సంఖ్య తెలుసుకొనుటకు M.C. 1- 31 ఉపయోగించిన చాలును. (31)

5. నక్షత్ర నాడి ఫల విశేషములలో 27 నక్షత్రములలో జన్మించిన జాతకుల యొక్క వివరములు యివ్వబడియున్నవి. జాతకుడు యే నక్షత్రమున జన్మించెనో ఆ నక్షత్రము యొక్క ఫలములు గ్రహించి వ్రాసుకొనవలెను. (41 - 92)

6. రాశుల పన్నెండింటిలో ఏ గ్రహము యెచ్చట యున్నది పరికించి ఆ రాశియందు ఆ గ్రహమున్నప్పుడు వాని ఫలములను గ్రహించవలెను. ఇట్లు తొమ్మిది గ్రహముల యొక్క ఫలములను గ్రహించవలెను. (93 - 126)

7. పై వలెనే భృగు సూత్రముల ప్రకారము లగ్నమునుండి ఏ గ్రహము ఎన్నవ స్థానము నందున్నది పరికించి ఆ స్థానమున ఆ గ్రహమున్నప్పుడు వాని ఫలములను గ్రహించవలెను. ఇట్లు భృగుసూత్రముల ప్రకారము తొమ్మిది గ్రహముల యొక్క ఫలములను గ్రహించవలెను. (96-102-106-110-114-118-122-124)

8. లగ్నస్థానము నుండి లెక్కించగా లగ్నాధిపతి ద్వితీయాధిపతితో కలిసినప్పుడు, ద్వితీయాధిపతి తృతీయ స్థానమునందున్న, తృతీయ స్థానాధిపతి పంచమ స్థానమునందున్న ఈ విధముగా స్థానాధిపతులు ద్వాదశ భావముల యందున్నప్పుడు

జాతకుని జన్మనాడీ లక్షణములు వ్రాయబడియున్నవి. జాతకునికి అన్వయించు ఫలములు జాతక ఫల పత్రికలో వ్రాసుకొనవలెను. (126 - 127)

9. లగ్నస్థానము నుండి 12 స్థానములలో 9 గ్రహములు ఒక్కొక్క స్థానములో విడివిడిగా యున్నప్పుడు జాతకుని యొక్క ఫలములు యెట్లుండునో యిందు వ్రాయబడి యున్నది. జాతకునికి ఆ గ్రహస్థానమును బట్టి ఫలములు గ్రహించవలెను. (127 - 140)

10. జాతకుని జన్మ చక్రములో ద్వాదశాధిపతులు విడివిడిగా వివిధ స్థానములయందున్నప్పుడు జాతకుని జన్మనాడీ ఫలములు యిందు వ్రాయబడి యున్నవి. జాతకునికి అన్వయించు ఫలములు గ్రహించి వానిని జాతకుని జన్మపత్రికలో వ్రాసుకొన వలెను. (140 - 152)

11. వివిధ నవాంశల యందు జాతకుని జన్మనాడీ లక్షణము - ఇందు జాతకుని యొక్క నవాంశ చక్రమును పరికించి జాతకుడు యే నవాంశయందు పుట్టెనో గ్రహించి ఆ నవాంశ ఫలములను పొందవలెను. (152)

12. వివిధ యోగముల యందు జాతకుని జన్మనాడీ లక్షణము - 27 యోగములలో జాతకుడు యే యోగము నందు జన్మించినది పంచాంగమును బట్టి గ్రహించి ఆ యోగ ఫలములు గ్రహించవలెను. (152 - 153)

13. చంద్రుడు వివిధ రాశులు, వివిధ నవాంశలలో యున్నప్పుడు యితర గ్రహములచే వీక్షించబడుచున్నపుడు జాతకుని జన్మనాడీ ఫలములు యెట్లుండునో జాతక ఫలదీపిక ప్రకారము యిందు వ్రాయబడి యున్నవి. ఈ వీక్షణములు జాతకునికి యెంత వరకు వర్తించునో గ్రహించి జాతక పత్రికలో వ్రాసుకొనవలెను. (153 - 156)

14. జాతక లగ్న చక్రములో యితర స్థానములందుగాని, లగ్నము నుండి 10వ స్థానము నందు గాని లేక చంద్రుని నుండి 10వ స్థానమున గాని ద్విగ్రహములు గాని, త్రిగ్రహములు గాని, చాతుర్గ్రహములు గాని, పంచగ్రహములు గాని, షడ్గ్రహములు గాని యొకే రాశి యందు కలిసి యున్న వాని ఫలములను పొందవలెను. (156 - 171)

15. ఇందు తను, ధన, భ్రాతృ, మాతృ, పుత్ర, శత్రు, కళత్ర, ఆయు, భాగ్య, రాజ్య, లాభ, వ్యయభావములు 12 విపులముగా వ్రాయబడియున్నవి. ఈ భావములను చర్చించి ఒక్కొక్క భావ ఫలములు జాతకునికి, యెంత వరకు అన్వయించునో గ్రహించి వానిని మాత్రమే జాతక పత్రిక యందు వ్రాసుకొనవలెను. (185 - 224)

16. ఇందు ప్రత్యేకముగా జాతకుని వృత్తి, ఉద్యోగము, వివాహము, కళత్రము, సంతానము, భోగ భాగ్యములు, కష్టనష్టములు, రోగములు, సంపద, దారిద్ర్యము, వాక్కు, స్థిరాస్తులు, తల్లి, తండ్రి, ఆయుర్దాయము, విత్తార్జితము, విదేశ యానము, వాహనములు, శత్రువులు, స్నేహితులు, ఆకస్మిక లాభము, విద్య, ఆకస్మిక ప్రమాదములు, మాతృ, పితృ, కళత్ర, మంత్ర, తంత్ర, పిశాచ, సర్ప శాపములు మొదలగునవి వ్రాయబడియున్నవి.' ఇవి యెంత వరకు జాతకునికి వర్తించునో గ్రహించి వానిని జాతక పత్రికలో వ్రాసుకొనవలెను. (172 - 180 - 183 - 294 - 326)

17. స్త్రీ జాతకములో వివిధ నక్షత్రముల యందు స్త్రీ జన్మ లక్షణములు, లగ్నము వివిధ రాశుల యందున్నప్పుడు స్త్రీ జన్మ లక్షణములు, స్త్రీ యొక్క రాజయోగ లక్షణములు, స్త్రీ గ్రహబలమును బట్టి తన భర్తయొక్క స్వభావము మొదలగు అనేక విషయములు యిందు వ్రాయబడియున్నవి. పురుష జాతకము నందు పురుషులకు చెప్పబడిన ఫలములలో కొన్ని స్త్రీలకు వర్తించుచున్నవి. స్త్రీ జాతకము వ్రాయునపుడు అట్టి

వానిని సమన్వయ పరచి ఆ స్త్రీకి అన్వయించు విషయములను జాతక పత్రిక యందు వ్రాసుకొనవలెను. (327 - 342)

18. జైమినీ జాతక లక్షణములలో కారకాంశను గూర్చి అనేక విషయములు చెప్పబడి యున్నవి. జాతకుని యొక్క జన్మ లగ్నచక్రము, అంశ చక్రము, ఆరూఢ చక్రము, కారకాంశ లగ్నచక్రములను ముందుంచుకొని జాతకునికి వర్తించు అంశములను గ్రహించి జాతక పత్రికలో వ్రాసుకొన వలెను. (343 - 354)

19. గ్రహాష్టక వర్గుల యందు జాతకుని సంతాన విషయములు, వర్గు బిందువుల వలన శుభ పాపఫలములు, సర్వాష్టక వర్గు విశేషాంశములు ఉదాహరణ ములతో అనేక విషయములు యిందు వ్రాయబడి యున్నవి. వీని నుండి ఈ జాతకునికి వర్తించు అంశములు మాత్రమే గ్రహించి జాతక పత్రిక యందు వ్రాసుకొనవలెను. (355 - 383)

20. గ్రహయోగములు జాతకులకు సంబంధించిన 601 ముఖ్యమైన గ్రహయోగములు యిందు వ్రాయబడి యున్నవి. జాతకుని లగ్న, అంశ చక్రములను ముందుంచుకొని, ఒక్కొక్క గ్రహయోగము తీసుకొని, యిందున్న గ్రహముల కలయికతో పోల్చి చూచుకొని అవి విరుద్ధముగా కనిపించుచూ సరిపోని యెడల ఆ యోగమును వదిలి యింకొక యోగమును పరీక్షించవలెను. ఈ యోగము యొక్క కలయిక లగ్న, అంశ చక్రములలో యున్న గ్రహములకు సరిపోవుచున్న దీనిని వివరములతో జాతక పత్రిక యందు వ్రాసుకొనవలెను. ఇట్లు సరిపోవు యోగము లన్నియు వ్రాసుకొని వాని బలాబలములను బట్టి ఫలములు నిర్దేశించవలెను. ఈ యోగముల వలన జాతకుని యొక్క గుణము, నైజము, గౌరవ ప్రతిష్టలు, కష్టనష్టములు, భోగభాగ్యములు, ధన ఋణములు, జీవన విధానము మొదలగు అనేక విషయములు తెలుసుకొన వచ్చును. (385 - 450)

21. గ్రహముల మహాదశలు, భుక్తులు, అంతర్దశలు, సూక్ష్మదశలు, ప్రాణదశల ఫలములు యిందు వ్రాయబడి యున్నవి. కాలము గడిచిన కొలది గ్రహదశా ఫలములు మార్పు చెందుచుండును. ప్రతి గ్రహమునకు శుభదశా ఫలమనియు, పాపదశా ఫలములని రెండు విధములుగా యుండును. వీని వివరము లన్నియూ, ఈ గ్రంథమున వివరముగా వ్రాయబడి యున్నవి. వింశోత్తరి పద్ధతిని పయోగించి జాతక పత్రికలో దశా భుక్తులు, అంతర్దశలు నిర్ణయించి వానికి సరిపడు గ్రహఫలముల నిర్దేశించవలెను. (451 - 600)

22. శ్రీకాళిదాస మహాకవి ఉత్తర కాలామృతములో వ్రాసిన సౌరసంవత్సర దశాఫలములు చివరలో వ్రాయబడియున్నవి. వీని ఆధారముగా జాతకునికి రాబోవు సంవత్సరములో వాని దశాఫలములు యెట్లున్నది జాతక పత్రికలో వ్రాయవచ్చును. (601 - 610)

గమనిక : స్త్రీ జాతకము లందు జ్యోతిష్కుడైన వాడు వ్యభిచార సంబంధమైన విషయములు, యితర పురుషులతో సంబంధ బాంధవ్యములు చెప్పరాదు. దేశదేశమునకు ధర్మశాస్త్ర వ్యవస్థ, సత్ప్రవర్తన మార్పు చెందుచుండును. పశ్చిమ దేశ వాసులకు సరసాలాపములు సామాన్య వైఖరిలోనే యుండి నేరముగా భావించ బడవు. అదే ఆచార వంతులైన హిందూ స్త్రీలకు వ్యభిచారమనునది గొప్ప నేరముగా భావించబడుచున్నది. ఇట్టి లోపాలోపములు జ్యోతిష్కుడైన వాడు బహిరంగ పరచుట వలన స్త్రీ యొక్క భవిష్యత్తుకు, తన కుటుంబ భవిష్యత్తుకు విఘాతము గలుగుచున్నది. గాన జ్యోతిష్కుడైన వాడు యిట్టి విషయములను బహిరంగ పరుచరాదు.

సూర్య
చంద్ర
కుజ
బుధ
గురు
శుక్ర
శని
రాహు
కేతు
Ra Sa
Ve
Su Ma Me
As
Ju
Ke
Mo